పురాణములు

శివ రహస్య ఖండము-1,2



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ శివాయగురవే నమః

R 11311

శ్రీ స్కాంద మహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

ప్రథమ సంపుటము.

బాలసరస్వతి కోడూరి వేంకటాచలకవివరేణ్య

ప్రణీతము.

విషయసూచిక.

౧. సంభవకాండము.

ప్రథమాశ్వాసము.

మంగళాచరణము ...	1
కృతిపతి వంశావతారము ...	4
కథా ప్రారంభము ...	9
అష్టాదశపురాణ వివరణము ...	11
సతి పరమేశ్వరుఁ బునర్జన్మ మిమ్మని వేఁడుట ...	13
సతి హిమవంతునింట జన్మించుట ...	15
పార్వతి పశుపతింగూర్చి తపముసేయుట ...	17
శివుఁడు దక్షిణామూర్తిరూపంబున సనకాదులకుఁ దత్త్వముపదేశించుట	19
ఇంద్రుఁడు శూరబాధలకుఁ బ్రతీకార మూహించుట ...	21
ఇంద్రాదులు బ్రహ్మతో శూరపద్మాసురుదుండగములు వచించుట ...	23
ఇంద్రాదులు బ్రహ్మతో విష్ణుమూర్తిని సందర్శించుట ...	26

ద్వితీయాశ్వాసము.

విష్ణ్వాదిదేవతలు తపం బొనర్ప శివుండు ప్రత్యక్షమగుట ...	31
విష్ణుబ్రహ్మేంద్రాదులు మారుని హరుపై కంపుట ...	34
మారుఁడు హరుపై కేగుటకు భయపడుట ...	36
మారునకు నీతులు గరపి ధైర్యముఁ గలుగఁజేయుట ...	38
రతి మారునకు నీతిఁ గరపుట ...	39
మారుఁడు హరుఁ గెల్చుటకుఁ గైలాసమేగుట ...	41
మారుఁడు నందీశ్వరునకు నిజాగమనం బెఱింగించుట ...	43
మారుఁడు హరునేత్రానలముచే భస్మమగుట ...	46
హరుడు సురలకు వరము లొసంగుట ...	47
హరుని రతి పలువిధంబుల స్తుతించుట ...	49
శివుండు పార్వతీతపస్స్థలంబున కేగుట ...	50
హరుఁడు పరమేశ్వరిమనముఁ బరీక్షించుట ...	51

తృతీయాశ్వాసము.

చెలికత్తియలు కపటభూసురునకుఁ బార్వతీవృత్తాంతముఁ జెప్పుట	...	54
కపటభూసురుండు సతీహృదయము నెఱుంగుటకుఁ బశుపతిని దూఱుట	...	56
కపటభూసురుఁడు పర్వతసుతకు నిజస్వరూపము చూపుట	...	58
పశుపతి ఋషులకుఁ దన వివాహమును గుఱించి వచించుట	...	60
ఋషులు హిమవంతునకు హైమవతీవివాహమును గుఱించి వచించుట	...	63
ఋషులపలుకులు విని మేనక భయ మందుట	...	65
హిమవంతుఁడు హైమవతీవివాహమును గుఱించి యాలోచించుట	...	67
హైమవతిని బెండ్లికూఁతుం జేయుట	...	69
హరుఁడు నందీశ్వరుని బంధుగణముఁ బిలువ నియమించుట	...	70
హరువివాహమునకు ఋషులు సపరివారముతో నేతెంచుట	...	73
ఈశ్వరునకు నందీశ్వరుఁడు సురలవృత్తాంతము నెఱిగించుట	...	76
హరుఁడు హిమవత్పర్వతమునకుఁ దరలి వెడలుట	...	78
హరుఁడు హిమవంతునిచే గౌరవింపఁబడి వివాహవేదికకుఁ గరుగుట	...	81
పార్వతీపరమేశ్వరుల కల్యాణము	...	84

చతుర్థాశ్వాసము.

పశుపతి పర్వతపుత్త్రికతో నేకాంతమున నుండుట	...	88
దేవతలు వాయుదేవుని మహాదేవుకడ కంపుట	...	90
మహాదేవుఁడు దేవతలకు సందర్శన మొసంగుట	...	92
మహాదేవుని యూర్ధ్వరేతంబున స్కందుఁ డుదయించుట	...	94
రత్నాంగనలకుఁ బుత్త్రు లుదయించుట	...	97
పార్వతి కుమారుని హరుపరిసరమునకుఁ దెచ్చుట	...	99
సురేశ్వరుఁడు సుబ్రహ్మణ్యేశ్వరు నెదుర్కొనుట	...	102
సుబ్రహ్మణ్యుఁడు బ్రహ్మాదులకు విశ్వరూపము చూపుట	...	104
సుబ్రహ్మణ్యుఁడు బ్రహ్మాదులకు వరంబు లొసంగుట	...	107
శివకుమారుఁడు నారదునధ్వరముఁ గాచుట	...	109
సుబ్రహ్మణ్యుఁడు బ్రహ్మను మందలించుట	...	111
పరమేశ్వరుఁడు పార్వతికిఁ గుమారుచరిత మెఱింగించుట	...	115

పంచమాశ్వాసము.

హరినేత్రకమలములం దద్దఱుకన్య లుదయించుట ... 119
హరుఁడు సురలఁ బ్రోచుటకుఁ గుమారు నంపుట ... 122
హరునాజ్ఞచేఁ గుమారుఁడు తారకుపురము ముట్టడించుట ... 124
శివకుమారునిఁ దారకుఁ డెదుర్కొనుట ... 126
తారకుఁడు కుమారవీరులఁ గలంచుట ... 129
తారకుఁడు మాయచే వీరుల మోసగించుట ... 132
శివకుమారుఁడు తారకు నెదుర్కొనుట ... 134
తారకుఁడు శివకుమారుతో బీరములాడుట ... 137
శివకుమార తారకాసుర యుద్ధము ... 139
తారకుఁడు శివకుమారుని మాయచే మోసగించుట ... 141
శివకుమారుఁడు తారకు వధియించి వీరులఁ గాపాడుట ... 142
సూర్యాస్తమయ వర్ణనము ... 144
చంద్రోదయ వర్ణనము ... 145
తారకుమరణమునకు వానిభార్యలు విలపించుట ... 146
తారకునిగుఱించి శూరపద్మాదులు విలపించుట ... 148
శూరుఁడు కుమారుచరిత మెఱుంగఁగోరి వేగుల నంపుట ... 150
హరుఁడు కుమారునకు దివ్యశరము లొసంగుట ... 153

౨ అసురకాండము.

ప్రథమాశ్వాసము.

కశ్యపుఁడు మాయను వీక్షించి మోహించుట ... 158
శూరపద్మాది జననము ... 161
శుక్రుఁడు శూరపద్మాదులకు శైవమంత్రము లుపదేశించుట ... 163
శూరపద్మాదులకు శివుఁడు ప్రత్యక్షమై వరంబు లొసఁగుట ... 165
శూరపద్ముండు దాడివెడలి దిక్పాలుర జయించుట ... 168
శూరపద్మాదులు శ్రీ మహావిష్ణువుతో యుద్ధ మొనరించుట ... 171
శూరపద్మాదులు బ్రహ్మాదుల జయించుట ... 173

శూరపద్మాదులు కైలాసంబున శివుం గాంచి నుతించుట ... 175
విష్ణుండు శూరపద్మునకు రుద్రుల తెఱం గెఱింగించుట ... 177
శూరపద్ముండు రాజ్యంబుఁ బాలించుట ... 180

ద్వి తీ యా శ్వా స ము .

శూరపద్ముఁడు దేవతలను నీచకార్యములు చేయ నియమించుట ... 183
ఇల్వలవాతాపులు బ్రహ్మచే వర మంది ఋషుల మోసగించుట ... 185
శూరపద్మాసురుండు విమానారూఢుండై బ్రహ్మాండములఁ గలయం దిరుగుట ... 186
శూరపద్మపీడితులై శచీంద్రులు వేణువులై దాఁగికొనుట ... 188
అగస్త్యుఁడు క్రౌంచాసురుని మోస మెఱింగి శపించుట ... 190
అగస్త్యుఁ డిల్వలవాతాపుల యమపురి కంపుట ... 192
నారదుఁ డింద్రు నూరడించుట ... 193
అగస్త్యుఁడు గణనాయకుచే వరము లొందుట ... 194
అగస్త్యుఁడు కుతలపురంబున విష్ణువును శివునిగాఁ జేయుట ... 195
ఇంద్రుం డింద్రాణికి శాస్తృజననముఁ జెప్పుట ... 197
అజవక్త్రి యింద్రాణితో శూరుని వరింపు మని వచించుట ... 199
మహాకాళుం డింద్రాణిని జెఱవట్టుడు నజవక్త్రికరంబు ఖండించుట ... 201
శూరుం డజవక్త్రపరాభవమునకుఁ గినియుట ... 203
జయంత భానుకోపుల యుద్ధము ... 205
శూరపద్ముం డజవక్త్ర సంతోషమునకు దిక్పాలకరములు ఖండించుట ... 206

చి త్ర ప ట ము లు .

౧ జగదీశ్వరుఁడు ... 1
౨ కామదహనము ... 46
3 పార్వతీ పరమేశ్వరులు ... 92
౪ కుమార విహారము ... 121
౫ కుమార తారక యుద్ధము ... 141

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాంద మహా పురాణాంతర్గత

శివరహస్యఖండము.

సంభవకాండము.

ప్రథమాశ్వాసము.

మంగళాచరణము.

కంజాస్యను మాసతిన్ గుణమణిం ♦ జెన్నొందఁ బాణిగ్రహం
బై కల్యాణవితర్దికన్ భువనసే♦త్రాసందమున్ జేయు నా
లోకాధ్యక్షుఁడు మాధవుండు కరుణా♦లోకంబునం బ్రోచు నా
శ్లోకున్ శ్రీముఖువాగళుప్రభునిఁ దే♦జోధైర్యధౌరేయునిన్. 1

మ॥ ప్రమథుల్ గొల్వ వివాహవేళ వదనా♦బ్జం బెత్తి సిగ్గయ్యెఁ ద
త్కమనీయోజ్జ్వలరత్నహారరుచుల ♦ స్గన్పట్టు నాత్మేశ్వరుం
గొమరొప్పం గని మోద మందు నగరా♦ట్కోదండు నెయ్యంపురా
ణి మహిన్ శ్రీముఖువాగళుప్రభుమణి ♦ న్నిత్యంబు పాలించుతన్. 2

శా॥ కొండల్ ఘూర్ణిల నబ్ధిశాయి వడకన్ ♦ గొంపోవ నక్రాదులం
దుండాగ్రంబునఁ బీల్చి యంబునిధులం ♦ దోడ్తో నభోమండలి
న్నిండన్ ఘూత్కృతు లొప్పఁ జిమ్మె పితృసా♦న్నిధ్యంబునం దాడు వే
దండాస్యుండు హరించు విఘ్నములు నా♦దండం బ్రసన్నాత్మతన్. 3

ఉ॥ చారునిజాస్యవట్క ముగ♦జాకుచహారమణిన్ స్ఫురింపఁ దా
నారసి యంబ యీజలరుహా♦ంబులదామము సౌకుమార్య మా
రార యటంచుఁ బ్రేమఁ గొని♦యాడుచు నాడు కుమారుఁ డెంతయున్
సారకృపామతి న్మనుచు ♦ సంతతము న్ముఖువాగళుప్రభున్. 4

సీ॥ సర్వంసహాన్యస్త ♦ చరణాంబుజునకు, [illegible] ♦ [illegible]లుగాఁగ
నతులితార్కచ్ఛటి మించు ♦ సద్రత్నహారసంఘము, [illegible] ♦ [illegible]ము బెగడఁ
గురువిందమణిసవిధాంచ ♦ కరముల [illegible], [illegible] ♦ కానుపింప
సాంద్రవిభ్రమల్ మీఱ ♦ జంద్రహాసము [illegible], [illegible] ♦ పగిది మెరయ
వెలయు భద్రకాళీందు [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]యుఁ దగుచు
సకలదిగ్జయ మొనరించు ♦ [illegible], [illegible] ♦ [illegible]భునకు. 5

చ॥ విదితముగా మహాప్రళయ ♦ వేళ [illegible]
సదయు శివు న్వరింప బసిగి ♦ [illegible]
ష్పదతేయుఁ గాంచినట్టి ధృతి ♦ [illegible] మూర్తి యు
భ్యుదయ మొసంగి ప్రోచు ♦ [illegible]. 6

సీ॥ కవితామహాబ్ధిపా ♦ రవిలోకి వాల్మీకి, [illegible] ♦ [illegible] వ్యాసుఁ
బటుతరాదిమవచో ♦ [illegible], [illegible] ♦ గాళిదాసు
భువనబాంధవకృతి ♦ [illegible], [illegible] ♦ [illegible], దండిఁ
బ్రకటితోదారార్థ ♦ భారవి, భాసుని, [illegible] ♦ [illegible], మాఘు
ధరణి మఱియును సారస్వ ♦ తప్రసాద, [illegible] ♦ [illegible]
కవుల నందఱ నతియించు ♦ [illegible], [illegible]లబ్ధ ♦ [illegible]కవులకు. 7

సీ॥ చతురాస్యుఁ డనఁగను ♦ జగతి వాగనుశాసనుఁ, [illegible] ♦ నన్నపార్యుఁ
గుండలీంద్రుఁ డన [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible]
నచ్యుతైకసమాఖ్య ♦ నంచితపద్ధాను, [illegible] శ్రీనాథ ♦ [illegible]
సన్మార్గు లనఁగఁ బ్ర ♦ సాద తేజంబులఁ, [illegible] ♦ [illegible]
భూరిసత్కృత్ద్విజరాజు ♦ [illegible] రాజు, [illegible] ♦ సూరవిబుధు
మఱియు నాంధ్రోక్తి విశ్వని ♦ [illegible], [illegible] ♦ కవుల నెంతు.

గీ॥ అవని నభిరామవాసు దే ♦ [illegible], [illegible] ♦ [illegible]నట్టి
ఘనుని నెడవల్లి వేంకట ♦ కవివరేణ్యు, [illegible] ♦ [illegible]ంతు. 9

గీ॥ విమతదృష్టిచే నేమైన ♦ వెదకికొనుచు, [illegible] ♦ మహితబలుల
గనియుఁ గావుకావని ప్రోలు ♦ [illegible]కవులకు, గాకవులకును భేదంబు ♦ గలదె యెందు?

వ॥ ఇట్లభీష్టదేవతాగురుచరణారవిందవందనంబును, సుకవిజనబృందమహిమాభినందనంబును, కుకవిసందోహనిందనంబును జేసి, సకలశుభపరంపరాభివృద్ధిగాఁ బురాతననూతనమహాకవిజనానుగ్రహంబునఁ బరమేశ్వరకథావర్ణనాకర్ణనోదీర్ణకుతూహలకలితవిబుధజనసమాదరణీయంబును, నవరసాలంకారబంధురంబును నగు నొక్కదివ్యప్రబంధంబు భవ్యంబుగా రచియింపఁ బూనియున్న సమయంబున,

తన వినిర్మలకీర్తు ♦ లనిశంబు దిగ్వధూ, పరితతికిఁ దారహా♦రములు గాఁగఁ
దన నిరంతరమహా♦దార్యంబు సకలార్థి, జనులకుఁ గల్పభూ♦జంబుగాఁగఁ
దనభుజాశౌర్యంబు ♦ దర్పితరిపుసైన్య, జలధికి బాడబా♦నలము గాఁగఁ
దన దయారసదృష్టి ♦ ధారుణీప్రజ కెల్ల, రహిమీఱ నవసుధా♦లహరి గాఁగ
నలరు విద్వజ్జనైకక♦ర్ణావతంస, పరమసద్గుణమణిగణ ♦ భాసమానుఁ
డద్రిజానాథచరణాంబు♦జార్చనైక, సుప్రభావుండు ముళువాగ♦ళుప్రభుండు.

మ॥ నను జంద్రాగ్రకిరీటసేవనరతున్ ♦ నానాకళాభిజ్ఞు స
ద్వినయు న్గాశ్యపగోత్రుఁ గోడురిపురా♦ధిష్ఠాను నెల్లార్యనం
దనుఁ ఔశంకరమంత్రిపుత్త్రుఁ గవితా♦ధారాగరిష్ఠు న్బ్రియం
బున రావించి సభాస్థలి న్బలికె వి♦స్ఫూర్జద్వచోమాధురిన్. 13

ఉ॥ శ్రీ యలరం బురాణములఁ ♦ జెన్నుగ వింటి, శివాగమంబులన్
బాయక ధర్మశాస్త్రముల ♦ పద్ధతి నెల్ల నెఱింగినాఁడ, రా
మాయణభారతాదికథ ♦ లన్నియు నారసితిన్ సమస్తమం
దాయఖిలేశు శంకరు ప♦దాంబుజభక్తియె భవ్య మెన్నఁగన్. 14

చ॥ అవిరళపూర్వపుణ్యవిభ ♦ వాఢ్యుఁడ శ్రీశశిమౌళిసత్కథా
శ్రవణము నామకీర్తనము ♦ సంస్మృతియున్ బదసేవ పూజనం
బు వినతి సఖ్యదాస్యములు ♦ బొల్పుగ నాత్మనివేదనంబు నా
నవవిధభక్తుల న్మిగుల ♦ నామది రంజిలుచుండు బెద్దయున్. 15

వ॥ కావునఁ బార్వతీరమణకథాకర్ణనంబు నా కభీష్టం బయ్యెడు. భవన్మాతులుం డగు గునుకులూరి వేంకటకృష్ణసుకవి రాఘవయాదవపాండవీయాదిమహాప్రబంధనిర్మాతయై శ్లేషకవితాపితామహుం డనం బ్రఖ్యాతిం బడసె; నీవును తథావిధప్రజ్ఞాశాలి వగుటంజేసి బహువిధప్రబంధరచనంబుఁ గావించి; తిప్పు డస్మన్మనోరథానుకూలంబుగా స్కాందంబున శంకరసంహితయందు శివరహస్యఖండంబును సుధీజనమనోరంజనంబుగాఁ దెనిఁగించి మత్స్వామి కంబికావల్లభున కంకితంబుసేయు మని యాదరణపూర్వకంబుగాఁ గాంచనరత్నభూషణాంబరపురకరితురగాందోళికాదిసకలబహుమానంబు లొసంగుటయు దాన నేను సంప్రీతుం డనై మనంబున. 16

మహాస్రగ్ధర:

శకలేందూత్తంసభక్తిం ♦ జతురుఁ డితఁ డహో ♦ సర్వదా ధన్యుఁ డుర్విం
బ్రకటప్రజ్ఞానసంప♦త్ఫణిపతివిలసత్ప్రౌఢిఁ ♦ గావింతు కబ్బం
బకలంకస్ఫూర్తి దీనన్ ♦ హరుఁడు కరుణతో ♦ నైహికాముష్మికంబుల్
సకలశ్రేయంబు లిచ్చున్ ♦ సఫలత దనరున్ ♦ జన్మ మింతేని నాకున్. 17

వ॥ అని యంగీకరించి తద్వంశావతారం బభివర్ణించెద. 18

—* కృతిపతి వంశావతారము *—

శా॥ శ్రీకాంతాదిసుపర్వబృందమకుట♦శ్రేణీలసత్పాదనా
ళీకద్వంద్వుఁడు లోకరక్షణకళా♦లీలాధురీణుండు నా
నాకంజాతభవాండభర్త పరిపూ♦ర్ణజ్ఞానసత్యాత్ముఁ డ
స్తోకప్రౌఢిమఁ బ్రోచు శంకరుఁడు వి♦స్ఫూర్తిప్రభావోన్నతిన్. 19

క॥ ధరణీస్థలి నాపరశివ, చరణాబ్జభక్తులందు సకల♦సామ్రాజ్యరమా
భరణుఁడు వీరనృపాలుఁడు, వరపన్నగగోత్రుఁడగుచు ♦ వర్ధిల్లె నిలన్. 20

క॥ ఆవీరమహీవిభునకు, దేవప్రియకీర్తిశాలి ♦ దృప్తారిచమూ
దావానలసన్నిభశౌ, ర్యావహుఁ డలవంజరాయఁ ♦ డలర జనించెన్. 21

సీ॥ తనసుధామధురోక్తి♦తనసుధామధురోక్తి, యనుజగిత్ప్రంబును ♦ నొసఁగి వెలుపఁ
దనదయావిస్ఫూర్తి ♦ తనదయావిస్ఫూర్తి, యనిశంబు శరణాగ♦తాళిఁ బ్రోవఁ
తనధర్మనైపుణి ♦ తనధర్మనైపుణి, యాఖలోర్వీమానదా♦యకత నలయఁ
దనకళాప్రౌఢియుఁ♦ దనకళాప్రౌఢియు, ద్విజరాజహృద్వృత్తిఁ ♦ దేజరిల్ల
మేదిని జెలంగె విభవంబు♦మీఱఁ జరణ, నత నిఖిలవైరి గంచి ప♦ట్టణక్ష్మ రాయ
భవ్యబిరుదాంకధారి దో♦ర్బలవిహారి, రమ్యగుణహారి యలవంజ♦రాయశౌరి, 22

వ॥ అతం డిట్లు కంచిపురంబుననుండి దుముక్కు నను యాంబున సకలసేనాసమేతంబుగా నరుగుదెంచి.

క॥ ధరణీస్థలిని, *గరుడు, మంపుర మను పురి నిర్మించి యాతఁడు ♦ బోలునుగ సోమే
శ్వరుని బ్రతిష్ఠించి మహో,త్సుకుఁ డిస సత్కీర్తిఁ గాంచె ♦ సొంపు దలిర్పన్. 24

వ॥ మఱియును. 25

క॥ అలవంజరాయనరపతి, కులదైవము సోమధన్వి ♦ గుణుశుభ కీర్తిన్
వెలయఁ బ్రతిష్ఠించి సిరుల్, చెలఁగఁగఁ దత్పురము నేలె♦శ్రీకరలీలన్. 26

సీ॥ అమితముల్ దేవాల♦యమ్ములఁ గట్టించి, దేసతోత్సవముల ♦ దీవి నడపె
దానంబులను జేసె ♦ ధరణీసురాళికిఁ, బాలించె ధర్మంబుఁ ♦ బ్రబలముగను
గవివరశ్రేణిచేఁ ♦ గబ్బంబు లందెను, గల్పించె ఘనతటా ♦కములగముల
వనముల నిర్మించె♦ వారక నతిథుల, కన్నసత్రంబుల ♦ ననువుపరిచె
నగ్రహారంబులను జేసె♦నతిశయముగ, సేతుకాశీతలాంతర♦త్సామ్రతలమున
ఖ్యాతిఁ దనరారె సామ్రాజ్య♦గరిమమీఱ, భవ్యుఁ డలవంజరాయభూపాలమౌళి.

---

* ములువాగలారికోట

అతనివంశజుఁ డతులిత♦ధృతినగేంద్రుఁ, డాహవమృగేంద్రుఁ డతివైభ♦వామరేంద్రుఁ
డగుచు వెలసెను లోకవి♦ఖ్యాతిగాఁగ, వీరభూపాలుఁ డతులది♦గ్విజయశాలి. 28

గీ॥ అతనికి జనించె భువనవి♦ఖ్యాతి మీఱ, నవని జినతిమ్మవిభుఁడు త♦దన్వయమున
దండుచెన్నవసుంధరా♦ధరుఁడు మఱియుఁ గలిగె నతనికిఁ దిమ్మభూ♦కాంతుఁ డెలమి.

క॥ అల వంశంబున ముళువా, గలుభూరమణుండు ప్రసిద్ధిఁ♦గాంచె మరాళీ
కులపాళీజలజాళీ, బలకేళీనిభయశోవి♦భావిభవుండై. 30

క॥ తద్వంశంబునఁ గలిగెను, విద్వత్సురభూరుహంబు ♦ పెదలింగన భూ
భృద్వర్యుఁడు గుణధుర్యుఁడు, సద్వైభవశౌర్యధైర్య ♦ చాతుర్యుఁ డిలన్. 31

గీ॥ శ్రీ దనరంగ బెదలింగ♦భూవరుండు, ప్రాజ్యసామ్రాజ్యవైభవ♦భాసి యగుచుఁ
బరిణయించెను నిరుపమ♦స్ఫురణ దనర, భవ్యగుణపేటి వీరమాం♦బావధూటి. 32

క॥ వారిరువురకుం గలిగిరి, సారసముఖి చిన్నమాంబ ♦ సలలితసుగుణో
దారుఁడు ముళువాగళువిభుఁ, డారయ సుగుణైకధుర్యుఁ ♦ డయ్యుపగాడున్. 33

క॥ ఇమ్మహిమండలి నాచె,న్నమ్మను గల్యాణమై మ♦హామతి సుగుటూ
రిమ్మని తిమ్మేంద్రుఁడు ప్రేమ, దమ్మునఁ దమ్మేంద్రుఁ గనియె ♦ ధైర్యనగేంద్రున్.

మ॥ ప్రకటారాతివిదార్యనర్గళభుజా♦ప్రావీణ్య మింపార వా
రక యెంతే మధురాపురీవిభునిద♦ర్పం బెల్ల వారించి భూ
రికృపాణోద్ధతిచేత వేంకటపతి ♦ శ్రీరాయసన్మాన్యుఁడై
చికరాయాఖ్య వహించె భాసురజయ♦శ్రీధుర్యుఁడై వేడుకన్. 35

క॥ ఆ ముళువాగళునృపతి ధ, రామండలిఁ గీర్తిఁ గాంచె ♦ రాజితశౌర్యో
ద్దామబలావార్యజయ, స్థేమ మహైశ్వర్యధుర్య♦శీలాన్వితుఁడై. 36

సీ॥ ఏధన్యునిర్మల♦బోధాంతరంగంబు, రంగంబు పార్వతీ♦రమణునకును
నేనరేశ్వరుకరా♦న్వితచంద్రహాసంబు, హాసంబుఁ జేయు వ♦జ్రాయుధంబు
నే రసజ్ఞునికీర్తి ♦ శారదామోదంబు, మోదంబు హరిదంత♦ములకుఁ గూర్చు
నే సుధీదత్తుభా♦షాసుధాసారంబు, సారంబు బుధజన♦శ్రవణములకు

గీ॥ నతఁడు వెలుఁగొందు హాటకా♦హార్యధైర్యసహితుఁ డనివార్యశౌర్యమాం♦సలభుజుండు
దానగాంభీర్యసౌందర్య♦మాననీయ, సుప్రభావుండు ముళువాగ♦ళుప్రభుండు.

గీ॥ అబ్జనేత్రుఁడు చతురాస్యుఁ ♦ డైనయట్టి, రాజమౌళికి రాణియై♦రహిఁ దనర్చె
జగతి నిందిరాభారతీ♦సతులఁ బోలె, గరిమ వెంపల్లికులజాత♦హారియమాంబ. 38

క॥ వారిరువురకు జనించెను, దారుండలముత్తుకూరి♦తమ్మేంద్రుఁ డొగిన్
భూరితరవారిధారా, వారితరిపురాజహంస♦వైభవుఁ డగుచున్. 39

క॥ ఇల నాతమ్మేంద్రునకుఁ, జెలయుం దోబుట్టువులగుచు ♦ విఖ్యాతముగ నా
విలసిత గుణగణగరిమం, జెలఁగిరి చెన్నమ్మ చిన్న♦చెన్నాంబికయున్. 40

చ॥ ఆపెద చెన్నమాంబ సుగు♦ణాకర శంభుపదాబ్జయుగ్మసే
వాపరచిత్తసాధుజన♦వర్తితసత్త్వవివాహమై సము
ద్దీపితలీలఁ బొన్నకుల ♦ దేవపగౌను ధరిత్రి నర్థులన్
శ్రీపతివాక్పతిప్రతిభఁ ♦ జెన్నలరం గరుణాయుమున్నతిన్. 41

క॥ ఆ యయ్యనభూపాలుం, డాయతకృతి పొట్టలింగ ♦ నాథ్యతను గనెన్
శ్రీయోబలధారేయుని, భూయోజయశాలి కీర్తి♦భూషితు నామిన్. 42

క॥ ఘనుఁ డతఁడు మాస్తకరియును, మనుజేంద్రునిపుత్త్రికను ♦ మాదిక్కుండేయ
మ్మను జెన్నకూరసత్కుల, జనితన్ మాచమ యనియెడు ♦ సతిని వరించెన్. 43

సీ॥ ఏఘనోదారుఁ డ♦క్షీణ్ణముఖ ఫలియింప, బహుబుధజనము ♦ ప్రియతఁ దెలఁగ
సేనరేంద్రాగ్రణి ♦ దొలగని మన్ననగన్న, వాహిని స్వప్నంబు ♦ వసలఁ జేసె
నేధర్మచారిత్రుఁ ♦ డెన్న గుణాఢ్యుఁడై, యమునికిజయసం♦గతిని వసరె
నేభాను తేజుఁడు ♦ శోభానివహసని, క్షితిచక్రసతమునా♦స్నతిని గాంచె.

గీ॥ సతఁడునృపతిమాత్రుండె రా♦జాధిరాజ, మండనోద్దండగండన♦గండబిరుద
చండభుజదండవిక్రమ ♦ సాహసుండు, సాంద్రసుగుణాళి పొట్టలిం♦గేంద్రమౌళి.

ఆ॥ భైరకూరు తనకుఁ♦బరగ నివాసమ్ము, రాజ్యభరముఁ బూనె ♦ రమణ మీరఁ 45
బ్రతిభ పొట్టలింగ ♦ పార్థివచంద్రుండు, విశదయశము సకల ♦ దిశల వెలయ.

సీ॥ ఘనదుర్గవర్గను♦ల్లానివిరోధుల, ఘనదుర్గనర్గను♦ల్లాగఁ జేసెఁ
గరదానమహిమంబుఁ ♦ గాంచని విమతుల, గరదానమహిమంబుఁ♦గాంచఁ జేసె
మిత్త్రపద్ధతిఁదప్పి ♦ మెలఁగెడువైరుల, మిత్త్రపద్ధతిఁ జెంది ♦ మెలయఁ జేసె
నెలమిఁ బాదము లాశ్ర♦యింపనిరిపులను, నెలమి బాదము లాశ్ర♦యింపఁ జేసె
ననుచు మెచ్చుచు జనులరమా♦వనజనయన, యాజి నిర్వాణిభుజపీఠి ♦ నాశ్రయించె
నతనినుతియింపఁ దరమె యు♦దార్యధైర్య, భైరకూరిపొట్టలింగభూ♦పాలవర్య. 46

క॥ శ్రీముత్తకూరి తమ్మ, క్ష్మామండలవిభుఁడు సమయ♦సాహసవిజయ
స్థేమాభిరాముఁ డగుచును, భూమండలిఁ గీర్తిగాంచె ♦ బుధులుం బొగడన్. 47

తే॥ భూరిసుగుణుండు తమ్మేంద్ర♦భూవరుండు, ప్రేమ వెంపల్లెకులజయౌ♦విస్సమాంబ
వీరమాంబయు సేనాంబ ♦ వీరు తనకు, ధర్మపత్నులుగాఁగను ♦ ధరణి వెలసె. 48

క॥ మానవతీరత్నంబగు, సేనాంబారమణియందు ♦ నెయ్యము దనరన్
శ్రీనిధి తమ్మేంద్రుఁడుఁ గనె, సూనున్ లింగక్షితీంద్రు ♦ శుభగుణసాంద్రున్ 49

క॥ తేజోనిధి యాలింగ,క్ష్మాజాని వరించె నేనమను ♦ చెన్నకురీ
రాజత్కులసంభవ న,మ్మాజమ్మాంగనను నంజ♦మాంబాయువతిన్. 50

క॥ ఇమ్మహి నాలింగేంద్రుం, డమ్మాజమయందుఁ గనియె ♦ నతిశయముగఁ జె
న్నమ్మను గుణమణియగు వీ,రమ్మను లింగేంద్రు హరియ♦మాంబావసితన్ 51

క॥ అంజాంబయందునను మది, రంజిల్లఁగఁ గనియెఁ బుత్త్రు ♦ రసికజనమనో
రంజను శాత్రవపుంజవి,భంజను దమ్మేంద్రు సమిత♦భాగ్యు నరేంద్రున్. 52

క॥ పావని నాచెన్నాంబను, శ్రీవెలయఁగఁ బెండ్లియయ్యె ♦ స్థిరశౌర్యకళా
ప్రావీణ్యుఁడు చెన్నకురీ,దేవపగౌడార్యసుతుఁడు ♦ తేజం బెసఁగన్. 53

ఉ॥ ఆదరణీయసద్గుణగ♦ణాన్వితయై తగు చెన్నమాంబ పు
ణ్యోదయ మెన్నఁగాఁ దరమె ♦ యుత్తమశీల వివేకసంపదన్.
మేదినిఁ బుట్టినింటికిని ♦ మెట్టినయింటికిఁ గీర్తిఁ దెచ్చె నా
మోద మెసంగ సర్వజన♦ముల్ గొనియాడ దిగంతరంబులన్. 54

క॥ భూరితరసద్గుణాకర ♦ వీరమ్మను చెన్నకూరి♦విమలాన్వయవి
స్తారుఁడు హరియపగౌడుగ,ధీరుండు వివాహమయ్యెఁ ♦ దేజం బెసఁగన్. 55

క॥ సురుచిరశుభలక్షణయుత, హిరిమాంబను బెండ్లియయ్యె ♦ నీప్సితమెసఁగన్
వరగుణధుర్యుఁడు చెన్నం,గురియప్పనగౌడు జనులు♦ గొనియాడంగన్. 56

క॥ ఆ లింగనృపతితనయుం, డా లింగనృపాలకుం డు♦దంచితవిజయ
శ్రీల నిరవొందె నెంతయు, ఫాలాక్షపదాబ్జయుగ్మ♦భజనం దగుచున్. 57

సీ॥ ధరణి రాజులుగాని ♦ ధరణి రాజులుగారు, దీటు దారుక్షమా ♦ దివ్యరుచుల
నిన కేసరులుగాని ♦ నిన కేసరులుగారు, ప్రతి ప్రతాపాటోప♦పటుబలముల
నలన రేంద్రులుగాని ♦ నలన రేంద్రులుగారు, పురుడు భాసురవచో ♦ భోగములను
గోత్రేశ్వరులుగాని ♦ గోత్రేశ్వరులుగారు, సరి ధైర్యబంధురై♦శ్వర్యములను
ఇతని కని యెన్న ధారుణీ♦పతులు దిశల, వెలసె నెవ్వాఁడు ప్రఖ్యాతి ♦ విస్తరిల్ల
నతఁడు జెలువొందు రాజవే♦శ్యాభుజంగ,జయబిరుదశాలి లింగభూ♦జానిమౌళి.

ఉ॥ లింగనృపాలపుత్త్రుఁడగు♦లింగనృపాలుని శుభ్రకీర్తి శూ
లింగని శారదాభ్రపట♦లింగని నాకధునీతరంగపా
లింగని నీలచేలుని హా♦లింగని మానసవిస్ఫురన్మరా
ళింగని పద్మగర్భుని చె♦లింగని సారె హసించు నెంతయున్. 59

క॥ ధర మురుసువంశపావనుఁ, డరిభేదియుఁ బీచగండ ♦ హల్లిపురీంద్రుం
డురుధైర్యసురాహార్యుఁడు, గరిమన్ క్షితిచోళబసవ♦గౌ డిరవొందున్. 60

ఆ॥ అతనిధర్మపత్ని ♦ యగు సంజమాంబిక, చెలువుసనగు మిగుల ♦ సిరులసంగ
వారికిరువురకును ♦ వసుధకన్యకలీలఁ, గలిగె దేవమాంబ ♦ గరిమమెరయ. 61

క॥ ఘనమతి నాదేవాంబా, వని తానుణెఁ జెన్నకూరి ♦ వంశేశు నేనాం
బను గల్యాణంబయ్యెను, జనుగ నాలింగవిభుఁ డు ♦ దానాపాత్రికిన్. 62

ఆ॥ సిరులనతిశయిల్లు ♦ శీలంబు భాసిల్లు, దేవమానసన్య ♦ శేశిల్లు
భావమందు నస్సుమ ♦ పతిభక్తిరంజిల్లు, దేవమాంబ కనని ♦ దీనిపలెదె. 63

మ॥ కలితప్రాభవుఁ డర్థికల్పకము సం♦గ్రామైకకంటీరవుం
డల లింగేంద్రుఁడు దేవమాంబకు సమ♦స్తశ్రీల చెన్నొందికన్
గలకంఠీమణి సంజమాంబకు లస♦ద్గాంభీర్యవారాశి ను
జ్జ్వలశౌర్యు న్నిఖిలవాగధిప్రభుని భా♦స్వద్దర్పుఁ గాంచె న్గమున్. 64

క॥ అలనేణాంబాయువతికి, సలసెఁగెఁ గలిగినభోగపుఁ ♦ డవమ్మాదమ్మా
లలన నలవంజనృపతిని, నెలయగ వినమ్మంబ చెన్న♦విభు సంజాంబన్. 65

క॥ జననుత నాదేవాంబా, తనయుసు సంజాంబికాసు♦ధాకరబింబా
స్యను గోటూరిసువంశా, గ్రణి ముమ్మడిచిక్కరాయ♦ఘనుఁడు వరించెన్. 66

క॥ ఆయిరువుర కిమ్మడిచిక, రాయలు జన్మించె సకలరాజశ్రీధా
రేయుఁడు విశ్రాణనరా, ధేయుండును నిఖిలజనవి♦ధేయుఁడు జగతిన్. 67

శా॥ ఆలింగేంద్రుని కూర్మినందనుఁడు ప్రో♦ద్యద్వాక్సిద్ధిగాంభీర్యుఁ డు
ద్వేలౌదార్యుఁ డహర్య్యధైర్యుఁడు జగ♦ద్విఖ్యాతశౌర్యుండు దా
శ్రీలొప్పంగ నిఖిలవాగధిప్రభుఁడు కీ♦ర్తిస్ఫూర్తి నశ్రాంతమున్
వాలాయంబు వివాహమై జనవమాం♦బ న్సంజమాంబాముణిన్. 68

క॥ క్షితిఁ జెన్నకూరివంశా, మృతజలధికి లక్ష్మివోలె ♦ మిక్కిలి వెలఁగెన్
బతిభక్తిని సాటి యగుం, గతియన జనవాంబసకల♦ధర్మములఁ గనన్. 69

క॥ చెలువునవోలి మహాస్వయు, కలశాంబుధి కల్పవల్లి♦కైవడిఁ దనరెన్
విలసితగుణ పతిహృదయం, బలరించె న్భక్తి సంజ♦మాంబాసతియున్. 60

వ॥ అని యిట్లు తద్వంశావతారం బభివర్ణించి. 71

షష్ఠ్యంతములు.

కం॥ ఓంకారనిలయునకు నిర, హంకారునకున్ భుజంగ♦మాంగదముకుటా
లంకారునకును రాజీ, వాంకవిదారునకు నరుద♦యాంకూరునకున్. 72

సేవకజనహృదయంగము, సేవధికి దయాంబునిధికి ♦ జిరతరసురబృం
దావననిధికిని సకలశు, భావధికి శరధిశరధి♦కజసారధికిన్. 73

క॥ కమలాహితధరునకుఁ గర, కమలాహితకమలునకును ♦ గమలాప్తునకున్
గమలాహితవిమలునకున్, గమలాహితహృదయకమల ♦ కమలాప్తునకున్. 74

క॥ గంభీరమహామహిమున, కంభోజభవాండపాల ♦ నారంభునకున్
జంభారివినుతహరణవి,జృంభితసంరంభునకును ♦ శ్రీశంభునకున్. 75

క॥ గిరితనయాధ్యక్షునకున్, బురశిక్షణదక్షునకును ♦ ముఖువాగళుభూ
వరరక్షణదీక్షాచణ, పరిపూర్ణకటాక్షునకును ♦ ఫాలాక్షునకున్. 76

వ॥ అంకితంబుగా నేఁ దెలిఁగింపంబూనిన శ్రీశివరహస్యఖండంబునకుఁ గథాక్రమం
బెట్టిదనిన. 77

కథా ప్రారంభము.

శా॥ ప్రాంచత్కాంచనరత్నసౌధశిఖర ♦ ప్రారూఢచంద్రాననా
చంచత్కజ్జలలాంఛితాంతరవిరాజ ♦ చ్ఛందప్రబింబంబునై
పంచాస్యప్రియధామమై సకలసం ♦ పద్భోగసౌభాగ్యమై
కాంచీపట్టణ మొప్పు ధాత్రికి నలం ♦ కారంబు చూపట్టగన్. 78

వ॥ అప్పురంబున మున్నప్పరమేష్ఠి యీశ్వరకృప సకలప్రజాసృజనంబును జేయఁ
గోరి పరమేశ్వరచరణారవిందభక్తిపరాయణుం డగుచు నుండ నచ్చోటికిఁ
గొందఱు పుణ్యతమంబు నుత్తమంబునైన గార్హస్థ్యమునఁ దనరి సంయుతమాన
సులై వైఘానసాశ్రమంబునఁ దపంబొనర్ప నర్హస్థలం బడుగుటకుఁ బద్మగర్భు
నికటంబునకు వచ్చి కృతప్రణాములై యంజలిఁజేసి, దేవా! యేము వానప్రస్థ
పరాయణులమై యెచ్చటఁ దపంబు సల్పుదు మది సెప్పుము, నీకు నమస్కరించెద
మనిన ఋషులవచనంబులు విని వారిజాసనుండు ముహూర్తంబు ధ్యానించి,
కుశకూర్చంబుఁ గొని, శకటంబు రచియించి దీని నధిరోహించి చనఁ డెందేని
నీ చక్రంబు నేములు శ్లక్ష్ణశిలాఘర్షణంబున శీర్ణంబులగు నవ్వనంబు మీకుఁ
దపస్స్థానంబు నగు నరుగుఁ డని నిర్దేశించి విరించి గిరిజామహేశులం దలంచి
వారల వీడ్కొనియె, నంత. 79

ఆ॥ అట్లు వారు నసఁగ ♦ నాబండినేములు, శీర్ణమయ్యె విపిన ♦ సీమ నొకట
నశ్మఘృష్టి దాన ♦ నవ్వనంబునకును, నైమిశం బనంగ ♦ నామమయ్యె. 80

శా॥ నానామౌనివరేణ్యపుణ్యపదమై ♦ నవ్యప్రవాళస్ఫుర
త్సూనవ్రాతలసత్ఫలోత్కర పరి ♦ స్ఫూర్జన్మహీజాతమై

యానందచ్ఛుకశారికానిభగిరిన్ • యూ సౌవర్ణాంచద్గగ
త్ప్రిణాంక్షై భువి స్తైమితంబది మహత్మ్యంబగణ్యంబు నా. 81

వ॥ అది మఱియు మందారమహాంఘ్రిపసహకారవనవిరాజితాశోకపున్నాగనంబు జంబీర మాతులుంగలవంగచందనకుందకురవకపాటలీవకుళకేతకీచంపకప్రముఖ నిఖిల భూమిజమహోత్కృత్తంబును, శుకశారికాకోకిలచకోరహంసమయూరసారసబలాకాదులకంఠరవ కంఠితకామినీకంఠరవకలితంబును [illegible] లాలామముఖ [illegible] ఖంబును, [illegible] దోహదమంగళారసం కలితసంపూర్ణకమలకల్హారకుముదోత్పలనివాసరాంధమధుపాగతమనో హరంబును, [illegible] ప్రభృతినానా మృగపక్షిరాజినిషేవ్యంబును, [illegible] మణికిరణాత పంబును, సుగంధజలపూరితనదీనదసరోవరసంభరితంబును, భగీరథ మనోరథఫలితనానాలలితతరంగమాలికామాన మందాకినీప్రవాహపవి త్రీకృతపవనంబును, విదళితపాపసంఘంబు సుమనోమనోహరంబునుంబోలె [illegible] నానంబై, [illegible] బునుంబోలె సంతత స్వాహాస్వధాప్రశంసా భిరామంబై, నందనవనంబునుంబోలె [illegible] ప్రవనంబై, వైబుధనిలయంబునుంబోలె [illegible] సంబై, [illegible] బునుంబోలె నమృ తనిధానంబై, సమీరసదనంబునుంబోలె [illegible] ధామంబై, యలకా పురంబునుంబోలె [illegible], [illegible] బునుంబోలె [illegible] మ్యంబై, సత్యలోకంబునుంబోలె సకలాగమశాస్త్ర [illegible] మానంబై, [illegible] బునుంబోలె గాయత్రీజపాన్వితంబై, ధరిత్రీంబునుంబోలె [illegible] గబై తపోభాగ్యం బగుచుండు నా [illegible] మిత్రంబు [illegible] వర్ష సంజ్ఞకంబైన సత్త్రంబునఁ బ్రమింపనాసనుమయంబున [illegible] గ్రిగముల్యందున, బురాణపఠనప్రియుండగు, [illegible] నగు సూతుం డేతెంచిన. 82

తే॥ సూతుబహుపురాణకథాను • మీతుసఖుల, [illegible] పురాణంబుల్యచరితుఁ
జేరమఁ గనుగొని పూజించి • [illegible] మునిసంఘ మనియె. 83

క॥ భువి నీవలెఁ బుణ్యకథా, [illegible] • [illegible]
త్సవము ఘటింపను [illegible], [illegible] సూత • [illegible] గుణాఢ్యా.

క॥ స్కందునిచరితంబులు భువి, బృందారకబృం [illegible] • [illegible]
నందకరంబులు వీనుల, విందుగ వినిపింపవయ్య • వినియెద మేముల్. 85

వ॥ అమ్మహానుభావుం డెట్లు సంభవించె? శాంభవతేజంబువలన శరవణో ద్భవుం డెట్టులయ్యెఁ? గళ్ళరాత్రియుం బెట్టిది? యే యే దానవులం జయించె? రథగజతురంగంబులు గలిగియుండియు నమ్మహామహునకు మయూరంబు

వాహనం బగుటెట్లు? శక్త్యాదిసాధనంబు లుండియు దామ్రిచూడంబును గరంబున ధరించుటేల? అప్పార్వతేయునకుఁ బాణిగృహీతు లెవ్వరు? తత్కథాకర్ణనంబున శ్రేయం బెద్ది సంభవిల్లుఁ? దదీయచరితంబులు శ్రవణానందభరితంబులుగఁ బ్రశంసింపవే యని ప్రియంబు జనింప శౌనకాదిమహామును లడిగిన సూతుం డి ట్లనియె. 86

—* అష్టాదశపురాణవివరణము *—

క॥ మునులార! యీ షడాస్యుని, యనఘచరిత్రంబు లవని • నద్భుతము లవా
జ్ఞానవిషయములు వశమె, ప్రణుతింపఁగ వేయినోళ్ళ • ఫణిపతికైనన్. 87

క॥ వివిధశ్రేయోమూలం,బు వసుధ ధర్మార్థకామ • మోక్షకరంబున్
భవసంభవచరితం బిది, భవపుంజహరంబు భక్తి • పరులై విన్నన్. 88

వ॥ మఱియు సకలాభీష్టప్రదంబులుఁ బరమపావనంబులు నైన కుమారచరితంబు లేకాగ్రచిత్తు లగుచు నాకర్ణింపుఁ డని నగజాగజాననసమేతంబుగా మహాదేవునిం భజియించి వ్యాసభట్టారకుం దలంచి సూతపుత్రుం డిట్లనియె. 89

క॥ అతులితమై కవికల్మష, తతిహరమౌ స్కందకీర్తి • ధన్యాత్ములకుం
బ్రతిదినము వినఁగఁ గల్గిన, శ్రుతియుగళరసాయనంబు • సువ్వె ధరిత్రిన్. 90

గీ॥ ఆదికల్పంబునందు యు•గాదిఁ దిరుగ, ద్వాపరాంతంబు సముపస్థి•తంబుగాఁగ
నపుడు సత్కర్మములయందు • నాస్థ లేక, మందమతులైరి భువిలోన • మర్త్యులెల్ల.

క॥ వేదాధ్యయనము మానిరి, వేదార్థవిచారమెల్ల • వితథం బయ్యెన్
లేదయ్యెను శాస్త్రములం, దాదరణముఁ సంభవించె • నన్యమతంబుల్. 92

వ॥ మఱియు నన్నంబే జగద్హేతు వని కొందఱు ప్రాణమనియు, మనం బనియు నానందం బనియు, నాదిత్యుం డనియు, వాయుదేవుం డనియు, ననలుం డనియు, సబ్జజుం డనియుఁ, గమలాంపతి యనియుఁ బ్రకృతిపురుషు లనియుఁ, గేవలకర్మం బనియు వారివారిచేతం బ్రశంసింపంబడియె. మఱియు బౌద్ధచార్వాకాది మతంబులు ప్రబలంబు లయ్యె. బహూక్తు లింకేటికి, నీశ్వరుండు కర్త గాఁడని వచియింపఁ దొడంగిరి. 93

ఉ॥ అత్తఱిఁ బద్మజాచ్యుతము•ఖామరతాపససంఘ మెల్ల నా
చిత్తజవైరిఁ జేరి నతిఁ•జేసి మహావినయంబు మీర దు
ర్వృత్తసమేతమైన కలి•రీతి వచింపఁ బురాంతకుండు ద
ళ్కొత్తఁ గృపారసంబు మది•లో హరి సబ్జుఁ గాంచి యెంతయున్ 94

గీ॥ వ్యాసమనుహూపములు దాల్చి • వసుధ మీఁదు, ద్వాపరంబున లోకహి•తంబు మీఱి
వేదశాస్త్రార్థపద్ధతి•విశదముగను, బ్రహ్మకర్మస్వరూపము•ల్బలుక ఁడనిన. 95

వ॥ తద్వ్యాసనంబున విష్ణ్వాది దేవతలు స్వాస్థానాంతరంబులు గ్రహించి పురాణశాస్త్రంబులును, పురాణంబులును, సంక్షేపించి లోకహితార్థంబుగా నొనర్చి రచి యొప్పసిన. 96

క॥ నారాయణుఁడు వ్యాసుండై తా నాఁడిగ నేర్పరించి ◆ యాభాగములన్
ధీరత మునిలాదుల సమ్ము, దానికిఁ బరిమితి సంజేసె ◆ తన వేదోక్తిన్. 97

వ॥ మఱియు నతండు. 98

మ॥ అనఘప్రౌఢి రచించె శైవభవి◆ష్యన్మార్కండేయంబులన్
ఘనలైంగ్యంబును స్కాందభాగవతమా◆త్స్యంబుల్ నారాయణా
మనమాహాత్మ్యంబులు స్కాందకౌర్మములు ◆ బ్రహ్మాండవామనముల్
ప్రణుతింపంగను బ్రహ్మకైవర్తము లోనై ◆ బ్రహ్మాండవామాగ్నేయమున్. 99

వ॥ ఇట్లు వ్యాసకృతపురాణంబులు లోకప్రసిద్ధి నొందియు నున్నం దనరఁ జేసెను; అందు శివప్రతిపాదకంబులై శైవభవిష్యన్మార్కండేయ లైంగ్యవారాహ స్కాంద మాత్స్య కౌర్మ వామన బ్రహ్మాండంబు లను పదియుం బ్రసిద్ధిగ్రంథంబులై శివమహిమం బ్రకటింపుచుండు; విష్ణుప్రతిపాదకంబులగు భాగవతనారదీయగారుడవైష్ణవంబులు నాలుగు విష్ణుసామ్రాజ్యకరంబులై యుండు; బ్రహ్మపద్మాగ్నేయ బ్రహ్మకైవర్తంబులు నాల్గును త్రిమూర్తిసామ్యకరంబులై బ్రహ్మాదిత్యాగ్ని ప్రతిపాదకంబులై యుండు; నివి యెనిమిదియు నష్టగ్రంథంబు లగు; పురాణంబు లన్నియుం జతుర్లక్షగ్రంథంబై తనరు; అటుగావున వేదశాస్త్రములందు శివుండు విశ్వాధికుండు; తలంపఁ బరమపురుషుండును, పరమేశ్వరుండును, పరబ్రహ్మంబును, పరంజ్యోతిస్స్వరూపంబును, మంగళంబులకు మంగళంబును, పావనంబులకు పావనంబునునై యుండు; సకలాగమాంతరహస్యం బున్నియు నతనిం బ్రతిపాదింపుచుండు; శైవపురాణంబులు సాత్త్వికంబు; లవి బ్రాహ్మణులకుం బ్రశస్తంబులు; జ్ఞానోపదేష్టయు, శుద్ధస్ఫటికసన్నిభుండును నిద్రాహారరహితుండును, బ్రాహ్మణాధిపతియును శివుం డగుట, తద్ధర్మంబులు బరమపవిత్రంబులై హింసాదోషపరాఙ్ముఖంబులునై ద్విజగుణంబులకు హితంబులై యొప్పు; మఱియు వైష్ణవంబులు నాల్గును తామసంబు; లవి క్షత్త్రియులకుఁ బ్రశస్తంబులు; నీలవర్ణుండును, శేషశాయియు, భక్తవిమోహకుండును, క్షత్త్రియాధిపతియు నగుట తద్ధర్మంబులు నిద్రాప్రమాదవంచనాదులు విష్ణువునకుం గలిగియుండు; తద్ధర్మంబులు రాజులకర్హంబులు; బ్రహ్మపాద్మంబులు రాజసంబు; లవి వైశ్యులకు నుపాస్యంబులు; రజంబు రక్తవర్ణంబు దుఃఖాస్పదంబు చంచలంబునై యుండు నాగ్నేయసావిత్రంబులు త్రిగుణాత్మకంబు; లటుగావున శైవంబులు విప్రప్రియంబులై యుండు. 100

తే॥ చెలఁగివినరయ్య యోముని♦శ్రేష్ఠులార,సురుచిరస్ఫూర్తినత్యంత♦సుఖద మగుచు
నాపురాణంబులన్నింటి♦కతిశయముగస్కాందమింపొందునిగమాంత♦సారమగుచు.

క॥ ఘనపంచాశత్ఖండము, లొనరఁగ షట్సంహితల స♦మున్నతి స్కాందం
బనయము లక్షగ్రంథం,బు నిరూఢిగఁ గలిగి చెలఁగు ♦ బుధులు నుతింపన్. 102

గీ॥ ప్రథమము సనత్కుమారాఖ్యఁ ♦ బరగు; రెండ
వయది సూతసంహిత; మూఁడ♦వయది బ్రాహ్మి;
శాంకరి తురీయ; యొప్పు వై♦ష్ణవియుఁ బంచ
మి యన; షష్ఠియు నగుచు సౌ♦రియుఁ జెలంగు. 103

ఉ॥ సౌరి సహస్రసంఖ్యఁదగు; ♦ శాంకరి ముప్పదివేలు; నైదువేల్
పేరుకొనంగ వైష్ణవికిఁ; ♦ బెంపుగ బ్రాహ్మికి మూఁడువేలు; సొం
పారఁగ నారువే లొనరు ♦ నట్ల ద్వితీయకు; నేబదేను వే
లారయ గ్రంథముల్ గలిగి ♦ యందము జెందు సనత్కుమారియున్.

గీ॥ అందు శంకరసంహిత ♦ యలరుచుండు, వేదసంహితయగుచును ♦ విబుధులెన్న
నెలమి ద్వాదశఖండస♦మేతయగుచు, నాదిఖండఁబుశివరహ♦స్యాఖ్యఁదనరు. 105

వ॥ అదియు సంభవకాండంబు నాసురంబు వీరమాహేంద్రంబు యుద్ధకాండంబు దేవ
కాండంబు దక్షకాండంబు నుపదేశకాండంబు ననునష్టకాండంబులుగలిగి త్రయో
దశసహస్రగ్రంథంబై యొప్పు; నందు గుహచరిత్రంబు సర్వంబును వ్యాసభట్టా
రకులచే విస్తరింపఁ బడినది. నే నది యుక్తన్యసించెద సావధానముగా వినుం డని
సూతుండు పరమహర్షసమేతుండై శౌనకాదిమహామునుల కిట్లనియె. 106

—* సతి పరమేశ్వరుఁ బునర్జన్మమిమ్మని వేడుట *—

శా॥ కైలాసాచలశృంగమందుఁ ద్విజగ♦త్కల్యాణసంధాయకుం
బ్రాలేయాంశుకళావతంసుఁ దటినీ♦భాస్వజ్జటాజూటునిన్
లీలం గాంచి తదంఘ్రిపంకజరజో♦లేశంబు ఫాలేందురే
ఖాలంకారముగాగ మ్రొక్కి సతి భ♦వ్యప్రార్థిఁ బల్కెం గడున్. 107

క॥ నీసూక్తి వినక జనకుని,వాసం బని పోవఁ; దండ్రి ♦ నారక నాకుం
జేసినయవమానం బిది, హా సైపఁగవశమె యాత్మ? ♦ నఖిలేశ! శివా! 108

క॥ దక్షుఁడు సకలక్రతువిధి,దక్షుఁడు తా నగుచు దివిజ♦తాపసులకు హవి
ర్దక్షిణలఁ దేల్చి వగున ను, పేక్షామతిఁ జేసి మిమ్ముఁ ♦ బేర్కొన కాత్మన్. 109

క॥ కని వాని యపచ్చరితముఁ, జెనఁటి శివద్రోహి డాయఁ ♦ జిత్తము రా కే
జనుదెంచితి యుష్మత్పద,వనజంబులకడకు రోష♦వశతన్ వేగన్. 110

క॥ వినుండు సంగరోగ్రా, కారుండై యాగ్నేయమున ♦ గర్వమునం జెలఁగ
వారక దక్షునినిజమా, ర్గాగతభుజాంచితక్రియలంబు ♦ వర్ణింపనునేల. 111

వ॥ అ ట్లయ్యును. 112

క॥ నను దాక్షాయణి యనుచును, జనులెల్ల న్బిలుతు రది యసహ్యము మదికిన్
జననాంతరమున్ గోరెద, జననస్థానంబుఁ దెల్పు ♦ సత్కృప నాకున్. 113

వ॥ అనినం బ్రియురాలిపలుకులు విని యానందించుచుం జంద్రశేఖరుం డిట్లనియె.

సీ॥ మహనీయతరదివ్య♦మణిధాతువులవాఁడు, సుమనోధరశిఖా♦స్ఫురణవాఁడు
కటకసంచరసిద్ధ ♦ గంధర్వతతివాఁడు, సలఘువంశోన్నతి ♦ నలరువాఁడు
సమధికవాహినీ ♦ సంపద గలవాఁడు, నాకల్పవిస్ఫూర్తి ♦ నలరువాఁడు
బహుధాతురాగశో♦భాప్రతిమ గలవాఁడు, స్వర్ణమయాభ్యవా♦సములవాఁడు
కలితకిన్నరగాయకీ♦గానవినుత, మానసతీసానుతీరము ♦ మహిమవాఁడు
కలఁడు హిమవంతుఁ డనఁగ ♦ భూధరపతి, భాస్వర నగేంద్రుఁ డమ్మహా♦మూర్తి జెలఁగి.

ఉ॥ మానుగ దేవదృంద బహు♦మానితసంపదల న్జెలంగి సం
తానసమానభూరుహావి♦తానముల న్విమణీయమైన యా
సానుమదగ్రిగణ్యునకు ♦ సానుగుణావ్రిథమానలీలచే
మేనక కాంతయై తనరు ♦ మేనఁ గళావిభవంబు రంజిలన్. 116

క॥ ధరణీధరవరుఁ డాతఁడు, గరిమను నిన్నుం గుమారి♦గాఁ బడయు భవ
చ్చరణధ్యానతపస్యా, చరణోత్సుకుఁ డగు ననస్య♦రోగుఁడు డగుచున్. 117

క॥ వానికుటుంబిని పితరుల, మానసపుత్రియు మేన ♦ మానిగోరును ని
న్నే నందనిగా వారి క, న్యానమునఁగ మనోరథంబు ♦ నానఁగూర్పఁ దగున్. 118

వ॥ అని యానతిచ్చినఁ బతియనుమతిం గొని సతీదేవి వారియందు జన్మింపఁ
దలంచె నంత. 119

క॥ తాపసవేషుండై గిరి, తాపసి మీఁద న్విభూతి♦ధవళిమ మేనం
జూపట్టి సరుదాశ్రితుఁడై, జూపట్టె న్నాసికాగ్ర♦సుస్థిరతఁ దగన్. 120

మ॥ ఘనత న్మేఖలమౌంజియై చెలఁగఁగాఁ ♦ గాషాయవస్త్రంబు గా
గను ధాతువ్రజశోణిమంబు శిఖరా♦గ్రింబులు వల్లీచ్ఛటల్
దనరంగా విలసజ్జటాపటలమై ♦ ధ్యానింపుచున్ శాంకరిన్
వనితారత్నము యోగినీతిలకమై ♦ వర్తింపగాఁ జెంగటన్. 121

క॥ అనిలాంబుపర్ణభక్షణ, మనిశంబును జేసికొనుచు ♦ నత్యంతము దాం
తిని శాంతిని నిరవొందుచు, ననఘత రమణీనమేతుఁ♦డై యారీతిన్. 122

క॥ పరదేవతాంఘ్రిసేవా, పరత న్విషయార్థనికర♦పరతంత్రుఁడు గా
కరుదుగఁ దపోగరిష్ఠతఁ, బరగోష్ఠి న్విడిచి మౌన♦భావముతోడన్. 123

వ॥ మఱియు గ్రీష్మంబునఁ బంచాగ్నిమధ్యంబున నిలుచుచుఁ బ్రావృషేణ్యాదినంబులఁ బయోధరధారం దోఁగుచుఁ బురాతనశరీరంబునుంబోలె హేమంతంబునందు హిమబిందువుల నానుచు, శిశిరంబున జలాంతరవాసంబుఁ జేయుచు, వసంతంబున నాదిత్యాభిముఖలోచనుం డగుచు, ననన్యపరాఙ్ముఖుండై దేవీసూక్తంబులఁ జపియించుచు, ఛాయయుంబోలె భార్యయగు మేనక యనువర్తింప నాహిమవంతుండు దపంబుసేయ బహుకాలంబు సనియె, నప్పుడు. 124

—* సతి హిమవంతు నింట జన్మించుట *—

క॥ మానసరమణీయంబగు, మానసకాసారమునకు ♦ మహిమ దలిర్పన్.
మౌనంబున హిమవంతుఁడు, స్నానార్థము బోవ నందు ♦ సత్కృపతోడన్. 125

క॥ దేవి తదీయతపస్స్థితి, భావించి ప్రసన్నయయ్యె ♦ బాలికయై యిం
దీవరదళమున నల రా, జీవంబున లక్ష్మివోలెఁ ♦ జెలువు దలిర్పన్. 126

మ॥ కనియెం జెంగట శైలపుంగవుఁడు దృ♦క్కంజాతపర్వంబుగా
వనజంబందు జతుర్భుజ న్నిటలదృ♦గ్వామార్ధదేహన్ దిరినే
త్రిను జంద్రార్ధవిభూషణాంచితకప♦ర్దన్ జంద్రబింబాననన్
ఘనవిద్యున్నిభగాత్రి మందహాసితన్ ♦ గల్యాణినిన్ శాంకరిన్. 127

క॥ కని హిమవంతుఁడు మోదము, బెనగొనఁ బెన్నిధిని గన్న ♦ పేదయుఁబోలెన్
బ్రణుతి ఘటించుచు దేవిని, గొని చని యెన్ భవనమునకుఁ ♦ గోర్కి ఘటిల్లన్. 128

క॥ మేనకయు దేవదేవిని, నానందము మీఱఁగాంచి ♦ యాత్మేశ్వరుతోఁ
దాను సపర్యావిధులను, మానుగ ఘటియించె భక్తి ♦ మదిఁ జిగురొత్తన్ 129

క॥ పాలిండ్లఁ బాలు నిండగఁ, బ్రాలేయనగేంద్రపత్ని ♦ బహువత్సలతన్
బాలామణిఁ గేలంగొని, పాలిడఁ దొడమీఁద నిడియెఁ ♦ బ్రియుడ మెసంగన్. 130

వ॥ అప్పుడు. 131

మ॥ మొరసె న్నింగి సుపర్వదుందుభిరవం♦బుల్, బుష్పవర్షంబులున్
గురిసె, న్నిర్జరమానిసంతతికిఁ జే♦కూరె న్బ్రమోదంబు, కి
న్నరులుం బాడిరి, నాకలోకగణికా ♦ నాట్యంబు లింపొందె, వి
స్ఫురణ న్వీచె మరుత్కిశోరములు సొం♦పొంద న్సుగంధంబులై. 132

మ॥ భువనస్రష్టయు మాధవుం డిరువురుం♦ బూర్వంబుగా రాఁగ న
ద్దివిజాధీశకృశానుభానుజపలా♦శిప్రత్యగాశాధిరా

ట్టనసా శ్రీశము హేంసు లయ్యఖండింద్యాలు [illegible]
త్సనము స్వాడంగఁ గావిసీనహిత్సు [illegible] ♦ [illegible] 133

క॥ ఈమహీంధ్రగిరివల్లభుఁ, డీ మేనక [illegible] ♦ [illegible]
స్వామిాచీస్వయం బనిశం, [illegible] ♦ [illegible]ంచెఁ. 134

క॥ సగరాజు నఘాయుతమ్ముగ, జగ[illegible] దేవ దేవ ♦ [illegible]
పొగడె [illegible]సమన్వితుఁ, డ[illegible] ♦ [illegible].

సీ॥ పాలితగీర్వాణి ♦ [illegible], [illegible] ♦ శరణు శరణు
భక్తకల్పకవల్లి ♦ [illegible]భాగ్యసంపత్తి, జగము [illegible] ♦ శరణు శరణు
మనుజోత్తమ[illegible] ♦ మాహేశ[illegible], [illegible] ♦ శరణు శరణు
చంపకసుమనాస ♦ [illegible], [illegible] ♦ శరణు శరణు
ననజభ[illegible] ♦ [illegible], [illegible] ♦ శరణు శరణు
ఆదిశక్తి పరంజ్యోతి ♦ [illegible], [illegible] మాహేశ్వరి ♦ శరణు శరణు.

సీ॥ ఏ దేవి శివునకు ♦ నాదిమశక్తియు, [illegible] దానయూ ♦ భామినిముగ
నర్ధదేహము శరీర♦మ్మొ నొసంగు నీదేవి, శక్తియుఁ దానయూ ♦ శంకరునకు
జ్ఞాన మిచ్ఛాక్రియల్ ♦ శంభున కీ దేవి, మాయయుఁ దానయూ ♦ మహిమ దనరఁ
బతి సుమంగళునిగాఁ ♦ బ్రకటించు నీదేవి, గరిమతో సర్వజ్ఞ♦గళయునగుచుఁ
బరిహరించును మరి జంతు♦పటలముసకు, [illegible] ♦ లాపదలఁ
గరుణ నీదేవి, యట్టి జ♦గజ్జననికి, వందన మొనర్తు సుతియుంచి ♦ వాంఛితములు.

వ॥ ఇవ్విధంబున స్తోత్రపరాయణుండైన [illegible]
దయారసపాత్రంబుగా విలోకించి యజ్జగదంబిక యిట్లనియె. 138

క॥ జననీజనకులు మీరలు, వినుఁడు మహేశ్వరుని కేను ♦ వెలయుదు ససహా
యిని నగుచుఁ బురాతనమై, యనిశం బాతనికి శక్తి ♦ యగుచుఁ మరియున్. 139

మ॥ హరవామార్ధశరీరనై లలిఁ బడీ♦యార్జంబు [illegible]ంపఁగా
గరిమ న్నన్నుఁ గుతించి బ్రహ్మ తపముం♦గావించెఁ, దద్వాంఛ చే
కుర దక్షాత్మజనై లి నేను నిటలా♦క్షుం బాసి యాసత్త్వుఁ డ
ధ్వరమందున్ హాతుఁ డయ్యె శంకరునితో ♦ వైరంబు గావింపుచున్. 140

క॥ తత్సంబంధశరీరము, నుత్సర్జన జేసి మిమ్ము ♦ నర్థిని సుతనై
వాత్సల్యంబునఁ బొందితిఁ, బోత్రాసహాత్మఁ గాంచి మీత ♦ పోమహిమంబున్.

వ॥ అని నిజస్వరూపంబు దెలిపి తదనంతరం బయ్యంబ వారి నిజమాయావిస్మృ
తాత్మవిషయస్మరణులం జేయుచు. 142

క॥ భుజయుగళంబును నయనాం, బుజయుగళముఁ దాల్చి కనక♦పుత్త్రికయనఁగా
నిజముగఁ బుత్త్రికయయ్యెను, బ్రజ లెంచగ మేనకకును ♦ బర్వతపతికిన్. 143

క॥ మాయామోహితు లగుచున్, జాయాపతు లిర్వు రపుడు♦శైలజకు శుభ
శ్రీ యలర జాతకర్మము, జేయించిరి ద్విజులఁ బిలిచి ♦ చిత్త మిగుర్పన్. 144

క॥ కానుకలఁ గొంచుఁ బ్రేమను, జానపదుల్ పౌరజనులు ♦ సన్నిధి డాయన్
నానావిభవోన్నతులను, మానుగ నయ్యుత్సవంబు ♦ మహిమఁ జెలంగెన్. 145

క॥ ద్వాదశదివసంబందున, మోదంబు జెలంగ శైల♦ముఖ్యుం డనయం
బా దుహితకుఁ బార్వతి యని,యాదరమున నామకరణ ♦ మలర ఘటించెన్. 146

క॥ ఎన్నఁగ నాఱవనెలయం, దన్నప్రాశనముఁ జేసె ♦ నాత్మభవకు; న
భ్యున్నతి సప్తమమందునఁ, జెన్నుగఁ బ్రస్థానశుభముఁ ♦ జేకురఁ జేసెన్. 147

గీ॥ కుందనపుబొమ్మచందంబు ♦ గొమరు మిగిలి, సానఁదీఱినరత్నంబు♦చాయ మెఱసి
చంద్రరేఖయుఁ బోలె నా♦శైలకన్య, దినదినంబును వర్ధిల్లెఁ ♦ దేజమెసఁగ. 148

క॥ సుద్దులఁ దేనెలువడయఁగ, ముద్దులుగులుకంగ నడలు ♦ ముందఱనాడెన్
నిద్దఁపుమెఱుంగుమేనన్, ముద్దియ తలిదండ్రులకును ♦ ముచ్చటదనరన్. 149

వ॥ మఱియు. 150

సీ॥ గుజ్జనగూండ్లను ♦ గొమరొప్పఁగా వండు, బొమ్మలపెండ్లిండ్లు ♦ బొసగఁజేయుఁ
బూవుఁదీవియలకుఁ ♦ బోదిది వెట్టును బ్రేమ, నంచలతోఁగూడి♦యాడు వేడ్కఁ
బెంపుడుజిలుకలఁ ♦ బ్రియము మెప్పఁ బలికించు, గొనబుమాటల ముద్దు♦గుల్కుఁజాలఁ
గందుకంబులనాడు ♦ గాదిలిచెలులతోఁ, జిన్నారిపొన్నారి ♦ చెలువుఁజూపుఁ

గీ॥ గాళ్లరతనంపుటందియల్♦ఘల్లురనఁగఁ, గోర్కె లెసగంగ మురిపెంబు♦గురియునపుడు
బాలలీలలు గన్నుల♦పండువుగను, రమ్యతరగాత్రి పర్వత♦రాజపుత్రి. 151

వ॥ ఇట్లు బాలక్రీడల ముద్దుఁజూపుచుఁ బంచవర్షంబులుఁ బూర్ణంబగుటయు. 152

—♦ పార్వతి పశుపతిం గూర్చి తపము సేయుట ♦—

మ॥ శివునిం భర్తగ మానసంబునఁ గడుం ♦ జింతింపుచు; న్నాటికిన్
శివపాదాంబుజయుగ్మమున్ దలచుచున్ ♦ జిత్తంబు రాజిల్లఁ గా
శివకారుణ్యకటాక్షదృష్టి వడయన్ ♦ జెన్నొంద వేమారు, న
య్యవనీభృద్వరకన్య భాస్వరతప♦స్యాలోలచేతోబ్జయై. 153

క॥ జననీజనకులమ్రోలను, వినయంబున వాంఛితంబు ♦ వినిపించిన నం
దనయభిలాషంబునుఁ గని, ఘనతరకృపతోడ మేన♦కాసతి పలికెన్. 154

ఉ॥ ఓసరసీరుహాక్షి! వినవో శుకవాణి! సుగంధి! లేని యా
యాసము నీ కిదేల? వల•నొప్ప తపం బొనరింపఁ; గాంచనా
వాసవిభూషణాంబరసు•వస్తువులన్ సుఖియించు మిప్పటిన్;
గాసికి నోర్తువె? గిరులఁ • గానలఁ దాపసకోటు లుండు గుహల్. 155

క॥ అని సుత "ఉ! మేతి" భణితిన్, జనని నిషేధింప నదియు•జనకులు వొగడన్
దనరుచుఁ బ్రేమాత్మకమై, ఘనముగ దేవికి నుమాఖ్య•గాఁ దెలుపొందెన్.

చ॥ జనకుఁడు శైలవల్లభుఁడు • సంతస మొప్పఁ దదీయవాంఛితం
బనుపుచుఁ డన్వయస్యల స•మంచితహాసవిలాసకేళులన్
న్వినయగుణాభిరాములను • వెంబడిఁ గూర్చి పిచంబు సేయఁగఁ బం
పిన, నవు డానగేంద్రసుత • పేరిమి జనింపఁగ మానసంబునన్. 157

ఉ॥ తేనియవాగు లిచ్చటను • దిన్నఁగ వాఁగెడువే, మృగీగణం
బీ నెలరాల బొబ్బలెడు•నిచ్చట నాడెడుచున్నె; కోకిలా
గానము లివ్వె వింటె? కల•కంఠి! యటంచు సఖీజనంబులన్
మానుగ హెచ్చరింప సస•మానమహామహిమాభిరామయై. 158

వ॥ చనుదెంచుచు. 159

సీ॥ మాతులుంగలవంగ•మాధవీపున్నాగ, చంపకాశోకభూ•జాతతతులఁ
బనసపిప్పలనింబ • పాటలీఖదిర, సహకారచందన•తమాలరుహములు
మందారఖర్జూర•మాలతీహింతాల, సరళతాళద్రుమ • సంఘములును
గుందకురంటక • కోవిదారతమాల, జంబూకదంబక•జంబీరములఁ
గమలకల్హారపరిమళ•కలితసలిల, నిర్మలోదారకాసార•నివహములును
పుష్పఫలజాలకిసలయ•పుంజములును, గలిగి యత్యంతహృద్యమై • యలరు చోట.

శా॥ గంగానిర్ఝరఘోషముల్, ప్రతిగుహా•గర్జన్మృగేంద్రధ్వనుల్,
రంగత్తుంగమహోత్తునిర్ఝరమహా•రావంబులుం, గిన్నరీ
సంగీతంబులు, హంససారసకల • స్వానంబులుం, బ్రోల్లస
ద్భృంగీనాదము లుల్లసిల్ల నొకచోఁ • బెంపొందె సుస్వాంతతన్. 161

వ॥ మఱియు గంధవాహాస్త సంధయాకృష్టగండశిలాన్యస్తకస్తూరికామృగమద పరి
మళపరంపరల సొంపుజనింప నిలింపనదినికటంబునఁ జటిలవకుళకులఘటిత గృ
హాంతరంబునఁ దపోవేషధారిణియై కుముదినీరమణకోటీర చరణరాజీవ
పూజనంబుఁ గావించుచు నచంచలభక్తి నర్మిలి చెలులు లుపంచితకుసుమకిసలయ
ఫలప్రసవంబులు సమకూర్పఁ దర్పణం బొనర్చుచు నప్పర్వతరాజతనయ
తపోనిష్ఠాగరిష్ఠయై యుండె నాసమయంబున. 162

—♦ శివుఁడు దక్షిణామూర్తిరూపంబున సనకాదులకుఁ దత్త్వ ముపదేశించుట ♦—

క॥ హరుఁ డాకైలాసంబునఁ, గరమున విజ్ఞానముద్ర ♦ గనుపట్టఁగ సు
స్థిరమతి వటమూలంబున, నిరుపమమహనీయయోగ♦నిష్ఠానిధియై. 163

గీ॥ దక్షిణామూర్తిరూపంబుఁ ♦ దాల్చి తాను, సకలవేదాంతసిద్ధాంత♦సరణి నెల్ల
మహిమమీఱంగఁ గరతలా♦మలకమట్లు, దెలియసనకాదిమునులకు♦ దెలుపుచుండె

క॥ తనమానససంభవు లగు, సనకాదులఁ జూచి బ్రహ్మ ♦ జగముల నిర్మిం
ప నియోగించిన, వారలు, జనకునిఁ గనుఁగొని విరక్తి ♦ జనియింప మదిన్. 165

క॥ లోకసృజనాధికారము, మాకేల ముముక్షులకును ♦ మానితమోక్ష
శ్రీకిం గారణమయి తగు, శ్రీకంఠపదాబ్జయుగళ ♦ సేవయుఁ దక్కన్. 166

వ॥ అని యమ్మహాఋషు లధికారబంధంబులం దగులక కేవలమోక్షపరాయ
ణులై శివచరణారవిందవందను లగుచు వచ్చిన. 167

క॥ ప్రకటితముగ వేదంబులు, సకలోపనిషద్రహస్య ♦ జాలం బెల్లన్
సకరుణహృదయుండై వారికి నుపదేశించె శివుఁడు ♦ బ్రేమదలిర్పన్. 168

వ॥ అంత నమ్మును లీశ్వరమాయచేత వేదవేదాంతవిద్యాపరిపూర్ణులయ్యుఁ దదీయ
రహస్యసిద్ధాంతంబుఁ జిత్తరంగంబున నిలుపనేరక మగిడి యుమారమణునివలన
బోధగ్రహణార్థంబు కలధౌతవిరాజితంబయిన కైలాసశిఖరంబునందు నపరి
మితానందనిర్భరంబగు భోగపురంబున స్మరణమాత్రంబున మోక్షప్రదంబై
యత్యంతశుభకరంబైన దివ్యభవనంబును బొంది నందీశ్వరునకుఁ దమ రాక నెఱిం
గించిన. 169

క॥ ఆతం డీశ్వరుననుమతి, నాతాపససంఘములను ♦ హరుసన్నిధికిన్
దోతేర వారు గనుఁగొని, శీతాంశువతంసుఁ బ్రణుతి♦సేయుచు భక్తిన్. 170

సీ॥ ఈవిశ్వ మంతయు ♦ నెవ్వాఁడు లీలచేఁ, బుట్టించు రక్షించుఁ ♦ బొల్పడంచు
నెలమి యనుగ్రహం ♦ బెవ్వానిచేఁ, దిరో,ధానంబు బరగు నె♦వ్వానివలన
నెవ్వానిపదరజం ♦ బెన్నఁ దారకమగు, దుస్తరసంసార♦తోయనిధికి,
నెవ్వాని భజియింప ♦ నిలలోన నంటవు, బ్రహ్మహత్యాదిపా♦పంబు, లట్టి
పరమపురుషుని శివు నుమా♦ప్రాణనాథు, సర్వలోకేశ్వరుని నిన్ను♦సారె మేము
శరణుజొచ్చెద; మపరాధ♦శతము లోర్చి, కావఁగదవయ్య నిర్వ్యాజ♦కరుణతోడ.

గీ॥ ప్రజల కభిధానమై యొప్పఁ♦బశువు లనఁగఁ, బసుల కెల్లను నీవును ♦ బ్రభుఁడ వగుటఁ
బశుపతి యటంచు నీపేరు ♦ బరగు శ్రుతుల, నట్టి నిన్ను నుతించెద♦మభవ! యీశ!

క॥ స్తవ్యుండగు పరమేశ్వరు, దివ్యాంఘ్రియుగంబు సంస్తు♦తింపుచు నిటులన్
భవ్యంబుగఁ బ్రార్థించిరి, నవ్యవచస్సుధలు గులుక ♦ నమ్రత దనరన్. 173

గీ॥ వివిధనిగమాగమంబులు ♦ విస్తరంబు, లగుట మాకు గ్రహింపఁగ ♦ నలవి కాదు
వేదసారంబు సంక్షేప ♦ విధము దెలియఁగ, మగిడి శంకర! బోధింపు ♦ మాకు దయను.

వ॥ అనుచు సనకాదులు ప్రార్థించిన దయాగరిష్ఠచిత్తాంతరంగుఁ డగుచుం దన్మనో
రథంబు సఫలంబుఁ జేయఁ బరమగురుండును, కోటిసూర్యప్రకాశుండును నగు
నిందుశేఖరుండు నందికేశ్వరుం గనుంగొని. 175

క॥ ఉపనిషదర్థరహస్యం, బుపదేశించెద మునుల ♦ కుఘనతరనిష్ఠం
గృపతో మదనుఁడు దక్కఁగ, నిపు డొగి రానీకు మిచటి ♦ కితరజనంబుల్. 176

వ॥ అని శిలాదనందనుని నిజమందిరద్వారంబున నియోగించి. 177

సీ॥ శరదిందునిర్మల ♦ చ్ఛవిఁ గుల్కు నెమ్మేన, శిరమున శశిరేఖ ♦ చెలువు మీఱ
వ్యాఘ్రచర్మంబుపై ♦ సమాలవీరాసనం, బమరంగ యోగప ♦ ట్టము ధరించి
అజ్ఞానమస్తక ♦ న్యస్తమౌ దక్షిణ, పాదంబుపై వామ ♦ పాద మొప్ప
సనకాదిమునిబృంద ♦ సంశయంబులు దీఱఁ, గనుమూసి యున్మనస్ఫూర్తి ♦ గరిమఁ బూని
పరమవైరాగ్యసంపద ♦ భాసిలంగ, మోహపాశవ్రజ్వలత్మకి ♦ మూలమగుచు
దక్షిణామూర్తియగుచు ఫా ♦ లేక్షణుండు, యోగనిష్ఠాగరిష్ఠుఁడై ♦ యొప్పినపుడు.

క॥ సకలసతీపతిమిథునము, ప్రకటంబుగ విగతమోహ ♦ పాశం బయ్యెన్
మకరధ్వజపుష్పాస్త్రం, ప్రకరము లెవ్వానియందుఁ ♦ బాఱక నిలిచెన్. 179

సీ॥ భారతీకుచకుంభ ♦ పరిరంభణప్రీతిఁ, జాలించె నంభోజ ♦ సంభవుండు
ఇందిరాధరసుధా ♦ స్యందవాంఛఁ దొలంగె, మదిలోనఁ గైటభ ♦ మర్దనుండు
చారుపులోమజా ♦ సంభోగసౌఖ్యంబు, విడిచెను జంభవి ♦ ద్వేషణుండు
కాంతాసమాగమ ♦ కౌతుకంబును మాని, సంతతంబు నిలిచె ♦ సముదయంబు
యక్షకిన్నరగరుడోర ♦ గాదినిఖిల, దంపతుల కాత్మమోహంబు ♦ దొలఁగె నపుడు
ప్రచురవైరాగ్యదీపితా ♦ భావమగుచుఁ, దనరెఁ జేతనాచేతనా ♦ త్మకము జగము.

క॥ రతితోడ సురతకేళీ, చతురత వీడ్కొనుచుఁ బంచ ♦ సాయకుఁ డుదయ
న్మతిఁ దాపసుఁడై పోయన, శతము నివృత్త్యాధికార ♦ సంపదుఁ డయ్యెన్. 181

వ॥ ఆసమయంబున.

సీ॥ జంభారివరదంతి ♦ చౌదంతముల నూకి, యటఁ జని హవ్యవా ♦ హనునిఁ దాకి
దండధరోద్దండ ♦ దర్పంబు వారించి, యటఁ బోసి పలలాశి ♦ నడ్డగించి
వరుణునిమీఁదను ♦ వారక దండెత్తి, యట వాలి పలుగాలి ♦ నణఁగ మొత్తి
ధనదునిపట్టణ ♦ స్థలిఁ జొచ్చి, గాలించి, యటదూరి పురవైరి ♦ నాగ్రహించి
చటులదోర్గర్వదనివార్య ♦ శౌర్యమహిమ, నెదురులేకను దిగ్జయం ♦ బెలమిఁ గాంచి
భాసురప్రౌఢిశూరప ♦ ద్మాసురుండు, శూరుఁడై మించె లోకము ♦ లుప్పారఁగొనుచు.

—♦ ఇంద్రుఁడు శూరబాధలకుఁ బ్రతీకార మూహించుట ♦—

వ॥ తదీయదుస్సహపరితాపంబునకు నోటువడి బలారాతి దేవమునిగణంబులతోడఁ దత్ప్రతీకారం బొనర్చి రక్షింప దక్షుం డెవండొకో యని నితాంతచింతాక్రాంతస్వాంతుం డగుచుఁ ద్రిదివంబునందు. 184

ఉ॥ సారెకు శూరపద్మభుజ♦సారకళాపరిభూతిభీతిచేఁ
గ్రూరవినీతినీతిపటు♦కోవిదు, భాసురసత్కళావిధుః
భూరిగుణాభిరాము, గురు♦పుణ్యు, గురుః ముద మొప్పఁ గాంచి జం
భారి గభీరసూక్తి నన♦యంబు నయంబు రహింప నిట్లనెః. 185

సీ॥ చింతామహాధ్వాంత♦సంతానరవిదీప్తి, బంధురవిక్రమ ♦ గ్రంథటీక
పరిపంథివరగర్వ ♦ పర్వతదంభోళి, సకలవిపద్దంభ♦జలధినౌక
కుశలపరంపరా♦కుముదినీచంద్రిక, చటులఘనారంభ ♦ జలధివేల
చాతురీలతికోప ♦ చయఘనోపఘ్నంబు, బుద్ధిజాడ్యధ్మస♦మిద్ధకీల
కార్యవిధిసాధనాత్యంత ♦ కాంక్ష్యమాన, భాసురాంజన మగుచును ♦ బ్రౌఢికెక్కు
ఖ్యాతిఁ దనరారె భవదీయ ♦ నీతిసూక్తి, ధృతిజితనగేంద్ర! నిర్జర♦దేశికేంద్ర!

క॥ శూరుఁడగు శూరపద్మఁడు, వారక సురలోకసుఖని♦వారకుఁ డగుచుః
భూరికఠోరపరాక్రిమ, సారకళాప్రౌఢి మీఱె ♦ సారెకు జగతిః. 187

క॥ నీశాసనంబు సురరే, ఖాశీర్షాభరణరేఖ ♦ కావున నీయా
దేశముఁ గోరెద నిపు డుపదేశింపఁగదయ్య తత్ప్రతిక్రియ నొకటిః. 188

వ॥ అనిన శచీపతిఁ జూచి వాచస్పతి సుధామధురవాచాధురంధరత నిట్లనియె. 189

క॥ చింతాలవంబు లేక ని, తాంతసుఖోన్నతినిఁ దనరు ♦ ధన్యుఁడ వెంతే;
యింతేలా నీమదికిని, వంతయు; మనయత్న మంత ♦ వరుస ఘటించుః. 190

గీ॥ భారతీప్రాణనాథుండు ♦ బ్రహ్మ యుండ,
ఫణిపతిశయానుఁ డల చక్ర♦పాణి యుండఁ
బురదనుజహంత పన్నగా♦భరణుఁ డుండ,
మనకు భయమేమి మదిలోన ♦ మాను చింత. 191

వ॥ అనిన నాసుపర్వదేశికునిం బురస్కరించుకొని జంభారి యితరదిక్పాలకదేవమునిగణంబులతో రజతాచలంబుఁ జేరి పరమేశ్వరభవనద్వారసంరక్షకుండైన శాలంకాయననందనునకు నిజాగమనంబుఁ దెలిపిన. 192

గీ॥ స్వస్వరూపానుసంధాన ♦ సౌఖ్యకలనఁ, జెలఁగుచున్నాఁడు శశిమౌళి♦ చిత్సమాధి
నతనిసందర్శనంబు మీ♦కగు టదెట్లు, సమయ మిది కాదు మీరలు♦జనుఁడి యిపుడు.

చ॥ అనఘు నగారి భూరిమహ♦ [illegible], పా
వనముగ సందియ [illegible] ♦ [illegible]
ముహుల [illegible] ♦ [illegible]
దనుపమసంభ్రమా [illegible] ♦ [illegible]. 194

మ॥ అలినీకేకిమరాళి [illegible] ♦ [illegible]
త్కలితోద్యానవనీ [illegible] ♦ [illegible]
విలసత్తాండవ [illegible] ♦ [illegible]
గళితానుప్రజ్ఞ, [illegible]. 195

వ॥ మనోహరం [illegible]. 196

సీ॥ పద్మాసనంబునఁ ♦ [illegible] వాని, [illegible] ♦ [illegible] వానిఁ
బసిడినిగ్గులు మీనఁ ♦ [illegible] వాని, [illegible] ♦ [illegible] వాని
భారతీసౌహార్ద♦ [illegible] వాని, [illegible] ♦ [illegible] యువాని
నపమాలిక [illegible] ♦ [illegible] వాని, [illegible] ♦ [illegible] వాని
సకలమునిగణ [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] వానిఁ,
బద్మభవుఁ గాంచి [illegible] ♦ [illegible], [illegible] ♦ [illegible] డగుచు.

వ॥ మఱియు [illegible], [illegible] ముఖరిత
హరి [illegible] నిలిచె; [illegible] సంగతి నితర
దిక్పాలకులుఁ [illegible] గృత [illegible] నిలిచిరి.

ఉ॥ తల్లియు దండ్రియు [illegible] ♦ [illegible] మీఁద మా
కెల్ల, త్వదాజ్ఞ మీఁదటకు ♦ [illegible], [illegible] నీ
వల్లను సంభవించు, మఱి ♦ వ్యష్టివి నీవ సమష్టి వీవ, నా
గ్వల్లభ! నిక్క మీ పలుల ♦ [illegible], [illegible]. 199

క॥ హరిహరవిధిరూపంబులు, బరగంగాఁ దాల్చి నీవ ♦ పల్మఱు జగముల్
పరిపాలింతువు ద్రుంతువు, వరుస సృజింతువు నిరాంత♦వైభవ మొప్పన్. 200

క॥ తత్త్వంపదార్థ మీవే, తత్త్వాతీతంబు నీవె ♦ తత్త్వము నీవే
తత్త్వోపదేష్ట వీవే, తత్త్వజ్ఞులమదినిఁ దగులుఁ ♦ తత్త్వం బీవే. 201

సీ॥ దండంబు నీ కిదే♦తతదయారసపూర, భరితమనోజ్ఞాంభోజ ♦ భవ్యతేజ!
జోహారు నీకిదే ♦ సుమనోమనోరథ, పరిపూర్ణమందార ♦ భవవిదార!
వందనం బిదె నీకు ♦ వాణీనితంబినీ, పరిరంభసుఖలోల ♦ భవ్యశీల!
సాష్టాంగ మిదె నీకు ♦ జారుతర్జయీనామ, సుందరీమణిలాస్య ♦ సుందరాస్య!
ప్రణుతిఁ జేసెద మిదె నీకుఁ♦బద్మగర్భ, పరమపూరుష! పరమాత్మ♦ప్రణవరూప!
శరణు నీకిదె యిందిరా♦జలధిశయన, గర్భకలశాంబురాశిరా ♦ కాశశాంక!

వ॥ అని బహువిధంబుల స్తుతించినఁ బ్రసన్నచిత్తుం డగుచు శతానందుండు పురందర
ముఖబృందారకబృందంబులఁ గటాక్షస్యందమానసుధాసందోహంబుల నించుచు 203
నిట్లనియె.

క॥ ఇది యేమి? దివిజులారా!, వదనంబులు చిన్నవోయి ♦ వచ్చితి రెంతే
పదపడి మత్సన్నిధికిని, త్రిదివమునకు బాధ లేదె ♦ దితిజులచేతన్? 204

ఆ॥ భగ్నశృంగమైన ♦ భద్రింబుపోలిక, శిథిలమైనపవినిఁ ♦ జేతఁబూని
దీనదశను బొంది ♦ దివిజలోకేశ్వరుఁ, డింతవంతఁ గుంద ♦ నేల చెపుఁడ. 205

క॥ అతినిబిడధూమధూమా, కృతిని స్వేమారుఁ జెంది ♦ ఖిన్నుండగుచున్
ధృతిదరిగి వీతిహోత్రుం, డితఁ డిటులం గాసిఁబడుట ♦ నేమొకో మఱియున్

మ॥ ధరణీలేఖనము ఘటింపుచు సము♦ద్యత్కాలదండంబుచే
శిరము న్వాంచియ దండపాణి మదిలోఁ♦జింతింపఁగా నేల యా
శరుఁ డుత్పాటితదంష్ట్రమైన ఫణియో♦జ న్గుంఠితశ్రీకమై
కరఖడ్గం బది దూలనేల వికృతిం♦గన్పట్టి వీక్షింపఁగన్. 207

తే॥ పాశహస్తుఁడు జీవనా♦పాశుఁడగుచుఁ, బాసె ముఖకాంతినేలొకో;♦పవనుఁ డితఁడు
కలితపటమైన కేతన♦కాండ మొకఁడు,గేలఁ గైకొని దైన్య మి♦ట్లేల పొందె.

క॥ నవనిధులు దొలఁగి ధనదుఁడు,నవయఁగ నేటికి నకించ♦నత్వముతోడన్
భువిఁ గుంఠితమై శూలము,భవుఁ డేల పరాజయంబు♦వాటిలె నిటులన్. 209

సీ॥ దీనదశనుజెంది ♦ తేజరిల్లి రిదేల, ద్వాదశాదిత్యు ల♦త్యంతభీతి
శ్రమమునొంది రిదేల ♦ సప్తమరుత్తులు, నగనిరుద్ధాఘుని♦మ్నగలపగిది
హీనప్రభావులై ♦ రేల యేకాదశ, రుద్రులు నిర్గత♦భద్రు లగుచు
బహుళవిపత్తులఁ ♦ బాటిల్లి రేలొకో, సిద్ధవిద్యాధరు ♦ ల్వెలఁ వుడకి
శేషుఁడు నరేంద్రపాణి ని♦ష్పీడ్యమాన, గరళదంష్ట్రింబుకై వడిఁ ♦ గానఁబడియె
నష్టవసువులై రేలొకో♦నష్టవసువు, లార్తులై రేల పితరు ♦ లహర్నిశంబు. 210

గీ॥ తెలుపుఁ డీయుపద్రవమును ♦ ద్రిదశులార, దాని కేను బ్రతిక్రియఁ♦దగవచింతు.
ననుచుఁ బల్కి నవిధివల్కు♦లాకించి, సురలరభసంబువారించి ♦ సురగురుండు. 211

—* ఇంద్రాదులు బ్రహ్మతో శూరపద్మాసురుదుండగములు వచించుట *—

క॥ వినుతి నొనర్చుచు నిట్లను, వనజోద్భవ సత్య మమర♦వర్గంబులకున్
జనియించె విపద్దశ యిది, యనవరతము శూరపద్మఁ♦డను దైత్యునిచేన్. 212

క॥ అగణితబలు లనుజన్ములు,దగ వెంబడి సింహవక్త్ర♦తారకు లనగా
మగఁటిమి నద్దనుజేంద్రుఁడు, జగములకున్ ధూమకేతు♦చందముఁ దనరెన్. 213

క॥ సిరభక్తిని [illegible] ♦ [illegible]నిష్ఠా
పరుఁడై [illegible] ♦ [illegible] గరుణన్. 214

క॥ అవరిమిత [illegible] ♦ [illegible]
దేవతల [illegible] ♦ [illegible]. 215

క॥ [illegible] సేవింతురు, [illegible] ♦ [illegible]
ముక్తయుని [illegible] ♦ భయభక్తులతోన్. 216

సీ॥ నిలయముల [illegible] ♦ [illegible] ♦ గాంచు వహ్ని
జరోగ్యము [illegible] ♦ [illegible] కేలఁ ♦ గర్బురుండు
ప్రియభావ[illegible] ♦ [illegible] ♦ ల్సలుపు గాడ్పు
అగ్రము [illegible] ♦ [illegible] ♦ బురిహారుండు
పద్మ[illegible] ♦ [illegible] ♦ గమలవైరి
యువతి[illegible] ♦ [illegible] ♦ మీఱి లేక.

క॥ తలవరు[illegible] ♦ గమ[illegible]ములం
దుల [illegible] ♦ [illegible]. 218

క॥ ధనకోశసమూహంబులు, దనరం [illegible] ♦ [illegible]యుద్యోగం
బు నిరూఢిఁ గనఁగ వసువులు, దనుజాధీశ్వరునకు [illegible] ♦ [illegible]యు భక్తిన్.

క॥ భవనాంగణములయందును, నివసించిన తిమిరగతిని ♦ నివసింతురు వై
భవ మింపొందఁగ ద్వాదశ, రవులీలా దీప్తియుతము ♦ రాజితలీలన్. 220

క॥ పలలములఁ దెచ్చువారును, బలులంబులఁ గోయువారు ♦ పరిపక్వముగాఁ
బలలములు వండువారై, పలుమారుం గొంద ఱసుర♦భవనంబందున్. 221

క॥ నద్యంభఃపూరంబుల, నుద్యత్కీర్తి తెలియ వలల♦నొసఁగుచు మీలన్
హృద్యముగఁ దెచ్చి కొందఱు, నద్యఃప్రియముప్ప దైత్య♦వంద్యునకుఁ గడున్. 222

క॥ కొందఱు పశురత్నమునఁ, గొందఱు గోగ్రాసములను ♦ గొని తేర నియు
క్తిం దనరుచు, బృందారకు, లందఱుఁ బరిచర్యనలిపి ♦ రసురేంద్రునకున్. 223

క॥ ఈరీతి దానవేంద్రుం, డారాధితుఁ డయ్యె నతత ♦ మపకృతి మిగులన్
గారాగృహముల నిల్పుచు, సారెకుఁ జెఱఁదెచ్చి దివిజ♦సతుల స్వేచ్ఛన్. 224

క॥ ఉపకారశతశతంబులఁ, గపటాత్ముం డాఖలుండు♦గమవశ్యుఁడు గాఁ;
డపకారంబునఁ గాకను, విపదంబుధిఁ దాటునేర్పు ♦ వివరింపు తగన్. 225

తే॥ సాధ్యసిద్ధవిద్యాధర♦చారణులును, యక్షకిన్నరగంధర్వు ♦ లనుదినంబు
వచ్చితద్భృత్యభృత్యులద్వారములను, గాచియుందురుమనవులుఘటనసేయ. 226

క॥ వెలయ ఫణామణిఘృణులం, జెలువలరఁగ దానవేంద్రు ♦ సింహాసనమున్
బలుమఱు నలంకరింతురు, తలలన్ మోయుచు ననంత♦తక్షకముఖ్యుల్. 227

తే॥ సత్యలోకంబునుండి ర♦సాతలంబు, దాఁకఁగలఁచుచు భుజశౌర్య♦దర్పమెసఁగఁ
జాల నష్టోత్తరసహస్ర♦సంఖ్యఁదనరు, నబ్జజాండంబులేలు న♦య్యసురమౌళి. 228

క॥ యుగము లనేకము లాయెను, జగతిన్ దద్బాధఁ గలిఁగి♦సత్కృపతోన
త్యగణితభుజశౌర్యుండగు, పగఱకు సంతకు సృజించి ♦ పాలింపు మమున్. 229

క॥ అనుడు బృహస్పతిపలుకులు, వనజోద్భవుఁ డాలకింప ♦ వాసవుఁ డంతన్
వినయమునఁ బలికెఁ గమలజుఁ, గనుఁగొని దైన్యంబు మదినిఁ♦గడలుకొనంగన్!

క॥ అసురకృతార్తిసహస్రం,శసహస్రాంశంబు మీదు♦సన్నిధి గురుఁడుం
బొసఁగ వచించిన దెంతయు,వసుమతిఁ దద్బాధ నెన్న ♦ వశమె మహాత్మా! 231

గీ॥ సన్నిపాతవికారంబు ♦ సంధిలంగ, భైషజంబులు గూడని ♦ భంగి మేము
బూనినట్టి యుపాయము♦ల్పొల్లువోయె, నసురవల్లభు గర్వశాం♦త్యర్థమగుచు.

క॥ ఇన్నాఱు సింహవక్త్రున, కిన్నాఱును దారకునకు ♦ నిద్దఱకిట్లున్
నన్నాఱండము లొసఁగుచు, నెన్నఁగ నార్నూరుపైన ♦ నెనిమిది తానున్. 233

క॥ భాగించుకొని మహోన్నత, భోగంబున మించు నసురు♦పొగరు నడంపన్
వేగం బొకసేనానిని, బాగుగ సృజియింపు మాకుఁ ♦ బద్మజ! కరుణన్. 234

తే॥ దైత్యపుంగవుబాధకుఁ ♦ దాళలేక, మున్ను దిక్పాలకులు నేను ♦ మోహరించి
కదన మొనరింప నప్పుడు♦కాందిశీకు, లగుచుఁ బోయిరి సురలు ది♦గంతములకు.

సీ॥ కుంఠితం బగుచు మ♦త్కులిశంబు బడె నేలఁ, బావకుశక్తియు ♦ భంగమొందె
దండి భుజాదండ♦దండంబుఁ బడవ్రేసెఁ, గ్రవ్యాది కౌక్షేయ♦కంబు సడలె
వరుణుండు గెంగేల ♦ వదలెను బాశంబు, యష్టిమాత్రధ్వజుం ♦ డయ్యె గాడ్పు
కనుపట్టె భిన్నమై ♦ గద కుబేరున కాది, శూలంబు మరచెను ♦ శూలపాణి
చక్రిచక్రంబు నిష్ప్రభా♦చక్రమయ్యె, సకలమగు నాయుధంబులు ♦ వికలమయ్యె
నందువల్లనుభయమొంది♦యనుదినంబు,శూరపద్మునిఁగొల్తుము♦శుభముఁదక్క.

సీ॥ ఎచట దండెత్తునో ♦ ప్రచురోగ్రసైనిక, ప్రచయకోలాహలా♦ర్భటులు మించ
నెట దాడి వెడలునో ♦ పటుమదద్విపఘటా, చటులఘీంకారము ♦ ల్సందడిల్ల
నేదండఁ జెందునో ♦ కోదండగుణరవో, ద్దండత దిక్పాల♦తండ మదర
నెందు వేధించునో ♦ యేపుమీఱి సుపర్వ, సుందరీమానము♦ల్బాఱఁగొనుచు
ననుచు నేవేళఁ గళవళం♦బంది కుంది, కృశత నొందితి మమితోక్తు ♦ లింకనేల
యన్నకంటెను దుష్టుఁడై ♦ యతిశయించె, సింహవక్త్రుండు రిపుగజ♦సింహుఁడగుచు.

తే॥ తారకాసురుఁ డట్లన ♦ తనరి, భూరి, భుజబలవిహారియగుచును ♦ పొగఱుమీఱ
యేర నెంచక జేజేల ♦ బాఱఁజెఱచి, యూర గడిదేఱె దుర్వార♦మైనదారి. 239

సీ॥ అనుకూలగతి వీచు ♦ ననిలుఁ డింతయుకాని, వేమారు స్వేచ్ఛగా ♦ వీవ వెఱచు
గండుఁదగ్గి ఖరాంశు♦డెండగాయునుగాని, శుంభత్ప్రచండతఁ ♦ జూప వెఱచుఁ
దగుపాటి వెలుఁగును ♦ దహనుఁ డింతయుకాని, విస్ఫురజ్జ్వాలల ♦ వెలుఁగ వెఱచు
గ్రహము లెల్లను సౌమ్య♦గతులఁ బూనునుగాని, కడువక్రగతులను♦ గాంచ వెఱచుఁ
వికలత జనించు దిక్పాల ♦ వితతి కెల్ల, భూతసంఘంబునకుఁ బుట్టు ♦ భీతి మదిని
జగములన్నియు బెగడును♦ సంతతంబుఁ, దరమె వర్ణింపఁ, దారకా♦సురునికడిమి.
గీ॥ అనిమిషత్వంబు సార్థక♦మయ్యె నిపుడు, మనకు నస్వప్నత ఫలించెఁ♦ దథ్యముగను
ధారకోద్భటధాటికిఁ ♦దారితారి, రెప్పపాటును నిద్రయు ♦ రెండు లేక. 240

గీ॥ పద్మసంభవ! నీపాలఁ ♦ బడితి మిప్పు, డేమిచేయు నుపాయంబు ♦ నెఱుఁగ మయ్య
యుచితముగ నెద్ది కర్తవ్య♦ మొప్పు నదికి, నదియ మాకిప్పు డానతీ♦యంగవలయు. 241

వ॥ అని విన్నవించిన సంక్రందను ననునయించుచు నరవిందసంభవుఁ డిట్లనియె. 242

క॥ వినుమో సురేంద్ర ! విడువకు, మనమున ధైర్యంబు వానిఁ♦ మహిమోన్నతియుఁ దా
జనుఁ గొన్నిదినము; లేరికిఁ, దనరఁగ విభవములు శాశ్వ♦తంబులె జగతిన్. 243

చ॥ ఒకతఱిఁ బూర్ణుఁడౌ హిమగుఁ ♦ డొక్కతఱిన్ గృశత న్వహింపఁడే
యొకతఱి సాభ్రమౌ గగన ♦ మొక్కతఱి న్జలదంబు వాయదే
యొకతఱిఁ దీక్ష్ణుఁడౌ తపనుఁ ♦ డొక్కతఱి న్ఖరదీప్తి మానఁడే;
ప్రకటితశౌర్యసంపదలు ♦ బాయక యుండునె యెట్టివారికిన్. 244

క॥ అదికావున వానిభుజా, మద మొకసమయమున నణఁగు ♦ మహి నాపదసం
పదలును, సుఖదుఃఖంబులు, వదలక నొకరీతి నెంత♦వారికి నగునే? 245

—* ఇంద్రాదులు బ్రహ్మతో విష్ణుమూర్తిని సందర్శించుట *—

వ॥ అని ధైర్యంబుఁ దెలిపి శతానందుండు పురందరప్రముఖ బృందారక బృందంబులఁ దోడ్కొని, గోవిందసందర్శనానందంబుఁ డెందంబునఁ గందళింపఁ జని, ముందఱ వికచకమలకల్హారపరాగపరిమళపరంపరాసంపాదిని, విరజానదిం గని క్రుంకి, పరిశుద్ధులగుచు సమిద్ధతపనీయమణిమయమహనీయదివ్యనికేతనంబును, గేతన పటలజనితపటపటత్కారముఖరితనిశాకరకాంతాసంతాన విరచితసౌధజాలంబును, జాలాగతకాలాగరుధూపదీపికాసుగంధబంధురగంధవాహస్తనంధయాహూయమానమదవదిందిందిరసందోహప్రభామేదితసంక్రందనమణితోరణరమణీయ రాజవీథివిరాజమానంబును, మానితగాంగేయమణిగోపురోత్తుంగశృంగారితభృంగారుఖచితనానామణిగణకిరణకిమ్మీరితదిగంతరంబును, నంతర్నిరంతరప్రతిబింబి

తపరిజనరూపప్రయత్నకల్పితాలేఖ్యాభిఖ్యాముఖ్యమణిభిత్తికామనోహరంబును, హరిదుపలవిపులప్రాకారముక్తావితానవజ్రకీలితద్వారవైదూర్యగోమేధికకవాటాభిరామంబును, నగుచు ననవద్యహృద్యకేలికోద్యానంబుల నభినవరత్నసోపానభాసురకాసారంబుల విలాసంబు దనరి చతుర్భుజులును, శంఖచక్రాంకితులును, పీతాంబరధరులును నై సకలజనంబులు సారూప్యంబుఁజూపట్టఁ గామక్రోధలోభమోహమదమాత్సర్యంబులం దొలంగి పరమశాంతులై ముముక్షులైన వైష్ణవగణంబులకు నెలవగుచుఁ బునరావృత్తిరహితంబై పరమపదం బైనట్టి వైకుంఠధామంబుఁ బ్రవేశించి, యందు. 246

పూర్ణేందుబింబంబుఁ ♦ బోలు నెమ్మోమున, దరహాసచంద్రిక ♦ తళుకెసంగ
నాకర్ణవిశ్రాంతి ♦ నలరుకందమ్ములఁ, గరుణామరందము ♦ లగరిమఁ జెంద
నీలాంబుదముఁ బోలు ♦ నిద్దంపునెమ్మేనఁ, బసిడివల్వ మెఱుంగు♦పగిది మెఱయ
శయతలంబునఁ జేర్చి ♦ సారెకు నిందిరా,జలజాక్షి చరణాంబు ♦ జంబు లొత్త
రమణ భోగీంద్రభోగప ♦ ర్యంకమునను, యోగనిద్రాసమాధిచే ♦ నున్నవానిఁ
బద్మలోచను వైకుంఠుఁ♦బద్మనాభు, నాదినారాయణునిఁ గాంచి♦హర్షమొదవ.

॥ 'సకలాజాండపిచండిలాయ, దివిష♦త్సంస్తుత్యపాదాంబుజా
య, కరాభ్యంచితశంఖచక్రయుగళ♦వ్యామ్నాయ, వేద్యాయ, మో
క్షకరా యాఖిలయోగినాం త్రిజగతాం ♦ కల్యాణదా యాద్య తే
స్తు కృపాంభోనిధయే నమో నమ' ♦ యటంచు న్మ్రొక్కి రత్యంతముల్. 248

ఏపు దలిర్ప దైత్యభటు ♦ లెల్లరకుం గడుఁ గ్రూరబుద్ధులై
యాపదఁ జేయ ధర్మపథ♦మంత యణంగఁగ నప్డు దుష్టశి
క్షాపటిమ న్జెలంగుచును ♦ సజ్జనపాలన మొప్ప ధర్మసం
స్థాపనఁ జేతు వో కరుణ ♦ సారె జనించి ధరాతలంబునన్. 249

రాజీవమై వేద♦రాజినిఁ దెచ్చితి, కూర్మి మోచితి వద్రిఁ ♦ గూర్మమగుచు
భూదారమైతివి ♦ భూదారతను బొంది, మానవహరిలీల♦మాన వెపుడు
వటువై రసాతల♦వటు వైరిఁ జేసితి, పరశుచే నణఁచితి ♦ పరశుభంబు
రాజనందనుఁడవై♦యాజి జయించితి, హలముఁ బూనితి కుతూ ♦ హలముదనర
బుద్ధమూర్తివె కావె ప్ర♦బుద్ధపటిమఁ, గల్కి వౌదువు రణరం♦గకర్కశముగ
దశవిధాకృతులను మహా♦దశ జెలంగ,మహిమనిల్పితి సత్కృపా♦మహిమ మిూఱ.

మఱియు లోకహితార్థంబుగాఁ దనరు భవదీయదివ్యలీలావతారంబులు లెక్కింపందరంబె, యనంతకల్యాణగుణగణాకరుండ వప్రమేయుండవు, కృపాంభోరాశివి, దేవా! నిశాచరనిర్నిరోధబాధాక్రాంతుల మగుచు భవచ్చరణారవిందంబులు శరణుఁబొందితిమి. మమ్ముఁ గటాక్షంబున రక్షింపు మోపుండరీ

కాంక్షా! యని బ్రహ్మాదులు వినుతించినఁ దదీయస్తవంబుల సంతుష్టుండగుచు లోకరక్షాపరాయణుండగు నారాయణుం డిట్లనియె. 251

ఉ॥ ఏమి, విరించి! యేమి, దివి♦జేశ్వర! రాఁగత మేమి? యిందు నా
నామరసంఘము ల్గొలువ ♦ నార్తత; నావలనం బ్రయోజనం
బేమి? వచింపు డిప్పు డను♦రేంద్రుఁడు శూరుఁడు శూరపద్ముఁ డు
ద్దామబలోద్ధతి న్దరుమ ♦ దాన వసింతును మేరుకంధరన్. 252

గీ॥ స్వప్నమందైనఁ దద్భీతి♦వదల దాత్మఁ; జెప్పెడిదియేమి నే నిఁక♦నెప్పుడేని
శూరశబ్దంబు బడినచో ♦ శ్రోత్రమందుఁ,గంప మొందుచు నామది♦కళవళించు.
తే॥ మనకు సంరక్షణార్థమై♦మహిమమీఱ, కరుణయాంభోధి శంకరుఁ♦డురగభూషుఁ
డొనర గల్పించెఁగనకాద్రి♦యుపరిభాగ,మచట వసియింతునిర్భీతి♦నహరహంబు.
వ॥ అనిన సూతునకు శౌనకాదు లిట్లనిరి. 255

క॥ దనుజుల కగమ్య మెయ్యది, కనబడ దీజగతి; నెట్లు ♦ కల్పించెనొకో
కనకాద్రి సురల కిరవుగ, దనుజులు జొరకుండఁ జంద్ర♦ధరుఁ డురుకరుణన్. 256
వ॥ అనిన సూతుం డిట్లనియె. 257

చ॥ మును నొకబ్రహ్మకల్పమున ♦ మోహరమొప్పఁగ దేవదానవుల్
ఘనతరబాహుశౌర్య మెస ♦ గం గదనం బొనరింప నప్పుడా
దనుజబలంబు మించె విబు♦ధవ్రజ మంత పరాజయంబుచేఁ
గనకమహీధరోర్ధ్వమునఁ ♦ గామవిరోధి మరుంగుఁ జొచ్చినన్. 258

తే॥ అచటి కమరుల బాధింప♦నరుగు దేర, హరుఁడు వీక్షించి కోపవి♦స్ఫురణ మీఱ
నసురుల శపించె మీరోదు♦రాత్ములార! శరణు బొందు చుసురలు మ♦త్సన్నిధికిని.

క॥ వచ్చిన వారినిఁ గ్రొవ్వున, నిచ్చట బాధింప రాఁగ ♦ నిది పౌరుషమే !
సచ్చరితదూరు లగుచును, నిచ్చ పరాజయము మీరు♦నిక్కముఁ గనుఁడీ. 260

ఆ॥ యజ్ఞభాగమునకు♦నర్హులే కంతె, నుగ్రకర్ములగుచు ♦ నుర్విలోన
విప్రవరులు మిమ్ము ♦ వేమాఱు నిందింప, నఖిలధర్మదూరు♦లగుచు మిగుల.
క॥ కనకాద్రియూర్ధ్వభాగము, గనుపట్టదు మీకు నెపుడుఁ ♦ గనుపట్టుట గ
ల్గిన నొకచో, నధిరోహణ, మొనరింపగ బలములేక ♦ యుండు స్సిరన్. 262
వ॥ అని మఱియును. 263

తే॥ ఇదిమొదలు నస్మదాజ్ఞ నీ ♦ హేమనగము, దైత్యదానవరాక్షస♦తండములకు
నూర్ధ్వభాగమగమ్యమై♦యొప్పు నెపుడుఁ,బూజ్యులగుదురు దేవత♦ల్భువనములను.
వ॥ మఱియు యజ్ఞభాగంబుల ననుభవింపుచు యజ్ఞంబులఁ జేయుచు బరాజయం
బును బొందక గాయత్రీచ్ఛందంబున భూమియు నంతరిక్షంబును, త్రిష్టుప్ఛంద

బున స్వర్గంబును, జగతీచ్ఛందంబున దిక్కులను విక్రమించుచు సకలశత్రుజయం
బునుం గాంతు రస్మచ్ఛాసనం బిదియ. 265

క॥ అసురులలోపల నెవ్వాఁ, డసదృశతరభక్తి నన్ను నారాధించున్
వసుమతిఁ జేత యతం డగుఁ, బొసగును యితరులకు నెల్లభువనజయంబుల్?.

క॥ అని హరుఁ డాజ్ఞాపించుటఁ, గనకమహీధరము దేవగణముల కిరవై
తనరును మఱి యటఁగల్గిన, దనుజులభయ మచట లేదు దైవతతతికిన్. 267

వ॥ అనిన సూతోక్తులకు శౌనకాదు లభినందించుటయు. 268

ఆశ్వాసాంతము

మ॥ స్ఫురదాభోగకటీ జటీమృదుపటీ భూతాశభూతాశసం
స్మరణీయాంఘ్రి వినూత్నరత్న కటకచ్చక్రీశచక్రీశభ
వ్యరసోదారకటాక్షవీక్షణ సమగ్రావేశ! గ్రావేశ! భా
స్వరకోదండవిఖండితోన్మద పురానత్రాసనత్రాసహా. 269

క॥ వారణదానవగర్వని,వారణ! మోదితగళోర్ధ్వ వారణసతతా
వారణవైభవగంగా, వారణమజ్జజ్జటాభ వారణదక్షా! 270

కవిరాజవిరాజితము.

కలుషవిఘాల! నభశ్చరపాలన! కామదఖేలన! సర్వదిగా
కలితదుకూల! నవోడుపలీలనఖద్యుతిజాల నయాంఘ్రియుగా!
అలఘునిటాల! నటచ్ఛిఖికేల! నతావనలాలనభూరిగుణా!
విలసితశీతనగేడ్భవమేళన విశ్వనిమీలనకృత్యచణా! 271

గద్య.

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనామార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున సంభవ
కాండంబునందుఁ బ్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

సంభవకాండము.

ద్వితీయాశ్వాసము.

రాజితగిరిరాజవి
హార! విరాజితభుజంగ♦హారా! నిజసే
వారతములువాగళుధా
త్రీరమణమనోజ్ఞభృంగ ♦ శ్రీశివలింగా!

వ॥ అవధరింపుము మఱియు శౌనకాదిమహామునీంద్రులకు రౌమహర్షణి యిట్లనియె.

ఉ॥ అంత ననంతుఁ డవ్విధి సు♦రాధిపులం గని పల్కె చిత్తమం
దెంతయు యుష్మదాగమన ♦ మేను నెఱింగినవాఁడనై గుహా
భ్యంతరవాసము న్విడిచి ♦ యాత్మపురం బది సేరగంటి దే
వాంతకుబాధ గల్గునపు♦ డాగిరికందర మాశ్రయించెదన్. 3

క॥ కావున మనబాహుబల,ప్రావీణ్య మొకింతయైనఁ ♦ బాటిల్లదు బో
దేవారి శూరపద్మ భు,జావిక్రమశక్తిమ్రోల ♦ సంగరమందున్. 4

క॥ పురములు మూఁటినిఁగూల్చిన, సరణిం దగ నాత్రిలోక♦శంకరుఁడగు శం
కరుడుం గాక న్మనకును, దరమే దనుజత్రయంబు♦దర్ప మడంపన్. 5

క॥ మనలన్ రక్షించుటకై, ఘనతరకృపతోడఁ దీవ్ర♦గరళము మ్రింగెన్
మున్ను, నతనిమహామహిమము, వనజోద్భవ! యెవరికైన ♦ వశమే యెన్నన్? 6

గీ॥ శూరపద్ముని తేజంబుఁ ♦ జూఱఁ గొనగ, సింహవక్త్రునివిక్రమ♦స్థితి సడంపఁ
దారకాసురుదర్పంబు ♦ ధరణిఁగూల్ప, శంకరుఁడుదక్క నన్యుఁడు♦జగతిఁగలఁడె!

ఆ పరమేశ్వరుభజనం, బేపట్లను మనకు యుక్త ♦ మిష్టకరము స
ర్వాపన్నివారకంబై, చూపట్టు నటంచుఁ దెల్పి ♦ సురతతి కెల్లన్. 8

—* విష్ణ్వాదిదేవతలు తపంబొనర్ప శివుండు ప్రత్యక్షమగుట *—

వ॥ అప్పు డప్పద్మలోచనుం డగు నారాయణుండును బ్రహ్మాదిదేవగణంబుల తోడ నియమంబు జొప్పడ, వృజినాంబరమౌంజీదండంబులు వెలంగ, భస్మోద్ధూళనధవళితదేహుండును, త్రిపుండ్రాంకితఫాలుండును, రుద్రాక్షమాలికా ద్యలంకృతకంఠుండు నగుచుఁ ద్ర్యంబకపంచాక్షరీశతరుద్రీయంబులు జపించుచు, శివచరణారవిందధ్యాననిష్ఠాతత్పరుండై యేకాగ్రచిత్తంబున నుండె; నవ్విధంబున బ్రహ్మేంద్రాది సకలదేవతలు పరమేశ్వరసేవాపరాయణులై యుండ బహుకాలంబు సనియె నంత. 9

సీ॥ కంఠభాగంబునఁ ♦ గాలకూటచ్ఛట, లింద్రనీలద్యుతు ♦ లెనయుచుండ
సొంపొందు ఘనజటాజూటంబునందున, గంగాతరంగసం♦ఘములు గదురఁ
గమనీయమృదుతర♦గజచర్మచేలంబు, కటితటి నందమై ♦ కానుపింప
నహిరాజభూషణా♦యతఫణామణిరుచుల్, నిర్మలంబగుమేన ♦ నిండివెలయ
మహిమరహిమీఱ బాలేందు♦మకుటమొప్ప మందహాసాంచితముఖార♦విందుఁడగు
నంది కైదండఁగొనుచు నా♦నందమలర, సాంబశంకరుఁ డెదురసా♦క్షాత్కరించె. 10

వ॥ ఇట్లు ప్రత్యక్షంబైన యప్పరమేశ్వరుని పాదారవిందంబులకు నభివందనంబుం జేయుచు హరివిరించిప్రముఖసురగణంబులు బ్రహృష్టాంతరంగులగుచుఁ బులకాంకితులై యంచితగతి నుతించిరి. 11

సీ॥ విశ్వాధికుని రుద్రు ♦ వేదాంతగమ్యుని, సర్వజ్ఞు శంకరు శర్వు నీశు
నిత్యు సత్యుఁ బరాత్ము♦నీలకంఠుఁ మహేశు, శివుఁ ద్రిపురాంతకు ♦ భవుని భర్గు
నభవు జగద్రోహి♦హర్తను బ్రహ్మండ, భర్తయౌ దేవుని ♦ భక్తఫలదు
శర్వగీశ్వరమౌళి ♦ సర్వసాక్షిని శంభు, హారకుండలకిరీ♦టాదిభూషు

గీ॥ మహితవిజ్ఞాననిశ్చిత♦మతుల యతులఁ, బ్రోచువిభు మరియష్టమూ♦ర్తులనునలరు
పగుని, మఖవైరి, సాధుల♦పాలివాని, నిన్ను భజియింతు మెల్లప్డు♦నిత్యభక్తి.

వ॥ అని యివ్విధంబున హరిబ్రహ్మాదులు సంస్తుతించిన నిందుశేఖరుండు మందహాసంబు వెలంగఁ గృపారసంబునం గనుంగొని సుధామధురవచంబుల నిట్లనియె.

క॥ కుశలంబె హరి! విరించీ! కుశలంబే వివిధవిబుధ ♦ కోటుల కెల్లన్?
బిశితాశనబాధల దుర్దశఁ బొడమక యున్నవారె ♦ తమతమపదవిన్. 14

క॥ ఏమిటికి నన్నుఁ దలచుట, ప్రేమ స్ఫుటియింతు భవద♦భీష్టముఁ జెపుడీ
మామకసందర్శనవిధి, వేమాఱు నమోఘ మగును ♦ విజయప్రదమై. 15

వ॥ అని పరమకృపాళుం డానతిచ్చిన నత్యంతకుతూహలభరితహృదయులై సురలు జయజయశబ్దంబులం జెలంగి రంత నారాయణుం డిట్లనియె. 16

క॥ దేవరకృపచేతను గల, దీవెనలకు శుభంబు మాకు ♦ నీశ్వర! యొప్పున్.
నీవరమున గర్వితులై, పావకనిభవిభులు శూర♦పద్మప్రముఖుల్. 17

శా॥ నానాలోకముల న్గలంచుచును నా♦నాబాధలం బెట్టుచున్
నానానిర్జరతాపసావళుల దీ♦నస్వాంతుల న్జేయుచున్
నానాదైవతకామినీతతుల మా♦నంబెల్ల దూలింపుచున్
నానారీతుల దానవు ల్మనువు అనూ♦నప్రౌఢిమ న్మించుచున్. 18

గీ॥ మమ్ముల గణింప రెంతయు♦మదముమీఱి, శూరపద్మాఖ్యుఁడాతని♦సోదరులగు
సింహవక్త్రతారకుల్♦చెలగి రతుల, భుజబలస్ఫూర్తి వేధలై♦భువనములను. 19

క॥ వారలతోఁ బలుమాఱును, బోరన్ శక్తులముగాక♦ పురహర! యీశా!
గౌరీవల్లభ! నిన్నుం, భూరికృపాంబుధిని శరణు♦బొందితి మెలమిన్. 20

క॥ పాలింపుమయ్య మామొఱ, నాలింపుచు, నీవ కాక♦ననుకులమదమున్
దూలింపఁగ ద్రిదశులలోఁ, జాలఁ డొకండైన నతుల♦సాహస మొప్పన్. 21

వ॥ అని పలికిన హరివచనంబు లాకర్ణించి యీశ్వరుండు వదనప్రభాప్రవర్ధమాన
చంద్రకళావతంసుండై యిట్లనియె. 22

క॥ మానుఁడు మదిలో భయమును, శ్రీనాథవిధాతృవిబుధ♦శేఖరులారా!
సేనానిం బుట్టించెద, దానవులభుజామదంబు ♦ ధరణిం గూల్పన్. 23

గీ॥ శీఘ్రముగ మీమనోరథ♦సిద్ధియగును, బొందు మీ రిఁక సుఖలీల♦నుండుఁడనుచు
వివిధవిధదేవగణముల ♦ వీనులందు, నభయసూక్తిమరందంబు♦లలరఁబల్కి. 24

వ॥ ఈశ్వరుం డంతర్హితుం డయ్యె నంత దేవత లసురభయంబున మేరుభూధరకం
దరనివాసు లగుచు నొక్కనాఁడు పుండరీకాక్షుం గనుంగొని యిట్లనిరి. 25

క॥ ఎన్నఁడు పుట్టు గుమారుం? డెన్నఁడు దానవులబాధ♦లెల్ల నడంగున్?
బన్నగధరుకృప యెట్టిదొ? యెన్నఁగ మాభాగ్యరేఖ♦యెట్టిదొ? తెలియన్. 26

మ॥ శివునిం బాసి హిమాద్రిపుత్రియగుచు ♦ న్జన్నొందె శర్వాణి, యా
శివుడున్ సారె విరక్తచిత్తుఁడగుచున్ ♦ శ్రీదక్షిణామూర్తియై
వివిధామ్నాయశిఖారహస్యములు దా ♦ విజ్ఞానముద్రాకరుం
డవుచున్ దెల్పెడు మౌనిసంఘమునకు ♦ న్యగ్రోధమూలంబునన్. 27

ఉ॥ ఇట్లు విరక్తచిత్తుఁడగు ♦ నీశశిమౌళి కుమారసమాగమం
బెట్లు ఘటిల్లునొక్కొ, మన♦యీప్సిత మొప్పఁ గుమారసంభవం
బెట్లగునొక్కొ, యీభువన ♦ మెల్లవిరాగమునొందె నిట్లు, నిం
కెట్లు సురారులం గెలుచు ♦ టెయ్యది కర్జముఁ దెల్పు మాధవా! 28

వ॥ అనినఁ గ్రతుభుజునకుఁ జతుర్భుజుం డిట్లనియె. 29

చ॥ అరయ శివుండు సర్వజగ♦దాత్మకుఁ డౌటను లోకమందు స్త్రీ
పురుషులచిత్త మెత్తెఱఁగు ♦ భూరివిరక్తినిఁ బొందె నెంతయున్
మరుఁడు శరవ్యనైపుణిని ♦ మానె నపుంసకభావ మొందుచున్,
బఱఁగఁగ నిజ్జగంబు లికఁ ♦ బద్మజుఁ డోపునె సృష్టిసేయఁగన్? 30

గీ॥ సృష్టి లేకున్న మనకార్య♦సిద్ధి యెట్లు? పరగ నధికార మెటుల ది♦క్పాలతతికి?
నేమి సేతురు వైశ్వాన♦రేష్టి ధరణి? నధ్వరులు పుత్రసంపద ♦ నలరకున్న. 31

క॥ అది చేయకున్న జగతిం, ద్రిదశులకుం దృప్తి యెట్లు ♦ తేజం బెటులన్
విదితముగ జంతుకోటికి, నది గావున సృష్టిహేతు♦వగు మిథున మొగిన్. 32

ఉ॥ భావభవుండు లోకమునఁ ♦ బ్రోదిదలిర్పఁగ దక్షుఁ డెన్నఁ గాం
తావరుల న్నితాంతమిథు♦నక్రియఁగూర్పఁగ; వానిఁ బిల్చి యెం
తే వివిధోపచారముల ♦ దివ్యవిభూషణవస్తుజాలసం
భావనల న్మనోరథము ♦ బాటిలఁ బ్రీతునిఁ జేసి గ్రక్కునన్. 33

క॥ మనము నియోగించిన వెస, మనసిజుఁ డటఁబోయి యయ్యు♦మాశంకరులన్
ఘనమతిఁ గూర్చును దానన్,మన మూనినకార్య మంత♦మహిమ ఘటించున్. 34

వ॥ అనిన నుపేంద్రునకు సురేంద్రుఁ డిట్లనియె. 35

మ॥ నియమం బొప్ప వటద్రుమూలతటి నెం♦తే దక్షిణామూర్తియై
కయిఁ జిన్ముద్ర ధరించి మౌనము జెలం♦గన్ యోగనిష్ఠారతిన్
స్వయ మేకాంతమునన్ దపోమహిమచే ♦ వర్తించు ఫాలాక్షుఁ డ
క్షయతేజోనిధి యాతఁ డాత్మ గిరిజా♦సంయోగము న్గోరునే? 36

సీ॥ షట్చక్రశోధనఁ ♦ జాలించి యేరీతి, నగజాతకుచచక్ర♦యుగముఁ గోరు
మాని హంసజపంబు ♦ మదిలోన నెబ్భంగి, నరయును పార్వతీ♦హంసగతుల
రాజయోగము పీడి ♦ రహిమీఱు నేలీల, నాగారిముఖరాజ♦యోగ మెనయు
నమృతబింబాస్వాద ♦ మది కోర కేలాగు, నద్రిజకెమ్మోవి♦యమృత మానుఁ
బ్రకటితధ్యానముఖయోగ ♦ బంధములను,బాసి యేయోజఁ జౌశీతి♦బంధములను
గూడి క్రీడించు వలిగట్టు♦కూర్మిపట్టిఁ, బట్టి కవయుచు వరతపో♦బలుఁడు హరుఁడు.

క॥ ఆయనుఁగుదంపతులకును, నేయనువున యోగఘటన ♦ యింపొందునో య
ట్లాయత్నము సమకూరఁగఁ, జేయునుపాయంబు వేగఁ♦జింతింపఁదగున్. 38

వ॥ అనిన హరి యిట్లనియె, 39

సీ॥ ఎవని నాటింపఁడే ♦ మృదుసూనబాణముల్, చటులదావానల♦జ్వాలలట్లు
జింత నొందింపఁడే ♦ చెలఁకుసింగిణిఁ బూని, నారికేళ్లుగుంబు ♦ దర్పమ్మునఁగ
నదరఁ బుట్టింపఁడే ♦ యళిశింజినీధ్వనుల్, కీరకోరంబు ♦ గారఁ జేర్చి
కుందింపఁడే యెక్కి ♦ మందానిలరథంబు, కేతనంబు గడనోం ♦ జంక నెపుడు
సతులపురుషులమర్మంబుఁ ♦ జక్కఁ దరిసి, చనక యెవ్వారి నేమిని ♦ చేయలేఁడు
సకలజగదేకవీరుండు ♦ సాహసాఢ్యుఁ, డించుకవిలుకాఁడునా మానినీ♦నే తలంప!

గీ॥ తలిరుఁదూపులు జెఱకువి♦ల్దాల్చియొఱిఁ తేఁటి దియుఁబ్రద్దలోకి♦జయముఁగాంచు
సహజము మహాత్ములకు నిది♦సహ్యమంచు, సాధనంబులు చూడమ ♦ వంకఁగలదె

మ॥ జటిలుండై, భూరివిరాగుఁడై, కటితటీ♦చర్మాంబరుండై, మహో
త్కటహాలాహలపాయియై, సువిలస♦త్కాలాంతకుండై యున్న సా
ద్భుటసూనాస్త్రపరంపరల్ హరుని దేహ♦ంబు నిల్పాడింపఁడే
చటులోద్దండభుజప్రతాపుఁడు మనో♦జాతుండు దుర్వారుఁడై.

మ॥ గరిమం జక్కెరవింటు సూనశరసం♦ఘాతంబు సంధించి వే
మఱు మారుం డెద నాటనేయ రమణీ♦మాణిక్యముల్ శైలజం
బరిరంభింపఁగఁ గోరఁడే, యధరబిం♦బంబుం గొల్చి దేవుఁడౌల
పరగం గ్రోలి రమింపఁడే బహుతర♦భ్రాంతిన్ హరుం డంతయున్? 42

——* విష్ణుబ్రహ్మేంద్రాదులు మారుని వాక్యంబు నంపుట *——

గీ॥ ఆత్మనిష్ఠాగరిష్ఠుఁడై ♦ యాలపురారి, యురుతపస్స్థితి నొందిన ♦ నందుగాక
సంగము ఘటింపఁ బార్వతీ♦శంభులకును, బంచబాణుని శీఘ్రంబ ♦ పంపవలయు.

వ॥ అని నిశ్చయింపుచు హరిబ్రహ్మేంద్రులు లంపించ బాణుం దలంచిన. 44

కం॥ కాంతామణిసహితుండై, కంతుఁడు శరచాపపాణి ♦ కనదిరియు నగుచున్
జెంత వసంతుఁడు గొలువఁగ, సంతసమున వచ్చి దేవ♦సన్నిధి నిలిచెన్. 45

క॥ వచ్చి ప్రణామముఁ జేయుచు, నచ్చట హరిముఖ్యవిబుధ♦దావళి కెల్లన్
బచ్చనివిల్తుఁడు వల్కెన్, మచ్చికదనరన్ మరందక♦మంజులఫణితిన్. 46

ఉ॥ ఏల ననుం దలంప జగ♦దీశ్వరులార! నిజంబు మీకు నే
వేళను గింకరుండనయి ♦ వేగ ఘటింతు సమస్తకార్యముల్
మేలుగఁ జెప్పుఁ డీజగతి ♦ మిక్కిలి నాకు నసాధ్య మున్నదే
చాల భవత్కృపామహిమ ♦ చక్కఁగ నాయెడఁ గల్గియుండఁగన్. 47

వ॥ అనిన హరి యిట్లనియె. 48

క॥ మక్కువఁ బుష్పశరాసన!, చక్కఁగఁ బలికితివి నీక♦సాధ్యము గలదే
యెక్కడనేని జగంబున, నిక్కము సురహితముఁ గూర్చు ♦ నేర్పుదలిర్పన్. 49

క॥ స్త్రీపుంసవిరహ మగుచును, జూపట్టిన విశ్వ మిపుడు ♦ సొంపు దలిర్పన్
స్త్రీపుంసయోజనంబునఁ, గాపాడఁగవలయు నీవ ♦ కరుణానిధివై. 50

క॥ సవ్యాసవ్యాత్మకతన్, భవ్యములగు మాతృజనక♦భావంబుల సం
భావ్యుఁడగు నిజ్జగంబుల, కవ్యయుఁడై యిందుమౌళి ♦ యఖిలాత్మకుఁడై. 51

క॥ జననీభాగం బెంతయు, ఘనముగ నగతనయ యగుచుఁ ♦ గడు హిమశైలం
బున భూరితపస్స్ఫురణన్, దనరారెడుఁ బ్రీతి సెలఁగ ♦ ధవునకు మదిలోన్. 52

క॥ ధర మఱియు జనకభాగము, హరుఁ డా కైలాసమందు ♦ న్యగ్రోధతలం
బరుదార నాశ్రయింపుచుఁ, బరమజ్ఞానైకనిష్ఠఁ ♦ బరగు న్బ్రేమన్. 53

క॥ వా రిరువురకును యోగము, వారక ఘటియించెనేని ♦ వనట దొలంగన్
సారెకు నీ జగమంతయు, నారయ బహువీర్యవంత♦మై ముదమొదవున్. 54

క॥ కుసుమములచేత నర్చనఁ, బొసగంగాఁ జేసినట్లు ♦ పురహరుమీఁదన్
గుసుమాస్త్రంబుల నింపుము, కుసుమాయుధ! నీదుపటిమఁ ♦ గొనియాడనగున్.

మ॥ సుమకోదండపటుప్రతాపమహిమన్ ♦ జూపట్టి నీ విప్పు డా
ప్రమథాధ్యక్షు మహాతపస్స్ఫురణు నా♦ఫాలాక్షు సూనాస్త్రసం
ఘముల న్నెమ్మది గాడనేసి గిరిజా♦కాంతాపరీరంభసం
భ్రమలోలుండుగఁ జేయు మాకు హితమున్ ♦ బాటిల్ల నెంతేనియున్. 56

వ॥ అని పంచాయుధుండు వచియించినఁ బంచశరుం డిట్లనియె. 57

ఉ॥ ఎవ్వనిసత్కృపామహిమ ♦ నేను జయంబును గాంతు? నాశివున్
నెవ్వగ నందఁజేసి శర♦నిష్ఠురతన్ గడు ద్రోహి నౌదు నే?
యెవ్వఁడు స్వామిపట్ల మతిహీనత ♦ ద్రోహముఁ బూను వానికిన్
దవ్వు పరంబు; లేవు మరి ♦ తథ్యముగా నిహలోకసౌఖ్యముల్. 58

వ॥ అది యట్లుండనిమ్ము. 59

మ॥ నిటలాక్షుం డసమానరౌద్రుఁడు సము♦న్నిద్రప్రతాపోజ్జ్వలుం
డఁట రూక్షేక్షణఁ జూడ నాక్షణమునం ♦ దాభీలమై పర్వు త
చ్చటులోగ్రాలికవిస్ఫురద్ధగధగజ్జ్వాలా♦చ్ఛటావ్యాప్తి; నే
నెటుల న్దాళుదు? నీశుతో నెదురగా♦ నెవ్వారికిన్ శక్యమే? 60

సీ॥ బంధురతరలీల ♦ బాలేందుధరుమీఁదఁ, బాఱునే నాపద్మ♦బాణ మిదియు
భాస్వరప్రౌఢిమ ♦ భాస్వన్మహామునిమీఁద, దూఱునే నాకల్వ♦తూపు వేగ
భూరివిస్ఫురణను ♦ భుజగభూషణుమీఁదఁ, బరగునే నామంద♦పవనరథము
చండతరస్ఫూర్తి ♦ దండధరారిపైఁ దనరునే నాలస♦ద్ధర్మపటిమ

ప్రణతమందారు నీశ్వరుఁ ♦ బ్రీతిఘటింప, నెంతవాఁడను నాకిది ♦ హితము గాదు
శంకరునిదక్క నితరుల ♦ జగతిఁ గెల్తుఁ, బంపు మెచ్చుటి కేని యో ♦ పద్మనాభ

మారుఁడు హరుపై కేగుటకు భయంపడుట.

గీ॥ పుష్పబాణంబు విడుచుట ♦ పూజతోడ, సరి యటంచును బలుకంగఁ ♦ జనునె మీకు
నురుదయాంబుధి యిందుశే ♦ ఖరుఁడు గాన నె, భావవర్జితమైనట్టి ♦ ప్రసవసమితి

కం॥ సూనంబేనియు క్షీరం, బేనియు శశిమౌళి కది య ♦ భీష్టకరమ్మౌ
గానేరదు పో భావవి, హీనంబుగ జగతి నెవ్వఁ ♦ డేని యొసంగన్. 6

కం॥ ఈవసుమతి తృణగుల్మల, తావళియైనం బ్రహార ♦ మైనం గానీ
దేవునకుఁ బ్రీతిసేయును, భావపురస్సరముగాఁగ ♦ భక్తుఁ డొసంగన్. 64

గీ॥ తొల్లి ధేనుగణంబులు ♦ తోరముగను, భావరహితంబు లగుచును ♦ బాలుగురియ
హరుని కపి యప్రియంబులై ♦ యాక్షణంబ, గోగణంబుల నాపదఁ ♦ గుందఁజేసె. 65

వ॥ అనఁడు మీనకేతనువచనంబులు విని విబుధు లావృత్తాంతం బెట్లని యడిగిన
నతం డిట్లనియె. 66

మ॥ ప్రణుతుల్సేయ మరుద్గణంబులు, నటిం ♦ పన్ రుద్రకన్యాప్సరో
గణముల్, నందియు భృంగి చెంగటఁ జెలం ♦ గన్, లోకమాతన్ శివన్
మణిభూషాన్వితఁ జేసి వేడుకను మున్ ♦ మంథాద్రి భోగీంద్రకం
కణుఁ డుండెన్ మణిభద్రపీఠిఁ గొలువై ♦ కౌతూహలం బొప్పఁగన్. 67

వ॥ ఆసమయంబున. 68

కం॥ వెంబడి రా దితి యదితియు, నంబుజసంభవకుమారుఁ ♦ డల కశ్యపుఁ డి
ష్టంబుగఁ బ్రార్థితుఁ డగుచు ఘ, నంబుగ వరుణాలయంబు ♦ నకుఁ జనుదెంచెన్. 69

కం॥ చనుదెంచి కూర్మితో నా, తని సంప్రార్థించెఁ దనకు ♦ దశధేనువులన్
ఘనమతి నాతఁ డొసంగెను, గొనుమని బహుధేనుతతులఁ ♦ గోరిక మీఱన్. 70

వ॥ అంతట. 71

కం॥ వనితాయుతుఁడై పద్మజ, తనయుండు పయస్విధేను ♦ తతులను దండం
బునఁ దోలుకొనుచు మెల్లన, జనలోకము డాయఁజనియె ♦ సంతస మెసఁగన్. 72

వ॥ అట్లు చనుసమయంబున గోవ్రాతంబులు తర్ణకసమేతంబులై స్వైరవిహారంబుల నింగిఁ జెలంగుచుఁ బయోధరధారల వర్షింప, భూలోకంబున నదీనదతటాకంబులుపరిపూర్ణంబులయ్యె; మఱియు నమ్మంథరంబుననున్నమహేశ్వరునిమీఁద క్షీరవర్షంబులు గురిసిన నవి యప్రియంబులుగాఁ దలంచి కోపవీక్షణంబున

గనుంగొనిన నాక్షణంబున గోసంఘంబులు భస్మీభూతంబులయి కూలెః నది కావున నీశ్వరుండు క్షీరాభిషేకప్రియుండని మునులు వచించుటమాత్రంబు కాని భావపూతంబుగానిది యతనికి హితంబు గానేరదు; భావపూతంబగునేని చండకోదండతాడనం బయినను బ్రియం బగుచుండు. 73

క౦॥ కావునఁ ద్రిపురాంతకుపై, భావవిహీనంబుగాఁగ ♦ బ్రసవం బనుపన్
నే వెఱతుఁ దప్పు సైపుఁడు, మీవచనం బిపుడు నాకు ♦ మీఱఁగవలసెన్. 74

వ॥ అనినఁ బంచాస్త్రుఁ జూచి విరించి యిట్లనియె. 75

మ॥ చలమా సూనశరాన! లోకహితమై ♦ సర్వామరవ్రాతముల్
పలుమాఱున్ హరియున్ మనోజ్ఞఫణితి ♦ న్బ్రార్థింపఁ గార్యస్థితిం
దలపంబూనవు; శూలి ధర్మవిదుఁడే! ♦ దండించునే నిన్ను? నీ
విలఁ జేతోజుఁడ వయ్యు నార్ద్రతయులే ♦ కింతేల కాఠిన్యమున్? 76

వ॥ అనిన విని పద్మజుపలుకులకుఁ బద్మబాణుం డిట్లనియె. 77

క౦॥ అసమాంబకుమీఁదను, నా యసమాంబకతతులఁ బరప ♦ నది నాతరమా?
ససురాసురమగు భువనం, బసదృశముగ గెల్తుఁ గాని ♦ యద్భుతమొప్పన్. 78

వ॥ వినుఁడు సకలాండజస్వేదజోద్భిజ్జజరాయుజజంతుజాలంబులందు మచ్ఛరాహతిఁ గుందనియది లే దది యట్లుండనిమ్ము. 79

సీ॥ దారుకావనిలోనఁ ♦ దాపసాళిని, మోహినీసక్తిఁ జేసితి ♦ నేనె కాదె?
మురవైరికిని జలం♦ధరకామినీకేళి,నిరతిఁ గావించితి ♦ నేనె కాదె!
వసుదేవసూనుని ♦ వ్రజవధూటీకామిఁ,గా నొనర్చితిఁ బ్రేమ ♦ నేనె కాదె?
వరుణునికాంతపై ♦ వలపుఁ బుట్టించితి, నెమ్మది నగ్నికి ♦ నేనె కాదె?
సంజ్ఞతోఁబలె ఛాయతో ♦ జలజబంధుఁ,బొందఁజేసితి నూరేండ్లు ♦ పొసఁగ నేనె
కాదె? యంబరీషునికన్యఁ ♦ గవయ హరిని,నిశితశరహతుఁజేసితి♦నేనె కాదె?80

క౦॥ సురముని మును పర్వతముని,వరుని న్వంచింప భువన♦వర్ణ విలాసన్
వరగుణ సృంజయకన్యన్, వరియింపఁడె మచ్ఛరాఘ♦వారితుఁడగుచున్. 81

వ॥ మఱియును. 82

సీ॥ అవలీలఁగా నహు♦ల్యాకామిఁ జేయనే,పరగఁ బులోమజా♦ప్రాణనాథుఁ
గడు బృహస్పతిపత్నిఁ ♦ గామింపఁజేయనే, బెదరించి కుముదినీ♦ప్రియుని మున్ను
దాసకన్యాసక్తిఁ ♦ దనరారఁజేయనే, యల్లపరాశరు ♦ నంతవాని
మేనకారతికేళి ♦ మిగులఁ దేలింపనే, మహిని విశ్వామిత్ర♦మౌనివరుని
మఱియు నిన్నును నాశౌర్య♦మహిమ మీఱఁ,బుత్రికనుగూడఁజేయనే ♦ భూరిలీల
మరచితో పద్మభవ! చంద్ర♦మౌళిదక్క, నాకసాధ్యుండుగలఁడె ను♦ల్లోకములను

కం॥ జగములకుఁ గర్త భర్గుఁడు, తగ భర్తయు హర్త యతఁడె ♦ దైవం బతఁడే
యగు; భయ మాతనిపైఁ దెగఁ; దెగుదున్ మఱియేరినైనఁ ♦ ద్రిభువనమందున్.

మారునకు నీతులుగఱపి ధైర్యము గలుగఁజేయుట

వ॥ అనిన నంగజునియనంగీకారవచనంబులకు నంతరంగంబునఁ గోపంబొదవ
మఱియు నలువ యిట్లనియె. 85

కం॥ లోకహితంబుగఁ దెలిపిన, నీ కేల హితంబుగాదు ♦ నిర్మలహృదయుల్
లోకోపకారమహిమను, జేకొందురు కీర్తి జగతిఁ ♦ జెన్నలరారన్. 86

కం॥ అస్థిరమగు తను; వందుల, నాస్థను వర్జించి ధీరు♦ లర్థులకు మన
స్స్వస్థత ఘటింతు రెంతయు, సుస్థిరతరకీర్తి దేహ♦శోభితు లగుచున్. 87

కం॥ అర్థిజనంబులు వేడిన, నర్థప్రాణంబు లొసఁగి ♦ యనఘాత్ములు మున్
సార్థకజన్మతఁ గాంచరె, ప్రార్థించిన నేల వినవు ♦ పరహిత మిదియున్. 88

సీ॥ వాసవుం డడిగిన ♦ వజ్రాయుధముగ వె,న్నెముక నొసంగఁడే ♦ యిల దధీచి?
కడుఁ గపోతము వేఁడ ♦ నొడలిమాంసముఁ గోసి, శిబిరాజు దానంబు♦ సేయలేదె?
వామనుం డర్థింప ♦ వారక భువనంబు, లెలమిఁ గొమ్మని బలి♦ యీయలేదె?
కానీనుఁ డెంతయుఁ ♦ గవచకుండలములు, ప్రేమతో వజ్రి క♦ర్పింపలేదె?
ధరణి మఱి యెందరేని నౌ♦దార్యఘనులు, పరహితంబును జేతు రా♦పదలనైన
నేల నీ కింత కృపణత ♦ యిప్పుడు వొడమె? నాత్మలజ్జయు వారిప్ర♦ఖ్యాతివినియు.

కం॥ స్మర! నీకు సమంబగు ఘ,స్మరుని న్నెందుఁగాన ♦ జనులకు నీవే
పరమద్వేషివి మొదలనె, పరహితకరణైకబుద్ధి ♦ పరగునె నీకున్. 90

కం॥ గిరులు న్వనములు ధరణికి, భరములుగా, వర్థి వచ్చి ♦ ప్రార్థించినచోఁ
బరహిత మొకింతఁ జేయక, పర గెడువాఁ డొకఁడు సువ్వో♦ భారము మిగులన్. 91

కం॥ తెలుపంగవచ్చు నజ్ఞునిఁ, దెలుపం దరమగు విశేష♦ధీశాలి నిలం
దెలిసియుఁ దెలియనికుమతినిఁ, దెలుపఁగ నెవ్వానివశము ♦ త్రిభువనములలోన్?

వ॥ అని బహువిధంబులం బరుషతరభాషణంబులాడు భాషారమణు వారించి పంచ
సాయకునిం జూచి నారాయణుం డిట్లనియె. 93

కం॥ పదుగురకు నెద్ది హితమగు, నదియుం జేయంగ మెత్తు ♦ రది సేయనిచోఁ
బదుగురు నిందింతురుగద, మదనా! యిది తెలిసి మదిని ♦ మఱి నడువఁదగున్. 94

కం నీ కేల భయము మదిలో? శ్రీకరముగఁ గూర్ప శివుని ♦ శీతాద్రిజతోఁ
జేకూరు నభీష్టంబులు, నీకుం దత్కరుణచేత ♦ నిజముగ వినుమా. 95

వ॥ అనిన గరుడధ్వజుండు మొదలైనత్రిదశు లెందఱేనియుం దెలియఁజెప్పిన నంగీకరింపక పంచసాయకుం డిట్లనియె. 96

కం॥ సర్వప్రకారములచే, సర్వేశ్వరుమీఁదఁ జూప ♦ సాహస మేనన్,
గర్వాన్వితుఁడై సకలసు,పర్వుల బాధించు శూర♦పద్ముని నైనన్. 97

కం॥ భ్రాతృయుతంబుగఁ గాంతా, వ్రాతంబులవశముగాఁగ ♦ వరశస్త్రహతున్
జేతు రతిగీలముంబలె, నాతనిబాధలకుఁ గాదె ♦ యత్నం బిదియున్. 98

కం॥ సర్వగురున్ సర్వేశ్వరు, సర్వజ్ఞుని సర్వసాక్షి ♦ జగదీశ్వరునిన్
శర్వుని లక్ష్యముసేయక, దోర్వీశిఖస్ఫూర్తిఁ జూప ♦ దురితమువడయున్. 99

వ॥ అనిన నుగ్రుండగుచు లేచి యప్పద్మగర్భుండు కోపస్ఫురితాధరుండగుచు రూక్షేక్షణంబులఁ గర్ణపుటంబులకుఁ గటువులుగాఁ బలుకుచు శపింపం దలంచె నప్పుడు. 100

కం॥ దివిషత్తతికోలాహల,రవములు దిక్తటులు నిండెఁ ♦ బ్రతినిధియై యా
ర్ణవఘనఘోషంబులకున్, భువి జనములు మూసెఁ గర్ణ♦పుటయుగళంబుల్. 101

వ॥ అంత బ్రహ్మశాపంబునకు భయంపడి యంగీకరింపుచుఁ గంతుండు బ్రియకాంతయగు రతికిఁ దద్వృత్తాంతం బెఱింగించిన. 102

కం॥ రతిసుదతి యపుడు మనమున, నతిచింతాభరముఁ దోప ♦ నసియె విభునితోఁ
క్షితిధరకోదండునిపైఁ, బ్రతిభటత జయింపఁబోవఁ ♦ బాడియె నీకున్? 103

—* రతి మారునకు నీతి గఱపుట *—

క॥ పురుషులకు నెదుర నిలుచుచుఁ, దరుణులు మాటాడఁదగదు ♦ తగు నొకచో ను
త్తరమీయఁగ నెయ్యంబున, సరసత వినెనేని విభుఁడు ♦ జవ్వని పలుకున్. 104

మ॥ సరసీజాసనుశాపభీతి మదిలో♦సంధిల్లఁ బోఁబూనితో
హరునిన్ మార్కొన నీవు; ఫాలతలదీ♦వ్యజ్జ్వాలజాలుం, బరి
స్ఫురితోదారతపోధురంధరుని, నే♦ర్పు న్మీఱ సాధింప నీ
తరమే? దుష్కరకార్యభార మిది; యు♦క్తంబే నినుం బంపఁగన్? 105

క॥ పరశక్తి నాత్మశక్తియు, నరయక పరమేశు భర్గు♦నలికేక్షణు నే
కరణి జయించెదు తావక,సురుచిరభుజవిక్రమంబుఁ ♦ జూపుచు నెదురన్. 106

క॥ అవసానము గల దంబుజ,భవుఁ డొసగెడుశాపమునకుఁ ♦ బరికింపంగా
శివచరణద్రోహంబున, కవసానము లేదు సువ్వె! ♦ యవనీస్థలిలోన్. 107

క॥ శివునకు నఖిలజగత్పతి, కవమానముఁ దలఁచినట్టి♦యతఁడు శుభంబుల్
భువిలోఁ గాంచఁగ నేరఁడు, వివిధవిపద్గ్రస్తుఁ డగుచు ♦ వేగ నశించున్. 108

వ॥ అనినఁ బ్రియకాంతపలుకులకు లతాంతబాణుం డిట్లనియె. 910

క॥ తరుణీ! సత్యము నీపలు, కరయఁగ నేమైన మేలె ♦ యర్థించినచో
సురకార్యం బిది సేయుట, ధరలో యుక్తంబుగాక ♦ తక్కువ యగునే?. 110

క॥ అల్పమతి నన్యచేతను, గల్పాయువుఁ బొందుకంటెఁ ♦ గాలాంతకుచే
నల్పాయువైన మేలగు, జల్పాతిశయం బికేల ♦ సాధ్వీమణిరో! 111

క॥ నాయం దభిమానముచే, నేయెడలను గోపబుద్ధి♦నీశ్వరునందున్
జేయకు ముందఱ మనకున్, శ్రేయంబు ఘటిల్లుఁ జువ్వె ♦ శీతాంశుముఖీ! 112

వ॥ అని రతి నూరడించి పంచబాణుండు బ్రయాణోత్సుకుం డగుచు హరిబ్రహ్మాది
నిలింపగణంబులకు నమస్కరించి కృతాంజలి యగుచు నిట్లనియె. 113

క॥ మీయాజ్ఞ మీఱ కేనును, బోయెద మార్కొనెద వేగఁ ♦బురహరుతోడన్
మీయాశీర్వాదంబులు, నాయందు ఫలించుఁగాక♦నయమలరారన్. 114

క॥ త్రిజగన్మాతృక దేవిన్, భుజగవరాభరణుఁ గూర్తు ♦ మోదముఁ జెందన్
విజయంబగు మీ కెక్కుడు, నిజ మిది నాప్రౌఢి వినుఁడు ♦ నిర్జరులారా! 115

మ॥ గిరి బాణాసనమైన, సాయకము ల♦క్ష్మీవల్లభుండైన, న
య్యురగాధ్యక్షుఁడు మౌర్వియైన,నవి యే♦నొక్కెక్షుచాపంబునన్
విరిముల్కుల్ మధులిడ్గుణధ్వనులు శి♦వి న్నీఱ నిర్జింతు నా
హరుని; న్నిఘ్రమ నాఁ కొసంగుఁడు సము♦ద్యత్ప్రేమఁ దాంబూలమున్. 116

క॥ తగ నొప్ప నిశాతత్త్వము, బగలు జయించుట సరోజ♦బాణము; మరి నా
మగఁటిమికిఁ గొదువ గలదే? యగజాశంభులను గూర్తు♦ నంపుడు వేగన్. 117

వ॥ అనిన మీనధ్వజువచనంబులకు మెచ్చి యచ్చతుర్భుజచతుర్ముఖనిఖిలామర
గణంబు లభినవమందారమాల్యదివిజాంబరాభరణసత్కారంబుల నాలింగ
నాదుల బహూకరింపుచు సంతృప్తుం జేసి పంచిన, నతండు ప్రదక్షిణపూర్వ
కంబుగా నందఱకు నమస్కరించి సకలదేవతలు మునులు జయ జయ శబ్దంబుల
దీవన లొసంగ జైత్రయాత్రోత్సాహకలితుం డగుటయు. 118

క॥ దివిజానీకము హరుపై, ధవునిం బంపుటయుఁ జూచి ♦ తాశక, మదిలో
వివిధవ్యథలం బొందుచుఁ, బువువిల్తునిరాణి చిన్న♦వోవుచునుండెన్. 119

వ॥ అంత నక్కుసుమాయుధుండు మణికుండలాలంకృతకర్ణయుగళుండును, గనక
కోటీరభాసురశిరస్కుండును, ముక్తాహారవిలసితవక్షస్థలుండును, నవరత్నవిరా
జితకంకణకేయూరుండును, సుగంధసారచర్చావిరాజమానదేహుండును, సుసం

భృతకవచుండును, కౌస్తుభకక్ష్యాబద్ధకటితటుండును నై నిజసౌందర్యాతిశ
యంబు నందఱకు నయనారవిందనందకరంబగుచు వెలయునప్పుడు. 120

సీ॥ పొన్నపువ్వుకటారిఁ ♦ బూనఁగ వాడిమొనర్చి, చిగురుసేజానె రా ♦ చికిలిఁజేసి
కన్నెగేదఁగిబాకు ♦ మిన్నగా సవరించి, మరువంపుపూములికి ♦ మాటుపఱచి
మల్లెపూజముజాలి ♦ మొల్లమిగావించి, సంపెంగయడిదంబు ♦ సొంపమర్చి
విరితూపుపొదులను ♦ వెలయంగ ధరియించి, చెఱకుసింగాణిఁ గై ♦ చెలఁగిపూని
తనర మధుకరశింజినీ ♦ ధ్వనులగములు, మొనసియంచలమెలుగులు ♦ మోహరింప
విరహబృందంపుడెందము ♦ ల్వికలముగను, బంకజశరుండు శౌర్యని ♦ శ్శంకుఁడగుచు.

ఉ॥ సన్నుతలీలఁ బక్షరుచి ♦ జాలము పచ్చలు నింప దిక్కులం
బన్నగ మ్రోల రాచిలుక ♦ పట్టగు తేజి వయాళిమించ జో
కన్నటియింప వెంట రతి ♦ కాంతయురాగ వసంతయుక్తుఁడై
సన్నపుగాడ్పు తేరిపయి ♦ సంతసమొప్పగ నెక్కి సొంపుగన్. 122

సీ॥ సప్తపారావార ♦ చటులోర్మికాధ్వనుల్, రణభేరికాధణం ♦ ధణలుగాఁగఁ
గలకంఠకులకంఠ ♦ కాకలీస్వరములు, పటుతరకాహళా ♦ రభటులుగాఁగ
బ్రకటితమధుకరీ ♦ పటలపూరితములై, మల్లికాశంఖము ♦ ల్వెల్లిమ్రోయఁ
బాటలీకుసుమముల్ ♦ పలునాగసరములై, మురువొప్పఁ దేంట్లచే ♦ మ్రోయుచుండ
మేటిజగడాలు పులకించు ♦ మీనుడాలు, మేఘమండల మంతయు ♦ మ్రింగి నిగుడ
శారికాకీరకేకీమ ♦ యూరహంస, జాలకోలాహలంబులు ♦ సందడిల్ల. 123

వ॥ ఇవ్విధంబున మీనకేతనుం డభియానకౌతుకధురీణుం డగుచు వెడలి. 124

——* మారుఁడు హరుఁ గెల్చుటకుఁ గైలాస మేగుట *——

మ॥ కనియె న్నిస్తులతుంగశృంగము, మరు ♦ ద్గంధర్వసిద్ధాప్సరో
జనవిద్యాధరసంకులమ్ము, సుదయ ♦ త్సర్వర్తుసంసేవిత
మ్మును, నానాతరుసూనసౌరభయుత ♦ మ్ము, స్సర్వలోకైకపా
వన, మిష్టార్థకరమ్ము, నిందుమకుటా ♦ వాసమ్ముఁ గైలాసమున్. 125

వ॥ కని తత్సమీపంబునఁ దేరు డిగ్గి యగ్గిరికిఁ బ్రదక్షిణంబు గావించి పంచబాణుఁ
డు పత్నీసమేతంబుగా నమస్కరింపుచుఁ బాదచారియై యమ్మహీధరం బధిరో
హించె, నందు. 126

ఉ॥ కాంతి దలిర్ప నంత రతి ♦ కాంతనితాంతదురంతవిక్రమా
క్రాంతవియుక్తకాంత, మతి ♦ కాంతనగాంతలతాంతసౌరభా
క్రాంతవియద్దిగంతము, ని ♦ రంతరకూజదనంతబంభరా
త్యంతము, మానిశాంతసుమ ♦ దంతము మించె వసంత మెంతయున్. 127

సీ॥ గండుకోయిలలకుఁ ♦ బండుగకెంపులు [illegible], నాంఘనస్వామి [illegible]♦[illegible]నాఁడుగ
విరహిణీతతి నేమ ♦ విన్న[illegible]ల్లోకి, [illegible]హిం[illegible]కెన♦[illegible]
వనదేవతాంగనా♦[illegible]బంబు, [illegible]ముని[illegible]♦[illegible]
సమయతాపసశిరి♦[illegible]ఁబను [illegible], [illegible]యదాల్బు♦కుంకుమంబు
శ్వేతనీలపరీభాన్వితి♦భృంగ[illegible], [illegible]నా[illegible]♦[illegible]
సొంపుదళుకొత్తఁ[illegible]గు రాశి♦[illegible] భాసిలంగ.

లయగ్రాహి.

అందమగుసూనములఁ ♦ [illegible]
తుందములనిం[illegible]♦[illegible],
గందళితఝుంకృతులఁ ♦ గ్రమ్మకొని [illegible]
విందొనరఁ జేయుచు [illegible]♦[illegible] లాఁడెన్,
ముందఱను గం[illegible] ♦ [illegible]
రందనమణిస్య్యతుల♦[illegible]హించెన్
మందపవమానుఁ డర♦[illegible]
బృందశుభగంధధర♦[illegible] . 129

మత్తకోకిల.

లోకమందు వియోగియౌవత♦[illegible]
స్తోకభీతి వణంకె నెంతయు ♦ [illegible]
ప్రాకటప్రసవాయుధాహవ♦[illegible]
గాకలీరవముల్ సెలంగఁ బి♦కంబు [illegible] భాసిలెఁ . 130

పంచచామరము.

నెరాసిరాజిరంగుసొంపు♦నింపు [illegible]
మెరించఁ బచ్చరెక్కడాలు ♦ మిన్నుమానికంబు మేల్
గురాళ్ళమై మెఱుంగనంగఁ ♦ గుల్కుముద్దుపల్కులన్
విరాళిఁ జేసెఁ జిల్కగుంపు ♦ వేగఁ [illegible]. 131

మ॥ అలరం జెంత వసంతకాంతుఁడు [illegible]♦[illegible]
లలితోదారలతాలతాంగులసుల్♦[illegible]
వెలయ న్మొగ్గలపేరిగుబ్బలను తీ♦వి న్మించు కస్తూరికా
దళరేఖావళి నాఁ జెలంగె నళిబృం♦దంబుల్ వనాంతంబులన్. 132

క॥ ఘనతరముగ రతికేళిం, బెనఁగుచు వని[illegible]♦[illegible] వసంతుఁ
డునుచు నఖక్షతములు నాఁ, దనరాఁరెఁ బలాశముకుళ♦తండంబు లొగిన్. 133

చ॥ స్థిరముగ నీశ్వరాంఘ్రిసర♦సీరుహభావనఁ జేయుతాపసో
త్కరములఁ దక్క సర్వమృగ♦తండముపై సకలద్రుమాళిపై
స్ఫురణదలిర్పఁ జాపమున♦సూనశరంబును గూర్చి యేసె న
మ్మరుఁడు సమస్తజంతువుల ♦ మాటికి మోహము నొందఁజేయుచున్. 134

సీ॥ మొగఁడు చన్నులనిగ్గు♦మురువుగుల్కగ నటించెఁ, బాటలియామోద♦భరితయయ్యె
పరసాళి పాడఁగా ♦ వరుసపల్లవరక్తి, మాధవి యామోద♦మహిమ వెలసెఁ
జిలుకపల్కులుమీఱఁ♦జెలువుగుల్కరహించెఁ, బుష్పిణియగుచును♦బొగడకొమ్మ
కలకంఠగానంబు ♦ కౌతుకంబుఘటింప, లలితరసాలవ♦ల్లరి సెలంగె
గరిమ లతకూనలెల్ల నుత్కలికలొప్పఁ, గలితపున్నాగయోగంబుఁ♦గాంచిమించె
బంధురంబుగ విటపసం♦బంధమునరఁ, గర మశోకంపుగొమ్మ రా♦గంబుదనరె.

క॥ మానుగ యోగబలంబున, మానసములు నిల్పి రపుడు♦మహనీయాత్మ
ధ్యానగరిష్ఠతఁ జెలఁగుచు, మానులు చలియింప కతను♦మార్గణతతికిన్. 136

సీ॥ కిన్నరీకిన్నర♦కేళీవిహారంబుఁ, గింపురుషద్వయీ♦క్రీడనంబు
శుకశుకీభాసుర♦సురతప్రసంగంబుఁ, బికపికీమండల♦ప్రేమభరము
ప్రకటకేకీకేక♦పరిరంభగమకంబు, మృగమృగీబంధుర♦మేళనంబు
సమదభృంగీభృంగ♦సరససల్లాపంబు, సారససారసీ♦సంభ్రమంబు
సిద్ధమిథునమనోజాత♦చేష్టితంబు, జనితగంధర్వదంపతీ♦స్మరవినోద
మఖిలవిద్యాధరద్వంద్వ♦ముఖవిలాస, మగుచుఁదిలకింపఁబడెఁ దద్వ♦నాంత మపుడు

గీ॥ అంత నందీశ్వరుఁడు వేత్ర♦హస్తుఁ డగుచు
దండను జరించు ప్రమథబృం♦దములఁ జూచి
చపలతను మానుఁడనుచుఁ గై♦సన్నఁ జేసి
కరము శిక్షించెఁ గోపవీ♦క్షణము మీఱ. 139

వ॥ తచ్ఛాసనంబున నిష్కంపభూరుహనివహంబును, నిశ్శబ్దమధుకరనికరంబును, మూకాఖిలశకునికులంబును, బ్రశమితమృగప్రచారంబును నై యవ్వనం బంతయుఁ జిత్రలిఖితవనంబుకరణి నయ్యె నంత.

—* మారుఁడు నందీశ్వరునకు నిజాగమనం బెఱింగించుట *—

కం॥ తనశరము విఫలమగుటను, ఘనతరమగులజ్జతోడఁ ♦ గందర్పుఁడు నె
మ్మనమున భయపడి నందినిఁ, గనుఁగొని యతివినయభక్తి♦కలితుండగుచున్. 141

వ॥ తత్పాదాంబుజంబులకు నమస్కరింపుచు నిట్లనియె. 142

కం॥ గోవిందుఁడువిధిమొదలుగ, దేవతలందఱును దేవ♦దేవు మహేశున్
సేవించి శూరపద్మునిచే వేధయుఁ దెలుప వినుచు ♦ శివుఁ డిట్లనియెన్. 143

కం॥ సురలార! వినుఁడు చెప్పెదఁ, బరమస్థిరభక్తి శూర♦పద్ముఁడు నన్నుం
జిరతర మారాధించినఁ, గరుణ న్మన్నించి వాని ♦ కామిత మొదవన్. 144

గీ॥ జగతి నష్టోత్తరసహస్ర♦సంఖ్యఁ దనరు, పద్మజాండములకు నాధి♦పత్య మొసఁగి
వేడ్క నింకొక్క వరమును♦వేఁడుమనుడు, హర్షమిగురొత్త దానవా♦ధ్యక్షుఁ డపుడు.

శా॥ నీకుం బుట్టినవాఁడుదక్క దివిజా♦నీకంబుచే హానియున్
రాకుండం దయసేయు మంచు వరము ♦ న్బ్రార్థింగా వచ్చితిన్;
మీ కిం కేటికి సాధ్వసంబు మదిలో ♦ మీకోర్కి సిద్ధింప న
స్తోకప్రాభవు బాహులేయుఁ దనయు ♦ న్నొంపొందఁ గల్పించెదన్. 146

గీ॥ అతనిచేతను దనుజున ♦ కగును హాని, స్వస్థతను బొంది మీరలు ♦ జనుఁడటంచుఁ
బల్కి యంతర్హితుం డయ్యె♦భర్గుఁడంత, వేల్పు లెల్లరు నన్నును ♦ వేగఁ బిలిచి.

గీ॥ చిద్విలాసంబు గనుపట్టి ♦ శివుఁడు దాను, మునుల కెల్లను దక్షిణా♦మూర్తియగుచు
నాత్మ విజ్ఞాన ముపదేశ ♦ మలరఁ జేయు, సంతతంబును గైలాస♦శైలమునను. 148

క॥ దేవియు హిమవన్నగమున, భావంబున విభునిపాద♦పద్మద్వయమున్
సేవింపుచుఁ జిరభక్తినిఁ, బావనముగ భూరితపముఁ ♦ బాయక సలుపున్. 149

క॥ గిరిజాసంయోగం బా, హరునకు ఘటియింపుమనుచు ♦ నంపుట నిట కే
సురకార్యార్థము వచ్చితి, శరణాగతు నన్నుఁ బ్రోవు ♦ సత్కృపతోడన్. 150

క॥ గురువుం దైవం బీవే, పరగఁగఁ దలిదండ్రు లీవె ♦ భాగ్యం బీవే
కరుణ ఘటింపఁగఁ జేయుము, తరుణేందువతంసుసన్ని♦ధానము నాకున్. 151

క॥ అనిసుకుమారుఁడు మారుఁడు, వినయపురస్సరముగాఁగ ♦ వేడిన నెంతే
విని కరుణ నందికేశ్వరుఁ, డనియె న్దలపోసి యాశ్వ♦రాజ్ఞను మదిలోన్. 152

క॥ నాకంటెఁ బ్రియుఁడ వెన్నఁగ, శ్రీకంఠున కీవు బొమ్మ ♦ శివుసన్నిధికిన్
జేకూరు దేవకార్యము, శ్రీకరసుకుమార! మార! ♦ చెప్పెద వినుమీ. 153

క॥ పడమటివాకిలిదారినిఁ, దడఁబడక న్బోయి ♦ సావధానముగాఁగన్
మృడుని మణీమయధామముఁ, గడుఁ గన్నులపండువుగను ♦ గనుమా వేగన్. 154

వ॥ అసి నంది యానతిచ్చిన తద్వచనప్రకారంబునఁ బంచశరుండు దక్షిణద్వారంబు దాటి దివిజు లడుగడుగునకుఁ దన్ను నాశీర్వదింపుచు దివి విలోకింపఁ బడమటి ద్వారంబునఁ బరమేశ్వరదివ్యభవనంబుఁ బ్రవేశించి యందు. 155

సీ॥ యోగీంద్రవంద్యుఁడై ♦ యొప్పుచుండెడివాని, వీరాసనంబున♦వెలయువాని
స్ఫటికమణిప్రభా♦స్వచ్ఛదేహమువానిఁ, బన్నగభూషణా♦వళులవాని

వరయోగపట్టంబుఁ ♦ బరగఁ దాల్చినవాని, వ్యాఘ్రచర్మోత్తరీ♦యంబువాని
నాసాగ్రమునదృష్టి ♦ నాటియుండెడివాని, వాగగోచరవైభ♦వంబువాని
నిస్తరంగసముద్రాభు ♦ నిగమవేద్యు, నిత్యు సత్యు చిదానందు ♦ నిర్వికల్పు
స్వప్రభాభాసితకృశాన♦శశిదినేశు, సర్వకర్తను సర్వజ్ఞు ♦ సర్వమయుని.

మ॥ భుజగోన్నద్ధజటాళితోన్, సువిలస♦ద్భూతిప్రభాజ్యోత్స్నతోన్,
గజచర్మాంబరదీప్తితోన్, జలదరే♦ఖాశ్యామకంఠంబుతోన్,
నిజనిష్ఠన్ వెలుగొందు నిందుధరుని♦న్వీక్షించి కంపించుచున్
భుజవిస్రస్తశరాసనాంబకుఁడునై ♦ పుష్పాస్త్రుఁ డత్యంతమున్.

వ॥ మఱియు నిట్టూర్పులు జనింప నిర్వీర్యుండయ్యె; నప్పు డప్పతినిఁ గని రతీకాంత చింతాక్రాంతయగుచు నాత్మగతంబున.

ఉ॥ నాటినదుర్మతి న్వినక ♦ నాపలు కెంతయు నార్యపుత్రుఁ డి
ట్లేటికి వచ్చె మూర్ఖ్యమున ♦ నీశ్వరు మార్కొన? దీన నేమముం
బాటిలునే? జముం డితని ♦ పాలయిపోవఁగ నేమిలెక్క మా
బోటులు; తల్లికి న్దిరుగఁ ♦ బుట్టుట యందు శుభంబు పొందినన్. 159

వ॥ అని తనమగువ మిగుల వగలఁ బొగులఁ జిగురువిలుకాఁడు మగుడ సంజాతచైతన్యుండయి వేపమానతనుఁడగుచు ధనుర్బాణంబులు పాణిపద్మంబున గీలించి సవిధప్రదేశంబున భాసిల్లు నమేరుభూరుహవనంబున నణంగి. 160

మ॥ శ్రవణాంతఃప్రకటీకృతేక్షువధను♦ర్జ్యాఘృష్టిఁ గావింపుచున్
బువువిల్తుండు సమగ్రబాహుబలము ♦ న్బొల్పొంద సమ్మోహనా
స్త్రవరంబు న్గొని యోగిపంక్తికి నల♦క్ష్యంబై విరాజిల్లు నా
శివుని న్లక్ష్యముఁజేసి యేయుతఱి బ♦ల్చింతాకులస్వాంతుఁడై. 161

మ॥ సురబృందంబులు బంపగానగునె? యి♦చ్చో నున్న నాకేల యీ
దురితప్రక్రియ? వామభాగమునఁ దో♦డ్తో బాహువు న్నేత్రమున్
స్ఫురితంబై పలుదుర్నిమిత్తము లొగిన్ ♦ జూపట్టె; నేమం బిఁకే
కరణిం బొందుదు నీశుతో నిపుడు సం♦గ్రామంబుఁ గావింపుచున్? 162

మ॥ అది యట్లుండఁగ నిమ్మ జింత నిఁక సే♦య న్రాదు మేలైననుం
దుది నేమైనను మంచిదే; శివుని నిం♦దు న్నేను నేత్రోత్సవం
బొదవ న్గాంచితిఁ, జాలు నా కిదియె; ధ♦న్యుండ; న్నిజం బేను స
త్పదవి న్జెందితి నంచుఁ దా నిమిషమా♦త్రంబు న్ప్రహృష్టాత్ముఁడై. 163

వ॥ మఱియు నమ్మారుండు సమ్మోహనమహామంత్రంబు జపించుచుండె నప్పుడు హరివిధిప్రముఖసురగణంబులు కామునకుస్వస్తియగుఁగాత మని సారె జపియించుచుండి రాసమయంబున. 164

—♦ మారుఁడు హరునేత్రానలముచే భస్మమగుట ♦—

మ॥ క్షితిభృచ్చాపనిటాలనేత్రిహుతభుక్కీలంబు దుర్వారమై
ప్రతికూలించి నమేరుభూరుహావని ♦ న్భాసిల్లు నక్కుండలీ
కృతకోదండునిఁ బుష్పకాండునిపయిన్ ♦ క్షిప్రంబు సంధిల్ల న
య్యతనుం డప్పుడు భస్మమై పడియె జీ♦ర్యన్మానసౌకఃక్రియన్. 166

క॥ పతివడిన మోహవశతన్, రతి మూర్ఛనుబొందెఁ గర్బు♦రద్యుతిధూమ
ప్రతతులు దెసల న్నిండెను, హతవాంఛులు నగుచు స్రుక్కి ♦ రమరులు నింగిన్.

క॥ ఇది యొండు తెలియ కెంతయు, ముదమున సనకాదిదివ్య♦మునిసంఘముతో
విదితముగ యోగనిష్ఠను, గదలక శంభుఁడు యథాప్ర♦కారత నుండెన్. 167

వ॥ అంత హరివిరించిప్రముఖనిఖిలదేవగణంబులు కైలాసశిఖరం బధిరోహించి, పర మేశ్వరునకు నమస్కరించి, మూర్ధతటంబున నంజలిపుటంబులు ఘటించి, సర్వ కర్తయు, సర్వకారణుండును, సర్వజ్ఞుండును, గామారియుఁ, గామితార్థప్రదుండును నైన యమ్మహాదేవు నిట్లని స్తుతించిరి.

ఉ॥ ఎవ్వనిచేతఁ బుట్టు జగ♦మెల్లను, సంతతముం బ్రవర్ధనం
బెవ్వనిచేత, లీనమగు ♦ నెవ్వనియందు, ధ్రువం బనుగ్రహం
బెవ్వనిచేత, సర్వ మిది ♦ యెవ్వనిచేతఁ దిరోహితంబునౌ
నవ్విభు దేవదేవు నిను ♦ నాత్మ భజించెద మేము భక్తితోన్. 169

క॥ అందక మదికి, న్వాక్కుల,కందక, జ్ఞానేంద్రియముల ♦ కందక పరమా
నందంబై తగు నెవ్వఁడు, వందనమగు నట్టినీకు ♦ వాంఛితమొదవన్. 170

క॥ అతనుఁడు నిజాయుధంబులు, వితథములై స్మరణమాత్ర♦విషయుం డయ్యెన్
క్షితి నెవ్వనిచే నానిను, సతతంబు భజింతు మయ్య ♦ సద్భక్తిమెయిన్. 171

క॥ జ్ఞాన మనంతము సత్యం, బానంద మటంచుఁ బలుకు ♦ నాగమశిఖలన్
మానుగ నెవ్వని నిరతం, బానీకు నమస్కరింతు ♦ మయ్య! మహేశా! 172

క॥ నానాగమమూలంబును, నానాగమసారమై క♦నంబడు నెవ్వాఁ
డానీలగ్రీవుని నిను, మానసమునఁ దలతుమయ్య ♦ మానితభక్తిన్. 173

సీ॥ బ్రహ్మస్వరూపమై ♦ భాసిల్లు నెవ్వాఁడు, భూతాత్ముఁ డెవ్వాఁడు ♦పొల్పుమీఱ
సర్వజంతువులకు ♦ సౌహార్ద మెవ్వాఁడు, విశ్వాధికుండునై ♦ వెలయు నెవ్వఁ
డఖిలనియామకుం ♦డరయంగ నెవ్వాఁడు, సన్మాత్ర మెవ్వాఁడు ♦ సన్నుతింప
జన్మలయంబులు ♦ సంతోషములు గాంచు, గరిమ నెవ్వనిచే జ♦గంబు లెల్ల

హరనేత్రానలముచే మారుఁడు భస్మమగుట.

నట్టి పరమాత్ముఁ బరమక ♦ ల్యాణనిధిని, నిన్ను భజియించెదము నీర ♦ నిధివి నీవు
శీకరములు సురాసుర ♦ శ్రేణి యరయ, నార్తులము మమ్ము రక్షింపు ♦ మయ్య! దేవ!

వ॥ అని యిట్లు బహువిధంబుల శ్రుతిలక్షణంబులైన స్తుతులం బొగడుచు సురలు బహిర్ద్వారం బాశ్రయించియున్నంత నంతఃపురగతుండై శివుం డిది యేమి కోలాహలం బనిన నందికేశ్వరుం డిట్లనియె. 175

శా॥ దేవా! విష్ణుపురోగముల్ సురలు మీ ♦ దివ్యాంఘ్రిపద్మద్వయీ
సేవల్ గోరుచు వచ్చినా రిపుడు గా ♦ సిం జెంది దైతేయుచే;
భావంబందుఁ గృపారసంబు దనరం ♦ బాలింపుమీ వేల్పులన్;
నీవే దిక్కని నమ్మినారు మదిలో ♦ నిక్కంబు లోకేశ్వరా!

వ॥ అని నందీశ్వరుండు విన్నవించిన నిందుశేఖరుం డానందంబున.

క॥ శైలాది సురల నిలుపంగ, నేలా? తోతెమ్ము వే ♦ గ నిచ్చటి కనుడున్
శైలాది యంత నిర్జర,జాలంబును దోడి తెచ్చె ♦ సన్నిధి కపుడున్. 178

వ॥ ఇట్లు శివసన్నిధానంబుఁ జేరి కృతప్రణాముఁలైన యాదేవతలను నమ్మహాదేవుం డవలోకించి భవదీయ స్తవంబులఁ బ్రీతుండ నయితి మీ కభీష్టం బెయ్యది వేడుఁడని యాదరించి మీరు జేసిన యీ స్తవం బత్యుత్తమంబు, దీనిఁ బఠించిన వినిన విగతకల్మషు లగుచు మనుజులు దుర్లభంబులు నైన కామంబులం బొందుదు రనిన నిలింపులు ప్రహృష్టాంతరంగు లగుచు విశ్వేశ్వరునకుఁ బునఃపునఃప్రణామంబు లాచరించి దేవా! పూర్వము మీ రానతిచ్చినప్రకారంబున దనుజబాధానివారకుం డగుసేనానిం గటాక్షింపుఁ డని ప్రార్థించిన. 179

——* హరుఁడు సురలకు వరము లొసంగుట *——

క॥ దరహాస మొప్ప నిట్లను, హరుఁ డాదివిజులను జూచి ♦ యగు మీకును స
త్వరముగఁ గోరినయది; మీ, రరయుఁడు కొన్నాళ్లు; పలవ ♦ దార్తత మదిలోన్.

వ॥ అని సుధామధురోక్తుల నాదరింపుచు సుధాకరశేఖరుండు సుధాంధుల వీడ్కొనియె; నాసమయంబునఁ ద్రిపురహరఫాలానలహవ్యంబైనపతిం గానక రతీకాంత యత్యంతచింతాక్రాంతస్వాంతయగుచు. 181

క॥ హానాథ! హాసుమాయుధ!, యీనేలను నీకు వ్రాసె ♦ నే విధి యకటా!
యే నెందుఁ జొత్తు నెవ్విధి, నే నెటు భరియింతు శోక ♦ నీరధి నిపుడున్? 182

క॥ నామాట వినకపోయితి, నీమగఁటిమి హరుని యెదుర ♦ నిలుచునె? యాహా!
యేమందు నీదుబుద్ధికి, నోమదనా! నిన్నుఁ బాయ ♦ నోర్తునె క్షణమున్? 178

క॥ కోకిలల కుడిగె బీరము, కేకికదంబకము వీడెఁ ♦ గీరము లోడెన్
రాకాచంద్రవసంతులు, చీకాకై పోయి రింత ♦ జేసితె? నాథా! 174

క॥ ఉపమింతురు నీయందం, బెపుడును సుకుమారవరుల ♦ కిజ్జగమున; నీ
వపగతదేహుఁడ వగుచో, నుపమానం బెవ్వరింక ♦ నొగి వర్ణింపన్? 185

సీ॥ నాచేయుతప్పేమి ♦ ననుఁ బాయు టుచితమే, తల్లియొ తండ్రియో ♦ తనకు నిపుడు
దిక్కెవ్వ రింకను ♦ దిక్కు నీ వనియుంటిఁ, బడితివే యీశ్వర♦ఫాలవహ్ని
నీటఁ బాసినయట్టి♦ నీరజంబునుబోలె, నే నెట్లు జీవింతు ♦ నిన్ను విడిచి
దర్శనం బీయవు ♦ దయదప్పెనే నీకు, నీతోడిగతి యగు ♦ నేఁడు నాకు
నీవు పోయినచోటికి ♦ నేను వత్తు, నిన్నుఁ బాసి సహింతునే ♦ నిమిషమాత్ర
మేల యీజన్మ? మీరూప♦మేల? యింక, హాఁసునోనాథ! హానాథ! ♦ హాయధీశ!

మ॥ తనకర్ణోత్పలతాడనంబు భవదా♦త్మ న్నేరమై తోఁచెనో;
తనయుత్సంగముఁ బాయుట త్తఱి సము♦ద్యన్మేఖలోద్దామబం
ధనముం జేయుట తప్పుగాఁ దలఁచితో♦ త న్నేలపాయంగ నీ?
వనఘాత్మా! క్షమియింపు సత్కృపను నా ♦ యజ్ఞానకృత్యంబులన్.

క॥ ఏయెడల నీవు నన్నుం, బాయక వసియింతు వనుచు ♦ మది నమ్మినచోఁ
బోయె నసత్యంబై తగు,నా? యద్దియు సత్యమంచు ♦ నమ్మగవచ్చున్.

కం॥ పరభృతకేకికులంబును, బరగన్ రతిదాత్యమునకుఁ ♦ బంపుదు వకటా!
సురుచిరవైఖరి నిపుడున్, స్మర! యాదేశింపవేల ♦ చయ్యన వానిన్?

క॥ మైని వలంకరించిన, సూనంబులు వాడలేదు ♦ సుమసాయక! యీ
లోననఁ బోయితె పురహర, మానితనిటలాగ్నిదహ్యా♦మానుఁడ వగుచున్.

చ॥ పరసుతు నిన్ను నాయముకుఁ♦ బంపగ దారుణకర్ములైన యా
సుర లకటా! యగాధపరి♦శోధనకైవడి నొడ్లబిడ్డచే;
సరసిజగర్భశాపభయ♦సంగతి నాపలు కింతయైన నా
దరమునఁ జేర్పవైతి చెవి; ♦ దైవముచేసెనె యింతకార్యమున్? 191

క॥ తలపడినచోటఁ బాదము, నిలుచును; నీదండ విడువ♦నేర ని కేనుం;
జెలువుఁడ! నాపలు కొండెను,నలపకపోయితి శుభప్ర♦దంబని మదిలోన్.

క॥ దైవవశం బనిమూఢులు, భావింప రొకింతబాహు♦బలదర్పముచే
భావజుఁడు దెల్లైనన నే, నేవిధినిన్ సైపనేర్తు ♦ నిఁకఁ బ్రాణేశా!

వ॥ అని బహువిధంబుల విలపించుచు. 194

మ॥ తనువల్లిద్యుతి కంద నేలఁబడి, ని♦ద్రా చెక్కుటద్దంబులం
దును వైవర్ణ్యము దోప, కుంతలములుం ♦ దూలంగ ఫాలస్థలిం,
గనునీరు న్వలిగుబ్బదోయిఁ దొఱుగం♦గా నేడ్చె విద్యాధరీ
జనహస్తాబ్జవిపంచికారవసుధా♦సారానుసారంబుగన్. 195

వ॥ ఇట్లతిరోదనంబున నావేదనంబు నొందుచు నాత్మగతంబున. 196

—* హరుని రతి పలువిధంబుల స్తుతించుట *—

మ॥ తనరన్ రుద్రుఁడు సర్వజంతుహృదయాం♦తర్యామియై యుండ నా
తనిసంకల్పవశంబున న్జగము ల♦త్యంతంబు భాసిల్లు; నా
ఘనతేజోనిధియాజ్ఞలేక తృణమే♦న్గంపించునే? నన్ననా
థను శంభుండు కటాక్షదృష్టి మనుచు ♦ న్దథ్యంబు చింతింపఁగన్. 197

గీ॥ అతఁడుతల్లియుఁదండ్రియు♦నన్నయతఁడె, శరణుజొచ్చెదనాయీశు♦చరణయుగము
దేవుఁ డాతఁడు నన్ను మ♦న్నించుఁగాక, పతియు బొందినయాగతిఁ♦బరమకృపను.

వ॥ అట్లు సేయండేని. 199

ఉ॥ ఆర్తశరణ్యుఁ డీశుఁ డఖి♦లాత్ముఁడు మత్ప్రియవల్లభుం బున
ర్మూర్తినిఁ జెందఁజేసి శుభ♦ముల్ నడయం గరుణింపఁడే; జగ
త్కర్తయు భర్తయు న్దలఁపఁ ♦ దానయి 'కర్తు మకర్తు మన్యథా
కర్తు మధీనశక్తి' యను ♦ గాథలు తద్విషయంబులే కదా. 200

వ॥ అని యీశ్వరచరణారవిందంబులం దలంపుచు మొఱయిడిన నప్పు డాపరమే
శ్వరుం డప్పడఁతిపరివేదనం బాలించి యిది యేమినిమిత్తం బని నందీశు నడి
గిన నతండు కృతాంజలి యగుచు నిట్లనియె. 201

క॥ భామామణిసహితుండై, కాముఁడు నీతోడ యోద్ధు♦కాముం డగుచున్
వేమాఱు సురలపనుపునఁ, దామసమున నిటకు వచ్చి ♦ దగ్ధుం డయ్యెన్. 202

క॥ అదికారణమున మన్మథ,సుదతి విలాపంబుఁ బొందు ♦ శోకాతురయై
సదయారసవీక్షణమున, విదితంబుగ దానిఁ బ్రోవ ♦ విహితం బిపుడున్. 203

వ॥ అని యా నందీశ్వరుం డయ్యరవిందబాణసుందరిం దోడ్కొని పరమమంగళ
విగ్రహుం డయినశివుసన్నిధానంబునకు వచ్చిన. 204

క॥ దీనానయై కచభర, మాననము న్గప్పఁ గంప♦మందఁగ మేను
న్మానిని మ్రొక్కినఁ గృప స,న్మానింపుచు హరుఁడు పలికె ♦ మానులమ్రోలన్.

క॥ తనయా! శోకింపకు; వీ,తనయుండై నీవిభుండు ♦ తనకున్ ద్రోహం
బును జేసి ధరణిఁ గూలెన్, మునుఁ జేసినకర్మ మిపుడు ♦ మోసముఁదెచ్చెన్

క॥ నాతి! విను మింక నే నీ, పాతివ్రత్యంబునకును ♦ భావంబున సం
ప్రీతుండనయితిఁ; దావక, చేతోభీష్టంబు దనరు ♦ శీఘ్రముగాఁగన్. 207

క॥ పునరుజ్జీవితుఁ జేసెద, మనసిజు నీప్రాణనాథు ♦ మహనీయగుణున్
జననీ! కతిపయదినములు, జననీ; మది వసటఁ దొలఁగి ♦ సౌఖ్యముఁ గనుమా.

వ॥ అని యిప్పిధంబున గంగాధరుఁ డయ్యనంగురాణిని సుధామధురవచనంబుల ననునయింపుచు సనకాదిమునులఁ గనుంగొని మీరు నిరంతరధ్యాననిష్ఠాగరిష్ఠులై పరతత్త్వంబు భజింపుఁ డేను దేవకార్యార్థం బరిగెద నని భవుం డంతర్ధానంబు నొందె; నాసమయంబున. 209

—* శివుండు పార్వతీతపస్స్థలంబున కేగుట *—

ఉ॥ పార్వతి లోకమాత నవ♦పద్మదళాయతనేత్ర భక్తితో
సర్వజగన్నియామకుని ♦ శంకరుఁ గూర్చి తపంబు సల్పుచుం
బర్వతభాగమందు నొక♦పర్ణగృహంబున నిష్ఠనుండఁగాఁ
బర్వశశాంకనిర్మలవి♦భాసురదేహుఁడు శంభుఁ డాత్మలోన్. 210

వ॥ అంత నమ్మహాదేవిం బరీక్షింపఁ దలంచి. 211

మ॥ పలితస్వచ్ఛశిరోజముల్ వెలుఁగఁగా ♦ బల్ జీర్ణమౌ మేనునన్
వళులుం వ్రేలఁగఁ, గంపమొంద శిరము, ♦ న్వక్త్రంబు నిర్దంతమై
వెలయన్, భూరిజరాతిభారమున ఖ♦ర్వీభూతుఁడై సారె ప్ర
స్ఖలదంఘ్రిద్వయ మొప్ప, గద్గదిక మిం♦చ న్వృద్ధవిప్రాకృతిన్. 212

సీ॥ మహనీయరుద్రాక్ష♦మాలికల్ మెడఁ దాల్చి, భసితత్రిపుండ్రాళి ♦ భాసిలంగ
బ్రతతిచ్ఛట ల్ద్రాల్చు ♦ వసుధాధరమువోలె, బ్రహ్మసూత్రంబులు♦బరగ మేనఁ
గావిధోవతి చక్కఁ ♦ గటితటిఁ గీలించి, యామీఁద నుత్తరీ♦యంబు దనర
దర్భపవిత్రంబుఁ ♦ దవిలించి వ్రేలున, వేదఘోషంబులు ♦ విస్తరిల్ల
వేణుదండంబుఁ గైఁబూని ♦ వింతమీఱ, దేహ మెంతయు శరదిందు♦దీప్తి మెఱయ
మందగతు లొప్పనయ్యిందు♦మకుటుఁ డప్పు, డద్రిజనుఁ జూడ నానంద♦మతిశయిల్ల

వ॥ వచ్చి, నానాతరుకుసుమపరిమళభరితంబును, సకలశుకపికనికరకలకలారావమనోహారంబును, మందమలయానిలాభిరామంబును, నిర్వైరవిహరమాణసింహగజప్రముఖపరస్పరవిరోధజంతుజాలంబును నై చెలువొందు నిరంతరంబును గృతసపర్యు లగుచుఁ జను మునిగణంబులును, సందర్శనార్థం బరుదెంచు తపోనిష్ఠులుం గనుపట్టు నగ్గిరికన్యకాశ్రమసవిధంబుఁ జేరిన. 214

క॥ కని యావృద్ధమహీసురు, వినయంబునఁ బిలిచికొనుచు ♦ వేగంబ సఖీ
జనములు గొంద అపర్ణా, ఘనపర్ణగృహంబునకును ♦ గడుఁ దోతేరన్. 215

వ॥ అప్పు డప్పర్వతరాజపుత్రి ప్రత్యుత్థానంబుఁ జేయుచు నర్ఘ్యపాద్యాదు లొసంగి పీఠంబిడి యత్యంతవినయంబున. 216

మ॥ వణఁక న్నాటికి లేతగాను విలస♦ద్వక్షోజభారంబునం,
బ్రణయం బొప్పఁగ జేర్చి ఫాలశశితో ♦ భాసిల్ల హస్తాబ్జముల్,
ప్రణుతింజేసెను వృద్ధవిప్రునకు న♦ప్పద్మాక్షి మాధ్వీరజః
కణిక ల్జిందగ నీలకుంతలమిళ♦త్కల్పప్రసూనాకృతిన్. 217

వ॥ మఱియు మధురతరఫలోపహారంబుల నుపచరింపుచుఁ దాలవృంతానిలంబుల శ్రమాపనోదనంబును జేసిన సంతుష్టహృదయుం డగుచు నావృద్ధభూసురుండు గిరిరాజకన్యకం జూచి మోహపరవశుం డగుచు. 218

క॥ మీలే కనుగవ; దరనిభ, మీలేమగళంబు; గగన ♦ మీలేగానం;
బాలేందురేఖతో సరి, బాలే యగు నార! నుదురు ♦ బాలామణికిన్. 219

క॥ పలుకా కపురపుఁబలుకే, పలుకెంపులజిగి నుతింప♦భళి! మైతళుకా
తొలుకారుమెరుపె; చెలితోఁ, దుల తోయజలీల లలనఁ♦దొలుకంగలరే. 220

సీ॥ సుందరి క్రేగంటఁ ♦ జూచిన నచ్చోటఁ, బండువెన్నెలలు చూ♦పట్టు నిండ
భామిని ముద్దుగాఁ♦బల్కిన నావంకఁ, జీనచక్కెరలు వ♦ర్షించుఁ జాలఁ
బడఁతి దోర్మూలముల్♦ప్రకటించు నాచాయ, బంగారురాసులై ♦ ప్రస్ఫురిల్లు
నబ్జాక్షి తిన్నగా♦నడుగుఁ బెట్టినదారిఁ, గురువెందములు రాలుఁ ♦ గొల్లలగుచు
నార! యీనేత్రధాళధ♦ళ్యం బయారె!, యీమృదూక్తులవైఖరి ♦ యెంతవింత
యీభుజాలతాదీధితి♦యెచటనైనఁ, గలదె యీపదాంభోరుహ♦కాంతి తలఁప.

సీ॥ తొలుతఁ బద్మములపైఁ♦దూణీరములువుట్టెఁ, దూణీరములమీఁదఁ♦దోచెననఁటు
లనఁటులపైఁ బొల్చె♦నరుదారఁజక్రంబు, చక్రంబుమీఁదఁ గే♦సరి చెలంగె
నమరఁ గేసరిమీఁద♦హస్తికుంభంబులు, కుంభస్థలులమీఁదఁ♦గులికె దరము
దరముపైఁ గనుపట్టె ♦ ధవళాంశుబింబంబు, ధవళాంశుమీఁదను♦దనరె నిరులు
నార! యజుఁడైంద్రజాలికుం♦డగుచు నవని, నీవినోదంబుఁ గల్పించె♦నేమొ తనదు
సృష్టిచాతురిఁ బ్రకటింప♦విష్టపముల, సకలజనములమదికి నా♦శ్చర్యముగను.

వ॥ అని యభినందింపుచు నా వృద్ధవసుంధరాబృందారకుం డయ్యిందువదనతో మకరందబిందుసందోహంబులు జింద నిట్లనియె. 223

—* హరుఁడు పరమేశ్వరీమనముఁ బరీక్షించుట *—

శా॥ కాంతారంబున నొంటిగాఁ దపముచేఁ ♦ గాయంబు శోషింపుచున్
గాంతా! యుండఁగ నేల యిట్లు? లిచటన్ ♦ గల్యాణమే నీకు? నీ

చెంతం బాయని యీ సఖీజనములగ ♦ నేనా [illegible]? [illegible]
స్వాంతంబుగ గిరిరాట్పుత్రఫలము నీ♦వన్ప్రాప్తి! [illegible] . 224

సీ॥ కీరంబులిచట నీ♦కెంపువాతెఱఁ జూచి, [illegible] ♦ [illegible]?
బరభృతంబులు నీదు♦పాణిద్యుతులఁ గాంచి, [illegible] నే♦[illegible]?
కలహంసతతులు నీ♦ఘనభుజా[illegible], [illegible] ♦[illegible]?
మధుపసంఘము నీదు ♦ మధురాధరంబుల, [illegible] ♦ [illegible]వాంఛ
సంకుమదగంధివౌటనో ♦ [illegible] నీవు, [illegible] ♦[illegible]
జలదవేణిక వగుటనో♦[illegible], [illegible] ♦[illegible]. 225

మ॥ మునివృత్తిగ గృశియింపనేల? తనువుగ ♦ [illegible], [illegible] సా
ధన మీ దేహము, కాయహీనతఁ [illegible]♦[illegible]
ర్చును లోకంబున? శీతలాంబువులు ని♦[illegible]?
ఘనవాతాహతపర్ణ ధామవసతిగ ♦ [illegible] ? 226

మ॥ కర మాశ్చర్యకరంబు సూడ నిది లో♦[illegible]
సిరమా దేహము [illegible] ♦ [illegible],
తరముగ గోముల భానురాంగివయి యొ♦[illegible]
బరమోదారతపోగరిష్ఠత [illegible]♦[illegible]! 227

తే॥ ధర్మవృద్ధవు గావున ♦ [illegible], దేవగణము[illegible] ♦ [illegible]
భజనసేతురు నిశ్చల♦భక్తితోడఁ, [illegible] ♦ [illegible]!

ఉ॥ ఇక్కడ నీతపోగరిమ ♦ నీ [illegible] ?
మిక్కిలి నీకు నేపురుషు♦మీఁద [illegible]
నిక్కముగాఁగ; లోకమున♦నేర [illegible]:
చక్కఁగ సత్యభాషణము ♦ సారముగా [illegible] . 229

ఆ॥ వె॥ నీయభీష్ట మరయ♦నే నిట వచ్చితి, సిగ్గుపడఁగ నేల? ♦ [illegible]! నీవు
నన్ను నన్యుఁగాక ♦ నయముగ భాషించి, [illegible] ♦ [illegible]. 230

క॥ అని గుచ్చిగుచ్చియడిగిన, ఘనమతి నా[illegible]♦[illegible]
వనతాననాబ్జ యగుచుం, గినుకవొడను [illegible]♦[illegible] మదిలోన.

క॥ తా నొంటిగ వినిపింపం, బూనిన బహుచపలఁ [illegible] ♦ [illegible] యొం
తేనియు నడుగం దొరకొనుఁ, [illegible] గలహంబు [illegible] ♦ [illegible]. 232

క॥ తనసఖులఁ బిలిచి భూసురుఁ, డనవధికప్రేమతరళు ♦ డతనియభీష్టం
బొనరఁగఁ దనవృత్తాంతము, వినిపింపుఁడు సఖియలార! ♦ విశదముగాఁగన్ 233

వ॥ అని జయావిజయాభిధానలగు వయస్యల నియోగించె నని చెప్పిన విని శౌన
కాదు లవ్వలికథఁ దెల్పు మని సూతు నడుగుటయు. 234

ఆశ్వాసాంతము.

ఉ॥ భావభవస్ఫురన్మదవి♦ఫాలక! ఫాలకరాళవహ్నికీ
లావళిభాస్వదాస్యకభ♦యానక! యానకవాద్యఘోషశో
భావహతాండవైకగణ♦పావన! పావనపాదపద్మసం
భావనవజ్రిపాటితవి♦పన్నగ! పన్నగరాజభూషణా! 235

పాదాదిపాదాంత పద్యాంతము క్తపదగ్రస్తము.

క॥ మారాతిమదవిదారా!, దారాశ్రితవామభాగ! ♦ ధర్మవిహారా!
హారాయితఫణివారా!, వారావృతచటులమకుట! ♦ వరసుకుమారా! 236

తోటకవృత్తము.

నతకామదకామద! ♦ నాకధునీ, సితధామవిభాసిత♦శీర్ష తటా!
తతనాగ మదాగమ ♦ దావశిఖీ, ప్రతిమాప్రతిమానవి♦రాజమహా! 237

గద్య.

ఇది శ్రీమ దిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
వెల్లనామార్యపౌత్ర శంకరానూత్యలక్ష్మ్యంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున సంభవ
కాండంబునందు ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

సంభవకాండము.

తృతీయాశ్వాసము.

గిరిజాధీశ్వర! హర, వాగీశ్వరవంద్యపాద ♦ వాహీకృతస
ర్వాగమ! పరిపాలిత ములు, వాగళునృప! శంభులింగ ♦ వనధినిషంగా!

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

—* చెలికత్తియలు కపటభూసురునకు పార్వతీవృత్తాంతము జెప్పుట *—

క॥ అల గట్టుతేనికూతురు, చెలు లెంతయుఁ గపటవిప్ర ♦ శేఖరుతోడఁ
బలికిరి వినయం బొప్పఁగ, సలలితమకరందమధుర ♦ సమ్యక్ఫణితిన్. 3

క॥ వినవయ్య భూసురోత్తమ!, ఘనముగ నీదేవి దివ్య ♦ కథ నఖిలంబున్
వినఁపించెద మే మిప్పుడు, దనయలవాక్పటిమ మెచ్చి ♦ దయ సేయఁదగున్

మ॥ హిమశైలేంద్రునిముద్దుపట్టి యని మీ ♦ కీచంద్రబింబాస్యజ
న్మము మున్నే విదితంబు భూతలమునన్ ♦ మాణిక్యమే సుమ్మి! యీ
కమనీయాంగి విలాసినీగణములో ♦ గాంభీర్యమా, శీలమా,
రమణీయం బగు రూపమా, సుగుణమా, ♦ రాజిల్లు నీకాంతకున్. 5

చ॥ వరగుణ! యీమృగేక్షణ భ ♦ వాదృశులైనమహాత్మకోటిచేఁ
బరఁగ నిరంతరంబు శ్రుతి ♦ పర్వముఁగా శ్రుతులున్ బురాణముల్
సురుచిరధర్మశాస్త్రముల ♦ చొప్పు నెఱింగినదై, నితాంతమున్
హరుఁ బరమేశు శంకరు న ♦ హర్నిశ మెంచుచు మానసంబునన్.

మ॥ జగదారాధ్యుఁ, ద్రిలోచను, న్నవవయః ♦ సౌందర్య తేజోనిధిన్
విగళజ్జన్మజరాత్యయున్, శుభగుణు ♦ న్వీతాఘు మృత్యుంజయున్.

జగతీమండలిఁ బెండ్లియాడుటకునై ♦ సంతోష ముప్పొంగ నీ
యగరాట్పుత్త్రిక శైశవప్రభృతిగా ♦ ధ్యానించు సర్వేశ్వరున్. 7

క॥ భోగంబుఁ బొందియుందురు, బాగుగఁ దమపుట్టినింట ♦ బాలామణు లే
భోగం బెఱుఁగదు చెలి యిది, యోగసుధాంభోధిఁ దేలు♦చుండు న్నిగులన్. 8

శా॥ తన్నామంబు జపించు సంతతము, శ్రో♦త్రప్రీతిగా దత్కథల్
చెన్నొందన్ విను సారె తన్మయముగా ♦ జింతించు నీ విశ్వమున్
విన్నాణంబుగ నాత్మలో వెలుఁగఁగా ♦ విజ్ఞానదీపాంకురం
బన్నాళీకభవాదివంద్యు హరుపై ♦ నౌత్సుక్య మింపొందఁగన్. 9

సీ॥ నిట్టూర్పుపవనంబు♦నిబిడమై జనియింప, ‘భుజగభూషా !’ యంచుఁ♦బొరలుఁజాల
బహుమోహతిమిరంబు ♦ పైపైనఁ గ్రమ్మిన ‘శశికళాధర’ యంచు♦జాలినొందుఁ
దనువల్లి కెంతయుఁ ♦ దాప మగ్గలమైన, ‘హా ! నీలకంధరా !’ యనుచు స్రుక్కు
ఘర్మాంబువర్షంబు ♦ కాయంబు నిండిన, ‘సచ్యుతాశుగ’యంచు♦నార్తిగాంచుఁ
బవలు నొకవేళఁ బాయదు ♦ పర్ణశాల, నెప్డు నాహారమందున ♦ నిచ్ఛపడదు
నిమిషమాత్రంబు రాత్రులు ♦ నిద్రఁబోదు, విరహవేదనచేత నీ♦సరసిజాక్షి. 10

క॥ ప్రతిరజని నపరరాత్రులఁ, బతినిన్ స్వప్నమునఁ గాంచి♦ప్రాణేశ్వర! స
న్మతమా నిను విడ నిఁక నీ, తతబాహాలతల నిల్పుఁ ♦ దగ విలపించున్. 11

మ॥ పరిపూర్ణుండ వటంచు నెంతురు నినుం ♦ బ్రఖ్యాతవిద్వాంసు లీ
శ్వర! నాభాన మెఱుంగ వేల? భువన ♦ ప్రాణైకసంరక్షకా!
పరగ న్నన్ను ననుగ్రహింపవు దయా♦పాథోధివై లోకమం
దరయ న్నీకు ననుగ్రహం బెటులఁ ♦ గృత్యంబౌ మనోవల్లభా! 12

వ॥ అని బహువిధంబులం జంద్రకళాధరుం దూరుచుఁ దదేకధ్యాననిష్ఠాగరిష్ఠయై యా
యద్రిరాజనందన జననీజనకులం బాసి మాదృశసఖీజనసమేతయై యివ్వనంబు
నకు వచ్చి శంభుసమాగమనంబుఁ గోరుచు నిట్లు తపంబుఁ జేయంబూని బహు
కాలం బయ్యె వినుఁడు. 13

గీ॥ నాటి కీవృక్షచయము తె ♦ న్నంగ లేత విపుడు, బెంపొందె ఫలపుష్ప♦వృద్ధి నరర
హరిణశాబంబు లిట్లనె♦యతిశయించెఁ బుత్రపౌత్రాభివృద్ధిని బొలుపుమీఱె. 14

శా॥ ఎన్నన్ సర్వవిభుండు పన్నగధరుం ♦ డీశానుఁ డెంతేని నీ
కన్నం బ్రోవఁగ సుప్రసన్నుఁడగునే ♦ కళ్యాణము న్గాదునే?
చెన్నార న్వచియింపు తావకఘనా♦శీర్వాద మయ్యిందుభృ
త్సాన్నిధ్యం బొనఁగూర్చు నీగిరిజకున్ ♦ సత్యంబు విప్రాగ్రణీ ! 15

వ॥ అని జయవిజయాభిధానలైన సఖీజనులు తన్మనోరథంబుం దెలుప విని భగవంతుండైన వృద్ధభూసురుండు దద్దయు నగుచుం గరంబులు తట్టి గట్టిగా పట్టి మోముం గనుంగొని. 16

క॥ చెలువా! నీచెలులాడిన, పలుకులు సెవులార వింటి ♦ పరిహాసములే
పలికిరొ లేక యథార్థముఁ బలికిరొ నిక్కముగ నీవు ♦ పలుకుము నాతోన్. 17

వ॥ అని పలుకుజగద్గురుండైన నావృద్ధభూసురునకు జగదంబిక యిట్లనియె. 18

మ॥ విను మోభూసుర! పండితోత్తమ! జగ ♦ ద్విఖ్యాతచారిత్ర! యె
వ్వని బల్కు న్నిగమాగమంబులు, సురల్ ♦ వర్ణింతు రెవ్వాని, నె
వ్వనిపాదాంబుజముల్ దలంప మదిలో ♦ వాంఛింతు వాణీశుఁ, డా
తనియందే కద నామనోరథము? ♦ సత్యంబు నన్యంబు నిం గోరనే! 19

సీ॥ విమలమానససరో ♦ విహరణంబును గాంచు, కలహంస పల్వలం ♦ బులకుఁ జనునె?
ఘనఘనాఘనవారిఁ ♦ గాంక్షించు చాతకం, బవనీగతాంబుల ♦ కాసపడునె?
అరవిందమకరంద ♦ మభిలషించు మిళిందు, మితర పుష్పరసంబు ♦ సేవింపఁ గనునె?
మాకందఫలబృంద ♦ మాధురిచేఁ జొక్కు, రాచిల్క నింబ వేప ♦ రసముఁ గోరునె?
స్వప్రకాశైకసంపూర్ణ ♦ సత్య నిత్యు, నిరుపమానుని నిరంజనుఁ బరమహేశు
దలఁచుమద్భావ మన్యముఁ ♦ దలఁచు టెట్లు? సాధునుతశీల! బహువచో ♦ జాలమేల! 20

క॥ ఏమియు నెఱుఁగను బాలను, నామీఁదను గరుణ శంభు ♦ నకుఁ బుట్టునొ? లే
కేమేని నుపేక్షించునొ, వేమరుఁ దద్భావ మరయ ♦ విధ మెట్టులొకో? 21

క॥ తత్సాన్నిధ్యము నాకున్, వత్సలత నను గ్రహింప ♦ వలయును మీరల్
తత్సందర్శన మెంతయు, సత్సౌభాగ్యప్రదాన ♦ సాధనము గదా? 22

మ॥ అని శైలేంద్రతనూజ పల్కన శిరం ♦ బల్లాడ నాలించి యి
ట్లను నావృద్ధుఁ డిదేమి యార్యవయి? యౌ ♦ హా! కష్ట మీబుద్ధియుం
దను దాఁ బుట్టెనొ? లేక వేరొకనిచే ♦ తం బోధితం బయ్యెనో?
విన శాస్త్రీయం బె త్రిలోకనిందితుని దన్వీ! భర్తగాఁ గోరినన్. 23

—* కపటభూసురుఁడు సతీహృదయము నెఱుంగుటకుఁ బశుపతి దూరుట *—

మ॥ ఫణులన్ లీల ధరించి, చర్మవసనం ♦ బుం బూని, సర్పంబులన్
దనర న్మేన, శ్మశానదేశమున భూ ♦ తవ్రాతముల్ గూడికం
గొనఁ ఘోరం బగునట్టి రుద్రుని నహో! ♦ కోరంగ నిష్టంబె? నీ
వనవద్యాంగివి సర్వమంగళవు నై ♦ యబ్జాతపత్రేక్షణా! 24

మ॥ ననఁబోణీ! భువి దంపతుల్ దొలుత నె♦న్నం గోమలాకారు తే
విను భద్రాసనయోగ్య వీవు హరుతోఁ ♦ బీఠంబు నీకెట్టు లొ
ప్పు? నపస్మారుఁడు గాంచనప్రతిసరంబు ♦ న్బూన నర్హంబు నీ
ఘనహస్తాంబుజ మెట్లు లోర్చును సఫూ♦త్క్రూరాహిబంధంబులన్? 25

మ॥ పరగన్ మంగళసూత్రముల్ ధరణిలో ♦ బంగారునం జేతు రా
వరు లర్పింతురు కన్యకాతతికి జా♦ళ్వావన్నెపుట్టంబులున్;
హరుఁ బెండ్లాడిన నీకు భోగియె యగున్ ♦ మాంగల్యసూత్రంబు, కొ
మ్మరో! సింహాజినమేని క్రొత్తపులిచ♦ర్మంబేని యాఁ జీరయున్. 26

మ॥ తలపన్ ధారుణి దంపతుల్ శిఖికిఁ బ్రా♦దక్షిణ్యముం జేతు రు
త్కలికన్ లాజలు వేల్చుచుం గడు లతా♦తన్వంగి! నీ వీశ్వరున్
లలిఁ బాణిగ్రహణంబుఁ జేసి యపు డే♦లాగున్ సముద్యచ్ఛిఖా
జ్వలనంబందుఁ బ్రదక్షిణంబు సలుప ♦ న్వాంఛించెదే? కోమలీ! 27

మ॥ జగతీమండలిలో వధూవరుల ను♦త్సాహంబుఁ జూపట్ట భ
ద్రగజారూఢులఁ జేసి, వేడ్క దనరా♦రన్ స్వస్తిఁ జెప్పంగ వి
ప్రగణంబుల్, పురవీథులన్ మెరవనిం ♦ బాటింతు; రీవున్ మహో
క్షగవై శంభునితోడ భూతతతి రా♦గా నెట్లు లూరేగదే? 28

మ॥ ధరణిన్ శంభుఁడు నిర్గుణుం, డెఱుఁగఁ డా♦త్మన్ లౌకికంబున్, దిగం
బరుఁడై యుండు, జటాచ్ఛటల్ విరియఁగా ♦ భాసిల్లుఁ, గుంభీనసా
భరణుం డెప్పుడు, ప్రే♦తకావనమునం బాటిల్లు, భూతవ్రజం
బరయన్ గొల్చును, ఘోరకృత్యుఁ డతఁ డా♦హా! నీకు హృద్యుం డొకో? 29

క॥ శీలముఁ గులమును బాంధవ,జాలము విద్యాధనాది♦సంపన్నతయున్
మేలిమివరసంపద యిది, యేలక్షణమైన నున్నదే ♦ హరునందున్? 30

క॥ గిరిజా! ని న్నన నేటికి?, ధరణిన్ మరి నీవు పోవు♦దారినిఁ బోని
చ్చిరి గద నీతలిదండ్రులు, నిరతము వారింపరైరి ♦ నీ కీబుద్ధిన్. 31

క॥ నే నెఱుఁగుదు నా హరునిన్, మానులు భ్రమపడుదు రతని ♦ మాయల కెల్లన్
వానికిఁ జిక్కితి వీవున్, మానిని! నిక్కంబు వాఁడు ♦ మాయావి సుమీ. 32

క॥ నెఱజాణలు నీప్రియసఖు, లెఱిఁగియు వారింప రేల ♦ నేనైనను నీ
కెఱిఁగించెద హిత మిది విను, మఱి యన్యుఁడఁ గాను నేను ♦ మానిని! నీకున్. 33

మ॥ నను వృద్ధంచును జూడఁబోకు మదిలో ♦ నాకున్ సదాచారమున్
దనరున్ శీలము విద్య సంపదయు త♦థ్యం బొప్ప నెవ్వాఁడు నా

కెనయే! యెవ్వనికిఁ ఘటించు నిలలో ♦ నన్నుఁ గన్పదె శ్రేయమున్
నినుఁ బొందించెద, నన్నుఁ బొందు మిదె ♦ నీ కేలనీ మోహమున్? 34

క॥ ఊరక మిత్రుఁడు శివుఁడు కు,బేరున; కాశ్రీశులకు కపుడు ♦ వేఱుగ నేనున్
భూరి నొసంగుదు నీప్సిత, పూరణముగ; లేమి లేమ♦పూర్ణధనంబున్. 35

క॥ నను సేవించినవారికి, ఘనతరముగ కామధేను♦కల్పనగంబుల్
దనరును మందిరమందును, వనితా! యిది తెలిసి నన్ను ♦ వరియింపఁగదే. 36

క॥ నే నెపుడుఁ దపోవృద్ధుఁడ, నై నను లేఁబ్రాయ మున్న ♦ నవముఁగ నాకున్ 37
మానిని సుధాంశుమౌళికి, మానఁగ నాకంటె వేఱ♦మహిమయుఁ గలదే?

వ॥ అని మందస్మితవదనారవిందుం డగుచు వృద్ధరూపధారుండు పలికిన యప్పలు
కులు వీనులకు ములుకులై చిలుకలకొలికియగు నగపుత్త్రికి నత్యంతంపు
కోపంబు దీపింప పంకజసఖంబగు ముఖంబుఁ ద్రిప్పి, యప్పుడాప్రియసఖులం
గనుంగొని యీ వృద్ధద్విజుం డేమనెనొకో? నా తపోవనంబుఁ జొచ్చి తపో
విఘ్నార్థంబు మాయావియై చనుదెంచు రాక్షసుండు గాఁబోలు; నీ ధూర్తుని
వారింపరే యని మనంబునం జలింపక యతండు విని మండి మఱి యిట్లనియె. 38

క॥ త్రిగుణాతీతుం డగుటను, భగవంతుఁడు నిర్గుణుండ♦నఁగఁగ నీచేన్
మిగుల వచించిన వన్నియు, నగు సత్యము విశ్వరూపుఁ డగు♦శంభునకున్. 39

క॥ శిర మెఱుఁగలేక బ్రహ్మయుఁ, జరణాంబుజ మెఱుఁగలేక ♦ శౌరియు నిలిచెన్
బరమేశ్వరుమాహాత్మ్యము, జరఠుం డితఁ డేమి యెఱుఁగు♦జగతీస్థలిలోన్. 40

క॥ పలితశిరోజంబులతో, జలియింపఁగఁ బెదవి శంభు♦సముఁడ నటంచున్
బలికెదు నీద్విజుఁ; డెక్కడ?, యిలలో సర్వజ్ఞుఁ డీశుఁ ♦ డెక్కడ? తెలుపన్. 41

క॥ అల గౌతమశాపితుఁడో?, తలపోయ దధీచిశాప♦దగ్ధుఁడొ కాకం
బలుమూర్తిభూతమొకొ, వెలయఁ దపోవిఘ్నమొకొ ♦ విప్రుం డరయన్.

గీ॥ జ్ఞానియయ్యును బహుజరా♦సహితుఁడయ్యు, భోగవాసన విడువఁడీ♦భూసురుండు,
మ్రోలఁ బదివేలు బొమ్మన్నఁ♦బోవఁడింకఁ, బోదు నేనైన నితనితో♦ వాదుచాలు.

—* కపటభూసురుఁడు సతికి పర్వతసుతకు నిజస్వరూపముఁ జూపుట *—

మ॥ అని కోపంబున లేవఁబోవఁగ సము♦ద్యత్ప్రౌఢి సద్దేవిమ్రో
లను మందస్మితసుందరాస్యుఁ డగుచున్♦లావణ్యధారేయుఁడై
కనుపట్టె న్నిజరూపమింపెసఁగ సా♦క్షాత్కారమై శంభుఁ డా
క్షణమందున్ దివిఁ బుష్పవృష్టి గురిసెన్ ♦ సంతోష మింపొందగన్. 44

వ॥ ఇట్లు ప్రత్యక్షుండై. 45

క॥ పలికె హరుఁ డచలసుతతోఁ, గలికీ! నీచేయుతపము ♦ గడు మెచ్చితి నీ
తలఁచినయభీష్ట మెయ్యది, పలుకు మొసంగెదను నీకుఁ ♦ బ్రమదం బెసఁగన్. 46

వ॥ అని శంకరుండు పలికిన నద్దేవి సంతుష్టాంతరంగయగుచుఁ బులకాంగితదేహయై తదీయాంఘ్రికమలంబులకు నమస్కరించి యంజలిచేసి యప్పరమేశ్వరు నిట్లని స్తుతియించె. 47

ఉ॥ ఎవ్వనిఁ బల్కు వేదశిఖ ♦ లెల్లను నద్వయుఁ డంచుఁ, బాపముల్
దవ్వులఁ బాయు నెవ్వనిప♦దస్మరణంబున మౌను లాత్మలో
నెవ్వని భక్తి నిల్పుదు ర♦భీష్టముమీఱఁగ మోక్షలక్ష్మికై
యవ్విభు దేవదేవు నిను ♦ నాత్మ నిరంతర మాశ్రయించెదన్. 48

క॥ నీకృపగల్గిన యా ఘను, లేకల్మష మొంద రవని ♦ నెన్నఁగఁ బూజ్యుల్
శ్రీకంఠ! త్రిపురసంహార!, నీ కిదె జోహారుఁ జేతు ♦ నిశ్చలభక్తిన్. 49

క॥ శాంతులయి భక్తితోడను, సంతతము నినున్ భజించు♦సత్పురుషులు దా
మెంతయు జ్యోతిర్మయము, న్గాంతురు; నీ మహిమ నెన్నఁ♦గలనె మహేశా! 50

క॥ నా వాంఛిత మీడేరెను, దేవా! నన్ను న్వరింపు ♦ స్థిరమగు కరుణన్
నావిజ్ఞాపన మిది విను, నీవే భర్తవు తలంప♦నిక్కము నాకున్. 51

వ॥ అనిన నగ్గిరిజపలుకుల కానందింపుచుఁ దరుణేందుశేఖరుం డిట్లనియె. 52

క॥ నీ తలిదండ్రులయనుమతి, నోతరుణీ! రేపె నిన్ను♦నుత్సవ మలరన్
ఖ్యాతిగఁ బరిణయ మగుదును, గౌతూహల మొప్ప దేవ♦గణములు గొలువన్. 53

వ॥ అని గిరితనూజకు వరం బొసంగి ప్రమోదతరంగితాంతరంగుం డగుచు నయ్యనంగవైరి నిజనివాసంబగు కైలాసంబునకుం జని యందుఁ బరమహర్షులగు సప్తమహర్షులం దలంచిన నాక్షణంబ యమ్మునులు బ్రహ్మనిష్ఠను గృత్యాకృత్యంబులు మరచి దేవా! సృష్టిస్థితిలయకారణంబైన పరబ్రహ్మవు నీవ; క్రియావంతుండ వయ్యును నక్రియుండ వగుదువు; కళావంతుండ వయ్యును నిష్కలుండవు, నిరవద్యుండవు, నిరంజనుండవు, సదాశివుండవు, నద్వయుండవు, రుద్రుండవు నీవ బ్రహ్మవు నీవ, విష్ణువు నీవ, స్వాహాకారంబును నీవ, యజ్ఞంబును బావకుండును నీవ, నీకంటె నన్యంబు గాలత్రయంబున నెఱుంగము; విశ్వాధికుండవు, విదితవిశ్వుండవు నతర్కైశ్వర్యవిభవుండవు; మాయాతీతంబులైన వేదంబులకు ననుష్ఠితంబైన తపంబునకు ఫలంబు నీవ; మాకు నీయందలిభక్తి ననుగ్రహింపు మని దేవదేవుని

సంస్తుతింపుచుఁ బరమగురుస్థానంబైన కైలాసంబుఁ జేరి బహిర్ద్వారంబున నిలిచి నందీశ్వరునకుఁ దమరాక నెఱింగించి. 54

ఉ॥ అంతట నమ్మునీంద్రులు పుణ్యశాంతికదివ్యపదాబ్జసన్నిధిం
బెంతయుఁ గోర నంది యపుడీశ్వరుతోఁ దెలిపి విన్నవించి సు
స్వాంతత మీఱ సన్నిధికిఁ జయ్యనఁ దోడ్కొనిపోన వారలే
కాంతమునన్ సదాశివునిఁ గాంచి ప్రణామశతంబుఁ జేయుచున్. 55

వ॥ మఱియు దివ్యమంగళవిగ్రహుండును, నవచూతానవనీరాజమానాంగుండును, నతిసుకుమారుండును, దివ్యభూషణభూషితుండును, విచిత్రకుసుమమాల్యాలుండును నగు నమ్మహాదేవుసౌందర్యం బవలోకించి. 56

క॥ చక్కెరవిలుం డితని, చక్కదనంబునకుఁ దాను సరిగాఁడ కదా
మిక్కిలి వ్రీడావశతను, నిక్కమనంగతను గాంచె నిక్కముఁ దగుచున్. 57

క॥ హరి యితని రూపవిభ్రము, మఱసి కదా మోహవశత నంగన యయ్యెన్
ధర మునిపత్నులు మోహింప, చరె? యీదేవునిఁ దలంచి సారెకు మదిలోన్. 58

క॥ నిరుపమలావణ్యనిధిం, బరమేశ్వరు నితనిఁ జూచి భావంబందుం
బురుషులు మోహింతు రనం, దరుణుల మాట చెప్పనేల ధారుణిలోనన్. 59

వ॥ అని నిజసౌందర్యంబున కభినందించు నమ్మునీంద్రులను మహాదేవుండు మృదుమధురఫణితి నాదరింపుచు గూర్చుండ ననుగ్రహించిన నాఋషులు వృద్ధానుక్రమంబుగఁ బీఠంబుల సుఖోపవిష్టులై; రంత వశిష్ఠుండు లేచి కృతాంజలియగుచు మహేశ్వరున కిట్లనియె. 60

—* పశుపతి ఋషులకు దనవివాహమునుగురించి వచించుట *—

క॥ సారెకు మిమ్ముఁ దలంచిన, వారలు బహుధన్యులండ్రు వసుమతి నేడున్
మీరలు మమ్ముఁ దలంపన, పారము లే దస్మదీయభాగ్యంబులకున్. 61

క॥ మీ రెద్ది నియోగించిన, వారక నా కార్యమందు వర్తింతుము నీ
వారము దయసేయందగు, సారెకుఁ గైంకర్యమున్న శంకర! మాకున్. 62

వ॥ అనిన శంకరుం డిట్లనియె నే నొక్కనిమిత్తంబున మిమ్ముం దలంచితి వినుండు.

సీ॥ అష్టమూర్తులు ధరియించి యఖిలజగము, లనుదినంబును రక్షించునట్టి నన్ను
హరివిరించిముఖాశేషసురగణంబు, శూరపద్మునిబాధచే సుక్కి జగతి. 64

క॥ శరణు మర్థి శరణుబొందినఁ, గరుణామతితోడ వారి కార్యార్థంబై
శరతనయుని సేనానిం, బరగ సృజింపన్ బ్రతిజ్ఞఁ బన్నితి మిగులన్. 65

క॥ ఇప్పటికి నసురబాధలు, దప్పక కలిగినవి దేవ♦తాతతి కెంతే
యప్పాపి శూరపద్ముని, నిప్పుడమిన్ గూల్పకున్న ♦ నిఁక మేలగునే? 66

క॥ హరిముఖ్యసురగణంబుల, కరయఁగ నభయప్రదాత ♦ నగుదును కడిమిన్
సురవైరుల నాముప్పుర, ధరఁ గూల్చెదఁ బురములట్లఁ ♦ దనయుఁ గని యొగిన్. 67

వ॥ అది కావున. 68

క॥ భానుప్రభ తెఱఁగున నే, మానిని మ దభిన్నయగుచు ♦ మచ్ఛక్తి యగున్
జ్ఞానం బిచ్ఛయుఁ గ్రియ యన, నా నారీరత్న మిప్పు ♦ డద్రిజ యగుచున్. 69

వ॥ మత్పరిణయార్థంబు తపోనిష్ఠాగరిష్ఠయై యున్న దెంతయు. 70

క॥ చెలిహాసము వెన్నెలయో?, నెలయో నెమ్మోము? బలుకు ♦ నెఱకోయిలయో?
యిలయో కటితటి? యలయో, యల యేణేక్షణావళిత్ర♦యం బెన్నంగన్? 71

ఆ॥ అంబుజంబుఁ గేరు ♦ నతివయాననరుచి, యా ననరుచిమించు ♦ నౌర! గోరు
తౌరగోరులీల♦నల వేణి చెలువగుఁ, జెలువగుణము లెన్న ♦ నలవియగునె? 72

క॥ ధరమా చనుదోయి? ఫణా,ధరమా నూగారు ♦ వారిధరమా జడ? సా
ధరమా పలుకులు? బింబా,ధరమా, పగడం బయారె ♦ ధర మానినికిన్. 73

ఆ॥ మీనుకోవుఁజూపు♦ మెలఁత వాలికజూపు, గార్ముకములరమలు♦ కలికిబొమలు
హేమసుమవిలాస ♦ భామినీమణినాస, తలిరుడాలు నేలు ♦ తరుణి కేలు. 74

క॥ అలకలు వలతేనికి నురు, లల కలువలతేనితునక ♦ యౌరా! నుదురుం
బలుకం దనరుం దేనియ, బలుకుందద్యుతి హసించు ♦ భామినిరదముల్. 75

క॥ మేనా! మెఱుఁగు; సరోవర,మే నాభి; మరాళరాజ ♦ మే నాతినడల్;
మేనాసుతతోడను సమ,మే నారీజనకదంబ ♦ మేనాఁటి కిలన్. 76

వ॥ నే నిప్పు డక్కీరవాణిం బాణిగ్రహణంబుఁ జేయ నిశ్చయించెద. 77

క॥ మీరలు బత్నీయుతులై, గారవమునఁ జని నగేంద్రుఁ ♦ గనుఁగొని యస్మ
ద్భూరిమనోరథ మెంతయు, వారక వచియింపవలయు ♦ వాంఛిత మొదవన్. 78

క॥ సతి కల్యాణి యరుంధతి, చతుర కదా యీశుభప్ర♦సంగములందున్,
క్షితిధరపత్నికి మేనక, కతిశయముగఁ దెలుపఁగలదు ♦ హర్షం బలరన్. 79

వ॥ అని యివ్విధంబున వేదాంతవిజ్ఞానసునిశ్చయుండైన యీశ్వరుండు పాణిగ్ర
హణోత్సుకుం డగుచుఁ బలికినఁ, మునులు దామును తథావిధంబైనలజ్జఁదొఱఁగి,
జగద్గురునకుఁ బ్రదక్షిణనమస్కారంబు లొనర్చి తదీయాజ్ఞను శీఘ్రంబునం జని
హిమవద్భూధరం బధిరోహించి, యందు 80

క॥ పలుమాఱు యుగావస్థను, బొలయక నిర్ధూతతిమిర ◆ పుంజం బగుచుఁ
విలసద్యౌవనసంపదఁ, జెలఁగెడు బురుషులను గలిగి ◆ చెలు వలరారన్. 81

సీ॥ మహనీయకాంచన ◆ మణిగృహంబులచేత, శశికాంతమణిసౌధ ◆ చయముచేత
వజ్రకీలితమహా ◆ ద్వారపజ్తులచేతఁ, బ్రకటవైదూర్యభి ◆ త్తికలచేత
రమణీయతోరణ ◆ రాజవీథులచేత, దివ్యమాణిక్యవే ◆ దికలచేతఁ
గల్హారమండిత ◆ కాసారములచేత, భాసురారామ సం ◆ పదలచేత
నవనవామోద మందవా ◆ యువులచేత, నతులమంగళతూర్యవా ◆ ద్యములచేత
వైభవం బొప్పు నిత్యోత్స ◆ వములచేతఁ, బరగఁ జూపట్టు నోషధి ◆ ప్రస్థపురిని.

వ॥ అమ్మునులం బ్రవేశింప నంతలోన హిమవంతుం డాదిత్యసమానులైన
వారలం గనుంగొని ప్రత్యుత్థానంబుఁ గావించి యర్ఘ్యపాద్యంబు లొసంగి పత్నీ
సమేతంబుగ నందరిని మణివిష్టపంబుల సుఖోపవిష్టులం జేసి మేనకాసమేతుండై
యథావిధానంబుగఁ బూజించిన, నా ఋషు లత్యంతసంతుష్టులగుచు నఖర్వ
తేజుం డగు న ప్పర్వతరాజుం జూచి. 83

గీ॥ కుశలమా నీకు? నీహార ◆ గోత్రతిలక!, కుశలమా నీదు బాంధవ ◆ కోటికెల్ల?
బూజ్యుఁడవు నీవు వర్ణింప ◆ భువనములను, మాదృశుల కెల్ల నీతపో ◆ మహిమ కలదె?

వ॥ అని కుశలప్రశ్నాదుల సంశ్లాఘింపుచుఁ గూర్చుండు మనినఁ దదనుమతి నుప
విష్టుండై యంజలి ఘటియించి వినయంబున భూధరేంద్రుం డిట్లనియె. 85

క॥ ఏను గృతార్థుఁడనైతిని, మానుగ మీదర్శనంబు ◆ మాకు ఘటించెన్
మానీంద్రులార మీకృప, యేనాటికి శుభముగాక ◆ నితరము గలదే? 86

క॥ సుకృతినిధానులు మీరలు, సకుటుంబముగాఁగ నిందుఁ ◆ జనుదెంచుటచే
సకలశుభంబులు వాటిలెఁ, బ్రకటింపఁగ మాగృహంబు ◆ పావనమయ్యెన్. 87

క॥ శ్రీకరముగ మీమదిలో, నేకార్యము దలచి యిచట ◆ కేతెంచిరొకో?
నాకున్ శ్రవణోత్సవముగ, నాకార్యముఁ దెలుపవలయు ◆ ననుడు మునీంద్రుల్.

వ॥ అతికుతూహలభరితాంతరంగులై యాంగిరసుని వచింపుమనిన నతండు సుధా
మధురసూక్తుల ధరాధరేంద్రున కిట్లనియె. 89

మ॥ విను మద్రీశ్వర! యస్మదాగమనము ◆ న్విందోయికి న్విందుగా
వినిపింతున్ మఱి బిల్వఁబంపు మిటకు ◆ న్నీపట్టపుంరాణి నీ
తనయన్ మంత్రుల బంధుమిత్రతతులన్ ◆ తథ్యంబు నీపుత్రికిన్
ఘనవిద్యున్నిభగాత్రి కబ్జముఖికిం ◆ గళ్యాణముం జేకుఱున్. 90

మ॥ అని యమ్మౌని వచింప శైలవిభుఁ డ ◆ త్యంతంబు సంతోషియై యా
చు నియోగించెను సౌవిదల్లులవెసన్ ◆ శుద్ధాంతకాంతాళితో

ఘనభూషాంబరభాసమానవిలస♦త్కల్యాణవేషాన్వితం
దనయం దోడ్కొని రం డటంచు మది స♦త్సాహంబు జూపట్టఁగన్. 91

మ॥ కొమరుం బ్రాయముతో విలాసగతులం ♦ గుల్కంగ భాస్వన్మణీ
రమణీయాభరణోజ్జ్వలాంగియగుచున్ ♦ రామామణుల్వెంట రా
సుముహూర్తంబున వచ్చి మౌనిసభలోఁ ♦ జూపట్టె నప్పార్వతీ
రమణీరత్నము చంద్రరేఖకరణిన్ ♦ రంజిల్లుచున్ వేడుకన్. 92

క॥ జనకుం డప్పుడు త్రిభువన, జననిం దనయొద్దఁ జేర్చి ♦ సంతోషమునన్
దనరెను గిరిజం గనుఁగొని, మునులు నరుంధతియు మదిని ♦ మ్రొక్కిరి భక్తిన్. 93

క॥ మందాక్షనమ్రముఖియగు, నందననీక్షించి శైలనాయకుఁ డనియెన్
సుందరి యిది మద్వంశం, బందును మౌక్తికములీల నలర జనించెన్. 94

వ॥ అనిన నగ్గిరీంద్రునకు నాంగిరసుండిట్లనియె. 95

——♦ ఋషులు హిమవంతునకు హైమవతివివాహమును గురించి వచియించుట. ♦——

క॥ శుకవాణి యీవధూమణి, సకలజగన్మాత దేవి సత్యం బరయన్
సుకృతివి కావున నీకుం, బ్రకటితముగ సంభవించె ♦ భాగ్యంబలరన్. 96

వ॥ మేము వచ్చిన ప్రయోజనం బాకర్ణింపుము. 97

సీ॥ ఎవ్వాఁడు దా నొక్కఁ ♦ డీజగంబులకును, ధాతయు ధాతృవి♦ధాతయునగు
గారణంబులకును ♦ గారణంబగుచుండు, మఱినియామకనియా♦మకుఁడునగుచు
స్రష్టలకెల్లను ♦ స్రష్టయు నగుచుండు, రక్షకుండును నగు ♦ రక్షకులకు
సంహర్తలకునెల్ల ♦ సంహర్తయగుచుండు, నరయమహాగ్రసుఁ♦డగును మిగుల
మంగళంబులకెల్లను ♦ మంగళంబు, బావనంబులకెల్లను ♦ బావనంబు
జేతనంబులకెల్లను ♦ జేతనంబు, నిత్యములకును భావింప ♦ నిత్యమగును. 98

వ॥ మఱియు నెవ్వాఁడు బరమాత్మయుఁ, బరంజ్యోతియుఁ, బరబ్రహ్మంబును, బరా
త్పరంబును, నణువులకు నణువును, మహత్తులకెల్లను మహత్తునై యుండు, నెవ్వ
నికంటె బరంబులేదు. విశ్వం బెవ్వఁడు సృజించు రక్షించు నణంచు నీశ్వరశబ్దం
బెవ్వనియందు యథార్థంబై యౌపచారికంబు గాకుండు నణిమాద్యైశ్వర్యుం
డును మహాకాళుండును గళాధురంధరుండునునై యుండు నెవ్వాండు. 99

క॥ అట్టి జగత్పతి కిప్పుడు, బట్టపుదేవిని ఘటింప ♦ బాలామణి నీ
పట్టి నడుగ వేడుకఁ గను, పట్టగవచ్చితిమి యిటకు బర్వతవర్యా. 100

వ॥ ఇదియే కారణంబు మాకు. 101

సీ॥ హరికి నగమ్యమై ♦ బరగు నెవ్వనిపాద, మరయ తే డెవ్వని ♦ శిర మజుండు
త్యక్తవజ్రిండయి ♦ దర్పంబుఁబోనాడె, యెవ్వని వీక్షించి ♦ యుందు రిఁడెన్నఁ

దృణమాత్రమున సర్వ ♦ దేవతాగణములఁ, జెలఁగి యెవ్వాఁడు ని♦ర్జింపనోపు
నెవ్వనిభ్రూసంజ్ఞ ♦ నిందిర నటియించు, నిర్జరాసురమర్త్య♦నివహమందుఁ
గలుగు ముక్తియు నెవ్వని ♦ కరుణవలన, నట్టి సర్వజ్ఞమూర్తికి ♦ నఖిలభర్త
కీశ్వరున కీవు గన్యక♦నిచ్చిప్రేమ, భువనహితమును గావింపు♦భూధరేంద్ర. 102

క॥ ఈ రమణియందు హరునకు, వీరుఁడగుకుమారుఁ డుద్భ♦వింపంగలఁ డా
శూరాదిదుష్టదనుజుల, బీరం బణగింప జగద♦భీష్టముగాఁగన్. 103

క॥ లోకగురుండగు శంభుఁడు, నీకుం జామాతయైన ♦ నిర్మలమగుచు
న్నీకుల మొప్పును బూజ్యతఁ, గైకొందువు భువనములను ♦ గడు ధన్యుఁడవై. 104

వ॥ అని యాంగీరసుండు బలికె నంత పరమహర్షులగు మహాఋషులును హిమవం
తునిం బ్రశంసించిరి. 105

క॥ ఆనందాశ్రులు గురియఁగ, మానవతీమణిని సుతను ♦ మఱిజూచి హిమా
నీనగపతి వత్సలతన్, మానీంద్రుల మ్రోల ననియె మధుమయఫణితిన్. 106

ఉ॥ ఈ జగదంబ నాకు జని♦యించుట ధన్యుఁడనైతి మీపదాం
భోజసపర్యశ్రేయమును ♦ బొందితి వాంఛిత మొప్ప నింక నా
రాజవతంసుచిత్తమును రంజిలఁజేసి మదీయపుత్రి ♦ నీ
రాజనిభాస్య నీలచికుర న్వరియింపఁగజేయు డెంతయున్. 107

క॥ కన్నియ యీకమలేక్షణ, పన్నగభూషణుని వేడ్క♦బరిణయమగుటన్
గన్నులపండువుజూతము, జెన్నుగ వినమే 'శుభస్య ♦ శీఘ్రం'బనగన్. 108

వ॥ అనిన భూభృద్వల్లభు మనోభీష్టంబువిని మునీంద్రు లుత్సాహభరితులై రంత
నంగీరసుండు మఱియు నప్పర్వతరాజపత్నులం జూచి యిట్లనియె. 109

క॥ మీకు నభీష్టంబెకదా, యీకార్యము మాతృజనుల ♦ కిష్టంబైనన్
లోకమున కన్య నీదగు, శ్రీకరముగ వరుని బిలిచి ♦ ప్రేమ గృహస్థుల్. 110

వ॥ అనిన విని గిరిపురందరసుందరు లందరు డెందంబుల నానందంబుఁ జెలఁగి రంత
నుచితజ్ఞత మానక మేనక యిట్లనియె. 111

ఉ॥ స్థావరజాతి యేము సతతంబు వసింతు మచేతనస్థితిన్
భావ మెరింగియుక్తముగఁ ♦ బల్కఁగ నేరము క్రోధరాగలో
భావహమా మనం బరయ ♦ నజ్ఞులమెంతయు వాక్యదోషముల్
మావలనం జనించు నివి ♦ మన్ననజేసి సహింపగాదగున్. 112

క॥ దేవమానవపన్నగ ♦ తిర్యగాళి, కరయవాక్యంబుజగతి ♦ వ్యత్యాసమగుట
యుక్తమగుసమానులుబల్కు♦సూక్తులెన్న,నసములగువారుభాషింపననుచితంబు. 114

వ॥ అదికావున.

క॥ దేవతలతోడ మాఱున్ ♦ స్థావరులకు నెవ్విధమున ♦ సంబంధమగున్
భావలయంబున శోభిలు ♦ భావింప సమానులకును ♦ బంధుత్వమొగిన్. 115

ఉ॥ ఏనుఁగమీఁదనుండు నతఁ ♦ డేనుఁగమీఁద వసించువానికిన్
మానుగ చూర్ణమిచ్చిన స♦మానము జూడ ధరాతలంబునన్
గాన మహేశుఁ డాతఁడు జ♦గత్పతి యెన్నఁగ నంతకాంతకుం
డానిటలాక్షుతోడ సరి ♦ యౌదుమె? యే మొగి వియ్య మొందగన్. 116

క॥ అతఁడెన్న మహాగ్రసుం, డతులితరౌద్రాన్వితుండు ♦ హరు డుగ్రుండున్
క్షితి నతనిచరిత్రంబులు, బ్రతిదినము న్వినఁగ దుర్వి♦భావ్యంబులగున్. 117

క॥ లీలామాత్రముగాగను ♦ నాళీకజుశిరము దునిమె ♦ నఖముఖధారం
దూలించె నృసింహాదుల ♦ ఫాలాక్షుని కృత్యమెన్న♦బహుఘోరమగున్ 118

—* ఋషుల పలుకులు విని మేనక భయమందుట *—

క॥ ఒక వాగ్వ్యత్యాసంబో,ర్వక వీరుండగుచుఁ గూల్చె ♦ శ్వశురుని దక్షున్
సకలార్తి జనులనిర్జర ♦ నికరము భయపెట్టె నతఁడు ♦ నిర్దయుఁ డగుచున్. 119

క॥ ఈసుత నిచ్చినచోటను, గాసిలక సుఖించునట్లు♦గాఁ జేయఁదగున్
గాని యొకించుకగల్గిన, వేసటపడు మదిని మమ్ము ♦ వేమరు దూఱున్. 120

క॥ మీ రెఱుగనిది యొకింతయు, ధారుణిలో గలదె సకల ధర్మైకకళా
పారీణులు మీ మదిలో, సారె విచారించి చేయ ♦ జనుఁ బరిణయమున్. 121

క॥ ఆతనికి తల్లిదండ్రులు భ్రాతలు, బంధులును లేరు ♦ పరికింపంగా
జాతియు నడతయుఁ గనపడ, దాతండు బురాతనుండు♦ నద్వయుఁ డెన్నన్.122

క॥ కనుగొనగ తన్మహత్త్వము, జనియించును బ్రేమ మఱియుఁ ♦ జాల భయంబా
నని తలపోయుచు మేనక, యనిన యరుంధతియు బలికె ♦ నతిమధురోక్తిన్.

క॥ మేనక విను మాశంభున, కేనాటికిఁ దల్లిదండ్రు ♦ లెన్నఁగలే రెం
తేనియు జగములకెల్లను, దానయగు న్దలపఁ దల్లి♦దండ్రియుఁ దరుణీ. 124

క॥ సర్వైశ్వర్యధురీణుఁడు, సర్వజ్ఞుఁడు రాజరాజ♦సఖుడు నుతింపన్
సర్వేశ్వరేశ్వరుండును, సర్వజగద్భర్త యతఁడు ♦ సామాన్యుండే. 125

క॥ దండింపఁ దగినవారల, దండించుట ప్రభుని కరయ ధర్మముగాదే
కుండలిభూషణుఁ డాతఁడు, దండింపక యెటులనుండు ♦ దనుజుల జగతిన్. 126

క॥ తనతనయ కర్ణకటువుగ, వినయనయవిదూరుఁడగుచు ♦ విశ్వేశ్వరు శం
భుని దూషించెను దక్షుం, డనిమిత్తం బల్లుడనక ♦ నధ్వరమందున్. 127

క॥ ఆ దోషాతిశయంబున, గాదే దండింపఁబడియెఁ ♦ గడుఁ దక్షుఁడు బ్ర
హ్మాదినిలింపులు దానన, మేదిని దండార్హులైరి ♦ మృత్యుంజయుచేన్. 128

వ॥ అది కావున మద్వచనంబులు విశ్వసించి సదాశివుండును, మహాదేవుండును, శంకరుండును, జంద్రశేఖరుండును, మృడుండును, సుమంగళుండును నగు శంభుని సామాన్యునిగాఁ దలంపకుము. నిర్దోషుండును సకలకల్యాణగుణాకరుం డని యెరుంగుము! 129

ఉ॥ ఎన్నఁగ యోగినీతిలక ♦ మీవు కృతార్థవు బద్మనేత్రి నీ
కన్నియ నిమ్ము శంభునకు ♦ గౌతుకమొప్పగ బ్రహ్మబోధ సం
పన్నులు చంద్రచూడ పద♦పంకజసంస్మరణైకశీలు ర
భ్యున్నతి వచ్చి రిందు ముని♦పుంగవుల న్గడు బూజసేయుమా. 130

గీ॥ అని యరుంధతి బోధింప♦నాత్మఁ దెలిసి, యద్రిరాజేశ్వరుని రాణి ♦ యంత మదిని
విగతసందేహ యగుచును♦ వినతిఁ జేసి యత్రిమొదలైనమౌనుల కనియె బ్రేమ.

క॥ తెలియక నేనాడిన యీ, పలుకులు మీరలు సహించి పాలింపదగున్
బలుమఱుఁ జెల్లెలఁగానే, చెలువుగ మీకేను మౌని♦శేఖరులారా. 132

క॥ ఏణాంకముఖిని కోకిల,వాణిని మత్కన్య నిపుడు వాంఛిత మొదవన్
బాణిగ్రహణము జేయుట, యేణాంకధరుండు నాక♦భీష్టముజుమ్మీ 133

క॥ ఆలస్యమేలనింకను, బాలామణిఁ గన్యనిత్తు ♦ బరమేశ్వరుఁడా
బాలేందుమౌళి కేనున్, మేలుగ నాయత్నమందు మీ రుండ దగున్. 134

వ॥ అనిన మహీధరవధూమణిఁ బ్రశంసింపుచు మునీంద్రులు భూధరేంద్రున కిట్లనిరి. 135

క॥ కలకంఠి నీతనూజను, జెలువలరగ నంకపీఠిఁ ♦ జేర్పుము వేడ్కన్
ఫలములుగ్రహింపుగావుత, తొలుతన్ శుభకరముగాఁగ♦దుహిననగేంద్రా. 136

వ॥ అనిన విని యమ్ముద్దుపట్టిం గట్టుఱేడు బొంకంబుగ నంకపీఠంబునఁ జేర్చె నప్పు డరుంధతిమొదలైన సువాసిను లంద అద్దేవికరారవిందంబుల ఫలంబులిడి తత్పాదపంకజంబులు మనంబులం దలంచుచు జగన్మాతయైన యీసర్వమంగళ యనన్యసులభం బైన పరమేశ్వరునియంకం బధివసించు నీదేవిచేత నీశ్వరుం డు గృహమేధియగు నీశ్వరునిచేత నీదేవి గృహమేధినియగు విచిత్రకృత్యులైన వీరలచేత జగదుత్పత్తిస్థితు లగునని యానందించిరి. 137

మ॥ అలశైలేంద్రుఁడు మౌనిచంద్రులకు సా♦ష్టాంగప్రణామంబులు
త్కలికం జేయుచు నవ్వధూవరులకుం ♦ గల్యాణలగ్నంబు ని

స్తులతఁ మీరు వచింపుడన్నను మునీం♦ద్రుల్ చంద్రతారాబలం
బులు రాశిగ్రహయోనికూటములు సొం♦పుఁ మీరగా నెన్నుచుఁ. 138

వ॥ భూధరేంద్రా! వినుము, సర్వబంధుండును జగజ్జనకుండయిన మహేశ్వరునకును లోకజననియైన సర్వమంగళకును సర్వానుకూలంబుగల్గియుండుటకు సందియంబేమి యెల్లిఫల్గుణ్యుత్తరలయందు రాత్రి జామిత్రిసంశుద్ధి కలిగియుండునప్పుడు శుభముహూర్తంబని నిర్ణయించి యమ్మహాఋషులు మహాదేవునిసన్నిధికిఁ బోయి రంత. 139

శా॥ ప్రాలేయాచలమౌళి బంధుయుతుఁడై ♦ పల్మారు చిత్తంబులో
నాలోచించి జరాచరంబు సకలం బ♦త్యంతహర్షంబుతో
నాలోకింపగవచ్చు నీశ్వరుని గ♦ల్యాణోత్సవంబందు నిం
దేలాగు న్వసియించు నెల్లజన మీ♦యాస్థానముల్ చాలునే. 140

క॥ అని చింతింపుచు నుండఁగ, దనయుఁడు మైనాకుఁడనియె ♦ ద్వష్టను బిలువం
బనుపుము శీఘ్రం బాతఁడు, బనివడి కల్యాణమంట♦పము నిర్మించుఁ. 141

వ॥ అను డమ్మహీధరేంద్రుం డాదరంబున విశ్వకర్మను రావించి యర్ఘ్యపాద్యాద్యుపచారంబుల గావించి యిట్లనియె. 142

క॥ ఓ విశ్వకర్మ! కుశలమె? నీవెగదా జగతి సకల♦నిర్మాణంబుల్
గావించునట్టి శిల్పకళావేదివి మనవి వినుము ♦ లలిమీఱంగఁ. 143

మ॥ ఇపు డయ్యిందుకళావతంసునకు నే♦నెంతేని నిష్పూర్వతిఁ
దపనీయోజ్జ్వలగాత్రి నిచ్చి చెలువొం♦దం బెండ్లిగావింతు నీ
నిపుణత్వంబు చెలంగ శీఘ్రతరము ♦ న్నిర్మింపు కల్యాణమం
టపముఁ శిల్పకలానిరూఢి కనుప♦ట్ట న్నేత్రపర్వంబుగఁ. 144

—* హిమవంతుడు హైమవతివివాహమునుగురించి యత్నించుట. *—

వ॥ అని వస్త్రమాల్యానులేపనంబు లొసంగి బహూకరించిన సంప్రీతహృదయుండగుచు నవ్విశ్వకర్మ యతిసంభ్రమంబున నానాదివ్యమణివిభాభాసమానంబును యోజనశతసహస్రపరిమితవిస్తారాయామ రమణీయంబును ననేకశతసంఖ్యాకవిశాలాభిరామంబును భర్మ్యభామప్రాసాదసహస్రపరిచుంబితాంబరంబును, బహువిధచిత్రవిచిత్ర పరిశోభితంబునగుచు నొకచో జలసదృశరత్నసదృశ రత్నసదనద్యుతుల తరంగాకులం బైన సముద్రంబు ననుకరింపుచు నొక్కయెడఁ బర్వతాకారంబునం జూపట్టుచు నొక్కచక్కి జలాశయసమాకులంబగుచు, నొకక్రేవ సలిలభ్రమకరంబులైన కుడ్యమధ్యంబులఁ జెలంగుచు నభంబుల శోభిల్లుచు, నొకచాయ గుడ్యసమానంబులగు నభినవద్వారపఙ్త్తుల జెలువొందుచు నొక్కదిక్కున నాకాశప్రతిమానంబులైనకుడ్యంబులఁ విలసిల్లుచు

నొకవంక కుడ్యనిభంబైన నభంబు శోభిల్లుచు నొకకడ స్తంభంబులుబోలె వ్యోమప్రదేశంబులు దనరుచు నొకచోట వ్యోమంబునుబోలె స్తంభంబు లలరుచు సకలాలంకారభాసుర రత్నస్తంభ శతసహస్రాభిరమ్యంబులైన యుపమంటపంబులును, మౌక్తికమణిగవాక్షంబులును, విద్రుమద్వార తోరణంబులును, వజ్రకల్పితసోపానంబులును, స్వచ్ఛస్ఫటికవేదికలును, దినకరపథనిరోధ సమున్నత పతాకాగ్రంబులును, మహోవృషభగణపరివేష్టిత ప్రాకారాగ్రంబులును, గలిగి మనోహరంబై వెలయు ననదృశంబగు కల్యాణమంటపంబు సృజించి గిరిరాజునకుం జూపిన. 145

ఉ॥ ఆ నగమాళి జూచి మది♦నద్భుతమంది సుపర్వ శిల్పికిన్
మానితభాసమాన బహు♦మానశతంబు లొసంగి వీడ్కొనెన్
వాని 'మదీయపుత్రిక వి♦వాహమహోత్సవ మెల్లిజూడ నెం
తేని కుటుంబయుక్తముగ ♦ నీవిటరావలె' నంచు బిల్చుచున్. 146

వ॥ తదనంతరంబ. 147

క॥ మాంగళ్యమొప్ప భూధర, పుంగవుఁడు సుగంధమాల్య♦భూషాంబరముల్
శృంగారింపఁగ బుత్రికి, నంగనల కనుజ్ఞనొసఁగె ♦ హర్షం బలరన్. 148

చ॥ సరసిరుహాక్షు లంత నతి♦సంభ్రమ మొప్పగ రత్నకాంచనా
భరణసమేతజేసి నవ♦పద్మదళాక్షిని సర్వమంగళన్
సురుచిర భద్రపీఠమున ♦ సొంపువలిర్ప వసింపఁజేసి రా
దరమున శంఖదుందుభిమృ♦దంగనినాదము లుప్పతిల్లగన్. 149

మ॥ జలజాతాక్షులు వేడ్కమీఱగ గల♦స్వానంబులం బాడ గా
శల మింపొందగ బైడిపళ్ళెరమునన్ ♦ జాబిల్లిరాగిన్నెలో
జెలగన్ సంపగినూనె నించి యొకరా♦జీవాస్య యాగారికిన్
దలయంటె న్నవరత్నకంకణ ఝుణ♦త్కారంబు లింపొందగన్. 150

మ॥ తలిరుంబోణులు శాలిచూర్ణము హరి♦ద్రాముద్గపిష్టంబులన్
నలుగుంబెట్టి సుగంధపుంరసము వె♦న్నంజిల్కి కంజాక్షికిన్
జలకం బార్చిరి ద్యోధునీప్రముఖ భా♦స్వత్పుణ్యతీర్థంబులన్
విలసత్ప్రీతి జపింప భూసురులు దే♦వీసూక్తము ల్మాటికిన్. 151

క॥ సలిలములునించి కాంచన, కలశంబులు దేవమాని ♦ కాంతాగణముల్
చెలువుగ జగదీశ్వరియగు, జెలువకు నభిషేచనంబు ♦ జేసిరి ప్రేమన్. 152

క॥ మృదువగు విమలాంబరమున, సుదతికి తడియొత్తె నొర్తు ♦ సుందరి వేగన్
ముదమున దివ్యదుకూలము, ముదిత యొకర్తొసగె గట్ట♦ముద్దియ కెలమిన్. 153

క॥ పొంకంబుగ నొకకామిని, పంకజముఖి కపుడు చరణ ♦ పంకజయుగళా
లంకారమొప్ప యావక, పంకము రంజిల్ల నలదె ♦ భవ్యప్రౌఢిన్. 154

మ॥ తరుణీ తావకకోమలాంఘ్రికమల♦ద్వంద్వంబు రాజిల్లు నీ
శ్వరమౌళిన్ శశిరేఖతోడ ననుచుం ♦ జంద్రాననన్ సారెకుం
బరిహాసోక్తులు బల్క నవ్వుచు ముఖా ♦ బ్జంబెత్తి హస్తంబునం
దరవిందంబును బూని యేసె నపుడా ♦ యబ్జాక్షి యాయింతులన్. 155

—* హైమవతిని పెండ్లికూతుంజేయుట. *—

సీ॥ మంజీరములు పాద♦కంజాతములఁ జేర్చె, వలనొప్ప బూర్ణేందు♦వదనయోర్తు
మణిమయమేఖల ♦ మధ్యభాగంబున, బంధించె చంపక♦గంధియోర్తు
గరమున బచ్చల ♦ కడియముల్గీలించె, భాసిల్ల బల్లవ♦పాణి యోర్తు
అలరువక్షస్థలి ♦ హారంబు లునిచెను, రాణింపుమంజుల♦వాణియోర్తు
కర్ణతాటంకములుబెట్టె ♦ గలికియోర్తు, నాసికామౌక్తికంబిడె ♦ నాతియోర్తు
కాసికము వేణి సవరించె♦ కాంతయోర్తు, అద్రిరాజేంద్రకన్యకు♦నందమలర. 156

క॥ సుమహితమౌక్తికదామము, బ్రమదయొకర్తిడియె ఫాల♦ఫలకంబందున్
సుమమాలిక నొకకోమలి, కమలాక్షికి దురిమె నీల ♦ కచభరమందున్. 157

క॥ వివిధాభరణాన్వితయై, యవనీధరరాజకన్య ♦ యపు డలరారెన్
దివిజేంద్రచాపశోభా, ప్రవిభాసినియైన గగన♦రమయుంబోలెన్. 158

క॥ స్మరచాపబాణలీలా, కరములు భువనైకమోహ♦కరములునగుచున్
బరగెడు భ్రూలోచనములు, దరుణి విలోకించె గులుకు ♦ దరహాసరుచులన్. 159

క॥ భూషణము లెన్నియైనను, భూషణమగు టెట్లు? తుహిన ♦ భూధరసుతకున్
భూషణముల కెల్లను గడు, భూషణమై చాల తద్వ♦పుఃప్రభ మెఱయున్. 160

క॥ ఆ కాంతామణి గనుగొని, యీ కొమ్మకు దగిననాథు ♦ డిందుధరుండే
శ్రీకంఠునకున్ దగుసతి, యీ కలకంఠియె యటంచు ♦ నెంచిరి జనముల్. 161

క॥ ఈ దంపతులకు నెన్నగ, నీ దంపతులే సమాన ♦ మిద్ధర ననుచున్
మోదించిరి సురమునిసతు, లా దేవినిజూచి తండ్రి ♦ హర్షంబొందెన్. 162

వ॥ అంత. 163

గీ॥ పిలిచి వరునకు గన్యక♦ బెండ్లిసేయ, నదియె బ్రహ్మవివాహంబు♦నగు దలంప
నుత్తరాయణ మిది యిప్పు♦ డుచితమనుచు, చంద్రశేఖరు దోతేర♦ శైలవిభుడు.

వ॥ శీఘ్రంబునం జని యనవరత విరాజమాన నానాదివ్యతరులతాసూనవాస
వాసంబును, సిద్ధ చారణ గంధర్వ విద్యాధర నిఖిల దేవ ముని గణ నివా

నిజవిమలవిభావినిర్జిత శరచ్చంద్రచంద్రికా విలాసంబును, సకలమరిత నిరా
సంబును, నగు గైలాసంబు జేరి యందు రత్నప్రాకార విరాజితంబును, రమణీయ
మణిమయప్రాసాదమంటపాభిశోభితంబును, విచిత్రతర చిత్రసదనాలంకృ
తంబును, విశాలచంద్రశాలాభిరామంబును, వివిధవిభవాభిరామంబును, నగు
భోగపురంబున దివ్యభవనంబందు రత్నసింహాసనాసీనుండును, జగద్రక్షణ
జాగరూకుండును, సనకాది మునిజనపరివృతుండును నగు నమ్మహేశ్వరుంగాంచి
భక్తిప్రణయపూర్వకంబుగ నమస్కరించి యిట్లని వినుతించె. 165

క॥ భువనాధీశ్వర! శంకర!, దివిజాసురవంద్యపాద ♦ దీనశరణ్యా
భవతాపదావపావక, నవజలద! కటాక్షదృష్టి ♦ నను గావగదే. 166

మ॥ నిను సేవించినచో సురాసురనరా ♦ నీకంబు భోగంబులఁ
దనరంగాంచి సుఖింతు రుర్విని భవ ♦ త్పాదాంబుజద్వంద్వ పూ
జన మొక్కింతయు లేని హీనులకు నై ♦ శ్వర్యంబు లేలాగు గ
ల్గును శ్రేయం బెటులబ్బు దుర్గతియు గ ♦ ల్గున్నాక మెంతేనియున్. 16

క॥ సర్వాభీష్టము లొసగుచు, సర్వజగంబులను బ్రోచు ♦ సర్వజ్ఞశివా
సర్వేశ శరణు బొందితి, సర్వదయాపరుఁడ వనుచు ♦ సత్యము నిన్నున్. 168

క॥ యాచించునట్టి యర్థికి, యాచితమును మించనిచ్చు ♦ నధికవదాన్య
శ్రీచతురుండౌఁగద నిను, యాచించెద నొసగు మిష్ట ♦ మతిశీఘ్రముగన్. 169

వ॥ అనుచు నగేశ్వరుం డజ్జగదీశ్వరునకు బునఃపునఃప్రణామంబులొనర్చిన శంక
రుండు కరుణాకటాక్షంబున వీక్షించి ప్రభులక్షణ లక్షితంబులైన గంభీర
తరవచోగుంభనంబు లలర "గిరీంద్రా! తెమ్ము తెమ్ము, భవదభీష్టం బెయ్యది?"
వేఁడు మొసంగెద ననిన, 170

మ॥ హిమశైలేంద్రుఁడు బల్కె మామక మనో ♦ భీష్టంబు జేకూర మీ
కు మదీయాత్మజనిచ్చి సంభ్రమము ద ♦ ళ్కొత్తన్ వివాహం బొన
ర్తు ముదంబొప్ప బ్రతిగ్రహింపదగు దో ♦ ర్త్రో నోషధీప్రస్థమం
దు ముకుందాది సుపర్వబృందము మునీంద్రుల్గొల్వ నభ్యున్నతిన్. 171

వ॥ అని యనేకవిధంబుల మనోరథంబు లలర ధరాధరేంద్రుండు బ్రార్థించిన బరమే
శ్వరుండు బ్రసన్నహృదయుండగుచు నంగీకరించిన నమ్మంచుగుబ్బలి మగుడి
నిజస్థానంబగు నోషధిప్రస్థంబునకుఁ జేరె. 172

—* హరుఁడు నందీశ్వరుని బంధుగుల పిలువ నియమించుట. *—

క॥ నందీశ్వరునిం గనుఁగొని, యిందుకళాధరుఁడు ♦ వేడ్క నీ బ్రహ్మాండం
బందున దనరెడు బంధుల, నందఱ వెస ♦ బిలువుమనుచు నాజ్ఞాపించెన్. 173

క॥ ఆనందీశ్వరుఁ డెంతయు, నానందితుఁడగుచు శంభు ♦ ననుమతి నతఁడున్
మానసమందు దలంచుచు, మానితముగ బిలిచె బంధు ♦ మండలి నెల్లన్. 174

సీ॥ కౌతూహలోన్నతి ♦ గణపాలకుల బిల్చె, నింద్రాదిదివిజుల ♦ నెల్ల బిల్చె
సకలదిక్పాలక ♦ సముదయం బొగి బిల్చె, నలనవబ్రహ్మల ♦ సలర బిల్చె
ద్వాదశాదిత్యుల ♦ దనరంగ బిల్చె, నే♦కాదశరుద్రుల ♦ ఘనత బిల్చె
వసువుల నెనమండ్రి ♦ వరుసతో బిల్చెను, బిల్చె విశ్వేదేవ ♦ బృందములను
సాధ్యగణముల బిల్చె ను♦త్సాహ మొప్ప, యక్షగంధర్వతతి బిల్చె♦ నాక్షణంబ
సిద్ధవిద్యాధరోరగ ♦ శ్రేణి బిలిచె, బితరులను బిల్చె నతిశయ♦ ప్రేమమీఱ.

క॥ గరుడధ్వజునిం బిల్చెను, బరగ దదీయావతార ♦ పఙ్క్తిన్ బిల్చెం
గరమర్థి జతుర్ముఖుఁడగు, బరమేష్ఠిం బిలిచె మదిని ♦ బ్రమదం బెసగన్. 176

వ॥ మఱియు బాతాళనివాసులైన యనంత వాసుకి కాద్రవేయాదిమహాబలకర్కోటక మహోరగశంఖఫాలమహాపద్మాక్షులైన యష్టమహానాగముఖ్యులను భానుకంప వీరమహాబలభద్రులను, మహాబల మహాబాహు మధుపింగళ చతుర్వక్త్రాదులైన భూతగణాధ్యక్షులను, విరోచన బలి నముచి జంభ మహాజంభ హయగ్రీవ ప్రముఖ దైత్య దానవ గణంబులను, హాటకేశ్వరప్రముఖులైన కూశ్మాండగణముఖ్యులను, కరణ బాహుక పంచాస్య శతమన్యు శుకేశ కాష్టకూట క్షేమ మేఘ పృథ్వీశ్వర రూప తాళకేతు శతానన ప్రముఖులైన యసంఖ్యాత ప్రమథ గణాధ్యక్షులను కళా ముహూర్త కాష్ఠా దిన తిథి పక్ష మాస ఋతువత్సరంబులను గంగాదినదులను సముద్రంబులను సరస్సులను మఱియు దృష్టంబును శ్రుతంబునునైన చరాచరాత్మకంబగు సకల జగంబును బిలిచెనంత. 177

క॥ తరుణేందువతంసుని యవ,సర మెఱిగింపంగ దిశల ♦ శ్రవణోత్సవమై
పరగెన్ సంజ్ఞానాద్యము, లురుతర ఘోషములనై భ♦వోన్నతి మీఱన్. 178

వ॥ అప్పుడు. 179

క॥ వేదమయు వైనతేయుని, మోదమున నెక్కి సైన్య♦ములు గొలువంగన్
శ్రీదయితామణితోడను, నాదిమదంపతుల జూడ ♦ హరి చనుదెంచెన్. 180

మ॥ చతురాస్యుండు మరాళవాహనము ను♦త్సాహంబుతో నెక్కి వా
క్సతితోడన్ నిగమాగమంబులును రా♦గా మూర్తిమంతంబులై
కుతుకం బొప్ప నగేంద్రజాశిఖరిరా♦ట్కోదండకల్యాణ మ
ప్రతిమప్రౌఢిమ జూడవచ్చెను నవ♦బ్రహ్మల్ మునుల్గొల్వగన్. 181

మ॥ అమరేంద్రుండు బులోమజాతరుణితో ♦ నైరావతారూఢుడై
కొమరొప్పం జనుదెంచె దేవగణము ♦ ల్గొల్వంగ నావెంబడిం

గ్రిమ మొప్పంగ గృశానుదండిపలభు • గ్వారాణ్మరుస్నైర్హృత కేం
ద్రిమ హేశుల్ వెస వచ్చి రిందుమకుటో • ద్వాహంబు వీక్షింపఁగన్. 18

క॥ ద్వాదశరవు లశ్విను లే, కాదశరుద్రులును సాధ్య • గణముల్ సిద్ధుల్
మోదమున వచ్చి రగరా, ట్కన్యందు వివాహమునకు • గొబ్బునఁ జూడన్. 18

క॥ సప్తమరుత్తులు వసువులు, సప్తఋషులు పితరు లఖిల • సన్మునివర్యుల్
ప్రాప్తకుతూహలులై పర, మాత్ముం బరమేశుఁ జూడ • సరుదెంచి రొగిన్. 184

గీ॥ అరయఁగ జరాచరాత్మక • మందునుండు, నాత్మ లంతరాత్ములుఁ బర • మాత్మ లెల్ల
నరుగుదెంచిరి సంతోష • మతిశయిల్ల, జంద్రమకుటోత్సవముఁ జూడ • సరభసముగ.

క॥ ఉత్తమశౌర్యంబులు తళు, కొత్తఁగ నగ నరువదారు • కోట్లును రాముల్
చిత్తంబులలర వచ్చిరి, చిత్తజపరిపంథిఁ జూడఁ • జెలువం బొప్పన్. 186

క॥ ఏతెంచి రనంతాదులు, పాతాళనివాసు లష్ట • పన్నగముఖ్యుల్
చేతోమోదం బలరఁగ, శీతాంశువతంసుఁ జూడ • శీఘ్రము గాఁగన్. 187

క॥ హరుకల్యాణమహోత్సవ, మరయఁగఁ గాలాగ్నిరుద్రు • డరుదెంచె మహా
స్ఫురణత ననంతకోటులు, గరిమ న్నిజసదృశరుద్ర • గణములు గొలువన్. 188

గీ॥ అలర ముక్తాత్ములై నట్టి • యాత్మగణము, లర్బుదాయుతకోటి సం • ఖ్యలు చెలఁగఁగ
హాటకేశ్వరుఁ డరుదెంచె • హర్ష మెసఁగ, హాటకాచలధన్వి క • ల్యాణమునకు. 189

క॥ ప్రమదంబలర విశాఖుఁడు, గొమరొప్పఁగ వచ్చె కోటి • కోటిమహాప
ద్మములు గొలువంగ గణములు, విముక్తకేశులు పురారి • వేడుకఁ జూడన్. 190

క॥ గణుతింప శతార్బుదములు, గణములు గొలువఁగను వన్నె • ఘనముగ దేవ
ప్రణుతుండు బాణయుక్తుఁడు, గణముఖ్యుఁడు వచ్చె శంభు • గనుఁగొనుఁ బ్రేమన్.

క॥ తిలకింప నాత్మగణములు, జలనిధిశతకోటులొప్ప • సప్తాననుఁ డు
జ్జ్వలబలుఁడు గణాధ్యక్షుఁడు, జెలువొందఁగ వచ్చెఁ జంద్ర • శేఖరుఁ జూడన్.

క॥ అరయంగ వీతరాగులు, గరమర్థి ననేకకోటి • గణములు గొలువన్
నిరుపమధృతి వికృతాస్యుఁడు, బరగం జనుదెంచె భర్గు • పరిణయ మరయన్. 19

క॥ లోకాలోకనివాసుఁడు, బ్రాకట ఘన బాహుశౌర్య • భాసురుఁడగు జ్వా
లాకేశుం డరుదెంచెఁ బి, నాకివివాహోత్సవంబు • నకు జెలువొందన్. 19

క॥ సమదగణపరివృతుండై, సమదుండను గణవిభుండు • సమధికపటిమం
గుముదాప్తజూటుసన్నిధి, కమరఁగ జనుదెంచె మదిని • హర్షం బలరన్. 19

క॥ దుందుభి యనెడు గణాగ్రణి, దుందుభిఘోషములు సెలఁగఁ దో • డ్తోడ నసం
ఖ్యందనరు గణంబులతో, నిందుకళాధరునిఁ జూడ • నేతెంచెఁ వడిన్. 1

క॥ దాలిచి కపాలదామము, మేలిమిగ బరార్ధసంఖ్య ♦ మెరయఁగ గణముల్
పాలితనిర్జరపాలి క,పాలీశ్వరుఁ డాకపాలి ♦ పాలికి వచ్చెన్. 197

గీ॥ కలుషవర్జితు లూర్జిత♦ఖ్యాతి ఘనులు, కోటికోటిపరార్ధము ♦ ల్గొల్వ గణము
నతిశయాహ్లాద మొప్పసం♦హ్లాదుఁడపుడు, వచ్చెఁదరుణేందుమౌళి♦వివాహమునకు.

—* హరువివాహమునకు ఋషులు పరివారముతో నేతెంచుట. *—

గీ॥ రుద్రసన్నిభులైనట్టి ♦ రుద్రగణము, లమరఁగొలువంగ గోటిప♦ద్మములు తన్ను
నందకుఁడువచ్చె మేరుకో♦దండధరుని, పరిణయముఁజూడఁ గన్నుల♦పండువుగను.

గీ॥ జంభశాసననుతిఁ గాంచు♦శౌర్యనిధులు, కోటికోటిగణంబులు ♦ కొలువఁదన్ను
గుంభకుఁడు వచ్చె హర్షని♦గుంభమెసఁగ, భావభవశాసి శంభునై ♦భవముఁజూడ.

క॥ ముదమున బ్రమథాధీశుఁడు, మదకుఁడు శతకోటిగణ స♦మన్వితుఁడగుచున్
విదితముగ మహామహిమను, మదనారిం జూడవచ్చె ♦ మానితభక్తిన్. 201

క॥ కోటిపరార్ధగణంబులు, మేటిగగొలువంగ శివి ♦ మెఱయఁగ వచ్చెం
బాటవముగ సన్నాదుఁడు, జూటున్ హిమకరకిరీటు ♦ జూడం బ్రేమన్. 202

క॥ నయధుర్యుఁడు భగనేత్రుం, డయుతకోటిగణము ♦ లలరఁగాఁ గొలువంగా
బ్రియముదలిర్పగ మృత్యుం,జయునిం గనుఁగొనగవచ్చె ♦ సత్వరలీలన్. 203

గీ॥ ఆపవర్తు మహాకేశు ♦ లనఘమహిమ, వీరపర్వతకుండును ♦ విశ్రుతముగఁ
గొలిచి చనుదేర సాహస్రి♦కోటిగణము, లరుగుదెంచిరి తరుణేందు♦ధరునిఁజూడ.

గీ॥ గణవరేణ్యులు పిప్పల ♦ కాకపాద, సన్నకాదులువచ్చిరి ♦ సంభ్రమమున
గరిమమీఱ నసంఖ్యాత♦గణములొప్పఁ, జిత్తజారాతిపాదాబ్జ♦సేవకొఱకు. 205

క॥ కొలువగ నసంఖ్యగుణములు, నెలకొని మధుపింగళుండు ♦ నీలుండు మహా
బలుఁడన్ ముప్వురుగణపతు, లలరఁగవచ్చిరి కపర్ది ♦ నవలోకింపన్. 206

గీ॥ పూర్ణభద్రుఁడు వచ్చెసు♦బోలుపెసంగ, రహిచతుర్వక్త్రుఁ డరుదెంచె♦రమణమీఱ
బహుగణంబులు గొలువంగ♦భర్గుకడకు, వీరభూతగణంబులు ♦ విశ్రుతముగ. 207

సీ॥ ప్రమథాధిపతులెన్న ♦ ప్రథమంబుకరణుండు, సనుదెంచెబహుసైన్య♦సహితుఁడగుచు
బాహుకుం డరుదెంచె ♦ బహుగణంబులు కొల్వ, జనుదెంచె బంచ♦పంచాశదర్బు
దంబులు ప్రమథులు ♦ తనుఁగొల్వఁ బంచాస్యు, డలరంగ శతకోటి♦బలముతోఁడ
శతమన్యువినుతుండు ♦ శతమన్యుఁడేతెంచెఁ, దిలకింప మఱియుఁ బ్ర♦త్యేకముగను
గోటికోటి గణంబులు ♦ గొల్చిరాఁగ, మేఘభృత్తాష్టకోటు ల♦మోఘబలులు
వృషభబలి సుకేశాఖ్యులు ♦ వేడ్కమీఱ, వచ్చిరర్ధేందుమౌళి వి♦వాహమునకు.

సీ॥ అమితసైన్యములతో ♦ నరుదెంచె వేగశ, తానసుండు విరూపుఁ♦డరయవచ్చెఁ
దాళకేతుఁడువచ్చెఁ ♦ దద్దయుఁ బ్రేమతోఁ, గొమరొప్ప లోకాంత♦కుండు వచ్చె
జైత్రకుండును వచ్చె ♦ సంతోషకలితుఁడై, దైత్యాంతకుఁడువచ్చెఁ♦ద్వరితముగను
లోకజిత్తరుదెంచె ♦ లోకముల్ పొగడంగ, మృత్యుజిత్తరుదెంచె ♦ మెఱయశివి
మఱి విషాదనుం డరుదెంచె♦మహిమ చెలఁగ, గాలజిద్విష్ణుజిత్తులు ♦ గఱిమమీఱ
భృంగిరిటుఁడును జనుదెంచె♦నీశుఁజూడ, సైన్యములు సహస్రపరార్ధ♦సంఖ్యగొలువ.

చ॥ అరయ సహస్రయోజన స♦మంచిత లక్ష్యవిభేదనోన్నతిం
బరగుచు జాపవిస్ఫురణఁ ♦ బర్వ సహస్రి సహస్ర సంఖ్యలన్
ధరణి వసించునట్టి విబు♦ధవ్రజపూజ్యులు రుద్రు లందరున్
సురుచిరలీల శంకరునిఁ ♦ జూడఁగ వచ్చిరి వేడ్కమీఱఁగన్. 210

గీ॥ నీలకంధరులగుచుఁ ద్రి♦నేత్రులగుచు, నంబునిధియందు నంతరి♦క్షంబునందు
దివిని నున్నట్టి యారుద్ర♦నివహమెల్ల, బ్రేమఁ జనుదెంచె బరమేశు ♦ పెండ్లిజూడ.

క॥ అనిశంబు నవనిచరులై, ఘనతరముగ నెపుడు నీల♦కంధరు లగుచుం
దనరెడు రుద్రులు గొండఱు, జనుదెంచిరి శివుని పెండ్లి♦సంభ్రమ మలరన్. 212

క॥ పరగ విలోహితు లగుచును, గరిమన్ శితికంఠులగుచు ♦ క్ష్మారుహములఁ బిం
జరత నెలకొను రుద్రులు, హరుఁజూడన్ వచ్చిరపుడు♦హర్షంబొదవన్. 213

గీ॥ ప్రకటితంబుగ భూతాధి♦పతులునగుచు, దద్దయు నికేశులై జటా♦ధరులునగుచు
సాయుధులునై యసంఖ్యంబు♦లైన వేలఁ, బరగు రుద్రులు వచ్చిరి♦భవునిఁజూడ.

గీ॥ దిఙ్నివాసులు నగుచును ♦ దీర్ఘచారు, లగుచు పథిరక్షులగుచును ♦ నలరినట్టి
రుద్రులందరు వచ్చిరి ♦ రుద్రుఁజూడ, భాసురంబుగ నానంద♦భరితులగుచు. 215

వ॥ మఱియు నదితియు, దితియు, విశ్వయు, వాసువు, కద్రువయు, గాళికయు, పులోమయు, సరమయు, సింహికయు, సంహ్లాదయు, వినతయు, సిద్ధియు, మాయయు, క్రియయు, దుర్గయు, స్వాహయు, స్వధయు, సావిత్రియు, దేవమాతయు, రజనీమాతయు, దక్షిణయు, ద్యుతియు, రతియు, బుద్ధియు, మతియు, మేధయు, పుష్టియు, తుష్టియు, సరస్వతియు, రాకయు, కుహువును, శినీవాలియు, దేవియు, ననుమతియు, ధరణియు, వేళయు, బాలయు, నారాయణియు, దేవమాతయు, దేవపత్నులును, నానాదివ్యమణిభూషణంబుల ధరియించి చామరాసక్త హస్తులగుచు సుందరీ విశేషంబులతోఁడ, సకల మహానదులును, గరుడ గంధర్వ యక్ష కిన్నర పన్నగులును, నరులును, నదులును, సాగరంబులును, గిరులును, మేఘంబులును, సంవత్సరంబులును, కళలు, వేదంబులు, మంత్రంబులు, యజ్ఞంబులు, సోమంబులు, హుంకారంబులు, ఫట్కారంబులును, బరి

చారకులతోఁడ దివ్యాప్సరోజనంబులు, సుమంగళులును, సర్వమంగళా వివాహ
మహోత్సవంబునకు వచ్చిరి. 216

క॥ అంతటఁగూడిన యాజన, మంతయుఁ గలకలముమించె ♦ నత్యంతం బీ
శాంతఃపురాధికారిన్, శాంతినిధిన్నందిఁజూచి ♦ సద్భక్తి మెయిన్. 217

గీ॥ స్వామి, నందీశ! వినుము, వి♦జ్ఞాపనంబు, శంభుసేవార్థమిప్పుడు ♦ సకలజనము
వచ్చియున్నార మమ్మహే♦శ్వరుని కెఱుఁగ, జేసి తద్దర్శనము గల్గఁ♦జేయుమనుడు.

ఆ॥ నంది వారిమనవి ♦ నయముగా నాలించి, యిందుమౌళి కప్పు ♦ డెఱుఁగఁజేసి
ముఖ్యులైనవారి ♦ ముందుగ రమ్మని, శివునిసముఖమునకుఁ ♦ జేరఁబిలిచె. 219

మ॥ భువనాధీశుఁడు సత్కృపాంబుధి జగ♦త్పూజ్యుండు సర్వజ్ఞుఁ డా
శివుఁ డభ్యన్నత మైన భవంబుఁ జెలఁగన్ ♦ సింహాసనారూఢుఁడై
యవలోకించె ననుగ్రహం బలరఁ గ♦ల్యాణార్థమై వచ్చు బాం
ధవసందోహము నెల్ల వీక్షణసుధా♦ధారాప్రవాహంబుగన్. 220

గీ॥ శంభుముంగిట నొకప్రదే♦శంబునందు, నెల్లరను నిలిపి సంకర ♦ మెనయకుండ
గణవరేణ్యుండు నందియు♦త్కలికఁదనర, సారెసారెకు వేత్రాగ్ర♦చాలనమున.

గీ॥ వలదు రభసంబు పిలిచిన ♦ వారె లేచి, యొక్కరొక్కరె రమ్మని ♦ యుచితరీతి
వేల్పుమన్నీలఁ బేర్కొని ♦ వేరువేఱ, జూపె వరుసను తరుణేందు ♦ జూటునకును.

క॥ తొలుతనలనంది వేత్రాం,చలసంజ్ఞను బిల్వలేచి ♦ చయ్యన గాలా
నలరుద్రుఁ డిందుధరునకు, నలరఁగ బ్రణమిల్లి నిలిచె ♦ నతిదూరమునన్. 223

మ॥ నయమొప్పంగ శశాంకశేఖరున కా♦నందీశ్వరుం డానతిం
గయి వేత్రంబునఁ జూపి దేవ! యితఁ డా♦కాలాగ్నిరుద్రుండు హం
త యుగాంతంబున లోకపంక్తి కఖిలా♦ధారుండు వీక్షింపు మీ
దయకుం బాత్రుఁడు వచ్చినా డిపు డనం♦తంబైన సైన్యంబుతోన్. 224

క॥ అని నంది విన్నవించిన, విని యాతరుణేందుమౌళి♦విశ్వేశుఁడు గ
న్గొని కాలానలరుద్రుని, ననుగ్రహించెం బ్రసన్నుఁ♦డగుచు న్గరుణన్. 225

తే॥ అంతఁగూశ్మాండ గణముల ♦ కాధ్యుఁడైన, హాటకేశ్వరుఁ జూపెను♦హర్ష మెసగ
నట్లు నందీశుఁ డందర ♦ నలగణాగ్రగణ్యులను జూపె వేర్వేర ♦ గరిమమీఱ.

క॥ హరినిం బిలిచిన నందీ,శ్వరునాజ్ఞ నిజావతార ♦ సంయుతుఁడగుచున్
బరగు చతుర్బాహులతో, సరసిజనాభుండు లేచి ♦ చయ్యన వచ్చెన్. 227

—* ఈశ్వరునకు నందీశ్వరుఁడు సురల వృత్తాంతము వినిపించుట *—

శా॥ నందీశుం డపు డామకుందుని మహా♦నందంబుతోఁ శంకరున్
సందర్శింపఁగఁజేసి దేవ యితఁడున్ ♦ జక్రాయుధుం డెన్న నిం
పొంద న్వామతనూద్భవుండు సతతం ♦ బుండున్ జగత్పాలనం
బందున్ దేవరచే నియుక్తుఁడయి యు♦ద్యత్ప్రౌఢి జూపట్టగన్. 228

తే॥ చెలగి ముక్తిదమైనట్టి ♦ చిత్రలింగ, మనుపమంబుగ నర్చించి ♦ యఖిలజగము
బ్రోవ నధికారియయ్యెను ♦ బొగడుమీఱ, నింద్రనీలసమద్యుతి ♦ నెనసి యితఁడు.

క॥ తావక పాదాంబుజయుగ, సేవోత్సుకుఁ డీతఁ డెపుడు ♦ చిత్తమునందున్
దేవాధిప! కరుణామతి, బోవందగునయ్య యితని ♦ భూరికృపాబ్ధిన్. 230

క॥ అని పలుకు నందివచనము, ఘనముగ నాలించి నీల♦కంధరుఁ డపు డా
కనకాంబరుఁడగు హరిని, న్ననుగొనియె గృతార్థుగాగ ♦ గరుణాదృష్టిన్. 231

తే॥ అంత నందీశపాణి వే♦త్రాగ్రసంజ్ఞ, గని నవబ్రహ్మసహితుఁడై ♦ కమలభవుఁడు
వేగలేచి కపర్దికి ♦ వినుతిఁజేసి, దూరమున నిల్చె వినయంబు ♦ దోప నెలమి. 232

క॥ కమలాసను నపుడెంతయు, బ్రమదంబున నంది పాణి ♦ పంకజవేత్రా
గ్రమున న్నిర్దేశింపుచు, గుముదాప్తకళాసమేతు ♦ గొలువున ననియెన్. 233

ఉ॥ స్వామి పరాకు, పంకరుహ♦సంభవుఁ డీతఁడు దక్షిణాంగజుం
డై మహిమం జెలంగు భవ♦దాజ్ఞ జగత్సృజనాధికారమున్
వేమరుబూను జ్యేష్ఠుఁడయి ♦ వేల్పులకెల్లను దావకాంఘ్రి సే
వామహనీయ నిష్ఠగల♦వాఁడు గృపామతిబ్రోవఁగాదగున్. 234

క॥ శైలంబగు నీలింగము, శీలంబలరంగ బూజ♦సేయుచుభక్తిన్
త్రైలోక్య సుజనమందును, మేలుగ నధికారియయ్యె ♦ మీకృప నితఁడున్. 235

ఆ॥ పాత్రుడితఁడు దేవ! ♦ భవదనుగ్రహమున, కనుడు నందిపలుకు ♦ లాలకించి
ఘనకటాక్షదృష్టి ♦ గనుగొనె శంకరు, డబ్జభవునిదిక్కు ♦ నాదరమున. 236

క॥ స్మరశాసనుఁ డీరీతిన్, హరిహరనాళీకభవుల ♦ నంచితలీలన్
గరుణింప నంత నందియు, బరమానందమున ప్రమథ ♦ పతులకు దెలిపెన్.

వ॥ మఱియును. 238

చ॥ ఇతఁడు సురేశ్వరుండు శిఖి ♦ యీతఁ డితండు గృతాంతుఁ డెన్నగా
నితఁడు పలాశి పాశధరుఁ ♦ డీతఁ డితండు సమీరణుండు సం
స్తుతమతి యక్షరా జితఁడు ♦ శూలి యితండని వేఱువేఱ ది
క్పతులను దెల్పె నంది శశి♦ఖండవతంసునిమ్రోల వేడుకన్. 239

సీ॥ దివిజులు వీరెల్ల ♦ తిలకింపు సర్వేశ!, వీక్షింపు మసురులు ♦ వీరు దేవ!
గంధర్వగణ ♦ మిది కరుణఁజూడు మహేశ!, యురగులు వీరెల్ల ♦ నురగభూష!
వెలయంగ నశ్వినుల్ ♦ వీరు మహాదేవ! సప్తమరుత్తులు ♦ స్వామి! వీరు,
వసువులు రుద్రులు ♦ వరుసతో వీరెల్ల, ఋషిగణంబులు వీరు ♦ వృషభవాహ!
పితృగణంబిది పరికింపు♦ప్రేమమీఱ, సిద్ధసాధ్యులు వీరెల్ల ♦ సిద్ధవినుత!
కనుము రక్షఃపిశాచసం♦ఘములు వీరు, పరమకృపఁ జూడు జగదీశ! ♦భవవినాశ!

వ॥ మఱియు నివి పక్షిపన్నగగణంబు, లివి నదీనదసముద్రంబు, లివి భూధరంబు, లివి వనంబు, లివి కళాముహూర్తతిథిమాసఋత్వయనవత్సరంబు లనుచు గ్రమంబున నందీశ్వరుం డయ్యిందుధరునకుం దెల్పిన. 241

క॥ శంభుఁడు జగదీశుఁడు కరు,ణాంభోనిధి వారివారి ♦ నందఱి వరుసన్
సంభావించెను స్మేరము,ఖాంభోజుండై కృపాక♦టాక్షేక్షణలన్. 242

క॥ అరుదెంచు బంధుజనములు, గరమరుదుగఁ దెచ్చియిడిరి ♦ కానుక లపుడున్
గిరిశోదండునిసన్నిధి, సురుచిరమణిభూషణాది ♦ శుభవస్తుతతుల్. 243

మ॥ చతురాస్యుండు వినూత్నరత్నమయభూ♦షవ్రాతముల్ దెచ్చి య
ప్రతిమానంబుగఁ బద్మరాగమణిపా♦త్రంబందు నింపొందఁగా
క్షితిభృత్కార్ముకసన్నిధానమున భ♦క్తిం గాన్క లర్పించి సం
స్తుతులన్ జేయుచు మ్రొక్కి యిట్లనియెఁ జే♦తోమోద ముప్పొంగఁగన్. 244

ఉ॥ తావకరూప మెన్న విది♦తంబుగ నాభరణాళికెల్ల శో
భావహమైన యాభరణ ♦ మట్లయినన్ గడు సత్కృపామతిన్
దేవ! యలంకరింపఁదగు ♦ దివ్యమణీమయభూషణంబులన్
నావుడు బ్రహ్మప్రార్థనకు ♦ నవ్వి శశాంకధరుండు వేడుకన్ 245

క॥ కైకొని తద్భూషణములు, శ్రీకరముగఁదాల్చె మేనఁ ♦ జెలు వలరంగా
నాకేశ మానఖాగ్రము, ప్రాకటముగ రత్నదీప్తి ♦ భాసిలె నెలమిన్. 246

సీ॥ పూర్ణిమాశీతాంశు ♦ బోలు నెమ్మోముతో, దామరసాభనే♦త్రములతోడఁ
గమనీయతరలీల ♦ కంబుకంఠంబుతో, రమణీయబింబాధ♦రంబుతోడ
భాసురతరచతు♦ర్బాహుదండములతోఁ, గలితవిశాలవ♦క్షంబుతోడ
శారదనీరద♦చ్ఛవిగుల్కు మేనితో, నవరత్నమయభూష♦ణములతోడఁ
గోటికందర్పతులితమై ♦ కొమరు మీఱు, నఖిలభువనైకమోహన♦మైనరూప
మలరఁగనుపట్టి గిరిధన్వి♦యంతికమున,నంజలిఘటించి మ్రొక్కెన♦య్యజునిఁగాంచి.

క॥ ఈ మిగిలిన భూషణములు, ప్రేమం ధరియింపఁ ద్రిదశ♦బృందంబులకున్
వేమరు నొసంగుమనుటయుఁ, దామరసోద్భవుఁడు చంద్ర♦ధరుని యనుజ్ఞన్.

గీ॥ పొసఁగవిభజించిమణిహేమ♦భూషణములు, విబుధసంఘంబులకు నెల్ల♦ వేడ్కనొ
సఁగె నంత నాదేవముఖ్యులు♦ వింతదనర, దాల్చి రెంతేని భూషణ♦తతులు మేన.

వ॥ అంత. 250

సీ॥ శంఖశృంగంబు ల♦సంఖ్యముల్ ఘోషించె, భేరీమృదంగముల్ ♦ భోరుకొనియెఁ
గాహళీపటహముల్ ♦ గంభీరగతి మ్రోసెఁ, దూర్యఘోషంబులు ♦ తోరమయ్యె
డిండిమనినదముల్ ♦ నిండారె దిక్కుల, వీణారవంబులు ♦ విస్తరిల్లె
వేణునాదంబులు ♦ విస్ఫూర్తిఁ జెలువొందె, నాగస్వరంబులు ♦ నలువొసంగె
నబ్ధికల్లోలఘోషంబు ♦ ననుకరించె, నితరవాద్యంబు లన్నియు ♦ నింపెసంగ
నలరఁ గైలాసగిరినుండి ♦ యాహిమాచ,లంబుదాకను శ్రోత్రప♦ర్వంబుగాఁగ.

తే॥ నిఖిలజగముల నపుడు ప♦న్నీరుజిలికి, గంధసారంబుచేతను ♦ గలియ నలికి
గరిమ కస్తూరిపట్టెలు ♦ వరుసదీర్చి, కప్పురపుముగ్గు లిడిరి మా♦ర్గముల నెల్ల. 252

వ॥ ఆ సమయంబున. 253

మ॥ తళుకుం జెక్కులఁ దాండవింపఁగఁ గన♦త్తాటంకరత్నద్యుతుల్
కులుకుంగుబ్బల నర్తనంబు సలుపన్ ♦ గ్రొమ్ముత్తెపుం బేరులు
త్కలికన్ మీఱఁగ నప్సరోజనము లు♦ద్యత్ప్రౌఢిభాస్వన్మణీ
విలసత్కంకణనిక్వణంబు లలరన్ ♦ వింజామరల్ వీవఁగన్. 254

మ॥ ధవళచ్ఛత్రచయంబులై యిల సము♦ద్రంబట్లు చూపట్టఁగా
దివి నందీయఁగ వైజయంతులు సము♦ద్దీవ్యత్పతాకావళుల్
వివిధస్ఫూర్తిఁ జెలంగ గమ్మరనుచు ♦ న్వేమాఱు కాలాగరూ
ద్భవధూపౌఘసువాసన ల్దిశల వి♦స్తారంబుగాఁ బర్వఁగన్. 255

మ॥ శుభ మింపొంద సువాసినీగణములున్ ♦ శోభానలుం బాడఁగాఁ
విభవం బొప్పఁగ వేదఘోషములతో ♦ విప్రోత్తముల్ రాఁగ నా
రభటిన్ వేత్రధరుల్ పరాకని యుదా♦రప్రౌఢిఁ గీర్తింపఁగాఁ
బ్రభవిల్లం దగు వందిమాగధగణ♦ప్రాంచజ్జయధ్వానముల్. 256

తే॥ రుద్రకన్యలు నటియింప♦రూఢిమెఱయ, నంజలిఘటించి యోగీంద్రు♦లలరికొల్వ
నంది కైదండనొసఁగ న♦య్యిందుమౌళి, ప్రకటితంబుగ రత్నపా♦దుకలుదొడిగి.

తే॥ లేచి సింహాసనమునుండి ♦ లీలతోడ, రమణ వీడ్కొని కక్ష్యాంత♦రంబులెల్ల
ద్వారదేశంబులందు ను♦దారమహిమ, రక్షకుల నుండఁబనిచి ఫా♦లాక్షుఁ డంత.

—* హరుఁడు హిమవత్పర్వతమునకుఁ దరలివెడలుట. *—

సీ॥ కంఠదామప్రేత♦ఘంటాఘణత్కార, బధిరకృతాశాంత♦భద్రగజము
చామరాలంకృతి♦జనితలీలామరు, చ్చాలితాంభోధర♦సముదయంబు

స్వర్ణభూషాప్రభా♦చారువిషాణాగ్ర, సంవిద్ధతారకా ♦ సంచయంబు
విరచితచరణైక ♦ విన్యాసపరిభగ్న, పాతాళపన్నగ♦ప్రభుఫణంబు
రత్నపల్యాయణాంశువి♦రాజమాన, మతిపృథుస్కంధమరుణాయ♦తాక్షియుగళ
మతులకకుదున్నతంబును♦నగుచు రాజ, తాద్రియన మ్రోలవృషభవా♦హనమునిలువ

క॥ శంభుఁడు వేడుకదనరఁగఁ, గుంభోదరువీఁపుమీఁద ♦ గొబ్బున నొక పా
దాంభోరుహంబు నిడికొని, గంభీరత నెక్కె వృషభ♦గంధర్వంబున్. 260

మ॥ అతులస్ఫూర్తిని జెంతఁ గాంచనశలా♦కానీకసందీప్త మ
ప్రతిమానంబు, సితాతపత్రము, గరా♦బ్జంబందు, గుంభోదరుం
డతిహర్షంబునఁ బట్టె వ్రేలెడు సము♦ద్యన్మౌక్తికాంశుచ్ఛటల్
సితరోచిర్వలయచ్యుతాభ్రఘురినా ♦ శ్రీకంఠమూర్ధంబునన్. 261

వ॥ అప్పు డఖిలయోగిగణంబులు, సిద్ధతాపసులు, సురలు, వేదోక్తంబుగా జయ
జయ శబ్దంబులం దనర దితియు, నదితియు, వాసువు, ధృతియు, కద్రువయు, నరుం
ధతియుఁ, బుష్టియుఁ, గీర్తియు, శ్రద్ధయు, స్వధయు, స్వాహాయు, మతియు,
ధృతియు, సరస్వతియు, లక్ష్మియు, మొదలైన సకల లోకమాతలును, దేవ
పత్నులును, మునిపత్నులును, సుస్వరంబుల శంభునామాంకితంబులైన గీతం
బులఁ బాడ గంధర్వ, కిన్నర, కింపురుష, విద్యాధరులును, ఆహాహూహూలును
దుంబుర నారదులును, వీనుల విందుగ వీణాగానంబు సేయ సర్వేశ్వరేశ్వరుండు
మహోత్సాధిరూఢుండై యాక్షణంబ కైలాసమునుండి హిమాచలంబున కరు
దేర నాసమయంబున. 262

తే॥ పుత్రమిత్ర సమేతుఁడై ♦ పొగడుమీఱ, హిమగిరీంద్రుఁ డెదుర్కొనె ♦ నిందుమౌళి
నప్పుడన్యోన్యసైన్యంబు♦లతిశయముగ, నంబునిధులప్రవాహంబు♦లటులఁ జెలఁగె

క॥ మైనాకుఁడు గ్రౌంచుండును, సూనుద్వితయంబుతోడ ♦ సొంపొంద హిమా
నీనగపతి గిరిధన్వున, కానందముమీఱ మ్రొక్కె ♦ యంజలియుతుఁడై. 264

వ॥ అత్యంత వినయంబున నుత్తుంగమణిమయగోపురప్రాకారవిరాజమానంబును,
రథగజతురగపదాతిసంకులంబును, భేరీమృదంగమురజాది నానావిధవాద్య
ఘోషితంబును నగుచు, నోషధిప్రస్థపురంబున మహేశ్వరుం దోడ్కొనివచ్చె,
నప్పుడు. 265

మ॥ పరగ న్నప్పుడ నర్ఘమండితములై ♦ భాసిల్లుచున్ దేహముల్
పరమప్రేమను వీతకార్యలగుచుం ♦ బల్మారు నాయామినీ
కరచూడామణిఁ జూచు వేడ్క నతివేగంబున్ విలాసంబుతోఁ
బరివేష్టించిరి చంద్రబింబవదనల్ ♦ ప్రాసాదభాగంబులన్. 266

ఉ॥ సారెకు జారు పోకముడి ♦ సవ్యకరంబునఁ జక్కఁజేర్చుచుం
జేర విలాసమొప్ప నొక ♦ చేత ధరించి గవాక్షవిస్ఫుర
చ్చారువిలోచనాబ్జయయి ♦ చంద్రనిభానన యోర్తు గన్గొనెన్
మేరునగేంద్రధన్వ నవ ♦ మేఘసమానవినీలకంధరున్. 267

క॥ ఒకకంటన్ గాటుకనిడి, యొకకంటన్ దిద్ద మరచి ♦ యోర్తు చెలియ మా
టికి మదిఁ బొరలుచు నాశశి,మకుటునిఁ గనుఁగొనఁగ జాల ♦ మార్గముఁ జేరెన్. 268

క॥ గుబ్బెతయొక్కతె బిగిచను, గుబ్బల విభుఁ ద్రొబ్బుకొనుచు ♦ గొబ్బున మంచుం
గుబ్బలియల్లునిఁ గనుతమి, నిబ్బరముగఁ దద్గవాక్ష ♦ నికటముఁ బొందెన్. 269

ఉ॥ హెచ్చినప్రేమ ప్రాణవిభుఁ ♦ డెంతయు మన్మథకేళి కయ్యెడన్
గ్రిచ్చి కవుంగలింప నొక ♦ కోమలి యే నిదె వత్తు నాథ! నీ
విచ్చటనుండు మంచుఁ బర ♦ మేశ్వరుఁజూడఁగ సౌధజాలమున్
విచ్చినకోకపోకముడి ♦ వేగ బిగింపుచుఁ జేరె వేడుకన్. 270

మ॥ పరగం బయ్యెదకొంగు జారగ నురో ♦ భాగంబున న్ముత్యపుం
సరులుం జిక్కువడంగ మేన దులకిం ♦ పన్ రత్నభూషావళుల్
విరులుం సేసలుఁ జల్లుచున్ శశిధరు ♦ న్వీక్షించె వాతాయనాం
తరవిన్యస్తవిలోచనాబ్జయగుచుం ♦ దన్వంగి మైపొంగఁగన్. 271

క॥ రంజిల్లఁజేసి యొకపద, కంజం బా లత్తుకమున ♦ గడువేగమునం
గంజాస్యయోర్తు సుమశర,భంజను జూడంగ జాల ♦ పదముం జేరెన్ 272

క॥ ముద్దుగ తిలకము నుదుటను, దిద్దియు దిద్దకయె లేచి ♦ త్రిపురాంతకునిన్
ముద్దియ యోర్తుక గనుగొనె, కద్దో లేదో యనుకటి ♦ కంపింపంగన్. 273

తే॥ అలది యలదక చందనం ♦ బతివ యోర్తు,ముడిచిముడువక పువ్వుల ♦ ముదిత యోర్తు
వేసివేయక పీడెంబు ♦ వెలది యోర్తు, శంకరుం గాంచి రత్యంత ♦ సంభ్రమమున.

ఉ॥ గబ్బిమెఱుంగుగుబ్బలును ♦ గన్పడఁ గ్రొన్నెలవంకగుంపులన్
జొబ్బిలి గంధసారములు ♦ సుందరి యోర్తు నిజేశుకౌగిలిన్
గొబ్బున మాని మేడపయి ♦ గోర్కి జనింపఁగఁ జూచె జాళువా
గుబ్బలివింటిజోదు మద ♦ కుంజరదైత్యవిభేదు శంకరున్. 275

శా॥ అందంబొప్పగ గుబ్బపొంబనటులన్ ♦ హారంబు లల్లాడఁగాఁ
జిందుల్ ద్రొక్కఁగ వేణి శ్రోణితటిపైఁ ♦ జెన్నొందు క్రొంజాళువా
యందెల్ మ్రోయఁగఁ బాదకంజయుగళిన్ ♦ హారంబుతోఁ జూచె నా
కందర్పారిని యోర్తుకోమలి గవా ♦ క్షన్యస్త వక్త్రాబ్జయై. 276

సీ॥ చంద్రశేఖరుఁ జూచె ♦ చంద్రాననయొకర్తు, హారంబువేసివే♦యకయె వేడ్క
నేణహస్తునిఁజూచె♦నేణలోచనయొర్తు, ముకురంబుఁజూచిచూ♦డకయె మోల
భుజగభూషణుఁగాంచె ♦ భుజగవేణియొకర్తు, చికురముల్ దువ్విదు♦వ్వకయె వేగ
వ్యోమకేశుని గాంచె♦వ్యోమమధ్యయొకర్తు, మకరికల్ దాల్చిదా♦ల్చకయ ప్రేమ
ఖంజనములు చకోరముల్ ♦ గండుమీలు, పండువెన్నెలగుంపులు ♦ పంకజములు
నల్లకలువలు నిండార♦జల్లినట్లు, మెఱయ లోచనదీధితు ♦ ల్మేడలందు.　　277

క॥ ప్రాసాదజాలజాలము, భాసురముగఁ జూడ వికచ♦పద్మమయంబుల్
చేసిరి చారుముఖాబ్జవి,లాసములన్ వేడ్కమీఱ♦లలనాజనముల్.　　278

తే॥ పౌరకాంతలు సురవధూ♦పంక్తితోడ, సౌధములనుండి పుష్పవ♦ర్షములు సారె
గురిసిరెంతయు వైభవ♦స్ఫురణమెఱయ, రాజశేఖరుఁ డరుదేర ♦ రాజవీథి.　279

తే॥ వివిధపౌరవిలాసినీ♦వీక్షణములు, మానసంబులతోడను ♦ మదనవైరి
దివ్యరూపము నడువీథి♦దీప్తిచెలఁగ,నందుఁగ్రీడించె నిరుపమా♦నంద మలర.　280

సీ॥ ఇతనివల్లనెకదా ♦ యీచరాచరమెల్లఁ, గల్పితంబయ్యె సం♦కల్పమాత్రి!
నితనిసేవనెకదా ♦ సతతంబు యోగీంద్ర,తతులకు మోక్షని♦ధాన మరయ
నితనియంఘ్రిలెకదా ♦ యెన్నఁగ నాగమ, ప్రకరభూరుహశిఖా♦పల్లవంబు!
లితనిసత్కృపకదా ♦ యింద్రాదిసురలందు, నధికారసంపద♦కాదిమూల,
మితనివరియింపనేకదా♦యీనగేంద్ర,తనయ యత్యంతనిష్ఠతోఁ♦దప మొనర్చె
నితనిగనుగొంటమనకుధ♦న్యతఘటించెననుచుఁగొనియాడిరన్యో♦న్య♦మబ్జముఖులు

—* హరుఁడు హిమవంతునిచే గౌరవింపఁబడి వివాహవేదికలోని కరుగుట *—

మ॥ హరి కేలం గొని రత్నపాదుకలు నె♦య్యంబొప్ప నందీయగా
గరిమ న్మేటి సరోజసంభవుఁ డొగిన్ ♦ గైదండ నియ్యంగ భా
స్వరలీలన్ వృషభేశ్వరుం దిగి నగేం♦ద్రద్వారమం దగ్రిక
న్ రహింబొందెఁ బురారి పౌరవనితా♦చంచత్కటాక్షాళితోన్॥　　282

తే॥ జయజయ పరాకు స్వామి హె♦చ్చరికదేవ, సావధాన మటంచును ♦ సారె వేత్ర
ధారియగుచునుని మ్మోన్న♦తస్థలముల,దెలుపుచునువచ్చెనంది యా♦దేవు నెదుర.
　　284

వ॥ అయ్యవసరంబున.

సీ॥ రమణీయతరనూత్న ♦ రత్నహారంబులు, కుచకుంభములమీఁద ♦ గునిసియాడ
మణిమయతాటంక ♦ మహనీయదీధితుల్, చెక్కుటద్దములతోఁ ♦ జెలిమిసేయ
సమదపుష్పంధయ ♦ సముదయనిభవేణి, కటిసీమ నెంతయు ♦ గంతులిడఁగఁ
గమనీయమేఖలా♦కంకణాంగదచారు, ఝణఝణత్కారముల్ ♦ సందడిల్ల

దనువిలాసంబుకొ్రిమ్మించుచు దళుకెసంగ, సంభ్రమముననుమంగలీ జనముగొలువ
వాద్యములతోడ మేనకా వనజనయన, యిందుధరునకు వేడుక నెదురుకొనియె.

వ॥ ఇట్లెదుర్కొని ప్రణామపూర్వకంబుగా నీరాజనం బొసంగి యంతఃపురంబుఁ బ్రవేశింపఁజేసిన న య్యిందుకళాధరుండు విశ్వకర్మనిర్మితంబును, వివిధరత్న ప్రభావిచిత్రితంబును, ననేకయోజనవిస్తారంబును, మణిమయస్తంభ సహస్ర శోభితంబును, మత్తవారణకాభిరామంబును, నగు కళ్యాణమండపంబున నతులచతుస్స్తంభాలంకృతంబును, ననంత రత్నఖచితంబును ననేక కోటిసూర్య సంకాశంబును, నక్షిప్రికరచోరకంబును నగు దివ్యసింహాసనంబును, నలంకరించి రుద్రగణంబులతోడఁ గాలాగ్నిరుద్రుండును, గణేంద్రులతోఁడ హాటకేశ్వరుండును, బ్రమథులును, భూతగణంబులును బరివేష్టించి నిలిచి, రంత 286

తే॥ చంద్రశేఖరుఁ డానంద సాంద్రుఁడగుచు, నఖిలసురలకుఁగూర్చుండ నాజ్ఞనొసగె
ప్రేమవేల్పులునయథార్హ పీఠములను, సొంపెసంగఁగ వరుసఁ గూర్చుండిరపుడు.

సీ॥ విష్ణువు బ్రహ్మయు జిష్ణుండు రుద్రులు, ద్వాదశాదిత్యులు వసుగణంబు
లశ్వినులును వసిష్ఠాదిమహర్షులు, దేవర్షులందఱుఁ దేజమెసఁగ
సనకాదియోగులు సాధ్యులు సిద్ధులు, విద్యాధరోరగుల్ వేడ్కఁదనర
సప్తమాతృకలును సర్వదేవాంగనల్, మునిపత్నులందరు మోదమెసఁగ
నప్సరస్స్త్రీలు లదితియు నలరు దితియు, దక్షకన్యలు నాదిగా దగినసకల
బంధుజనమెల్ల నిండార భర్గుచుట్టుఁ, బరగఁజూపట్టెఁగన్నుల పండువుగను. 288

ఉ॥ అంత మహీధరాధిపతి యాత్మభవన్ జగదంబ నీశ్వరిన్
వింతగ భూషణావళుల వేడుకమీఱ నలంకరించి య
త్యంతము మ్రోయ భేరిపటహంబులు డిండిమశంఖశృంగముల్
కాంతలువెంటఁగొల్వఁ గుతుకంబునఁ దోడ్కొని రా నితాంతమున్ 289

సీ॥ నీలంపుమెరుగొప్పు నిడుదపెన్నెరివేణి, కంతుసింజినివోలెఁ గటి నటింపఁ
దళుకుఁ జెక్కులరత్న తాటంకదీధితుల్, దరహాసరుచులతోఁ దాండవింప
గబ్బిగుబ్బలగుల్కు ఖంగులరవికపై, ముత్తెంపుహారముల్ మురువుసూప
జాళువానిద్దంపు సరిగరంగులచీర, కుచ్చెళ్లుమీగాళ్ళఁ గూర్మి నెనయఁ
గటకనూపురమేఖలా క్వణనమొప్పఁ, గలికికేగ్రన్నులమెఱుంగు కడలనెల్ల
ధళధళలు నించు సిగ్గుదొంతర జనింప, గిరిజ కల్యాణవేదిక కరుగుదెంచె. 290

క॥ తెరఁబట్టి రపుడు నిర్మల, తరమవు కలశాంబురాశి తరగవిధంబున్
బరగన్ దత్పరిసరమున, దరుణీమణివాలుఁజూపు దళుకులు మీఱన్. 291

మ॥ సిరిగుల్కం జిరునవ్వుమోమున గడుం సింగార మింపొందఁగాఁ
దరుణీరత్నము భాసిలెన్ యవనికాంతర్లక్ష్యమాణాంగయై

శరదంభోధరమాలికాంతరలస♦త్సౌదామనీ వైఖరిన్
వరదుగ్ధార్ణవవీచికావళివిభా♦స్వచ్ఛంద్రరేఖాకృతిన్. 292

సీ॥ పంకజంబో కాదు ♦ పర్వేందుబింబమో, యది కాదు కామినీ♦వదన మిదియు
కలువరేకులో కావు ♦ కలికిబేడిసమీలు, యవి కావు కాంతక♦న్గవబెడంగు
పసిడిగిండులో కావు ♦ పొసగపూచెండులో, యవికావు పాలిండు♦లరయ నివియు
బసిడిబొమ్మయొ కాదు♦పరగఁబూరెమ్మయో, యదిగాదు కొమ్మమే♦నౌర యిదియు
ననుచుఁ గ్రమమునఁ దెరదించు ♦ నంతలోన, వింతవింతగ వీక్షించె♦విశ్వభర్త
మందహాసాన్వితముఖార♦విందుఁడగుచు, ధరణిధరకన్యదివ్యసౌం♦దర్యమహిమ.

ఉ॥ శైలపురందరుం డపుడు ♦ సంతసమొప్పఁగ బంధుయుక్తుఁడై
బాలశశాంకమౌళి పద♦పద్మము లుంచి సువర్ణపాత్రికన్
మ్రోల పసిండిగిండిజల♦ముల్గొని మేనక యందియీయఁ బ్ర
క్షాళనఁ జేసి తజ్జలము ♦ సారె శిరంబునఁ దాల్చె భక్తితోన్. 294

మ॥ ప్రథితప్రౌఢిమ గంధపుష్పములు శుం♦భద్వస్త్రభూషాదులన్
బ్రథమం బర్చనజేసి వేడ్క మధుప♦ర్కంబిచ్చి విధ్యుక్తతన్
బృథివీభృద్వరుఁ డద్రిధన్వికి సురు♦ద్బృందంబు గొల్వ న్మనో
రథ మింపొందఁగ నిచ్చెఁ గన్యకను ధా♦రాపూర్వకం బొప్పఁగన్. 295

క॥ గంగాధరుండు త్రిభువన, మంగళకరమైన కేల ♦ మహనీయప్రే
మం గళసీమం గట్టెన్, మంగళసూత్రంబు సర్వ♦మంగళ కెలమిన్. 296

క॥ శిరమందుఁ గంకణంబున్, బరగం ధరియించునట్టి ♦ భర్గుం డపుడున్
బరిణయదీక్షాయుతుఁడై, కరమందున్ గంకణంబుఁ ♦ గరిమం దాల్చెన్. 297

మ॥ గరిమన్మీఱ శివాశశాంకమకుటుల్ ♦ కల్యాణవేదిం బర
స్పరమందస్మితచంద్రికల్ వెలయఁగాఁ ♦ జంచత్కటాక్షేక్షులన్
గర మన్యోన్యము నల్లిబిల్లిగొన వే♦డ్కన్ ముత్యపుంబ్రాలు నిం
చిరి మూర్ధంబుల దోయిటం గొనుచు రం♦జిల్లం జగంబంతయున్. 298

క॥ ఏణాంకధరుఁడు గిరిజా, పాణిగ్రహణంబు సేసె ♦ బ్రహ్మాదిసుర
శ్రేణుల్ వొగడఁగ నప్పుడు, రాణించె మహోత్సవంబు ♦ రమణీయంబై. 299

తే॥ దేవితోఁగూడి యా దేవ ♦ దేవుఁడలరె, దివ్యసింహాసనంబున ♦ దీప్తిమీఱ
నల్ల రోహిణికాంతతో♦హాటకాద్రి, శిఖరమున నుండుచంద్రుని♦చెలువుమెఱయ.

క॥ ఆదిమదంపతులై తగు, నా దేవీదేవులకు జ♦యధ్వను లెసఁగన్
మోదమున మ్రొక్కి రెంతయు, నా దేవత లఖిలమునిగ♦ణాధీశ్వరులున్. 301

వ॥ ఆసమయంబున. 302

క॥ జనభరముచేత ధారుణి, కనుపట్టెను నిమ్నమగుచుఁ ♦ గడు నుత్తరమున్
దనరారె దక్షిణంబును, ఘనముగ నున్నతముమీఱఁ ♦ గనుగొని రంతన్. 303

క॥ చాల భయంపడి సురముని,జాల మధఃపతనశంక ♦ సర్వజ్ఞునకున్
శూలికి మ్రొక్కుచుఁ బలికిరి, ఫాలాక్ష!దయాసముద్ర! ♦ పరమేశ! భవా! 304

క॥ పాతాళ మంటుచున్నది, క్ష్మాతల ముత్తరము మిగుల ♦ జనమెల్ల నధః
పాతంబునొందకుండఁగ, ఖ్యాతిగఁ బాలింపు సమము♦గాఁ జేసి మహిన్. 305

మ॥ అనిప్రార్థించినఁ జంద్రమౌళి కృపతో ♦ నాలించి మందస్మితా
ననుఁడై యాత్మసమానుఁ గుంభజుని స♦న్మానంబుతోఁ బిల్చి వే
డ్క నియోగించెను దక్షిణాధిపతిగాఁ ♦ గల్యాణవేషంబు సొం
పొనరన్ జూపుచు నందు నా మునికి నే♦త్రోల్లాసమున్ మీఱఁగన్. 306

శా॥ దేవాజ్ఞన్ శిరసా వహించి నిజప♦త్నీయుక్తుఁడై క్లిష్టతన్
వేవేగన్ జని యభ్రమార్గమున న ♦ వ్విశ్వేశతుల్యుండు శో
భావర్ధిష్ణుఁ డగస్త్యమౌని మలయ♦ప్రాంతంబున న్నిల్చె నెం
తో విశ్వంభర యంతఁ గాంచె సమతన్♦నిర్ధూతవైషమ్యమై. 307

మ॥ వనజాతాసనుఁ డంత లేచి విను దే♦వా! నాదు విజ్ఞాపనన్
ఘనతన్ శ్రేష్ఠుఁడుజేయు తత్క్రియను లో♦కంబంతయున్ భక్తితో
ననువర్తించును గాన మీరలు వివా♦హాంగంబుగా హోమ మిం
పొనరంజేయుఁ డటన్న నిందుమకుటుం♦ డుత్సాహము న్మీరఁగన్. 308

—* పార్వతీపరమేశ్వరుల పాణిగ్రహణము *—

క॥ దరహాసముఖాంబుజుఁడై, కర మనుమతి నొసఁగె హోమ♦కార్యమొనర్పన్
సరసిజభవునకు శిఖియుం, బరగంగ వివాహయాగ♦మండపమందున్. 309

క॥ తనమూర్తి ధరించి ముదం, బొనరంగ మహేశ్వరాంఘ్రి♦యుగళంబునకున్
బ్రణుతిం ఘటించి యనుపమ, ఘనదీప్తిం బ్రజ్వరిల్లె ♦ కమనీయముగన్. 310

క॥ సమిదాజ్యచరులు లాజలు, గొమరొప్పఁగ వ్రేల్చు వహ్ని ♦ గొబ్బున విధ్యు
క్తముగా జలరుహగర్భుఁడు, సుమనోనివహమును మునులు♦జూడఁగ వేడ్కన్.

మ॥ చెలువొంద న్నిజపాదనూపురమణి♦శ్రీదోచు నాథాకృతిన్
బలుమాఱుం గని యింతి నవ్వఁగ మదిన్ ♦ భావించి లజ్జాప్తిచే
బలె భూమీధరధన్వి కేల గిరిజా ♦ పాదాబ్జమున్ గప్పె ను
త్కలికన్ సప్తపదీమిషంబున శిలా♦గ్రస్పర్శదంభంబునన్. 312

మ॥ తమ కల్యాణమహోత్సవంబు త్రిజగ♦త్కల్యాణముం జేయు కొం
గుముడై పర్వ నటంచుఁ దెల్పుక్రియఁ గొం♦గుమ్ముళ్లు భాసిల్లఁగాఁ
గమనీయాకృతు లాదిదంపతులు వే♦డ్కన్మీఱ నయ్యగ్నికిన్
గ్రమ మొప్పంగఁ బ్రదక్షిణాదివిధులన్ ♦ గావించి రభ్యున్నతిన్. 313

మ॥ అనఘప్రౌఢిమ రత్నకాంచనమయం ♦ బౌదివ్యసింహాసనం
బునఁ గూర్చుండి దరస్మితద్యుతులు పొం♦పున్ మీఱ శృంగారమున్
గనుపట్టం గిరిజాగిరీశు లపుడున్ ♦ గల్యాణవేషంబులన్
ఘనతన్ జూపిరి బంధుకోటికి ముదం ♦ గౌతూహలం బొప్పఁగన్. 314

సీ॥ ప్రథమంబుఁ గాంచిరి ♦ ప్రమథగణేంద్రులు, కాలాగ్నిరుద్రుండు ♦ గనియెఁ బిదప
హాటకేంద్రుఁడు జూచె ♦ నటమీఁదఁ బ్రేమతో, విష్ణువు బ్రహ్మయు ♦ వెలయఁగాంచి
రింద్రాదిదిక్పాలు ♦ రెల్లరు గనుఁగొని, రలరంగ యోగీంద్రు ♦ లరసి రంత
మునిబృంద మీక్షించె ♦ ముదమొప్ప నంతట, సిద్ధులు సురగులుఁ ♦ జెలఁగి కనిరి
సారె వచ్చిన బాంధవ♦సముదయంబు, వేఱువేఱను బరికించె ♦ వేడ్క మీఱఁ
బార్వతీచంద్రమకుటప్ర♦భాసమాన, భవ్యకల్యాణవేషవి♦భ్రమనిరూఢి. 315

గీ॥ హరుఁడు కాలాగ్నిరుద్రుని♦హాటకేంద్రు, గణపతుల నెల్ల మధురవా♦క్యలనఁ దేల్చి
హరినిమన్నించె దరహాస♦గరిమ మీఱ, నజువిలోకించె బహుమాన♦ములర నపుడు.

గీ॥ ఈషదాలోకనంబుల ♦ నేలె సురల, మునుల నెల్ల శిరఃకంప♦ములను మనిచె
నిదియె సమయమటంచును ♦ మదనురాణి, యీశుఁ బ్రార్థించెఁ దనభర్త♦నిమ్మటంచు.

క॥ గిరిసుతయుఁ దదనుకూలత, పరగం గ్రేగంటఁ జూచెఁ ♦ బరమేశ్వరునిన్
హరియుం బ్రహ్మయు వేడిరి, కర మర్థిన్ స్వస్వభోగ♦కాంతులచేతన్. 318

మ॥ చెలువొంద న్నగిసుప్రసన్నుఁ డగుచున్ ♦ శీతాంశురేఖాధరుం
డల మీనధ్వజురాణి కిట్లనియె భో♦గార్థంబు నీనాథుఁడుం
గలుగుం గావుత సర్వలోకుల కనం♦గత్వంబుఁ జూపట్టుచున్;
వెలయం గన్పడుఁగాక సాంగుఁ డగుచున్ ♦ నీకుం బయోజాననా! 319

క॥ అని శంకరుండు కృపతోఁ, దనప్రాణేశ్వరు నొసంగఁ ♦ దద్దయు భక్తిన్
బ్రణుతి ఘటింపుచు రతిసతి, ఘనమతి పతియోగసౌఖ్య♦ఘటనం దేలెన్. 321

వ॥ అంత.

క॥ తనయులతోడను నగపతి, ప్రణమిల్లి గిరీశుపాద♦పద్మంబులకున్
దనర మధుపర్కశేషము, వినియోగము జేయ విన్న♦వించెన్ భక్తిన్. 322

క॥ హరివారిజభవు లాదిగ, సుర లెల్లరు వేడి రంత ♦ సుముఖుం డగుచుం
గరుణించి యొసఁగె వారికిఁ, దరుణేందుకలాధరుండు ♦ తచ్ఛేషంబున్. 323

గీ॥ ఆత్మశుద్ధ్యర్థ మప్పు డా • యమరు లెల్ల, శివునినిర్మాల్యము ల్గొని • చిత్తమలర
ధన్యతను బొంది రద్ధరా • ధరవరుండు, తత్ప్రసాదంబుఁగొని కృతా • ర్థతవహించె.

వ॥ తదనంతరంబ యద్రీంద్రుననుమతి చంద్రశేఖరుండు వృషభేంద్రారూఢుండై ప్రమథగణములు గొల్వ దేవమునిగణంబులతోడ నాకసంబున కరిగి దివ్యతరంబైన భోగపురంబునందు నిజమందిరద్వారంబున నిల్చి కాలాగ్నిరుద్రేంద్రాదిగాఁగల సకలదేవబృందంబులను వసిష్ఠాదిమహర్షులను, సకలచరాచరంబులను భూరిసంజ్ఞను యథాస్థానంబులకు ననుజ్ఞ నొసంగి శీఘ్రంబ వృషభంబు డిగ్గి నందిహస్తావలంబంబును గొని దేవీసమేతంబుగా నంతఃపురంబుఁ బ్రవేశించు నప్పరమేశ్వరు గిరిజాకల్యాణంబు నెవ్వరేని సమాహితచిత్తులై పఠించిన సకలాభీష్టంబులు గాంతురు; మఱియు, 325

సీ॥ కన్యార్థి యగువాఁడు • కన్యను వరియించుఁ, బతికామి వరియించుఁ • బతిని వేడ్క
విద్యార్థి పొందును • విద్యను శీఘ్రంబ, జయకాముఁ డొందును • జయము చాల
పుత్రార్థి కాంచును • బుత్రుని ముదమొప్ప, నాయుష్యకామి చి • రాయువొందు
నర్థకాముఁడు వొందు • నర్థంబు నిండారఁ, బశుకాముఁ డొందును • బశుసమృద్ధిఁ
బూర్వ మిది విని లక్ష్మినిఁ • బొందె హరియుఁ, బద్మగర్భుండు భారతిఁ • బరిణయించె
వాసవుఁడు బులోమజను వి • వాహమయ్యె, ధర నహల్యవరించె గౌ • తముఁడు ప్రీతి.

వ॥ అదిగావునఁ బార్వతీపరమేశ్వరులకల్యాణమహోత్సవంబు సర్వకాలంబుల భక్తిపూర్వకంబుగాఁ బత్నీసమేతులై సకలజనులు మనోభీష్టసిద్ధికొఱకు నాకర్ణింపవలయుఁ, బఠింపవలయు, నుపచరింపవలయు నని సూతుండు చెప్పిన శౌనకాదులానందభరితులైరి.

ఆశ్వాసాంతము.

మ॥ అలఘుశ్రీసుకుమార! మారమణవా • ణ్యాధ్యక్షసంప్రార్థ్యని
ర్మలసేవామృతపూర! పూరసురగ • ర్వస్ఫూర్తినిర్వాపణో
జ్జ్వలబాహాయుగసార! సారసవిప • క్షస్వచ్ఛభూభృచ్ఛిఖా
లలితోదారవిహార! హారకటకా • లంకారదర్వీకరా!

క॥ కంధరశోభామేచక,కంధర! భక్తజనసీల • కంధరవక్షా
కంధర! రణనిర్జితదశ, కంధరపూజిత! విరోధి • కంధరపవనా!

భుజంగప్రయాతము.

నిశాంకస్ఫురత్పద్మ • నీకాశనేత్రా!, నిశాంతాద్రికన్యామ • ణీవామగాత్రా!
నిశాంతాయితస్వచ్ఛ • నిశ్శేషసన్మా, నిశాంతాంతరంగా! య • నేకాఘభంగా!

గద్య.

ఇది శ్రీమ దిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్రి సకలసుకవి
జనానుగ్రహపాత్రి సుగుణస్తోత్రపవిత్రచరిత్రి కాశ్యపసగోత్రి కోడూరి
యెల్లనామాత్యపౌత్రి శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున సంభవ
కాండంబునందుఁ దృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

సంభవకాండము.

చతుర్థాశ్వాసము.

శ్రీమద్గిరిజామానస, తామరసధ్యానమధుసు ♦ ధారతభృంగా!
శ్రీముఖు వాగళునృపతి, క్షేమనిధానాంతరంగ! ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము; శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

క॥ అంత శశాంకకళాధరుఁ, డంతఃపురమందు వేడ ♦ కలరఁగ గిరిజా
కాంతారత్నముతో న,త్యంతము నవరత్నపీఠి ♦ కాసీనుం డై.

—* పశుపతి పర్వతపుత్రికతో నేకాంతమున నుండుట *—

సీ॥ వెలఁది వేనలిఁ జూచి ♦ వేమారు హర్షించు, ఘనసంపదల నొందఁ ♦ గనినకరణిఁ
గలికిమోమును ♦ గాంచి కౌతూహలమునొందుఁ, బరరాజ్యలక్ష్మి చే ♦ కురినరీతిఁ
బడఁతిపాలిండ్లను ♦ బరికించి ముదమందు, దుర్గాధిపత్యంబు ♦ దొరికినట్లుఁ
గామినీకటిసీమఁ ♦ గని సంభ్రమమునొందుఁ, జక్రిమేల్బడిఁగాంచు ♦ చందమునను
గొమ్మకందోయి వీక్షించి ♦ కుతుకమందుఁ, గువలయశ్రీలు మఱికొల్ల ♦ గొనినపగిదిఁ
గాంతలేగౌనునరసియు ♦ త్కంఠ మించు, పురహరుఁడనంతవిభవంబుఁ ♦ బొందుసరణి.

గీ॥ పురహరాభిన్నయయ్యును ♦ బువ్వుఁబోణి, యద్రికన్యక దరహాస ♦ మంకురింపఁ
బరగి వ్రీడానతానన ♦ పద్మ యగుచు, నంత సఖు లెల్ల మెల్లన ♦ ననునయించి. 5

శా॥ పున్నాగప్రతిమానవైభవమునం ♦ బొల్పొందు నీనాభియుం
బున్నాగప్రతిమానవైభవమునం ♦ బొల్పొందు నీవేణియుం
బున్నాగప్రతిమానవైభవమునం ♦ బొల్పొందు నీయానముం
బున్నాగుఁ బరమేశుఁ బొందు మదిలోఁ ♦ బూఁబోణి సిగ్గేటికిఁ?

మ॥ చెలువా! నా తేఱ తేనె లియ్యఁగదవే ♦ శ్రీకంఠు నాకంఠమం
దలి చేదెల్లను మాన; వాక్సుధలు కాం♦తా! నింపవే స్థాణు వు
త్కలికన్ మీఱఁగ పల్లవింపు ననుచున్ ♦ దన్వంగులున్ వేడ్కతోఁ
బలుమారుల్ బరిహాసముల్ సెలఁగఁగాఁ ♦ బ్రార్థింపుచున్ గన్యకన్. 7

మ॥ తళుకుంబంగరుమేడలోపలను ని♦ద్రాపజ్రపుంజెక్కడం
బుల మేల్దంతపుపట్టెలుం దనరి కెం♦పున్ముక్కులన్ గుల్కురా
చిలుకల్ దీర్చిన కోళ్ళయంద మలరన్ ♦ జెన్నొందుమంచంబుపైఁ
దలిరుంబాన్పునఁ బవ్వళించుప్రియుచెం♦తన్ జేర్చి రభ్యున్నతిన్. 8

క॥ అంగజమహార్వరవము ల,సంగను మణికంకణక్వ♦ణంబులు మెఱయన్
గెంగేలు వట్టి తిన్నగ, శృంగారవతి న్విభుండు ♦ సెజ్జకుఁ జేర్చెన్. 9

వ॥ అప్పుడు. 10

మ॥ స్తనయుగ్మం బతిమర్దనాసహము; ల♦జ్జానమ్రితం గాంచు నా
ననముం; దాలదు కెంపువా తెఱ యొకింతన్ ♦ సారె దంతక్షతిన్;
ఘనబాహాపరిరంభ మోరువ దహో! ♦ కాయంబు; నట్లయ్యు వే
డ్క నొసంగెన్ శశిఖండమాళికి నవో♦ఢాసంగమం బెంతయున్. 11

మ॥ లలితోద్యానవనీప్రదేశముల లీ♦లారత్న సౌధంబులన్
జెలువం బొప్పు మనోజకేళికలనా♦శీతాంశుకోటీరుఁ డు
త్కలికన్ మీఱ నవోఢ యైన గిరిజా♦కాంతామణిం గూడి సొం
పలరంగా బహుకాల మీక్రియ రహ♦స్యక్రీడలన్ భాసిలన్. 12

క॥ స్త్రీపురుషభావమంతయుఁ, జూపట్టె జగంబులందు ♦ సుదతీయుతుఁడై
యాపుష్పధన్వుఁ డున్నతి, దీపించె జయం బెసంగఁ ♦ ద్రిభువనమందున్. 13

మ॥ శివునాజ్ఞం జని యుత్సవాంతమున ల♦క్ష్మీవల్లభుం డాదిగా
దివిషద్బృందము తాపసప్రకర మెం♦తే శూరపద్మాసురేం
ద్రవిపత్తి న్నివసింపఁజాలక నిజ♦స్థానంబులం బాసి మే
రుపుశృంగాగ్రము నాశ్రయించి మది నా♦లోచించి రెంతేనియున్. 14

క॥ దేవపతి కృతాంజలియై, శ్రీవాణీవరుల కనియెఁ ♦ జింతాపరతన్
గోవింద! వారిజోద్భవ!, సేవకుఁడను మీకు మనవిఁ ♦ జేసెద వినుఁడీ. 15

క॥ శూరవరు శూరపద్మవి,దారుఁ, గుమారుని సృజించి ♦ తద్దయు జగముల్
తా రక్షింతు నటంచు ద,యారూఢిఁ బ్రతిజ్ఞఁజేసె ♦ హరుఁ డానాఁడున్. 16

గీ॥ సత్యవాక్యుఁడు భావింపఁ ♦ జంద్రమాళి, చేసినప్రతిజ్ఞ ని ట్లుపే♦క్షింపనేల?
యెంతయుఁదలంప మనభాగ్య ♦ మింతెకాక, నఖిలలోకేశుశంకరు♦ననఁగ నేమి?

గీ॥ సురలు దైత్యులు దిక్పాల♦వరులు మునులు, నీశుచరణాంబుజయుగంబు♦నెవ్వరేని
శరణుఁబొందుదు రాత్మలో ♦ సంతతంబు, భాగ్యవంతులు వారెపో ♦ ప్రస్తుతింప.

వ॥ అనిన నరవిందభవుండు పురందరాదిబృందారకుల కిట్లనియె. 19

క॥ దేవుఁడు జగన్మయుం డగుఁ, గావున సురలసురులాది♦గను జగ మెల్లన్
స్థావరజంగమమయ మిది, భావింప సమాన మగును ♦ ఫాలాక్షునకున్, 20

క॥ పరమదయాంభోనిధియగు, పరమేశ్వరుదివ్యపాద♦పంకజయుగమున్
శరణము బొందుద మిప్పుడు, గరిమ న్మన్నించు నతఁడు ♦ కరుణన్ మనలన్. 21

క॥ నగజావధూటితోడను, సొగసొప్ప వినోదలీల ♦ శుద్ధాంతములన్
జగదీశుఁడు క్రీడాపరుఁ, డగుచున్ వసియించినాఁడొ ♦ యది యెట్టులొకో 22

క॥ వేవేగ నొకనిఁ బనిపి యు,మావల్లభుకడకు నచట ♦ నుఱి తద్వృత్తం
బేవిధమో యది తెలిసిన, యావెనుకం జేయఁదగు ప్ర♦యత్నము మనకున్. 23

—* దేవతలు వాయుదేవుని మహాదేవుకడ కంపుట *—

వ॥ అనిన శతానందునివచనంబులకు ముకుందపురందరాదిసకలబృందారకులు నభి
నందించి; రంత వారలయనుమతి నప్పరమేష్ఠి పవమానుం బిలిచి సంభావించి
యందర ముందర బహుమానపురస్సరముగా నిట్లనియె. 24

మ॥ వినుమా, మారుత! దానవాగ్రిణులచే ♦ వేమారు నీయస్మదా
ది నిలింపవ్రజ మెల్ల దుస్సహతరా♦ర్తిం బొంది, ధామంబులన్
ధనముల్ సర్వము గొల్లబోయి, తనుమా♦త్రం బొప్ప నున్నార, మె
వ్వనికిన్ శక్యముగాదు సువ్వె జగతిన్ ♦ వారింపఁ దద్గర్వమున్. 25

గీ॥ పంచకృత్యపరుండు బ్ర♦పంచమునకు, నూర్ధ్వరేతస్కుఁ డీశ్వరుం♦ డురునిరూఢిఁ
బార్వతీసతియందును♦బడయవలయు, శూరపద్మాపహారుఁ గు♦మారు వీరు. 26

క॥ చిరకాలమయ్యె నంతః,పురమందును దేవిఁగూడి ♦ పురహరుఁ డిపు డే
కరణిని నున్నాఁడో మరి, యరసి వెసన్ రమ్ము పవన! ♦ యస్మదనుజ్ఞన్ 27

క॥ ప్రాణులకునెల్ల నెన్నఁగఁ, బ్రాణంబవు దేహ మీవు ♦ భర్గునకు జగ
త్ప్రాణ! జగంబులకు సుర, శ్రేణికి శీఘ్రంబ హితముఁ♦జేయుము కరుణన్. 28

మ॥ అనినన్ బద్మజుతో సమీరుఁ డను, 'నా♦హా నేను శక్తుండనే
కన నంతఃపురమందు నుండు విభునిం? ♦ గంజాతబాణుండు మున్
వనితాసంయుతుఁడై యశేషదివిష♦ద్వాక్యంబు లాలించి వే
చని భస్మీకృతుఁ డైనవార్త వినమే ♦ సర్వంసహామండలిన్.' 29

వ॥ అనుఁడు ప్రభంజనువచనంబులు విని విరించి మఱియు నిట్లనియె. 30

మ॥ వటమూలంబున నిల్చి మౌనితతికిన్ ♦ వైరాగ్య మింపొంద వి
స్ఫుటలీలన్ నిగమాంతతత్త్వ మెలమిం ♦ బోధించు నయ్యీశ్వరుం
గుటిలుండై సుమబాణుఁ డద్రిసుతతోఁ ♦ గూర్పంగఁ గోరెన్ మహో
త్కటమౌ తద్దురితంబు వానిఁ జెరిచెం ♦ దత్ఫాలకీలాహతిన్. 31

గీ॥ అష్టమూర్తికి నీ వహో! ♦ యిష్టమూర్తి, నార్యపూజ్యుఁడ వరయంగ ♦ నవని నిన్ను
నాశ్రయింతుము దేవకా ♦ ర్యార్థ మిపుడు, ననిల! దీనికి మారుమా ♦ టాడవలదు.

క॥ సురల కభీష్టంబుగ న,త్వరతన్ జనవలయు మార్గ♦తతిని శుభంబుల్
పరగ ఘటించు నటంచును, సరసిజగర్భాదిదివిజ♦సంఘం బెల్లన్. 33

వ॥ బహువిధంబులం బ్రార్థించిన నప్పవమానుం డనేకప్రయత్నంబుల రజతాచలం
బున కరిగి దక్షిణోత్తరంబులు పూర్వపశ్చిమంబులుం గలయ మందమందగతు
లన్ సంచరింపుచు భోగపురంబుఁ జొచ్చి యందు దివ్యమాణిక్యఖచితంబును,
ననేకాదిత్యసంకాశంబును, నభ్రంకషప్రాసాదంబును, నక్షిప్రకరచోరకంబును
నైన మహేశ్వరుసదనంబుఁ బ్రవేశించి భయంకరు లగుచు ద్వారంబులయం
దున్న గణాగ్రణు లెవ్వరిచేత నలక్షితుండగుచు నంతఃపురాధికారియైన నంది
సికటంబునకుం జనిన. 34

శా॥ ద్వారస్థాగ్రణి నందికేశ్వరుఁడు త♦ద్వాయుప్రచారంబు వే
మారుం గాంచి, జనింప రోషము మదిం, ♦ బల్కెన్ గఠోరంబుగా
నోరీ! మారుత! నాకుఁ జెప్పకయె గ♦ర్వోద్వృత్తి నీ వీగతిన్
జోరత్వంబునఁ జంద్రమౌళిగృహముం ♦ జొత్తేర యుక్తంబొకో! 35

క॥ అనవుడుఁ దద్వచనము విని, యనిలుం డవ్వేలను బోక ♦ యతనికి నతుఁడై
వినయమునఁ బల్కె నజ్ఞుఁడ, ననఘా! సుర లనుపఁగాఁ ద♦దర్థం బిటులన్. 36

క॥ అపరాధంబును జేసితిఁ, గృపతో మన్నించి నాకు ♦ నీశ్వరుసముఖం
బిపుడు ఘటింపుమ నా విని, కుపితుండై నంది పల్కెఁ ♦ గ్రూరతరోక్తిన్. 37

గీ॥ చంద్రశేఖరుఁ బొడఁగన ♦ సమయ మిపుడు,దొరక నేరదు వచ్చిన♦త్రోవ నరుగు
మవసరం బింతయెఱుఁగక♦యరుగుదెంచి, పద్మబాణుఁడు మునుబడ్డ♦పాటువినవె?

క॥ అనిన భయంపడి యనిలుఁడు, మనమునఁ జింతించి విబుధ♦మండలితోఁ జె
ల్పిన వార లెఱుంగుదు రని, చనుదెంచెన్ మరల మేరు♦శైలంబునకున్. 39

క॥ వచ్చినయనిలునిఁ గనుఁగొని, యచ్చట సుర లెల్ల నతుల♦హర్షముతోడన్
మెచ్చుచుఁ బవనా! శుభముగ, వచ్చితివే? యచట నేమి♦వార్తలు చెపుమా!

క॥ క్రీడాపరుఁడై శశిధర,చూడాభరణుండు శైల♦సుతతోడన యు
న్నాఁడా? తద్వృత్తాంతము, వేడుక వినుపింపు మేము ♦ వినిమెద మిపుడున్. 41

మ॥ అని హర్షింపుచుఁ బల్కు దేవతతితో ♦ నావాయుదేవుండు ని
ట్లనియె న్నిర్జరులార! మీ రనుప నుద్య ♦ త్ప్రౌఢి రౌప్యాచలం
బునకుం బోయితి, నందు నంది సమయం ♦ బుల్ గాదు పొమ్మంచుఁ బ
ల్కిన శంకింపుచు నవ్వలన్ జనఁగ శ ♦ క్తింజాల కే వచ్చితిన్. 42

క॥ అంతఃపురమున గిరిజా, కాంతాయుతుఁ డగుచు నుండు ♦ కఱకంఠునివృ
త్తాంతము నే నెటుల న్విని,పింతుం? బ్రభువులవిధంబు ♦ పృథివి న్వినమే ? 43

గీ॥ ఇంక మీకు మనోభీష్ట ♦ మెట్టు లట్టు, సేయుఁ డంచును వచియించె ♦ వాయుదేవుఁ
డంత విధివిష్ణుసహితులై ♦ యఖిలసురలు, ఖిన్ను లగుచును గైలాస ♦ గిరికిఁ బోయి. 44

క॥ అందున నిందువతంసుని, మందిరమును డాసి ద్వార ♦ మహిఁ గాచినచో
నందీశ్వరుఁ డరుదెంచె న,మంద ప్రేమను గణేంద్ర ♦ మండలి గొలువన్. 45

గీ॥ అతనిఁ గనుఁగొని సురముఖ్యు ♦ లంద రపుడు, ధనము చేతికి దొరక ని ♦ ర్ధనులఁ బోలెఁ
గుతుక మందుచు నర్చించి ♦ కుసుమములను, స్తుతిశతంబుల నతని సం ♦ తుష్టుఁ జేసి.

క॥ వినయమునఁ బల్కి రెంతయుఁ, దనయునిఁగా నిన్నుఁ బడసి ♦ త్రైలోక్యగురుం
డనఁబడె సుకృతి శిలాదుం, డనఘా! నీ మహిమ మెన్న ♦ నలవియె మాకున్. 47

గీ॥ విశ్వభర్తకు మారాక ♦ విన్నవించి, శోకజలనిధిమగ్నమౌ ♦ లోక మెల్ల
నుద్ధరింపుము కరుణాస ♦ మృద్ధి మీఱ, ననుచు వేల్పులవచనంబు ♦ లాలకించి. 48

గీ॥ ఇందుమౌళిప్రియుండగు ♦ నంది యప్పు, డతులితస్ఫూర్తిఁ జని జగ ♦ త్పితరులైన
శైలకన్యాగిరీశుల ♦ సవిధమునకుఁ, ద్రిదశబృందంబు రాకను ♦ దెలిపి వేగ. 49

—* మహాదేవుఁడు దేవతలకు సందర్శన మొసంగుట *—

వ॥ అంత నయ్యిందుశేఖరునను జ్ఞ నందీశ్వరుండు బృందారకబృందంబున సన్నిధా
నంబునకుం దోడ్కొనివచ్చిన నా సుపర్వులకు జగత్ప్రభుండు జగజ్జననియైన
దేవినిం గూడి దివ్యసింహాసనారూఢుండై మందస్మితం బలర సందర్శనం
బొసంగె నప్పుడు. 50

క॥ నైలింపగణము శంకరు, నాలోకింపుచును మిగుల ♦ నానందాబ్ధిన్
దేలుచు సంస్తుతిఁ జేసిరి, బాలేందుకిరీటుఁ బవన ♦ బంధులలాటున్. 51

ఉ॥ శంకర! శైలజాహృదయ ♦ శంకర! భూతసమస్తపావనా
శంకర! భక్తమానసవ ♦ శంకర! సంగరరంగనిర్భరా
హంకరణాగ్రదానవభ ♦ యంకర! చారుముఖేందుమందహా
సాంకుర! దేవసంసదభ ♦ యంకర! సత్కృపఁ బ్రోవవే మమున్. 52

మహా దేవుడు దేవతలకు సందర్శన మొసంగుట.

సీ॥ ప్రణార్తిశమనాయ ♦ భవపాశనాశాయ, మఖవిదారాయ న♦మశ్శివాయ
కాలకూటహరాయ ♦ కాలసంహరణాయ, మదరిపుఘ్నాయ న♦మశ్శివాయ
త్రిపురసంహారాయ ♦ ధృతశూలహస్తాయ, మహతే భవాయ న♦మశ్శివాయ
కళ్యాణఫలదాయ ♦ కరుణానిధానాయ, మాధవాస్త్రాయ న♦మశ్శివాయ
మౌనిబృందార్చితాయ న♦మశ్శివాయ, మహితవిభవోజ్జ్వలాయ న♦మశ్శివాయ
మదనదర్పహరాయన♦మశ్శివాయ, యనుచుసాష్టాంగమెఱఁగుచు♦వినయమలర.

క॥ కామహర! కామదాయక!, సోమారుణవహ్ని నేత్ర! ♦ సోమార్ధధరా!
వేమారు దేవ! నీకుఁ బ్రణామము కరుణింపవయ్య! ♦ నయముగ మమ్మున్. 54

క॥ ప్రభు వీవ లోకములకుం, బ్రభు వరయఁగ మాకు నీవ ♦ పలుమరు; రక్షః
ప్రభవార్తిహరుఁ గుమారుం, బ్రభవింపఁగఁ జేయు ఘనకృ♦పామతితోడన్. 55

వ॥ అనిన విబుధగణంబులవచనంబులు విని దయానిధియైన యప్పరమేశ్వరుండు
షణ్ముఖాలంకృతదేహుండై సింహాసనంబున సాక్షాత్కారంబుగా నూర్ధ్వరేత
స్కుండగుచు షణ్ముఖంబుల గిరిజావిలోకనంబుఁ జేయునపుడు. 56

ఉ॥ ఆనగరాజధన్యునకు ♦ నాఱు లలాటవిలోచనంబులున్
మానుఁగఁ గోటిభాస్కరస♦మానములై ప్రభవిల్లఁ గోటికా
లానలభాసమానమయి ♦ యాఱువిధంబుల దివ్యతేజ మొం
తేనియు లోక మంతయును ♦ నిండి వెలుంగఁగ సర్వదిక్కులన్. 57

మ॥ అవలోకించి సమస్తదేవగణ మా♦యత్యుగ్రమైనట్టి శాం
భవతేజంబునఁ బాటి రెంతయు భయ♦భ్రాంతిన్ దిగంతంబులన్
భువనం బందును నంత నెందు శరణంబు ♦ న్గానకే నిర్జరుల్
భవు సేవించిరి కంపమొందుచు జనిం♦పం జాల నిట్టూరుపుల్. 58

క॥ శరణయ్య! దేవ! శంకర!, శరణయ్య! మహానుభావ! ♦ సర్వజ్ఞ! శివా!
కరుణింపుమయ్య! యీదు,ర్ధరమగు తేజము సహింపఁ♦దరమే మాకున్. 59

వ॥ అని ప్రార్థించిన సర్వేశ్వరుండును, దయానిధియు నైనసాంబశివుండు సంతుష్టుం
డగుచు మనంబునం దలంచిన స్మరణమాత్రంబునఁ దత్తేజంబు జననీజనకుల
సవిధంబున నిలిచి సూక్ష్మభూతంబై యాఱుప్రకారంబుల శాంతిఁ బొందె. 60

క॥ అంతఁ గృపామూర్తి నిశా,కాంతాభరణుండు సురలఁ ♦ గనుఁగొని యార్ద్ర
స్వాంతత వహ్నిసమీరుల, నంతికమునఁ జేరఁబిలిచి ♦ యనియెం బ్రీతిన్. 61

గీ॥ జ్వలన!మారుత!మీరలు ♦ షడ్విధమగు,నిమ్మహాతేజమునుగొంచు♦నిపుడుపోయి
యమరవాహిని శరవణ♦ప్రాంతమందుఁ, జేర్పుఁడు మదాజ్ఞ నిర్జర♦శ్రేణితోడ. 62

వ॥ అనిన శౌనకాదిమహామునులు సూతున కిట్లనిరి. 63

తే॥ తరుణశశిమౌళియూర్ధ్వరేతంబు వెడలి, ఫాలనేత్రంబువలనను భాసురముగ
స్కందతనుఁబొందునదిమహాశ్చర్యమెన్నఁ, దెల్పఁగదవయ్య! యీకథఁ దేటపడఁగ.

క॥ అనఘాత్మ! సూత! నీకుం, గనఁబడు సకలంబు ముజ్జగంబులచరితల్
ఘనముగ సుబ్రహ్మణ్యుని, జననం బఖిలము వచింపు సత్కృప మాకున్. 65

వ॥ అని భూసురాగ్రణు లడిగిన వ్యాసశిష్యుండును, సర్వజ్ఞుండును నైన రోమహర్షణ
తనయుం డిట్లనియె, మునీంద్రులారా! వినుఁడు. సకలశ్రేయోనిధానంబైన సుబ్ర
హ్మణ్యసముద్భవంబు వ్యాసభట్టారకులు నాకు మున్నెఱిఁగించినప్రకారంబు
మీకేను వివరించెద. 66

క॥ హరుఁ డట్లు వహ్నిపవనుల, సురుచిరతేజంబుఁ గొనుచు సురనదియందున్
శరవణముఁ జేర్పుఁ డనవుడు, బరమేశ్వరుఁ జూచి వారు ప్రణమిల్లి తగన్. 67

వ॥ స్వామీ! దేవరయాజ్ఞకు, నేముం బ్రత్యుత్తరంబు నీయంగలమా?
మే మెక్కడ? యీదుస్సహధామం బెక్కడ? భరింపఁ దరమే మాకున్. 68

గీ॥ అనిన వారలవచనంబులు విని నవ్వుచు శంభుం డిట్లనియె. 69

క॥ నాయాజ్ఞ మీకు దేజం, బాయికధృతి మోవఁగలుఁగు నతిబలము విధుం
డాయజుఁడు సురలు మీకు స, హాయం బరుదెంతు రిప్పు డరుగుఁడు వేగన్. 70

వ॥ అని వహ్నిపవనుల నాదేశించి పరమేశ్వరుం డంబికతోడ సంతర్ధానంబునొందె
నంత. 71

గీ॥ షడ్విధంబైన శంభుతేజంబు వహ్ని, మూర్ధభాగమునం దిడి మోసికొనుచుఁ
గొంతదూరము నరిగి విశ్రాంతిఁ జెందె, శ్వసనుఁ డన్యోన్య మారీతి సరిదికొనుచు.

వ. ఇట్లతిప్రయాసంబున నయ్యిరువురుఁ దత్తేజంబుఁ దెచ్చి గంగానదిశరవణ
ప్రాంతంబునఁ బద్మమండంబునందు బహుప్రయత్నముతో నునిచిరి. 73

—* మహాదేవునియూర్ధ్వరేతంబున స్కందుఁ డుదయించుట *—

గీ॥ అమ్మహాతేజమున జలంబంత యింకి, స్వల్ప మగుచును జూపట్టె నమరనదియు
నంత నచ్చోటఁ గోటిసూర్యాభముగను, దేజరిల్లుచు శాంభవతేజ మదియు.

చ॥ తనరఁగ షణ్ముఖాబ్జములు ద్వాదశబాహువులుం జెలంగఁగా
నొనరఁ బదాంబుజద్వితయ ముజ్జ్వలలీల మనోహరంబుగాఁ
గనఁబడియెన్ గుమారుఁడయి కాంతి తగన్ సుకుమారమూర్తితో
ననుపమమంగళాభ్యుదయ మంది సమస్తజగంబు లత్తఱిన్. 75

గీ॥ సూనవృష్టిని గురిసిరి సురలు దివిని, దివ్యదుందుభినినదముల్ దిశల నిండె
నాడె నప్సరోజనము; మందానిలములు, వీచె; సంతోష మొదవెను విబుధతతికి

క॥ సుమనోరమునిఁ గుమారుని, సుమనోనివహంబు మ్రొక్కి ♦ స్తుతియించె నొగిన్
తమతమ యైశ్వర్యంబులు, క్రమమొప్పఁగ మఱల నొందఁ♦గలిగె నటంచున్. 77

క॥ దేవేంద్రాదిసుపర్వులు, సేవాప్తుఁ డితం డటంచుఁ ♦ జింతించి శిశున్
సేవింప నతనిచుట్టును, గావలి వసియించి రమిత♦కౌతుక మలరన్. 78

వ॥ ఇవ్విధంబున దేవతలు పరిచర్యసలుప దైత్యనిషూదనుండు షట్కృత్తికలఁ
బిలిచి వారిఁ బ్రీత్యహంబు స్తన్యం బొసంగ నియోగించిన. 79

క॥ ఆషట్కృత్తికలున్ హరి, భాషణము స్మరకపుడు ♦ బహుతరమగు సం
తోషమున వచ్చి స్తన్యం, బా షణ్ముఖునకు నొసంగి ♦ రాదర మొప్పన్. 80

గీ॥ శంభునందనుఁ డాతఁడు ♦ సవిధమందుఁ, దల్లులగుచును బ్రేమచే ♦ స్తన్య మొసఁగు
నాఱుకృత్తికల ననుగ్ర♦హమునఁ బ్రోవ, నాఱుమూర్తులు ధరియించె♦ నద్భుతముగ.

క॥ చనుగవలఁ బాలు గారఁగ, ఘనతరమోదమునఁ గృత్తి♦కలు వేర్వేఱం
దనయుల నొకనొకనిం గై,కొనుచున్ మూర్కొనిరి మోముఁ♦ గోరిక లూరన్. 82

క॥ జననులముఖ మీక్షింపుచు, స్తనయుగములఁ బట్టి పాలు♦ ద్రావియు వరుసన్
దనయులు ముద్దు గులికెడు, ఘనతరచేష్టలను గౌతు♦కంబు దలిర్పన్. 83

మ॥ జననుల్ కృత్తిక లార్వురు న్వరుసతో ♦ స్తన్యంబు లెంతేనియుం
దనయశ్రేణి కొసంగి వేడ్క చిగురో♦త్తం బద్మపత్రంబులన్
దోనరంగా శయనింపఁజేసిరి కుమా♦రోత్తంసుల న్సారె లా
లనమీఱం గలకంఠనాదముల జోల♦ల్పాడుచు న్సొంపుగన్. 84

వ॥ అప్పుడు. 85

ఉ॥ ఒక్కఁడు సుప్తినొందు, మఱి♦యొక్కఁడు నవ్వును సారెసారె, వే
రొక్కఁడు రోదనంబిడు, మ♦రొక్కఁడు గూయుఁ, బదంబు బొట్నవ్రే
లొక్కఁడు కేల వక్త్రమున ♦ నుంచి హసింపుచు నేడ్చు నిద్రలో,
నొక్కఁడు చక్క దోయిలిని ♦ నొక్కనిదిక్కునఁ జేర్చు ముద్దుగన్. 86

వ॥ మఱియు నిమిషాంతరంబున. 87

సీ॥ ఉరమున నొక్కండు ♦ జరియించుఁ గరముల, జానుల నొక్కింత♦ జరుగు నొకఁడు
నరుగుచు రెండుమూఁ♦డడుగులఁబడు నొక్క, డంఘ్రులఁజను దూర♦మవని నొకఁడు
జననికై దండఁ గై♦కొని యాడు నొక్కండు, నడుచు బిట్టెగయుచుఁ♦ బడుచు నొకఁడు
మఱి క్షణాంతరమున ♦ మహిఁ గంతు లిడు నొక్కఁ, డర్ధపాదంబుల♦ నరుగు నొక్కఁ
డేకపాదంబున గమించు♦ నెలమి నొకఁడు, జెట్టిపగిదినిఁ బెనఁగుచుఁ♦ జెలఁగు నొక్కఁ
డొకనిశిరమును దాటించు♦ నొకని వేడ్క, బాహుయుద్ధంబునకుఁ♦ బూనుఁ బరగ
నొకఁడు. 88

వ॥ ఇవ్విధంబునఁ బరబ్రహ్మంబు బాలభావంబు నొంది క్రీడింప నాబాలుర విచిత్రంబు లైనచేష్టలు చూచి తల్లులు విస్మయంబులర నత్యంతంబు సంతోషించిరి; హరివిరించిప్రభృతు లైన దేవతలు వారియద్భుతచరిత్రంబులు గాంచి కృతకృత్యు లగుచుం జెలంగిరి. 89

గీ॥ ఒకకుమారునిఁ బ్రార్థింపు♦చున్న మనకు, బాలు రాఱ్వురు గలిగిరి♦ప్రమద మెసఁగ
వీర లతులితనిజభుజా♦విక్రమముల, గర్వమణఁగింతు రిఁక లోక♦కంటకులను. 90

గీ॥ అనుచు నిందాదిదేవత ♦ లాత్మలోన, శివకుమారులు నార్వుర ♦ చింతితంబు
దనరఁ దలఁచుచు నధిక మో♦దంబునొంది, రీశుఁడు ప్రసన్నుఁ డైన సచో♦ నేమికొదువ? 91

వ॥ అని మఱియు సూతుం డిట్లనియె. 92

క॥ రాజకిరీటునికంటం, దేజము లుదయింపఁ జూచి ♦ దిశలకు దివిష
ద్రాజి భయంపడి పారి న, రాజయమున నదియుఁ గాంచి♦ప్రచురార్తి మెయిన్. 93

మ॥ పతియంకస్థలి వేగ డిగ్గి, కబరీ♦భారంబు తాటంకరా
జితరత్నద్యుతిఁ గప్పఁ, గాను వణకం, ♦ జిక్కుల్పడన్ హారముల్,
తతమంజీరరవంబులుం జెలఁగఁ, జి♦త్తం బుత్తలంబందఁ, బా
ర్వతి పాదాబ్జయుగంబు దొట్రిలఁగఁ జే♦రంబోయి శుద్ధాంతమున్. 94

వ॥ అప్పు డద్దేవిచరణస్థలనంబున మంజీరఖచితరత్నంబులు దొరఁగి మార్గం బెల్ల నెరసె.

క॥ తేజములు బాలు రగుచుం, భ్రాజిల్లఁగ దేవగణము ♦ భయవిరహితమై
రాజిల్లఁ బ్రమోదంబున, నాజగదీశ్వరి యెఱింగి ♦ యావృత్తంబున్. 96

క॥ కినుక న్విబుధగణంబు, న్ననుఁగొని తనజుందు నాదు♦గర్భమునందున్
జనియింపకుండఁ జేసితి, రనపత్యఁ గనుఁడు మీర♦లాదోషమునన్. 97

వ॥ అనుచు దేవతల శపించి హిమాద్రినందన మందస్మితాంచితవదనారవిందయగుచు మగుడ ప్రియునంకపీఠంబున నధివసించె, నంత. 98

గీ॥ చంద్రశేఖరునుభయపా♦ర్శ్వంబులందు, నెరసియున్న నవరత్న♦నివహమందు
ప్రతిఫలింపుచు గట్టురా♦పట్టి యపుడు, దశవిధంబులఁ జూపట్టె♦దళుకొసంగ.

శా॥ తత్తద్రత్నములందునున్న ప్రతిమా♦తన్వంగులం గాంచి తాఁ
దత్తత్కేళులఁ దేల శంభుఁడు సము♦ద్యత్ప్రేమతోఁ జెల్చుచోఁ
దత్తద్రత్నసమాఖ్యలం దనరి త♦త్తద్రత్నదీప్తుల్ దగన్
దత్తద్రత్నసముద్భవాంగనలు మో♦దంబొప్ప నెంతేనియున్. 100

చ॥ కలికిమెఱుంగుచెక్కులును, ♦ గన్నవబేడిసలు న్విలాసముల్
గులికెడుమందయానములు, ♦ గొప్పచనుంగవలుం జెలంగఁగా
నిలిచి కుఱంగటం గుముది♦నీరమణాభరణుఁ మహేశ్వరుం
బలుమఱుఁ జూచి రంభలును ♦ భావములం దనురాగ మూరఁగన్. 101

వ॥ అప్పు డప్పుష్పఁబోణు లుత్ఫుల్లకమలలోచనంబులును, సునాసాపుటంబులును, మణికుండలమండితంబులును, నకలంకశరచ్చంద్రచంద్రికావిరాజమానమందహాసాభిరామంబులును నగు నీశ్వరునిదివ్యసుందరముఖంబు వీక్షించిన గర్భంబులు ధరియించి రప్పుడు. 102

క॥ గిరిపుత్త్రి చూచి వారల,చరితముఁ గోపంబుతోడ ♦ జవ్వనులారా!
ధరఁ గాన్పు లేకయుండుఁడు, చిరకాలము గర్భభరము♦చేతను మీఱల్. 103

మ॥ అని శైలేంద్రతనూజ శాప మిడ న♦త్యంతంబుఁ దద్భీతిచే
ననువారంబు మణీవిలాసినులస♦ర్వాంగంబుల న్మత్యపు
న్మినుకు ల్గుల్కఁ జనించె ఘర్మకణముల్ ♦ నిండార జన్మించి రం
దనఘుల్ శూరులు ఖడ్గపాణులు గణా♦ధ్యక్షుల్ మహాకోటులున్. 104

క॥ భగనేత్రహరుండగు నా,భగవంతుఁడు వారిఁ జూచి ♦ భాసురహర్షుం
డగుచు నియోగించెను గడు, జగదాధారునిఁ,గుమారు♦సన్నిధిఁగొలువన్. 105

క॥ అల గౌరిశాపభయముల, నెలఁతలగర్భంబులందు ♦ నెలకొని తనయుల్
తలఁచిరి జగదీశ్వరుపద,జలజంబులు చిత్తములను ♦ శరణాగతులై. 106

గీ॥ హరునసుజ్ఞను బార్వతి ♦ కలమృగాక్షు, లలఘుభక్తినిఁ బరిచర్య ♦ సలిపి రెలమి
గర్భభరములచేతను ♦ గడుఁ గృశించి, సంతతంబును దుఃఖిత♦స్వాంతు లగుచు.

—* రత్నాంగనలకుఁబుత్రు లుదయించుట *—

వ॥ అంత బహుకాలంబు పరిచర్యసలుప నప్పంకజాక్షులకుఁ బరమేశ్వరసమేతయై పార్వతి ప్రసన్నయగుచు నాసఖీజనంబులం బిలిచి జగద్ఖ్యాతికొఱకు మీకిప్పుడు సుఖప్రసవం బగునని యనుగ్రహించిన. 108

క॥ ఆతరుణులందుఁ దొమ్మం, డ్రాత్తతభుజబలులు గాంచి ♦ రావిర్భవముల్
మాతృసమానద్యుతులం, ఖ్యాతిగ జగదేకవీరు ♦ లగుచు ధరిత్రిన్. 109

క॥ కురువిందమణికిఁ బొడమిన, కురువిందలతాఖ్యసతికిఁ ♦ గొమరుఁడు పుట్టెన్
నిరుపమశౌర్యకళానిధి, పరమదభంజనుఁడు వీర♦బాహుం డనఁగన్. 110

గీ॥ ఘనత మౌక్తికమణియందు ♦ జననమైన, తరలవల్లికిఁ బుట్టె ను♦దారమహిమ
సర్వవీరవరేణ్యుఁడు ♦ చారుమూర్తి, వీరకేసరి యనఁగను ♦ విజయ మెసఁగ. 111

గీ॥ పుష్యరాగప్రభూతమై♦పొలుపెసంగు, పుష్పవల్లికి నుదయించె♦భూరిమహిమ
సునుఁడు వీరమహేంద్రుండు♦ఖ్యాతిమీఱ, సకలవీరాగ్రగణ్యుఁడై♦యవనియందు.

క॥ గోమేధికమణిభవయగు, గోమేధికలతకుఁ బుట్టె ♦ గుణుతరశౌర్యో
ద్దాముఁడు వీరమహేశ్వర,నాముఁడు ప్రఖ్యాతి మీఱ ♦ నానాదిశలన్. 113

క॥ ధారుణి వైదూర్యోద్భవ,నారీమణికిం జనించె ♦ నయము నలిర్పన్
వీరపురందరుఁ డనఁగను, వీరాగ్రేసరుఁడు లోక♦విఖ్యాతముగన్. 114

గీ॥ వజ్రమణివల్లియందును ♦ వరగుణుండు, వీరరాక్షసుఁ డనఁగ నా♦విర్భవించెఁ
బుడమి మరకతవల్లికిఁ♦బుట్టి మించె, వీరమార్తాండుఁ డరిగర్వ♦విదళనుండు. 115

గీ॥ వెలయ విద్రుమవల్లి కా♦విర్భవించె, సుతుఁడు వీరాంతకుండను ♦ శుభగుణుండు
నీలమణియందుఁ బుట్టిన♦నీలలతకు, వీరవరుఁ డన జన్మించె ♦ విభవమొప్ప 116

వ॥ ఇవ్విధంబున నమ్మహామహు లమ్మగువలకు నాభిమార్గంబులవలన నిర్గమించి భవానీసహితుండును, బ్రణతార్తిహరుండును నైన పరమేశ్వరునకు నమస్కరించి యజ్జననీజనకులపార్శ్వంబుల వినయంబున నాశ్రయించి రంత. 117

గీ॥ వారిఁ గనుఁగొని భుజగకే♦యూరుఁ డనియె, భాసురప్రౌఢిమీఱ నో♦బాలులార!
పార్వతేయుఁడుపటుతర♦బాహుబలుఁడు,ప్రభువు కాగలఁడిటమీఁదఁ♦బరగ మీకు

వ॥ అని యాజ్ఞాపించి శంకరుండు వారికి నామకరణంబు లొనర్చి యనంతరంబ శీఘ్రంబున. 119

సీ॥ ప్రస్థానభేరికా♦పటుతరధ్వను లొప్ప, శంఖకాహళకస♦త్స్వనము లలర,
వివిధాస్త్రపాణులై ♦ వెంటరా గణవరుల్, చతురంగబలములు ♦ చాఁగొల్వ
నలరుచు రుద్రక♦న్యాప్సరోగణములు, రాజితలీల న♦ర్తనము సలుప
సతికినిఁ దనకును ♦ శశిరవు ల్వేర్వేర, శ్వేతాతపత్రముల్ ♦ చెలఁగి పూన
నిందుమకుటుండు దేవీస♦మేతుఁ డగుచు, నలకుమారునిఁ గనుఁగొన♦నరుగుదెంచె
బటహారవములతో హరి♦ప్రముఖనిఖిల, విబుధగణము లెదురొ్కన♦వేడ్కమీఱ.

గీ॥ శరవణంబునఁ బంకజ♦శయనుఁడగుచు, దండకృత్తిక లార్వురు ♦ స్తన్య మొసఁగ
నారుమూర్తులఁ దనరారు♦నక్కుమారుఁ,డపుడు వీక్షించెఁ బితరుల♦హర్ష మెసఁగ.

క॥ సురగణము గణాధ్యక్షులు, పరివేష్టింపఁగను దివినిఁ ♦ బార్వతితోడన్
బురహరుఁడు కుమారునిఁ గని, పరమానందాబ్ధిఁ దేలె ♦ భాసురలీలన్. 122

వ॥ ఇట్లు బాలేందుధరుండు కుమారవదనావలోకనపరుం డగుచు మదీయలోచనత్రితయంబు నేఁడుగదా సఫలం బయ్యె ననితలంచుచు దేవినిం బిలిచి 'కొమ్మా! సరోజపత్రంబుల ననేకరూపంబుల భాసిల్లు నీకుమారునిం గంటివే? జగదార్తిహరుండైన యితనిచేతఁ గదా నీవు వీరమాత వగుదు, వనినఁ బతివచనంబులకు సంతోషింపుచు నా జగజ్జనని వృషభంబు డిగ్గి. 123

క॥ బాలుర నాఱ్వురఁ గనుఁగొని, యాలింగనములను మస్త♦కాఘ్రాణములన్
బాలిండ్లనడుమఁ జేర్చుచు, శైలజ యొకమూర్తిఁ జేసె ♦ షడ్రూపములన్. 124

క॥ పదునెనిమిదికన్నులు ష, డ్వదనంబులు పాదయుగము ♦ ద్వాదశభుజముల్
విదితంబుగఁ జూపట్టఁగ, ముదమున శిశువపుడు దేవి♦ముందటఁ జెలఁగెన్. 125

క॥ బాలేందునిటలభాసుర, బాలామణి గిరిజ భర్మ♦పాత్రికలోనన్
బాలు న్నించుచు ముద్దుగ, బాలునకు నొసంగె మదినిఁ ♦ బ్రమదం బెసఁగన్. 126

క॥ విద్యాజ్ఞానప్రదమై, సద్యోముద మెసఁగ శైల♦జాస్తన్యంబున్
జోద్యమగు నాఱుముఖముల, హృద్యంబుగ ద్రావె బాలుఁ♦డెంతయు వాంఛన్. 127

వ॥ ఇవ్విధంబున నంబుజప్రభాచోరకంబులైన యపాంగంబుల జననీముఖారవిందం
బవలోకింపుచుఁ గుచంబు లాని యబ్బాలుండు పాలుద్రావ నప్పయోబిందువులు
గంగాసలిలంబులం బడిన నవి గ్రోలి జనకుశాపంబున మత్స్యరూపులగు పరా
శరసుతు లాక్షణంబునఁ బూర్వరూపంబులు ధరించిరి. 128

—* పార్వతి కుమారుని హరుపరిసరమునకుఁ దెచ్చుట *—

క॥ అంతఁ గుమారునిఁ గైకొని, కాంతామణి గౌరి ప్రియుని♦కడ కరుదెంచెన్
సంతోషంబున సర్వది,గంతములం జెలఁగె జయజ♦యధ్వను లపుడున్. 129

క॥ సురభేరులు మొరసెం దివి, విరులు న్వర్షించి రఖిల♦విబుధవరేణ్యుల్
పరగఁగ నచ్చర లాడిరి, గరిమన్ మునిసిద్ధగణము ♦ కౌతుక మొందెన్. 130

వ॥ తదనంతరం బా దేవీకుమారులతోడ వృషభారూఢుండై కృత్తివాసుండు
కృత్తికలం జూచి సంప్రీతుం డగుచు నిట్లనియె. 131

శా॥ చాలం బెంచితి రీకుమారతిలకున్ ♦ స్తన్యప్రదానంబులన్
బాలుం డీతఁడు కార్తికేయుఁ డనఁగా ♦ భాసిల్లు మీపేరుచే
నీలోకంబున నీదినంబుల జనుం ♦ డెవ్వాఁడు నేఁ డాదిగా
శీలం బొప్ప వ్రతంబు సల్పినఁ గడున్ ♦ సిద్ధించు నిష్టార్థముల్. 132

వ॥ మఱియుఁ బుత్త్రార్థి పుత్త్రునిం బడయుఁ, గన్యార్థి కన్యకనుం వరించు, ధనార్థి
ధనంబందు, పశుకాముండు పశుసమృద్ధి విద్యార్థియు విద్యాలాభంబును గాంచు,
నిష్కాముండు మోక్షంబు నొందు; నిక్కుమారుజననంబు భక్తిపూర్వకంబుగా
వినినమాత్రంబున వంధ్యయుఁ గుమారసదృశుండైన కుమారుం గాంచు నని
కరుణాకటాక్షంబున నిటలాక్షుండు కృత్తికలకు వరం బొసంగి దేవీకుమార
సహితుండై భూతేంద్రగణంబులతోడ హరివిరించిప్రముఖనిఖిలసురముని గణం
బులు గొలువ మగుడఁ గైలాసంబునకుం జనియె నందు. 133

క॥ లాలించుచుఁ దల్లిదండ్రులు, మోహిలను శివశివయనుచుఁ బేర్చుచు ♦ మోదం బెసఁగన్
బాలక్రీడలఁ గతిపయ, కాలము పుచ్చె న్వినాయ♦కసుతుఁడు వెలుఁగన్. 134

సీ॥ చరణాబ్జనూపుర♦ఝుణఝుణధ్వనులతోఁ, గటిసూత్రకింకిణీ♦క్వణన మలర
వజ్రదీప్తములైన ♦ వరకంకణంబులు, హస్తపద్మంబుల ♦ నంద మొప్ప
మాణిక్యమయములౌ ♦ ముద్రికాయలడాలు, కరభాగంబుల ♦ గరిమమీఱ
రత్నముల్ గూర్చిన ♦ రావిరేకలరంగు, కలితలలాటభా♦గమునఁ జెలఁగ
దివిజకుధరంబురత్నసా♦నువులఁబోలె, మణికిరీటప్రభా భాస♦మాన మగుచు
మూర్ధపట్టంబుఁ జూపట్ట♦ముద్దుగులికి, బాలలీలల నప్పాప♦బ్రహ్మ మపుడు.

వ॥ ఇట్లవాఙ్మానసగోచరంబును, ననంతంబును, సత్యజ్ఞానానందస్వరూపంబు నైన యప్ప
రంధామం బలంకృతియుతంబై నశిశుభావంబు నొంది శివసన్నిధానంబున నలంక
రించె నంత. 136

క॥ జగతిం గ్రీడాలోలుం, డగుచున్ సహచరులతోడ ♦ హాసమునఁ దోగన్
జగములమనములు రంజిలఁ, దగనాడెన్ బాల్యదశను ♦ దనరుచు నెలమిన్. 137

సీ॥ క్షణములో వృషభేంద్రు♦ ఘనకకుత్కండూతి, నణఁగంగ గీరు న♦ఖాగ్రములను
నతివికారాకృతు♦లగుగణేంద్రులఁ జూచి, చెలికాండ్రతో నవ్వఁ♦ జెలువు మెఱయ
తత్సన్నిధినిఁ జేరి♦తనర విస్మయ మొప్ప, స్వానసంబులు మూయు ♦ నంగుళులను
నొకగృహంబునఁ జొచ్చి♦యొండొకయింటిలోఁ, జరియించు నిష్కుట♦సరణిదూఱి
గగనతలమంటుతరువులు ♦ గరిమ నెక్కి, పుష్పముల డుల్చి ఫలజాత♦ములను రాల్చి
పొసఁగ ధరియించి పల్లవ♦ప్రసవములను, ఫలములు భుజించు బాల్యచా♦పల్యమలర.

మ॥ ముద మింపొందఁగ నచ్చట న్వెడలి సొం♦పున్ మీఱఁగా నమ్మహా
నదులం జొచ్చి కలంచి పంకజవనీ♦నాళంబులుం ద్రుంచుచున్
బదపద్మంబుల నడ్డగట్టి జలముల్ ♦ పాఠీనకా[illegible]వళుల్
గుదులై కూడఁగఁ గ్రీడసల్పె దివిష♦త్కోటుల్ విలోకింపఁగన్. 139

క॥ కులపర్వతములు శతధా, దళితంబులుఁ జేసె సింహ♦తతితోఁ గూడం
జెలరేఁగి కూయు నెగురున్, బలుమఱు గిరినుండి గిరికిఁ♦బటుజవ మెసఁగన్. 140

క॥ అటఁ బాసి రసాతలమును, బటుగతిఁ జొరఁబాఱి యందుఁ♦బన్నగరాజ
స్ఫటలుం గరమున నలముచుఁ, జటులతఁ గలహించు భుజగ♦సంఘముతోడన్.

క॥ అందుండి దివికి నెగయుచు, బృందారకదంతిదంత♦భేదనుఁడై సం
క్రందనుధనువుం గొనియెడు, బృందశతంబులను గూల్చు ♦ భీకరలీలన్. 142

క॥ ధామనిధిరథహయంబులు, వేమఱు లంఘించి యాఁడు ♦ వేడుక మీఱన్
సోమతనూజుం డట సని, సోమునిరథ మెక్కి తోలు ♦ సొంపు దలిర్పన్. 143

క॥ హరిశిఖియమనక్తంచర, వరుణమరుద్ధనదసోమ♦వారణరాజి౯
సరగున నధిరోహింపుచు, నిరుపమగతు లొప్పఁ ద్రిప్పు ♦ నిపుణత మెఱయ౯.

మ॥ చని యంత౯ ధ్రువమండలంబునకు శ♦శ్వత్ప్రౌఢి మీఱం బ్రభం
జనరశ్మి౯ బ్రకరప్రణద్ధమగు తే♦జశ్చక్రము౯ గేలఁ దు
త్తునియ ల్సేయుచు నిర్వహించు మఱి తో♦డ్తో నభ్రకల్లోలినీ
ఘనచక్రంబులఁ గట్టి బాలకులతోఁ ♦ బ్రఖ్యాతిగా నాడుచు౯. 145

క॥ లోకేశులఁ దొమ్మండ్రి భ, యాకులులం జేసె సారె ♦ నాశ్చర్యముగా
లోకాలోకాచలమును, బ్రాకటముగ నెక్కి యాడు ♦ బాలుం డెలమి౯. 146

గీ॥ గరిమ సంతత సత్యలో♦కంబు డాసి, యలచతుర్ముఖువక్త్రంబు ♦ లంటియంటి
బ్రహ్మతంతువు లురమునఁ♦బట్టి తెచ్చి, మూర్ధశిఖలునొండొండును♦ముళ్లు వేయు.

గీ॥ అంత వైకుంఠపురమున ♦ కరిగి యందుఁ, గాంచనాంబరుసన్నిధి ♦ ఖగపతికిని
శయ్య యైనట్టి శేషభు♦జంగమునకుఁ, గలహముఘటించి బాలుఁ డు♦త్తలికనగును.

గీ॥ యువవిలాసంబుఁ జూపట్టు♦నొక్కవేళఁ, జెలుల మోహింపఁ జేయుచు♦శివసుతుండు
బాలలీలావినోదము♦ల్బరిఢవిల్లుఁ, ద్రిభువనంబులు విస్మయ♦స్థితిఁ జెలంగ. 149

గీ॥ అటవికినిఁ బోయి వేగ సిం♦హములఁ బట్టి, యొకటినొకటికి నన్యోన్య♦యుద్ధమడర
వరుసఘటియించు నవ్వుచు♦వైభవమున, నమరగణవందనీయుఁడ♦య్యర్భకుండు.

గీ॥ జననిలాగున లాలింప ♦ జగములందు, వనిత లెల్లను బిలువఁగ ♦ వారియొద్ద
ముద్దుగ నటించు నత్యంత♦మోహ మలర, శ్రుతిశిరంబులఁ జెలువొందు♦సుతుఁ
డతండు. 151

క॥ పలితశిరోజము లలరఁగ, వెలయఁగఁ గొని కేల యష్టి ♦ వృద్ధుం డగుచు౯
బలుమఱు లోకానుగ్రహ, మలరఁగఁ జరియించు జగము ♦ లద్భుత మొంద౯. 152

వ॥ మఱియు నవ్విభుండు నరేంద్రసుతుని చెల్వున నొకసన్మణికింకిణీగణాలంకార సమున్మేషం బగు మేషంబు నధిరోహించి బహువిధధారానిరూఢిం దోలుచు నొకతరి ఖరనఖరంబును, శ్వేతాగ్ర కేసరభాసురంబును, నుదగ్రవాలాభీలంబును, బరాక్రమసాంద్రంబును నగుమృగేంద్రం బెక్కి భూనభోభాగంబులం గమనాగమనంబులం ద్రిప్పుచు, నొకవేళ జంఘాలంబగు ఖగపతిని లంఘింపుచు, నొకమారు ధారాళంబుగ మరాళగమనుండగుచు, నొకప్పుడు జవాధికంబగు హరిణంబుపై వసింపుచు, నొకనిమిషంబు శరభశార్దూలంబుల వాహనంబులుగాఁ గొనుచుఁ, బక్షులవలె నెగురుచు, ననేకప్రకారంబుల వాపీకూపతటాకనదీనదంబుల నమ్మహేశాత్మజుం డాత్మగణంబులకు నుల్లాసం బలర విహరింపుచుండు. 153

క॥ వీణాపాణియు నగుచున్, రాణింపఁగ బాలుఁ డెలమి ♦ రాగముఁ బాడన్
బోణిమి శిలలు గరంగఁగ, నేణంబులు నిలిచి నిలిచి ♦ యింపుగ వినఁగన్. 154

చ॥ మనసిజసూనబాణహత♦మానసలై సకలాంగనాజనం
జనములు సొక్కి సొక్కి యెద ♦ సంభ్రమమానముఁ గేల వేణువుం
గొని సుషిరంబు నంగుళులఁ ♦ గుల్కఁగఁ దెంపుగ మ్రోయుచున్ వినూ
తనగతి గానమున్ సలుపు ♦ దారువు లెల్లఁ జిగుర్ప నంతయున్. 155

చ॥ దరహసితాననద్యుతులు ♦ తామరసంబులఁ గేలిగొన్నలన్
సురుచిరదీర్ఘబాహువులు ♦ సొంపెసఁగన్ గనదీయమహాదన
స్ఫురణను జూడనొప్పు హార♦సూనుఁడు వేడ్క నశేషసవ్యసం
దరులమనంబులన్ మదన♦తాపశిఖావళిఁ గ్రాఁగఁ గ్రాఁగఁగన్. 156

గీ॥ మోద మింపొంద నుతులకు♦మునినకేల్ని, లక్షరాధ్యాన మొనరించి♦ప సందు నచ్చి
యఖిలభావలు గ్రహియించి♦యాత్మజాబ, శిష్యులకుఁ దాను జతురత♦శిక్ష నేర్చ.

క॥ ప్రాంగణభూముల నటువుల, సంగతిఁ గూడుచును నేర్చె ♦ క్షణమాత్రములో
సాంగంబులుగా వేసము, లంగజహారతనయుఁ డాఁతఁ ♦ డద్భుతలీలన్. 158

మ॥ అసదృగ్విక్రముఁ డాహరాత్మజుఁడు క్రీ♦డాసక్తిఁ దా మేరునం
దు సుపర్వు ల్గని యద్భుతంబలర రు♦ద్రుల్ ద్వాదశాదిత్యులున్
వసువు ల్సప్తమరుత్తు లశ్వినులు శ♦శ్వద్భీతి దిక్పాలకుల్
వెస జంభారికి విన్నవించిరి కడు ♦ న్విభ్రాంతచేతస్కులై. 159

మ॥ బలదైత్యాంతక! యెవ్వఁడో యెఱుఁగ, మీ♦బాలుండు కాసారమున్
గలఘంబట్ల కలంచె, ముజ్జగములు ♦ ఖండించె సత్యుగ్రతన్,
కులశైలంబులు సప్తవారిధులు సం♦క్షోభంబు నొందించె, గా
సిల దిగ్దంతులఁ ద్రిప్పి యాడెఁ గడిమిన్ ♦ జెండాడె ద్వీపంబులన్.

క॥ లోకత్రియ మీబాలుం, డీకరణిని వేధ జేయ ♦ నెట్లోర్తు మహో!
మా కేమిగతి? వచింపుము, నాకాధిప! యనుఁడు దివిజ♦నాయకుఁ డపుడున్.

క॥ మాయామోహితమతియై, యాయద్భుతశౌర్యమహిమ ♦ నరయుచు నోహో!
యీయర్భకుఁ డెవ్వఁడొకో!, యీయుత్పాతం బిదేమొ♦యెఱుఁగ మటంచున్.

—* సురేశ్వరుఁడు సుబ్రహ్మణ్యేశ్వరు నెదుర్కొనుట *—

మ॥ బలురోషంబున వజ్రియాదిగ నిలిం♦పస్తోమము ల్కార్ముకం
బులు సంధించి శరావళుల్ గురియ నా♦భూభృద్ఘనుస్సూనుపైఁ
జెలఁగెంబో యవి పుష్పవృష్టి యగుచున్ ♦ శీర్షంబులం గోమలాం
ఘ్రిలయందుం జిఱునవ్వు నవ్వెను గుమా♦రుం డప్పు డెంతేనియున్. 163

చ॥ మగుడి సురేశ్వరుం డలిగి ♦ మానుగ నభ్రగజాధిరూఢుఁడై
మగఁటిమిమీఱ వజ్రముఁ గు♦మారునిపైఁ బఱపం దదాయుధం
బాగిఁ బ్రతివజ్రఘట్టనము ♦ నొందినకై వడి విస్ఫులింగముల్
ధగధగ వెల్గ శీర్ణమయి ♦ ధారుణి వ్రాలెను రేణుపుంజమై. 164

మ॥ చలము న్మీఱఁగ బాలుఁ డంత పటురో♦షం బొప్ప నవ్వజ్రిపై
నలఘుప్రౌఢి శరాసనంబుఁ గొని యే♦య న్బాణ మెంతే శిర
స్థలము న్నాటి సురేంద్రసింధురము పీ♦తప్రాణమై కూలె ను
జ్జ్వలవజ్రాహతిచేతఁ గూలిన మహా♦శైలంబుచందంబునన్. 165

వ॥ అదిగని సహింపక. 166

మ॥ సురలోకేశ్వరుఁ డుగ్రుఁడై మగుడి వి♦స్ఫూర్జచ్ఛరాసారముల్
గురియన్ భూరిబలాహకంబుపగిదిన్ ♦ గోదండముం బూని యా
హరసూనుం డొకతీవ్రబాణమునఁ బ్రో♦ద్యల్లీల ఖండించె నా
గిరిభిత్పాణిశరాసనంబును త్రిలో♦కీవిస్మయం బొప్పఁగన్. 167

వ॥ ఇట్లు కోదండంబు ఖండించినఁ గనుంగొని మఱియును. 168

మ॥ గరిమ న్వజ్రి మహోగ్రకోప మడరన్ ♦ గంజాప్తకోటిప్రభా
స్ఫురణ న్మీఱఁగ శక్తి వైవ పురభి♦త్సూనుండు తత్తేజముల్
బరిమార్చెన్ సమరోర్వియందు చలముల్ ♦ బాటిల్లఁ దోడ్తోఁ బురం
దరుఁ డుద్యద్విశిఖంబు లేయఁ గని క్రో♦ధజ్వాలలు న్నిండఁగన్. 169

వ॥ అయ్యెడ నయోధ్యాగ్రగణ్యుండగు సుబ్రహ్మణ్యుండు మహోర్వినినాదం బొనర్చి
సింహగర్జితంబుల నింద్రుని నిలు నిలు మని భర్జింపుచు. 170

గీ॥ ఒక్కశరమున మకుటంబు ♦ నుర్విఁ గెడపి, యొక్కతూపున వజ్రంబుఁ♦జక్కడంచి
యొక్కయమ్మునఁగవచంబు♦వ్రక్కలించి,యురమునొప్పింపమూర్ఛిల్లె•సురవిభుండు.

వ॥ అంత బలారాతి పడిన విబుధులు క్రోధమూర్ఛితు లగుచు నాశంభుతనూజునిం
జుట్టుకొని శరవృష్టులుం గురియ శరసంభవుం డవి యన్నియు నివారించుచు
నప్పుడు వేర్వేఱ బాణంబులఁ గొని, మూఁట దండిని, నాల్గింట శిఖిని, రెంట
వరుణుని, రెంట వాయువును, మూఁట రవిని, నొకఁట సోముని మఱియు
ననేకులగు యోధవరుల నొక్కొక్కశరంబున నిమిషమాత్రంబునఁ గెడపె;
నంత హతావశిష్టులైన దివిజులు దిగంతంబులకుం బాఱిరి. 172

క॥ అంత సమస్తం బావృత్తాంతము హృద్గతముగాఁగ ♦ నల నారదుఁ డ
త్యంతము శివసుతుమహిమకు, సంతోషింపుచును గురుని♦సన్నిధి కపుడున్.

గీ॥ ఎలమిఁ జనుదెంచి దేవ[illegible] ♦ [illegible], దే[illegible] విప్రుఁ ♦ దేవతతు
నొక్క బాలుని[illegible] ♦ యు[illegible] ము[illegible] ♦ [illegible] లగుచు. 174

క॥ సువిబుధ[illegible]ని బు[illegible] ♦ [illegible] దే
నొప్పుదు నా[illegible]మును, [illegible] ♦ [illegible]. 175

క॥ మేరుగుహా వెడలి గుహుఁ[illegible], [illegible] ♦ [illegible] మనుపుత్త్రుం
గా[illegible] దగు నా[illegible], [illegible] ♦ [illegible]. 176

ఉ॥ ఎవ్వఁ డనంతధాముఁ [illegible] ♦ [illegible], [illegible]
నెవ్వఁ, డనం[illegible]యుఁ [illegible] ♦ [illegible]
డెవ్వఁడు, నం[illegible] ♦ [illegible], [illegible]
డెవ్వఁడు [illegible] ♦ [illegible]. 177

వ॥ దేవా! భవన్మాయామోహ[illegible] సుదాంధుల
వైరంబున [illegible], [illegible] ఫలించె;
నింకఁ దదీయాపరాధంబు [illegible] క్షమింపవే యని
చరణకమలంబులం [illegible] గిర్వాణ[illegible] దగు సుబ్ర
హ్మణ్యుం డభీష్టం బగువరంబు వేఁడు మనిన. 178

క॥ గురుఁ డప్పుడు శంభుసూనుని, కరుణాబ్ధి [illegible] ♦ [illegible]మ్ముఁ
సుర లజ్ఞులగుచు నీతో, దురమొనరించుచును [illegible] ♦ [illegible]. 179

క॥ క్షమఁ జేసి తదపరాధము, సమధిక కరుణా[illegible] ♦ [illegible]
గ్రమమున యథాపూర్వకారం, [illegible] ♦ [illegible]!

వ॥ ఇవ్విధంబున సురగురుండు ప్రా[illegible] స్కందుండు తదభీష్టం
బొసంగె నంత. 181

గీ॥ నిద్ర మేల్కాంచినట్టుల ♦ నిఖిలసురలు, [illegible] లేచి [illegible] ♦ [illegible] లగుచు
నంత హరిముఖ్యులౌ దేవ ♦ సంఘ[illegible], [illegible] జేసిరి [illegible] ♦ భక్తిమీఱ. 182

క॥ కరుణాపాథోనిధియగు, హరసుతుఁ డ[illegible] ♦ [illegible]
హరియించి, వారి కప్పుడు, [illegible] ♦ భక్తి నొసంగెన్. 183

వ॥ మఱియును. 184

—*సుబ్రహ్మణ్యుఁడు బ్రహ్మాదులకు విశ్వరూపము చూపుట*—

చ॥ సురనికరంబుఁ జూచి మది ♦ సొంపెసఁగన్ మహురో[illegible] బల్కె మీ
రరయుడు రింతె నన్ను నొక ♦ యర్భకుఁగా, నిపు డింక పారమే
శ్వరమగు మత్స్వరూపమును ♦ జక్కఁగఁ జూడుఁడు మీ కొసంగెదం
బరమగు దివ్యచక్షువులు ♦ మామకరూపవిలోకనార్హముల్. 185

వ॥ అని జగద్గురుండగు సుబ్రహ్మణ్యుం డాసుపర్వులకు విశ్వరూపంబు సూపె నప్పుడు. 186

సీ॥ సప్తపాతాళముల్ ♦ చరణంబులునుగాఁగ, సకలాంతరీపముల్ ♦ జంఘలుగను
శరనిధు లేడును ♦ పరిధానములుగాఁగఁ, బరికింప దిక్కులు ♦ బాహులుగను
నాకాశమండల ♦ మరయ నాభియుఁగాఁగ, స్వర్గతలంబు మ♦స్తకముగాఁగఁ
జంద్రసూర్యాగ్నులు ♦ చక్షుస్త్రయముగాఁగ, దారకల్సితపుష్ప♦తతులుగాఁగ
నభ్రకేశుండు శ్రీకంఠుఁ♦డాత్మగాఁగ, గిరితనూభవ మతిగాఁగ♦ హరిసరోజ
భవులు మరి వామదక్షిణ♦పార్శ్వములుగఁ, దనరఁ బవనంబు ప్రాణాది♦దశకముగను.

వ॥ మఱియు నాగమంబులు వాక్యంబులును లక్ష్మిచిహ్నంబును, మృత్యువు కాలాగ్నిరుద్రుం డిరువురు జఠరాగ్నియుఁగా, వాసుకి యనంతాదిమహానాగంబులు పాదనూపురహంసకంబులుగా, నోషధులు రోమంబులును నండకోటులు నూరుకాండంబులునుగా, కోటిమార్తాండసంకాశుండును, గోటిశీతాంశుసన్నిభుండును, గోటికాలాగ్నితేజుండును నగుచుఁ బరమాద్భుతంబుగా శంభుసంభవుం డీరీతి విశ్వరూపంబుఁ జూపిన నత్తేజంబున సకలబృందారకనయనారవిందంబులు నిద్రానిమేషరహితంబు లయ్యె నాశ్చర్యంబులుగా నంధీకృతంబు లగుచు విషయపరాఙ్ముఖంబు లయ్యెఁ; నింకఁ జెప్పెడిదేమి పంచేంద్రియంబులతోడ మనంబులు మహత్తరంబైన తత్ప్రకాశంబునందు లయంబయ్యె. 188

ఉ॥ అంతట నాక్షణంబ కమ♦లాధిపముఖ్యులు లబ్ధసంజ్ఞులై
చెంతను మ్రొక్కి యంజలిని ♦ జేయుచు ప్రార్థనఁ జేసి రప్పుడ
త్యంతము దేవదేవగిరి♦జాత్మజ! చక్షువు లీగదే దయా
స్వాంతత మాకు; మే మరయ♦శక్తులమే భవదీయరూపమున్? 189

వ॥ ఇట్లు ప్రార్థించిన సంతుష్టుండగుచు శంభునందనుండు మందస్మితం బలర దేవతలకు సందర్శనక్షమంబైన దృష్టి యొసంగె; నంత హరిబ్రహ్మాదులు వ్యాప్తంబైన నత్తేజోమండలంబునకు జానుప్రదేశమాత్రగతంబగు సమస్తజగంబును గనుచు, నమ్మహాపురుషుని దేహంబున రోమరోమంబున నూరుకాండంబులం బోలె బ్రహ్మాండకోటులు తత్తదావరణంబులును దత్త్రిభువనంబులును బ్రహ్మవిష్ణ్వాదిదేవతలును భూతభవ్యభవిష్యజ్జనంబులుఁ గాంచి విస్మయం బంది, భీతచేతస్కులై ప్రణమిల్లి వాగ్గోచరుండుగాని యానందఘనంబైన యాశాంభవుని వేదవేదాంతసంభవంబులైన స్తవంబుల స్తుతియించి రప్పుడు. 190

క॥ క్రమమున జన్మస్థితినాశము లగు నెవ్వానివలన ♦ జగములకు మనః
కమలమునఁ దలఁతు మతనిన్, సుమనోనివహాగ్రగణ్యు ♦ సుబ్రహ్మణ్యున్. 191

క॥ పలుకుదురు జడం [illegible]గఁ, [illegible] ♦ [illegible]త్రుతు లగుచుం
దెలియఁగ సచ్చిదా[illegible]పం, [illegible] ♦ [illegible]గుహునిన్. 192

క॥ వెలయు హిరణ్మయకోశ[illegible]వు, [illegible] ♦ [illegible]యుఁడై
జలజా[illegible]బింబమధ్యస్థ[illegible] ♦ [illegible] భక్తిన్. 193

క॥ నిరతంబు మదిని వికసిత,[illegible] ♦ [illegible]
గరుణారసపాథోనిధి [illegible], [illegible] ♦ [illegible]ల [illegible]. 194

క॥ మానితముగ బ్రహ్మదులు, [illegible] ♦ [illegible]పూ
ర్ణానందాంబుధికిని గుహు, [illegible] ♦ [illegible] మొప్పన్. 195

గీ॥ ఇందు[illegible]యం[illegible] ♦ [illegible]లు[illegible] ♦ [illegible]లగుచు
నహహా! యెవ్వానిమాయ[illegible] ♦ [illegible], [illegible] ♦ మాత్మ
నప్పుడు. 196

గీ॥ పూర్ణబోధంబు నా[illegible] ♦ బొందలేక, [illegible] ♦ [illegible] లుర్వి
దూరు లగుదురు య[illegible] ♦ [illegible], [illegible] గుహుఁ బర
♦ బ్రహ్మ మతని. 197

క॥ చిదచిద్ద్వయము శరీరం, బిది మొదలగు [illegible] ♦ [illegible]గ నవ్వాఁ
డు దగన్ నియామకుండై, మదిని భజించె[illegible] ♦ మాగుని వానిన్. 198

క॥ ఇతరవ్యాపారంబులు, సతతము వర్జించి యోగ ♦ జను[illegible]వ్వానిన్
మతిఁ దలఁచి ముక్తిఁబడయుదు, రతనిం గుహునాశ్రయించెదు ♦ నంచితభక్తిన్. 199

గీ॥ చర్మమట్లన వ్యోమంబు ♦ జగతి జనుఁడు, గప్ప నేసియుఁ [illegible] ♦ [illegible]యుగమున
నతఁడు సాక్షాత్పరబ్రహ్మ ♦ మైనగుహుని, భక్తిఁ దలఁపక దుఃఖాబ్ధి ♦ పార మందు

క॥ వీడెన్ హృదయగ్రంథులు, వీడెన్ సంశయము లెల్ల ♦ విశ్వాత్మా! నిను
జూడం దక్షిణమున శశి, చూడాత్మజ! సురవరేణ్య! సుబ్రహ్మణ్యా! 200

వ॥ దేవా! యీ దేహంబున పరంజ్యోతి స్వరూపంబై వెలుంగు, నెవ్వాని నుపాసకులు సుషుమ్నామార్గంబు నొంది తదనుగ్రహంబున వైద్యుతంబైన ధామంబు వొందుచు సంసారంబున మగుడఁ బ్రవర్తింపరు, సకలజనులకు సంసారార్ణవతారకంబును, బరబ్రహ్మంబు పరంధామంబు పరంజ్యోతియు నీశ్వరుండును బరరూపంబును బరాశక్తియుఁ బరాత్పరంబునైన నిన్ను నుపాస్తిచేసెదము; సవితాగ్రలోకంబున దివాంధంబునుం బోలె సత్యుగ్రంబై దుర్నిరీక్ష్యంబైన భవదీయవిశ్వరూపంబు గనుంగొన మాకు నద్భుతంబయ్యెడుం; గటాక్షించి యథాపూర్వకంబుగా షడ్వక్త్రంబులును ద్వాదశభుజాలంకృతంబును సంపత్ప్ర

దాయకంబును సౌమ్యంబు నగురూపంబు ధరింపవే యని బ్రహ్మాదులు ప్రార్థిం
చిన విశ్వరూపం బుపసంహరించి. 202

గీ॥ కోటికందర్పరూపమై ♦ కొమరుమిగులు, చారుసౌందర్య మొప్పఁగ ♦ బ్రసన్నుఁడగుచు.
నంబికానందనుఁడు సురేం ♦ ద్రాదివిబుధ, బృందముఁ జూచి పలికె మ ♦ కరంద ఫణితి.

కం॥ ఈమీరలు వచియించిన, మామకసంస్తోత్ర మిదియు ♦ మానవు లుర్విన్
బ్రేమఁ బఠించిన వినినం, గామితములు వారి కేను ♦ గరుణ నొసఁగుదున్. 204

వ॥ మఱియు మీకు నభీష్టంబులైనవరంబులు వేఁడుఁ డనుటయు స్కందునివచనం
బులకు నరవిందసంభవాదు లానందింపుచుఁ బ్రణమిల్లి యయ్యిందుశేఖరునంద
నున కిట్లనిరి. 205

—* సుబ్రహ్మణ్యుఁడు బ్రహ్మాదులకు వరంబు లొసంగుట *—

ఉ॥ దేవ! ప్రసన్నులందు భవ ♦ దీయకటాక్షము గల్గెనేని సే
నావిభుఁ జేసి యింద్రుఁ, గరు ♦ ణామతి వేల్పుల కీవు రాజవై
కావుము మమ్ము నెల్లపుడు ♦ గర్వితదైత్యతతిం జయించి, మా
మావిభవంబులు న్మగుడ ♦ మాకు ఘటించునుగాత శీఘ్రమున్. 206

వ॥ అని వరంబు వేఁడిన పార్వతీనందనుండు ప్రసన్నుండై విబుధోత్తముల కిట్లనియె.

కం॥ పతియగుమీకు సురేంద్రుం, డతనికి సేనాని నగుచు ♦ నలరఁగ నేనున్
బ్రతిరోధులైనదుర్మద, దితిజప్రకరముల నెల్లఁ ♦ దెగటార్తుఁ గడున్. 208

కం॥ చిర మసురేంద్రునిఁ జేరిన, సురసంపద లెల్ల మగుడ ♦ సురలకు నిత్తున్
గరుణ ననిపలికి సుమశర, హరసూనుఁడు సనియె రాజ ♦ తాచలమునకున్. 209

వ॥ అతని వెంబడిన వాణీరమణాదినిఖిలగీర్వాణులు కైలాసగిరికిం జని యం దొక్క
శిఖరంబున నుండి కుమారుని దేవసేనాధిపత్యంబున కభిషిక్తుం జేయుతలంపున
విశ్వకర్మను రావించి కార్తికేయు నభిషేకార్థం బొకపురంబు రచింపు మనుడు
నాక్షణంబ యతండు దేవతలయనుజ్ఞ వడసి పురంబు నిర్మించె. 210

సీ॥ రమ్యంబులైనట్టి ♦ రాజవీథులచేత, దీపించువైజయం ♦ తికలచేతఁ
గలితనిర్మలతోయ ♦ కాసారములచేత, విలసిల్లునుద్యాన ♦ వితతిచేత
మాణిక్యవిరచిత ♦ మండపంబులచేత, నతులితగోపురో ♦ న్నతులచేత
శశికాంతమణిమయ ♦ చంద్రశాలలచేత, రత్ననిర్మితమంది ♦ రములచేత
గజరథతురంగసైనిక ♦ వ్రజముచేత, భాసురంబైన సకలసం ♦ పదలచేత,
నిరుపమంబై తనర్చు న ♦ ప్పురి నుతింప, వశమె ఫణిపతిభారతీ ♦ పతులకైన. 211

వ॥ అప్పు డప్పురంబునుం గని చతుర్ముఖప్రముఖనిఖిలసురగణంబులు నాశ్చర్యంబు నొందుచు సంతోషభరితాంతరంగులై గీర్వాణవర్ధకిని బహుమానశతంబుల నాదరించి రంత. 212

క॥ సుమనోనివహం బతిసంభ్రమమున సేనాధిపత్యపట్టముఁ గట్టన్
గుముదాప్తమౌళిసుతునకు, సమకూర్చిరి వేగ సకలసంభారంబుల్. 213

వ॥ తదనంతరంబ యన్నగరంబున మిన్నంగ రాణించు మించుమగరానిగని గల జిగిమిగులు జగతులును, జగతులకు విరాజిల జాజులసొంపు సంపాదించు కెంపు రాతిన్నియలును, తిన్నియల మెచ్చొనరించు నచ్చంపుపచ్చరామానికంబుల నభినవశృంగారదోహళులగు దేహళులును, దేహళుల నండంబు లగుచు నుపరిభాగంబుల నిరుగెలంకుల మరకతమణివిరచితకరతలకలితలలితేందుకాంతమయసుధాపూర్ణకలశాభిషేచనలాలక్ష్యమాణలక్ష్మీవిలాసబంధురంబులగు ద్వారబంధంబుల భాసురంబు లగుచు నిరుగెలంకుల మరకతమణివిరచితంబులగుచుఁ బురందరోపలజాలజాలంబుల నడ్యంబులగు కుడ్యంబులరుచులును, గుడ్యవిలసితప్రఖ్యాతాలేఖ్యప్రతిమాదభ్రవిభ్రమవిభ్రాజితగంభీరశాతకుంభస్తంభంబులును, స్తంభాగ్రంబుల నుదగ్రంబులగు పగడంబులజగడంబులఁ బొదలుబోదియలును, గలిగి చెలువొందుదివ్యమండపంబునఁ గోటిసూర్యదేదీప్యమానంబగు రత్నసింహాసనంబందు నయ్యిందుశేఖరసూను సుఖాసీనుం గావించి వేదవేదాంతవిజ్ఞాననిష్ఠాగరిష్ఠులగు వశిష్ఠాదిమునిశ్రేష్ఠులజయజయధ్వానంబులును, బటహఢక్కాడిండిమశంఖశృంగమృదంగవేణువీణానినాదంబులును, బిరుదగద్యపద్యంబులను హృద్యంబుగ దైవారఁ గైవారంబులు సేయువందిమాగధుల కోలాహలంబులును, దిదృక్షాసమాగతసకలభువనజనకలకలంబులును, గెందామరలకు విందు లమరఁగ సందర్శనం బొనర్పముందుముందుగాఁ జనుదెంచుబృందారకబృందంబులును, గరంబుల రంగారుబంగారుబెత్తమ్ములఁ బూని చిత్తంబు లలర నెరాబరాబరులు సేయు వేత్రధరులతోరంబులగుహుంకారంబులును, నపూర్వాఖర్వసుపర్వభేరీభూరిభాంకారంబులును, బవనచలితకేతనపటపటత్కారంబులును, నిఖిలదిగంతాయాతకంతావళసంతానకంఠఘంటాఘణఘణత్కారంబులును, నుభయపార్శ్వంబుల రంజిల్లవింజామరలు విసరు బిసరుహముఖుల కరకంజమంజులవినూత్నరత్నకంకణఝుణఝుణత్కారంబులును బ్రహ్మాండభాండంబు నిండఁ, గ్రొమ్మెఱుంగు తెఱంగునఁ గురంగట మైమెఱుంగులు తురంగలించు నచ్చరమెఱుంగుఁబోణులవిన్నాణంబులగు నాట్యవైభవంబులును, యక్షకిన్నరగరుడగంధర్వుల నవీనగానావిర్భవంబులును, మెఱయ, సురవరులు విరులు గురియ, నరవిందభవముకుందపురందరాదులు నిరతిశయప్రమోదు లగుచు గంగాదిపుణ్యతీర్థంబుల వైదికమంత్రంబుల

నభిషేచనంబుఁ జేసి, జాంబూనదాంబరదివ్యాభరణగంధమాల్యంబుల నలంక
రించి ధూపదీపనైవేద్యతాంబూలనీరాజనాదిసకలోపచారంబులం బూజించి
దేవసేనాధిపత్యంబునకుఁ బట్టంబుఁగట్టి రట్టియెడ. 214

శా॥ నానోపాయనపాణులై దివిజు లా♦నందంబుతో నమ్మహా
సేనున్ శంకరసూనుఁ గాంచి వరుసన్ ♦ సేవించి రభ్యున్నతిన్
సేనావల్లభుఁ డాతఁ డంత విబుధ♦శ్రేణిం గటాక్షింపుచున్
దా నెంతే విహరించె సర్వభువన♦త్రాణైకధౌరేయుఁడై. 215

—* శివకుమారుఁడు నారదునధ్వరముఁ గాచుట *—

ఉ॥ ఆసమయంబునన్ మునికు♦లాగ్రణి యొక్కఁడు నారదాఖ్యుఁ డు
ర్వీసురుఁ డధ్వరక్రియ గ♦రిష్ఠతఁ బూని యొనర్ప బుత్విజుల్
భాసురయజ్ఞవేదికను ♦ బాగుగ నాగమమంత్రపూర్వక
న్యాసములం బశు న్విశస♦నంబును జేయుచునున్నచోఁ గడున్. 216

సీ॥ ఉన్నతశృంగంబు ♦ లొరయ నంబరమును, రక్తలోచనములు ♦ రహిఁ దలిర్ప
శ్మశ్రులు దీపింపఁ ♦ జాల దీర్ఘంబులై, కదల ధాత్రి ఖురాగ్ర♦ఘట్టనమునఁ
గంఠస్తనోద్వృత్తిఁ ♦ గాదంబిని చలింపఁ, బుచ్ఛంబు తారకా♦పుంజమొప్ప
మదగంధములు దిశా♦మండలి వెలయంగఁ, బొలుపొందుసర్వాంగ♦పుష్టి తనరఁ
బదములనురత్ననూపురా♦ర్భటులు మ్రోయఁ, గంధరవరాటకింకిణుల్ ♦ ఘల్లు రనఁగ
వేగ జనియించి నిస్తుల♦విక్రమమున, ఛాగ ముద్ధతి జనియించె ♦ జగములందు.

క॥ భ్రాంతిం బొందెను దిక్తట, దంతావళపంక్తి దాని♦దర్పోద్ధతి క
త్యంతము డీకొనె నది నగ, సంతతి వ్రయ్యలుగ నశని♦సమమూర్ధమునన్. 218

సీ॥ ఆకులపాటొంది♦యైరావతంబోడెఁ, బుండరీకము వనం♦బుల డాగె
వామనం బత్యంత♦వామనస్థితిఁ జెందెఁ, గుముదంబు కుముదమై♦క్రుంగెఁ జాల
కనుమరుంగున నుండెఁ♦ గడు నంజనంబును, బుష్పదంతము నోడు ♦ బొంది వ్రాలె
సర్వభూమి చలించె ♦ సార్వభౌమంబును, సుప్రతీకము మేనఁ ♦ జొప్పడంగె
ఛాగభయమున నాశాగ♦జంబు లిట్లు, బహుపలాయన మొందెను ♦ బరగ నంత
నజవరేణ్యంబు పాతాళ♦మందుఁ జేరి, భోగికులమును జెండాడె ♦ భూరిలీల. 219

తే॥ సాగరముఁ జొచ్చి జలచర♦సమితిఁ గెడపె, జలదముఁ బోలెఁ బవమాను♦చందమునను
జంద్రసూర్యులరథములు ♦ సాగనీక, నాకనిలయుల బాధించె♦మేఁక వీఁక. 220

క॥ భీకరముగ బాధించెను, లోకేశుం జేరి సర్వలో♦కమునందున్
వైకుంఠమందు నట్లన, వ్యాకులత ఘటించె సకల♦వైష్ణవతతికిన్. 221

వ॥ ఇవ్విధంబున యాగసముద్భవంబగు ఛాగోత్తమంబు లోకానీకంబున కనేకోప
ద్రవంబులొనర్ప భయకంపితులగుచు నారదసహితులై యింద్రాదిదేవగణం
బులు యజ్ఞంబు విపరీతఫలప్రదంబగుట నెవ్వగనొందుచు యజ్ఞవాటంబు విడిచి
సర్వార్తిహరుండును జగన్నాథుండును నవ్యయుండును శంభుసూనుండును నైన
మహాసేనుం గాంచి ప్రణమిల్లి యిట్లని విన్నవించిరి. 222

తే॥ దేవదేవ! మహాసేన! ♦ దీనరక్ష!, చూడు మమ్ముఁ బ్రసన్నత ♦ సువ్రతుండు
భూసురాగ్రణి యీశ్వర♦పూజకుండు, నారదమునీంద్రసదృశుఁ డీ♦నారదుండు.

క॥ యాగం బుపక్రమించుచు, ఛాగాలంబన మొనర్ప ♦ ఛాగం బొందున్
వేగమ జనించి దైవని, యోగంబున జగము లెల్ల ♦ నుద్ధతిఁ గలఁచెన్. 224

తే॥ కాలకూటంబుకంటెను♦గడుఁగఠోర, మగుచుఁ గనుపట్టుచున్న దీ♦యజము; దీని
నిగ్రహింపక యుండిన ♦ నిఖిలజగము, భగ్నమగుఁ గానఁ బాలింపు♦పరమకృపను.

క॥ నీకంటె దేవ! దైత్యా,నీకంబుల నెవ్వఁడేని ♦ నిపుణుఁడు గలఁడే?
లోకములో నజదర్పా, త్నేకం బణఁగింప ననుడుఁ ♦ జిరున వ్వొలయన్. 226

వ॥ కార్తికేయుండు వీరబాహుకరంబును గరంబునఁ దట్టి యతిరయంబున దర్పో
న్మేషంబునఁ దనరుమేషంబుఁ దోతేర నవ్వీరబాహు నాజ్ఞాపించిన నతం
డఖండప్రచండరోషుం డగుచు రసాతలంబాదిగా సత్యలోకపర్యంతం బరసి
విష్ణుభవనంబునఁ గోలాహలంబునం జెలంగునయ్యజంబు లీలామాత్రంబునం
బట్టం దలంచి యలంచి కొమ్ములు కరంబులం జుట్టిపట్టి నెట్టన నీడ్చికొని దేవ
నికటంబున కుద్భటంబుగఁ దెచ్చె నప్పుడు. 227

క॥ హరసుతుఁ డమ్మేషంబును, గరిమన్ లంఘించి పార్ష్ణి ఘాతంబులచేఁ
బరుషకశాతాడనముల, నురుమద మణఁగించె మోద♦మొప్పం గడిమిన్. 228

క॥ ధారాశతమును బరువులు, వారించిన మేష మంత ♦ బడలిక మీఱన్
నోరు న్విప్పుచు నురువులు, గారఁగఁ గంపించి పడియె ♦ గళితస్మయమై. 229

వ॥ ఇట్లు వడినయ్యజంబును దయాళుం డగుచు దీనశరణ్యుండగు సుబ్రహ్మణ్యుం
డనుగ్రహదృష్టిం గటాక్షించినఁ దత్ప్రసాదంబున నజంబు నిజంబుగా సముత్ప
న్నబోధంబై ప్రణామస్తోత్రంబులు చేసిన. 230

క॥ ప్రీతుం డగుచు నుమాసుతుఁ, డా తగరున్ వాహనముగ ♦ నాదృతి నేలెన్
ఖ్యాతిగ నాతఁడు భక్త,వ్రాతము రక్షించు టరుదె ♦ వసుధాస్థలిలోన్. 231

క॥ శిఖిసంభవుఁ డదిమొదలుగ, శిఖివలె మేషాశ్వుఁ డయ్యెఁ ♦ జెలువుగ జగతిన్
మఖముఖము విఘ్నమగుటయు, మఖకర్తయు నారదుండు ♦ మఖభుక్తతితోన్.

క॥ సేనావిభునకు నతుఁడై, మానుగ విన్నపమొనర్చి ♦ మఖవిఘ్నంబున్,
దీనుఁడయి దండ నిలువఁగ, నానారదుతోడ ననియె ♦ హరసుతుఁడు దయన్. 233

క॥ మునివర ! నీయజ్ఞంబున, ఘనముగ వాహనము నాకు ♦ ఘటియిల్లెను గా
వున నిర్విఘ్నం బగుచును, దనరు న్నీయజ్ఞ మింక ♦ ధర సాంగంబై. 234

క॥ నాకు న్వాహన మొసఁగుటఁ, జేకురె శతయజ్ఞఫలము ♦ శీఘ్రమ నీకున్;
లోకులు భక్తి నొకించుక, నా కొసఁగినవారి కగు ♦ ననంతఫలంబుల్. 235

వ॥ అని సఫలమనోరథుం జేసి వివిధవిద్యావిశారదు నారదు వీడ్కొని భవానీ సూనుండును మహాసేనుండును నగు గుహుండు విలాసంబునఁ గైలాసంబున విహరింపుచుండె నయ్యెడ. 236

తే॥ కమలగర్భుఁడు సత్యలో♦కమునసుండి, దేవగణములతోఁ గూడ ♦ దేవదేవుఁ
బార్వతీధవు సేవింపఁ ♦ బరమభక్తి, చెలఁగఁ జనుదెంచెఁ గైలాస♦శిఖరమునకు.

వ॥ ఇట్లు విరించి యరుదెంచి సమంచితమణిగణరచితగృహనిచయరుచివిలసితంబును, విచిత్రచిత్రభిత్తికామత్తవారణమనోహరంబును, నత్యున్నతపతాకికావిరాజమానప్రాసాదపరిశోభితంబును, సకలసుమనోమునిగణముక్తిప్రధాననిధానంబును నతిప్రకాశంబును నగుపరమేశుని వేశంబుఁ బ్రవేశించు నయ్యెడ. 238

శా॥ ద్వారంబందు వినోదముల్ సెలఁగఁగా ♦ వర్తించునాస్వామి లో
కారాధ్యున్ గుహుఁ గాంచి బాలుఁ డని మా♦ద్యద్బుద్ధి సేవింపకే,
నీరేజాసనుఁ డీశ్వరావసథ మెం♦తేఁ జేరి సద్భక్తితో
గౌరీనాథు నుపాస్తిఁజేసి నిజహృ♦త్కంజంబు రంజిల్లఁగన్. 239

తే॥ భవునియనుమతి సవనభు♦క్ప్రతతితోడ, నతినొనర్పకబహుమదో♦న్నతినిమీఱి
తిరిగి సత్యలోకంబున♦ కరుగుచుండ, నబ్జజునిఁ బిల్చి హరసూనుఁ♦డలిగి మదిని. 240

—* సుబ్రహ్మణ్యుఁడు బ్రహ్మను మందలించుట *—

ఉ॥ క్రొవ్వున నడ్డసేయకయ ♦ గొబ్బునఁ బోయెదు నన్ను డాసి నీ
వెవ్వఁడ వోరి చెప్పు మన ♦ నీశ్వరసూనునిఁ జూచి భీతిమై
నవ్వనజాతసంభవుఁడు ♦ ప్రాంజలియై వినయంబు మీఱఁగా
దవ్వుల నిల్చి యిట్లనియెఁ ♦ దత్పదముల్ మదిలోఁ దలంపుచున్. 241

ఆ॥ బ్రహ్మ నయిందు నన్నుఁ♦బరమేశుభజియింప, వచ్చి మగుడ నిజని♦వాసమునకుఁ
బోవనున్న మీరు ♦ భూరికృపాదృష్టిఁ, బిలువఁ బూర్వపుణ్య♦ఫలముగాదె. 242

క॥ పరగఁ గృతార్థుఁడనైతిని, గరిమం జనియెద ననుజ్ఞ♦కరుణింపు మనన్
దరహాసమొప్ప సహచర,పరివృతుఁడై శంభుసుతుఁడు♦బ్రహ్మకు ననియెన్. 243

తే॥ ఏమి చతురాస్య! వ్యాపార ♦ మెద్ది నీకు?, విద్య లెయ్యవి వచ్చునొ ♦ వినఁగవలతుఁ
జక్కఁ దెలుపుము విందు ర ♦ స్మద్గణంబు, భవదురుప్రౌఢి, వలదు కో ♦ పంబు మదిని.

వ॥ అనినఁ దదీయమృదుమధురగంభీరవచనంబులకు భీతహృదయుం డగుచుఁ జతురాననుం డిట్లనియె.

మ॥ అజరవ్రాతము దానవావలియు మ ♦ ర్త్యశ్రేణి ముఖ్యంబుగా
సృజియింతున్ సచరాచరంబు జగముల్ ♦ జెన్నొంద, నా కెవ్వఁడున్
ద్రిజగన్మండలి దీటు లేరు, మదికిన్ ♦ దీపించు సర్వార్థముల్;
నిజ మష్టాదశవిద్యలందు మఱి నే ♦ నే యెన్నఁగన్ దక్షుఁడన్. 246

మ॥ అని యీరీతి వచింపఁ బద్మజుఁడు, భ ♦ వ్యప్రౌఢి సేనాని యి
ట్లనియెన్ 'వేత్తవు నీవు; నీమహిమ య ♦ త్యాశ్చర్యమౌ నౌఁ గదున్
వనజాతోద్భవ! విద్య లెల్ల వలెనే ♦ వాదింప; వేదాదియౌ
ప్రణవం బెన్నివిధంబు లర్థ మిది యె ♦ బ్భంగిం బ్రసంగింపుమా! 247

క॥ రూపంబునంద యేరికిఁ, జూపట్టును మహిమ; వేత్త ♦ చూడఁగ వలెనే?
నీపాండిత్యం బైనను, జూపుము వీ రెల్ల వినఁగ ♦ శ్రుతిపర్వముగన్' 248

క॥ అనవుడుఁ బంకజగర్భుఁడు, ప్రణవంబుపరీతు దపరఁ ♦ బఠియించినచో
విని యుచ్చారణమాత్రంబున, నోహో చాలుఁ జాలు ♦ బుద్ధం బయ్యెన్. 249

క॥ అని తలయూచుచు మఱియుం, బ్రణవార్థం బెల్లఁ దెలియఁ ♦ బలుకు మటన్నన్
వినుమని హరసూనునితో, ననియెఁ దదర్థంబు నేన ♦ యనుచు నజుండున్. 250

చ॥ నలినజుఁ డట్లు పల్కుటకు ♦ నవ్వి కుమారుఁడు వాని చెంపలన్
ఛెళఛెళ వ్రేసి బంధనము ♦ సేయు మటన్నను వీరబాహుఁ డా
జలరుహగర్భుఁ దోడుకొని ♦ స్కందమహీధరమందుఁ గావలిన్
నిలిపె ననేకకాల మొగి ♦ నిర్జరు లెల్లరు భీతినొందఁగన్. 251

క॥ సచరాచరమగుజగమున, బ్రచురంబుగ సృష్టిఁ జేసె ♦ భవసుతుఁ డపుడున్
ఖచరులు తాపసగణములు, ప్రచలితమతు లగుచు నరిగి ♦ భర్గునికడకున్.

క॥ కృతనతులై ప్రార్థించిరి, శతధృతిచెఱ మాన్పు మనుచు ♦ సర్వజ్ఞుం డా
దృతి విని వేల్పులమనవుల, నతివేగమ నందిఁ బిలిచి ♦ యనియెం బ్రేమన్. 253

మ॥ విను నందీశ! మదీయపుత్త్రుకడకున్ ♦ వే పోయి నాపల్కు లి
ట్లను వారంబును సంస్తవంబులఁ గడుం ♦ బ్రార్థించి సేనానిచే
తను బ్రహ్మన్విడిపించి రమ్ము దివిష ♦ త్సందోహ మెంతే భజిం
పను మోదంబు సమస్తలోకసృజన ♦ ప్రత్యూహముం బాసఁగన్. 254

వ॥ అనవుడు. 255

క॥ నందీశ్వరుండు చయ్యన, నిందుకళాధరునియాజ్ఞ ♦ నిడి మూర్ధమునన్
స్కందాచలమునకుం జని, స్కందునిఁ గని ప్రీతుఁ జేసి ♦ సంస్తవతతులన్. 256

తే॥ సామి! దేవరదండకు♦ జగదధీశుఁ, డిందుమౌళి నియోగించె ♦ నిపుడు నన్నుఁ
బద్మగర్భుని విడువుము ♦ పరమకృపను, బూర్వమట్లనె యగుఁగాక♦భువనసృష్టి.

మ॥ అనునందీశ్వరుఁ జూచి శంభుసుతుఁ డు♦ద్యత్క్రోధరూక్షేక్షణల్
దనర న్నిష్ఠురభాషణంబులను న♦త్యంతంబు భర్జించి వ
చ్చినత్రోవం జను లేక మాఱువలుకన్ ♦ శీఘ్రింబ కారాగృహం
బున నీకున్ సహవాస మబ్జజునితోఁ ♦ బొందంగఁ జేకూరెడున్. 258

క॥ అనిన భయంపడి యంజలి, దనరఁగఁ బ్రణమిల్లి నంది ♦ తత్క్షణమందున్
జని యావృత్తాంతంబును, వినుపించెఁ బురారి కపుడు ♦ విస్మితమతియై. 259

తే॥ బలుశిరఃకంపమును జేసి ♦ భవుఁడు తాను, స్కందదర్శనలోలుఁడై ♦స్కందగిరికి
నరిగె నంతఃపురంబున ♦ నధివసించు,పార్వతీదేవితోడఁ♦ జెప్పకయ వేగ. 260

వ॥ ఇట్లతిత్వరితగతిం జని యందు నిందుశేఖరుండు సహచరపరివృతుండై క్రీడా
వినోదంబులం జెలంగుకుమారుని నేత్రోత్సవంబుగాఁ గనుంగొని గాఢాలింగ
నముఁజేసి మూర్ధంబు మూర్కొని యానందపారావారంబునం దేలి పరవశుం
డయ్యె. 261

క॥ అంతఁ గుమారుఁడు గౌరీ, కాంతునిమూపున నటించెఁ ♦ గడుముచ్చటగా
స్వాంతము రంజిలఁజేయుచు, సంతతిసౌఖ్యంబుకంటె ♦ సౌఖ్యము గలదే! 262

వ॥ ఇవ్విధంబునఁ గుమారుసుకుమారంబు లగునంగంబులు పద్మకోమలంబు లగు
పాణితలంబున స్పృశింపుచు మందస్మితం బలర సాంత్వనపూర్వకంబుగా జగదీ
శ్వరుం డిట్లనియె. 263

తే॥ వత్స! విడువుము దయచేసి♦వనజభవుని,భువనసృష్టియు వీనిచేఁ♦ బొసఁగు నెపుడు
నిదియు నస్మదీయాగ్రహ♦కృత్య మనిన, విడువ నని పల్కెఁ దండ్రిపై ♦వేగనలిగి.

ఉ॥ అంతటఁ గోపవత్సలత ♦ లాభవునాత్మ జనించెఁ దుల్యమై
సంతతమున్ మనంబునను ♦ సంతసమందిన నేరి కేని నా
గంతుకమైనకోప మది ♦ గాఢతరంబగుఁ గాన నయ్యుమా
కాంతునిక్రోధమే యపుడు♦ గ్రక్కునఁ దోఁకొనె నిగ్రహింపుచున్. 265

వ॥ దానంజేసి వెండియు. 266

చ॥ స్మరమదహారి యిట్లను గు♦మారుని బిల్చి, యెఱుంగ వర్భకా!
పరగఁగ మున్ను నీకడకుఁ ♦ బంపితి నందిని; వాని నెంచకే
కరమునిరాకరించితివి ♦ గ్రక్కున నన్నును దత్క్రియ న్నిరా
దరణముఁ జేయకే విడువు ♦ తామరసోద్భవు, నిన్ను వేఁడెదన్. 267

వ॥ అని పలుక జనకునియనునయంబునకు మనంబు గరంగి యనయంబు వినయంబు పెనంగొన నప్పు డక్కమలభవుని గారాగృహవిముక్తునిం జేసి కుమారుఁడు తండ్రి కిట్లనియె. 268

శా॥ చేతోమోదము మీఱ నేను సఖులుం ♦ జెన్నొందఁ గ్రీడింపఁగా
నీతం డక్కడ వచ్చి దర్పమున న ♦ న్నీక్షించి సేవింపకే
యాతాయాతములన్ ఘటింపఁగను నా ♦ కత్యంతరోషంబు సం
జాతంబై యపు డేను వీనిని బరీ♦క్షం జేయ నూహింపుచున్. 269

క॥ ఎవ్వఁడవు నీవు? కృత్యం, బెవ్విధి? యెచ్చోటు వసతి? ♦ యేమి యధీతం
బవ్విధముఁ దెలుపు మనవుడు, నవ్వారిజభవుఁడు తెలిపె ♦ నది యఖిలంబున్.

వ॥ అంత మఱియును. 271

క॥ ప్రణవమున కెద్ది యర్థము?, వినిపింపు మటన్న నతఁడు ♦ వేఱె వచింపన్,
విని యాయపార్థ, మాగ్రహ, మున నిలిపితి శిక్షఁ జేసి ♦ భూధరమందున్. 272

మ॥ అనినం బ్రీతమనస్కుఁడై హరుఁడు నె♦య్యంబొప్ప ముద్దాడి నం
దను జెక్కిళ్ళు, మనూత్తమంబునకు న♦ర్థం బెద్ది వాక్రువ్వుమా
యనఁ బుత్త్రుండు తదంఘ్రిపద్మములకున్ ♦ హర్షంబుతో మ్రొక్కుచున్
మనురాజం బిది ప్రాకృతుల్ వినఁగ సం♦భాషింపఁగాఁ గూడునే? 273

క॥ మఱి ధీమంతుం డగుగురుఁ, డెఱిఁగింపఁగవలెను మంత్ర♦మెఱిఁగింపనిచోఁ,
నెఱిఁగింపఁగఁబోయినగురుఁ, డెఱిఁగించినమంత్ర ముభయ ♦ మిది దోష మగున్.

చ॥ అనిన సురాసురవ్రజము ♦ నవ్వలఁ బొమ్మని శంభుఁ డంతఁ బ్రే
మను సుతు నంకపీఠమున ♦ మన్ననఁ జేర్చియుఁ గౌఁగిలింపుచున్
వినియెదఁ బుత్త్ర! కర్ణమున ♦ వేగ వచింపు తదర్థ మెల్ల నా
కనుడు గుహుండు దెల్పెఁ బ్రణ♦వార్థము, మ్రొక్కుచుఁ దండ్రి కెంతయున్. 275

క॥ తెలిపిన నిస్సంశయముగఁ, దెలియుచుఁ బ్రణవార్థ మిదియ ♦ దృఢముగఁ దనయా!
పలుకును నిన్నును నన్నును, దెలువుగ నీశ్వరుల మెన్న ♦ శివులము కనుకన్. 276

వ॥ ఇట్లెవ్వరేని ప్రణవార్థం బెఱుంగువారలు మత్సామ్యంబు నొందుదురు; వేదాంతవిజ్ఞానసునిశ్చితమతులును, శుద్ధసత్త్వులునైన యతీంద్రులకు బ్రహ్మప్రాప్త్యైకసాధనం బిదియ యని ప్రసన్నహృదయుం డగుచుఁ బరమేశ్వరుండు

పుత్రా! మహత్తరంబైన యీ మంత్రార్థం బెఱుంగ నీవకాక యధికారమద గ్రస్తుండగు చతుర్ముఖుం డెఱుంగ నేర్చునే? ధ్యాననిర్ధూతకల్మషు లగు యోగీంద్రులైన నెఱుంగఁజాలరు; మదనుగ్రహంబున మదభక్తు లెఱింగినట్లు నీవును మత్స్వరూపంబవుగావున నేతదర్థంబ నీకుఁ గరతలామలకంబై యుండు. 277

ఆ॥ అల యగస్త్యుఁ డొకఁడె♦యధికారి యీయర్థ,మరయ యోగిగణము♦లందునుర్వి నతని కీవు దెల్పు♦మస్మదనుజ్ఞను, విద్య యిదియు ధరణి♦వెలయుఁగాత. 278

క॥ అంతేవాసియు నీ క,త్యంతము కుంభభవుఁ డతని ♦ కాయర్థంబున్ సంతసమునఁ బొందించుట, యెంతయుఁ దగు ననుచుఁ బలికి ♦ యీశ్వరుఁ డంతన్.

తే॥ వేగఁ గైలాసగిరి కేగి ♦ వేడు కలర, శైలజను గూడి పరిరంభ♦సౌఖ్యజలధిఁ బరగఁ దేలించి శాంభవ♦పద్మభవుల, వృత్త మంతయు వచియించె♦విశదముగను.

—* పరమేశ్వరుఁడు పార్వతికిఁ గుమారుచరిత మెఱిఁగించుట *—

క॥ కొమరుని యద్భుతచర్యలు, కొమ రొప్పఁగ నాలకించి ♦ కుతుకం బలరన్ రమణీమణి గిరికన్యక, రమణున కనియెన్ మనోహ♦రంబగుఫణితిన్. 281

క॥ లోకాతీతంబైనది, నీకొమరుసిమహిమ యెట్లు ♦ నేర్చెనొ శిశువై లోకము లెల్ల సృజింపఁగఁ, బ్రాకటముగఁ దెల్పు శ్రోత్ర♦పర్వముగాఁగన్. 282

క॥ రూపం బెట్టిది? యీతని, కేపగిది విభూతి దనరు? ♦ నితఁ డేమహిమ జూపట్టు? వీర్య మెట్టిది?, రూపింపుము సత్కృపాని♦రూఢి న్నాకున్. 283

క॥ అనిన వధూమణితోడను, మనసిజమదభంజనుండు ♦ మానుగ ననియె న్వినుమో సుందరి! నీ కే, ననయము వినుపింతు నతిరహ♦స్యం బిదియున్. 284

తే॥ నేను శివుఁడను బూర్ణుండ ♦ నిష్కళుండ, నీవు మచ్ఛక్తి వనపాయి♦ని విది నిజము ప్రకృతి వగు దీవు నేనును ♦ బ్రత్యయంబు, నీవు శబ్దంబ వర్థంబు♦నేను తరుణి!

తే॥ జగ మగుదు వీవు, నాథుండ ♦ నగుదు నేను, పంచకృత్యపరుండనై♦పరగుచుందుఁ బంచవక్త్రుండ నే నబ్జ♦పత్త్రనేత్రి!, యేకవక్త్రివు మదభిన్న♦వీవు పఱఁతి. 286

వ॥ అదిగావునఁ ద్వద్రూపంబు మద్రూపంబు నగుటను, నిక్కుమారుండు పంచకృత్యపరుండగుచు షణ్ముఖుం డనియును, గృత్తికాస్తన్యపానంబువలనఁ బ్రవర్థిల్లుటం జేసి కార్తికేయుం డనియును,బర్వతపుత్త్రివైన నీకుఁ బుత్త్రుం డగుట బార్వతీనందనుం డనియును, విక్రమంబున జగత్త్రయం బాక్రమించుట స్కందుండనియును, భక్తుల నగ్రపదవి నొందించుట నాకస్మియను పేరొప్పు, మత్సంభవుం డగుట నేనియు మదీయలలాటాగ్ని సముద్భవుం డగుటనేనియు, నగ్నిచేత భరింపంబడుట నేనియు నగ్నిభూ వనియును, వేదాంతంబుల దహరాకాశంబ గుహాయనంబడు;

దనంతర్నిష్ఠుఁ డగుట గుహుం డనియును, జ్వాలామృత్యుహీనుండగుటఁ గుమా
రుండనియును, శరవణంబున జన్మించుట శరవణోద్భవుం డనియును, బ్రాహ్మణ
లకు దేవుం డగుట సుబ్రహ్మణ్యుం డనియును, నారదాదులచే నిందునితోఁడ
సఖ్యంబు వాటించుట మహాసేనుం డనియును, హరిబ్రహ్మముఖనిఖిలసురగణంబు
లగు సేనలదుఃఖాంతంబు నొందించుట సేనాని యనియును, గంగయందు నుద్భ
వించుట గాంగేయుం డనియును, కీర్తింపఁబడును; మఱియు సత్యసంకల్పసత్య
కామవిశ్వాధికాది తన్నామంబు లసంఖ్యాతంబులు గలవు; ప్రసిద్ధంబులైనయవి
వచించితి; నిన్నియు ముక్తసంబులు; నిం దొకండు పఠించినయంతమాత్రంబునఁ
బురుషునకుఁ బురుషార్థచతుష్టయంబు లభించును, బ్రహ్మహత్యాది పాపంబు
లంటవు; వినుము తనినిర్వాపంబు నిమ్నశోకంబును సద్విద్యాసంపదంబును బరంజ్యో
తియు మహాత్ములకు మహత్త్వ సమాపనముంబును; జంద్రసూర్యాగ్నినిమ్నతారకాది
తేజంబు లితని తేజంబు ననుసరించును; సూత్రంబున మణిగణంబులుంబోలె నితని
యందు నిఖిలభూతంబు లధివసించు; నితనియు నీతనియునకు స్వాభావికరూపంబు;
మఱియు భువనాత్మకంబైన యన్యరూపంబు వినుము. త్రివిధంబు మూర్ధంబును,
గగనంబు నాభియు, సప్తపాతాళంబులు పాదంబులును, సోమసూర్యవైశ్వా
నరులు లోచనంబులును, దిశలు బాహువులును, నోషధులు రోమంబులును,
భూతంబు లింద్రియంబులును, శబ్దాదులు విషయంబులునై పరగు. లోకానుగ్రహ
ర్థంబుగా షడ్వక్త్రంబులును, ద్వాదశభుజంబులును, సప్తాదశలోచనంబులును
నైనశుభరూపం, బిదియు నాబ్రహ్మంబుచేత సంగీకరింపంబడియె. దేవీ! యీ
రూపం బెవ్వరు తలంతురు వారు ధన్యులు, జగన్మాన్యులు, పరమపవిత్రులు.
భూలోకంబున నితనిపదభక్తులగువారు త్రిదశులకు నను వందనీయులు, మనకు
నత్యంతంబు ప్రియు లగుదు; రింక నేతన్మహిమంబు వర్ణించెద నాకర్ణింపుము.

క॥ ఈతనియనుమతి లోక, వ్రాతంబు సృజించుఁ దా స♦నబ్రహ్మలతో
ధాతయుఁ బాలనసేయును, ఖ్యాతిగ నారాయణుండు ♦ కరుణవలిప్పస్. 288

క॥ ప్రాణాదిభేదములతోఁ, బ్రాణులయం దెల్ల నిలిచి ♦ పవమానుండుర్
బూనును జగదుద్ధరణము, నీనందనుశాసనమున ♦ నీరజవదనా! 289

క॥ లోకంబులు భాసిల నా, లోకంబు ఘటించు మిగుల ♦ లోకేశుఁడుర్
బ్రాకటముగ నీకొమరుని, భీకరమగు నాజ్ఞ కాత్మ ♦ బెదరుచు నెపుడున్. 290

క॥ హవ్యంబు లిచ్చు సురలకుఁ, గవ్యముల నొసంగు నెపుడు ♦ గవ్యాదులకున్
హవ్యభుజుండు త్వదాజ్ఞను, భవ్యంబుగఁ గర్తయగుచుఁ♦బాకక్రియకున్. 291

ఆ॥ నీలవేణి! వినుము♦నీకుమారునియాజ్ఞ, మీఱలేక కాదె ♦ మృత్యు వెపుడు
జీవసంఘములను ♦ జెలువొప్ప వసియించు, వ్యాధిపీడనముల ♦ యాతనలను. 292

ఆ॥ జీవకోటి నెపుడు ♦ జీవింపఁజేయును, కార్తికేయునాజ్ఞఁ ♦ గాదె జగము
లఖిలభూతములకు ♦ నాకాశ మవకాశ, మొసఁగు సంతతంబు ♦ బిసరుహాక్షి! 293

క॥ కాలము సృజించు జీవులఁ, గాలంబే సంహరించుఁ; ♦ గాలాధీనం
బోలి సమస్తమ్మును; నీ, కాలము భవదాత్మజునకుఁ ♦ గైవసము జుమీ. 294

క॥ వారిధులు పర్వతంబులు, వారిధరంబులును నదులు ♦ వసుమతి సకలం
బారయఁ దదధీనంబగు, నేరికి లంఘింపఁగూడ ♦ దీతనియాజ్ఞన్.

వ॥ అనిన భవాని యిట్లనియె. 295

క॥ వీనులవిందుగ వినియెద, మానుగ వచియింపు నీకు ♦ మారువిభూతిన్
మానవకోటికి ముక్తిని, దానముగద తద్విభూతిఁ ♦ దలఁచినమాత్రన్. 296

వ॥ అనిన జగదంబకు జగద్గురుం డిట్లనియె. 297

క॥ నానాజగముల కెంతయు, మానుగ నుపకార మిదియు ♦ మానిని! వినుమా
యానందము పొలుపొందఁగ, నేనానివిభూతి నీకుఁ ♦ జెప్పెద నేర్పన్. 298

వ॥ దేవీ! సర్వభూతాత్మకుండును, సర్వలోకాత్మకుండును, సనాతనం బైనసాక్షాత్పరబ్రహ్మంబు నీసుబ్రహ్మణ్యుండయగు; నెద్దియెద్ది సంపత్తేజోబలంబుల నూర్జితంబై చూపట్టు నది యంతయు భవత్సుతవిభూతివిశేషంబ యని యెఱుంగుము; దీపంబు దీపాంతరంబైనచందంబున నేన పుత్త్రభావంబు నొందితి. దీపాంతరమాహాత్మ్యంబున దీపంబుమహిమ వెలుంగునట్లు మదీయమహిమయే మత్పుత్త్రమహిమ యని యెఱుంగు; మతనివిభూతి జగం బెల్లెడ విజృంభించు, నది యెట్లనిన నీతఁ డనంతరుద్రులలోనఁ గాలాగ్నిరుద్రుండును, శంఖచక్రనందకకౌమోదకీధారు లగు విష్ణువులలో నాదివిష్ణుండును, చతుర్మూర్తులలోన వాసుదేవుండును, శస్త్రధరులలోన రాముండును, వృష్ణివంశజులలోన వసుదేవసుతుండును, పాండవులలోన ధనంజయుండును, బ్రజాపతులలోనఁ జతుర్ముఖుండును, మనువులలోన స్వాయంభువమనువును, దేవతలలోన నిందుండును, తేజోవంతులలోన నగ్నియును, పితరులలోన యముండును, బలయుతులలోన నీలుండును, గంధర్వులలోనఁ జిత్రరథుండును, నిధీశులలోన ధనదుండును, దిక్పాలకులలోన నీశానుండును, గజేంద్రంబులలోన నైరావతంబును, దురంగంబులలోన నుచ్చైశ్శ్రవంబును, దరంగిణులలోన భాగీరథియు, రుద్రులలోన శంకరుండును, వసువులలోన వాసవుండును, నాదిత్యులలోన సూర్యుండును, (విష్ణువు) భిషగ్జనులలోన నశ్వినులును, దైత్యులలోనఁ బ్రహ్లాదుండును, సర్పంబులలోన వాసుకియు, మృగంబులలోన మృగేంద్రుండును, విహంగంబులలోన గరుడుండును, బ్రహ్మర్షులలోన వశిష్ఠుండును, దేవఋషులలోన నారదుండును, సర్వవృక్షంబులలోన నశ్వత్థంబును, మానవులలోన భూసురుఁ డితం

డగు. నిజ్జగంబున దేవతిర్యగ్జంతుప్రభృతులందు నెందెందు వీర్యసంపత్కీర్తివిద్యాజ్ఞానాధిక్యం బలరు నది సమస్తం బితనివిభూతిలేశంబగు, నిశ్చయం; బిది సంక్షేపరూపంబునం జెప్పితి; విస్తరించి నుడువ శతకోటివర్షంబులలోన నశక్యంబగు; ప్రసంగవశంబున నింతయు నెఱింగింపం బడియె; నింక నాచే నెఱుంగవలయు నది లోకరక్షణార్థంబుగా నడుగుమని, ప్రసన్నాత్ముం డగుచు నప్పరమేశ్వరుండు కుమారవిభవంబు లోకానుగ్రహార్థంబుగఁ బార్వతి కెఱింగించి యంతఃపురంబున గిరిజాసమేతుండగుచు నిరంతరసౌఖ్యంబుల నలరుచుండె. 299

—* ఆశ్వాసాంతము *—

మ॥ చరణాలంకృతభోగినూపుర! పురా♦శామ్యన్మదధ్వాంతసం
హరణాదిత్యవిభావిభాసుర! సురా♦హ్లాదప్రధానైకబం
ధుర! కారుణ్యసుధారసాకర! కరా♦త్యుగ్రశూలార్చిరు
త్కరహావ్యాయితకుంజరాశర! శర♦ద్ధారాధరాచ్ఛాకృతీ! 300

క॥ సారసభవాదిసురగణ, సారసపర్యాయితాంఘ్రి♦సారస! కరుణా
సారసహిత! నిఖిలాగమ, సార! సకలభక్తహృదయ♦సారసమిత్రా! 301

పృథ్వీవృత్తము.

ధరాధరధనుర్ధరా! ♦ ధరవిదారిముఖ్యోద్ధరా
ధరాధరసుతాధరా♦ధరసుధారసేచ్ఛాధరా!
ధరారిమణినీలకం♦ధర! నతప్రజాపద్ధరా
ధరాధరధురంధరా♦ధరపదస్థగంగాధరా! 302

గద్య.

ఇది శ్రీమ దిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్రసుగుణస్తోత్ర పవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
వెల్లనామార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున సంభవ
కాండంబునందుఁ జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

సంభవకాండము.

పంచమాశ్వాసము.

శ్రీరాజన్మౌళిఖాగళు,
భూరమణమనోరథార్థ♦పూరణవిబుధ
క్ష్మారుహా! వరహీరమణీ,
శ్రీరమణీయామలాంగ! ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

క॥ లోకప్రసిద్ధికరముగ, శ్రీకంఠుం డట్లు చెప్పఁ ♦ జెలువుఁగ దివిష
ల్లోకంబుల నందందును, జోకం గీర్తించి రెల్ల♦సుందరు లతనిన్. 3

వ॥ ఆసమయమున. 4

—* హరినేత్రకమలములం దిద్దరుకన్యక లుదయించుట *—

మ॥ స్మరరాజ్యేందిరలో, యచంచలల♦సత్సౌదామినీవల్లులో,
మరువంపు న్విరిబంతులో, నవసుధా♦మాధుర్యపుంజంబులో,
పరగన్ సానలదీరురత్నములో మే ♦ ల్సింగారపుంబొమ్మలో,
ధరణీమండలి నా విచిత్రతరసౌం♦దర్యంబుఁ జూపట్టుచున్. 5

క॥ పేరమృతవల్లి నా నొక, నారియు,సౌందర్యవల్లి ♦ నా నొకసతియున్
వారిజలోచనులోచన,వారిజములఁబుట్టి రెలమి ♦ వనిత లిరువురున్. 6

క॥ ఆకన్యలశృంగారం, బాకాంతివిలాసవిభ్ర♦మాతిశయంబుల్
లోకత్రయమం దరయఁగ, నేకాంతలయందునైన ♦ నెన్నఁగఁగలదే? 7

క॥ ముద్దుగ మోములసామిని, ముద్దుగఁ గిన్నరులు పాడ ♦ ముచ్చట దనరన్
ముద్దియ లాయిద్దఱు విని, తద్దయు మోహించి మిగులఁ ♦ దత్పరమతులై. 8

చ॥ అతని వరించు వాంఛ వికచాంబుజనేత్రలు కొమ్మ లిర్వురుం
బ్రతిదినము న్దదాకృతిని భావనఁజేయుచుఁ దచ్చరిత్రముల్
శ్రుతియుగపర్వ మొప్ప వినుచున్ సతతంబుఁ దదేకచింతతో
నతనుని శాతసాయకమహానలకీలలఁ గ్రాగుచుం గడున్.

సీ॥ ఆహారనిద్రలు నన్నియు వర్జించి, వస్త్రభూషణముల వాంఛఁ దొలఁగి
స్వర్ణదీతటమున శరవణంబందును, బద్మతటాకంబుపజ్జఁ జేరి
వ్రతశీల లగుచును వరతపోగరిమను, నిత్యంబు నత్యంతనియమ మొప్ప
వల్కలాంబరములు వారక ధరియించి, పొలుపొంద మేనను భూతి నలఁది
మెడను రుద్రాక్షమాలికల్ మెఱయఁదాల్చి, సంతతంబు షడక్షరీజపముఁ దనర
బహుదినమ్ములు భజియింపఁ బరమభక్తి, వారినిష్ఠకుఁ బ్రముదితస్వాంతుఁడగుచు.

వ॥ అమ్మహాసేనుండు మందస్మితవదనారవిందుండగుచు నయ్యిందువదనలకుఁ బ్రత్యక్షుంబైనఁ గనుంగొని రోమాంచితదేహ లగుచు నయ్యమృతవల్లీసౌందర్యవల్లులు భవానీకుమారపాదాంబుజంబులకుం బ్రణమిల్లి యంజలి ఘటింపుచుం బార్శ్వంబుల నిలిచి రప్పుడు. 11

క॥ స్వామి కనుంగొని వారలఁ, దామరసదళాక్షులార! దయసేసెద మీ
కామితముఁ దెలుపుఁ డనవుడుఁ, గామిను లిట్లనిరి, దేవ! కరుణాంబునిధీ! 12

క॥ పరమకృపామతి మాకున్, వర మియ్యఁ దలంచితేని వసుమతి మమ్మున్
వరియింపు; నిన్నుఁ బతిగా, నిరతముఁ గోరెదము మదిని నిర్మలచరితా! 13

వ॥ అని ప్రార్థించిన సంతుష్టుండగుచు నమ్మగువలకు సుబ్రహ్మణ్యుం డిట్లనియె. 14

క॥ సమయమగు వేళ మిమ్ములఁ, గమలాయతనేత్రలార! గరిమ వరింతున్
శ్రమ యేల? మీయభీష్టము, క్రమ మొప్ప ఫలించు ననుచుఁ గౌతుక మలరన్.

వ॥ అంత నయ్యమృతవల్లిని దేవలోకంబున నింద్రునకుం బుత్త్రికవై జనింపు మనియును, సౌందర్యవల్లిని భూలోకంబున శివముని కుద్భవంబగు మనియు నాజ్ఞాపించి శివపదంబుఁ దలంచుచుఁ గైలాసంబున కరిగి జననీజనకుల సన్నిధి నలంకరింపుచుఁ దత్పాదపద్మంబులకు నమస్కరించి బద్ధాంజలిపుటుండై నిలిచిన నక్కుమారుని గిరిజాగిరీశులు వేఱువేఱ నాలింగనంబుఁ జేయుచు మూర్ధాఘ్రాణం బొనరించి యంకంబున నిడికొని లాలింపుచు నడుమ నునిచికొని రప్పుడు గణేంద్రు లందరు తదీయసందర్శనంబున మోక్షసామ్రాజ్యసుఖము నొందిరి. 16

తే॥ అల కుమారునితోడను, నంబతోడ, నిష్టగోష్ఠినిఁ జెలువొందు నిందుమౌళి
పరమభక్తినిఁ గనుఁగొని ప్రణుతిఁ జేయ, వారె ధన్యులు పూజ్యులు వసుధలోన.

వ॥ ఇవ్విధంబున శివుండు పార్వతీషణ్ముఖసమేతుండై యుండు సమయంబున. 18

కుమారస్వామి విష్ణుపుత్రికలకు వరంబులొసంగుట.

క॥ హరిముఖసుపర్వగణములు, పరగం గైలాసగిరికి ♦ బంధురగతిచే
సరుదెంచి భక్తిదనరంగ, హరభవనద్వారవాసు♦లగుచుం జిరంబున్. 19

క॥ నందినిం బూజాస్తవములం, బొందుగ సంప్రీతుంజేసి ♦ భూరికృపాబ్ధీ!
యిందుకళాధరుదర్శన,ముం దమకు ఘటింపుమనుచు ♦ ముదమున నతఁడున్. 20

తే॥ జ్ఞాతసమయుండు నగుచును ♦ బ్రీతిదనర, విబుధులను జూచి మీకిది ♦ వేళగాదు
శంభు దర్శింప నుండుఁడు ♦ సమయమైన, విన్నపముఁ జేసి మిమ్ము ♦ సేవింపఁ జేతు.

వ॥ అనిన శైలాదివచనప్రకారంబున బహుకాలంబు కైలాసశైలంబున వసియించి యొక్కనాఁడు దివౌకసులు శాలంకాయనగోత్రునకు విజ్ఞాపనంబుఁ జేసిన.

క॥ చని యంతఃపురమునకున్, ఘనుఁ డానందీశుఁ డీశుఁ ♦ గని నమ్రుండై
వినయమున విన్నవించెను, మనసిజదుర్మదవిభంగ! ♦ మహితశుభాంగా! 23

తే॥ శూరపద్మాసురుని బాధ♦స్రుక్కిమిగుల, విబుధబృందంబు లిందిరా♦విభునితోడఁ
గాచియున్నారు ద్వారంబు ♦ కడ దడవుగ, నిపుడు దేవరదర్శనం ♦ బియ్యఁదగును.

వ॥ అని నందీశ్వరుండు విన్నవించిన విని భగవంతుండగు సాంబుండు కుమారసహితుండు నగుచు దివిజుల సన్నిధికిం దోతేరం దృక్సంజ్ఞ ననుజ్ఞ నొసంగిన. 25

తే॥ నంది వేగంబ నిర్జర♦బృందములను, నిందుశేఖరుసన్నిధి♦యందుఁ జేర్చె
నప్పు డవ్వేల్పు లత్యంత♦హర్ష మలర, నంజలులు చేసి వినయంబు♦రంజిలంగ. 26

వ॥ అవ్యయుండును సర్వజ్ఞుండును, సర్వకర్తయు, సర్వలోకేశ్వరుండును సాంబుండును, సుకుమారుండును, నగు మహాదేవుచరణాంబుజంబులకుం బ్రణమిల్లి యర్ఘ్యపాద్యాదిపూజలను సంస్తవంబులను నతని నభిముఖునిగా నుపాసనఁ జేసిరి. 27

మ॥ కరిచర్మాంబరుసన్నిధానమును వే♦డ్కం జేరి నందీశ్వరుం
డురుభక్తిం గొనియాడె శంకర! హరా! ♦ యోదేవ! సర్వేశ! నీ
చరణాంభోజనమస్క్రియామహిమచే ♦ సత్యంబుగా నేఁడు శ్రీ
ధరవాణీధవముఖ్యనిర్జరవరుల్ ♦ ధన్యాత్ములై రెన్నఁగన్. 28

వ॥ అంత నద్దేవమునివర్యు లందఱు కృతాంజలు లగుచు నంబికావల్లభుం డగు మహాదేవునకు విజ్ఞాపనంబుఁ జేసిరి. 29

ఉ॥ పాలితదేవబృంద! భవ!♦పన్నగభూషణ! యీశ! మే మిఁకం
దాళము శూరపద్మముఖ♦దైత్యులచేతియుపద్రవంబులం;
జాల శ్రమంబు నొందితిమి; ♦ సత్కృపతోడను నీ కుమారుచే
వేలుపుసూడులన్ ధరణి ♦ వేగ జయింపుమి మమ్ముఁ బ్రోవుమీ. 30

నీరేజాప్తుని మిఱ్ఱింగ నెల్లదెసల ♦ న్నిండారుసైన్యాళితోఁ
నారూఢిన్ మునుమున్నుఁగాఁ జనెఁ బదీ♦యాంచత్ప్రతాపం బొగిన్. 49

వ|| మఱియు సేనాపతులష్టోత్తరశతంబును, గణేంద్రులనియుతంబును బరివేష్టించి రా
దేవసేనాని యగుసుబ్రహ్మణ్యునివెనుక వీరబాహుప్రముఖులును, నావెంబడి
హరిపురోగమసురమునిగణంబులు, నాపిమ్మట దేవమునిపత్నులును నడువ నతి
శీఘ్రంబున హేమకూటాఖ్యంబగు నదీప్రాంతంబుఁ జేరి యచ్చట. 50

క|| హరిముఖ్యసురగణంబులు, పరగం గన్గొనిరి క్రౌంచ♦పర్వతమును ద
త్పరిసరమునందు వీక్షించిరి మఱి మాయాపురంబుఁ ♦ జెలువు దలిర్పన్. 51

—* హరునాజ్ఞచేఁ గుమారుఁడు తారకు పురము ముట్టడించుట *—

వ|| ఇట్లు తారకపాలితంబైన యప్పురంబును గని యత్యంత భయభ్రాంతచేతస్కు
లగుచు జగత్పతియైన సుబ్రహ్మణ్యుచెంత నిలిచిరి. 52

క|| ఆసమయంబున వీణా,భాసురకరకమలుఁ డగుచుఁ ♦ బ్రీతిమతో నెం
తే సురముని యాగతుఁడై, యాసేనానికిఁ బ్రణాముఁ ♦ డగుచుం బలికెన్. 53

శా|| పూర్వం బెన్నఁగఁ గ్రౌంచశైల మిది యే♦పున్మీరు దైత్యేంద్రుఁడై
దుర్వారామితఘోరరుద్రుఁ డగుచున్ ♦ దుర్దాంతతం గుంభజుం
డుర్విన్ శాపమొసంగ నిట్లు గిరియై ♦ యుద్రేకముం జూపుఁ ద
ద్గర్వంబుం బరిమార్పు లోకముల కు♦త్సాహంబు వాటిల్లఁగన్. 54

ఉ|| దానిసమీపమందు భయ♦దంబగు పట్టణ మొప్పు శూరప
ద్మానుజుఁడైనతారకుఁ డు♦దంచితవైభవ మొప్ప నందు నెం
తే నివసించు భాసురగ♦తిన్ గజవక్త్రుఁ డతండు రూపునన్
వాని కనేకవాహిను ల♦వార్యపరాక్రమధుర్యతం దగున్. 55

మ|| అరయన్ దుష్టుఁడు దుష్టసంగరుఁడు ని♦ష్టాపూర్తిసంహారకుం
డురుధీరుండు దయావిహీనుఁడు సుప♦ర్వోర్వీసురద్రోహి వే
మరు దర్పోద్ధతి వీఁడు లోకవితతిన్ ♦ బాధించు నీతారకా
సురునిన్ సైన్యయుతంబుగాఁ దునుము వి♦స్ఫూర్జత్ప్రతాపోన్నతిన్. 56

వ|| అని నారదుండు ప్రార్థించినఁ బరమకృపాళుండైన యమ్మహాసేనుండు తార
కాసురసంహారంబునకుం గృతారంభుండై మహావీరుం డగువీరబాహుం జీరి
చతురంగబలంబునం దర్ధసైన్యంబు విభజించి మహాభుజులయిన గణాధ్యక్షుల
నియుతంబును జతురధికపంచాశత్సేనాగ్రణులను నతనికి సహాయంబుగా నిచ్చి
యిట్లనియె. 57

క॥ మించున్ దురితాఢ్యం బయి, క్రౌంచనగేంద్రంబు దీని♦గర్వోన్నతి వా
రించుము మాయాపురి భే,దించుము సైన్యములతోడ ♦ దీరత మెఱయన్. 58

క॥ అన్యాదృశజయమహిమ స,సైన్యంబుగ శూరపద్మ♦సహజన్ము నన
న్మాన్యునిఁ దారకదైత్యుని, జన్యంబున నిగ్రహింపు ♦ సచివయుతముగాన్. 59

చ॥ స్థిరతరభక్తి సన్గొలుచు ♦ సేనలు జువ్వె మురారిముఖ్యని
ర్జరవరు లెల్ల వీరలకు ♦ రాఁ బనియేమి భయం బొకింత యె
వ్వరివలనం దదీయపరి♦పాలనఖేలన నేఁ జెలంగఁగా
స్ఫురదమితప్రతాపగుణ♦శోభితశాత్రవపుంజభంజనా! 60

క॥ లోకమున నెవ్వఁ డైనను, నా కపరాధంబుఁ దా ♦ నొనర్చిన యేనిన్
నా కది భారం బగునే, ప్రాకట మతి నాలకింపు ♦ పలికెద నొకటిన్. 61

క॥ మానుగ మత్పదపద్మ,ధ్యానగరిష్ఠులకుఁ గీడుఁ ♦దలఁచిన వారున్
దానవులేనియు దేవత,లేనియు నుపసంహరింప ♦ నేను సహింతున్. 62

వ॥ అటుగావున వారల శాసింప నా కుచితంబగు; శీఘ్రంబుగ నస్మదనుజ్ఞ నీవు ముందఱ సైన్యసహితంబుగ మహీధరంబుతోడ పురంబు నిరోధింపుము. దుష్టకృత్యులగు దైత్యులతోడఁ గలహంబున కారంభింపుము. నేనును సైన్యంబులతోడ నిదె యరుదెంచెద పదుండని వీరబాహుని ముంగలగా ననిచి యద్దేవసేనావల్లభుండు దానును సకలసేనాసమేతుండై జైత్రయాత్రోత్సుకుండయ్యె నయ్యెడ నిఖిలదివిజులహృదయంబులు నిర్భయంబు లగుచు నుత్సాహభరితంబు లయ్యె. 63

క॥ సురవైరిపట్టణంబుల, నురుగతి ఘోరంబులగుచు ♦ నుత్పాతంబుల్
కరము జనించెను వేనుఱు, పరికింపఁగఁ బ్రాణనాశ♦పర్యంతములై. 64

సీ॥ కలభసన్నిభములై ♦ ఘనఘనాఘనములు, విడువక యత్యంత ♦ వృష్టిగురిసె
శిఖరంబు లెల్లను ♦ శిథిలంబులై కూలెఁ, బ్రాసాదములనుండి ♦ బహుతరముగ
భోగీంద్ర ఘనఫణా♦భోగరంగమునందు, జగతియు నటియించు♦చందమొందె
నాకస్మికంబుగా ♦ నర్చుల ననలుండు, పురములు పల్లెలు ♦ వరుసఁ గాల్చెఁ
బాంసువర్షంబుఁ గురిసె న♦భ్రవ్రజంబు, నంబుదము లేక యుఱుములు♦నతిశయిల్లె
నుల్క లురువడిఁ బడియె స♦ముజ్జ్వలముగఁ, దారకలు రాలె నెల్లెడ♦ధరణియందు.

గీ॥ ధూమకేతువు గనుపట్టె ♦ వ్యోమమునను, జలము లెల్లను క్షోభించె♦సాగరముల
ఫేనిలములుగఁ జూపట్టె♦ ఫేరవములు, సారె సూర్యాభిముఖములై♦ చాలఁ గూసె. 66

క॥ పడియెను దైత్యునిసిడములు, కడుఁ గృకలాసములు నిండ్లఁ♦ గమఠంబు లొగిన్
బొడమెను నిశ్శీర్షంబుఁగఁ, బొడసూపెను మేను లపుడు ♦ ముకురము లందున్. 67

తే॥ నిర్నిమిత్తముగాఁగను ♦ నిఖిలదైత్య, ముఖ్యరథములు పడె నధో♦ముఖములగుచు
నశ్రువులు రాలెఁ గన్నుల♦నశ్వములకుఁ, గాకగృధ్రంబు లెగిరథా♦గ్రములనాడె.

చ॥ నిలిచె నధోముఖంబుగ న♦నేకపబృంద మకారణంబుగా
జలములయందుఁ జూచి రని♦శంబును దానవు లింద్రచాపముల్
బలుమఱు నివ్విధంబున న♦పారముగా బహుదుర్నిమిత్తముల్
వెలయఁగఁ గాంచి గుండియలు ♦ వ్రీలె రాక్షసకోటి కంతటన్. 69

వ॥ అంత నిమిషమాత్రంబున మహాసేను లత్యంతభ్రాంతభుగ్నకుంభీనస లగుచు సింహనాదంబుల దిఙ్ముఖంబులు చెవుడుపఱచుచు మహాస్త్రనామాంకితంబై మాతచందంబునం బ్రోచు నత్తారకాసురుని మాయాపురంబుఁ జుట్టి విడిసి నిరోధించి రప్పుడు. 70

తే॥ శూరపద్మానుజుండగు ♦ తారకుండు, విదితవృత్తాంతుఁ డగుచును ♦ విధివశమున
నెదిరి సేనానితోడను♦గదనవాంఛ, నతిశయింపుచు రోషతా♦మ్రాక్షుఁడగుచు.

—* శివకుమారునిఁ దారకుఁ డెదుర్కొనుట *—

వ॥ అతిత్వరితంబుగా ననేకపవనజవనతురంగసమన్వితంబును, రణజయకరణచణచంక్రమణనినదభయదంబును, విచిత్రకేతనవిరాజితంబును, వివిధశస్త్రాస్త్రభరితంబును, విజయప్రదంబు నగు కనకమయరథం బధిరోహించి యాయుధసమేతంబులగు యోధవ్రాతంబులును, గర్జితనినదభర్జితాంబుదవ్రజంబులగు గజంబులును, ఖరఖురసముద్ధూతసమిద్ధరాపరాగపరాగతగగనరంగంబులగు కనకమయతురంగంబులును, రథికహృదయాభినందనంబులగు స్యందనంబులును, నతులతరదోర్బలంబులగు కాల్బలంబులును, వెంట నరుదేర వెడలె; నప్పు డప్పురంబంతట సన్నాహబోధకంబులై పటహభేరికానిస్సాణకాహళతిమిళాడిండిమధ్వను లెసంగ నంత రోషభీషణవేషంబుల జిగీషు లగుచు నశేష వీరులును బురద్వారంబు నిర్గమించి సైన్యంబులతోఁ బావకంబునం బడు పతంగంబులుం బోలెఁ జూపట్టె; నత్తరి వీరబాహుప్రేరితంబై భువనరక్షణదక్షంబులగు నవ్వీరబాహుబలంబులు తారకబలసముద్రంబునందు నదులం బోలెఁ జూపట్టియు నన్యోన్యంబు సముద్ధతబలసమిద్ధంబగుచు యుద్ధంబునకుం దొడంగె; నయ్యవసరంబునఁ బదాతి పదాతియు, సాది సాదియు, గజాధిరూఢుండు గజాధిరూఢుండును, రథికుండు రథికుండును, నొండొరులం దలఁపడి భిండివాలంబులం జెండియుఁ జక్రంబులం జక్కడంచియు, శూలంబులం బొడిచియు, ముద్గరంబుల నడచియు, ముసలంబుల మోదియుఁ, గరవాలంబుల నఱికియుఁ, గుఠారమ్ములఁ గుమ్మియుఁ, గుంతమ్ములం జిమ్మియు, శరంబు నాటించియు, నిత్తెఱంగునఁ బరస్పర

విజయాభ్యుదయంబులం బొదలుచు మూర్తీభవించిన వీరరసంబుల విధంబున విజృంభింపుచు విలయసమయవిస్ఫూర్జద్ఘనాఘనంబులచాడ్పున సింహనాదంబు లొనర్చుచుం బ్రళయకాలాగ్నులభంగిఁ గనుఁగొనల విస్ఫులింగంబులు గురియుచు విడివడిన మత్తమాతంగంబులకరణి నొండొండుఁ గదియు కొండలవడువునఁ, గొదమసింగంబులపోలిక, గబ్బిబెబ్బులులనిబ్బరంబున, సముద్రతరంగంబులతెఱంగునఁ, గదిసి యనివార్యభుజాశౌర్యంబులను, నహార్యనిభంబులై పోలివోని ధైర్యంబులను బిఱుదివియక నిశ్చలంబగు చలంబుల నూల్కొలుపుచు ఘోరంబుగాఁ బోరునెడ, శకలితరథాంగంబులగు శతాంగంబులును, దుండంబులు ఖండితంబు లయిన ఘీంకృతు లడర బిఱబిఱం దిరిగిపడు వేదండంబులును, బూర్వపదంబులు విదళితంబులయిన ముందఱికి మ్రొగ్గిలి నేలం గూలు తురంగంబులును, మఱియు వసంతసమయపలాశభూరుహంబులుంబోలె నానాయుధఘాతంబుల రక్తసిక్తాంగులగు రథగజాశ్వారోహకులును, రథగజతురంగంబుల నిరికికొని శిరంబులుఁ గరంబులు నురంబులుఁ దుత్తునియలై పడు కాల్బలంబులం జూపట్టి, యెచ్చటఁ జూచినం దెగిపడినతలలగుట్టలును, విఖండితంబులయిన కరంబులతిట్టలును, మాంసంపుకొండలునుం, గ్రొవ్వులరాసులును, రుధిరప్రవాహంబులును, విఱిగిపడినసిడంబులును విధ్వస్తంబులగు నాతపత్రంబులును, విగళితంబులయిన భూషణంబులును, విదారితంబులయిన శరాసారంబులును, విచ్ఛిన్నంబులగు నారాచంబులును, విభిన్నంబులగు కవచంబులునుం గలిగి, ఢాకినీశాకినీభూతబేతాళంబు లట్టహాసంబు లొనర్చుచు నటింప, రక్తమేదోమాంసంబులు గ్రాసంబులుగఁ గొనుచు శరపరంపరలుగా ముసరు కాకగృధ్రవిసరంబులును ఫేరవప్రసరంబులును గలిగి, యత్యంతఘోరంబై యప్రతిద్వంద్వంబగుచు సమరంబు తుములంబయ్యె నట్టియెడ. 72

క॥ ఓటమి గెలుపునులేకయ, సాటిగ నన్యోన్య ముభయ♦సైన్యము లటులన్
బాటించెను విక్రమములు, మేటిగ ఖేచరగణంబు ♦ మెచ్చఁగ నింగిన్. 73

క॥ తురగఖురాంచలధుతమై, పరగరథోద్ధూతమగుచు ♦ భానునిఁ గప్పెన్
ధరణిపరాగావళి వే,మరు లోకం బంధకార ♦ మగ్నముగాఁగన్. 74

క॥ తేరులు జఱపిరి సంగర,ధారుణి వేమాఱు♦మ్రోయు దారుణచాప
జ్యారవములు నన్యోన్యం, బారసి రథికాగ్రగణ్యు ♦ లప్పుడు దృఢతన్. 75

క॥ బలశాలు లైనశూరుల,తలల న్వడిఁ దొరుగు రుధిర♦ధారలచేతం
దొలఁగంగఁ బాంసుదుర్దిన, మల భూతగణమ్ము కడపి ♦ రసురులు కడిమిన్. 76

క॥ అసురుల భూతగణాధిపు, లసదృశభుజశౌర్యమెసఁగ ♦ నస్త్రప్రతతిన్
వెసఁ గురియఁగ భయపడి నలు,దెసలకుఁ బాఱెన్ సమస్త ♦ దితిసుతసేనల్. 77

ఉ॥ తారకదైత్యుఁ డంత భుజ♦దర్ప మెలర్ప దిగంతరంబులన్
సారెకుఁ జూఁచుచుండు నిజ♦సైన్యము దైన్యముఁ బాపి యాత్మలో
ధీరత మాన కెంతయు నుఁ♦దీర్ణసమగ్రతరోగ్రరోషని
స్ఫారత మీఱంగాఁ బ్రళయ♦పావకుభంగినిఁ బ్రజ్వరిల్లుచున్. 78

వ॥ శీఘ్రంబు రథంబు డిగ్గి యగ్గజాననుండు దివ్యకుసుమాలంకృతంబును, బద్ధకాంచనపట్టాద్యంబును, ననేకభారవిరచితంబును, నయోమయంబును నగు మహాగదాయుధంబుఁ గేలం గొని సారెకుం ద్రిప్పుచుం బ్రళయఘనాఘననిర్ఘోషభీషణంబులుగా దంతంబులు గీటుచు దష్టాధరోష్ఠుం డగుచు. 79

క॥ భ్రుకుటీవికృతాననుఁడై, ప్రకటగదాహతుల సైన్య♦పతులఁ గలఁచి వా
రక కరిపదఘాతంబుల, నొకవిడి గజశౌర్యుఁ డడఁచె ♦ నొగి భూతతతిన్. 80

వ॥ అట్లు భూతానీకంబు మథింపఁ గనుంగొని. 81

క॥ గణవరులచయం బప్పుడు, రణకోవిదు లగుచు నెదిరి ♦ ప్రావృడ్జలభృ
ద్గణములపోలిక ఘనమార్గణవృష్టిని గురిసి రసుర♦గణనాథుపయిన్. 82

వ॥ అంత గజవక్త్రుండు గదాయుద్ధంబునం దదీయవివిధనారాచంబులు నుగ్గునూచంబులు గావించి కోపావేశంబున గదాఘాతంబున ధరాతలంబు వ్రయ్యలు జేసి భువనంబు లెల్ల బధిరంబుగా సింహనాదం బొనర్చ పేర్చినఁ దాన దానవులకుఁ జలంబు బలంబు దలిర్ప నహర్పతితేజులగు నగ్గణాధిపు లాగ్రహంబున నతుల భుజాగ్రజాగ్రన్నిశితవిశిఖపరంపరలు నిగుడించిన. 83

చ॥ అసురకులేంద్రుఁ డంతఁ బ్రళ♦యాంబుదవర్షముఁ బోని తచ్ఛర
ప్రసరము దోర్గదాహతిని ♦ భగ్నముఁ జేసి రథాశ్వసంఘముల్
వెసఁ బరిమార్చి తుండమున ♦ వీక ననేకపకోటిఁ జుట్టువో
విసరెఁ బయోనిధిం బడఁగ ♦ విక్రమలీలఁ జెలంగ నెంతయున్. 84

వ॥ అంత నగ్గజేంద్రంబులు సముద్రంబు వెలువడి యొక్కచెంతం డాగియుండె నా సమయంబున గజేంద్రంబు నెదిరించుమృగేంద్రంబువిధమున భాసురబలవిజితకేసరి యగువీరకేసరి తారకు నెదిరించి వర్షాగమంబున మేఘంబు గిరీంద్రంబునం గప్పినవిధంబునంబోలె నసంఖ్యాకంబు లగుశరవర్షంబుల ముంచె నప్పు డయ్యిరువురు వృత్రవాసవులచందంబున స్మరశంబరులుంబోలె ఘోరంబుగా బోరుచు. 85

తే॥ జ్యాలతానాదబధిరితా♦శాంతుఁ డగుచు, వీరకేసరి సరిలేని♦బీర మెసఁగ
నిలు నిలుమటంచుఁ బలుకుచు♦నిశితవిశిఖ,సంఘములఁ గప్పెదైత్యుని♦సంగరమున.

వ॥ అంత. 87

క॥ తారకుఁడు వీరకేసరి, వారిదనిభమైన బాణ♦వర్షము వేగన్
వారించి మఱియు విడువక, భూరిశరంబులను గురిసె ♦ భుజగనిభంబుల్. 88

వ॥ ఇట్లు స్వనామాంకితంబులును, స్వర్ణకవచంబులును, శంభుదత్తంబులు నైన శరంబులు గురిసి సింహనాదంబులు సేసిన విని విరోధిగజకేసరి యగు వీరకేసరి భాసురశరాసారంబులఁ దద్భుజార్గళవినిర్గతమార్గణగణంబుల మార్గమధ్యంబున నివారించి కోపోద్దీపితుండై. 89

క॥ కనకమణివిరచితంబగు, దనుజేంద్రుకిరీట మపుడు ♦ దశవిశిఖములన్
దునిమి కరంబుఁ గరంబున, ననువారము దట్టి యట్ట♦హాసముఁ జేసెన్. 90

వ॥ అప్పుడు. 91

క॥ ఇందీవరాళిఝుంకృతి, నందడిల న్విరులవాన ♦ సారెకుఁ గురిసెన్
బృందారకబృందంబు ల,మందానందమున గగన♦మండలమందున్. 92

—* తారకుఁడు కుమారవీరులఁ గలంచుట. *—

తే॥ అసురవిభుఁ డంత రోషతా♦మ్రాక్షుఁడగుచు, దర్పమదరంగభూరిగ♦దానిహతిని
వీరకేసరియురమును ♦ వేగ మోది, బాహు లెత్తుచుఁ గిలకిలా♦ర్భటిని జేసి. 93

తే॥ తద్గదాహతి నాతఁడు ♦ తాపమొంది, పడియె మూర్ఛిల్లి ధరణిపైఁ♦బడుటఁ జూచి
వీరబాహుండు రోషించి ♦ వీరగణము, గొలువ రథ మెక్కి భండన♦క్షోణి నెదిరి.

చ॥ నిలునిలు మోదురాత్మ! రజ♦నీచర! యెచ్చటఁ బోయె దీవు ని
శ్చలముగ నాదుమ్రోలఁ బడి ♦ చాల చిరంతనజీవి వింక ను
జ్జ్వలభుజఖేల న న్నెదిరి ♦ సంగరమందును మేనఁ బ్రాణముల్
గలుగునె నీకు మాను చిర♦కాలము జీవితవాంఛ నాత్మలోన్. 95

క॥ అని పలుకువీరబాహుని, గనుఁగొని గిరి వజ్రిమీఁదఁ ♦ గవిసినయట్లున్
దనుజుం డెదిరిన నపు డిరువురు, మును మధుమాధవులచంద♦మునఁ బోరి రొగిన్.

క॥ పరికింపుచు దివి విద్యా,ధరకిన్నరయక్షసిద్ధతతి ♦ నలుదెస నిం
డె రహిన్ దిక్కోణము ల,ప్సరసలు నిండిరి నితాంత♦సంభ్రమ మొలయన్.

వ॥ మఱియును. 98

మ॥ దివి బృందారకబృంద మాసమర ♦ మెంతేఁ గాంచి హర్షింప న
ద్దివిజారాతి రథాధిరూఢుఁ డగుచున్ ♦ దీప్యద్ధనుర్జ్యాలతా

రవముల్ దిక్కులు నిండ ఘోరశరధా♦రానృష్టులం గప్పె నా
హావరంగంబున వీరబాహుపయి వ♦ర్షాంభోన మదిరింపలెక్. 99

క॥ ఆరీతి శరపరంపర, వారక కవిబుధసమీప♦వారినమట్లన్
దారకుఁడు కురిసెఁ దమ మ,వ్వారిగ దివిఁ గప్పె బాణ ♦ వర్షావృతమై. 100

తే॥ వీరబాహుండు నవ్వుచు ♦ వేగ ధనువుఁ, గేలఁ గొని శూలి కాంచన♦గిరినిఁ బోలె
దునిమెఁ దద్బాణతతిని జ♦తుర్ధశాంబ,కంబుల నుదారహస్తలా♦ఘవము మెఱయ.

వ॥ అప్పుడు. 102

క॥ పరివృతమయ్యెను దుర్దిన, మురుశరశరవృష్టిఁ దొలఁగి ♦ యొప్పె సమస్తం
బరయ బ్రసన్నం బగుచును, సగుణ సుమనోమనోంబు♦జంబులతోడన్. 103

వ॥ అంత నవ్వీరబాహుమహాద్భుతపరాక్రమంబుఁ గని తారకుండు క్రోధావిష్టుం డగుచు ఘంటాచామరమండితంబును, నతిభీషణంబును, జ్వాలామాలాభీలంబును, నిరంతరకుసుమార్చితంబును నగు త్రిశూలంబు లీలామాత్రంబున నేలం గొని జ్వాలామాలికాసమావృతుం డగు కాలాగ్నిం బోలె ద్రిప్పుచుం బ్రయోగించిన దాని నివారింపనేరక వీరబాహుండు విగతసంజ్ఞుండై పడియె; నప్పు డతని సహోదరు లేడ్వురును దారకునిపయిం గదిసి నానావిధాయుధంబులు వఱపిన వారల యాయుధవర్షంబులు గజవక్త్రుండు శుండాదండంబున వారింపుచు మగుడ గదాహతుల నొప్పించిన సకలగణాధ్యక్షులును బలాయనంబు నొంది రంతలోన. 104

తే॥ వీరబాహుండు గతమూర్ఛుఁ♦డై రయమున, బాణవర్షంబుఁ దారకు♦పై నఁగురియ
దనుజవర్యుండు కోపించి♦ధనువుఁ బూనె, శింజినీధ్వని దిశలెల్లఁ♦జెవుడువఱుప. 105

క॥ కరలాఘవంబు మెఱయఁగ, శరముల నణఁగించె వాని ♦ శరవర్షంబుల్
గర మలిగి వీరబాహుఁడు, దురమునఁ దారకుని వెడద♦తూపుల నేసెన్. 106

తే॥ దనుజుఁ డవియెల్ల నడుమన ♦ దునుమఁ జూచి, కినుక రెట్టింప దంతివ♦క్త్రుని నెదిర్చి
యోరి! దానవ! నిలు నిలు ♦ పోరిలోన, ఘోరనారాచములను నీ♦బీర మణఁతు.

వ॥ అని యివ్విధంబున భర్జించు వీరబాహునిఁ గని తారకుండు నగుచు నస్మద్బలంబు నెఱుంగక నిన్ను నీవ కొనియాడెదవు. మున్ను దేవతలకొఱకు సంగరంబున నాతోడఁ బోరు నెడ ననేకాదిత్యసంకాశం బగు విష్ణుచక్రంబును, పాకశాసనుశతకోటియుఁ, బావకుశక్తియు, వైవస్వతు దండంబును, గ్రవ్యాదుఖడ్గంబును, వరుణునిపాశంబును, సమీరణుధ్వజంబును, ధనదునిగదయును, శూలిశూలంబును, బ్రహ్మబ్రహ్మాస్త్రంబును,

మద్బాహువీర్యంబును భగ్నంబులై చిరకాలంబు సురలు పరాజితు లగుట యెఱుంగవే? ఇపుడు నీ యెనమండ్రిసోదరులను, భూతగణంబులం బరిమార్చెద. బలసమేతుండయిన భవద్విభుని మార్కొని జయించెదఁ గనుఁగొనుమని గర్జింపుచు, శుండాదండాగ్రికబళితదిక్కుండలుండును, మదవిహ్వలుండును, దురాసదుండు నగు నత్తారకుని నవక్రవిక్రమోజ్జ్వలద్బాహుండగు వీరబాహుండు హేమపుంఖోజ్జ్వలంబులును, ననలసన్నిభంబులును, నిజనామచిహ్నితంబులునగు నారాచంబులం గప్పినఁ దారకుం డవి యన్నియుఁ బ్రతినారాచంబులం దునిమె. మఱియుం గరలాఘవంబు దనర వీరబాహుఁడు బాణంబు లసంఖ్యంబులు వర్షింప నవియు నద్దానవేంద్రుఁ డుగ్రవిశిఖంబుల నివారించె; నివ్విధంబునం బోరు ఘోరంబయ్యె; నయ్యెడ. 108

ఆ॥ దశసహస్రసంఖ్యఁ ♦ దనరార మఱియును, దానవుండు బాణ♦తతులు గురియఁ
దాదృశంబులయిన ♦ దారుణశరముల, వీరబాహుఁ డవియు♦ వేగఁ దునిమె. 109

వ॥ తారకుం డంత నవ్వీరబాహుకరలాఘవంబునుం గని క్రోధంబునఁ బరయుగాంతకీలియుంబోలె నాగ్నేయాస్త్రంబు శరాసనంబునం గూర్చి ప్రయోగింప నదియు నత్యద్భుతంబుగ జ్వాలాజాలంబులు నిగుడ లోకంబులు గంపింప బ్రహ్మాండకటాహంబు చిటచిటార్భటుల నిండి వ్యాపించినం గనుంగొని దివి దేవగణంబులు కంపించె; వీరబాహుండు నవ్వుచు శీఘ్రంబునఁ బ్రత్యాగ్నేయంబునఁ దత్పావకాస్త్రంబు వారించె; నుష్ణ ముష్ణంబున శమించుట లోకంబున నత్యద్భుతం బిదియు. 110

క॥ ఇల వణఁక నంత గజముఖుఁ, డలరఁగ ధరియించి వారు♦ణాస్త్రము నుఱుముల్
బలు ఘోషింపఁగఁ బ్రావృ, డ్జలదావృతమట్లుఁ జేసె ♦ సకలజగంబుల్. 111

క॥ వారణదైత్యుని సునిశిత, వారుణబాణంబుఁ గాంచి ♦ వారనికినుకన్
వీరుండు వీరబాహుఁడు, వారించెను దాని వేగ ♦ వాయువ్యమునన్. 112

వ॥ అవగ్రహాక్రాంతంబుబోలె నమ్మేఘమండలంబు శీర్ణమయ్యె; నయ్యెడ. 113

క॥ జలధరమండలి విచ్చినఁ, దెలివొందెను దిశలు దివియు ♦ దివిజసమూహం
బలరుల వానలు గురిసెను, బలుమఱు నవ్వీరబాహు♦పై నుత్కలికన్. 114

క॥ తారకుఁడు మఱియు శీఘ్రమ, సౌరాస్త్రము బఱపఁ దాన ♦ సంజనితములై
సూర్యసహస్రము లొకమొగి, నారూఢిఁ దపింపఁ జేసె ♦ నఖిలజగములన్. 115

తే॥ వీరబాహుఁడు గనుఁగొని విజయ♦మెసఁగ, వారుణాస్త్రంబు వఱపిన♦వారిదములు
పరగ జనియించి కప్పెను♦భానుగణముఁ, దారకుం డంత నిజభుజా♦దర్పమొప్ప. 116

క॥ సోమాస్త్రంబును బఱపిన, సోమాస్త్రంబున హరించె • సురుచిరశౌర్యో
ద్దాముండు వీరబాహుఁడు, ప్రేమ న్వీక్షింప దివిజ•బృందములు దివిన్. 117

వ॥ మఱియు నైంద్రం బైంద్రంబున, యామ్యంబు యామ్యంబున, నైఋత్యంబు
నైఋత్యంబున వీరబాహుండు వారించె; నప్పుడు. 118

క॥ సురరిపుఁ డప్రతిహతమయి, పరగెడు బ్రహ్మాస్త్ర మేయఁ • బటుగతి, నది యం
బరమునకు నెగసె జగముల, నురువడి నిశ్శేషముగను•నొనరించుక్రియన్. 119

క॥ నిరుపమమగు నయ్యస్త్రము, కరలాఘవమొప్పఁ దునిమెఁ • గదనంబున భా
సురమగు నయ్యస్త్రంబునఁ, బరదర్పహరుండు వీర•బాహుఁడు కడిమిన్. 120

వ॥ వెండియుం దారకుండు సర్వశత్రునిబర్హణంబైన నారాయణాస్త్రంబుం బ్రయో
గించిన వీరబాహుండు నారాయణాస్త్రంబున నివారించె; నంత నతనివిక్రమంబుఁ
గని దనుజుండు మాయాబలంబునఁ గ్రోధతరదృష్టిమార్గనిరోధకంబుగ జగంబంత
యును నంధకారమగ్నంబుఁ జేయుచు బహురూపంబులతోడ బహువిధదివ్యా
స్త్రంబులు ప్రయోగించిన వీరబాహుం డాయోధనంబున వివిధరిపుమర్దనమైన
వీరభద్రాస్త్రంబు విడువఁ దద్దయుఁ దద్దర్శనమాత్రంబున నవియు విధ్వస్తంబు
లయ్యె; మఱియు మాయావియైన తారకుండు దర్పంబు సడలక చలంబునఁ
బోరుచు రణాగ్రంబున శరపరంపరలు గురియుచు యుద్ధంబు సేయువాడుం
బోలె వీరబాహుని మాయామోహితుం జేసి నిమిషమాత్రంబున మూషకం
బై క్రౌంచబిలంబు సొచ్చిన. 121

ఆ॥ విరిగిపోయినట్టి• విమతునిమర్దింప, ధర్మపథముగాదు • ధరణి ననుచు
వీరబాహుఁ డంత •వైరభద్రం బుప,సంహరించి దనుజు•జాడ నరిగె. 122

—* తారకుఁడు మాయచే వీరుల మోసగించుట. *—

వ॥ అంత ఘోరంబును, మహారౌరవసన్నిభంబును, దుర్నిరీక్ష్యంబునైన యప్పర్వ
తబిలంబు సొచ్చె; నంత క్రౌంచంబును దారకనిదేశంబున. 123

క॥ మాయావియగుచు బహుతర,మాయలు వన్నుచు మహాత•మఃపూరితమై
యేయెడఁ జోరమార్గంబులు, సేయుచు నిర్గమనపథముఁ•జెంగటఁ గప్పెన్. 124

వ॥ వీరబాహుం డమ్మార్గంబులఁ బోయిపోయి తారకునిం గానక చిరకాలంబు
చింతాక్రాంతుం డగుచు. 125

క॥ నావంటివాని కకటా, యీవిధమున గాసిఁజేయు • నీగిరిబిలముల్
భూవలయంబున నున్నం, గావింపఁ దైవహతుఁడుఁగాఁగ • క్షణమాత్రమునన్. 126

క॥ ఆహా! నా కెన్నం డిటు, మోహము వాటిలదు స్వప్నమో ♦ మఱి భ్రమయో
యోహో! మునువలెఁ గా దీ, బాహుస్ఫూర్తియును ధనువు ♦ బాణము లిపుడున్.

క॥ మార్గములు గప్పి నెల్లెడ, మార్గణముల నొంచు నెట్లు ♦ మత్పరిపంథిన్
దుర్గమ మిది యని మదిని న, నర్గళమోహంబు నొంది ♦ యవ్వీరుండున్. 128

వ॥ అంత నతని నన్వేషింపుచు వీరకంఠీరవాదులను గణవరులును, చతుఃపంచాశ
త్ప్రధానులును దద్బిలంబు సొచ్చిరి; ప్రవేశమాత్రంబున వారలను మోహ
భ్రాంతులం జేసి యద్దానవాధముండు నిరోధించె నందు. 129

క॥ పరిమోహితులగు వారల, నరసి జయం బబ్బె ననుచు ♦ హర్షముతోడన్
గిరిబిలము వెడలి తారకుఁ, డురుతరశౌర్యంబు మీఱ ♦ నుద్ధతలీలన్. 130

క॥ అరదంబు నెక్కి ధనువును, శరములు సంధించి కేల ♦ సన్నద్ధుండై
పరిమార్చె భూతగణముల, వరుస న్నిశ్శంకుఁ డగుచు ♦ వారని కడిమిన్. 131

వ॥ అప్పుడా సేనాని సైన్యంబు లనాయకంబులయ్యును ధైర్యం బవలంబించి నానా
ప్రహరణంబులం బ్రహరింపుచు, శిలల ఱువ్వుచు, వృక్షంబులఁ జెండుచుఁ బర్వతం
బులపయిం ద్రోయుచుం బోవఁ దారకుం డొక్కరుండ యనేక సేనలమీఁదం దలఁ
పడి రణకోవిదుండై మహాక్రోధంబునఁ దద్విశిఖశిలాతరుభూధరంబుల నన్నింటి
నిం దుమురుం జేయుచు సరోజషండమండితంబగు కాసారంబును మదగజేం
ద్రంబువోలెఁ గుమారసైన్యంబులం గలంచె. 132

శా॥ అంతన్ భూతగణంబు భగ్నమగుచున్ ♦ హాహాప్రఘోషంబు ల
త్యంతం బొప్ప నొకండు బోవు పథముం ♦ బ్రాప్తించ కన్యుండు వి
భ్రాంతిం బొంది యథాయథంబుగఁ జనెన్ ♦ బ్రహ్మాదిగీర్వాణులున్
వంతం బొందుచుఁ బాఱి రందఱును బ్రాణత్రాణపారీణులై. 133

క॥ కనుఁగొని యాయుద్ధంబును, మునివర్యుఁడు నారదుండు ♦ మోదముతోడన్
ఘనకార్యనిధిని గుహునిం, గని యావృత్తాంత మెల్లఁ ♦ గడు వినుపించెన్. 134

తే॥ దేవ! వినవయ్య! యిప్పుడు ♦ తేజ మెసఁగ, వీరబాహుండు మొదలైన ♦ వీరవరులు
భీషణంబగు క్రౌంచాద్రి ♦ బిలముఁ జొచ్చి, మగుడి రారైరి దైత్యుని ♦ మాయ యేమొ.

క॥ జీవించియుందురో మఱి, యేవిధమున నున్నవారొ ♦ యెఱుఁగము సేనల్
లావువిడి దెసలఁ బాఱెను, దేవతలకు భయము మదిని ♦ ద్విగుణంబయ్యెన్. 136

క॥ తూలింపు మీ మహాపదఁ, బాలింపుమి దివిజపఙ్క్తి ♦ భక్తశరణ్యా!
యాలింపుము నావచనం, బాలస్యం బేల యనుడు ♦ నమ్మునిపలుకుల్. 137

వ॥ ఆకర్ణించి సుబ్రహ్మణ్యుండు క్రోధరూక్షేక్షణుం డగుచు నిట్లనియె. 138

సీ॥ బలుమాటతోత్కలు [illegible] ♦ [illegible] బ్బ్సన నిపుడే
తోలఁగింతు దివిజులను, [illegible] బుసరితిరణ. 13[illegible]

తే॥ జగతిలో [illegible] ♦ [illegible] హానియుఁ♦గల్గుటెట్టు
[illegible] ♦ [illegible] ♦ నెంచఁగలఁడె

మ॥ విను మోహాంబున [illegible] ♦ ద్వే[illegible] ధ [illegible]
దనకుం ద్వేష యతిం[illegible] ♦ [illegible]
సిన దూ[illegible] ♦ [illegible]
ల్ల నిలిం[illegible] శ్వరుఁ [illegible]. 141

వ॥ మఱియు [illegible] హితులైన
వి[illegible] దారకుని
రణంబున [illegible]; [illegible] సింహావక్త్రాదిసకల
[illegible] నని పలికి విజృం
భింపుచు. 142

—* శివకుమారుఁడు తారకు [illegible] నుట *—

క॥ సారథినిఁ బిలిచి శీఘ్రము, తే [illegible] ♦ [illegible] నీ
సారథ్యకౌశలం బన, నా రాజు[illegible] ♦ [illegible]. 143

వ॥ అప్పు డప్పవమానుఁడు జననాథోక్తి[illegible] విభాసితంబును
సంకురితమనోరథంబు నగురథం బతిత్వరితగతిం [illegible]. నప్పుడు దేవదుందు
భులు శంఖశృంగనిస్సాణముఖజనితనినదమ్రాణంబులు మ్రోసె, సుపర్వులును
మునులును జయజయశబ్దంబులం గీర్తించిరి. వందిమాగధవైతాళికులు కైవారం
బులు సేసిరి. 144

సీ॥ అఖిలయోధసముత్క♦రాట్టహాసార్భటుల్ ♦ కదనోగ్రవీరహుంకారములును
బంధురసైంధవ♦ప్రకరహేషాధ్వనుల్, ♦ కరిఘటాఘీంకృతి♦బృంహితములు
నిస్తులరథబృంద♦నేమిస్వనంబులు, ♦ గురుశరాసనశింజనీ♦ఘోషములును
బటుకేతనాంబర♦పటపటాత్కారముల్, ♦ బ్రహ్మాండభాండముల్♦పరగ నిండి
మందరాచలనిర్మథ్య♦మానజలధి, జనితకల్లోలనినదభీ♦షణము లగుచు
నమరసేనానిసేన లా♦యసురసేనఁ, గదిసె నుద్ధతి నుదధి ♦ నుదధివోలె. 145

క॥ అడఁతుఁ బొడుతు నిలునిలు మొ,క్కఁడఁ జనియెద వను విరోధి♦గర్వోక్తుల నొ
క్కఁడొకఁ డెదిఁగి ప్రతివీరులు,కడురయమునఁ దుములముగను♦గావించి రనిన్ 146

వ॥ అప్పు డయ్యుభయసైన్యంబుల సమరసంరంభశుంభత్కోలాహలంబులు ప్రళ
యసమయసముజ్జృంభమాణాంభోధరనిర్ఘోషంబులుంబోలె విజృంభింపం బ్రి

చండవాతప్రేరితపూర్వాపరపారావారతరంగసంఘుంబులువోలె పరస్పర సంఘర్షణంబు లన్యోన్యజయంబుఁ గాంచి నంత నబ్బలంబులం గని తారకుండు పార్శ్వవర్తియగు దూతకరంబు వట్టి యిట్లనియె. 147

శా॥ నానారత్నవిచిత్రితం బగుచు స్వ♦ర్ణక్ష్మాధరంబో యనన్
సేనాంభోనిధినౌకయో యనఁ గడుం ♦ జెన్నొందు నీ తేరుపై
భానువ్రాతసమాన తేజుఁ డగుచున్ ♦ భాసిల్లువీఁ డెవ్వఁడో?
వీనిం జూచినచో యుగాంతదహనున్ ♦ వీక్షించున ట్లయ్యెడిన్. 148

చ॥ అనవుడు దూత యిట్లనియె ♦ నంజలిఁ జేయుచు దేవ! చెప్పెదన్
వినుము శివాత్మజుం డితఁడు ♦ విశ్రుతశౌర్యుఁడు బాహులేయుఁ డ
త్యనుపమలీలఁ బ్రోచు జగ ♦ మంతయు; నీశ్వరుకంటె మేటియై
కనఁబడు భూరిధైర్యమునఁ ♦ గార్ముకవిద్యను సత్యసంపదన్. 149

వ॥ మఱియుఁ గందర్పకోటిసమానసౌందర్యుండును, సకలగుణగణాలంకృతుండును నగు నితని మోప్రల సమరంబున స్మరపురగరళదక్షదండధరసంహారుండగు హరుం డైనను నిలువంజాలం డనినచో నితరులఁ జెప్పనేల? దీపంబువలన నుత్పన్నం బగుదీపంబుబోలె సర్వసుపర్వరక్షకుండగు చంద్రసదృశుం గుమారుం గన్నచంద్రార్ధధరుండు ధన్యుండు. 150

క॥ అని పలుకుదూతవచనము, విని యంత సురాంతకుండు ♦ వేగమ సూతుం
గని జగదీశ్వరుఁడగు శివతనయుఁడు కోట్యర్కదీప్తి♦దనరఁగ నెదురన్. 151

క॥ తేరుపయి విరాజిల్లెడు, నారయ నారథము బఱపు ♦ మభిముఖ మొప్పన్
ధీరత నే నొకవాక్యం, బారూఢి వచింపవలయు ♦ నాతనితోడన్. 152

వ॥ అనిన సారథి మనోవేగంబులగు రథతురంగంబులం దరిమిన శీఘ్రంబ తారకుండు సుబ్రహ్మణ్యాంతికంబుఁ జేర నరిగి కోటిసూర్యప్రకాశుండును, గోటిశీతాంశుశీతలుండును, గోటికందర్పలావణ్యుండును, బ్రసన్నవద్వదనాంభోజుండును, నష్టాదశలోచనుండును, ద్వాదశభుజుండును, ద్వాదశాయుధాలంకృతుండును నగు కుమారునిఁ గని నిమిషమాత్రంబు మోహపరవశుండై సర్వంబును మఱచి యూరకుండి కొండొకసేపునకు మనంబున నూలుకొలిపి యతని కిట్లనియె. 153

తే॥ భువనపతివైననీవంటి♦పుత్త్రుఁబడసి, సాంబునకుఁబుత్త్రవత్త్వంబు♦సార్థమయ్యె
స్వామి! నావాక్య మొక్కటిఁ♦జక్క వినుము,వినియునీ వేమిచేసిన♦విహితమగును.

క॥ జగతి సురాసురతతులకుఁ, బగయు స్వతస్సిద్ధ మిదియుఁ ♦ బరిహరణీయం
బగునే? వైరుల మేముం, దెగ మమరులు దెగుదు రాది♦దేవునసుజ్ఞన్. 155

క॥ శివుఁ డెట్ల యట్ల నీవును, భువనాధిప ! దేవ! మాకుఁ♦బూజ్యుఁడ వెన్నన్
బవరముఁ జేయఁగ నగునే, యవనీస్థలి మీకు నస్మ♦దాదులతోడన్. 156

తే॥ హరిముఖామరు లెదిరింప♦నగును నన్ను, వారి నేనును గారింప♦వచ్చు మిగుల
నీవు సాక్షాత్పరబ్రహ్మ♦మీశ్వరుండ, వెటుల నెదిరింతు నీతోడ♦ నేను బోర.

క॥ అనిన విని నవ్వి హరసుతుఁ, డనియెం దారకుఁడ వగుచు ♦ నసురుల కెల్లం
జనుదెంచితి వధికుఁడవై, మనమున భయ మొంద నేల♦మముఁ గని యిపుడున్.

వ॥ నీనామం బెయ్యది యిట కేమినిమిత్తం బరుదెంచితి వెఱింగింపుము. 159

చ॥ అనవుడు దానవుం డనియె ♦ నాగుహుతోడను బేరు తారకుం,
డనుజుఁడ శూరపద్మునకు, ♦ నాహవమందును యుష్మదాదులం
దనకు నెదిర్చి పోరుటకు♦ ధర్మముగా దనవుండుఁ బార్వతీ
తనయుఁడు విస్ఫురత్ఫణితి♦ దైత్యకులాగ్రణితోడ నిట్లనున్. 160

చ॥ సతతముఁ దేజరిల్లు నిజ♦శక్తులచేత జగంబు లేలుచున్
బతి యగుచుండ నీభువన♦పఙ్క్తికి శంకరుఁ డీశ్వరుండు శా
శ్వతముగ నట్లు లోకములు♦సత్కృప పాలనసేయకున్నచో
నతనికి నెట్లుచెల్లు శ్రుతు♦లందును నీశ్వరనామ మెంతయున్? 161

తే॥ భువనముల కెల్ల నేతయై♦పొరలకుండ, నీశ్వరుం డాజ్ఞ గావించె♦నిదియుఁ జేయుఁ
డిదియుఁ జేయకుఁ డని కర్మ♦మెల్లరకును, విధినిషేధాత్మకంబుగ♦వెలయు నాది.

వ॥ అదిగావున నతని యాజ్ఞ సురాసురులకు నలంఘ్యం బగుచుండు. 163

క॥ దుష్టుఁడు నిషేధవర్తియు, శిష్టుఁడు విధివర్తి తలఁపఁ ♦ జెప్పెడిదేమీ
దుష్టులు నిగ్రహయోగ్యులు, శిష్టు లనుగ్రహమునకు వంచింపఁగ నర్హుల్. 164

క॥ ధూర్తులు మీరలు దుష్పథ,వర్తనులు దయారహితులు ♦ వసుమతి నిష్టా
పూర్తి వినిందకు లత్యం,తార్తిప్రదు లెన్న మీరు ♦ ప్రాణుల కెపుడున్. 165

క॥ జగము చరాచరమయ మిది, యగు నంగం బీశ్వరునకు ♦ నంగియు నీశుం
డగుఁగావున నెవ్వారికి, జగతి ననిష్టంబుఁ జేయఁ ♦ జను నెలవంబున్? 166

వ॥ అట్లు ప్రాణుల కనిష్టం బాచరించినయతం డాశివానిష్టకరుండు నిజంబు. 167

క॥ హరిముఖసురల నిజాజ్ఞా,పరిపాలకులం గరంబుఁ ♦ బరిపాలింపం
బరిమార్ప భవాదృశులను, బరఁగ నియోగించెఁ దండ్రి♦భర్గుఁడు నన్నున్. 168

క॥ చతురంగబలముతోడను, జతురత నిను మార్కొనంగఁ ♦ జయ్యనఁ జనుదెం
చితి బాలుండని నన్నవ,మతిఁ జేయక నిలుము కదన♦మండలిఁ గినుకన్. 16

తే॥ శీఘ్రమీవృత్త మంతయుఁ ♦ జెప్పి పనుపు, జ్యేష్ఠులకు నీవు బహుతర ♦ సేనలొప్ప
వారు ప్రాకారదుర్గముల్ ♦ వరుస పాల, నం బొనర్తురు యుద్ధస ♦ న్నాహ మలర.

తే॥ పడితి వెంతయు నాదృష్టి ♦ పథమునందు, నింక యెటువోయె దక్షిలలో ♦ కేశునొద్ద
నమరు లార్తులై మొఱపెట్టి ♦ రందువలన, దుష్టమగునీకులంబెల్లఁ ♦ ద్రుంతునిపుడు.

క॥ అనిన సేనానివచనంబు లాకర్ణించి రోషంబున దష్టాధరుండును, కుటిలభ్రూ
కుటినటనదుర్నిరీక్షకుండును, నగుచు నిట్టూర్పు లడరఁ దారకుం డిట్లనియె. 172

—* తారకుఁడు కుమారుతో బీరములాడుట *—

ఉ॥ బాలుఁడ వేమెఱుంగుదువు ♦ భండనమందును నిల్వనేర్తువే?
యేల ప్రతిజ్ఞ మాయెడల? ♦ నేము బలాఢ్యుల, మాహవక్రియా
శాలుర, ముగ్రశౌర్యుల మె ♦ సంగును మా కిల క్రూరకృత్య మిం
తేల నిషేధ; మెల్ల విధి ♦ యీశ్వరునాజ్ఞను దైత్యకోటికిన్. 173

క॥ కావున విగుణంబైనను, భావింప స్వధర్మ మొప్పుఁ ♦ బరధర్మము శో
భావహమయ్యును జనులకు, సేవింప ననర్థమగును ♦ సిద్ధము జగతిన్. 174

వ॥ పూర్వమున నస్మదీయులగు దానవుల ననేకుల సంగరాంగణంబునం జెనకియు,
మద్భుజాబలంబునం బరాజితులై దిక్పాలకు లందఱుఁ బఱచి; రింద్రుండును మ
ద్బాణనిర్భిన్నకులిశుం డగుచుఁ బలాయితుండయ్యె; బ్రహ్మయును బ్రహ్మా
స్త్రంబు భగ్నంబై నిర్జితుం డయ్యె; నిదియంతయు నట్లుండనిమ్ము. 175

మ॥ ప్రియభక్తిం గడుఁ బూజచేసి హరుచేఁ ♦ బెంపొందఁ గైకొన్న య
క్షయధామోజ్జ్వల మా సుదర్శనము సం ♦ గ్రామంబున న్నాపయిన్
జయకాంక్షన్ మధువైరి వైవ మదుర ♦ స్సంఘట్టనం గుంఠితం
బయి భూమింబడఁ దాల్చితే నదియుఁ బ్రో ♦ ద్యత్కంఠనిష్కంబుగన్. 176

క॥ ఐరావతాదివారణ, వారంబు చలించె దిశల ♦ వారక యస్మ
ద్దారుణశుండాదండవి, దారితమస్తకము లగుచుఁ ♦ దద్దయుఁ బోరిన్. 177

క॥ వరశౌర్యులు గణవర్యులు, పరగఁ ద్వదనుజులును వీర ♦ బాహుప్రముఖుల్
పరమోహితులై రందఱు, గురుదర్పముమాని క్రౌంచ ♦ కుధరబిలమునన్. 178

వ॥ మఱియు దివిజసైన్యంబు లనేకసహస్రంబులు మచ్ఛరాహతి కోర్వఁజాలక
విముక్తకేశు లగుచు దిగంతంబులకుం బఱచిరి. ఇది యెఱింగి సమరంబునకు
రాఁదగునె ? పదియారువత్సరంబులపర్యంతంబు నెవ్వండును సంగ్రామంబున
కర్హుండు గాఁడు గావున నీయందు నాకు వైరంబు లేదు. కార్యంబు లెఱుంగని
బాలుండవు. సుఖంబుగఁ దలిదండ్రులదండ నుండు పొమ్ము శీఘ్రంబున. 179

క॥ అని శోకింపఁ [illegible] [illegible] [illegible] యుండు క్రోధం
బున జలితాధ[illegible], [illegible] [illegible] సెలంగన్. 180

ఉ॥ పోమెద, [illegible], [illegible], [illegible], [illegible]
లా యిట[illegible] [illegible]! [illegible] [illegible] [illegible] [illegible]
వేయువిధంబులన్ [illegible] ♦ [illegible] [illegible] [illegible] [illegible] మో
హా! యిటి [illegible] ♦ [illegible] [illegible] [illegible]మా! 181

మ॥ హరిచక్రంబును [illegible] [illegible] [illegible] ♦ [illegible] బు [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] ♦ [illegible] [illegible]
[illegible] మున్ను [illegible] ♦ [illegible]
బరిభూతంబగుదాని [illegible] ♦ [illegible] [illegible]. 182

వ॥ మఱియు నా [illegible] [illegible] [illegible] [illegible] రణాజిష్ణుండగు
విష్ణుచేతం [illegible] [illegible] [illegible] [illegible]బన్యెఁ; బూర్వ మొక్క
గణముఖ్యు [illegible] [illegible] [illegible]; [illegible] [illegible]బు [illegible]బు నుద్దేశించి
రణమధ్యంబున [illegible] [illegible] [illegible] గుంతతోరంబయ్యె.
నీదృశంబగు సుదర్శనంబు [illegible] [illegible] [illegible] నిమ్మం బగుట
యిదియు నరిదియగు వరాక్రమంబుగా [illegible]; [illegible] వికతమాన
మానసుండవగు నిన్ను నిమిషమాత్రంబున [illegible]యుండనగుచుఁ గృతాంతని
శాంతాతిథిం జేసెద నని పలికిన విని. 183

మ॥ దనుజేంద్రుం డతిరోషమొప్పఁగ సముద్యత్ప్రౌఢిఁ గోదండముం
గొని మౌర్వీనినదంబు నిండ దిశలన్ ♦ ఘోరాస్త్రముల్ సంగరం
బున వర్షించెను స్వాతిశుక్రజనితాం♦భోదంబులట్లుల్, గలం
గెను వార్ధుల్ భువి కంపమొందెఁ గడు నిం♦గిన్ రాలె నుల్కావళుల్. 184

శా॥ స్కందుం డంత మహోగ్రలీల ధనువున్ ♦ సంధించి జ్యాఘోష మిం
పొందం దచ్ఛరవృష్టిఁ జక్కఁ జెఁచె న♦త్యుగ్రంబక శ్రేణి కి
న్కం దైత్యేంద్రుఁడు కాలసర్పనిభముల్ ♦ నారాచముల్ నించె నా
యిందూత్తంసతనూజుమీఁద మఱి తా♦నంతే భుజాప్రౌఢిమన్. 185

వ॥ కుమారుండును దన్మార్గణాసారంబు సాయకసహస్రసంఖ్యల నివారించె. మఱి
యుఁ దారకుండు నిజనామచిహ్నితంబగు బాణదశకంబు నాటించిన శరజ
న్ముండు నవ్వుచు లీలామాత్రంబున నవియు నివారించె. 186

ఉ॥ తారకుఁ డంత కోపసము♦దగ్రత సారథిఁ జూచి పల్కె నే
పారఁగ శంభుసూను సమ♦రావనిఁ జేర్చి మదం బణంచెదన్

సారెకుఁ ద్రిప్పు సవ్య మప♦సవ్యముగాఁగ రథోత్తమంబు సం
ప్రేరితసైంధవప్రతతి ♦ పెంపు రహింప రణాంగణంబునన్. 187

వ॥ అనిన విని సారథి నిజసారథ్యంబుఁ బ్రకటింపుచు రథాశ్వంబుల సవ్యాపసవ్యం
బులం దోల నతిసంభ్రమంబున. 188

తే॥ దివిజసేనాని ♦ పవనునిదిక్కుఁ జూచి, పఱపుము రథంబు మండల♦సరణి ననుడు
నతఁడు దోలెను బ్రహ్మాండ♦మంతయవియు, ఘనమనోజవపటుతురం♦గములఁ బూని.

క॥ సవ్యంబరిగిన నది యప, సవ్యం బపసవ్య మరుగ ♦ సవ్యము గాఁగన్
భవ్యముగఁ ద్రిప్పి రిరువురు, దివ్యప్రౌఢిమఁ గుమార ♦ దితిజుల తేరుల్. 190

తే॥ సిద్ధగంధర్వకిన్నర♦శ్రేణి దివిని, గప్పి రాహవలోకనో♦త్కంఠతోడ
సూనవర్షంబు వర్షించె ♦ సురగణంబు, శంభునందనుమీఁద స♦సంభ్రమముగ. 191

—* శివకుమార తారకాసుర యుద్ధము *—

వ॥ మఱియు నయ్యిరువురు కోదండపాణులై ఘనాఘనగర్జితంబులట్ల జ్యాఘోషం
బు లొనర్చుచు నన్యోన్యజయకాంక్షఁ బ్రశస్తహస్తలాఘవంబులం బోరునెడఁ
దారకుండు క్రోధారుణవీక్షుం డగుచు శరపరంపరల రోదసీకుహరమండలం
బెల్లఁ గప్పినఁ గుమారుం డవి యన్నియు నివారించి మఱియు నొక్కబాణం
బున దానవునిశరాసనంబు ఖండించి ధాతయుంబోలె నర్థిప్రత్యర్థిభూతప్రదుం
డయ్యె నంత నద్దైత్యుండు భగ్నంబగుచాపంబు విడిచి వేఱొండుధనువుం గొని
నిశితంపుటంపగములు నిగుడించిన. 192

మ॥ హరసూనుండు నిశాతబాణతతి న♦య్యస్త్రాళి వారించి, భా
స్వరతన్ బాణసహస్రముల్, దొడిగి త♦చ్చాపంబు ఖండించి, ప
ల్మరు మర్మంబులు గాడనేసి శరముల్, ♦ పంచాస్యశౌర్యైకభా
సురుఁడై తుంచె నిషుద్వయంబునను ద♦చ్ఛుండావిషాణంబులన్. 193

శా॥ దానన్ దైత్యుఁడు కోపమున్ జెలఁగ న♦ద్యత్ప్రౌఢిమం జేసి మా
ర్వీనాదంబు, శరంబులం దునిమె వే♦వే కేతువున్ వేల్పు లెం
తేని న్విస్మయమంద; నప్పుడు భవా♦నీనందనుం డల్గి బా
హానిస్తంద్రిత సాయకాష్టక మమేయ♦ప్రౌఢి సంధింపుచున్. 194

వ॥ తచ్ఛరాసనంబు ఖండించి శరసహస్రంబున సారథిఁ బొరిగొనిన నంత దాన
వుండు కోపోద్దీపితుం డగుచుఁ దాన తురంగంబులం దోలికొనుచు వేఱొక
విల్లంది సాయకసహస్రంబున షణ్ముఖుసారథి నొప్పించినం గని. 195

క॥ శరజన్ముఁడు కోపంబున, సురచిరకరలాఘవంబు ♦ చోద్యముగాఁగన్
స్ఫురదంబకసాహస్రము, వరపెం దారకులలాట♦భాగము నాటన్. 196

వ॥ దాన దానవుండు మూర్ఛిల్లి పడినం గని వేయొక్కసారథి రథంబుఁ దొలంగిం
గొని చనియె నంత మహారథులగు సేనవీరులు చతురంగబలంబులతోడ నెదిరి
నానాదివ్యశరపరంపరలుగురియుచు వృక్షశైలంబులు పయిం గెడపుచు నిరో
ధించిరి. 197

మ॥ సుకుమారుండు శివాకుమారుఁ డప్పుడున్ ♦ సొంపొంద రక్షోగణంబున
ప్రకరోద్భూతశరౌఘవర్షము భుజా♦ప్రౌఢి న్నివారించి యం
తకగేహాతిథికోటిఁ జేసె నరుసన్ ♦ దైత్యావ్రజం బెల్ల ను
త్సుకతం జూడఁగ నింగి దేవగణముల్ ♦ చోద్యంబు సంధిల్లఁగన్. 198

తే॥ అంతలో మూర్ఛదెలిసి య♦య్యసురవైరి, తారకుఁడు లేచి క్రోధంబు♦ దనరమదిని
సూతు భర్జించె సైన్యస♦మేతుఁ డగుచు, నాహవంబున సేనాని ♦ నడ్డగించె.

క॥ తనసేనలు పరిభవమునఁ, జనుటయు నీల్గుటయుఁ జూచి ♦ జ్వాలామాలా
ఘనతరరోషస్ఫురణను, దనుజేంద్రుఁడు చంద్రచూడు♦తనయునిమీఁదన్. 200

వ॥ ఎందును నవ్యాహతంబునుం గాలానలసన్నిభంబును నగు బ్రహ్మాస్త్రంబుఁ
బ్రయోగించిన నదియు కుమారునికంటంబుఁ జేరి యడుగడుగునకుఁ బ్రణ
మిల్లుచు జగద్గురుండైన నమ్మహామహుని యనేకవిధంబుల స్తుతియించె; నివ్వి
ధంబున నైంద్రాగ్నేయయామ్యవారుణసౌరాసురయక్షగంధర్వసమ్మోహనా
స్త్రంబు లన్నియు సమరంబునఁ గృతాంజలిపుటంబు లగుచు బ్రహ్మాదిసకలదివిజ
పూజితుండగు నాదేవుని సంస్తవంబు లొనర్చె, నప్పుడు. 201

క॥ తారకుఁడు వాని నెల్లను, సారత నీక్షించి వేగ ♦ సమరధరిత్రిన్
ఘోరమగుపాశుపతముం, గ్రూరత సంధించి యేసె ♦ గుణరవ మెసఁగన్. 202

వ॥ కుమారుండును నెందును నప్రతిహతంబును నాభీలకీలావృతబ్రహ్మాండభువనంబును
రౌద్రంబును నగు నయ్యస్త్రంబుఁ గేల లీలామాత్రంబునం బట్టికొనియె
నంత.

క॥ తనశస్త్రాస్త్రప్రకరము, లనయము విఫలంబు లగుట ♦ నధికక్రోధం
బున దైత్యవరుఁడు సూతుం, గని కూటరిపుఁడవు సైన్య♦ఘస్మరుఁడ వొగిన్.

మ॥ సమరక్షోణిఁ బిఱింది కేగఁ దగునే? ♦ సవ్యాపసవ్యంబుగా
విమతవ్రాతముమీఁదఁ దోలు రథమున్ ♦ వేవేగ నీకౌశలం
బమరం గాంచెద వాసవప్రముఖదే♦వానీకదర్పంబు శీ
ఘ్రము వారించెద నా, సురారివలు కా♦కర్ణించి తత్సూతుఁడున్. 205



కుమారతారకాసురుల యుద్ధము.

వ॥ సారథ్యధర్మనిపుణుండై రథాశ్వంబులం దోలి దిగంతంబులు చలింప మాయాతనూజుం డాశీవిషోపమానంబులగు కనకపుంఖవిరాజితశిలీముఖతతులు వర్షించె, నతనికరలాఘవం బేమని చెప్పనగు, తూణీరంబున బాణంబుఁ గొనుటయు శరాసనంబున సంధించుటయు విడుచుటయుఁ జూపరులకు కనంబడ దయ్యె నయ్యెడ.

తే॥ కార్ముకమువట్టుటయెకాదు ♦ కాలమేఘ, మట్లు శరవృష్టి వర్షించె ♦ నఖిలదిశల
నంబరముఁ గప్పె దురములో ♦ నసురవసుఁడు, పటుభుజావిక్రమప్రౌఢి ♦ ప్రస్ఫురిల్ల.

వ॥ కుమారసారథియగు పవనుండును మునుమున్న చోదితుండై శతసహస్రసైంధవయుతంబగు నరదంబు గృహదాహకుండగు దహనుండునుం బోలె మండలాకారంబుగాఁ ద్రిప్పె; నంతఁ గుమారుండును మేరుసన్నిభంబైన కోదండంబుఁ గొని శింజినీధ్వనుల సకలదిగంతంబులును సప్తపాతాళభువనంబులును జెవుడువఱచుచు రథస్థుండై తారకధారాధరజనితం బగుశరవర్షంబు నిజశరపరంపరల వారించె; నివ్విధంబున నయ్యిరువురకుయుద్ధం బత్యంతఘోరంబును, నతితుములంబునగుచు ననుపమానంబు ననిర్దేశ్యంబునునై స్కందతారకయుద్ధంబు స్కందతారకయుద్ధంబునుం బోలె నత్యద్భుతంబై చెలంగె; నాసమయంబునఁ గనుంగొను యక్షకిన్నరగరుడగంధర్వసిద్ధవిద్యాధరగణంబులచే నాకాశం బవకాశంబయ్యె నయ్యెడ. 208

మ॥ జయమున్ లేక పరాజయం బొకనికిన్ ♦ సంధిల్ల కత్యంతవి
స్మయ మొప్పం గడు నాహవంబునన యా ♦ స్కందుం బ్రశంసించి రొ
క్కెడన్ దిగ్విజయంబు గాంచి సురసం ♦ ఘంబుల్ విరుల్ చల్లుచున్
జయమైనం దివిజారి కొక్కపుడు సం ♦ శ్లాఘించి రాదానవుల్. 209

తే॥ నిమిషమున దైత్యకోటిని ♦ నేలఁగూల్చ, శక్తుఁ డయ్యును శశిమౌళి ♦ సంభవుండు
దానవేంద్రునితోఁ బోరెఁ ♦ దడవు వేడ్క, బాలలీలావినోదముల్ ♦ భాసిలంగ. 210

మ॥ జనియింపన్ దివిజారికిన్ మగుడ భా ♦ స్వత్ప్రౌఢి మీఱంగ భం
డనమందు న్మును ఖండితంబులగు శుం ♦ డాదండశృంగంబులం
దనుమర్షంబునఁ బార్వతీసుతుఁడు త ♦ ద్భంగంబుఁ గావించె శౌ
ర్యనిరూఢిన్ మఱియున్ జనింప నవి వ్ర ♦ య్యల్ జేసె నెంతేనియున్. 211

—* తారకుఁడు కుమారుని మాయచే మోసగింప నెంచుట *—

క॥ మాయావి దనుజుఁ డంతట, మాయాప్రౌఢిని జయింప ♦ మదిఁ గోరుచుఁ దాఁ
బోయి రయంబునఁ జోరుం,డై యాక్రౌంచాద్రిబిలము ♦ నందు నణంగెన్. 212

వ॥ అంతఁ గ్రౌంచాద్రితోడంగూడి యయ్యిరువు రనేక విధంబులగు మాయలఁ బన్నుచుఁ గ్రౌంచంబు కాలాయసరాజతహిరణ్మయంబులగు త్రిపురంబులఁ

దారకుండు విద్యున్మాలితారకాక్షకమలాక్షులు నగుచుం జూపట్టిన నప్పు డప్పార్వతేయుండు త్రిపురాంతకుండై స్మితమాత్రంబున దహించె; నంత న ప్పర్వతంబు మేఘంబును దానవుం డశనియు నైన నక్కుమారుండు ప్రచండమారుతంబై చెండె; మఱియు శైలంబు సముద్రంబును, దనుజుండు బడబాగ్నియు నైన శంభుసంభవుం డకుంఠసంభవుండై చుళుకంబున నాపోశనంబుం గ్రోలెఁ; దదనంతరంబ భూధరంబు చక్రవాళాకృతియును నసురుండు నలోకంబగు నంధకారంబు నైన స్కందుండు కోటిభాస్కరసంకాశుండై సంహరించె; నటమీఁద నగంబు హిమవన్నిషధవింధ్యమాల్యవత్పారియాత్రగంధమాదనహేమకూటంబులును రాక్షసుం డైరావతపుండరీకవామనకుముదాంజనపుష్పదంతసార్వభౌమసుప్రతీకరూపంబులఁ గదిసిన శరజన్ముండు వజ్రంబు కేలం గొని కదనంబున న ప్పర్వతంబుల భేదించి యగ్గజంబులం బొఱందోలె; నప్పు డయ్యిరువురు నగ్ని మారుతరూపంబుల ధరియించిన షణ్ముఖుండు రోషంబున మోహాకరుండై నిమిషార్ధంబులోనన దర్పంబు దూలించె వెండియు నక్కుధరంబు కాలాగ్నికోటిసదృశంబును గజముఖుండు ప్రళయమార్తాండసహస్రభాసమానుండై రణాంగణంబున విజృంభించిన. 213

క॥ ఆతేజంబున భువన,వ్రాతము కంపించె మిగుల ♦ వనధులు కలఁగెన్
భూతములు పాఱె దివిష,జ్జాతము భయమందె సిద్ధ♦చారణతతితోన్. 214

—* శివకుమారుఁడు తారకు వధియించి వీరులఁ గాపాడుట *—

వ॥ అంత శరవణోద్భవుండు మూర్తీభవించినయాత్మీయశక్తియుం బోలె వెలుంగు సర్వశత్రునిబర్హణి యైనశక్తిం బ్రయోగింప నదియు, జ్వాలామాలావిరాజితసకలదిగంతయుఁ, బ్రళయకాలాగ్నిజిహ్వాసదృశయు, జగత్త్రితయసంహారిణియు, విస్ఫులింగాభీలయు, ఘంటాచామరాలంకృతయు, విలయసమయసంజాయమానఘనాఘననిర్ఘోషభీషణయు, నిఖిలవిబుధహృదయభయవినాశినియు, నగుచు వచ్చి నిమిషమాత్రంబున నిర్దళితతారకశిలాకఠినవక్షస్స్థలయు, నిర్భిన్నక్రౌంచయు, నిర్మూలితతదీయమాయాపురయు, సమారవనిర్జితాశేషరక్షస్సైన్యయు నై చెలంగె. 215

ఉ॥ అంతట దానవాధిపుమ♦హత్తరమైనయురంబుఁ జొచ్చిన
క్కొంతయు నిర్గమించె; దను♦జేంద్రుఁడు భోరునఁ గూకవెట్టి దు
ర్గాంతతఁ దారకాంతరగ♦తంబయి యున్నదొ లేదొ యంచు న
త్యంతము నేరిచేతఁ దెలి♦యంబడదయ్యెను శక్తి వింతగన్. 216

క॥ దివి కెగసి యెగసి నెవ్వగ, దివిజారి గతాసుఁడై క్షి♦తింబడ నపుడున్
వివిధజన మెఱిఁగి శక్తిని, సువిదితముగ నసురనురముఁ ♦ జొచ్చి వెడలుటన్. 217

తే॥ వీరబాహుండు మొదలైన ♦ వీరవరుల, నద్రిబిలమందునంత మో♦హంబుఁ దెలిపి
తోడుకొని దెచ్చె వేగంబ♦దోఃప్రతాప, మమరసేనానిఁ గొనియాడె♦నమరసేన.

మ॥ అపు డవ్వీరులు నిద్రమేల్కనినయ ♦ ట్లత్యంతసంహృష్టులై
యెపు డున్నట్లన వైభవోన్నతులచే ♦ నింపొంది రవ్వేళ దే
వపదంబందు సుపర్వబృందము విరు♦ల్వర్షించె విద్యాధరుల్
నిపుణత్వంబునఁ బాడి రీశుతనయు ♦ న్నిర్ణిద్రశౌర్యోదయున్. 219

వ॥ మఱియు నెవ్వండేని యీతారకక్రౌంచసంహారకథను వినినఁ బఠించిన నతనికి సకలశాత్రవులు పరాజితు లగుదురు; మున్ను మాధవుం డిదియు విని హిరణ్యాక్షసోమకాదుల జయించె బలభద్రుండును నిఖిలదిగ్విజయంబునుం బొందె రణంబున వాసవుండును దానవుల జయించి జిష్ణుం డయ్యె. 220

శా॥ ఈలీలన్ మహనీయశౌర్యవిభవుం ♦ డీశాత్మజుం డద్భుతా
భీలప్రౌఢిమ మించుక్రౌంచనగమున్ ♦ భేదించి యత్తారకు
న్నేలం గూల్చి విహారమున్ సలిపె నం♦తే లోకసందోహర
క్షాలోలుం డయి దేవమర్త్యమును లై♦శ్వర్యంబుల న్వర్థిలన్. 221

వ॥ అంత దారకుండు హతుం డగుట నితాంతసంతోషభరితాంతఃకరణులై సకల దేవమునిగణంబులు విరులు గురిసి నటింపుచు జయజయశబ్దంబులం జెలంగి రప్పు డవ్వీరబాహుండును దదనుజు లెనమండ్రును గణవరులనియుతంబును జతుఃపంచాశత్సేనాపతులును గృతాంజలిపుటు లగుచుఁ గుమారునికటంబుఁ జేరి నిలిచిన వారిం గనుంగొని జగదీశ్వరుండగు హరతనయుం డిట్లనియె. 222

క॥ చిరకాలము దైత్యులచేఁ, బరిభవమును బొంది గాసి♦పడితిరి మీరల్
పరిహృతమయ్యెను నేటికిఁ, బరితాపము దైవగతిని ♦ బ్రతుకుఁడు సుఖులై. 223

వ॥ అనిన శరజన్మునకు వార లిట్లనిరి. 224

క॥ లోకాధిప! నీ వుండగ, మాకు శరణ్యుండ వగుచు ♦ నుముఁ బొందు నొకో
యేకష్టము నేహానియు, నీకరుణం దనరు మాకు ♦ నిఖిలశుభంబుల్. 225

వ॥ మఱియును భవత్పాదకమలధ్యానపరుల మగు మాకు దుష్కరం బెయ్యది యని యభినందించి పలుకుపలుకుల నెల్లరను సంతోషపఱిచి వీరబాహునిం బిలిచి కుమారుండు లోకంబున నవ్యాహతంబగు తారకవిముక్తంబును నిజకరధృతము నగు నప్పాశుపతం బతనికి నొసంగె నప్పుడు దివినిఁ బుష్పవర్షంబు గురిసె దుందుభులు మొరసెఁ, గిన్నరులు పాడిరి, విబుధగణంబు లింద్రసహితంబుగా మనంబున నెంచి రాంబికేయునిచేత శూరపద్మసింహవక్త్రులు జితప్రాయు లైరని. 226

క॥ వారికుతూహల మరసి కు,మారుఁడు సమరోర్వి విడిచి ♦ మఖభుక్తతితో
వీరగణంబులతోడను, జేరె హిమక్ష్మాధరంబు♦చెంతకు వేగన్. 227

వ॥ అంత నోషధీప్రస్థంబున మాతామహుని హిమవంతుని సంభావించి తదనుజ్ఞ దేవగిరికిం జనియె. 228

మ॥ సమయాభిఖ్యవిటాగ్రగణ్యుఁడు ప్రదో♦షంబున్ విజృంభింపుచున్
గమనీయంబుగ లోకపుంజము వెలుం♦గం జేయుచున్నట్టి ది
వ్యమయూఖౌఘ మనంతరత్నమును జె♦ల్వారన్ బ్రమోషించి ప
శ్చిమదిగ్భాగము గైరికాభరణల♦క్ష్మిం జేసె నత్యంతమున్. 229

—* సూర్యాస్తమయవర్ణనము. *—

తే॥ సమయశుకలసత్త్రోటికా ఫ♦లమునగుచుఁ జరమగిరిశృంగమునుండి♦జారిపడిన
యరుణబింబంబొకో యన♦నంద మొప్పు, నరుణబింబంబు వ్రాలె న♦య్యపరజలధి.

సీ॥ మహితపద్మభవాండ ♦ మందిరాంతరమునఁ, దనరు కెంబట్టువి♦తానమనఁగ
గగనదంతావళ♦గండస్థలంబుల, రాజిల్లు ధాతువ♦రాగ మనఁగ
సమయమహాయోగి ♦ యమరంగ ధరియించు, నసమానకాషాయ♦వసనమనఁగ
శస్తమహీధర♦మస్తకద్రుమములఁ, గనుపట్టుపల్లవ♦కాంతి యనఁగఁ
బశ్చిమదిగంగనామణి♦ఫాలమందు, దిద్దు కాశ్మీరతిలక దీ♦ధితి యనంగఁ
బద్మరాగంపుమణికెంపుఁ ♦ బరిహసింపు, సంజకెంజాయ రంజిల్లె ♦ మంజులముగ.

క॥ ఇనదర్శన మబ్బినచో, నినదర్శన మబ్బ దింక♦ నెట్లొకో యనుచున్
జనియించెన్ జక్కవజ,వ్వనికిం బలుచింత మదిని♦ వసుధాస్థలిలోన్. 232

సీ॥ రజనీవధూమణి♦రమణీయతరమస్త, విస్ఫురత్కుంతల♦వితతి యనఁగఁ
బ్రసవసాయకమహా♦ప్రధనయాత్రోద్ధృత, బహులీలపటకుటీ♦పటలమనఁగ
గగనతాపింఛశా♦ఖావినిర్గళమరు,త్పుష్పగుచ్ఛప్రభా♦పుంజ మనఁగ
జక్రవాకాంగనా♦సమధికవిరహాగ్ని, సంజాతఘనధూమ♦జాల మనఁగ
దిగ్వధూటీకటీతటీ♦దీప్యమాన, కలితనీలాంశుకాంశుసం♦ఘాత మనఁగ
ఖంజనాంజనదీప్తులు♦రంజిలంగ, నంధతమసంబు ద్రుహిణాండ♦మావరించె. 233

చ॥ కనుగవఁ గజ్జలప్రభలు ♦ కస్తురిబొట్లులలాటసీమలన్
ఘనమగునీలిపట్టుఱవి♦కల్ చనుదోయికి నప్రయత్నమున్
దనర ఘటింపఁ జేసెఁ బ్రమ♦దంబెసఁగం గులటాంగనాళి క
త్యనుపమలీల నిండి జగ ♦ మంతయు నెంతయు ధ్వాంతసంతతుల్. 234

సీ॥ సంధ్యామహానట♦చటులజటోల్లస,ద్గంగాతరంగశీ♦కరము లనఁగ
స్ఫురదసంతానంత♦సురనితాంతార్పిత,మందారతరుసూన♦బృంద మనఁగ

ధ్వాంతదంతావళ♦దళితకుంభస్థలీ, జనితముక్తాఫల♦సమితి యనఁగఁ
గైరవిణీసుధా♦కరభావికళ్యాణ, సంచితహోమలా♦జంబు లనఁగ
సమయమహానీంద్రహస్తాంబు♦జాతకలిత, మహితనిర్మలస్ఫటికాక్ష♦మాల యనఁగ
దారఘనసారరుచులతోఁ♦దారసిల్లి, తార లలరారె నింగి సు♦దారలీల. 235

—* చంద్రోదయవర్ణనము. *—

ఉ॥ కుంకుమరాగయుక్తములు ♦ కోమలమై చెలువొందు ప్రాగ్దిశా
పంకజలోచనావదన♦పద్మము నాఁ దొలుతన్ సరాగుఁడై
పంకజవైరి జక్కవల♦పాలిటిమిత్తి చకోరబంధుఁ డే
ణాంకుఁడు శీతభానుఁ డుద♦యాద్రినిఁ బొల్చె విలాసమొప్పఁగన్. 236

తే॥ రాగరహితమై స్వచ్ఛత♦రంబు నగుచుఁ, జెలువుమీఱినయోగీంద్ర♦చిత్తమట్ల
రాగమును మానిక్రమముగా♦రహిఁ జెలంగెఁ జంద్రబింబంబుధవళిమ♦సాంద్రమగుచు

వ॥ అప్పు డక్కుమారుండు సురభూధరంబు ననుగ్రహింపం దలంచి యందు జతు
రంగబలంబుల నివేశింపంజేసి రథంబు డిగ్గి నివర్తితసాయాహ్నికకృత్యుం డగు
చు గిరీంద్రుచేఁ గృతాతిథ్యుండై పరమానందంబు నొందె. 238

క॥ దివిజులు ముదమున భవసం,భవునిం బ్రార్థించి రెలమి ♦ బహుతరభక్తిన్
భువనాధిప! నీ విచ్చో, నివసింపు దయార్ద్రదృష్టి ♦ నెలకొని మాపైన్. 239

వ॥ ఏము భవత్పాదకమలంబు లర్చించెద మస్మదభీష్టంబు లీడేర్పు మనిన నంగీక
రించి భక్తవత్సలుండగు జగద్వల్లభుండు నిజపూజార్థంబు వారల కనుజ్ఞ నొసం
గెనంత. 240

తే॥ దేవశిల్పిని రావించి ♦ దివిజవరులు, హరకుమారుఁడు వసియింప ♦ హాటకాద్రి
మణిమయంబైన నగరంబు♦మహిమమీఱ, వేగరచియింపు మనవుఁడు♦విశ్వకర్మ.

సీ॥ భవ్యవజ్రోపల♦ప్రాకారవలయముల్, గురుతరమణిమయ♦గోపురములు
రత్నకూటోపమ♦రమణీయసదనముల్, మహనీయతరదివ్య♦మండపములు
భాసురాభ్రంకష♦ప్రాసాదజాలముల్, విలసితసోపాన♦వేదికలును
గంధేభకీలిత♦బంధురద్వారముల్, పృథుతరఘనచిత్ర ♦ భిత్తికలును
గమలకల్హారపరిమళ♦కలితలలిత, రమ్యకాసారకేళికా♦రామతతులు
రాజవీథులు శతసహ♦స్రంబులొప్పఁ, బురము నిర్మించె నప్పు డ♦ద్భుతముగాఁగ.

వ॥ అంత హరిబ్రహ్మాదు లత్యంతమోదంబున దేవదుందుభిశంఖకాహళరవంబులు
మ్రోయఁ గాశ్యపాత్రివశిష్ఠాదిమహాఋషులును నిగమాగమార్థజ్ఞులగు విప్ర
వరులు పూర్ణకుంభంబుల కరంబులధరియించి స్వస్త్యయనంబులు చెప్ప ముక్తావి

తానశోభితంబును రత్నప్రభాదేదీప్యమానంబగు రాజవేశ్మంబు రాజాధిరాజనం
దనునిం బ్రవేశింపంజేసిరి గణపుంగవులు యథార్హభవనంబుల న్నివసించిరి. 243

తే|| వీరబాహుండు హస్తారవిందములను, రత్నపాదుక లందియ్య రమణ మెట్టి
దివ్యధామంబునందును దీప్తి యెసఁగ, నధివసించెఁ బ్రసన్నుఁడై హరసుతుండు.

వ|| ఇట్లు సింహాసనాసీనుండైనయాదేవుని సకలదివిజులు నికటంబున నంజలిపుట
ఘటితనిటలతటు లగుచు వివిధస్తోత్రంబుల నర్ఘ్యపాద్యాద్యుపచారంబుల సం
ప్రీతుంజేసి యావరణదేవతలగు వీరబాహుప్రముఖుల శాస్త్రోక్తవిధానంబుగా
సపర్యల సంతుష్టులఁజేసి యెల్లరును గృతార్థులైరి; జగద్వంద్యుండైన నక్కుమా
రుండు కైలాసమునందు శంకరుండుబోలె మేరుగిరియందు గణముఖ్యులతోడ
దేవగణసమేతుండై క్రీడార్థంబుగా నివసించె. 245

—* తారకుమరణమునకు వానిభార్యలు విలపించుట *—

ఉ|| తారకుఁ డాజి నీల్గుటకుఁ దత్ప్రియపత్నులు సౌరియాదిగా
తారకభార్య లందఱును దద్దయు దుఃఖభరంబుచే సమి
ద్ధారుణియందుఁ జేరి కనదమ్ముల వ్రీలగ నశ్రుబిందువుల్
చారుపికీకుహూధ్వనుల సారెకు నేడ్చిరి నేలఁ దూలుచున్. 246

క|| హారమణ! యెందుఁ బోయితి, నీరమణుల మమ్ము విడిచి, నీపోయినయా
దారిన మేము న్వచ్చెద, మారయ భవదంఘ్రిసేవ యర్హము మాకున్. 247

సీ|| నేఁడు గాంచిరిగదా నిఖిలనిర్జరవరుల్, గడు నిరాతంకులై కౌతుకంబు
నేఁ డహో పొందిరి నిండార మోదంబు, చారణమునిసిద్ధసంఘములును
నేఁడు నిర్జితుఁడయ్యె నిజభుజాదర్పంబు, దొలఁగుచు శూరపద్ముండు తలఁప
నేఁడు హతుండయ్యె నిక్కంబు ప్రౌఢిమఁ, గ్రోల్పోయి సింహముఖుండు మిగుల
హరిసుదర్శన మెవ్వాని యురముఁ దాకి, భూషణప్రాయ మయ్యెను బోరిలోన
నట్టినిన్నును దెగటార్చె నహహ యెట్లు, శక్తిచే నొక్కబాలుండు శౌర్యమెసఁగ.

క|| జలజభవాస్త్రము వాసవు, కులిశం బెవ్వాని మ్రోలఁ గుంఠితములగున్
బలశాలి నట్టినిన్నును, బలమణఁచెనె శక్తిచేత బాలుం డాజిన్. 249

వ|| అని బహువిధంబుల విలపించుచు స్వాంతంబునంద దుఃఖంబు నిండి యశ్రు
వర్షంబులుం గురియుచు శోకసంతప్తహృదయలై తత్పత్ను లంద ఱిట్లు పరివే
ష్టించియున్న యెడ. 250

మ|| అలఘుప్రౌఢి గజాశ్వసూనుఁ డసురేంద్రాఖ్యుండు తా స్వేచ్ఛగా
నలసింహాస్యనివీటనుండి జనకున్ హర్షంబుతోఁ జూడ సే

నలు గొల్వఁ జనుదెంచి మార్గమున నా♦నాదుర్నిమిత్తంబులన్
బలువీక్షింపుచుఁ దన్స్మృతి న్వని యన♦ల్పంబైనఖేదంబునన్. 251

వ॥ శీఘ్రంబ పురంబుఁ జేరి. 252

చ॥ విదళితమూలమైనపృథి♦వీరుహమట్లు ధరిత్రి వ్రాలి బ
ల్వదనము విన్నబోయి కటి♦వస్త్రముతోడ విముక్తకేశుఁడై
హృదయము గుంద దైన్యమున♦ నేడ్చెను హాజనకా! పరేతరా
ట్పదమును జేరితే దివిజ♦భంజన! మమ్ములఁ బాసి పోయితే. 253

తే॥ శౌరిచక్రంబు కంఠభూ♦షణము గాఁగఁ, దాల్చె నెవ్వాఁడు వజ్రంబు♦ధారదరిగె
భండనంబున నెవ్వని ♦ జెండలేక, నట్టివీరుని నర్భకుం ♦ డెట్టుఁ దునిమె? 254

వ॥ అని సమరాంగణంబున గతప్రాణుండైనతండ్రినిం గని శోకింపుచు నాకుల
చిత్తులగు జనులకు విషాదంబు జనింప విలపించె. 255

శా॥ శాంతింబొందెను నేఁడు నిర్జరమనో♦జాలావళుల్ నేఁ డహో!
కాంతు న్వాసవుఁ బొందగల్గె శచికిం ♦ గౌతూహలంబొప్ప న
త్యంతం బప్సరలున్ వరించిరి సుప♦ర్వానీకము న్నేఁ డహో
యెంతే పట్టణమయ్యె స్వర్గ మమరా♦భీష్టంబులుం జేకురెన్. 256

తే॥ శూరపద్ముండు నేఁ డిదే ♦ బీరమణఁగె, సింహవక్త్రుండు నేఁ డిదె♦ చెలువుఁదక్కె-
భగ్నవాంఛితులై హత♦ప్రాణులైరి, పోరిలో వీరిదక్షిణ♦భుజము వడిమె. 257

వ॥ అని పెద్దయుంబ్రొద్దు శోకవివశుండై చింతింపుచు దైన్యాకులచిత్తుండును,
విలోకితదశదిశాభాగుండును, దష్టదంతాధరోష్ఠభీషణుండును, గ్రోధారుణవీక్ష
ణుండునునై యట్టహాసంబుఁ జేయుచు గంధకాష్ఠంబుల జితి ఘటించి విధిపూర్వ
కంగాబు జననీజనకులకు నౌర్ధ్వదైహికంబు నిర్వర్తించి శీఘ్రంబ చతురంగ
బలంబుతోడ వీరమహేంద్రపురంబుఁ జేరి యందు. 258

క॥ జనకజ్యేష్ఠుని మాయా, తనుజాతుని శూరపద్మ ♦ దైత్యవరేణ్యుం
గనుఁగొని పాదంబులపై, ననయముఁబడి లేవ కార్తుఁ ♦ డై విలపింపన్. 259

వ॥ శూరపద్ముం డాభ్రాతృతనూజుండగు నసురేంద్రుని కరంబుఁ బట్టిలేపి యాలిం
గనంబుఁ జేయుచు వత్సా! నీవిట్లు శోకింపనేల? భయంబు విడువు మని కన్నీరు
దుడుచుచు నూఱడించిన జ్యేష్ఠపితృవ్యునకుఁ దారకసుతుండు శోకకారణంబగు
తద్వృత్తాంతం బంతయు వినుపించె నప్పుడు. 260

క॥ అంతం గుందుచు మదిలో, నెంతయు నాశూరపద్ముఁ ♦ డిది వినవలయున్
వింతగ మత్సోదరునకు, నింతటియాపదను జేయ ♦ నెవ్వం డోపున్. 261

వ॥ అస్మద్విషయభూతంబులైన బ్రహ్మాండంబులలోన దివిజు లెవ్వారును మత్సోదరుపరాక్రమంబునకు నిలువనోప రీదృశబలాఢ్యుఁడగు హరసూనుచేత సమరంబున హతుం డగు టది యసత్యంబు గానోపు; నీవు బాలుండవు గావున భ్రమించితివో? స్వప్నంబుఁ గాంచితివో? కాక యిది నిశ్చయంబగునే? వెఱవవలదు, శోకం బుడుగు మనిన శూరపద్మునకు సుతుం డిట్లనియె. 262

క॥ కా దిది భ్రాంతియు స్వప్నము, గా దిది వినుమౌర్ధ్వదైహి ♦ కక్రియ లయ్యెం
గా దన్మృతం బిట వచ్చితి, నీసండకు గుహునిభీతి ♦ నిలువక యచటన్. 263

వ॥ ఈ యర్థంబునందు సందేహంబు వలదు నీ పాదంబు లాన యనవుండు. 264

—* తారకుగురించి శూరపద్మాదులు విలపించుట *—

ఆ॥ శ్రోత్రశల్యమైన ♦ సుతువాక్య మాలించి, శూరపద్ముఁ డాత్మ ♦ సొంపుఁదక్కి
యాసనంబు డిగ్గి ♦ యవనిపైఁబడి కడు, భ్రాతృశోకమునను ♦ బడలెమిగుల. 265

వ॥ అంత సింహవక్త్రుండును భ్రాతృవధంబు విని భగ్నమూలంబైన వృక్షంబునుం బోలె నేలఁ బడి వికీర్ణకేశుండును ధూళిధూసరితవిగ్రహుండును నై విలపింపఁ దొణంగె. 266

క॥ కరముల నెత్తుచుఁ దమ్ముని, యురమునఁ గడుఁ గౌఁగిలించి ♦ యురుదైన్యముతో
సురరిపుపతి విధి దూఱెను, గురుతర హాహాప్రలాప ♦ ఘోషితదిశుఁడై. 267

వ॥ అంత నఖిలమంత్రులు సేనాధిపతులును విద్వత్పురోహితులును నాదిగాఁగల సకల జనంబులును దుఃఖించి రప్పుడు దీనవదనుం డగుచు మూర్ఛాక్రాంతుండై పడియున్న శూరపద్ముని దన్మంత్రివర్యు లుపచారంబుల మగుడ సంజాతచైతన్యునిం జేసిరి. 268

క॥ ధృతిశాలి శూరపద్ముఁడు, గతమూర్ఛుం డగుచు లేచి ♦ ఘనతరరోషా
న్వితుఁడై పండ్లుం గీటుచు, వితతాట్టహాసం బెసంగ ♦ వీక్షించి దిశల్. 269

మ॥ కరముల్ దట్టి చరాచరంబయిన లో♦కం బెల్ల యత్యంతమున్
స్ఫురదీక్షాగ్నుల నిర్దహించుకరణిం ♦ జూపట్టుచున్ హుంకృతుల్
పరగన్ సారె మహాశనిస్వనముల♦ట్లుం బల్కె నుగ్రంబుగా
గరిమన్ మత్పదయుగ్మ మాన వినుమీ ♦ గాఢప్రతాపోన్నతిన్. 270

వ॥ సంగరాంగణంబున మత్పరిపంథిని సబాంధవంబుగా సంహరించెద నవశ్యం బింక శీఘ్రంబ యుద్ధంబునకు సన్నద్ధులై మహాధన్యులైన సకలసేనాధిపతులును సైన్యంబులతోడ పురంబు వెడలి సమరాభిముఖు లగుచు వాదిత్రనిస్సాణడిండిమంబులతోడ జయభేరులు మ్రోయ నరుగుం డని యాజ్ఞాపించి క్రోధంబున నవ

యవంబులు చెమర్ప గూఢచారులం బిలిచి రోషభీషణుం డగుచు దనుజేంద్రుం డిట్లనియె. 271

శా॥ ఆలస్యం బొనరింప కిప్పుడు మదీ♦యాజ్ఞ న్వేసం బోయి యా
ప్రాలేయాంశుకిరీటనందనుని సం♦గ్రామార్థమై పిల్వఁ డిం
తేలా మీకు భయంబు మానసములం♦ దీతండు మత్సోదరున్
బాలు న్వంచనఁ జేసి దేవహితుఁడై♦ భర్జించె యుద్ధంబునన్. 272

క॥ సానుజుఁడ వగుచు నెంతే, తానుం బ్రాణములతోడ♦ ధర నుండగ నా
హా! నిద్రాభోజనములు, వానికి ఘటియించు నెట్లు♦ వైభవ మెలమిన్? 273

క॥ దివిజులతో నిది మొదలుఁగ, భవదీయోదరములందుఁ♦ బాయక నేనున్
నివసింతు ననుచుఁ బలుకుదు, ధ్రువముగ మద్వచనమట్లు♦ ధుర్యతమీఱన్. 274

వ॥ ఇట్లు వలికి తోడన జనుండని దూతల కనుజ్ఞ యొసంగి యశ్వలక్షణపరిజ్ఞుండైన సూతుం బిలిచి యిట్లనియె. 275

మ॥ హరిసాహస్రయుతంబు రత్నమయమై♦ యభ్యున్నతిన్ సొంపునిం
పురథశ్రేష్ఠ మభేద్యమైన కవచం♦బుం జండకోదండమున్
శరసంఘాతము లాయుధప్రకర మ♦క్షయ్యంబు లౌ తూణముల్
గరిమం దెమ్మని దానవాధిపుఁడు కిం♦కర్యున్ సూతుఁ బ్రేరేపఁగన్. 276

వ॥ ఆసమయంబున నీతిశాస్త్రవిశారదుండును మంత్రాలోచననిపుణుండును మతిమంతుడును నగు నమోఘుండను మంత్రిముఖ్యుండు సభాస్థలి వీతభయుం డగుచు నద్దనుజేంద్రునిఁ గని యిట్లనియె. 277

క॥ దితిజేంద్ర! రాజనీతియు, క్షితిలో నత్యంతమహిమఁ♦ జెలువుదలిర్పన్
సతతంబును శక్తిత్రయ,యుతమా తద్రీతిఁ దెలియ♦నోపరు మూఢుల్. 278

వ॥ అదియు నొకటి యుత్సాహశక్తియు నొండు మంత్రశక్తియు వేఱొండు ప్రభుశక్తియు నై యొప్పుచుండు; రాజుల కవశ్యంబు లివి గ్రహింప నర్హములగు; మఱియు సంధివిగ్రహయానాసనద్వైధీభావసమాశ్రయంబు లనియెడు షడ్గుణంబులు దనరు; నివి యెఱుంగవలయు; స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్రదుర్గబలంబు లనియెడు సప్తాంగంబులుం గలవు; వీని నన్నింటిని రక్షింపవలయు; నదిగావున నభిజ్ఞుండవైన నీ వెఱుంగనిది యే మున్నది స్మరింపఁజేయు టంతియ కాని యని పలికి వెండియు. 279

క॥ దానవవర! విను మిప్పుడు, యానార్హుఁడు గాఁడు బాలుఁ♦ డజ్ఞుఁడు స్కందుం,
డేనాఁడును మనకించుక, యైనన్ ద్వేషంబు గలదె♦ యాహవమందున్? 280

వ॥ అతనియాత్మజుండగు సేనానియు సాక్షాచ్ఛంకరుండ యగు యదృచ్ఛాగతి భవ
త్సోదరుండగు తారకుం డనభిజ్ఞుం డగుచు నతనితోడ యుద్ధం బొనర్చి నిధ
నంబునొందెఁ; నదియునుంగాక నాకనిలయు లగునస్మద్విరోధులచేతఁ బ్రార్థితుం
డై శంభుండు శక్తిధరు నరందముఁ గుమారునిం బనిచిన నబ్బాలుండు మనకునుపా
స్యుండుగాని యతనితోడఁ గలహించుట కర్జంబు గా దని యమోఘుండు పలికిన
విని శాంతిం బొంది మనంబున నాలోచించి మగుడి సింహాసనారూఢుండై శూర
పద్మండు బకమయూరశ్యేనచక్రవాకశుకప్రముఖులగు దైత్యులం బిలిచి
వస్త్రాభరణమాల్యాదుల బహూకరించి యేకాంతంబున. 281

—* శూరుఁడు కుమారుచరిత మెఱుంగఁ గోరి వేగుల నంపుట *—

క॥ బలయుతు లగుమీ రిత్తెఱి, నలసుబ్రహ్మణ్యుఁ జేరి ♦ యాఖ్యాసదృశం
బులయిన రూపంబులతోఁ, జెలఁగుచుఁ గుశలత్వ మొప్ప ♦ శీఘ్రముగాఁగన్. 282

శా॥ ప్రాయం బెంతయొ? రూప మేకరణియో? ♦ ప్రజ్ఞావిధం బెట్టిదో?
యేయుద్యోగము నందు వాటిలునో? వాఁ ♦ డెచ్చోఁ బ్రవర్తించునో?
నా యీశాత్మజుసేన లేకొలఁదియో? ♦ యాశౌర్య మేచందమో?
యాయస్త్రప్రస్ఫురణంబు లెట్టివియొ? త♦థ్యం బొప్పఁ దద్వృత్తముల్. 283

వ॥ సర్వంబును విచారించి రం డు పొం డని గూఢచారులం బనిచి సకలమంత్రిసమే
తుండై శూరపద్మండు హతుండైనతమ్మునిఁ దలంచుచుండె నంత. 284

చ॥ పువువిలుతుండు కేల శర♦పుంజము డించెఁ, జలించెఁ దారకల్,
ధవళిమఁ గాంచె దీపశిఖ, ♦ తామరసప్రభ విస్తరించె, జ
క్కవకవ కౌతుకోన్నతినిఁ ♦ గాంచె నటించె, నశించెఁ జీఁకటుల్,
రవి యుదయించెఁ బూర్వకుధ♦రంబునఁ, దెల్విని గాంచె దిక్తటుల్. 285

వ॥ ఇట్లు సూర్యోదయం బైనసమయంబున సుబ్రహ్మణ్యుండు హరిబ్రహ్మప్రముఖ
నిఖిలదేవమునిగణయుతుండై నిజసైన్యంబులు గొలువ నమ్మేరుమహీధరంబు
వీడ్కొని మనోజవంబున గగనపథంబు దక్షిణదిశ నొంది లోకానుగ్రహార్థంబు
గాఁ బరమేశ్వరకల్పితంబులైనదివ్యస్థలంబులు లోచనపర్వంబుగాఁ జూడం
దలంచి ప్రథమంబు మానవమాత్రోదకపానంబును, మాతృస్తన్యపాననివృత్తి
కరంబును, శివప్రియంబును, మనోరథాంకురోదయ కేదారంబును నగు కేదారం
బునుం జేరి ప్రముదితాంతరంగుండై కేదారలింగంబును భజించి, యనంతదివ్య
మహిమప్రకాశినియగు కాశినిం డాసి విశ్వనాథునిం గొనియాడి, నిరతిశయనిశ్శ్రే
యసానందమూలంబగు శ్రీశైలంబునుం గని, కరుణాసనాథు భ్రమరాంబికా
నాథుఁ బ్రశంసించి, విరూపాక్షంబున కరిగి విరూపాక్షేశ్వరుని వీక్షించి, సువ

ముఖరీతటభాసురంబగు దక్షిణకైలాసంబుఁ గాంచి, జ్ఞానప్రసూనాంబికామనోహరు నుపాసించి, నిజనివాసంబగు వేంకటాచలంబుం గనుంగొని, యట వటారణ్యంబునకుం జని యందు నూర్ధ్వతాండవపండితు మహానటుని సందర్శించి, భూషితాంభోధికాంచి యగు కాంచిఁ గాంచి, రసాలతరుమూలనివాసిని జంద్రకళాభాసిని సంస్తుతించి, నిజాభీష్టనిలయంబగు కుమారగోళంబుఁ జూచి, యరుణాచలంబున కరిగి యందు జ్యోతిర్మయలింగంబు నారాధించి, యందుండి చని వృద్ధాచలంబు వీక్షించి ప్రవృద్ధకుతూహలుండై చిదంబరంబుఁ బ్రవేశించి కనకసభాపతినిం గీర్తించి నిఖిలదురితనిరాకరణధురీణంబగు కుంభకోణంబునకుం జని మఱియు నన్యంబులగు శివస్థానంబు లన్నియు విలోకింపుచుఁ గావేరి కుదగ్భాగంబున విభాసిల్లు మణినదీతటంబున కరుదెంచి యందు. 286

చ॥ జలజముతోడ జక్కవలు ♦ సారెకు నుక్కఁ దమిస్రపుంజముల్
బలుమఱు నిక్కఁ, జిత్తజుని ♦ బారికిఁ జిక్క వియోగిసంఘ మిం
పలర, విహంగజాలము వి ♦ హారము దక్క, నభంబునందుఁ జు
క్కలు రహి కెక్కఁ, గ్రుంకె నల ♦ కంజహితుం డపరాబ్ధి గ్రుక్కునన్. 287

క॥ ఐంద్రిముఖచుంబనమ్మున, జంద్రుఁడు గావించి కుముద ♦ సంఘము లలరన్
సాంద్రతమఃపాటన ని, స్తంద్రవిభాభాసియై ము ♦ దంబు దలిర్పన్. 288

వ॥ అంత సుబ్రహ్మణ్యుం డారాత్రి మణినదీతటంబున నివసింపందలంచి విశ్వకర్మను నియోగించిన నతండు వివిధమణిచిత్రగృహనివహాలంకృతంబును, మహనీయదివ్యమణిమయగోపురప్రాకారమండపాద్యభిరామంబును, నభ్రంకషప్రాసాదజాలంబును, గమలకల్హారపరిమళమిళితకమనీయకాసారభాసురంబును, గుసుమితఫలితలలితవివిధతరులతాశోభితారామరమణీయంబును నగు కుమారనగరంబు సృజించి తన్మధ్యంబున నవరత్నమయంబైన రాజభవనంబు నిర్మించిన. 289

క॥ అందు వసించెను ముద మిం, పొందఁగ గౌరీతనూజుఁ ♦ డురువైభవ మిం
పొందఁగ సంక్రందనముఖ, బృందారకబృంద మంతఁ ♦ బ్రేమ దలిర్పన్. 290

వ॥ తదనుమతి యథార్హమందిరంబుల నిలిచి రంత నిశాముఖంబున నొక్క వనదేవత యింద్రనిక్షిప్తంబైన భూషణభాండంబుఁ గొనివచ్చి యింద్రశిబిరంబునందు రహస్యంబుగా నిందుచిన కొసంగిన నతం డాభాండం బుద్ఘాటనంబుఁ జేసి ప్రథమంబు శచీకాంతభూషణంబులఁ గని. 291

సీ॥ ఈ కుండలములె పో ♦ యిభరాజగామినీ, ఘనకటాక్షస్ఫూర్తిఁ ♦ గాంచునవియు
నీ కంకణంబులే ♦ రాకేందునిభవక్త్ర, హస్తావలంబన ♦ నమరునవియు
నీరత్నకాంచియే ♦ యిందీవరేక్షణ, కనుగుణంబుగఁ గాను ♦ నెనయు నదియు
నీ నూపురములె కా ♦ హేమలతాతన్వి, పాదాంబురుహసేవఁ ♦ బరగునవియు

ననుచు నిజవధూమణిమేన • నందమైన, యఖిలమణిభూషణశ్రేణి • నరసియరసి
గరిమ నెదఁజేర్చుఁ జేకొని•గారవించుఁ, గన్నుఁగవనొత్తు మృదుపద•కలనఁ బొగడు.

క॥ ఓరమణీకుచలికుచవి, హారమ! విమలప్రభావ•హారమ! ముక్తా
హారమ! నీవుం దొలఁగితి, హా! రమణీయతఁ బణంతి • నటఁ గూడ కొగిన్. 293

వ॥ అని యివ్విధంబున భూషణంబులు తిలకించి నిజపత్నిం దలంచి యింద్రుండు విర
హాకులేంద్రుండయ్యె. సహకారిదర్శనంబున నెవ్వారేనియు నట్ల తలంతురు. 294

క॥ అరవిందబాణుఁ డప్పుడు, విరితూపులుగూర్చి చెఱకు•వింటను వేడ్కన్
సురలోకవిభునిపై ని, ష్కరుణ న్నిగుడించి విగత•గర్వునిఁ జేసెన్. 295

వ॥ అప్పు డతండు. 296

క॥ కాముని శాతాస్త్రములు ని, కామవ్యథఁ జేయఁ దలఁకి • కామాతురుఁడై
కామిని సన్నిధివర్తిని గామినిఁ, గడుఁ దలఁచు మంద•గామిని నెదలోన్. 297

సీ॥ మలయసమీరంబు • మైసోక బెగ్గిలి, యహిరాజు రోమాలి • యనుచుఁ దూలు
మదకోకిలాధ్వనుల్ • మాటికి మ్రోసిన, హా రామ! యనుచు వే•మారుఁ దలఁచుఁ
జంద్రికాజాలంబు• సారెకుఁ బైకొన్న, నరుణబింబాధరా! • యనుచుఁ గుందు
నళులఝంకారంబు • లతిశయిల్లినఁ జెంత, హా చంద్రికామోద! • యనుచు సోలు
విరహతాపానలం బాత్మ • విస్తరిల్ల, ఘనఘనాఘననిభవేణి! • యనుచు వగచు
మోహతిమిరంబు నిబిడమై• మోహరింపఁ, జంద్రముఖి! యంచు నెంతయు•సంతపించు.

వ॥ ఇట్లు విరహవేదనావిహ్వలుండై సురవల్లభుండు పరిచారికాకరావలంబనంబుం
గొని పరివారవిరచితకుసుమతల్పంబున నొక్క నిమిషంబు శయనించి యంత
దుర్భరంబగు వియోగతాపంబునఁ గేళికోద్యానసరోవరపరిసరంబున విహ
రించి సుఖంబుఁ గానక విరహోద్రేకంబున నొక్కనిమిషంబు శయనించి
యంత దుర్భరంబగు వియోగతాపంబున యుగసహస్రకల్పంబుగా నా రాత్రిఁ
గడపె. 299

ఉ॥ అంతఁ బ్రభాతమైన నమ•రాధిపుఁ డాత్మను నిగ్రహించి సు
స్వాంతత గంధసారఘన•సారపరాగవిలేపనంబులన్
గంతుశిలీముఖప్రకర•కల్పితగాఢవికార మంతయున్
శాంతిని బొందఁజేసి గుహు•సన్నిధిఁ జేరెఁ దదీయసేవకుల్. 300

వ॥ అంతఁ గుమారుండు నిర్వర్తితప్రభాతకృత్యుండై జననీజనకచరణారవిందసమా
రాధనతత్పరుం డగుచు భక్తిపూర్ణంబైనమనంబున శంభులింగంబు నర్చింప
నారంభించె, నాసమయంబున. 301

—* హరుఁడు కుమారునకు దివ్యశరముల నొసంగుట *—

క॥ హరపూజార్థము గ్రక్కున, విరులన్ సమకూర్చి రమిత•వినయం బొప్పన్
హరియుం బ్రహ్మయు వజ్రియు, సురచారణసిద్ధగణము • సురుచిరభక్తిన్. 302

వ॥ అప్పు డవ్విధంబున నవ్విబుధసేనాని యనూననిష్ఠాగరిష్ఠుండై విధిపూర్వకం
బుగా వివిధమహావిభవం బలరం గృతపాశుపతవ్రతుండై యివ్విధంబున నర్చిం
పఁ బార్వతీసమేతంబుగాఁ బరమేశ్వరుండు వృషభవాహనారూఢుండై ప్రస
న్నుం డగుచు నక్కుమారునకు రౌద్రపాశుపతాదిమహాదివ్యాస్త్రంబు లొసంగి
యంతర్హితుం డయ్యె. 303

మ॥ సురసేనావిభుఁ డంత దేవగణముల్ • సుస్వాంతతం గొల్వ ది
వ్యరథస్థుండయి తత్పురి న్విడిచి శ • శ్వత్ప్రేమ నందందు నా
హరుదివ్యస్థలముల్ గనుంగొనఁగఁ బో•నాలోకితంబయ్యె వే
మరు మ్రోల న్మరుభూమి యెవ్వరి కగ•మ్యంబై మహాఘోరతన్. 304

సీ॥ సూర్యాంశుజాలముల్ • సూర్యకాంతములపై, నట్లను జ్వాలాక•ణాళిఁ గురియు
హేమంతరాత్రుల • నిందుదీధితులను, జేయజాల వొకింత • శీతలతను
స్నుహియాదిగాగల • క్షోణీరుహంబులు, వర్షర్తువుననైన • వాడుఁ బుట్టు
స్ఫుటితభూస్థలులంద•భోగిలోకనివాస, ఫణిఫణామణిరుచుల్ • ప్రస్ఫురిల్లుఁ
బక్షిసంఘంబు మృగపఙ్క్తి•పశుగణంబు, స్వేచ్ఛనట వచ్చి నిలువక•యేగు నవల
తక్షణంబున సంతాప•దహ్యమాన, తనువు లగుచును దన్మరు•స్థలమునందు 305

క॥ ఆమరుభూమిఁ జరింపుచు, వేమారు ననుగ్రహించె • విశ్వేశ్వరుఁ డా
స్వామి, తదాదిగ జంతు,స్తోమంబుల కదియు నధిక•సుఖదం బయ్యెన్. 306

వ॥ అంత నమ్మహాదేవతనయుం డమ్మరుభూమి విడిచి శీఘ్రంబ పశ్చిమగిరి కరిగి
రమణీయంబైన యబ్భూధరంబున తప్తుండును ననంతుండును నందియుఁ జతుర్ము
ఖుండును వజ్రపాణియు మాలియు నను షణ్మహర్షులు తపం బొనర్చుచుండి
త్రిభువనశరణ్యుండగు సుబ్రహ్మణ్యుం గని తచ్చరణారవిందంబులకుఁ బ్రణ
మిల్లి దూరంబున నిల్చి రెంతయు వినయంబున. 307

క॥ ఆసమయంబునఁ జెంగట, భాసురముగ నిలిచి • వారి పౌర్వికవృత్తం
బాసేనానికిఁ దెలిపెను, వాసవుఁ డత్యంతమధుర•వాగ్ధోరణులన్. 308

శా॥ స్వామీ! వీరు పరాశరర్షితనయుల్ • వ్యాసాగ్రజుల్ మున్ను మే
ధామాథ్యంబున మూర్ఖులై శరవణాం•తంబందు మత్స్యంబులన్
వేమారు న్వధియించి రజ్జువుల నెం•తేఁ గూర్చి క్రీడింపఁగా
నామౌనీంద్రుఁడు చూచి నందనులపో•ద్యత్క్రూరకృత్యం బొగిన్. 309

వ॥ అత్యంతరోషంబునఁ బుత్త్రిలారా! మీర లవివేకులై మహామోహంబున వ్యర్థంబుగా మత్స్యహింసకు లయితిరి కావున మీరలు మత్స్యంబులై జనింపుఁ డని శాపం బొసంగిన. 310

క॥ శప్తులయి వార లాఋర్వరు, తస్త్రాదిమహర్షు లపుడు ♦ తండ్రికి నతులై
దృప్తతను వీడి వేడిరి, తప్తమనోజలజు లగుచుఁ ♦ దగ వినయమునన్. 311

వ॥ మునీంద్రా! మాయజ్ఞానకృత్యంబు సహించి శాపవిమోచనంబు కరుణింపు మని ప్రార్థింపుచు మూర్ధతటఘటితకరపుటులై నిలిచినం గరుణించి యమ్మహామునీంద్రుండు శాపభయాకులులైన పుత్త్రులం బిలిచి మీరు పార్వతీస్తన్యంబు లెప్పుడు గ్రోలుదు రప్పుడు శాపవిముక్తు లగుదు రని యనుగ్రహించి చనియె; నంత ఋషికుమారులు విప్రరూపంబులు విడిచి మీనంబులై గంగాశరవణాంతంబునఁ జేరి చరించిరి. 312

శా॥ ఈరీతిం జిరకాలమున్ జనినచో ♦ నెంతేని నీవుర్ జయ
శ్రీ రాజిల్ల జనించి శంకరునకుం, ♦ జెన్నొందు గంగానదీ
తీరంబందు శరాటవీస్థలమునన్ ♦ దివ్యంబు నచ్ఛామృతా
సారంబై తగు శైలరాజతనయా♦స్తన్యం బొగిన్ గ్రోలఁగన్. 313

వ॥ ఆసమయంబున జలాశయాంతర్గతంబైన తదీయస్తన్యంబులం గ్రోలి మును లప్పుడు శాపవిముక్తులై పూర్వరూపంబు లొంది దేవీకుమారసహితుండైన యిందుశేఖరుచరణారవిందంబులకుఁ బ్రణమిల్లి యవిముక్తశివసన్నిధానంబున నశేషజగజ్జననియగుమహాదేవికి నమస్కరించిస్తుతియించిన సంతుష్టుండై వారలఁ గని మహాదేవుం డిట్లనియె. 314

క॥ నాయాజ్ఞ మీకు శాపము, వోయెం; బరశిఖరి ♦ నింక భూరితపంబుం
జేయుఁడు; సుబ్రహ్మణ్యుం, డాయదిక్కి వచ్చు నప్పు ♦ డాతనికరుణన్. 315

వ॥ కృతార్థులయ్యెదరు పొం డని యీశ్వరుం డనుజ్ఞ నొసంగెఁ గావున వీర లివ్విధంబున భవత్పాదారవిందసందర్శనోత్సుకులై నేఁడు ధన్యతఁ గాంచిరి. 316

క॥ అని యింద్రుఁడు వచియించిన, విని శంభుతనూభవుండు ♦ వీనులవిందుం
దనరఁగ నాతప్తాదుల, ఘనమహిమ ననుగ్రహించెఁ ♦ గరుణాన్వితుఁడై. 317

వ॥ అంత వారలఁ దోడ్కొని తారకాంతకుండు వెడలి యుత్తుంగసౌధజాలంబు, నున్నతమణిగోపురంబు, నరుతరరత్నసదనాలంకృతంబు, నుద్భూతమందానిలహృద్యంబు, నుద్యానకాసారరమణీయంబు, వివిధసంపత్పరిపూర్ణంబు, విశాలంబు, విచిత్రంబు, విశ్వకర్మనిర్మితంబు నైన శాంతిపురంబును బ్రవేశించి

తత్పురమధ్యంబున దివ్యభవనంబునందు హాహాహూహూప్రముఖులగు గంధర్వగణంబులు తుంబురునారదాదులు నశిదైవంబు సమానుషంబైన నిజకర్మవృత్తాంతంబులం గీర్తింపుచు గానంబు లొనరింప హరిబ్రహ్మాదినిఖిలసురగణంబులు పుష్పవర్షంబులు వర్షింప, సప్తమరుత్తులును సేవింప, నగ్నియు వరుణుండును ఛత్రంబులు ధరియించి కొలువ, దిక్పాలకులు తాళవృంతముల వీవ వీరబాహుండు కనకరత్నాఢ్యంబగు ఖడ్గంబు వట్టి ముందట నిలువం దక్కిన మణికన్యకాతనూజు లెనమండ్రును గణవర్యులనియుతంబును యథాయోగ్యోపచారంబుల భజింప షడ్వక్త్రుండును ద్వాదశభుజుండును ద్విషణ్ణయన పంకజుండును స్మేరవక్త్రుండును సుదారాంగుండును విచిత్రమకుటోజ్జ్వలుండును నై విరాజమానరత్నదివ్యసింహాసనాసీనుండయి యుండె. 318

తే॥ అపుడు సింహాసనంబున ♦ నలరుచుండు, శరవణోద్భవు దేవతా♦సార్వభౌము
హరివిరించిముఖామరు ♦ లఖిలమునులు, పరగ వీక్షించి రక్షిసా♦ఫల్య మెసఁగ. 319

వ॥ అంత నక్కుమారుండు దేవతల కిట్లనియె. 320

తే॥ అసురు లెందరు? వా రెవ్వ ♦ రరయ? రూప, మెట్లు వారికి? జనియించి♦ రెవ్వరికిని
వాఁరు? కడుముఖ్యుఁ డెవ్వాఁడు♦ వారిలోన?, నఖిలము వచింపఁదగును♦యథార్థముగను.

వ॥ అనిన నాశంభుతనయునివచనంబు లాకర్ణించి హరిబ్రహ్మాదులు పరస్పరసమావలోకనం బొనర్చుచుఁ గార్యకోవిదుండగు బృహస్పతిని సభాస్థలంబునఁ గనుంగొని సేనాని యడిగినదానికి నుత్తరం బొసంగు మనిన గురుండు కృతాంజలియై వారివృత్తాంతం బఖిలంబును జగద్గురుండును యోగిహృదయ గృహస్థుండును నగు షణ్ముఖునకుఁ జెప్పందొడంగె. 322

తే॥ అనుచు సూతుండు సకలవే♦దార్థసదృశ, మైనసంభవకాండంబు♦నాదరమున
శౌనకాదుల కెఱిఁగించె♦శ్రవణయుగళి, సారె నమృతంబుఁజిలికిన♦చంద మలర.

—* ఆ శ్వా సా ం త ము *—

శా॥ రాజీవధ్వజభంగ! తాపసమనో♦రాజీవపీఠస్థితా!
రాజీవాక్షుసమర్పితోజ్జ్వలదృశా♦రాజీవసంతర్పితా!
రాజీవాప్తశశాంకవహ్నినయనా! ♦ రాజీవగర్భస్తుతా!
రాజీవారికళావతంస! సుమనో♦రాజీవరాభీష్టదా! 324

క॥ కోదండీకృతభూధర!, వేదండాజినదుకూల! ♦ విమలశుభాంగా!
వేదాంతసౌధఖేలన!, వేదవ్రజఖేటదళిత♦విమతనిశాటా! 325

మాలినీవృత్తము.

పురదనుజవిదారా! భోగికేయూరహారా!
పరమనిగమసారా భక్తహృత్పద్మసూరా!
నిరుపమసుకుమారా! నిర్జితారాతివీరా!
స్ఫురదనఘవిహారా! భూరికారుణ్యపూరా!

గద్య.

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్త్రి సకలసుకవి జనానుగ్రహపాత్త్రి సుగుణస్తోత్త్రి పవిత్త్రచరిత్త్రి కాశ్యపసగోత్త్రి కోడూరి యెల్లనామాత్యపౌత్త్రి శంకరామాత్యలక్ష్మాంబికాతనయ వినయ విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర సంహితయందలి శివరహస్యఖండంబున సంభవ కాండంబునందుఁ బంచమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

అసురకాండము.

ప్రథమాశ్వాసము.

లక్ష్మీశస్తుతపద !
నీలగళా ! మురుసువంశ ♦ నీరధితారా
పాలక ! ముళువాగళుభూ
పాలకకరుణాంతరంగ! ♦ భవ! శివలింగా ! 1

వ॥ అవధరింపుము; శౌనకాదిమహామును లంత సూతుం గనుంగొని వాక్సుమంబుల నర్చించి శూరపద్మసింహవక్త్రతారకుల యుత్పత్తియు, నితరదానవుల జన్మప్రకారం బంతయు షణ్ముఖునకు బృహస్పతి యెఱింగించిన ప్రకారంబున మా కెఱింగింపుము. తదాకర్ణన కుతూహలం బయ్యెడి ననవుడు మునీంద్రులకు సూతుం డిట్లనియె. 2

గీ॥ వినుఁడు ఋషులార! వీనుల ♦ విందుగాఁగ, గరిమ వచియింతు నిక్కథఁ ♦ గ్రమముదనర
గురుతపోనిధి దైతేయగు ♦ రుఁడు గలఁడు, కశ్యపాఖ్యుండు సత్యవా ♦ గ్ధర్మపరుఁడు.

సీ॥ ఆతఁడు దితియందు ♦ నద్భుతవరశౌర్య, గుణుల నఱువదాఱు ♦ కోట్లు పరఁగ
దైత్యులఁ గల్పించెఁ ♦ దద్దయు వారిలో, నధికుఁడై శ్రీమంతుఁ ♦ డగుచుఁ దనరు
నసురేంద్రుఁ డనఁగ మ ♦ హాసురుం డాతఁడు, మంగళకేసిని ♦ మహిమఁ గూడి
సుందరీరత్నంబు ♦ సురసను బుట్టించె, నాకొమ్మ శుక్రుని ♦ నధికభక్తిఁ,
గడు నుపాసనఁ జేసిన ♦ గరిమ మెచ్చి, దనుజగురుఁ డంత సకలవి ♦ ద్యలను హృద్య
ముగ నొసంగుచు నాదర ♦ పూర్వకముగ, దాని కొనరించె మాయాభి ♦ ధానమలర. 4

—* శుక్రువరమున మాయ మోహనాంగియై కశ్యపుని మోహింపఁజేయుట *—

వ॥ మఱియు శుక్రుండు తనమనంబున దివిజసమృద్ధియు దనుజక్షయంబునుం దల
పోసి బ్రహ్మాధ్వరంబున శైలాదిశాపంబున దేవతలకు సంపత్ప్రశమనం బగునని
యాగామికార్యం బాలోకించి మాయను బిలిచి యిట్లనియె. 5

క॥ అసురుల నెల్లను మాఱ్కొని, రసదృశబలు లగుచు నమరు ♦ లాహవతలమం
దసురేంద్రుఁడు మీ తండ్రియుఁ, దెసఁజెడి దుఃఖార్తుఁ డయ్యె ♦ దివిజులచేతన్. 6

ఉ॥ ఇప్పుడు దానవప్రకర ♦ మెల్లఁ గృపామతిఁ జేసి ప్రోవవే
కప్పురగంధి! నీ వెలమిఁ ♦ గశ్యపుఁ బొంది, తనూజులం బ్రియం
బొప్పఁగఁ గాంచి, పేరలిడి ♦ యుత్సుకత న్నవనవ్రతంబులుం
జెప్పి, సురక్షయంబునకు ♦ శీఘ్రమ నీవు తపంబు సల్పుమా. 7

వ॥ అనిన శుక్రువచనంబు లంగీకరించి తండ్రికి విజ్ఞాపనంబుఁ జేసి వెడలి మార్గం
బున నందఱు మోహితు లగుచుండ మూర్తీభవించిన మాయయుంబోలె,
నమ్మగువ కశ్యపునాశ్రమంబుఁ జేరి యందు విచిత్రమణిమండపంబులును, విశా
లక్రీడానగంబులును, వివిధపుష్పఫలశోభితోద్యానంబులును, విమలజలాసారకా
సారంబులును నిమిషమాత్రంబున నిర్మించినం గనుంగొని కశ్యపుం డాశ్చర్యంబు
నొందుచు. 8

సీ॥ మండపావళు లిందు ♦ మదికి నందంబయ్యె, మణిభిత్తిగతచిత్ర ♦ మహిమ లలర
గోపురవ్రజ మిందుఁ ♦ గుతుకప్రదంబయ్యె, నంబరపరిచుంబి ♦ యగుచు మిగుల
నుద్యానవను లిందు ♦ హృద్యంబులై యొప్పె, భాసురసౌరభ ♦ ప్రసవములను
పద్మాకరంబులు ♦ పరికింప నరుదయ్యె, రత్నసోపానముల్ ♦ రహి దలిర్పఁ
బద్మగర్భుండు కల్పన ♦ బన్నెనొక్కొ, శేషశయనుండు నిర్మింపఁ ♦ జేసెనొక్కొ
త్రిదశు లెవ్వార లిటులని ♦ ర్మించిరొక్కొ, యెన్నఁడైనను గంటిమె ♦ యివియు నిచట?

వ॥ అని విస్మయోర్మికాడోలాయమానమానసుండై యుండ, నంగజరాజ్యసౌభా
గ్యనిధానంబునం బోలెఁ గురంగట నప్పర్వతశృంగంబున. 10

—* కశ్యపుఁడు మాయను వీక్షించుట *—

క॥ తొలకరిమెఱుంగువిధమున, దళుకున్ బంగారుబొమ్మ ♦ దనరినరీతిం
దులకించునిండుచందురు,కళ యోయనఁ గమలనయన ♦ గనుపడె నపుడున్. 11

శా॥ ఆచంచచ్చపలాయతాక్షినగుమో ♦ మందంబు లేనవ్వుసొం
పాచొక్కంపుటొయార మాసొగసుపెం ♦ పాముద్దుకెమ్మోవిడా

లాచన్నుంగవపొంక మాటలబెడం ♦ గాపల్కు కన్దోయిబె
ళ్కాచిత్రాంగితనూవిలాసరుచు లా♦హా! యెన్నఁగా శక్యమే? 12

క॥ చిత్రవిచిత్రద్యుతుల, న్నేత్రోత్సవమొప్ప ధాత ♦ నిర్మించెనొకో
యీత్రిజగన్నుతమాయను, జిత్రాంగి యటంచు జగతిఁ ♦ జెప్పఁగవచ్చున్. 13

సీ॥ కటిసీమసవరించు♦కనకాంశుకచ్ఛాయ, లరుణాంఘ్రిరుచికి జో♦హారు సేయఁ
దపనీయమయవజ్ర♦తాటంకదీధితుల్, తళుకుఁజెక్కులకుఁ గై♦దండ యొసఁగ
రమణీయకుచకుంభ♦రత్నహారద్యుతుల్, మేఖలాప్రభలతో ♦ మేలమాడ
ముక్కునఁ జేర్చిన ♦ ముత్యంపుముంగర, దరహాసదీప్తి కుత్కలికఁ ♦ బెనుప
మేననలఁదినఘనసార♦మిళితలలిత, గంధసారంబుమైతావి ♦ బాంధవంబు
నెరపఁ ద్రిభువనమోహన♦నిరుపమాన, భవ్యశృంగారవిభవంబు ♦ భాసిలంగ.

చ॥ కటి నటియింప వేణి, తెలి♦కన్గవబెళ్కులు సాంద్రచంద్రికా
చ్ఛటలను నింప సూరెలను ♦ సైకపుఁగాను వణంక మేఖలా,
చటులఝుణంఝుణార్భటులు ♦ సందడిలంగ, విలాసమొప్ప, న
చ్చట విహరించు పద్మదళచారు♦విలోచన జూసి మాఁటికిన్. 15

ఉ॥ దానివిలోచనాబ్జదళ♦ధాళధళీవిలసత్సుధోర్మికల్
దానిముఖేందుబింబసము♦దంచితమంజులమందహాసముల్
దానితటిల్లతాద్యుతిని♦ధానవపీనతనూవిలాసముల్
మానివరుండు చూచి యస♦మానమనోజనితానురాగుఁడై. 16

సీ॥ కలికివేనలిసౌరు ♦ ఘనఘనద్యుతిమీరు, చెలువనెమ్మోము ని♦ర్జించు సోముఁ
బోలఁతికన్గవడాలు ♦ పూవిల్తు నెరడాలు, సకియమోవి సుధార♦సంపుదీవి
తరుణికంధరరంగు ♦ దరవిలాస మెసంగుఁ, గాంతపాలిండ్లు బం♦గారుగిండ్లు
పద్మలోచనకేలు ♦ పంకజంబుల నేలు, నతివనూగారు నీ♦లాహిఁ గేరుఁ
గాను తిలకింప కేసరి♦కౌను సాటి, వళులు భామిని కూర్మికా♦వళులు దలఁప
నూరు లింతికి రంభాది♦యూర తార!, తరమె కొనియాడ నీసుధా♦ధరను ధరను.

క॥ పల్లవదీధితిఁ గేరుం, బల్లవదీధితియుఁ జెలికి ♦ భాసురసుమనో
వల్లి న్నగు మై సుమనో,వల్లిన్ సరిఁబోలు నౌర! ♦ వాంఛాఘటనన్. 18

వ॥ అని తదీయసౌందర్యమోహితాంతరంగుండై మునిపుంగవుం డాలతాంగినిం
జేరంబోయి యిట్లనియె. 19

చ॥ ఎవ్వతె వీవు? పద్మముఖి! ♦ యెయ్యది నీయభిధాన? యొంటిగా
నివ్వని నుండ నేల? యని ♦ కెయ్యది? నీతలిదండ్రు లెవ్వరో
జవ్వని! తెల్పుమన్న ముని♦చంద్రున కాగజరాజయాన వే
నవ్వు చెలంగ నిట్లనియె ♦ నాదుతపస్సుల మానగం బిలన్. 20

వ॥ తపస్వినియగు నాకు నొంటిఁ జరించుట యుక్తంబు గదా పెక్కుమాటల పని యేమి వినుము చెప్పెద. 21

క॥ బంగరుగుబ్బలినుండియు, గంగాస్నానం బొనర్పఁ♦గా నిచ్చటి కే
నం గర మరుదెంచితి ముని,పుంగవ! నిలు మిచట వేగ♦ముగఁ బోవలయున్, 22

వ॥ అనిన నత్తరుణికి మునిపుంగవుం డిట్లనియె. 23

గీ॥ గంగ సకలతీర్థములు స్వ♦ర్గమును నేని, నిందు రావింతుఁ జననేల♦యిందువదన!
సుతులనొసఁగెద మఱిదివ్య♦సుందరులను, నీకుఁ బరిచారికలఁ జేతు♦నెయ్యమలర. 24

వ॥ ఈరమ్యంబైన విజనస్థలంబున నాతోడ రమింప నంగీకరింపు మనవు డానెలంత నవ్వుచు నంతర్ధానంబు నొందె నంత. 25

క॥ ఇంతిం గానక యంతట, నెంతయు మోహంబుతోడ ♦ నేకాంతమునన్
వంతం గశ్యపమౌనియుఁ. గంతునిశాతాస్త్రజాల♦కంపితతనుఁడై. 26

ఉ॥ ఫుల్లసరోజనేత్రి పరి♦పూర్ణసుధాకరచారువక్త్రి వి
ద్యుల్లలితాంగి నన్ను విర♦హోదధి ముంచి భ్రమించి పోయె నో
మల్లియలార! యోకుసుమ♦మంజరులార! నగంబులార! మీ
రెల్ల రెఱుంగరే యనుచు ♦ నెల్లెడ నారయు నింతి నెంతయున్. 27

సీ॥ ఏదిక్కు నెలుఁగైన ♦ నెలనాగపలు కని, వీనులవిందుగా♦వినఁ గడంగు
నెచటఁ దళుక్కన♦నిందునిభాననా,తనుకాంతి యనుచు సం♦తసము నొందు
నెందుఁ జప్పుడు విన్న ♦ నిందీవరేక్షణ, చనుదెంచె ననుచును ♦ సంభ్రమించు
నెక్కడ గమ్మని♦యెలమివాసన సోఁక, నబ్జాక్షిమైతావి ♦ యనుచు మెచ్చు
నట్లుకాకున్న హాయని♦యార్తిఁ జెందు,నుస్సురను కన్నుఁగవ మోడ్చు♦నుర్వివ్రాలు
నలుదెసలుచూచుఁజింతించు ♦ గళవళించు, నహహా! మునిచంద్రు మోహమే
♦ మనఁగవచ్చు 28

వ॥ మఱియును. 29

సీ॥ నెలఁత కెమ్మోవి తే♦నియ లానకుండిన, నంగజానలతాప ♦ మారు టెట్లు?
కమలాక్షిముఖచంద్రు♦గరిమఁ జూడక యున్న, బలు మోహతిమిరంబు♦ బాయు టెట్లు?
కాంతచన్నుంతులు ♦ గౌఁగిలింపక యున్నఁ, గడు సౌమనస్యంబు♦ గాంచు టెట్లు?
తన్వంగిమైతీవె♦దండఁ జేరక యున్న, వాంఛితఫలములు ♦ వడయు టెట్లు?
అనుచు విలపించు వర్షించు ♦ నశ్రుతతులు,మందమారుతములకుమి♦ళిందములకుఁ
జందమామకుశుకపిక♦బృందములకుఁ, గుందములకును పలుమారు ♦ గ్రుందమళికి,

వ॥ ఇట్లు విరహవేదనాదోధూయమానమానసుండైన యమ్మునిం గని కురంగట
నక్కురంగలోచన మగుడఁ బ్రసన్నమైన దానిం గని విస్మయమానముఖాం
బుజుండై తాపసోత్తముండు పెన్నిధిం గన్న పేదచందంబున నానందంబు నొందె.

చ॥ అలికులవేణి! చారువిక♦చాబ్జవిలోచన! కీరవాణి! కో
మలి! వెలలేనిమానికమ! ♦ మారునిపట్టపుదంతి! కామినీ
తిలకమ! యేల దాచెదవు? ♦ తియ్యని వాతెఱ తేనె లియ్యవే!
కులుకుమెఱుంగుగుబ్బలను ♦ గుచ్చి కవుంగిటఁ జేర్పవే నన్నున్! 32

వ॥ అని ప్రార్థింపుచు. 33

క॥ ప్రణయాన్వితుండై మాయకుఁ, బ్రణమిల్లినఁ గాంచి మగువ ♦ భావజశితమా
ర్గణహతుఁ డగుమానికులా, గ్రణి కనె మృదుమంజుఫణితి ♦ గరిమ దలిర్పన్. 34

క॥ మునివర! నే నేరూపం, బనయము ధరియింతు నెలమి ♦ నారూపము నీ
కనువుపడెనేని నాతో, ఘనముగఁ గ్రీడింపు మదికిఁ ♦ గౌతుక మెసఁగన్. 35

——* మాయ కశ్యపునివలన శూరపద్మాదిదనుజులఁ బడయుట *——

వ॥ అనిన వల్లెయని మునీంద్రుండు మగువ కనురూపంబుగాఁ గామరూపధరుండై
విజనస్థలంబగు నొక్కమణిమండపమునందు. 36

మ॥ చెలువొందన్ మునిచంద్రుఁ డాశశిముఖిం ♦ జేపట్టి పూసెజ్జ కు
త్కలికన్ జేర్చఁగ నంతలోనన లతా♦తన్వంగి బల్సిగ్గునం
దెలివాల్గన్నులడాలు చెన్నెసఁగ నెం♦తే చారుమందస్మితం
బొలయం జెంతకుఁ జేరె రత్నవలయ♦ప్రోద్యన్నినాదంబులన్. 37

వ॥ ఇట్లంగజకేళీవినోదంబుల నయ్యిరువురు గూడిరి. 38

——* శూరపద్మాది జననము *——

గీ॥ ప్రథమయామంబునందున♦ప్పడఁతికపుడు, శూరపద్ముండుజనియించె♦శూరవరుఁడు
దంపతులఘర్మజలములఁ♦దనరఁ బుట్టె, నసురవాహిని త్రింశత్స♦హస్రములును.

వ॥ మఱియు మండపాంతరంబున సింహరూపంబులు ధరియించి ద్వితీయయామం
బున నయ్యిరువురుఁ గ్రీడించిన సహస్రవక్త్రంబులును, ద్విసహస్రబాహువులుం
జెలంగ సింహవక్త్రుం డుద్భవంబయ్యె; నంత దంపతులసురతకాలస్వేదజలంబుల
వలనఁ జత్వారింశత్సహస్రంబులు నసురవాహినులు ప్రాదుర్భవము నొందె
మఱియు. 40

చ॥ పరగఁ దృతీయయామమున ♦ భవ్యమణీమయమండపంబునఁ
గరివరరూపము ల్వెలయఁ♦గా మరుకేళిఁ బెనంగ నప్పుడ

య్యిరువుర కుద్భవించెఁ గడు ♦ నేనుఁగుమోము సెలంగఁ దారకుం
డురుతరశౌర్యశాలి సమ♦రోగ్రసమగ్రమహాగ్రహుం డొగిన్. 41

వ॥ తత్సురతకాలజనితఘర్మకణంబులఁ జత్వారింశత్సహస్రవాహినులు గజరూపంబులై జనించె. 42

క॥ నాలవజామున నిరువురు, మేలగుమణిమండపముల ♦ మిన్నగ రతులం
దేలి రజాకృతు లగుచును, నాళీకశరాళుఁ డస్త్ర♦నైపుణి నేర్పన్. 43

వ॥ అప్పు డజవక్త్రి యనుకన్యకయుం బుట్టెఁ దన్మనోజక్రీడావేళాంగజనితస్వేదజాలంబుల నజరూపంబులతోడఁ ద్రింశత్సహస్రాసురవాహిను లుద్భవంబయ్యె; నంతఁ బ్రభాతం బయిన నొక్కమండపంబునఁ దరక్షువ్యాఘ్రమృగగోభల్లూకవరాహగోమాయుప్రముఖరూపంబులఁ గ్రీడించిన నరువదివేల వాహినులు సంభవించె; నిట్లు తత్తద్రూపంబులుగల్గి ద్విలక్షగణితంబులైన యసురులను, శూరపద్మసింహవక్త్ర తారకుల నజముఖి యనుకన్యకను, వికచలోచనకమలంబులం గనుంగొనుచు, నయ్యిరువురు సంతోషించిరి. 44

క॥ జననీజనకులపదములఁ, బ్రణమిల్లుచు భక్తి ♦ శూరపద్ముఁడు వల్కెన్
ఘనకృప మా కొకకృత్యం,బు నియోగింపఁగవలయు ♦ మోదం బలరన్. 45

వ॥ అనినఁ గశ్యపుఁడు కుమారులం జూచి పుత్త్రులారా ! వినుండు తపంబు మీకుఁ గర్తవ్యంబు; తపంబునంగాదె పూర్వకాలంబున దేవతలు దేవత్వంబు నొందిరి; తపంబున బుషులు జీవన్ముక్తులైరి. త్రిపదార్థవిజ్ఞానంబు సంపాదింపందగినది; విజ్ఞానంబున శివపదప్రాప్తియగు; దురితక్షయార్థంబు ధర్మం బనుష్ఠేయంబు; ధర్మంబున మునులు పూర్వంబున స్వర్లోకాదులొందిరి. ఈగుణంబులుగల్గి వీతకల్మషులైన మీకు శివానుగ్రహంబు లభించు నిందులకు సందియంబు లేదు; శంభు ప్రసాదంబున నైహికాముష్మికఫలంబులు సిద్ధించును. 46

క॥ హరియున్ బ్రహ్మయు శుక్రుఁడు, సుర లెల్లఁ దపంబుచేత♦సువ్వె ధరిత్రిన్
హరుకృపకుఁ బాత్రు లగుచును, బరగిరి స్వస్థానములను ♦ ప్రాభవమొప్పన్.

క॥ మునులుం గొందఱు పూర్వము, ఘనమహిమఁ దపంబొనర్చి♦ కాదే లోకం
బున నీశానుగ్రహమునఁ, దనరుచుఁ జెలువొంది రీప్సి♦తంబులచేతన్. 48

వ॥ అదిగావున సర్వప్రయత్నంబుల మీరు తపంబుచేత శివుని సంతోషింపంజేసి భుక్తిముక్తులు వడయవలయు; వినుండు సెప్పెద. మున్ను తపఃప్రభావంబునఁ గుత్సుండు మృతమైనకన్యకను నిద్రమేల్కొనంజేసినట్లు పునర్జీవితం జేసె. మఱియు, గజంబునకు దేవత్వం బొసంగెఁ; దపోమహిమను మృకండుండు బ్రహ్మవిష్ణ్వాదిపూజితుండైనపుత్త్రునిం బడసె; మార్కండేయుండును దపంబున

నయ్యీశ్వరప్రసాదంబు నొందె, మృత్యువుం జయించె; నని పలికి మునివర్యుం
డూరకుండె నంత. 49

గీ॥ జననిమాయయుఁ బుత్త్రుల • కనియెఁ బ్రేమ, యోగివర్యుండుమీ తండ్రి • యుచితముగను
నెద్ది వచియించె నది మీ క • భీష్టమైన, కృత్య మనుచుఁ దలంపుఁడీ • సత్యముగను.

వ॥ మఱియు నైశ్వర్యంబును శౌర్యంబును నాయువుం గీర్తియుఁ బ్రాభవంబును
బౌరుషధుర్యులైనమీచేత నార్జింపఁదగినవి. ఉత్తరదిగ్భాగంబున ప్రసిద్ధం
బగు వటద్వీపంబు తనరు; నందు నీశ్వరసంతుష్టికొఱకు వీరయాగంబు సేయుం;
డాయాగంబున కపేక్షితంబులైన ద్రవ్యంబు లొసంగెద; నందువలనఁ బ్రస
న్నుండై గౌరీశ్వరుండు మీకోరినయభీష్టంబు లొసంగు నని పల్కి యక్కా
మిని కుమారులకు మంత్రతంత్రరహస్యంబు లుపదేశించి వారల వీడ్కొని
చనియె. 51

తే॥ మఱియుమునివర్యువీక్షించి • మాయపలికెఁ బొందితిని నిన్ను నెంతయు • బుత్త్రకాంతు
గలిగి రనుపమశౌర్యవి • ఖ్యాతులైన, నందనులు నాకు మదికి నా • నంద మలర. 52

వ॥ ఇంకేను దపంబు సలుపం బోయెద నని పలికి యత్తరుణి యథేచ్ఛ నరిగె
నంత. 53

క॥ వనిత యటుపోవఁ గశ్యప, మునివరుఁ డతిఖిన్నుఁ డగుచు • మూఢుఁడుపోలెం
గనునీరు దొరఁగ నేడ్చెను, వనజాక్షినిఁ గానలేక • వ్యాకులమతియై. 54

వ॥ అంతఁ బద్మగర్భుం డతనిం గనుంగొని కశ్యప! నీ విట్లేల నజ్ఞుండుపోలె విల
పించెదు, రోదనం బుడుగుము; మదాజ్ఞ నింక సుఖివై తద్దోషప్రశమనార్థంబు
మహేశ్వరు నుద్దేశించి సర్వాఘనివారకంబైన తీవ్రతపం బొనర్పు మని యాజ్ఞా
పించి బ్రహ్మ యంతర్హితుండయ్యె. 55

తే॥ కశ్యపుఁడును జపోనిష్ఠఁ • గాంచఁదలఁచి, స్వాశ్రమంబున కరిగెను • జక్క నంత
నందు మాయావినిర్మిత • మైనయట్టి, మండపాదులు గనుఁగొన • మాయమయ్యె.

—* శుక్రుఁడు శూరపద్మాదులకు శైవమంత్రంబు లుపదేశించుట *—

తే॥ శూరపద్మాసురుం డంత • సురుచిరముగ, నీశ్వరప్రీతి కనుజస • మేతుఁ డగుచు
యాగమును జేయనరుగుచో • నపుడు త్రోవ, దైవవశమున నెదురయ్యె • దైత్యగురుఁడు.

వ॥ ఇట్లెదురుపడి భీమరూపులగువారలం గని భయంపడి శుక్రుండు తత్ప్రసాద
కారణంబులగు వశ్యమంత్రంబులు జపించుచు శూరపద్మునికటంబుఁ జేరి
నేను మీకు గురుండ నని తెలిపిన దానవుం డాచార్యపాదంబుల కభివందనం
బొనర్చి వినయంబున విరచితాంజలిపుటుండై తమ్ములతో దండ నిలిచిన. 58

క॥ దివిజారి కపుడు శుక్రుఁడు, సవనము నిర్విఘ్నముగను ♦ సాఁగఁగ గృపతో
శ్రవణపుటంబునఁ దిన్నగ, శివమంత్రముఁ జెప్పి చనియె ♦ శీఘ్రంబ యతఁడున్. 59

వ॥ శూరపద్ముం డంత భ్రాతృసమేతుండై సైన్యంబులతోడ వటద్వీపంబుఁ జేరి యందు దశసహస్రయోజనపరిమాణంబుగా యాగశాలఁ గావించి మహీధరంబులు ప్రాకారంబులుగా నొనర్చుచు నానాయుధసమేతసైన్యంబులం జుట్టును నిలువ నియోగించి తన్మధ్యప్రదేశంబున సహస్రయోజనాయామసమ్మితంబగు వహ్నికుండంబు సృజించి దానిచుట్టు నష్టోత్తరశతకుండంబులును వానిచుట్టు మఱియు సహస్రకుండంబులు నిర్మించి యందుఁ బ్రధానకుండంబున దానవుండు హోమంబున కుపక్రమింపఁబోయె నాసమయంబున. 60

క॥ బుసఁగొట్టుచు విషకీలలు, దెసల న్నిగుడంగ నొక్క ♦ దీర్ఘఫణీంద్రం
బసదృశఘోరాకృతితో, నసురేంద్రునియజ్ఞకుండ ♦ మందు జనించెన్. 61

వ॥ అప్పు డారాక్షసేంద్రుండు దాని పాతాళంబునకుం దరిమి కుండం బలంకరించి తత్కుండమధ్యంబున వజ్రస్తంభంబుఁ బ్రతిష్ఠాపించి నిష్ఠాగరిష్ఠుండై దుర్గాభైరవభద్రకాళీ చాముండా భూతప్రేతపిశాచఢాకినీగణసంఘాతంబుల నాకర్షించి దిగ్బంధనంబుఁ జేసి హోమంబున కారంభించె; నపుడు మాయయు యాగార్థంబుగా ద్రవ్యంబు లపామార్గార్కపలాశనింబప్లక్షతింత్రిణీభూతవాసంబు లివియాదియైనసమిధలను, క్షీరాజ్యమధుతైలంబులును, బహువిధంబులైనమధువులును ముద్గమాషతిలకుళుత్థసర్షపతండులంబులును, వ్రీహులును, గోఛాగమహిషాదిజంతుసహస్రంబులరుధిరమాంసంబులును, ఘనసారమృగమదచందనంబులును, విచిత్రపరిమళంబులగు కుసుమంబులును, దర్భలును, జుహూలును, ప్రస్తరంబును, స్వధితియు, నరణియు, మొదలైనయాగోపకరణంబులును, ద్విసహస్రయోజనమానంబుగాఁ దెచ్చి యిచ్చిన శూరపద్ముం డంత. 62

తే॥ అరణి మథియించి పావకు ♦ నాజ్యధారఁ, బ్రజ్వలింపఁగఁ జేయుచు ♦ భక్తిదనర
ద్రవ్యకోటులువరసతో ♦ దహనునందుఁ, బొసఁగ వ్రేల్చెను శివమంత్ర ♦ పూర్వకముగ.

వ॥ అవ్విధంబున నితరకుండంబులందు సింహవక్త్రతారకులు క్రమంబున నష్టోత్తరశతంబును నష్టోత్తరసహస్రంబును హోమంబున వ్రేల్చిరి; తజ్జ్వాలామాలికలవేడిమికి సప్తసముద్రంబు లింకెఁ, గులాచలంబులు పెటిలిపడియె, నిట్లు వ్రేల్చినను శివుండు ప్రసన్నుండు గాఁడయ్యె నయ్యెడ. 64

తే॥ మఱియు శూరపద్ముఁడు శివ ♦ స్మరణ మీఱ, నభ్రపథమున కెగురుచు ♦ నచలనిష్ఠ
నవయవంబులు ఖండించి ♦ యగ్నియందు, నలర వ్రేల్చెను వర్షస ♦ హస్రములును.

వ॥ దానను శంభుండు ప్రసన్నుండు గాఁడయ్యె, నంత రోషంబున దానవేంద్రుండు గగనంబున కెగసి వజ్రస్తంభంబు పయింబడి కుండమధ్యంబున బ్రాణంబులు

విడిచె; నప్పుడు దైత్యులు హాహాకారంబుల సంతపించిరి, దేవత లత్యంతసంతోషంబు నొందిరి. 66

తే॥ సింహముఖుడునుఖండించి♦శిరములగ్ని, వ్రేల్చిపలుమాఱుబొడమిన♦వ్రేల్చెనవియు
దారకుండును దక్కిన♦దనుజు లపుడు, పడిరి కుండంబులందు ని♦ర్భయదలీల. 67

వ॥ అందువలననుఁ నిందుశేఖరుండు ప్రసన్నుండు గాఁడయ్యె; నాసమయంబున సింహవక్త్రుండును బ్రాణంబులు విడువం దలంచె; నప్పు డగ్నిజ్వాల లజాండకటాహపర్యంతంబులై యూర్ధ్వాధోభువనంబు లెల్ల దహించె; నంత శివుండు కైలాసంబుననుండి వృద్ధబ్రాహ్మణుండై కరంబున వెన్నునివెన్నెముకదండంబు నిడుకొని పదంబులు దొట్రిల స్వాధ్యాయముఖరితదిఙ్ముఖుండై సింహవక్త్రునినికటంబుఁ జేరి యిట్లనియె. 68

క॥ ఎవ్వరు మీరలు? జనకుం, డెవ్వఁడు? మీ కేల యిప్పు♦ డీకృత్యంబుల్
నెవ్వగ నొందఁగ నేటికి?, నివ్విధమును దెలియఁ బలుకుఁ♦ డిది సత్యముగన్. 69

వ॥ అనిన సింహవక్త్రుం డిట్లనియె. 70

తే॥ బ్రహ్మవిద్వర్వ! వినవయ్య♦పలికె దేను, నీదుసందర్శనంబున♦ నేఁడు మాకుఁ
జాల నానందజలనిధిఁ♦దేలఁగలిగె, హరపదాంభోజదర్శన♦ మైనయట్లు. 71

వ॥ ఏము దైత్యులము, కశ్యపతనూజులము; వీరయాగంబునం బరమేశ్వరు నారాధించి రాజ్యంబు వడయుటకు వచ్చి తత్ప్రసాదంబు నొంద దక్షుండుగాక మద్భ్రాతయగు శూరపద్ముండు కుండమధ్యంబున వజ్రస్తంభంబుపైఁబడి గతప్రాణుం డయ్యె; నిప్పు డేనును దద్విధంబున దేహంబు శివార్పణం బొనర్పఁ బ్రవర్తించెద ననిన వృద్ధుం డిట్లనియె. 72

తే॥ ప్రాణహానిని మానుఁడు♦ పరగ మీరు, కోరినమనోరథంబు చేకూరు వేగ
ననుచు నాకాశవాహిని♦ నపు డతండు, తెచ్చె నూర్మికామాలిక♦ ద్దిశలు నిండ. 73

వ॥ అంత గంగాతరంగిణి తరంగహస్తంబుల భూధరంబులఁబట్టి చెండ్లకరణి నెగురవైచుచు నరుదెంచెఁ; దత్ప్రవాహంబుల సకలకుండంబుల వీతిహోత్రజ్వాలలు శాంతింబొందె; శూరపద్మప్రముఖులగు దైత్యు లందఱును దజ్జలసేచనంబుల సంజాతచేతనులై; రంత. 74

—* శూరపద్మాదులకు శివుండు ప్రత్యక్షమై వరంబు లొసంగుట *—

సీ॥ కమనీయపన్నగ♦కంకణంబులుగుల్క, బాలేందుమకుటంబు♦ భాసిలంగ
గగనకల్లోలినీ♦కలితమస్తక మొప్పఁ, గరిచర్మవసనంబు♦ కటిఁ జెలంగఁ
బరగఁ ద్రిపుండ్రాళి♦ ఫాలభాగమునందు, భూతియు మైనిండఁ♦ బొలు పెసంగ

మహనీయరుద్రాక్ష♦మాలికల్ జెలువొంద, దరహాసచంద్రికల్♦తఱచు మెఱయఁ
జారునవరత్నకటకకే♦యూరహార, నిఖిలమణిమయభూషణ♦నివహదీప్తి
దివ్యసౌందర్యభాసుర♦దేహుఁడగుచు, శైలకన్యావధూమణి♦సహితముగను. 75

వ॥ మఱియు నానాలంకారమండితంబును, గింకిణీనినదబధిరీకృతదిఙ్ముఖంబును, భోగిభోగపరిక్రీతకాశభాసురవాలశోభితంబును, గంటాలంబిఘంటికారావముఖరితదిగంతంబును, మహాకంధరాబంధురంబును, సమున్నతకకుదంబు నగు వృషభం బధిరోహించి; సకలవాదిత్రంబులు మొరయ, నానాభూతగణంబులు గొలువ, నరవిందభవముకుందప్రముఖులగు నిలింపులును దివ్యాంగనాసహస్రంబులును బరివేష్టింపఁ, బరమేశ్వరుండు ప్రత్యక్షంబయ్యె; నప్పు డమ్మహాదేవుని శూరపద్ముండు సంఫుల్లలోచనుండై కనుంగొని భాతృసమేతుం డగుచు సైన్యంబులతోడఁ గృతాభివందనుండై వేదాంతగుంభితంబులగుస్తోత్రసహస్రంబుల స్తుతియించె నంత. 76

మ॥ కని కారుణ్యకటాక్షదృష్టి తనరన్ ♦ గౌరీమనోనాథుఁ డా
దనుజాధీశ్వరుతోడ నిట్లనియె న♦త్యంతంబు యుష్మత్తపో
ఘననిష్ఠం గని నామనంబు మిగులన్ ♦ గౌతూహలం బొందె మీ
కు నభీష్టార్థము లెవ్వి చెప్పఁ డిఁకఁ జే♦కూర్తుం బ్రసన్నుండనై. 77

వ॥ అనిన శూరపద్ముం డిట్లనియె. 78

ఆ॥ అఖిలలోకనాథ! ♦ యంబికావల్లభ!, తనకు వర మొసంగఁ ♦ దలఁచితేని
నాధిపత్య మొసఁగు ♦ మష్టోత్తరసహస్ర, పద్మజాండములకు ♦ భాసురముగ. 79

వ॥ మఱియు నాజ్ఞాచక్రంబును నాశరాహిత్యంబును విష్ణ్వాది దేవతలు మదాజ్ఞాపరతంత్రులై యుండుటయు హరిప్రముఖనిఖిలసురగణపలాయనకరంబగు నాయుధంబును వివిధాండంబుల గమనాగమనంబులు నివి మొదలైనవరంబు లొసంగు మనవుఁడు విని శూరపద్మునకు సర్వేశ్వరుం డిట్లనియె. 80

ఆ॥ మీరు కోరినట్లు♦మీకును ఘటియించు, నాధిపత్య మబ్జ♦జాండములకు
నాజ్ఞ చెల్లు యుగము ♦ లష్టోత్తరశతంబు, లందు మీకు నెపుడు ♦ హాని లేదు. 81

వ॥ మఱియు నానారత్నప్రశోభితంబగు నింద్రవిమానంబును సింహవాహనంబును బాశుపతంబు మొదలగు తత్తద్దేవతాంకితంబులైన నానాదివ్యాస్త్రంబులును వజ్రదేహంబును నీకుం గలుగు; వహ్నికుండోద్భవులైన శతకోటిసహస్రవాహినులు నీకుఁ జతురంగబలంబు లగు; మఱియు వారలు నీయనుజులును దివ్యాయుధసంపన్నులై యష్టోత్తరశతయుగంబులు రాజ్యపాలనంబు సేయుచు

సమరంబున నప్రతిహతంబగు మచ్ఛక్తిం దక్క సురవరగణంబులచేత నవధ్యు
లగుదురు, దృఢం బని పలికి సర్వేశ్వరుం డంతర్ధానంబు నొందె నంత. 82

తే॥ శూరపద్మాదిదానవ♦శూరులెల్ల, భర్గకరుణకు సంతోష♦భరము దనర
నట్టహాసంబు సేయుచు♦నతులగతులఁ, బలు నటించిరి పటుఖడ్గ♦పాణు లగుచు. 83

క॥ శూరుఁడు దనుజగణంబుల, నారసి బహుకాల మస్మ♦దర్థం బిచటన్
మీరు వసించితి రని యుప,చారోక్తుల నూరడించె ♦ సంతస మెసఁగన్ 84

వ॥ వారలు వినయాన్వితులై ప్రత్యుపచారంబుల నతని సంతోషింపంజేసి రంత
శివుఁ డొసంగినచతురంగబలంబులకు సేనాపతుల విభజించి. 85

క॥ దైతేయబలము గొలువఁగ, భ్రాతృసమేతముగ శూర♦పద్ముఁడు చని యా
తాతనుఁ గశ్యపుఁ గనుఁగొని,యాతతవినయమునఁ బలికె ♦ నానతుఁడగుచున్. 86

వ॥ సర్వజ్ఞుం డీశ్వరుం డస్మత్తపంబునకు సంప్రీతుం డగుచు మా కష్టోత్తరసహస్రాం
డాధిపత్యంబు మొదలైనవరంబు లొసంగె, నిటమీఁద మా కేమిబుద్ధి వచియిం
పుం డనవుఁడు విని కశ్యపుండు దివిజులవిపద్దశ నాలోకించి కుమారుల కిట్లనియె.

కం॥ మీరలు గురుఁడగుభార్గవుఁ, జేరి ప్రియం బొప్ప నతఁడు ♦ సెప్పినబుద్ధిన్
ధారుణి వర్తింపుం డను,వారము శ్రేయంబు మీ క♦వశ్యము దానన్. 88

వ॥ అనిన జనకుననుమతి దైత్యేంద్రు లందఱును హితోపదేష్టయు సర్వశాస్త్రార్థ
కోవిదుండు నగు భార్గవునిం జేరి నమస్కరించి బద్ధాంజలిపుటులై తమవృత్తాం
తం బంతయుం దెలిపి కార్యాకార్యస్వరూపిణియగు బుద్ధి నానతీయుం డని పలికి
వినయంబున నమ్రులై పరివేష్టించి నిలిచిన. 89

క॥ కావ్యుం డేకాంతంబున, భవ్యస్థితిఁ దనర శూర♦పద్ముని గని యోన్
దివ్యప్రభావుఁ డీశ్వరుఁ, డవ్యయుఁ డాతని భజించి ♦ యనిశము మాయన్. 90

వ॥ వియదాదిసకలప్రపంచంబును సృజింపుచు స్వాంశంబు విభజించి జీవత్వంబున
దేహేంద్రియంబులఁ గూడి లీలామాత్ర ప్రయోజకుండై నటించు. ఘటంబు
భగ్నంబైన ఘటాకాశంబు మహాకాశంబునందు లీనంబగువిధంబున దేహంబు
నశించిన జీవుండు శివైక్యంబునొందు; నదిగావున మోక్షదశయందు పుణ్యపా
పంబులు మిథ్యారూపంబులు. నీవు సత్యజ్ఞానానందంబైన స్వస్వరూపంబుఁ దెలిసి
విగతశోకుండవై బ్రహ్మవిష్ణ్వాదుల న్విడిచి దహరపుండరీకగతుండైన శంభుని
భజింపు మింద్రాదిదేవతలకు భయోత్పాదకుండవై తత్తద్దేవతాపదంబు లసురుల
కొసంగుము; మారణవంచనశౌర్యప్రద్వేషణాదికృత్యంబులు సల్పు; మన్యప్ర
కారంబుల దేవమానవు లెవ్వరు నిన్ను గణింపరు; భవదీయంబులైన బ్రహ్మాం

డంబులం గలవృత్తాంతంబు సావధానంబుగా విచారింపుచుఁ దన్మధ్యప్రదేశంబున భ్రాతృసమేతుండవై యుండుము; బ్రహ్మాండంబుపరిమాణవిస్తారంబు దెలిపెద; మహీధరంబులును సప్తసముద్రంబులును ద్వీపంబులును జతుర్దశభువనంబులును దేవతలు దిక్పాలకులు దిగ్గజంబులుఁ జంద్రసూర్యాదినవగ్రహంబులుఁ దారకలుఁ జరాచరజంతువులునుం గలిగియుండు; నివ్విధంబున సకలాండంబులం దెలియుమని పలికి దైత్యగురుం డతని వీడ్కొని చనియె నంత. 91

—* శూరపద్ముండు దాడివెడలి దిక్పాలుర జయించుట *—

తే॥ శూరపద్మాసురుండును ♦ సురుచిరముగఁ, గోటిసూర్యసమద్యుతి ♦ కోటిజవన
పత్రయుతమును బహురత్న♦చిత్రితంబు, నైన యవినాశ మింద్రవి♦మాన మెక్కి.

వ॥ ఛత్రచామరధ్వజపరివేష్టితుం డగుచు సేనాసమేతుండై వెడలె, సింహవక్త్రుండును దారకుండును గ్రమంబున దశలక్ష చతురంగబలసమన్వితంబును దశసహస్రవాహినీయుతంబును నగు వినూత్నరత్నచిత్రితంబులైన రథంబు లధిరోహించి యగ్రజుని వెంబడిం జనిరి. 93

తే॥ ఇతరరథికులు వైభవం♦ బెసఁగ నపుడు, వెంట నరిగిరి సుకుమార ♦ విక్రముల
గజతురంగఖరోష్ట్రసం♦ఘము లసంఖ్య, ములుగఁ జతురంగవాహినుల్ ♦ మొనసినడిచె

ఉ॥ భేరులు శంఖకాహళులు ♦ భీకరడిండిమఝర్ఝరంబులున్
వారక మ్రోసె నెల్లెడల ♦ వార్ధితరంగసముద్భటార్భటిన్
గేరుచు నప్పు డుర్వి వణఁ♦కెన్ గగనం బదరె న్నితాంతముం
దారకలెల్ల వ్రాలె వసు♦ధాధరముల్ జలియించె నత్తఱిన్. 95

ఉ॥ కొందఱు ఖడ్గహస్తులయి ♦ కొంద ఱొగిన్ ముసలాగ్రహస్తులై
కొందఱు దండపాణులయి ♦ కొందఱు కార్ముకపాణులై కడుం
గొందఱు ఛత్రముల్ దనరఁ ♦ గొందఱు కేతువు లుల్లసిల్లఁగా
డెందము లుత్సహింపఁగ గ♦డిందిమగంటిమి మించి రెంతయున్. 96

వ॥ మఱియుఁ గొందఱు ప్రాసభిండివాలఖట్వాంగపాణులై కొందఱు సంతోషంబులం జెలంగుచుఁ గరంబులం దట్టుచు హుంకారంబు లొనర్చుచు మౌర్వీటంకారంబులఁ జేయుచు విజృంభించి రప్పుడు. 97

ఆ॥ సైన్యధూతపరాగ♦సంఘంబు లెంతయు, భానుమండలంబుఁ ♦ బరగఁ గప్పె
సందులేక విడిచె ♦ చతురంగవాహిను, లుర్విమూఁడుకోట్ల♦యోజనములు. 98

వ॥ ఇవ్విధంబున భ్రాతృసహితుండై శూరపద్ముండు సని యుత్తుంగసాలావృతంబగు నలకాపురంబు నిరోధించె. 99

క॥ అది విని దూతముఖంబున, మదిఁ గలఁగి కుబేరుఁ డంత ♦ మణికాంచనముల్
మృదువస్త్రాభరణంబులు, విదితంబుగఁ దెచ్చి యధిక ♦ వినయం బలరన్. 100

వ॥ అంజలి ఘటింపుచు దైతేయవల్లభునకు ప్రియంవదుండై కానుక లర్పించి యిట్లనియె. 101

క॥ నీవాఁడ నగుచు నుండెదఁ, గావుము న న్నిపుడు పూర్ణ♦కరుణాదృష్టి
న్నావుడు ధనదుని వీడ్కొని, యావలఁ జనె శూరపద్ముఁ♦డధికప్రీతిన్. 102

వ॥ కుబేరుం డంత సంధి గావింపకయమున్న దనుజభటనిర్మూలితంబైన నిజపురంబుఁ గాంచి శోకాకులుం డయ్యె మనంబున. 103

క॥ శశ్వత్ప్రథిమ దనుజకు,లేశ్వరుఁ డీశాను గెలువ ♦ నేగి త్రినేత్రా
ద్యైశ్వర్యచిహ్నములు గని, విశ్వేశ్వరబుద్ధి నతని ♦ వీడ్కొని వేగన్. 104

వ॥ అంత పురందరదిశ కరిగిన నింద్రుండు పలాయితుండై బ్రహ్మలోకంబునకుం జనియె; నంత శూరసైన్యంబు లమరావతీపురంబు నిరోధించి మందాకినిం గలంచి నందనోద్యానవనభూజంబుల నిర్మూలంబు గావించి గోపురంబులు బడఁగూల్చి ప్రాకారంబులు బడఁద్రోచి నిలింపబిబ్బోకవతులఁ జెఱలువట్టి యింద్రాంతఃపురంబుఁ జొచ్చి మణికాంచనభూషణాంబరంబులు జూఱఁగొని భూతలంబులఁ ద్రవ్వి ధనంబులు పుచ్చుకొని ప్రతిగృహం బగ్నిదగ్ధంబు గావించిరి. 105

క॥ పరువు లిడఁగ దుర్బలులై, సురశాత్రవుచేతఁ దవిలి ♦ సుర లెల్లరు న
ప్పురి నపరిమితధనమ్ములు, శిరముల మోచికొని చనిరి ♦ సేనలవెంటన్. 106

వ॥ శూరుం డంత. 107

చ॥ జ్వలనునిపట్టణంబు జని ♦ చయ్యన నిర్దళితం బొనర్ప దో
ర్బల మెసఁగన్ సముద్ధతిని ♦ బావకుసైన్యము పౌరుషంబునం
జలముదలిర్ప నయ్యసుర♦సైన్య మెదిర్చి పరస్పరంబు న
త్యలఘుశరావళుల్ గురిసె ♦ నయ్యెడఁ దారకుఁ డాగ్రహంబునన్. 108

వ॥ నిజసేనలం బురికొల్పినఁ దద్బలంబులమ్రోల నిలువంజాలక పావకసైన్యంబు దైన్యంబునఁ బరాభవంబు నొందుచు ననలునిసవిధంబుఁ జేరె; నప్పు డయ్యనలుండు క్రోధమూర్ఛితుండై కాలాగ్నియుంబోలె నాభీలజ్వాలామాలాకరాళుం డగుచు నస్త్రవర్షంబు దానవసైన్యంబుపైఁ గురిసిన. 109

క॥ తారకుఁడు వామకరమున, వారక గొని ధనువు నారి ♦ వలకేల వెసన్
గూరిచి జ్యారవములును బ, యోరాశిమహోర్మ్ములట్లు ♦ యురువడి మ్రోయన్. 110

వ॥ ఆలీఢపాదుండై ధనుశ్శాస్త్రక్రమంబున. 111

క॥ మనమునఁ బశుపతిఁ దలఁచుచు, ఘనతరమగు పాశుపతము ♦ గరిమను వరరు
ద్రునికై వడిఁ దాల్చినఁ గని, యనలుఁడు భయమంది మిగుల ♦ నార్తిం జెందెన్.

వ॥ ఇప్పాశుపతంబు నిమిషమాత్రంబున లోకంబు లన్నియు దహింపనోపు, నిమ్మహాస్త్రంబునకు నెయ్యది లక్ష్యంబు గాదు, కాలానలంబునకు మశకంబులట్లు నియ్యస్త్రంబుమ్రోల మేము నిలువనోపుదుమే? కటకటా! యని చింతించి విముక్తశస్త్రుండై శీఘ్రంబ తారకునియంతికంబుఁ జేరి బద్ధాంజలి యగుచు నేను భవదీయుండ మదీయాపరాధంబు సహించి రక్షింపు రక్షింపు మని శరణం బొందిన.

తే॥ తారకుం డంత వహ్ని నా♦దరణ మీర, పూర్వరీతిని భవదీయ♦పురమునందు
నుండుముమదాజ్ఞచే నిర్భ♦యుండవగుచు, ననుడునాలించిముద మొప్ప♦నాత్మలోన

వ॥ దానవేంద్రా! యజ్ఞానంబునఁ బూర్వం బేనుజేయునపరాధంబులు మనంబున నుంచకు మని పలికి వీతిహోత్రుం డాత్మపురంబుఁ జేరె; నంతకుపూర్వం బాపట్టణంబు దానవసేనాలుంఠితంబయ్యె; నంత శూరవర్యుం డగు తారకుండు విడంగుండనుసారథిం బిలిచి యామ్యదిశకు రథంబుఁ దోలు మనిన నాక్షణంబ యావిడంగుండు సంయమినీపురాంతికంబుఁ జేర నరదంబుఁ బఱపె నప్పుడు. 115

క॥ చతురంగబలము లప్పుర, మతిశయముగ నావరించె ♦ నపరార్ణవము
ల్లతులస్ఫూర్తిన్ వైవ, స్వతుఁడది విని దూతచేత ♦ సాధ్వస మొదవన్. 116

ఆ॥ కోలుపోయెఁ దనదు♦ప్రోలును వీనిచే, భగ్నమయ్యె నింద్ర♦పట్టణంబు
నగ్నినగర మెల్ల ♦ నతిలుంఠితంబయ్యె, నట్ల మనల నీతఁ ♦ డణఁచుఁగాదె. 117

వ॥ అని చింతాక్రాంతుండై విచిత్రవస్త్రాభరణంబులును తండులముద్గకుళుత్థాదిద్రవ్యంబులు కానుకలు గొని దైత్యేంద్రునిం గని నీయాజ్ఞ నీవాఁడనై యీపురంబున నుండెద నిప్పట్టణం బసురనిర్ఘాతంబు గాకుండ రక్షింపు మనినఁ దారకుండు దయాళుం డగుచు దూతముఖంబున లుంఠకుల నివారించి దండధరు నాదరించి పురంబున కనిచె. 118

క॥ రజనీచరవరుఁ డంతట, రజనీచరనగరమునకు ♦ రా పొనరింపన్
రజనీచరుఁ డతిభీతిని, నిజపురము న్వెడలి వినయ♦నిపుణుం డగుచున్. 119

క॥ తారకుని వైరిదర్పవి, దారకునిం గాంచి పలికెఁ ♦ దావకజనుఁడం
గూరిమి నను రక్షింపుము, వారక నీయాజ్ఞ నిచట ♦ వర్తింతు నొగిన్. 120

క॥ విశ్వంబందును దనుజకు, లేశ్వర! తనవారిఁ బ్రోవ ♦ నెంతయు విహితం
బైశ్వర్యంబును బొందుట, శాశ్వతముగ బంధురక్ష ♦ సలుపుటకుఁ గదా. 121

వ॥ అని పలుకు నైర్ఋతిని బహుమానపురస్సరంబుగా నాదరించి తారకుండు వరుణదిశాభిముఖుండై చనియె నంత. 122

క॥ వరుణుఁడు తద్వృత్తాంతం, బరసి భయోపేతుఁ డగుచు ♦ నంబుధి డాగెం
బరికించి దాని దానవ,పరివృతసైన్యంబు లెల్ల ♦ పటురోషమునన్. 123

వ॥ తత్పురంబుఁ జుట్టుకొని వస్త్రాభరణాదిసమస్తవస్తువులు జూఱంగొని పలాయితులం బట్టి పుట్టంబులు దోఁచుకొని యాతుఃణంబ సైన్యంబులతోడ సమీరణపురంబున కరిగిన. 124

క॥ భయపడి తమిస్రపురముల్, రయమునఁ బవనుండు సేరె ♦ రాక్షసుఁ డంతన్
జయ మలరఁగఁ దత్పుర మం,తయు నిర్మూలంబు జేసె ♦ దారుణలీలన్. 125

వ॥ ఇవ్విధంబున శూరపద్ముండు దిగంతంబులు జయించి రసాతలంబున కరిగి యురగులం గెలిచి వారలవిచిత్రరత్నాభరణంబులు గొని యందలి యమృతంబుఁ గ్రోలి పాతాళనిలయులగు నసురులచేత సంభావితుండై రమ్యంబులగు బిలద్వారంబులఁ గనుంగొనుచు నం దొక్కదివసం బుండి యంత. 126

క॥ భ్రాతృసమేతుం డగుచును, భూతలముం జేరి దైత్య♦పుంగవుఁ డెలమిన్
ఖ్యాతిగఁ బత్రాద్యద్భుత,జాతంబులు జూచుకొనుచు ♦ సంభ్రమ మొసఁగన్. 127

—* శూరపద్మాదులు శ్రీమహావిష్ణువుతో యుద్ధ మొనరించుట *—

వ॥ సైన్యంబులతోడ సకలద్వీపంబులు విహరింపుచు గరుడకేతనని కేతనంబైన క్షీరాబ్ధి కరుదెంచి యందు పయఃపూరంబులు గ్రోలిగ్రోలి మదగజంబులుంబోలె కలంచి తత్తైనికు లనర్గళపరాక్రమంబున విహరించిన. 128

క॥ విని తద్వార్త్యంబుల శ్రీ,వనితాభూకాంత లపుడు ♦ వణఁకుచు భీతిన్
జనుదెంచి యోగనిద్రం, దనరుహరిని లేపి యని రు♦దంచితఫణితిన్. 129

వ॥ దేవా! యీసమయంబున శేషశయనుండవై యేల నిదురించెదు? నిద్రమేల్కాంచి భయగ్రస్తుల మమ్ము రక్షింప లెమ్మనవుండు నారాయణుండు నిద్రమేల్కాన నంతలోన నయ్యసురసైన్యంబు తత్సమీపంబుఁ గదిసె నంత. 130

క॥ గరుడారూఢుండై హరి, కరములను సుదర్శనంబు ♦ కౌమోదకియున్
దరమును నందకశార్ఙ్గము, లురుదీప్తి యొసంగఁ దాల్చి♦యుద్ధోత్సుకుఁడై. 131

వ॥ బద్ధకక్ష్యుండును సకవచుండును నగుచు పశ్చాద్భాగంబునఁ దూణీరంబులు ధరియించి సవ్యకరమున వి ల్లందుకొని దక్షిణకరంబున నారి సారించి గుణధ్వనిం జేయుచుఁ దారకసైన్యంబులమీఁద బాణవర్షంబులు గురియించె నప్పుడు. 132

క॥ హరిశరము లెదను నాటిన, ధరణిన్ బహుబలము గూలె ♦ దానవు లన్యుల్
శరఖండితవిగ్రహులై, పరిభవముం గాంచి దుఃఖ♦భరపీడితులై. 133

క॥ తారకు శరణం బొందినఁ, దారకుఁ డంతట నుదార♦ధైర్యం బెసఁగన్
నారాయణుపై వెడలెను, భూరిశితాస్త్రములు పూని ♦ పోర జయింపన్. 134

వ॥ అంతఁ జాపంబున గొనయం బెక్కించి గుణధ్వనిం జేయుచు నారాయణునిపై శరాసారంబులు గురిసెఁ దచ్ఛరాపాతంబున గరుడుని మేను రక్తసిక్తం బైనఁ గనుంగొని గరుడగమనుండు కోపోద్దీపితుండై. 135

క॥ తారకుమేనను శరములు, సారెకు నాటించి మఱియు ♦ సాయకతతులం
దేరుం దుమురుగఁ జేయుచు, సారథిఁ బడనేసి ధనువు ♦ చయ్యనఁ దునిమెన్. 136

ఉ॥ తారకుఁ డంత రోషసము♦దగ్రత వేఱొక తేరు నెక్కి దు
ర్వారత నొండువిల్లుఁ గొని ♦ వారక చేయుచు నట్టహాసమున్
భూరిశరావళుల్ గురిసె ♦ భోగిశయానునిపై నిదాఘగం
భీరఘనాఘనంబుగతి ♦ భీషణమౌర్వీనినాద మొప్పఁగన్. 137

క॥ దానవనిశితశరంబుల, దానవరిపుమేన రుధిర♦ధారలు దొరఁగన్
లూనంబయ్యెఁ దదీయశ,రానీకనిపాతనమున ♦ నతనికవచమున్. 138

వ॥ అంత నతిక్రోధంబున నారాయణుండు మరల మర్మభేదకంబులగు శస్త్రాస్త్రజాలంబులఁ బఱపి తద్రథంబు భగ్నంబుజేసి కోదండంబు ఖండించిన. 139

క॥ తారకుఁడు గదిమి వేఱొక, తే రెక్కి శరాసనంబు ♦ ధీరతఁ గొనుచున్
భూరిక్రోధాన్వితుఁడై, శౌరిపయిన్ మగుడ నించె ♦ సాయకవృష్టిన్. 140

వ॥ అంత విష్ణుండు పరాక్రమరోచిష్ణుం డగుచు మాయావియై బహురూపంబుల నందంద నిలుచుచు శతకోటిసహస్రంబులైన శస్త్రంబులు తారకునిమీఁదం గురిసిన దైత్యుండు క్రోధవిజృంభితుం డగుచు మాత్రోపదిష్టమంత్రంబులు జపించుచు బహురూపంబులతోడ నసంఖ్యంబు లైనయస్త్రంబులు కైటభారిపై నించె; నివ్విధంబున ద్వాదశవర్షంబులు విష్ణుతారకులు పరస్పరంబు సంగ్రామమల్లు రగుచు నత్యద్భుతంబుగాఁ బోరి రయ్యవసరంబున. 141

క॥ హరి కౌమోదకిఁ గేలం, బరగం గొని త్రిప్పివైచె ♦ భాసురలీలన్
సురవైరియు గదచేతను, బరితాడనఁజేసె దాని ♦ భండనమందున్. 142

వ॥ మఱియు నిలువనోపక యక్కౌమోదకి తారకునిం గదియ తారకుండు క్రోధావిష్టుండై దానిఁ గ్రమ్మఱఁ గెడపిన నది నేలం గూలె; నివ్విధంబున నందకంబును

నిరర్థకంబయ్యె నయ్యెడఁ దారకుండు గదాయుధంబుఁ ద్రిప్పుచు వధోద్యుక్తుండై మాధవుసమీపంబుఁ జేరిన. 143

క॥ తారకునిఁజూచి పక్షియు,నారవముంబోలె శంఖ ♦ మద్భుతలీలం బూరింపుచుఁ బురుషోత్తముఁ, డారూఢిన్ బాహుశౌర్య ♦ మలర న్వేగన్. 144

వ॥ సర్వశత్రునికృంతనంబును మహాఘోరంబును నగు సుదర్శనంబుఁ బ్రయోగిం చిన నదియు వజ్రనిష్ఠురంబగు దానవేంద్రువక్షస్స్థలంబునంబడి నిష్ఫలమాత్రం బయ్యె విచిత్రం బిదియు. 145

క॥ శ్రీయువతీపతి గళితని,జాయుధుఁడై యతనిఁ జేర ♦ నరిగి రయమునన్ మాయురె! నీభుజశౌర్యము, నీయస్త్రబలం బయారె ♦ నిర్జరవైరీ! 146

వ॥ త్రిలోచనుండగు రుద్రుండునక్కఁ దక్కినవా రెవ్వరు నేతాదృశవీర్యసంపన్ను లు గారు గావున భవజ్జననియే పుత్రవతియగు బహూక్తు లింకేటికి? మదపరా ధంబు సహింపు మనిన మాధవుంజూచి దైతేయవల్లభుండు సంప్రీతచేతస్కుం డగుచు బహుమానపురస్సరంబుగా హరి వీడ్కొని శూరపద్మునికటంబున కరిగి వినయంబున నంజలిఘటింపుచుఁ బ్రణమిల్లిన. 147

క॥ శూరుం డపు డనుజన్ముని, గూరిమినిం గౌఁగిలించి♦కొని మూర్ధంబున్ మూరుకొని మెచ్చఁ గడు న, వ్వీరాగ్రణి యంత చటుల♦విక్రమలీలన్. 148

వ॥ చక్రవాళాచలంబుఁజేరి యం దద్భుతంబులు గనుంగొనుచు స్వర్గలోకంబునకుఁ గృతప్రస్థాను లగుటయు. 149

క॥ వాసవుఁ డావృత్తము విని, త్రాసంబుం బొంది వేగఁ ♦ దరుణీయుతుఁడై యా సురలోకము వీడ్కొని, భాసురపికరూప మగుచుఁ ♦ బఱచె న్నింగిన్. 150

—* శూరపద్మాదులు బ్రహ్మాదుల జయించుట *—

వ॥ అంత నద్దానవులు త్రిదివంబు జుట్టుకొని నిర్గమించు నిఖిలనిలింపుల నిరోధించి తద్వస్తునివహంబులు చూరఁగొని మహర్లోకంబున కరిగి తద్భువనవాసులచేతఁ బూజితులై సేనాసమేతంబుగా జనలోకతపోలోకంబులు వీక్షింపుచు శీఘ్రం బున విధాతృభూషితంబగు సత్యలోకంబునకుం జని రంత. 151

క॥ నలువ దశబ్రహ్మలతోఁ, జెలువుగ నెదురేగి దైత్యశే♦ఖరునకుఁ గౌ శలమతి దీవన లొసఁగుచుఁ, గలితసుధామధుర ఫణితిఁ ♦ గడు నిట్లనియెన్. 152

వ॥ ఏను మీకు పితామహుండ నిందు వసింతు; నెల్లకాలంబు భవద్విభవంబే మదీయ విభవం బగుఁగాదె; యుష్మదాగమనంబున నామనంబు సంతసం బందెడి; భవలో

దరులకు ననేకంబులగు నిమ్మహాయుధంబులు బ్రహ్మాస్త్రంబును రమ్యంబగు రథంబును గొమ్మని యొసంగిన. 153

క॥ ముదమంది శూరపద్ముఁడు, సదయుండై పద్మభవుని ♦ సన్మానం బిం
పొదవఁగఁ జేయుచు వేగమ, కదలె వైకుంఠమునకుఁ ♦ గడు ననుజులతోన్.

వ॥ తదాగమనంబు విని నారాయణుండు నతిపరాయణుం డగుచు నెదుర్కొని భవదీయకృపావిశేషంబున నిచట వసింతు నిప్పురంబు వీక్షించెదుగాక రమ్మని దైత్యేంద్రునిం దోడ్కొనిపోయి. 155

క॥ అందంపు విచిత్రంబులు, నందంబుగఁ జూపి భూష ♦ ణాంబరతతులన్
ముందర కానుక లిడుచు ము,కుందుం డుపచారములను ♦ గుతుక మొనర్చెన్. 156

వ॥ అంత విష్ణులోకంబు విడిచి శూరపద్ముండు సోదరసహితుం డగుచు నసంఖ్యంబులగు సైన్యంబులు గొలువ ననేకసహస్రగణపరివేష్టితంబును, నఖిలగణపాలకమనోహరంబును, నమరమునిగణపరివృతంబును, నభ్యున్నతగోపురాట్టాలకపరిశోభితంబును, నతులితసహస్రస్తంభమండపవిరాజితంబును ననుపమాన విలాసభాసురరుద్రకన్యాసహస్రాధిష్ఠితంబును, ననవధికభేరీమృదంగకాహళడిండిమవీణావేణునినాదమనోహరంబును, ననవరతనాట్యవాదిత్రకుశలకుశీలవజనరంజితంబును, నత్యంత వేదఘోషాన్వితంబును, నపరిమితవిభవాభిరామంబును నగు శివలోకంబున కరిగి కృతాంజలి యగుచు దూరంబున సైన్యంబుల నిలిపి సహోదరయుతుండై మందగమనంబున శివపదారవిందంబులు డెందంబునం దలంచుచు వృషభగణపరివేష్టితవివిధదిశాభిరామంబును బరితఃప్రభాసితపటకాండంబును. నింద్రోపలసోపానమండితంబును స్వర్ణాశ్వత్థపర్ణావిరచితప్రవాళతోరణాలంకృతంబును నగు ప్రథమద్వారం బక్షిసాఫల్యంబుగఁ గని యందు ద్రిపుండ్రాంకితఫాలభాగుండును రుద్రాక్షమాలికావిరాజమానకంఠుండును భూతిభూషితసర్వాంగుండును గర్ణకుండలశోభమానముఖాంబుజుండును ధృతవేత్రులును ధురంధరులును నగుచు నిరుపండల బ్రహ్మాండభాండంబుఁ గబళించువారలుంబోలె నుద్దండభుజాదండాఖండచండిమపాండిత్యవిజిత మార్తాండమండలశతకోటిధామసముద్ధాము లగుమహాభీములును, జుళుకంబున సప్తసముద్రంబు లాపోశనంబుగఁ గ్రోలువారలుంబోలె నిర్వక్రవిక్రమోదారులగు మహాక్రూరులును భూనభోంతరాళంబు నిరర్గళభుజార్గళంబుల నిరోధించువారలుంబోలె నిరంతరనితాంతతంతన్యమానదురంత తేజోవిరాజమానదోస్సారులగు మహాసంహారకారులును, గులపర్వతంబులు నుగ్గునూచంబులుచేయువారలుంబోలె దంభోళిధారాప్రశస్తహస్తనిరస్తదిగ్వేదండగండభిత్తులగు మదోన్మత్తులును, సంగరాంగణంబున విస్ఫులింగంబులు వెదచల్లువారునుంబోలె నయ

నారుణిమస్ఫారఘోరాకారులగు మహావీరులును, బ్రళయఘనాఘనభీషణ నిర్ఘోషంబులం బ్రతిఘటించువారలుంబోలె నిశ్శంకభయంకరహుంకారజటిల చటులోపక్రములగు మహాబలపరాక్రమవంతులును, మఱియు సురూపులు, విరూపులు కురూపులును, ద్విపాదులు, త్రిపాదులు, చతుష్పాదులు నపాదకు, లేకహస్తులు ద్విహస్తులు, త్రిబాహులు, చతుర్బాహులు, బంచవక్త్రులు, గజాననులు, వ్యాఘ్రవక్త్రులు, తరక్షుముఖులు, మృగాననులు, ఖరాస్యులు, గోవక్త్రులు, మహిషాననులు, గోమాయువక్త్రులు, శశకవక్త్రులు, నేకవక్త్రులు, ద్వివక్త్రులు, త్రివక్త్రులు బహువక్త్రులు నైనయనేకకోటిగణవర్యులతోడ ద్వారపాలకుండగు నందీశ్వరుం గని యానందంబునం గృతాభివందనుండై నిలిచిన. 157

క॥ కని నంది శూరపద్మున, కనియెం బూర్వంబు నీవు ♦ యాగం బధికం
బొనరించి శివునికరుణకు,ఘనముగఁ బాత్రుండ వగుచుఁ♦గాంచితి వరముల్. 158

వ॥ ఇపుడు నీవు చనుదెంచుట కేమి నిమిత్తం బనిన నందీశ్వరునకు శూరపద్ముం డిట్లనియె. 159

మ॥ విను మోదేవ! యుమాపతిన్ శశిధరు ♦ న్విశ్వేశు వీక్షించి భ
క్తి నతింజేయఁగ వచ్చినాఁడ నిట కెం ♦ తేనిన్ దయాళుండవై
చని యంతఃపురికిన్ మదాగమనమున్ ♦ సర్వజ్ఞుతోఁ దెల్పవే
నను రక్షింపుము సన్నిధానమునకు ♦ న్నాపైఁ గటాక్షంబునన్. 160

—* శూరపద్మాదులు కైలాసంబున శివుం గాంచి నుతించుట *—

వ॥ అని నందిం బ్రార్థించిన నతం డంతఃపురంబునకుం జని మహాదేవునకు విజ్ఞాపనంబుఁ గావించి తదనుజ్ఞఁ బడసి శూరపద్ము నీశ్వరసన్నిధానంబునకుం దోడ్కొనిపోవ నయ్యెడ. 161

తే॥ ద్వారములయందు గణపాల♦తతికి నెల్లఁ,బ్రణుతిఁ జేయుచు నంజలి♦బంధ మలర
శూరపద్ముండు సని భక్త♦సులభుఁడైన, భర్గు వీక్షించి లోచన♦పర్వముగను. 162

వ॥ అందుఁ గాలకంధరాధరులును ద్రిలోచనులును నగు సరూపులైన మూర్తులును, మృణాలతంతువిమలచామరాలంకృతపాణులును నాట్యవిద్యాపారీణులును నగు రుద్రకన్యాసహస్రంబులును, గుంభాకుంభప్రముఖు లగుగణముఖ్యులును, సకలమునులును నిరుగెలంకులం గొలువ దివ్యసింహాసనారూఢుండును సత్యజ్ఞానానందమయుండును గామికాద్యష్టావింశతిస్తోత్రసంస్తవ్యుండును సాక్షాత్కైవల్యప్రదాయకుండును గృష్ణపింగళుండును బుతంబును సత్యంబును బరబ్రహ్మంబును బరంజ్యోతియుఁ బరాత్పరుండును బరమపురుషుండును నూర్ధ్వరేతస్కుండును నప్రమేయుండును జతుర్వేదసంసేవిత పాదారవిందుండును నై వెలుగొందు

చున్న యప్పరమేశ్వరునకు శూరపద్ముం డనుజసమేతుం డగుచు సాష్టాంగంబుగాఁ బ్రణమిల్లి భక్తియుక్తుండై కరంబులు మొగిచి యిట్లని వినుతించె. 163

సీ॥ వందనం బొనరింతు ♦ వందారుజనకల్ప, కల్పితపన్నగా♦కల్ప! నీకు
జోహారు గావింతు ♦ శుంభజ్జటారంగ!, రంగదభ్రధునీత♦రంగ! నీకు
సాష్టాంగము ఘటింతు ♦ సర్వాఘసంహార!, హారనిర్మలగరా♦హార! నీకుఁ
గై మోడ్పు విరచింతుఁ ♦ గరుణాసుధాసార!, సారసోద్భవవచ♦స్సార! నీకుఁ
బ్రణుతిఁ జేసెద హరిముఖ♦ప్రణుత! నీకు, దాస్య మర్పింతు వికచాబ్జ♦దాస్య! నీకు
శరణు శరణయ్య లోకైక♦శరణ! నీకు, దండము పరాకు మేరుకో♦దండ! నీకు. 164

వ॥ వెండియు సకలభువనోద్భవస్థితిలయకారణుండును భక్తవత్సలుండును విశ్వాత్మకుండును సాంబుండును జంద్రధరుండును సాక్షాత్కైవల్యస్వరూపియు శుద్ధస్ఫటికసంకాశుండును బరబ్రహ్మంబును నగు నీకుఁ బ్రణామంబు లని స్తుతియించి శూరపద్ముఁడు కురంగట నిలిచె; నంత శంకరుండు శైలాదినిం గనుంగొని యిట్లనియె. 165

తే॥ శూరపద్ముండు భక్తుండు ♦ సువ్వె! నాకు, నస్మదనుమతి వీఁడు న♦జాండములను
జూచి యందందు రక్షక♦స్తోమ మునిచి, వెనుకనరుదెంచుఁగావుత ♦ వేగ మనుపు.

వ॥ అని యానతిచ్చిన శూరపద్ముండు పరమేశ్వరునకు నమస్కరించి భ్రాతృసహితుం డగుచుఁ బ్రథమద్వారంబునకు వచ్చి నందికిఁ బ్రణమిల్లి తదనుజ్ఞవడసి సకలసైన్యంబులు గొలువ బ్రహ్మాండంబులు గనుంగొనుటకు వెడలి రుద్రపాలితంబగు నజాండభిత్తి డాయంబోయె నంత. 167

ఉ॥ ధీరత సేన వెంటఁ జను♦దేరఁగ సోదరయుక్తుఁడై మహో
దారత వచ్చు శూరుఁ గని ♦ తద్దయు నీశ్వరునాజ్ఞ రుద్రులుఁ
దారి నొసంగి రా క్షణము♦నన్ బహిరండములందు వారలున్
భూరికిలార్భటుల్ సెలఁగఁ♦బోయి పరాక్రమ కేళి మీఱఁగన్. 168

తే॥ వైరుల జయించి రక్షక♦వర్గ మునిచి, యందు బహువిధభోగంబు ♦ లనుభవించి
యరుగుదెంచిరి మఱియ య♦జాండమునకు; నసురవర్యులు నాక్షణ♦మలఘుపటిమ.

వ॥ అని చెప్పి సూతుండు శౌనకాదులకు మఱియు నిట్లనియె; నంత శూరపద్ముండు నిజబలంబులతోడ రుద్రనిర్దిష్టంబగు బ్రహ్మాండభిత్తిపదంబున వెడలి దివంబునకుఁ జనుదెంచునెడఁ దన్మాతామహుండగు నసురేంద్రుండు పూర్వకాలంబున దేవతలచేత రణాంగణంబునఁ బ్రక్షీణబలుండై శుక్రునితోడ నరుదెంచి శూరపద్మునిం గనుంగొని నిజబంధుత్వంబుఁ దెలిపిన. 170

క॥ గురునకును దనుజవరునకుఁ, జరణంబుల కెరఁగి యపుడు ♦ సకలసపర్యా
పరితోషితులం జేయుచుఁ, బరమానందమున శూర♦పద్మం డెలమిన్. 171

వ॥ వారలకుఁ దనదిగ్విజయంబును సకలబ్రహ్మాండంబులగమనంబును నెఱింగించి వారితోడ గూడి నిజభార్యాసమేతుండై సైన్యంబులు గొలువ భూలోకంబునకుం జనుదెంచె నంత. 172

చ॥ అది విని యాక్షణంబు సుర ♦ లందఱు వాసవుతోడ సాధ్వసం
బొదవఁగ మానసంబుల మ♦హోల్లసలోకము విష్ణులోకముం
బదపడి చేరి శౌరిపద♦పద్మములన్ భజియించి దానవా
పదలను బాపి మమ్ముఁ గృపఁ ♦ బాలనసేయు మటంచు వేడినన్. 173

క॥ విష్ణుండు దయారసవ,ర్షిష్ణుండై పలికె నపుడు ♦ దివిజులతోడం
దూష్ణీంయత్నముచేతను, దృష్ణత మనమూఢబుద్ధి ♦ తెల్లంబయ్యెన్. 174

క॥ దక్షాధ్వరమున యాగా,ధ్యక్షుండగు హరుని విడిచి ♦ యందఱము హవి
ర్భక్షణఁ జేసినయఘ మిది, వీక్షింపఁగ నాఁడె యనుభ♦వించితిమి గదే. 175

వ॥ తత్కర్మశేషం బిప్పు డనుభవింపవలయుఁ గావున మన మందఱము దానవేంద్రుండగు శూరపద్ముని మనంబు రంజిల్లున ట్లనుసరింపవలయు ననిపలికి త్రయస్త్రింశత్కోటిదేవతలతోడ నారాయణుండు దూరంబున శూరపద్ము నెదుర్కొని ప్రియోక్తుల నిట్లనియె. 176

తే॥ కుశలమా నీకు? దానవ♦కులవరేణ్య!, నీసహోదరులఖిలసై♦నికులు నిపుడు
క్షేమముననున్నవారె? యా♦శ్రితులఁబ్రోవ,నహితతతిఁగూల్పఁగాదెనీ♦యత్నమెల్ల?

వ॥ ఏతావత్కాలపర్యంతంబు భవత్కృపాకటాక్షంబున నిట్లున్నవాఁడ నని వినయంబులు వలికిన విని శూరపద్ముండు హరిని బరమాదరంబున సంప్రీతుం జేసి తదనంతరంబ దివిజగణమధ్యభాగంబున నమేయతేజస్కులై వెలుంగు ననేక రుద్రులం గని మాధవున కిట్లనియె. 178

ఆ॥ నీలకంఠులై త్రి♦నేత్రులై దేవతా,వితతియందు రుద్ర♦వేషములను
వెలుఁగుచున్నవారు ♦ వీరెవ్వరోకో? చెప్పు, మనుడు శౌరి యతని♦కనియె నపుడు.

—* విష్ణుండు శూరపద్మునకు రుద్రులతెఱం గెఱింగించుట *—

వ॥ మున్ను కమలాసనుండు రజోగుణయుతుండై వృథాహంకారంబున నుత్పత్తిస్థితిలయంబులకుఁ దాన కారణం బని గర్వించి మహామాయావిమోహితుం డగుచు నీశ్వరధ్యానంబు మఱచి యంత నయ్యీశ్వరాజ్ఞ సృష్టిసామర్థ్యరహితుండై యాత్మగతంబున. 180

తే॥ ఏమి చేసితినిక్కార్య ♦ మిప్పుడకట, మూఢహృదయుండ నగుటచే ♦ మోసమయ్యె
సర్వసమ్మోహకారిణి ♦ శంభుమాయ, దాటఁగా నేరికైనను ♦ దరమె జగతి? 181

క॥ పరమేశ్వరు మత్కర్తను, హరు నెఱుఁగక సకలమునకు ♦ నధిపతి ననుచున్
దురహంకృతిఁ బూనిన యా, దురితము ఫలియించె నిపుడు ♦ తోడనె నాకున్. 182

వ॥ అని పద్మభవుండు చింతాపరవశుండై భ్రూమధ్యంబున సచ్చిదానందలక్షణుండును కోటిసూర్యప్రకాశుండును కుందవిమలమందస్మితసుందరవదనారవిందుండును ముక్తాదామవిరాజితుండును త్రినేత్రుండును నీలకంఠుండును సాంబుండును నగు నీశ్వరుని ధ్యానింపుచుండె నంత. 183

క॥ హరుఁ డేకాదశరుద్రుల, గరిమ నియోగించె మదినిఁ ♦ గౌతుక మలరం
బరగఁగ వా రప్పుడు విస్ఫురణన్ జనియించి రజుని ♦ భ్రూమధ్యమునన్. 184

క॥ వారలఁ గనుఁగొని నతుఁడై, వారిజసంభవుఁడు వలికె ♦ వరభక్తిమెయిన్
మీ రెవ్వరు? మీ రాకకుఁ, గారణ మే? మిపుడు నిజముగాఁ ♦ బలుకుఁ డనన్. 185

క॥ వనజోద్భవ! రుద్రుల మే, మొనరఁగ సృష్ట్యర్థ మీశుఁ ♦ డురగాభరణుం
డు నియోగించెను గావున, ఘనముగ వచ్చితిమి నీదు ♦ కడ కేము తగన్. 186

వ॥ అని పలికినరుద్రులకు రుద్రపరాయణుండు చతుర్ముఖుం డిట్లనియె. 187

ఆ॥ ఈశ్వరాజ్ఞచేత ♦ నిప్పు డాసృష్టికి, మీరె కర్తలైన ♦ మే లెసంగు
ననుడు బ్రహ్మవచన ♦ మాలించి రుద్రులు, చేసి రపుడు రుద్ర ♦ సృష్టి మిగుల. 188

వ॥ ఇట్లేకాదశరుద్రులు ప్రత్యేకంబ కోటికోటిరుద్రుల సృజించిన నయ్యేకాదశకోటిసంఖ్యలైన రుద్రులు జగంబు లావరించిన గనుంగొని యయ్యేకాదశరుద్రులతోఁ బితామహుం డిట్లనియె. 189

తే॥ ఈదృశంబగుబహురుద్ర ♦ సృష్టి మీర, లకట! పాలింపుఁ డిపు డోమ ♦ హాత్ములార!
యింక మీయాజ్ఞ సృష్టిని ♦ నేనొనర్తు, ననుచు నుడివి మనంబున ♦ హర్ష మలర. 190

వ॥ అయ్యవసరంబునఁ బద్మసంభవుం డేకాదశరుద్రసమేతుండై తనూద్భవులగు నేకాదశరుద్రులం దోడ్కొని నానావిభవాభిరామం బగు రుద్రలోకంబునకుం జని ద్వారంబున నందికి నిజాగమనం బెఱింగించి యతనివలన నంతఃపురంబుఁ బ్రవేశించి లోకానుగ్రహాకరుం డైనమహాదేవునిం గాంచి నమస్కరించి కృతాంజలి యగుచుఁ దనయజ్ఞానదోషంబును రుద్రాగమనంబును రుద్రసృష్టియు నివి మొదలయినవి శంభునకు వినయాన్వితుండై విధాత విన్నవించిన మహేశ్వరుండు విని సంఫుల్లలోచనకమలంబులం గనుంగొని. 191

క॥ వనజోద్భవ! యిదిమొదలుగఁ, దనయాజ్ఞ సమస్తదేహి • తండంబు లోగిన్
మునుపలె సృష్టిం జేయుచు, మనమున గర్వంబు మాని • మను మిఁకనైనన్.

వ॥ అని యీశ్వరుండు బ్రహ్మకు సృజనాధికారంబు మరలఁ గటాక్షించి యేకాదశ రుద్రుల నిజలోకంబున కనిచె; మఱియు నేకాదశకోటిరుద్రులను సురగణంబుల తోడం గూడియుండుటకు నియోగించుటం జేసి యిదిమొదలుగా దేవతలు త్రియ స్త్రింశత్కోటిసంఖ్యం బరగి; రంతఁ బద్మగర్భుం డీశ్వరునకు నమస్కరించి యథాస్థితి వడసె నని యివ్విధంబున నిందిరారమణుండు రుద్రసృష్టిఁ దెలియం జెప్పిన విని శూరపద్ముండు సహోదరులతోడ సంతోషభరితాంతరంగుం డయ్యె. 193

తే॥ శుక్రచోదితుం డగుచు నా • శూరుఁ డపుడు, విశ్వకర్మను రావించి • వేడ్కఁ బనిచె
లవణపాథోధియందువై • భవము చెలఁగఁ, బురము నిర్మింపుమనుచు వి • స్ఫురణ దనర.

వ॥ అంత విశ్వకర్మయు నశీతిసహస్రయోజనవిశాలంబును, శతయోజనవిస్తీర్ణవీథీవిరాజమానంబును, రత్నప్రాకారపరిఘాలంకృతంబును, బ్రహ్మాండకటాహాభరణస్థూణాయమానగోపురవిభాసమాన చతుర్ద్వారయుతంబును, వాపీకూపతటాకపరిశోభితంబును, నారికేళామ్రపనసమధూకాశోకపూగపున్నాగహింతాలతాలనారంగమాతులుంగ జంబూప్లక్షపారిజాతవకుళాశ్వత్థనింబ జంబీరచందనమందారతింత్రిణీతమాలతిలకాద్యనేక భూరుహభూషితోద్యానహృద్యంబును, మాణిక్యఖచితగృహనివహాలంకృతంబును నై, రమణీయంబులగు పరిఘాప్రాకారంబులును, మహోన్నతగోపురాలంకృతంబులగు జతుర్ద్వారంబులును, స్ఫటికోపలనిర్మితనిశ్రేణికానిరుపమానంబులగు వేదికాశతసహస్రంబులును, నుత్తుంగక్రీడానగంబులును, నుల్లసితకేళికారామకాసారంబులును, నున్నతవిశాలపాకశాలాశతంబును, భూషణాగారంబులును, నస్త్రభవనంబులును, విద్యాసదనంబులును, భోజనగృహంబులును, గజాశ్వశాలలును, నాస్థానమండపంబులు, దేవాసురమంత్రిభటమండపంబులు, నానారత్నవిచిత్రమండపంబులు, ముక్తావిరచితంబులగు నేకాంతమండలంబులు, స్ఫటికోపలమండపంబులు, గోమేధికశిలానిర్మితమండపంబులు, హరిచందనదారుచిత్రితసుగంధబంధురమండపంబులు మొదలగు నానావిధమనోహరమండపంబులును, ననంతకోటిమాణిక్యఖచిత కుడ్యకుట్టిమస్థలంబులును, నభ్రంకషోన్నతపతాకానీకంబులును, రత్నకవాటసహస్రంబులును గలిగి చెలువలర, నాకనగరపరిస్పర్ధియు నానాదారుశిలాపరిహృతచోరాశయంబును నగు రాజమందిరంబు సృజించి, యప్పురంబునకు వీరమహేంద్రంబను నామం బిడి యప్పట్టణంబుచుట్టు సర్వర్తుకుసుమితఫలితలలితకేళికారామశోభితంబులును, ననేకగోపురప్రాకారమండపాలంకృతంబులును, ననంతమణివిచిత్రితగృహనివహంబులును, భోగమందిరసుందరంబులును, గానాగారభాసు

రంబులును సర్వతోవిరాజమానయాగశాలాసహస్రంబులును, గలిగి చెలువొందు హైమపురంబును, దేవపురంబును, లంకాపురంబును, నీలాఖ్యంబును, నాసురపురంబును, వామాభిధానంబును, బద్మాహ్వాయంబు నగు పురంబు లెనిమిది సృజించి, మఱియు సముద్రంబున కుదగ్భాగంబునందు నసురాఖ్యపురంబును, మేరువునకు దక్షిణంబున జంబూద్వీపంబునందు హేమకూటాద్రిసవిధంబున మాయాఖ్యపురంబును నిర్మించి, వెండియు సకలసముద్రంబుల సకలద్వీపంబుల ననేకంబులగు నగరంబులు విచిత్రంబులుగా సురాసురులు గొల్వ బ్రహ్మాండంబులఁ గల్పించె నంత. 195

—* శూరపద్ముండు రాజ్యంబుఁ బాలించుట *—

తే॥ వీరమాహేంద్రపురమును • వేడ్కఁ గాంచి శూరుఁ డాశ్చర్యమును బొందు • చునుగృహంబు,
సొచ్చి వసియించెహరిముఖ్య • సురగణంబు, లనుజులును గొల్వరత్నసిం • హాసనమున.

తే॥ అంతఁ బద్మజుఁ డెంతయు • ననుపమాన, మణికిరీటంబు బెట్టి త • న్మస్తకమునఁ
జెలువుమీఱంగఁ బట్టాభి • షేక మపుడు, చేసె దనుజేంద్రునకు సుర • శ్రేణితోడ.

వ॥ అయ్యవసరంబున సకలదనుజులు సంతోషంబునం జెలంగిరి. 198

క॥ దనుజుం డంత మురాంతకుఁ, గనుఁగొని నేఁ బిలిచినపుడు • కడు శీఘ్రమునం
జనుదెంతువుగా కిప్పుడు, చను మని పనిచె న్నితాంత • సంతోషమునన్. 199

వ॥ మఱియు దిక్పాలకుం డగునీశాను నేకాదశరుద్రులను వీడ్కొని సింహాస్యతారకుల నిజనివాసంబుల కరుగుం డని పలికి శూరపద్ముం డంత నాస్థానమండపంబున నింద్రుండు తాంబూలకల్కపాత్రంబును, వహ్నివైవస్వతు లిరువురు పానీయపాత్రంబులును, నైరృతి భృంగారువును, వరుణుండు వ్యజనంబును, వాయువు చామరంబును, ధనదుండు క్రముకభస్త్రికయుఁ, జంద్రసూర్యులు ఖడ్గఖేటంబులును ధరియించి యిరుగెలంకులం గొలువ నానాగానవిశారదులగు గరుడగంధర్వకిన్నరసిద్ధవిద్యాధరగణంబులు గానంబులు సేయ, రంభోర్వశీమేనకాద్యప్సరసలు నటింప దివ్యసింహాసనారూఢుండై పేరోలగంబుండి దివిజులఁ గనుంగొని.

సీ॥ మది నహంకృతి మాని • మామకకృషిఁ జేయు, మస్మద్భటాజ్ఞ చే • నమరనాథ!
అంటిన దహియింప • కసురులఁ బాకక్రి, యాధికారముఁ బూను • మనిశ మనల!
అధికశాంతతఁ జూపు • నిధనంబు సేయకు, దానవతతికి నెం • తయుఁ గృతాంత!
శీతగంధాంబువుల్ • శీఘ్రంబ కొని తెచ్చి, పురి సేచన మొనర్చు • పొసఁగ వరుణ!
ముగ్ధనారీకుచంబుల • మురువు తనర, గంధహిమవారిఁ జికిలించి • గంధవాహ!
మందగతిఁ గుల్కవీవుచు • మార్జనమును, జేయు మెల్లెడ మది భీతిఁ • బాయ కెపుడు.

క॥ అల శంఖపద్మయుగళము, పలుమఱు దక్కఁగను సకలభటకోటులకున్
వలసినధన మొసఁగుచు న,త్కలికిన్ యక్షేశ! సావధానుఁడ వగుచున్. 202

మ॥ అలరారం బురి గోపురాగ్రమున సేవాయత్తత న్నిల్చి శీ
తలఘర్మోదకబిందుబృందమిష ముక్తారత్నజాలంబులం
గలకంఠీజనకోమలాంగము లలంకారంబుఁ గావింపుచున్
జలజాతప్రియ! యెండగాయును మదాజ్ఞన్ మందమందప్రభన్. 203

చ॥ మనసిజకేళి కేఁగుటను మాని పరాఙ్ముఖులై కడున్ మన
స్వినులగు గామినీమణులచిత్తము రంజిలఁ జేసి వేగముం
దనకు నధీనలై రతినిఁ దార్కొనఁ బూర్ణకళాధురీణతన్
ఘనముగ నర్మదాత్యమును గాంచుము శీతమయూఖ! మాటికిన్. 204

క॥ తనయులు పదుగురతోడను, నను భక్తిం గొలిచి యనుదినంబును జెంతన్
దినశుద్ధిఁ దగ వచింపుము, వనజాసన! యస్మదాజ్ఞ వర్తింపు మొగిన్. 205

వ॥ అని యివ్విధంబునఁ బ్రతిదినంబు దేవతలకుఁ దత్తత్ప్రయోజనంబుల నియోగించి గురుశుక్రులచేత మంత్రపూతంబులగు కుశోదకంబులం బ్రోక్షితుండై రత్నసింహాసనాసీనుం డగుచు నింద్రాదిదేవతలు సేవింప దానవసమూహంబులతోడ నిరంకుశంబుగా రాజ్యభారధౌరేయుండై. 206

తే॥ దనుజవల్లభుం డంత నుదారమహిమ, దివ్యసౌందర్యరేఖను దేజరిలుచుఁ
బద్మకోమల యను పేరఁ బరిఁగవిల్లు, త్వష్టకన్యను వేడ్క నుద్వాహమయ్యె.

సీ॥ సంగ్రామనిష్ఠురసాహసప్రక్రియా,పటుభయంకరరూపు భానుకోపుఁ
జండవిక్రమమహాజ్వాలావళిపతంగు, నఖిలబర్హిర్ముఖు నగ్నిముఖునిఁ
బ్రళయకాలాభీలభానుకోటిసహస్ర,రాజితధాము హిరణ్యనాము
రసనాయమాననారాచౌఘభీకర,వరభుజమిష రాహు వజ్రబాహుఁ
గాంచెఁ దనయుల నల్వుర గరిమమీరఁ,బద్మకోమలయందును బ్రమద మెసఁగ
శూరపద్ముండు జితవైరిశూరపద్ముఁ, డద్భుతోదారవిభవుఁడై యతులమహిమ.

వ॥ మఱియు సురాసురసిద్ధవిద్యాధరోరగకన్యల వివాహంబై వారలయందు నమేయవీర్యబలాన్వితులగు త్రిసహస్రసంఖ్యులగు సుతులం గని మహావిభవంబులఁ జెలంగుచు వేఱువేఱఁ గోటిద్వయబలంబులు గొలువ సింహవక్త్రతారకుల నసురాఖ్యపుర మాయాపురంబుల కనిపిన. 209

క॥ పురిఁ జేరి సింహవక్త్రుఁడు, సురుచిరలావణ్య శమనసుతను విభూతిం
బరిణయమై వైభవవి, స్ఫురణ మహావీరు నొక్కపుత్త్రునిఁ బడసెన్. 210

వ॥ ఇవ్విధంబున ననేకకన్యలం బరిణయంబై కుమారుల నూఱ్వురం గనియె; తారకుండును నైరృతితనయ యగు సౌరికను బాణిగ్రహణంబై ధర్మసహితుండగు నసురేంద్రాఖ్యుండైన పుత్త్రునిం గని యాత్మీయపురంబున సుఖం బుండె నని: శౌనకాదులకు సూతుండు సెప్పె. 211

—* ఆశ్వాసాంత పద్యములు *—

మ॥ ఇభచర్మాంబర! శైలజాకుచతటీ♦భీష్టోపగూహక్రియా
సుభగంభావుకపక్ష! దక్షమఖహృ♦చ్ఛుంభత్ప్రతాపోజ్జ్వలా!
ఋభుబృందార్చితపాదపద్మయుగళా! ♦ యిచ్ఛాక్రియాజ్ఞానశ
క్తిభవిష్ణుప్రతిభాప్రవర్ధితజగ♦ద్విస్తార! గంగాధరా! 212

క॥ లీలాభ్యవహృతిగరళవి,నీలశిరోధిప్రభావి♦నిర్జితబలభి
న్నీలోపలధామ! జగ,త్పాలన! ఫాలాక్ష! త్రిపుర♦దానవశిక్షా! 213

స్రగ్విణీ వృత్తము.

పంచబాణద్విషే♦త్పంచతాకృన్మహా
పంచవక్త్రా! లస♦త్పంచకృత్యోత్సుకా!
పంచభూతాదిస♦ర్వప్రపంచాత్మకా!
పంచకోశాతిగా! ♦ పంచవక్త్రా! శివా!

ఇది శ్రీమద్ దిండుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్రసుగుణస్తోత్ర పవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనామాత్యపౌత్ర శంకరానూత్యలక్ష్మ్యంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున నసుర
కాండంబునందుఁ బ్రథమాశ్వాసము

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీరస్తు.

శ్రీ శివాయ గురవే నమః.

శివరహస్యఖండము.

అసురకాండము.

ద్వితీయాశ్వాసము.

శ్రీరాజితగిరిమందిర!
శ్రీరమణప్రముఖదివిజ ♦ సేవిత! కరుణా
పూరిత! ముళువాగలుధా,
త్రీరమణేప్సితశుభాంగ! ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము; శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

క॥ శూరులను శూరపద్మ్ముఁడు, వారక కోటిద్వయంబు ♦ వాహిను లనిపెన్
ధారుణి నొక్కొకద్వీపం, బారసి పాలింప సతత ♦ మనుపమలీలన్. 3

వ॥ ఇట్లు స్వర్గమర్త్యపాతాళలోకంబుల రక్షింప వేఱువేఱ నాఱుకోట్లవాహిను లసురుల నియోగించి వీరమహేంద్రపురంబుఁ జుట్టి యావరించిన యష్టపురంబు లందును గజవక్త్రి తురగవక్త్రి వ్యాళీకవక్త్రి భల్లూకవక్త్రి వ్యాఘ్రవక్త్రి వరాహవక్త్రి సింహవక్త్రి గవయవక్త్రి లను నీయష్టమహావీరుల నశీతిసహస్రవాహినులతో నుండుం డని నియమించి నిజపురంబున గోపురప్రాకారంబుల నందందు లక్షవాహినుల నిలిపి దుర్గుణధర్మకోపదుర్ముఖశంఖపాలవజ్రపాల ధర్మజ్ఞమహిషాఖ్యు లనుమంత్రులంగూడి ప్రాజ్యసామ్రాజ్యధౌరేయుండై యుండె నాసమయంబున. 4

—* శూరపద్ముఁడు దేవతలను నీచకార్యములు చేయ నియమించుట *—

చ॥ బలరిపుముఖ్యదేవముని ♦ పఙ్క్తి నితాంతభయంబు దోప ని
స్తులతరవైభవాఢ్యుఁడగు ♦ శూరుఁడు తత్సహజుల్ తనూజులుం

జెలువుగ మంత్రులు న్వరుసఁ ♦ జెప్పినకార్యములన్ ఘటింపుచుం
జెలఁగ వసించె పక్షివిభు♦చెంగటఁ బన్నగరాజు కైవడిన్. 5

మ॥ దనుజాధీశ్వరుఁ డొక్కనాఁడు త్రిదివా♦ధ్యక్షాదిగీర్వాణులం
గని మీనంబులఁ బట్టి తెమ్మనుచు దుః♦ఖం బొంది చిత్తంబులన్
మును దక్షాధ్వరమందుఁ జేసినయఘం♦బున్ డెందమం దెన్నుచుం
జని వారందఱు వార్ధి, కవ్వరుణు మ♦త్స్యవ్రాతముల్ వేడినన్. 6

వ॥ అంత వరుణుండు సముద్రంబునం గల తిమితిమింగిలాదిమీనంబులఁ బట్టితెచ్చి తీరంబున నునిచె; నయ్యెడ భానుండు మీనంబుల శోషింపంజేసి యముండును విగతప్రాణంబులుగాఁ జేసె. 7

ఆ॥ నాగపాశములను ♦ వేగమ బంధించి, దివిజవరులు కట్టి ♦ తెచ్చి రపుడు
భయము మీఱ శూర♦పద్మునిగృహమున, కసురుఁ డదియుఁజూచి♦హాస మలర. 8

వ॥ ఇవ్విధంబున దినదినంబును మత్స్యంబులం దెమ్మనిన నంగీకరింపుచు నిమిష మాత్రంబున మీనజాలంబులం దెచ్చియిచ్చి సమర్పింతురు. 9

క॥ అనిన విని విప్రపుంగవు, లనయం బజముఖచరిత్ర ♦ మది యెవ్విధమో
వినుపింపు మనుడు సూతుం, డనుపమగంభీరభణితి ♦ నప్పు డిట్లనియెన్. 10

క॥ సురభూసురవిద్వేషిణి, నిరతం బజవక్త్ర భువన♦నిష్ఠురలీలం
బరవంచనపర యగుచును, జరియించె నిజేచ్ఛ భువన♦జాలం బందున్. 11

క॥ కామవశంగమయై యా,కామిని యెల్లెడల దేవ ♦ గణముల ఋషులన్
భూమీసురులను దనుజ,స్తోమంబుల జగతి నెల్ల♦సుందరజనులన్. 12

వ॥ మఱియు యువవృద్ధజనంబుల నేరిన్నైనను మార్గంబుల ననర్గళంబుగ రమింపుచుం బ్రతిదినంబును సహస్రపురుషసంభోగసంభ్రమాయత్తచిత్తయై మదోన్మత్త యగుచు నందందు వెదకి సుందరీజనంబులం గొంకక యను బలాత్కారంబునం దెచ్చి సహోదరుల కొసంగుచుఁ దపోయజ్ఞంబులకు విఘ్నంబు లొనర్చుచు నివ్విధంబున మహా ఘోరకర్మపరాయణయై యొక్కనాఁడు ఋషివర్యుండగు దుర్వాసుం జేరి యతనితోడ నద్దానవి యిట్లనియె. 13

క॥ మునివర! యేనుం బుత్రా,ర్థినియై నినుఁ బొంద వచ్చి♦తి న్నా యిష్టం
బొనరఁగ శీఘ్రమ కూడుము, ననవిల్తుని కేళి మిగుల ♦ నన్నుం బ్రేమన్. 14

వ॥ అనిన భయంపడి దుర్వాసుం డద్దానవి కిట్లనియె. 15

క॥ భామ! విను నే నశక్తుఁడ, వేమారు తపోనిరస్త♦వివిధాఘుండన్
నామది యెప్పుడు నీతోఁ, బ్రేమన్ రమియింపఁ జనదు♦బిసరుహనయనా! 16

వ॥ అని యనంగీకారంబుగాఁ బలికిన నమ్మునీంద్రుని దానవాంగన బలాత్కా
రంబున వెలికిలఁ బడఁద్రోచి పట్టి తమిం గవుఁగిలింపుచు నధరపరిచుంబనాదుల
నతని నుపరతిసమరతిక్రీడావినోదంబులం గూడెను. 17

—* ఇల్వలవాతాపుల కథ *—

క॥ సురతప్రౌఢిమ రాక్షస,తరుణి మునిం గూడ నిట్లు ♦ తత్క్షణమే యి
ద్దరి కిల్వలవాతాపులు, పరగన్ జనియించి రలఘు♦బలశాలు రొగిన్. 18

వ॥ అక్కుమారులు పితృమాతృస్వరూపు లగుచు జనకుండగు దుర్వాసునిం గని
యొక్కనాఁడు దౌర్జన్యంబున భవదీయతపఃఫలంబు మా కొసంగు మనవుడు
క్రుద్ధుం డగుచు మునీంద్రుం డిట్లనియె. 19

ఆ॥ ఓదురాత్ములార! ♦ యుచితమే నాతపః,ఫల మొసంగు మనుచుఁ ♦ బలుక మీకు
ననుచు వారిఁ జూడ ♦ కవ్వల దుర్వాసుఁ, డరిగెఁ దప మొనర్ప, ♦ నాక్షణంబ. 20

మ॥ అంత నద్దురాత్ములు వెంబడిం బడినఁ జని ఋషివర్యుండగు జనకుని సంహరింప
నుద్యుక్తులైన వారలం గని మునిసింహుండు క్రోధవిహ్వలుండై మీ రివ్విధంబు
నం దాపసులయెడ దుష్క్రియాపరు లగుచుం గొంతకాలంబునకు నిధనంబు
నొందుదు రని శాపం బిచ్చె నంత. 21

—* ఇల్వలవాతాపులు బ్రహ్మచే వరమంది ఋషుల మోసగించుట *—

తే॥ అబ్జభవుఁగూర్చి యిల్వలుఁ♦డధ్వరంబు, ననరఁ జేయుచుఁ దత్ప్రసా♦దంబు వడయ
గరిమ ఖండించె వాతాపి♦కాయ మప్పు,డగ్ని వ్రేల్చెను బలుమాఱు♦నద్భుతముగ.

వ॥ అంత నజుండు ప్రసన్నుండై వరంబు వేడు మనిన నయ్యిల్వలుం డిట్లనియె. 23

తే॥ భువిని వాతాపి యజరూప♦మును ధరింప, వాని వధియించి తోడనే♦యేను బిల్వ
మగుడి వాఁడొగిపూర్వంబు♦పగిది మ్రోల,వచ్చినిలువంగ వాణీశ! ♦ వర మొసంగు.

వ॥ అనిన నట్లయగుంగాక యని వరం బొసంగి పద్మగర్భుండు నిజపురంబున కరిగె;
నంత నమ్మహావీరులు మాతృసోదరుండగు శూరపద్మునిం జేరి కృతప్రణాములై
ప్రమోదంబున నిజవృత్తాంతం బంతయుం దెలిపి తత్సన్నిధానంబున ననేక
దినంబు లుండి తదనంతరంబు కుటజదేశంబునకుం జని యం దొక్కపర్ణశాల
నిర్మించి యిష్టాహారంబుల సంతుష్టు లగుచు నుండి రప్పుడు. 25

క॥ మునివేషంబు ధరింపుచు, మనుజాశనుఁ డిల్వలుండు ♦ మార్గములందున్
మునులను భూమీసురులను, గనుఁగొని యతివినయ మొప్పఁ♦గపట మెలర్పన్.

వ॥ ప్రత్యుత్థానపురస్సరంబుగా వారలకుం బ్రణమిల్లి యర్ఘ్యపాద్యంబు లొసంగి
యాసనంబు లిడి యీదివసంబునఁ బితృపూజ యెం దగునో యని చింతాక్రాం

తులమై యుంటి; మస్మద్భాగ్యవశంబున భవాదృశులైన బ్రాహ్మణోత్తము లరుదెంచితిరి. నేఁడు మత్పితృదివసంబు నిమంత్రణం బంగీకరించి యియ్యాసనం బలంకరించి నన్నుఁ గృతార్థుఁ జేయవలయునని పలుకుచు నప్పు డప్పాపాత్ముండు మేషరూపంబున నున్న వాతాపినిం బిలిచి వధించి యనలంబునఁ బచనంబు గావించినం దృప్తిగా భోజనం బిడి యుపచారంబు లొనరింపుచు వీడ్కోలుపు నెడ.

ఆ॥ వేగ పర్ణశాల ♦ వెలుపటి కరుదెంచి, యిల్వలుండు మోద ♦ మెసఁగ మరల
వచ్చి ప్రోల నిలువు ♦ వాతాపి యనవుఁడు, నతిరయమున వాఁడు ♦ హర్షమునను.

క॥ మునియుదరము భేదింపుచుఁ, దనర యథాపూర్వకముగ ♦ దండను నిలువన్
దినదిన మిట్లు దురాత్ముఁడు, దనుజుఁడు కడు బ్రహ్మఘాత ♦ తత్పరుఁ డగుచున్.

వ॥ స్వేచ్ఛావిహారంబుల దుష్కర్మంబు లొనర్చుచుండు నని యివ్విధంబున నజవక్త్రిచరితంబుఁ జెప్పి శౌనకాదులకు మఱియు సూతుం డిట్లనియె. 30

—*శూరపద్మాసురుండు విమానారూఢుండై బ్రహ్మాండములఁ గలయం దిరుగుట*—

క॥ శూరుం డింద్రవిమానం, బారూఢిగ నెక్కి యబ్జ ♦ జాండము లెల్లన్
వారక పరిపాలించును, ధీరతఁ దద్వృత్త మరసి ♦ దినదినమందున్ 31

సీ॥ ఆశూరుఁ డొకదినం ♦ బబ్జజాండంబులు, చరియించి మధ్యాహ్న ♦ సమయమునకు
మహిలోకమునఁ జేరి ♦ యందుండి చని రాత్రి, నాత్మపురంబున ♦ నధివసించు
మరునాఁడు నట్లన ♦ చరియించి యండముల్, భువిఁ జేరి మధ్యాహ్న ♦ మునకు రజని
నిజపురంబున నిల్చు ♦ నిత్య మీరీతిని, నబ్జభవాండంబు ♦ లన్ని యరసి
సకలభువనంబులందును ♦ జంద్రసౌమ్య,శుక్రరవిభౌమగురుసూర్య ♦ సుతపదముల
హరివిధిపదంబులందుమ ♦ ధ్యాహ్నమునకు,వచ్చిమాహేంద్రపురి కేగు ♦ వసతిఁ జేయు.

వ॥ ఇట్లుండి. 33

క॥ ఒకనాఁడు శూరపద్ముఁడు, శుకవాణి సురేంద్రురాణి ♦ సొబగు విని సుమాం
బకపరిపీడితతనుఁడై, మకరధ్వజు కేళిఁ దేల ♦ మనసు వొడమినన్. 34

వ॥ అత్యంతసంభ్రమాయత్తచిత్తుండై నిజసేనాపతి నొకనిం బిలిచి యాక్షణంబ యింద్రునిం బంధించి యింద్రాణి నిటకుఁ దె మ్మనవుడు. 35

తే॥ చనియె నాతఁడు శతకోటి ♦ సంఖ్యవెంట, రాక్షసస్త్రీలతో సుర ♦ రాజపురికి
నంత నావృత్త మాలించి ♦ యమరవిభుఁడు, కడుఁ బలాయన మొందెను ♦ గాంతతోడ.

వ॥ అంతఁ దచ్చమూపతియు యువతీజనసహితుండై నాకలోకంబున కరిగి దివిజులచేత నింద్రునిపలాయనం బెఱింగి క్రిమ్మఱ శూరపద్మునిం జేరి యావృత్తాంతం బెఱింగించిన శూరపద్ముండును దన్నిర్గమంబు విని వెండియు భువన

జాలంబులందు వెదకుటకుఁ బరిచారుల ననేకుల నియోగించె; నప్పుడు దేవత లింద్రవియోగంబున దుఃఖార్తులై సంపదలుం బాసి విష్ణులోకంబున నున్న జయంతునిఁ గని విజ్ఞాపనంబుఁ జేసిరి. 37

ఆ॥ అనిన సూతుఁ జూచి ♦ యావిప్రవర్యులు, పలికి రెలమి విబుధ♦పట్టణంబు
విడిచి యింద్రసుతుఁడు ♦ విష్ణులోకంబున, కరుగనేల? తెల్పుఁ ♦ డన నతండు.

వ॥ మునీంద్రులారా! సావధానంబుగా వినుండు. శూరభయంబున నుపేంద్రుండు వైకుంఠంబున కరిగిన. 39

క॥ జనకసహోదరు నాతనిఁ, గనుఁగొన వైకుంఠమునకు ♦ ఘనతరవాంఛం
జని నిర్భయముగ నచ్చట, ననిశము వసియించె వాస♦వాత్మజుఁ డెలమిన్. 40

వ॥ అట్లు నందుండు నతనిం జేరి దేవతలు విజ్ఞాపనంబుఁ జేసిన విని పితృపలాయన శోకంబునఁ గృశింపుచుఁ దత్ప్రార్థనావశంబున మరల జయంతుండు దేవ లోకంబున కరిగి యసురనియోగంబునం గృషిజీవనంబుఁ గావింపుచుండె; నంతఁ గాలవశంబున. 41

శా॥ వీణాగానవిశారదుండు త్రిజగ♦ద్విఖ్యాతుఁ డచ్ఛద్యుతుల్
రాణింప న్మొయి నారదుండు ననుదే♦రం జూచి తా లేచి యిం
ద్రాణీనందనుఁ డాజయంతుఁడు ప్రమో♦దం బొప్ప నత్యంతమున్
క్షోణిం జాగిలి మ్రొక్కి యిట్టు లనియెన్ ♦ శుంభద్వచఃప్రౌఢిమన్. 42

తే॥ వరగయుష్మత్పదాంభోజ♦భజనఁ గనుట, నేఁ గృతార్థుఁడనైతిని ♦ నేఁడుమిగులఁ
దల్లిదండ్రుల నెడఁబాసి ♦ తాళలేను, శుభకరంబుగ వారలఁ ♦ జూడఁగలనె? 43

చ॥ అనవుడు నారదుం డనియె ♦ నా ర్తిఁదొలంగుము, నీయభీష్టముల్
దనర ఘటించు నింకఁ, దలి♦దండ్రులఁ జూడఁగఁ గొంతకాలముం
జనఁదగు; నెవ్వఁ డెచ్చటను ♦ సల్పినకర్మ మదెంతమాత్రమో
యనుభవ మొందకున్నె యతఁ ♦ డచ్చటఁ దత్ఫల మంతమాత్రమున్. 44

క॥ నీతండ్రి సునాశీరుఁడు, భూతలమున కరిగి తనదు♦పౌలఁతియుఁ దానుం
దైతేయువినాశార్థము, శీతాంశువతంసుఁగూర్చి♦స్థిరతరనిష్ఠన్. 45

వ॥ తపశ్చరణంబున నున్నవాఁ డదిగావున నీ విప్పు డప్రమత్తుండ వగుచు సర్వ సుపర్వులతోడ బుద్ధిమంతుఁడవై శూరపద్మునికార్యమం దుండు మని పలికి నారదుం డాకాశపథంబున కరిగె నంత. 46

శా॥ పాకారాతి ధరం జిదంబరసమీ♦పంబందుఁ బ్రఖ్యాతమా
శ్రీకాళాఖ్యపురంబున న్నిరుపమ♦శ్రేయంబు సంధిల్లఁగా

శ్రీకంఠుం బరమేశు శంకరుని గౌ♦రీవల్లభుం జాల పూ
జాకల్పోక్తసపర్యలం గొలుచుచున్ ♦ సాధ్వీసమేతంబుగన్. 47

—* శూరపద్మపీడితులై శచీంద్రులు వేణువులై దాగికొనుట *—

వ॥ ఇట్లుండి యొక్కనాఁడు శూరపద్మప్రేషితు లగుచారులం గని భయాకులుండై యారామభూరుహమధ్యంబున వైణవరూపంబును వహించి కపటవేషంబున డాగియుండె, నాసమయంబున. 48

క॥ జగతి నవగ్రహదోషం, బగుటయుఁ గడు వృష్ట్యభావ ♦ మై పనులందున్
జగతీరుహముల మ్లానిమ, మిగులం గనుపట్టెఁ జండ♦మిహిరద్యుతులన్. 49

ఆ॥ అబ్జభవుని కైన ♦ నవనిలో దుష్కర్మ, మహిమ దాటవశమె? ♦ యహహా! తలఁప
నిచట నేఁ జరింప♦నీవృక్షతతులకు, శోషణంబు గలిగె ♦ సువ్వె! యకట! 50

వ॥ అని యిట్లు చింతాక్రాంతుండై నిలింపపతియుండు నెడ నాకాశవాణి నీవు శోకంబు విడువుము, మహానదీసన్నిధానంబు కాలాంతరంబున మీకు సంఘటించు జీర్ణపలాశంబు లగునీవృక్షంబు లన్నియు పూర్వంబట్ల పుష్టి పొందగల వని సత్యంబుగాఁ బలికిన శచీకాంతుండు ముక్తశోకుం డగుచు సంతోషభరితాంతరంగుం డయ్యె; నాసమయంబున నారదుండు వింధ్యాచలంబున కరుదెంచిన. 51

క॥ అరుదెంచు నమ్మునీంద్రుని, గర మర్థిం గాంచి మ్రొక్కి ♦ ఘనతరభక్తిన్
గిరి యర్ఘ్యపాద్యపూజా,దరణన్ సంతోషపఱచి ♦ తగ పీఠ మిడెన్. 52

వ॥ అంత సుఖాసీనుండై యతనితోడ గిరీంద్రుం డిట్లనియె. 53

క॥ నీసందర్శనమగుటను, భాసురముగ నాకు జన్మ♦పావనముగదా!
యోసురమునివర! యనవుఁడు, డాసన్ముని పలికెఁ గుశల♦మా? గిరివర్యా! 54

క॥ మేరుగిరినుండి వచ్చితి, వారక నీకడకు నిపుడు ♦ వాక్రువ్వఁగ వే
మారు విచిత్రము తద్గిరి, సారెకు ననియెం బ్రియోక్తి♦సరణి న్నాకున్ 55

క॥ గిరిరాజ! నీదుసన్నిధిఁ, గర మప్రియ మెట్లుపలుకఁ ♦గా నగు నీకున్
గురుభక్తి కలదు నాయెడఁ, దిరముగ నది గాన నీకుఁ ♦ దెలిపెద వినుమీ. 56

తే॥ నను బ్రదక్షిణ మొప్పఁగ ♦ ననుదినంబు, రాశినక్షత్రములతోడ ♦ రవిశశాంకు
లలఘుభీతినిఁ జుట్టుదు ♦ రలపురారి, కనుపమంబుగాఁ గోదండ ♦ మగుదు నేను.

క॥ పాయక సుపర్వు లందఱు, నాయందు వసింతు రనుది♦నం బది గానన్
నా యభ్యున్నతి కెనగా, నేయచలంబైనఁ గలదె ♦ యిద్ధరయందున్. 58

వ॥ అని యఖర్వదుర్వారగర్వధూర్వహుండై సుపర్వపర్వతవరేణ్యుండు పలికె ననిన విని కోపంబు దీపింప నధరం బదర నవంధ్యగరిమ నవ్వింధ్యగిరి యిట్లనియె. 59

తే॥ వారకభవుండుధనువుగా ♦ వంచు టదియుఁ, దనకుమహిమగాఁదలఁచెను ♦ గనకశిఖరి
యమరగణములుతనవిహార ♦ నధివసించు, టదియుగుణమనియెన్నఁగ ♦ ర్వాఢ్యుఁడగుచు.

మ॥ నరహార్యక్షువిఖండనప్రకటచం ♦ డప్రక్రియ న్మించు నా
శరభాధ్యక్షుఖురాగ్రసీమ నొక మా ♦ షప్రాయమే కాదె య
ద్ధరణీధ్రంబు తదీయపక్షఘనవా ♦ తప్రోద్ధృతంబై మిఱుం
గురువోలెన్ గగనంబునం దిరిగె నా ♦ కుం జోడె యాశైలముల్. 61

వ॥ అని వింధ్యాద్రి పలికిన విని నారదుం డాశీర్వదించి వియత్పథంబునం జనియె నంత. 62

తే॥ వింధ్యశైలంబు క్రోధంబు ♦ విస్తరిల్ల, నంబుజభవాండమూర్ధంబు ♦ నంటఁ బెరిగెఁ
దన్మహోన్నతిసూర్యచం ♦ ద్రభ్రమణము,ణఁగనొకటనిరులొకచోటఁ ♦ బగలు జెలఁగె.

వ॥ ఆసమయంబున. 64

క॥ కాలప్రమాణ మెఱుఁగక, చాలించిరి సవము లపుడు ♦ జనులది దివిష
జ్జాలము వింధ్యచరితమని, యాలోచించి సురగిరిగు ♦ హాశ్రయు ఘటజున్. 65

వ॥ కనుంగొని సంస్తుతింపుచు. 66

క॥ చుళుకీకృతసప్తార్ణవ!, కలశోద్భవ! తాపసేంద్ర! ♦ కరుణను లోకం
బులు పరిపాలింపవె మును, బలువిధముల సకలభూత ♦ పటలి చెలంగన్. 67

క॥ సకరుణుఁడ వగుచు వినుమీ, ప్రకటితమగు వింధ్యగర్వ ♦ భరమున భువనం
బొకచో విగతార్కంబై, యొకచో నర్కప్రకాశ ♦ మొనరుచు నెపుడున్. 68

వ॥ సర్వక్రియాగర్హితంబై యాగాద్యభావం బగుటం జేసి యేము క్షుత్పీడితుల మైతి మదిగావున వింధ్యగర్వంబు నివారించి జగంబులు పరిపాలింపవే యని సురలు ప్రార్థించిన. 69

తే॥ వారిప్రార్థన మన్నించి ♦ వారి ననిచి, కలశభవుఁ డంత నిజమనః ♦ కమలవాసు
సురుచిరవిలాసుఁ ♦ గైలాసపురనివాసుఁ, గిల్బిషనిరాసుఁ జింతించెఁ ♦ గృత్తివాసు.

వ॥ అప్పు డమ్మహాదేవుండు ప్రసన్నుండైనఁ బ్రణమిల్లి మునివల్లభుం డిట్లనియె. 71

తే॥ నగసుతాధీశ! త్రిపురదా ♦ నవవినాశ!, కలితభవపాశ! లోకేశ! ♦ గగనకేశ!
ఘనకృపావేశముననాకుఁ ♦ గలుగఁ జేయు, మురుబలమువింధ్యగర్వాప ♦ హారణమునకు.

వ॥ ఇక్కార్యంబున లోకసంరక్షణం బగు. మఱియు దక్షిణదిగ్భాగంబున కరుగ వలయు, నా కొక్క తీర్థవిశేషంబుఁ గటాక్షింపు మని భక్తినమ్రుండగుచు నగస్త్యుండు పలికినం బరమేశ్వరుం డిట్లనియె. 73

మ॥ కలఁగు న్వింధ్యమదం బణంప బలముం ♦ గావేరి నేతత్క్రమం
డలువందుం గొని దక్షిణంబునకు వే♦డ్కం బొమ్ము నా, నంతలో
నలపుణ్యోదము చంద్రమౌళి కను ఫా♦లాక్షా! భుజంగేంద్రకుం
డల! నా కిప్పుడు నమ్మహాపురుషు వెం♦టం బోవఁగా శక్యమే? 74

వ॥ అనిన నీశ్వరుండు డిట్లనియె. 75

క॥ జ్ఞాననిధానుఁడు కుంభజ, మౌని నిను న్విడువఁగలఁడు ♦ మహి వనమున నెం
తేనియు నలంకరింపఁగ, భానుతగతిఁ దక్షిణంబు♦పొ మ్మిపు డీవున్. 76

వ॥ అని పలికి, యగస్త్యమహామునితోడం గావేరిం గూర్చి భక్తాభయప్రదుండగు నీశ్వరుం డంతర్ధానంబు నొందె. 77

—* అగస్త్యుఁడు క్రౌంచాసురుని మోస మెఱింగి శపించుట *—

మ॥ చనియెం గుంభజుఁ డంత వింధ్యగిరి కం♦చల్లీల మార్గంబునం
జని మాయాపురిచెంగటన్ ఘనభుజా♦సత్త్వుండు క్రౌంచాసురుం
డనిశంబు న్నిజమాయ నుర్వి గగనం, ♦ బాకాశమున్ భూమి, జీ
వన మద్రిన్, గిరి వారి, గాఁగ భువన ♦ వ్యత్యాసముం జేయుచున్. 78

క॥ నానారూపధరుండై, దానవుఁ డతికపట మొప్ప ♦ ధరణీధరమై
కానఁబడంగను త్రోవను, మౌని చనె న్వానిమీఁద ♦ మార్గభ్రాంతిన్. 79

వ॥ ఇట్లు చని మునీంద్రుండు మార్గం బరయనేరక నిమిషమాత్రంబు మోహితుండై కొండొకసేపునకు నీషత్పథంబు చూపట్టిన సూక్ష్మరూపంబున నొక్కించుక దూరం బరిగి పృథివీతలంబు గానక యిటు నటు భ్రమించుచు స్ఖలత్పాదయుగళుండై వేఱొకజాడ నరసి మరలి చనుదెంచుచు నిట్లు బహుప్రకారంబుల వ్యాకులతం బొంది చనిచని యొకవనమధ్యంబున నిలిచె, నాసమయంబున. 80

సీ॥ ధగధగదీధితుల్ ♦ దనరఁ దటిల్లతల్, దిక్తటంబుల నెల్లఁ ♦ దేజరిల్లఁ
బెళపెళధ్వనులచే ♦ బిట్టుగా నఱుములు, ప్రళయకాలమునాఁటి♦పగిది మ్రోయ
చటఛటారవము లు♦త్కటముగా వడగండ్లు, ఱాళ్ళు ఱువ్వినయట్లు ♦ రహిఁ బడంగ
ఘుమఘుమార్భటులు నూ♦ల్కొనఁ జండవాయువుల్, కుజములు ధారుణిఁ ♦ గూలవీవ

నిండి కమ్మె నంబర♦మండలంబు, కాళిమను మీరి ఘనఘనా♦ఘనచయంబు
మత్తవేదండతుండోప♦మానసలిల, ధార లురువడి వర్షించె♦భోరుకొనఁగ. 81

తే॥ భీషణంబుల కెల్లను ♦ భీషణంబు, మోహనంబుల కెల్లను ♦ మోహనంబు
మృత్యువునకును మృత్యువై ♦ మిక్కుటముగ, భువనముల కెల్ల వ్యామోహమును ఘటించె

వ॥ అప్పు డయ్యగస్త్యుండు విభ్రాంతచేతస్కుండై యిది యేమివిచిత్రంబొకో యని జ్ఞానదృష్టి నవలోకించి క్రౌంచాసురుని మాయఁగాఁ దలంచి నిర్భయుం డగుచుఁ గరదండంబున నతని సంతాడితుం జేసి దురాత్మా! యెద్దికారణంబుగ పర్వత రూపంబవై కపటంబున నన్ను భ్రమింపంజేసితి? దానం జేసి నీవు పర్వతంబవై షణ్ముఖునిశక్తిచేత నిర్దళితాంగుండ వగు మని హస్తంబున జలంబుఁ గొని యద్దానవునికి శాపం బొసంగి యథామార్గంబునం జనిచని. 83

మ॥ కనియె న్నిస్తులసౌధశృంగవిహార♦కాంతాకరగ్రాహ్యనం
దనభూమీరుహమంజరిం గులనగ♦ద్దంతావళశ్రేణికా
ఘనగండస్థలనిర్గళన్మదఝురీ ♦ గంగాపయశ్శీకరా
ఘనిశాతాశనిధూతపాతకగిరిం ♦ గాశీపురిం జెంగటన్. 84

తే॥ ప్రాణులకుఁ గర్ణపుటమున♦బ్రహ్మమంత్ర, మొసఁగు సంసారతారకు♦నురగభూషు
శివుని విశ్వేశు నందుఁ బూ♦జించి యతఁడు, సక్కఁ జనుదెంచె వింధ్యాద్రి♦సరణి నెలమి.

వ॥ ఇట్లు చనుదెంచి. 86

ఉ॥ తాపసమాళి కాంచె సము♦దంచితసానునితాంతసంచర
ద్ద్వీపిమృగేంద్రఖడ్గహరి♦ణేభలులాయతరక్షుజాలమున్
దీపితభానుమండలగ♦తిప్రతిరోధసమేధమానవి
ఖ్యాపితశృంగజాలము న♦ఖండవిశాలము వింధ్యశైలమున్. 87

వ॥ ఇట్లు కని గిరీంద్రా! నీవు సకలభూతనిగ్రహానుగ్రహసమర్థుండ వదిగావున. 88

క॥ వినవలయును మద్వచనము, తనకుం గార్యార్థ మిపుడు♦దక్షిణమునకుం
జనవలయుఁ ద్రోవ నిమ్మని, ఘనతరమధురోక్తి మౌని♦కడుఁ బ్రార్థించెన్. 89

క॥ విని నగము మౌని కనియెం, జన నిచ్చో మార్గ మెద్ది ♦ జాడ యెఱుఁగవే?
చను మవ్వల ననుడు మదిం, గినిసి యగస్త్యుండు వింధ్య♦గిరిశిరముపయిన్. 90

క॥ కర మెత్తి యునిచి యడఁచినఁ, బరిపీడితమై నగంబు ♦ పడి భూస్థలిపై
శరణాగతుఁ డగుచుం గడు, కరుణావారిధి నగస్త్యుఁ ♦ గనుఁగొని పలికెన్. 91

మ॥ అపరాధంబు సహింపుమయ్య కడు నా♦యజ్ఞానకృత్యంబు స
త్కృప మన్నింపుము పూర్వమట్లన కటా♦క్షింపం దగున్ వేగ మ

ద్విపులౌన్నత్య మలంచు నమ్రుఁ డగుచున్ ♦ వింధ్యాద్రి వేడంగ న
య్యుపమాతీతబలుం డగస్త్యుఁ డనియెం ♦ బ్రోద్యత్ప్రభావంబునన్. 92

క॥ పునరాగమనము గలుగుం, దన కాపర్యంత మీవు ♦ తగ నిర్భయతం
దనరుచు వసింపు మీగతి, వెనుకం బ్రోన్నతిని గాంచి ♦ వెలయుదు వుర్విన్. 93

వ॥ అని పలికి వింధ్యాద్రి వీడ్కొని తదనంతరంబ కుంభసంభవుండు దురాత్ము
లైన యిల్వలవాతాపు లున్న దేశంబున కరిగిన. 94

క॥ మునివరునిఁ గాంచి యిల్వలుఁ, డనుపమవినయంబు మీఱ ♦ నంజలియుతుఁడై
మునిచంద్ర! యస్మదాశ్రమ,మున నొకనిమిషంబు నిలిచి ♦ పూజలుగొనుచున్.

వ॥ నన్నుఁ గృతార్థుం జేసి పొండని ప్రార్థింప నతండు నిలిచె; నద్దానవుండు పూర్వ
ప్రకారంబున వాతాపినిం దునిమి పచనంబుచేసి తన్మాంసంబుతోడ యథేష్టం
బుగ స్వాదుతరంబులైన దధిమధుక్షీరాజ్యఫలాపూపపాయసాన్నంబుల నమ్ము
నీంద్రునకు సంతుష్టిఁ గావించి వాతాపి నాకర్షించె; నంత నుదరంబులోన భ్రమ
ణంబు జనించిన. 96

—* అగస్త్యుఁ డిల్వలవాతాపుల యమపురి కంపుట *—

క॥ ముని తెలిసి దనుజకపటము, మనమున జపియించికొనుచు ♦ మనురాజంబుం
దనయుదరముఁ గేల న్నిమి,రిన జీర్ణుండయ్యె నసుర ♦ ఋషివరుకుక్షిన్. 97

వ॥ అంత వాతాపి మృతుం డౌట యెఱింగి యిల్వలుం డగస్త్యుని వధింప నుద్యుక్తుం
డైన నక్కుంభసంభవుం డద్దురాత్మునిం జూచి కోపించి కుశప్రహరణంబున
వాని విగతప్రాణునిం జేసి, యంతఁ దదుత్కటదేశంబు నిర్గమించి కొంకణదేశం
బున కరిగి బ్రహ్మహత్యాబాధితుం డగుచుఁ దత్పరిహారార్థం బతండు లింగ
రూపంబైన సదాశివుని నందుఁ బూజించెఁ దత్సమయంబున. 98

క॥ నారదుండు సతతగానవి, శారదుఁ డమరేంద్రుకడకు ♦ సత్వరగతి నే
తేరఁగ సురవరుఁ డాతని, గారవమునఁ బూజచేసి ♦ కడు దైన్యమునన్. 99

వ॥ మునీంద్రా! మీయాశీర్వాదంబున మా కెన్నఁటికి స్వస్థానంబుల వసింపఁగలుగు?
సుర లెన్నండు సుఖింతురు? శూరపద్మునివలని యుపద్రవం బెప్పుడు గడంగు?
తద్గూఢచారసంచారంబునకు భయంపడి యీయుద్యానభూరుహవాటిని వేణు
రూపంబు ధరించితి; నది మొదలుగా నవగ్రహదోషంబున వృష్ట్యభావంబై నీర
సంబు లగుచు నవనీజంబులు గ్లానిం బొందె; నిది నాకు సంతాపకరంబై నయది.
ఈవృక్షశోషణంబు మాన్పుటకు వృష్టి యగుట యెన్నం డని విగతధైర్యుండై
దివిజవల్లభుండు పలికిన నారదుం డిట్లనియె. 100

—* నారదుం డింద్రు నూఱడించుట *—

క॥ వలదు విషాదము మదిలో, బలశాసన! దివిజరాజ్య♦భరణము నీకుం
గలుగును గాలాంతరమున, నలఘుధృతిన్ వీడఁ జనునె ♦ యాపదలందున్. 101

వ॥ కుంభసంభవుండు కైలాసంబుననుండి సప్తతీర్థంబులందుఁ గావేరి యను నదిని గొనివచ్చి సమీపంబునఁ గొంకణదేశంబునం దున్నవాఁ, డదిగావున నీవు గణపతినిం భజింపుము, ప్రసన్నుండై యతఁడు శీఘ్రంబుగా నమ్మహానది నిచటికిఁ దేఁగలండు, దాన నీ వృక్షమండంబులకు శోషణం బడంగి పోషణంబు గలుగు నని పలికి దేవఋషి చనియె నంత. 102

క॥ అనుపమముగఁ గర్ణరసా,యన మగుచున్ సకలదుఃఖ♦హరణం బగు న
మ్మునివచనంబున నింద్రుం, డొనరఁగ గణనాథపూజ♦నోత్సుకుఁ డగుచున్.

వ॥ శుచియై శచీసమేతంబుగ రమ్యస్థలంబునఁ గూర్చుండి హృదయపంకజంబున ధ్యానింపుచు. 104

సీ॥ ఆవాహనముఁ జేసి ♦ యాసనం బిడి చాల, నర్ఘ్యపాద్యంబులు ♦ నమర నిచ్చి
యమృతాభిషేకంబు ♦ నలరఁగఁ గావించి, వస్త్రభూషణములు ♦ వరుస నొసఁగి
గంధపుష్పంబులఁ ♦ గర మర్థి నర్చించి, పరగంగ ధూపదీ♦పము లమర్చి
పాయసాపూపాజ్య♦ఫలమోదకంబులు, ముద మొప్ప నైవేద్య♦ములు ఘటించి
మహితసద్భక్తిఁ బూజించె ♦ మధుకరాళి, మండితోదారమదపూర♦గండపాళి
భర్గహితకేళి నతమనః♦పద్మహేళి, నంతరాయాద్రిదంభోళి ♦ నమరమౌళి. 105

వ॥ ఇట్లు ప్రార్థించిన భగవంతుడును భక్తఫలప్రదాయకుండును నగు వినాయకుండు ప్రసన్నుండై వరంబు వేఁడు మనిన సురవల్లభుం డిట్లనియె. 106

తే॥ నీప్రసాదంబుచేతను ♦ నిఖిలతరులు, శోషణము మాని యిరవొందఁ♦బోషణమున
వారిఁ దెప్పింపు మిచటి క♦వ్వారిగాఁగ, విమలకరుణామతి సనాథ! విఘ్ననాథ! 107

న॥ అనిన వినాయకుం డిట్లనియె. 108

క॥ అంతర్బాహ్యస్థితి న,త్యంతముఁ దనరారు నదుల♦యందే జలముం
జింతించి చెప్ప నొసఁగుదు, సంతసమున దాని పాక♦శాసన! నీకున్. 109

క॥ అనుడు సురేంద్రుం డిట్లను, విను దేవ! గణేశ! భువన♦పవిత్రుఁడు తపో
ధనమౌళి కుంభసంభవుఁ, డనఘుత సవిధంబునందు ♦ నంచితలీలన్. 110

తే॥ అమ్మహానది కావేరి ♦ నలరఁ దెచ్చి,యున్నవాఁ డిప్పు డటఁ బోయి♦చెన్ను మీఱ
నలతరంగిణిఁ దెమ్మన ♦ నతిరయమునఁ,గాకవేషంబుఁ బూనియా♦గజముఖుండు.

వ॥ అగస్త్యసమీపంబుఁ జేరి తత్కమండలువుపై నిలిచిన నమ్మునీంద్రుం డక్కా-
కంబునుం గరంబునం దోలుటయు నది యెగసి పాదంబులం గమండలువుం బడఁ
ద్రోచి భయాకులితంబైనయదియుంబోలె శీఘ్రంబ కొంతదూరంబు సనియె
నంత. 112

క॥ కుండిక పుడమిం బడఁ గని, దండన్ శివశివ యటంచు ♦ దాపసవరుఁ డు
ద్దండతఁ గని కాకము మహీ,మండలి కిట యేల వచ్చె♦మఱి యేల చనెన్? 113

వ॥ చనియు నది మగుడి పురోభాగంబుననే యున్నయది; యెవ్విధంబుననైన దీని
వధించెద నని తత్సమీపంబున కరిగి దానిం గానక యిదియేమి విచిత్రం బొక్కో
యని నలుదెసలం జూచుచు నొక్కబ్రహ్మచారిం గని వీఁడె కాకభ్రాంతిం గొలు
పుచు నిట్లుచేసె నని యవ్వటువుశిరంబు ముష్టిం బొడువ నుద్యోగించి డాసిన,
ససంభ్రమముగ నవ్వటుండు భయావిష్టుండువోలెఁ గొండొకదూరంబు సని
యట నిలిచిన మఱియు నమ్మునీంద్రుండు కోపంబు దీపింప శిరఃకుంఠనంబున డగ్గ
రినం గైవసం బగునట్లన యుండి మఱియు దూరంబు చనుచు నదృశ్యుండయ్యె;
నవ్విధంబున ననేకవారంబులు మునిపుంగవు వంచించి యనంతరంబ నానాగణపరి
వృతుండై గణనాథుండు ప్రసన్నుండయ్యె నయ్యెడ. 114

క॥ నగజామాతృసమానుని, నగజానందనుని విఘ్న♦నగజాతపవిన్
జగదీశు గణేంద్రుం గని, ద్విగుణితమోదమున మౌని ♦ వినయం బొప్పన్. 115

వ॥ సకలవిఘ్నప్రశమనుండును సర్వదురితనివారకుండును సమస్తకామరూపధరుం
డును నగు నవ్వినాయకుని బహువిధంబుల స్తుతింపుచు బునఃపునఃప్రణామం
బు లొనర్చిన నయ్యగస్త్యునకు వినాయకుం డిట్లనియె. 116

—* అగస్త్యుఁడు గణనాయకుచే వరము లొందుట *—

క॥ మునినాథ! కుంభసంభవ!, వననిధివింధ్యాద్రిగర్వ♦వారణ! నీకున్
ఘనమతిఁ బ్రసన్నమైతిని, మనమున వాంఛితము చెపుమ ♦ మన్నింతుఁ గృపన్.

వ॥ అనిన శంభుసంభవునకుఁ గుంభసంభవుం డిట్లనియె. 117

క॥ అపరాధంబు సహింపుము, కృపతో భవదీయచరణ♦కిసలయసేవా
చపలేతరమతి నొసఁగుము, విపదంబుధికర్ణధార! ♦ విఘ్నవిదారా! 118

వ॥ విను మీశ్వరప్రసాదసమాసాదితమైన దురితాపహారిణియగు కావేరిం దెచ్చితి,
నిచ్చో భూమండలంబున కమండలుపతనంబునం జేసి యమ్మహానది బాసి
చనియె. నా కీశ్వరపూజార్థంబు జలం బవశ్యంబు గావలయు, నెద్ది కారణంబున
భవచ్ఛీర్షకుంఠనంబునకు దొడంగితి నది కారణంబున తత్కుంఠనంబు నాక

యగుఁగాక యని కృతముష్టియై నిజశిరఃకుంఠనంబుఁ గావించిన నక్కుంభసంభవునిభక్తివిశేషంబులకు సంతోషితస్వాంతుండై గంభీరవచనంబుల నూరడింపుచుఁ బవిత్రచరిత్రుండగు గజవక్త్రుం డిట్లనియె. 119

క॥ సురపతి ననుఁ బ్రార్థించినఁ, దరుసంశోషణము మాన్పఁ ♦ దద్దయుఁ గృపతో
నరుదెంచి సలిలముల ని,ట్లు రహిం బ్రోచితి కమండ♦లువు భువిఁ దొరఁగన్. 120

వ॥ మునీంద్రా! భవద్విరచితంబైనయది సకలంబును నాకుఁ బ్రియం బగు నీశ్వరపూజార్థంబు గొను మని తుండాగ్రంబునం గావేరిజలంబులు కమండలువు నించినఁ దత్క్షణంబు కావేరి సర్వపరిపూర్ణయై ప్రవహించె; నివ్విధంబున బహువరంబు లొసంగి విఘ్నేశ్వరుం డంతర్ధానంబు నొందె; నగస్త్యుండును కుతలాఖ్యపురంబునకుం జనియె నంత. 121

—* అగస్త్యుండు కుతలపురంబున విష్ణువును శివునిగా జేయుట *—

తే॥ భూతిభూషితసర్వాంగు♦భూరిమహిముఁ, గలితరుద్రాక్షమండిత♦కంఠభాగు
శంభుపాదాంబుజార్చనా♦సక్తహృదయుఁ, గుంభభవుఁగాంచి వైష్ణవుల్♦కుతలపురిని.

వ॥ బ్రాహ్మణా! నీవు శైవుండవు మత్పురంబుఁ బ్రవేశింపవలవ దనిన వల్లెయని వెలుపల నిలిచి యయ్యగస్త్యుండు భాగవతరూపంబు ధరియించి కపటంబున నగరంబుఁ బ్రవేశించిన. 123

క॥ భాగవతు నతనిఁ గనుఁగొని, బాగుగ వైష్ణవగణంబు ♦ ప్రణతులు తనరన్
వేగమ తోతెంచిరి శ్రీ,శాగారంబునకు ననుప♦మాదర మొప్పన్. 124

వ॥ అంత నయ్యగస్త్యుండు వైష్ణవులఁ జూచి తదీయభాషల నేను హరిసపర్య సలుపవలయు మీ రవ్వల జనుం డని పలికి యేకాంతంబున విష్ణువును గరంబు స్పృశించి శివభావనచేత నర్చించిన శ్రీధరుండు శివాకృతి యయ్యె నయ్యెడ.

క॥ మునివర్యుఁడు పూజించెను, ఘనభక్తిం బార్వతీశుఁ ♦ గలుషవినాశున్
ఘనమున లింగాకారము, నొనరించి యనేకములగు ♦ నుపచారములన్. 126

వ॥ అంత. 127

క॥ కనుఁగొని వైష్ణవు లందఱు, మునినాథుని నడఁచుటకును ♦ మొనసిన నతఁడుం
గినిసి మహోగ్రతఁ జూచినఁ, జనిరి పలాయనమునొంది ♦ చయ్యన వారల్. 128

వ॥ అంత నప్పురంబున శైవులను బ్రతిష్ఠించి యగస్త్యుండు దధీచి కణ్వ శైలాది భృగు గౌతమ బ్రహ్మ దుర్వాసుల శాపంబులఁ దలఁచికొని విభూతిసారయుక్తుండై ప్రత్యగ్దేశంబునం దుండి సహ్యపర్వతంబుఁ జేరె నంత. 129

సీ॥ చారునిర్మలసుధా•సారమనోహారి, దారుణవిపులపా•తకవిదారి
రంగత్తరంగన♦భోంగణసంచారి, సకలలోకపవిత్రా♦శ్రమనివారి
గురుతరజపసార♦కూలంకషవిహారి, యనుపమపుణ్యమా♦ర్గానుసారి
మునిజనసందోహ♦మోక్షలక్ష్మీకారి, సలలితకంజకిం♦జల్కధారి

వెస నగస్త్యకమండలు ♦ వెడలఁ బారి, తరులతాకుంజపుంజైక♦సరణిఁదూరి
భూరిగతి మీఱి శ్రీకాళ♦పురముదారిఁ, జేరి పాఱె నవ్వారిఁ గా♦వేరివారి. 130

వ॥ ఇట్లు ప్రవహించిన నప్పురోద్యానభూరుహంబులు ప్రాదుర్భూతాంకురంబు
లగుచు పుష్పఫలోపశోభితంబు లయ్యె; నావృక్షంబులఁ గని బలారాతియు
దౌర్మనస్యంబు విడిచి యత్యంతసంతోషంబున నిజవేషంబుతోడ శచీసమేతుం
డై సుగంధకుసుమకిసలయంబులు గొని యసదృశనిష్ఠాగరిష్ఠుండై విశ్వేశ్వరుం
బూజింపుచుండె నాసమయంబున. 131

తే॥ దివిషదావళి యరుదెంచి ♦ దేవపతికిఁ, జాలఁ బ్రణమిల్లి పలికె నో♦సామి! యిచట
నెట్లు నొంటి వసించెద ♦ వింతితోడ, నాకనగరవసతివిమా•నంబు విడిచి. 132

వ॥ పూర్వప్రకారంబున బుద్ధికర్తవై మమ్ముల రక్షింపుచు సురపురంబున నుండ
వలయు నని దీను లగుచుఁ బలికిన నానిలింపులకు సురేంద్రుం డిట్లనియె. 133

క॥ విన రోయి దివిజులారా!, యనుదినమున్ శూరపద్మ♦నాజ్ఞ మీఱలం
గొని తెచ్చి మద్యమాంసము, లొనఁగూర్చుచు గర్వితంపు•టుద్యోగములన్. 134

వ॥ బహుకాలం బిట్లు గొలిచిన నిర్దయాత్ముం డద్దానవుండు పాపబుద్ధిచే నొక్క
నాఁడు పులోమజను బలాత్కారంబున గ్రహింపం దలంచి నన్ను నిరోధింప
నూహించె నదిగావున మానభంగమునకు భయంపడి నే నిచ్చోట వర్తించెద,
నసురనాశార్థంబు విశ్వేశ్వరునిం బూజించెద; భవత్సమాగమనంబు సంతోష
కరం బయ్యెఁ, గైలాసంబున కరిగి మహాదేవున కీవృత్తాంతం బంతయు విజ్ఞాప
నంబుఁగావించి తదుక్తప్రకారంబున నడువవలయు నని పలికి యచట వారల
నిలిపి యింగితం బెఱింగి నిజనిర్గమనంబునకు నడలుశచీదేవినిం జేరి సురపుంగవుం
డిట్లనియె. 135

తే॥ దేవి! శోకంబు మానుము•దివిజగణము, గొలువఁ గైలాసపురమున•కలరఁ బోయి
చంద్రమకుటున కెఱిఁగించి•సకలవృత్త,మరుగుదెంచెద మరల న•బ్జాక్షి! యిటకు.

వ॥ నావచ్చునంతకు జగత్పాలకుం డగుశాస్త నిన్ను రక్షించుకొనియుండు నన
వు డింద్రాణి యిట్లనియె. 137

ఆ॥ శాస్త యనఁగ దేవ!•జగతి నెవ్వండు తా, నెట్లు ప్రోచు జగము•లెల్ల నతఁడు
తెలియఁ బలుకు మనుడుఁ•దెఱవతో నింద్రుండు, పలికె మధురఫణితి•భాసిలంగ.

—* ఇంద్రుం డింద్రాణికి శాస్తృజననముం జెప్పుట *—

మ॥ పరఁగన్ మున్ను సురాసురావళి పయః♦పాథోనిధిన్ నిర్మథిం
పఁ రహిం బుట్టె సుధారసం బది గ్రహిం♦ప న్వారి కన్యోన్యసం
గర మయ్యెం గడు నత్తరిన్ హరి రమా♦కాంతుండు లావణ్యవి
స్ఫురణన్ మోహినియై సమస్తదితిజ♦స్తోమంబు వంచింపుచున్. 139

క॥ విభజించి యమృత మొసఁగఁగ, ఋభుసంతతి కపుడు శంభుఁ♦డీశుఁడు జూడన్
విభవమున వచ్చి మోహినిఁ, ద్రిభువనమోహినిని గాంచి ♦ ప్రేమ జనింపన్.

వ॥ మోహాతురుం డగుచు నిట్లని వర్ణించె. 141

ఉ॥ తమ్ములు కన్నుదోయి, ఫణి♦తమ్ములు చక్కెర లెంచ, నిందుకాం
తమ్ములు గోళ్లు, మందహసి♦తమ్ములు వెన్నెలడాలు, కుందజా
తమ్ములు దంతము, ల్పదగ♦తమ్ములు జాలపదంబు, లౌర! గు
త్తమ్ములు చన్నుదోయి, లలి♦తమ్ములు దీనితనూవిలాసముల్. 142

ఉ॥ ఖం బగుఁ గౌను, కంతువిశి♦ఖం బగుఁ జూపు, నిరస్తచంద్రరే
ఖం బగు మోము, పంకజస♦ఖం బగుఁ గేలు, వినిందితాభ్రరే
ఖం బగుఁ గొప్పు, కోకసము♦ఖం బగుఁ జన్గవ, చూచుచోఁ ద్రిరే
ఖం బగుఁ గంబుకంఠము, సు♦ఖం బగు నింతిసమాగమం బిలన్. 143

ప॥ అని మోహపరవశుండై పరమేశ్వరుం డమ్మోహిని కిట్లనియె. 144

క॥ కమ్మనివిల్తుం డిదె చురు, కమ్మను జాపమునఁ దొడిగి ♦ యదలించె నహో!
కొమ్మా! యాదరమునఁ గై, కొమ్మా మరుకేళి ముద్దు♦గుమ్మా! నన్నున్. 145

వ॥ అని ధర్షణోత్కంఠుఁడగు నిందుశేఖరున కమ్మోహిని యిట్లనియె. 146

క॥ సూనశరాసనవైరీ!, నే నారాయణుఁడ మోహి♦నీవేషంబుం
బూనితి నాతో నీకున్, మానుగ సంభోగ మకట ♦ మరియాదయొకో. 147

వ॥ అని యమందమందాక్షావనతవదనారవిందయగు నక్కుందరదనకు నిందు
శేఖరుండు మరల నిట్లనియె. 148

తే॥ జగతిలోపల నా నాల్గు♦శక్తులందు, నీవు పౌరుషశక్తివి ♦ నిశ్చయముగ
పూర్వ మేనును నీదుసం♦భోగమునను, గమలసంభవుఁ గాంచితిఁ♦గాదె ప్రేమ? 149

తే॥ మఱియు దారుకావనమున♦మహిమ మీర, నాత్మఁ గోరవె మోహిని♦యగుచు నన్ను
నిపుడు వొందుము నాతోడ♦నింపెసంగ, ననుడుఁ గామిని నెమ్మొగం♦బవలఁ ద్రిప్పె.

వ॥ ఇట్లు మరుకేళి కొప్పని యయ్యొప్పులకుప్పం గని మెప్పలర నప్పువ్వువిల్తుండు
తప్పక తనపయిం గుప్పలించు నప్పువుములుకుల దెప్పరంబున ధైర్యంబుఁ దప్పి

యప్పుడ బలాత్కారం బొప్ప గొప్పకొప్పు చే నప్పళించి పట్టి మిట్టలగు గట్టి చందోయిఁగట్టులఁ గౌఁగిలించి మట్టుమీరుతమి పుట్టి చిట్టకంబుల నెసక మెసఁగ ననమకిసలయరుచిఁ బొసగు సుధారసమధురాధరంబు చురుక్కనం బలుమొనల నొక్కి మిక్కిలి నిద్దంబులగు చెక్కుటద్దంబుల ముద్దాడి యతులరతులఁ బెనంగు నయ్యనంగవైరి కవుంగిటం గరంగి యభంగశృంగారరసతరంగితాంతరంగ యగు నక్కురంగనయన మెఱుంగువోనిమే నెఱుంగక పరవశ యయ్యె; నయ్యెడఁ దొగతెగలజిగి మిగులఁ దెగడు మగువకనుగవ బెళుకుతళుకులు మెఱుఁగులుగా, విలులితకచనిచయంబు ఘనాఘనంబుగా, మణిమేఖలాకంకణనిక్వణంబులు స్తనితంబులుగా, గాఢపరిరంభణక్రమంబుల హారంబులు దెగి చిందు మౌక్తికంబులు కరకాబృందంబులుగా వర్షాగమం బైన తెఱంగునఁ బడఁతియొడల ఘర్మజలకణంబులు వర్షించె; నంతఁ దదీయసురతశ్రమంబున నుద్గారజలంబులు జనించి నదియై సాలభూరుహసవిధంబునందుఁ బ్రవహించె. 151

ఆ॥ అదియె గండకినది ♦ యయ్యె నందునఁ బుట్టె, వజ్రదంతకీట♦వర్గ మోలి
సూక్ష్మరూపములను ♦ జూపట్టి ముఖముల, శిలలుఁ దొల్చి గుండ్లు♦జేయుచుండె.

వ॥ ఆనదియు మేరువనప్రాంతంబునఁ బ్రవహించె, నప్పుడు తత్తీరవాసు లగుజనులక్కలాయంబులు జాలంబులఁ గొని స్వర్ణంబులు గొందు; రిట్లుదొలువంబడిన నయ్యుపలంబులు స్వర్ణబిందుసంయుక్తంబులై విష్ణోద్గారసంభవంబు లగుట వైష్ణవశిలలై సాలభూరుహసవిధంబున సంభవంబులగుట సాలగ్రామంబులన బ్రసిద్ధిం గాంచె; నవ్విధంబున హరిహరులసంగమంబున శాస్త జనించి వా రిరువురకుఁ బుత్త్రుం డయ్యె; నంత నతండు మహాదేవుసన్నిధిం జేరి నమ్రుండై నా కేద్ది కృత్యం బనవుడు శివుఁ డతనికి భువనపాలకత్వం బొసంగె; నట్టిశంభుకుమారుం డగు శాస్త నిన్ను రక్షించు నని పలికి యింద్రుం డతనిం దలంచిన. 153

ఆ॥ ఘోరగణచయంబు ♦ గొలువంగ వేగంబ, వచ్చి కార్య మెద్ది ♦ పనుపు మనుచు
శాస్త సకలభువన♦శాస్త కృపామతి, వెలయ నింద్రునెదుర ♦ నిలిచి పలికె. 154

వ॥ అంత నింద్రుండు శాస్తను గనుంగొని తాను గైలాసంబునకుం బోయి క్రమ్మఱి వచ్చుపర్యంతంబు మత్ప్రాణవల్లభ యగు శచి నిరక్షింపుచుండు మని పలికి తదనుమతి నిలింపవిభుండు నిఖిలసురగణసమేతుండై కైలాసంబునకుం జనియె; శాస్తయు మహాకాలుం డగు గణనాయకు నచట నిలిపి నిజనివాసంబున కరిగె. 155

చ॥ అమరవరేణ్యుఁ డంత రజ♦తాద్రికిఁ బోయి శిలాదనందనుం
బ్రమద మెసంగఁ గాంచి యతి♦భక్తి నతుం డయి నిల్చుచోఁ, దదా
గమన మెఱింగి నంది కుతు♦కంబున శంకరుఁ జూడ నిత్తఱి
సమయముగాదు పొ మ్మనుడు ♦ శక్రుఁడు నచ్చటఁ బాసి శీఘ్రమున్. 156

వ॥ చని తత్పర్వతశిఖరాంతరంబున నొక్కచో మహాదేవచరణధ్యానపరాయణుం డగుచు దేవగణంబులతోడ నుండె, నాసమయంబున బహుక్రూరయుఁ బాపిష్ఠయు నగు నజవక్త్రి బ్రహ్మాండవివరంబులు నిమిషమాత్రంబునఁ బరిభ్రమింపుచు మార్గమధ్యస్థు లగుపురుషుల బలాత్కారంబునఁ బట్టి రమించుచు సౌందర్యశాలి నులైన పరాంగనాసహస్రంబులఁ దెచ్చి శూరున కర్పింపుచు దుర్ముఖి యను సకియతోడ నిట్లు సకలలోకసంచారిణి యగుచుఁ జనుదెంచి శ్రీకాళనగరాంతి కంబున నుద్యానవనమధ్యంబున. 157

సీ॥ కలువరేకుల మించు ♦ కనుగవయందంబు, పూర్ణేందుబింబంబుఁ ♦ బోలుమోము
నరుణబింబస్ఫూర్తి ♦ నలరారుకెమ్మోవి, తళుకైనచెక్కుట♦ద్దములసొబగు
కంబుడంబు హసించు ♦ గళవిలాసంబును, బిసకాండవైఖరి ♦ నెసఁగుబాహు
లమృతకుంభము లట్లు ♦ నమరువక్షోజముల్, గగనసామ్యంబును ♦ గాంచుకౌను
గలిగి బంగారుబొమ్మయో ♦ కాఱుమెఱుఁగొ, సానదీరినరత్నమో ♦ చంద్రకళయొ
యనగ నతులితసౌందర్య ♦ మతిశయిల్ల, నల శచీదేవి నీక్షించి ♦ హర్షమందె.

క॥ ఈ కోమలిసౌందర్యం, బే కాంతలయందు నైన ♦ నెన్నఁగఁ గలదే
ప్రాకటతరసామ్రాజ్య,శ్రీకిఁ యోగ్యంబు దీని ♦ చెలువం బలరన్. 159

సీ॥ ఈ పద్మరాగోష్ఠి ♦ నెలమిఁ గూడినవాఁడు, కామితఫలసిద్ధిఁ ♦ గాంచకున్నె?
యీ సింహమధ్యతో ♦ నెనసినయాతండు, హర్షించి మిగుల మి♦న్నందకున్నె?
యీ హేమలతికాంగి ♦ నేలినయాతండు, భూరిసంపదలను ♦ బొందకున్నె?
యీ చంద్రబింబాస్య ♦ నెదఁ జేర్చినయతండు,బహుకళాయుక్తుఁడై ♦పరగకున్నె?
యహహ!యీకాంతయీవనా♦భ్యంతరమున,గళితసుమరజోధూసర♦గాత్రియగుచు
నేల యీరీతిఁ గృశియింప♦నేకతంబ, యువతి కిటువంటి దుర్దశ ♦ యుక్తమగునె?

క॥ ఈకామినిసంభోగము, ప్రాకటమతిఁ గోరు శూర♦పద్మం డెపుడున్
జేకూర్చెదఁ దదభీష్టం, బీకాంతం దోడుకొనుచు ♦ నేఁబోయి వెసన్. 161

వ॥ అని మనంబునం దలంచి యింద్రాణి కిట్లనియె. 162

—* అజవక్త్ర యింద్రాణితో శూరుని వరింపు మని వచించుట *—

ఉ॥ ఇచ్చట నుండ నీకుఁ దగు♦నే? భవదర్థము నువ్వె యింతి నే
వచ్చుట, సార్వభౌముఁ డన♦వద్యుఁడు మత్సహజుండు భూరిభా
స్వచ్ఛరితాభిరాముఁ, డని♦శంబు భవద్రతిఁ గోరు నీవు వే
వచ్చితివేని యందుఁ బ్రియ♦వల్లభగా నిను నేలు నాతఁడున్. 163

క॥ సురవల్లభుండు మొదలుగ, సుర లెల్లను భృత్యు లగుచు ♦ శూరునియొద్దం
గర మర్థిఁ గొలిచియుందురు, తరుణీ! కొనియాడఁ దరమె ♦ తద్వైభవమున్? 164

తే॥ ఇందుబింబాస్య! నీ విప్పు ♦ డిందుఁ బాసి, శీఘ్రముగ రమ్ము నావెంటఁ ♦ జెలువుమీఱ
మారుమసలినఁ గడు బలా♦త్కారమునను, బట్టుకొనిపోదు విడువ నే♦పట్ల నిన్ను.
వ॥ అని యిట్లు పలికి డాసిన నింద్రపురంధ్రి యిట్లనియె. 166
తే॥ సంపదలచేత మున్ను ని♦లింపులెల్లఁ, జెలఁగి రున్నతి నసురులు♦సిరిఁ దొలంగి
యబలులై యుండిరది విప♦ర్యాస మయ్యె, సకలవిభవంబు కర్మాను♦సార మెన్న.
క॥ పతి దుర్గతుఁ డైనను మఱి, యతిశయముగ భాగ్యవంతుఁ ♦ డైనను సత్యం
బతఁడే గతిగద సతికిని, సతతము యుక్తంబె నీతి♦సరణిం దప్పన్ ? 168
క॥ ఆపదలయందు సంపద, ప్రాపించినయపుడు పతికిఁ ♦ బ్రతికూలత తే
కేపట్ల ధర్మపథమునఁ, జూపట్టిన సతియె సకల♦శుభములు వడయున్. 169
సీ॥ సద్గుణసంపత్తి ♦ చాల లేకున్నను, బతియె దైవంబగు ♦ సతికి నెంచ
రూపవిభ్రమలీలఁ ♦ జూపట్టకున్నను, బతియె పెన్నిధి యగు ♦ సతికిఁ జూడఁ
బ్రజ్ఞావివేకముల్ ♦ బాటిల్లకున్నను, బతియె సామ్రాజ్యంబు ♦ సతికి నెపుడు
భాగ్యసమృద్ధియుఁ ♦ బాటిల్లకున్నను, బతియె కొంగుపసిండి ♦ సతికిఁ దలఁప
నగ్నిసాక్షిగ వరియించి♦నట్టిపతినిఁ, గడు నుపేక్షించి యైశ్వర్య♦కాంక్షచేత
నన్యపూరుషసంగతి ♦ కాసపడునె, జగతి సామాన్యవిధమున ♦ సతి తలంప? 170
తే॥ రక్షకుండయి యలగణా♦ధ్యక్షుఁ డుండ, నను బలాత్కృతిఁ దోడ్కొని♦చనెద నంటి
విటులనాడంగ యుక్తమే ♦ కుటిలబుద్ధి, మూర్ఖురాల వెఱుంగవు♦ ముగుద! పొమ్ము.
వ॥ అని పలికినఁ గోపోద్దీపితయై దీని విడిపింపఁ జాలువాఁ డెవ్వం డొకో చూడవల
యు నని యాదైత్యకామిని సురరాజభామినిం బట్టి బలాత్కారంబున నీడ్చిన.
మ॥ అల యింద్రాణి విధూయమాన యగుచున్ ♦ హాహారవం బొప్పఁగా
బలుమాఱుం భయమంది రోదన మొన♦ర్పం; జాల నాలించి యా
కులతన్ లేచి యిదేమి చిత్రమని యా♦క్షోణీజముం బాసి య
గ్గలపున్ రోషముతోడ వేగమ మహా♦కాళుండు నత్యుద్ధతిన్. 173
క॥ దానవిని వెంబడించి య,నూన పరాక్రమము మీఱ ♦ నోకుమతీ! యిం
ద్రాణినిఁ దోడ్కొనిపోయెదె, వా! నిలునిలు విడువు విడువు ♦ మమరేంద్రుసతిన్.
ఆ॥ విడువవేనిఁ గరము ♦ వేగంబు ఖండింతు, ఖడ్గధార ననుడు ♦ గణవరేణ్యు
నసురకాంత చూచి ♦ యలుకచే నెవ్వాఁడ, వీవు క్రొవ్వుమీఱి♦యిట్టులాడ. 175
వ॥ అనిన నారక్కసికి మహాకాళుం డిట్లనియె. 176
క॥ జగ మెవ్వఁడు శాసించును, దగ నెవ్వానికిఁ జెలంగు ♦ ధవళగజంబుం
బొగడఁగ నతనికి భృత్యుఁడ, మగువా! నీచేష్ట మాని ♦ మానిని విడుమా. 177

వ॥ అనిన నాకక్కసంపురక్కసి కరాళంబగు శూలంబుఁ గేలం గొని యాభీలంబుగా మహాకాళుపయిం బఱపిన నతం డతిరోషంబున దాని నూరుతునియలుగావించె; మఱియు రాక్షసియు శచినిఁ బెడచేతులు గట్టి దుర్ముఖిహస్తసంస్థితంబగు వేఱొక్క శూలంబుఁ గొని యేసిన నదియును గణనాథుండు బాహుబలంబున నూరుతునియలు సేసి నేలం బడ నేసె నంత. 178

ఆ॥ పర్వతంబుఁ గొనుచుఁ ♦ బాపాత్మ యజవక్త్ర, యేసె నతనిమీఁద ♦ నేపుమీఱ
దానిఁ దునిమె ఖడ్గ♦ధార మహాకాళుఁ, డదియు భగ్నమయ్యె ♦ నద్రిహతిని. 179

వ॥ అప్పుడు. 180

—* మహాకాళుం డింద్రాణిని జెఱవట్టెడు నజవక్త్రకరంబు ఖండించుట *—

క॥ ఆయసుర వానిఁ గాంచి ని, రాయుధుఁడవు చేత నేమి♦యగునని మరలన్
భూయోగతి శచిఁ గొనిపో, నాయతదోఃప్రౌఢిమను మ♦హాకాళుండున్. 181

వ॥ అతిరోషవిభీషణుండై దానిం బట్టి చెఱపట్టి కటితటఘటితంబగు సూక్ష్మకరవాలంబునఁ గరంబు ఖండించి దాని కూర్మిసఖియగు దుర్ముఖిని నవ్విధంబున విధ్వస్తహస్తం జేసి ప్రశస్తశౌర్యనిస్తులత నింద్రపురంధ్రిని విడిపించి యభిరామంబగు నారామమధ్యంబునఁ బూర్వప్రాకారంబున నతండు నిలిచె. 182

ఆ॥ అంత దైత్యకాంత ♦ యత్యంతఖిన్నయై, బహువికీర్ణకేశ♦పాశ యగుచు
నేల వ్రాలి ధూళి ♦ నిండారఁ దనువున, రోదనం బొనర్చె ♦ మోదుకొనుచు. 183

వ॥ ఇట్లు విలపించుచు విచ్ఛిన్నంబగు కరంబుం గని ఖిన్నయగుచు సప్తసముద్రంబులాపోశనంబు గ్రోలెద నొండె, రవిచంద్రుల నిరోధింతు నొండె, నాకాశంబు భూమి, భూమి యాకాశంబు, జలం బగ్ని, యగ్ని జలంబుఁ గావింతు నొండె, చూడుమని భూతలంబునన్ విధ్వస్తకరాస్ఫాలనంబుఁ జేసి పండ్లు గీటుచు నాహారవంబుతోడఁ బలవించుచుండె, నప్పు డక్కూర్మిసకియం గని దుర్ముఖి యిట్లనియె. 184

క॥ వల దమ్మ! రోదనం బిది, యలదక్షునియాగమందు ♦ నంగనలను జే
తులు గాళ్లును వ్రేళ్లును ము, క్కులుచెక్కులు దక్షవైరి ♦ కోయఁడె వరుసన్? 185

క॥ నీ కగుటయుఁగా దీగతి, నాకున్ ఘటియించె నిట్లు ♦ నాతీ! వినుమో
యాకాశము భూతలమును, బ్రాకటముగ నంబునిధులు ♦ బాధించుటచేన్. 186

తే॥ శూరపద్మునకే హాని ♦ సున్న మిగుల, విశ్వ మెల్లఁ దదీయమై ♦ వెలయుఁ గతన
ననుచు దుర్ముఖి యత్యంత♦మనునయింప, రోదనము మాని యజవక్త్ర♦రోషమునను.

వ॥ మ్రోల నవార్యశౌర్యకరాళుం డగుమహాకాళుం గన్గొని. 188

ఉ॥ ఓరి దురాత్మ! నామహిమ ♦ నొండు నెఱుంగక చేసి తిట్లు దో
స్స్ఫురమదోన్నతి న్నిగళ♦బంధములం దురపిల్లఁజేసెదన్
వారక నిన్ను నీసతిని ♦ వాసవు నిట్టులఁ జేయకున్న నా
పే రజవక్త్రియే కఠిన♦పీనపయోధరముల్ కుచంబులే. 189

వ॥ అని ప్రతిన వలుకుచు దుర్ముఖీసమేతయై యజవక్త్రి సనియె; నంత నారదుండు కైలాసంబున కరిగి సురపతి కావృత్తాంతం బంతయుఁ దెలిపిన నింద్రుండు శోకాన్వితుండై నందికి విజ్ఞాపనంబుఁ గావించి తదనుజ్ఞ వడసి యతిత్వరితంబుగాఁ బులోమజాసన్నిధానంబునకు వచ్చి తన్ముఖవచనంబున సర్వంబు నెఱింగి పురాకృతంబుఁ దలంచుకొనుచు మహాకాళునిం బ్రశంసించి, యతని వీడ్కొని శచీసమేతంబుగా మేరుగుహాంతరంబుఁ బ్రవేశించి యందుఁ దపోనిష్ఠ నుండెనంత. 190

క॥ వారక నాయజవక్త్రియు, భూరివిలాపములతోడఁ ♦ బొక్కుచు మిగులన్
శూరాధిష్ఠితమగు నా,వీరమహేంద్రాఖ్యపురికి ♦ వెసఁ జనుదెంచెన్. 191

వ॥ అప్పు డప్పౌరజనంబు లప్పడఁతిరోదనంబునకుఁ బ్రమోదంబు దప్పి ఖేదంబునం గొందఱు మేషకుక్కుటమల్లయుద్ధంబుల బుద్ధి నివారించియుఁ గొందఱు గజవాజిశిక్షలు నాక్షణంబ చాలించియు విస్మయాకులితచేతస్కులై దీనివిపత్తునకు నిమిత్తంబు రుద్రుండో వీరభద్రుండో దుర్గయో యని బహువిధంబులఁ జింతాక్రాంతులై రాజవీథుల నెల్లెడల వెడలి గుంపులై పరస్పరంబు వీక్షింప విఖండితహస్తయై యుల్లంబుల్లసిల్ల వెల్లనై తల్లిదండ్రుల నన్నల నాత్మజుల నల్లుండ్రం దలంచుకొని విలపించుచు వేగంబ చనుదెంచి సహస్రయోజనాయామంబును, నానాజాండానీతవిచిత్రరత్ననిర్మితతిర్యగూర్ధ్వాధఃప్రదేశంబును, సహస్రకోటిస్తంభసమన్వితంబును, నగునాస్థానమండపంబున ననర్ఘ్యరత్నఖచితం బగు సింహాసనం బధిరోహించి యుభయపార్శ్వంబుల నానాసామంతభూపాలకులును, ననుజన్ములును, బుత్త్రులును, బౌత్త్రులును, మహావీరులును సేనాపతులును మంత్రులును గొలువ మఱియు ఛత్త్రచామరధ్వజకలితపాణులును, దాళవృంతకరులును, గాళాచికాధారులును, వీటీవేటికాధారులును, నగుపరిచారకులు మ్రోల సేవింప, రంభోర్వశీమేనకాదినిఖిలాప్సరోగణంబులు నటింప, దివ్యవనితాజనంబులు నీరాజనంబు లొసంగఁ, బద్మసంభవుండును దత్పుత్త్రులును దినవారనక్షత్రంబులు దెలుప, మాంత్రికులు దైవజ్ఞులు మహాకవులు సాముద్రికపరిజ్ఞానులు బాహటవేదులు నాదిగాఁగల నానాశాస్త్రవిశారదులు పరివేష్టింపఁ, గిన్నరులుఁ, సిద్ధులు విద్యాధరులు, గానంబు లొనర్ప, వందిమాగధులు నిజబిరుదావళిగద్యపద్యంబులు పఠింప, ననేకరత్నవిచిత్రితహారకంకణకేయూరకిరీటాంగుళీయక కాంచనకటిసూత్రాది సకలదివ్యాభరణభూషితుం

డును, దివ్యాంబరధరుండును, నగుచు నపరరుద్రునిక్రైవడి విరాజిల్లు పురుష
వ్యాఘ్రుని శూరపద్మునిం గాంచి తత్సోదరి విహ్వలచిత్తయై నేలం బడి కన్నీరు
దొరుగ నిట్లనియె. 192

సీ॥ ఆయోధనమునందు ♦ నమరలోకేంద్రుఁడు, తావకబాహుప్ర♦తాపమహిమ
నెదిరింపఁగా లేక నెల్ల♦నిర్జరులతో, మేరుగుహాస్థలిఁ ♦ జేరి డాఁగెఁ
గమలబాంధవదీప్తిఁ గను♦గొన భయమందె, గొంది నణంగిన ♦ఘూకమట్లు
నట్టి నీసాహసం♦బణఁగెనె శూర త, త్కింకరుం డొక్కండు ♦ కినిసి నన్ను
నిట్లుఁ జేయంగఁజూచెద♦ వేల ముఖ సహస్రమును భుజాద్విసహస్ర♦మలరి యభ్ర
సింధురమునీంద్రుతో దివిఁజిమ్ము♦నీకుఁ, దొలఁగెనే నేఁడు సింహాస్య♦దోర్బలంబు.

క॥ హరి నీతోఁ గలహింపుచు, నురుధృతి చక్రంబుఁ బఱప ♦ నురమున నది యా
భరణంబుగఁ బూనితి మును, ధర నా బలమెందుఁ బోయెఁ♦దారక! నీకున్. 194

తే॥ బాల్యనిర్జితనలినీప! ♦ భానుకోప!, యఖిలశాస్త్రవగణజైత్ర! ♦ యగ్నివక్త్ర!
రణపరాక్రమభీమ! హి♦రణ్యనామ!, వారితారాతి సందోహ! ♦ వజ్రబాహ! 195

తే॥ మఱియునుండెడు రాజన్య♦మౌళులార!, ద్విత్రిదశశిరంబులు గల ♦ ధీరులార!
యీదృశంబగు దురవస్థ♦నేనుబొంద, నెట్లుఁ జూచెద రాత్మలో ♦ నేవ లేక. 196

ఉ॥ సారభుజాప్రతాపులగు ♦ సాహసమూర్తులు మత్కుమారులుం
బోరి మునీంద్రుచేత మృతిఁ♦బొందిరి పూర్వము శౌర్యధుర్యులై
మీరు దలంపరైతి రది♦మి మ్మన నేటికి హా తనూభవుల్
వారలె యుండిరే నిపుడు ♦ వచ్చునె నా కిటువంటియాపదల్. 197

వ॥ అని యిట్లనేకభంగుల విలపించుచు నేలంబడి పొరలుచు నడలు సమ
యంబున. 198

——* శూరుం డజవక్త్రపరాభవంబునకుఁ గినియుట *——

క॥ అనుజఁ గని శూరుఁ డధరం, బనయంబు చలింపఁ బలికె ♦ నతిరోషశిఖల్
గనుదోయిని జనియింపఁగ, జనుఁ డెవ్వఁడు పూనె నింత♦సాహసమునకున్? 199

క॥ చెలువా! తెలుపుము వానిని, బలముల్ దూలింతుఁ బుత్త్ర♦బాంధవతతితో
వలదిఁక రోదన మనవుండు, వెలఁదుక యజవక్త్రి దైత్య♦విభునకు ననియెన్. 200

క॥ శ్రీకాళాఖ్యపురంబున, శ్రీకరమగు వృక్షవాటి ♦ చెంతను జనుచోఁ
బాకారిసతినిఁ గనుఁగొని, నీకున్ సతి గాఁగ దాని ♦ నేను బిలిచితిన్. 201

వ॥ ఇట్లు పిలిచిన మాత్రంబ కనుంగొని తత్పాలకుం డతిరయంబునం జనుదెంచి
కరాళంబగు కరవాలంబునఁ గరంబు ఖండించె ననిన తద్వచనంబులు విని

శూరుండు కోపాటోపంబున నాదిత్యాదినవగ్రహంబులను, షడృతువులను గ్రీతుభుజులను శృంఖలాబద్ధులం జేసి, నిష్ఠురవచనంబుల భర్జింపుచు భారతక్షకు లగు రాక్షసుల శిరఃఖండనంబుఁ గావించి, కమలభవునిచేత నయ్యాజవక్త్రిక కరంబు మగుడి యిప్పించె, నప్పుడు శుక్రుండు నిర్వకుప్రిం డగుచు దైత్యేంద్రు నకుఁ బ్రియంబులు వలికి లోకరక్షణార్థంబు పరిభ్రమించు సూర్యాదినవ గ్రహంబుల విడిపించె. 202

తే॥ భానుకోపుఁడు తండ్రితోఁ ♦ బలికె నపుడు, జనక! నీ కేల తృణమాత్ర ♦ మునకు నింత నెందునుండిన శీఘ్రంబ ♦ యింద్రుఁ దెత్తుఁ, దరుణితోఁ గూడ నీసన్ని ♦ ధానమునకు.

క॥ అమరపతిం గాననిచో, నమరావతిఁ గాల్చి నిర్జ ♦ రావళి నెల్లన్ సముఖమునఁ దెచ్చి నిలుపుదు, నమరారివరేణ్య! చూడు ♦ మస్మద్బలమున్. 204

వ॥ అని తండ్రిచేత ననుజ్ఞాతుండై భానుకోపుఁడు సనియె; శూరపద్ముండును బ్రహ్మ విష్ణ్వాదుల యథాస్థానంబుల కనిచి యంతఃపురంబునకుం జనియె నంత. 205

సీ॥ తురగఖురోద్ధూత ♦ ధరణీరజోవ్రజం, బంబరభాగంబు ♦ నావరింప మేఘమండలితోడ ♦ మెండొండ నున్నత, దంతావళశ్రేణి ♦ తఱచు నడువ బహుకేతనంబులు ♦ భాసిల్లు నిరుగడఁ, జామరధ్వజముల ♦ సంఖ్యలొప్పఁ గడుపదాతిచయంబు ♦ కడిమిమైఁ జనుదేర, స్యందనపంక్తులు ♦ సందడిల్ల వింశతిసహస్రసైంధవా ♦ న్వితరథంబు, నెక్కి దుర్ముఖి వెంటరా ♦ నుక్కుమిగిలి భానుకోపుఁడు శ్రీకాళ ♦ పట్టణంబు, చెంత భూరుహవాటినిఁ ♦ జేర నరిగి. 206

వ॥ అందు శోధించి పురందరుం గానక నయ్యారామంబు వీడ్కొని మగుడి భూమండలం బెల్ల నరసి యెచ్చటం గానక యిందపురంబునకుం జని యందు నుద్యానభూరుహంబులఁ బెకలించి పురంబు నిరోధించిన. 207

క॥ ఆవార్త విని జయంతుఁడు, భావంబునఁ జింతనొంది ♦ ప్రథనేచ్ఛను శౌ ర్యావిర్భావ మెసంగఁగ, వేవే చౌదంతి నెక్కి ♦ విభవము మీఱన్. 208

క॥ నానాయుధధరులై సుర, సేనలు గొలువంగ వెడలె ♦ శీఘ్రము పురమున్ పౌనాసీరిబలముఁ గని, దానవసైన్యంబు లెదురు ♦ దాకె న్వీకన్. 209

వ॥ ఇట్లుభయసైన్యంబులు దలపడి మహాసమరం బొనర్చి రయ్యవసరంబున నసుర సైన్యంబుకోల్తలకు నిలువలేక దేవసైన్యంబు దైన్యంబు నొందుచుఁ బాఱె; నిట్లు పలాయనంబైన దివిజసైన్యంబునుం బట్టి తెచ్చి భానుకోపుండు నికటంబున బంధించె; నంత జయంతుండు కొంతతడవు చింతాక్రాంతుండై ధైర్యం బవలం బించి దురంతామర్షంబున దానవసైన్యంబుమీఁద ననంఖ్యాకంబులగు శర వర్షంబులు గురిసి యనేకసైన్యంబులం గూల్చె నైరావతంబును దైతేయుల ననేకులఁ దుండాగ్రంబునం జుట్టిపట్టి సమరధరాతలంబునం బడ నడంచె. 210

క॥ అమితపరాక్రమ మొప్పగ, సమరంబున నీలకేశ•సంజ్ఞుఁడు దనుజుం
డమరేంద్రసుతునిమీఁదను, సుమహితశరతతులు • గురిసె చోద్యముగాగన్.

తే॥ అసురమీఁద జయంతుఁడు • నలుకఁగురిసె, వినిశితశరాలి, కవచంబు•విదళితముగ
గినుక వెండియు నాసీల• కేశుఁ డస్త్ర,వితతి సురరాజసూనుని•విల్లుఁ దునిమె. 216

వ॥ అంత జయంతుండు మాయామంత్రంబు జపించి నానారూపధరుండై వేఱొండు విల్లుం గొని యద్దనుజుపై శరంబులు గురిసిన నప్పుడా నీలకేశుం డించుకసేపు క్షీణబలుం డయ్యె; నట్లగుటం గని శీఘ్రింబ సోమాసురుండును, వరుణుండును, బద్మండును, మాయాబలుండును, బలవంతుండును, వావుండును, మారుతుం డును, నంధకుండును, దండకుండును, మారుతబలియు, మహాబలపరాక్రమ శాలియగు సురకేసరియు, మఱియును దక్కిన దనుజు లందరు విగతబలుండగు నీలకేశునకు సహాయులై యరుదెంచి యింద్రసుతుమాయం గని మోహితులై బలంబు కొండొక దక్కి నిలిచి రంత. 217

క॥ పరిభూతి నొందువారలఁ, బరికించి యమర్ష మొదవఁ • బటుబాణతతుల్
సురనాథసుతునిమీఁదను, గురిపెం జేర్కొనుచు భానుకోపుఁడు గడిమిన్. 218

—* జయంతభానుకోపులయుద్ధము *—

వ॥ తదనంతరంబు జయంతుండును స్వనామోచ్చారణంబుఁ జేసి నిశితశరపరం పరలు నిగుడించి మగుడి బాణసహస్రంబులఁ గర్కశంబగు భానుకోపునికార్ము కంబు భగ్నంబుచేసె; నంత నద్దానవుండు వేఱొకశరాసనంబు గొని యిందసుత విముక్తంబులైన విశిఖంబులు ఖండించి యతనిమీఁద ననేకాస్త్రంబులు గురి యుటయు వాసవాత్మజుండు తద్బాణంబులన్ సరకుఁగొనక శూరాత్మజుని రథంబును రథాశ్వంబులును నుగ్గునూచంబులుగాఁ దునుమాడె; వెండియు భాను కోపుండును మహారథం బెక్కి బాణవర్షంబుల జయంతుని శరీరంబు నొంచి తూణీరంబు దునిమి ఘోరాస్త్రజాలంబున నైరావతంబు రక్తసిక్తంబుఁ గావిం చియు మఱియు నిశితసాయకంబుల నతని నొప్పించిన నజ్జయంతుండు మూర్ఛా గతుం డయ్యె; నయ్యెడ నైరావతంబు తిర్యగ్గంతప్రహారంబుల భానుకోపుని రథంబు నుగ్గునూచంబు గావించి సారథిం బొరిగొని మఱియు నతనివక్షస్థలంబు దంతంబునం గ్రుమ్మినఁ దద్దంతం బతనివక్షోఘాతంబున దళితంబయ్యె నయ్య వసరంబున. 219

ఆ॥ దళితదంతమైన• దైవతగజమును, భానుకోపుఁ డపుడు • బాహునిహతి
గండతలము వ్రయ్య•గాఁ జేసె సురకరి, దాన మూర్ఛనొంది•ధరణిఁబడియె. 220

క॥ కోలాహలముల ఫలభు,గ్జాలము సురపురము సొచ్చి ♦ జ్వాలలగృహముల్
గాలిచి హతశేషులఁ గొని, లీలం జెఱబట్టి రా ని♦లింపాంగనలన్. 221

వ॥ ఇట్లు చెఱబట్టి బంధించిన దివిజులతోడ మూర్ధాభిగతుం డగు జయంతునిఁ గొని తెచ్చి భానుకోపుండు నిజసేనాసమేతంబుగా శూరపద్మునికటంబున కరుదెంచి నిఖిలవృత్తాంతం బతని కెఱింగించిన. 222

—* శూరపద్ముం డజవక్త్రసంతోషముకొఱకు దివిజులకరములు ఖండించుట. *—

క॥ శూరుం డంతట నిర్జర, వారము వీక్షించి మదిని ♦ వారనికినుకన్
వారల నజముఖిమోహిలను, సారెకుఁ దాడితులఁ జేసెఁ ♦ జలము దలిర్పన్. 223

వ॥ మఱియుఁ జతుర్ముఖాదులగు దివిజులకరంబులు ఖండితంబులు గావించి నిజకుమారుండగు భానుకోపుం జూచి యిట్లనియె. 224

ఉ॥ నాకపురంబు సుట్టి సుర♦నాథకుమారునితోడ నిర్జరా
నీకముఁ బట్టితెచ్చుటిది ♦ నీకు భరం బొకొ బాల్యమంద యెం
తే కమలాప్తబింబకర♦దీప్తులు సోరనగండ్ల దూరిమై
సోకినఁ గోపదృష్టిఁ గని ♦ సూర్యుని మంచపుకోటఁ గట్టవే. 225

వ॥ అప్పు డప్పద్మగర్భుండు పద్మాప్తుని విడిపించు మని నన్నుఁ బ్రార్థించిన నేను నిన్న వేడు మనవు డతండు భగవదారాధనపరుండై బ్రహ్మాస్త్రాద్యాయుధంబు లొసంగుటయు నీవు సంతోషించి లోకబంధు విముక్తబంధుం జేసితిగదా! తాదృశపరాక్రమోదారుండవగు నీకు జయంతునిం గెలుచుట యేమి విచిత్రంబని కొనియాడుచుఁ గుమారుండగు భానుకోపుని నాదరించి గృహంబున కనిచి దైత్యకుంజరుం డంతఃపురంబునకుఁ జనియె నంత. 226

క॥ శ్వేతగజేంద్రం బెంతయు, చైతన్యమునొంది పుణ్య♦సముదయపదమా
శ్వేతవనాఖ్యపురికిఁ జని, శీతాద్రిసుతామనోజ్ఞు ♦ శీతాంశుధరున్. 227

క॥ స్థిరభక్తిఁ గొలిచి పూ,జాపరతం దత్కరుణచేతఁ ♦ బ్రాప్తపథంబై
సురగిరినిఁ జేరి యందున్, సురరాజుం గొలుచుచుండె ♦ సురుచిరపటిమన్. 228

వ॥ ఇవ్విధంబున హరిబ్రహ్మేంద్రాదులగు సకలసుపర్వులును మహాత్ములైనమునులును శూరపద్మసింహవక్త్రతారకులవలనఁ దత్కుమారులవలనను నహోరాత్రంబుల బాధలం బొంది రని దేవగురుండగు బృహస్పతి యసురులవృత్తాంతం బంతయు షణ్ముఖున కెఱింగించె నదియు మీ కేను నానుపూర్వికంబుగాఁ జెప్పితి ననిన సూతవచనంబులకు శౌనకాదులు సంతోషించిరి. 229

—* ఆశ్వాసాంత పద్యములు *—

శా॥ శాంతస్వాంతనితాంతసేవితవిరాజత్పాదరాజీవ! వే
దాంతైకప్రతిపాద్యవైభవ! యవిద్యాధ్వాంతమార్తాండ! య
త్యంతామేయవిచిత్రశక్తియుత! స్వచ్ఛాదర్శవత్సంతత
స్వాంతర్భాసితవిశ్వజాల! ఘననిత్యానందబోధాత్మకా! 230

క॥ శరణాతీతనిజాంతః,కరణపటుప్రోల్లసజ్జగచ్చిత్రచయా!
నిరుపమ! నిత్య! నిరంజన!, నిరవధికస్వప్రకాశనిస్థానిరతా! 231

స్వా గ త వృ త్త ము.

యోగివంద్యపద! యోగధురీణా!
భోగిభూష! బహుభోగనిధానా!
నాగచర్మవసనా! గరకంఠా!
యాగమాశ్వ! రజతాగనివేశా!

ఇది శ్రీమ దిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్రసుగుణస్తోత్ర పవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
వెల్లనామార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యాంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున నసుర
కాండంబునందు ద్వితీయాశ్వాసము

స ం పూ ర్ణ ము.

శ్రీ శ్రీ శ్రీ

శివరహస్యఖండము.

౭ కాండములు.

౧ సంభవ ౨ అసుర ౩ వీరమహేంద్ర ౪ యుద్ధ ౫ దేవ
౬ దక్ష ౭ ఉపదేశ కాండములు.

కథాసంగ్రహము.

ప్రథమసంపుటము.

౧ సంభవకాండము:— దాక్షాయణి హిమవంతునింట జన్మించుటయు హైమవతిని హరుడు వివాహమాడుటయు శివకుమారజననము, కుమారుని బాల్యక్రీడలు, కుమారుడు తారకు నెదుర్కొని వధించుటయు నను వృత్తాంతము లిందుకలవు.

౨ అసురకాండము:- శూరపద్మాసురాదిజననము, వారి తపోవిభవము, సురల జయించి చెఱబెట్టుట, కుమారులు వారలపైకి దాడివెడలుటయు ననున విందుఁ గలవు.

ద్వితీయసంపుటము.

౩ వీరమహేంద్రకాండము:—కుమారస్వామి శూరపద్మాసురునకు రాయబార మంపుటయు రాయబారిని శూరుడు చెఱఁగొనఁ దలంచుటయు, చెఱఁగొనఁ దలంచిన శూరునిపురము చెఱిచి వచ్చుటయు ననునవి యిందుఁ గలవు.

౪ యుద్ధకాండము:—కుమారస్వామి శూరుపైకి దాడివెడలి రాక్షసవీరుల బరిమార్చి సింహవక్త్రాది రాక్షసుల జయించి శూరపద్మునిఁ దునుమాడి సురలఁ జెఱనుండి విడిపించి వారిపదవుల వారి కొసంగుటయు ననునవి యిందుఁ గలవు.

౫ దేవకాండము:—సురలానందంబునఁ గుమారస్వామిని స్తుతించుటయు, నిందుద్రుడు తన సుతయగు దేవసేనను కుమారస్వామి కిచ్చి వివాహము నేయుటయు, లవలియను కన్నియను కుమారస్వామి వరించుటయు - నిందుఁ గలవు.

తృతీయసంపుటము.

పీఠికయు - ౬ దక్షకాండము.

పీఠిక :—ఈ శివరహస్యఖండము, స్కాందమహాపురాణంబునం దుండి తెనిగించిన "బాలసరస్వతి" కొడూరి వేంకటాచల కవివరేణ్యుల చరిత్ర కవిత్వాంశము లిందుఁ గలవు.

౬ దక్షకాండము:—ఆదిశక్తి శివాజ్ఞచే దక్షునింట జన్మించుటయు, శివుడామెను వివాహమాడుటయు, శివనింద నొనరింపుచు దక్షుడు యజ్ఞము నేయుటయు, దధీచి పరమాత్మతత్త్వమును దక్షున కుపదేశించుటయు, వినకుండిన హరుడు వీరభద్రునిచే నా యజ్ఞమును ధ్వంసము సేయించుటయు, ఖగోళవాతము ననునవి యిందుఁ గలవు.

చతుర్థసంపుటము.

౭ ఉపదేశకాండము:—భస్మధారణమహిమయు, రుద్రాక్షధారణమహిమయు, భగవదారాధన మహిమయు, మహాపుణ్యక్షేత్ర మహిమయు, సురాసురాగుల చరిత్రములు - నిందుఁ గలవు.

శ్రీశుకశ్యామలా రామలింగేశ్వరగ్రంథమాలా ద్వితీయప్రసూనము.

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీస్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

(ద్వితీయ సంపుటము.)

బాలసరస్వతీ
కోడూరి వేంకటాచల కవివరేణ్య
ప్రణీతము.

౩ వీరమహేంద్రకాండము.
౪ యుద్ధకాండము.
౫ దేవకాండము.

నిగమాగమవిశారద,
ముదిగొండ వీరభద్రేశ్వరారాధ్యులచే
ప్రకటితము.
నందిగామ – కృష్ణాజిల్లా.

PRINTED BY
K. KODANDA RAMAIAH GARU,
AT ANDHRA GRANDHALAYA PRESS, BEZWADA.

కాపీరైటు] 1931. [వెల రు 3-0-0.

శంకరవిలాస్.

ఉ॥ శంకర శైలజాహృదయ♦శంకర భూరిసమస్తపాపనా
శంకర భక్తమానసవ♦శంకర సంగరరంగనిర్భరా
హంకరణోగ్రదానవభ♦యంకర చారుముఖేందుమందహా
సాంకుర దేవసంసదభ♦యంకర సత్కృపఁ బ్రోవవే మమున్.

—సంభవకాం- ఆ ౪.

ఇట్టి సద్గ్రంథములు జీర్ణింపుచుండ చూచుచుండుట న్యాయముకాదు.

శ్రీ శుకశ్యామలాం రామలింగేశ్వరగ్రంథమాలా ద్వితీయప్రసూనము.

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

(ద్వితీయసంపుటము)

బాలసరస్వతీ
కోడూరి వేంకటాచలకవివరేణ్య
ప్రణీతము.

౩ వీరమహేంద్రకాండము.
౪ యుద్ధకాండము.
౫ దేవకాండము.

నిగమాగమవిశారద
ముదిగొండ వీరభద్రేశ్వరారాధ్యులచే
ప్రకటితము.
నందిగామ - కృష్ణాజిల్లా.

PRINTED BY
K. KODANDA RAMAIAH GARU,
AT ANDHRA GRANDHALAYA PRESS, BEZWADA.

కాపీ రైటు] 1931 [వెల రు. 3-0-0.

ప్రార్థన.

ఈ గ్రంథముయొక్క తాళపత్రప్రతులనిచ్చి సహాయమొనర్చిన బ్రహ్మశ్రీ శివపురపు వీరయ్య అయ్యవార్లంగారికిని వేమనారాధ్య ములుగు అయ్యవారులింగంగారికిని శరణు లొనరింపుచు, తాళపత్రగ్రంథసంపాదనకు సహాయపడిన వారికిని ముద్రణద్రవ్యసమార్జనమందు పలువురు బుద్ధిమంతులకు తెలియజేయుటకు సహాయపడినవారికిని, తెలియచేసినంతనే ముందుగా ద్రవ్యమొసంగిన మహామహులకును, ద్రవ్యమొసగినను శ్రద్ధగా త్వరలో నచ్చొత్తించి యందజేసిన ఆంధ్రగ్రంథాలయప్రెస్‌వారికిని, ముందుగా గ్రంథముల నందజేయగనే త్రిప్పకుండగ వెంటనే చందాల నొసంగునట్టి యుత్తములకును, సర్వప్రపంచమునకును యట్టి సద్గుణముల భోగభాగ్యముల నొసంగ నా దేవదేవుని ప్రార్థింపుచున్నాడ.

ఇందెట్టి ప్రమాదములున్నను దయతో దెలిపినచో సవరించుకొనుటకు సంసిద్ధుల మని ముందుగనే విన్నవించుచున్నాము.

ప్రకాశకులు.

కేశవవిలాసము.

సీ॥ రాజీవమై వేద♦రాజిని దెచ్చితి
కూర్మి మోచితి వద్రి ♦ గూర్మ మగుచు
భూదార మైతివి ♦ భూదారతను బొంది
మానవహరిలీల ♦ మాన వెపుడు
వటువై రసాతల♦వటు వైరి జేసితి
పరశుచే నణఁచితి ♦ పరశుభంబు
రాజనందనుఁడవై ♦ యాజి జయించితి
హాలము బూనితి కుతూ♦హలము దనర

బుద్ధమూర్తివి కావె ప్ర♦బుద్ధపటిమ
గల్కి వౌదువు రణరంగ♦కర్కశముగ
దశవిధాకృతులను మహా♦దశఁ జెలంగ
మహిమ నిలిపితి సత్కృపా♦మహిమమీర.

—సంభవకాం. ౧ ఆశ్వా.

పరమేశ్వరవిలాసము.

సీ॥ ప్రాణార్తిశమనాయ ♦ భవపాశనాశాయ
మఖవిదారాయ న♦మః శివాయ
కాలకూటహరాయ ♦ కాలసంహారకాయ
మదరిపుఘ్నాయ న♦మః శివాయ
త్రిపురసంహారాయ ♦ ధృతశూలహస్తాయ
మహతే భవాయ న♦మః శివాయ
కల్యాణఫలదాయ ♦ కరుణానిధానాయ
మాధవాస్త్రాయ న♦మః శివాయ

మౌనిబృందార్చితాయ న♦మః శివాయ
మహితవిభవోజ్జ్వలాయ న♦మః శివాయ
మదనదర్పహరాయ న♦మః శివాయ
యనుచు సాష్టాంగ మొరగుచు♦వినయ మలర.

—సంభవకాం. ౪ ఆశ్వా.

సీ॥ దండంబు నీ కిదే ♦ తతదయారసపూర, భరితమనోంభోజ ♦ భవ్య తేజ
జోహారు నీ కిదే ♦ సుమనోమనోరథ, పరిపూర్ణమందార ♦ భవవిదార
వందనం బిదె నీకు ♦ వాణీనితంబినీ, పరిరంభసుఖలీల ♦ భవ్యశీల
సాష్టాంగ మిదె నీకుఁ♦ జారుత్రయీనామ, సుందరీమణిభాస్య ♦ సుందరాస్య
ప్రణుతిఁ జేసెద మిదె నీకుఁ♦బ్రణుతిగర్భ, పరమపూరుష పరమాత్మ♦ప్రణవరూప
శరణు నీ కయ్య యిందిరా♦జలధిశయన, గర్భకలశాంబురాశిరా♦కాశశాంక.

—సంభవకాం. ౧ ఆశ్వా.

క॥ హరిహరవిధిరూపంబులఁ, బరగంగాఁ దాల్చి నీవ ♦ పలుమరు జగముల్
బరిపాలింతువు ద్రుంతువు, వరుస సృజింతువు నితాంత ♦ వైభవ మొప్పఁగ.

—సంభవకాం. ౧ ఆశ్వా

ఉ॥ ఎవ్వనివల్ల బుట్టు జగ ♦ మెల్లను సంతతముఁ బ్రవర్ధనం
బెవ్వనివల్ల లీన మగు ♦ నెవ్వనియందు ధృవం బనుగ్రహం
బెవ్వనివల్ల సర్వ మిది ♦ యెవ్వనివల్లఁ దిరోహితంబు నా
నవ్విభు దేవదేవు నిను ♦ నాత్మ భజించెద మేము భక్తితోఁ.

—సంభవకాం. ౨ ఆశ్వా.

క॥ అందక మదికిఁ వాక్కుల, కందక జ్ఞానేంద్రియముల ♦ కందకఁ బరమా
నందంబై తగు నెప్పుడు, వందన మగు నట్టి నీకు ♦ వాంఛిత మొదవన్.

—సంభవకాం. ౨ ఆశ్వా.

క॥ తత్త్వం పదార్థ మీవే, తత్త్వాతీతంబు నీవె ♦ తత్త్వము నీవే
తత్త్వోపదేష్ట నీవే, తత్త్వజ్ఞుల మదిని దగులు ♦ తత్త్వం బీవే.

—సంభవకాం. ౧ ఆశ్వా.

భగవంతుఁ డొకఁడే యని బోధించు గ్రంథములలో నిది యొక గ్రంథరత్నము. ఈ మహాకవి యీ సద్గ్రంథమున శృంగార హాస్య కరుణ రౌద్ర వీర భయానక భీభత్స అద్భుత శాంతము లను నవరసముల నపారముగ మృదుమధుర శైలిని వచించియున్నారు.

శివరహస్యఖండము.

సంభవ అసుర వీరమహేంద్ర యుద్ధ దేవ దక్ష ఉపదేశ అను సప్త కాండములచే నలరారు గద్యపద్యాత్మక ప్రబంధరాజము. బాలసరస్వతీ కోడూరి వేంకటాచల కవిచే నాంధ్రీకృతము.

ప్రకాశకులు:—

నిగమాగమవిశారద ముదిగొండ వీరభద్రేశ్వరారాధ్యులు అయ్యవారు,

నందిగామ, కృష్ణా.

ప్రథమసంపుట

కథాసంగ్రహము.

1. సంభవకాండము.

పార్వతీదేవి తండ్రి యగు దక్షునింటఁ బరాభవము నంది భర్తయాజ్ఞాను సారము శరీరము వదలి హిమవత్పర్వతమున జన్మింప హిమవంతుఁడామెను జూచి-

సీ॥ పాలితగీర్వాణి♦పల్లవ మృదుపాణి, శర్వాణి శుకవాణి ♦ శరణుశరణు
భక్తకల్పకవల్లి ♦ ప్రకటభాగ్యమతల్లి, జగములేలెడుతల్లి ♦ శరణుశరణు
మధురోష్ఠజితబింబ ♦ మహిసన్నిభనితంబ, సరసవాక్యకదంబ ♦ శరణుశరణు
చంపకసుమనాస ♦ చారుతరోల్లాస, సలలితదరహాస ♦ శరణుశరణు
వనజభవముఖ్యసురబృంద♦వంద్యమాన, చరణపంకరుహద్వంద్వ ♦ శరణుశరణు
ఆదిశక్తి పరంజ్యోతి ♦ యఖిలజనని, శంభురాణి మహేశ్వరి ♦ శరణుశరణు.

—ప్రథమాశ్వాసము.

అని యిట్లనేకవిధములఁ బ్రార్థించి యామెను తనగృహమునఁ బూజింపుచుండె. ఆమె పరమేశ్వరుని వివాహమాడ ఘోరతప మాచరించుచుండె.

పరమేశ్వరుఁడు కైలాసమున దక్షిణామూర్తిరూపమున సనకాది మహర్షులకు యోగరహస్యముల నుపదేశింపుచు వైరాగ్యమున నుండ బ్రహ్మాండభాండముల శూరపద్మ సింహవక్త్ర తారకాది దనుజులు వశపరచుకొని దేవతల నెల్లర బాధింప వార లాబాధల కోర్వక బ్రహ్మనుగూడి శ్రీమహావిష్ణుపాలికిఁ జని-

మ॥ సకలాజాండపిచండిలాయ దివిష♦త్సంస్తుత్యపాదాంబుజా
య కరాభ్యంచితశంఖచక్రయుగళ♦వ్యామ్నాయ వేద్యాయ మో
క్షకరా యాఖిలయోగినాం త్రిజగతాం ♦ కల్యాణదా యాద్య తే
స్తు కృపాంభోనిధయే నమో నము యటం♦చుఁ మ్రొక్కి గత్యంతముఁ.

—ప్రథమాశ్వాసము.

కష్టముల మొఱఁబెట్టుకొన, నంత నా శ్రీమహావిష్ణువు యోగవంద్యుఁ డగు శంకరుని గామ్యునిగఁ జేయ కాముని ప్రేరేపించి యట కంప యోగవిఘ్నముఁ జేయు మన్మథుని యాశంకరుఁడు ఫాలనేత్రానలంబున దహింపఁ జేసి తనకొఱకై తపమాచరించు పార్వతిని మాయావేషములఁ బరీక్షించి వివాహమాడి కేళీవిలాసముల నుండ దేవతలు రాక్షసుల జయింప నొకమహానుభావుని సృజింపవేడిన శ్రీకుమారస్వామిని సృజించి వీరలకు సహాయముగ నంప నామహానుభావుఁ డేగి తారకాసురుని, క్రౌంచాసురుని జయించి పుణ్యక్షేత్రముల సేవించి శంకరు ననేకస్థలముల లింగరూపమునఁ బ్రతిష్ఠించి ప్రార్థింప శంకరుఁడు ప్రత్యక్షమై పాశుపతాది దివ్యా

త్రములనొసంగి శూరపద్మాదిరక్కసుల నుక్కడంప నాజ్ఞనొసంగిన బయలుదేరి యొకచో రత్నసింహాసనమున విశ్రమించియుండె.

2. అసుర కాండము.

బృహస్పతి దేవప్రార్థితుండై కుమారస్వామి దరిఁజేరి—

“రాక్షసులు దేవతలచే నశించుచుండుటఁ గాంచి, రాక్షసగురువగు శుక్రుఁడు మాయయను రాక్షసస్త్రీని బిలిచి, రాక్షసుల క్షేమముకొఱకు కశ్యపునివలన సంతానము గనవలసినదిగ నాజ్ఞనొసంగ నామె.

సీ॥ కటిసీమ నవరించు ♦ కనకాంశుకచ్ఛాయ, లరుణాంఘ్రి రుచికి జో♦హారుసేయఁ
దపనీయమయవజ్ర♦తాటంకదీధితుల్, తళుకుఁ జెక్కులకుఁ గై♦దండ నొసఁగ
రమణీయకుచకుంభ♦రత్నహారద్యుతుల్, మేఖలాప్రభలతో ♦ మేలమాడ
ముక్కునఁ జేర్చిన ♦ ముత్యంపు ముంగర, దరహాసదీప్తికు ♦ తక్కళికఁ బెనుప
మేన నలదిన ఘనసార♦మిళితలలిత, గంధసారంబు మైతావి♦బాంధవంబు
నెరప త్రిభువనమోహన♦నిరుపమాన, భవ్యశృంగారవిభవంబు ♦ భాసిలంగ.

—ప్రథమాశ్వాసము.

ఆకశ్యపుని యాశ్రమము సేరిన యావిరాగి సరాగియై యామోహనాంగి దరిఁజేరి యతిమోహంబున ననేకవిధంబులఁ బరితపింపుచు దాని తళ్కుబెళ్కులకు బేలయై,

చ॥ అలికులవేణి, చారువిక♦చాబ్జవిలోచన, కీరవాణి, కో
మలి, వెలలేనిమానికమ, ♦ మారుని పట్టపుదంతి, కామినీ
తిలకమ! ఏల దాచెదవు? ♦ తియ్యని వాతెఱతేనె లీయవే
కులుకుమెఱుంగుగుబ్బలను ♦ గ్రుచ్చిలి కౌఁగిటఁ జేర్పవే ననున్.

—ప్రథమాశ్వాసము.

అని ప్రార్థింప నాపె యనేక బాసలు చేయించుకొని యిచ్చవచ్చిన యనేక రూపముల నహర్నిశలు రమించిన శూరుఁడు, సింహవక్త్రుఁడు, తారకుఁడు, అజవక్త్రాది ద్విలక్షవాహినీసంఖ్యాకంబైన రాక్షససమూహంబులు జన్మించినఁ జూచి కశ్యపుఁడు పశ్చాత్తాపతప్తుండై తపమున కేగినంత శూరాదిరాక్షసులు ఘోరమైన తపమాచరించి పరమేశ్వరుని కృపకుఁబాత్రులై లోకములహింసించుచు దేవతాస్త్రీల చెఱలఁబెట్టుచు జయంతాది దేవతల బందీగృహములయందుంచుచు బాధ లిడిరి.” అని యిట్లు రాక్షసులవృత్తాంతము జెప్పెను.

ద్వితీయసంపుటమునందలి కథాసంగ్రహము యీదిగువవిషయసూచికయే తెలియజేయఁగలదు.

విషయసూచిక.

వీరమహేంద్రకాండము—ఏకాశ్వాసము.

విషయము.	పుట.
కుమారస్వామి వీరబాహుని శూరపద్మువృత్తి నరయుట కంపుట	1
వీరబాహుఁడు సూక్ష్మరూపంబున శూరునిపురంబుఁ జొచ్చుట	4
వీరబాహుఁడు బందితు లగు జయంతాదులకు ధైర్యముఁ జెప్పుట	7
వీరబాహుఁడు కుమారస్వామియాజ్ఞ శూరునకుఁ దెల్పుట ...	9
వీరబాహుఁడు వజ్రబాహ్వాది రక్కసుల నుక్కడంచుట ...	11
వీరబాహుండు శూరునివృత్తాంతము కుమారస్వామికిఁ జెప్పుట	14
శూరుఁ డాప్తులతోఁ గుమారస్వామిని జయించువిధ మాలోచించుట	16
సింహవక్త్రుఁ డన్నయగు శూరపద్మునకు నీతి గరపుట ...	19
కుమారస్వామి శూరుని జయింప జైత్రయాత్రకు వెడలుట ...	20
శూరుఁడు భానుకోపు నని కనుపుట ...	23

యుద్ధకాండము—ప్రథమాశ్వాసము.

భానుకోపుఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట ...	25
వీరబాహుఁడు యుద్ధమునకు వెడలుట ...	27
అసురసైన్య భూతసైన్యముల యుద్ధము ...	28
సింహాస్య చండుల యుద్ధము ...	28
మధ్వజముఖుల యుద్ధము ...	30
భానుకోపుని ప్రథమయుద్ధము ...	32
భానుకోపుని వీరబాహుఁ డోడించి పోగుట ...	37
భానుకోపుని పలాయనము ...	42
ఉగ్రుఁడు నేర్పున నతిశూరు హతమొనర్చుట ...	45
అసురేంద్రుఁడు కనకాదుల కదనంబునఁ గడతేర్చుట ...	48
వీరబాహుం డసురేంద్రు సంహరించుట ...	50

యుద్ధకాండము—ద్వితీయాశ్వాసము.

శూరపద్మాసురుఁడు భూతవీరులఁ బొడిసేయుట ...	52
వీరబాహుండు శూరపద్మాసురు నెదిరించుట ...	55
షడానన శూరపద్మాసురుల యుద్ధము ...	57
కుమారస్వామి విడిచిన శూరుఁడు పలాయితుఁ డగుట ...	60
భానుకోపుఁడు వీరబాహు నెదిరింప మాయను వేడుట ...	63
వీరబాహు భానుకోపుల ద్వితీయయుద్ధము	64

విషయము. పుట.

భానుకోపుఁడు వీరబాహ్వాదుల మోసముచే సముద్రమునఁ ద్రోయుట 68
కుమారుండు వీరబాహ్వాదుల సముద్రమునుండి లేవదీయుట ... 69
వీరబాహ్వాదులు శూరపద్ముని పురంబు ధ్వంసముఁజేయుట ... 70
హిరణ్యుండు తండ్రి యగు శూరునకు హితంబు సెప్పుట ... 71
హితము వినని జనకాజ్ఞ హిరణ్యుండు యుద్ధమున కేగుట ... 73
హిరణ్యుండు వీరబాహున కోడి సముద్రమున డాగికొనుట ... 76
సేన పరాజయమున కోర్వక అగ్నిముఖుఁడు వీరుల నెదుర్కొనుట 78
అగ్నిముఖ వీరబాహుల యుద్ధము 79
వీరబాహుఁ డగ్నిముఖుని సంహరించుట 81
వీరబాహుఁడు కైలాసమునుండి వచ్చిన తమ్ములఁ జూచి సంతసించుట 83

యుద్ధకాండము – తృతీయాశ్వాసము.

యముఁడు వీరబాహుని బ్రార్థించుట 84
శూరపద్ముని త్రిసహస్రకుమారుల యుద్ధము 85
విజయుఁడు త్రిసహస్రకుమారుల జయించుట 87
ధర్మకోపుఁడు వీరబాహు నెదిరించి మడియుట 89
భానుకోపుఁడు నీతివినని తండ్రియాజ్ఞ నని కరుగుట ... 91
భానుకోప వీరబాహుల తృతీయయుద్ధము 93
వీరబాహుఁడు భానుకోపుని యాకసంబున చిత్రవధసేయుట ... 96
శూరపద్మాదులు భానుకోపుని మరణము విని విలపించుట ... 98
సింహవక్త్రుండు శూరునకు హితంబు సెప్పి యని కరుగుట ... 99
దశముఖాసురుఁడు సింహుతో యుద్ధముసేసి మడియుట ... 102
సింహముఖుండు భూతసేనల చిత్రగతుల వధించుట ... 103
వీరబాహుఁడు సింహవక్త్రు లెక్కఁగొనక ధనుర్యుద్ధముసేయుట 106
సింహవక్త్రుఁడు వీరబాహ్వాదుల యుదయాద్రిని బడఁద్రోయుట 109
ఎదిరించిన కుమారసేనల సింహవక్త్రుఁడు మ్రింగుట ... 110

యుద్ధకాండము—చతుర్థాశ్వాసము.

సింహవక్త్రుఁడు మ్రింగినసేనల కుమారస్వామి వెలికిఁదీయుట 114
కుమారుఁడు సింహవక్త్రు బాహువుల శిరములఁ ద్రుంచుట 117
కుమారస్వామి సింహవక్త్రు హతంబుసేయుట ... 119
శూరపద్ముండు కుమారస్వామిని జయింప నని కరుగుట ... 121
కుమారస్వామి విజృంభించి దనుజుల దునుమాడుట ... 125
కుమారస్వామి ఫాలనేత్రంబుచే రాక్షసశవంబుల దహింపఁజేయుట 128

విషయము.		పుట.
కుమారస్వామి శూరపద్మాసురుల యుద్ధము	...	129
శూరుఁడు కుమారస్వామితోఁ మాయాయుద్ధ మొనరించుట	...	131
కుమారస్వామి శూరుని మాయను హరించుట	...	133
శూరపద్ముఁడు చచ్చిన రాక్షసుల నందఱఁ బ్రదికించుకొనుట		135
కుమారస్వామి శూరపద్ములు గగనమున యుద్ధముసేయుట		137
కుమారస్వామివిశ్వరూపసందర్శనము	...	139
కుమారస్వామి శూరపద్ముని శక్తిచే రెండుతునియలుగఁ జేయుట		142
శూరపద్ముండు కుమారస్వామికి వాహనకేతనములై సేవించుట		142
దేవకాండము—ప్రథమాశ్వాసము.		
కుమారస్వామి బందితు లగు జయంతాదుల విడుదలసేయుట		145
ఇంద్రుఁడు కుమారస్వామికిఁ గుమార్తె నిచ్చి పెండ్లిసేయ యత్నించుట		148
కుమారస్వామి యింద్రతనయను బెండ్లియాడఁ దరలివెడలుట		150
ఇంద్రుఁడు కుమారస్వామికిఁ గన్యాదానముసేయుట	...	153
కుమారస్వామి దేవసేనతోఁ గేళీగృహమున సుఖించుట	...	154
దేవతల కష్టములకుఁ గారణము సురగురుఁడు సెప్పుట	...	157
లవలీకన్య యొక నిషాదునింటఁ బెరుగుట	...	159
కుమారస్వామి లవలీకన్యను వివాహమాడ యత్నించుట		161
కుమారుఁడు వృద్ధభూసురుఁడై లవలిని మోసగించుట		163
దేవకాండము—ద్వితీయాశ్వాసము.		
కుమారుఁడు నిజరూపమున లవలితోఁ సుఖించుట	...	165
కుమారుఁడు రాకుమారరూపమున లవలిం గలియుట	...	168
కుమారస్వామి లవలీదేవితోఁ గేళికారామంబుల సుఖించుట		171
భిల్లుఁడు లవలిని గుమారున కిచ్చి వివాహముసేయుట	...	173
భిల్లుఁడు లవలిని కుమారునివెంట నత్తవారింటి కంపుట	...	175
కుమారస్వామి లవలీదేవసేనలు విష్ణుపుత్రిక లగుటఁ దెల్పుట		176
కుమారచరితముల సూతుఁడు శౌనకాదులకుఁ జెప్పుట	...	179
శ్రీమహావిష్ణ్వింద్రాదిదేవతలు శివపూజ లొనర్చిన విధము		181
ముచికుందుఁ డను రాజు శివలింగప్రతిష్ఠ యొనర్చిన విధము		184

తృతీయ సంపుటమునందలి వృత్తాంతము.

ఈ శివరహస్యఖండము నాంధ్రీకరించిన బాలసరస్వతీ నామాంకిత కోడూరి వేంకటాచల మహాకవివరేణ్యులను గురించిన జీవితచరిత్రయు, నిందలి ఛందో రహస్యములును, ఇందలి చరిత్రలఁబఠించుటవలన లోకమున కేమి యుపయోగమో యదియు విపులముగా వ్రాసియుండు పీఠిక యుండును. తరువాత దక్షకాండము -

అందలి కథాసంగ్రహము.

దక్షుఁడు శంకరునిగురించి తప మాచరించి అష్టైశ్వర్యములఁబొంది తన కుమార్తె నిచ్చి వివాహముచేయుటయు, శంకరునితో కలహించి యజ్ఞము ప్రారంభించుటయు, నంత వీరభద్రుఁడు జన్మించి యజ్ఞమును ధ్వంసముసేయుటయు, అటుపై నాయన పట్టాభిషేకము జరుగుటయు నుండును.

చతుర్థ సంపుటము.

ఉపదేశకాండము.

ఇందు భస్మ రుద్రాక్ష దేవతార్చనాది సకలధర్మముల గురించి పూర్వము భక్తులెట్లాచరించి యే యే ఫలములఁబొందిరో వారి వారిపుణ్యకథలు, ననేకవ్రతముల నిర్ణయములు కలిగియుండును.

ఈ శివరహస్యఖండమునందలి సంభవ, అసుర, వీరమహేంద్ర, యుద్ధ, దేవ, దక్ష, ఉపదేశ యను సప్తకాండములు బాలసరస్వతీ కోడూరి వేంకటాచల కవివరేణ్యులచే జక్కని మృదుమధురశైలిని వ్రాయఁబడి తాళపత్రములయం దొకకొంత జీర్ణింపుచుండ చూచి మొత్తమొకేపర్యాయమచ్చు వేయించుటకు శక్తి చాలక నాలుగు సంపుటములుగా విభాగించి చేతనైనంతవర కచ్చొత్తించి పెద్దల సేవింపుచున్నాము. ఇట్టి గ్రంథమును పూర్తిచేయించగల భార మాంధ్రమహాశయుల యందే యుండి యున్నది. సంస్కృతము (మూలము)కూడా అచ్చువేయయత్నింపుచుంటిమి. సోదర సోదరీమణు లెల్లరు నీగ్రంథమునం దభిమాన ముంచి సహాయము చేయ ప్రార్థింపుచున్నాఁడ.

—ప్రకాశకులు.

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

వీరమహేంద్ర కాండము.

ఏకాశ్వాసము.

ముఖువాగలుపార్థివ
కామితసంధాననిపుణ ♦ కరుణాపాంగా !
కామమదభంగ ! మస్తక
సీమాధృతగాంగభంగ ♦ శ్రీ శివలింగా! 1

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

క॥ ఆ సురగురుండు వల్కిన, యాసురవృత్తాంతమెల్ల ♦ నాలించి భవా
నీసూనుఁ డతనిఁ గని యనె, నాసీనుఁడ వగు మటంచు ♦ నాదర మొప్పన్. 3

వ॥ అంత బృందారకులం జూచి, 4

గీ॥ వినుఁడుహరిపురందరముఖ్య ♦ విబుధులార!, భ్రాతృసహితంబుగా శూర ♦ పద్మునతని
బంధుజనముల నందఱ ♦ భండనమునఁ, గూల్చి మీమనోరథముఁ జే ♦ కూర్తు నెలమి.

క॥ వానిబలాబలములు మఱి, వానిసమున్నతియు లోతు ♦ వైభవ మరయన్
మానితబలాఢ్యుఁ డెవఁడో, మానుగ నిపు డనుపుఁ డతని ♦ మర్మజ్ఞు వెసన్. 6

వ॥ అనిన సేనాపతివచనంబులు విని సకలదివిజులు జితారాతిసమూహుం డగు
వీరబాహుం డని నిశ్చయించి తారకారియనుజ్ఞ వడసి యతనిం జేరి యిట్లనిరి. 7

గీ॥ అతులవిక్రమ! దేవకా ♦ ర్యార్థ మిపుడు, శూరపద్మునినగరంబుఁ ♦ జేరఁబోయి
యరసి యచ్చట వానివృ ♦ త్తాంతమెల్ల, వేగ రానగు నీశౌర్య ♦ విభవమెసఁగ. 8

—* కుమారస్వామి వీరబాహుని శూరపద్మువృత్తి నరయుట కంపుట *—

వ॥ ఇట్లు సురగణంబులచేఁ బ్రార్థితుండై దేవసేనానిమ్రోల నిలిచిన, నతండు కూర్మి
సోదరుం డగు నవ్వీరబాహుం జూచి, నీవు శూరపద్మునిపురంబునకు సత్వరంబు

గాఁ జని వానితోడ మద్వచనంబులుగా నిట్లనుము.

శా॥ ఓరీ! శూర! భవన్మదం బుడిగి నీ ♦ పుర్వి న్జయంతాదులన్ 9
ధీరస్వాంతుల నప్పగించి పిదప ♦ న్నీ పట్టణం బేలు మిం
పార న్నీ కిది గాసిచో మనురుబా♦హావిక్రమశ్రీగుణో
దారప్రౌఢిమ విన్ను నీతనుజసో♦దర్యాదులం ద్రుంచెదన్. 10

వ॥ ఇది మదీయప్రతిజ్ఞ యని మహామూర్ఖుం డగు న ద్దానవున కెఱిఁగింపు పొ మ్మని యానతిచ్చిన మహాప్రసాదం బని నిజస్వామి యగు పార్వతేయునిపదంబుల కెరగి నిఖిలరిపుదుర్నిరీక్ష్యమాణశౌర్యానివార్యబాహుం డగు న వ్వీరబాహుండు,

క॥ చనియెన్ శూరపురంబున, కనుపమగతి నట్లు జనుచు ♦ నధ్వంబందున్
గని గంధమాదనంబును, ఘనతరధృతి నెక్కి శౌర్య♦కలన దలిర్పన్. 12

వ॥ అవ్వీరబాహుండు భీకరాకారంబు గనంబడ బ్రహ్మాండకటాహపర్యంతంబు దేహంబుఁ బెంచి నిఖిలపూర్వగీర్వాణసమాకీర్ణంబును, ననంతరత్నగోపురవిరాజమానంబును, ననేకమంటపప్రాకారమండితంబును, లంకాద్యష్టపురపరివేష్టితంబును నై మనోహరం బగు శూరపురంబుఁ జూచి, సముద్రంబు వీక్షించి, పర్వతంబులుఁ గనుంగొని, నానాదేశంబులు గాంచి, యే నిప్పురం బసురసహితంబుగఁ దిలలను దిలయంత్రంబునం బోలెఁ గరతలంబున నులిపెద; నట్లగు నేని సర్వగీర్వాణులు నిందు నానందింతు రని డెందంబునం దలంచి యట్టహాసంబులు సేసి చరణఘట్టనంబుల నప్పర్వతంబు గ్రుంగఁ దద్గుహాంతర్వాసులయిన తారకభటులుగొందఱు విగతప్రాణులుగా మ్రగ్గ నగ్గిరివరంబునుండి యప్పుడు, 13

సీ॥ పర్వతసంఘము ♦ ల్బహుతూలములలీల, గగనభాగంబున ♦ కెగయఁ బాఱఁ,
బవనఘాతంబున ♦ బాడబేయానల,జ్వాలిక లత్యంత♦శాంతి నొందఁ,
గమలాప్తముఖనవ♦గ్రహములు మేఘము, ల్చీకాకు నగుచును ♦ జెదరి తూల,
సలిలసంచరమహా♦జంతుసంతతికిని, దోడ్తో భయంబు ప్రా♦దుర్భవింప,

గీ॥ స్వామిపాదారవిందముల్ ♦ సంస్మరించి, వీరబాహుఁడు నిజజవో♦ద్వృత్తిమెఱయ
నలర కుప్పించి లంఘింప ♦ నంబురాశి, క్రుంగినది లేచె మునువలె♦ గుధర మపుడు.

వ॥ ఇట్లు రత్నాకరంబు లంఘించి రత్నాంగనాసూనుండు లంకాపురసమీపంబున కరుదేర నాసమయంబున వ్యాళీవక్త్రునిసేనాపతి యగు వీరసింహుండు వాహినీపంచశతంబుల సైన్యంబులు కొలువ సత్వరంబుగాఁ బురంబు వెడలి యంబరగతుం డగు వీరబాహుం గని నీ వెవ్వఁడ వెందుఁ బోయెద వని పల్కిన నతం డిట్లనియె.

గీ॥ వీరబాహుఁడు నాపేరు ♦ శూరుకడకు, నేను జనియెద నడుగంగ ♦ నేల నీకు? 15
ననుచుఁ బోఁబూన దానవు ♦ లంపగములఁ, గురిసి రవ్వీరు పై నతి♦ఘోరముగను.

వ॥ అంత వీరబాహుండును గృపాణపాణియగుచు శతవాహినీసంఖ్యాకు లగు నయ్యసురభటుల నసమం బగు సమరంబునం బడనడంచెఁ; దక్కినబలంబులు పలాయితంబులయ్యె; నప్పుడు వీరసింహుండు కులిశశూలంబులు వీరబాహుపైఁ బ్రయోగించిన, నతండు ఖడ్గంబున నా రెంటెనిం దునిమి యసురమస్తకహస్తంబులు ఖండితంబులు గావించి, యంత నభంబున కెగసి, యనేకదానవులం గెడపి, లంకాపురంబుపై దుమికినఁ, దత్పతనవేగంబున నప్పురం బధఃపాతంబు నొందిన సకల దితిసుతులు విదళితహస్తులు, విఖండితచరణులై ద్రెళ్ళిరి. కొందఱు సముద్రంబునం బడిన వారలఁ దిమితిమింగిలములు మ్రింగె. తదనంతరంబ, 17

క॥ అతివీరుఁడు వ్యాళీముఖ,సుతుఁ డది యేమొకొ యటంచు ♦ శూరత నగరం
బతిశీఘ్రమ వెడలి భట,ప్రతతిని గవియించె వీర♦బాహుని మీఁదన్. 18

వ॥ అప్పు డాదైత్యభటులు మేఘపటలంబుఁబోలె శరవర్షంబులఁ గురిసిన వీరబాహుండు తచ్ఛిలీముఖంబు లన్నియుం దునుమాడి వారలనందఱఁ దూలించెనంత,

క॥ అతిభయదం బగు శక్తియు, నతివీరుఁడు బూని యేయ ♦ నాహవమందున్
ధృతిశాలి వీరబాహుఁడు, బ్రతిహతముం జేసె దాని ♦ బటుఖడ్గమునన్. 20

వ॥ వెండియు నద్దనుజవీరుండుఁ బ్రచండకోపంబున నుద్దండం బగు గదాదండంబు వీరబాహుపైఁ బరపిన, నదియుఁ దద్వక్షస్థలంబుఁ దాకి భగ్నంబయ్యె; నంత నద్దానవుం డాభీలంబగు శూలంబుఁ గేలంగొని యతిరయంబున నేసిన, 21

ఆ॥ వీరబాహుఁ డదియు ♦ వేగఁ గేలనుగొని, దోర్బలంబుమెఱయ ♦ దుమురుఁజేసె
నంత బ్రహ్మదత్త ♦ మగు మహాకరవాల,మసుర కేలఁబూని ♦ యనుపమముగ.

వ॥ తత్ప్రభావంబుఁ బేర్కొని నలుదెసలఁ జరింపుచు మండలాకారగతుల విహరింపుచుండె; వీరబాహుండు నవ్విధంబునఁ దారసిల్లె;నప్పు డయ్యిరువురు యుద్ధమల్లు లగుచు బహువిధంబులఁ బోరిరి. 23

గీ॥ అంత నవ్వీరబాహుఁ డ♦త్యంతశౌర్య,కలన శోభిల్లు నతివీరు♦కరము దునిమె
నిశితకౌక్షేయధారను ♦ విశిఖమునను, దైత్యశిరమును దెగటార్చె♦దత్క్షణంబ.

వ॥ మఱియు నిట్లు లంకాపురవాసు లగు దానవుల ననేకుల ఖడ్గంబునం బరిమార్చి వీరబాహుం డట్టహాసం బొనర్చుచు సహస్రయోజనాయామం బగు పరిఘ నతిక్రమించి, యప్పురికోట యుత్తరద్వారంబుఁజేరి యం దతిభయంకరులైన ఘోరాఘోరు లనెడు ద్వారపాలకులను, సహస్రవాహినీసంఘంబు లగు ద్విరదంబులను, నన్ని యరదంబులను, ద్విసహస్రవాహినీపరిమితంబు లగుహయంబులను, తావత్సంఖ్యాకంబు లగు సైన్యచయంబులం గని యమ్మార్గంబునం

బోయినఁ గార్యహాని యగు నని తలంచి, ప్రాగ్ద్వారంబునకుం జని మహిషాక్ష వీరభాను లనియెడు దౌవారికులను, నుత్తరద్వారంబున నున్నకరణి జతురంగబలంబును వీక్షించి, దక్షిణద్వారంబున కరిగి యచట సహస్రవదనంబులును, ద్విసహస్రకరంబులును, శుండాదండసహస్రంబులుం గలిగి సేనాసమేతుండై యున్న పురపాలకుం డగు గజవక్త్రునిం గనియె నప్పుడు, 25

గీ॥ గజముఖుండును గనుగొని ♦ కదనవీరు, వీరబాహున కిట్లనె ♦ యోరి! నిన్ను
నెవ్వఁ డంపించె నిచటికిఁ ♦ గ్రొవ్వమీఱ, రాఁగతం బేమి యనుచు దు ♦ రాగ్రహమున.

వ॥ అభ్యున్నతం బగు నొక్కపర్వతంబుఁ బెకలించి యేమఱియున్న యతనిపైఁ బ్రయోగించిన దాని నవ్వీరబాహుండు గరంబునఁ బట్టె పట్టినమాత్రంబున నమ్మహీధరంబు చూర్ణంబగుటయు, నద్దానవుండు మఱియుఁ గోపోద్దీపితుండై శుండాజాలంబున గిరిసహస్రంబును గొని పయిం బరపిన నవియు దదీయాంగసంఘట్టనంబునం బూర్వంబట్ల బొడిపొడియయ్యె నయ్యెడ. 27

క॥ కరిముఖుఁడు మఱియు గదఁగొని, యురుతరకోపమున వైవ ♦ నుజ్జ్వలలీలన్
వరబలుఁడు వీరబాహుఁడు, సురుచిరఖడ్గమున దానిఁ ♦ జూర్ణముఁ జేసెన్. 28

వ॥ మఱియు నద్దనుజుండు భూరుహంబులు శుండాదండసహస్రంబునం గొని త్రిప్పి వైచిన వాని నన్నింటిని వీరబాహుండు ఖడ్గంబున భగ్నంబు గావించె; నంత గజవక్త్రుఁడు వీడంబోక ముష్టియుద్ధంబు సేయ సన్నద్ధుండై జవంబున గరంబులెత్తి యెదిరించిన, 29

గీ॥ బాహుబల మొప్ప నవ్వీర ♦ బాహుఁ డతని, తుండములు వేయి చెండి దో ♦ ర్దండములను
రెండువేలును ద్రుంచె ను ♦ ద్దండపటిమ, మూలమంటఁగ నద్భుత ♦ లీల మెఱయ. 30

మ॥ మఱియున్ ఖండితబాహుతుండుఁడు నిలిం ♦ పద్వేషి యుద్వృత్తి సే
డ్తెఱ నేతెంచినఁ గాంచి బాహుబలము ♦ ద్దీపింప యుద్ధోర్విఁ గ్రి
మ్మఱ వీరాగ్రణి వీరబాహుఁ డురుశుం ♦ భత్ప్రౌఢి పాదాహతిన్
దొలఁగన్ దన్నిన వాఁడుఁ గూలె ధరయం ♦ దు న్నిర్గతప్రాణుఁడై. 31

—* వీరబాహుఁడు సూక్ష్మరూపంబున శూరునిపురంబుఁ జొచ్చుట *—

వ॥ ఇవ్విధంబున గజవక్త్రు నిహతుం గావించి వీరబాహుండు కార్యవిలంబనం బయ్యె నని మనంబునం దలంచి సూక్ష్మరూపంబున నత్యున్నతం బగు పశ్చిమద్వారగోపురంబునకు సత్వరంబున లంఘించి యందు నివసింపుచు నత్యంతకాంతి నిస్తంద్రచంద్రోపలఫలకనిబద్ధసమిద్ధరాజవీథివిరాజమానంబును, నజాండభిత్తిపరిస్పర్ధిబంధురవైజయంతికావిభ్రాజమానసౌధజాలంబును, పరిసరపరిశోభితవిమలజలకాసారభాసురంబును, ననవరతలసత్కిసలయకుసుమఫలభరితకలిత

లలితోద్యానహృద్యంబును, విచిత్రమణిగణవిరచితనానామంటపప్రాకారగోపురరమణీయంబును, బ్రతిసదనసకలాభీష్టదకామధేనుకల్పభూరుహామనోహరంబును నై రంభాస్తంభసంభాసమానగృహద్వారావళులును, నలికులముఖరితమత్తవేదండగండస్థలనిష్యందమానదానధారాప్రవాహంబులును, దానధారాప్రవాహంబుల నభ్యాగతభూసురబృందంబుల నానందింపఁజేయు మహావితరణశూరులును, మహావితరణశూరబృందంబు లగు రథవాజిసందోహంబులును, వాజిసందోహంబుల కలకలంబుల నభిరామంబు లగు నారామంబుల నెసఁగ మెసఁగ కుసుమలతాలవాలంబుల నిజకరాంబుజంబుల ప్రభృతశాతకుంభకుంభితాంభోధారలు నించు బందీకృతబృందారకసుందరీజనంబులును, సుందరీజనసురతంబులవలని నిజశ్రమంబు లపనయింప నింపలర సుధానిధిం గొని నారికేళఫలవిధంబున విదళించి తత్సుధారసంబులఁ గ్రోలుచు గ్రీడించు మహోన్నతప్రాసాదభాగభోగశీలభోగినీభోగులును, భోగుల నెనయు జడ లడర రాయంచ నడ లడంచు సుకుమారపల్లవజనంబులయుల్లంబులు రంజిల్ల మెలంగు వారపల్లవాధరులును, మఱియు దివిజసుందరబృందారకమునిబృందంబురతికేళిని ధర్షించు కుటిలదైత్యాంగనాజనంబులును గలిగి, యరవిందబాంధవు రథం బందుకొని క్రీడార్థంబుగా నధిరోహింపుచు నాడు బాలకజనంబులం జూపట్టి, సమీరణుండు రేణుజాలసమ్మార్జనంబుఁ గావింప, సోమసూర్యాగ్నులు స్వకర్మనిరతులై యనువర్తింప నమేయమహిమోజ్జ్వలంబై వెలయు నవ్వీరమహేంద్రపట్టణంబుఁ గాంచి యుదంచితకుతూహలంబున, 32

క॥ అరు దగు నిప్పురిభాగ్యం, బరయఁగఁజాలవు దృశాసహస్రంబు లొగిన్
హరివిధిపురందరాదుల, పురములు విభవమున దీనిఁ ♦ బోలంగలవే? 33

వ॥ అని యిట్లుఁ గొనియాడుచు గోపురంబు డిగ్గి నగరంబుఁ బ్రవేశించి ప్రతివీథిని నానావిధవిచిత్రంబులు లోచనగోచరంబులుగాఁ జేయుచు క్రమంబునం జని యొక్కయెడ, 34

గీ॥ దర్పమెసఁగ హిరణ్యాది♦దనుజవరులు, దివిజగణములఁ గనుగొని ♦ దేవనాథుఁ
డెచట కరిగెఁ బులోమజ ♦ యెచటఁ డాగెఁ, జెప్పు డిప్పుడు నిజముగఁ ♦ జెప్ప రేని.

వ॥ మిమ్మునందఱ వధించెద మని శ్రవణపుటకఠోరంబుగా భర్జించుటయు నది విని దివిజులు శోకాక్రాంతులై, 36

గీ॥ హా, మహాదేవ, శంకర♦యభ్రకేశ, శివ యుమానాథ మము నుపే♦క్షింపఁదగునె
త్రిపురసంహార మొనరించి♦తీవ్రమైన, గరళము హరించి మును మమ్ముఁ♦గావ లేదె.

వ॥ మఱియు గజాంధకాసురులను వధం బొనరించి మమ్ము రక్షింప లేదె; పూర్వంబు వెండియు మత్స్యకూర్మవరాహనృసింహవామనత్రివిక్రములం బరిమార్చి మీ

నంబు నేత్రంబు, కమఠంబు కర్కశాస్థియు, వరాహంబు దంష్ట్రియు, నృసింహ చర్మంబును, త్రివిక్రముని వెన్నెముకయుం గొని మమ్ము బ్రోచితివిగదా? మఱియు జలంధర పంచమేఘ్రిల సంహరించి సురలనెల్లర గరుణించుటయు మఱచితే? దుర్మార్గాసక్తచేతస్కులకు సన్మార్గప్రదర్శకుండవు; భ్రాంతులకు నజ్ఞాననివర్తకుండవు; భవదాజ్ఞాధిష్ఠితంబును సన్మత్కృతంబునైన కర్మంబున నిర్బాధ ననుభవించెద; మిప్పు డిద్దానవోపద్రవంబులు పరిహరింప నీకు భారంబా కో! నీవు జాగరూకుండవై సుప్తంబైన జగంబు రక్షింతువుగాదె! భయగ్రస్తులమైన మమ్ముం గటాక్షించుట కాలస్యం బేటికి యని బహువిధంబుల మొఱలిడుచు నాత్మగతంబున,

సీ॥ విభవంబు లెంతయు ♦ వీక్షించె విబుధేంద్రుం, డువిదతో నెచ్చోట ♦ నుండునొక్కొ
యిప్పుడు సురపురి ♦ యేరీతి నుండునో, యభ్రగజేంద్రమె♦ట్లయ్యెనొక్కొ
సర్వర్తువులను బు♦ష్పసమృద్ధిం బొలుపొందు, నందన మేగతి ♦ నొందెనొక్కొ
వైజయంతము కాంతి♦వాసి యెట్లయ్యెనో, యెంచ మాతలివిధ ♦ మెట్టులొక్కొ
గీ॥ అరయసుధర్మ మెబ్భంగి♦యయ్యెనొక్కొ, యెఱుంగునొకొ వజ్రమనగాసి♦యెఱిగెనేని
యరిగెనొకొ హరిబ్రహ్మాది♦సురలతోడ, బృథుతరం బగుకైలాస♦కుధరమునకు.

చ॥ అరిగి మహేశువాకిట స♦మంచితలీల వసించు నందితోం
గరము వచించెనో యచటం ♦ గష్ట మొగి న్వని యాతం డిందుశే
ఖరునకుం దెల్పెనో మఱియుం ♦ గన్నడం జేసెనొ లేక యెవ్విధిన్
బరంగెనొ యమ్మహాద్రిని సు♦పర్వవరేణ్యుం డెఱుంగ మక్కటా! 40

వ॥ ఇప్పాతకుండైన శూరపద్ముం డెప్పు డేమిసెప్పె నప్పు డప్పనియు దప్ప కేము సేయుచుండివను మానభంగం బొనర్పం దలంచుచుండు; మాచేయు దుష్కర్మం బేమి? పిపీలికాదిజంతువులకు సంరక్షకుండైన యీశ్వరుండు మమ్మేల రక్షింపం డని శోకపరవశులై నిద్రం జెందిన,

సీ॥ మార్తాండసంకాశ♦మణికిరీటము లొప్ప, భాసురషణ్ముఖా♦బ్జములు దనర,
ద్వాదశఘన బాహు♦దండముల్ జెలువొంద, పసిడి జన్నిదములు ♦ బ్రస్ఫురిలంగం
గనకమయంబైన ♦ కటిసూత్రముం జెలంగ, నురమున ముత్యంపు♦సరము లలర
సుకుమారరూపంబు ♦ మాపట్టు వేడుక, బర్హివాహనముపైం ♦ బరగ నెక్కి
గీ॥ భవతనయుండు జయంతాది♦దివిజగణము, స్వప్నములయందు నపుడు సా♦క్షాత్కరించి
చెవులం గడురసాయనములు ♦ చిలికినట్లు, నాదరోక్తుల నిట్లని ♦ యానతిచ్చె. 42

క॥ తొలంగుడు ఖేదము మనములం, గలుగును కుశలంబు మీకుం ♦ గ్రక్కున నింకన్
జెలువొందు విపుడు సురగిరి, బలరిపుండు సుఖాప్తి యాత్మ♦భామినితోడన్. 43

క॥ నామజుని శూరపద్ముని, సేనాసహితంబుగాంగం ♦ శీఘ్రం బాజిన్
నే నిక మద మణంగించెద, మీరు మదిలోనం జింత ♦ మామకకరుణన్. 44

వ॥ పూర్వప్రకారంబుల మిమ్ము మీపదంబుల నునిచెద; మదీయదూత మీకడ
కిప్పుడ రాగలం డని శరజన్ముం డెల్లసురలస్వప్నంబులఁ జెప్పి యారడించి యంత
ర్హితుం డగుటయు నంత జయంతాదిసురగణంబులు మేలుకని విస్మయం బంది
సంతోషభరితు లగుచు నిజస్వప్నంబు లన్యోన్యంబు నుడువుచుండ నచ్చోటికి
వీరబాహుం డరుదెంచి సురలచేత కృతవందనుండగుచు, 45

—* వీరబాహుండు బందితు లగు జయంతాదులకు ధైర్యముఁ జెప్పుట. *—

గీ॥ వివిధబాధల నొందెడు ♦ విబుధతతినిఁ, గరుణఁ గన్గొని వారల ♦ గాసిమాన్ప
దండకావలియున్నట్టి♦దనుజభటుల, మోహితులఁజేసి యిట్లను♦ముదముదనర

క॥ జయముగు జయంతనీకును, భయము మది న్మాను మింక ♦ బ్రహ్మాదులతో
రయమున నీతండ్రి శచీ,ప్రియుఁ డారజతాద్రి కరిగెఁ ♦ బృథుతరభక్తిన్. 47

వ॥ అందు మహేశ్వరునకుం బ్రణమిల్లి సంస్తుతు లొనర్చి శూరపద్మునివలని యుప
ద్రవంబులఁ విన్నవించిన, 48

క॥ ఆజగదీశుఁడు విని నగ,రాజసుతారమణియందు ♦ గత్కోవరదో
స్తేజం బణఁచు కుమారుని, రాజిల్లం గాంచి సంగ♦రంబున కనుపన్. 49

గీ॥ అక్కుమారుఁడు భుజశౌర్య ♦ మతిశయిల్ల, సకలనిర్జరసందోహ♦సహితుఁడగుచు
శాంతినగరంబునకు వచ్చి♦చక్కనన్ను, నిటకుఁబుత్తెంచె శూరుని♦వృత్తమరయ.

క॥ మీతండ్రి శునాశీరుఁడు, నాతో నిట్లని వచించె ♦ నాతి శచి మదిన్
భీతి దొలంగ సురాద్రిని, కేతనమై యున్న దనుచు ♦ గిరిధన్వి కృపన్. 51

వ॥ ఇంద్రుండు నిప్పుడు సుఖంబున నున్నవాఁడు వినుండు. 52

గీ॥ క్రౌంచతారకదుర్వార♦గర్వహరుఁడు, గుహుఁడుమత్స్వామిశీఘ్రంబ♦ క్రొవ్వణంచు
శూరపద్మాదిదనుజుల♦సొంపుమీఱ, పాలనముసేయు మిమ్ము కృ♦పానిరూఢి. 53

వ॥ మనంబున శోకింపవల దనిన నప్పలుకులు విని జయంతుండునునిఖిలదేవతలును
సంతోషించి నిజస్వప్నంబు లతనికిం దెల్పిన విని యానందంబున, 54

క॥ అట కదలి వీరబాహుఁడు, పటుతరగతిమీఱి యసుర♦పట్టణవీథిం
బటలిఁ గనుగొనుచుఁ జనె న, చ్చటమేల్కనె నంత దితిజ♦సందోహంబుల్. 55

వ॥ అట్లు చని క్రమంబున నతిమనోహరంబైన శూరపద్మభవనంబు సూక్ష్మరూపం
బునం జేరి యుగ్రమయూరాఖ్యు లగు ద్వారపాలకులకు, అనేకదైత్యభటు
లకు నగోచరుండై యరిగి లోపల నాస్థానమంటపంబు డాయంబోయి, 56

సీ॥ కర్ణకుండలరుచుల్ ♦ గండస్థలులు నిండ, మణిమయకోటీరఘృణులు వెలయ
స్మితచంద్రికావళు ♦ జెలువొంద మోమున, దివ్యాంబరము మేన ♦ దేజరిల్ల,

నలిన[illegible] త్రిపురాంతకా, సకలదానవభటో♦చ్చయము గొట్టుచ
[illegible] యుండ, [illegible] కేశములతో ♦ [illegible]
[illegible] సహస్రయోజనా♦యామ[illegible]
[illegible] ♦ [illegible], శరాశరమ్మని నిమె న♦న్వేరవహుడు. 57

[illegible] పాసి [illegible] నిలిపిన ♦ జను, లేకున్న
[illegible] హరహరా యని దలంచె నాత్మ ♦ ననుపమభక్తిన్. 58

వ॥ [illegible] నానారత్నవిచిత్రితంబును, [illegible]తంబు
ను, [illegible]బును, నగహాతోపమంబును, నిజప్రభాపటలనిరకిరణార
[illegible]బు నగు [illegible] జొనాకించిన దక్షిణంబున నిజస్వాహాకుంబు
తోడ [illegible] శరాశరమ్మనెదుట నధిరోహించి మహావృభావంబున
జూ[illegible] తమలోన, 59

ఉ॥ ఎవ్వ[illegible] యి[illegible] ♦ [illegible]చుక లేక మనంబులోనం బల్
[illegible] ♦ [illegible]బ్బున మోసముం జేసి వచ్చె తే
[illegible]జాతసంభవుడో ♦ యాహరియో త్రిపురాంతకుండో వీం
డివ్వ[illegible] ♦ [illegible]తమహోన్నతి నుండ నొప్పునే? 60

వ॥ అని[illegible]చింనుచుండ శరాశరమ్ముం డ [illegible]బాహుం కిట్లనియె. 61

ఉ॥ ఎవ్వం[illegible] సివ్వు? మఱి ♦ యిచ్చట రాంగత మేమి యిప్పు డీ
వెవ్వ[illegible] కోరి వెందు వసి♦యింతువు శాపురె యెంతు నేర్చితోం
యిప్పటి నిండ్రిజాలమును ♦ హేమమణీమయభద్రపీఠ మిం
[illegible] స్వ♦యింపంగ వచ్చె నె నాకుముందటన్. 62

వ॥ నీవిప్పుడు సాహసంబున ముక్తియుండకని నాహిమోపిల నలంకారంబుం జూపట్టి
సింహాసనం బధిరోహించితివి గావున, 63

క॥ శాగమ్మెఱ్ఱి [illegible] [illegible] ♦ బహుమతి, ప్రాణ
త్యాగము [illegible] భవ, [illegible] చెప్పు ♦ మనుము నతండున్. 64

వ॥ అప్పావవేందుని వచనంబులువిని విస్మయమానముఖాంబుజుం డగుచు నిట్లనియె.

క॥ వినుశరాశరమ్మ! చెప్పెద, మనమున మద [illegible] ♦ మనియెద వేనిన్
వనరుహసంభవలక్ష్మీ, వనితావల్లభులు దేవ♦వర్గముతోడన్. 66

వ॥ నీవలని యుపద్రవంబులు సహింప నోపక సకలాభయప్రదుండును, సర్వలో
కోపకారుండును, శాంతుండును, సకలపురుషార్థప్రదుండును, సాక్షాత్కైవల్య
దాయకుండు నగు కైలాసవాసునిం జేరి కృతప్రణాములై స్తుతించి వినయాన్వి
తులై యిట్లనిరి. 67

గీ॥ శివ! మహాదేవ! నిర్జరశ్రేణినెల్ల, శూరపద్ముండు బాధించు ♦ ఘోరముగను
త్రిదివధామంబు సర్వతతనయుండు, గాంచుము కుమారుని సుకుమారు ♦ గాంచవలెను.

వ॥ అనినఁ బరమేశ్వరుం డంగీకరించి దనుజకులవిదారకుండగు కుమారుని సన్నిధానంబు నం గాంచి యతనితో నిట్లనియె. 69

గీ॥ పుత్త్ర! దేవసేనాపతివై ♦ బొల్చు మిపుడు, గాంచి శీఘ్రమ నీవు సమస్త ♦ జనము నెల్ల
శూరపద్మాదిదానవ ♦ శూరతతుల, నాజిఁ బరిమార్చు నాయాజ్ఞ ♦ నవధరించి.

—* వీరబాహుండు కుమారస్వామియాజ్ఞ శూరునొద్దకు వచ్చుట *—

వ॥ అని యిట్లు జగత్పతి యగు నీశ్వరుం డానతిచ్చినఁ గుమారుండు క్షేత్రయాత్రోత్సుకుండై కదలి మార్గమధ్యంబున మహాదురితాత్ముం డగు క్రౌంచాసురుం దెగటార్చి భవత్సోదరుం డగు తారకుని వధించి విజయంబు జేకొని శాంతినగరంబున కరుదెంచి సకలసుపర్వులు గొల్వ నందు నివసించి యద్దేవవల్లభుండు దయాళుం డగుచు నీకడకు నన్నుఁ బుత్తెంచిన కజ్జంబు వినుము జయంతప్రముఖులగు దివిజుల విడిచి నీనుపురంబున సుఖంబుననుండు మట్లుకాక గర్వంబున క్రుద్ధుడవేని సంగరాంగణంబున సకలబంధుసహితంబుగ నిన్నుఁ బరిమార్తు; నీయర్థంబు నందు సంశయంబు వలదని యిట్లు నీకు బుద్ధిసెప్పుమనియె. 71

గీ॥ ఇవ్విధంబున నున్నది ♦ యీశ్వరాజ్ఞ, విబుధతతినెల్ల నోశూర ♦ విడువుమిపుడు
సుఖముగవసింపుమనుచువి ♦ స్ఫుటముగాఁగ, వీరబాహుండువచియించి ♦ యూరకుండె.

ఆ॥ శూరపద్ముఁ డంత ♦ వీరబాహుని గాంచి, కోపవీక్షణములు ♦ ఘూర్ణిలంగ
నుర్వి నాదుశౌర్య ♦ మొక్కింతయెఱుఁగఁడా, బాలకుండు ♦ విడునె బాల్యచేష్ట. 73

క॥ వినినప్పుడె తారకవధ, మును బహుకోపమున బాలు ♦ పొగరు నణాంపఁగ
మనమునఁ దలంచి పట్టణ,మును వెడలితి నంతలోన ♦ బోడమినలజ్జఁ. 74

వ॥ అజ్ఞుం డగు నర్భకుం బరిమార్ప నుచితంబుగాదని యుపేక్షించిన దోషంబువలన నింతకార్యంబు వుట్టె; నట్లేనియు నెల్లి మదీయం బగు నెల్లసేనలం బనిచి తదీయ దర్పం బణంగించెద నని గర్వోద్రేకంబున దానవేంద్రుండు వలికిన విని వీర బాహుండు క్రోధోజ్జ్వలితహృదయుం డగుచు నిట్లనియె. 75

క॥ అరివిపినదావపావకు, హరనందను మహిమ నాత్మ ♦ నరయక కుమతీ!
ధర నతని నర్భకుం డని, యురుతరదర్పమున బలుక ♦ నుచితమె నీకుఁ? 76

వ॥ వినుము పరమేశ్వరునకు స్కందాఖ్యయగు మూర్తి యతం డతనివలన బ్రహ్మాండంబు లుత్పన్నంబు లగు; నతనియందు లయంబు నొందు; నతని మహామహిమంగొని యాడ బ్రహ్మాదులకు నగోచరం బగు నిప్పుడే నతనిచే దౌత్యంబున నియుక్తుండనై చనుదెంచితిం గావున దురాత్ముండవగు నీ కవమానంబుఁ జేయక యూరకున్నవాఁడ నని పరుషవచనంబుల నవ్వీరబాహుండు భర్జించిన, 77

శా॥ శూరుం డంత సమర్థ మొప్ప దనుజానీకంబుఁ బ్రేరేపిఁగా
వా రంతే ద్విసహస్రబాహువులు ప్రావృట్ప్రవృత్తాంబువాహములన్
భూరిస్ఫూర్తిని రాలఁగా ... సహస్రస్థ త్ర
ఘోరాకారతఁ జుట్టి ... గోపము దీపింపఁగన్. 78

వ॥ అంత వీరబాహుండు దానవేంద్రసైన్యంబుఁ గనుంగొనుచుండ వారి నందఱ నజ్జరిల్లిఖ
రం బగు ... బుసం జుట్టి సిట్టుట్టు చనసిక ఖిట్టగా నేలంగొట్టి నిమిషమాత్రంబున
విగళితప్రాణులం జేసి యయ్యాస్థానమంటపంబు విడిచి వెడలెఁ దత్సింహాసనంబు
తిరోహితంబయ్యె నంత. 79

క॥ శూరుండు మఱియు శతముఖుఁ, నాహూతుఁగ నతనిమీఁద ♦ ననిచిన వాఁడున్
ఘోరములగు సేనలతోఁ, బోరికి రాఁజూచి వీర♦పుంగవుఁ డలుకన్. 80

వ॥ సారవంతంబు లగు సైన్యంబులకై వింశతిసహస్రకలశమండితంబగు గోపురంబు
పెకలించి యతివేగంబున నైచిన నతని సైన్యంబంతయు హతంబయ్యె; నంతశత
ముఖుండు నితాంతజనితామర్షుం డగుచు ననేకశరవర్షంబులు గురిసిన. 81

సీ॥ ఉరుబలుని వీరబాహుని♦మొనలు దాఁకి ♦ తచ్ఛరంబులుఁ జూర్ణమై♦ధరణివ్రాలె
పిండికొని వీరబాహుండు ♦ వేఱొకండు, గోపురంబును బెకలించి♦కోపమునను.

క॥ శతముఖుని మీఁద నైచిన, శతధా భిన్నం బౌనర్చె ♦ జయ్యన దానిన్
శతసాయకబృందంబుల, శతముఖుఁ డస్త్రశస్త్ర ♦ చతురుం డగుచున్. 83

వ॥ మఱియు శతముఖుండు కోపాటోపంబున వీరబాహునిపైఁ బ్రాసతోమరశక్తి
శూలాదిసకలాయుధంబులు బఱపిన నవియన్నియు వీరబాహుండు భగ్నంబు
గావించి మఱియు నతని ధనుష్పంచంబు ... నచరుండను మగుడికోపభీషణుండై
చలంబు రెట్టింప ద్విశతంబు లగు కరంబుల నతనిం బట్టుకొనఁ దలంచినం గనుంగొని
వీరబాహుండు లీలామాత్రంబున వానిం బడఁద్రోచి యొక్కపాదంబునఁ దద్వ
క్షస్థలంబు ద్రొక్కి రెండవపాదంబున శిరంబులన్నియు మత్తదంతావళంబు నారి
కేళంబులు దుల్పువిధంబునం బోలె నడమదంబుఁగావించె. 84

ఉ॥ శతముఖు విగ్రహం బంపి పటు♦సాహస మొప్పంగ వీరబాహుఁ డు
ద్భటముగ నున్న తాకృతియుఁ ♦ బూని పదంబున ధాత్రి వేగ ను
ద్ధతిగతిఁ దన్ని ... బగిలె ♦ ధారుణి యప్డు మహాజలౌఘము
ద్ధతమయి ముంచె నర్వములు ♦ దైత్యబలంబుల నాశమొందఁగన్. 85

వ॥ మఱియు బంచాశద్వాహినీసంఖ్య గల దనుజవరు లెదిర్చి నిశితశరపరంపరలు
వీరబాహునిపై గురిసిన నతని శరీరంబు రుధిరంబునందోఁగె నంత వీరబాహుండు
... గరచరణంబుల విసరి కరకుటసురులఁబాఱసమరి పరిసరం
బున నెసఁగు శకరసంరక్షకు లగు రక్షోవిసరంబులం దూలించి పంచోత్తరశత

యోజనవిశాలంబును, సహస్రయోజనోన్నతంబును, నియుతశాతకుంభకుంభసంభృతంబును, మనోహరంబు నైన యొక్కగోపురంబు పాణితలంబునం గిలించి శూరపద్ము నాస్థానమంటపంబుపై వైచినం దత్పతనంబున మంటపంబు శిథిలంబై నేలంగూలె నిట్లు తక్కినమంటపంబులును బ్రాకారవలభిగోపురాట్టాలకసౌధంబులును గండశైలస్తంభభూరుహంబులును బెరికి దనుజబలంబులంగూల్ప నలుగడలం బడవైచియు నట్టహాసం బొనర్చుచు నటించె; నప్పు డెందుం జూచిన గోపురంబులపయిం బడియు, ప్రాకారంబులమీద నొరిగియు, సౌధంబుల గెడపియు నాట్టాలకంబుల దొరంగియుం, గొందఱు ముక్తకేశాంబరులగుచు పలాయనంబు నొందిరంత. 86

సీ॥ మహిం దొరంగిన యాస్థాన♦మంటపమునుం, బట్టణక్షోభమును శూర♦పద్ముఁడరసి
పంచశతవక్త్రులు సహస్ర♦బాహులునగు, నసురవీరుల రావించి♦ యనియెనిట్లు.

కం॥ భటులారా! పొందు వేగను, పటుగతి నా వీరబాహు♦ బంధింపుఁడనన్
జటులమహాభుజబలులు, ద్భటవృత్తిన్ శూరుతోడఁ♦ బలికిరి వరుసన్. 88

గీ॥ నీకు చెప్పకపూర్వంబ♦ మేము వేల, సంఖ్యతో వాని బాధింప♦ శక్తిలేదె
యుష్మదాజ్ఞ నపేక్షించి♦ యుంట గాక, ననిన శూరుండు భటులకు♦ నాజ్ఞయొసఁగె.

వ॥ ఇట్లు శూరపద్ముచే ననుజ్ఞాతులై కదలి కదనంబునకు విదళితారాతిసమూహుం డగు వీరబాహుం జుట్టిముట్టి నిశితంబు లగు నిఖిలాయుధంబులు వఱపిన నవ్వీరాగ్రేసరుండు సరకుసేయక సవిధంబున నొకసమున్నతంబగు సాలవృక్షంబు బెరికి దాన నయ్యస్త్రంబులన్నియుం జూర్ణంబుఁ గావించి వారలనందఱ విగతజీవులం జేసె నంతఁ దూతముఖంబున దద్వృత్తాంతంబు విని కోపంబు దీపింప శూరపద్ముండు నిజాత్మజుం డగు వజ్రబాహుం బంచిన నతండు సకలదివ్యాభరణభూషితగాత్రుండును, గవచధనుస్తూణీరాద్యలంకృతుండును నగుచు దశసహస్రతురంగంబులు గట్టిన రథం బధిరోహించిన, 90

—* వీరబాహుండు వజ్రబాహ్వాది రక్కసుల నుక్కడంచుట *—

సీ॥ మహిమతో మంత్రికు♦మారులు సేనాధి, పకుమారులును వెంటఁ♦బలసి కొలువ
తగ వాహినీపంచ♦దశకముల్ మదసింధు,రంబులు నల్లన♦ రథము లలర
నెలమి సాహస్రవా♦హినుల లొప్పు మారుత, జవయుతహయములు♦సందడింప
ద్విసహస్రవాహిను♦లెసఁగుసైన్యంబులఁ, బటహకాహళమహా♦ర్భటులు మొరయ

గీ॥ జామరంబులు ధ్వజములు♦ఛత్రములును, దాల్చి పరిజనములు దండఁ♦దవరుచుండ
శపథమున వజ్రబాహుండు♦ సారె వెడలె, వీరబాహునిమీద దో♦ర్వీర్యమడర

గీ॥ అప్పుడాకస్మికంబుగా♦నవనియందు, బడిమె నుల్కానలంబులు♦భయదములుగఁ
గాకములుఁగూసెశుష్కవృ♦క్షములనిలిచి, వినఁబడియెశివారవములు♦వివిధముగను

వ॥ మఱియు రక్తమాల్యాంబరధారిణియు, రజస్వలయు, వివస్త్రయును, తైలా
ప్తశిరస్కురాలును, విచ్ఛిన్ననాసాబాహుపాదురాలును నెదురైన దుశ్శకునంబులు
గనుంగొనియు మనంబున శంకింపక నద్దానవాగ్రణి రణాంగణంబున వీరబాహుని
గదిసె నంత, 93

గీ॥ వీరబాహుండు శత్రుసైన్య♦వితతిఁ గాంచి, సైన్య మిది ద్రుంచి పోవుదు♦శరజుకడకు,
దుర్మద కరిగిన షణ్ముఖు♦మాత నేను, గా నటంచును శపథంబుఁ♦బూని పేర్చె. 94

వ॥ అయ్యమేయబలుండు సభంబున కెగసి మేఘగర్జనంబు లొనర్చిన, 95

క॥ విని తద్గర్జారవములు, ననయం బా వజ్రిబాహుఁ ♦ డాశ్చర్యమునన్
దనసారథి యగు విజయుం, గనుగొని యిది యేమియనుడు ♦ గడుసూతుండున్. 96

వ॥ తద్విధంబంతయుఁ దెలియఁ జెప్పిన నంత నద్దనుజుండు యుద్ధసన్నద్ధుం డయ్యె,
నట మున్ను సకలసైన్యంబులు శౌర్యంబులు మెరసి యనేకశరవర్షంబులు వీర
బాహుపయిం గురిసిన నిజకాయంబు రక్తసిక్తంబగుటకుఁ గోపోద్దీపితుండై వీర
బాహుం డసదృశబలుం డగుచు, ననేకు లగు రక్కసుల నొక్కపెట్టునం గేలం
గొని బ్రహ్మాండపర్యంతం బెగయవైచియుఁ, గొందఱఁ జరణంబులఁ గేలం
గీలించి బిఱబిఱం ద్రిప్పి నేలం బడిపియు, గొందఱం బట్టి దిక్కులం బాఱవైచియు,
గొందఱ కపోలతాడనంబుల హతులం జేసియుఁ, గొందఱ కేశపాశంబులఁ బట్టి
త్రిప్పి సముద్రంబుల నంతర్ద్వీపంబుల లోకాలోకంబులం బడఁ జిమ్మియుఁ, గొం
దఱ పాదహతులఁ గూల్చియుఁ, గొందఱ ముష్టియుద్ధంబున బడలువడ నడచియుఁ,
గొందఱఁ గరంబుల నొడిసిపట్టి కాళ్ళు వ్రేళ్లు చీల్చి లీలామాత్రంబున నింగికిఁ
బాఱవైచియుఁ, గొందఱ ముష్టిఘాతంబుల నుదరంబులు శిరంబులు బదంబులు
వ్రక్కలుఁ జేసియుఁ, గొందఱ నురస్థలంబుల నొక్కపాదంబునం దన్నిపట్టి యొండు
పాదంబున నుత్తమాంగంబులు నలినలిఁ జేసియుఁ, గొందఱఁ గరంబులు నులి
మియుఁ, గొందఱఁ బదంబులం బట్టి యూర్ధ్వంబున కెగుర వైచియు, వారలు మగుడ
ధరణిం బడునంతలోన నద్దనుజుల వేతె గొందఱఁ బట్టి వారిని లక్ష్యముగాఁ
జూచి వైచియు నివ్విధంబున నఖిలదానవులఁ బరిమార్చి తపివి చనక నొక్క
పటంబుఁ బెరికి సేనాపతికుమారులం జదియఁ గొట్టి విగతప్రాణులం జేసె నంత.

గీ॥ వజ్రిబాహుఁ డమర్షంబు ♦ వర్ధిలంగ, నారిఁ గూరిచి ధనువున ♦ నారసములు
బహువహస్రంబులు దతి♦బరపనవియు, వీరబాహుండు ద్రుంచె ♦ దోర్వీర్య మెసఁగ.

వ॥ మఱియు నయ్యసుర ఘోరనారాచంబు లెన్నియుం బరపిన నవియన్నియు
వీరబాహుండు ముసలంబున విదళితంబులు గావించె; వెండియు నద్దానవుండు
బాణసహస్రంబులు వర్షించిన నవ్వీరుం డయ్యంబకంబులు కరంబునం గొని
తునియలు జేసె. 99

గీ॥ వజ్రబాహుండు మఱియును♦వాఁడిశరము, లతనిశిరమున నురమున ♦ నంఘ్రులందు
నుదుట బాహుల జానుల♦నుదరమునను, వేలసంఖ్యలు నాటించె♦విజయమెసఁగ.

వ॥ ఇట్లు నాటించిన వీరబాహుండు నించుకతడవు మూర్ఛితుండై యంతటఁ దెలివి నొంది రోషం బగ్గలంబుగా నత్యంతసుందరం బగు తదీయస్యందనంబు నిజపదాఘాతంబున నూరువ్రయ్యలు జేసె; నిట్లు రథంబు విదళితంబగుటయు, వజ్రబాహుండు వేఱొక్క తేరెక్కి యుక్కు మిగుల బాణసహస్రంబులు లలాటంబునం బ్రయోగించిన వీరబాహుం డవియన్నియుఁ గరంబునఁ దట్టియు, దనుజులతోడ గూడఁ దద్రథంబు లక్షయోజనపర్యంతంబు నూర్ధ్వంబున కెగయఁ జిమ్మిన శతాంగంబు విశీర్ణాంగంబై ధరాతలంబునం బడియె; నట్లు వజ్రబాహుండు నరదంబు తోడఁగూలియు బాలివోని ధైర్యంబున లేచి రోషభీషణుండగుచు, మహోన్నతం బగు చాపంబుఁ గీలించి యుద్ధసన్నద్ధుండైన, 101

ఆ॥ వానిధనువుఁ ద్రుంపఁ ♦ వడి వీరబాహుండు, ఖడ్గ మసురుఁ డంత ♦ కరముఁ బూని
కోపమడర నెగయ ♦ గొబ్బున వీరుండు, ఖడ్గముష్టితోడఁ ♦ గరము దునిమె. 102

వ॥ ఇట్లువిదళితకరుండై వజ్రబాహుండు గదాదండంబు వేఱొకకేలంగొని వీరబాహు పయిం ద్రిప్పివైచిన, 103

క॥ కరవాలంబునఁ దద్గద, పరిభూతమొనర్చి వీర♦బాహుఁడు కడిమిన్
బరిమార్చె వజ్రబాహుని, శిరములు నిశితాసిధార ♦ శీఘ్రంబాజిన్. 104

వ॥ ఇవ్విధంబున నిఖిలదానవసైన్యంబుల సంగరాంగణంబునం బొరిగొని మహావిజయలక్ష్మీవిరాజమానభుజుం డగుచు నిరతిశయకుతూహలంబున నిజస్వామి సన్నిధి కరుదేర దలంచె; నంత నాదిత్యుం డస్తమించె. 105

క॥ స్కందుని మహిమలు పలుమఱు, నిందించుటకున్ ఫలంబుఁ ♦ నేఁడు నిజముగాఁ
బొందెను శూరుం డని ముద, మందుచు మది వీరబాహుఁ ♦ డరిగె జయమునన్.

వ॥ ఇట్లరిగి నిరర్గళపరాక్రమధుర్యుం డగు నవ్వీరబాహుండు మార్గంబున నద్భుతంబులఁ గనుంగొనుచుఁ, బరిఘోల్లంఘనంబుఁ జేసి నిమిషమాత్రంబున లంకాపురంబు సేరిన, 107

గీ॥ అచట వ్యాళీముఖుండు త♦దాగమంబు, శీఘ్రముగ నెఱిఁగి సహస్ర♦శిరములలర
భాసురంబుగ ద్విసహస్ర♦బాహులొప్పఁ, దత్కృతంబైనవృత్తవి♦ధంబుఁ దలచి.

క॥ ఉరురోషంబున సేనా, పరివృతుఁడై యెదిరి వీర♦బాహునితోడన్
వరశౌర్యుఁడు వ్యాళీకం, ధరుఁ డిట్లనియె న్నితాంత♦దర్పం బెసఁగన్. 109

చ॥ నిలునిలు మోరి మెచ్చుటికి ♦ నీ విఁకఁ బోయెదు మున్ను మత్సుతుం
గలన వధించి తీ వటులఁ ♦ గాన మదం బుడుగన్ భవద్భుజా

బల మణఁగింతు నే నిపుడు ♦ భండనమందున మత్పరాక్రమో
జ్జ్వలతనుఁ జూడు మంచు ననివారణనిష్ఠురభాష లాడినన్. 110

వ॥ వీరబాహుండు జిఱునగవు నగుచు నద్దానవున కిట్లనియె; సహస్రముఖంబులు ద్విసహస్రకరంబులునుం గల మహాభయంకరుండ వీవు; నే నేకశిరస్కుండను; సంగరాంగణంబున నీవలసినది చేయు; మనునంతలోన వ్యాఘ్రముఖుసైన్యంబు బురక్షణించి, యిరుదెసలఁ గప్పి యబ్బలుమగనిమీఁద నిశితశరపరంపరలు గురిసిన,

గీ॥ వీరబాహుండు ఖడ్గంబు ♦ వేగఁ బూని, యవియు నన్నియు విదళించె ♦ నాక్షణంబ
యంత వ్యాఘ్రముఖుండుసహ ♦ స్ర బాహు, వులనడఁ చెందద్భుజాంతర ♦ మలఘుపటిమ.

గీ॥ ఆమహాసురు బాహుసహ ♦ స్రమఘము, వీరబాహుండు నిశితాసి ♦ ధారఁ దునిమె
మఱియు నితరకరంబుల ♦ మనుజభోజి, కుపితుండై పర్వతంబులు ♦ గొనియెయమున.

గీ॥ వీరబాహుని మీఁదను ♦ వేగ వైవ, నవియుఁ జూర్ణంబులై రాలె ♦ నతనిదాఁకి
యంత నాదైత్యునితరబా ♦ హాసహస్ర, మద్భుతంబుగఁ దునుమాడె ♦ నలఘుపటిమ.

వ॥ ఇట్లు కరంబు లన్నియు విదళితంబులైన నయ్యసురుండు కోపవిహ్వలుండగుచు తుండాసహస్రంబున మగుడి బంధింపం దొడఁగిన, వీరబాహుం డనివార్యశౌర్యంబునఁ దత్తుండాసహస్రంబును గరవాలంబునం దునుమాడి సంగరాంగణంబు నెల్లెడ నరపె. 115

క॥ దానవసంఘము నీగతి, మానితశౌర్యుండు సమర ♦ మండలి విగత
ప్రాణులఁ జేసి పయోనిధి, మానుగ లంఘించి గంధ ♦ మాదన నగమున్. 116

—*వీరబాహుండు కుమారస్వామికిఁ దానుచేసిన వృత్తాంతము చెప్పుట*—

గీ॥ చేర యవ్వీరబాహుండు ♦ శీఘ్రమంత, పూర్వరూపంబునను శాంతి ♦ పురమునకును
వచ్చి రవ్వీరుఁ గనుఁగొన ♦ వనజభవుఁడు, హరియు వజ్రియు నాదిగా ♦ నఖిలసురలు.

వ॥ మఱియు నష్టాధిక లక్షగణవర్యులును బ్రహృష్టాంతరంగులగుచుం బ్రణామస్తోత్రంబుల నతనికిఁ బ్రియంబొనర్చుచుఁ గృతాంజలులై రయ్యవసరంబున వీరబాహుండు వారల నాలింగనసంభాషణంబుల నాదరించుచు వారలకుఁ దద్వృత్తాంతంబంతయు విశేషించి యెఱింగించి సకలబృందారకసమేతుం డగుచు నిందుశేఖరనందను మందిరంబునకుం జని, 118

క॥ సురసేనాపతుఁ డగుహరు, చరణాంబుజయుగళమునకు ♦ సాష్టాంగనతు
ల్విరచించి నుతిశతంబుల, గరము నుతియించె స్వస్తి ♦ కారుం డగుచున్. 119

వ॥ నిజస్వామిచేఁ గృతార్థుండై.

గీ॥ వీరబాహుండు గుహునకు ♦ వినయ మొప్ప, దనుజవృత్తాంతమంతయుఁ ♦ దగవచించె
దేవ! మీరానతిచ్చిన ♦ తెఱఁగు శూర, పద్ముతోడను జెప్పితి ♦ బహువిధముల.

క॥ వినఁబడెమ్యొ యించుకేనియు, దనుజుఁడు నీయాజ్ఞ మీఱఁ ♦ దనయయు శక్తిగా
గను సేనలఁ బురికొల్పెను, దనపై నిశితాస్త్రశస్త్ర ♦ తతులు గురియఁగన్. 122

క॥ నీకరుణవలన దనుజా,నీకంబును మసిమి యాజి ♦ నిర్జితులమహామ్
నీకడకుఁ జేరఁగంటిని, ప్రాకటగుణరత్నహార! ♦ భక్తకుమారా! 123

వ॥ అని పల్కి వినయనమ్రుండై దండ నిలిచిన వీరబాహుం గనుంగొని షణ్ముఖుం
డిట్లనియె. 124

క॥ మాకొఱకు గాసిఁ బొందితి, నీకంటెను స్వామికార్య♦నిపుణుఁడు గలఁడే
లోకంబున నని యంతట, లోకేశ రమేశ దివిజ♦లోకేశ్వరులన్. 125

వ॥ మఱియు నెల్లదివిజులం గనుంగొని దేవసేనావిభుం డిట్లనియె. 126

క॥ అంగీకరింపఁడయ్యె న, భంగమదోన్నతిని శూర♦పద్ముఁడు మత్సూ
క్తిం గరుణింప నిఁ కేటికి, సంగరమున నేన బాహు♦శౌర్య మొసంగన్. 127

వ॥ మీ రందఱుఁ గన్గొనుచుండ భ్రాతృ పుత్త్ర మిత్త్ర బాంధవసమేతంబుగా
శూరపద్ముని జంపి పరిమార్చెద నని శపథంబు పలికిన సుబ్రహ్మణ్యుని వచనం
బులు విని హరిబ్రహ్మాదిసకలదివిజులు సంతోషభరితాంతరంగు లైరి. 128

గీ॥ నిఖిలదానవవిధ్వంస♦నిపుణుఁడైన, వీరబాహునిచరితంబు ♦ వీను లలర
విని మహీసురపుంగవుల్ ♦ విస్మయంబు, నొంది రాత్మను నిర్భరా♦నందములగుచు.

వ॥ మఱియు సూతుండు శౌనకాదిమహామునులం జూచి కర్ణరసాయనంబుగ నింక
చెప్పెద సావధానంబుగ వినుం డని యిట్లనియె. 130

క॥ అంతట శూరుఁడు పుత్త్రుని, యంతిమదశ నాలకించి ♦ యసురావళిచే
సంతాప మొందె నలినిభ, కుంతల యగునట్టి పద్మ♦కోమలతోడన్. 131

వ॥ ఇవ్విధంబున పుత్త్రవియోగసంజాయమానవేదనాదోదూయమానమానసుం
డగు శూరపద్మునకు మంత్రివర్యుం డగు ధర్మకోపుం డత్యంతసాంత్వవచనంబుల
నూరడింపుచు నిట్లనియె. 132

క॥ అతులైశ్వర్యయశోధృత, మతిశాలివి శౌర్యనిధివి ♦ మహనీయజయా
న్వితుఁడ వురుతంత్రవిదుఁడవు, క్షితి నజ్ఞుడువోలె నేల ♦ ఖేదం బొందన్? 133

క॥ నీ విట్లు శోక మొందిన, నీవేల్పులు నిన్నుఁ జూచి ♦ యిప్పుడు నగరే?
కావున శోకము విడువుము, భావంబున దూతసేయు ♦ పని కింతేలా? 134

క॥ వరశౌర్య! నీకుమారున, కరయఁగ నాయుష్య మల్ప♦మగుఁ గాకున్నన్
దురమునను దూతచే న,య్యరివీరమదాపహారి ♦ హతుఁ డెట్టు లగున్. 135

వ॥ అని యిట్లు మంత్రిచేత బోధితుండై దానవేంద్రుండు పార్శ్వవర్తులగు దనుజులం
గని యద్దూత యిప్పు డున్నవాఁడో చనియెనో తెలియుం డనిన వారందఱు

నసురులకుఁ బరాభవంబు గావించి దూత పోయిన తెఱం గతనికి విన్నవించిన,

గీ॥ అంత నబ్జజుఁ డోడితే ♦ నసురవరుఁడు, దూత నసిపిన నతఁడు దో♦త్తోడ నరిగి
స్కందుసన్నిధి నుండెడు ♦ కమలభవుని, విబుధులను గాంచి వెసవచ్చి ♦ విన్నవించె.

క॥ శూరుఁడు విని తద్వార్తయు, వారిజగర్భాదిదివిజ ♦ వర్గము నెల్లన్
సారెకు మదిఁ గోపించి యు,వారణ నన్యాండవిభుని ♦ వనరుహగర్భున్. 138

గీ॥ దూతముఖమున రావించి ♦ ప్రీతిఁ జేసి, పట్టణంబును బూర్వంబు ♦ పగిది మెఱయ
శీఘ్రమ రచింపు మనపుడు ♦ చెలువెసంగ, నతఁడు నిర్మించి మునుపటి ♦ యట్ల పురిని.

గీ॥ ఆత్మసన్నిధి నిరుదేర ♦ నతని బనిచె, బహుమతి యొనర్చి శూరుఁడు ♦ భటులతోడ
దండమున కంతవార ల ♦ జాండమునకు, నవల నలువ వీడ్కొనివచ్చి ♦ రాక్షసుండు. 140

వ॥ అంత మున్ను బనిచినదూత లరుదెంచి రత్నసింహాసనారూఢుండైన శూరపద్మునిం
గని కరంబులు మొగిడ్చి వినయావనతు లగుచు నిట్లనిరి. 141

గీ॥ దేవ! మీయాజ్ఞ నటఁ బోయి ♦ తెలిసి సకల,మిపుడు వచ్చితి మెంతయు ♦ నీశసుతుఁడు
శాంతినగరంబున వసించి ♦ సకలభూత,వితతిద్విసహస్రవాహినుల్ ♦ వేడ్కఁ గొలువ.

వ॥ మఱియు మహాబలు లగు సేనాపతు లష్టోత్తరశతంబును, నమేయపరాక్రము
లగు నవసంఖ్యాధికలక్షవీరవరులును బరిచర్యాపరులై హరిబ్రహ్మాదిసురలు
పరివేష్టించియుండు రమ్మహామహు సన్నిధానంబున, 143

గీ॥ సాహసమెసంగ సంగర ♦ స్థలమునందు, తారకుని ద్రుంచి నీదువ ♦ ర్తనము నరయ
వీరబాహుని నమ్మహా ♦ విభుఁడు బనుప, నతఁడు సనుదెంచి యిచ్చట ♦ కతులమహిమ.

వ॥ నిశ్శంకుం డగుచు బహుపరాక్రమంబున మెరసి లంకాపురాధిపతి యగు వ్యాళి
ముఖుని కృతాంతపురాభిముఖునిం గావించి యక్షయబలు లగు రాక్షసుల ననే
కులం బొరిఁ గొని సుందరంబైన యప్పురంబంతయు నిర్మూలంబు సేసి మేటివీరుం
డగు వజ్రబాహునిం గీటణంగించి భవదీయబలాబలంబు లరసి చయ్యన మరలి
యతని సన్నిధిం జేరి యిచటివృత్తాంతం బంతయు విన్నవించిన, 145

క॥ హరసూనుఁ డమర్షంబున, హరిముఖ్యసుపర్వగణము ♦ నారసి శూరుం
బరిమార్తు తేపి యనపుడు, సురతర కౌతూహలంబు ♦ నొందిరి దివిజుల్. 146

—* శూరుఁడు పుత్రులతోఁ గుమారస్వామిని జయించువిధ మాలోచించుట *—

వ॥ అని యివ్విధంబున దూతలు పలుకుటయుఁ జెవులకు ములుకు లగుచు, నులికిపడి
శూరపద్ముండు నిజకుమారవర్గంబును సోదరుం డగు సింహవక్త్రుని, సకలసేనాధి
పులను, మంత్రకోవిదులైన మంత్రివరులను, మర్మజ్ఞులను రావించి విచారపరుం
డగుచు వారల కిట్లనియె.

గీ॥ వింటివే యిప్పు డీవార్త ♦ విధిహరిముఖ,దివిజసందోహములు మహేం♦ద్రుం జేరి
శూరపద్ముండు వేధించు♦నారెమమ్ముఁ,గ్రోవుమనుచును బహుభయం♦బునను వేడ.

వ॥ అప్పరమేశ్వరుండు ప్రసన్నుండై నిలింపులవచనంబు లాలించి కుమారుం గాంచి సేనాసమేతంబుగా నబ్బాలునిం బంచిన నతండు చనుదెంచి శాంతినగరంబునకు హరిబ్రహ్మాదిదేవగణసహితుండై మనతోడ జేపె యుద్ధంబుసేయ నిశ్చయించి సన్నద్ధుండై యున్నవాఁ డని పల్కి వెండియు నిట్లనియె. 149

కం॥ తారకుని దునిమినప్పుడ, వారింపనె వానిమదము ♦ వసుధ శిశువుతో
శూరుఁడు సరిపోరెను నా,సారె నపయశంబుఁ బొందఁ♦జాలక యుంటిన్. 150

వ॥ ఇతఃపరం బెద్ది కార్యంబు చెప్పుం డనిన శూరపద్మునకు మయూరుం డిట్లనియె.

కం॥ తారకనిహంత నాతని, నీకీర్తిన్ బాలుఁ డంచు ♦ నెంచఁగ నగునే?
ఘోరాజి వజ్రబాహుని,దారుని మది దూత యనుచు ♦ దలఁపఁగ నగునే. 152

కం॥ బలమంతయు హతమయ్యెను, దలఁపవు తన్మహిమ యిదియుఁ♦దగునే నీకుం
బలుమాట లేల నిఁక నీ, తలపెట్లను నట్ల నడుపు ♦ దానవనాథా! 153

వ॥ అని పలికి యతం డూరకుండె;నంత దుర్గుణుం డిట్లనియె. 154

కం॥ బాలుని భూతగణంబుల, దూలింపఁగ నీకుఁ దగదు ♦ దోర్బలమెసఁగన్
బాలుని గర్వ మణంపఁగ, నాలమునకు సైన్యపతుల ♦ ననుపు మహేశా! 155

వ॥ అనిన యతనివాక్యంబులు విని యనంతరంబ ధర్మకోపుం డిట్లనియె. 156

కం॥ దానవనాథ! భవత్సుతు,లైన హిరణ్యాగ్నివక్త్రు ♦ లయ్యిరువురిలో
మానుగ నొక్కఁడ చాలఁడె, వానిం గూల్చుటకు నాహ♦వంబునఁ గడిమిన్.

కం॥ బాలుఁడు గావునఁ దారకుఁ, డాలంబున నతనిచేత ♦ నపహతుఁ డయ్యెం
జాలక పరిత్యక్తాస్త్రవిధా,నాలోచనకలన దాన♦వాన్వయతిలకా! 158

వ॥ మఱియుం గ్రౌంచుం డగస్త్యశాపంబువలన విదళితుం డయ్యె; వజ్రబాహుండును సంగరంబున సాధనంబులైన రథశరాసనాదు లేమరి దూతచేత వృథా నిహతుం డయ్యె; దీన నేమి కొఱంత యగు; సత్వరంబుగ హరిబ్రహ్మాదినిఖిలదేవ సైన్యంబులతోడ నబ్బాలు జయించుటకు మనదెసలంగల సేనాధిపతులఁ బనుపనగునని పల్కి యూరకుండె; నయ్యవసరంబునఁ గాలజిత్తుఁ డిట్లనియె. 159

కం॥ హరివిధిపురందరాదుల, సురలను బూర్వంబు గెలిచి ♦ శుంభత్ప్రౌఢిం
బరగిన నీ కిపు డేటికి, కరము విచారంబు వైరి♦గంధేభహరీ! 160

వ॥ అక్కుమారునిమీఁద సైన్యంబుల బనుపు మొండె, కాదేని నన్నుఁబనుపు; మిప్పు డేను గదలి నీమనంబునకు సంతసంబుగ నఖర్వగర్వధూర్వహుం డగు నయ్యర్భకుని దర్పం బణంచెద; నని పలుకు నెడ శౌర్యప్రచండుం డనువాఁ డసురులంగూర్చి యిట్లనియె. 161

క॥ డింభకునొక్కని సంగర, కుంభిని భూతములతోడఁ ♦ గూల్చుటకై చిం
తాంభోధి మునుఁగ నగునే, గంభీరత మాని దనుజ♦గణవరులారా! 162

వ॥ అంత నతండు శూరుం గని యిట్లనియె. 163

గీ॥ అతనికి సహాయమైవచ్చు ♦ నఖిలభూత,గణములజయించి♦యర్భకుఁగడిమిమెఱయ
నేనుదోతెంతు నీదుస♦న్నిధికినిపుడు,ననుమతినొసంగుదనుజేంద్ర♦యనుచుబలికె.

వ॥ అంత నలుండు చండుండు చెప్పిన విధంబున నిట్లనియె. 165

ఆ॥వె॥ చింతసేయఁజనునె ♦ యెంతయు నీమది, నర్భకునకు నిట్లు ♦ నసురవర్య!
యిమ్ము నా కనుజ్ఞ ♦ నిల భూతతతిఁగూల్చి, బాలుఁబట్టితెత్తు ♦ ప్రౌఢిమెఱయ.

వ॥ అంత సింహుం డనువాఁ డిట్లనియె. 167

క॥ సురపతికి సహాయుండై, యరుదెంచిన బాలు నతని ♦ యాహవకేళిన్
సురుచిరభుజప్రతాప,స్ఫురణం గెల్చుటకు చింతఁ♦ బొందఁగ నేలా? 168

ఆ॥ కమలజాండములను ♦ గల యోధులందఱు, నతని కొగి సహాయు♦లైననేమి
వానిగర్వమెల్ల ♦ వారించి వెస బాలు, గెలిచివత్తు నాకు ♦ సెలవొసంగు. 169

వ॥ అని యివ్విధంబున మంత్రులు, సేనాధిపతులును, బలికిన విని యనంతరంబ
భానుకోపుం డిట్లనియె. 170

తే॥గీ॥ తారకక్రౌంచు లనుమహో♦దారబలుల, నాజిఁగూల్చినయపుడు♦నన్నువవైరి
బాలు దూతను దొడ్డగఁ♦ బ్రస్తుతించె, దేల భవదీయబలముల ♦ నెఱుఁగ కకట.

వ॥ బహూక్తు లింకేటికతని జయించుటకు నా కనుజ్ఞ నొసంగు మనిన నంత హిర
ణ్యుం డిట్లనియె. 172

క॥ బాలునిదర్ప మణంపఁగఁ, జాలవిచారమును బొందఁ ♦ జనునే యోహో
యీలా గైనను నగరే, వాలాయము జనులు దైత్య♦వంశాధీశా! 173

తే॥గీ॥ భానుకోపుని బనుపుము ♦ బాలుమీఁద, నతనిబంపిన జయమగు ♦ నట్లుగాక
నన్నుబొమ్మన్నఁబోయి సై♦న్యములతోడ, నర్భకుని నాజి నిర్జించి♦యరుగుదెంతు.

వ॥ అంత నగ్నిముఖుండు జనకుం గనుంగొని యిట్లనియె. 175

ఆ॥వె॥ తండ్రి వినుము నీదు♦తమ్ముని దారకు, నర్భకుండు దునిమె ♦ నాజిలోన,
వానిదూత వచ్చి ♦ వడి నస్మదనుజుని, వజ్రబాహుఁ దునిమి♦వైచెఁ గడిమి. 176

వ॥ తద్గర్వం బే నెట్లు సహింపఁజాలువాఁడ నా కనుజ్ఞనొసంగుము; త్రికరణంబుగా
సైన్యంబులతోడ వానిం బరిమార్చి కాని నీసముఖంబున కెట్లు రానేర్తు? మున్ను
మహాపరాక్రమసంపన్నుండనై బలిసద్మనివాసుల జయించుట నీ వెఱుంగవే!
బ్రహ్మదత్తంబులగు కవచకార్ముకనానాదివ్యాయుధంబులు నాకుం గలవుగావున
నన్ను రణంబునకు నియోగింపనగునని పలికె; నిత్తెఱంగున నందఱుఁ బలుకు నవ

సరంబున సర్వాధ్యక్షవిముఁడగు సింహవక్త్రుండు వారలనందఱి నివారించి శూరపద్ము నిం జూచి తథ్యంబులైన వాక్యంబుల నిట్లనియె. 177

—* సింహవక్త్రుఁ డన్న యగు శూరపద్మునకు నీతిఁ జెప్పుట *—

క॥ బాలేందుమౌళితనయున్, లీలామహిమాఢ్య బాహు♦లేయుఁ ద్రిలోకీ
పాలకు దానవనాయక!, బాలుం డని మదినిఁ దలపఁ ♦ బాడియె నీకున్. 178

క॥ వర మొసఁగె నీకు నెవ్వఁడు, పరికింప నతండ కాదె ♦ బాలుం డితఁడున్
బరగు దదాజ్ఞను జగముల, కరయఁగ నుత్పత్తిలయము ♦ లనవరతంబున్. 179

క॥ విశ్వేశుఁ డతఁ డొసంగిన, యైశ్వర్యం బనుభవించి ♦ యతిగర్వమునన్
విశ్వమున నూరకుండక, శశ్వద్బాధలను బెట్టఁ ♦ జనునే సురలన్. 180

వ॥ నీవు బ్రహ్మేంద్రాదుల బాధించుటయు నింద్రతనయు జెఱనిడి విడువకుండుటయు నివిమొదలైన వృత్తాంతంబులు విని భగవంతుండగు శంభుసంభవుండు దేవతల యందు దయాళుండగుచు మనల జయించుటకు శాంతిపురంబును జేరి యిచటికి నందికేశ్వరగణంబులలోన వరిష్ఠుండైన యమ్మహాబలునిఁ బనిచిన నతనియందు దూతబుద్ధిం జేసి తన్మహామహిమం బెఱుంగవైతి. మఱియు నీ కీశ్వరుం డష్టోత్తరశత మహాయుగంబు లాయు వొసంగె నదియు సన్నిహితంబయ్యె; శక్త్యాయుధంబున మరణం బొసంగె నదిగావున శక్తిధరుండై సుకుమారుం డగు కుమారుండు ననుదెంచె నిటు ఘటనాఘటనసమర్థుండైన మహాదేవుమాయ నీ వెఱుంగవైతి, వేతాదృశబుద్ధి నీ కేల ప్రబలంబయ్యె; వివేక విశారదుండవై. 181

క॥ బందీగృహసంస్థితు లగు, బృందారకవరుల విడిచి ♦ ప్రియ మొప్పఁగ న
య్యిందుకళాధరసుతునకు, వందన మొనరించి యతని♦వచనమువలనన్. 182

ఆ॥ వె॥ నిర్భయుండవగుచు ♦ నిఖిలభోగంబులు, బొందియుండు మాత్మ♦పురమునందు
పుత్రమిత్రబంధు♦పోషణపరుఁడవై, దానవేంద్ర! మేరు♦ధైర్యసాంద్ర! 183

వ॥ అని యథార్థంబుగా సింహవక్త్రుం డాడిన వచనంబులు విని దోషాచరేంద్రుండు రోషఘూర్ణితరక్తలోచనుండును, విస్ఫురద్దశనవసనభాసమానుండును, స్రవత్స్వేదకణసంవృతగాత్రుండును నగుచు నిట్లనియె. 184

క॥ భ్రాంతుఁడ! యేమి వచించెదొ, కింతయు మది లజ్జఁ దొలఁగి ♦ యెదుటను నీ వ
త్యంతము భూతముల శిశు, న్వింతగఁ బొగడెదవు వంది♦విధమున నాతోన్. 185

క॥ బాలునకు మ్రొక్కుమనియెదు, నీలక్షణమెల్లఁ దెలిసె ♦ నిలువుము కుమతీ!
నాలావుబలము దొలఁగెనె, నీలగళుం డొసఁగు వరము ♦ నీ వెఱుఁగవొకో. 186

క॥ చను మెందైనను నాయొ, ద్దను నీ వుండంగవలదు ♦ తద్దయు ననుఁడున్
విని శూరుని కఠినోక్తుల, ననుజుఁడు సింహాస్యుఁ డప్పు ♦ డతిఖిన్నుండై. 187

క॥ ఏ నెంత హితము సెప్పిన, వీనులఁ జేర్పం డితండు ♦ విపరీతముగా
మానసమునఁ దలపోయును, మానుగఁ దదభీష్టసరణి ♦ మఱి బలుకందగున్. 188

వ॥ అని నిశ్చయించి యతం డిట్లనియె. 189

క॥ నానాదివ్యాయుధములు, దానవవర! నాకు గలవు ♦ తథ్యంబుగ నీ
వానతి యిచ్చిన నీక్షణ, మేనుం భూతములతోడ ♦ నీశుకుమారున్. 190

వ॥ ఆహవంబున నిహతుంజేసి భవత్సన్నిధి కరుదెంచెద నని పలికి సింహాముఖుండు
సమరసంభ్రమవిజృంభితభయంకరాకారుం డయ్యె నంత. 191

క॥ శూరుఁడు విని సింహాస్యున, మీఱితముఁ బ్రసన్నబుద్ధి ♦ నెంతయు ముద మిం
పారఁగ ననుజునితోడను, సారతరోక్తులను బలికె ♦ సభలో నెలమిన్. 192

క॥ నాధైర్యము నాబలమును, శోధింపఁ దలంచి యనిన ♦ సూక్తు లివి వృథా
క్రోధముఁ జేసితి నీపై, సాధుతరం బగును నీకు ♦ చరితము జగతిన్. 193

క॥ బాలకుని కొఱకు నిత్తరి, నాలంబున కరుగ నీకు ♦ నర్హంబగునే?
బాలుం డిట వచ్చినచో, నాలాగునె నిన్నుఁ బిలుతు ♦ నతని జయింపన్. 194

వ॥ కావున నిప్పుడు గృహంబున కరుగు మని తమ్ముని వీడ్కొలిపి యచ్చటనుండు
నందఱినిఁ బనిచి శూరపద్ముం డంతఃపురంబునకుం జనియె; నంత నారాత్రి
చనిన మఱునాఁడు. 195

—* కుమారస్వామి శూరునిజయింప జైత్రయాత్రకు వెడలుట *—

మ॥ చెలువుౝ మీఱ సుమాకుమారుఁడు మణీ♦సింహాసనాసీనుఁడై
జలజాతోద్భవమాధవాదిదివిష♦త్సంఘంబు సేవింపఁగా
వలర న్వీరగణంబుమ్రోల నవసం♦ఖ్యాధిక్యలక్షోన్నతిం
గొలువై వేడుక వీరబాహుసమరో♦గ్రుం గాంచి భవ్యంబుగన్. 196

ఆ॥ వె॥ రథముఁ దెమ్ము వేగ♦రణమున కరుగఁగ,వలయు ననుఁడు స్వామి♦వచనమపుడు
వేడ్క నాలకించి♦వీరబాహుఁడు సెప్పెఁ, బవనుతోడ నతఁడు♦పటిమ మెఱయ. 197

వ॥ సత్వరంబుగఁ జని నానారత్నవిచిత్రితం బగు రథం బాయత్తంబుఁ జేసి తెచ్చిన
సన్నిధికిఁ జని వీరబాహుండు విజ్ఞాపనం బొనర్పఁ గుమారుండు సింహాసనంబు
డిగ్గి రథంబు నధిరోహించె నంత. 198

క॥ కమలాసనకమలేశ,ప్రముఖామరసంఘమెల్ల ♦ భాసుర లీలం
దమతమవాహనములనైఁ, గ్రమమొప్పఁగ నెక్కి రంబి♦కాసుతు నాజ్ఞన్. 199

క॥ గరుడారూఢుం డయ్యెను, హరి పద్మజుఁ డంచ నెక్కె ♦ నమరేంద్రుండున్
గరమలర విమానంబును, వరదంబులనైఁ జెలంగి ♦ రల సైన్యపతుల్. 200

వ॥ ఇట్లు సమరసన్నాహసముత్సాహభరితులై వాహినీద్విసహస్రంబు లగు భూతగణం

బులతోడ, ప్రళయార్ణవకల్లోలమాలికాఘోషంబుల ననుకరింపుచు, బృందారక దుందుభులును, కర్కశకాహళికాపటహడిండిమాదిఘోషంబులు మొరయ, సురలు విరులవర్షంబులు గురియఁ బిట్టుగ నట్టహాసంబులు సెలంగ నభంగవిక్రమంబులఁ బారావారతీరంబుఁ జేరిరి. 201

ఆ॥వె॥ అపుడు బహుళతాంగ♦హయసింధురపదాతి, చరణధుతపరాగ♦చయముచేత
పంకిలత్వమొంది ♦ పాథోధి దాటంగ, నలవియయ్యె నిఖిల♦బలములకును.

వ॥ ఇట్లు షణ్ముఖుండు సేనలతోడ నంభోనిధి దాటి పురియుత్తరద్వారపరిసరంబున విడిసె; నప్పుడు, 203

క॥ హరివిధులు శంభునందను, చరణంబుల కెరగి యనిరి ♦ జగదీశ! మహా
కరుణామతి! విను దానవు, పురము నిపుడు నీవు చేరఁబోల దధీశా! 204

గీ॥ ఇచట మీరున్నచో నిది♦యెఱిగి వాఁడు, పోరికరుదెంచునప్పుడు ♦ శూరపద్మ
గర్వమణగింపు మనవుడు♦క్రౌంచభేది, హరివిధులుసేయు ప్రార్థన ♦ మాలకించి.

వ॥ ఈక్షణంబ విశ్వకర్మను రావించి యొకపురంబు నిర్మింపు మనవుడు నతఁడు నానారత్నగోపురప్రాకారమంటపపరిశోభితంబును వివిధ, విచిత్రగృహాలంకృత రాజవీథీ మనోహరంబును, సకలవిభవాభిరామంబును, హేమనిర్మితం బగుట హేమాఖ్యంబును నగు నగరంబు నిర్మించి విజ్ఞాపనంబు గావించిన కుమారుండు దానిం గనుంగొని సంతోషించి రథంబు డిగ్గి యందొక్కదివ్యభవనంబునఁ బ్రవేశించె; నంత హరిబ్రహ్మాదులును నఖిలసేనాపతులును బ్రత్యేకంబ యథార్హస్థానంబుల నివసించిరి. 206

ఆ॥వె॥ శివకుమారుఁ గొలుచు ♦ సేనాపతులపేరు, లేర్పరింతుఁ జెవుల ♦ కింపుగాను
వినుఁడు శౌనకాది♦విబుధపుంగవులార!, సావధానచిత్తు ♦ లగుచు నిపుడు. 207

వ॥ అని సూతుం డిట్లనియె; నమ్మహావీరులు శుభ్రుండును, మేఘమాలియు, శ్వేతశీర్షకరుండును, కపాలియు, అప్రసిద్ధుండును, చిత్రాంగుండును, జ్వాలత్తాలువు, వజ్రభీముండును, ఉగ్రుండును, పిప్పలుండును, ఉగ్రేభుండును, నందిసేనుండును, బ్రహ్మజుండును, బ్రహ్మసేనుండును, పద్మకుండును, కరాళుండును, దండుండును, పత్త్రికుండును, పతిపనేమియు, హుతవహుండును, పుష్పదంతుండును, రుద్రాకారుండును, హరుండును, మతిజిత్తును, కేతుమాలియు, వక్త్రుండును, బ్రహ్మకేశుండును, నదీపతియు, కళింగుండును, ఘోరుండును, అచ్యుతుండును అచలుండును, శాతుండును, చిత్రసేనుండును, భూరియు, శీలకుండును, మాజయుండును, మానవుండును, సింహుండును, ఉత్తరసింహుండును, ఉపతిష్ఠుండును జయుండును, శౌచుండును, మత్తకుండును, మతంగుండును, చండియు, మహాబలుండును, శ్వేతుండును, నీలవక్త్రుండును, సుబాహుండును, అండాభరణసఖుం

డును, కాకపాదుండును, పింగళుండును, సమాయుండును, మాధుండును, నికుంభుండును, కుంభశకుండును, పాలకుండును, విశిఖుండును, శతతాలువును, హయగ్రీవుండును, అయుతాక్షుండును, సహస్రబాహుండును, అనంతుండును, వాముండును, మంగళకేశుండును, సోముండును, వజ్రమాలియు, చండుండును, అజముఖుండును, శరభుండును, క్రిందుండును, ఆఘకుండును, కబంధుండును, మేఘుండును, విజయుండును, విక్రముండును, శాలికుండును, దండుండును, వ్యాఘ్రుండును, కాలపాశుండును, నిష్ఠురుండును, దశముఖుండును, కుముదుండును, భానుండును, ధనంజయుండును, వృషభరూపకుండును, శుచిముఖుండును అనలకేశుండును, సువక్త్రుండును, మత్తుండును, ఉన్మత్తుండును, నందియు, మనోభవుండును, వాయువేగుండును, సహస్రభాక్కుండును, భానుకంపుండును, పతంగుండును, శుద్ధుండును, అనీకుండును, అసితుండును, సునాదుండును, సుమాలియు, మాలియు, అత్రియు, అసురకాలుండును, హరికేశుండును, జ్వాలాకేశుండును, వీరంద అష్టోత్తరశతసంఖ్యం బరఁగుదురు. 208

ఉ॥ అంత మురారిముఖ్యదివి♦జాళి నవాధికలక్షవీరు ల
త్యంతము మణ్మహస్తలును ♦ దండ భజింప నుతుల్ ఘటింపుచున్
వింతఁ జెలంగు భాసురన♦వీనమణీమయ భద్రపీఠిపై
సంతస మొప్పనుండె గిరి♦జాప్రియసూనుఁడు వైభవోన్నతిన్. 209

ఉ॥ నారదమౌని యంత కద♦నప్రియుఁ డాటను వేగ వచ్చి యా
శూరునిఁ గాంచి నీగురువు ♦ శుక్రుఁడు మత్సఖుఁ డెన్నఁ గాన నీ
కారయ సేమముం గలుగ ♦ నాప్తతమం బగు నొండుమాట నీ
తో రహిఁ జెప్పవచ్చితిని ♦ దోయధి దాటి పరాక్రమోన్నతిన్. 210

తే॥గీ॥ శంభుసూనుఁడు నీతోడ♦సమరమునకు, వచ్చె నతనికి భయపడ♦వలదుమదిని
సంగర మొనర్పనీకును♦జయముఁగలుఁగఁ, దప మొనర్చెదనని వేల్పు♦తపసిచనియె.

క॥ శూరుఁడు తదీయవచనము, సారెకు విని యలిగి నాకు ♦ సమర మొనర్పన్
భారంబొకో యని చెంతను, ఘోరాఘోరులనుజూచి ♦ గొబ్బున మీరల్. 212

చ॥ జలనిధిఁ దోడి తెం డనిన ♦ జయ్యన వారలుఁ బోయి వాని ను
జ్జ్వలగతిఁ దోడి తేర నట ♦ వారిధిఁ గన్గొని శూరుఁ డిట్లనుం
దలఁపక యస్మదాజ్ఞ సు♦పథంబున నర్భకుభూతసైన్య మి
వ్వల విడువంగ వచ్చునె ల♦వంబు వివేకము లేక నీమదిన్. 213

వ॥ అనిన సముద్రుండు శూరపద్మున కిట్లనియె. 214

క॥ ఏలా నాపైఁగోపము, బాలుని వారించునట్టి ♦ పటిమయ నాకుం
జాలునె ? యతఁడు సురేశుఁడు, తూలితి తద్భూతసైన్య♦ధుతధూళితతిన్. 215

గీ॥ అనుడు వనరాశివచనంబు ♦ లాలకించి, యరిగె షణ్ముఖుమీఁదన♦య్యసురమాళి
యింతలో దూత లక్షలవృ♦త్తాంత మరసి, వేగఁజనుదెంచి పలికిరి♦వివరముగను.

మ॥ దనుజాధీశ్వర! బాహుశౌర్య మిరవొం♦దన్ ఖ్యాతిఁ జూపట్టె యం
బునిధిం దాటి సమస్తభూతతతితోఁ ♦ బొల్పొంద నక్రౌంచభే
దనుఁ డేతెంచి పురాంతికంబున విచి♦త్రం బొప్ప భాస్వత్పురం
బును నిర్మించి హరీంద్రముఖ్యదివిష♦త్పుంజంబు సేవింపఁగన్. 217

—* శూరుఁడు భానుకోపు నని కనుపుట *—

వ॥ సకలవిభవంబులం జెలంగుచు నీతోడ యుద్ధంబునకు సన్నద్ధుండై యున్నవాఁడని విన్నవించిన వారలవచనంబులువిని వీరబాహునివలన దగ్ధంబైనలంకాపురంబును గనుంగొనుచు, శూరపద్ముండు రోషభీషణాకారుండై కనుగవ కెంపుసొంపార నాక్షణంబ నిజాత్మజుండగు భానుకోపుం దోడితెమ్మని దూతలం బనిచిన వారలరిగి తద్వృత్తాంతంబు నతనికెఱింగించిన, 218

క॥ బలము లసంఖ్యంబులు తనుఁ,గొలువగ రథమెక్కి భాను ♦ కోపుఁడు శౌర్యో
జ్జ్వలతన్ శీఘ్రమ శూరుని,నిలయద్వారంబునందు ♦ నిలిపి రథంబున్. 219

వ॥ ఆస్థానంబున రత్నసింహాసనాసీనుండైన శూరపద్మునిసన్నిధికిం జని నమస్కారంబుఁ జేసి చెంత నిలిచిన, 220

క॥ శూరుండు సుతునిఁ గనుఁగొని, వారక వృత్తాంతమెల్ల ♦ వచియింప మహో
దారుఁ డలభానుకోపుఁడు, సారెకునాలించి దనుజ♦చంద్రున కనియెన్. 221

క॥ జనక! చని యాక్షణంబున, ఘనసాహసమొప్ప భూత ♦ గణముల నెల్లం
దునుమాడి కలనఁ బాలునిఁ,గొని తెత్తు న్నీదుకడకుఁ ♦ గుతుకం బెసఁగన్. 222

వ॥ అనిన తనూజునివచనంబులు విని సంతుష్టహృదయుండై రణంబున కతనిం బనిపె నని సూతుండుసెప్పిన విని శౌనకాదులు కుతూహలభరితులై తరువాతివృత్తాంతం బెట్లయ్యె నని యడుగుటయు, 223

ఉ॥ రాజితశైలధామ! సుర♦రాజముఖామరపూజ్య! యామినీ
రాజకళావతంస! నగ♦రాజసుతాపరిరంభలోల! గో
రాజవరాధిరూఢ! ఫణి♦రాజసముజ్జ్వలభూష! వాహినీ
రాజలసన్నిషంగ! రతి♦రాజవిభంజన! భక్తరంజనా! 224

క॥ సవనాశనహృత్త్రామర, సవనాంచచ్చంచరీక ♦ సర్వేశ హరా
సవనాశనకృతినాట్యా, త్సవనానాదురితదూర♦సకలాధారా! 225

పంచ॥ ధరాధరాత్మజామనోజ్ఞ ♦ ధామ! ధామసన్నిభా!
సురాసురార్చితాంఘ్రిపద్మ♦సోమ! సోమశేఖరా!

చరాచరాదివిశ్వపోషణసార ! సారసాత్రసం
హారా! హారా త్రియీశిఖావిహార హారనిర్మలా! 226

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపగోత్ర కోడూరి
వెల్లనామార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మమ్మాంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున వీరమహేంద్ర
కాండంబునందు సర్వంబు
నేకాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

యుద్ధకాండము.

ప్రథమాశ్వాసము.

గౌరీప్రియ! భక్తా
ళీ గోద్రుమ ! భైరకూరి ♦ లింగాత్మజము
ళ్వాగలునృపవాంఛాప్రద,
శ్రీగళ! కరుణాంతరంగ! ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము రోమహర్షణతనయుం డగు సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

—* భానుకోపుఁడు యుద్ధసన్నద్ధుఁడగుట *—

సీ॥ భానుకోపుఁడు తండ్రి♦పనుపున శీఘ్రంబ, యాత్మగృహంబున ♦ కరుగుదెంచి
వజ్రనిష్ఠురమైన ♦ వర్మంబు మైఁ దాల్చి, మణికిరీటముఁ బెట్టి ♦ మస్తకమున
వివిధభూషణములు ♦ వేడుక ధరియించి, వీరపట్టంబును ♦ వెలయఁ గట్టి
మండలాగ్రము భుజా♦మండలిఁ గీలించి, చాపతూణీరముల్ ♦ సంగ్రహించి
యంగుళీత్రాణ మలర గో♦ధాజినంబు, చెలువుమీరంగ మణిబంధ ♦ సీమఁ గట్టి
మోహనాస్త్రంబులద్భుతం♦బులుగ మెరయ, భీకరాకారుఁడగుచును♦ బెంపుమీర.

వ॥ మఱియుఁ దప్తజాంబూనదభాసమాన పీతాంబరధరుండును, ద్రోణప్రసూన మాలికాప్రభావిభాసురకంఠుండును, కటితటీఘటితకరవాలుండును, ననేకశస్త్రాస్త్రభరితరథకోటిసమన్వితుండును నగుచు దానవేంద్రసూనుండు త్రింశత్సహస్రతురంగసంయుతంబును, మహోన్నతంబును నగు రథం బధిరోహించి యిరుగెలంకుల జామరఛత్రపాణులును, తాంబూలపేటికాధారులును, కరవాలఖేటకధరులును స్వాదూదకపరిపూరితభృంగారుధరకింకరులును, కళాసూచికాసక్తహస్తులును పరివేష్టించికొలువ నిట్లు శూరాత్మజుండు పురంబు వెడలె; నతని

వెంట విజయుండును, దుర్జయుండును, నలుండును, సెమ్యుండును, మాయు
డును, ముసలియు, గంటకుండును, ఖరమూర్ధులును, దశముఖుండును, ముసల
భుండును, మహాబలియుఁ, బిచండుండును, జాడుండును, భీమముఖుండును
మహిషుండును, నుగ్రబాహుండును, విష్ణుసేనుండును, విజయసేనుండును, నసు
సేనుండును, సోమకుండును, మధూచ్ఛిష్టుండును, శశిభిత్తుండును, శితియును
శూన్యకేతుండును, సూచీవక్త్రుండును, విమోకుండును నను పేరులంగల
సేనాధిపతులును, నియుతసంఖ్యాకవాహినులును నన్నియు రథగజాశ్వంబు
లును, శీఘ్రంబ నిర్గమించునపుడు. 4

సీ॥ పటహడిండిమభేరి ♦ చటులనిర్ఘోషముల్, తురగహేషారవ ♦ స్ఫురణములును
గంధేభసందోహ ♦ ఘనబృంహితంబులు, రథచక్రనిష్ఠురా♦రావములును
గజహయకంధరా ♦ ఘంటానినాదముల్, ఘనతరసైనికా ♦ క్రందనములు
సంవర్తసమయాబ్ధి ♦ జనితఘోషములట్లు, భూనభోంతరముల ♦ భోరుకొనియె
సైన్యపదధూతబహురజ♦స్సంఘమెల్ల, నబ్జబాంధవమండల ♦ మావరించె
వందిమాగధసంస్తుతి♦ధ్వనులు మించె, వాహినీభారమునను ను♦ర్వర చలించె. 5

వ॥ ఆసమయంబున. 6

క॥ ఊర్జితబాహుపరాక్రమ, నిర్జితభానుఁ డగు దైత్య♦నిర్గమనంబున్
నిర్జరమౌని యెఱింగి గు,ణార్జవనిధి గుహునికడకు ♦ నరుదెంచె వెసన్. 7

క॥ చనుదెంచి శైలకన్యా,తనుసంభవుచరణములకుఁ ♦ దద్దయు నతుఁడై
వినుతి నొనర్చుచు నిట్లను, ఘనతర సంగ్రామకౌతు ♦ కంబు దలిర్పన్. 8

గీ॥ స్వామి! నావిన్నపమువిన♦వలయునిపుడు, కరుణతోడనుయుష్మదా♦గమనమెఱిగి
శూరపద్ముండుదనసుతుఁ♦బోరికనిచె, బాల్యజితభాస్కరాటోపు♦భానుకోపు.

గీ॥ సైన్యములతోడఁ జనుదెంచె♦సత్వరముగ, కదనభూస్థలి సమ్మోహ♦కారకుండు
పటుపరాక్రమధుర్యుండు భానుకోపు, డతఁడుసామాన్యుడనియెంచ♦నగు నెమదిని.

వ॥ పూర్వకాలంబున హరి, బ్రహ్మ, యమ, వరుణుల గదనంబున మదం బణంచి
బ్రహ్మవిష్ణుల బ్రహ్మాస్త్రచక్రంబులు దక్కఁ బ్రచేతసుపాశంబును, దండ
ధరు దండంబును, బలాత్కారంబునఁ గొనియె. అద్దురాత్ము వధించుటకు నీ
వసమర్థుండ వగుదు వనిన నారదువచనంబులు విని మహామహుండైనగుహుండు
మందస్మితవదనారవిందుండై యిట్లనియె. 11

క॥ శరభముతోడ మృగేంద్రము, కరికేసరితోడ, జంబు♦కము బెబ్బులితోఁ
గర మెదిరించిన చాడ్పున, దురమున నాతోడ వీఁడు ♦ దొడరుట యెల్లన్. 12

క॥ అని పలికి చెంగట మహా,ఘనబలుఁడగు వీరబాహుఁ ♦ గని యిట్లనియెన్
జని వేగ నీవు దుర్మదు, మనుజాశను బోరిలోన ♦ మద ముడుపనగున్. 13

వ॥ మఱియు విను మష్టాధికలక్షవీరులును, సహస్రివాహినులగు బలంబులతోడ నద్దురాత్ముని పురంబు నిరోధించి, సాలంబు నిర్మూలంబుసేసి, తత్సైన్యంబుల నుక్కడంగించి మహాజిత్వరుండవై సత్వరంబున మత్సముఖంబున కరుదేరవలయు; ననవుడు విని వీరబాహుండు మహాప్రసాదంబని యతని యనుజ్ఞ బడసి, 14

—* వీరబాహుండు యుద్ధమునకు వెడలుట *—

సీ॥ వీరలక్షణములు ♦ ద్వేలమై కనుపట్ట, రత్నకోటీరంబు ♦ రాజిలంగ
కంఠంబునందు ము♦క్తాహారము లెసంగ, శ్రవణకుండలదీప్తి ♦ రహిఁ దలిర్ప
కాంచనసూత్రంబు ♦ కటితటి మెఱయంగఁ, గంకణాంగదములు ♦ గరిమ దనర
పద్మరాగప్రభా ♦ భాసమానోర్మిక, లంగుళీదళముల ♦ రంగుమీఱ
దండధరుఁ డొగి దండంబుఁ♦దాల్చినటుల, ఘనభుజామండలంబున♦ గద వెలుంగఁ
బురహరుండు పినాకంబు ♦ బూనినట్లు, చండకోదండ మలర ను♦ద్దండ పటిమ.

వ॥ మఱియు శరపూరితతూణీరబద్ధపార్శ్వుండును, కరవాలతోమరాద్యాయుధ భాసమానుండును, మేరుమందరకైలాసమహోన్నతరథారూఢుండును, శంఖ కాహళ నిస్సాణపటహరవాన్వితుండును, వీద్యమానలసచ్చామరపరిశోభితుం డును, నభ్రంకషవైజయంతీపతాకాభిరాముండును, పూర్ణిమాసుధాకర విమల ముక్తాతపత్రుండును, వీణావేణుమృదంగధరపరీవృతపార్శ్వుండును, వందిమాగధ జేగీయమాన నిజశౌర్యౌదార్యాదిగుణవిచక్షణుండును నగుచు యుద్ధసన్న ద్ధుండై వెడలె, నయ్యవసరంబున మహావీరులగు సేనాధిపతులు రథారూఢులై తమతమ సేనలతోడ నతని వెంబడి చనిరి. మఱియు భూతసంఘంబులు సహస్రి వాహినులతోడఁ జనియె నిట్లు చను నెడ దత్సైన్యపదఘట్టనోద్ధూతపరాగనిచ యంబులు సేనానిసమరాగమనంబు నుడువుటకుఁ బరతెంచుటంబలె బలంబు లావరింపకయమున్న దనుజపురంబుగప్పె నంత. 16

చ॥ అలఘుతరాట్టహాసము లు♦దగ్రతరార్భటు లుగ్రహుంకృతుల్
వెలయఁగ ధావనంబు లతి ♦ వేగముగా నితరేతరంబు వీ
రులు గడుమండలాకృతుల ♦ రూఢిఁజెలంగుచుఁ బోయి కొంద ఱు
జ్జ్వలగతి దైత్యరాట్పురము♦వాకిలిఁ గమ్మిరి దొమ్మి మీఱఁగన్. 17

ఆ॥ వారికన్న మున్ను ♦ వడి భానుకోపుండు, శంభుసుతుని శూరు♦సముఖమునకుఁ
బట్టి తెత్తుననుచు ♦ బ్రతినఁ బన్ని పురంబు వెడలి చనియె సైన్య♦వితతితోడ.

వ॥ అంత నయ్యసురసైన్యంబులు భూతసైన్యంబులంగనియు, సరకుఁగొనక కిలకి లార్భటుల నొనర్చిన విని భూతగణంబులును సింహనాదంబులు సెలంగ దైత్య సంఘంబులపైఁ గదిసిన. 19

—* అసురసైన్య భూతసైన్యముల యుద్ధము *—

గీ॥ దనుజవీరు లపుడు ♦ దారుణాకారులై, యధికరోషవశత ♦ నంపగములు
నిష్ఠురంబులైన ♦ నిఖిలాయుధంబులు, బరపి రపుడు భూత♦బలముమీఁద. 20

వ॥ ఇట్లు పరపిన వార లనూనాయుధఘాతంబుల భూతంబులకరంబులు ఖండితంబు లయ్యెఁ బదంబులుఁ దెగియెఁ గాయంబులు విచ్ఛిన్నంబులయ్యె నట్లు బహువిధంబుల బడలువడి మూర్ఛఁజెంది రంత, 21

క॥ కర మలిగి మగుడి భూతము, లురువడి నార్చుచును దైత్యు ♦ నొగి దైత్యునిచే,
హరిచే హరి, ద్విరదముచే, ద్విరదము, రథమున రథంబు♦వెసఁ దునుమాడెన్.

వ॥ ఇవ్విధంబున భూతగణంబులచే నసురసైన్యంబులు హతంబగుటఁ గనుంగొని భానుకోపుని సేనావిభుండు నలుం డనువాఁడు సత్వరంబుగా భూతసైన్యంబుల మీఁద రథంబుఁబరపి కోదండంబునఁ గొనయంబెక్కిడి నిశితశరపరంపరలఁగురిసె.

గీ॥ తచ్ఛరాహతి భూతజా♦తంబులోనఁ, గొంద ఱుర్విని మూర్ఛనుఁ ♦ జెంది పడిరి
కొంద ఱరిగిరి వేగ ది♦క్కోణములకు, నదియుఁ గన్గొని పటురోష♦మొదవ మదిని.

శా॥ సింహాస్యుం డను భూతనాథుఁడు సము♦జ్జృంభత్ప్రతాపంబునన్
సింహంబట్లు చెలంగుచున్ బటుగదన్♦జేబూని రథ్యంబులన్
సంహారం బొనరించె దండధరు నో♦జన్ బోరి యద్దైత్యుఁడున్
సంహారోగ్రుఁడువోలె గన్గవ శిఖి♦జ్వాలావళుల్ గ్రక్కుచున్. 25

క॥ హీనరణంబున నెదిరి య, నూనపరాక్రమము మీఱ ♦ నురుమాడి జయం
బూనం గొనియెద నట్టుల, గానియెడలఁ గేలఁ గార్ము♦కముఁ బట్టుదునే? 26

వ॥ అని ప్రతినఁ బన్ని శరములు వర్షించిన, 27

క॥ అంతట సింహముఖుండు దు,రంతతదీయాస్త్రసమితి ♦ కభిముఖుఁడై య
త్యంత మతనియరదము దు,ర్దాంతపటిమ నెక్కి దునిమెఁ ♦ దచ్చాపంబున్. 28

గీ॥ దనుజుఁ డార్చుచు మగుడి ను♦ద్దండలీల, వజ్రనిష్ఠురమగు సింహ♦వదను మేను
దండతాడిత మొనరించె ♦ ఖండనమునఁ, బ్రకటతరసాహసోద్దండ♦పటిమ దనర.

వ॥ అంత సింహముఖుం డలిగి యన్నలునివక్షస్స్థలం బతినిష్ఠురంబులగు ముష్టిప్రహారంబుల నొప్పించి పదంబుల నవలీలఁ గేలంగొని జిఱజిఱఁద్రిప్పి నేలంజిదిపి నూరువ్రయ్యలఁ జేసె నయ్యవసరంబున. 30

—* సింహాస్య చండుల యుద్ధము *—

క॥ చండుఁ డరుదెంచి కురిసెను, కాండసహస్రములు సింహు♦కాయమునను సిం
హుండును మృతుఁడౌ యన్నలు, దండముఁగొని చండునడచె ♦ దర్పమునంగన్.

వ॥ అంతఁ జండుండును దండధరుండునుంబోలె నిజభుజాదండంబున దండంబుఁ ద్రిప్పి సింహాస్యు నడచె; నిట్లన్యోన్యదండతాడితు లగుచు నిర్వురు మూర్ఛాక్రాంతులై ధరాస్థలిం బడుటంగనుంగొని రోషభీషణులగుచు రౌద్రంబున నీలమాయు లిర్వురు దలపడి రయ్యవసరంబున. 32

క॥ నీలుం డుద్ధతి దండముఁ, గేలంగొని మాయుమీఁదఁ ♦ గినుకను వైవన్
దూలుచు బలంబు మాయుఁడు, నేలంబడె మూర్ఛనొంది ♦ నిమిషార్ధమునన్. 33

వ॥ అంత మూర్ఛఁ దెలిసి కోపోద్దీపితుండై మాయుండు మహాబలుండగు నీలు మీఁద శూలంబు వైచిన నతండు గొంతతడవు మూర్ఛాక్రాంతుండై యంతలోన దెప్పిఱిల్లి కోపోద్దీపితుండై యారాక్షసువక్షస్స్థలంబు కరతలంబులం బెట్టడచి కట్టలుక వానింబట్టి పెడకేలు గట్టి నిష్ఠురదంతంబుల నతనిగళంబుఁగఱచి తద్రుధిరంబులఁ గ్రోలి విగతజీవుని జేసె నంత. 34

క॥ పూర్వము మూర్ఛాగతులై, యుర్వింబడిన చండ సింహులు ♦ లురుతరసంజ్ఞన్
బర్వ ధృతదండు లగుచున్, గర్వోన్నతి మెఱయ మగుడఁ ♦ గదనోత్సుకులై. 35

వ॥ ఇట్లొండొరు లుద్దండత దండంబులుఁ ద్రిప్పుచుఁ బాదంబుఁ జూపిశిరంబును, శిరంబుఁజూపిపాదంబును, నొప్పించుచు, దప్పించుచుఁ, జలంబు, బలంబు, నేర్పు, నోర్పు, ధైర్యంబు, శౌర్యంబు మెఱయఁ బోరుచు, 36

గీ॥ భూతగణపతిసింహుండు ♦ భూరిపటిమ, దండ మొగిఁద్రిప్పి వేసె ను♦ద్దండలీల,
తోడ నతఁడీయదండంబుఁ ♦ దునిమివైచె, దనుజుఁడు నిరాయుధుండయ్యు ♦ ధైర్యమహిమ.

వ॥ మఱియు ధృతదండుండగుచు నతనితోడ నిజభుజాబలంబుఁ జూపుచు. 38

క॥ కరమునను సారెసారెకు, నురువడి మర్దించెఁ జండుఁ ♦ డొగి సింహాస్యున్
గరమలుక నతఁడు చండుని, కరము విఖండితముఁజేసె ♦ ఘనదండమునన్. 39

వ॥ ఇట్లుఖండితంబైన తత్కరంబు భూరుహమునుండి శాఖయుంబోలె భూతలంబునం బడియె; నవ్విధంబునఁ బడిన నిజకరంబుం గొని వేఱొక్కకరంబునఁ జండుండు ప్రచండంబుగసింహనాదం బొనర్చుచు, సింహాస్యువక్షస్స్థలంబునం బ్రమోగించిన నమ్మహామహుండు భయంకరంబున వానిపాదంబునం దన్నె; నది గనుఁగొని వియచ్చరులు హర్షోత్కర్షంబునఁ బొదలుచు నిట్లనిరి. 40

గీ॥ సింహ! దానవకుంజర ♦ శ్రేణిలోన, బహుబలాధికుఁ డితఁడు దో♦ర్బల మెసంగ
నిద్దురాత్ముని బరిమార్చు ♦ మీక్షణంబ, యనెడు దివిజులవాక్యంబు ♦ లాలకించి.

వ॥ అతులభుజారంభుండగు సింహుండు మాతంగంబుపై కురుకు సింగంబు తెఱంగునఁ, బన్నగంబు నొడయు వైనతేయువిధంబున, వృషభంబుపై లంఘించు శార్దూ

లంబు చాద్పున, నద్దనుజుపైఁ గవిసి వానికపోలంబుఁ బగుల నడచి విగతప్రాణుం జేసె నయ్యెడ. 42

తే॥ విగతచైతన్యుఁడైనట్టి ♦ విమతుప్రాణ, పవనములుఁగొనిపోవఁగా♦భయము జెంది యమభటులు సింహునడిగి త♦దాజ్ఞవడసి, యంతఁజేర్చిరి నిజనగ♦రాంతికంబు. 43

వ॥ ఇట్లు చండుండు దండధరాలయంబునకుం జనుటనెఱింగి యజముఖుం డను దానవుండు వికృతముఖుం డగుచు నెదిర్చి సింహాస్యుని నిలు నిలు మని గర్జింపుచుఁ దారసిల్లిన వానిం గని మహాబలుండగు మధుండను భూతసేనాపతి, యెదిరించె, నాసమయంబున, 44

—* మధ్వజముఖులయుద్ధము *—

క॥ అజముఖుఁడు వానిమీఁదను, నిజభుజశౌర్యంబు మెరయ ♦ నిష్ఠురబాణవ్రజముం గురియ మధుఁడు మద,గజమట్టుల దచ్ఛరాళి ♦ గణియింప కొగిన్.45

వ॥ నికటస్థితం బగు నొక్కవటంబుఁ బెకలించుకొని ధరాతలం బద్రువ సింహనాదం బొనర్చుచు గిరికి నెగురు సింహకిశోరంబు చందంబున నజముఖునిరథంబుపైకి లంఘించిన, 46

గీ॥ అమ్మహాధ్వని విని గుండె♦లవిసి భీతి, దైత్యుఁడయ్యెడఁ దనచేతి♦ ధనువు విడిచి వేపమానాంగుఁడగుచును♦వికలుఁడయ్యె, వానిఁగన్గొనిమధుఁడొక్క♦వాక్యమనియె.

క॥ నీవొకశూరుఁడవే యో హో, వెరచెద వాజిలోన ♦ నుండకుమింకన్. వేవే చను మని పలికి మ,హాటవమట్టువైచి విడిచె ♦ నతనిరథంబున్. 48

వ॥ ఇట్లుల్లసంబులాడి మధుం డజముఖునిరథంబు వోవిడచిన నతఁడు శిబిరంబునకుం జనక శోకాకులుండై, 49

క॥ దురమున గవిసిన పగతుం, బరిమార్పఁగఁజాలనైతి ♦ మద్బాహుబలస్ఫురణం బేటికి? నీగతి, ధరఁ బ్రదుకుటకంటె మేల్గ♦దా నిధనంబున్. 50

వ॥ అని మనంబునం దలపోసి యద్దనుజుండు చలంబు నూలుకొల్పుచు యుద్ధసన్నద్ధుండై సింహనాదంబు సెలంగ ననర్గళంబుగా మార్గణంబులు వర్షింపుచు సత్వరంబుగా నమ్మధుని వెనుఁదగిలిన. 51

క॥ అతఁ డజముఖుఁగని నవ్వుచు,ధృతిమీరగఁ దిరిగి భూరితేజుండై యుద్ధతి వారించెను దచ్ఛర,వితతి నిరాయుధుఁడునయ్యు ♦ విస్మయలీలన్. 52

వ॥ మఱియు నవ్విధంబున నయ్యజముఖుం డనేకశరపరంపరలు పుంఖానుపుంఖంబులుగాఁ బరపినఁ గనలి మధుండు మునుపటెఁ దచ్ఛరంబులు వారించి, తద్రథంబు కేలంగొని దనుజసహితంబుగాఁ ద్రిప్పి సముద్రంబునం బడవైచిన, నయ్యె

సుర నడుమ నమ్మహీతలంబునంబడియు ధృతిసెడక లేచి రోషంబున మధుని వక్షస్స్థలంబున ముష్టిఘాతంబుఁ గావించె; నంత, 53

క॥ పరిఘోజ్జ్వల మగు భుజమున, నురుతేజుఁడు మధుఁడు దనుజు♦నురుపడి నడచెన్
సురనాథుఁడు వజ్రాహతి, ధరణిధరముఁబోలె భూరి♦తరకోపమునన్. 54

వ॥ మఱియు నయ్యిరువురు భుజశౌర్యంబు లవార్యంబులై మెరయఁ గేశాకేశియు, బాహాబాహియు, మొదలైనసమరంబులఁబోరుచు, మల్లులంబోలె భూతలంబునం బడుచు, లేచుచు, బహుప్రకారంబులఁ దమతమవిక్రమంబులఁ జూపి; రంత. 55

క॥ ఘనబలుఁడు మధుఁడు కపటం, బున ధారుణిఁ బడి నిజాంక♦మున నిడి దైత్యున్
ఘనమండలపర్యంతము, దనపదమునఁ జిమ్మె నద్భు♦తంబుఁ దలిర్పన్. 56

వ॥ అజముఖుండు ధరాతలంబునం బడి దిగ్గన లేచి యమ్మహావీరున కభిముఖుండై సత్వరంబుగా రౌద్రోద్రేకంబడరం జనుదెంచి యమ్మహావీరుండగు మధుండు లేచునంతలోన నతనియురంబుఁ గరతలంబున జరచి మాయచేత నదృశ్యుఁ డగుచు వైష్ణవచక్రంబుఁ బ్రయోగించిన. 57

క॥ అదియు నిరాయుధు మధునిం, గదనంబునఁ జెనక నీతి ♦ కాదని వేగన్
గదియుచు నేసిన వానిన్, విదళించెన్ దత్కరంబు ♦ విస్మయ మొదవన్. 58

వ॥ ఇవ్విధంబున నిజాయుధంబుచేతఁ గరంబుఁ దెగి యమ్మహాబలుండగు నజముఖుండు హతుండయ్యె; నంత, 59

గీ॥ అసురసేనాధినాయకు♦లంద అలుకఁ, బొడమఁ బెల్లార్చి మధుని పై♦భూతగణము
పైని శరవృష్టిగురిసి రెం♦తే నిదాఘ, జలదములఁబోలికను మహా♦శౌర్యమెసఁగ.

వ॥ అయ్యవసరంబున భూతసంఘంబులు భయాకులంబులగుట గనుంగొని మహాయుధుఁడును, నియుతవీరాగ్రగణ్యుండును, శాత్రవదండకుండును నగుదండకుం డనువాఁడు నిశితశరజాలంబు లాభీలంబులుగా నిగుడింపుచు, గోపాలుండు గోవ్రజంబులపోలిక నసురబలంబులఁ బారదోలె; నప్పుడు, 61

ఉ॥ వానినిశాతబాణములు ♦ వాడిగ నాట దురంబులోపలన్
దానవవీరులందఱు వి♦దారితపాణులు భిన్నపాదు లెం
తేని విశీర్ణవర్ములును ♦ నిర్దళితాంగులు నై మహార్తిచేఁ
బ్రాణములం దొలంగిరి, వి♦పద్దశ గూడునె యెంతవారికిన్? 62

వ॥ మఱియు విగతప్రాణులంబోలె నున్మీలితనయనులై నేలంబడియుండువారును, మహాంభోనిధిస్వనంబులకైవడి నార్తరవం బొనర్చువారును, కర్ణనాశికాచ్ఛేదంబులవలన దుఃఖించువారును, దరిమికొనివచ్చు నరిబలంబులం గని భయాకులచిత్తులగుచుఁ బరుగులెత్తువారును, నొక్కొకయెడ రిపుయోధులు గవిసిన భీతిఁ గుడుచుచుఁ జేయునది లేక యూరకనిశ్చేష్టితులై తెరబొమ్మలతెఱంగున నుండు

హారుననై యెల్లెడల దనుజబలంబులు పరాజయంబు నొందిన, 63

క॥ కనియదియు భానుకోపుండు, ఘనకోపముతోడ నవ్రుషు ♦ గఱచి బలురయం
బునఁ గోదండము సజ్యం, బొనరించి దిశల్ జలింప ♦ నుగ్రుం డగుచున్. 64

వ॥ ఆత్మగతంబున మదుపేతుం జేసి యించుక తడవైనకతంబున, 65

—* భానుకోపుని ప్రథమ యుద్ధము *—

సీ॥ ద్విసహస్రవాహినుల్ ♦ దెగటారి రసురులు, ఛిన్నభిన్నాంగులై ♦ చెలువుదక్కి
పాఱిరి కొందఱు ♦ పరికింప దానవుల్, సాహస్రవాహినీ ♦ సంఖ్య లిపుడు,
నిలిచిరి గావున ♦ నే నిబ్బలముతోడ, సంగరం బొనరించి ♦ జయముఁ గాంతు
జయముఁగాంచకయున్న ♦ జగతి శూరున కేను, తనయుఁడగానని♦తగఁ బ్రతిజ్ఞఁ
జేసి రణభైరవప్రౌఢి ♦ భాసిలంగ, జవనసైంధవ బంధుర ♦ స్యందనంబు
సారథినిదోలుమనుచును♦జటులతరప,టిమనియోగించెఘనపరా♦క్రమముమెరయ.

క॥ ధృతలస్తకముష్టికుఁడై, యతులితగుణరావ మెసఁగ ♦ నస్త్రవితతు లు
న్నతి వర్షించెను భూత,ప్రతతిపయిన్ ఘర్మజలద♦పటలియుఁబోలెన్.

వ॥ అంత భూతసైన్యంబులు జన్యంబున మహాప్రతాపుని భానుకోపునిపైఁ గవిసి, భూధరంబులును, భూరుహంబులును, మహాశిలలును, అతిఘోరంబులగు నాయుధంబులును నొక్క పెట్టునఁ బెట్టిదంబుగ వైచి సింహనాదం బొనర్చిన, నమ్మహామహుం డతిసిశితంబులగు నంబకకోటుల నవియన్నియు దూర్ణంబ జూర్ణంబు గావించి. 68

తే॥ కుండలీకృతకోదండ♦ కాండుఁ డగుచు, భానుకోపుఁడు మఱియును♦బహుశరంబు
లాజిగురిసెనుశౌర్యవి♦రాజియగుచు, భూతతతిమీఁదఁ బుంఖాను♦పుంఖములుగ.

వ॥ అతిరయంబున నబ్బాణజాలంబు నీహారంబువిధంబున భాణిపాదాద్యవయవంబుల విదళితంబులుచేసె. 70

తే॥ భుజబలప్రౌఢి భానుకో♦పుండు మఱియు, నట్టహాసం బొనర్చుచు ♦ నంబకముల
సారె వర్షించె నబ్భూత ♦ సమితిమీఁద, నంబువృష్టి నిదాఘమే♦ఘంబుకరణి. 71

వ॥ అయ్యవసరంబున భిన్నభిన్నాంగంబై రుధిరంబులు దొఱఁగ భూతసైన్యంబు దైన్యంబు నొంది పలాయితంబయ్యె నయ్యెడ. 72

ఉ॥ భూతచమూపరాజయము ♦ పోరఁ గనుంగొని భూరికోపసం
జాతవిలోచనారుణిమ ♦ సర్వదిశావళిఁ గెంపునింప వి
ఖ్యాతబలోగ్రుఁ డుగ్రుఁడు భ♦యంకరదండముఁ గేలఁ ద్రిప్పుచున్
భీతిల శాత్రవుల్ వినద♦భీషణుఁడై చనుదెంచె నేడ్తెఱన్ 73

వ॥ ఆసమయంబునఁ దదీయప్రతాపాటోపంబును గనుంగొని దనుజవర్యుం

డవార్యపరాక్రమధుర్యుండై సింహనాదం బొనర్చుచుఁ గోటికోటిసాయకంబు లతనిశరీరంబునం బఱపె; నంత, 74

క॥ దండంబున నుగ్రుఁడు ద,త్కాండావళి విదళితంబుఁ ♦ గావించె సము
ద్దండత, వెంటనె దనుజుఁడు, దండముఁగొని యుగ్రుమీఁదఁ♦దద్దయు వైచెన్. 75

వ॥ ఉగ్రుండును శౌర్యసముగ్రుండును మహోగ్రుండును నై తదీయదండంబు నిజదండంబున విదారితంబుఁ గావించి వెండియుఁ దత్సారథిని తురంగంబుల రథంబును నేలంగూల్చె; నిట్లు దానవధ్వాంతమార్తాండుండును, శౌర్యసముగ్రుండును నగు నుగ్రుచేత రథంబు భగ్నంబగుటయు నీడంబోక దానవేంద్రుండు మహోజ్జ్వలం బగు వేఱొక్కరథం బెక్కి రణోత్సుకుండై, 76

గీ॥ నిశితబాణపరంపర ♦ నించి యతని,చేతిదండంబు దళితంబుఁ ♦ జేసి మఱియు
తీక్ష్ణనారాచచయముఁ ద♦ద్దేహమందు,మిగుల నాటించె విక్రమో♦న్మేష మలర. 77

గీ॥ ఉగ్రుఁ డయ్యంబకముల మ♦హోగ్రపటిమఁ,గేలవిదళించియటమీఁద♦లీలనెదిరి
భానుకోపునిరథముతో♦భానుబింబ, మంట వడిఁజిమ్మెనమ్మాయి♦నాహవమున. 78

వ॥ అయ్యవసరంబున రథంబుతో నెగసివచ్చు భానుకోపుం గని భానుండు భయవిహ్వలుం డగుచు, నిజాపరాధం బేమొకో యని చింతాకులస్వాంతుండయినంత లోన నద్దనుజుండు రథంబు భగ్నంబుగా నేలంబడి లేచి యతిరయంబున, 79

ఆ॥ ఉగ్రునురముఁబొడిచి♦యుగ్రతమెఱయంగ, నంఘ్రియుగముఁబట్టి♦యంబరమున
జవమెసంగఁజిమ్మె♦సత్యలోకముదాఁక, భానుకోపుఁ డతుల♦బాహుపటిమ. 80

వ॥ అంత నయ్యుగ్రుం డూర్ధ్వలోకంబునుండి సుకృతక్షయంబువలన సుకృతియుం బోలె ధరాతలంబునం బర్వతంబు కరణిఁ బడునంత నబ్భానుకోపుండు బ్రహ్మదత్తం బగుశక్తిం బ్రయోగించిన దానిచేత నుగ్రుండు బాధితుండై మూర్ఛిల్లి పడియె. 81

క॥ ఉగ్రుఁడు భువి పడుటం గని, యుగ్రబలుండైన దండి ♦ యుర్వీధర మ
త్యాగ్రహముఁ గొని దానవు, విగ్రహమున నేసి యార్చె ♦ విక్రమలీలన్. 82

వ॥ అంత భానుకోపుండు కోపోద్దీపితుండై యఖర్వం బగు న ప్పర్వతంబు సహస్రసాయకంబుల నూరువ్రయ్యలుగా ఖండించిన, 83

సీ॥ వెండియు దండి ప్ర♦చండరోషంబునఁ, జయ్యనఁ జూతవృ♦క్షంబు వెఱికి
స్యందనస్థితుఁడైన ♦ సారథి మర్దింపఁ, జనియె వాఁడు కృతాంత♦సదనమునకు
భానుకోపుం డంతఁ♦బటురోషమునఁ దీవ్ర,శరములు పదివేలు ♦ గురిసె మేఘ
గర్జన లలరంగఁ ♦ గడు దండినుదుటను , దచ్ఛరాహతి వ్రాలె ♦ ధరణి నతఁడు
దత్పతనఁ మాఱిపీక్షించి ♦ తగఁబినాకి, నెట్టన నెదిర్చి తొడఁదొడల్ ♦దట్టుకొనుచు
గరములనుబట్టి గమకించి ♦ గదియువేళ, భానుకోపుండుకోపించి♦బాహుపటిమ.

వ॥ నిశితవిశిఖసహస్రంబులు పినాకి యురంబుపయిం బరపిన నవియు నతని వక్ష
స్స్థలంబు గాడి సనియె; నంత, 85

గీ॥ వసుధపై వ్రాలె నాతఁడు ♦ వజ్రిచేతఁ గూలునగమట్లు నయ్యెడ ♦ గుంపుఁ గూడి
భూతగణములు విక్రమ♦స్ఫూర్తిమెఱయ, భూధరంబులు భూజముల్ ♦బూని వడిని.

చ॥ కురిసిరి భానుకోపుపయి ♦ ఘోరతరంబుగ సింహనాదముల్
శరనిధిఘోషమ ట్లడర ♦ సంగరధారుణి నంత దైత్యుఁ డు
ద్ధురగతి వానినన్నిటిని ♦ దోడనె భూరిశరాళిఁ ద్రుంచె భీ
కరపటుసాహసస్ఫురణఁ ♦ గన్గొని వేల్పులు బిచ్చలింపఁగన్. 87

వ॥ మఱియు నమ్మహాబలుండు నిశితమార్గణంబుల ననర్గళంబుగాఁ బరపినఁ దచ్ఛరాహతులకు నిలువంజాలక భూతగణంబులు పలాయితంబులయ్యె; నదియుం గన్గొని సుకుమారాంగులును, సర్వాభరణభూషితులును, సర్వలక్షణసంపన్నులును, ధనుర్విద్యావిశారదులును నగు నఖండరుద్రదండార్కనిరంజనకపాలకాండలోచనులాదిగాఁ గల లక్షవీరులు పంక్తిగా రథంబులపై నాలీఢచరణు లగుచు విజృంభించి కార్ముకంబు లెక్కువెట్టి గుణధ్వనులఁ గావింపుచు నట్టహాసంబు సెలంగ నొక్కపెట్టున దానవేంద్రుమీఁద శరవర్షంబులు వర్షించి; రప్పు డబ్బాణంబుల నతండుఁ గొన్నింటిని నిజశరంబులం దునుమాడెఁ; గొన్ని వాడిములుకు లయ్యసురగాత్రంబు గాడి సనియె. 88

గీ॥ మఱియునసురుండురోషంబు♦మదిఁజనింప,శరసహస్రకోటులుమహా♦శౌర్యమొప్ప
వారినందఱఁ గుఱిఁజేసి ♦ వైచె వీర,వరులు నేడుమారులు భుజా♦వైభవమున. 89

వ॥ మఱియు వారికంటె నధికంబులైన శరంబులఁ దొడిగి ప్రయోగించి వానినన్నిఁటిని గ్రమ్మఱ నంతికంబుఁ జేర్చి; రంత నవార్యశౌర్యుం డగు నద్దైత్యవర్యుం డనేకకోటిసంఖ్యాకంబులైన సాయకంబులఁ బఱపి యవ్వీరుల శరాసనంబులఁ దునియలుఁ గావించె; నంత, 90

క॥ వీరులు చాపాంతరముల, దారుణవిశిఖములఁ గూర్చి ♦ దైత్యునిమీఁదన్
వారకఁ గురిసిరి తచ్ఛర,వారము వారించుకొనుచు ♦ వరశౌర్యమునన్. 91

వ॥ ఇట్లు కురిసి సహస్రశరంబులఁ దద్రథంబును, నన్నిబాణంబుల సారథిని, నూఱు వాడితూపులఁ దురంగంబుల, ననేకశిలీముఖంబుల ధ్వజంబుల నేలం గలిపిన,

గీ॥ భానుకోపుండు కోపంబు ♦ భాసిలంగ, వేగ వేఱొక్క రథమెక్కి ♦ వివిధమార్గ
ణము లనేకసహస్రముల్ ♦ నాటనేసె, వీరబృందంబుమీఁదను ♦ విజయమెసఁగ.

వ॥ అప్పు డయ్యఖిలవీరులును గంటకితాంగులునుంబోలె బాణావృతసర్వాంగులునై విగతోత్సాహులును, విగళద్రుధిరప్రవాహులును నగుచు బఱచి; రంత, 94

గీ॥ వీరసింహుండు వారల♦విధ మెఱింగి, సమరకోలాహలస్ఫూర్తి ♦ సంఘటిల్ల
నస్త్రవితతులఁ గురియుచు ♦ నరుగుదెంచె, నతులసంగ్రామభీమసా♦హసమెసంగ.

క॥ అతని శిలీముఖవితతుల, నతిరయమునఁ ద్రుంచివైచె ♦ నాహవమునం దు
ర్ధృతిశాలి భానుకోపుఁడు, శతకోటిసహస్రవిశిఖ♦సంఘముల వెసన్. 96

వ॥ మఱియుఁ గోపంబు గదుర నద్దనుజుండు దంభోళిసదృశంబు లగు శరంబులఁ
బఱపిన, 97

గీ॥ వీరసింహుండువిక్రమో♦ద్వేలుఁడగుచు, నవియునన్నియుఁ దునిమి స♦హస్రవిశిఖ
ములనుమఱిపూనిపటుశౌర్య♦కలనమెఱయ, దనుజునురముననిగుడించె♦ దారుణముగ.

వ॥ ఇట్లు భానుకోపుండు తదీయసాయకంబుల జర్జరితాంగుండై రుధిరంబు దొఱుఁగ
నించుకసేపు సొల్లంబోయినమనంబునఁ గోపంబు దీపింప సకలశత్రుసంహార
కంబగు నారాయణాస్త్రంబు నారింబోసి సమంత్రకంబుగాఁ బ్రయోగించిన
నదియు ననేకరూపంబుల సకలభువనభయంకరంబై, సముజ్జ్వలప్రభాభాసితదశది
శాంతరాళంబై సముద్రఘోషఘూర్ణితరోదసీకుహరంబై చనుదెంచునవసరంబున,

క॥ దానికిఁ బ్రత్యస్త్రము సం, ధానము గావింప నతఁడు ♦ దలఁపఁగ నది యా
లోనన వక్షస్స్థలి నెం, తేని వడిం దాఁకి యతని ♦ నేలం గూల్చెన్. 100

వ॥ ఇట్లు వీరసింహుండుఁ గూలుటం గని వీరమార్తాండుండు క్రోధవిహ్వలుం డగుచు
గుణధ్వనింజేసి యెదుర్కొనిన నతనిం గని దనుజేంద్రుండు ప్రచండకాండంబుల
నిగుడించి తత్కోదండంబు ఖండించి నిటలతటంబున శరపటలంబు నించిన
నతండు వేఱొండు చాపంబుఁ గొని సజ్యంబుసేయునంతలో నసురుం డనే
కాస్త్రంబులఁ దత్కార్ముకరథరథ్యంబుల ఖండించి నేలం గూల్చి మఱియుం బెడి
దంపుటంపము లేడునూర్లు గాడనేసి యార్చి పేర్చిన, 101

మ॥ అతిరోషంబున భీషణధ్వనులతో ♦ నవ్వీరమార్తాండుఁ డు
ద్ధతిచే నాత్మరథంబునుండి వెస న♦ద్దైత్యేంద్రువక్షంబుపై
ధృతి లంఘించి తదీయకార్ముకము నెం♦తేఁ ద్రుంచివైచెన్ రణ
క్షితి దూరంబుగ భూరినిస్తులసము♦జ్జృంభత్ప్రతాపోన్నతిన్. 102

వ॥ అప్పు డప్పలలాశివర్యుండు ధైర్యంబు సెడక యమర్షోత్కర్షంబునఁ గటికీలితం
బగు కరవాలంబుఁ బెరికి వీరమార్తాండు నురంబు రుధిరంబుదొఱుఁగఁ బొడిచిన
వానికవచంబు విదళితం బయ్యె. 103

గీ॥ అపుడు వీరమార్తాండుఁ డు♦దగ్రవృత్తిఁ, గేలదండంబుఁ గీలించి ♦ కినుక మెఱయ
రక్కసునురంబు నేయదు♦ర్వారలీలఁ దానఁ, దుమురయ్యెఁ గవచంబు♦ దైత్యునకును.

వ॥ అంత నద్దానవుం డెగసి మఱియుఁ గోపంబు గదుర గరవాలంబునఁ దత్ఫాలంబు
నేసిన నవ్వీరమార్తాండుండు నేలం గూలె; నదియుం గన్గొని రోషరూక్షేక్షణుం

డగుచు వీరరాక్షసుం డతిరయంబున జనుదెంచి యద్దనుజుపై సునిశితాస్త్రంబు
లనేకంబులు నిగుడించిన, 105

క॥ దానవుఁ డయ్యస్త్రంబు ల,నూనప్రౌఢిమను ద్రుంచి ♦ నూఱుశరంబుల్
బూని దునిమెఁ దత్సూతుని, భూనభములు సింహనాద♦ములు బిక్కటిలన్. 106

ఆ॥ వీరరాక్షసుండు♦ వేఱొక్కసూతుని, రథమునందు నిల్పి ♦ రభసమెసఁగ
భానుసదృశమైన ♦ భానుకోపుకిరీట, మవని గడపె శరస♦హస్రములను. 107

వ॥ దాన లజ్జాన్వితుండై భానుకోపుండు, 108

క॥ అపరిమితబలుఁడు దనుజుఁడు, నిపతిత మగు దివ్యరత్న♦నిర్మితమకుటం
బపుడు శిరంబున నిడుకొని, విపులక్రోధానలంబు ♦ వెలయఁగఁ గడిమిన్. 109

వ॥ వీరరాక్షసు బాణాసనంబు నిశితశరసహస్రంబుల ఖండించె; నంత నవ్వీరరాక్ష
సుండు నొండొకవిల్లు నందుకొనునంతలోన భానుకోపుఁడు కోపాటోపంబున
బ్రహ్మాండకటాహంబుఁ బగుల క్ష్వేడారవం బొనర్చుచు నిష్ఠురంబు లగు శిలీము
ఖంబులఁ దద్రథంబు భగ్నంబుఁ గావించిన, 110

ఆ॥ వీరరాక్షసుండు ♦ వేఱొక్క రథ మెక్కి, ధనువుఁ గేలఁగొనుచుఁ ♦ దారసిలఁగ
నపుడు భానుకోపుఁ ♦ డతనిశరాసన, మధికతీవ్రకోప ♦ మడరఁ దునిమె. 111

మ॥ అసదృక్ప్రౌఢిమ నంత విస్ఫురితకో♦పాటోపుఁడై వీరరా
క్షసుఁ డుద్యద్గతి శక్తి నైచి గరిమన్ ♦ గర్జాధ్వనిన్ జేయ రా
క్షసనాథుం డగు భానుకోపుఁ డదియున్ ♦ ఖండించె వేగంబునన్
దెస లల్లాడఁగ నార్చుచున్ సునిశితో♦ద్దీప్యచ్ఛరౌఘంబులన్. 112

ఆ॥ అంత రథముఁ డిగ్గి ♦ యావీరరాక్షసుఁ, డసురు రథముతోడ ♦ నభ్రమునకు
నెగయఁజిమ్మె నతఁడు ♦ గగనతలంబున, నిలిచి యట్టహాస♦నినద మొప్ప. 113

వ॥ అవ్వీరరాక్షసువక్షంబున మహాఘోరం బగు శక్తిఁ బరపె; నత్తఱిఁ దదీయఘట్ట
నంబున మూర్ఛాగతుండై నేల నొరగంబడె; నిట్లు పడుటఁ గనుంగొని వీరాంతక,
వీరమాహేశ్వర, వీరపురందర, వీరమహేంద్ర, వీరధీరులు ఘనాఘనంబులట్లు
నిబ్బరంబుగాఁ బెడబొబ్బలిడుచు శరాసనంబులఁ గొనయంబు లెక్కించి ఘోర
నారాచంబులు భానుకోపునిపైఁ గురిసిన, 114

మ॥ అలఘుప్రౌఢిమ భానుకోపుఁడు మహో♦ద్యద్దివ్యరత్నప్రభా
విలసత్స్యందన మొందు నెక్కి పటుదో♦ర్వీర్యంబు శోభిల్ల ని
స్తులనారాచపరంపరల్ గురిసె దో♦స్త్రో వీరబృందంబుపై
బలమొప్పారఁగ భూరిసంగరకళా♦పాండిత్య మేపారఁగన్. 115

వ॥ ఇట్లు భానుకోపుం డవ్వీరులు నొండొరుం గడవ నద్భుతంబుగాఁ బోరు నెడ న

య్యసురవర్యుతీవ్రనారాచంబుల నిర్వురు భగ్నమనోరథులును, మఱి యిద్దరు నిర్దళితరథాశ్వులును, నొకండు మూర్ఛాగతుండు నైరి; పిమ్మట, 116

క॥ గతతేజం బగు భూత,ప్రతతిం గని దనుజసేన ♦ పటుఘోషములన్
వితతాట్టహాస మొలయఁగఁ, గుతుకమున నటించె నోగి న♦కుంఠితగతులన్. 117

వ॥ మఱియుం గొందఱు శరాసనపాణులును, ఖడ్గఖేటకధరులును నై నెల్లెడలం బేరెంబులు వారుచు సంతసంబునఁ జెలంగిరి. 118

—* భానుకోపుని వీరబాహుఁడెదిరించి పోరుట *—

క॥ ఈకరణి దైత్యయోధా,నీకము నెలగుటయుఁ గాంచి ♦ నిస్తులశౌర్యో
ద్రేకుఁ డగు వీరబాహుఁడు, శ్రీకరుని శివకుమారు ♦ శ్రితమందారున్. 119

వ॥ నిజహృదయకమలంబున నిడుకొని వేదాంతవచనంబుల వినుతింపుచుఁ బినాకంబు శంకరుండువోలె సముద్దండకోదండంబుఁ గేలంబూని నిస్సపద్భుజగభయంకరం బగు సింజినింగూర్చి యాస్ఫాలనంబుఁ గావించిన, 120

మ॥ ప్రళయాంభోధిమహోర్మికాజనితశుం♦భద్ఘోషమో కాక ని
ర్దళదంభోజభవాండభాండచటుల♦ధ్వానంబొ నా దిక్కులన్
జెలఁగెన్ దద్ఘనఘోషముల్ గిరిగుహా♦శ్రేణిన్ బ్రతిధ్వానముల్
వెలయన్ సర్వజగద్భయంకరములై ♦ వేమారు దుర్దాంతతన్. 121

వ॥ అప్పు డమ్మహాధ్వని విని శరభనిర్ఘోషంబు లని సింహంబులును, సింహనాదంబు లని గజవ్యాఘ్రంబులును, గజవ్యాఘ్రఘూర్భటి యని మృగంబులును, భయాకులంబులై గుహాంతరంబుల విడిచి దిగంతంబులకుం బాఱె. 122

చ॥ అది విని భానుకోపుఁడు మ♦హాగ్రహ మొప్ప గుణధ్వనిన్ భయ
ప్రదముగ నిట్లు చేసి కటు♦భాషల నిట్లను వీరబాహుతోఁ
గదన మొనర్ప వచ్చి తిటు ♦ కంజభవుండవొ? మాధవుండవో?
త్రిదశవరుండవో? నను నె♦దిర్ప గుహుండవొ? యేమి చెప్పుమా? 123

మ॥ ఒకనింగొల్చిన దూత వీ వకట గ♦ర్వోద్వృత్తి నీ కేల? వా
రక మాయాబల మొప్పఁ బూర్వ మసుర♦వ్రాతంబు మర్దింపఁ జూ
చి కటాక్షించితి నిన్ను దూత వనుచున్ ♦ శీఘ్రంబ నేఁ డాజిలోఁ
బ్రకటింతున్ నిజవిక్రమస్ఫురణశుం♦భత్ప్రౌఢిమం జూడుమా. 124

వ॥ నిమేషమాత్రంబునం దొలంగక చక్కని టుల నిలుతు వేని భవన్మదం బణఁచి దివిజులనందఱఁ బట్టి శృంఖలాబద్ధులఁ జేయుదు నని భానుకోపుండు గర్వోక్తు లాడిన విని వీరబాహుం డిట్లనియె. 125

క॥ ఏమని పలికెదు దానవ, తామసమున నిపుడు పండి♦తంమన్యుఁడవై
వేమరు నీతోడను సం,గ్రామార్థిని నన్ను దూత♦గా నెన్నకుమీ. 126

క॥ బలశౌర్యంబులు దూతకుఁ, గలుగవొకో నీకి దేల ♦ కడు నభిమానం
బలఘుప్రౌఢిమ నాతో, బలుమఱు సమరం బొనర్పు ♦ భాసురలీలన్. 127

వ॥ అని వీరాగ్రగణ్యుండును మహాబలుండును నగు వీరబాహుండు పలికిన భాను
కోపుండు రౌద్రోద్రేకంబునఁ బదిశరంబులేసిన నతం డన్నిశరంబుల వానిని ఖం
డించె; నయ్యెడ, 128

క॥ శతసాయకములు దివిష,త్ప్రతిరోధి నిగుడ్చె, వీర♦బాహుఁడు తావ
త్శితశరములనవియన్నియుఁ, బ్రతిహతములొనర్చె బాహు♦బలము దలిర్పన్.

వ॥ మఱియు దనుజుండు శరసహస్రంబులఁ బఱపిన వీరబాహుం డన్నియుఁదనబాణం
బులఁ దుంచి దైత్యునిమీఁదసహస్రమార్గణంబులుఁబ్రయోగించె; నయ్యసుర
వర్యుండును దశసహస్రమార్గణంబులఁ బ్రయోగించిన వియన్నియుఁ దుత్తుమురుఁ
జేసి వీరబాహుపై లక్షనారాచంబులు నిగుడించె; సుపర్వోత్తముండును తావ
ద్విశిఖంబుల ఖండించి యసురమీఁద దశలక్షశిలీముఖలఁ గురిసె; నసురవైరియు
దశలక్షబాణంబుల వాని వారించి వీరునిపై శతలక్షలబాణంబులు వర్షించె;
నవ్వీరపుంగవుండు నంబకశతలక్షల నవియన్నియు భగ్నంబు గావించి దానవుని
మీఁద శతసహస్రకోటిబాణంబులఁ బఱపె; శూరసుతుం డన్నియుపిశిఖంబుల
వాని దునుమాడి ప్రళయమేఘంబు కైవడి దేవవల్లభుమీఁద ననేకశరపరం
పరలు గురిసె; గుహానుజుండు నట్టహాసం బొనర్చి రోషభీషణుండై సంవర్తఘనా
ఘనంబుపగిది శూరాత్మజుమీఁద శతవర్షంబులు వర్షించె; నిట్లయ్యిరువురు
సమరంబు సలుపునెడ నతివిచిత్రంబుగా ధనుర్గుణారవస్తనితభయదంబును, గర
వాలప్రభాపటలసౌదామినీపరీవృతంబును, శరాసారపిహితాశేషదిగంతార్కమం
డలంబును, నకాండధవళాతపత్రఫేనలాలక్ష్యమాణశరవాహినీమధ్యపరిభ్రమ
ద్రథమహీధరజాలంబును, తిర్యక్ప్రసారితబాణవిభావిలోకితపరస్పరముఖంబును
నై దుర్దినంబు సూపట్టె. 130

క॥ అనిమిషులయ్యును దివిజులు, సనిమేషతఁ జూచి రపుడు ♦ సమరక్రీడన్
ఘనబలుఁడు భానుకోపుఁడు, గని యాశరదుర్దినంబుఁ ♦ గడురోషమునన్. 131

వ॥ విజృంభించి వీరబాహునివివిధాస్త్రంబులును, శరాసనంబును ఖండించి నిదాఘ
మేఘంబు కైవడి గర్జారవం బొనర్చిన, 132

ఆ॥ వీరబాహుఁ డంత ♦ వేఱొక్క విల్గొని, యస్త్రతతులఁ దునిమె ♦ నసురువిల్లు
దానవుండు నొండు♦ధనువుఁ గైకొని వేగ, మార్వ్వరవము దెసలఁ♦బర్వఁజేసి. 133

వ॥ అనేకబాణసహస్రంబుల నతనివక్షంబు గాఢ నేసిన, 134

క॥ కోపమున వీరబాహుఁడు, దీపించుచు గడిమి సప్తతీవ్రశరములన్
బాపాత్ము దనుజుమకుటము, భూపతిత మొనర్చి యార్చె భుజబల మెసఁగన్.

ఉ॥ దానవమౌళి వేఱొక యుదంచితరత్నకిరీటమున్ దలన్
బూనఁగ నంతలోఁ గవచమున్ దునిమె న్నిశితాస్త్రపంక్తి నెం
తేనియు వీరబాహుఁ డతితీవ్రపరాక్రమ మొప్ప నప్పు డా
భానుఁడు భానుకోపునివిపద్దశఁ జూచి చెలంగెఁ బ్రీతుఁడై. 136

వ॥ అంత భానుకోపుం డలుక వొడమ శరాసనంబు సజ్యంబు గావించి గుణధ్వనిం జేయుచు నిష్ఠురనారాచసహస్రంబులు వీరబాహులలాటంబున నాటించిన. 137

క॥ నాటినఁ దద్బాణంబులఁ, బాటవమునఁ బెరికి వీరబాహుఁడు మఱియున్
మేటిగ మహోర్వీరవములు, బాటిలఁ గడు నట్టహాసభాసురుఁ డగుచున్. 138

క॥ దనుజుని శిరమున వక్షంబున బాహాసంధులందు భుజములయందున్
సునిశితశరసంఘంబులు, ఘనవహ్నిజ్వాలలట్లఁ గడువడి బరపెన్. 139

వ॥ ఇట్లు పరపిన దనుజుండు నుల్లంబు తల్లడిల్ల శరాసనకోటి విన్యస్తహస్తుండై మూర్ఛాగతుం డయ్యె. 140

గీ॥ పాపపుంజస్వరూపుఁడౌ భానుకోపు, తనువుఁ గడురక్తధారాప్లుతంబు నగుచు,
పుష్పితంబైన కింశుకభూజమట్లు, చూడఁ దనరారె సంగరక్షోణి నపుడు. 141

వ॥ మఱియు నిమేషమాత్రంబున రాక్షసబలంబుపైఁ గవిసి వీరబాహుఁడు త్రిపురంబులఁ బురాంతకుండునుంబోలె రౌద్రోద్రేకంబున విజృంభించుచు సహస్రకోటిసంఖ్యాకంబు లగు నస్త్రంబులఁ బుంఖానుపుంఖంబులుగాఁ బ్రయోగించి సకలదనుజబలంబులఁ బొరిగొనియె; నయ్యవసరంబున. 142

సీ॥ సంగ్రామధారుణి శరదళితంబులై, దానవవీరులతలలు వరుసఁ
గనుపట్టె బాణభగ్నంబులై కొన్నియుఁ, బాథోధిలోపలఁ బడియెఁ గొన్ని,
పర్వతశిఖలను భాసిల్లె మఱికొన్ని, బహునదీనదములఁ బడియెఁ గొన్ని,
యంతరిక్షమునందు నలరారెఁ గొన్నియు, బ్రహ్మాండగతములై పరగెఁ గొన్ని
తనరెమఱికొన్ని యాత్మకాంతాజనముల, మ్రోలనత్యంతసంతాపమూలమగుచు
భయదముగనాడెమింటఁ గబంధసమితి, యెల్లెడలఁ బ్రేతసంఘంబు లుల్లసిల్ల.

వ॥ మఱియు నయ్యవసరంబున మేదోమాంసకర్దమభూయిష్ఠయుఁ, గేశశైవాలాకీలయు, నిర్దండధవళఛత్రఫేనమండలమండితయు, లుఠద్విపులశీర్షోపలదుర్ధర్షయు, ననేకకీకసవిసరశుక్తిపేశిసంయుక్తయు నగుచు రక్తనది ప్రవహించె; నవ్వేళ నుపరిభాగంబునఁ బరిభ్రమించు కాకకంకంబులును, బిశితంబును మెసవనుంకించు భైరవంబులును, గోలాహలంబులఁ జెలంగు పిశాచనిచయంబులును గలిగి సంకులంబుగ సమరాంగణము చూపట్టె. 144

క॥ ఆరీతి వీరబాహుని, నారాచమహానలంబు♦నఁ దితిసుతుల్
బోరిన్ మృతులై కూలఁగ, వారలఁ గని శూరసైన్య♦వరు లవ్వేళన్. 145

ఆ॥ విగతమూర్ఛలగుచు ♦ వేగంబ లేచిన, భూతవితతితోడఁ ♦ బోలుపెసంగ
నృత్తగీతవాద్య♦నిపుణత నన్యోన్య, మలరి రపుడు లసిత♦హసితు లగుచు. 146

వ॥ అంత నబ్భానుకోపుఁడు విగతమోహుండై బహుప్రకారంబుల హతంబులైన నిజసైన్యంబులం గనియు, నృత్తగానవినోదంబులం జెలంగు నశేషదివిజసైన్యంబుల నవలోకించియు నత్యంతచింతాకులస్వాంతుండై, 147

క॥ నాతోఁ బోరినవారలు, భూతలమున నపజయంబుఁ ♦ బొందుదు రోహో
యీతఁడు మహాబలాఢ్యుం, డీతనితో సాటియగునె ♦ యితరజనుఁ డిలన్. 148

క॥ అని నిముసంబున నితనిన్, దునుమఁగ లేకున్న ధను♦వుతో జ్వలదనలం
బునఁ జొత్తునని ప్రతిజ్ఞన్, దనరంగావించి కినుక ♦ దైంత్యేద్రుఁ డొగిన్. 149

వ॥ మహోన్నతంబైన సింహంబుఁబోలె గర్జింపుచుఁ ద్రిశిరస్కశరసహస్రంబులు వీరబాహుపయిం గురిసిన, 150

గీ॥ వీరబాహుండు తాదృశ♦విశిఖవితతి, ఖండితంబు నొనర్చెఁ ద♦త్కాండసమితి,
మఱియునిగుడించెనిష్ఠురాం♦బకసహస్ర,ములుత్రిదశవైరిపైశౌర్య♦మునమెఱయఁగ.

క॥ బలశాలి భానుకోపుఁడు, చలమొప్పగ నయ్యశేష♦సాయకతతులన్
బలుతునియలు గావించెను, విలసద్విశిఖములఁ గోప♦విహ్వలుఁ డగుచున్. 152

వ॥ మఱియు నిష్ఠురంబు లగు దశసహస్రాస్త్రంబులు నిగుడించి యతని రథాశ్వంబులను, సూతుని బరిమార్చిన నంత భూతసేనాధ్యక్షుండు కోపాటోపంబున వేఱొండు రథం బధిరోహించి యిన్నూరుబాణంబుల రథాశ్వంబులను, నన్నిశరంబుల సారథిని శరాసనంబును ఖండించివైచిన, 153

గీ॥ రాక్షసేంద్రుండు వేఱొండు ♦ రథమునెక్కి, భాసురముగ శరాసన♦పాణి యగుచు
సప్తశరములు కులిశాభ♦సాయకములు, పఱపె నవ్వీరబాహుపైఁ ♦ బ్రోథిదనర.

వ॥ వీరబాహుండు తద్బాణఘట్టనల నించుకవిషాదంబు నొందియుఁ జలంబు నూలుకొల్పుకొని రౌద్రోద్రేకంబునఁ బదునాల్గుశరంబుల శరాసనంబు విదళితంబుఁ జేసి యద్దనుజకుంజరుండు గంపంబునొంద సింహనాదంబొనర్చుచుఁ గ్రిమ్మరసహస్రవిశిఖంబులం దద్రథంబును దురంగంబుల సారథిం దెగటార్చి భాగతంబులం గావించి యంత నిలువక నిశితశతశిలీముఖంబుల నతనివక్షస్థ్సలంబు భేదించిన,

గీ॥ దాన నెంతయుఁగోపించి♦దానవుండు, వేఱొకమహోన్నతరథంబు ♦ వేగ నెక్కు
నంతలోనన దునుమాడె ♦ నతని వెనుక, నలరుఁదూణీరముల సహ♦స్రాంబకముల.

వ॥ అంత నద్దానవేంద్రుం డతనితోడఁ బవరంబుసేయ శక్తుండుగాక విభ్రాంతుం

డగుచు నతని శరకౌశలంబునకు నాశ్చర్యంబు నొంది వీనిశరంబులకు మాఱు ప్రయోగింప నెద్ది యని చింతించి, సర్వవ్యామోహకారకంబును, నఖిలభువన భయప్రదంబును, నంధీకృతసకలలోకలోచనంబును, మహామాయాకరంబును, మోహకమోహకంబును, భీషణభీషణంబును, నగుసమ్మోహనాస్త్రంబు సమంత్రకంబుగాఁ బ్రయోగించె నంత. 157

గీ॥ అఖిలభూత సేనాధిపుల్ ♦ స్వాయుధములు, దారుణంబుగఁ గుఱిసిరి♦దానిమీఁద
నదియునొక్కింత లెక్కింప ♦ కస్త్రసమితి, వేగజనుదెంచెనాభూత♦వితతియద్రువ.

వ॥ అంత నవ్వీరబాహుండు నమ్మహాస్త్రంబుఁ గనుంగొని, సకలశస్త్రాస్త్రంబులాక్రమించి మహాభయంకరంబై యెవ్వరికిం దేరిచూడ నలవి గాక యనివార్యంబగుచు నద్భుతంబుగా వచ్చుచున్నయది యిది యేమొకో యని వ్యాకులచిత్తుండగుచు నుండె; నంతలోన నరుదెంచి యమ్మహాస్త్రం బమ్మహామహునితోడంగూడ సకలభూతసైన్యంబుల నత్యంతమూర్ఛాగతులం జేసిన, 159

గీ॥ స్తంభములవోలెఁగొందఱు♦సైన్యనాథు, లరదములమీఁద నిశ్చేష్టు♦లగుచునిలిచి
రవనిఁగొందఱుతమతమ♦యాయుధములు, చేతనిడుకొనిమూర్ఛనుఁ♦జెందిరొగిని.

వ॥ అప్పు డవ్వీరులు బాలురకేనియుం జయింపనలవికాక యుండిరి. 161

గీ॥ భానుకోపుఁడు సంతోష♦భరితుఁడగుచు, భూతసేనాధిపతులపై ♦ భూరివిశిఖ
తతులు వర్షించె సంగర♦ధరణియందు, రక్తసిక్తాంగులుగఁజేసి♦రహిఁజెలంగ. 162

వ॥ అదియఖిలం బెఱిఁగి సకలభూతహృదయనివాసుండును, దయాపయోనిధియు, సచ్చిదానందవిగ్రహుండును సుకుమారాంగుండునునగు కుమారుండు హేమకూటపురంబున సకలసురగణంబులు పరివేష్టించి కొలువ దివ్యసింహాసనాసీనుండై యుండి, యమ్మోహనాస్త్రంబు నివారింపఁదలఁచి మోహనాశంబును మహాఘోరంబును నగు నమోహనాస్త్రంబుఁ బ్రయోగించిన, 163

సీ॥ ప్రళయకాలాంభోద♦పటలధ్వనులువోలెఁ, బటుతరచిటచిటా♦ర్భటులు నిగుడ
సంవర్తమార్తాండ♦చండప్రభలఁబోల్కి, నుజ్జ్వలధగధగ♦ద్యుతులు వెలుఁగ
కల్పాంతసమయాగ్ని♦ఘనకీలలట్లను, మంటలు బురఁబుర ♦ మింటి కెగయ
విలయానిలంబుల♦వీఁక గరుద్వాత, విసరంబుఁ బిసఁబిసఁ ♦ దెసల విసర
పటుజవోద్వృత్తి బ్రహ్మాండ♦భాండ మవియ, సకలభువనంబులెల్లను♦ సంచలింప
నసదృశోద్ధతినరుదెంచి♦యలయమోహ, నాస్త్రమమ్మోహనాస్త్రంబు♦నవనినణఁచె.

వ॥ అప్పుడు వీరబాహుప్రముఖనిఖిలభూతసేనాధిపతులు నిమరమేల్కొనినవిధంబున విగతమోహులై లేచి రిట్లు సమ్మోహనాస్త్రంబు నివారించి యయ్యమోహనాస్త్రంబు మఱల గుహాంతికంబుఁ జేరె నయ్యెడ; 165

క॥ వీరవరులెల్ల లజ్జా, పూరితహృదయులగుచు మన♦భుజబల మేలా
పోరఁ బ్రత్యస్త్రక్రియ, నేరకపోయితిమి గుహుఁడు ♦ నేఁడు కరుణతోఁ. 166

వ॥ మనలనందఱ రక్షించె నని సంతోషంబున వేదాంతగుంభితంబులైన స్తోత్రంబుల నప్పార్వతేయుని వినుతించి, భూతాధిపతులు మగుడ నద్దానవేంద్రునితోడ యుద్ధంబున కుపక్రమించిరి. 167

క॥ దురమునను భానుకోపుని, బరిమార్పంగందలంచి చటుల ♦ భాసురశౌర్య స్ఫురణం బాశుపతాస్త్రముం, బరగం గైకొనియె వీర♦బాహుం డలుకన్. 168

―* భానుకోపుని పలాయనము *―

క॥ అది చూచి భానుకోపుండు, మదిలో భయమంది దీని♦మారుకొనంగన్ గదనములోం బ్రత్యస్త్రం, బదినేం దైనైతి నెటులం ♦ నాజి నొనర్తున్. 169

వ॥ అని సత్వరంబుగా నగరంబున కరిగి, పాశుపతాస్త్రంబుంగొని యితనితోడం బవరంబుసేయ మగుడివచ్చెద నని నిశ్చయించి, సూక్ష్మరూపంబున రథంబు విడిచి నానాదైత్యసమాకులం బగు పురంబుం బ్రవేశించి, రాజవీథుల నందందు నలరు నిందుకాంతోపలవేదులందు నెరవొందుచు శ్రుతిమరందంబులుగా నభినవగానంబులు విను దానవసందోహంబులను, ద్యూతక్రీడావినోదంబుల మోదంబునొందు రక్కసివీరులను వీక్షింపుచు దివ్యరత్నవిచిత్రితంబగు నిజమందిరంబు సొచ్చి, మనోహరగాత్రులగు సుందరీజనంబులచేతం గృతోపచారుం డయ్యు నయ్యసురవరవల్లభుండు రణపరాభవంబువలన విన్ననై విన్నాణంబు దక్కియుండె. 170

క॥ అల భూతపతులు గోలాహలరవము లొనర్చి రమరు ♦ లంబరవీథిన్ జెలువుగ విరులం గురిసిరి, పలుమారుం జెలంగె దివిజ♦పటహధ్వనులున్. 171

వ॥ ఆసమయంబున భూతగణంబులు వీరబాహునిం గని మన మిప్పుడు సని పురంబుం జొచ్చి వధూసమేతంబుగా దైత్యవరుం బట్టి తేవలయు నిదియ సమయం బని విన్నవించిన వీరబాహుం డిట్లనియె. 172

క॥ విదితముగ నెవ్వండేనియుం, గదనమునం బరాజయంబుం ♦ గాంచినచో వానిదెసన్ మగుడంజని భయ, ప్రదుం డగుట యధర్మ మండ్రు ♦ పండితు లుర్విన్.

వ॥ అతండు మగుడ యుద్ధమునకుం జనుదెంచె నేని నేన సంహరించెద నిదినిశ్చయంబని వీరబాహుండు పల్కిన విని భూతసేనాధిపతులు ప్రహృష్టాంతరంగు లగుచు నిజపురంబునకుం జనిరి. 174

గీ॥ భానుకోపున కగు పరా♦భవముం గాంచి, భానుం డపరాద్రి భీతిచే♦బలెను వ్రాలె భూతసైన్యంబు జితదైత్య♦పుంజమగుచు, స్కందుసన్నిధిం జేరె నా♦నంద మొంది.

వ॥ ఇట్లు చేరి వీరబాహుప్రముఖనిఖలసేనాధిపులు కార్తికేయుచరణారవిందంబుల కెఱంగి సంస్తుతించి సకలవృత్తాంతంబును విన్నవించిన, 176

క॥ పరిపూర్ణకృపాదృష్టిన్, శరవణభవుం డఖలభూత♦సైన్యాధిపులం బరికించి నిజగృహంబుల, కరుగని యోగించె నిరుప♦మాదర మొదవన్. 177

భానుకోపుని పలాయనము.

వ॥ వారు కుతుకంబు దనర బాహులేయుని యనుమతి వడసి నిజగృహంబులకుం జని రక్కడ, 178

చ॥ సుతుని పరాభవంబు విని శూరుఁడు దూతముఖంబున న్మహో
గ్రత దనరార నేన రణరంగములోన సమస్తభూతసం
తతులను దద్విభుల్ విశిఖధారల గీటణఁగింతు నంచు న
న్నతధృతిఁ బల్కి యాత్మసదనంబులు సేరగఁ బంచి దూతలన్. 179

వ॥ అద్దానవేంద్రుండు చింతాకులస్వాంతుం డగుచు నారేయిఁ గడపి తదనంతరంబ యుషఃకాలం బగుడు లేచి కాలోచితకృత్యంబులు నిర్వర్తించి, 180

తే॥ అనుపమం బగు రత్నసింహాసనమున, దానవేంద్రుండు నివసించి తనబలంబు
నెల్లఁ దోతేర వేగ ననేకకోటి, దూతలనుఁ బంచె నిఖిలదిగ్వ్రాతములకు. 181

వ॥ అంత నద్దూతలు సని తత్తద్ద్వీపంబులఁ బర్వతప్రదేశంబుల నుండు సకలసైన్యనికాయంబుల వేగంబఁ దోడ్కొని వచ్చిన, 182

గీ॥ శూరపద్ముండు వైభవస్ఫురణ మెఱయఁ, గనకనిర్మితగోపురాగ్రంబు నెక్కి
సరస వీక్షించె నుత్కంఠ శతసహస్ర, సంఖ్యవాహిను లగు నాత్మసైన్యములను.

వ॥ ఇట్లు చూచి సంతోషభరితుండై గాంగేయమయం బగు నయ్యుత్తుంగగోపురాగ్రంబు డిగ్గి యంత, 184

సీ॥ ఇంద్రచాపప్రభ నెనయు మేఘమువోలె, రత్నచిత్రితధనుర్ధారి యగుచు,
విద్యుత్ప్రభాస్ఫూర్తి వెలయు నభ్రము లీల, సౌవర్ణదీప్తినిషంగుఁ డగుచు
శుభ్రఖగావళి సొంపొందుఘనమట్లు, ద్రోణమాల్యాలంకృతుండు నగుచుఁ,
గైలాస మందర కనకాద్రుల జయింపఁ, దగునింద్రలోకరథంబు నెక్కి,
ప్రాసతోమరకరవాల పరశుదండ, భిండివాలాదిసాధనబృంద మలర,
ధ్వజము లభ్రగంగోర్మికావళుల నొరయ, దానవేంద్రుండు గదలె సోదరులతోడ.

వ॥ ఇట్లు జైత్రయాత్రాసముత్సుకుండై నిఖిలమంత్రులును మహాబలపరాక్రమవంతు లగు సేనాపతులును రథారూఢులగుచు వెన్వెంటఁ జనుదేర రాజమార్గంబుఁ దాటి, గోపురద్వారంబు జేరి సింహవక్త్రతారకసుతు లగు వసురేశానాది శూరకులను, సేనాధిపతులనుం గాంచి ముందఱ నరుగ నియోగించి భేరీ, పటహ, కాహళ, డిండిమ, ఝర్ఝరాది ఘోషంబులును, వీణా, వేణు, శంఖ నినాదంబులును, తురంగసంఘహేషారవంబులును, మత్తమాతంగబృందబృంహితంబులును, రథచక్రనేమిధ్వనులును, సేనాభటసింహనాదంబులును, వందిమాగధకోలాహలంబులును, ప్రళయకాలార్ణవకల్లోలనిస్వనభయదంబు లగుచు మెరయ, ననేకసేనాసమేతుండై నానారత్నవిచిత్రితంబు లగు ఛత్రంబుల నీడ శూరపద్ముండు సంగరాంగణంబున కరుగు నంత, 186

క॥ సేనాపాదోద్ధతమై, మానుగ ధూళీచయంబు ♦ మహి నెగసి దివిన్
భానుని గప్పిన తమ మొం, తేనియుఁ గనఁబడె నకాండ ♦ దీపితమగుచున్. 187

వ॥ అప్పు డింద్రుండు తదాగమనంబు సేనానికి విజ్ఞాపనంబుఁ జేసి నమస్కరించి యిట్లని ప్రార్థించె. 188

క॥ కరుణార్ద్ర! భక్తవత్సల!, శరవణసంభూత! సకల ♦ జగదారాధ్యా!
దురితాత్ముం డగు శూరుని, బరిమార్పుము వచ్చె నిపుడ ♦ భండనమునకున్. 189

వ॥ అని యిట్లు పురందరప్రార్థితుండై స్కందుండు శూరసంహారంబున కుద్యోగించి సింహాసనంబు డిగ్గి సారథియైన సమీరణుం జీరి సత్వరంబుగా రథమ్ముఁ దెమ్మనవుడు,

క॥ పవనుఁడు పర్వతసదృశము, వివిధమణిప్రోజ్జ్వలంబు ♦ విభవాఢ్యంబున్
జవనాశ్వసంఘకలితం, బవురథముం దెచ్చి నిలిపె ♦ నాక్షణ మెదుటన్. 191

తరల॥ హరివిరించిపురందరామరు ♦ లంఘ్రిసేవకులై మహా
పరమభక్తిని వెంటఁ గొలువ వి ♦ పంచికాయతపాణియై
సురమునీంద్రుఁడు సారెఁ బాడగ ♦ సొంపుమీర మహర్షులున్
వరుసఁ జేరి భజింప భాసుర ♦ వైభవోన్నతి రంజిలన్. 192

స్రగ్ధర॥ స్ఫూర్జన్నిస్సాణభేరీ ♦ స్ఫురదురుమురజా ♦ స్తోకతూర్యస్వనంబుల్
భర్జింప న్వార్ధివీచీ ♦ ప్రకటపటురవ ♦ ప్రౌఢిమ న్నిండి దిక్కుల్
నిర్జాడ్యప్రజ్ఞవంద్యా ♦ ల్నిజగుణకథలున్ ♦ నిర్భరాంభోదశశ్వ
ద్గర్జానాదంబు లొప్ప ♦ న్గరిమఁ బొగడఁగా ♦ గాయకు ల్మ్రోలఁ బాడన్. 193

వ॥ మఱియు ధవళాతపత్రచామరధ్వజపాణులై గీర్వాణులు సకలోపచారంబు లొనర్ప సుబ్రహ్మణ్యుఁడు స్యందనారూఢుండై వెడలె, నపుడు, సకలసేనాధిపతులును, సర్వాభరణభూషితు లగుచు వివిధాయుధభరితంబులగు తేరు లెక్కి చనిరి; భూతగణంబులును సింహనాదంబు లొనర్చుచుఁ దోడనఁ జనిరి. 194

గీ॥ సకలసైన్యాంఘ్రిధృతధూళి ♦ సముదయంబు, లబ్జబాంధవమండల ♦ మావహించె
వేగ సన్నద్ధు లగుచును ♦ వీరులెల్ల, భండనస్థలిఁ జేరి రు ♦ ద్దండపటిమ. 195

వ॥ అంత నంభోధిచేత బాడబానలంబు వోలె భూతసైన్యంబు లసురసైన్యంబులచేత నావృతంబు లయ్యె. 196

క॥ భూతంబు లపుడు భూజవ్రాతంబులు భూధరము ల ♦ వారిగ శిలలున్
దైతేయగణంబులపై, నాతతభుజశక్తి వైచి ♦ రద్భుత మెసఁగన్. 197

క॥ అల దైత్యవరులు కోపో, జ్జ్వలులై యార్చుచు మహోగ్ర ♦ శస్త్రప్రతతుల్
బలిమిమెఱయంగఁ గురిసిరి, చలముం బాటిల్ల భూత ♦ సంఘములపయిన్. 198

వ॥ మఱియు భూతాగ్రగణ్యులపై నానావిధాయుధంబులఁ బ్రయోగించినఁ బ్రళయకాలంబట్ల గణంబులు రౌద్రోద్రేకంబున నసురబలంబులపై కురికి యనివార్య

శౌర్యధైర్యంబు లడరఁ గాల్బలంబులచేతఁ గాల్బలంబులను, సైంధవంబులచేత సైంధవంబులను, గజంబులచేత గజంబులను, నరదంబులచేత నరదంబులను, బదియు నూఱ్వేయుసంఖ్యల నొక్కపెట్టఁ జక్కడంచి, నెక్కుడు చలంబున నుక్కు మిగుల మఱియు నేనుంగులఁ దురంగంబుల నసురుల పాదంబులఁ గీలించి దిర్ది రం ద్రిప్పి దెప్పరంబడరఁ బుడమిం జదిపి రంత, 199

క॥ భూతగణంబులు బఱపు మ,హాతతవృక్షాద్రిశిలలు ♦ నసురవరేణ్యుల్
స్ఫీతనిశాతనిజాయుధ,ఘాతంబులఁ దునియలుగను ♦ గావించి రొగిన్. 200

వ॥ మఱియు నసురులు మహాసంహారభీషణులై భూతగణంబులపై నానావిధాయుధంబులఁ బ్రయోగించిన భూతగణంబులు పరిభూతంబు లగుచు భీతిం జెంది పఱచియు మగుడ ధైర్యం బవలంబించి తాదృశంబులగు దండఖడ్గాద్యాయుధంబులఁ గొని యారక్కసుల ముక్కులుం జెక్కులుం గాళ్లును వ్రేళ్లును శిరంబులును గరంబులును నురంబులును నురుమాడి, రప్పు డద్దనుజకబంధసంబంధ ప్రవాహినీభూత శోణితకబంధంబులతోడ సంగరాంగణంబు నూపట్టె; నంత, 201

గీ॥ అది గనుంగొని యతిశూరుఁ ♦ డలిగి వెంట, రాగ ద్విసహస్రరథములు ♦ రథము నొకటి
దశసహస్రాశ్వయుతమును ♦ దనర నెక్కి, దశదిశలు నిండ సింహనా ♦ దం బొనర్చె.

—* ఉగ్రుఁడు నేర్పున నతిశూరు హత మొనర్చుట *—

వ॥ భూతగణంబులపై ఘోరనారాచనిచయంబులఁ గురిసె నప్పు డుగ్రుం డను భూతాగ్రగణ్యుండు ప్రళయకాలోగ్రుం డగుచు మహాఘోరంబుగా నార్చి దండంబుఁ గొని ప్రచండకోపంబున నతిశూరునివక్షంబు బిట్టడచి కవచంబు విదళించె; నంత, 203

క॥ అతిశూరుఁడు హృదయంబున, నతిశయకోపంబు గదుర ♦ నంబకతతులన్
శతసాహస్రము లేసెను, ధృతి నతనిశరీరమున రు ♦ ధిరము దొఱఁగన్. 204

వ॥ అంత నయ్యుగ్రుం డాగ్రహంబున నఖర్వం బగుపర్వతంబుఁ గొని దనుజువరదంబుపై నేసినఁ దత్పతనంబున నది శతధా భగ్నం బయ్యె; నంత దైత్యుండు సమున్నతం బగు నొండొకరథం బధిరోహించునంతలోన నద్దేవవర్యుండు పాదఘాతంబు నప్పవనజవంబు లగు తదశ్వంబుల నేలం గూల్చె. 2

గీ॥ అంత దైత్యుండు పటునిశి ♦ తాస్త్రశతము, లుగ్రుపై నిగుడించె న ♦ త్యుగ్రుఁ డగుచు
వానిశరముల నతఁడు దు ♦ ర్వారమహిమ, దండమునఁ జెండివైచె ను ♦ ద్దండలీల. 206

వ॥ వెండియుఁ దద్రథంబు భగ్నంబుఁ జేసిన దాన నద్దానవుండు పూర్వప్రకారంబున మహోన్నతంబైన వేఱొండు రథంబు నెక్కి ప్రళయాగ్నిసమప్రభంబును మహాఘోరంబు నగు నాగ్నేయాస్త్రంబుఁ బఱపిన, 207

మ॥ అది కల్పాంతఘనాఘనోత్కరసము♦ద్యద్ఘోషము న్జేయుచున్
జదలున్ దిక్తటులు న్విభాసిలఁగ భా♦స్వద్దీప్తిఁ జూపట్టుచున్
జెదరన్ గ్రిక్కుచు విస్ఫులింగతతులన్ ♦ శీఘ్రంబ యాయుగ్రునిన్
గదియం గన్గొని దాని వాఁడు నిజహృ♦త్కంజాతపీఠంబునన్. 208

గీ॥ గుహుని భజియించి తత్కృపా♦మహిమవలన
మ్రింగె నయ్యస్త్ర మదియట్లు ♦ మ్రింగఁ జూచి
యలిగి దనుజేంద్రుఁ డొగి వారు♦ణాస్త్ర మపుడు
జలమయంబుఁ బ్రయోగించె ♦ శౌర్య మెసఁగ. 209

క॥ భయదంబగుచుఁ దదస్త్రము, రయమునఁ జనుదెంచె బహుత♦రంగౌఘయుతం
బయి వచ్చు జలధికైవడి, జయ మలరఁగ నుగ్రుఁ డదియుఁ ♦ జయ్యన మ్రింగెన్.

మ॥ బలురోషంబున దానవుండు మఱియున్ ♦ బ్రహ్మాస్త్రముం బూని యు
జ్జ్వలలీలన్ బఱపన్ దదస్త్రము చతు♦ర్వక్త్రంబు లింపొంద ది
క్కులు వెల్గొంద నిజప్రభావళులచే ♦ ఘోషంబులున్ మీఱ ని
స్తుల వేగంబున నాస్యమున్ దెఱచుచున్ ♦ శుంభద్గతిన్ వచ్చినన్. 211

క॥ దానిం గైకొని యుగ్రుఁడు, సేనానిన్ సంస్మరించి ♦ శీఘ్రము మ్రింగెన్
మానుగ పూర్వం బట్లన, నానాస్త్రము లిట్లు మ్రింగిన ♦ న్గని యలుకన్. 212

వ॥ దానవుండు సర్వసంహారకారకంబును, సమరపరాజితశత్రునికరంబును, సముగ్రనినదపూరితదిగంతరాళంబును, నెందు నప్రతిహతంబును నగు నారాయణాస్త్రంబు నుగ్రుపైఁ బ్రయోగించిన, 213

గీ॥ అదియు బహురూపములతోడ ♦ నఖిలదిశలఁ, దేజరిల్లఁగఁ జేయుచు ♦ దీప్తి మెసఁగఁ
బ్రళయపటుఘోరసంరావ♦భయదమగుచు, మీఁద నరుదేర వెఱవక ♦ మేటి కడిమి.

వ॥ భూతసేనాగ్రణి యగు నుగ్రుండు గుహుని సంస్మరించుచు సింహనాదంబుతోడ గర్జించుచు నవ్వైష్ణవాస్త్రంబును గబళించె; నంత, 215

క॥ దానవనాథుఁడు గనుఁగొని, వానిపరాక్రమము వీఁడు ♦ వనరుహగర్భుం
డో నారాయణుఁడో?, నగజానాథుఁడొ? యీతఁ డస్త్ర♦సమితికి నిలువన్. 216

వ॥ ఇమ్మహావీరుం డొక్కఁడ దివ్యాస్త్రంబులన్నియు నవలీలం గబళించె; నిట్టివీర్యధైర్యంబు లెందైనను గంటినే? యని యాశ్చర్యంబు నొందుచు నద్దనుజవర్యుండు భయకంపితవిగ్రహుం డయ్యె; నిఖిలదనుజులును భీతిం జెందిరి. 217

గీ॥ గగనమునసుండి నిర్జర♦గణము లెల్లఁ, దత్పరాక్రమమహిమఁ జి♦త్రముగఁ జూచి
మదిని హర్షించి పద్మసం♦భవునితోడ, నితని కీ వీర్యధైర్యంబు♦ లెట్లు గలిగె? 218

వ॥ అని యడిగినఁ గమలగర్భుండు దివిజుల కిట్లనియె. 219

గీ॥ భర్గునాశ్రితగణములోఁ ♦ బ్రఖ్యుఁ డితఁడు, ప్రియుఁడు సతతంబుఁ బార్వతీ ♦ ప్రియున కెప్డు
కలుగు నతని పైగుహుకటా ♦ క్షుం బితం డ,జాండములనన్ని క్షణములోఁ ♦ నణపఁజాలు.

వ॥ మఱియు నాహవంబున విష్ణుచక్రంబుఁ గైకొన్న గణవర్యునకంటె నితం డధికుం
డగు; నితని పరాక్రమంబు గణింప నలవి కాదు; వినుండు సురాసురపూజ్యులును,
పవిత్రీకృతసకలభువనులును, మహాదేవకుమారాసక్తహృదయులును నగు మహా
మహుల కెయ్యది యశక్యం బని పద్మగర్భుండు వలికిన సర్వసుపర్వులు శ్రోత్ర
పర్వంబులుగా విని నిజహృదయాంబుజంబుల గుహుని సంస్మరించుచు, నేత్రం
బుల సంతోషబాష్పంబు లొలుకఁ బులకాంకితదేహులై యితని కితోధిక
బలం బొగాత మని యాశీర్వదించిరి. 221

గీ॥ అంత దానవవల్లభుఁ ♦ డాత్మయందు, నేయుపాయంబుచే నాజి ♦ నితని గెల్తు
నకట సంధింతు నితనిపై ♦ నస్త్రమెద్ది, యనుచుఁ జింతాభరాన్వితుఁ ♦ డగుచు నపుడు.

వ॥ అత్యంతభీషణంబును, మహాసంహారకారకంబును నగు పాశుపతాస్త్రంబు నారిం
బోసి మనంబున నర్చించి, సమంత్రకంబుగాఁ బ్రయోగించిన 223

సీ॥ ప్రళయకాలోదగ్ర ♦ భర్గాట్టహాసభీ, షణమహానిర్ఘోష ♦ సహిత మగుచు?
జవసముద్భూతోరు ♦ ఝంఝానిలధ్వన, త్కులధరాధరగుహా ♦ కుహర మగుచు,
నుద్ధ్వాంతయమభట ♦ ప్రోద్యద్విషానల, వివిధఘోరాయుధా ♦ న్వితమగుచు,
కంపితానేకలో ♦ కవ్రాతసంస్థిత, సకలచరాచర ♦ జాల మగుచు,
భూతసైన్యాధిపశ్రేణి ♦ భీతిఁ జెంద, గరిమ నేతెంచు నయ్యస్త్ర ♦ వరముఁ గాంచి,
నేలదండంబు బడ వైచి ♦ కేలు మోడ్చి, యుగ్రుఁ డత్యంతభక్తిన ♦ య్యుగ్రుఁ దలఁచి.

క॥ మనమునఁ బంచాక్షరినిన్, ఘనమతి జపియించుకొనుచుఁ ♦ గావుము కరుణాం
బునిధీ! శివ! శంకర! హర!, యనుచున్ శరణంబు నొందె ♦ నతిభీతిమెయిన్.

వ॥ ఇట్లు శరణంబు నొందిన, 226

గీ॥ హరుననుజ్ఞను బాశుప ♦ తాస్త్రమంత, నుగ్రునంటక మఱలె న ♦ య్యుగ్రుకడకు
నసుఁడు సూతునివచనంబు ♦ లాలకించి, యఖిలమును లద్భుతంబంది ♦ యతని కనిరి.

గీ॥ సూత! యెందును దైవత ♦ వ్రాతమునకు, వంద్యమగుచును సర్వాస్త్ర ♦ వరము నగుచు
నలరు పాశుపతం బేల ♦ నతని నంట, కవలఁ జని యెను? వినిపింపుఁ ♦ డయ్య మాకు.

వ॥ అని యిట్లడిగిన సర్వార్థవిదుం డగు సూతుం డమ్మునీంద్రుల కిట్లనియె. 229

క॥ పురహరుఁడు పాశుపతముం, గర మొసఁగుచు నతని కనియెఁ ♦ గదనస్థలిలోఁ
బరఁగ నిరాయుధుమీఁదను, బరపిన నది మగుడ నాదు ♦ పజ్జన్ జేరున్. 230

వ॥ అని యీశ్వరుం డాజ్ఞాపించుటం జేసి యమ్మహాస్త్రంబు శంభునికటంబుఁ జెందె.

గీ॥ వ్యర్థమైనట్టి పాశుప ♦ తాస్త్రమహిమఁ, గాంచి యతిశూరుఁ డాదిగా ♦ గల సురాసు
లధికభయకంపితాంగులై ♦ హతమనోరథులు నగుచునుండి రత్యంత ♦ దుఃఖములను.

క॥ కోలాహలములు సెలఁగెను, చాలగభూతముల, దేవ♦సంఘము విరులన్
లీలం గురిసెను మొఱసెను, నైలింపమృదంగపటహ♦నాదములు దివిన్. 233

వ॥ ఆసమయంబున నతిశూరుఁడితస్తతోధావనంబులఁ జెలంగు నఖిలభూతంబుల నవలోకించి విశీర్ణంబులై విఫలీకృతంబులైన నిజాయుధంబుల నేవగించి రథారోహణంబు మాని పాదచారియై దండంబు కేలం గీలుకొల్పి మహాభయంకరగర్జారావంబుల భర్జింపుచు నుగ్రుపైఁ గవిసి వక్షస్థలతాడనంబుఁ గావించిన, 234

క॥ కుపితుఁడయి భూతనాథుం, డపుడు మహోద్దండలీల ♦ నాహవకేళీ
నిపుణుఁడగుచు దండంబున, గపటాత్మున్ దనుజు గెడపె ♦ ఖచరులు పొగడన్.

వ॥ ఇట్లతిశూరుండు హతుండైనఁ గనుంగొని భూతసేనలు సముద్రంబు ఘూర్ణిల్లు కరణిఁ గోలాహలధ్వని యొనర్చిన, 236

—* అసురేంద్రుఁడు కనకాదుల కదనంబునఁ గడతేర్చుట *—

క॥ అసురేంద్రుఁ డపుడు రోషం, బెసఁగ శరాసనముఁబూని ♦ యేపడరఁ బయో
దసమధ్వనులం జేయుచు, వెస వచ్చుటఁ జూచి భూత♦వితతి చలించెన్. 237

వ॥ అప్పుడు, 238

గీ॥ కనకుఁ డనుభూతగణపతి♦కడిమిమెఱయ, నసుర నెదిరింపఁ దెలియక♦నతనిబలము
దనుజుఁడుద్ధతిమీఁద♦ త్తనువునందు, బాణమొక్కటిబఱపెను♦ద్భటనిరూఢి. 239

మ॥ కనకుం డంతఁ గరంబునం బెలుఁచఁ ద♦త్కాండంబు ఖండించి చ
య్యనఁ దత్స్యందన మెక్కి సూతుని సము♦ద్యత్ప్రౌఢిమ న్గూల్చి సిం
జిని దంతంబుల నానఁబట్టి శతధా ♦ భిన్నంబుఁగావించి గ్రి
క్కున నుద్యత్పటుసాహసం బడర బ♦ల్కోపంబు దీపింపఁగన్ 240

క॥ అనుపమబలుఁ డుద్ధతిచే, ఘనపర్వతమొండు వెఱికి ♦ కదనావని న
మ్మనుజాశనుపై వైచిన, దనుజుఁడు వేఱొండు ధనువు ♦ ధరియించి వెసన్. 241

క॥ ఎనిమిది శిలీముఖంబుల, దునుమాడి ధరాధరంబు ♦ దురమున మఱియున్
సునిశితసహస్రశరములఁ, గనకుని ధరఁగూల్చె శౌర్య♦గరిమ దలిర్పన్. 242

వ॥ ఇట్లు కనకుండు వడిన దానవేంద్రుండు వేఱొక్కసూతు నమర్చుకొని శతాంగంబు భూతంబులమీఁదఁ దోలిన, 243

ఉ॥ మత్తగజంబుమీఁద వడి ♦ మార్కొను సింహమువోలె సాహసో
ద్వృత్తి సెలంగ గర్జిలుచు ♦ వేగమ పర్వతముం బెగల్చి యు
న్మత్తుఁ డొకండు భూతగణ♦నాథుఁడు తద్రథసైంధవంబులన్
దుత్తుమురై పడం బఱపె ♦ దోర్బలమొప్ప రణాంగణంబునన్. 244

వ॥ అంత నసురేంద్రుండు గట్టలుక రెట్టింపఁ బిడుగులంబోని వాడినారసంబులతనిపైఁ బరపిన నతఁడు తద్బాణఘట్టనల నిలువంజాలక రుధిరంబుఁ గ్రక్కుచు

నిమేషమాత్రంబున మూర్ఛాపరవశుండగుటయు, 245

క॥ అంతన్మత్తాహ్వయుఁ డొకఁ, డెంతయు ఘనరోషభీష♦ణేక్షణుఁ డగుచున్
జెంతనొకపృథునగంబు ని, తాంతబలస్ఫూర్తిఁ గొనుచు ♦ దానవు నెదిరెన్. 246

వ॥ ఆసమయంబున దానవుం డుక్కుమిగిలి పదిశరంబులతనియురంబు నుచ్చిపోనేసిన రక్తసిక్తాంగుఁ డగుచు, బొలివోని బీరంబున భూతవీరుండు రోషభీషణుండై బొబ్బలిడుచుఁ బర్వతంబు సుపర్వారాతిపయిం బరపిన, 247

క॥ వానియురంబును దాఁకి మ,హానగము విశీర్ణమగుచు ♦ నవనిన్ దొరఁగెన్
దానవుఁ డంత మహారో,షానల మడరంగ సంగ♦రాంగణమందున్. 248

వ॥ భూతోత్తముఁ డగు మత్తునిపై నిశాతంబు లగు సహస్రాంబకములఁ బ్రయోగించిన నతఁడు జర్ఝరితాంగుండై సొమ్మసిలుటఁ గనుంగొనిమహాపరాక్రమసింహుం డగు సింహుండుసింహనాదం బొనర్చుచు నేతెంచి యొక్కమహోన్నతంబగు మహీధరంబు నతిజవంబునంగొని దైత్యుపై నేసిన, 249

క॥ దనుజుం డాపర్వతమును, సునిశితబాణమునఁ ద్రుంచె ♦ సుస్థిరశౌర్యం
బునతోడన సింహుం డత, డనుపమదండంబుఁ బఱపె ♦ నసురునిమీఁదన్. 250

మ॥ అసురేంద్రుండు దదీయదండము నిశా♦తాస్త్రంబులం ద్రుంచి యే
పెసఁగన్ సింహుని మూర్ఛిలం గడపి తా♦నెంతేని భూతావళిన్
దెసలం బారఁగఁ ద్రోలె గోపకుఁడు పృ♦థ్విన్ గోవులం ద్రోలు న
ట్లసదృక్ప్రౌఢిమ సంగరోర్వి నిజశౌ♦ర్యాటోపముల్ మీఱఁగన్. 251

వ॥ అంత నియుతసంఖ్యాకు లగు స్వేదోద్భవులలోన దండకుం డను నొక్కబలుమగండు గండుమిగిలి మహారవభయంకరుండై కోపము దీపింప శతసహస్రశరంబులు దైత్యవర్యునిపైఁ గురిసిన, 252

క॥ అసురుం డురుకోపంబున, నసదృశబల మలర నిష్ఠు♦రాంబకతతులన్
వెస నొసలఁజొనిపియాతని, వసుమతి మూర్ఛిలఁగఁ జేసె ♦ వరశౌర్యమునన్. 253

వ॥ అంత సోమకుం డనువాఁడుఁ బవరంబున కరుదెంచిన, 254

క॥ దానవుఁడు బహుశరంబుల, వానిపయిన్ గురియ దివిజ♦వర్యుం డపు డెం
తేనియు బాణసహస్రము, దానవుపైఁ గురిసె దైవ♦తతులు నుతింపన్. 255

వ॥ మఱియు సోమకుండు మహాసాహసంబునఁ గరవాలంబుఁ గొని తద్రథంబుఁ దునియలుగావించి సూతుం బరిమార్చి యార్చి పేర్చిన, 256

ఉ॥ దానవుఁ డంత వేఱొకర♦థంబు రయంబున నెక్కి క్రోధవై
శ్వానరకీలలు న్నిగుడ ♦ శక్తిని వైచినఁ దాన నొచ్చి యొం
తేనియు సోమకుండు జగ♦తీస్థలి మూర్ఛిలి వ్రాలె నంతలో
భానుసమానతేజుఁ డరి♦భంజనుఁడౌ విజయాఖ్యుఁ డుద్ధతిన్. 257

క॥ చనుదెంచి శరసహస్రము, లనుపమగతిఁ బఱపి దాన♦వాధిపు నుద్య
ద్ధనువున్ సారథిఁ బొరిగొనె, ఘనశౌర్యస్ఫూర్తిమెఱయ ♦ గదనంబందున్. 258

మ॥ దనుజుం డంత నుదగ్రరోష మడరన్ ♦ దండంబు పైఁ ద్రిప్పివై
చిన దానిన్ విఫలాస్త్రజాలుఁ డగుచున్ ♦ శీఘ్రంబ వాఁ డుర్వి మూ
ర్ఛను జెందంగని వీరులాదరు మహా♦సంరంభముల్మీఱఁగన్
ఘనకోలాహలరావము ల్సెలఁగ సం♦గ్రామైకపారీణులై. 259

వ॥ అతనిపైఁగవిసి వివిధాయుధంబు లొకుమ్మడిం గురిసిన నద్దానవేంద్రుండు సరకుఁ
గొనక రౌద్రోద్రేకంబున గోదమసింగంబు మదగజంబులఁ గదుము తెఱంగున
వారల వందఱఁ బోరిలోనఁ బారందోలుటయు, 260

—* వీరబాహుం డసురేంద్రు సంహరించుట *—

మ॥ కని యాదైత్యుని బాహువిక్రమము వే♦గ న్వీరబాహుండు సిం
జిని కోదండముతోడఁ గూర్చి గరిమన్ ♦ సింహధ్వను ల్మీరఁగా
సునిశాతాస్త్రపరంపర ల్పఱపె వి♦స్ఫూర్జద్గతిన్ దోడనే
దనుజుండుం గురిసెన్ శరావళులు త♦ద్గాత్రంబు నిండారఁగన్. 261

వ॥ మఱియు నసురేంద్రుఖ్యుంకుసప్తశరంబుల నమ్మహామహుశరాసనంబు దుత్తుని
యలుసేసిన, 262

ఉ॥ ఒండొకవిల్లుఁ బూని సమ♦రోద్ధతి మీఱఁగ వీరబాహుఁ డు
గ్గాండసహస్రముల్ గురిసెఁ ♦ గ్రక్కున వాని మహారథంబుఁ గో
దండము సైంధవంబులును ♦ ధారుణిపైఁ బడఁగూల్చె సాహసో
ద్దండత సింహనాదములు ♦ దద్దయు దిక్తటులెల్ల నిండఁగన్. 263

ఉ॥ అంత ససంభ్రమస్ఫురణ ♦ నయ్యసురుండు రథాంతరంబుపై
నెంతయు నెక్కి విల్లుఁగొని ♦ యేయ శరవ్రజముల్ రణోర్వి న
త్యంతము వీరబాహుని ర♦థంబు విఖండితమయ్యె నంబర
ప్రాంతముఁ జేరి వీరవరుఁ ♦ డాత్మ నుమాత్మజునిన్ భజింపుచున్. 264

వ॥ కోలాహలరవంబుల నసురసైన్యంబులుజూచి భయంపడఁ బాణిం గృపాణంబుఁ
గీలించి వేగంబున దానవురథంబుపై కురికి తత్కరంబు దళితంబొనర్చినంత రక్క
సుండుక్కుసెడక ధైర్యంబు వాటించి వామహస్తంబున దండంబుఁగొని వీర
బాహు నురం బఱచిన నమ్మహావీరుండుఁ గినుకవాడమిననమనంబున నద్దనుజ
శిరంబుఁ జరణంబునన్ దన్ని మహాఘోషణభీషణుండై ఖడ్గంబు ఝళిపించుచు,
నరుగుచుండ నవ్వీరబాహు వెనుఁదవిలి కరవాలంబుఁగొని ఘోరాకారుండై
యసురేంద్రుం డరుగుదెంచిన, 265

క॥ కరవాలముఁ గొని వీరుఁడు, సురవైరిశిరంబుఁదుంచి ♦ సూర్యజుకడకుఁ
గర మనిపె వీరబాహుని, వరసాహస మెన్నఁదరమె ♦ వాక్పతికైనన్. 266

క॥ అసురేంద్రుఁ డట్లు నీల్గుట, ననదృశకోలాహలంబు ♦ లడరఁగ దివిష
ద్వసరము మోదించెను రాక్షసగణము పలాయనంబు ♦ గాంచెను వేగన్. 267

వ॥ అనిచెప్పి మఱియు, 268

శా॥ దీప్యచ్చంద్రకళావిభూషణ! జటా♦దీవ్యత్స్రవంతీ! మహా
కాప్యగ్రావశరాసన! గోపరివృఢ! ♦ గ్రైవేయభోగీంద్ర! సా
రూప్యాపాదకనైజనిర్మలతను♦ప్రోద్యత్ప్రభాలోక సం
తృప్యత్స్వాశ్రితభక్తలోక విలస♦న్నిశ్శ్రేయసశ్రీకరా. 269

క॥ భూ,కాండ,కృశాను, సమీ,రాకాశ, రవీందు, సోమ♦పాంగ! యపాంగా
లోకనపూరితభక్తా, నీకామితకామితార్థ! ♦ నిఖిలాధారా! 270

ఇంద్రవజ్ర॥ కోదండకాండీకృత♦గోత్రగోత్రా!
వేదండదైత్యారిప♦విత్రవిత్రా!
పాదాంబుజాప్యామర♦పాద్యపాద్యా!
వేదాంతవేద్యేతర♦వేద్యవేద్యా! 271

గద్యః

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్త్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపగోత్ర కోడూరి
యెల్లనామాత్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధకాండము.

ద్వితీయాశ్వాసము.



లావణ్యోజ్జ్వల! ప్రీతి
కీలాలసురశమన! ఖైరవకరి లింగితస్మా
పాలతనూభవపాలన
శీలా! నిర్మలశుభాంగ! శ్రీ శివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాది మహామునులకు సూతుం డిట్లనియె. 2

—* శూరపద్మాసురుఁడు భూతవీరులఁ బోడిసేయుట *—

సీ॥ శూరవర్యుండైన శూరపద్ముఁడంత, భండనస్థలి గతప్రాణులైన
యతిశూరుఁ డసురేంద్రుఁడను భ్రాతృసుతులను, రణపరాజితులగు రాక్షసులను
గనుగొని శీఘ్రంబుగా రథంబునుదోలి, కోదండమున మౌర్వి గూర్చి కడిమి
కృతలస్తకంజగు కేల తాడనఁ జేయ, నిజతాడనంబేల నీవు సేసె
దిట్ల నీకును ఘటియించు నిది యథార్థ, మనుచు నుడువు తెఱంగున నల్ల మ్రోసె
జగతి నమ్మహాధ్వనివిని సకలసురలు, భయముఁ జెందిరి హరికంజభవులతోడ.
వ॥ మఱియు, భూతంబులన్నియు భీతంబులగుచు ప్రభూతంబగు విభ్రాంతిం జెంది
రంత నమ్మహారవంబు జగజ్జనంబులకు ద్వాదశాబ్దంబులు వినంబడుచుండె. 4
క॥ విని యాధ్వని సేనాపతు, లనుపమశౌర్యంబు లొప్ప నద్రులు తరువుల్
సునిశిత నానాయుధములు, గొని పరపిరి శూరుమీఁదఁ గోపం బడరన్. 5
క॥ అవియన్నియు దశశరముల, భువిఁ జూర్ణముఁ జేసి దనుజపుంగవుఁ డంతన్
వివిధాస్త్రశస్త్రకోటులు, జవమున వర్షించె దివిజసైన్యముమీఁదన్. 6
వ॥ అయ్యవసరంబునఁ దద్బాణఘాతంబులకు నిలువనోపక దివిజసైన్యంబు దైన్యంబు
నొందుచు, నేలంబడి పొరలువారును, నిట్టూర్పు నిగుడించువారును, మూర్ఛా

గతు లగువారును, నై నానావిధంబుల బరాభవంబు నొందిరి. 7

క॥ స్వేదభవు లంత సంగర, మేదిని కేతెంచి కినుక ♦ మీఱంగ నపుడెం
తేదారుణబాణౌఘము, లాదానవుమీఁద గురిసి ♦ రతులప్రౌఢిన్. 8

మ॥ అసురేంద్రుండు తదంబకావళు లసం♦ఖ్యాతాస్త్రజాలంబులన్
వెస ఖండించి రథంబులన్ దునిమి దో♦ర్వీర్యంబు శోభిల్ల స్వే
దసముద్భూతులవక్షముల్ వొడిచి శ♦స్త్రశ్రేణిచేతన్ సమి
ద్వసుధన్ మూర్ఛిలఁజేసె సారె దివిజ ♦ వ్రాతంబు గంపింపఁగన్. 9

వ॥ ఇవ్విధంబున స్వేదోద్భవులు పడుటంగని నవవీరులలో శ్రేష్ఠుండగు వీరమార్తాండుండు మధ్యాహ్నసమయమార్తాండుండువోలెఁ బ్రచండతేజుం డగుచు ననర్గళంబుగా మార్గణాసారంబుల నద్దనుజాగ్రణిపైఁ గుఱిసిన, 10

మ॥ దనుజేంద్రుండు మహారవం బెసఁగఁ ద♦ద్బాణౌఘ మస్త్రాళిచే
దునియల్ జేసి తదీయఫాలమునఁ దో♦డ్తో బాణసాహస్రముల్
ఘనలీలం బరపన్ సురాధిపుఁడు ద♦త్కాండాళి ఖండించి భం
డనభూమండలిఁ జూపెఁ జండభుజదం♦డప్రౌఢి యెంతేనియున్. 11

వ॥ అంతమహాశూరుండు తీవ్రనారాచసహస్రంబుల నవ్వీరమార్తాండకోదండకాండతూణీరంబుల ఖండించి వెండియుఁ బ్రచండకాండసహస్రంబుల నతని భూమండలిం గెడపిన, 12

ఉ॥ అంతట వీరరాక్షసుఁ డు♦దగ్రపరాక్రమకేళిదక్షుఁడై
యెంతయు రాక్షసాగ్రణిప♦యిం బఱపెన్ నిశితాస్త్రపంక్తి దు
ర్దాంతత దానవుం డపుడు ♦ దద్విశిఖంబుల ద్రుంచెఁ జాప మ
త్యంతపటిష్ఠతన్ దునిమె ♦ నాహవశౌర్యనిరూఢి మీఱఁగన్. 13

వ॥ అంత వీరరాక్షసుండు కోపంబు గదుర మహాసాహసంబున వానిరథంబుపై కెగసి కరవాలంబున నతనిశరాసనంబు దునిమి తద్ఘాతంబున భగ్నఖడ్గుండగుచు, 14

ఆ॥ వీరరాక్షసుండు ♦ వేగంబ శూరుని, ముష్టిఁబొడువ గడిమి ♦ మొనయ నతని
పదముఁబట్టి యూర్ధ్వ♦పదమున కెగఁజిమ్మె, నండభిత్తిదాక ♦ నసురవరుఁడు. 15

వ॥ ఇట్లు వీరరాక్షసుం డాకసంబునుండి ధరం దొఱఁగి, మూర్ఛాగతుండగుట గనుంగొని వీరమహేంద్రుండు మహాబలపరాక్రమసాంద్రుం డగుచు, రౌద్రంబు నిర్నిద్రంబుగాఁ గోలాహలరవంబు లులియ ననేకసాయకంబుల దనుజనాయకుం గప్పిన, 16

క॥ దానవపతి దద్విశిఖవి, తానము ఖండించి శస్త్ర♦తతుల నిరువురు
న్మానక యన్యోన్యరథా, నూనభ్రమణమునఁ బోరి ♦ రుద్దండగతిన్. 17

వ॥ అంత శూరపద్ముండు కోపారుణవీక్షణుండగుచు నంగారకణంబులం బోలె వేడిమి

గల వాఁడిములుకులు వేరువేరఁ గరచరణంబుల ముప్పదిముప్పదియు, నురంబున
నలుబదియును, నాటించి మేటివీరుండగు వీరమహేంద్రుని మూర్ఛాగతుం జేసె
నయ్యెడ, 18

గీ॥ వీరధీరుండు రోషంబు ♦ విస్తరిల్లఁ, బరపె విశిఖసంఘంబులు ♦ పటిమ మెఱయ
దానవుఁడు వాని బాణకో♦దండములను, శరసహస్రంబుచే ద్రుంచె♦శౌర్యమెసఁగ.

వ॥ మఱియు, నేఁడువాఁడినారాచంబుల నతనియరదము వ్రయ్యలుచేసె నంత. 20

క॥ అలిగి మది వీరధీరుఁడు, చలమున దండంబుఁబరపెఁ ♦ జయ్యన శూరుం
డెలమిఁ జతుర్విశిఖంబుల, దళితంబుగఁ జేసె దాని ♦ దారుణలీలన్. 21

వ॥ మఱియు నగ్గలంబగు బలం బినుమడింప నన్నిలింపవైరి పిడుగులఁబోని వెడిదంపుట
మ్ముల బదునాల్గింట నతని భుజాదండంబులు ఛేదించి భూధరంబును వజ్రపాణియుం
బోలె వీరవరుని సంగరాంగణంబునఁ బడఁగూల్చె నాసమయంబున. 22

ఉ॥ వీరమహేశ్వరుం డెదిరి ♦ వేగమ వీని శరాసనంబునన్
బోర జయింప రాదనుచు ♦ భూరితరంబగు శక్తి వైచినన్
శూరుఁడు దానిపైఁ బఱపె ♦ శుంభదనేకశిలీముఖంబులన్
వారక వాని నన్నిటి న ♦ వారణఁ ద్రుంచె మహాజవంబునన్. 23

వ॥ అమ్మహాశక్తి కులిశసదృశంబగు రక్షోవిభునివక్షంబునఁ బడి పాషాణగత
లోష్టంబునుం బోలెఁ జూర్ణంబయ్యె. వెండియు దండంబుఁబూని యతం డరుదేర
శూరుం డేడువాఁడికోలలం బరపి యవ్వీరమహేశ్వరుని విగతసంజ్ఞునిం జేసె నంత.

గీ॥ వీరకేసరి కేసరి♦విధము దోఁప, విక్రమించుచు బహుశర ♦ వృష్టి గురిసె
దైత్యుపై దానవుండు దో♦ర్దర్పమెసఁగ, సప్తశరములఁ దచ్ఛరా♦సనము దునిమె.

వ॥ తద్రథంబు భగ్నంబుగావించి తదీయనిటలంబున శరసహస్రంబులు నాఁటిన.

మ॥ చలము న్మీఱఁగ వీరకేసరి మహా ♦ శైలంబు నాశూరుపై
నలఘుస్ఫూర్తిని వైవ వాఁడొక నిశా ♦ తాస్త్రంబునం దాని ద్రుం
చె లసచ్ఛౌర్యుఁడు వీరుఁ డంత సమర ♦ స్థైర్యైకదోర్వైభవో
జ్జ్వలతన్ దైత్యురథంబుపై కురికె రో♦షస్వాంతుఁడై శీఘ్రమున్. 27

వ॥ వజ్రనిష్ఠురంబగు నతనియురంబు గరంబునం జఱచి తదాస్ఫాలనంబున భిన్న
పాణియై యరదంబుముంగలఁ బడిన శూరుం డతనిం గైకొని సుధాంబుధిఁ బడ
వైచి,నంత నతండు కొండొకసేపునకు విముక్తమోహుండై నిజసేనం జేరి
వెండియు యుద్ధసన్నద్ధుండై రెండవయంతకుండునుం బోలెఁ జనుదెంచి మహా
భీలంబగు కాలాస్త్రంబుఁ బ్రయోగించిన నది రక్షోవీరువక్షంబునఁ బడి శిథిలం
బయ్యె, నంత. 28

క॥ వీరాగ్రణి బ్రహ్మాస్త్రము, వారక బరఁగ దొడంగె ♦ వడి నాలోనన్
శూరుఁడు దద్వక్షంబున, నారాచసహస్రశతము ♦ నాటించె వెసన్. 29

వ॥ ఇట్లు నాటించిన వీరకేసరి మూర్ఛాపరవశుండయ్యె నయ్యెడ వీరాంతకుండు మహాకోలాహలం బాభీలంబుగా నొనర్చుచు, వీనిచేత నస్మచ్ఛేనలకుఁ బరాజయం బెట్లొదవనేర్చు, నని కోపం బొదువ నసురబలంబుల సింహనాదంబుచే భయంబు నొందింపుచు నుగ్రతరంబులగు శరంబులు దైత్యుపయిఁ గప్పినంత.

గీ॥ అవియు, ఖండించి దానవుఁ♦డాహవమున, నంబకసహస్రములు నించె♦నతనిమేన
నతఁడును సహస్రశరముల♦నవియుఁదునిమె, మేఘగర్జన లలర న♦మోఘలీల. 30

వ॥ అంత శూరుండు పరాక్రమోదారుం డగుచు వజ్రనిష్ఠురంబులగు, శతసహస్రంబులఁ దదగ్రిశరశరాసనంబులం దునుమాడి మఱియు వక్షంబు భేదించి యవ్వీరాంతకు మూర్ఛితుం జేసె. 32

—✳ వీరబాహుండు శూరపద్మాసురు నెదిరించుట ✳—

తే॥ అట్లు మూర్ఛాగతుండగు ♦ నతనిగాంచి, వీరబాహుఁ డుదగ్రత♦వెడలె నంత,
నమ్మహాబలుఁ గనుగొని ♦ యసురవర్యుఁ డేపెసంగఁగఁ బరుషోక్తి♦నిట్టులనియె.

క॥ దూతవయి వచ్చి పూర్వము, దైతేయుల నాజిఁ గూల్చి ♦ దర్ప మెసంగన్
నాతనయునిఁ జక్కాడి మ,హాతీవ్రత మాయఁబన్ని ♦ యరిగితివిగదా. 34

ఆ॥ ధనువు కేల విడిచి♦దాత్య మిప్పు డొనర్ప, నాయనుజ్ఞ నట్లు ♦ సేయవేని
నిమిషమాత్రమునను ♦ నిన్ను సంగరభూమి, సంహరింతునువ్వొ ♦సత్య మరయ.

వ॥ అనియిట్లు పలుకుదానవువచనంబులు విని వీరబాహుం డిట్లనియె, 36

క॥ గుహునకు భటుఁడను దూతను, రహిమీరఁగ నగుదు నేన ♦ రాక్షస! నీకీ
బహుభాష లేల? సంగర,మహి వీరుఁడవేని నిలుము ♦ మార్కొన నాతోన్. 37

వ॥ అని యివ్విధంబున నమ్మహావీరుండు శూరునితోడ భాషింపుచుండు సమయంబున వీరబాహునిపై సహస్రకోటిశరంబు లయ్యసురవర్యుండు వర్షించె నపుడు.

క॥ వీరుం డన్నియ శరముల, వారించెఁ దదస్త్రములను, ♦ వారక మఱియున్
శూరుఁడు సాయకకోటుల, ధీరతవర్షించెఁ గోప♦దీపితుఁ డగుచున్ 39

వ॥ వీరబాహుండు కోటివిశిఖంబుల నయ్యంబకములఁ దునిమి, వెండియు రాక్షసేంద్రుని నిటలస్థలంబున శరశతంబులు నిగుడించిన నవియు పాషాణంబునంబడిన సూదులంబోలెఁ బుటమెగసి పుడమిం బడియె నంత, 40

ఆ॥ గుహునిశక్తిదక్క ♦ గువలయంబున వీని, సంహరింప నాకు ♦ శక్య మగునె?
ఐన నిమ్మహాశి♦తాస్త్రజాలమ్ములు, సంహరింతు బాహు♦శౌర్య మెసఁగ. 41

సీ॥ అనినిశ్చయింపుచు ♦ నవ్వీరబాహుండు, నారాచములు నించె ♦ శూరుమేన
దానవుఁ డవియెల్లఁ ♦ దగ్ధయి దునుమాడి, వారక తన్మష్టి ♦ వక్షమునను
బాహువులందును ♦ బహుశరంబులు గ్రుచ్చె, వీరుఁడంతటఁ గోటి ♦ విశిఖములును
దనుజేంద్రసూతుని ♦ ధరఁ గూల్చె నంతట, నసురుండు నేబది ♦ యంబకముల
వీరపుంగవువరదంబు ♦ వేగ దునిమె, నంత వీరవర్యుండు దు ♦ ర్దాంతపటిమ
నొండొక రథంబుపై నెక్కి ♦ యొగి సమీర, శిఖిశరంబులఁ బఱపె దో ♦ స్తేజములర.

వ॥ అవి శూరుండు సరకుసేయక చూచుచుండ నయ్యస్త్రంబు లచలంబుకంటెఁ గఠి
నంబగు తద్వక్షోమధ్యంబునంబడి చూర్ణంబులయ్యె; మఱియు వీరబాహుం డా
భీలంబులగు కాలసూర్యాస్త్రంబులు దానవుపయిం బఱపిన, నవి యతనిఁదాకి
కుంఠితాగ్రంబు లయ్యె. 43

ఆ॥ మఱియు వీరవరుఁడు ♦ మదిఁ గోప మడరంగ, బరపె వారుణైంద్ర ♦ బాణములను
దానవేంద్రు నవియుఁ ♦ దారసిల్లఁగ లేక, వ్యర్థతరములగుచు ♦ నవనిఁ బడియె.

వ॥ అంత నవ్వీరవర్యుండు మహాసురాస్త్రంబులఁ బ్రయోగించిన నవియు నతనిఁజేరి
లజ్జచేబలెం ధరణిగతంబులయ్యె. మఱియుఁ దోడన మహాసంహారకారకంబులగు
నారాయణాస్త్ర బ్రహ్మాస్త్రంబుల బఱపిన, నవియు విస్ఫులింగంబు లుమియుచు
జని దనుజవరునురంబు దాకి ప్రతిహతంబు లయ్యె. 45

శా॥ ఆవేశం దనుజేంద్రు భూరిబల మ ♦ త్యాశ్చర్యముల్ గాగ నెం
తే వీక్షించి రశేషు లంతట మహా ♦ ధీరుండు శూరుండు గ
ర్వావేశంబునఁ బల్కె వీర! భవదీ ♦ యాస్త్రాళి నాముందఱన్
భావింపం బడబాముఖాగ్నిగత శుం ♦ భన్మక్షికాళుల్ గదా. 46

క॥ నిను మును దునుమఁగఁజాలనె?, ఘనమగు నీ యస్త్రశస్త్ర ♦ కౌశల మెల్లన్
గనవలసి యూరకుంటిని, దునుముదు నిఁక నిశ్చయముగ ♦ దురమునఁ గడిమిన్. 47

వ॥ అని కర్ణకఠోరంబుగాఁ బల్కిన, వీరబాహుండు కోపోద్దీపితుండై పాశుపతా
స్త్రంబు నారిం బోసి సమంత్రకంబుగా నతనిపైఁ బ్రయోగించిన నది మహా
భయంకరంబుగా విషపన్నగంబులఁ గ్రక్కుచుఁ జనుదెంచినఁ గని శూరపద్ముండు
దానివయి నయ్యస్త్రంబుఁ బ్రయోగించె. 48

క॥ దివి భువి నిండెను భయదా, రవముల నవి రెండు సంగ ♦ రమొనర్చి మహా
జవమున నంత బ్రహర్తల, సవిధంబునఁ జేరె మగుడి ♦ సమరక్షోణిన్. 49

క॥ నీబలము దెలిసెఁ జూడుము, నా బాహుబలం బటంచు ♦ నైపుణి దగ నెం
తే బాణంబులు బఱపె మ, హాబలుఁడగు శూరుపద్ముఁ ♦ డావీరుపయిన్. 50

క॥ వీరుం డాతనిపై శిత, నారాచౌఘములు రయము ♦ నం బఱపె గడున్
శూరుఁడు తోడనె దునిమె న్, దారతఁదద్ధనువుఁ బంచ ♦ దశవిశిఖములన్. 51

క॥ అసమమగు శక్తి వీరుం, డసురపయిం బఱపె నదియు ♦ నతనియురంబున్
వెసఁ దాకి తునియ లయ్యెను, విసరి పఱపె వండ మసుర♦విభునురముపయిన్.

వ॥ మఱియు వీరబాహుండు దండంబుఁ బ్రయోగించిన దానిం జీరికిం గొనక నసురదండంబు మహావీరువక్షోమధ్యంబుఁ దాకి యతని మూర్ఛాపరవశుం జేసిన సారథి మూర్ఛాపనయనార్థంబు నరదంబు మరలించుకొని చనియె; నప్పుడు, 53

క॥ కౌతుక మొప్పఁగ భూత,వ్రాతముపై దనుజవిభుఁడు♦ వర్షించె మహా
శాతశరావళి నప్పుడు, భూతంబులు వ్రాలె భీతిఁ♦బొందుచు దెసలన్. 54

—— *షడాననశూరపద్మాసురుల యుద్ధము *——

వ॥ ఇవ్విధంబున నలుగడలకు నురుకు భూతగణంబులను, మూర్ఛాగతులైన సేనాధిపులను గనుంగొని మహాపరాక్రమధుర్యుండును, దేవసేనావర్యుండును, శాత్రవజయుండు నగు నప్పార్వతేయుండు కాదోద్రేకంబునఁ గోటిమార్తాండ తేజుండై రథారూఢుండగుచుఁ జనుదెంచిన నాసర్వేశ్వరుంజూచి శూరపద్ముండిట్లనియె. 55

క॥ నీసేనాపతు లతులమ,హాసాహసశాలు రంద ♦ అణఁగిరి వరుసన్
నీ సామర్థ్యముఁజూతు న,హా! సాగునె బాలచేష్ట♦లుడుగుచుఁ బొమ్మా. 56

గీ॥ అవనియందును దుర్బలు♦లైనయట్టి, తారకక్రౌంచు లట్లుగాఁ♦దలఁచి నన్ను
నిప్పు డెదిరింపవచ్చితే ♦ యిఁచుకైన, నెఱుఁగవో మత్పరాక్రమం♦బీవుమదిని. 57

క॥ వైకుంఠాదిసుపర్వా,నీకంబు భయంబునొంద ♦ నిన్నుజయింతున్
భీకరశస్త్రాహతులను, బ్రాకటభుజశౌర్య మెసఁగ ♦ భండనమందున్. 58

చ॥ అనవుఁడు షణ్ముఖుండు దర♦హాసవిభాసితవక్త్రపద్ముఁడై
యనియె దురాత్మ! నీదు బల♦మంతయుఁ బోర నడంతు జూడుమా
ననుగని బాలుఁడంచు వచ♦నంబులు తుచ్ఛము లాడఁజెల్లునే
దనుజ! వివేకహీనుఁడవు ♦ తద్దయు బుద్ధి నెఱుంగ వేమొకో! 59

క॥ భవదీయపాలనంబున, నవిరళ మలరారు పద్మ♦జాండసమూహం
బవలీలఁ గాల్పఁజాలదె, భవఫాలానలకణంబు ♦ పరికింపంగన్. 60

వ॥ అని కార్తికేయుండు నుడివిన విని శూరపద్ముం డలుకవొడమిన మనంబున మధుసూదన త్రివిక్రమమూర్తియుం బోలె నభ్యున్నతంబగు చాపంబుఁ గైకొని గొనయం బెక్కించి గుణధ్వని గావించిన నదియు సప్తసాగర సంచలోత్తుంగ తరంగసంఘాతఘుమఘుమారవంబులం బోలి మ్రోసె నంత, 61

మ॥ బహుళోద్దండతరోర్ధ్వతాండవ ♦ భవభ్రాజత్పదాబ్జస్థితిన్
మహనీయోన్నతి మించు కార్ముకము శుం♦భత్ప్రౌఢి వైఁబూనియా
గుహుఁడుం జేసె గుణారవం బపుడు ది♦క్కుల్పిచ్చలించెన్ గడుం
దుహిణాండంబులు భేదిలంబ టపట♦ధ్వోషంబు నిండారఁగన్. 62

వ॥ అంత.

క॥ శూరుఁడు శరజాలంబు లు,దారత వర్షించె గుహుర♦థంబును దనువు౯ 63
భోరన నఖిలజగంబుల, వారణ నిండార శౌర్య ♦ వైభవ మెసఁగ౯.
క॥ సేనాని శస్త్రవర్షము, దానవుపైఁ గురిసె ♦ గ్రీష్మధారాధరసం 64
తానము వోలెఁ దనస్త్రవి,తానము ఖండించి మిగుల ♦ దారుణభంగి౯. 65
క॥ శూరుం డతని శరావళి, నారూఢిగ దునిమి దశస♦హస్రాంబకముల్
ఘోరముగ మఱియు శంభుసు,మారునిపైఁ బఱపె విక్ర♦మంబు దలిర్ప౯. 66
మ॥ శరజన్ముండు తదంబకంబులు ని♦జాస్త్రశ్రేణి ఖండించి వే
మరుఁ దద్బాహువులం జతుర్దశకలం ♦ బంబుల్ బ్రయోగింపఁ ద
త్పరిఘుర్ణంబున కుంఠితంబు లగుచు౯ ♦ బాటిల్లె నయ్యస్త్రముల్
హరసూనుం డది గాంచి భూరితరకో♦పాటోపముల్ మీఱఁగ౯. 67
ఆ॥ దనుజుధనువుఁ ద్రుంచె ♦ ధరణీధరంబును
హరియుఁ బోలె శరస ♦ హస్రములను
బ్రహ్మవిష్ణువులకు ♦ భయదమహా నోకశక్తి
వైచె శూరుఁ డపుడ♦వార్యపటిమ.
68
క॥ గుహుఁడు చతుర్దశశరముల, మహితక్రోధమున దాని ♦ మర్దించెఁ గడు౯
రహిమీఱఁగ వేరొకధను, వహితభయంకరుఁడు శూరుఁ♦డంది రయమున౯. 69
వ॥ అనేక శరపరంపర లమ్మహామహానిపైఁ జొనిపె నిట్టిరువురకుఁ బోరు ఘో
రంబయ్యె నయ్యెడ.
70
క॥ దానవు భుజముల నిర్జర,సేనానియుఁ జొనిపె సప్త♦శిత బాణము లెం
తేనియు రణకోవిదుఁడై, భూనభముల సింహనాద♦ములు నిండార౯. 71
వ॥ ఇట్లు పరపిన నబ్బాణంబులు దద్బాహుఘట్టనంబున దుమురులై సమరాంగ
ణంబున దొఱంగుటయుఁ గనుంగొని కోపంబు గదుర షణ్ముఖుండు దానవుని
కోదండంబు పదునాల్గుబాణంబుల ద్రుంచి రథంబు శరసహస్రంబులం దున
మాడి మఱియు గుప్తరథంబుల బదునాల్గులక్షల విశిఖంబుల విదళితంబులఁ గావించె
నంత.
72
క॥ శూరుఁడు భీకరతరగ,ర్జారావమ్ములు సెలంగఁ ♦ జయ్యన వైచె౯
దారుణతర మగుశూలము, వారణ గుహుమీఁద శౌర్య ♦ వైభవమెసఁగ౯. 73
మ॥ హరసూనుం డను గోపవిస్ఫురణచే ♦ నాశూలము౯ నాల్గుని
శ్శరబాణంబులఁ ద్రుంచి సప్తశరముల్ ♦ జోడించి తచ్ఛత్రము౯
ధరపైఁ గూలఁగ నేసి యొక్క నిశితా♦స్త్రం జేసి ఖండించి త
ద్వరకోటీరము శస్త్రపంక్తి దునిమెఁ ♦ దద్భూషణవ్రాతముల్. 74

వ॥ అంత శూరుండు విదళితకోటీరుండై లజ్జావనతముఖుం డగుచు, దరిద్రుఁడువోలె గతహస్తబలుండై నిలిచె; నిట్లగుట నతనిం గని సకలదనుజవీరులును సింహనాదంబు లొనర్చుచు నద్దానవేంద్రునకు బాసటయై వివిధాయుధంబు లొక్కపెట్టఁ బ్రయోగించి కార్తికేయునితోడ దురం బొనర్ప దొరకొని రంత. 75

క॥ గిరితనయాసూనుఁడు భాస్కరకోటిసమానమైన ♦ చక్రంబు వెసన్
గరమునఁ ద్రిప్పి సముద్ధతిఁ, బరపెన్ దిశ లద్రువ దనుజ♦బలములమీఁదన్. 76

వ॥ అయ్యవసరంబునఁ జక్రధారాహతిఁ గాళ్లు వ్రేళ్లునుం దునిసిపడువారును, ముక్కులుం జెక్కులుం దెగి యొఱలువారును, వీనులు, జానులును విలూనంబులై పొరలువారును, కరంబులు శిరంబులు ఖండితంబులై దొరఁగు వారును, నై రక్షోబలంబులు మృతిం గాంచె; నాసమయంబున బ్రధ్వస్తంబులైన రథంబులును, ప్రనిహతంబులైన గజాశ్వంబులును, ప్రసృతంబులైన కేతన చామరంబులుం గలిగి దానవబలంబులు మెసవ దండధరునకు నునిచిన రౌప్యభాజనంబునుంబోలె విదళితధవళాతపత్రసమాకీర్ణంబై నృత్యత్కబంధనిచయంబును, నానాపిశాచగణసంకులంబును, బరిభ్రమత్కాకగృధ్రనికరసమాకులంబునునగుచు సంగరాంగణంబు సూపట్టె, 77

తే॥ ఇట్లు దైత్యబలంబుల ♦ నేపణంచి, భానుకోటిసమప్రభా♦భాసి యగుచు
పరిఢవిల్లెడు తచ్చక్ర♦పటిమఁ గాంచి, విష్ణుచక్రంబు కంపించి ♦ వినుతిఁ జేసె. 78

వ॥ అంత నా రథాంగంబు పార్వతేయుపాణిపద్మంబున మగుడ చనుదెంచి నిలిచె, నంత శూరపద్ముండు, 79

మ॥ సమరంబందు సమస్తసైన్యములు నా♦శం బొందుటం జూచి చి
త్తమునం దద్భుత మంది పాశుపతమో? ♦ తర్కింప శాపంబొకో
విమతధ్వంసిని శక్తియొక్కొ? యిది భా♦వింపంగఁ గాకున్నచో
సముదంచద్రవికోటిదీప్తి నిటులన్ ♦ సంహారమున్ జేయునే? 80

వ॥ అని యిట్లాశ్చర్యంబు నొందుచు శూరపద్ముండు తానొకండ కేవలంబ నిలిచి కోపంబు గదుర మహారవంబును ఘోరతరంబునైన బ్రహ్మాస్త్రంబు బ్రయోగించిన నదియుఁ బ్రహ్మరూపంబునఁ జెలంగుచు నబ్బాహులేయుసన్నిధానంబున కరుదెంచెనంత, దత్కరస్థంబగు శక్తి యయ్యస్త్రంబుఁ గబళించె.

క॥ శూరుఁడంతట వైష్ణవ,నారాచము గుహునిపై ని♦నాద మెసంగన్
ధీరతఁ బఱపిన నదియున్, వారక హరిరూప మొప్ప ♦ వడిజనుదేరన్. 82

వ॥ కనుంగొని శక్తియు నిమేషమాత్రంబున దాని భక్షించె; శూరుండు మనంబునం గనలి నిదాఘమేఘంబుపోలె గర్జింపుచుఁ బాశుపతాస్త్రంబు బ్రయోగించిన నదియు బహుమాయారూపంబులతో ధగద్ధగప్రభాజాలంబులు దశదిశలం

గప్ప ననేకమృత్యుభటపిశాచభూతరక్షోభుజంగంబులం గ్రక్కుచు నుక్కుమిగిలి భయంకరంబుగా వచ్చిన గుహుండు లీలామాత్రంబున నయ్యస్త్రంబును గేలం గొనియెఁ; నయ్యెడ, 83

మ॥ వివిధాస్త్రావళి యాజి వ్యర్థమగుటన్ ♦ వీక్షించి శూరుండు శాం
భవబాహాపటువిక్రమంబు మది సం♦భావించి యత్యద్భుతా
ర్ణవమగ్నుండయి నిల్చె నంత గుహుండున్ ♦ రక్షోవిభుం జూచి వై
భవ మింపొందఁగఁ బల్కె నిట్లు నగుచున్ ♦ భాస్వద్వచోవైఖరిన్. 84

ఆ॥ సురల విడువు మనుచు ♦ సొంపొంద నే మున్న, చెప్ప లేదె చెవులఁ ♦ జేర్పవైతి
నీదు లక్షవాహి♦నీబలంబులు దెల్లె, నీకిరీట మిపుడు ♦ నేలఁ బడియె. 85

తే॥ శూర! యింక నైన విడువుమీ♦సురల నెల్ల, విడువ వేనియు నిజభుజా♦విజయ మెసఁగ
నిన్నుఁ బరిమార్తుఁ బూర్వంబు♦నీయనుజుని, దారకుని గూల్చినట్టులఁ♦దథ్యముగను.

—* కుమారస్వామి విడిచిన శూరుండు పలాయితుం డగుట *—

వ॥ ఇపుడు దయచేసి నిన్ను విడిచెద ననిన గుహునివచనంబులు విని శూరపద్ముండు తనబలంబు నెదిరిబలంబు నెఱుంగక బాలుండివ్విధంబునఁ బలుకనగు నే యని మనంబున విచారంబు వొడమఁ బురంబునకుం జని నిజబలంబులతోడ మఱల నరుదెంచి యితనితోడఁ గయ్యంబు సేయనగునని తలంచి మాయారూపంబున నగరంబునకుం జనియె. గుహుండు శక్తిచేత నప్పుడు సంహరించుటకు సమర్థుం డయ్యు నతనిబుద్ధి నెఱుంగఁ దలంచినవాఁడు గాన నూరకుండె; నంత, 86

క॥ హరిముఖ్యసకలదివిజులు, శరజన్ముని గాంచి మ్రొక్కి ♦ సద్వినయమునన్
గరయుగళము ముకుళించుచు, సరభసమునఁ జేసి రెలమి ♦ సంస్తుతుల గడున్. 88

వ॥ దేవా! నీవు సాక్షాత్పరబ్రహ్మంబవు గావున నీలీల లతిమానుషంబులై యుండు, నిద్దురాత్ముని సంహరింప నీ కశక్యంబుగా దైనను వినోదార్థంబు వీని విడిచితివని యనేకవిధంబులఁ బొగడిన వేల్పులం గని మహాసేనుం డిట్లనియె. 89

ఆ॥ దివిజులార! వినుఁడు ♦ తిరిగి యీదనుజుండు, సమరమునకు వచ్చుఁ ♦ జలముతోడ
నప్పు డద్దురాత్ము ♦ నణఁగింతు నాజి, నీయర్థమందు సంశ♦యంబు వలదు. 90

వ॥ అనిన విని సర్వసుపర్వులును, భూతగణంబులును, సేనాధిపతులును, గోలాహలంబులం జెలంగి రయ్యవసరంబున నవసంఖ్యాధికలక్షవీరులగు భూతసైనికులును, విగతసమ్మోహులై కార్తికేయునిసన్నిధానంబునం బ్రమోదంబునం బొదలుచుండి రంత, 91

క॥ సేనానాయకు లందఱు, సేనానియనుజ్ఞ వడసి ♦ శీఘ్రంబున న
ద్దానవపురలుంఠనమున, కానిరి మొగసాలఁ జాల ♦ నార్భటు లులియన్. 92

అమ్మహాధ్వని విని ద్వారపాలకుం డతిఘోరుండనువాఁడు చతురంగబలసమన్వి

తుండై భూతగణంబుల నెదుర్కొని కయ్యంబొనర్చు నెడ దద్బలంబుల కోల్తలకు నిలువంజాలక నయ్యసురసైన్యంబులు పరాభవంబుఁ గాంచె. 93

క॥ అతిఘోరుఁడు రోషంబున, నతిఘోర మయోమయంబు♦నగు ముసలం బు
ద్ధతిఁ గొని వైచెను భూత, ప్రతతులు పరువిడ దిగంత♦పటలంబునకున్. 94

క॥ కని యదియు మేఘనాముఁడు, ఘనశైలం బొకటి బూని ♦ కడుఁగోపమునన్
దనుజునిపై నేసిన నా,దనుజుఁడు ముసలంబుచేత ♦ దానిన్ దునిమెన్. 95

వ॥ మఱియు మేఘుం డమోఘంబగు శఱంబు నసురనురంబునం జొన్పిన నతండు మహారౌద్రంబున దష్టాధరుం డగుచు ముసలంబున వాని యురంబు మోదె నంత మేఘుం డతిజవంబున నెగసి కనుంగవ విస్ఫులింగములు సెదరఁ గరతలంబునం గపోలంబులం బగులంజఱచిన నతండు గిరగిరందిరిగి ధరాతలంబునందొఱఁగె, నంత భూతసైనికులు కోలాహలంబు లొనర్చుచు యోజనోచ్ఛ్రాయంబును, పురాలంకారంబును నగు గోపురంబును బెకలించి సముద్రమధ్యంబున బృందారకులు మందరంబువోలె బడవైచిన నందున్న దైత్యు లనేకులు హతు లైరి. తత్పతనవేగంబున మహాకల్లోలజాలంబులు బురంబుల నావరించె. 96

సీ॥ మఱియు భూతాగ్రణుల్ ♦ మహితవిక్రమలీల, నుత్తరదిక్కున ♦ నున్నతమగు
సాలంబుఁ బడఁద్రోసి ♦ చయ్యనఁ బురిఁ జొచ్చి, భూరినిరర్గళ ♦ స్ఫురణ మెరయ
బహుదైత్యబలముల♦బరిమార్చి గృహముల, రత్నకాంచన వస్తు♦రాసులెల్లఁ
గోరిక లింపొందఁ ♦ గొల్లలఁగొని పీక, మరలి వేగంబ కు♦మారుఁ జేరి
రంత భగవంతుఁడగు శంక♦రాత్మజుండు, హేమకూటపురంబున ♦ కెలమిఁజనియె
జటులకోలాహలంబులు ♦ సందడిల్ల, సకలనిజసైన్యములతోడ ♦ సత్వరముగ. 97

ఆ॥ సురగణంబు లపుడు ♦ సుమవృష్టిఁగురిసెను, దేవదుందుభులును ♦ దివిని మొరసె
గరిమ వందిజనము ♦ కైవార మొనరించె, నాత్మగుణగణంబు ♦ లాదరమున. 98

వ॥ ఇట్లు గుహుండు హేమకూటపురంబు సేరి నిజభవనంబున నవరత్నసింహాసనాసీనుండై సైనికుల నిజనివాసంబులకుం జన నియోగించి హరి బ్రహ్మాది నిఖిల దివిజగణసేవితపదాంబుజుం డగుచు సుఖం బుండె. 99

సీ॥ అంతట నింగినుండి గిరి♦జాత్మజు దోర్విజయంబుఁ గాంచి య
త్యంతము నిర్భయుం డగుచుఁ ♦ దామరసాప్తుఁడు రాగయుక్తుఁడై
సంతసమొప్ప వారుణది♦శాతరుణీమణిఁ గూడెనో యన
న్నంతయుఁ బశ్చిమాబ్ధిఁ బడి♦యెన్ గళితాంశుకుఁడై రయంబునన్. 100

అట శూరపద్మనం డాకేయి పద్మకోమలాసమేతుండై మగుడకదనం బొనర్పుటకుఁ జింతింపుచు నిద్రారహితుం డయ్యె; నంత, 101

చ॥ జనకుఁ డరాధవంబుఁ గని ♦ శౌర్యధురీణుఁడు భానుకోపుఁడు
న్మనమునఁ మాయనుం దలఁచి ♦ మంత్రిపురశ్చరణం బొనర్చి య
త్యనుపమయుద్ధపాటవ మహా♦దారతఁ గాంచి విచారఖిన్నుఁడై
దనరెడు శూరపద్మసద♦నంబున కేగి స్వవృత్త మంతయున్. 102

వ॥ ఇట్లని విన్నవించె. 103

క॥ సేనాయుక్తుఁడ నగుచున్, నానాయుధపాశితుండై రణంబున వైరిన్
నేన జయింపఁగ నుంటిని, దానవవర! చెప్పకేల ♦ తరలితి నాతోన్? 104

క॥ బాలునితోడను బోరిన, యాలమున జయంబయేని ♦ యపజయమేనిన్
వాలాయం బపయశే మగు, నా లోకంబందు కీర్తి ♦ యబ్బదు సూవే. 105

క॥ అనుమతి యొసఁగు ప్రశాతంబునఁ జని వాని జయింతు ♦ భుజబల మొప్పన్
వినిమెదవు దూతముఖమునఁ, గని మెదవు ప్రమోద మాత్మఁ ♦ గాంభీర్యనిధీ! 106

క॥ ఉరుతరశౌర్యస్ఫూర్తిన్, స్ఫురితం బగు శ్రీఁ గెలువ నేని ♦ ఖండవముందున్
బరగ మగుడి నీకడకే, నరుదేరను తథ్య మిది మహాశౌర్యనిధీ! 107

వ॥ అని పలికిన సుతుని వచనంబులు విని మనంబున సంతసిల్లి శూరపద్ముం డతని కిట్లనియెఁ; బుత్రా! నీవు బాలుండవు సంగరకళాకౌశలపాటవంబులు సాలవు; దేవి మహాపరాక్రమాఢ్యులుండగు నబ్బాలుతోడం గయ్యంబుసేయ నశక్యంబై యుండుఁ గావున మనపురంబునకుఁ బూర్వంబు దూతభావంబున జనుదెంచిన వీరబాహుని దద్బలంబులను గదనంబున మదం బడంచి సత్వరంబుగా నరుగు మ్మని తనయున కనుజ్ఞ యొసంగి శూరపద్ముండు నిజగృహంబున సుఖంబుండె, నంత భానుకోపుండు సమరప్రయాణాభిముఖుండై యుండుసమయంబున భూత సైనికులు పురలుంఠనమును, గోపురక్షేపణంబును, సకలవస్తుసంగ్రహణంబును, ప్రాకారపతనంబును, నతిఘోరుని సంహారంబును గావించిరని చారులు విన్నవించిన, 108

ఉ॥ విని కోపంబున భానుకోపుఁడు మయున్ ♦ వేగంబ రావించి చ
య్యనఁ దొల్లింటిచెలంగు పట్టణము ది♦వ్యాకృతి నిర్మించఁ బం
చి నియోగించె సహస్రవాహిను లొగిన్ ♦ సేన ల్మహాకాయుతో
వను భగ్నంబగు కోటఁ బ్రోవ నిశిఁ జం♦డప్రౌఢి దీపింపఁగన్. 109

వ॥ ఇట్లు నియోగించి భానుకోపుఁడు గృహంబున కరిగె నంత మయుండు పూర్వంబట్లు పురంబు నిర్మించి నిజమందిరంబున కరిగె నంత మహాకాయుండును సేనాసహితుండై యారాత్రి మహాదీపప్రభాజాలనిరస్తతమఃపటలుండై తత్ప్రాకారంబు జాగరూకుండై సావధానంబునం గాచుచుండె. 110

—* భానుకోపుఁడు వీరబాహు నెదిరింప మాయను వేఁడుట *—

తే॥ అంత సూర్యోదయం బైన ♦ యసురసుతుఁడు, కాలకృత్యంబు లెల్లను ♦ గడపి మఁదీర్చి
యలపితామహిమాయఁదా♦నాత్మఁదలఁచె, నదియు శీఘ్రంబ యచటికి♦నరుగుదెంచె.
వ॥ ఇట్లరుగుదెంచిన దాని పదంబుల కెఱఁగి భక్తిపూర్వకంబుగా వినుతించి వీర
బాహుకృతం బైన భంగంబు నెఱింగించి కార్యం బెద్ది సేయ ననువగునని విన్న
వించిన. 112
ఆ॥ అసురి యనియె నప్పు ♦ డప్పౌత్రుతోడను, బ్రహ్మవిష్ణుముఖసు♦పర్వులెల్ల
మిగుల నార్తులైరి ♦ మీచేతఁ గావున, నిపుడు మీకు విజయ♦మెట్లు లగును? 113
వ॥ అని యిట్లు పలుమాఱుం బల్కిన మాయకు శూరసుతుం డిట్లనియె. 114
తే॥ పౌత్రుపై నీకు మదిలోనఁ ♦ బరమకరుణ, గలిగెనేనియు నిప్పుడు ♦ గదనభూమి
వీరబాహుని గెలువంగ♦విపులపటిమ, నాయుధము సంగ వలయునో♦ యంబ! నాకు.
వ॥ అని వేఁడిన భానుకోపునకుఁ బితామహియగు మాయ సమరంబున విమత
మోహకరంబగు నస్త్రం బొసంగి నీకిద్దినంబున రణంబున దీనివలన విజయంబగు
పొమ్మని పల్కి యమ్మదిరక్కసి యదృశ్య యయ్యె; నంత శూరాత్మజుండు
సంతోషంబు దనర ననుపమానంబగు మాయాస్త్రంబును ధనుస్తూణీరంబు
లును వజ్రసన్నిభంబగు కవచంబును, పవన శమనాగ్ని చంద్రార్క బ్రహ్మవిష్ణు
శరంబులును, నస్త్రరాజేశ్వరంబగు పాశుపతాస్త్రంబుఁ గొని వేశ్వేర దశసహస్ర
వాహినులగు రథ గజ తురంగంబులును, వింశతిసహస్రవాహినులగు కాల్బలం
బులును నడతేర మహారవంబు లెసంగ సంగరోత్సుకుండగుచు వెడలె నపుడు. 116
సీ॥ పటుతర కాహళ♦పటహ భేరీధ్వనుల్, బ్రహ్మాండభాండంబుఁ బ్రబ్బికొనియె
సైన్యసముద్ధూత ♦ జగతీపరాగముల్, జలజాతమిత్రమం♦డలముఁ గప్పె
ఘనవారిధారలఁ ♦ గడు తుండములఁ గ్రోలి, వమథువుల్ సింధుర♦వ్రజము గురిసె
నభ్రార్కపథముల ♦ నవలీల లంఘించి, జవ మొప్ప సైంధవ♦చయము జనియెఁ
జటులరథచక్రనినదముల్ ♦ సందడిల్లె, నగ్ని నేత్రులు కృష్ణాంగు♦లైన దనుజ
భటులు పటుతరవిక్రమా♦ర్భటులు నగుచు, వితతకోలాహలంబుల♦ వెడలిరెలమి.
చ॥ గజములు తేరులున్ హరులు ♦ గాల్వురు గిక్కిరియంగఁ జామర
ధ్వజములు ఛత్రము ల్బహువి♦ధంబుల నీడ లిడంగ నయ్యెడన్
బ్రజనితమా తమం బతుల♦భాసితరత్నవిభూషణాయుధ
వ్రజఘనదీధితిచ్ఛటల ♦ వారిత మయ్యె దిగంతరంబులన్. 118
వ॥ ఇవ్విధంబున భానుకోపుండు సకలసైన్యంబులతోడఁ జని నిముసమాత్రంబున
నిజపురద్వారంబున నిలిచి సహస్రాశ్వముఖుండను దూతం గని యిట్లనియె. 119
క॥ చని వేగ వీరబాహుం, డని యెడి నద్దూతతోడ ♦ నస్మద్వచనం
బును దెల్పుము నే నిప్పుడు, నిను మార్కొనవత్తు నాజి♦ నిలువు మటంచున్. 120

వ॥ అని పనిచిన నద్దూత సత్వరంబునం జని వీరబాహున కవ్విధం బెఱింగించిన, 121

క॥ విని వీరబాహుఁ డపు డట్లన కానిమ్మని కుతూహ♦లమ్ము దలిర్పన్
బనిచి వెస వాని నంతట, ఘనమతి వీరుండు గుహుని ♦ కడ కరిగి తగన్. 122

ఆ॥ పరమభక్తితోడ ♦ భ్రాతృసమేతుఁడై, ప్రణుతిఁ జేసి చరణ♦పంకజముల
కధికవినయ మొప్ప ♦ నంజలి గావించి, పజ్జనిలిచె నపుడు ♦ భావ మలర. 123

వ॥ అంత సర్వభూతాంతర్యామియగు నక్కార్తికేయుఁ డతని కిట్లనియె. అద్దురా
త్ముండు నీతోడఁ గయ్యంబునకుఁ జనుదెంచినవాఁడు గావున నీవు సహస్ర
వాహినులగు భూతగణంబులఁ గూర్చుకొని సేనాధిపతులగు నష్టాధికలక్షవీరు
లతోడఁ జని వానితోడ సమరంబునకు సమకట్టు మతండు మాయాస్త్రంబు
మీఁపైఁ బ్రయోగించు నయ్యస్త్రంబును మహోజ్జ్వలంబగు మదీయ శక్తి
యప్రతిహతంబుఁ గావించునని చెప్పి నియోగించిన వీరబాహుండు స్కందునకు
నమస్కరించి రథారూఢుండై భూతగణసింహనాదంబులును, పటహాది వాద్య
ఘోషంబులును రోదసీకుహరం బాతయు నిండ సంగరాంగణంబుఁ జేరె నంత.

క॥ దానవులు ప్రళయమేఘమ, హానాదంబులు సెలంగ ♦ నాయుధతతు లెం
తేనియు భూతగణంబుల, పై నిర్జరసేనపైనఁ ♦ బఱపిరి కడిమిన్. 125

వ॥ ఆసమయంబున విదారితచరణంబులును, విదళితకరంబులును, విలూననాసా
పుటకర్ణంబులును, విఖండితశీర్షంబులును, విచ్ఛిన్నకవచంబులును నై భూతసైన్యం
బులు దైన్యంబు నొందుచు నేలం గూలుటం గని మహావీరులగు సేనాధిపతులుం
దమతమ బలంబులం బురికొల్పికొని దనుజబలంబులపై నురవణించి పోరు ఘో
రంబుగా సల్పునెడ నద్దనుజవీరులు దదీయాయుధాఘాతంబుల శిరంబులు కరం
బులు దెగి రుధిరంబులు దొఱఁగ నేలం గూలువారును, శరంబు లురంబులు
గాడిచనిన బరవశులై కళవళంబొందువారును, సదమదంబుగా గదలమోదినఁ
బిండీకృతగాత్రులై మడియువారును, ఖేదంబులఁ బొదలు పాదంబులఁ బట్టి మేది
నిం జదిపి డిగ్గిరం ద్రిప్పి తెప్పరంబుగా నుప్పరంబున కెగయవైచినఁ దెప్పున నప్ప
యోనిధిం బడువారును నై యిప్పగిది బహుబలంబులు హతంబు లయ్యె; నంత,

సీ॥ త్రిపురదానవులనుఁ♦ దెగటార్చు హరులీల, విజయంబు రాజిల్ల♦ వెలయునవియు
బంచాయుధంబులై ♦ బహునీల తనువుల, హరియట్ల దనుజుల ♦ నణచునవియు
నాదికాలము దంష్ట్రి♦ హరుసూనుఁడును బోలి, దితిజదంతములు భే♦దించునవియు
గిరివరాకారముల్ ♦ కరివక్త్రములు మీరఁ, గ్రౌంచతారకులట్ల ♦ మించునవియు
నగుచు జెలరేగి భూతంబు♦లద్భుతముగ, నమితవిక్రమధుర్యులౌ ♦ నసురవరుల
జక్కడంచెను నిస్తుల♦సాహసమున, కదనమున నిట్లు నానాప్ర♦కారములను. 127

—✻ వీరబాహు భానుకోపుల ద్వితీయయుద్ధము ✻—

వ॥ మఱియు నజుని ఫాలంబునం గుప్పించివెడలిన మహాభైరవుండునుం బోలె గొన్ని

భూతంబులు సెలంగె. మఱియుం గొన్ని భూతంబులు పరాక్రమసమేతంబులై దనుజబలంబులం గలంచునెడఁ గొండ అసురు లురవణించి పూర్వకాలంబున హరిబ్రహ్మల జయించి విక్రమావక్రంబగు చక్రంబునం గూలిన జలంధరు చందంబున భూతసైనికులచేత హతులై రంత, వీరబాహుండు నిష్ఠురశరాసారంబులు గురియుచు రక్కసివీరుల నుక్కణంచుటం గని భానుకోపుండు కోపంబు గదురఁ జాపంబు గుణారావంబు గావించి మహారవాటోపం బెసఁగ సంగరం బొనర్పఁ దొడంగిన వీరబాహుండును విదారితాసురసమూహుం డగుచు నతని తోడం దలపడియె; నప్పుడు, 128

చ॥ ఇరువు రొగిం బరస్పరజ♦యేచ్ఛఁ జెలంగ నభంగశౌర్యవి
స్ఫురణల గబ్బిబెబ్బులుల ♦ పోల్కి నిశాతశిలీముఖావళుల్
గురిసిరి తచ్ఛరంబులును ♦ గ్రూరభుజంగములట్ల పోరి భీ
కరతఁ బరస్పరాహతులఁ ♦ గ్రక్కున భంగమునొందె నన్నియున్. 129

వ॥ మఱియు నయ్యిరువురు రథారూఢులై కోలాహలంబు లొనర్చుచు నిమిషమాత్రంబున ననిమిషలోకంబును, బ్రహ్మవిష్ణులోకంబులును, సాగరంబులును, దిక్కులును, జక్రవాళాచలంబును డాయుచు నత్యద్భుతంబుగ నాలం బొనర్చి రంత,

శా॥ కోపస్ఫూర్తిని భానుకోపుఁడు మహా♦క్రూరంబులౌ విస్ఫుర
ద్రోపంబుల్ గడు వీరబాహునిపయిన్ ♦ దుర్దాంతతన్నాటె నా
టోపం బొప్పఁగ వీరపుంగవుఁడు దో♦డ్త్తో రోష మెంతేనియున్
దీపింపన్ సమరాంగణంబున లస♦త్తీవ్రప్రతాపంబునన్. 130

మ॥ సునిశాతాస్త్రసహస్రముల్ గురిసి త♦త్సూతుం బడంగూల్చి కాం
చనరత్నస్ఫురితోన్నతంబు రథమున్ ♦ జక్కాడి, యత్యంతవే
గ నిరస్తానిలసైంధవప్రకరమున్ ♦ ఖండించి యాభీల సిం
హనినాదంబులు జేసె భూనభము ల♦ల్లాడన్ జయాభ్యున్నతిన్. 131

వ॥ అంత దైత్యుండు వేఱొక్కరథం బెక్కి శరాసనంబున శరంబులు సంధించునంతలోన నవ్వీరబాహుండు దద్భుజాంతరంబున శరసహస్రంబులు గీలు కొల్పె నది గనుంగొని భూతంబులు కోలాహలంబు లొనర్చి మించె; 132

ఉ॥ అత్తఱి భానుకోపుఁడు మ♦హాగ్రహ మొప్పఁగ వారుణాస్త్ర ము
ద్వృత్తిని బూని వైవ నది ♦ దిక్తటమున్ నభమున్ జగంబు లు
ద్వృత్తరలీలఁ గప్పి కడు ♦ నంబుధు లేడును ఘూర్ణిలంగ, భా
స్వత్తమఘోష మొప్ప వెస♦వచ్చె భయంపడ భూతసంతతుల్. 133

వ॥ ఇట్లుఁ వచ్చిన గనుంగొని వీరబాహుండు, 134

ఉ॥ ఒక్కెడ విస్ఫులింగములు ♦ నొక్కెడ మంటలు, ధూమ మొక్కచో
నొక్కెడ దీప్తి ఘోషములు ♦ నొక్కెడ నిండ, నదీసముద్రముల్

గ్రిక్కున ఘోషిలంగ భువి • గంపమునొందఁ జలింపఁ దారకల్
మిక్కిలి పావకాస్త్రము సమిద్ధరుషిన్ బఱపెన్ సముద్ధతిన్. 135

వ॥ ఇట్లు పరపిన నది యవ్వీరునాస్త్రంబు వారించి భానుకోపునిం డాసిన నద్దను
జుండు గనుంగొని వాయవ్యాస్త్రంబు సంగుడ్చె నంత నదియును లోకంబులు
భయోద్రేకంబు నొంద నేకికిని దుర్నిరీక్ష్యంబై మహాసంరావభీషణంబు నగుచు
నాగ్నేయంబు నాక్రమించి యవ్వీరాగ్రణిపైఁ బరతెంచు నెడ, 136

మ॥ కడుకోపంబున వీరబాహుఁడు మహోగ్రంబైన నాగాస్త్రమున్
విడిచెన్ భీషణరావ మొప్ప నదియున్ • విశ్వంబు నిండారఁగా
పడగల్ విప్పి మహాగ్నికీల లడరన్ • బల్మారు నిశ్వాసముల్
గడలన్ గ్రమ్మఁగ నేగుదెంచి యవలీలన్ మ్రింగె వాయవ్యమున్. 137

వ॥ అంత భానుకోపుండు దానింగని గారుడాస్త్రంబుఁ బ్రయోగించిన నదియు
ననేకతార్క్ష్యరూపంబులతోడఁ జని గరుద్వాతఘాతంబులై నాగవ్రాతంబులు
తూలంబులకరణి గగనంబునం దూల సరిత్సాగరంబులు కలంకంబొంద నిజతుం
డంబున నప్పన్నగాస్త్రంబు విదళించె నప్పుడు. 138

మ॥ అతులస్థేముఁడు వీరబాహుఁడు నితాంతామర్షదుర్దాంతతన్
బ్రతిరోధించుచు వెండియున్ నిజభుజాపాండిత్య మేపారగా
నతిభీమం బతిశౌర్యధామ మనివార్యత్రాససంధాయకం
బతిదీప్తంబు వృషాస్త్రమున్ బఱపె నత్యంతంబు ఘోరంబుగన్. 139

సీ॥ గళనిరర్గళరణద్ఘంటాగణత్కార, ఘనకింకిణీధ్వనుల్ • గడల మ్రోయఁ
గులధారుణీధరకూటపాటనమహా, పటుతుంగశృంగముల్ • భాసిలంగ
సప్తపారావార • సంక్షోభకరచల, ద్వాలజాతానిల • వ్రాత మడరఁ
గకుబంత మదదంతి • కర్ణతాళవిదార, నిష్ఠురధ్వానముల్ • నివ్వటిలఁగఁ
జటులఖురపుటఘాతసంజాయమాన, బహురజోవ్రజ మర్కబింబంబుఁ గప్ప
దనుజసైన్యంబులెల్లను దల్లడిల్ల, నావృషాస్త్రంబు చనుదెంచె నతులమహిమ. 140

వ॥ ఇట్లు చనుదెంచి పతంగాస్త్రంబునుఁ గబళించి వితథంబు గావించి దానవుం గది
యంజనిన నంత నద్దానవుండు రౌద్రోద్రేకంబున యామ్యబ్రాహ్మ్యంబులు
సమంత్రకంబులుగాఁ బ్రయోగించిన నవియు మహాఘోషంబుగా నిర్ఘోషింపుచు
నరుదెంచి యావృషాస్త్రంబును గాంచి భయకంపితంబులై పరిణామంబు లొనర్చి
యథామార్గంబునం జనియె; మఱియు నసురుండు మహాదారుణంబగు నారా
యణాస్త్రంబుఁ బరపిన నదియు ననేక నారాయణాకారంబును, ధృతపంచా
యుధంబును, యతి భీమంబు నగుచు మహాజవంబునం జనుదెంచి వృషాస్త్రం
బుతోఁ బోరుచున్నఁ గని దానిపై వీరబాహుండు వీరభద్రాస్త్రంబుఁ బ్రయో
గించిన నయ్యస్త్రం బనేకకోటివీరభద్రపరివృతం బగుచు, 141

మ॥ కడురోషంబున నాకసంబు వణఁకన్ ♦ గంపింప భూభాగముల్
జడధుల్ ఘూర్ణిల భూధరంబు లదురన్ ♦ జండప్రచండోద్ధతిన్
మిడుగుర్లుం బ్రళయాగ్నికీల లడరన్ ♦ భీమాట్టహాసంబుతో
వడి నేతెంచె మహోగ్రమై కిలకిల♦ధ్వానంబులున్ మీఱఁగన్. 142

వ॥ ఇట్లేతెంచి నారాయణాస్త్రంబు నివారించి యరుగుదెంచు దానిం గని, 143

ఆ॥ అంత భానుకోపుఁ ♦ డధికరోషంబునఁ, బాశుపతముఁ బఱపెఁ ♦ బ్రౌఢిమీఱ
వీరబాహుఁడదియు ♦ వీక్షించి వేగంబ, యదియె విడిచె శౌర్య♦మతిశయిల్ల. 144

వ॥ అప్పు డా పాశుపతాస్త్రంబు లుభయంబులును, విజృంభితప్రళయదహనసంరంభభీషణంబులు నుజ్జ్వలితసంవర్తసమయమహానలజ్వాలాభీలంబులు నుద్ధ్వాంతహాలాహలభయదంబులు నుదీర్ణవిలయమహార్ణవంబులు నుద్భూతకల్పాంతపుష్కలావర్తకాంభోధరంబులును, శృంఖలవిహారదుర్భూతప్రేతపిశాచనిచయంబులు నుదయదనంతాద్యష్టనాగేంద్రసముజ్జ్వలంబులు నుదంచితాఖువాహనగణనాథగణసమాకులంబులు నురుమోహకారకంబులు నుదగ్రదంష్ట్రాకరాళముఖమృత్యుగణభీకరంబులు నుత్పాదిత మహానృసింహశరభసముదయ భయానకంబులు నుద్దీపితఖట్వాంగ ముసల ముద్గల భిండివాల ముసుండిక పరిఘ తోమర శతఘ్ని ప్రాస బాణ టంకాంకుశ గదా శక్తి చాప పాశ కుఠార త్రిశిఖా కరవాల హ్రాదినీప్రముఖ నిఖిలాయుధభాసమానంబులు నుత్తుంగభూత పిశాచ సింహ శార్దూల శరభ శతాంగ మాతంగ తురంగ వృషభ విమానాద్యనేకవాహనారూఢ నానారుద్రగణపరివేష్టితంబులు నున్నిద్రభద్రబ్రాహ్మ్య పౌరందర వారుణ వాయవ్య యామ్యాదిమహాస్త్రపరివృతంబులు నుద్వేలగర్జాభర్జమాన జగజ్జాలంబులు నున్మీలితపరాక్రమంబులు నగుచు ఘోరంబుగా బరస్పరంబు బోరిన నయ్యుద్ధంబు పరిశుష్యన్నదీసముద్రంబును, బరిదహ్యమానభూనభోంతరంబును, బ్రకంపితదిగంతదంతావళంబును, బ్రశమితౌర్వానలజ్వాలారవంబును, బరిభూతజంఝామరుద్ఘోషంబును, బరిత్రస్తపన్నగరాజాదివరాహకూర్మంబును, బరిధూయమాన నానాజంతువిరచితహాహాకారంబును, బరితప్యమానతారాగ్రహంబును, బరిస్ఫోటితాజాండకటాహంబును, బ్రతిముహుర్భయాకులజలజాలయాస్వయంపరిరంభజనార్దనంబును, బతిసమాగమనిరంతరాసక్తమునిపత్నీకదంబంబును నయ్యె; నయ్యెడఁ బ్రళయకాలంబునంబోలె ననేకసైన్యంబులు హతంబు లయ్యె; భీషణభీషణంబును, మోహకమోహకంబును, మృత్యుమృత్యుప్రదంబును, సర్వభూతభయావహంబును నగు నమ్మహాస్త్రఘోషంబాకర్ణించి శూరపురనివాసులగు శూరులందఱు భయభ్రాంతులైరప్పుడు,

క॥ ఇది యేమొకో యని శూరుఁడు, మదిని విచారంబునొంది ♦ మసలక వేగం
బది యరయుటకై దూతను, బదపడి పుత్తెంచెఁ గార్య♦ఘటిమ దలిర్పన్. 146

వ॥ అంత నద్దూత తద్వృత్తాంతంబు నంతయు నెఱింగివచ్చి శూరునితోఁ జెప్పిన, 147

క॥ శూరుం డిట్లని పల్కెను, వారలతో వీరబాహు ♦ వరశౌర్యకళా
ధారేయు దూతయని యాతీరునఁ దలంచితి నొకింత ♦ తెలియక మదిలోన్. 148

వ॥ అని పరితపించుచుండె నంత నప్పాశుపతాస్త్రంబు లత్యంతభయంకరంబులుగాఁ బోరి తమసమరంబున లోకంబులకుఁ బ్రళయం బగునని తలంచి నివృత్తంబులై పరిహార్తలం జెందినఁ గనుంగొని దేవతలు మానంబున నూరకుండి రంత, 149

—* భానుకోపుఁడు వీరబాహ్వాదుల మోసముచే సముద్రమున ద్రోయుట *—

తే॥ భానుకోపుండు విధ్వస్త ♦ సేనుఁడగుచుఁ, గపటమునఁజనియభ్రమా ♦ ర్గమున నుండె
దత్పలాయనమెఱిఁగి భూ ♦ తములగములు, జటులకోలాహలంబులు ♦ సలిపెఁ బెలుచ.

క॥ దానవుఁడు గగనపథమునఁ, గానఁబడక భీతిచేతఁ ♦ గడుఁదొలఁగెన నా
భానుండప్పుడు వికళ, ద్ధ్యానుండై పడియె నపర ♦ పాథోనిధిలోన్. 151

ఆ॥ అఖిలవీరులంత ♦ నలభూతతతితోడ, శివకుమారునంఘ్రి ♦ సేవఁ జేసి
యెల్లివర్తమనుచు ♦ నీప్సిత మలరంగఁ, జని వసించిరెలమి ♦ స్వస్థులగుచు. 152

వ॥ ఇట్లు జయంబుఁగాంచి భూతసైనికు లరుగుట గనుంగొని భానుకోపుండు దురంత చింతాక్రాంతుఁడై, 153

క॥ ఇపుడే నూరకపోయిన, నపజయమగుననుచు మగుడ ♦ నలమాయాస్త్ర బపరి
మితమోహాకరమును నిపుణుండై పఱపె భూ ♦ తనిచయముమీఁదన్. 154

వ॥ అదియును గల్పాంతఘనాఘననిర్ఘోషభీషణంబై యనేకాదిత్యసంకాశంబగుచు నరుగుదెంచి సకలసేనాపతులతోడ భూతగణంబుల మూర్ఛాక్రాంతులం జేసి బంధించి శుద్ధోదకార్ణవమధ్యంబునఁ బడవైచె నంత సంతోషంబున భానుకోపుండు తండ్రిసముఖంబునకుం జని, 155

క॥ వైరిని జయించివచ్చితి, వారధిఁ ద్రోచితిని వీర ♦ వర్గము నెల్లన్
ఘోరాజి నల్లి బాలుని, బీరం బణఁగింతు బాహు ♦ వీర్యం బెసఁగన్. 156

వ॥ మఱియు, 157

క॥ వారిజభవాది దివిజులఁ, గారాగృహబద్ధులుగను ♦ గావింతును నా
శూరుఁడు విని సుతువచనము, భూరికుతూహలము మదిని ♦ బొదలంగ దయన్.

వ॥ అతనిం గౌఁగిటం జేర్చి శిరంబు మూర్కొని చెంగటం గూర్చుండ నియోగించి రత్నకోటీరాద్యనేకదివ్యభూషణంబు లొసంగి ప్రియంబు సెప్పి యెల్లి సకలదేవతల మదీయాజ్ఞఁ జయించుమని యాదరించె; నంత నతనియనుజ్ఞను భానుకోపుండు గృహంబునకుం జనియె; నట విబుధులు విషణ్ణహృదయులై వీరుల విపద్దశ విన్నవించుటకు గుహునవిధంబుఁ జేరి రంతకు మున్న నారదుచేత విదిత వృత్తాంతుండై, 159

—* కుమారుండు వీరబాహ్వాదుల సముద్రమునుండి లేవదీయుట *—

క॥ శివసూనుఁ డపుడు మాయా,స్త్రవిముక్తినిఁ జేసి వీర ♦ సంఘంబు నిలన్
జవమునఁ దోడ్కొని రమ్మని, రవికోటిద్యుతిని శక్తి ♦ రహి ననుపుటయున్. 160

మ॥ ప్రళయాంభోధరవిస్ఫురతులిశ శుం♦భద్ఘోషసంరంభమున్
వెలయన్ గాఢతమాంధకారపటలీ ♦ విధ్వంసనాభీలమై
జ్వలదుద్వేలవిషాగ్నికీల లడరన్ ♦ ఝుంఝామరుద్వాతముల్
బలు ఘోషింపఁగ లోకసంఘములు కం♦పంబొంద నెంతేనియున్. 161

క॥ రవి చంద్ర విష్ణు పద్మజ పవనాగ్ని కృతాంత వజ్రి ♦ వరుణాస్త్రంబుల్
స్తవము లొనర్చుచుఁ దోడన, యవిరళగతి రాగ భీష♦ణార్భటు లొప్పన్. 162

వ॥ సత్వరంబుగా శక్తి చనుదెంచ నద్దానిం గని సముద్రుండు భయకంపితవిగ్రహుండగుచు నాచేయు నపరాధం బొక్కింతయైనం గలదే; నీకు రక్షణీయుండ నని స్తుతిశతంబులు సేయుచు ననేకదండప్రణామంబు లాచరించిన, 163

క॥ శరనిధిని మనిచి మాయా,పరిమోహితమైన వీర♦వర్గము లేపెన్
వరపటిమ శక్తి యంతట, నురుబలు లవ్వీరు లబ్ధి ♦ నుత్థితు లగుచున్. 164

వ॥ సకలలోకపావనియగు యాశక్తిం గని ప్రణమిల్లి పూర్వకాలంబునఁ దారకమాయామోహితులగు మమ్ము సంరక్షించి తిప్పు డిమ్మహాపదవలనఁ గాచితి నీకెయ్యది ప్రత్యుపకృతి సేయంగలవారమని స్తుతించిన, శక్తి వారల కిట్లనియె.

క॥ వెస దనుజునిమాయాస్త్రం, బసదృశమహిమన్ బోకార్చి ♦ యాదట మిము నిం
పెసఁగఁగఁ దోడ్తొని రమ్మని, పొసఁగ ననుం బనిచె గుహుఁడు ♦ భూరికరుణతోన్.

వ॥ అది గావున మీర లరుదెండని పల్కి యప్పుడ మరలి గుహుం జేరె. 167

ఆ॥ వీరబాహుఁ డపుడు ♦ వీరుల సేనా,ధిపతులఁ జూచి పలికె ♦ దితిజపురము
క్రోశమాత్ర మిటకుఁ ♦ గ్రూరత దానవుఁ, డందు నుండు దర్ప ♦ మతిశయిల్ల. 168

వ॥ వాఁడు సకలనిలింపుల మోహింపంజేసె నిప్పుడప్పట్టణంబు సొచ్చి లుంఠనంబు జేసి యనలంబు దరికొల్పిన దాన నలిగి దానవుం డరుదెంచు నప్పు డబ్భానుకోపు రూపుమాపెద; నట్లుగానిచో శరశరాసనయుక్తుండనై యగ్నిప్రవేశంబుఁ జేసెద ననవుడు, 169

తే॥ వీరబాహునివిధమున ♦ వీరవరులు, భానుకోపుని బరిమార్పఁ ♦ బ్రతినవట్టి
సారెకోలాహలంబులు ♦ సందడిల్ల, దితిజనగరంబు పశ్చిమ ♦ దిశకుఁ జనఁగ. 170

మ॥ వరసింహాసనరూఢుఁ డంత కవిభా♦స్వద్దీపజాలుండు భా
స్వరమాయాతనయుండు వ్యాఘ్రముఖుఁడన్ ♦ ద్వారక్షకుం డొప్ప ద
ద్గురుకోలాహల మాలకించి మదిలోఁ ♦ గోపంబు దీపింప, వి
స్ఫురణన్ సైన్యసమేతుఁడై వెడలి యా ♦ భూతాళిపై వచ్చినన్. 171

వ॥ అయ్యవసరంబున భూతసైనికులు సమరసన్నద్ధులై యురవణించి వివిధాయుధంబులును, మహీధర మహీరుహశాఖోపలంబులును, రోషణ భీషణులగుచు, నొక్కపెట్టఁ బ్రయోగించిన ననేకులగు దనుజులు రుధిరంబు దొరఁగ నేలంగూలి రపుడది గని వ్యాఘ్రవక్త్రుం డలుకవొడమినమనంబున వెడలి శూలంబునఁ దత్పర్వతవృక్షోపలంబులు విదళించి కోలాహలంబు లొనర్చె. 172

ఉ॥ అంతట భూతసైన్యవిభుఁ ♦ డద్భుతశౌర్యుఁడు సింహుఁ డార్చి క
ల్పాంతపయోదఘోషముల ♦ నాజికి రాఁ గని వానిమీఁద న
త్యంతము శూలముం బరపె ♦ దైత్యుఁడు వాఁడును దైత్యుమీఁద దు
ర్దాంతత శూల మేసె నవి ♦ దాకి పరస్పర మొందె భగ్నతన్. 173

వ॥ అంత. 174

తే॥ సింహుఁ డురుశౌర్యనిర్జిత♦సింహుఁ డగుచు
వ్యాఘ్రవక్త్రుని బడఁగూల్చె ♦ నవనిమీఁద
విరులు వర్షించె నప్పుడు ♦ విబుధగణము
వీరబాహుండు సంతోష ♦ వీచిఁ దేలె. 175

—* వీరబాహ్వాదులు శూరపద్ముని పురంబు ధ్వంసముఁ జేయుట *—

వ॥ తదనంతరంబు సకలభూతవీరులు పరాక్రమోదారు లగుచు నప్పురంబునం బ్రాకారగోపురంబులఁ బడఁగూల్చినఁ దత్పతనంబున దత్రత్యులగు దైత్యులనేకులు హతులైరప్పుడు మఱియు నప్పట్టణంబు రాజవీధులు సొచ్చి చెచ్చెర రక్కసులం జక్కాడి యనేకగోపురవిమానసదనంబుల నిర్మూలనంబు సేసి యార్చుచు నెదురైన చతురంగబలంబులఁ బీచ మడంచుచు విజృంభించి రంత,

తే॥ వీరబాహుండు కోపంబు ♦ విస్తరిలఁగఁ, బవనపావకబాణముల్ ♦ పటిమఁ దొడఁగి,
యేకకాలంబునందు దై♦త్యేంద్రపురము, నిర్దహింపంగఁ బఱపెను ♦ నిర్దయతను.

వ॥ అంత నగ్నిదేవుం డసురపురంబు దహించుటకు భయంపడి చింతాక్రాంతుం డగుచు నొక్కింతసేపూరకుండి వీరబాహుండు మంత్రప్రయోక్త యగు; నాకు భయంబు నొందం గారణమేమని ధైర్యం బవలంబించి మహారవంబు లడర జ్వాలామాలావృతుం డగుచు నగరంబంతయు దహింపందొడంగిన నప్పుడు, జ్వాలామాలికలకు నాకసంబున గ్రహనక్షత్రంబులు పరిభ్రమించె; నిశాంతంబులు విడిచి దనుజు లాశాంతరంబులకుఁ బఱవులిడి రది గనుంగొని దూతలు శూరపద్మసన్నిధిం జేరి యిట్లనిరి. 178

క॥ వరబలుఁడు భానుకోపుఁడు, పురిచేరినయంత వీర♦భూతగణంబుల్
శరధి శరజన్మశక్తిని, పరివర్జితమోహు లగుచుఁ ♦ బటుబల మొప్పన్. 179

వ॥ భవత్పురంబుపై నురవణించి వ్యాఘ్రవక్త్రప్రముఖులగు ననేకదైత్యులం బరి

మార్చి దశసహస్రయోజనపరిమితంబగు పట్టణంబు నలంబున భస్మీభూతంబుగా వించి రిప్పటికి నయ్యనలంబు శమింపదయ్యె; ననవుడు దైత్యేంద్రుం డద్వచనంబులు విని రోషహుతాశనుం డగుచు నాక్షణంబ వహ్నిప్రశమనార్థంబు మహోన్నతంబులగు మేఘరాజంబుల నియోగించిన, 180

మ॥ అవి యొంతేనియు గాంతరూపముల నుద్యత్ప్రౌఢిం జూపట్టి య
గ్గివి నేమంబ ప్రశమింపఁ జేసిన శిఖిన్ ♦ ధీరుండు వీరుం డితం
డు వధించున్ మఱి చేయకున్న దనుజుం ♦ డున్ శృంఖలాబద్ధులన్
భువి గావించును మన్ముఖేదములకున్ ♦ మూలమ్ము లీకార్యముల్. 181

వ॥ అని చింతించి దురాత్మకుండగు నీయసురచే గారాగృహబద్ధులగుటకంటె జగత్కర్తయగు నిమ్మహామహుని చేత నిధనంబు మేలని నిశ్చయించి యజ్జలధరంబులు గర్జారవంబు లొనర్చుచు జగం బంతయు గాఢాంధకారావృతంబు గావించి కార్కొని మిన్నుఁ దన్నిపన్ని యెడతెగని జలధారలు భోరునఁ వర్షించుచు న ప్పావకు నుపశమింపఁ జేసె; 182

గీ॥ అంత వీరబాహుఁ ♦ డది గాంచి మాయచే, దానవేంద్రచోది ♦ తంబు లైన
ప్రళయకాలమేఘ ♦ పటలంబులోయని, లోలహృదయుఁడగుచు ♦ జాలినొందె.

వ॥ తదనంతరం బా గానవిద్యావిశారదుండగు నారదుం డతనికడకుం జని శూరప్రేరితంబులగుచు నిమ్మహాజలధరంబులు సంవర్తకారంభంబులై వర్షించు నట్లగుటం జేసి తత్ప్రశమనార్థంబుగా నీవు బాడబాస్త్రంబుఁ బ్రయోగింపవలయునని చెప్పి చనియె. 184

తే॥ వీరబాహుండు ధైర్యంబు ♦ విస్తరిలఁగ, బాడబాస్త్రంబు వరపెనో ♦ పటిమ మెఱయ
నదియు జ్వాలావళీవృతం ♦ బగుచు వేగఁ, దజ్జలంబులు గ్రోలె ను ♦ దారపటిమ.

వ॥ అంత నమ్మహాజలధరంబులు నిస్సారంబులగుచుఁ గొన్ని ధరాతలంబునఁ బడియె; గొన్ని గుహానామస్తవంబునఁ బ్రాప్తబలంబులగుచు సముద్రంబునొందె; నయ్యవసరంబున సురలు విరులను గుఱిసిరి, యచ్చర లాడిరి, గంధర్వులు పాడిరి, సకల జగజ్జనంబులు సంతోషంబునం బొదలిరి. 186

క॥ దూతముఖంబున శూరుం, డేతద్వృత్తాంతమెల్ల ♦ నెఱిఁగి మది సము
ద్భూతంబగు కోపంబున, సూతునిఁ గని రథముఁ దే ♦ సూచించుటయున్. 187

—* హిరణ్యుండు తండ్రియగు శూరునకు హితంబు సెప్పుట *—

వ॥ ఆసమయంబున మహామాయావియు మహాబలసంపన్నుండును, ప్రజ్ఞావిచక్షణుండును, పాతాళరక్షకుండును, త్రిశిరస్కుండును, హిరణ్యనామకుండునగు తనయుండు శూరపద్మసమ్ముఖంబున కేగి ప్రణమిల్లి వినయంబున నిట్లనియె. 188

చ॥ సురగణమెల్ల బాధలను ♦ సుక్కుఁగ జేయుటఁ జేసి యాయువు
న్నిరియు బలంబు వాయు నిది ♦ సిద్ధము సెప్పెడిదేమి దానవా

త్కారమున కిప్డు దైవగతి ♦ తప్పినయట్లనఁ గానవచ్చె దు
ష్కరమగు కార్యమింక జన♦కా! విను పల్కెద నొక్కవాక్యముల్. 189

క॥ సుర లేతావత్కాలము, కరము మహాపదల జగతిఁ ♦ గాసిలిరిపు డా
హరసుతుఁడు వారి నందఱఁ, గరుణాలోకమునఁ బ్రోవఁ♦గా జనుదెంచెన్. 190

వ॥ వినుము హరిబ్రహ్మాది విజయంబు మన కీశ్వరవరంబువలనఁగదా యట్ల బలం బిచ్చిన యమ్మహాదేవునకు మగుడ మనబలంబు హరింప దొడ్డభారంబా? శివాజ్ఞాను వర్తులగు సుజనులు శుభంబులు వడయుటయుఁ దదాజ్ఞ నుల్లంఘించు దుర్జనులు దుర్గతిం గాంచుటయు సత్యంబని నీ వెఱుంగవే? మున్ను మహాబలపరాక్రములగు త్రిపురాసురులును, గజాంధక, జలంధర, షండవ్యాఘ్రాసురులును, మదనుడును, నంతకుండును, మత్స్య కూర్మ వరాహ నారసింహ వామనులును, పంచరావణప్రముఖులును, శివాజ్ఞోల్లంఘనంబునం జేసిగాదె నశించిరి? గంగాగర్వాపహరణంబును, కాలకూటభక్షణంబును, యింద్రదోర్భంజనంబును, పితామహశిరఃకృంతనంబును, హరిరక్తపానంబును, కపాలమాలికాధారణంబును, నజీర్ణరూపాపస్మారపాదాథఃకరణంబును, నివి యాదిగాగల మహాదేవు కృత్యంబులు సంభావ్యంబులై యుండుగావున, 191

క॥ అతనికుమారునితోడను, బ్రతికూలించుటయు ధర్మ♦పద్ధతియగునే
దితిజాధీశ్వర! బాలుం, డితఁడీశ్వరరూపమనుచు ♦ నెన్నుము మదిలోన్. 192

సీ॥ విశ్వరూపముఁ జూపె♦ వెలయంగఁ దనమేన, నజుని కారాగృహం♦బందు నిలిపె
నాకులు భయమంద ♦ లోకసృష్టియొనర్చె, నాదికోలము దంష్ట్ర♦నడచివైచెఁ
తారకు నీసహో♦దరు నుక్కడంగించెఁ, గ్రౌంచాచలము భూరి♦గరిమఁ ద్రుంచె
చాలు దన్మందహాసము ♦ జగంబు లణంప, నితని బాలుఁడని ♦ యెంచఁదగునె?
కడుమహేశ్వరుండు ♦ గాంగేయ కార్తికే,యాదినాముఁడగుచు ♦ నవతరించె
నితని కీశ్వరునకు ♦ నెలమిభేదంబుగా, బల్కుదురు విమూఢ♦భావు లగుచు.

తే॥ స్వాదుజలవార్ధిఁబడియును♦స్వామిశక్తి, విగతమోహుఁడునగుచును♦మగుడివచ్చె
వీరబాహుండుబోరిలో♦వీనిచేత, దితిజుఁ డెవఁడైననిటమీఁద♦బ్రతుకఁగలఁడె?194

క॥ దేవాస్త్రంబుల నెవ్వాఁ, డావంతయు భయములేక ♦ నలరెడు రణమం
దావీరు దూతయనుచున్, నీవాత్మ దలంపనగునె ♦ నిర్జరవైరీ! 195

తే॥ మఱియునాతండుఖండన♦మండనమున భాను, కోపునిదరిమె దో♦ర్బలము మెఱయి
దానవులనేకులను మహో♦ద్ధతినడంచె, నగరమునుగాల్చెనిర్మూల♦నంబుగాఁగ. 196

చ॥ అతని నెదిర్చి సంగరము♦నందుఁ బ్రతాపముఁ జూప గీర్వభు
క్ప్రతతులలోన నొక్కరుని ♦ గానము తత్ప్రభువైన పార్వతీ
సుతు నెదిరింప నెవ్వరికి ♦ జొప్పడు? నీవిఁక దత్పదాబ్జముల్
సతతము గొల్వు మివ్విబుధ♦సంఘము బంధవిముక్తిఁ జేయుమీ. 197

వ॥ ఈయర్థంబు భగవంతుండగు నతఁడు మున్నె దూతముఖంబున నీకెఱింగించె నది విన్నవైతి విప్పుడేనియు నతనికిఁ గోపంబు వుట్టకయ మున్న నివ్వేల్పుల విడిచి నమస్కరింపు మట్లైన బాహులేయుండు ప్రసన్నుం డగుచు మన యభీష్టంబు లొసంగి సకలసేనాసమేతుండై మగుడ జనునని బహువిధంబులుగా హిరణ్యుండు దెలియఁ బలికిన శూరుండు కోపస్ఫురితాధరుండగుచు, బొమముడిపాటు వాటింప నిట్లనియె. 198

తే॥ ఏమిపల్కెదు భ్రాంత! నీ♦విప్పు్వధమునఁ, బండితమ్మన్యుఁడవు నీదు♦ప్రజ్ఞచాలు శత్రుఁడగుబాలు నాప్రోల♦జాలఁబొగడ, నీకు నెవ్వాఁడుబోధించె♦నిజముసెపుమ.

వ॥ ఈక్షణంబ వానిని వధించెద; మదైశ్వర్యబలశౌర్యంబులు నిత్యంబు లగుట నీవెఱుంగవే? మధుసూదనుండు మత్సహోదరునిపైఁ జక్రంబు వఱపిన నతనికి భూషణం బగుటం జేసి హరి పలాయనంబు నొందె; బ్రహ్మయు, బుత్త్రులతోడ మత్కృపచేతం బ్రతిదినంబును దినశుద్ధిం జెప్పుచుండు; నింద్రాదిదేవతలందఱు మీఁగొని తెచ్చి నా కుపాయనంబుగా నొసంగుచు నిరంతరంబు నన్ను గొల్తు రింతియకాని మద్విరోధంబు వాటింపనేర్తురే? నీవు దానవకులరీతి నించుకేనియు నెఱుంగక మూఢబుద్ధింజేసి యిట్లాడందగునే ? యింక నీ విప్పు్వధంబునం బల్కిన నాచేత హతుండ వయ్యెదు నిజంబని పల్కిన, 200

—♦ హితము వినని జనకాజ్ఞ హిరణ్యుండు యుద్ధమున కేగుట ♦—

ఆ॥ తండ్రిపల్కు లిట్లు ♦ తద్దయు నాలించి, యలహిరణ్యనాముఁ ♦ డాత్మలోనఁ దాపమందియితఁడు♦ దనమాటవినఁడయ్యె, ఘటితమయ్యెనాశ♦కాలమిపుడు. 201

వ॥ ఇంక నితని మనోరథానుసారంబుగ నుడువవలయునని నిశ్చయించి యిట్లనియె.202

క॥ క్షమియింపు మదపరాధము, సమధికభవదీయధైర్య ♦ శౌర్యస్ఫురణ క్రమ మరయఁగ నిట్లాడితి, సమరంబున కనుపు నన్ను ♦ సాహసపటిమన్. 203

వ॥ ఇప్పు డేను సని సకలసేనాసమేతంబుగా నిర్భరమదుండగు నర్భకుం జయించి వచ్చెద; నేతజ్జయంబు నాకు దుర్లభంబు గాదని పల్కి తండ్రికి బ్రణమిల్లి యతని యనుమతిం గైకొని హిరణ్యుండు నిజగృహంబున కరిగె; సహస్రసంఖ్యాకులగు నాత్మజులతోడ రణోద్యుక్తుండై దివ్యాంబరాభరణభూషితుండును, ద్రోణ ప్రసూనమాలికాలంకృతకంఠుండును, సహస్ర హర్యక్షసంబంధసమున్నతరథా రూఢుండును, సహస్రసంఖ్యసేనాసమేతుండును నై నిజవిలాసంబు పురీవిలాసి నులమానసంబులకు నుల్లాసంబు సంపాదింప నగరంబు వెడలె; నయ్యవసరంబున నెనిమిదివాహినులు రథంబులు , నన్నియ గజంబులు, ద్విశతాధిక సహస్రవాహి నులు, హయంబులు, తావత్సంఖ్యాకంబులు కాల్బలంబులు దోడ నరుదెంచె నయ్యవసరంబున, 204

తే॥ ప్రళయకాలాబ్ధి కల్లోల ♦ పటలజనిత
భూరి ఘోషంబులట్లన ♦ భేరి పటహ
కాహళారావములు మ్రోసె ♦ ఘనతరముగ
సైన్య ధుతపాంసుచయము భాస్కరుఁ గప్పె. 205

వ॥ ఇట్లు శూరాత్మజుండు క్షణమాత్రంబున వీరునికటంబునుం జేరి, నిజపురంబు విశీర్ణకంబగుటయుం గని కనలుచు, బలంబు నాల్గుభాగంబులు గావించి, సహస్రవాహినీ సంఖ్యంబులు వేర్వేర నలుదెసల నియోగించి, నిజబలంబుతోడ వీరబాహున కభిముఖుండై వచ్చెనంత, 206

ఆ॥ వీరబాహుఁ డతని ♦ వీక్షించి వీఁడెవ్వఁ, డనుచు వికలుఁడయ్యె ♦ నాత్మలోన
నపుడు బ్రహ్మపుత్రుఁ ♦ డగు నారదుఁడు వచ్చి, వేగఁ దెల్పె వానివృత్తమెల్ల.

వ॥ అంత వీరబాహుండును తనబలంబులు విభజించి నలుగడల నిర్దేశించి మూలబలంబులతోడ నిష్ఠురంబుగా సింహనాదం బొనర్చుచు హిరణ్యుతోడఁ బవరంబు సేయుట కభిముఖుండయ్యె; నయ్యెడ మునుకులుగ మొనసి దండనాథులు, దొరలు, సోదరులు, సామంతులుఁ దమతమ బలంబులం బురికొల్పుకొని యొండొరులం దలపడి ముసలంబుల మొత్తియు, ముద్గరంబుల మోదియు, గదల నడచియుఁ, గరవాలంబుల ద్రుంచియు, భిండివాలంబుల ఛేదించియు, చక్రంబుల జక్కాడించియు, సురియలం గ్రుచ్చియు, గుంతమ్ములం గ్రుమ్మియు, దోమరంబులం జిమ్మియు, శరంబుల నాటియు, శక్తులం బఱపియు, శూలంబుల వైచియు, పాషాణద్రుమంబులుఁ బ్రయోగించియు, లోష్టంబులు వఱపియు, బహువిధంబుల బిరుదివియకఁ జలంబు బలంబు నూలుకొల్పుచు, ధైర్యంబులు వాటించి, శౌర్యంబులు ప్రకటించుకొని, యొకరికొకరు దలగడచి పోరు ఘోరంబుగా సల్పుచు, విదళిత వదనులును, విశకలిత రదనులును, విఖండితపదులును, విదారిత ప్రపదులును, విధ్వస్తహస్తులును, విచ్ఛేదిత మస్తకులును, విచ్ఛిన్నపిచండులును, విస్రస్త దోర్దండులును, విలూన కర్ణనాసికా జంఘోరులును, విపాటిత కటి కంఠ మధ్య మణిబంధులునై రుధిరంబులు దొఱుఁగ ననేకభటులు భయబలంబులం గొందఱు మృతులయ్యుఁ గొందఱు మూర్ఛాగతులై నేలఁగూలి రయ్యవసరంబున, 208

ఆ॥ వీరబాహుఁడంత ♦ వేర్మిఁడి జనుదెంచి, గుణరవంబొనర్చి ♦ కోపమెసఁగ
నిశిత విశిఖపంక్తి ♦ నిగుడించి బహుదైత్య, వితతిఁగూల్చె ధైర్య ♦ విభవమొప్ప.

క॥ అత్తఱి నదులై పాఱెను, నెత్తురులు కబంధతతులు ♦ నెఱిభయదములై
నృత్తంబులఁ జూపట్టె స,మిత్తలమునఁగాక కంక♦మేళన మొప్పన్. 210

వ॥ అప్పుడు హిరణ్యుండు కోపంబుగదుర సహస్రాయుత నియుతకోటి సంఖ్యలగు నిశితవిశిఖంబులు పుంఖానుపుంఖంబులుగాఁ బఱపి భూతజాలంబుల మూర్ఛాగ

తంబులఁజేసి తనివి సనక కనకపుంఖంబులగు శరంబులు నిగుడ్చుచు, నుక్కుమిగి
లిన తేజంబున, మఱియు భూతసైనికుల మొగ్గరంబుల పైకురికె నయ్యెడ భూత
సైన్యంబులు బెగ్గడిలి యథాయథలై పరుగుటం గనుంగొని, 211

శా॥ నీలాఖ్యుండగు భూతసైన్యపతి ని♦ర్భిద్రప్రతాపోగ్రుఁడై
ష్వేలాపూరిత దిఙ్ముఖుండగుచు రా ♦ శీఘ్రంబ దైత్యేంద్రు డు
ద్వేలప్రౌఢిమ వానిపైఁబఱపె శ♦క్తిన్ దత్ప్రహారంబునన్
నేలన్ మూర్ఛిలి లేచి యాక్షణమ యా♦నీలుండు కోపంబునన్. 212

తే॥ సాలవృక్షంబు గైకొని ♦ చటులపటిమ, దనుజరథముఁజక్కఁజెన♦ద్దైత్యుఁడంత
నలుకనొండొకరథమెక్కి ♦యతనియురము, గాడనేసెను సితసాయకము లగముల.

క॥ భూతేశుఁడలిగి దోర్ద్పో, దైతేయుని మీఁదఁ బర్వ♦తముఁ బరపె నతం
డాతతబలుఁడై యదియు ని, శాత శరత్రయముచేతఁ ♦ జయ్యన దునిమెన్. 214

వ॥ అంత నీలుండు పరాక్రమాభీలుండై పర్వతోపమానంబగు తద్రథంబు దాన
వునితోడ నాకసంబున కెగురవైచినవాఁడు పుడమిం బడక నింగినుండి మగుడ
వచ్చి యొండొక రథం బధిరోహించు నంతలోన నీలుం డతని యురంబుఁ బగుల
నడచిన, 215

క॥ అసురుండు పట్టి నీలుని, వెసనెగయగ వైచె వాఁడు ♦ వెంటనఁ జనుదెం
చి సముద్ధతిఁ జెలఁగఁగ నయ్యసురుని బదనిహతిఁ జిమ్మె ♦ నాకసమంటన్. 216

వ॥ అంత గగనమ్ముననుండి పుడమింబడిన యద్దనుజు నురంబున జయశీలుండగు
నీలుండు కోలాహలోద్వేలంబుగా నార్చి దుమికినం దత్పతనఘాతంబున రక్క
సుం డుక్కుసెడి రుధిరంబు బొళబొళం గ్రక్కుచు మూర్ఛిల్లి యంతలోన, 217

మ॥ దనుజేంద్రుండు నివృత్తమూర్ఛుఁడయి ప్రో♦ద్యత్ప్రౌఢిమాయామయం
బు నిజాకారము నొందు నాక్షణమునన్ ♦ బుట్టించె యుద్ధార్థమై
యనృత క్రవ్యభుజుండు వేగమ హిర♦ణ్యాభాకృతిన్ విస్ఫుర
ద్ఘనగర్జారవముల్ సెలంగ నెదురం♦గా జూచి రోషంబునన్. 218

వ॥ నీలుండు తన్మార్గంబు మహోద్ధతంబగు దండంబునం జెండిన స్మిథ్యాసురుండు
ప్రాప్తమోహుండుంబోలె గర్జిల్లుచు శరసహస్రంబులఁ బ్రయోగించిన నిమిష
మాత్రంబు ధరన్ దొఱఁగి లేచి, నభంబున కెగసి పెడబొబ్బలిడుచువచ్చి భూత
సేనాధిపునితోడ, సమరంబుసేయ సమకట్టెనంత, 219

క॥ నీలుఁడు శౌర్యాభీలుఁడు, కోలాహల ఘోషమడరఁ ♦ గుహనాసురుతో
నాలమొనర్చెనుఁ గోపో, ద్వేలత నలవార సమర ♦ విజయోత్సకుఁడై. 220

వ॥ అద్దనుజుండు బరవంబు సేయువాఁడునుంబోలె భూతసేనాధిపుం గొనిచని, సము

ద్రింబులు, ద్వీపంబులు, పర్వతంబులు, వనాంతరంబులు, గుహాంతరాళంబులు లోకంబులు, బలుమారుఁ ద్రిప్పిన నతండు ఖిన్నుండైన మనంబునఁ బడలు వడియు బాలివోని ధైర్యంబున వానిం బోనీక దురంబు సేయు నెడ హిరణ్యుండు ప్రాప్తచేతనుండై కుహనాదనుజ సమేతంబుగా మగుడ యుద్ధసన్నద్ధుండై రథాంతరారూఢుండగుచు, నాగ్నేయాస్త్రంబు నీలు బయిం బఱపిన, నతండు మూర్ఛాగతుండయ్యె, 221

క॥ అతనిఁ గని వీరబాహుం, డతిరోషంబొదవఁ దెలిసి ♦ యసురునిమాయన్,
జతురత విజ్ఞానాస్త్రం, బతిరయగతిఁ బఱపె దివిజు ♦ లభినందింపన్. 222

వ॥ తదీయాస్త్రంబున దానవుండు, పరిత్యక్త మాయాసురుండగుచు, నోంటి నిలచె నంత నవ్వీరబాహుండు మహామేఘంబువోలె గర్జిల్లుచు శరసహస్రంబులఁ బ్రయోగించిన నవియు, వానియురంబు నాటఁజాలవయ్యె నయ్యెడ, 224

క॥ కోపమున వీరబాహుం, డేపెసఁగ నిశాత శరము ♦ లేసి తదుద్య
చ్చాపధ్వజ కవచములు భుజాపటిమఁ జెలంగ ద్రుంచె ♦ క్షణమాత్రములోన్.

వ॥ అంత నసురుండు నొండు విల్లు నందుకొనునంతలోన వీరబాహుండు వాని ధనుస్తూణంబులు తుంచివైచి సారథిసమేతంబుగా నరదంబు నుగ్గునూచంబు గావించి వాడినారసంబులఁ దద్వక్షంబు భేదించి యార్చి పేర్చిన, 225

క॥ దానవుఁడు మఱియుఁ గోపముఁ, బూని రథాంతరము నెక్కఁ ♦ బోవఁగ నతఁడా
లోనన తద్రథమస్త్రవి, తానముచేఁ దునిమి యార్చె ♦ దారుణలీలన్. 226

—* హిరణ్యుండు వీరబాహునకోడి సముద్రమున డాగిగొనుట *—

వ॥ మఱియుఁ, దక్కిన యరదంబు లన్నియుం జక్కాడిన, నంత హిరణ్యుండు విదళితరథుండును విగతాయుధుండును నై వీరబాహు బలంబునకు విస్మయంబొందుచు మనంబున నిట్లని తర్కించె; నింక బాహులేయుండు శూరపద్మాదుల సంహరింపఁ గలండు. జనకుండు మహావీరులగు కుమారులం బెక్కండ్రంగనియె; నందొక్కండేనియు నతనికిం బైతృకంబొనర్చుటకు లేకుండిన జగంబున నపయశంబు వాటిల్లు గావున నేనిటమీఁద సమరంబు చాలించవలయునని నిశ్చయించి మాయారూపంబు వహించి నిమేషమాత్రంబున మీనరూపంబై సముద్రంబు సొచ్చె; నవ్విధంబునఁ ద్రివిధంబగు బలంబు దత్తద్భూతగణంబుల చేత హతంబయ్యె నపుడు, 227

క॥ దనుజబలము పరిభవమున్, గని భూతములెల్ల సైని ♦ కవరేణ్యులతోన్
ఘన కోలాహల రవములు, దనరఁగ మోదమునఁ జెలఁగె ♦ దద్దయు ననిలోన్.

తే॥ వేడ్కఁ శంఖంబుఁ బూరించె ♦ వీరబాహుఁ, డమరబృందంబు సుమవృష్టు ♦ లమరఁ గురిసె
నప్పుడావార్త నెంతయు ♦ నాలకించి, దూతముఖమున శూరపద్ముండు పురిని.

వ॥ లజ్జావనత వదనుండై కోపఘూర్ణిత మానసుండగుచు విన్ననై మిన్నకయుండె
నాసమయంబున, 230

సీ॥ దినకర రథవాజి ♦ దిగ్గజంబులు దెచ్చి, చదరంగమాడెనే ♦ చతురుఁ డెలమి,
హరి పద్మజుల దార్క్ష్య♦హంసంబులనుఁదాట, బంధించె నెవ్వాఁడు♦ బాల్యమున నె
గర్భంబులోనుండి ♦ కడుతీవ్రతాపంబు, జననికిఁ జేసెనే ♦ సాహసాఢ్యుఁ
డగ్నిముఖుండని ♦ యలపితామహిమాయ, యెవ్వాని కభిధాన ♦ మిడెనుఁ బ్రేమ
నర్కునోడిసిన యగ్రజు ♦ నట్ల తుహినకరుని బంధించె నెవ్వాఁడు ♦ గరిమమీర
నట్టి శౌర్యధురంధరుం ♦ డగ్నిముఖుఁడు, పుత్రరత్నంబుఁ జనుదెంచి ♦ భూరిమహిమ.

క॥ జనకుఁడగు శూరపద్ముని, గనుగొని చరణాబ్జములకుఁ ♦ గడు నమ్రుండై
వినయంబొప్పఁగ నిట్లను, ననుపమ చతురోక్తి మెఱయ ♦ నాస్థానమునన్. 232

క॥ హరి పద్మాసనముఖులగు, సురలఁగెలిచి పేరుగాంచు ♦ శూరుఁడవకటా!
శిరమును వంచుక చింతా,భరమునఁ గుందంగనేల ♦ బలుమరు తండ్రీ! 233

వ॥ అనిన సుతునితోడ శూరపద్ముం డిట్లనియె. 234

తే॥ విబుధసేనాధిపతిదూత♦వీరబాహుఁ,డనఁగనొక్కఁడు జనుదెంచి♦యలఘుపటిమ,
గోపురంబులుసౌధముల్♦గూల్చికడిమి, ఘనశరానలమున♦బురిగాల్చెననియె. 235

వ॥ అపుడు మత్ప్రేషితంబులగు మేఘరాజంబులు తద్వహ్ని శమింపం జేయజాలక
తద్భర్జనంబునఁ బరాభవంబునొందె, హిరణ్యుండతనిచేతన సంగరాంగణంబున,
నిర్జితుండై సముద్రంబున మీనరూపంబై వర్తించె; మఱియు బలపరాక్రమ
శాలురగు, దనుజవరులనేకులు హతులైరని జనకుండు పల్కిన విని యగ్ని
ముఖుం డిట్లనియె. 246

క॥ దూతయగు వాని గెలువఁగ, తాత! విచారింప మనకుఁ ♦ దగునే? వైరి
వ్రాతము భీతిలఁ దునుమెద, నాతని నాకాజ్ఞయొసఁగు ♦ మసురాధీశా! 237

వ॥ అని పల్కి తండ్రియనుమతి వడసి యగ్నిముఖుండు నిజగృహంబున కరిగి మా
యాదత్తంబైన శరాసనంబుఁ గొని దివ్యశస్త్రాస్త్రధురంధరుండగుచు, సహస్ర
వాహినులేనుంగులు, నన్నియు నరదంబులు, ద్విసహస్ర వాహినులు దురంగం
బులు, ననేక వాహినులు దైత్యులు, నిరుదెస బలసి చనుదేరఁ, జామరచ్ఛత్ర
ధ్వజంబులుఁ జెలంగ, నానావాద్య ఘోషంబులు మెఱయ, సోముఁడును,
సోమకంటకుండును, మేఘుండును, పింగళుండును, మొదలుగాగల దండ
నాథులు బాసటయై తోడనఁ జనుదేరఁ బ్రభాతసమయంబున మహావీరప్రతాప
దీపితంబగు సమరభూతలంబు సేరె; నప్పు డుభయబలంబులుఁ దలపడి పరస్పరా
హంకృతులు సెలంగ నానాయుధోపలద్రుమపర్వతంబులుఁ బఱపుచు, దుము
లంబుగా సమరంబొనర్చి రయ్యవసరంబున, 238

క॥ రోషమున లక్షవీరులు, భీషణబలమెసఁగ విశిఖ ♦ బృందము మార్వ
ఘోషము లడరఁగ బఱపి రశేష సురారివ్రజములు ♦ చెదరి పఱవఁగన్. 239

వ॥ అంత సోముండును, సోమకంటకుండును, మేఘుండును, సింహనాదంబు లొన
ర్చుచు, వివిధాయుధంబులుఁ బఱపుచు, లక్షవీరులు మార్కొనిరాసమయంబున,

ఉ॥ వీరపురందరుండు పటు ♦ విక్రమధుర్యుఁడు భూతనాథుఁ డే
పారఁగ భూరి ఘోరవిశి♦ఖావళిఁ దద్రథముల్ మహోద్ధతిన్
ధారుణిఁ గూల్చి దివ్యనిశి♦తప్రదరంబులఁ ద్రుంచె విక్రమో
దారుని సోమకంటకుని ♦ దారుణలీల రణాంగణంబునన్. 241

వ॥ ఇట్లు సోమకంటకుండుఁ బడినఁ గనుంగొని సోముండునుం దక్కిన దైత్యనాథు
లందరు రథారూఢులై యుక్కుమిగిలిన తేజంబుల దిక్కులకు వెక్కసంబుగా
సింహనాదంబు లొనర్చుచు, దురంబునకుం దొడంగిన, 242

మ॥ కని వీరాగ్రణి భూరికోపమడరం♦గాఁ దచ్ఛరాసారముల్
ధనువుల్ దేరులు ద్రుంచి వైచి మిగులన్ ♦ దత్పాలదోర్ద్వంద్వ లో
చనయుగ్మంబుల బాణముల్ జొనిపి యా ♦ శ్చర్యంబు సంధిల్ల సిం
హనినాదం బొనరించె నిస్తులిత శౌ♦ర్యాటోపముల్ మీఱఁగన్. 243

వ॥ అంత మేఘుండమోఘంబగు దండంబున నతని సారథిం దెగటార్చినం గనుంగొని
యవ్వీరుం డతిరోషంబున, మహాభయంకరంబగు శక్తిచేతఁ దద్వక్షముఁ గొట్టిన
నతండు నిహతుండయ్యె; నట్లవుటం గనుంగొని దనుజసైనికు లమ్మహామహుని
కోల్తలకు నిలువంజాలక పలాయనంబు నొందిరి. 244

—* సేనపరాజయమున కోర్వక అగ్నిముఖుడు వీరుల నెదుర్కొనుట *—

క॥ తనసేన పరాజయమ్మై, జనఁ గనుఁగొని యగ్నిముఖుఁడు ♦ సాయకవర్షం
బనుపమగతిఁ గుఱియుచు భూ,తనివహమున్ దరిమె శౌర్య ♦ దర్పమెసంగన్.

వ॥ అంత మహావీరుండగు వీరపురందరుండు, రథంబు గదియం దోలి కోలాహలంబు
లడర నయ్యగ్నిముఖునిపై నిశితశిలీముఖంబులు గురిసిన నద్దానవేంద్రుండు
వాడితూపుల నతని శరశరాసనంబులం దునుమాడి మనంబునం గనలుచు,
శక్త్యాయుధంబున నవ్వీరవర్యుని మూర్ఛాగతుం జేసిన, 246

ఆ॥ వీరు తేఱ్వరపుడు ♦ వీరపురందరు, మూర్ఛఁ గాంచి కోప♦మునఁ గడంగి
యసురవర్యునెదుట ♦ నతులదోర్యుగముల, శరసహస్రములను ♦ జాలగురిసి.

వ॥ మఱియు, వాడితూపుల నతని శరాసనంబుఁ ద్రుంచిన నద్దానవేంద్రుం డలుక
వొడమిన మనంబున వారిం గనుంగొని యిట్లనియె. 248

ఆ॥ పోరిలోన నిమ్ముఁ ♦ బారిగొని వేగంబ, వీరబాహుఁ ద్రుంతు ♦ విజయమొసఁగఁ,
గనిమెదరు మదీయ♦ఘనభుజావిక్రమం, బనిన దానవచన ♦ మాలకించి. 249

వ॥ మహాబలులగు నవ్వీరాగ్రిణులు కోపాటోపంబున, దద్రిథాతురంగంబులం దునుమాడి, మహోపలసదృశంబగు తద్వక్షంబు వెడంద వాడినారసంబుల బ్రక్కలించిన, 250

క॥ ఆక్షణమున దైత్యేంద్రుఁడు, వీక్షణముల విస్ఫులింగ♦వితతులొలుకఁగా
దక్షత వేఱొక రథమున, నక్షీణబలం బెసంగ ♦ నధిరూఢుండై. 251

వ॥ ప్రళయకాలానలజ్వాలాభీలంబగు పాశుపతాస్త్రంబుఁ బ్రయోగించిన, నవ్వీరు నజ్ఞానంబున నాగ్నేయంబని మదిఁదలంచి, దానిపై వారుణాస్త్రంబు నిగుడించిరి.

క॥ పాశుపతాస్త్రంబయ్యెడఁ, బాశధరాస్త్రంబుమ్రింగి ♦ పటుగతి వారిన్
నాశము నొందించినఁగని, యాశరవరుఁడగ్నిముఖుఁడు ♦ హర్షించె మదిన్. 253

వ॥ అప్పుడు భూతంబులు పరిభూతంబులగుచుఁ, ద్రిభూతంబగు భయంబొదువ నలుగడలకు విరిగి చనియె. 254

ఆ॥ వీరబాహుఁడదియు ♦ వీక్షించి రయమున, గర్జితంబొనర్చి ♦ ఘనతరముగ
గజముమీఁద నెదురు ♦ కంఠరవముఁ బోల్కి, నాజికరుగుదేర ♦ నతనిఁజూచి. 255

వ॥ అగ్నిముఖుం డిట్లనియె. 256

క॥ ఓరి! యనేకుల దనుజులఁ, బోరి జయించితివి మున్ను ♦ పొగరుడుగగ మ
ద్ఘోరశరాహతి నేడిదె, ధారుణిఁబడఁగూల్తు నిలుము ♦ ధైర్య మెసంగన్. 257

తే॥ జగతి నిన్ను జయింపఁగా ♦ శక్తిలేని, పురుషుఁడోపునె యువతిసం♦భోగమునకు?
ననుచు, బల్కిన విని వీరుఁ♦డాగ్రహమునఁ, బలికె దానవుతోఁ గర్ణ♦పరుషఫణితి.

క॥ ఘూకంబు ధరణి సూర్యా,లోకంబునకులికి గొంది♦లో డాగుక్రియన్
నాకెదుర నిలువలేక భ,యాకులత హిరణ్యుఁడలఁగి ♦ యంబుధిఁబడియెన్. 259

తే॥ భానుకోపుఁడు దురమున ♦ బఱచెమున్ను, మాయకైకొని నాతోడ♦మగుడననికి
వచ్చెనేనియుఁ బరిమార్తు ♦ వానినాజి, నీవు నవ్విధి నరుగక నిలుతువేని. 260

వ॥ రణాంగణంబున నిన్నుఁ దెగటార్చెద, నప్పుడు నీకడ్డపడు మగండెవ్వండొకో చూడవలయుననిపల్కి మహాకోపంబునఁ జాపం బెక్కిడి గుణధ్వనిం జేసిన, 261

క॥ దానవనాథుండపుడు భ,యానకమగు ధనువుఁగొనియు ♦ నద్భుతముగ మౌ
ర్వీనాద మొనర్చెను, గోపానల కీలామహోగ్రుఁ♦డగుచున్ బోరన్. 262

—* అగ్నిముఖ వీరబాహుల యుద్ధము *—

వ॥ ఇట్లు గుణారావంబుఁ గావించిన విని భూతంబులు భీతంబులయ్యె నంత దైత్యుఁడు నిశితంబులగు చతుర్దశ విశిఖంబులు వీరబాహుపయిం బరపిన నతండన్నియు శరంబులఁ దునిమి బ్రహ్మాండభాండంబు పగులఁ గోలాహలం బొనర్చె నంత, 263

తే॥ అగ్నిముఖుఁడంత చటులకో♦పాగ్ని యెసఁగ, వీరబాహునిపై మహో♦ద్వృత్తిఁ బఱపె
నిశితవింశతిసంఖ్యాక♦విశిఖములను, సింహగర్జారవంబులు ♦ చేసికొనుచు. 264

క॥ వీరుఁడు వానినన్నిఁటి, నారూఢిం దునిమెఁ దావ♦దంబకతతులన్
వారక దైత్యేంద్రుఁడుఁ వెస, నారాచసహస్రములను ♦ నాటించె మెయిన్. 265
వ॥ ఇట్లు నాటించి శంఖంబుఁ బూరించెఁ దదీయ శిరంబులు మేను సొచ్చిపోయిన
వీరబాహుం డలుక మనంబునం దొలుక విస్ఫురితాధరుం డగుచు నన్నివాడి
తూపులఁ దద్రథంబు విదళితంబుఁ గావించి హయంబులం బరిమార్చి కార్ము
కంబుఁ దునియలు చేసిన,
266
క॥ ఆరోహించి రథాంతర, మారాక్షసవర్యుఁ డద్భు♦తాటోపమునన్
వీరాగ్రణిపైఁ బరపెను, ధీరత దండంబు ద్రిప్పి ♦ దిశ లదుర్వంగన్. 267
వ॥ అంత వీరబాహుండు సముద్దండంబగు నతని దండంబు నొక్క వాడిశరంబు
నం దునుమాడిన దనుజవర్యుం డద్భుత మహోన్నతంబగు కోదండంబుఁగొని
వాయువ్య సౌర వారుణ యామ్యంబులు తోడుతోడనఁ బ్రయోగించె. 268
క॥ వీరుఁడు తాదృక్ఛరముల, వారక సంధించి తునిమెఁ ♦ దద్బాణములన్
ఘోరమగు నొకమహాస్త్రము, వారక నాటించె నగ్ని♦వక్త్రుని మేనన్. 269
వ॥ ఇట్లు నాటిన రక్కసుం డొల్లంబోయి నిజరథంబున మూర్ఛాక్రాంతుండై నిమిష
మాత్రంబునఁ దెలివొంది యారాధితయగు కాళిం దలంచిన, 270
శా॥ ప్రేతానీకము ఢాకినుల్ గొలువఁగా ♦ భీమాట్టహాసంబురు
స్ఫీతాభీల మృగేంద్రవాహయగుచున్ ♦ బెంపొంద నానాయుధ
వ్రాతంబుల్ గయి బూని దిక్తటములన్ ♦ వాద్యధ్వనుల్ నిండఁగా
నేతెంచె న్వెస భద్రకాళి దనుజా♦భీష్టంబు సిద్ధింపఁగన్. 271
వ॥ ఇట్లు చనుదెంచిన భద్రకాళిం బ్రార్థించి దానవుండు వీరబాహుం జయింపు మన
వుడు నట్లయగుంగాత మని యంగీకరించి మహాకాళి యతిఘోరంబుగాఁ జను
దేర సకలభూతసైనికులు మహాభయభ్రాంతు లైరి. 272
క॥ కాళి మహోజ్జ్వలమగు నొక, శూలముఁగొని మీఁద వైవ ♦ శూరత మెఱయన్
లీలఁ దునుమాడె వెసఁ బదు, నాలుగుబాణముల వీర♦నాథుం డలుకన్. 273
వ॥ మఱియు నక్కాళియు మహాభయానక రణకేళినై పరుషవచనంబుల నతని
భర్జింపుచు నిష్ఠురంబగు వేఱొక్క శూలంబు గీలుకొల్పిన నతండు గోపాటోపం
బున సహస్ర విశిఖంబులం దునుమాడె. 274
క॥ కాళిక మగుడన్ గోపో, ద్వేలత వాహనము డిగ్గి ♦ వెస ఖడ్గంబున్
గేలంగొని భీషణముగ, మ్రోలన్ సంహారమునకు ♦ మొనయుచు రాఁగన్. 275
వ॥ దానిం గని వీరబాహుండు వనితం జంపుట దురితంబని తలంచి తదీయాష్ట
భుజంబులు నొండుగేలం గీలుకొల్పి వేఱొండుకేల వక్షంబుఁ జదిపిన నది రుధి
రంబు బొళబొళం గ్రక్కుచు నుక్కుచెడి పుడమిం బడి రోదనంబు సల్పుచు లేచి
యాత్మగతంబున,
276

క॥ గుహు సోదరుతోఁ బోరిన, మహి జయముఁ గాంచఁదరమె ♦ మాదృశుల కహో
బహుమూఢబుద్ధి యదియని, మహితబలున్ వీరబాహు♦నుదిఁగొనియాడెన్. 277

వ॥ ఇట్లనేక విధంబులఁ గొనియాడి, దేవా! భవత్పరాక్రమం బెఱుంగక సంగరంబునకుం దొడంగితి మదీయాపరాధంబు సహించి కోపం బుడుగవలయు, నిటమీఁద నీవు పార్వతేయునిప్రసాదంబువలన భానుకోపాగ్నివక్త్రప్రభృతు లగు నసురుల ననేకులఁ బరిమార్పం గలవని పల్కి సంస్తుతించి యతని యనుమతి వడసి భద్రకాళి సింహవాహనారూఢయై నిజస్థానంబునకుం జనియె. 278

ఆ॥ అంత భద్రకాళి ♦ యరుగుట గనుఁగొని, యగ్నివక్త్రుఁ డాత్మ ♦ నాజియందు
దీని విక్రమంబుఁ ♦ దెలియుట కనిపితి, నింక సేయఁదగిన ♦ దేమి నాకు? 279

వ॥ త్రిభువనంబులు జయించునప్పుడేనియు నితర సహాయంబు నాకనపేక్షణీయం బగుటంజేసి వీరిని జయించుటకు నేన చాలుదుఁ గావున, నిబ్బవరంబున జయించిగాని తండ్రిసముఖంబునకుం బోవనని ప్రతినఁ బన్ని లేచి యుద్ధసన్నద్ధుండై,

గీ॥ అగ్నివక్త్రుండు ప్రళయకా♦లాభ్రమట్లు, దశదిశలునిండ సింహనా♦దంబొనర్చి
బహుతరక్రోధమున వీర♦బాహుమీఁద, శితశరంబులుఁ బఱపె, ని♦స్సీమపటిమ. 281

క॥ వీరుం డన్నియ శరముల, వారించి తదీయవిశిఖ♦వారము మఱియున్
దారుణశరములఁ గురిసె న, వారణ దైత్యేంద్రుమీఁద ♦ వరశౌర్యమునన్. 282

క॥ దనుజుఁడు తద్విశిఖంబుల, వినిశితశరశతముచేత ♦ విదళించి మహా
నినదం బొప్పఁగ శంఖము, ఘనముఁగఁ బూరించె నాజిఁ♦గౌతుక మొదవన్. 283

వ॥ అంతఁ జలంబు పెఱుఁగ మహాధీరుండగు వీరుండు పదునాల్గు వాఁడిములుకుల నగ్నిముఖుధనువుం దునుమాడి దిగంతంబులుచలింప నిబ్బరంబుగాఁ బెడబొబ్బలిడిన,

—* వీరబాహుఁ డగ్నిముఖుని సంహరించుట *—

చ॥ అది విని యగ్నివక్త్రుఁడు మ♦హాగ్రహమొప్పఁగ సర్వవిద్విష
న్మదహరునబ్జజాస్త్ర మస♦మానపటిష్ఠతఁ బూని వైచె నే
పొదవఁగ వీరబాహుఁ డపు♦ డుగ్రతరంబగు వైరభద్రము
న్మదగతి వానిపైఁ బఱపె ♦ నాకనివాసులు సంతసిల్లఁగన్. 285

వ॥ ఇట్లు బరపిన వీరభద్రాస్త్రంబు మహారౌద్రంబునం జనుదెంచి తద్బ్రహ్మాస్త్రంబుం గబళించి యగ్నిముఖుశిరంబుఁ దునిమె; నిది యెఱింగి చతుర్వింశత్సహస్ర సంఖ్యాకులగు సేనాధిపతులు తమతము బలంబులతోడ నురవణించి నిదాఘ సమయధారాధరంబులవిధంబున గర్జిల్లుచు నిశితశరపరంపరలు గురిసి రంత. 286

మ॥ తతశౌర్యంబున వీరబాహుఁ డసురేం♦ద్రశ్రేణిపై బాణముల్
శతకోటుల్ నిగుడించుచున్ దరిమె నా♦శావీధికిం గొందఱన్
ధృతిమైఁ గొందఱ నాయుధప్రకర మెం♦తేనిన్ విదారించె సం
హతి గావించెను గొందఱన్ బ్రళయకా♦లాభీలరుద్రాకృతిన్. 287

వ॥ మఱియుఁ గృతాభివందనులగువారిఁ గొందఱ విడిచియు, నిట్లతిభీమంబుగా సంగ్రామంబు సల్పునవసరంబున నతనిశరాహతి కోటిపంజాలక యసురబలంబులు, కళేబరంబులు మీఁదనిడుకొని తద్భారంబున గతప్రాణులగువారును, నమ్మహావీరునకు బట్టువడినట్లన భ్రమసి మోహపరవశులై నేలంగూలువారును, రక్తనదీప్రవాహంబునం బడి సముద్రంబునం గలిసి నిధనంబునొందువారును నై బహువిధంబుల హతంబులై, రక్తియొడ. 289

గీ॥ బలు నటించె రణోర్వీకబంధతతులు, కాకగృధ్రావళులు మాంస♦కాంక్షఁ దిరిగెఁ
బట్టణంబునఁ గిలకిలా♦ద్భటులు మించె, దైత్యకాంతలరోదన♦ధ్వనులు ప్రబలె.

వ॥ ఆసమయంబున దేవతలు సుమవర్షంబులం గురిసె; సంఫుల్లలోచనులై పుట్టంబు లెగయవైచుచుం గోలాహలంబులు సెలంగ నర్తించి రప్పుడు భూతగణంబులతో సేనాధిపతులు వీరులు విగతమోహులై విజృంభించి రంత, 290

క॥ మతిమంతుఁ డుగ్రసేనుఁడు, గతమోహుల్ వీరబాహుఁ♦ గనుగొని పల్కెన్
శతయోజనదూరంబున, స్థితమగు నొకవటము దాని♦చెంగట నొకఁటన్. 291

వ॥ భవత్సోదరులు విగతప్రాణులై పడియున్నవారు. వారిప్రాణంబులు కాలుండు దనపురంబునకుం గొనిచనియెఁ; గావున విచారింపవలయు నని పల్కిన, నతనివాక్యంబులు విని దుఃఖితుండై పదంబులు తొట్రిల రయంబున, నవ్వటనికటంబునకుం జని యందు మూర్ఛాక్రాంతులైయున్న నిజానుజులం జూచి పైఁబడి కొంతతడవు తాను మూర్ఛిల్లి తెలివినొంది బహువిధంబుల విలపించుచు నిశితాస్త్రహతులగువారి జముండు గొనిపోవ నెట్లు సమర్థుండగు నని మనంబున నతనిపై నలుకవొడమి, 292

ఉ॥ "అంతకుఁ డిట్లు క్రొవ్వుచు గు♦హానుజులం గొనిపోవవచ్చునే?
యెంతవివేకహీనుఁడు మ♦హేశ్వరభక్తి మృకండుసూనుఁడో
కింత సుమంబొసంగి భజి♦యించినమాత్ర శివాంఘ్రితాడనా
క్రాంతతచే మునుంబడిన ♦ కష్టము విస్మృతమయ్యెనో మదిన్. 293

వ॥ మఱియు నశ్శకదుర్మతులకొఱకునైన హరపాదతాడనంబదియుఁ దలంపఁడో కో" యని కోపించి, విభూతిరుద్రాక్షధారులైన మహాత్ముల దాఁటింబోవకుండు మని యెంతగర్వంబేల, సత్వరంబ వారిం దెచ్చి యొప్పించుమని సాయకంబున లిఖించి కాలునిసన్నిధి కనిచిన నయ్యస్త్రంబు సకలదిక్ప్రకాశంబై మహాజవంబునం జనుదెంచి మోహింపబడియున్నఁ గాలుం డది కేలంగొని విస్మయంబందుచు, తల్లేఖనంబుఁ జదివికొని మహాభయాకులుండై, 294

గీ॥ అధికముదమొప్పఁ గైలాస♦మందునుండు, వారి సుజ్ఞానదృష్టిచే ♦ సారెఁ దెలిసి
బహుభటాన్వితుఁడై మహా♦మహిమ మెఱయ, శమనుఁ డరుదెంచె నవ్వారి♦సన్నిధికిని.

ఇట్లు చనుదెంచి దివ్యభూషణాలంకృతులును, దితిజమారిత భూతగణ పరివృతు

లును, దివిజగంధర్వ విద్యాధరోప్సరోజనసేవితులును నానందపరిపూర్ణులునునగు మహావీరులంగని దండప్రణామం బాచరింపుచు, దండధరుండు కృతాంజలియై యిట్లనియె. 296

—* వీరబాహుండు కైలాసమునుండి వచ్చిన తమ్ములంజూచి సంతసించుట *—

క॥ వీరవరులార! మిము నే, నూరక కొనిపోయితంచు ♦ నొగి నామీఁదన్
భూరితరక్రోధంబున, వారక యున్నాఁడు వీర♦బాహుండు గడున్. 297

క॥ అతఁడున్న యెడకుఁ గరుణా,మతి మీ రరుదేఱవలయు ♦ మానుగ ననినన్
గుతుకమున భూతవీర,ప్రతతియుఁ జనుదెంచె వీర♦బాహుని కడకున్. 298

వ॥ అంత నవ్వీరబాహుం డవ్వీరులంగాంచి యాలింగనంబుచేసి శిరంబులు మూర్కొని యాదరపూర్వకంబుగా ననునయింపుచు, హర్షోత్కర్షంబునఁ జెలంగె ననిచెప్పె. 299

శా॥ స్వాంకక్రీడవిభాస్య, భాసురకరా♦గ్రాంచద్రోళితాంచ జ్జటా
ణాంకోత్తంస ముహు స్సముద్ధరణలీ♦లాసక్త హస్తాబ్జమీ
నాంకస్ఫూర్జ దహంయుతా, నగభిదో ♦ ద్యద్ధాత్రిదినీపాణి శ్రీ
పంకీభూత మనోజభూతి శితశో♦భానిర్జితేందు ద్యుతీ. 300

క॥ దీనాదీనవశమన ని,దానా! దానవ మహాప♦దతమిస్రనికా
యేనా యేనస్సంఘా, హీనా హీనస్మయాప♦హ్నుతిపతగేంద్రా! 301

ధృతవిలంబితము॥ నిజపదాంబుజ ♦ నిశ్చలభక్తి కృ
త్సుజనతా గృహ ♦ సుస్థిరకల్పకా!
రజతశైల వి♦రాజిత గోవర
ధ్వజ విరాజర♦థస్తుతపద్వయా! 302

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పిత హృచ్ఛతపత్ర సకల సుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధకాండము.

తృతీయాశ్వాసము.

మహిళావరమానస
సీమసితచ్ఛదసమస్త ♦ చింతితఫలదా
శ్రీముఖువాగలుభూప
క్షేమంకర కనదపాంగ ♦ శ్రీశివలింగా!

వ॥ అవధరింపుము, సకలపురాణార్థ విచారసమేతుండగు సూతుండు కథాకర్ణనావధిక ప్రమోదులగు శౌనకాదుల కిట్లనియె. 2

—* యముఁడు వీరబాహుని బ్రార్థించుట *—

గీ॥ శమనుఁ డవ్వీరబాహుని ♦ చరణములకుఁ, బ్రణతిఁ గావించి భక్తితోఁ ♦ బలికె దేవ
భసితరుద్రాక్షధారుల ♦ పదముఁ దేరి, చూడ నామది భయమందు ♦ సువ్వె యెపుడు.

వ॥ భవత్సహోదరులు వరకైలాసనగరంబున సుఖంబున్నవారల నీసన్నిధికిం దోడ్కొని వచ్చితిఁ గోపంబుడిగి మదీయాపరాధంబు సహింపవలయునని వినయంబునం బల్కినఁ గృతాంతునిం గరుణించి వీరబాహుం డిట్లనియె. 4

క॥ నీవెపుడు శివప్రియుఁడవు, గావున శివభక్తులకును ♦ గడుప్రియుఁడవు నీ
భావంబున భయమేటికి ? నీవీటికి నరుగు మింక ♦ నిశ్చింతఁ దగన్. 5

గీ॥ వీరి నెవ్వగఁ గనుగొని ♦ వికలబుద్ధి, నీవఁగొనిపోయి తనుచును ♦ నేను చాల
యాత్మఁగోపంబొనర్చితి ♦ నదియునీదు, హృదయముననుంచవలదు, ప్రేతనాథ! 6

వ॥ అని యూరడించి వీరబాహుం డనుజ్ఞయొసంగిన శమనుండు నిజభటసమేతుండై నిజపురంబునకుం జనియె; సంత, 7

గీ॥ వీరబాహునిమోదను ♦ విరులవాన, గురిసె నెంతయు నిర్జర ♦ కోటి దివిని
భూరికోలాహలంబుల ♦ భూతవితతి, సైన్యనాథులతోడను ♦ సంతసించె. 8

వ॥ అంతఁ దద్వృత్తాంతం బంతయుఁ దెలిసి చారులు శూరపద్మున కెఱిఁగించిన నతం
డంతయు విని యత్యంతశోకాక్రాంతుఁ డయ్యె; నసురులందఱుఁ గ్లేశంబునొంది
రయ్యగ్నిముఖుని పత్నులాద హాహారవంబుల నంతయు విలపించిరి. 9

గీ॥ అపుడు త్రిసహస్రసంఖ్యచే ♦ నతిశయిల్లు, శూరతనయులు తండ్రిని ♦ జూచి తాము
శోకమును బొంది పలికిరి ♦ శూరముఖ్య! దైవగతి కింత చింతింపఁ ♦ దగునె మదిని.

మ॥ అలయష్టోత్తరలక్షవీరతతితో ♦ నభ్యాగతసంఘంబుతోఁ
గలనం బోరగ నగ్నివక్త్రి ననుపం ♦ గా యుక్తమే యిప్పుడు
జ్వలశౌర్యుం డతఁ డాజి నీల్గుటకుఁ గ్లే ♦ శం బేల చిత్తంబునం
దలఘుస్థేముఁడు భానుకోపుఁడు హిర ♦ ణ్యాఖ్యుండు నీకుండఁగన్. 11

వ॥ మఱియు రణరంగభీము లగు మేము గలుగ నీకీ విచారం బేల? సముద్రంబు
ఘోషించినను భవద్బలంబు శోషింపనేరదు. వినుఁడు. 12

మ॥ అతిరోషంబున మేరుభూధరము వ్య ♦ త్యాసంబుఁ గావింతుమో
యతులప్రౌఢి శమింపఁజేతుమొ సను ♦ ద్యద్బాడబాగ్నిం, ద్వదీ
ప్సితముల్ జెప్పుమటన్న శూరుఁ డనియెన్ ♦ శీఘ్రంబ యవ్వీరభూ
త తతిన్ బాలకుఁ ద్రుంచి రండిటకు దు ♦ ర్దాంతప్రతాపోన్నతిన్. 13

వ॥ అనిపలికి శూరపద్ముం డనుమతియొసంగిన మహాభయదారులగు తత్కుమారు
లందఱును యుద్ధసన్నద్ధులై సమ్యగ్రత్న మాలికాలంకృత కంఠులును, సకల
భూషణ భూషితులును, సముద్యత్తుంగ శతాంగారూఢులును నగుచు, ననేక
శూరులు బాసటలై చనుదేరఁ జతురంగబలసమేతులును, చటులవాద్యఘో
షముఖరిత హరిన్ముఖులును, ఛత్రచామర ధ్వజపరిశోభితులును, చాపతూణీర
ధారులును నై దురంబున కరుదెంచి రప్పుడు, 14

క॥ శూరసుతులు వీరందరు, బోరిని ద్రెళ్లెదరు సత్య ♦ ము గనీక తనకుం
భారవిమోచన మగునని, వారక నటియించె ననగ ♦ వసుమతి గదలెన్. 15

గీ॥ దానవులమీఁదఁ గాకగృ ♦ ధ్రంబులాడె, నులక లెల్లెడ గురిసె మ ♦ హోగ్రముగను
శ్యేనములు కేతనములపై ♦ జెలగి తిరిగె, దుష్టశకునా లనేకముల్ ♦ దోచె నెదుర.

వ॥ ఇట్లు భావిమృత్యుసూచకంబులైన దుశ్శకునంబులు గణింపక దానవాగ్రణు
లును రణాంగణంబు సొచ్చిరి. అత్తఱి నుభయబలంబులు మొత్తంబులై మో
హరించి మహీరుహోపలధరాధరంబులును, వివిధాయుధంబులును గురియుచు
సంకులసమరంబు గావించి రందు. 17

—* శూరపద్ముని త్రిసహస్రకుమారుల యుద్ధము *—

గీ॥ భూతవీరులచేఁ బరి ♦ భూతులగుచు, బర్విడి రసురవరులు ది ♦ క్కటలమునకు
వారిదుర్దశ గనుగొని ♦ శూరపద్ము, తనయులందరు మది ♦ రోష మినుమడింప.

మ॥ ధనువుల్ సజ్యము లొప్పఁజేసి కడుసు◆ద్యద్ఘోషము ల్మీరఁగాఁ
గనదస్త్రప్రతతుల్ వెసంబరపి యు◆గ్రస్ఫూర్తి భూతావళిన్
ఘనశౌర్యంబునఁ జెండ నచ్యుత సుసం◆గస్సంగరోర్విన్ పలా
యనముం బొందియు భూతసైన్యపతు లు◆ద్యత్ధైర్య ధౌరేయులై. 19

వ॥ మగుడి దానవులపై నురువడించి వృక్షంబులు వైచియు, శిలలు రువ్వియు, బర్వతంబుల బఱపియు, దండంబులు జెండియు, నరదంబుల ద్విరదంబుల హయంబుల సారథుల నుగ్గునూచంబు గావించియుఁ, గొందఱ యురంబులు ముసలంబుల మోదియుఁ గొందఱశిరంబుల కుఠారంబుల నఱికియు, గొందఱ శరాసనంబులు శరంబులం దునిమియు, గొందఱ కవచంబుల కరవాలంబులఁ దెగవైచియు, నిట్లు నానావిధంబుల భూతసైనికులు పరాక్రమంబు సూపిన, 20

క॥ శూరతనూభవు లందఱు, శూరత మెరయంగ మఱియు ◆ సురుచిరహత భుగ్నారాచంబులఁ బరపి రు,దారతభూతాళిమీఁద ◆ ధైర్యము లొలయన్. 21

వ॥ తన్మహాశరంబుల వేడిమికిఁ బోఁడిమి సెడి యెల్లంబోయిన యుల్లంబులు తల్లడిల్ల, భూతగణంబులం గనుంగొని, లక్షవీరులలోన విజయుండును, జయుండును, మణిఘోషుండును, కరవీరుండును, వృషాహ్వయుండును, మహానందుండును, నసంతుండును, నకలంకుండును, నతిగుణాంకుండును, మారుండును, శశికంటకుండును, శతవళియును, నాదిగాఁగల సహస్రవీరులు వెడలి యద్దురాత్ముల వధించుటకు నాలోచించి వీరబాహుతో విజ్ఞాపనం బొనర్చి తదనుజ్ఞ వడసి, 22

క॥ శూరతనూజులఁ దార్కొని, వీరసహస్రం బుదార ◆ విక్రమ మొదవన్
భూరిశరంబులు గురిసెను, వారక పెడబొబ్బలిడుచు ◆ వసుధ చలింపన్. 23

వ॥ ఇవ్విధంబున నమ్మహావీరులకుఁ బరస్పరంబు మహాయుద్ధంబయ్యె. 24

క॥ వీరసహస్రము రథములు, శూరత నురుమాడి రపుడు ◆ శూరతనూజుల్
వారి యరదములు ధనువులు, వీరవరుల్ దునిమి రుగ్ర◆విశిఖావళులన్. 25

వ॥ మఱియుఁ బర్వతోపమానంబులగు తద్రథంబులన్నియు భంజించిన, 26

క॥ దనుజులు ధరణీగతులై, ఘనభూజమహీధరములు ◆ గైకొని శౌర్యం
బునఁ బరపిరి సురతతిపై, ననుపమకోలాహలంబు ◆ లడరంగ మిగులన్. 27

క॥ వీరతతులంత వెంటన, వారక నిశితాస్త్రతతులు ◆ పరపి ప్రతాపో
దారస్ఫూర్తి వెలుంగ వి,దారించిరి తద్విముక్త ◆ తరుశైలంబుల్. 28

వ॥ ఇట్లు తునిమి మహాఘోరంబగు నాగ్నేయాస్త్రంబు నద్దానవులమీఁదఁ బ్రయోగించిన నిర్దళితాంగులును, నిర్గళదసృగ్ధిరపూరులును, నగుచుఁ, గొందఱు మూర్ఛం జెందిరి. కొంద రసురులు బలంబున నీడంబోక పోరుచు మహాబలులగు వీరవరుల సంఖోనిధిమధ్యంబున వైచిరి. 29

॥ వీరుల్ దోడనవచ్చి సంగర సము♦ద్వేలావలేపంబుతో
నారూఢాస్య శతాంగులై సునిశితా♦స్త్రౌఘంబు వర్షించినన్
బోరన్ దచ్ఛరపీడితాంగులగుచున్ ♦ బూర్వామరుల్ కోప వి
స్ఫారోదగ్రతమీర వారి ధనువుల్ ♦ భంజించి రుద్యద్గతిన్. 30

॥ ఇట్లన్యోన్యంబు జవంబున నన్యాదృశంబుగ సల్పునెడ దివిజులు దితిజసంతాడితులై సంతాపంబునుం బొందిరి. 31

॥ అంత విజయుండు విక్రమ,వంతుఁడు వినయంబు దనర ♦ వరభక్తి నుమా
కాంతుపదాంబుజసేవని, తాంతము గావించె నెలమిఁ ♦ దత్కృపచేతన్. 32

॥ అమోఘంబులగు ఘనుస్తూణబాణంబులు వడసి దానవులపైఁ గోపాటోపంబు దీపింప శరవర్షంబు గురిసె నప్పుడు తద్బాణంబులు రక్షోవ్రాతంబుల, శిరంబులు సెండి వానితోడ సకల దిగంతంబుల సప్తసముద్రంబులం బడియె నంత, 33

॥ పునరుద్భూతశిరస్కులై దితిసుతుల్ ♦ స్ఫూర్జన్మహాగర్జనల్
దనరన్ సంగరకేళికిం దొడర ను♦ద్యత్ప్రౌఢి వీరుండు బల్
కినుకన్ వారిశిరంబు లంఘ్రికరముల్ ♦ గీలాలముల్ జొత్తిలన్
దునిమెన్ దారుణసాయకప్రతతులన్ ♦ దోస్సార మేపారఁగన్. 34

॥ మఱియు దానవులు పూర్వంబట్ల సముత్పన్న సర్వాంగులగుచు ననేక విశిఖంబుల నిగుడింప విజయుండు మనంబున విచారంబునొంది. 35

॥ స్వామి! కార్తికేయ! ♦ సకల శత్రువిదార, యిమ్మహావిచిత్ర♦మేమొ యసుర
మస్తకంబులెన్ని♦మారులు ద్రుంచిన, పుట్టుచుండు మరల ♦ బూర్వమట్ల. 36

॥ వీరల జయించు నుపాయంబు కరుణింపవేయని గుహునిహృత్కమలంబుఁ దలంచిన నక్రౌంచభేది ప్రసన్నుండై వాని కిట్లనియె. 37

విజయా! శీఘ్రమ నీకున్, విజయంబగు నస్మదాజ్ఞ ♦ నీవిక దనుజ
వ్రజములఁ బరిమార్పుము నిజ,భుజవిక్రమగరిమ దివిజ♦పుంజము వొగడన్. 38

ఇద్దురాత్ములు పద్మజవరంబున మహాబలాఢ్యులై యుండుటంజేసి వీరలశిరంబులేకకాలంబున నొక్కబాణంబున నెవ్వండు ఖండించు నప్పుడు నాశంబునొందు దు రిందులోపల నొక్కండుతక్కిన వధ్యులుగా రదిగావున, 39

ఒకపరియ నీవు నిశితమా♦నొకశరమున,శిరము లురువడి దునిమి ని♦శ్శేషముగను
కదనతలమున వీరిఁ జ♦క్కాడవలయు,నంబుజాసనువర మిది ♦ సార్థకముగ. 40

అని పలికి సకలశత్రుసంహారభైరవం బగు భైరవాస్త్రంబు నొసంగి పార్వతీసుతుం డంతర్హితుండయ్యె. 41

—* విజయుఁడు త్రిసహస్రకుమారుల జయించుట *—

గుహవరలబ్ధాస్త్రుండై, బహుబలుఁడగు విజయుఁడపుడు ♦ పటురవమెసఁగన్
దహనజ్వాలలు నిగుడఁగ, నహితులపైఁ బరపె నమ్మ♦హాస్త్రముఁ బెలుచన్. 42

వ॥ అదియు ననేక భైరవాకారంబుల మహాభయంకరంబై చనుదేరం గనుంగొని
సకలరిపునికరంబు వికలంబయ్యె నప్పుడు, 43

క॥ ఘనబలుఁడు మత్తుఁడనియెడు, దనుజేంద్రుఁడొకండు దాని ♦ దళితమొనర్పన్
సునిశితమగు మాయాస్త్రముఁ, దనరఁ బ్రయోగించె రోష ♦ తామ్రాక్షుండై.

మ॥ జవమున్ మీరఁగ భైరవాస్త్ర మురుభా ♦ స్వద్దీప్తి నయ్యస్త్రమున్
లవమాత్రంబు గణింప కాక్షణమ కీ ♦ లల్ గ్రక్కుచున్ వచ్చి యా
హవరంగంబున నేకకాలమున వ్ర ♦ య్యల్ సేసి మూర్ధంబులన్
భువిఁగూల్చెం ద్రిసహస్రదానవగణం ♦ బున్ విస్మయం బొప్పఁగన్. 45

వ॥ ఇట్లు త్రిసహస్రదానవగణంబులుఁ బడుటం జేసి విజయుండు సమరలబ్ధవిజయుండై
స్కందుని నుతించె, భూతవ్రాతంబులు కోలాహలంబులఁ జెలంగిరి; నిలింపులు
గుంపులుగూడి సొంపలర సుమపరంపరలు గురిసి రయ్యవసరంబున, 46

క॥ అదియంతయుఁగని దూతలు, పదపడి శూరునకు విన్న ♦ పం బొనరింపన్
మది వికలుఁడగుచు దానవ, మదకుంజరుఁ డపుడు శోక ♦ మగ్నుండయ్యెన్. 47

వ॥ అప్పుడు ధర్మకోపుండను మంత్రివర్యుండు శూరపద్మున కిట్లనియె. 48

క॥ జనక, సుత, సహజ, బాంధవ, జనమతి జగతీశశౌర్య ♦ శాలురు వీరల్
మనమున ఖేదము నొందరు, దనుజేశ్వర! వంతనొందఁ ♦ దగునే నీకున్? 49

క॥ దితిసుతులకెల్ల విభుఁడవు, మతిమంతుఁడ వనుదినంబు ♦ మాబోంట్లకు ధీ
చతురతఁ గరపఁగఁ జాలిన, ధృతిశాలివి నీకిదేల ♦ ధీరత వదలన్? 50

మ॥ సకల ప్రాణిహరుండు కాలుఁడు త్వదా ♦ జ్ఞాధారియై యుండు ద
ప్పక నీకున్ వశవర్తియై విధిగత ♦ ప్రాణంబులన్ దోడనే
ప్రకటప్రౌఢి సృజించు నిట్లయి, యహో ♦ ప్రజ్ఞావిహీనుండవై
యకటా దీనునిపోలె నార్తిఁబడు ట ♦ న్యాయంబు దైత్యేశ్వరా! 51

మ॥ విలసద్రత్నవిచిత్రితంబయి రణో ♦ ర్విన్ దిగ్జయశ్రీసము
జ్జ్వలతం గాంచిన నింద్రలోకరథ మెం ♦ చన్ నీయధీనంబగున్
ప్రళయాభీలమహాగ్నులట్లు కలనం ♦ బాటిల్లు నీసైన్యముల్
బలమైశ్వర్య ముదారవీర్యమహిమల్ ♦ బాటిల్లు నీకెంతయున్. 52

క॥ సేనాధిపతులు మఱియుఁ బ్రధానులు బలయుతులు గలరు ♦ తావకవిభవం
బేనాఁటి కక్షయంబగు, దానవకులనాథ! యేమి ♦ తక్కువ నీకున్. 53

వ॥ అని మఱియు బహువిధముల మహామతియగు ధర్మకోపుండు దుఃఖాక్రాంతుం
డగు శూరునకుఁ గ్రమంబున సాంత్వనవచనంబులం దెలియం జెప్పిన విని శూర
పద్ముండు విగతశోకుండగుచు ధైర్యం బవలంబించి కార్యోద్యుక్తుండై సమరంబు
నకు సకల సేనాధిపతులబలంబుల నేనే కలంచెదం గాక యని పలికి, రోష

రూక్షేక్షణుండై వెడలునప్పుడతనితో మహామనీషోద్దీపుండగు ధర్మకోపుండిట్లనియె.

క॥ అనుజన్ము లస్మదాదులు, ఘనతరబలు లుండ, నీవు ♦ కదనంబునకుం
జన యుక్తమె బాలునిపై, తన కనుమతి యొసఁగుమిపుడు ♦ ధైర్యాహార్యా! 55

వ॥ దేవా! భవదాజ్ఞ శిరసావహించి యేన చని నిమిషమాత్రంబున శత్రువులం జయించి భవత్సన్నిధికిం జనుదెంచెద నని పలుకు నతని వచనంబులు విని సంతోషం బొదవ శూరపద్మం డతని కనుజ్ఞ యొసంగి మగుడి సింహాసనారూఢుండై యున్న, 56

—* ధర్మకోపుఁడు వీరబాహు నెదిరించి మడియుట *—

సీ॥ ధ్వజపతాకౌఘముల్ ♦ ధవళాతపత్రంబు, లాదిత్యమండలం ♦ బావరింప
పటహకాహళముఖ్య♦బహువాద్యరవములు ప్రళయాబ్ధిఘోషంబు♦పగిది మ్రోయ
చతురంగబలములు ♦ సత్ప్రధానాగ్రణుల్, చనుదేర వెంబడి ♦ సరభసమున
సకలాస్త్రధారియై ♦ చండత పుండరీకాఖ్య దిగ్వేదండ ♦ మర్థి నెక్కి
యుల్ల మలరంగ పురవీథు♦లెల్లఁ గడచి, సైన్యధుతధూళితతి నభ♦స్స్థలము గప్ప
వందిమాగధసంస్తుతుల్ ♦ గ్రిందుకొనఁగ, ధర్మకోపుండు సంగర♦స్థలికి వచ్చె.

వ॥ ఇట్లు వచ్చు నతనిం గని భూతంబులు పరాక్రమోపేతంబులై గంతులు వేయుచు, సముద్రఘోషభీషణంబు లగు మహారవంబులు చేసిన నమ్మహాధ్వనులు విని విచారాక్రాంతమానసుండై, 58

ఉ॥ అంతట ధర్మకోపుఁ డరు♦దార దురంతనితాంతకోపదు
ర్దాంతత కార్ముకంబుఁ గొని ♦ దారుణలీల గుణారవంబు ల
త్యంత మొనర్చి తీవ్రవిశి♦ఖావళులం గురిసెన్ మహోగ్ర క
ల్పాంతఘనాఘనప్రకర♦మట్టులను భూతగణంబుపై వెసన్. 59

సీ॥ తేజంబు రాజిల్ల ♦ దివ్యాస్త్రసంఘముల్, పటుతరప్రౌఢిమఁ ♦ బరపి పరపి
నిపుణత మీరంగ ♦ నిజనామధేయముల్, విడువక వేర్వేర ♦ నుడివి నుడివి
బహుతరసింజినీ♦భయదటంకారముల్, చెలరేగి వేమారుఁ ♦ జేసి చేసి
యురుతరహుంకార♦హుంకారముల్ మీర, నసదృశస్ఫూర్తిచే♦ నార్చి యార్చి
భూతములు దానవవ్రాత♦ములును లక్ష, వీరులును దైత్యమంత్రులు ♦ విక్రమించి
పోరి రన్యోన్యమప్పుడ♦ద్భుతమెసంగ, దురము గన్పట్టె నత్యంత♦తుములమగుచు.

వ॥ ఇట్లు మహాఘోరంబుగాఁ బోరునెడ లక్షవీరులు నక్షీణబలోదారులగుచు యమదూతలుం బోని నిశితభల్లపరంపరల దానవులప్రాణంబులు గొనం గనుంగొని కొందఱు నిశాచరులు దిశాంతంబులకు విరిగి చని; రంత, 61

క॥ కోపమున ధర్మకోపుం, డే పెసఁగఁగ భూతసేన ♦ నెదిరించి కన
ద్రోపంబులు గురిసె రవా, టోపంబు సమస్తదిక్త♦టులు నిండంగన్. 62

వ॥ అంతఁ బుండరీకవేదండంబు పరాక్రమోద్దండంబై తలపడి యఖండసాహసంబునఁ
దక్కిన రిపుమండలంబు శుండాదండంబునం జెండి బెండువడం జేయుచుఁ బరి
మార్పం దొడంగిన,

ఉ॥ వీరు డుదగ్రకోపమున ♦ విస్ఫురదాశుగసంఘముల్ మహా 63
దారుణలీల వైచి రల ♦ దంతి పయి న్రుధిరాప్లుతాంగమై
వారణము న్మహోగ్రగతి ♦ వ్రాలి యయోముసలంబుఁ బూని యే
పారఁగఁ జెండె భూతముల ♦ నద్భుతలీల రణాంగణంబునన్.

వ॥ తత్ప్రహారంబుల సారంబుల నెఱసెడి భూతంబులు పరిభూతంబులగునవియు, 64
మూర్ఛాగతంబు లగునవియు నై తొడబడియు, బడలువడియు మఱలఁ బురి
కొనంజాలక వెఱ చఱచియు నలుదెసలుం బఱచిన,

క॥ అది గాంచి వీరబాహుఁడు, మది రోషావేశ మడర ♦ మాతంగముపైఁ 65
బ్రదరంబులు గురిసిన గజ, మదియుంచుక బలముఁదగ్గి ♦ యలమటనొందెన్. 66

వ॥ ఇట్లు హీనబలంబైన దిగ్గజంబుఁ గని సేదదీర్చి ధర్మకోపుండు కోపంబుగదుర
నవ్వీరుపై నిశితభల్లంబులు శతాయుతంబులు నాటించిన వీరబాహుండు ఛిదుర
సదృశదేహుండయ్యు నవ్వాడిముల్కుల బోడిమిసెడి రుధిరంబుదొఱఁగ నిజ
రథంబున విన్ననైన మనంబునం జేయునదిలేక నిమిషమాత్రం బూరకుండిన,

క॥ దనుజుం డది గని శక్తిని, ఘనశౌర్యము మెఱయఁ బఱపఁ ♦ గనుఁగొని వీరుం
డును దాని దునిమె రయమున, సునిశితవిశిఖమున దివిని ♦ సురలు నుతింపన్. 68

వ॥ మఱియు వీరబాహుం డమోఘంబులగు శరౌఘంబులం దత్కవచంబు విదళిం
చిన గతవర్ముండై ధర్మకోపుండు కోపంబున దండపాణి యగు దండధరుండువోలె
దండంబు భుజాదండంబునం బూని సముద్దండంబుగా ద్రిప్పివైచిన, 69

క॥ వీరుఁడు తద్ఘాతంబునఁ, బోర నిమిషమాత్ర మార్తి ♦ బొందె నసురుఁడున్
వీరాలాపము బలమున్, శూరతఁ బేర్కొనుచు సారె ♦ శుంభత్ప్రౌఢిన్. 70

వ॥ ఆదేవనాయకునిపైన ననేకసాయకంబులు గురిసిన నవ్వీరుండును బలంబు జలంబు
మెఱయ మహాకోపంబున నద్దనుజుపై నస్త్రంబులు నిగుడించె నయ్యస్త్రంబుల
నతండు ధైర్యంబు వదలమిం జేసి యసదృశం బగు శక్తిం బ్రయోగించిన నద్దురా
త్ముం డగు నయ్యసురుం డొక్కశరంబునం దాని దునియలుసేసె. 71

క॥ కని యదియు వీరబాహుఁడు, గనలుచు దానవునియురము ♦ కఠినతరంబున్
దునుమాడె విశిఖమొక్కఁడు, గొని శౌర్యము దివిజగణము ♦ గొనియాడంగన్.

వ॥ అయ్యెడ దనుజపుంగవుం డేనుంగుపై మూర్ఛాక్రాంతుం డయ్యె; నంత రోషం
బున మహాబలసాంద్రం బగు నగ్గజేంద్రంబు శుండాదండంబున ముసలంబు బిసబి
స విసరి వైచి వీరబాహునిసూతుని విగతప్రాణునిం జేసిన గనుఁగొని, 73

ఆ॥ వీరబాహుఁ డంత ♦ వేగంబ యరదంబు, డిగ్గి మదిని కోప ♦ మగ్గలింప
దిగ్గజంబు గండ♦దేశంబు వడిఁ జెండి, యూర్ధ్వమునకుఁ జిమ్మె ♦ నురుపటిమను.

వ॥ ఇట్లు చిమ్మిన దిగ్గజం బీశ్వరుచేత గజాసురుండుపోలెఁ బుడమింబడి మూర్ఛిల్లె; నంత మగుడి లేచి యప్పాపాత్ముం డగు నిశాచరుండు దండంబున వీరబాహునురంబు వైచిన నతండు విహ్వలుం డగుచు నది కరంబునం గొని తునియలుఁ జేసిన గని

క॥ దానవుఁడు మహాకులిశము, వానిపయిం బరప వీర♦వర్యుఁడు కేలం
దానిని గొని కోపం బెం,తేనియుఁ జనియింప నేసె ♦ దితిసుతుమీఁదన్. 76

వ॥ ఇట్లేసిన దాన దానవుండు పుడమిం బడియె; నంత నవ్వీరబాహుండు నతనిం బాదంబున దన్నుటయు, రక్తంబుఁ గ్రక్కుచు ధర్మకోపుండు నిహతుండయ్యె; నంత దైత్యు లతనిమోఁది నిలువంజాలక విస్రస్తకేశధరులును, విగళితాయుధులును, విషణ్ణచిత్తులు నగుచు, వివిధదిగంతంబులకుం బాఱిరి. 77

గీ॥ దిగ్గజేంద్రంబు మూర్ఛను♦దెలిసియంత, వీరబాహునిగని మ్రొక్కి♦వినయ మొప్ప
బలికె నేను దిగ్గజమను ♦ భవ్యచరిత!, నన్నిటులఁ బట్టి తెచ్చెదు♦ర్నయుఁ డితండు.

వ॥ నిగళబంధనంబుఁ గావించి వలసినయపుడు బంధంబులు విడిచి నన్నధిరోహించుచుండు నితనియాజ్ఞ నుల్లంఘింప వెఱతు. 79

శా॥ దైతేయాధము వీనిదుర్మదముఁ జెం♦డన్ జేసి నన్నీవిధిన్
జేతోహర్ష మెసంగఁ బ్రోచితి దయా♦చిత్తంబునన్ నీకు నెం
తో తానున్ రచితాపరాధుఁడ త్వదీ♦యోద్యత్ప్రభావంబు ప్ర
ఖ్యాతం బే నెఱుఁగన్ క్షమింపఁ దగు న♦య్యా వీర! నానేరముల్. 80

వ॥ ఇవ్విధ మనుమతి యొసంగిన పూర్వంబుపగిది మదీయస్థానంబున కరిగెద నని పలికి దీనవచనంబుల నతని నమస్కరించి తదాజ్ఞవడసి పుండరీకవేదండంబు స్వపదంబుఁ జేరె నయ్యవసరంబున వీరబాహునిపై సురలు సుమవర్షంబు గురిసి రఖిలభూతసేనలు సంతోషంబుం బొదలిరి. 81

క॥ అది సకలము విని దుఃఖా, స్పదుఁడయ్యెను శూరుఁ డపుడు ♦ శమనుం డెలమిన్
గదనహతులైన దైత్యులఁ, బదపడి కొనిపోయి మిగుల ♦ భయపడుచుండెన్. 82

వ॥ తదనంతరంబా భానుకోపుండు పూర్వదినంబున మాయం బన్ని రణాంగణంబు వాసినది మొదలుకొని నడచువృత్తంబును, ధర్మకోపునిమరణంబును, భూతసైన్యంబులు నిజపురంబు చూఱఁగొనుటయు, నిజసూతునివలన విని దుఃఖానలదందహ్యమానమానసుం డగుచు నాక్షణంబ నిజగృహంబు వెడలి తండ్రిపాలికిం జని నమస్కరించి యిట్లనియె. 83

—* భానుకోపుఁడు నీతివిననితండ్రియాజ్ఞ నని కరుగుట *—

క॥ బలవంతు లగు విరోధులఁ, గలనం బేర్కొనఁగ ♦ దరమె కడిమిని మనకున్
బలశాలి వీవు మును చని, బలుగాసిం బొందితావె ♦ పరిభూతుఁడవై. 84

క॥ జనక! మఱి నీదుముందట, దనకుం భయ మగును సెప్ప ♦ దానవబలమె
ల్ల నిహతమయ్యెను గుహుచే, మన మిఁక జీవించునట్టి ♦ మార్గ మెటు లొకో!

వ॥ అయినను బ్రతుకుఁద్రోవ వచించెద వినుము; బందీకృతు లగు బృందారకుల నందఱ విడిచి స్కందుని చరణారవిందంబులు శరణంబొందిన నతండు కృపాకటాక్షంబుల మనలనందఱ సంరక్షించు, నిదియ కర్జం బనినఁ దనయువచనంబులు విని శూరుండు కోపంబుఁ గదుర నిట్లనియె. 86

గీ॥ బ్రహ్మవిష్ణుముఖామర ♦ ప్రకరమెల్ల, ననుదినంబును ననుగొల్తు ♦ రధికభీతి
నట్టి యే నిఁక బౌరుష♦మకట విడిచి, శరణుఁజొచ్చుట యెట్లు నా♦శాత్రవునకు?

వ॥ ప్రాణంబులు కంఠగతంబులైనను నాశపథంబు విడువనేర; నీవు రేపటియుద్ధప్రయాణంబుఁ దలంచి, 88

క॥ ఎంతేని యధీరత నా,చెంత న్నివిట్టుల న్వ♦చించెద వోసహో
భ్రాంత! దివాభీతుఁడవ, త్యంతము శయనింప నరుగు ♦ మట నెందైనన్. 89

క॥ నేను రణాంగణమున రిపు, సేనలఁ బరిమార్చి వత్తు ♦ శీఘ్రం బనుచున్
మానుండు భానుకోపుఁడు, మానుగ జనకునకు ననియె ♦ మది రంజిల్లన్. 90

క॥ క్షమియింపు జనక! నావా, క్యము మిన్నక నీ మనంబుఁ ♦ గన నంటిని స
త్యముగాఁ దలపకు మిది మది, సమరమున జయింప నేన♦చాలుదు రిపులన్. 91

వ॥ నా కనుజ్ఞయొసంగు మను తనూభవుని వచనంబు విని రాత్రించరపుంగవుండు సంతుష్టాంతరంగుం డగుచు, నప్రతిమప్రతాపాటోపుం డగు భానుకోపునకు దూరంబున కరుగ ననుజ్ఞయొసంగిన నతండు స్వగృహంబున కేతెంచి, 92

మ॥ జనకాజ్ఞ న్వెస భానుకోపుఁడు మహా♦సంగ్రామసన్నద్ధుఁడై
ఘనదివ్యాస్త్రధనుర్ధరుం డగుచు వీ♦కం దేరుపై నెక్కి చెం
తను ఛత్రధ్వజము ల్సెలంగ బహువా♦ద్యధ్వానము ల్మ్రోయఁగాఁ
దనరంగాఁ జతురంగసైన్యములు గు♦ప్తస్యందనాన్వీతుఁడై. 93

వ॥ ఇట్లు సమరప్రయాణోత్సుకుండై తండ్రి నెడబాయుటకు విషాదంబు నొందుచుఁ బురవీథులఁగడచి సంగరాంగణంబుఁ జేరి యందు హతులై పడియున్న త్రిసహస్రసంఖ్యాకు లగు నిజానుజులను, నితరదనుజులం గనుంగొని శోకాక్రాంతహృదయుం డగుచుఁ, గోపంబు దీపింప శూరతనయుండు దన మనంబున, 94

క॥ ఈ శత్రువ్రజమెల్ల వి,నాశము నొందింతు వెస ర♦ణక్షోణి నిశా
టానుగముల లేకుండిన, నాశౌర్యము మెత్తురే జ♦నంబులు జగతిన్? 95

క॥ వైరులను గెలువనేనియు, దారిద్ర్యముఁ బొంది మన్మ♦థవ్యధచేతన్
వారవధూసంగమమును, గోరిన జనువట్లు నన్నుఁ ♦ గుంభిని నగరే? 96

వ॥ అని వితర్కించి రోషభీషణుం డగుచు రిపుసేనలం దాకిన నతని గని భూతంబులు

మహాభయసమేతంబులై వీఁ డెవ్వఁ డొకో మహాసురుం డొక్కఁ డనేకమహా
సైన్యంబులతో నరుగుదెంచె నని మనంబుల గలంగుచు, బీరంబు సెడక ధైర్య
ధారేయులై తలంపడి, రప్పు డుభయదళంబులుం గదిసి మహీధరమహీరుహ
మహోపలంబులును, గదా ముద్గర ముసలంబులు మొదలుగాఁగల యాయుధం
బులు గురియుచు నతిభయంకరంబుగాఁ దురంబు సేయునెడ, 97

మ॥ హతులై శూరు లనేకులుం బడిరి పోరిద్యల్లీల వర్తించె నా
జితలంబందు కబంధసంఘములు డాసె న్మాంసకాంక్షన్ శివ
ప్రితతు ల్గ్రిద్ధలు కాకము ల్దిరిగె ధైర్యంబెంతయు న్లేక య
ద్దితిజశ్రేణుల మ్రోలఁ బారె బెలుచ న్దిక్శ్రేణికిన్ భూతముల్. 98

వ॥ ఇట్లు పాఱిన సేనలం గనుంగొని భూతసేనాధిపులు బలంబులం జేయూఁచి కినుక
వాడమిన మనంబున దనుజబలంబులపైఁ గదిసి నిశితశరంబుల మర్మంబుల
గాడనేసిన భిన్నభిన్నాంగు లగుచు నసురులు కసటువడి పలాయనంబు నొందినం
గని భానుకోపుండు కోపంబున నిశాతభల్లంబులఁ దన్ముక్తమహాతరుగిరులు
చూర్ణంబుఁ గావింపుడు నబ్బురంబుగా నిబ్బరంబు లగు పెడబొబ్బలిడుచు మిడు
గురులుఁ గడల సెదర నాగ్నేయాస్త్రంబు లనేకంబులఁ బరపిన నవి యొడలం
గాడిసనుటయు భూతసేనాధిపులు రక్తసిక్తాంగులై తద్బాణఘట్టనల నెట్టుకొని
నిలువంజాలక పలాయనంబు నొందిన, 99

—* భానుకోప వీరబాహుల తృతీయ యుద్ధము *—

చ॥ అది గని వీరబాహుఁడు మహాగ్రహ మొప్పఁగఁ దేరుఁదోలి య
క్కడన ధరాతలంబునకుఁ గార్ముకము న్గయిఁబూని విస్ఫుర
త్ప్రదరచయంబులం గురిసి భగ్న మొనర్చి తదాయుధావళిన్
మదమణగించె దానవుల మార్కొని నిస్తులశౌర్యధుర్యుఁడై. 100

వ॥ అంత భానుకోపుం డమ్మహామహునిం గని కనలుచు నిట్లనియె. 101

శా॥ దూతత్వంబున వచ్చి పూర్వము మహాదోర్దర్పము న్మీరఁగా
దైతేయావళిఁ ద్రుంచివైచితివి నీ ధైర్యంబు నీశౌర్యమున్
ఖ్యాతిం జెందుటఁ జూత మిప్పు డిట సంగ్రామంబున న్నిల్వుమా
నాతో నీ విఁక, నెందుఁ బోయిన ననూనప్రౌఢిమ న్ద్రుంచెదన్. 102

వ॥ అని యిట్లు గర్వోక్తులాడు నిశాచరునకు వీరబాహుం డిట్లనియె. 103

క॥ మనమిరువుర మాహవమున, ఘనధృతిఁ బోరుదము దివిజగణములు నింగిన్
దనరుచు సంతోషంబులఁ, గనెదరు జయమపజయంబు గరిమదలిర్పన్. 104

వ॥ రిత్తమాట లాడిన దాన నేమియగు; మగంటిమిగలవాఁడ వగుదువేని నాతోడ
నిమిషమాత్రంబు రణంబుసేయఁబూను; మనవుడు భానుకోపుండు కోపంబు

గదుర భిదురసదృశం బగు నమ్మహావీరు నురస్థలంబు తీవ్రంబులగు నారాచసహ
స్రంబుల నొప్పించిన, 105

క॥ కోపించి వీరబాహుఁడు, పాపాత్ముం డగు నిశాటు ♦ బాహుయుగమునఁ
రోషసహస్రము గ్రుచ్చెఁ బ్రతాపము మెఱయంగ సమర♦ధాత్రీస్థలిలోఁ. 106

క॥ అసురుం డంత మహోగ్రత, నసదృశగతి దునిమె నతని ♦ యంబులపాదియుఁ
వెస వీరుం డాదైత్యుని, నొసటఁ బ్రయోగించె శక్తి ♦ నూల్కొ-తుకడిమిఁ. 107

వ॥ తచ్ఛక్తిఘాతంబున నసురవిరోధి శిరోధి వ్రీలవైచి కొండొకసేపు మూర్ఛా
గతుండయ్యె; నంత వీరబాహుండు వాయవ్యంబుఁ బ్రయోగించె. 108

ఆ॥ కడిమి మెఱయనాజి♦ఘనరోషవిస్ఫూర్తి దనుజుఁ డడియవైచి ♦ తునిమె దాని
వీరుఁ డలుఁక నగ్ని♦విశిఖంబుఁ బరపిన, దాని దాన దుంచె ♦ దానవుండు.

వ॥ ఇట్లు తుత్రించి రోషంబున సౌరాస్త్రంబుఁ బ్రయోగించిన వీరబాహుండయ్యస్త్రం
బున దాని విదళించె, నంత భానుకోపుఁడు గోపంబుతోడ రిపుభయంకరుండగుచు
సర్వసంహారకారకంబగు బ్రహ్మాస్త్రంబుఁ బ్రయోగించిన, 110

గీ॥ అదియు వారించె బ్రహ్మాస్త్ర♦మడర నేసి, వీరబాహుండు సాహసో♦ద్వేలుఁడగుచు
నంత నఖలదివ్యాస్త్రముల్ ♦ వ్యర్థముగనుఁ, బోవ దానవనాథుండు♦భూరిపటిమ.

వ॥ మఱియు మహాఘోరంబగు నారాయణాస్త్రంబు సంధించివైచిన నది ప్రభావిభా
సితదశదిశాంతరాళంబై మహాకరాళంబగుచుఁ, బరతేర వీరబాహుండు గనుంగొని
తాను నయ్యస్త్రంబుఁ బ్రతిసంధానంబుఁ జేసెనంత, 112

క॥ అవియుఁ బరస్పరఘర్షణ, జవ మడరఁగఁ బోరిపోరి ♦ సడలుచు నిలిచెఁ
దివిజపరిపంథి యంతట, దవశిఖిసంకాశరోష♦దారుణుఁడగుచుఁ. 113

వ॥ ఇంకేను సర్వశత్రునిషూదనంబైన పాశుపతాస్త్రంబు విడిచిన, నతండు నదియ
నిగుడించుంగాన, దానఁ గార్యంబు నిరర్థకంబగు నని వితర్కించి, 114

క॥ మాయావిగాన దనుజుఁడు, మాయ నదృశ్యుండునగుచు, ♦ మారుతమువలెఁ
సాయకవృష్టిని నలుదెసఁ, బాయక త్రిప్పుచును వీరు♦పై వర్షించెఁ. 115

వ॥ ఆసమయంబున వీరబాహుండు భిదురసదృశదేహుం డయ్యును నమ్మహాశర
ఘాతంబుల రక్తసిక్తాంగుఁ డగుచు నిద్దురాత్ముం డగు దనుజుం డెందు చనియెనో,
తద్విశిఖంబులు నాపైఁ దొఱఁగుచున్నవి; వాఁ డలక్ష్యుండయ్యె బాణంబులు
లక్ష్యంబగుచున్నయవి యని వ్యాకులచిత్తుండై నలుగడలు గలయ విలోకించి,
రిచ్చపాటొదవం జేయునది లేక విన్ననై యిన్నకయుండె; నయ్యవసరంబున దేవత
లును, భూతసేనాధిపతులును భయభ్రాంతులైరి. 116

మ॥ అనయం బత్తరి వీరబాహుఁడు నిజ♦స్వాంతంబునఁ దైత్యమా
యనిరూఢిఁ గని సర్వమోహకము జ్ఞా♦నాస్త్రంబు సంధించి త

ధ్వనదీప్తి న్గగనంబున న్సరథుండై ♦ కన్పట్టు రాత్రించరుం
గని కోపంబునఁ దేరుతో గదిసి సం♦గ్రామంబొనర్చె న్గడున్. 117

అప్పు డయ్యిరువురు పరస్పరంబు రథంబులు వివిధగతుల నలుగడలం ద్రిప్పుచు జయఘోషంబుల రొప్పుచు బ్రళయకాలఘనాఘనంబుల పగిది శరవర్షంబులు గురియుచుఁ బ్రథమానశౌర్యధైర్యంబుల మెఱయుచుఁ బ్రదరంబుల విడు మిప్పుడ మద్బాణంబుల భవత్ప్రాణంబులఁ గొనియెద; నాముందర నీ వెందు సనియెదని యన్యోన్యంబులు శపథంబులు వెలయ ప్రభావంబు లుగ్గడింపుచుఁ బౌరుషంబులు మించి నిజనామంబుల నుడివి పరాక్రమంబులఁ బ్రకటింపుచుఁ బలుమరు నొండొరుశరంబులు ఖండించి పైపై నిశితకాండకాండంబుల నించుచుఁ బరస్పరంబ పటుశిలీముఖౌఘంబు లమోఘంబులు గావింపుచుఁ బాణితలంబుల దొడలుదట్టి బెట్టుగ నట్టహాసంబులు సెలంగఁ దార్కొనుచు, బగరకుత్సాహంబొదవ బరనామంబులుఁ జేర్కొనుచుఁ, బ్రతిఘటించి కోలాహలంబు లడర శంఖంబులఁ బూరింపుచుఁ బరుషోక్తు లడర నీసున నితరేతరంబు భర్జింపుచు బహువిధంబులఁ బోరి రప్పు డారణం బతిదారుణం బతితుములంబుగాఁ జూపట్టె.

క॥ భూతలము తక్కడంబ, వ్రాతంబులుఁ గప్పె వసుధ ♦ వ్రాలిరి దైత్యుల్
భూతములుఁ దొఱఁగె నట్లన, భీతిల్లె రణంబుఁ గాంచి ♦ పెలుచన్ గ్రహముల్.

వ॥ మఱియు దాహకత్వంబునఁ బ్రళయాగ్నిసమంబులును వేగంబున వాయుతుల్యంబులును మారకత్వంబున నంతకోపమానంబులును ప్రకాశంబున నాదిత్యసంకాశంబులును మహారవంబుల నశనిసదృశంబులును సంహారకత్వంబునఁ ద్రిపురాంతకాస్త్రనిభంబులు నగు నానావిధశస్త్రంబులం బోరి పోరి పరపీయఁ దనివిసనక మల్లులగుచుఁ దలఁపడి హరిహరియును గిరిగిరియును కరికరియునుంబోలెఁ బరస్పరంబులం బెనంగిరి. 120

క॥ గగనంబు దిశలు వనధులు, నగములు నిండెన్ దదీయ♦నారాచంబుల్
భుగభుగమంటలు గ్రక్కుచు, ధగధగ వెలుఁగుచును మిగుల ♦ దారుణభంగిన్.

గీ॥ అంబుదంబులు గొన్ని భి♦న్నంబులయ్యెఁ, గ్రాలె నుడుపంక్తి చెదరెది♦గ్గజములపుడు
నంబునిధులెల్ల క్షోభిల్లె ♦ నచలములును, గంపమొందెను దద్బాణ♦ఘర్షణమున. 123

వ॥ తచ్ఛరానలధూమం బజాండభాండంబు మెండుగనిండె.

క॥ ఆరణకేళిం గనుఁగొని, యార పరాక్రమము ధైర్య ♦ మార బలంబుల్
వీరికి వీరే సము లని, వారక కొనియాడి రమర♦వర్గము మునులున్. 124

వ॥ అంత భానుకోపుండు కోపాటోపంబున శరసహస్రంబుల వీరబాహునరదంబు వ్రయ్యలు చేసిన, 125

గీ॥ వీరవర్యుండు రోషించి ♦ వేగ దునిమె, నసురునరదంబు బాణస♦హస్రములను,
మఱియు దనుజుండు ముప్పది♦మార్గణముల, వీరువక్షంబునాటె స♦విస్మయముగ.

వ॥ వీరబాహుం డవియుఁ గేలం దునిమి పదునాల్గునిశితపత్రిదరంబుల నిశాటుని మకుటంబు పుడమిం బడ వైచిన, 127

క॥ అసురుం డన్నియు శరముల, వెసఁ దునియలుగా నొనర్చి ♦ వీరుని కవచం
బసురవిలు వీరబాహుఁడు, లసమరగతి నేడుశరము♦లను దునుమాడెన్. 128

క॥ శకలీకృతకార్ముకుఁడై, భృకుటీకుటిలతను దాన♦వేంద్రుం డుద్దీ
ప్త కమలజదత్తశక్తిన్, బ్రకటితముగఁ బరపె వీర♦బాహునిమీఁదన్. 129

క॥ వీరుం డాశక్తిపయిన్, వారక శతకోటిశస్త్ర♦వర్షము గురిసెన్
నారాచము లవి నడుమ ని, వారించి సమీపమునకు ♦ వడి నది రాగన్. 130

క॥ అనుపమబలుఁ డా శక్తిం, గని వీరుఁడు కార్తికేయుఁ ♦ గారుణ్యపయో
ధిని దలఁచి యుగ్రఖడ్గం,బున దానిం దునిమె సురలు ♦ బొగడ ముదమునన్. 131

వ॥ అంత నవ్వీరపుంగవుండు కోపంబున ఖడ్గంబు నిడి యూరకుండె; నయ్యెడ మహాపాపుండగు భానుకోపుండు కోపంబుగదురఁ గరాళంబగు కరవాలంబుఁగొని త్రిప్పి సింహనాదంబొనర్చుచు వీరబాహుపయిఁ గవిసినం గని యతండు సునిశితవిశిఖంబుల వజ్రనిష్ఠురంబగు తద్వక్షస్థలంబు భేదించె. 132

క॥ దనుజుం డదియు గణింపక, తనువున రుధిరములు దొరఁగ ♦ దద్దయు వేగం
జనుదెంచి వీరబాహుని, ధను వరిమురిఁ దుంచె ఖడ్గ♦ధారన్ గిన్కన్. 133

వ॥ ఇట్లు తుంచి సింహనాదంబులు సేయుచు నలుగడలం దిరుగుచున్నంత వీరబాహుండు ఖడ్గంబుఁ గొని చూపరులు వెఱగంద నతనితోడం దలపడియె; నప్పుడయ్యిరువురకు దహనశమనులకుం బలె ఖడ్గయుద్ధంబు మహాభయంకరంబై చెల్లె; నంత, 134

క॥ పాపాత్ముఁ డసురుఁ డురుతర కోపం బడరంగ వీర ♦ కుంజరుభుజమున్
దీపితకరవాలంబున, నేపెసఁగఁగ నేసె దోస్స♦మిద్ధప్రౌఢిన్. 135

—* వీరబాహుఁడు భానుకోపుని యాకసంబున చిత్రవధ సేయుట *—

వ॥ వీరబాహుండు వాని నిరర్థకంబుజేసి తద్ఘాతంబు సరకుఁగొనక సంగరకళాకౌశలంబు మెఱయఁ గోపోద్దీపితుండై కౌక్షేయకంబున నతనిదక్షిణహస్తంబును ఖండించిన, 136

గీ॥ మఱియు దనుజుండు డాకేల♦మండలాగ్ర, మలరఁ గొని మీఁదఁ జనుదెంచు♦నంతలోన
వామకరమును దునిమె న♦వార్యపటిమ, వీరవర్యుండు దివిజులు♦వినుతి సేయ. 137

వ॥ అంతఁ గోపంబున నంతకోపమానుం డగుచు నద్దానవుండు మాయాస్త్రంబుఁ బ్రయోగింపం దలంప నాక్షణంబ యుదారబాహుం డగు వీరబాహుం డాహవంబున నతనిశిరంబుఁ బర్వతశిఖరంబునుం బోలెఁ గరవాలధారం దునిమి పృథ్వీతలంబునం బడవైచె; నంత. 138

క॥ హతు భానుకోపుఁ గనుఁగొని, యతిశయముగ గురిసి రమరు ♦ లలరులవానన్
గుతుకమున నార్చె భూత,ప్రతతియు హర్షించె మిగుల ♦ భానుండు దివిన్. 139

వ॥ ఆసమయంబున వీరబాహుండు గగనంబు విడిచి భూతలంబుఁ జేరి సహోదరులు తన్ను నలంకరింప సొంపెసంగుచు నిప్పావత్సుం డసురుండు నీల్గుట నాచేసిన ప్రతిన సెల్లె; పూర్వదినంబుగదా గుహునియుక్తుండనైతి నని పల్కి సంతోషంబున వాద్యఘోషంబులు మొఱయ హేమకూటపురంబున కరిగి స్కందు మందిరద్వారంబున నిజరథారోహణంబుఁ జేసి యంతఃపురంబున దివ్యమంగళ విగ్రహుం డగు గుహునిం గని యతని పాదారవిందంబుల కతివినయంబునఁ బునః పునఃప్రణామంబులు గావించిన, 140

క॥ సేనాని వీరబాహుని, మానుగ హస్తముల నెత్తి ♦ మన్ననఁ దనరన్
దేనియసోనలు గురియఁగ, వీనుల విందుగను బల్కె ♦ వీరునితోడన్. 141

క॥ చలపాది భానుకోపుని, గలన బరిమార్చి మిగుల ♦ గాసిలితి వహో
బలు సంతసిల్లె నామది, చెలువుగ భవదీప్సితంబుఁ ♦ జెప్పుము వీరా! 142

వ॥ అంత బాహులేయునకు వీరబాహుండు కృతాంజలిపుటుం డగుచు నిట్లనియె.

క॥ నీకృప శూరజుఁ గెల్చితి, నాఁకేమి ప్రియాస లేదు ♦ నాయాప్సితమున్
జేకూరెఁ గరుణ నొసఁగుము, ప్రాకట భవదీయపాద♦పంకజభక్తిన్. 144

వ॥ నాకు హరిబ్రహ్మాదిపదంబు లేనియు నకాంక్షితంబు లగుచుండు; సకలశ్రేయః ప్రదం బగు భవద్భక్తియ నా సదభీప్సితంబై యుండు నని ప్రార్థించినఁ బార్వతేయుం డతని కనన్యసులభం బగు నిజభక్తిఁ బ్రసాదించె; నంత వీరబాహుండు గుహునకుం బ్రణమిల్లి సహోదరసమేతంబుగా నిజగృహంబునకుం జనె నని చెప్పి సూతుండు మఱియు నిట్లనియె. 145

క॥ ఈ వీరబాహువిజయము, భూవలయములోన వినిన ♦ పురుషు లభీష్ట
శ్రీ వెలయుచు సమరోర్వి మహావిజయము గాంతు రీశ్వ♦రాత్మజుకరుణన్. 146

వ॥ వినుఁడు తత్కథాశ్రవణంబునఁ బాండవులు రణంబున దుర్యోధనాదులం జయించి ధర్మమార్గనిరతులై వెలసిరి; జామదగ్నియు నిది విని బలపరాక్రమ సంపన్నులైన కార్తవీర్యాదులం గెల్చె; ఋషిముఖంబున నాకర్ణించి వాలియు మారుతాత్మజుండును నజేయు లగు ననేకశాత్రవుల సంహరించి రని పల్కి మఱియు నిట్లనియె. 147

గీ॥ అంత శూరపద్ముఁ ♦ డాత్మజునిధనంబు, నెలమి దూతముఖము♦వలనఁ దెలిసి
శోకభరముచేత ♦ సుక్కుచుఁ గడుమూర్ఛ, నొంది పడియె నప్పు♦డుర్విమీఁద.

వ॥ ఇట్లు మూర్ఛాగతుండై కొండొకదడవునకుఁ బరిచారకులవలనం దెలివొంది యిట్లని విలపింపం దొడఁగె. 149

—* శూరపద్ముఁడు భానుకోపుని మరణము విని విలపించుట *—

క॥ హా పుత్త్ర! భానుకోపుఁడ! నీపటుతరభుజబలంబు ♦ నే డడఁగె నొకో
నీ పేరు నమరవ భానుం, డీపట్లను వెఱమఘీతి ♦ నిఁక మానెకదా! 150

క॥ నీ కీర్తులెనఁచో నిఁక, నాకులు సుఖయింపఁగలరు ♦ నారాయణుఁడున్
భూకమల లూఁదులొత్తఁగఁ, జోకన్ శయనింపఁగలఁడు ♦ సుఖముగ నబ్ధిన్. 151

క॥ త్రిదివంబున గిరిభేదియు, సుదతీమణి శచినిగూడి ♦ సొంపుగ నోహో
ముదమందఁగలఁడు కటకట,భ్యుదయంబునుఁ బొందఁగలరు ♦ భువి దిక్పతుల్ న్.

వ॥ అని మఱియు, 153

ఉ॥ పాయనిమోహబుద్ధి నన♦పాయని శాతశిలీముఖాగ్రిచా
పా యనివార్యధైర్యనగ♦పా యనిమేషవిభంగసుప్రితా
పా యనిశాశ్రితస్థితకృ♦పా యనిలోపమవేగ భానుకో
పా యని యేడ్చు బీదమ్మాను ♦ పాయని రూఢిని బొందలే కొగిన్. 154

వ॥ ఇవ్విధంబున విలపించు సమయంబున, 155

క॥ దనుజులు కొందఱు తన తనయుని శీర్షకబంధపాణు ♦ లొగిఁ గొనితేరం
గని యాయవయవములఁ గ్రమ,మున సంధించి యసురపతి♦పొగిలెమనమునన్.

వ॥ అయ్యవసరంబునఁ బద్మకోమల సపత్నులతోఁ జనుదెంచి కుమారునంగంబులు గని భూతలంబునం బడి లేచి తదవయవంబులఁ గరంబుల నంటి మూర్కొనుచుఁ గన్నీరు దొఱఁగఁ గచభరంబు సెదర దురంతశోకాక్రాంత యగుచు నిట్లని విలపించె. 157

క॥ కమలాకరసంస్థిత మగు, కమలముఁ గావలయు ననుచుఁ ♦ గాంక్షించిన శ్రీ
ఘ్రమ తెచ్చి నా కొసంగెను, కొమరుం డిటుఁ డివ్విధమున ♦ గుంభినివడె నే? 158

క॥ సురలెల్లఁ దనకు నివ్విధిఁ, బరితాపమొనర్చి రకటఁ ♦ బాపించెదె యీ
కరణి మహాఖేదము నిజ,తరుణుల కీ దోష మిఁక వృథా చనునొక్కో. 159

వ॥ అని యీవిధంబున శూరుండును యెల్లదానవులును గాంతాజనంబులును హతుండగు సుతుం జేర్కొని విలపించి రంత దానవేంద్రుండు లేచి కోపోద్దీపితుం డగుచు నిటలంబున తాన కయ్యంబునకుం జని సకలశత్రుసంహారంబుఁ గావించి తద్విధిరంబున వీరయజ్ఞంబు సల్పి తనూభవుని బ్రతికించెదగాక యని పల్కి తన్మృతకళేబరమును సంరక్షించుకొనియుండ రాక్షసులఁ గొందఱ నియోగించి పద్మకోమలాది భార్యల నంతఃపురంబున కనిచి, మాతలిం గనుగొని యిట్లనియె. 160

గీ॥ అమితవిభవమొప్పు ♦ వసురాఖ్య పట్టణ,మునకు నేగి సింహ♦ముఖునితోడ,
భానుకోపముఖ్య ♦ బహుదైత్యనిధనంబు, సెప్పి తోడి తెండు ♦ శీఘ్రమతని.

వ॥ అనిన విని దూత లతిత్వరింబునం జని నానారత్నచిత్రితంబగు నసురపురంబు సేరి మహాబలుండగు సింహవక్త్రునిం గని ప్రణమిల్లి సవినయంబుగ నిలిచి యిట్లనిరి. 162

క॥ దానవవర నీజ్యేష్ఠుఁడు, మానితబలశాలి దనుజ♦మౌళియు నిపు డెం
తేనియు నినుఁ దోడ్తెమ్మని, మానుగ నిట కనిపె మమ్ము♦మహితబలాఢ్యా!

వ॥ కావున నాలస్యంబువలదు; శీఘ్రంబ బరుదేర వలయు; ననవుడు నతండు వృత్తాంతం బేమి యని యడుగుటయు దూతలు భానుకోపుని వధంబు సెప్పిన విని రాక్షసేంద్రుండు శోకాక్రాంతహృదయుం డగుచు, శిరంబు వాంచి కొండొకసేపు చింతించి, 164

మ॥ అతిరోషంబున లేచి తేరుపయి బోరి♦ద్యత్ప్రౌఢి నాయుధుఁడై
చతురంగంబులు సైన్యము ల్గొలువఁగా ♦ ఛత్రిధ్వజశ్రేణికా
యుతుఁడై సయ్యన వాద్యఘోషములతో ♦ ద్యోవీధి నేతెంచె న
ప్రతిమానం బగు శూరపద్మపురికిన్ ♦ భాస్వత్ప్రభావోన్నతిన్. 165

వ॥ ఇట్లు వచ్చి సింహవక్త్రుండు శీఘ్రంబ రథంబుడిగ్గి భ్రాతృమందిరంబు సొచ్చి కక్ష్యాంతరంబులుగడచి యంతఃపురంబున కరిగి యందు పుత్త్రశోకాకులుం డగు నగ్రజు శూరుం గని పదంబుల కెరగిన నతండు సోదరుని బాణితలంబునఁజేర్చి కౌఁగిలించుకొనియె. 166

ఆ॥ అంత సింహవక్త్రుఁ ♦ డనియె నగ్రజుతోడ, శౌర్యధైర్యములకు ♦ సదన మీవు
ఖేదపడియె దేల♦ కేవల మీరీతి, తెలియ నుడువు నాకు ♦ దితిజవర్య! 167

వ॥ అని యడిగిన సహజన్మునకు శూరపద్ముండు నఖిలంబును దెలిపి, శీఘ్రంబ నీవు రణంబునకుం జని సకలశత్రుసంహారంబుఁ గావించి మగుడ నాసముఖంబున కరుదేరవలయు; నేతదర్థంబు నిన్నిటకు రావించినది యనవుడు, 168

—* సింహవక్త్రుండు శూరునకు హితంబుసెప్పి యని కరుగుట *—

క॥ శూరునివచనము విని కడు, వారక సింహాస్యుఁ డనియె ♦ వ్యర్థం బకటా
ఘోరం జంపితి నిశిచర, వారంబు నొకింత నాదు♦వాక్యము వినకన్. 169

వ॥ సాక్షాత్పరశివుండు సత్యజ్ఞానానందమయుండునగు వానిం బాలిశుం డనుచు బల్కితి; తత్ఫలంబిప్పుడ యనుభూతంబయ్యె; నేరికేనియు దైవగతిదుర్లంఘ్యంబు; నావాక్యంబు నీకు నత్యంతదాహకం బగు విషం బయ్యె; నింక నేమిసెప్పనగు; నా కనుజ్ఞయొసంగు మేను కయ్యంబునకుం జని సకలరిపుల జయించివచ్చిగాని నీముఖంబుఁజూడననిపలికిన విని శూరపద్ముం డట్లు కాక యనియనుజ్ఞనొసంగ,

క॥ తనవిడిదిఁ జేరి సింహా,ననుఁడు దధిక్షీరరుధిర♦నానామధువుల్
వననిధులట్లన గ్రోలుచుఁ, దిని మాంసపు రాసులెలమిఁ ♦ దృప్తుండగుచున్. 171

క॥ కౌతుక మొప్పఁగ బరిమళ, జాతంబులు మేన నలఁది ♦ సగలంకృతుఁడై
నూతనవస్త్రాభరణ, వ్రాతంబులఁ దాల్చి యతుల♦వైభవ మెసఁగన్. 172

వ॥ ఈశ్వరదత్తంబులైన దండచక్రకులిశశూలంబులును నితరదేవతాస్త్రంబులును మహాఘోరం బగు మాయాపాశంబునుం గైకొని దశలక్షతురంగంబులం బూన్చిన రథం బధివసించి పరాక్రమసహితు లగు సేనాపతులును, సుతులును, బాసటమై చనుదేర భయదనినదంబు లెసంగ నానాయుధభాసమానంబులును లక్షవాహినీసంఖ్యాకంబులును నగు చతురంగబలంబులతోడ శూరానుజుండు పురంబు వెడలె; నంత, 173

మ॥ గజవాజిప్రకరంబులున్ ఘనశతాం♦గశ్రేణులున్ సైనిక
వ్రజముల్ భూతల మావరించె మొరసెన్ ♦ వాద్యప్రఘోషంబులున్
విజితాంభోధిరవంబులై దెసలఁ బ♦ర్వెన్ ఛత్రము ల్చామర
ధ్వజకోట్లొప్పె ననేకము ల్బలురజో♦వ్రాతంబుఁ గప్పెన్ రవిన్. 174

వ॥ ఇట్లరుదెంచుసమయంబున, 175

గీ॥ అరదములమీఁదఁ గృధ్రంబు♦లాడె గూసె, కాకసంఘంబు శుష్కవృక్ష♦ముల నెక్కి
యుల్క లెల్లెడ వ్రాలెని♦ర్యాజమిగుల, దుర్నిమిత్తంబు లెంతయుఁ♦దోచె నెదుర.

వ॥ అంత హరిచతుర్ముఖప్రముఖు లగు నిఖిలబర్హిర్ముఖులు సమరాభిముఖుం డగు సింహాముఖునిం గని కాందిశీకు లగుచు స్కందునిమరువుఁ జేరి తత్పాదారవిందంబులకు వందనంబు చేసి కృతాంజలులై యిట్లనిరి. 177

క॥ దేవోత్తమ! కరుణాంబుధి, గావుము మా కభయ మొసఁగి ♦ ఘనశౌర్యుఁడు శూ
రావరజుఁడు సింహాస్యుఁడు, వేవే చనుదెంచె సమర♦విజయోత్సుకుఁడై. 178

వ॥ దేవా! వీఁడు సహస్రమూర్ధుండును, ద్విసహస్రభుజుండును, సహస్రయోజనాయామదృఢతర భుజాంతరుండును, బ్రహ్మాండసహస్రశాసనుండును, నఖిలవైరిసంహారకుండును, మహేశ్వరదత్తమాయాపాశశూలాద్యనేకాయుధధరుండును, మహాబలపరాక్రముండును నగు; మఱియును, 179

క॥ కులనగములు దిక్కుంజరములు కూర్మం బష్టనాగ♦ముఖ్యులు బహుస
త్త్వలగుచు దాల్చు వసుంధర, బలయుతుఁ డితఁ డేకదినము♦భరియించె బయిన్.

మ॥ భువనవ్రాత మితం డజాండసహితం♦బున్ వేగ భక్షింపనో
పు, విలాసంబుగ నొక్కనాఁ డితఁడు వి♦స్ఫూర్జద్గతి న్ద్రివ్వి మే
రువాగిన్ దండముగాఁగఁ గేలఁ గొని నా♦రూఢిన్ దదాస్ఫాలనం
బు వశిష్ఠయ ససారమైన మునిచే ♦ బూర్వప్రకారంబునన్. 181

వ॥ అదియునుంగాక నిష్పాపాత్ముండు ఛాయావిరాజితపార్శ్వద్వయంబును, శంభుదత్తంబును నగు నాభీలంబు శూలంబు భరియింపుచుండు; నితని యగ్రజుండు

హరుని, నేకాదశకోటిరుద్రులను, నీశానునిం దక్కఁ దక్కిన యీదేవగణంబుల
నెల్లఁ గృషినియుక్తులంజేసి బాధింపుచుండు; నిద్దురాత్ముల దురంబున వధించి
మమ్ము రక్షింపు మను వేల్పులదీనాలాపంబులు విని వారి కభయంబు లొసంగి
సుబ్రహ్మణ్యుం డాక్షణంబ, 182

క॥ సారథియైన సమీరుని, తేరుం దెమ్మని ప్రయాణ♦దీపితమతియై
ధీరత లేచుటఁ గాంచి యపారబలాఢ్యుండు వీర♦బాహుఁడు వేగన్. 183

వ॥ సత్యజ్ఞానానందలక్షణుండు నగు స్కందునిపదారవిందంబుల కెరగి నాకనుజ్ఞ
యొసంగు; మేను సంగరాంగణంబున సకలశత్రుభంగంబు గావించి వచ్చెద ననిన
విని గుహుండు మందహాసవిలసితముఖారవిందుం డగుచు నాహవంబున కనుజ్ఞ
యిచ్చిన నతండు నిజగృహంబునకుం జనుదెంచి, 184

మ॥ ధృతనానాయుధుఁడై విభూషణలస♦ద్దివ్యాంబరోపేతుఁడై
యతులప్రౌఢిరథంబు నెక్కి బహుసై♦న్యాధ్యక్షుల న్సాహసా
న్వితు లష్టాధికలక్షవీరులును, కే♦విన్ దోడుసూప న్మహో
ద్ధతి నేతెంచెను వీరబాహుఁడు సమి♦ద్రంగంబు సేరం గడున్. 185

వ॥ అయ్యవసరంబున సహస్రవాహినీసంఖ్యంబు లగు సకలభూతములును సర్వా
యుధసమేతంబులై తోడంజనుదెంచి మించె. 186

క॥ సేనాంఘ్రిభవపరాగము, భానుం గబళించె, మొరసె ♦ భయదంబుగ భే
రీనిస్సాణస్వనములు, మానితకేతనము లభ్ర♦మండలి మెరసెన్. 187

వ॥ ఇట్లు చనుదెంచి యసురబలంబులం గవిసిన యయ్యుభయదళంబులు పరస్పరా
హంకారజనితహుంకారభయంకరంబులును, బ్రకటితభేరిభూరిభాంకారపూరితహరి
న్ముఖరంబులును, బ్రస్ఫురితధనుర్జ్యాటంకారభీషణంబులును, బ్రసారితనానాస్త్ర
ఘణఘణత్కారఘోషితంబులును, పరిభ్రాజితకేతనపటపటాత్కారభయానకంబు
లును, బరిభ్రమద్రథనేమీనినదభయదంబులును, బవనజవనకంకాణహేషారవభైర
వంబులును, బటుగజఘటాబృంహితధ్వానభాసురంబులును నగుచుఁ బర్వతోపల
భూరుహంబులు గురియుచు, నిశితవిశిఖంబులు నిగుడించుచుఁ బరశుపట్టిస
కరవాలశూలకులిశతోమరాదులు బఱపుచు ఘోరంబుగాఁ బోరు నవసరంబున,

క॥ దనుజులు రణకోవిదులై, మునుకొని తన్ముక్తశైల♦ములు భూరుహముల్
దునిమి దిగంతవ్రాతం, బునకుఁ దరిమి రఖిలభూత♦పుంజముల వడిన్. 189

వ॥ ఇట్లు రక్కసులచే నుక్కుసెడి దెసలకుఁ దిరిగి చను మూకలం గని, నిలునిలుం డని
చేపీచి నిజబలంబులం బురికొలిపికొని భూతసేనావిభుం డగు సింహుండు సింహ
నాదంబు సేయుచు మదగజంబుపై కుఱుకు కొదమసింగంబుపోలె నసురవీరుల
పయిం గవిసి మహోద్దండం బగు దండంబున రిపుమండలంబుఁ జెండి చెండి దండ
ధరుదండ కనిపె; నంత, 190

—* దశముఖాసురుఁడు సింహునితో యుద్ధము సేసి మడియుట *—

క॥ హరిశౌర్యుఁడు దశముఖుఁ డను, సురవైరి చమూవిభుండు ♦ శుంభద్గతిచే
నరుదెంచి రోషమడరఁగ, శరవితతుల సింహు నేసె ♦ సమరక్షోణిన్. 191

వ॥ భూతసేనావిభుండు నవియన్నియు దండంబునం జెండి వెండియుఁ గోపంబడర
దానును దద్వక్షంబుపై వైచిన నావేటునం గవచంబు నుగ్గునూచంబయ్యె;
నంత దానవుండు ప్రతిదండంబుఁ గొని యుద్దండంబుగాఁ గేలం ద్రిప్పుచు
సింహుని వక్షస్స్థలంబున వైచిన, 192

క॥ దండము తత్పటువక్షో,మండలి సంఘృష్టిరేణు♦మయమై పడియెన్
మెండొప్ప మఱియు దనుజవ,రుండును పరశువునుఁ బరపె ♦ రోషం బడరన్. 193

వ॥ అప్పరశ్వధంబును భూతసైన్యాధిపుఁడు దండంబునం జూర్ణంబు గావించి
తూర్ణంబుగా నతని బాణాసనంబుఁ దునిమిన, 194

క॥ దానవుఁ డతికోపోజ్జ్వల,మానసుఁడై శక్తిఁ బరపె ♦ మహిమ సెలఁగన్
దానిని భూతగణాగ్రణి, మానితచక్రమునఁ దునిమె ♦ మగఁటిమి దనరన్.

వ॥ అంత దానవుండు ఖండితం బగు శక్తిం గని ప్రచండకోపంబున మండుచు, దోర్దం
డంబున వేఱొండు దండంబునుం గొని దండధరుని పగిది నుద్దండంబుగా భూత
సేనావిభుం జెండిన, నతండు రుధిరంబు దొఱఁగ నిమిషమాత్రం బూరకుండి
వెండియు నరుదెంచి కినుక జనింప రెండుచేతుల దండంబులఁ గీలించి దశ
ముఖు నురంబుఁ జిదిపె; నంతయు, 196

గీ॥ అద్దురాత్ముఁ డప్పు ♦ డాననంబున రక్త,ధార లొలుక ధరణి♦ధరమువోలె
ధరణిఁగూలె నిర్గ♦తప్రాణుఁడై యంత, నసురులెల్ల గదిసి ♦ రతనిమీఁద. 197

వ॥ ఇట్లు రక్కసులు పెక్కండ్రొక్క మొగి నమ్మహావీరుం డగు సింహునిపయిం
గవియునెడ మహాబలుండును, శ్రీమంతుండును నగు కనకనాభుం డనుకవరుండు
లక్షవీరులలో నుండి వెడసొచ్చి కనకపుంఖంబు లగు నిశితసాయకనికరంబులఁ
గవికరంబెడల నొడలఁ బఱపినం గని కరంబు భయంపడి కంపితాంగు లగుచు నసు
రులు నలుదెసలకుం బరచి; రంత, 198

ఉ॥ దానవసైన్యనాయకుఁ డు♦దారబలాఢ్యుఁడు దుర్ముఖుండు, కో
పానలభాసమానుఁడయి ♦ యద్దనుజవ్రజమెల్లఁ ద్రిప్పిఁ గ
ర్ణానకదంబు లొప్ప శిత♦సాయకము ల్గురిసె న్రిశోర్వ నెం
తేని భుజాపరాక్రమ వి♦నిర్జితభాస్కరకోటితేజుఁడై. 199

వ॥ అత్తఱి భూతంబులు మొత్తంబులై మహారవంబు లొనర్చుచు భూధరభూరుహా
శిలాప్రకరంబు లద్దురాత్మునిపయిం గురిసిన, నద్దుర్ముఖుండు క్రోధారుణముఖుం
డగుచు శతధాగళితగాత్రుండై రణావంచకుండు గావున భూతసైన్యంబును

మాయఁగప్పె; నప్పు డప్పాపాత్ముని మాయం దెలిసి వీరమార్తాండుఁ డరుదెంచి జ్ఞానాస్త్రంబు సంధించె. 200

సీ॥ అంతదానవవిభుఁడు మా♦యనుదొలంగి, యలుకఁ బోడమంగ నొక్కఁడ♦ యాజిలోన
నిలిచి బాణసహస్రంబు♦నిష్ఠురముగఁ, బరపె నవ్వీరుపై భుజా♦ప్రౌఢిమెరయ. 201
గీ॥ వీరమార్తాండుఁడు సహస్ర♦విశిఖములను, నవియుఁదునుమాడి సప్తశ♦తాస్త్రములను
వానిధనువును ఖండించి ♦ వాడిములికిఁ, గంచుకంబును గడు వ్రక్క♦లించిమించి.

వ॥ మఱియు నిశితవిశిఖంబుల నతని గాత్రంబు నొప్పించిన నద్దానవుండు రక్తసిక్తాంగుఁ డగుచు నొల్లఁబోయి యొక్కింతసేపు మూర్ఛాక్రాంతుఁడై మఱలఁదెప్పిరిలి యమ్మహామహునితోడఁ గయ్యంబున కియ్యకొనక చయ్యన మాయ నదృశ్యుండై పలాయనంబు నొందె; నట్లగుటం గనుఁగొని దనుజసైనికులందఱు యథాయథంబుగా బారుటం జూచి భూతంబులు విజయసమేతంబులై పరాజితులతోడ సమరంబు సేయఁ దగ దని సింహనాదంబు లొనర్చుచు మఱలె; నప్పుడు. 203

క॥ దనుజుల పలాయనంబుం, గని సింహముఖుండు వేగ ♦ కడురోషమునన్
జనుదెంచి భయదగర్జా,ధ్వను లడరఁగ సమరమునకు ♦ దారుణపటిమన్. 204

వ॥ ఇట్లరుదెంచు పర్వతోపమానకాయుండును, మహాభీముండును, సింహనాదముఖరితదిఙ్ముఖుండును నగు సింహముఖుం గని భూతవ్రాతంబు లుత్తుంగంబు లగు మహీధర తరుషండంబులు గురిసిన, నద్దానవుని కరాస్ఫాలనంబునం గంపితంబులై తరుగిరులు గొన్ని చూర్ణంబులై యెగసి తారాగ్రహమార్గంబుఁ గప్పెఁ; గొన్ని చిద్రివలై నేలంబడిన నచట సింహవ్యాఘ్రాది మృగంబులు బెదరి నలుదెసలం బరచె; నంత, 205

శా॥ భూతవ్రాతము భూరిభూరుహనగం♦బుల్ నింపఁగాఁ జూచి సం
జాతక్రోధత తేరు డిగ్గి స్థిరుఁడై ♦ చండప్రతాపంబునన్
దైతేయాధిపుఁ డమ్మహీధరము లు♦ద్యత్సాలజాలంబులన్
జేతంబట్టి జవోన్నతిం బఱపె నా♦జిం గొన్ని భూతాళిపై. 206

—* సింహముఖుండు భూతసేనల చిత్రగతుల వధించుట *—

వ॥ మఱియుఁ బ్రచండరోషంబున నన్నిశాచరుండు భూతంబులం గొన్నింటిని గేలంగీలించి నేలంగొట్టి కొన్నింటిని సూర్యరథంబునఁ బర్వతసముద్రద్వీపంబులం గొన్నింటినిం బడవైచియు, వెండియుఁ జలంబు రెట్టింపఁ గొన్నింటిని ముష్టిప్రహారంబులం బొడిచియుఁ, గొన్నింటిని వ్రయ్యలుగాఁ పించియు, బ్రహ్మాండకటాహంబు దాటం గొన్నింటిని నెగయ నేసియుఁ, గొన్నింటినిం బిరబిరం ద్రిప్పి దెప్పరంబుగా మోదియు, బ్రహ్మవిష్ణులోకంబుల దాఁటఁగఁ గొన్నింటిని వడింజిమ్మియుఁ, గొన్నింటి నిందాద్యష్టదిక్పాలకులసదనంబులం బడఁ గెడపియుఁ, బడబానలం

బునం గొన్నింటెనిం గూలంద్రొచియుఁ, గొన్నింటినిఁ బాతాళంబున నణంచియు, గొన్నింటినిం దునిమియుఁ, గొన్నింటి భూతలంబున నెఱపియు నమ్మహాబలుండు భూతవ్రాతంబుల సకలదిశలు సర్వభువనంబులు నించి మించినరోషంబునం జరణ తలంబున మెదిపియుఁ జిదిపియు, వేచియు, బ్రేచియు, శిరంబులఁ ద్రెంచియు, రూక్షేక్షణంబుల నవలోకించియు, హుంకారముల భర్జించియుఁ, గరతలంబుల నలినలి గావించియుఁ, గోపంబునం గరగర నమలియు, మగుడ నద్దురాత్ముండు పరశుపట్టిసముసలముద్గరకరవాలశూలాద్యాయుధంబులఁ జక్కడంచియు, నుక్కుమిగులం గులాచలంబులుం బ్రయోగించి నుగ్గునూచంబులుసేసియు నిట్లు ననేకభంగుల సంగరాంగణంబున భూతములన్నింటెనిం బరిమార్చె. 207

క॥ అపుడు హరిబ్రహ్మాదులు, విపులభయభ్రాంతులగుచు ♦ వేగమ చని రా
జిపలాయనంబుఁ బొందుచు, నపరిమితానందులైరి ♦ యసురులుఁ బేర్మిన్. 208

వ॥ సింహవక్త్రుం డంత మఱల నతిసుందరరథారూఢుం డయ్యె; నయ్యెడ నగ్నికోపుం డను భూతేశ్వరుండు చనుదెంచి కోపాటోపంబున నిజపరాక్రమంబుఁ బ్రకాశించుచు మహాభీలంబును, నతిదృఢంబును నగు శూలంబు సురవిరోధిపయిఁ బరపిన నదియు నతని వక్షంబునం బడి భగ్నంబయ్యె నయ్యవసరంబున, 209

ఆ॥ మఱియు భూతవరుఁడు ♦ మది రోష మొదవంగ, సింహాద మెలమి ♦ జేసి కేల
దండ మొకటి ద్రిప్పి ♦ తత్సారథిని జెండి; దండిపురికి ననిచెఁ ♦ దత్క్షణంబ. 210

వ॥ అదియుంగని సింహవక్త్రుండు నిజభుజాదండమండితం బగు దండంబునం బరాక్రమోద్దీపుం డగు నగ్నికోపునిం జదిపిన నతండు మూర్ఛాగతుం డయ్యె;నంత,

గీ॥ దానవేంద్రుండుమగుడర♦థంబునందు, వేఱొకనిసూతునియమించి ♦ విక్రమమున
భూతనాథసుమాలిని♦బోరఁగదియ, నసురపై నేసె నతఁడు మ♦హానగంబు. 212

వ॥ అప్పర్వతం బఖర్వఘూర్వహుం డగు నమ్మహాసురుండు బాలుండు కందుకంబు వోలెఁ గేలం గీలించి మగుడ సుమాలివక్షంబునం బరపినఁ దత్పతనంబున నతండించుకసేపు మోహపరవశుండై పడియె. 213

ఆ॥ ఇట్లు పడిన నతని♦ నీక్షించి దండియు, వజ్రకలితమైన ♦ వానియురము
దండమునను మోదెఁ ♦ దద్ఘట్టనంబున, నదియుఁ జూర్ణమయ్యె ♦ నాక్షణంబ.

వ॥ మఱియుఁ గోపంబుగదుర భూతసేనావిభుం డగు దండి మహాసింహంబు వేదండ తుండంబుం జెండుపోల్కి బ్రతాపోద్దీపితుం డగు నద్దైత్యనాథునికరంబులఁ జెండిన నమ్మహాదనుజుం డలిగి పాదంబునం దన్ని యతని నేలఁ బడవైచి నభోమండలంబున కెగయజిమ్మిన, 215

క॥ దివినుండి దుమికి దివిజుఁడు, జవమొప్పఁగ దైత్యబాహు♦శాఖలమీఁదన్
పవఁగవరేణ్యమబోలెను, వివిధగతిం గంతులిడియె ♦ వేమరు బల్మిన్. 216

గీ॥ మఱియు లతలనుఁ ద్రిమ్మరు ♦ మధుపమట్లు, నంనమండలిఁజరియించు ♦ నలనిదాన
వృందు మక్షికను నరుఁడు ♦ వోలె గేలఁ, బట్టి నలుఘుచు దర్పునఁ ♦ బారవైచె. 217

వ॥ ఇట్లువైచిన భూతేశుండు మూర్ఛాగతుం డయ్యె నంత, 218

క॥ సేనాపతు లివ్విధమున, దానవుచే విజితులైన ♦ దక్షిణమే య
ఖ్యానుతశౌర్యులు వీరులు, మానుగఁ జనుదెంచి సమర ♦ మండలి కెలమిన్.

ఆ॥ నిశితసాయకములు ♦ నిగుడింప దనుజుపై, నవియుఁ బుష్పవృష్టి ♦ యయ్యెనలని
కపుడు దైత్యనాథుఁ ♦ డరదంబు దిగి వేగ, సింహనాదమెలమిఁ ♦ జేసి కినుక. 220

క॥ కేసరివోలె గజంబుల, భాసురశౌర్యమునఁ గేల ♦ బరిపంథుల నెం
తే సమరమున నోడిసికొని, చేసెఁ బరస్పరహతుల వి ♦ శీర్ణాంగులుగన్. 221

వ॥ మఱియు రథంబులతోడనఁ గొందఱు వీరులఁ బాదఘాతంబుల నింగి కెగయఁ దన్ని నిహతులం జేసె; నిట్లు బహుప్రకారంబుల వీరవరుల నేపణంచినం గనుంగొని భూతంబులు భీతంబు లగుచుఁ బరిభూతంబులై మృగంబులపగిది దిగంతంబులకుం బాఱె; నంతయు, 222

శా॥ వీరాధ్యక్షుఁడు వీరబాహుఁ డది తా ♦ వీక్షించి కోపంబునన్
నారాచంబుల నారిఁగూర్చి పఱచెన్ ♦ నానారిపుశ్రేణిపై
బోరన్ గ్రీష్మఘనాఘనంబు సలిలం ♦ బున్ నించుచందంబు దే
వారుల్ ధారుణి గూలి రత్తఱి సమ ♦ స్తానీకసంయుక్తులై. 223

క॥ భూరికబంధంబులు నృ, కూర్పరముల నటించి మించె ♦ ఘోరపిశాచో
ఘారవములు మఱికంకము, లారూఢిఁ బలాభిలాష ♦ మడర భ్రమించెన్. 224

వ॥ అవియుం గని సింహవదనునితనూజులు నూర్వురమర్షంబున శరవర్షంబులు గురిసిన వీరబాహుం డలిగి సింహనాదం బొనర్చుచు ననేకసాయకంబులు వారిపైఁ బఱచె. 225

గీ॥ సింహవక్త్రసుతులు ♦ శితశరంబు లనేక, కోటిసంఖ్య లెలమి ♦ గురిసి రాజి
తావదంబకముల ♦ తచ్ఛరంబులు విడ్వ, నరదములుతు దునిమి ♦ యార్చెనతఁడు.

వ॥ అంత దనుజసేనలం గల బలుమగలు పలువురుం గూడికొని యితనితోడ ధనుర్యుద్ధంబు సేయ మనబలంబుల నెవ్వండు సాలండని యాలోచించి ఖడ్గఖేటకంబుల ధరించి మెరవళ్లుఁ జూపుచు నొక్కపెట్టన నవ్వీరాగ్రణిఁజుట్టుకొని పోరి; రయ్యెడ,

మ॥ ఘనరోషంబున వీరబాహుఁడు మహో ♦ గ్రంబైన ఖడ్గంబు గో
ఖ్ఖున సంధించి రణాంగణంబునకు వి ♦ స్ఫూర్జద్భుజాపోఢి మా
ర్కొనిరాఁ గన్గొని సింహవక్త్రసుతులుం ♦ గోపంబు దీపింప నా
తనిఖడ్గంబున నొంపఁజాలమి సము ♦ ద్యత్ప్రౌఢిఁ దా మందఱున్. 228

వ॥ అతనిపైఁ బడి సంహరింపఁ దలంచు నంతలోన నవ్వీరబాహుం డొక్క నిశితకర

వాలంబున నప్పాపాత్ము లగు సింహాస్యతనయుల నూర్వురం దునిమి వైచి శీఘ్రంబ పరమమంగళం బగు రథం బధిరోహించిన నప్పుడు సురవరులు విరులవాన గురిసి రెంతయు సంతసంబున, 229

ఉ॥ అంతట సింహవక్త్రుఁ డది ♦ యారసి పుత్త్రవియోగ శోక మ
త్యంతము దుర్నివారమయి ♦ యక్కట వీఁ డొకరుండ నిర్దయ
స్వాంతత వీరినందఱను ♦ సంహృతిఁ జేసె నటంచు సిగ్గుచే
నెంతయుఁ జింతనొంది మది ♦ నేపెసఁగంగ మహాగ్రహంబునన్. 230

వ॥ ధైర్యధౌరేయుండు గావున విక్రమంబు నెక్కొలుపుచు, సకలభూతంబుల నిమ్మహామహునితోడంగూడ దిగమ్రింగెద; నిఖిలలోకంబు లణంచెద; నట్లు కాని నాకోపం బుపశాంతంబు గా దని తలపోసి రథారూఢుండై వీరబాహుం గదిసిన. 231

—* వీరబాహుఁడు సింహవక్త్రు లెక్కఁగొనక ధనుర్యుద్ధము సేయుట *—

గీ॥ వీరబాహుఁడపుడు ♦ వేగంబ యెదిరించె, బాహుశౌర్యమెసఁగ ♦ బ్రధనమునకు
నంత నతని జూచి ♦ యాత్మలో నత్యంత,దర్పమడరఁ బలికె ♦ దానవుండు. 232

క॥ ఏరా యెవ్వఁడ వీవు కు,మారుఁడవో లక్షవీర♦మండలిలోనన్
వీరుఁడవో గాకను నవ,వీరులలో వాఁడవో భు♦విన్ దూతవొకో. 233

వ॥ సత్యంబుగా నా కెఱింగింపు మనవుండు వీరబాహుం డిట్లనియె. 234

మ॥ వినుమో దానవ! దేవదేవుఁడు మహా♦వీరుండు నా కార్తికే
యునకున్ దాసుఁడ దూతభావమున ము♦న్నుద్యద్గతిన్ వచ్చి దై
త్యనికాయంబుఁ గలంచు టీ వెఱుఁగవే ♦ తా వీరబాహుండు సం
జ్ఞను నే నెవ్వఁడనైన నే మిపుడు పృ♦చ్ఛన్ జేయ నీ కేటికిన్? 235

వ॥ అని పల్కిన వీరబాహునకు సింహవక్త్రుం డిట్లనియె. 236

మ॥ కరమున్ దుర్బలులైన దానవుల సం♦గ్రామక్షితిన్ గూల్చుటన్
వరశౌర్యం బగు నొక్కొ నీకు నరయన్ ♦ మత్పుత్త్రులన్ బాలురన్
ధరఁ ద్రెళ్ళించుట దొడ్డపౌరుషమొకో ♦ దర్పింపఁగా నేల సం
గరమందున్ నిలు ని న్వధించి ముదము ♦ న్గావింతుఁ గంకాళికిన్. 237

వ॥ వినుమింతమాత్రంబు కాదు; నిన్నుఁ బరిమార్చు నెడ, నెడసొచ్చి భువన్నాథుం డగు గుహుండు భూతసేనాసమేతుండై దేవగణంబులఁ గూడుకొని వీరవరుల తోడ నరుదెంచె నేనియు సంగరాంగణంబునం బరిమార్చెద నని సాహంకారుండై పలుకు నతనివచనంబులు శ్రోత్రపుటంబులకు నతికటువు లగుట నించుకించుక విని మనంబునం గనలుచు నేత్రంబుల నుగ్రం బగు కోపరసంబుఁ గ్రక్కుచు నుక్కసంగ వీరబాహుండు నిశితంబు లగు దశవిశిఖంబులు గైకొని సింహాముఖుని

కఠినం బగు నురంబునఁ జొనిపిన నవియు భగ్నంబులై పడియెఁ; నంత, 238

క॥ దండముఁ గొని దానవుఁ డుద్దండత నవ్వీరుమీఁద ♦ దద్దయు వైవన్
గాండంబుల నాల్గిఁట నది, ఖండించె సురేంద్రుఁ డలుఁక ♦ గడలుకొనంగన్.

వ॥ మఱియు శరసహస్రంబు లసురశిరంబులఁ జొనిపిన నవియుం బొడియై నేలం
బడియె నంత, 240

క॥ దనుజపతి మఱియు శూలము, గొని భీకరపటిమ వైవఁ ♦ గొబ్బున నదియున్
దునుముటకు వీరవర్యుఁడు, కనదస్త్రసహస్రములును ♦ గడువడి గురిసెన్. 241

క॥ శూలం బది తత్సాయక,జాలము ఖండించి యెదుటఁ ♦ జయ్యన రా, నా
భీలత వీరుఁడు మఱి శర,పాళిసహస్రంబు గురిసెఁ ♦ బటిమ నెసంగన్. 242

వ॥ అదియును శరసహస్రంబులఁ బ్రతిహతంబు గావించి శూలంబు సత్వరంబుగా
నవ్వీరుం గదిసిన నతండు ససంభ్రముం డగుచుఁ గరవాలంబుఁ గొని తచ్ఛూలంబుఁ
దునియలుగాఁ జేసె నప్పుడు వేల్పులు నవ్వీరబాహుపరాక్రమంబు నగ్గింపుచు
సంతసించిరి. 243

మ॥ మఱియున్ రోషణభీషణుం డగుచు శుం♦భత్ప్రౌఢి నవ్వీరుఁ డ
త్తరి సంధించె మహోగ్రపాశుపతమున్ ♦ దైత్యేంద్రుఁ డాతండు నే
డ్తెర తద్బాణముఁ బూని యేసె నపు డెం♦తే నవ్వియున్ రెండు డ
గ్గరి యన్యోన్యరణంబు సేసి మగుడెన్ ♦ గౌర్యంబులున్ వీడుచున్. 244

వ॥ వీరబాహుం డద్దైత్యుపరాక్రమంబునకు మనంబున నాశ్చర్యంబు నొందుచు
గుహుండుఁ దక్క నా కితని జయింప నశక్యం బితని సేనల నేన సంహరించెద నని
కోపోజ్జ్వలితుండై మహాసాహసంబున, 245

క॥ కదనంబునఁ దత్సుతుని, బదునాలుఁగు విశిఖములను ♦ బడవైవ భుజా
మదమున నది గని దైత్యుఁడు, గదఁగొని నవ్వీరు నేసెఁ ♦ గడుకోపమునన్. 246

వ॥ ఇట్లు పరపిన నదియు వీరవరుని శరీరంబునం బడి సహస్రధా భగ్నంబు నొందె;
నంత నవ్వీరుండు శరసహస్రంబున నతనిరథంబుఁ దునిమి యార్చి పేర్చిన, 247

క॥ భూతంబులెల్ల శైల,వ్రాతంబులు వృక్షతతులు ♦ బ్రస్తరములుఁ బ్ర
ఖ్యాతబలంబులు దనరఁగ, దైతేయవరేణ్యుమీఁద ♦ దద్దయుఁ గురిసెన్. 248

వ॥ అంత సింహముఖుండు కోపోద్దీపితుండై వేఱొక్క రథం బధిరోహించి ధనుస్స
హస్రంబునుం గొని భయదంబుగ మౌర్వీనినదంబుఁ జేయుచు, బహుకోట్లశిలీ
ముఖంబులు కోలాహలంబు లొనర్చుచు భూతవ్రాతంబులపై నమర్షంబున
వర్షించి మించె. 249

గీ॥ తచ్ఛరాహతి మడిసి భూ♦తవ్రజంబు, శైలవిపినసరిద్ద్వీప♦సాగరముల
భానుమండలదిఙ్నభో♦భాగములను, బడిగెను నీరంధ్రముగ మహా♦ప్రళయమట్లు.

వ॥ మఱియు జ్యోతిశ్చక్రంబును, పాతాళంబును, లోకాలోకంబును, బ్రహ్మా
డంబులు నిండె; నయ్యవసరంబున జగత్త్రయంబునందు నతని బాణంబులు బడ
ప్రదేశంబు లేదయ్యె నెందు. 25

గీ॥ వీరబాహుండు నతులితవిక్రమమున, నిశితపటుసాయకంబు లనేకగతులఁ
గురిసి దురమున నత్యుగ్రకోప మడరఁ, దద్భటావళినెల్లను ధరణిఁగూల్చె. 252

క॥ ఎందెందు దైత్యసాయక, బృందం బరుదెంచు నధిక వేగంబున, నం
దందు నపుడు వీరుఁడు శర,సందోహముఁ బరపెనదియు సారెకు దునిమెన్. 253

వ॥ ఇట్లు మహాసాహసంబు సూపు నవ్వీరబాహుధనుర్విద్యాకౌశలముఁ గని వియ
చ్చరు లచ్చెరు వందిరి. 254

గీ॥ అంత సింహవక్త్రుఁ డధికరోషంబునఁ, బలికె వీరవరుని బరుషఫణితి
శ్రితికటూక్తు లొప్ప నతఁడును గర్జించె, దనుజవిభుని సరకుఁ గొనక మదిని.

వ॥ అంత దనుజవల్లభుండు సింహనాదంబు లొనర్చుచు దశసహస్రవిశిఖంబులు మహా
ఘోరంబుగా వీరబాహునిపైఁ గురిసిన నతండును దశలక్షశరంబుల నవియన్నియుం
దునుమాడి కోలాహలంబు లడర మఱియు, బాణసహస్రంబుల సంధించి గ్రీష్మ
కాలఘనాఘనంబు చందంబున నద్దురాత్మునిపై వర్షించె; నాసమయంబున, 256

క॥ అది గని దనుజుఁడు రోషముఁ, గదురఁగ దశలక్ష విశిఖకాండంబులచే
విదళించె నవియు మఱియును, బ్రిదరంబు లనేకకోట్లు పఱపె వీరుపై. 257

వ॥ అంత వీరవరుండు తద్విముక్తంబులగు సహస్రకోటిసంఖ్యాకంబులైన శిలీము
ఖంబు లాక్షణంబ తునిమివైచె; నంత సంచలితహృదయుండై దైత్యుండు ద్వి
సహస్రశరముల వీరబాహుని దృఢతరం బగు చాపంబుఁ దునిమినఁ గోపంబున,

క॥ వీరుండొండొక చాపము, ధీరతఁ గొనునంతలోనఁ దీక్ష్ణాంబకముల్
వారక యనేకకోటులు, ఘోరంబుగఁ బఱపె దనుజకుంజరుఁ డలుకన్. 259

వ॥ తద్బాణఘాతంబుల రక్తసిక్తాంగుఁడయ్యును బీరంబు సెడక వీరబాహుండు
శరాసనంబున గొనయం బెక్కించి దుర్వారంబుగా శతసహస్రసంఖ్యాక
నారాచంబులు నిశాచరుపైఁ గురిసిన, 260

క॥ అసురేంద్రుఁడు కోలాహల, మెసఁగఁ దదస్త్రములు రోషణేక్షణుఁ డగుచున్
వెసఁ దునిమి లక్షశరముల, దెస లదురఁగ మఱియుఁ బఱపెఁ దీవ్రశరంబుల్. 261

వ॥ అంత మహాబలుం డగు వీరబాహుం డవియన్నియు ఖండించి శస్త్రసహస్రంబుల
నత్యున్నతంబును, నతిసుందరంబు నగు నతనియరదంబు భగ్నంబు జేసిన, 262

॥ అంతన్వేఱొక తేరుపై నిలిచి సింహాస్యుండు భూభాగ మ
త్యంతంబున్ జలియింప వేగముగ నుద్యత్ప్రౌఢిమం దోలె దు

ద్భ్రాంతస్థైర్యుఁడు వీరబాహుఁ డురుశ♦స్త్రశ్రేణి ఖండించె నా
శాంతంబుల్ వణఁకన్ శరాసనసహ♦స్రంబుల్ దదీయుం బొరిన్. 263

వ. అప్పుడు సకలభూతంబులు కుతూహలసమేతంబులై కోలాహలంబు లొనర్చె.

—* సింహవక్త్రుఁడు వీరబాహ్వాదుల యుదయాద్రిని బడద్రోయుట *—

మ. అది వీక్షించి దురాత్ముఁ డద్దనుజుఁ డు♦ద్యత్క్రోధుఁడై భూతలం
బదరన్ భ్రూకుటి బెట్టి ఘోరమగు మా♦యాపాశముంబూని య
య్యుదయాద్రిన్ రిపుకోటి నెల్లఁ బతనం♦ బొందింప మంత్రించిచి యే
పాదవన్ దక్షిణమంద వైచె సమర♦ప్రోద్యన్మహాశౌర్యుఁడై. 265

వ. అదియు నత్యంతఘోరంబును నతిగాఢతమోవృతంబును, ననవదధికారవంబును, నతులవేగంబును నఖిలరిపుభయంకరంబును నగుచు చనుదెంచి, దేవదూతలు విలోకించునంతలోన నవ్వీరబాహుప్రముఖు లగు సకలసేనాపతుల బంధించి పూర్వాచలంబునఁ బడఁద్రోచె. 266

గీ. అంత సింహాస్యుఁ డత్యంత♦హర్షమొదవ, నతులకోలాహలధ్వను♦లమరఁ జేసి
భండనక్షోణి వెడలియ♦ర్భకుఁడు గుహుఁడ, తం డెచటనుండు ననుచుదూ♦తలనునడిగె.

వ. అప్పుడు సింహవక్త్రునకు దూత లిట్లనిరి. 268

మ. అనఘప్రౌఢిమ హేమకూటనగరం♦బందున్ షడాస్యుండు పా
వనచర్యుండు మహాబలుం డెపుడు దా♦వర్తించు సాహస్రివా
హినులన్ భూతగణంబుఁ గొల్వ నునుఁడున్ ♦ హీనాత్ముఁ డాదైత్యుఁడు
న్వని వానిం బరిమార్చి వత్తు ననుచున్ ♦ వే పోయె నవ్వేటికిన్. 269

వ. అయ్యవసరంబున నిఖిలదనుజబలంబు లతనివెంబడిం జనియె; నదియుం గని పవమందు శరవణోద్భవున కిట్లనియె. 270

గీ. వీరబాహుముఖులు ♦ వీరులందఱు నేఁడు, భండనమున బాహు♦పటిమ దొలఁగి
ప్రాబ్జ్నగంబునందుఁ ♦ బడిరి మాయాపాశ, బద్ధులగుచు నింకఁ♦బలుకు లేమి?

క. దానవవిభుఁ డిదె నీపై, సేనాన్వితుఁడగుచు వచ్చె ♦ శీఘ్రమ యనుఁడున్
సేనాని పవనువచనము, వీనులవిని చటులరోష♦విస్ఫురణమెయిన్. 272

వ. అపుడు సింహాసనంబు డిగ్గి దానవుం డెందున్నవాఁ డని యుద్ధసన్నద్ధుం డగుచుఁ బద్మభవానీతంబులైన మణిపాదుకలు మెట్టి కక్ష్యాంతరంబులుఁ గడచి నిజమందిరద్వారపురోభాగంబున సమీరప్రేరితం బగు మహోన్నతస్యందనం బధిరోహించి, 273

సీ. విధికైటభారులు ♦ విరులసేసలుజల్లు, సురరాజు ధవళచా♦మరము వీవ
చంద్రార్కు లిరువంక ♦ ఛత్రముల్ ధరియింప, ననలుండు కరదీపి♦కను వహింప

దండి ఖడ్గముఁ బట్టి ♦ దండను చెలువొంద, నసురవల్లభుఁడు కా♦హళము నూఁద
వరుణుండు కాళాంజి ♦ వల నొప్పఁబూనంగ, ధనదుండు వీటికా♦ధరుఁడు గాఁగ
శూలమీశానుఁడుధరించి♦మ్రోలనడువ, నమరులొగినఖిలోపచా♦రములొనర్ప
భాసురంబుగ దివ్యవై♦భవముదోఁప, వెడలె సేనాని శాత్రవ♦విజయయాత్ర.

మ॥ చెలఁగె న్వాద్యరవంబులెల్లెడల భా♦సిల్లెన్ ధ్వజౌఘంబులున్
వెలసెన్ మానిగణంబు సంస్తవములున్ ♦ విద్యాధరు ల్వాడి ర
త్యలఘుప్రౌఢిమ వందిపంక్తి నిజశౌ♦ర్యౌదార్యగాంభీర్య కా
శలము ల్వీనుల విందుగాఁ బొగడె ను♦త్సాహంబు రెట్టింపఁగన్. 275

గీ॥ నారదాదులు వేడ్క గా♦నము లొనర్ప, నలర ధ్వజములఁ బట్టిరి ♦ యక్షవరులు
భూతజాలంబు లాయుధ♦ములును గేలఁ, ద్రిప్ప చెల్లెడవచ్చి రు♦ద్వృత్తిమెఱయ

మ॥ అదె వచ్చెన్ రిపురాణ్మదద్విపఘటో♦ద్యద్గర్వసర్వంకషో
న్మదకంఠీరవ మద్రిరాడ్గృహితృశుం♦భచ్ఛుక్తిముక్తాఫలం
బది యేతెంచె నటంచు నింగిని సుప♦ర్వానీకముల్ జూచి స
మ్మదమున్ స్మేరఁగఁ బుష్పవృష్టిఁ గురిసెన్ ♦ బల్మారు నద్దేవుపైన్. 277

వ॥ ఇవ్విధంబున నఖిలజగజ్జేగీయమానుండు నఖిలేశ్వరుండు, నశేషభువన సృష్టిస్థితి
సంహారకారకుండు, ననంతకళ్యాణగుణాభిరాముండు, ననవధికసంపత్కరుండు,
నమరబృందసంరక్షకుండు, నసురకుల శిక్షకుండు, నణిమాద్యైశ్వర్యోపేతుండు,
నఖిలస్వతంత్రుండు, ననుపమశక్త్యాద్యాయుధపరిశస్తహస్తుండు, నద్రికోదండ
సమానుండు, నంబికాసూనుండు, సుకుమారుండు నగు నక్కుమారుండు మహా
బలు లగు వీరులతోడ నతివైభవధురంధరుండై పటహాదివాద్యరవంబుల నధఃక
రించి మనోహరంబులగుచు, జగత్త్రయంబు నిండిన సకలజనకలకలధ్వనుల
వినుచు సంగ్రామరంగంబు సేరె నపుడు, 278

క॥ హరిచతురాస్యపురోగమ, సురలన్ దూరమున నునిచి ♦ సుబ్రహ్మణ్యుం
డురుశౌర్యనిధులు వీరులు, పరిసరమున గొలువనొక్క ♦ పజ్జ వసించెన్. 279

—* ఎదిరించిన కుమారసేనల సింహవక్త్రుఁడు మ్రింగుట *—

వ॥ అయ్యవసరంబున భూతంబులు బలపరాక్రమోపేతంబులై మహీరుహోర్వీధరో
పలంబుల గురియుచు నసురసైనికులతోడ దురం బొనర్చిరి. 280

గీ॥ దనుజు లవ్వేళ భూతసం♦తతులచేత, భంగమొందిరి సంగర♦రంగమందు
నదియుఁగనుఁగొనిసింహాస్యుఁ♦డాగ్రహమున, ఘోరవిగ్రహుఁడగుచును భూరిమహిమ.

క॥ అనికిఁ బరతెంచువానిం, గనుఁగొని భూతంబులెల్లఁ ♦ గడురోషమునన్
ఘనశైలభూజశిలలున్, గొని దానవుమీఁదఁ బఱపెఁ ♦ గూడి యొకమొగిన్.

మ॥ అసదృక్ప్రౌఢిమభూతసంఘముల సిం♦హాస్యుండు రోషంబునన్
ద్విసహస్రోజ్జ్వలబాహుదండముల నెం♦తే పట్టి యొక్కుమ్మడిన్
వెస నించెన్ వదనంబులుం దెరచి యా♦భీలంబుగాఁ గుక్షిలో
దెసలున్ ఘూర్ణిల హుంకృతియార్భటులు ను♦ద్వేలంబు గావింపుచున్. 283

వ॥ అయ్యవసరంబున భూతంబులు బలపరాక్రమోపేతంబులై తదీయనాసాపుటంబులనుండియుఁ, గర్ణరంధ్రంబులనుండియు గొన్ని వెడలి దిగంతంబులకుం బరచెఁ; గొన్ని వెలువడ నలవిగాక యుదరంబుననయుండెఁ; గొన్ని మహాసాహసంబున నిజాయుధంబుల నతనియుదరంబు భేదింపఁ బూనియుండెఁ; నిట్లు దురితాత్ముం డగు దానవుండు సహస్రవాహినీసంఖ్యాకంబు లగు భూతంబులం గబళించి, మఱియు వీరులను సేనాపతులను గ్రమంబునం గ్రసించెఁ; నంత గుహుం డొక్కరుండ నిలిచి తత్సమస్తం బాశ్చర్యంబుగా వీక్షింపుచుండెఁ; నట్టియెడ; 284

క॥ ఆవృత్తాంతముఁ దెలుపుచు, వేవే చని దూత లపుడు ♦ విబుధౌఘవనీ
దావానలనిభశౌర్యవి,భావహుఁ డగు శూరుతోడఁ ♦ బలికిరి వరుసన్. 285

క॥ నీ యనుజన్ముఁడు వీరని,కాయంబును వీరబాహు ♦ ఘన బలపటిమన్
మాయాపాశనిబద్ధులఁ, జేయుచు భూతముల మ్రింగె ♦ జితరిపువీరా! 286

వ॥ అనిన విని శూరపద్ముం డత్యంతసంతోషభరితాంతరంగుం డగుచు, నద్దూతలకు దివ్యభూషణాంబరములు బహుమతి నొసంగి సహోదరునికడ కనేకదానవులం బనిచి తానును సింహాసనంబు డిగ్గి, సకలశత్రుభక్షకుం డగు నిజానుజుంగనుంగొను నుత్సాహంబున సముత్తుంగం బగు గోపురశృంగం బెక్కి రణాంగణంబున నొంటి నిలిచియున్న గుహుని జూచుచు, భీమరూపుండును మహాకాయుండును నగు సింహవక్త్రునిం జూచి యెడతెగని ప్రమోదంబున వారలపోరు జూచువాఁడై యుండు వసించె నని సూతుండు శౌనకాది మహామునులకుఁ దెలిపె. 287

శా॥ క్రీడాశైంబరచారుహస్తప్రణమ♦ద్గీర్వాణమౌళిప్రభా
భ్రాడంఘ్రిద్వయ యోగిపుంగవమనః♦పద్మస్ఫురద్భంభరా
క్ష్వేడాహారవినోదమోదిత జగ♦త్కీర్తిప్రభావోదయా
చూడాకల్పితచంద్రభూషణ జటా♦జూటస్ఫురద్యోధునీ. 288

క॥ లింగత్మోపాలక తన,యాంగణసురభూజ శైల♦జాలింగన హా
రాంగదవలయాకాలభు,జంగ! యనంగావలేప♦సంతమసరవీ! 289

మయూరవృత్తము॥ కంజభవసేవ్యపద♦కంజయుగలీలా
రంజితనిషజ్జనని♦రంజనవిలాసా
మంజులదరస్మితస♦మంజసముఖాబ్జా
కుంజరమదాపహర♦కుంజరముఖాంకా. 290

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్రి సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధకాండము.

చతుర్థాశ్వాసము.

భైరకూరినిలయ

త్స్మైబలరిపుతనయసేవ్య ♦ చరణాబ్జ భవా

నీబంధురపరిరంభ

శ్రీబహుకుతుకాంతరంగ ♦ శ్రీశివలింగా.

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె.

గీ॥ రాక్షసేంద్రుండు గోపురాగ్రమున నిట్టు, లుండ సేనాని శీఘ్రంబ ♦ యుద్ధమునకు
వెడలె సింహాస్యు నెదిరించి ♦ విక్రమమున, సింధురముమీఁదఁ బరతెంచు ♦ సింహమట్ల

వ॥ అయ్యవసరంబున దనుజసైన్యంబు పెడబొబ్బలిడుచు గుహుని జుట్టుకొనియె.

మ॥ అసదృక్షౌర్యుఁడు కార్త్తికేయుఁ డపు డు ♦ ద్యల్లీల నద్దైత్యవీ
రసమూహంబులు పారజూచి మశక ♦ ప్రాయంబుగా నెంచుచున్
వెస సప్తోరగమట్లు చెన్నొసఁగు మౌ ♦ ర్విన్ వింట సంధించి యే
పెసఁగ న్జేసె రవం బజాండ మొగిఁ బే ♦ ర్చెత్తన్ మహోగ్రంబుగన్.

వ॥ అప్పు డమ్మహారవంబు విని దానవేంద్రుని రథతురంగంబు లధోముఖంబు నేలంగూలె నిట్లగుటం గనుంగొని సింహాముఖుండు మనమునఁ దారకసంహారకు డితం డని నిశ్చయించి యమ్మహాబలుండు గుహుని సమీపంబునకుం జని యతని గని యిట్లనియె.

క॥ భవదాగమనం బేటికిఁ, బవరంబునఁ దునుంతు నిన్నుఁ ♦ బ్రతిరోధతతిన్
ధ్రువ మిది ననుఁ జెనకఁగ నీ, కవునే నీ వచ్చు, త్రోవ ♦ నరుగుము బాలా!

వ॥ అనిన నతనివచనంబులు విని దేవసేనావిభుండు మొగంబునం జిరునగవు దొలుక వాని కిట్లనియె.

క॥ దుష్టజనుల శిక్షించుట, శిష్టుల రక్షించుటయును ♦ క్షితిమండలి మా
కిష్టం బెంతయు గానఁ బ్రస్పష్టాత్మత నరుగుదెంచి ♦ తే నిచ్చటికిన్. 9

క॥ పాపాత్ములైన మీచే, నాపన్నతఁ గాంచె మిగుల ♦ నమరగణం బో
హో! పలుమాటలి కేటికి, నేపణఁచన్ మిమ్ము వచ్చి ♦ తిచ్చటి కెలమిన్. 10

వ॥ అనిన సింహవక్త్రుఁ డిట్లనియె. 11

క॥ వీఁకన్ సర్వసుపర్వా, నీకము విడిపింప నిపుడు ♦ నీచే నగునే?
మాకు బలరహితమగుచో, నీకామితమున్ ఘటించు ♦ నిక్కం బరయన్. 12

వ॥ ఇంక బహూక్తు లేటికి; భవజ్జనకుం డేనియు సమరంబున మమ్ము జయింప నసమర్థుండు: నీవు బాలుండవు; సంగరకళాకౌశలంబుఁ జాలమింజేసి మద్భుజపరాక్రమంబు సహింపంజాల వట్లు గావున నాదు వచనంబు విని శీఘ్రం బెందేని పలాయనంబుఁ గొందు; మింతకుమున్న భవదీయు లగు వీరబాహుప్రభృతుల నుదయాచలంబున మాయాపాశబద్ధులం గావించుటయుఁ దక్కిన భూతగణంబుల గ్రసించుటయు నిఖిలసురలను గారాగృహంబున గారియం బెట్టుటయు నీ వెఱుంగవే? ఒక్కండ విప్పు డవశిష్టుండవై యున్నవాఁడవు; తాదృశంబు లగు శౌర్యధైర్యంబులుంగల నన్ను నర్భకుండగు తారకుని విధంబున మనంబునం దలంపకు 13

క॥ కొందఱు దురమున హతులై, పొందిరి యమసదన మిపుడు ♦ పోయిరి దెసలం
గొంద ఱసంఖ్యాతంబుగ, నిందుండియు నీ వెఱుంగ ♦ వే నాబలమున్? 14

క॥ బందీకృతమగు నిర్జర, బృందముఁ గల్గనైన విడుతు ♦ నే యిఁకమీఁదన్
స్కందా! భవచ్ఛౌర్యము నా, ముందర విడు మింక సమర ♦ మున నిన్నణఁతున్.

—* సింహవక్త్రుఁడు మ్రింగిన సేనల కుమారస్వామి వెలికి తీయుట *—

వ॥ అని యివ్విధంబున దురాలాపంబు లాడు నద్దురాత్మునిం గని భగవంతుం డగు బాహులేయుండు దంతప్రభాచంద్రికలు సాంద్రంబుగా వెలుంగ దరహాససుందరవదనారవిందుండై యొక్క నిశిత విశిఖంబున నతని వక్షంబును గాఁడ నేసిన రుధిరంబుతోడ నారంధ్రంబువలనఁ గొన్నిభూతంబులు వెడలి సత్వరంబుగా దిగంతంబులకుఁ బఱచె; నప్పుడు. 16

క॥ దనుజుండు రుధిరరంధ్రము, దనకరమున మూసి యుదర ♦ తలమున వెసఁ ద
క్కిన భూతంబుల సంస్తంభన మొనరింపుచుఁ బ్రచండ ♦ పటురోషమునన్.

మ॥ అతిభీమం బగు దండముం గొని సుప ♦ ర్వారాతి శైలేంద్రజా
సుతుపై నేసిన నమ్మహాబలుఁడు వి ♦ స్ఫూర్జత్ప్రతాపంబునన్
జతురస్త్రంబులుఁ గ్రూరముల్ బఱచెఁ ద ♦ చ్ఛస్త్రంబు లాదండము
ద్ధతి ఖండించి తదీయఫాలమున న ♦ త్యంతంబు నాటెన్ వెసన్. 18

దానవబల మొకింత ♦ దక్కి దైత్యేంద్రుండు, జఠరబిలముఁ గప్పు ♦ శయము విడచి
వ్యగ్రహృదయుఁడయ్యె ♦ నఖిలభూతంబులు, వేగ రంధ్ర మపుడు ♦ వెడలి చనియె.

వ॥ తదనంతరం బంతకుమున్ను సింహవక్త్రాది నిశిచరులచేత నిహతంబులైన భూత
సైన్యంబులు గుమారకృపాకటాక్షంబున సంజాతచైతన్యంబులై లేచి యెల్లె 20
డల వెల్లివిరిసె నంత.

ఆ॥ వీరబాహుముఖ్య ♦ వీరుల నందఱు, తోడితేర కరుణ♦తోడ నపుడు
పాశమోచన మగు ♦ బాణంబు బఱపెను, పార్వతీసుతుండు ♦ పటిమ మెఱయ. 21

వ॥ అదియుం జని యుదయాచలంబున మోహితాత్ములగు యోధుల సముత్పన్న
బోధులం జేసి మాయాపాశంబు నాశంబు నొందించి యాక్షణంబ వారలనెల్ల
పుష్పకంబుపోలె వహించుకొని సుఖంబునఁ దోడితెచ్చి గుహుం గానుపించి తదీ 22
యానుమతిఁ మగుడ నబ్బాణంబు దూణంబుఁ బ్రవేశించె; నంత.

తే॥ వీరబాహుండు మొదలైన ♦ వీరవరులు, పార్వతీనందనుని పాద♦పద్మములకు
భక్తిఁ బ్రణమిల్లి సంస్తుతుల్ ♦ పరఁగఁ జేసి, రార్తులను మమ్ము రక్షించి♦తనుచు మిగుల.

క॥ దనుజుఁడు పాపాత్ముఁడు మి, మ్మును మాయాపాశబంధ♦మున గాసిలఁ జే
సె నకట; యని గుహుఁ డెంతయు, ననుపమకృప వీరవరుల ♦ నాదృతిఁ జేసెన్. 25

వ॥ వెండియు స్కందునకు వార లిట్లనిరి.

క॥ ఏ మొక ప్రయాస మెఱుఁగము, స్వామీ! మీకరుణచేత ♦ సర్వాపదలున్
వేమారు దొలఁగె సకల, క్షేమాభ్యుదయంబు మాకు ♦ సిద్ధించెఁ గదున్. 26

వ॥ అని స్కందుం డానందభరితుండై మౌర్వీనాదంబుఁ జేసిన భయదం బగు నమ్మ
హాధ్వని విని సకలదానవులు మూర్ఛిల్లి తోడనం దెలిసి కడిమి మెఱయఁ బెడ
బొబ్బలిడుచు గొబ్బున సేనానిపై నుగ్రశరంబులు గురియుచుం జుట్టుముట్టిరి. 27

క॥ శరవణసంభవుఁ డెంతయు, స్ఫురితామర్షమున దైత్య♦పుంజముమీఁదన్
శరవర్షంబులు నించెను, నిరుపమబాహుప్రతాప♦నిపుణత మెఱయన్. 28

వ॥ అప్పు డయ్యమోఘశిలీముఖంబు లతితీవ్రదండఖడ్గాశిశక్తిపరశుశూలాద్యా
యుధసముత్పాదకంబులు, నాగమధర్మసంస్థాపకంబులు, నసురసంహారకంబులు,
ననిలమనోవేగంబులు, నబ్ధిశోషకంబులు, నంబుధరవిదారకంబులు, నర్కరథ
విభేదకంబులు, నపాస్తబడబానలంబులు, నజాండమేరుస్ఫోటనకరంబులు, నతి
భయదారావంబులు నగుచు దానవుల శిరంబులఁ గరంబులు నేత్రం
బులు గాత్రంబులుఁ జెక్కులుఁ బిక్కలుఁ జెక్కాడి, మదావళంబుల మద
మణఁగించి, రథంబులు శిథిలంబులు జేసి, తురంగంబుల భంగంబులొనర్చి,
బ్రహ్మాండాంతరాళంబుల నెఱపుచు, పార్థివంబగు కమలజాండంబు భేదించి రక్త
క్షోదపంకిలం బగు నాశరవణోదకంబులు సొచ్చుచు నితరాజాండంబులం బ్రవే
శించి, దేవర్షులుదక్క నందలి రక్కసులనందఱ నొక్కనిముసంబున నుక్క 29

మ॥ ఇల నాశ్చర్యము కార్తికేయుమహిమం ♦ బెన్నంగ సంగ్రామభూ
స్థలి నాతం డొకబాణముం దొడుగ ద ♦ చ్ఛస్త్రం బహో వేలు ల
క్షలు గోట్లర్బుద పద్మ శంఖము లసం ♦ ఖ్యాతంబులై మార్గమం
దలరన్ బద్మభవాండము ల్నెరసి దై ♦ త్యశ్రేణిఁ గూల్చెం గడున్. 30

వ॥ అప్పుడు హరిబ్రహ్మాదిసకలదేవతలు గంపితశరీరులు, నున్మీలితనయనులు నగుచుఁ
గృతాంజలులై దేవా! దురాత్ములగు దానవులం బరిమార్పుము; కృపాకటాక్షం
బున భవద్భక్తుల మగు మమ్ము సంరక్షింపు మని పరమమంగళుండు, నచింత్య
మహిమాధారుండు, నస్ఖలద్వైభవుండు నగు కార్తికేయుని సంస్తుతించిరి. 31

మ॥ క్షణమాత్రంబున నిట్లు దైత్యులు గుహా ♦ స్త్రవ్రాతభిన్నాంగులై
రణభూమిం బడినం గబంధములు ఘో ♦ రస్ఫూర్తి నర్తించెఁ, దో
షణముం గాంచెను మాంసలాభమున ధ్వాం ♦ క్ష శ్యేనకంకాళి, భీ
షణతన్ మ్రోసెఁ బిశాచికాకలకల ♦ స్వానంబు లెంతేనియున్. 32

క॥ శరవిద్ధుండై పూర్వము, పరితాపమునొంది మోహ ♦ పరవశుఁ డగు న
ద్దురితాత్ముఁడు సింహాస్యుఁడు, పరగ గతమోహుఁడగుచుఁ ♦ బ్రౌఢిమ మెఱయన్.

గీ॥ సమరమండలిఁ ద్రెళ్ళిన ♦ స్వభటకోటి, భూరిదోఃప్రౌఢిఁ గూడిన ♦ భూతతతిని
విక్రమాఢ్యతఁ జెలువొంద ♦ వీరవరుల, గాంచిమదిలోనరోషంబుఁ ♦ గడలుకొనఁగ.

మ॥ దనుజేంద్రుండు సహస్రకార్ముకము లు ♦ ద్యత్ప్రౌఢిమం బూని చ
య్యన నేసెన్ దశలక్షబాణములు దే ♦ వాధ్యక్షుపై నాతఁడున్
ఘనరోషాప్తి సహస్రసాయకములన్ ♦ ఖండించి తచ్ఛస్త్రము
ల్గొని వేసెన్ దైత్యునిమేను గాడ మఱియు ♦ న్సూస్ఫర్జచ్ఛరవ్రాతముల్. 35

వ॥ మఱియును,

క॥ పిశితాశియుఁ గోపంబున, దశలక్షలు బఱపె శస్త్ర ♦ తతులుం గుహుఁడున్ 36
భృశరోషతీక్ష్ణతాప, ద్విశిఖంబులు దునిమివైచె ♦ వెసఁ దచ్ఛరముల్.

వ॥ అంత సింహాస్యుండు కోపావేశంబున సహస్రసాయకంబులు గుహుసారథియు 37
రంబున నాటించిన నతండు పుష్పితపలాశంబుపోలె రుధిరధారారుణితాంగుం
డయ్యె.

క॥ అది గని షణ్ముఖుఁ డలుకన్, బ్రదరశతం బుగ్రముగను ♦ బఱపె రణోర్విన్ 38
విదళితముఁ జేసె దైత్యుని, రథమున్ శౌర్యప్రభాఢ్యు ♦ రంధరుఁ డగుచున్.

వ॥ అంత సంచలితహృదయుండై సింహవైరి కరకుటంపగములు ఘర్మకాలపయో 39
ధరంబుఁబోలెఁ దారకారిపై వర్షించిన,

క॥ గుహుఁ డవ్వానిని నడుమన, బహుశరములఁ ద్రుంచి మఱియుఁ ♦ బ్రదరసహస్రం 40
హితునిపైఁ బఱపి ధను, స్సహస్రమును దునిమె నొక్క ♦ సారె నిరూఢిన్. 41

ఆ॥ దళితచాపుఁ డగుచు ♦ దానవనాథుండు, శూల ముగ్రతరముఁ ♦ గేలఁ బూని
కోపమడర రచిత♦కోలాహలుండయి, విడిచె దివిజసైన్య♦విభునిమీఁద. 42

వ॥ అరుదెంచుదానిఁ జూచి. 43

క॥ శాలాక్షతనూజుఁడు పదు, నాలుగుబాణములు బఱపి ♦ నడుమన దునిమెన్
శూలముఁ బటుతరకోపా,భీలుండై సకలదిశలు ♦ భీతి జనింపన్. 44

వ॥ మఱియు దేవసేనావిభుండు నసురవిభునిపై శరసహస్రంబులు గురిసిన వద్దను
జాధముండు దండంబున వారించి కృతకోలాహలుం డగుచు హాలాహలకంఠు
తనయునిపైఁ జనుదెంచె. 45

—* కుమారుఁడు సింహవక్త్రబాహువుల శిరములఁ ద్రుంచుట *—

క॥ చనుదెంచుదనుజుఁ గనుఁగొని, ఘనరౌద్రవినిద్రుఁ డగుచు ♦ గౌరీసుతుఁడున్
సునిశితశరముల నేడిట, దునిమెన్ దత్కరముఁ జటుల ♦ దోర్బల మెసఁగన్. 46

వ॥ మగుడ యుత్పన్నం బగు కరంబున దండంబుఁ గొని దానవుండు కోపంబున
దేవవల్లభునిపైఁ బఱపిన సురేశ్వరుండు దాని సహస్రశరంబుల భేదించె; నంత,

క॥ ప్రేరితమయ్యెన్ మఱియును, ఘోరం బగు పాశ మసుర♦కుంజరుచేతన్
వారక నదియుం దునిమెఁ గు,మారుఁడు పటిమ న్సహస్ర♦మార్గణములచేన్.

క॥ దెసలన్ నిండెను ఘోషము, లసదృశముగఁ జేసికొనుచు ♦ నసురవిభుండున్
ద్విసహస్రకరంబులతో, వెసవచ్చె న్దివిజసైన్య♦విభుఁ బట్టుకొనన్. 49

వ॥ ఇట్లు కరంబుల సాచికొని చనుదెంచు నద్దనుజుం గని గుహుండు కోపంబు
గదురఁ జిచ్చురపిడుంగులవోని రెండువేల శరంబులుం దొడిగి సింహవక్త్రు
ద్విసహస్రకరంబులం దునిమి పుడమిం బడవైచిన నవియు మహీరుహంబులు
వోలె మగుడ నతనికి సముద్భూతంబు లయ్యె. 50

క॥ భిన్నము లగు కరముల ను, త్పన్నకరంబులను గొనుచు ♦ దనుజుం డంతన్
మిన్నదర నార్చి పటుగ,ర్వోన్నతి గుహుపై నెదిర్చె ♦ నురురోషమునన్. 51

వ॥ ఇట్లెదిర్చినం గని, 52

మ॥ అసదృక్చౌర్యుఁడు బాహులేయుఁ డపు డు♦ద్యద్బాణసాహస్రము
న్వెస సంధించి తదీయశీర్షముల ను♦ర్వింగూల ఖండించి, ప్రో
ల్లసదుత్సాహధురంధరుం డగుచు లీ♦లం ద్రుంచె ఘోరంబుగా
ద్విసహస్రప్రదరంబులుం బఱపి యెం♦తే తద్భుజామండలిన్. 53

వ॥ అప్పుడు మూర్ధంబులు భుజావ్రజంబులు తోడన పునరుద్భూతంబులై పూర్వం
బట్లు పూర్వగీర్వాణునకుఁ జెలువొందినం గనుంగొని సర్వసుపర్వు లత్యంతా
శ్చర్యనిమగ్నులై భయవ్యాకులమానసు లగుచు దవ్వులం బారి రయ్యవస
రంబున సుబ్రహ్మణ్యుఁ డాత్మగతంబున, 54

క॥ పటుభూరుహాదికంబులఁ, గుటిలాత్ములు దనుజవరులు ♦ ఘోరంబుగ మఱి
ఘటియించిరి పిరాధ్వర, మంగాత్మజ నలని శిస్యు ♦ దాహానమునన్. 55

వ॥ వివశీర్ణంబులైన పాశీర్షంబులు పునరుద్భూతంబు లయ్యె నని తలంచుచుండ, 56

క॥ అనుమానము బల్మీను గుహాత్మో, వనద్భుత మగు ఘోరబలము ♦ దైత్యేంద్రా దిం
ద్రుగ జనామరగాది, నృనదనిమానతయు మాకు ♦ నలవడె జగతిన్. 57

వ॥ అది గావున భిన్నంబులైన శిరఃపాళులు మగుడ జనియించె; నస్మచ్ఛిరంబు లి
ట్టులుగ నోపునుదే? దారాగ్నిహుతంబు లగు సురద్విషుల నింక నెవ్వండునైన
వినువడేస్త్రే? బాలుండ వగుటం జేసి నిన్ను మన్నించెద; నేందేనియు శీఘ్రంబు
యుద్ధము జయమునచ్చు వతనివచనంబులు విని కోపంబునను దనుజసేనా
విభుఁ దిట్లనియె. 58

ఆ॥ ఓరుదాత్మ! దక్ష ♦ భోగి బల్యము విడంచె, నిలుపు మాఱి నింక ♦ సిడిమమా్త్ర
మహ్యమగ్నిముదను ♦ నాగింతు నీకొ్రిన్ను, నరయు నిది యథార్థ ♦ మసురవినుము,

వ॥ అని శంభుసూనుండు గంభీరముగాఁ బల్కిన విని దనుజసింహుండు కోపోజ్జ్వలి
తుండై సమరసంరంభం బెసఁగ సింహనాదంబు సేసి ద్విసహస్రకరంబులఁ
దావత్సంఖ్యంబు లగు పర్వతంబులఁ బెకలించుకొని సుకర్వసేనానియుఁ
బఱపెన, 60

క॥ శరజన్ముండు తద్గిరులన్, శరశతములఁ దునుము సేసి ♦ వయ్యన మఱియున్
స్ఫురదస్త్రసహస్రంబులు, సురుతరగతిఁ బఱపె దైత్యు ♦ నురమున్ గాడన్.

క॥ అతిసుతుఁడు రుధిరధారా, ప్లుతవక్షుండయ్యు నగములను మఱియు మనో
ద్ధతిఁ బెకలించుటయుం గని, యతనికరములెల్లఁ దునిమె ♦ నారసుతుఁ డలుకన్.

వ॥ తచ్ఛిరంబులు పూర్వప్రకారంబున మొలుపుమాపె; నంత నద్దానవేంద్రుండు
బలపరాక్రమసాహస్యం బగుచు నాప్పులు నిగుడ మగుడి తద్గిరులు గిరిజాకుమా
రుపై వైచిన, 63

క॥ నగజాసుతుఁ డయ్యున్నత, నగములు ద్విసహస్రసంఖ్య ♦ నారాచములం
దెగటార్చి మొగి సహస్ర, యుగముల ఖండించి మించె ♦ సురరిపుభుజముల్. 64

ఆ॥ మగుడ నవియుఁ దొంటి ♦ వగిది జనించిన, నవియుఁ దునిమెఁ గినుక ♦ నారసుతుండు
మాటిమాటి కసురము స్తక బాహువుల్, పొడమె సారెసారెఁ ♦ గెడపె నవియు. 65

వ॥ ఇ ట్లత్తెఱఁగున నిశితసహస్రనారాచంబులు దునిమివైచిన నమ్మహాభుజాభుజశీర్షవర్జంబులు
వికలవికలంబులును, ఘనశోణితధారాళంబులును, బాహుళంబులును, పర్వతసమునద్రింబు
లును నిరంతరంబుగా నిండె; నవ్వి దళలనిలింపులు గుంపులై తత్పతనమహా
ధ్వని విని భయంపడిరి. 66

క॥ విద్యుత్ప్రాయములై తొల్లిటివ, నవిరళముగ వ్రాలినట్టి ♦ యాశిరములం దా
ర్చి నెసన్ గుహుండు భయంబున, నవి నోరులుమూయ భగవ్యు ♦ గాదములుమడి నెన్.

—* కుమారస్వామి సింహవక్త్రు హతింపఁ జేయుట *—

వ॥ అంతఁ బార్వతీసుతుం డిది మాయాకృత్యం బని మనంబునం దలంచి యొక శిరంబును బాహుద్వయంబును దక్క తక్కిన వన్నియుం జక్కడించఁ దక్కిన శిరోహస్తంబులు గ్రమ్మఱ నుద్భూతంబు లగుటం గనుంగొని నాసాగ్రంబున దర్భనిం జేర్చి భర్జింపుచు శాసించిన నతనిబాహుమస్తకంబులు మఱల మొలుపు సూపక నిలిచె; నప్పుడు, 68

గీ॥ అహహా గుహుఁ డాజ్ఞజగతి నే ♦ మనఁగవచ్చు, ముడిచికొనిపోయెం దా జేస్ని ♦ మోములట్లు
తన్మహాభీతివలన హ ♦ స్తములుఁ దలలు, మగుడ వెడలవె దానవ ♦ మహిత కెలమి. 69

వ॥ ఆసమయంబునఁ బాహుద్వయోపేతుండు నేకవక్త్రుండు నగు నద్దనుజపురందరుం గనుంగొని స్కందుండు కించిత్ప్రహసితవదనారవిందుం డగుచు నిట్లనియె. 70

క॥ ఛిన్నంబులు మఱల సము,త్పన్నంబులు నగు నటంచుఁ ♦ దద్దయు నతిద
ర్పోన్నతి నుంటివి భ్రాంతుఁడ!, కన్నారఁగ నస్మదాజ్ఞఁ ♦ గన్గొంటె భళా! 71

చ॥ అనుఁడు తదూక్తుల న్విని మ ♦ హాదురితాత్ముఁడు దానవుండు ప
ల్కను గడురోష మొప్ప నవ ♦ లేప మి దేటికి రోరి! నీమనం
బున నిలు మాజి ♦ నేకశిర ♦ ముం భుజయుగ్మముతోడ నేనియుం
జెనకి భవన్మదం బణఁగఁ ♦ జేసెదఁ జూడుము నాప్రతాపముఁ. 72

వ॥ అని మహారావముఖరితహరిన్ముఖుం డగుచు సింహముఖుండు షణ్ముఖునిపై నొక నగంబుఁ బెకలించి వైచిన నతం డొక బెడిదంపుటంపగోలన నది విదారించె. 73

క॥ శరములన సమరనైపుణి, యరయంగ నీకుం బ్రశస్త ♦ మన్యాయుధసం
గరముం గర మలవడ దని, నిరసింపుచు దానవుండు ♦ నిష్ఠురభంగిన్. 74

క॥ రోషాగ్నికీల లడరఁగ, నాషణ్ముఖుమీఁద వైచె ♦ నత్యంతంబున్
భీషణ మగు దండముఁ గడు, ఘోషం బడరంగ సమర ♦ కుంభిని యదరన్. 75

వ॥ అప్పు డప్పార్వతీసుతుం డనేకకోటిమార్తాండసదృశతేజోవిరాజితంబును, నతి భయదంబును నగు శక్త్యాయుధంబుఁ బఱపిన జగంబులు వణఁకం జేయుచు మహారవంబడర వెడలి తదీయదండంబు ఖండంబు గావించి యురోమండలంబు భేదించి నిమిషమాత్రంబున నద్దురాత్మునిప్రాణంబులు గ్రసించి గంగాతోయంబులం గృతావగాహంబై మఱలి పూర్వవిధంబున స్కందుని కరారవిందంబునం బొలుపొందె. 76

క॥ రుధిరములు నోటఁ దొఱఁగన్, గుధరంబు తెఱంగు వ్రాలి ♦ కుంభిని నానా
విధముల నటునిటు బొరలుచు, నిధనంబునుఁ బొందె వేగ ♦ నిశిచరుఁ డంతన్.

వ॥ ఇట్లు విగతప్రాణుండైన యప్పాపాత్మునిం గని దివిజులు సంతుష్టాంతరంగు లగుచుఁ బుష్పవృష్టిం గురిసిరి; సమస్తభూతంబులును బ్రభూతకోలాహలసమేతంబులై చెలంగె. 78

శా॥ రాజద్వైభవ్రుఁ డదిత్రిజాసుతుఁడు వీ♦రవ్రాతము ల్భూతముల్
జేజేలుం గొలువంగ వాద్యరవముల్ ♦ జెన్నొంద మాణిక్యరే
ఖాజాంబూనదదీప్తిబంధురమహా♦గారావళీనిస్తుల
భ్రాజత్సౌధము హేమకూటపుర మొ♦ప్పం జేర నుత్సాహియై. 79

వ॥ ఇట్లు నిజమందిరద్వారంబుఁ జేరి రథంబు డిగ్గి భూతవీరులను యథాస్థానంబుల కనిచి దివిజులతో నంతఃపురంబుఁ బ్రవేశించి రత్నసింహాసనాసీనుండై యుండె; నాసమయంబున నఖిలవీరభూతగణంబులును, దివిజులును గుహునననుమతి వడసి నిజాస్థానంబులకుం జని సుఖం బుండె; నేతదాఖ్యానం బెవ్వఁ డేనియుఁ బఠించిన వినిన నతండు సకలాభీష్టంబులం బొంది శత్రువిజయంబుఁ గాంచు; పూర్వకాలంబున నగస్త్యునివలన నిక్కథ వినియకాదె దశరథాత్మజుం డగు రాముండు సంగరాంగణంబున రావణాదుల జయించె; నని చెప్పి సూతుండు మఱియు శౌనకాదిమహామునుల కిట్లనియె. 80

క॥ అంతట శూరుఁడు దూతము, ఖాంతరమున సింహవక్త్రు ♦ నంతిమదళ న
త్యంతము విని బహుశోకా, క్రాంతత ధరఁ ద్రోడిదె గోపు♦రమునుండి వడిన్. 81

గీ॥ హరిచతుర్ముఖప్రముఖులా♦నఖిలసురలు, నిజపదంబులు బొందంగ ♦ నేఁడుగలిగె
మత్కృతివిధానభేదంబు♦మానిరకట, ననుజయీాదృశావస్థ రా♦నగునె నీకు? 82

వ॥ అని యనేకప్రకారంబుల విలపించి కొండొకతడవున కసురేంద్రుండు సంత్యక్తశోకుండై లేచి శీఘ్రంబ సింహాసనం బధిరోహించి యత్యంతకోపవిస్ఫురితలోచనుండై, 83

గీ॥ తనయజాండంబులందలి ♦ దనుజవరులు, సింహవక్త్రునికంటె వి♦శేషముగను
బలపరాక్రమధౌరేయు♦లలఘుయశులు, గలరు వారలరావించి♦గరిమమెఱయ.

వ॥ ఏనుసంగరరంగంబున కరిగి యబ్బాలుని జయించి క్రిమ్మర మత్పురంబు సేరెదనని తలంచి సహస్రకోటిదూతల నఖిలబ్రహ్మాండంబులకుఁ జననియోగించిన వారలాక్షణంబ చని తద్బ్రహ్మాండసంస్థితులైన దానవులకు శూరవచనంబులం దెలిపి సత్వరంబుగా మఱలి రయ్యజాండంబున కంత, 85

మ॥ సకలాజాండములందు నుండు పలభు♦క్సైన్యంబు లుద్యద్రణో
త్సుకతన్ నిర్భరభూరిఘోష మడరన్ ♦ దోర్దర్పము న్మీర వా
రక యేతెంచె హరోత్తమాంగతటినీ♦రంగత్తరంగచ్ఛటా
పరికరంబు ల్వరలెంచునై ఖరిని శుం♦భత్ప్రౌఢి జూపట్టగన్. 86

వ॥ మఱియు బరమేశ్వరేచ్ఛాసంజాయమానచరాచరజంతుసంతానతంతన్యమానజగజ్జాలంబునుంబోలె నజాండబిలపథంబున వెడలి వినీలనిజతనుతమఃపటలంబులాదిత్యాదిప్రభాపుంజంబు లాక్రమించి లోకంబులు గప్ప జవసముద్భవ

పవనమహారవంబుల భువనంబులు వణంకఁ జలదదంతపంక్తిపరంపరల సప్తార్ణ వంబులుశోషిల్లపాదన్యాసయోగంబున బ్రహ్మాండంబు పరిస్ఫుటితంబుగా సైన్యాం బులతోడం జనుదెంచి మహాబలు లగు దనుజవీరులు భూనభోంతరాళంబు పా తాళంబు నిండి; రంత, 87

క॥ చరియింపంగ నచ్చోటను, హరివిధముఖసురలు తమకు ♦ నవకాశము లే
కుకుతరభయముం బొందిరి, గిరులుం దుములమ్యె బలము ♦ గ్రిక్కిరియుటచేన్.

క॥ దానవసేనాముఖ మది, యానన్ బ్రహ్మాండభిత్తి ♦ నవకాశం బిం
తేని యొసంగక యాగత,దానవకోటులకు నపు డు♦దగ్రస్ఫూర్తిన్. 89

వ॥ తదాగమనంబు విని శూరుండు పరమామోదంబున నంతఃపురంబున కరిగి కృత స్నానుండై భోజనాదులం బరితుష్టిం జెంది భస్మత్రిపుండ్రరుద్రాక్షమాలికా లంకృతుండును, దివ్యచందనమాల్యభూషితుండును, దివ్యాంబరాభరణశోభి తుండును, మహేశ్వరదత్తపాశుపతబ్రాహ్మ్యాద్యనేకదివ్యాస్త్రధరుండును నగుచు రణోద్యుక్తుం డయ్యె; నయ్యెడ. 90

సీ॥ అధరీకృతాష్టకు♦లాచలాయతచక్రి, నేమికానిర్ఘోషని♦బిడభయద
మభ్రంకషసముద్య♦దమితసింహధ్వజ, బహుశస్త్రాస్త్రవి♦భ్రాజమాన
మరుణపరిభ్రాడంబ♦రాంబుజప్రియబింబ, దురుశాతకుంభకుం♦భోజ్జ్వలంబు
సప్తసాహస్రాశ్వ♦శార్దూలహర్యక్ష, భూతపిశాచసం♦ఘాతబంధ
మనిలమానసతుల్యవే♦గాన్వితంబు, వీరయాగోద్భవము మహా♦ఘోరతరము
నైన రథమును సింహవా♦హనము నొకటిఁ, దెచ్చి రవ్వేళఁ దోడన♦ద్దితిజవరులు.

చ॥ అప్పుడు రథాగమంబునకు ♦ నమ్రిలు చాల చలించె, శీతతం
దపనుఁడు గాంచెఁ, బొందె శమ♦నంబాగి బాడబవహ్ని, యొంతయు
న్విపులతరంగఘోషముల ♦ నిండి కలంగెఁ బయోధు లేఁడు, ది
గ్ద్విపములు గంపమొందెఁ బృథి♦వీతల మల్లలనాడె నారెకున్. 92

—* శూరపద్ముండు కుమారస్వామిని జయింప నరిగి కరుగుట *—

వ॥ అంతఁ దదర్థిభారూఢుండై దానవేంద్రుండు సకలదనుజకృతాశీర్వాదుండును, పటహభేరీకాహళాదిమహారావముఖరితహరిన్ముఖుండును, దనుజసువాసినీప్రకీర్ణ హస్తారవిందవికీర్ణసుమబృందశోభితుండును, వందిమాగధసందోహపఠితనిజబిరు దావళీవిభాసమానుండును నగుచు రథచోదనంబున సారథుల నియోగించి మేరు సంగతం బగు నీలశైలంబు చెలువునం జెలువొందుచు నిరుగెలంకులఁ గొందఱు ఛత్రచామరధ్వజపాణులును గొందఱు తాంబూలపేటికాపాణులును గొంద ఱు కళాచికాధారులును గొందఱు గనకభృంగారుపరిశస్తహస్తులును నై చను నిఖిలసముద్భటభటకోలాహలంబు లడరం బురవీథుల గోపురమంటపంబు ల

క్రమించి ప్రధానగోపురద్వారంబు సేరె; నయ్యెడ, 93

గీ॥ కూడియున్నట్టి దానవ♦కోటులెల్ల, దనుజకులసార్వభౌముని ♦ గనిరి ప్రేమఁ
గిలకిలారభటిఁ జేయుచుఁ ♦ గేల నాయు,ధముల ధగధగదీప్తులు♦తెలుచుమెఱయ.

వ॥ అంత శూరుం డఖిలబలసమేతుండై గంధశుండాలఘటాగండనిష్యందమాన
దానధారాపూరితం బగు పురపథంబువలనం జని రణాంగణంబుం డాసె; నప్పుడు,

క॥ జవమునఁ జని కొందఱు దానవభటు లాహేమకూట ♦ నగరము నుద్య
ద్రవమెసఁగ నిరోధించిరి, వివిధాయుధపాణు లగుచు ♦ విక్రమ మొప్పన్. 96

వ॥ ఆసమయంబున మహాభయంకరాకారు లగు సురవైరులం గని బ్రహ్మవిష్ణు
ప్రముఖ నిఖిలదివిజులును మూర్ఛిల్లిరి; వీరులును భూతంబులతోడ భయంపడి;
రంత బ్రహ్మాదులు కొండొకసేపునకు దెప్పిరిలి చనుదెంచి మహామహుం డగు
గుహుని చరణారవిందంబుల కెరగి యిట్లని విన్నవించిరి. 97

క॥ దుర్వారమహిమ శూరుఁడు, సర్వాండంబుల వసించు ♦ సకలదితిజులన్
దూర్వహతఁ గూడి యిప్పుడు, గర్వమునన్ వచ్చెఁ గంటె ♦ కదనంబునకున్.

గీ॥ అతని సేనాముఖం బిదె ♦ యడ్డగించె, దేవ! తావకనగరంబు ♦ దృఢతరముగ
నమ్మహాపాపిదానవు ♦ నాజి దునిమి, కరుణఁ బాలింపు మమ్ము వి♦క్రమధురీణ!

వ॥ అని యిట్లు విజ్ఞాపనం బొనర్చిన వారి వచనంబులు విని పరమకారుణికోత్త
ముండైన కార్తికేయుండు పవనుం బిలిచి రథం బాయితంబు గావించి తెమ్మ
నవుఁడు నతం డట్లసేసినఁ బార్వతేయుండు సింహాసంబు డిగ్గి, 100

క॥ బహురత్నచిత్రితంబును, మహితజవోన్నత దురంగ♦మణిబంధంబున్
మహనీయం బగు రథమున్, గుహుఁ డధిరోహించె సమర♦కోవిదుఁ డగుచున్. 101

ఆ॥ చక్రదండముసల♦శరశరాసనశూల,కులిశఖడ్గఖేట♦కుంతపాశ
శక్తితోమరాది ♦ సకలాయుధంబులు, గడు ధరించి శౌర్య♦గరిమ మెఱయ.

సీ॥ నవవీరులును మహా♦న్నతలక్షవీరులు, వినయంబు రంజిల్ల ♦ వేడ్కఁ గొలువ
ద్విసహస్రవాహిను ♦ లెసఁగంగ భూతంబు, లతులవిక్రమలీల ♦ నరుగు దేరఁ
బద్మగర్భాదిసు♦పర్వులు నత్యంత,సంతుష్టిఁ బుష్పవ♦ర్షములు గురియఁ
గల్పాంతఘనఘనా♦ఘనవినాదములను, పటహభేరీ ధ్వను ♦ ల్బరిఢవిల్ల
చామరచ్ఛత్రకేతన♦సముదయములు, వారితార్కాతపంబులై ♦ వరుసఁ జెలఁగి
వందిగణముకై వారము ♦ సందడిల్లఁ, గదనమండలి కరుదెంచెఁ ♦ గ్రౌంచభేది.

వ॥ అప్పు డఖిలభూతంబులు క్రూరకర్ములగు నమ్మహాదానవులంగని వెఱఁగుపడి పర
స్పరంబు భయంబు నొందుచు నిట్లనిరి. 104

కరములు శిరముల నేకము, లరయఁగఁ జూపట్టి భీక♦రాకృతి నష్టో
త్తరసాహస్రాండంబులఁ, బఱఁగు మహాదైత్యు లిపుడు ♦ పరతెంచి రొగిన్. 105

సీ॥ లోకంబులన్ని యే♦కైకంబు శాసింపఁ, జాలిన, నిరుపమ♦సాహసాఢ్యు
లబ్జభాండంబుల ♦ నలఘువిక్రమలీలఁ, గలగింప నిపుణులౌ ♦ కర్కశాత్ము
లంభోనిధులువోలె ♦ నలరారు వక్త్రముల్, గల్గిన భీకరా♦కారయుతులు
రవిచంద్రతారకా♦గ్రహమార్గముల మించు, శిరముల రాజిల్లు ♦ పరుషతనులు
చటులతరవహ్నిఘనశిఖా♦చ్ఛటల నెనయు, నేత్రములుగల్గిమెరయుని♦ర్నిద్రశౌర్యు
లహహవీరల నెదిరించి♦యాహవమున, సాహసముఁజూప నెవ్వాఁడు♦శక్తుఁడగును?

వ॥ మఱియు భానుకోపతారకసింహముఖాగ్నిముఖయామీముఖులును, సుందోప సుందులును, మధుకైటభులును, జలంధరమహిషాసురులును నెట్టట్టిన వీరం దఱు మహాబలపరాక్రమసంపన్నులు మహాక్రూరులు బ్రహ్మవైష్ణవేంద్రాగ్నేయాద్యాయుధసమేతులు ననంతకోటిసంఖ్యాకసేనాసహితులునై యేరికిం దలసూపరాకుండఁ బ్రకాశింపుచున్నవారలు; తొల్లి మన మిందఱ మొక్క బ్రహ్మాండంబునం గల దానవులచేఁ గోలుపోయినవార మట్లగుటంజేసి యిప్పాపాత్ములమొప్రల మనకుఁ బ్రాణసంరక్షణంబు సందియంబగు; నద్దనుజసైనికుల లోన నొక్కండొక్కండ మనసేనలం గల బలుమగలనందఱం గెలువనోపు; నట్టి మహాబలు లెందఱేనియు ననేకబలంబులతోడం గూడికొని సమరంబునకు సమకట్టియుండ శిలామహీరుహంబులతోడఁ గయ్యంబుసేయు మనశక్తి వారిపైనెట్లు గెలువనేర్చు; మహావీరుం డగు వీరబాహుండేనియు నోర్వఁజాలండని తోఁచుచున్నయది. ఇంక సాక్షాత్పరబ్రహ్మం బగు బాహులేయుండు వీరలనందఱఁ జంప సమర్థుఁడగుటంజేసి మనకుఁ దొలఁగిసనుట కవకాశంబు లేదు; కావున దావానలంబుపైఁ బడు మిడుతలవడువునం బడి మడియవలయు నని పరస్పరంబు నుడివికొనుచు భూతసైనికు లొకరికొకరు ధైర్యంబులు బురికొల్పుకొనంజేయుచు నిశాటసైన్యంబులపైఁ దలపడి రాసమయంబున, 107

క॥ సేనాధిపులును వీరులు, దానవులఁ గని యపుడణఁగెఁ ♦ దమభుజబలమెం
తేని యని పరస్పరముం, బూనిరి సంగ్రామమునకు ♦ భుజశౌర్యములన్. 108

వ॥ అప్పు డింద్రాదినిలింపులు గుంపులై మురవైరిం గని యిట్లనిరి. 109

చ॥ అతిదురితాత్ములైన దను♦జాధిపులందఱ వీరి నాజిలో
హతులనొనర్ప కిట్లు దివ♦సావళిఁ బుచ్చె గుహుం డదేలొకో
దితిజవసుంధ శూరుఁ డనిఁ ♦ ద్రెళ్ళు టదెన్నఁడొ? సర్వదేవతా
తతికి విమోచనం బెపుడొ? ♦ తాము సుఖించుటఁ గల్గు టెన్నఁడో? 110

వ॥ దేవా! నిజపదప్రాప్తి యెన్నండొకో? యేమునోడలఁ బ్రాణంబులు గలిగి యే తత్సర్వంబుఁ జూడఁగలమే యని దైన్యంబునం బలికిన విని హృషీకేశుండు సురల కిట్లనియె. 111

క॥ నానాశస్త్రాస్త్రంబులు, [illegible] మన కెప్పుడు కర్త ♦ యాధ్యక్షుండును నై
రక్షించు గుహాకృతిచే, సిద్ధముగను జింతసేయ ♦ నేటికి మదిలోన్. 112

మ॥ సకలామరాధిపతులన్ [illegible] బులు విలాస [illegible] గాఁ జూపి బా
లకుఁడై [illegible] లనుల లీలం బంచకృత్యంబులం
బ్రకటించు [illegible] నాగుహాంశ కీర్తి [illegible] నిర్వాహణం
[illegible] దున్మాడు నిక్కముగనం ♦ బోరిద్యత్ప్రగతిం దైత్యులన్. 113

క॥ సురలార! మీరు [illegible], నిరుపమమహిమ మఱచితిరో ♦ నీవున్ [illegible]
శ్వర! [illegible], శరజన్ము మహానుభావు ♦ జగదీశ్వరునిన్. 114

క॥ పరమము చేసినాఁడఁ, [illegible] మహానుభావుఁ ♦ డీశ్వరతనయుం
[illegible] మనలఁ బ్రోవ ♦ నేతెంచెఁ గృపన్. 115

క॥ నగిర్చి [illegible], [illegible] తాపములు [illegible] ♦ మేదినిలోనన్
జగడము [illegible] ♦ దితిజుల నెల్లన్. 116

వ॥ ఇమ్మహానుభావు [illegible] బలం బెవ్వఁ డెఱుంగనోపు; ధృతాయుధంబు లగు భూతంబులును, బలపరాక్రమసంపన్ను లగు వీరులును, వినోదంబునఁ గూడి కొని యిప్పుడు యుద్ధంబునకుఁ జనుదెంచి నిమిషమాత్రంబున నసురులందఱం బరిమార్చి శూరపద్ముని సంహరింపఁగలండు; మద్వచనంబులు సత్యంబు; లని ముకుందుండు పలికినఁ బురందరాదిబృందారకులు సందియంబు మాని డెందంబుల [illegible] సంహారకుండు సత్యజ్ఞానానందమయుండు నగు స్కందుని దలంచుచుండి; రాసమయంబున, 117

క॥ నానావిధులతోడ సత్వర, మరుదెంచి సమస్తదివిజు ♦ లా గుహుని వెంటం
జరుచు [illegible] జని రా, హరసూనుండు జూచి మంద♦హాసము మీఱన్. 118

వ॥ సర్వగీర్వాణసమేతుండై వీరబాహుప్రముఖులతోడ గుహుండు దా నాయోధనస్థలంబుఁ జేరె; నయ్యెడ, 119

క॥ భూతంబులు [illegible], [illegible] ంబులతో నొనర్చె ♦ రణ మపుడు మహీ
[illegible] తంబులు పర్వతసమ, భూతంబులు గూడియుచును బ్రగల్భత మెఱయన్. 120

వ॥ ఇట్లు రణంబొనర్చె నంత, 121

క॥ ఒకచో సేనానాథులు, లొకచో వీరులును దనుజ♦యోధులచే వా
[illegible] నాశాంతములకు ♦ వెసఁ బఱచి రొగిన్.

ఆ॥ వీరబాహుఁ డపుడు ♦ వేగంబ యున్నత, ధనువుఁ బూని ప్రచుర♦ధైర్యమొసఁగ
[illegible] యు వారితోడ♦మార్కొనంగ.

వ॥ [illegible] గుహునిపాలికిఁ జేరె నప్పు డద్దురాత్ములగు
[illegible] దైత్యులు నక్కుమారుం జుట్టుముట్టి యుద్ధాలుం డాలంబుసేయ

శస్త్రుండగు నేయని వచింపుచు, దండ, చక్ర, కులిశ, శూల, శక్తి, ప్రాస, తోమరాద్యాయుధంబులు వర్షింపుచుఁ, బెడబొబ్బలిడుచు నొక్క మొగి నుర్వవశించిన, 124

—* కుమారస్వామి విజృంభించి దనుజుల దునుమాడుట *—

మ॥ కని యాదైత్యులఁ గార్తికేయుఁడు మహో♦గ్రుండైన రోషంబున
ధనువు న్సజ్యముఁ జేసి చయ్యన యుగాం♦త స్ఫూర్జదంభోధర
స్వనముల్ వోలెను, సింజినీరవము భా♦స్వత్ప్రౌఢిఁ గావించెఁ ద
ద్ఘనదంబుల్విని మూర్ఛనొందె దనుజా♦నీకంబుఁ గంపింపుచున్. 125

వ॥ ఇట్లు మహామహుండైన గుహుండు దుర్వారంబుగ మౌర్వినినాదంబు జేసి నిశిత శిలీముఖంబుల గురిసి రక్కసుల ముక్కులుఁ జెక్కులును, మూపులు వీపులును, వ్రాళ్ళు, వ్రేళ్ళును, శిరంబులు నురంబులును ఖండించి కొండలం జెండు నాఖండలు విధంబున ఖండనమండనంబున, నఖండ ప్రతాపంబు సూపుచు, 126

సీ॥ వాలంబు లంఘ్రులు♦వదనము ల్నురుమాడి, ఘోటకసంఘంబుఁ ♦ గూల్చికూల్చి
చక్రంబులును ధ్వజ♦ స్తంభము ల్జక్కాడి, స్యందనబృందము♦ల్జదిపి చదిపి
గండస్థలంబులు ♦ తుండముల్ఖండించి, శుండాలతండము ♦ ల్జెండిచెండి
ఛత్రచామరములు ♦ శస్త్రముల్ బొడిచేసి, రమ్యభూషణ రాజి ♦ రాల్చి రాల్చి
ఘోరదైత్యుల శిరములు ♦ గొట్టికొట్టి, బిట్టుగ రణోర్విగుట్టలు ♦ వెట్టివెట్టి
గట్టురాపట్టిముద్దులపట్టి యాజి, విక్రమక్రీడఁ జూపట్టె ♦ విస్మయముగ. 127

మ॥ ధర పాతాళము దిక్తటంబులు, వియ♦ద్భాగంబు స్వర్లోకము
న్హరిలోకంబును బ్రహ్మలోకమును బ్ర♦హ్మాండోర్ధ్వభాగంబు వి
స్ఫురణ న్నిండి యుమాకుమారు పటు దో♦శ్శుంభచ్ఛరాసారము
ల్బరిమార్చెన్ గ్రమమొప్ప సంగరకళా♦పాండిత్యులన్ దైత్యులన్. 128

గీ॥ తాపసామరసంఘంబుఁ ♦ దక్క గుహుఁడు, దానవులనిట్లు నెల్లెడ ♦ దర్పమణఁప
దచ్ఛరంబులు రాహుమ♦స్తకము పగిది, నీ చరాచరమగు జగం♦బెల్ల నిండె. 129

క॥ దితిసుతఖండిత హస్త, స్థితములగు మహాయుధములు ♦ శివతనయుశర
ప్రతతిం బ్రేరితములునై, హతముం గావించెఁ బోర ♦ నసురగణంబున్. 130

వ॥ ఇట్లు నానాప్రకారంబుల దానవగణంబులు హతంబగుట ప్రథమంబు గనుంగొని హరిబ్రహ్మాదిదేవతలు వీరసేనాధిపులు సంతోషభరితాంతరంగులైరి. మఱియు బూర్వంబట్లు వేఱొం డజాండంబులనుండి చనుదెంచి నిండిన సకలదనుజులం గనుంగొని మున్నువచ్చినదానవు లని వారు భ్రమసియున్నంతలోనన దితిజుల గుహుండు విగతప్రాణులం జేసె; నట్టి యమ్మహానుభావునిం బరమామోదంబున సురగణంబులు సంస్తవంబులుఁ జేసిరి. 131

క॥ దివిజాదులెల్ల సంగర, భువి నిల్చిన నియ్యజాండ ♦ మున నాక్షణమం
దవకాశ మలరి నిండెను, జవమునఁ జనుదెంచి యసుర ♦ సైన్యము పెలుచన్.

వ॥ ఇట్లు విండిన పాపకర్ములైన శూరపద్మునిం జేరి కోలాహలంబొనర్చుచు, 133

మ॥ ధరణీమండలి నమ్మహాసురకబం ♦ ధశ్రేణికైఁ బాదము
ల్గదియన్ గ్రక్కి రపీయశోణితమహా ♦ కల్లోలినుల్ గాటి స
త్వరత మ్మార్గః ధవమ్మోధి నలిసెన్ ♦ దర్పం బణంగింతు మం
చు రహిం బర్వి వ్రతిక్ష్మ విక్రమములన్ ♦ జూపట్టె నెంతేనియున్. 134

వ॥ సకలసైనికహారకుం డగు సారకుమారుం గని యుబ్బాలుండు రథ, గజ తురం
గంబు లేమియును లేక కాలుకట్టుండ బ్రహ్మాండాంతరాగత రక్షోవీర సమూ
హంబులం బరిమార్చె నని యతని సాహసంబున కాశ్చర్యంబు నొందఁడు నమ్మ
హామహాం జుట్టుకొని దనుజసైనికులు శూరాగమనంబునకు మున్నె యాతని
సంహరించెద మని వివిధవిశిఖాయుధంబులు వర్షించి రంత, 135

క॥ భూతగణంబులు వీర, వ్రాతము సేనాధిపతులు ♦ వారక చింతా
దూరాశయులై రెంతయు, నాతఱిఁ గరుణాసముద్ర ♦ డగు గుహుఁ డెలమిన్.

వ॥ సారథియగు గంధవహుం గనుంగొని మందస్మితవదనారవిందుం డగుచు గంభీర
వచనంబుల నిట్లనియె. 137

క॥ అనిలా! నీ నైపుణ్యం, బనితరసాధారణముగ నరదము నాజిన్
ఘనమతి నమువుము ముందఱ, వెనుకను బార్శ్వమున నసుమ ♦ వెస నెల్లెడలన్.

వ॥ అని పల్కిన నమ్మహారథు వచనంబులు విని యనిలుండు భూనభంబుల, నదీ
సముద్రంబుల, లోకాలోకంబుల, సకలదిశల, దన సారథ్యకౌశలంబు మెరయ,
నరదంబు సత్వరంబుగా బరపె; నాసమయంబున సకలశాత్రవ జయుం డగు
షణ్ముఖుం డయ్యెండు రక్కసులమూకలపై నిశితవిశిఖపరంపరలు పుంఖానుపుం
ఖంబులుగాఁ బరపిన, నమ్మహాశరంబుల నరంబులు గాడి వోఁడిమి సెడి రథంబులఁ
గూలుగు రథికులును రథికుల కానటరామై వచ్చి తద్బాణంబులు తనుత్రాణంబు
లుచ్చిపోయిన ప్రాణంబులు నిలుపరింప నోపక వారణంబులపై నొలుగు ధోర
ణులును, నా ధోరణులకుఁ దోడు సూపుచు పిడుంగులవోలెఁ బెడిదంపు నార
నంబుల తాకున నీరసంబులు దక్కఁ యుక్కడలి కరంబుల గల్గంబులు సడలి తొండలి
పాటవంబు పాలక మొల్లంబు సెడి యొల్లంబోవుచు నెత్తురు జొత్తిలఁ బుడమిం బడు
హాహాత్తులును, నహాయంబుగా మొత్తంబులై చనుదెంచి పరువతరశిలీముఖంబుల
ముట్టులకు నిట్టడ నిలువలేక సొమ్మసిలి నేలంగూలు కాల్బలంబులును, మఱియు
మ్మహామహాని పాయకంబుల తుండంబులు ఖండితంబులైన జరజరం దిరిగి ధరం
గూలు వేదండంబులును, ముందఱి పదంబులు దెగిన మొదలుఁ బెడమఱలి మొగ్గ

రిలంబడు నశ్వంబులును, ఘోరనారాచంబుల సారథులతోడ, నుగ్గునూచంబు లగుశకటంబులు నై దనుజబలంబులు వెఱచఱచి తఱచి యెందుఁబోయిన నెట సొచ్చినఁ, దద్బలంబుల పెల్లుఁ దప్పించుకొను వెఱవు సాలక యెందెందు నుండు దనుజయోధులు నా యోధనంబున హతులై రయ్యవసరంబున, విస్రవదుధిర జలంబులును, విదళితధవళాతపత్రఫేనంబులును, విస్రస్తశిరోజాత శైవాలంబు లును, విలూనపతాకమీనంబులును, విదారితహయకబంధమకరంబులును విఖండిత శిరఃకమఠంబులును, విచ్ఛిన్నవేదండ గండశైలంబులునుం గలిగి రణాంగణంబు సముద్రంబుసొంపు సంపాదించె నయ్యెడ, 139

క॥ మృతదైత్య సైన్యభరమున, క్షితితలమెల్లను జలించె ♦ శేషునితోడఁ
గుతుకమున సారమేయ, ప్రితతియు ఫేరువులుఁ గుణప♦పంక్తులు మెసవెన్. 140

గీ॥ ఉదుపభాస్కరబింబము♦లుడుగ్రసించు, రాహువులువోలె నెంతయు♦రహిఁ జెలంగె
ఖేటయుక్తంబులై వ్యోమ♦వాటిదనుజ, కరములెంతయుఁబహుభయం♦కరములగుచు.

వ॥ మఱియు దైత్యరథాకర్షణయంత్రంబులై మహాఘోరంబులగు భూత ప్రేతపిశా చంబులు మాంసభక్షణాపేక్షం బ్రవర్తిల్లె. 142

గీ॥ అఖిలజగముల వ్యాపించె ♦ నస్త్రచయము, నస్త్రవేగంబుకంటెను ♦ నతిశయముగ
బటురయంబునఁ బవనుండు ♦ బరపెరథము, దరమెగుహువిక్రమంబెన్న♦ధాతకైన?

వ॥ ఇట్లు తద్రథవేగంబును, శరాసనపాటవంబును, సారథ్యకౌశలంబును, గినుం గొని యిది మహాముహూర్తం డగు గుహుని సామర్థ్యంబో, సారథి నైపుణ్యంబో లేక శస్త్రాస్త్రమహిమంబో యని బ్రహ్మవిష్ణుప్రముఖు లగు వియచ్చరు లచ్చెరువందిరి. 144

క॥ ఈకరణి గుహుఁడు దైత్యా, నీకముఁ బరిమార్పఁ గుణప♦నివహము రుధిరా
స్తోకప్రవాహములు భూ, లోకంబును మఱియు నురగ♦లోకము నిండెన్. 145

వ॥ ఇట్లనేకకోటిసంఖ్యాకులును, మహాభయంకరాకారులును నగు దనుజవీరులు హతు లగుచుండ, నవ్వేళ మఱియు వేఱొండు బ్రహ్మాండంబులవల్లనుండి మఱలఁ బూర్వంబట్ల సర్వాయుధపాణులును, సమరాంగణభయంకరులును నగు, నసురు లరుదెంచిన వారి నాక్షణంబ గుహుండు రోషభీషణుండై పరిమార్చె.

క॥ ఈరీతి మాటిమాటికి, నారాక్షసు లరుగుదేర ♦ నాజిఁ దునిమి వే
మారు కుమారుఁ డజాండ, ద్వారంబును గప్పె విశిఖ♦తతులం గినుకన్. 147

వ॥ అంత మార్గాభావం బగుటజేసి నిశాటవర్గంబు నిర్గమింపక నిలిచె నజాండభిత్తి పర్యంతంబు గతప్రాణులగు నసురులకుణపంబులు పర్వతంబులట్ల తదీయరక్తంబు లర్ణవంబులుంబోలెఁ జూపట్టె. 148

—* కుమారస్వామి బాలనేత్రుంబుచే రాక్షసగణంబుల వధింపంజేయుట *—

సీ॥ కుణపశైలంబులం గాంచి ♦ కొమరుసామి
మందహాసంబు చెలువొంద ♦ మహిమ మెఱయ
ద్వాదశదృశాగ్నికీలల ♦ దానినెల్ల
భస్మములు జేసె దుర్వార ♦ పటిమ మీఱ. 149

వ॥ అంతఁ బూర్వప్రాకారంబున నవకాశం బెల్లెడలం గల్గె; దాన హరిబ్రహ్మాదిసకల దేవతానికరంబులు సర్వసుపర్వాగ్రగణ్యుం డగు సుబ్రహ్మణ్యమహామహునిం గని నానందించి రుధిరార్ణవపరిపూతంబుగా నీ దురాత్ముల వధించి నేత్రాగ్నికీలలచేఁ భస్మీభూతంబులం జేసె, నింక నమ్మహామహునకు శూరపద్మసంహారం బేమి భారంబని పరస్పరంబు నుడివికొనుచుఁ బ్రణమిల్లి స్తుతిశతంబు లొనర్చి; రంత, 150

గీ॥ శూరపద్ముండు కోపవి ♦ స్ఫురణ మెఱయ, శివకుమారు నెదిర్చి భ ♦ గ్గించె మిగుల
నస్త్రరాత్మనిచటులతరాగ్రహంబుఁ, గడలుకొనంగా నెదిర్చె శ్రీ ♦ కంఠసుతుఁడు.

వ॥ అంత దైత్యవల్లభుం డగు శూరుండు గుహున కిట్లనియె. 152

క॥ పరమేశ్వరుఁ డగు శంకరు, వరమహిమంబునను నా క ♦ వధ్యత దనరున్
బరులెవ్వరేని నాతో, దురమొనరించినను బొందు ♦ దురు పరిభవమున్. 153

వ॥ అనిన విని కుమారుండు గంభీరవచనంబుల నిట్లనియె. 154

క॥ పాపివినీతో నే నేలా పలుకఁగఁ గరుణ మత్కా ♦ లంబున త్వత్ప్రా
ణాపహతిఁ జేయకుండుట, నాపల్కుల గర్వమహిమ ♦ నూ పెద విటులన్. 155

వ॥ ఇప్పు డస్మద్భుజపరాక్రమంబులు సూడుమని పల్కినఁ బాపాత్ముం డగు దానవుండు గోపంబు దీపింప నున్నతం బగు శరాసనంబుఁ గొని గొనయం బెక్కించి యుక్కసంగ పిడుగులువోలె బెడిదంపు టంపగములు గుహుసైన్యంబులపైఁ బఱపె. 156

క॥ సేనాపతులును వీరులు, నానాభూతములతోడ ♦ నారాచంబుల్
దానవుపై నొక్కుమొగిన, నూనప్రౌఢిమను గురిసి ♦ రున్నతపటిమన్. 157

క॥ శూరవిముక్తశరంబులు, వారించి తదీయబాణ ♦ వర్షంబు గడున్
ఘోరతరంబుగ దాఁకెను, వీరవ్రాతంబు భూత ♦ వితతిన్ వరుసన్. 158

వ॥ అక్కుమ కొందఱు విదారితసకలాయుధులై పలాయనంబు నొందిరి. కొందఱు మూర్ఛాగతులై పడిరి. 159

ఆ॥ వీరబాహుముఖ్య ♦ వీరులు గొందఱు, ఘోరబాణతతులు ♦ గురిసి రపుడు
రాక్షసాధినాథు ♦ వక్షస్థలంబున, దాఁకి యవి యకుంఠి ♦ తంబులయ్యె. 160

క॥ భూరితరబాహుబలుఁ డగు, శూరుఁడు కోపమునఁ బరపె ♦ శుంభచ్ఛరముల్
వీరులు మఱియును బరపిన, దారుణశరములను దునిమెఁ ♦ దద్దయుఁ గడిమిన్.

వ॥ ఇట్లు తునిమి మఱియును ననేకశిలీముఖంబులఁ దదశ్వంబులును ధనువులును నిరర్థకంబులు గావించి బాహువక్షోమూర్ధంబులఁ బరశ్శతశిలీముఖంబులఁ బఱపి మహాభీలంబుగాఁ గోలాహలం బొనర్చుచు నలుగడలం దిరుగుచు వీరవరుల భంజించె. 162

గీ॥ రక్తధారాప్లుతాంగులై ♦ రణములోన, విగళితాంబరు లగుచు ♦ నవ్వీరులెల్ల
వెఱచి పఱచిరి దెసలకు ♦ వీరబాహుఁ, డదియుఁ గన్గొని బహుకోప♦మడర మదిని.

వ॥ ఎదిరించి రాక్షసుని రథంబును, శరాసనంబును, కరవాలంబును ఖండించె. 163

క॥ పరిసరగతుఁ డగు వీరుని, సురవైరి యమర్షమడర ♦ శుంభత్పటిమన్
గరతాడనమున జడిపిన, ధరణిం బడి మూర్ఛనొందెఁ ♦ దద్దయు నతండున్. 164

వ॥ అంత శూరుండు దూతహననంబు శూరులకు యుక్తంబుగా దని యతని పాదంబులు కేలంగీలించి గగనతలంబున కెగయవైచిన నతం డాకాశపథంబుననుండి నిమేషమాత్రంబున విగతమోహుండై గుహాంతికంబు సేరె; నంత, 165

—* కుమారస్వామి శూరపద్మాసురుల యుద్ధము *—

మ॥ ఉరుశౌర్యుండు సురారివల్లభుఁ డమ♦ర్షోత్కర్షము స్ఫారఁగా
గరిమన్ క్రౌంచగిరీంద్రసన్నిభము ను♦గ్రంబైన కోదండమున్
బరఁగ న్బూని మహాభయంకరముగా ♦ భాస్వద్గుణారావముల్
విరచించె న్గగనావనీతలములు ♦ న్వేమారు గంపింపఁగన్. 166

వ॥ అంత గుహుండు మున్ను హరిబ్రహ్మాదిసంహారణసమయంబున బ్రహ్మాండపర్యంతప్రవర్ధమానం బగు కైలాసంబుకంటె మహోన్నతం బగు నొక్కబాణాసనంబుం గొని సజ్యంబు గావించి యనంతకోటివజ్రాభీలరవంబులుంబోని మహారావం బడర గుణాస్ఫాలనంబు సేసె. 167

ఆ॥ అంత శూరపద్ముఁ ♦ డంతకాకారుఁడై, కోపవహ్నిశిఖలు ♦ ఘూర్ణిలంగఁ
బ్రళయకాలమేఘ♦పటలంబు విధమున, భయదరవ మొనర్చెఁ ♦ బటుతరముగ.

వ॥ పవనునిం బోలె నత్యంతజవంబులును, నగ్నికరణి నతిదాహకంబులును, నంతకుపగిది మహాసంహారకంబులును, మేరుప్రముఖవిదారకంబులును, బ్రహ్మాండభేదకంబులును, క్ష్వేడజ్వాలాభీలంబులును, సకలజగద్వ్యాపకంబులు నగు శరంబులు కోటి దశకోటి శతకో ట్యర్బుదంబులుగా వర్షించిన, దేవగణంబులు భయభ్రాంతంబులై సత్వరంబుగాఁ జని కరుణావరిష్ఠుం డగు విష్ణువుం జేరి శూరశరసారవిత్రస్తుల మగు మాకు నిలువ శరణం బెద్ది యని ప్రార్థించిన హరియు సురలకు నుత్తరం బిచ్చు నంతలోన, 169

క॥ శరజన్ముని శస్త్రావళు, లురుతరగతిఁ దచ్ఛరమ్ము ♦ లొగి ఖండించెన్
సురలవియును గనుఁగొని భాసురముగ హర్షించి రెలమి ♦ సుముఖతఁ దనరన్.

క॥ ఘోరంబగు మఱియు [illegible] గుహుని [illegible] వర్షించె [illegible]
ధీరత నతఁ డవి [illegible], [illegible] ♦ [illegible] శౌర్యము [illegible]. 171

వ॥ మఱియు [illegible] [illegible] తద్బలంబు
లెల్లను సఫలంబులైన [illegible] విఫలంబులు [illegible], ద్విసహస్రశిఖంబుల [illegible]
[illegible] బఱపిన, 172

క॥ ద్విసహస్రశిలీముఖములు, ననన్య [illegible] ♦ [illegible] నిశాత
ద్విసహస్రశరంబుల మఱి, యసురాధముం బఱపె గుహుం [illegible]♦దగ్రస్ఫూర్తిన్.

వ॥ నిశాచరేంద్రుండును [illegible] ద్విసహస్రమహాశిఖంబులఁ [illegible]
చంబులు ఖండించి, [illegible] [illegible] గర్జించల
సింహనాదం బొనర్చుచు, ననంతకోటి [illegible] లగు [illegible]బులు వర్షిం
చిన షణ్ముఖుం డవియన్నియు [illegible]; [illegible]
విదారణంబుల దారుణంబుగాఁ [illegible]. 174

మ॥ అపు డనేకసహస్రపుష్టసమ♦ [illegible]
భ్రిపదం బా [illegible] దీముఖసరి♦త్సాక్షి [illegible]
విపులస్తైముల వారి బాహాబలము ♦ వీక్షించి యవ్వీరల
[illegible] పురస్సీమ వసించె నవ్వని [illegible] ♦ చేపట్టె [illegible]. 175

వ॥ అపుడు వారి గాత్రంబులు శరవిద్ధంబులై నేత్రగోచరంబులుగాకుండె; నంత
[illegible] మహాసాహసంబున నమ్మహారథుకు రథధ్వజంబులు భగ్నంబులు
గావించి సింహనాదంబు లడర శంఖంబులు పూరించుచు మఱియు, 176

క॥ అతిఘోరము [illegible] శరములు, [illegible] గురిసె ♦ ధీరత నగజా
సుతుఁడును [illegible], [illegible] భుజ♦[illegible] మెప్పన్. 177

వ॥ [illegible] గుహుండును [illegible] లగు [illegible] బులు సంధించి యుద్ధాన వేంద్రుని
రథకేతనంబుఁ [illegible] బడవైచె; నంత, 178

సీ॥ భూతగణములలోనుండి♦ [illegible], [illegible] దెంచి♦ [illegible] మహిమ
[illegible] ముఖముల [illegible] ♦ [illegible], భూరిఘోషంబు నిండార♦భూనభములఁ.

వ॥ [illegible] బ్రతిధ్వనులిడుచు, సర్వనిర్ఘోషంబుల
నాక్రమించుచు [illegible] [illegible]; నప్పుడు హరియు
[illegible] బొదలుచుఁ [illegible] పూరించె. 180

క॥ అమరగణాప్తిఁ [illegible], యసురేంద [illegible] కుక్కు♦[illegible] యగుచున్
[illegible], సుమహిత [illegible] కేతనమునఁ జూపట్టెఁగడున్. 181

వ॥ [illegible] మహాధ్వని జేసె;
నప్పుడు హరిబ్రహ్మాది సకలదివిజగణంబులు సంతుష్టమనస్కు లగుచుఁ గోలా
[illegible] బొనర్చి; రానమయంబున, 182

గీ॥ అమ్మహాధ్వని యాలించి ♦ యతిసురాత్ముఁ, డసురనాథుఁడు మత్తుఁడై ♦ యుండుచుండి
విద్రవంబున క్రమోల ♦ నిలిచియుండు, గోలకోలాహలంబులు ♦ సలుపనగునె?

వ॥ ఇప్పుడీ వేల్పుమూఁకల నీక్షించి బాలునాలంబున దూలించెదఁగాక యని ప్రతినఁ
బన్ని రక్షోంద్రుండై నభస్సులంటుచు దేవతల నుద్దేశించి కోపంబున
శరవర్షంబు పుంఖానుపుంఖంబుగా వర్షించె; నయ్యెడ, 184

క॥ విశిఖంబులవియుఁ దోఁపక, విశకలితంబులుగఁ జేసి ♦ వినువీథికి నా
శశిధరసూనుం డరదము, గుశలతతోఁ బఱపె దైత్య♦కుంజరుమీఁదన్. 185

వ॥ ఇట్లు నభంబునందుం జని మహామహుండైన గుహుండు దేవతల కభయం బొసంగి
కొండొకదూరంబున వారి నునిచిన వారుం గుమారునానతి దదనుజ్ఞ నట్ల
యుండిరి. 186

క॥ మోఁతలను శూరుఁడు గని గుహుఁ, డైలింపగణంబు వారె ♦ నాశరములకున్
బాలిసుఁడు నిలిచె నెదుటను, హా తెన్నుఱెయ్యె నూనియ ♦ మగు బల మిచటన్. 187

—* శూరుఁడు కుమారస్వామితో మాయాయుద్ధ మొనరించుట *—

వ॥ అని చింతించి నిర్జరారి దారుణంబు లగు నారాచంబులు నిగుడించినఁ గుమారుండు
ప్రత్యస్త్రంబుల నవియుం దునుముసేసె; నిట్లిద్దఱు వీరవరులు శరదంబుల పవన
జవంబునకుం గులాచలచక్రంబుకరణి రాశిచక్రంబుం బోలిక పరిభ్రమింపం
జేయుచు నిమేషమాత్రంబునఁ బాతాళంబును, భూతలంబులును, శైలసాగరం
బులును, స్వర్గంబును, బ్రహ్మలోకంబును, చక్రవాళంబును, తపోలోకంబును,
బ్రహ్మాండకటాహాంతంబును, సకలదిశలును దాసి చలంబు బలంబు వాసిం
జేసి యలపుసొలపు లెఱుంగక పోరు ఘోరంబుగా సలిపి; రయ్యెడ, 188

క॥ జలధులుఁ గలఁగె న్మేదిని, చలియించెన్ మునుపు లయ్యె ♦ శైలములెల్లన్
జలజభవాండకటాహము, దళితం బయ్యెన్ ధరిత్రి ♦ దారలు డుల్లెన్. 189

ఆ॥ శూరపద్ముఁ డపుడు ♦ శూరత మెఱయంగ, ఘోరశరచయంబుఁ ♦ గురిసెఁ గడిమిఁ
బ్రళయకాలదహన ♦ బహుకీలలవిధంబు, నొడిదముగను బెగడె ♦ నిఖిలదిశలు.

వ॥ మఱియుం బలుమారు నస్త్రపాత్రుండు బరశుకులిశముద్గరముసలశక్తితోమరపరి
ఘలాంగలభిండివాలశూలాద్యాయుధంబులఁ బ్రయోగించె; వాని నెల్ల గార్తి
కేయుండు వాయుదేవతాకంబు లగు నస్త్రంబుల దునుమాడి వాడిగల పదు
నాలుఁగు బాణంబుల రథాశ్వంబులఁ బరిమార్చె; నప్పుడు, 191

క॥ దళితరథాశ్వుండై ఘన, బలుఁ డా దానవుఁ డనేక ♦ బాణవ్రాతం
బుల నిగుడించె గుహునిపై, విలసత్క్రోధానలమున ♦ విపులస్మితుఁడై. 192

మ॥ హరసూనుండు తదస్త్రసంఘములఁ బోఁ ♦ ద్యత్రైవిషిఁ ఖండించి ని
ష్ఠురబాణంబులు దైత్యుపైఁ బఱపినన్ ♦ శూరుండు దత్సాయకో

త్కారము ప్రోదవఁ దన్రించె సంతస ముద్ధ♦గ్రస్ఫూర్తి షడ్వక్త్రుఁ డా
శరుబాహుద్వయి భాసురాంబకసహ♦స్రిం జేసె నుగ్రంబునన్. 194

వ॥ ఇట్లేసిన మహోపలకర్కశంబు లగు నతని బాహులం బడి యయ్యస్త్రంబులు పర్వతంబులకయిం గురియు వర్షధారలుబోలె నిరర్థకంబు లయ్యె; నయ్యెడ,

క॥ శూరుం డనుపమశౌర్యా, కారుండై రెండువేల♦కాండంబులు దో
స్సారప్రౌఢిమఁ దనరఁ గు,మారుభుజము లేసి యార్చె ♦ మహి కంపింపన్. 195

వ॥ అమ్మహాసాయకంబులు దేవనాయకుపైఁ బడి భస్మీభూతంబు లయ్యె; నట్లగుటం గనుంగొని దానవేంద్రుండు రౌద్రోద్రేకంబునఁ గనలుచు నతని కిరుగడల నురవణించు భూతసేనాధిపవీరగణంబులపై ననంతంబులయిన నిశాతశిలీముఖంబులు త్వరితగతిం బఱపె. 196

క॥ అమితపరాక్రమధుర్యుం, డమరచమూవల్లభుండు ద♦దంబకచయముల్
దుమురుగఁ జేసి సహస్రా,స్త్రముల నతనివిల్లుఁ దునిమె ♦ దారుణభంగిన్. 197

క॥ దనుజవరేణ్యుం డప్పుడు, ధనువొండు రయంబ పూని ♦ తా రథముపయిం
జని యాకసమున నెలకొని, సునిశితబాణముల నేసె ♦ సుబ్రహ్మణ్యున్. 198

వ॥ అప్పుడు గుహుం డంబరంబునకుఁ దోడన చని యతనితోఁ దలపడియె; నంత శూరుండుఁ గయ్యంబుసేయువాఁడవోలె నందుండి మగుడ మాయావియై దేవసేనావిభు వంచించి నిమిషమాత్రంబున మహీతలంబున కరుదెంచె. 199

క॥ శరజన్ముండును తోడన, ధరణీతలమునకు వచ్చి ♦ దానవుతో భా
సురశౌర్యోన్నతిఁ బోరెను, దురితాత్ముం డసురుఁ డంత ♦ దుర్దాంతగతిన్. 200

వ॥ పాతాళంబు, బాధోధియుఁ, జక్రవాళంబును, మేరునగంబును, దిక్పాలనగరంబును, బ్రహ్మవిష్ణులోకంబులును మాయావియై సొరిదిఁ గ్రుమ్మరిన, 201

క॥ అందందు రయమునం జని, యిందుకళాధరతనూజుఁ ♦ డెలమిని జయ మిం
పొందఁగ నిశిచరుతోడ న,మందపరాక్రమము సెలఁగ ♦ మార్కొనిపోరన్.

ఆ॥ అండభిత్తిహ త్తి ♦ యసురుండు మఱియును, విశిఖవృష్టి గురిసె ♦ విక్రమించి
యచటి కాక్షణంబ ♦ యరుదెంచి శివసూనుఁ, డతని రథముగూల్చె♦నంబకముల.

వ॥ అంత వేఱొండు రథం బెక్కి శూరపద్ముం డనంతశిలీముఖంబుల బ్రహ్మాండబిలవిధాయకంబులైన శరజన్ముని శరవిసరంబులఁ దునుమాడి, పూర్వంబట్ల మార్గంబాసంగ నజాండాంతరంబులనుండి దనుజవ్రజంబులు మొత్తంబుగా గంతులేయుచు నరుదేరఁ జూచి బ్రహ్మాదిదేవత లాత్మగతంబున, 204

క॥ హాలాహలపుంజంబో, కోలాహల మడరవచ్చు ♦ కులిశవ్రజమో
కాలాగ్నిధూమతతియో, యాలోకింపఁగ ని దేమి ♦ యద్భుత మొక్కో? 205

వ॥ వెండియు బ్రహ్మాండకటాహబహిర్జలప్రవాహంబులో యని మనంబున 206

క్రుంచి భయభ్రాంతులై హరిబ్రహ్మాదినిఖిలసురలు దిగంతంబులకుం బరచు
నంతలోన నద్దైత్యభటులు పరాక్రమోద్భటు లగుచు నత్తారకారిం జుట్టుకొని
కట్టలుకం బెట్టిదంబు లగు శరంబులు గురిసిన, 206

క॥ మందస్మిత మొనయంగ సుర,బృందాక్షీశుండు గుహుండు ♦ భీషణపటిమన్
బృందారకపరిపంథుల,నందఱం గోపాగ్నిశిఖల ♦ కాహుతి నొసఁగెన్. 207

వ॥ ఇట్లు పల్మరు నరుగుదెంచు నిశాచరబలంబులఁ గోపవిశిఖాగ్నిశిఖల దహించి
యుఁ, జలం బుడుగక మఱియు గుహుండు చక్రదండముసలపరశుకరవాలంబులఁ
గొని సకలాజాండంబులం గల మహాబలు లగు దైత్యుల మదాజ్ఞ వధింపు మని
యప్పంచాయుధంబులఁ బఱపిన నవియు ననంతకోటిమార్తాండవిరాజమానంబు
లు మహారావఘోరంబులు నగుచు నజాండంబులు సొచ్చి యక్కోటనుండు
రాక్షసతతుల హతంబుఁ గావించె; నట్లగుటం గని శూరుండు మనంబునం గన
లుచు సర్వసంహారకంబును, సకలచక్రాధిదైవతంబు నగు చక్రంబు నిర్వక్ర
పరాక్రమధౌరేయుం డగు నబ్బాహులేయుపైఁ బఱపిన, 208

క॥ శరసంభవుఁ డాచక్రముఁ, బరగం గై సాచి కొనియెఁ ♦ బ్రత్యస్త్రాగో
చర మగుటం గని దనుజేశ్వరుడుం బరితాప మందె ♦ వారని కినుకన్. 209

వ॥ మాయావి యగుచు ననేకరూపంబులు ధరించి యస్సురాత్ముండు వహ్నిసంభ
వుతోఁ బవరంబుసేయ సమకట్టిన, 210

—* కుమారస్వామి శూరుని మాయను హరించుట *—

క॥ నానారూపయుతుం డగు, వానిం గని నగుచు దివిజ♦వర్యుఁడు వేగన్
జ్ఞానాస్త్రంబు నిగుడ్చినఁ, దానన్ గతమాయుఁ డగుచు ♦ దానవుఁ డలుకన్.

వ॥ ఒక్కండ నిలిచె; నంత హరిబ్రహ్మాదిసకలనిలింపులు హర్షోత్కర్షంబునఁ బుష్ప
వర్షంబులుఁ గురియుచు గలకలధ్వనులఁ జెలంగి; రయ్యెడ, 212

క॥ శూరుం డజాండ మవ్వలఁ, జేరి రణోద్యోగి యగుచుఁ ♦ జేరెను గుహునిన్
ధీరుఁడు సేనానియు దోస్సారత రాక్షసు నెదిర్చె ♦ శౌర్యం బెసఁగన్. 213

వ॥ ఇట్లు గుహుండు నజాండాంతరంబునకుం జని దానవేంద్రునితోఁ బోరు ఘోరం
బుగా సలిపె; మఱియు నందుండి వేఱొండు బ్రహ్మాండంబునందు నమ్మహాభుజు
లిరువురు ననన్యాదృశం బగు జన్యం బన్యోన్యం బొనరించిరి. 214

క॥ ఈరీతి నబ్జజాండము, లారూఢిగఁ జొచ్చి కడిమి ♦ నయ్యిరువు రొగిన్
బోరంగ నది గని భయమున, వారిజగర్భాదివిబుధ♦వర్గం బెల్లన్. 215

వ॥ హరిం గని యిట్లనిరి. 216

క॥ గరుడధ్వజ! శూరుం డిత, డరయంగ మాయావి దుష్టుఁ ♦ డతివంచకుఁడై
సురవిభు సుబ్రహ్మణ్యుం, దురమునకుం బిలిచెఁ జెలుచ ♦ దోర్గర్వమునన్. 217

వ॥ తద్వచనంబులు విని దేవదేవుండైన గుహుండు నజాండాంతరంబునకుం జనియె; నందుఁ బాపకర్ముండు నతివంచకుండు నగు నద్దైత్యేశుని గన్గొనియెనో లేదో కని దురం బొనర్చునెడ జయం బెద్దెసం గల్గునో యెఱుంగము; మనంబున సందియంబు మహాభయంబు నయ్యెడు; నని పల్కిన, 218

క॥ వారివచనములు విని మధు, వైరియుఁ దలపోసి గుహుని♦వైభవమహిమన్
భూరి కుతూహలయుతుఁడై, సారసుధాఫణితిఁ బల్కె ♦ సవభుక్తతితోన్. 219

క॥ సురలార! వినుఁడు సాహో, త్పరశివుఁ డాషణ్ముఖుండు ♦ తథ్యం బరయన్
శరవిద్యాకౌశలమునఁ, బరగు మహాబలుఁ డతండు ♦ పౌఢిఁ దలిర్పన్. 220

ఆ॥ దేవవిభుని మహిమఁ ♦ దెలిసియుండిన మీకు, సందియం బిదేల ♦ కొందమందు?
నిఖిలపద్మజాండ♦నివహముల్ గ్రుమ్మరి, వచ్చు సత్వరముగ ♦ వగవ నేల? 221

వ॥ అని యిట్లారడిలం బల్కిన హరివచనంబులు విని సురలు ముదంబునం బొదలి; రంత శూరపద్ముండు సకలాజాండంబుల మహాఘోరంబుగా సంగరం బొనర్చి మగిడి నిజపురంబు సమీపంబునకుం జేరి కార్తికేయుఁ గయ్యంబునకుఁ బిలిచిన,

క॥ వీరమహేంద్రపురంబును, జేరి గుహుం డంత దనుజ♦సింహునితోడన్
బోరికిఁ దలఁపడె నప్పుడు, దారభుజావిస్ఫురత్ప్ర♦తాపప్రౌఢిన్. 223

వ॥ ఇట్లు తలపడినం గనుంగొని దానవసైనికులు రోషావేశంబున బాణవర్షంబులు గురియుచు గుహునిం జుట్టుకొనిన, 224

క॥ మందస్మితముఖుఁడై గుహుఁ, డందఱఁ దెగటార్చె నాజి ♦ నాక్షణమందున్
నందకధరముఖ్యామర, బృందం బవ్వేళఁ గురిసె ♦ విరుల ముదమునన్. 225

వ॥ అంత శూరుండు హతులైన నిజసైనికులను సైన్యంబులతోడ సమీపగతుం డగు షణ్ముఖుం గని శోకాకులుం డగుచు నేమిసేయం గలవాఁడ నని కొంత తడవుఁ జింతించి, 226

క॥ తన జనయిత్రి న్మాయను, వనవనిక తపోగరిష్ఠ ♦ నాక్షణమందున్
మనమునఁ దలంప నదియున్, దనయునికడ కరుగుదెంచెఁ ♦ దద్దయుఁ బ్రీతిన్. 227

వ॥ ఇట్లరుదెంచిన తల్లిం గని కూర్మికొమరుం డగు శూరుండు పదంబుల కెఱఁగి హతులగు నిద్దనుజుల మఱల బ్రదికించు మని ప్రార్థించిన నమ్మాయ తనూజాతున కిట్లనియె. 228

గీ॥ కార్తికేయుండు దలఁప సా♦క్షాన్మహేశుఁ, డతని నిందింపవచ్చునే♦యదియటుండ
నస్మదుక్తులు విన కింత ♦ యతనితోడఁ, గయ్యమునకుఁ దొడంగితి ♦ గర్వనిష్ఠ. 229

వ॥ అది గావున న న్నితండు శక్త్యాయుధంబున సంహరింపంగలఁ; డది యట్లుండ నిమ్ము; హతులైన దైత్యుల బ్రదికింపవలయునేని సముద్రంబులో సుధామయం బగు మందరాచలంబు గలదు; దానిం గొని తెచ్చినఁ దద్వాయుసంస్పర్శనం

బున నిమేషమాత్రంబున మృతులెల్ల సజీవితు లగుదు; రని చెప్పి యమ్మాయ
చనియె. 230

క॥ శూరుఁడు తద్వచనము విని, భూరి కుతూహలము దనరఁ ♦ బ్రోన్నత మగు కం
కీరవవాహన మెక్కియు, దారత సురలోకరథముఁ ♦ దాఁ గని పల్కెన్. 231

—* శూరపద్ముఁడు పచ్చిసరాక్షసులనందఱ బ్రదికించుకొనుట *—

వ॥ నీవు సత్వరంబుగా సాగరంబునకుం జని సుధామందరనగంబుం గొని తెమ్మనవుం
డదియు నట్ల చని యప్పర్వతంబు శీఘ్రంబుఁ దెచ్చిన నయ్యవసరంబున శూరపద్ము
పుత్త్రు లగు భానుకోపప్రముఖులును దత్సోదరులు సింహవక్త్రాదులును మఱి
యుం దక్కిన రక్కసులును దత్పవనంబు సోకినమాత్రంబున నిద్రమేల్కొను
నట్లు లేచి, యిదేమి యుద్ధస్థలంబువలె నున్న దని పల్కుచు, ఘోరంబుగాఁ
గోలాహలంబు లొనర్చుచు, 232

క॥ పరిసరపతితాయుధములఁ, గరములఁ సంధించి వేగఁ ♦ గయ్యంబునకుం
దొడఁగొను నాత్మీయులఁ గని, పరమానందమున శూర♦పద్ముం డుండెన్. 233

వ॥ అంత నింద్రలోకరథంబుఁ గనుంగొని బహూకరించి నిఖిలదివిజుల నిందించిన
నదియు దూరంబునం గని మహాభయాన్వితులై యింక వీరి బాధ తప్ప దని
యిదియె మనకుఁ బదప్రాప్తి యని పల్కి తమతమ యాయుధంబులు విడిచి
నిజపదంబులపై నిరాశులై కొందఱు చక్రవాకరూపంబులుఁ, గొందఱు
మయూరాకృతులుఁ, గొందఱు హంసపారావతశుకపికాద్యాకృతులు ధరించి
దిగంతంబులకుం బరచి; రాసమయంబున వీరులు భూతసేనలు సేనాధిపతులు
నడలుచు; నత్యంతచింతాసాగరంబున బిట్టు మునింగిరి. 234

చ॥ అది యఖిలంబు జూచి దర♦హాసవిభాసురవక్త్రపద్ముఁడై
సదయుఁడు గార్తికేయుఁ డురు♦శౌర్యధురీణుఁడు నిల్చె నచ్చటం
బదపడి శూరు నాజ్ఞ బహు♦పాపులు సింహముఖాది శూరులుం
గదిసిరి షణ్ముఖున్ శలభ♦కాండము చిచ్చునుబోలె నుద్ధతిన్. 235

వ॥ ఇట్లు కవిసి యద్దురాత్ములు నిశాతవిశిఖంబులు గుహుపైఁ గురిసిరి. 236

గీ॥ వారియాటోపములుగాంచి♦వీరులెల్ల, భయమునొందిరిగుహుఁడంతఁ♦బాశుపతము
విమతగర్వాపహరమును ♦ వేగఁదొడిగి, పఱపెరణభూమి దానవ♦ప్రతతిమీఁద.

వ॥ అదియు నుదీర్ణసర్పంబు నుత్పాదితకులిశంబు నుద్భూతవిషంబు నుదయదనంత
రుద్రవినిద్రితంబు నుజ్జృంభితదివ్యాస్త్రంబు నుచ్చావచజలధికల్లోలజాలంబు
నుద్ధూతప్రళయకాలానలకీలంబు నగుచు నరుదెంచి తదస్త్రంబుల నిమిషమా
త్రంబునం దునుమాడి యప్పర్వతంబును జూర్ణంబు జేసి దానవుల నెల్ల నొక్క
పెట్ట నిర్మూలనంబు గావించి మఱలి నిలింపసేనాధిపతిపాణితలంబునొందె; నా
సమయంబున, 238

క॥ శూరుం డొక్కఁడ నిలిచె న,పారణమునుండలమునందు ♦ నది గని దివిజుల్
శౌరికమలాసనులతో, భూరితమం బగు ముదంబుఁ ♦ బొందిరి మదిలోన్. 239

వ॥ అంత శూరుం డుత్కటకోపాటోపంబునఁ గనలుచు వికటభ్రూకుటికుటిలేక్ష
ణుండై యింద్రలోకరథంబుం గని పిదపను సకలభూతంబులను సేనాధిపతులం
గని చని యాండగోళంబున నిలిపి కాచికొని యుండు మని యానతిచ్చిన, నదియు
నతిజవంబున వారినందఱ మోహాక్రాంతులం జేసికొని పోయి యచ్చట నుంచి
కాచుకొని యుండె; నంత, 240

ఆ॥ శూరపద్మునఁ డపుడు సు♦ప్రీతుఁ డయ్యెను, వేల్పులెల్ల దుఃఖ♦వివశులైరి
సదయహృదయుఁ డద్రి♦జాతనూభవుఁ డాత్మ, సకలమదియు నెఱిఁగి♦సత్వరముగ.

వ॥ అనేకంబు లగు మహాస్త్రంబులఁ బ్రయోగించిన నవి యతిరయంబునఁ జని తద్ర
క్షు లగు వారి మేల్కొల్పి యరదంబుతోడ నగ్గుహాంతికంబునకుం గొని తెచ్చె
నిమేషమాత్రంబున, 242

ఆ॥ అంత రథము డిగ్గి ♦ యవ్వీరపుంగవుల్, సైన్యవరులు భూత♦సంతతియును
కార్తికేయుచరణ♦కంజంబులకు మ్రొక్కి, ప్రణుతిఁ జేసి రెలమి♦భక్తిఁ దనర.

వ॥ అయ్యవసరంబునఁ బరమాత్ముం డగు నప్పార్వతేయుం డారథంబుం గని నీవు
దురాత్మకుం డగు దానవుని చెంత కరుగవలదు; ఇందె వసింపు మని పల్కి-న యిం
ద్రలోకరథంబు సంస్తంభించె; నంత, 244

క॥ శూరుం డది కని కనలుచు, నారాచంబులను గురిసె ♦ నగజాసుతుపై
ధీరత గుహుఁ డవ్వాని వి,దారించె శరాళిఁ గురియుఁ ♦ దద్దయుఁ గురిసెన్. 245

క॥ దానవుఁడు గుహుని శస్త్రని,తానము దళితముగఁ జేసి ♦ తత్సారథి నెం
తేని శితాశుగవితతుల, నో నాటఁగ నేసెఁ గడు న♦నూనస్ఫూర్తిన్. 246

వ॥ తదీయాస్త్రఘాతంబులఁ బవనుండు రక్తసిక్తాంగుం డగుచు రథచోదనంబునందు
నశక్తుండై మొల్లంబుఁ దక్కి నొల్లంబోయె; నయ్యెడ, 247

క॥ కని యదియుఁ గార్తికేయుఁడు, దనుజాని గార్ముకముఁ దునిమె ♦ దారుణశరశ
స్త్రనికాయంబుల నంతట, ననుపమశౌర్యుండు శూరుఁ ♦ డతిరోషమునన్.248

ఆ॥ సింహవాహనంబు ♦ శీఘ్రంబ డిగి శూల, మఖిలరిపువిఘాల ♦ మలరఁ బూని
ఘోరతరముగాఁగ♦గోలాహలముఁ జేసి,కొనుచు నరుగుదెంచె ♦ గుహునిమీఁద.

వ॥ ఆసమయం తదీయం బగు సింహవాహనంబు గర్జింపుచు షణ్ముఖరథాశ్వంబుల
వాలంబు గావించెఁ దానవుండును శూలంబుఁ గుమారుపైఁ బ్రయోగింప నదియు
ఘోరావలజ్వాలమాలికలు నతికరాళహాలాహలజాలంబులు నతిభయద భూత
జాలంబులు ననేకాయుధవ్రాతంబులును సృజింపుచు మహావేగంబునఁ జను
దెంచు సమయంబున, 250

ఆ॥ కు[illegible]డు దానిజూచి ♦ ఘోరతరాయుధకోటిఁ, గినిసె నతఁడు [illegible] ♦ నరసి గొనక
వచ్చు మహాస్త్ర మఱియు ♦ వారక శూలికంబు, పఱచె [illegible] ♦ [illegible].
వ॥ అక్కాలికంబు వడి దాకాలంబున [illegible] [illegible] [illegible]బున [illegible]ించి
కు[illegible] పాశితలంబుఁ జేరె; నక్కుంభ సుమహత్వా[illegible] [illegible] లగుచు, 252
క॥ శరజన్మ! [illegible]!, మహాత్ముని దైత్యు నతని ♦ సమమగాడి [illegible]
ద్వర! మము రక్షింపవె సత్వరముగ నని [illegible] [illegible]♦తనయుఁ గొల్చెన్. 253
వ॥ అయ్యవసరంబునఁ గు[illegible] ద్విపహస్తంబు లగు [illegible]నాగంబులు దాన
వుని వాహనంబులపైఁ బ్రయోగించిన నవియుం గరిహస్తంబులై [illegible]లంగూలె;
నసురుండు సంహృతవాహనుండయ్యును [illegible] [illegible]బునఁ [illegible]ంబు
నాల్కొల్పుచు భూతలంబున నిలిచి యత్యద్భుతంబును, ఘోరతరంబును, నత్యు
న్నతంబును నగు రథాంగనామకవిమానంబుఁ [illegible] నక్షణంబున [illegible],
క॥ అతలవటుంతరనచయా, ఘాతంబుల సకలభూత♦గణముల [illegible]
వ్రాతముల నెల్ల మోహా,స్త్రితులఁ గావించెఁ జటుల♦విక్రమమొసఁగన్. 255
వ॥ మఱియు దండప్రహారంబులఁ గొండలఁ జరణాఘాతంబులఁ గొండలఁ [illegible]
వులం గావించుచు నుత్తాలంబునం భ్రమించుచు [illegible]లయుసారథ్యరథ
రథ్యంబులం జంపుచు ఘాతంబులఁ గొట్టి చిక్కుఁ బఱవాఁపి [illegible]యుధంబుల
భంజించి విహరింపుచుండె. 256
క॥ ఇది దైత్యుని చేష్టిత మని, మది నెఱిఁగి గుహుం [illegible]♦మాన్యు[illegible]
గదియించిన తారకుఁడు దృప్తదరవ్రాతముల నణఁచెఁ ♦ బరిహాసమునన్. 257

—* కుమారస్వామి తారకాసురునితో యుద్ధము చేయుట *—

వ॥ వెండియుఁ దుండంబున ఖడించియు బాదంబుల విదారించియు మహాజవంబున
సరిత్సాగరశైలంబులను జక్రవాళాచలంబులను భూనభంబులను బాతాళం
బును దాయుచుఁ జెలంగుచు మెలంగుచు నిఖిలభూతగణంబుల వీరులఁ గబళించి
మగుడఁ బక్షవిక్షేపణంబుల దిగంతంబులు చలింప నిలింపసేనానిరథపరిభా
గంబున మహారవంబున నెంతయు బరిభ్రమించుచు, 258
క॥ విహగేంద్రంబును గన్గొని, గుహుఁడు బద్ధ్బతి మంది ముకరి శత్రునితో రణముఁ
విహితముఁ గా దని యమ్మెఱ, మహికై దేరు డిగి నిలిచె ♦ మానుగ నిటలన్.
వ॥ ఇంద్రు నవలోకించిన నతండు నయ్యాశ్వరేశ్వరుననుజ్ఞ వడసి యత్యద్భుతరూ
పంబుగా మయూరరూపంబు ధరించి నిజస్వామికిఁ బ్రణమిల్లి వినయంబున
నిట్లనియె. 260
క॥ వేగము దేవా! మదుపరి, భాగంబున నిల్చి దైత్య♦పరివృఢుతోడన్
బ్రాగల్భ్య మడరఁ బోరుము, నా గుహుఁ డంగీకరించె ♦ నగుచు న్వేడ్కన్. 261

వ॥ అమ్మయూరం బథరోహించి కోపంబునం గదుర నవక్రపరాక్రమోద్రేకంబగు చక్రవాకంబుపైం బఱపిన, 262

మ॥ పటురోషోద్ధతిఁ జక్రవాకము మహావేగంబునన్ దూర్పి ద
క్కటము ల్గ్రాఁచిన నొంద సిస్ఫురితసముద్యచ్ఛంచుఘాతంబులన్
జటులప్రౌఢిమఁ బాదఘట్టనల ఘాతవ్యాప్తిలం జక్కడ న
ద్భుటత న్మాని మయూరము న్వెఱచి సంతాపంబుఁ బొందె న్మదిన్. 263

వ॥ అదియుం గని గాంగేయుండు క్రోధాంతరంగుండై యారథాంగంబు శిరోవక్షోం
ఘ్రిప్రదేశంబుల బహునిశితశిలీముఖంబులం బఱపినం దద్బాణఘాతంబులం బడలి
యొడల రుధిరపూరంబుఁ దొఱఁగఁ బక్షంబుల విదర్చుచు నెగసి సకలలోకం
బులు భయంపడ సంచరించె. 264

ఉ॥ తారకవైరి యత్తఱి నుదగ్రత నెచ్చట నున్న నచ్చటన్
సారెకుఁ బక్షిపై నిశితసాయకము ల్గురిసెన్ యుగాంతవి
స్ఫారఘనాఘనంబుక్రియఁ జయ్యన నంత ఖగంబు షణ్ముఖుం
జేరి ధనుర్విభంజనము సేయఁ గడంగి మహాజవంబునన్. 265

వ॥ ఇట్లు సవిధగతంబైన దానిం గని మహామహుండైన గుహుండు మండలాగ్రంబున
రెండుఖండంబులు గావించి మహీతలంబునం గెడపిన, 266

ఆ॥ మగుడి యద్దురాత్ముఁ డొగి లేచి బ్రహ్మాండభిత్తి నంటఁ బెరిగె భీషణముగ
నరుణచంద్రపథము లనిలపథంబును, నణఁగించె రోష మతిశయిల్ల. 267

వ॥ అప్పు డబ్బయంకరాకారంబు గనుంగొని శరజన్ముండు భర్జింపుచు నతనిపై నిశిత
విశిఖంబు లేడు బఱపిన నవియు మహాసముద్రరూపంబు లగుచు భూమండ
లంబు నిండి తద్భీషణాకారంబు నణంచె. 268

ఆ॥ అంత నసురుఁ డలిగి యంబుపానపరుఁడై, ఘనతరంగములను గదిసె గుహుని
దానిమీఁద నతఁడు దావానలాంబక, శతముఁ బఱపఁ బీల్చె జలధిఁ బెలుచ.

వ॥ అప్పు డన్నిశాచరుండు వహ్నిరూపంబై వహ్నిసంభవు నెదిర్చిన నమ్మహాను
భావుండు సహస్రవిశిఖంబులుం బ్రయోగించె; నవియుఁ బ్రచండవాయు
రూపంబై తద్వహ్నిం జల్లార్చె; నంత, 270

క॥ తారకదైత్యుఁడు ఘోరసర్పాకారాకృతిఁ బూని రా మీఁదికి గుహుఁడున్
నారాచంబుల లక్షను, దారప్రౌఢిమను బఱచెఁ దక్షణ మవియున్. 271

వ॥ మహాఘోరసర్పరూపంబులై వానిం గ్రసించె; నిట్లు తద్బాణంబులన్నియు
దానవపుత్రద్రూపంబులన్నియు హరించి మఱలం గార్తికేయునిం జెందె; నివ్వి
ధంబున నద్దేవదానవులకు నాల్గుదినంబులు పోరు ఘోరంబుగాఁ జెల్లె; నంత
శూరుండు మాయారూపంబున, 272

సీ॥ మూర్తిత్రయాకృతి ♦ వర్తించు నొక్కెడ, నొక్కెడ దనుజుండై ♦ యుక్కుమీఱు
నింద్రాది రూపంబు ♦ లింపొందు నొకచోట, నొకచోట భూతమై ♦ యుండుమిగుల
పైశాచరూపమై ♦ భాసిల్లు నొకచాయ, నొకచాయ ఘోరపా ♦ వకుఁడు నగుచు
నంతకాకారమై ♦ యలరారు నొకక్రేవ, నొకక్రేవఁ బవనమై ♦ యుద్భవిల్లు
నుదధిరూపంబు గనుపట్టు ♦ నొక్కపట్టు, మేఘరూపంబునగు మను ♦ మెఱయుఁజాల
నొక్కకడ భూధరంబట్లు ♦ యొప్పుమీఱు, శూరుఁడావహమున మహా ♦ శూరుఁడగుచు.

వ॥ వెండి దిగంతదంతావళిరూపంబులును శరభసింహశార్దూలమృగవిహంగరూపం
ములును సింహాస్యతారకభానుకోపాగ్నిముఖాదిరూపంబులును మంత్రిసేనాపతి
రూపంబులును ధరించియు నొక్కొక్కచోట నిజరూపంబులు దాల్చియు నొక
ప్రదేశంబున నుండి వేఱొక్కదిక్కునం గనుపడుచు నద్దానవుండు మహారావం
బున లోకంబుల శోకంబు నొందఁజేయుచున్న యెడ నఖిలబృందారకులు గాంది
శీకులైరి. 274

క॥ సకలం బదియుఁ గనుంగొని, సకలేశుండైన గుహుఁడు ♦ సంస్మితుఁడై సా
యకములు సహస్రకోటులు, ప్రకటితముగ దైత్యుమీఁద ♦ బఱపె న్గడిమిన్.

వ॥ తచ్ఛరంబులన్నియు నద్దురాత్ము నొక్కొకరూపంబునకు సప్తగుణితంబులై
వేశ్వరం బాఱఁగొని మగుడి గుహుని జేరె; నంత శూరుం డొక్కరుం డవశిష్టుండై
యద్దేవు చెంత నిలిచె. 276

—* కుమారస్వామి విశ్వరూప సందర్శనము *—

క॥ పరమదయాంబుధి గుహుఁడా, దురితాత్ముని దైత్యుఁ జూచి ♦ దోషాచర! భా
సురముగ నీరూపంబుల్, బరికించితిఁ జూడు మింక ♦ నారూపంబున్. 277

వ॥ అని పలికి విబుధాగ్రగణ్యుం డగు సుబ్రహ్మణ్యుం డవాఙ్మానసగోచరంబైన
విశ్వరూపంబు సూపె. 278

సీ॥ అంఘ్రితలంబున ♦ నవనీధరంబులు, పాథోధులేఁడును ♦ ప్రపదములను
చరణాంగుళుల నుడు ♦ ల్వరుణాదిదైత్యార్కచంద్రులు ననంతర్బహి ♦ ర్గుల్ఫములను
జంఘల మానులు ♦ జానుల సురమణి, యింద్రజయంతులు ♦ నెలమిఁదొడలఁ
గటిబంధములయందుఁ ♦ గాలంబు యముఁడును, కటిసీమ వసువులు ♦ గరిమఁదనరఁ
బార్శ్వములను సురలు ♦ ఫణులుగుహ్యంబున, శేఫమునను సుధయుఁ ♦ జెలువెసంగ
జగదుదయము నాభి ♦ శాస్త్రంబు లురమందు, బ్రహ్మమాధవులును ♦ బాహువులను.

వ॥ మఱియు యజ్ఞోపవీతంబున జ్ఞానంబు, కరంబున భోగంబు, రోమకూపంబున
నజాండంబులు, నంగుళుల నప్సరలు, కంఠదేశంబున శబ్దంబులు, వక్త్రంబున
దేవతలు, దంతంబుల నక్షత్రంబులు, జిహ్వయందు శివాగమంబులు, నోష్ఠదేశం
బున సప్తకోటిమహామంత్రంబులు, నాశికను వాయువు, నేత్రంబుల నిందు

భాస్కరులు, శ్రోత్రంబుల దిశలు, లలాటంబునఁ బ్రణవంబు, శిరంబునఁ బరమాత్మ యగు సాక్షాచ్ఛివుండు గలిగి యనేకాదిత్యసంకాశతేజోవిరాజమానంబై యొకిం దేఁమాడ నలవిగాని యత్యద్భుతం బగు విశ్వరూపంబు చూపిన, 280

క॥ శరజన్ముఁడు విశ్వాత్మకము, బరికించి సుపర్వులెల్ల ♦ భయపడి యొంతే
శిరముల నంజలిపుటములు, విరచించుచుఁ జేసి రెలమి ♦ వినుతులు భక్తిన్. 281

వ॥ అప్పుడు పరమపావనుండు కృపాళుండు నగు షడాననుండును వారలం గని భయంబు వల దని యాదరించె; నంత శూరపద్ముండు తద్విశ్వరూపంబు విలోకించి తనభాగ్యవశంబున లబ్ధజ్ఞానుం డగుచు నాత్మగతంబున, 282

క॥ ఘోర మగు దార మొనర్చి యు, దారప్రౌఢిమ సమస్త♦దనుజులఁ గూల్చెన్
ధారుణి నీతని మహిమం, బారూఢిగ సంస్తుతింప ♦ నాశ్చర్య మగున్. 283

వ॥ అదియునుంగాక మున్నింద్రలోకరథం బితనికి వశ్యం బయ్యె; నామాయ యీతనిమ్రోల వ్యర్థంబై చనియె; మఱియు ననంతకోటిబ్రహ్మాండకృతనివాసంబు నఖిలసురాసురమానుషసహితంబు ననన్యసామాన్యంబు నగు రూపంబు చూపె; నింతకుమున్న కాదె మాతయు సింహముఖుండును బహువిధంబుల నితని మహామహిమంబు సెప్పిన వినక మూఢబుద్ధిం జేసి యజ్ఞుండనై యిమ్మహామహుని బాలిశుం డని తలంచితి; నితని పాదరోమంబుల సకలబ్రహ్మాండంబులు గనుపడుచున్నయవి; ఇతండు పరమాత్మ యగు సాక్షాత్పరశివుండు; సకలచరాచరాత్మకంబైన యితనివిశ్వరూపం బాపాదమస్తకంబును నేత్రోత్సవంబుఁగా నవలోకించితి; మఱియు నిమ్మహాత్ముని ననవధికసౌందర్యంబు గనుంగొనుటకు బుద్ధిమొడమి యుడుగకున్నయది; పురాకృతం బగు మత్తపఃఫలంబునం జేసి నాయందుఁ గృపాళుండై యిమ్మహానుభావుండు యుద్ధంబున కరుదెంచె; సర్వాంతర్యామి యగు నిప్పరమాత్మునకుఁ బ్రదక్షిణనమస్కారస్తోత్రంబు లర్పించుటకు నామనంబు రంజిల్లుచున్నయది; మఱియు నమేయశ్రేయఃప్రాప్తిసూచకంబు లగుచు మదీయంబు లగు దక్షిణనేత్రభుజంబులు స్ఫురించుచున్నవి; శత్రుసంహారార్థంబుగా నిద్దేవుం డరుదెంచి నన్నుఁ గృతార్థుం జేసె. 284

క॥ అరుదెంచె నన్నుఁ దురమున, హరియింపఁగ నిమ్మహాత్ముఁ ♦ డదిభార మొకో
ధరణిని లీలామాత్రం, బరయఁగ నీదేవవిభున ♦ కఖిలాఢ్యునకున్. 285

క॥ దేవతతికి బంధముఁ, గావించుటవలనఁ గాదె ♦ కలిగెను నాకీ
దేవవరేణ్యుని వదరా,జీవద్వయదర్శనంబు ♦ శ్రేయం బెఱయన్. 286

ఆ॥ కొంద ఱజ్ఞు లగుచుఁ ♦ గూడ దటంచు మున్ను, దివిజబంధనంబు, ♦ దీన కాదె
యిప్పు డితనితోడ ♦ నే యుద్ధమొనరించి, పొందఁగంటి జగతి ♦ భూరికీర్తి. 287

వ॥ అని యివ్విధంబున దానవేంద్రుండు వితర్కింపుచుండ నాసమయంబున సుబ్రహ్మణ్యుండు వాని జ్ఞానంబుతోడం గూడ విశ్వరూప ముపసంహరించి ప్రాచీనం బగు నిజరూపంబుఁ గ్రహించె; నంత, 288

క॥ జ్ఞానవిహీనుం డగుచుం, దానవుఁ డతికోప మడర ♦ దారుణగతి నెం తేని హసింపుచుఁ గరములు, మానుగఁ దట్టుచును శౌర్య♦మహిమ సెలంగన్.

వ॥ నాతోఁ గయ్యంబునకుఁ దొడంగ నెవ్వండు సమర్థుం డగు నని పరుషంబులుం బలుకుచు ననన్యాదృశం బగు మాయారూపంబు గ్రహించి నిమిషమాత్రంబు లోననఁ జేరకు లగు సుపర్వాలం గబళించి బాలకు వధించెద నని మనంబునం దలఁచి దురాత్ముం డగు నయ్యసురుండు విధిచోదితుండై, 290

మ॥ జగమెల్లన్ దిమిరంబు నిండఁగ సమ♦ర్షస్ఫూర్తి నత్యద్భుతం
బుగ నేకాంఘ్రు లనేకపాణివదనం♦బు ల్బాసిలన్ మాయికం
బగు రూపంబు ధరించి యంబరమునం ♦ దా దైత్యవర్యుండు దే
వగణంబున్ వెస మ్రింగ హస్తములు శ♦శ్వత్ప్రౌఢి సాచె న్గడున్. 291

వ॥ ఆసమయంబున సకలదేవతలు భీతచేతస్కులై భక్తశరణ్యుం డగు సుబ్రహ్మణ్యుని శరణుం బొందుచు దేవా! దయాసముద్రుండవు భక్తాభయప్రదుండవు నీవు దనుజభయాకులచిత్తుల మగు మమ్ము రక్షించి మహాఘోరుం డగు నిద్దురాత్ముఁ దెగటార్పు మని ప్రలాపించుచు నెల్లెడలం బరచిరి; మయూరాకృతి యగు నింద్రుండును శౌర్యధైర్యధౌరేయుం డగు నబ్బాహులేయు నట్లనం బ్రార్థించె; నయ్యవసరంబున, 292

క॥ సురగణములవచనంబులు, శరజన్ముం డాలకించి ♦ సంపూర్ణకృపా
భరితాత్ముఁ డగుచు శాత్రవ,హరణోగ్రంబైన శక్తి ♦ నాక్షణమందున్. 293

వ॥ అద్దానవుని రెండుతునియలు గావించి రమ్మని పఱపిన నదియు నాదిత్యకోటిసమ ప్రభాభాసమానంబై యగ్నికణంబులు గురియుచు మాయారూపం బగు తిమిరం బణంచి శూరపద్మపై మందమందగతి నేతెంచు నప్పు డతండు, 294

గీ॥ నాశరహితుండ నైనట్టి ♦ నన్ను శక్తి, యేమి చేయంగఁ గల దని ♦ యే పెసంగ
నట్టహాసం బొనర్చుచు ♦ నలిగిమిగుల,నుగ్రుఁడగుచు దురాగ్రహ♦మొదవనతఁడు.

వ॥ సకలలోకంబులు సంహరించి నిమిషమాత్రంబున నర్భకుం దెగటార్చెద నని తలంచి సత్వరంబుగాఁ జని సముద్రమధ్యంబు నొంది, 296

సీ॥ చటులానలజ్వాల♦జ్వాలాప్రవాళంబు, బహుళధూమచ్ఛటా♦భాసురంబు
కమనీయకాంచన♦ఘనపుష్పభరితంబు, శ్యామరక్తశలాటు♦సంయుతంబు
పద్మరాగోపల♦భవ్యపలాశంబు, మేఘశాఖావళీ♦మేదురంబు
పద్మజాండకటాహ♦పర్యంతగతమూల, మురుతరచ్ఛాయ మ♦భ్యున్నతంబు

లక్షయోజనదూరసంలక్ష్యమాన, మగుచు దిక్పాలపురముల ♦ నాక్రమించి
బ్రహ్మవిష్ణ్వాదిలోకము ♦ ల్వ్యాపడంగఁ, జాతభూజాకృతి ధరించె ♦ సురవిరోధి.

వ॥ అప్పుడు తదీయస్కంధంబుల ఘృష్టంబు లగుచు మాతృకన్యాలోకనంబులు భయాకులంబు లయ్యె; సకలజగంబులు గంపించె; భూతలం బదరె; నధోభువనజాలంబులు వణఁకె; నాదికూర్మవరాహానంతహరిదంతదంతావళంబులు సంత్రాసంబు నొందె; తారకలెల్ల నెల్లెడలం బడ్డె; చంద్రసూర్యాది గ్రహంబులు
గతులు దప్పె; నప్పుడు, 298

ఆ॥ క్షాందిశీకు లగుచుఁ ♦ గొందఱు దివిజులు, మేరుభూధరంబు ♦ సేరి రెలమి
కొందఱమరవరులుఁ ♦ గొబ్బునఁ, గైలాసపర్వతంబునకును ♦ బర్వులిడిరి.

—* కుమారస్వామి తారకాసురుని శక్తిచే రెండుతునియలుగాఁ జేయుట *—

వ॥ ఇట్లు దురాత్ముని మాయం గని గుహుప్రేరితం బైన యాశక్తి కోపంబునఁ బ్రళయకాలాగ్నిసదృశయు మహారావభీషణయు నగుచు సముద్రంబులు ఘోషిల్లం
జనుదెంచి చూతాగ్రంబు రెండువ్రయ్యలుం జేసిన, 300

ఆ॥ అంత దానవేంద్రుఁ ♦ డాభూరుహాకృతిఁ, దొలఁగి స్వస్వరూప ♦ మలరఁ దాల్చి
కడిమి మెఱయఁ గేలఁ ♦ గరవాలము ధరించి, యరుగుదేర మోహ్రిల ♦ నతని గడిసి.

వ॥ అక్షణంబ యాశక్తి తద్వక్షంబు విదారించి నిజప్రభాజాలంబుల జగంబులు వెలుఁగఁ జేయుచు నఖిల సురగణంబులు నుతింప గంగాతరంగిణియందుఁ గృతావగాహయై కృతార్థ యగుచు దేవదేవుం డగు గాంగేయుని పాణితలంబున నిలిచె.

ఆ॥ అంత రెండుదునియ ♦ లగుచు దానవుఁ డుర్విఁ, బడిన నందు నొకటి ♦ బర్హి యగుచు
మఱియుఁ దామ్రచూడ ♦ మగుచు వేఱొక్కటి, వెడలి గుహునికడకు ♦ వేగవచ్చి.

వ॥ అప్పు డవియు లబ్ధజ్ఞానోదయంబు లై పరమభక్తిఁ గార్తికేయునకుఁ బ్రణమిల్లి సంస్తవంబు లొనర్ప సంతసిల్లిన సుబ్రహ్మణ్యుం డింద్రాగ్నిరూపంబు లగు బర్హివాహనకుక్కుటకేతనంబుల విడ్కొలిచి యమ్మయూరవాహనం బధిరోహించి యత్తామ్రచూడంబును నిజరథధ్వజంబున నుండ నియోగించిన నదియు నట్ల నిలిచి ప్రళయాంబుదంబుభంగి మహాభయంకరంబుగా నినదం బొనరింపుచు,

—* తారకద్వంద్వము కుమారస్వామికి వాహనకేతనము లై సేవించుట *—

మ॥ గుహునిం బై నిడి భూనభంబులు దిశల్ ♦ గోత్రంబు లంభోనిధుల్
మహితప్రోథిమఁ జుట్టి సత్వరగతిం ♦ బక్షంబు లల్లార్చుచున్
విహరించెన్ గడు నాశిఖావళము త ♦ ద్వేగంబున న్మేరువున్
మహి వ్రాలె న్జలధుల్ గలంగె ధర కం ♦ పంబొందె నెంతేనియున్. 305

వ॥ మఱియు దిగంతంబులు నిండం గైవారంబు లొనర్చుచు శేషరాహుప్రముఖోరగంబులకు భయం బాపాదింపుచు మయూరంబు మేఘరూపం బగు హరి పరమేశ్వరు నట్లు వహించె నట్లు దేవసేనావల్లభుం డగు సుబ్రహ్మణ్యు వహించె.

క॥ సకలదిగంతములందును, బ్రకటితజవమొప్పఁ దిర్పి ♦ బర్హిరవంబుల్
సకలేశుఁడు గుహుఁడు జయోత్సుకుఁడై రణభూమి జేరె ♦ సురలు నుతింపన్.

వ॥ అప్పు డాసమరభూమిని వహ్నివాసవులు గుహాజ్ఞ గుక్కుటబర్హిరూపంబులు విడిచి నిజరూపంబుల శరవణోద్భవునకు భక్తిపూర్వకంబుగాఁ బ్రణమిల్లి సంస్తుతించిరి; భూతంబులు వీరులు సేనాధిపతులు బ్రహ్మవిష్ణుప్రముఖనిఖిలదేవతలు సంతుష్టహృదయులై దేవదేవుఁ బరివేష్టించి కోలాహలంబుల సెలంగిరి. 308

క॥ కరుణాపూరితదృష్టిన్, హరసూనుఁడు వారినెల్ల ♦ నవలోకించెన్
శరవణసంభవు నాశ్రిత,భరణంబును బొగడఁ దరమె ♦ ఫణిపతికైనన్? 309

గీ॥ అంత శూరుండు హతుఁడౌట ♦ యాలకించి, పద్మకోమలమొదలైన ♦ పత్నులెల్ల
పతివియోగంబునన్ దుఃఖ ♦ భరము నొంది, పావకజ్వాలలందును ♦ బడిరి వేగ.

వ॥ అంత శూరపద్మతనయుండగు హిరణ్యుం డపుడు జనకుమరణంబు విని శోకాక్రాంతుండై, 311

క॥ హా! తాత! సనితె లలి విన,వైతివి నాపలు కొకింత ♦ హతబుద్ధి ద్విష
త్కేతనమునఁ కుక్కుటమై, యీతెఱఁగున నుండవలసె ♦ నే నీకుఁ గటా! 312

వ॥ మఱియు మయూరంబపై శాత్రవుని వహించితి వక్కటకటా యని వగచి యతం డంత సైనికులం గనిన బాధింతు రని మనంబునఁ జింతించి నిజగురుం డగు శుక్రునికటంబుఁ జేరి పితృకృత్యంబులు నిర్వర్తించి మైశ్వర్యము క్షణభంగుర మని నిందించి మోక్షార్థి యగుచుఁ బరమేశ్వరుంగూర్చి తపంబుఁ జేయుచుండె; నీకథాశ్రవణంబు సేయువారలకు సుబ్రహ్మణ్యకృపాలంబనంబున శత్రుబలంబుఁ దొలంగు; ఋషిముఖంబున నేతదాఖ్యానంబు విని విష్ణువు మురాసురకాలనేముల నాజిం గెలిచె; పితామహుం డగు శుక్రునివలన విని ముని శ్రేష్ఠుం డగు దధీచి శత్రుం డగు క్షుపుని జయించె; నని సూతుండు శౌనకాది మహామునులకుఁ జెప్పె. 313

శా॥ ప్రాలేయాద్రిసుతాపయో ధరతటీ ♦ బాఢోపగూఢక్రియా
లోలాభీకనికామభాసురకృపా ♦ లోకైకసంతర్పితా
త్రైలోక్యాఖిలభక్తలోకనిటలో ♦ ద్యద్వహ్నికీలచ్ఛటా
తూలీనీనవతాకజంతుపటలీ ♦ దుఃఖాబ్ధిసంతారకా! 314

క॥ వ్యాళాభరణ! కరాళ, క్ష్వేళాభ్యవహార నిపుణ! ♦ శీతాంశుకళా
మౌళి! సముజ్జ్వల! నిరుపమ, కేళీధృతహరిణ! విబుధ ♦ కీర్తితచరణా! 315

—* ఖడ్గబంధము *—

ప్రశాంతవృత్తము॥ హారహీరతారకాంబు♦జారి హారి భూరిభూ
భారతీవరేంద్రిరేశ♦భావితాంఘ్రిసారసా !
సారమేరుశైలచాప ♦ సర్వలోకవల్లభా !
భారతప్రవీణ భృంగి♦భవ్యనాట్యలాలసా ! 316

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
సర్వంబును జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీస్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

దేవకాండము.

ప్రథమాశ్వాసము.

రమణీయగుణాకర;

భైరవకరీలింగతనయ ♦ పన్నగగోత్రా

ధార! ములువాగళుధరి

త్రీరమణ దయాంతరంగ ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

—* కుమారస్వామి బందితు లగు జయంతాదుల విడుదలసేయుట *—

క॥ అంత నుమానందనుఁడు జ, యంతప్రముఖామరాళి ♦ ననుపమకరుణా 3
స్వాంతతఁ దోడ్కొని రమ్మను, డెంతయువిని వీరబాహుఁ ♦ డెలమిఁ దదాజ్ఞన్.

వ॥ అతిరయంబునఁ జని కారాగృహబద్ధు లగు జయంతప్రముఖనిఖిలనిలింపులం గని
తద్వృత్తాంతంబంతయు నెఱింగించి వారిచే వందితుండై వీరబాహుండు వారి 4
నెల్ల గుహుసన్నిధికిం దోడ్కొనివచ్చిన,

క॥ ఆ దివిజవ్రాతము గుహు, పాదాంభోజాతములకుఁ ♦ బ్రణమిల్లి మదిన్ 5
మోదంబు దనర నుతు లా, పాదించిరి శ్రుతిమనోజ్ఞ ♦ ఫణుతులు సెలఁగన్.

వ॥ అంత దయాళుం డగు కుమారుండు వారల కిట్లనియె. 6

క॥ సురలార! యింక మీరలు, సురలోకమునందుఁ దొంటి ♦ చొప్పున సుఖులై 7
స్థిరభోగభాగ్యసంపద, లురుతరముగ ననుభవింపు ♦ చుండుఁడు వేడ్కన్.

వ॥ అనిన జయంతాదు లత్యంతసంతోషాంతరంగు లగుచు, నంత గుహాంతికంబున
నివసించు యింద్రునిం గని యతని చరణంబుల కెఱఁగిన నతండు వారలనుం బుత్త్రి 8
నిం గాఁగిలించి పరమామోదంబునఁ దేలె; నప్పుడు,

క॥ హతులైన వీరగణములు, క్షితిఁ దొలఁగిన భూతవరులు ♦ శీతాద్రిభవా 9
సుతు నాజ్ఞను పునరుజ్జీవితులై పూర్వంబుపగిది ♦ వెసఁ గూడి రొగిన్.

చ॥ అలఘుదయాసముద్రుఁ డగు ♦ నగ్గిరిజాతనుజుం డనుగ్రహం
బలరఁగఁ జూచె నాష్టిగాను ♦ యాజిఁ దురాత్మునిచేత ఖండితం
బులయిన యంగముల్ మగుడఁ ♦ బుట్టెను మిక్కిలి కోమలంబులై
యల నిజ్జ్వాసురాదులకు ♦ నవ్వుత మొప్పుగఁ దాఁటి చొప్పునన్. 10

వ॥ తదనంతరంబ సకలశత్రుసంహారకుం డగు బాహులేయుండు సముద్రుం
బిలిచి యస్వీకమహేంద్రపురంబుం గబళింపు మనిన నప్పయోనిధి తదనుజ్ఞ 11
నప్పురంబును దరంగసంఘంబుల ముంచివేసె.

ఉ॥ అంత మదాననుండు సక♦లామరవర్గము వీరబృందముల్
చెంతను భూతసంతతులు ♦ చేరి భజింప మనోజ్ఞవాద్యముల్
వింతగ మ్రోయఁగా మఱలి ♦ వేగమ చారువిలాసమూర్తియై
శాంతిపురంబుఁ జేరె బుధ♦సంఘము లెల్లెడ సంస్తుతింపఁగన్. 12

ఉ॥ అంత సరోజబంధుఁ డుద♦యాచలమందును బొల్చెఁ బూర్వది
గ్వంతకరోద్ధృతప్రకట♦కాంచనకుంభ మనంగ దుర్గమ
ధ్వాంతనిశాటఘాటమద♦వారణకారణచండకాండుఁడై
శ్వాంతకచక్రమో యన ధరా♦మరవర్గకృతార్ఘ్యపాత్రుఁడై. 13

వ॥ ఆసమయంబున గుహుండు జగద్గురుం డగు మహాదేవుని షోడశోపచారంబులం 14
బూజించి, యప్పురంబున నుండి,

సీ॥ స్యందనారూఢుఁడై ♦ సకలసేనాతతుల్, సనుదేర వెంబడి ♦ సరభసమున,
వలనొప్ప దమతమ ♦ వాహనంబులమీఁద, నజముకుందాదులు ♦ నరుగుదేర,
నిర్జర తాపస♦నివహంబు లిరుదెస, శ్రుతిమనోహరముగా ♦ నుతు లొనర్ప,
ఛత్రధ్వజంబులు ♦ చామరంబు లెసంగ, వివిధవాద్యధ్వను ♦ ల్విస్తరిల్లఁగ,
వరదిశాముఖ్యన గీలించి ♦ యరుణ చూడ, మరుగుదెంచుడు ఘూత కే♦కారవప్ర
కంపితావనియగు కేకి ♦ గరిమ నెక్కి, వరనగంబున కరుదెంచె ♦ భర్గసుతుఁడు. 16

వ॥ అప్పుడు,

క॥ మృగపక్షిభూతముల రొద, మిగుల బెదరి గుహల దూఱె ♦ మృగవితతులు వె
ల్లుగఁ బక్షికుక్కుటధ్వని, జెగడి భుజంగములగములు ♦ బిలములు సొచ్చెన్. 17

వ॥ అంత షణ్ముఖుఁడు బ్రహ్మాదిదేవతలును గుహునిం గనుంగొని దేవా! యీపర్వ
తరాజంబున వసింపవలయు నని ప్రార్థించిన విని సుబ్రహ్మణ్యుండు పూర్వాంబ యే
నిందుండవలయు నని యాజ్ఞాపించిన యది మీరుం బలికితిరి మేలయ్యె నని యంగీ
కరించి యప్పర్వతం బెక్కి విశ్వకర్మను రావించి యిం దొక్క రమ్యంబగు పురం 18
బు నిర్మింపు మనవుడు,

శరవణసంభవునిమతి, సురశిల్పి సృజించె మిగుల సొంపు ♦ దలిర్పన్
పురవర మొకనిమిషంబున, సురుచిరమణిహేమధామ♦సుందరత దగన్. 19

వ॥ అంతఁ గుమారుండు పురవీథుల నెల్లెడల సేనాధిపుల నఖిలభూతంబుల నుండ నియోగించి మయూరంబు డిగ్గి దివ్యంబైన నిజమందిరంబుఁ బ్రవేశించి సింహాసనారూఢుండై కమలాసనప్రముఖు లిరుగడల బలిసికొలువ ననవీరులు సకలోపచారంబు లొనర్పఁ గుతూహలంబున నుండి యంత మహర్షులచే బూజితుండై వారి కాత్మవిజ్ఞానం బుపదేశింపఁ దలంచి బ్రహ్మాదులం దమ తమగృహంబుల కరుగ నియోగించి తదనంతరంబ, 20

క॥ మునులకు నాత్మజ్ఞానం,బును దెల్పుచు నట్లయుండెఁ ♦ బురహరసుతుఁ డం
త నిలింపాధీశుఁడు హరి, వనజభవాదులకు ననియె ♦ వరమృదుఫణితిన్. 21

క॥ కర మర్థి నామనోరథ, సరణిన్ వినుపింతు వినుఁడు ♦ సకలేశ్వరుఁ డీ
శరవణభవుండు మనల, న్బరమకృపావీక్షణములఁ ♦ బాలించెఁగదా! 22

వ॥ అదిగావున, 23

మ॥ కరికుంభస్తనిఁ గంబుసన్నిభగళ♦న్కంజాతపత్రేక్షణన్
గరభోరున్ గనకోపమాంగలతికన్ ♦ కాంతామణిన్ మత్సుతన్
గరుణావార్ధికిఁ గార్తికేయునకు లో♦కత్రాత కే నిచ్చి వి
స్ఫురణం బెండ్లి యొనర్తు మామకకులం♦బున్ ధన్యతం జెందఁగన్. 24

వ॥ అనుడు శ్రుతిమధురంబు లగు నప్పలుకుల కభినందింపుచు నంగీకరించి ముకుందాదులు నిజమందిరంబుల కరిగి; రంతఁ బురందరుండు నిజమందిరంబుఁ జేరి శీఘ్రంబ గృహనివాసు లగు పత్నీతనూజులం దోడ్కొనివచ్చుటకు భటులనియోగించిన వా రతిరయంబునఁ గనకాచలంబునకుం జని పులోమజం గని నమస్కరించి శూరపద్మాదిదానవసంహారంబును దేవవిమోచనంబును దెల్పుటయు విని యద్దేవి పుత్త్రికతోడ నైరావతారూఢయై యమరాద్రికరుదెంచి నానాలంకారయుక్తంబగు నింద్రభవనంబుఁ బ్రవేశించె; నాసమయంబున, 25

క॥ బందీకృతిమోచనులగు, బృందారకతరుణులెల్లఁ ♦ బ్రేమ న్బలభి
త్సుందరిఁ గని ప్రణమిల్లిరి, నందనుఁడు జయంతుఁడు న్బ్రణామమొనర్చెన్.

వ॥ అట్లు ప్రణమిల్లిన శచీపురంధ్రి పుత్త్రుం గని కౌఁగిలించుకొని సకలదివిజాంగనల నూరడించె; నంత, 27

క॥ శరజన్ముని కళ్యాణము, పరమప్రేమన్ సుపర్వ♦పతి నిజసతికిన్
సురసతులకుఁ జెప్పిన భ్రా,సురతన్ హర్షించి రఖిల♦సుందరు లపుడున్. 28

వ॥ అంత నంతఃపురంబు వెడలి శచీకాంతుండు దివిజగణసమేతుండై షణ్ముఖుం జేరి తత్పాదారవిందంబుల కభినందనంబుఁ జేసి వినయంబున నిట్లనియె. 29

గీ॥ శూరపద్మాది దనుజులఁ♦బోర నణఁచి, సకలసురలను బ్రోచితి ♦ సౌఖ్యమొ
తమ రొసంగితి రస్మత్ప♦దంబు నిపుడు, నీదయారసమహిమ వ♦ర్ణింపఁదరమె

—* ఇంద్రుఁడు కుమారస్వామికి కుమార్తె నిచ్చి పెండ్లి సేయ యత్నించుట *—

వ॥ దేవా! నీవు దివ్యమంగళవిగ్రహుండవు దేవదేవుండవు భక్తాభీష్టప్రదుండవు. నీకేము ప్రత్యుపకారంబు సేయ నెంతవార; మస్మదాదిసకలదేవతలం గటాక్షించి యిప్పుడు మత్పుత్త్రిం బాణిగ్రహణంబు సేయవలయు నని పునః పునః ప్రణామంబులఁ జేయుచుఁ బ్రార్థించిన విని యిందుకళాధరనందనుండు పురందరు ననుగ్రహించి భవన్మనోరథానుకూలంబుగా నెల్లియ తనకుం గల్యాణం బగుం గాక యని యంగీకరించి శీఘ్రంబ లెమ్ము పొమ్ము తత్ప్రయత్నంబున నుండు మని పలికి యింద్రుని సంతోషభరితునిం జేసిన, 31

క॥ అంత సురేంద్రుఁడు సని సుస్వాంతత నిజధామమునకు ♦ చారుల సకలా
శాంతములకు వెసఁ బనిచెను, సంతసమున నిఖిలబంధు♦జనములఁ బిలువన్. 32

వ॥ మఱియు సురతక్షకునిం బిలిచి కల్యాణమంటపంబును వాపీకూపతటాకాదులను నిర్మింపు మని నియోగించిన, 33

సీ॥ మహనీయతరచిత్ర♦మాణిక్యభిత్తికా, చకచకదీధితి♦శ్లాఘితంబు,
బహురత్నకీలిత♦భాసమానోత్తుంగ, శాతకుంభస్తంభ♦సంభృతంబు,
పద్మరాగచ్ఛటా♦పటలవజ్రకవాట, హరినీలజాలశో♦భాస్పదంబు,
చంద్రకాంతోత్పల♦సాంద్రప్రభారమ్య, వేదికాసోపాన♦విలసితంబు,
భవ్యమరకతకుట్టిమ♦దివ్యతరము, శిఖరగతహేమకుంభవి♦జృంభితంబు,
నిమిషమాత్రంబు సృజియించె ♦ నమరశిల్పి, మంజులతరంబు కల్యాణ ♦ మంటపంబు.

వ॥ మఱియు ననేకంబు లగు వాపీకూపతటాకంబులు నిర్మించె; నిట్లింద్రుండు కల్యాణసంభారంబు లొనఁగూర్చుచుండె; నట జని భటజనంబులు ముచికుందాది భూపాలకబృందంబును దిక్పాలకాదిబృందారకసందోహంబును స్కందోత్సవంబుం జూడ రమ్మనవుడు, 35

మ॥ ముచికుందుండు మహోత్సవంబు విని స♦మ్మోదాంబుధిం దేలుచున్
సిచయాలంకృతు లిచ్చి తబ్భటులకున్ ♦ శీఘ్రంబ దంతావళ
ప్రచయంబుల్ రథఘోటకప్రతతులన్ ♦ పాదాతముల్ వెంటరాఁ
బ్రచురైశ్వర్యము మీఱ బంధుజనముల్ ♦ పౌరావళుల్ గొల్వఁగన్. 36

వ॥ నిజపురంధ్రీజనసమేతంబుగా నానాలంకారయుక్తుం డగుచు ననవద్యవాద్యఘోషంబులతోడ షణ్ముఖనివాససంశోభితం బగు నప్పురంబున కరుదెంచె; నట్లన శిబికాందోళికారూఢులై సకలభూపాలకు లఖిలదిగంతంబులనుండి వచ్చి; రప్పుడు,

క॥ అనలుండు దండి దనుజా, గ్రణియున్ పాథోధివిభుండు ♦ గంధవహుండున్
ధనదుం డీశానుండున్, జనుదెంచిరి పెండ్లిఁ జూడ ♦ సంతోషమునన్. 38

సీ॥ పత్నీసమేతులై ♦ పరతెంచి రప్పుడు సప్తర్షిపుంగవుల్ ♦ సరభసముగ,
నంభోజబాంధవుం ♦ డమృతకరుండును, జనుదెంచి రతులితో♦త్సాహమొప్ప

సకలబృందారక♦సందోహ మరుదెంచె, నీప్సితఫలసిద్ధి ♦ యొసఁగ మెసఁగ
సప్తమరుత్తులు ♦ సాధ్యులు సిద్ధులు, బితరులు వచ్చిరి ♦ ప్రేమదనర
గరుడగంధర్వకిన్నర♦గణము లురగ,యక్షవిద్యాధరశ్రేణి ♦ యఖిలబంధు
సముదయంబును నేతెంచె ♦ సత్వరముగ, విబుధసేనాని కల్యాణ♦విభవ మెఱయ.

వ॥ ఇట్లు సనుదెంచి సకలజనంబులు నపరాచలబహిర్దేశంబుల సరిదుద్యానవప్రపా
మంటపంబులఁ గ్రిక్కిరిసి; రంత, 40

మ॥ అమరారాధ్యత్ముఁడు ప్రేమమీఱ ముచికుం ♦ దాది క్షమానాథులన్
గ్రమ మొప్పన్ సురమానిపంక్తి నుపచా♦రప్రక్రియం దేల్చి యో
గ్యమణీమందిరసీమల న్విడుదులన్ ♦ గావింప వారెల్లరున్
బ్రమదం బంది తగ న్వసించి రచట ♦ న్భవ్యప్రభావంబులన్. 41

క॥ సురభూతతతుల యువతులు, సురరాజపురంధ్రిఁ జేరి ♦ సొంపలరంగఁ ద
ద్వరసుతను దేవసేనను, పరికించి ప్రణమ్రులైరి ♦ భక్తి దలిర్పన్. 42

వ॥ ఇట్లు ప్రణమిల్లి యక్కామినీజనంబులు గజగామినీమతల్లి యగు న య్యమృత
వల్లినిం బెండ్లికూతుం జేసి రప్పుడు. 43

క॥ పాటలు బాడిరి ముద్దుగ, పాటలగంధులు నినాద♦పాటవ మొప్పన్
బాటహకాహళరవములు, పాటిల్లెను శ్రుతిపురైక♦బంధురలీలన్. 44

ఆ॥ గరిమ ముగ్గుపెట్టి ♦ కల్యాణవేదికఁ, బద్మనయన లపుడు ♦ భద్రపీఠి
ప్రాఙ్ముఖంబుగాగ ♦ పణతిని గూర్చుండఁ, బెట్టి వేడ్క నలుగు♦బెట్టి రెలమి. 45

చ॥ కరముల కంకణధ్వనులు ♦ ఘల్లు రనంగ నటింప వేణి ని
బ్బరపుమెరుంగు చన్నుగవ♦భారమునన్ నడుమున్ వణంక వి
స్ఫురితవిలాస మొప్ప నొక♦సుందరి సంపెఁగనూనె నమ్మనో
హరశుభగాత్రి కప్పు తల♦యంటె పికధ్వని పాటఁ బాడుచున్. 46

క॥ గందపుటటుకలిచె నొక, యిందునిభాననప్రమోద ♦ మెసఁగగ సమదిం
దిందిరవేణికిఁ జలకము, పొందుగఁ గావించి విమల♦పుణ్యాంబువులన్. 47

క॥ తడి యొత్తె నొర్తు కోమలి, పడతికి మృదుపటిమచేత ♦ బాగుగ చిక్కున్
సడలించి దువ్వి కురులన్, జడవేసెను చానయొర్తు ♦ చంద్రాననకున్. 48

సీ॥ దివ్యాంబరంబును ♦ తెరవయొక్కతె దెచ్చి, కమలాయతాక్షికిఁ ♦ గట్ట నిచ్చె
మెలనాగయొర్తు కం♦గులపైఁతిసీరవి, కెఁ దొడుగనిచ్చెను ♦ సుదతి కెలమి
కలికియొక్కతె వేడ్క ♦ తిలకంబు దిద్దెఁ గ్రొ, న్నెలడాలు తిలకించు ♦ నెలతనుదుట
మంజువాణియొకర్తు ♦ నంజనంబును దీర్చె, గంజాస్యలోచన♦కంజములకు
కంబుకంఠికి చెలువొంద ♦ కర్ణయుగళి, రత్నతాటంకములు బెట్టె ♦ రమణియొకతె
నవఘనాఘనవేణికి♦నాసనిడియె, నాణిముత్యంబుమక్కెర ♦ నతివ యొర్తు.

క॥ హారంబు లునిచె గళమున, సారసనేత్రికు నొకర్తు ♦ సతియొక్కతె సిం
గారించెను గరముల చెలు, వారఁగ మణికంకణంబు ♦ లంబుజముఖికిన్. 50
క॥ చంచలనేత్రికు నొకతె స,మంచితనవరత్నకాంచి, మధ్యంబునఁ గీ
లించెను మగువయొకతె రా,ణించఁగ నూపురము లునిచె ♦ నెలతపదములన్. 51
క॥ యావనపంకం బొకయిం,దీవరదళనయన యలఁదె ♦ దివ్యప్రౌఢిన్
లావణ్యవతీమణికి శు,భావహముగ పాదయుగళి ♦ నంచితలీలన్. 52
వ॥ ఇట్లలంకరించిన యనంతరంబ, 53
ఆ॥ పద్మసంభవుండు ♦ ప్రౌఢిమ జనుదెంచి, త్రిదశవల్లభునకుఁ ♦ దెలియఁ బలికె
గరిమ నిశ్చయించి ♦ కళ్యాణలగ్నంబు, సమయ మిది యటంచు ♦ సంతసమున.
వ॥ ఆసమయంబున తద్వచనంబులు విని యింద్రుండు హరిప్రముఖనిఖిలసురగణం
బులతోడ సురాగ్రగణ్యుండగు సుబ్రహ్మణ్యభవనంబున కరుదెంచి తత్పాదార
విందంబుల కెఱఁగి కృతాంజలి యగుచు నిట్లనియె. 55

—* కుమారస్వామి యింద్రతనయను పెండ్లియాడ తరలి వెడలుట *—

క॥ దేవా! మద్గృహమునకున్, రావలయు విలాసవతిని ♦ రమణీయాంగిన్
బావని నాతనయను బ్రే,మావహమున బెండ్లియాడ ♦ ననుపమలీలన్. 56
వ॥ అని పలికిన పురందరుం గని యిందుధరనందనుండు మందస్మితవదనారవిందుం
డగుచు నానందంబు డెందంబునం గందళింపం బాణిగ్రహణోత్సుకుండై సింహా
సనంబునుండి లేచి యతిరయంబున, 57
సీ॥ అంజలిపాణులై ♦ యమరులు సేవింప, నజముకుందులు ప్రసూ♦నాళిఁ జల్ల,
గంధర్వకిన్నరల్ ♦ గానంబు లొనరింప, పటువాద్యరవములు ♦ బరిఢవిల్ల
విప్రసందోహంబు♦వేదఘోషము సేయ, మునిపంక్తిసంస్తోత్ర♦ములు ఘటింప,
వృషదస్యవర్ణులు♦వింజామరలు వీవ, రవిచంద్రు లాతప♦త్రములు దాల్ప,
దండధరుఁడు ఖడ్గముఁ బట్టి ♦ దండనిలువ, లలి నవాధికలక్షవీ♦రులును గొల్వ
రమ్యతరమగు ఘనమయూ♦రంబు నెక్కి, వెడలె నిర్జరసేనాని ♦ వేడుకలర. 58
వ॥ ఇట్లు వెడలి వెండియు నిజధ్వజవిరాజమానచరణాయుధభీషణనిర్ఘోషముఖరిత
హరిన్ముఖుండును, విద్యాధరవీణాగానవినోదమోదితాంతరంగుండును, రంభో
ర్వసీమేనకాద్యప్సరోజనలాస్యకేళీవిలాసవిలోకనోత్సుకుండును, పూర్ణకుంభ
సముజ్జృంభమాణ కరాంభోరుహ కలిత మునిగణసేవితుండును, లక్ష్మీవాణీ
ప్రముఖ బృందారక సుమంగళ నీరాజన దీపికావిరాజితుండును, విబుధజనసమ
ర్పితసకలోపచారుండును నై షణ్ముఖుండు రాజవీధులు గడచి యింద్రమందిర
ద్వారంబుఁ జేరి మయూరంబు డిగ్గి శుద్ధాంతంబుఁ బ్రవేశించె; నాసమయంబున,
సీ॥ తన విలోచనలస♦ద్ధాళధళ్యద్యుతుల్, నలుదెస పండువె♦న్నెలలు నింప,
తన సమున్నతపయో♦ధరకుంభయుగళంబు, గరిమ కొండంతవై♦ఖరిని మెరయ,

తన పాదమంజీర♦ఘనకింకిణీధ్వను, ల్గిలుకుమట్టియలతో ♦ గలిసి మ్రోయ,
తన కబరీమిళ♦త్కల్పసూనావళుల్, ఘుమఘుమవాసనల్ ♦ గుబ్బతిలఁగ,
శతమఖునిరాణి యప్సర♦శతముఁగొలువఁగా నెదుర్కొని తద్వాద♦కమలయుగము
క్షీరధారలఁ గడిగి యా♦ర్చించి విపుల, నొసఁగె నీరాజనంబు సొం♦పెసఁగ మిగుల.

వ॥ అంత నబ్భగవంతుం డగు నాంబికేయుండు నవరత్నఖచితంబు లగు సువర్ణపాదుకలు మెట్టి మందగతులం గల్యాణమండపంబుఁ జేరి యందు దివ్యసింహాసనాసీనుం డయ్యె నయ్యెడ; హరిబ్రహ్మాదిసకలదేవతలు తదనుమతి యథార్హాసనంబుల వసించిరి; ముచికుందాదులు కృతప్రణాములై యంజలిబంధంబులు జేసిరి; వీరబాహుప్రముఖులగు వీరులు నుపచారంబు లొనర్చుచుం బరివేష్టించి; రంత.

మ॥ సుతుకల్యాణమహోత్సవంబు నరయన్ ♦ శుభ్రాంశురేఖాధరుం
డతులప్రౌఢిమ శైలజాసహితుండై ♦ హర్షోన్నతిన్ రత్నచి
త్రితమైనట్టి మహావిమానముపయిం ♦ దేజంబుతో వచ్చె న
ప్రతిమానం బగువాద్యఘోషములు ది♦గ్భాగంబునన్ మ్రోయఁగన్ 62

వ॥ అప్పు డమ్మహాదేవునిం జూచి సకలగీర్వాణులు లేచి కృతప్రణాములగుచు నత్యంతభక్తిబద్ధాంజలులై నిలిచి రంత, 63

క॥ గిరితనయతోడఁ బరమే, శ్వరుఁడు విమానంబు డిగ్గఁ ♦ జయ్యన నపుడున్
శరజన్ముఁడు తలిదండ్రుల, చరణాంభోజముల కెఱఁగి ♦ సంతోషమునన్. 64

వ॥ సవినయంబుగా సంస్తుతించిన నక్కుమారుని గంగాధరుం డాలింగనంబుఁ జేసి మాటిమాటికి శిరంబుమూర్కొని తృప్తిం బొందఁ డయ్యె. 65

క॥ హరిసరసిజగర్భాదులు, పరమేశుపదాబ్జములకుఁ ♦ బ్రణమిల్లి నిరం
తరభక్తితోడ సంస్తుతు, లురుతరముగఁ జేసి రసదృ♦శోత్సాహమునన్. 66

వ॥ ఈశ్వరుండును వారలఁ గరుణావిలోకనంబునం గనుంగొనుచు వారితోడం గళ్యాణమండపంబున కరుదెంచి నిజాజ్ఞాసమాగతదివ్యసింహాసనాసీనుండై తనూజు నంకంబున నిడుకొని సంతోషంబునం జెలంగునప్పుడు సకలనిలింపులుం గుమారసమేతుండ డగు నుమానాథునిం గని ప్రణమిల్లి రంత పద్మభవుం డిట్లనియె;

గీ॥ స్వామి! పరమేశ! భవదాజ్ఞ ♦ షణ్ముఖుండు, దేవతాద్రోహులైనట్టి ♦ దితిజవరులఁ
బ్రధనమునఁ గూల్చి విక్రమ♦పటిమ మమ్ము, బంధముక్తులఁ గావించె ♦ బరమకృపను.

వ॥ అప్పు డమ్మహానుభావుండు పరాచలంబున కరుదెంచిన నతని సంప్రీతుం జేయువాఁడై యింద్రుండు నిజతనూజ నిచ్చి పాణిగ్రహణంబు సేయం బూనె ననితద్వృత్తాంతంబంతయు శశాంక శేఖరున కెఱింగించిన 69

మ॥ శశిఖండాభరణుండు శంకరుఁడు శ♦శ్వత్ప్రేమ నాలించి చా
ల శిరఃకంపము చేయు చిట్లనియెఁ గ♦ళ్యాణోత్సవం బీ దినిలో

కశరణ్యుం డగు మత్కుమారునకు వే♦డ్క న్మీరు సేయంగ నీ
దృశసంతోషము జూడ వచ్చితిమిగా♦దే యిప్డు వాణీశ్వరా ! 70

వ॥ అని పలికె; న. త ముకుందుండు పురందరుదిక్కుం జూచి సుందరీరత్నం బగు భవ
న్నందనిం గళ్యాణవేషంబుతోడం దోడ్కొనిర మ్మనవుడు, 71

క॥ బృందారకపతి నందని, నందం బలరార మిగుల ♦ నట దోడ్కొని తె
చ్చెం దనప్రియసుందరితో, నిందిర వాణియును గొలువ ♦ నిరుదెసలందున్. 72

వ॥ అప్పుడు, 73

శా॥ బంగారందెలుమ్రోయ పాదయుగళిం, ♦ బల్ గబ్బిపాలిండ్లపై
రంగుల్ గుల్కెడు కంచుకంబు సెలగన్ ♦ రాణించు వాల్జెప్పులం
సింగారం బెసఁగంగ మందగతితో ♦ శీతాంశుబింబాస్య వ
చ్చెం గల్యాణవితర్దికిం బయిపయిన్ ♦ సిగ్గున్ మనం బారఁగన్. 74

సీ॥ కలికికెంపడదమీల♦కలువరేకులలీల, బురణించు చెలికన్ను ♦ లరసి యరసి
కనకకుంభంబుల గంతు♦కంబులమించు, కామినిపాలిండ్లు ♦ గాంచి కాంచి
మెలదేటిపిండును ♦ జలదమండలిగేరు, సుందరీమణి వేణి ♦ జూచి చూచి
తొలుకారుమించును ♦ తళుకుబంగరుమించు, నెనయుగోమలిమేను♦ నెంచి యెంచి
యుత్సహించునుమదిలోన♦నుబ్బుచెలగు, మూర్ధపట్టంబుగంపించు♦మోహమంటి
భవుతనూభవుఁ డాకర♦పంచశరుని, బాహుపటిమకులోనయ్యెఁ♦బలుక నేమి? 75

క॥ శ్వశురు లగు శైలకన్యా, శశిమౌళులకుం బ్రఫుల్ల♦జలజాక్షి సతిం
గుశలత ఘటించి లజ్జా,వశతం దలవంచుకొనియె ♦ వల్లభునెదుటన్. 76

వ॥ అప్పుడు నిఖిలగీర్వాణులు లేచి యద్దేవికి నమస్కరించి; రంత గిరికోదండపాణి
యక్కురవాణిం గృపావీక్షణంబునం గనుంగొనియె; గౌరియు నక్కోడలిని నిజ
కరంబున స్పృశించి యమ్ముద్దియనిద్దంపుచెక్కుటద్దము ముద్దిడియె. 77

క॥ మానుగ నాజగదంబిక, యానెయ్యపుఁగోడలి న్మ♦హాదర మెసఁగన్
సూనుమణి పీఠమున నెం, తేనియుఁ గూర్చుండఁబెట్టె ♦ దివ్యప్రౌఢిన్. 78

ఉ॥ ఎన్నదరంబె యింతిసొబ♦గెంతయు సిగ్గున మోము వంచి యా
కన్నులకల్కి కంబునిభ♦కంధరచారువిలాసమొప్పఁ గ్రే
గన్నుల దాయి నించి నిజ♦కాంతు షడానను దివ్యమూర్తిపై
చెన్నుగ నల్లగల్వవిరి♦సేసలు జల్లఁగఁ జల్లెనయ్యెడన్. 79

క॥ ఆబాహులేయు వదనం, బేబదినాల్గయ్యె నూట♦యెనిమిది యయ్యెం
బో, బాహువులం జిత్రిం, బాబెడ నవరత్నహార ♦ మపు డేసినచోన్ 80

వ॥ ఇట్లు దేవసేనాసేనాను లేకసింహాసనాసీనులై చెలంగుటం గని సురలు మ్రొక్కి
సంతోషభరితాంతరంగులైరి, 81

ఉ॥ అంత సురేంద్రుఁ డిందుముఖ♦యాత్మజదివ్యపదారవిందముల్
స్వాంతము రంజిలంగ విల♦సన్మణిపాత్రికఁ జేర్చి చెంగటం
గాంత పసిండిగిండి గొని ♦ కౌతుక మొప్ప జలంబు నింప న
త్యంతము భక్తితోఁ గడిగి ♦ యాచరణాంబుజతోయ మెంతయున్. 82

—* ఇంద్రుఁడు కుమారస్వామికి కన్యాదానము సేయుట *—

వ॥ అనంతరంబ గ్రహించుటకు నొక్కచో నునిచి; మఱియు గంధపుష్పధూపదీపాది సకలోపచారంబులం బూజించి, 83

సీ॥ నవరత్నఖచితక♦నకకిరీటంబుల, నాయుశిరంబుల ♦నలరఁ బెట్టె
మాణిక్యమయములౌ ♦ మరకతకుండలాల్, కర్ణభాగంబుల ♦ గరిమ నిడియె
పచ్చరానిగ్గుల♦పతకముల్ ముత్యంపు, సరులును గంఠదే♦శముల నునిచె
నతులితవజ్రకీ♦లితకంకణంబులు, ద్వాదశకరముల ♦ వరుసఁ జేర్చె
పద్మరాగాంగుళీయక♦ప్రతతి వ్రేళ్ల, నిండ సంధించె భూషణ♦నివహ మిట్లు
వేడుకనలంకరించె న♦వ్వేల్పుఱేఁడు, ప్రీతిమీఱఁగఁ గూర్మి జా♦మాత కెలమి. 84

క॥ దివ్యాంబరము లొసంగెను, భవ్యంబుగఁ ద్రిదివవిభుఁడు ♦ బ్రహ్మాదిసుర
స్తవ్యపదాంబుజయుగళున, కవ్యయునకు సకలదేవ♦తాధ్యక్షునకున్. 85

క॥ మధుపర్క మిచ్చి కన్యను, విధిపూర్వక మొప్ప దివిజ♦విభుఁ డురుకరుణాం
బుధికిఁ గుమారునకున్ జగ,దధికర్తకు నిదియ భార్య ♦ యనిమెడి ధారన్. 86

వ॥ అంత నిచ్ఛామాత్రంబునఁ బద్మగర్భుండు మంగళసూత్రంబు సృజించి గుహుని కరంబునం దిడిన, 87

క॥ అంగనగళమునఁ గట్టెను, మంగళసూత్రంబు భువన♦మండలి కెల్లన్
మంగళము ద్దనరగ న,య్యంగజహరసుతుఁడు హర్ష♦మాత్మఁ జెలంగన్. 88

వ॥ మఱియు సుగంధికుసుమమాలికల నద్దేవికంఠంబు నలంకరించె. 89

సీ॥ తెరలఁ బట్టిరి వేగ ♦ దివ్యదుకూలముల్, క్షీరవారాసివీ♦చికలకరణి
దీపాలపళ్ళేరాల్ ♦ దెచ్చిరి చెన్నొంద, సుందరీజనములు ♦ సొంపుగులుక
మంగళాష్టకములు ♦ మానుగ నుడివిరి, మానివరేణ్యులు ♦ మంజుఫణితి
గీతము ల్పాడిరి ♦ కిన్నెరకామిను, ల్సమదకోకిలకల♦స్వనము లొప్ప
నమితతూర్యమృదంగవా♦ద్యములు మ్రోసె, నిందిరాభారతీప్రము♦ఖేందుముఖులు
ఘుమఘుమామోదమందార♦కుసుమములును, సేసలును జల్లి రెంతయుఁ♦ జెలువెసంగ.

మ॥ నెలఁతా! దోయిట నింపు ముత్తియపుఁ బ్రా ♦ ల్నీ దేవుమూర్ధంబునన్
బలుసిగ్గేటి కటంచుఁ బ్రాణసఖులున్ ♦ బల్మారు భాషింపఁగా
లలి మందస్మిత మొప్ప నీషదుదయ♦ల్లజ్జోన్నతాస్యాబ్జయై
తలఁబ్రా ల్నించెను కాంత కంకణఝణ♦త్కారంబు తోరంబుగన్. 91

వ॥ మఱియు సుగంధికుసుమమాలికలు నద్దపుకంఠంబునందు నలంకరించె. 92

క॥ ధవళంబులు స్వచ్ఛానులు, ధవళాక్షులు బాడి రపుడు ♦ దైవతగణముల్
దివినుండి పుష్పవర్షము, నవిరళముగ గురిసి రతుల ♦ హర్షం బెసఁగన్. 93

క॥ కమలభవుఁ డపుడు వహ్నిని, సమిధాద్యాహుతుల వేల్చె ♦ చతురత విధ్యు
క్తముగా దంపతు లగ్నికిఁ, గ్రమమొప్పఁ బ్రదక్షిణంబుఁ ♦ గావించి రొగిన్. 94

క॥ లలనాలలామ మృదుపద, జలజముఁ దన కేలఁ గొనుచు ♦ శంభుతనూజుం
డెలనవ్వొలయఁగఁ జెంగట, శిలయుం దాకించె వేడ్క ♦ చిగురొత్తంగన్.

క॥ ఆనంద మలర మది నెం, తేనియు దంపతు లరుంధ♦తీదర్శనమున్
మానుగఁ గావించిరి స, న్మానితవిభవాఢ్యు లగుచు ♦ మహిమ సెలంగన్. 96

క॥ సురలోకాధ్యక్షుఁడు భా, సురముగ నైవేద్యమొసఁగె ♦ సుధయు ఫలంబుల్
వరహేమపాత్రి నునిచెను, బరగ వధూవరుల కపుడు ♦ పరమప్రేమన్. 97

వ॥ అంత జగజ్జననీజనకులైన యప్పార్వతీపరమేశ్వరులకుఁ బ్రదక్షిణత్రియపూర్వకంబుగ నమస్కరించిన వారు గోడలిం గుమారునిం గారవమున గౌఁగిలించి కృపావలోకనంబుల నాదరించి; రంత, 98

గీ॥ పార్వతీశంకరులతోడ ♦ భద్రపీఠిఁ, బరగ వసియించి రవ్వధూ♦వరులు ప్రేమ
నేత్రపర్వంబుగా నంత ♦ నిఖిలసురలు, వారలను జూచి మ్రొక్కిరి♦వాంఛలూర.

సీ॥ ఈజగద్బాంధవు ♦ రాజత్కరస్పర్శ, మెనసి యీపద్మిని ♦ యింపెసంగె
యిమ్మహోఘనుతోడ ♦ నింపొందగాఁ గూడి, యీతటిన్నిభగాత్రి♦ఖ్యాతిగాంచె
ఈకళానిధితోడ ♦ నేకీభవించుచు, నీచంద్రికాహాస ♦ యెంచఁదనరె
నీసుధామందారు ♦ నీప్సితం బలరంగఁ, బొంది యీననఁబోఁడి ♦ పొలుపెసంగె
నీకుమారుని వరియించి ♦ యీకుమారి, సౌకుమార్యంబు రహిమీఱె♦చారులీల
ననుచుఁగొనియాడి రెల్లరు♦నతిశయముగ, దంపతులఁజూచిలోచనో♦త్సవముగాగ.

వ॥ అంత సకలదేవత లాశ్చర్యంబు నొంద నుమాశంకరు లంతర్ధానంబు నొందిరి. 101

ఉ॥ అంత వధూయుతంబుగ ష♦డాస్యుఁడు మంగళవాద్యఘోషముల్
స్వాంతము రంజిల న్వినుచు ♦ సర్వసుపర్వులఁ బంచి యిండ్ల క
త్యంతము ద్వారపాలకుల ♦ ద్వారముల న్నియమించి నెమ్మదిన్
సంతసమొప్ప కేళిసద♦నంబును జేరి విలాసధుర్యుఁడై. 102

—* కుమారస్వామి దేవసేనతో కేళిగృహమున సుఖించుట *—

చ॥ చికిలిపసిండికాంతిగల ♦ చిల్కలకొండ్లను దీర్చినట్టి మే
ల్సకి నెలపట్టెమంచమున ♦ జాజులపానుపుపై గుహుండు కో
రిక కుచచంచరీకచికు♦రన్ రమణీమణి దేవసేనఁ గో
రికచిగురొత్తఁ గూడి చెల♦రేగె మనోహరకేళిఁ దేలుచున్. 103

సీ॥ అతివకు నొకకేల ♦ హారంబు లునిచెను, కలికిమై నొకకేల ♦ గంధ మలదె
కొమరొప్ప నొకకేల ♦ కొప్పును సవరించె, పొందుగ నొకకేల ♦ పూలుముడిచె
నొకకేల తాంబూల ♦ మొసఁగెను పణఁతికి, చెక్కిలి నొకచేత ♦ నొక్కిమిగుల
మకరికాపత్త్రము ♦ లొకచేత లిఖియించె, కళ లంటి యొకచేత ♦ గడుఁజెలంగె
రవికముడియును నొకకేల ♦ రక్తి విడిచి, నీవి సడలించె నొకచేత ♦ నెలఁత కెలమి
యొక్కచేతను, గిలిగంత ♦ లొనర సలిపి, కాంత నెంతయు నొకకేలఁ ♦ గౌఁగిలించె.

వ॥ ఇట్లంతఃపురంబున దేవసేనావిభుండు ప్రియాంగనతోడ కేళీవినోదంబున నుండె; నంత పురందరుండు ముచికుందాది భూపాలకులను, బృందారకులను, ఋషివర్యులను యథాయోగ్యంబుగా కల్పవృక్షసముద్భవంబు లగు నవర్ఘ్యమణిభూషణాంబరాదుల సంభావించి వారలనందఱ యథాస్థానంబుల కనిచి తానును శచీసుందరితోడ గృహంబున సంతోషంబున వసించె; నంత, 105

క॥ కతిపయకాలం బచ్చట, సతితోఁ గ్రీడింపుచుండి ♦ శరసంభవుఁ డా
శతమన్యునకుం గరుణా,మతితోఁ బట్టంబు గట్ట♦మదిఁ దలఁచె వెసన్. 106

క॥ భూతగణంబులు వీర, వ్రాతంబులు గొలువ వివిధ♦వాద్యంబులతో
ఖ్యాతిగ గృహంబు వెడలెను, గౌతుకమున నింద్రనగర♦గమనోత్సుకుఁడై. 107

వ॥ అప్పు డవ్వాద్యధ్వనులు విని హరి బ్రహ్మాదిదేవతలతోడ దేవసేనానిదండకుం జనుదెంచె; నంత మనోజవం బగు రథం బధిరోహించి షణ్ముఖుండు కృతస్తోత్రప్రణాము లగు నిఖిలదివిజులఁ దమతమవాహనంబు లధిరోహింప నియోగించిన,

క॥ వారందరు వాహనముల, నారోహణముల్ ఘటించి ♦ యరిగిరి వెంటన్
వారాసిఘోషమట్లను, వారక మ్రోసెన్ సమస్త♦వాద్యస్వనముల్. 109

క॥ అరుదెంచి రపుడు కొందఱు, వరధవళచ్ఛత్త్రతతులు ♦ ధ్వజచామరముల్
కర మర్థిఁ గొనుచు వెంబడి, సరసీరుహబంధుబింబ♦సందోధముగన్. 110

వ॥ ఇవ్విధంబున విబుధసేనావిభుం డమరావతిపురంబున కరిగి యగ్నిదగ్ధంబును శూన్యంబును నగు దానిం గనుంగొని సురతక్షకునిం బిలిచి యిది పూర్వప్రకారంబుగా రచియింపు మనవుడు నతఁడు నిమిషమాత్రంబున నట్లన నిర్మించె; నయ్యవసరంబున, 111

క॥ మురవైరిముఖ్యదివిజులు, సురవర్ధకి శిల్పిచుహిమఁ ♦ జూచి ప్రియోక్తిన్
గర మాదరించి యతనిని, నరుదెంచిరి వానితోడ ♦ హరసుతుకడకున్. 112

వ॥ ఇట్లరుదెంచి యదియు విన్నవించిన, 113

గీ॥ వారివచనంబు లాలించి ♦ తారకారి, వాహనము డిగ్గి భాసురో♦త్సాహ మొప్ప
నతిమనోహరమైనట్టి ♦ యాత్మగృహముఁ, జేరి యందు సింహాసనా♦సీనుఁడయ్యె.

క॥ సురుచిరమణినిర్మితమై, నిరుపమ మగునట్టియాత్మ♦నిలయం బపుడున్
సురరాజవధూమణి శచి, పరమామోదమునఁ జేరె ♦ ఘణఁతులతోడన్ 115

వ॥ అప్పుడు షణ్ముఖుండు పార్శ్వవర్తి యగు చతుర్ముఖుం గని శతమఖునకుఁ బట్టాభిషేకంబుఁ జేసి శీఘ్రంబ రమ్మని యానతిచ్చినం గమలాసనుండు తదాజ్ఞ శిరంబున నిడికొని యపేక్షితంబులైన ద్రవ్యంబుల సంపాదించి యింద్రసదనంబున కరిగె; పుణ్యతరంబు లగు స్వచ్ఛోదకంబుల జంభభేది నభిషిక్తుం జేసి పట్టంబుఁగట్టి వాసిచేతఁ బూజితుండై మగుడ గుహునిసవిధంబున కరుదెంచె; నంత,

మ॥ చెలువొందన్ సకలర్షిబృంద మొగి యాశీర్వాదముల్ సేయ, రం
భ లసత్ప్రౌఢి నటింపఁ, గిన్నరవరుల్ పాడంగ గీర్వాణులుం
గొలువంగా నిఖిలోపచారములతో గోత్రారి కొల్వుండ సొం
పలరం గొండొకకాల మంత మదిలో హర్షంబు రంజిల్లఁగన్. 117

వ॥ దేవదేవుం డగు గుహుం జేరి తత్పాదారవిందంబుల కెఱఁగిన సంక్రందనుం గరుణించి యప్పార్వతీనందనుం డిట్లనియె. 118

క॥ పూర్వప్రకారమునను న,ఖర్వశ్రేయంబుఁ దనరఁ గాంచుము మిగులన్
స్వర్వైభవ మని పలికి సు,పర్వాధిపు ననిచె నపుడు భవనంబునకున్. 119

వ॥ మఱియు హరిబ్రహ్మలను యథాస్థానముల కరుగ నియోగించి, నిజభవనద్వారంబుల వీరుల నిలిపి, కాంతాసమేతుం డగుచు, తారకాంతకుండును శుద్ధాంతంబును జేరి, యత్యంతసంతోషంబున నుండె; నిట్లు చిరకాలంబు స్వర్లోకంబున వసియించి, యంత స్కంధాచలంబున కరుగ నిశ్చయించి, 120

క॥ వైకుంఠాదులఁ దమతమ, లోకంబుల కనిచె సకలలోకేశ్వరుఁ డా
శ్రీకంఠసుతుఁడు కరుణా,లోకనమున వారల నవలోకించి యొగిన్. 121

వ॥ ఇట్లు పనిచి షణ్ముఖుండు దేవీసమేతంబుగా నతిసుందరం బగు రథం బధిరోహించి మహాబలుం డగు వీరబాహుండు సారథ్యం బొనరింప వీరసేనాధిపుల తోడఁ గైలాసంబున కరిగి యందు రథంబు డిగ్గి యాత్మజననీజనకు లగు పార్వతీపరమేశ్వరుల పాదపద్మంబులకుఁ బరమభక్తితోఁ బ్రణమిల్లి వారలచేత నుపలాలితుండై తదనుజ్ఞ నిజపరివారంబుతోడ స్కంధాచలంబుఁ జేరి యందు దివ్యసింహాసనాసీనుం డయ్యె. పరమపవిత్రంబును, పుణ్యతరంబును నైన యగ్గిరిజాకుమారువివాహం బెవ్వఁడేనియు శ్రద్ధాసమన్వితుండై వినిన, పఠించిన నతండు దీర్ఘాయుష్మంతుండును, పశుపుత్త్రకళత్రాదిసకలభోగధురీణుండును నగుచు వర్ధిల్లు; నిది సత్యం బీయర్థంబునకు గుహుండు సాక్షి యగుచుండు; సందియంబు లే దని చెప్పి సూతుండు మఱియు నిట్లనియె. 122

ఆ॥ తారకుమారు నాజ్ఞ నబ్జజహరిముఖ్య,సురవరేణ్యు లరిగి సుఖము దనర
నిజపదంబులందు నివసించి రెంతయు, గుహుని మదిఁ దలంచుకొనుచు నెలమి.

శూరుఁడు బెట్టిన బాధలు, సారెకు మదిఁ దలఁచి తలఁచి శక్రుండు మహా
వైరాగ్య మొంది నిందిత,నారీసంభోగుఁ డగుచు నతవదనుండై. 124

వ॥ మౌనంబున షణ్ముఖచరణకమలధ్యాననిష్ఠాగరిష్ఠుం డగుచు నుండె. 125

మ॥ అపు డాభావ మెఱింగి గీష్పతి సుప ర్వాధ్యక్షునిం జేరి తా
నుపదేశించె రహస్యమందు రమణీ ప్రోత్తుంగవక్షోజకుం
భపరీరంభసుఖైకకారణము వి భ్రాజత్ప్రసూనాస్త్రశా
స్త్రపరిజ్ఞానము సర్వము న్పటువచః ప్రాగల్భ్య మింపారఁగన్. 126

వ॥ ఇట్లుపదేశించిన విని పంచశరకళావిజ్ఞానధురంధరుండై పురందరుం డాత్మలోన,

చ॥ కలికిమెఱుంగుచన్నుఁగవఁ గౌఁగిటఁ జేర్చుచు వాంఛ లూరఁగాఁ
బలుచనిమోవికిం జిగురు పానక మాని విలాసినీమణిన్
గలయుట సౌఖ్యమెన్న మఱి కామినిఁ బాసిన సౌఖ్య మున్నదే
యిల నది గాన జన్మఫల మిందునిభాననపొందుఁ జూడఁగన్. 128

క॥ జ్ఞానైశ్వర్యబలంబుల,లో నెన్నఁగ పరమసుఖము లోకంబందున్
మానినిభోగమె సత్యము, మానిని నెడబాయ న్యాయమా ధన్యులకున్?

క॥ కొందఱు ధనలోభంబును, బొందుచు కామినులపొందు పొసఁగ దని వృథా
నిందింతురు నీరసులై, సుందరిభోగంబుకన్న సుఖముం గలదే? 130

వ॥ అని యివ్విధంబున వితర్కింపుచు, నిజగురుం డగు గురుని గృహంబున కనిచి స్వారాజ్యంబునకు జయంతుని బట్టాభిషిక్తుం గావించి యహోరాత్రంబుల సురేం
ద్రుండు సుందరీసురతక్రీడాపరాయణుండై యుండె; నప్పుడు, 131

క॥ స్వారాజ్యభరణమందు ను,దారనయప్రౌఢి మెఱయఁ దనరుచు సౌనా
సీరియు నశేషవిద్యా,పారగు సురగురుని జూచి పలికె నొకతఱిన్. 132

మ॥ హరిపద్మాసనముఖ్యులౌ సురల నుద్యచ్ఛౌర్యధౌరేయుఁడై
దురితాత్ముం డగు శూరుఁ డాత్మకృషియందుం బంచి బాధించుటల్
ధర నేకర్మఫలంబుఁ జెప్పు మఖిలార్థజ్ఞానపారీణ! కాం
తురె యీషత్ఫలమేమియుం బురుషు లెందున్ గర్మముం జేయకే. 133

వ॥ అని యిట్లు జయంతుండు వినయనమ్రుం డగుచుఁ బ్రణమిల్లి యడిగిన సురగురుం
డి ట్లనియె. 134

—* దేవతలకష్టములకుఁ గారణము సురగురుఁడు సెప్పుట *—

మ॥ మును దక్షాధ్వరమందు యజ్ఞవిభు శంభున్ సర్వలోకైకనా
థుని వర్జించి ముకుందుతోడ మనముం దుర్బుద్ధి హవ్యంబులన్
గొని భక్షించిన తత్ఫలంబు సమరోగ్రుం డైన యవ్వీరభ
ద్రునిచే గంటిమిగాదె నాఁడె యది వాక్రువ్వంగ ఘోరంబుగన్. 135

వ॥ తత్కర్మశేషంబు శూరపద్మవ్యాజంబున నిట్టిబాధం గావించెఁ; గర్మగతి నెవ్వా
రికిం గడవ నశక్యం బగు ననిన విని జయంతుండు మగుడ సురాచార్యున
కి ట్లనియె. 136

క॥ నలువకుఁ బ్రథమతనూజుం, డల దక్షుఁడు హరుని బిలువ ♦ కధ్వరదీక్షన్
జెలఁగె నతఁడ పొందక త,త్ఫల మమరులు పొంద నేల ♦ తత్త్వజ్ఞనిధీ! 137

వ॥ ఈయర్థంబునందు నాకు సంశయం బయ్యె. దీనిం బరిహరింపు మని యడిగి నిలింపరాజసుతుండు తద్వృత్తాంతంబు క్రమంబున గురుముఖారవిందంబున నెఱింగి సంతుష్టాంతరంగుండై హృదయకమలంబున మహాదేవుం దలంచి శివనిందకుల నిరసించుచు నానందంబున రాజ్యపరిపాలనంబుఁ జేయుచుండె నని సూతుండు సెప్పిన విని శౌనకాదు లి ట్లనిరి. 138

క॥ స్కందగిరిఁ జేరి గిరిజా,నందనుఁ డట నేమి చేసె ♦ నవ్యసుధాని
ష్యందం బిటు గులుక వచిం,పం దగు నోసూత! యదియు ♦ మాకు వినంగన్.

వ॥ అనుఁడు రోమహర్షణి యిట్లనియె 140

గీ॥ వినుఁడు ఋషులార! శ్రీస్థాని, విష్ణు లగుచు, వరగుణామతల్లి సౌందర్య♦వల్లి లవలి
కన్యకను గార్తికేయుండు ♦ కౌతుకమునఁ, బరిణయించినకథఁ దేట♦పరతు మీకు.

వ॥ అనిన శౌనకాదు లిట్లనిరి. 142

క॥ అచ్చెలువజనకుఁ డెవ్వం, డెచ్చట దానిన్ వరించె ♦ నీశతనూజుం
డచ్చపలాక్షికి నెందున, వచ్చెన్ లవలీసమాఖ్య ♦ పల్కుము సూతా! 143

వ॥ అనిన మునిపుంగవులకు సూతుం డి ట్లనియె. 144

మ॥ పరగు న్వారిధి గాంచి కాంచి నగర♦ప్రాంతంబున న్వింతఁగాఁ
బరిపూర్ణాఖ్యపురంబు కాంచనమణి♦ప్రాకారసౌధావళీ
స్ఫురదుద్యానవనీసరోవరమహా♦భూభృన్మనోహారియై
యురుపుణ్యాస్పదమై శుభప్రదమునై ♦ ప్రోద్యద్రమావాసమై. 145

మ॥ ఒనరన్ త్వష్ట యనంతరత్న మగు ఖ♦ద్యోతున్ బ్రయత్నంబుతో
ఘనకాంతిన్ దగ సానదీర్ప గరిమం ♦ గల్పించుచక్రభ్రమం
బన సాలంబు దనర్చు నప్పురమునం ♦ దభ్యున్నతస్ఫూర్తి న
ట్లను గాకుండిన దానితో నొరయ నేలా ♦ భానుఁ డశ్రాంతమున్. 146

చ॥ అనుగతపుష్పసత్ఫలము♦దంచితమై ఘనపత్రధామరం
జనమునఁ బూని ఖేటవిల♦సద్విటపాలికి నాటపట్టునై
యనిశము చూడ్కికిన్ సఫల♦మై కనుపట్టుచు భూరిశాఖలన్
జననుతిఁ గాంచు నప్పురము ♦ సాలము సాల మనంగఁ జెల్లదే? 147

ఉ॥ పరగఁగఁ దత్పురీపరిఖఁ ♦ బద్మముఖుల్ జలకేళి సల్పు త
[illegible]దుకుచకుంభసంకుమద♦కుంకుమపంకఘుమంఘుమాతివి
స్ఫురదురుసౌరభోన్నతులఁ ♦ బొందుచు సారె రసాతలంబునం
దురగలు భోగు లంచుఁ జెలు♦వొందఁగఁ బేరు వహింతు రెంతయున్. 148

సీ॥ బహుమనోహరములౌ ♦ పద్మాకరంబుల, పద్మాకరంబులౌ ♦ భవనములును
భవనగపరిమితిమాన♦భవ్యసౌధంబుల, సౌధాశనదురిమా♦సారవశల
సారవనిఖిలవా♦ద్యోరుమార్గంబుల, మార్గణగణముల ♦ మనుచు ధనుల
ధనురుదారపౌర్ఢిఁ ♦ దనరు ధార్మికులను, ధార్మికగోష్ఠికిఁ ♦ దగినఘనుల
ఘనసమీరసదృశ♦కరిహరిరాజుల, రాజులకును మనసు ♦ రంజిలంగఁ
జేయు నప్పురంబు ♦ శేషాహికైనను, బొగడ నలవిగాదు ♦ భూతలమున. 149

సీ॥ అరయ జడాత్మత ♦ నంబుదావళులంద, దోషాకరాసక్తి♦తోవలయంద
ఖలసంప్రయోగంబు ♦ కలమరాశులయంద, యపవిత్రయుఁ బంక,జాళులంద
బహుతరభంగాప్తి ♦ పాథోనిధులయంద, పరగ ద్విజహృతి ♦ ఘనులయంద,
పాటింప వక్రత ♦ బాలచంద్రునియంద, స్నేహక్షయము దీప♦శిఖలయంద,
యురుతమోయోగ మద్రికం♦దరములంద,కార్శ్యమింతయుఁదిలకింప♦గగనమంద
కానఁబడుగాని యొక్కింత♦యైన కొదువ,గనఁబడదనుచు న్వా తత్పురీ♦జనములందు.
వ॥ ఆనగరంబున కనతిదూరంబున, 151

క॥ నానాతరుశోభితమై, మానివకేణ్యులకు నాశ్ర♦మపదం బగుచున్
భానుపద మంటి పోన్నతి, మానుగ లవలీనగంబు ♦ మహిమఁ జెలంగెన్. 152

క॥ ఆనగము సమీపంబున, మానితధనధాన్యపూర్ణ♦మందిరుఁ డలరున్
భానునిభభుజవిరాజిత, నానారిపుతముఁడు శబర♦నాయకుఁ డొకఁడున్. 153

క॥ నిరపత్యుండై యాతఁడు, నిరపాయవిషాదమునను ♦ నిరతము సుగుణా
కరమైన వధూమణితోఁ, జిరకాలము పుత్రవాంఛ ♦ జేయుచు నుండెన్. 154

మ॥ అతిరమ్యం బగు నమ్మహానగవన♦ప్రాంతంబునందున్ జగ
న్నుతచారిత్రుఁడు బ్రహ్మబోధపురిపూ♦ర్ణుండున్ మహాసత్వసం
యుతుఁ డీశార్చనసక్తచిత్తుఁడు శివా♦ఖ్యుం డొక్కమౌనీంద్రుఁ డం
చితనిష్ఠన్ బరమాద్భుతంబుగఁ దప♦శ్శ్రీధుర్యుఁడై యుండఁగన్. 155

క॥ అత్తరి మునిచెంగటికిం, జిత్తము రంజిల్ల వింత♦చెలువు దలిర్పం
గొత్తపసిండినగల్ దఌ, కొత్తెడు మేన నొకహరిణి ♦ గొబ్బున వచ్చెన్. 156

వ॥ ఇట్లు వచ్చిన యక్కురంగిని మునిపుంగవుం డంగజానలపరిప్లుతాంగుండై కనుం
గొనియె; తదవలోకనమాత్రంబున నయ్యేణి గర్భంబు ధరించి యాశ్చర్యంబుగా
లవలీకుండమధ్యంబున బాలికామణిం గనియె. 157

గీ॥ కని విజాతీయమైనట్టి♦తనయ నపుడుఁ గాంచి భయవిహ్వలత యేణి ♦ గానఁ బఱచె
నంత నబ్బాల లవలికుం♦డాంతరమున, రోదనం బిడెఁ గలకంఠ♦నాద మొప్ప.158

—✱ లవలీకన్య యొకనిషాదునింటఁ బెరుగుట ✱—

వ॥ ఆసమయంబున నిషాదపుంగవుండు ప్రియంగుకేదారంబుఁ గనుంగొన నచ్చటికి

వచ్చి రోదనధ్వనిం జేయు హేమరుచిరాంగి యగు నబ్బాలికం గనుంగొని
కుతూహలాశ్చర్యభరితుండై. 159

గీ॥ దానిం గొనిపోయి వేగంబ♦దయదలిర్ప, నిజవధూమణికై నిడి ♦ నెయ్యమునను
పుత్త్రికోత్సవ మొనరించెం♦బాలతితోడ, పుత్త్రికనుభామపోషించెం♦బాల్యసంగ.

క॥ బాలామణి నానాంటికి, లీలాగతి వృద్ధిఁబొందె ♦ లేఁదీవ వలెన్
బాలేందురేఖ చందము, లాలితలావణ్యసుగుణ♦లక్షణనిధియై. 161

మ॥ చెలులం గూడును, బంతులాడు, పదమంజీరధ్వనుల్ మ్రోయఁగా
జెలగుం బాటలు పాడు, ముద్దుగులుకున్ ♦సింగారముల్సేయు, బొ
మ్మలకున్ గుజ్జనగూళ్ళువండు, లతలం ♦ బల్మారు పోషించు నా
కలకంఠీమణి తల్లిదండ్రు లలరం♦గా బాల్యలీలారతిన్. 162

వ॥ ఇట్లు బాలక్రీడల ద్వాదశవత్సరంబులు జరిగె. 163

ఉ॥ అంతం బురందరమౌళితన♦య న్నయనద్వయనిర్జితాంబుజన్
జెంతకుం జేరంబిల్చి కృపం ♦ జేసి మృదూక్తుల బుజ్జగింపుచున్
సంతస మొప్పం గొజ్జమడి♦చక్కికిం గావలిబంచె, బంపినం
గాంత వయస్యతోడ నటు ♦ గ్రక్కునం బోయి విలాస మొప్పంగన్. 164

శా॥ మంచం బెక్కి ఘుణంఘుణారవరణ♦న్మంజీరియై కంకణో
దంచన్నిక్వణము ల్సెలంగ విలస♦ద్ధమ్మిల్లముల్ వీడఁగాఁ
జంచల్లోచనచంద్రికల్ వెలయ నా♦ చంద్రాస్య చాతుర్యముల్
మించం జారువిపంచికాధ్వనుల నెం♦తే దోలె నప్పుష్పులన్. 165

క॥ మునులార! వినుఁడు సెప్పెద, ననుపమలవలీనగంబు♦నందు జనింపన్
వనితకు లవలీనామము, దనరెన్ వినుతింప మౌని♦దైవగణంబుల్. 166

క॥ నవవికచపద్మనయనను, లవలీకన్యాలలామ ♦ లావణ్యవతిన్
భువిం బరిణయింప శరవణ,భవుండు స్కందాద్రినుండి ♦ పరమప్రేమన్. 167

క॥ పరిపూర్ణపురనగంబున, కరుదెంచెన్ జెలువెసంగ ♦ నాసమయమునన్
సురమౌని యథేచ్ఛాసం,చరుండగుచు న్వచ్చె లవలి♦శైలంబునకున్. 168

వ॥ లావణ్యవతి యగు లవలిం గనుంగొని గుహుపత్ని యని మనంబునం దలంచి
పరమభక్తి నద్దేవికి నమస్కరించి యప్పర్వతంబుననుండి పూర్ణాఖ్యనగరమహీ
ధరంబున కరుదెంచి యందు దేవదేవుండైన స్కందునిం గని కృతవందనుం
డగుచు బృందారకమునిపురందరుండు తారకాంతకునకు నత్యంతసంతోషంబుగా
లవలీకాంతవృత్తాంతంబునంతయుం దెలిపి యంతరిక్షపథంబునం గ్రమ్మఱ యథే
చ్ఛం జనియె; నంత, 169

—* కుమారస్వామి లవలీకన్యను వివాహమాడ యత్నించుట *—

క॥ సుకుమారమూర్తి గుహుఁ డా,సుకుమారతనూవిలాస♦సుదతీమణినిన్
వికచాబ్జముఖిని లవలీ,శుకవాణి వరింపఁ దలఁచి ♦ సురుచిరలీలన్. 170
సీ॥ బాలేందుసంకాశ♦ఫాలభాగంబుతోఁ, గర్ణాంతనేత్రయు♦గ్మంబుతోడ,
కంబురేఖను గేరు ♦ గళవిలాసంబుతోఁ, చంద్రికాచారుహా♦సంబుతోడ,
శ్రవణకుండలిమణీ♦చ్ఛవిసముత్కరముతోఁ, సురుచిరకాంచనాం♦బరముతోడ,
ధృతబాణకార్ముక♦తతభుజలతలతోఁ, నతులవిస్ఫురదలం♦కృతులతోడ,
మదనశతకోటిసౌందర్య♦మహిమతోడ,కొమరుప్రాయంపురాజ♦రూపమునుబూని,
లవలిగిరికిని జనుదెంచి ♦ లవలిఁ గాంచి, శరభవుఁడు వల్కె వరసుధా♦సరసఫణితి.
ఉ॥ ఎవ్వతె వీవు చంద్రముఖి ♦ యెవ్వనిపుత్త్రివి నామ మెద్ది ని
న్నివ్వని కొఱ్ఱపైరుకడ ♦ నీగతి కావలియుండఁ బంచువాఁ
డెవ్వఁడు తేనెలూర వచి♦యింపుము లజ్జఁ దొలంగి నీదు లే
నవ్వు ముఖాబ్జ మెత్తి లల♦నా! ననుఁ జూడుము సుప్రసన్నతన్. 172
వ॥ నీవు విజనం బగు కాననంబున నుచితం బెఱుంగుదువు గాన, 173
క॥ మృగయాయాసముచేతను, మగువా! శ్రమపడితి నీదు♦మధురాధరబిం
బగతం బగు నమృతం బా,నఁగ నిమ్ము రహస్య మగు వ♦నస్థలి నిచటన్. 174
వ॥ అని యిట్లు కుమారాజకుమారుం డగు కుమారుండు నర్మాలాపంబులు పలుకు
సమయంబున, 175
మ॥ ప్రమదం బొప్పఁగ వాద్యముల్ మొఱయ ద♦ర్పస్ఫూర్తిమై సారమే
యములన్ వెంబడి రా ధనుర్ధరులు కూ♦రాకారులై భిల్లులె
ల్ల మహాభీకరలీలఁ గొల్వ మృగఖే♦లన్ వ్యాధనాథుండు వ
చ్చె మదిం గూర్మి దలిర్ప ♦ నాత్మజను వీక్షింపంగ నచ్చోటికిన్. 176
ఉ॥ అత్తఱిఁ గార్తికేయుఁ డఖి♦లామరవంద్యుఁడు దానిఁ జూచి యు
ద్యత్తరలీలఁ జింత శమి♦తాతపమై తగ నీడఁ జేయుచున్
గోత్రతగ వేగివృక్షమయి ♦ గొబ్బున నిల్చె మహాద్భుతంబుగన్
నత్తరుశాఖలెల్ల నఖి♦లాగమజాలము లయ్యెఁ జయ్యనన్. 177
క॥ వచ్చిన యాశబరాగ్రణి, మచ్చిక దనరంగ తనకు♦మారీమణికిం
దెచ్చిన మధుఫలపిష్టము, లిచ్చి సుధాఫణితి ననున♦యించెన్ గూర్మిన్. 178
కం॥ వానిభటబలము చెంగట, మానుం గని చోద్య మంది ♦ మన మెన్నడు మున్
గానము గద యీతరు వని, వానిన్ ఖండింప మదిని♦దలఁచిన యంతన్. 179
వ॥ వారల వారించి యప్పుళిందవరుండు పుత్త్రినిం గనుంగొని యిట్లనియె. 180
క॥ ఈతరువర మిచ్చటి కే,రీతిం జనుదెంచె నమ్మ! ♦ ప్రీతినెలంగన్
శీతలతఁ జేయు నే యిది, శీతాంశునిభాస్య! నీడ♦చే నీ కెపుడున్? 181

ఆ॥ అన్నుమ తండ్రిఁ జూచి ♦ యాచంద్రముఖి పల్కె, నీమహీజ మున్న ♦ యంచు నిచట
నేమిమాయ యొకొ ♦ యిప్పుడు సూపల్కె, భానుకిరణపంక్తి ♦ బారకుండ. 182

వ॥ అనిన తనయ పలుకులు విని నిషాదవర్యుం డి ట్లనియె. 183

మ॥ వనమధ్యంబున నిమ్మహాంహ్రి పహము భ ♦ వ్యప్రోన్నతిన్ మించి నీ
కనపాయంబుగ నీడఁజేయుచు స ♦ హాయంబై యభీష్టార్థముల్
దనరం జేయుట పల్లవాఢ్యత దగన్ ♦ తన్వంగి! చిత్తంబునం
దు నొకింతేని భయంబు దీసిపలనం ♦ దోషంగ నీ కేటికిన్? 184

వ॥ అనపాయం బగు నీడఁ జేయుచు, సహాయంబై యుండ ని మ్మని యిట్లు భిల్లవల్ల
భుండు వల్లీదేవియుల్లంబు రంజిల్ల బలికి యంత వనాంతరంబునకుం జనియె;
న ట్లతండు పరివారంబుగాఁ జనిన యనంతరంబ, 185

ఉ॥ ఆనగజాత్మజుండు గుహుఁ ♦ డాతరుహాపము మాని తోడనే
మానవనాథరూపము ♦ మంజువిలాస మెసంగ పూర్వమ
ట్లానలినాయతాక్షిఁ గని ♦ యసమ్మతచాటువచోధురీణతన్
మానిని గాఁగిలిమ్మనుచు ♦ మాటికిఁ బ్రార్థనఁ జేసె నర్మిలిన్. 186

వ॥ ఇట్లు ప్రార్థించిన యిందీవరనయన నయవినయభరితాంతరంగయై వదనారవిం
దంబు వాంచి మరందంబులు చిందఁ నిట్లనియె. 187

మ॥ జగతీమండలి నేను హీనకులజన్ ♦ సంప్రీతి నాతండ్రి పెం
పఁగ నిచ్చోట ప్రియంగుసస్యచయమున్ ♦ బాలింతుఁ బ్రీతాతిమిం
చఁగ నీ వుత్తమరాజవంశజుఁడ వ ♦ స్మత్తారతమ్యం బొకిం
త గణింప న్వలదే వచింప నిటులన్ ♦ ధర్మంబె నీ కీమెడన్? 188

క॥ బలగర్వోన్నతి మీఱఁగ, వెలయుదు రిచ్చట పుళింద ♦ వీరులు నిను వా
రలు గాంచిరేని నోర్వరుఁ, బలువడి దండింతు రవల ♦ బరువిడుము వడిన్. 189

వ॥ ఇవ్విధంబున నక్కలకంఠి కపటరాజకుమారుం డగు నక్కుమారునితోఁ బలుకు
నంతలోన, 190

క॥ నానామృగములఁ బొరిగొని, మానితవాద్యములు మొఱయ ♦ మగుడి యచటికిన్
సేనాన్వితుఁడై వచ్చెను, భూనుతవిక్రముఁడు శబర ♦ పుంగవుఁడు వడిన్. 191

వ॥ తదాగమనం బెఱింగి, 192

శా॥ కేలం దండముఁ బూని తొట్రిలఁగ నం ♦ ఘ్రిద్వంద్వముల్ మైవళుల్
వ్రేలాడన్ పలితోత్తమాంగము సము ♦ ద్వేలంబు కంపింపఁగా
మేలౌ వృద్ధమహీసురాకృతిని సొం ♦ పున్ మీఱఁగాఁ దాల్చి వ
ల్లీలావణ్యవతీమనోహరుఁడు ని ♦ ల్చెన్ విస్మయం బొప్పఁగన్. 193

వ॥ ఇట్లు వృద్ధధరామరవేషంబున నావల్లీవల్లభుండు మెల్లమెల్లనం జనుదెంచి భిల్లవల్ల
భునకు విభూతి యాశీర్వదించి యిచ్చిన నతం డావృద్ధునిం గని బ్రాహ్మణా!

నీ వెందుఁ బోవలయు నపేక్షితం బెయ్యది యని యడిగిన, 194

—* కుమారుఁడు వృద్ధభూసురుండై లవలిని మోసగించుట *—

ఆ॥ అనియె వృద్ధవిప్రుఁ ♦ డా నిషాదునితోడ, వాంఛపుట్ట దెట్టి♦వస్తువందు
కూర్మిఁ దీర్థమునకుఁ ♦ గుఱింకఁగ వచ్చితి, నిన్నగేంద్రమునకు ♦ సన్నుతగుణ! 195
క॥ అనవుఁడు విని శబరాగ్రణి, యనియెన్ ద్విజవర్య! కుఱికు ♦ మఖిలజగత్పా
వన మగు నీతీర్థంబున, ననుదినము సహాయ మగుచు ♦ నన్మత్సుతకున్. 196
క॥ అని పలికి కూర్మితనయకు, మునువలెను ఫలాదు లొసఁగి ♦ మోదం బెసఁగన్
దనభటసముదాయముతోఁ, జనియెఁ బుళిందాఢ్యుఁ డాత్మ♦సదనంబునకున్. 197
ఉ॥ అంతట వృద్ధభూమిసురుఁ ♦ డంగజతాపయుతాంతరంగుఁడై
కాంతను జూచి, యోవికచ♦కంజదళాక్షి! బహుక్షుధార్తతన్
శ్రాంతి జనింప నన్నిపుడు ♦ సత్కరుణామతిఁ బ్రోవు మన్న న
త్యంతకృపామతిన్ మధుఫ♦లాదులు వల్లి యొసంగ వేడుకన్ 198
వ॥ తాను భుజియించి పానీయం బడిగిన, 199
ఆ॥ వనిత యనియె విప్ర♦వర్యునితోడ నీ, యద్రిసత్తకంబు ♦ నవలఁ బోవ
వికచపద్మయుక్త ♦ మొకసరోవర మొప్పు, నందు మధురజలము ♦ లాని రమ్ము.
వ॥ అనిన వృద్ధుం డిట్లనియె. 201
ఆ॥ మార్గ మెఱుఁగ నేను, మధుకరనిభవేణి, ముసలివాఁడ నాకు ♦ మోదమెసఁగ
త్రోవఁ జూపు మిపుడు ♦ తోడను జనుదెంచి, తరుణి! నీకు చాల♦ధర్మమగును.
చ॥ అన విని కీరవాణి కరు♦ణార్ద్రమనస్కత వృద్ధవిప్రుఁ దో
డ్కొని చని చూపెఁ జెంగటను ♦ గోమలఫుల్లసరోరుహోల్లస
ద్ఘనమకరందబిందునవ♦గంధధురంధరతుందతుందిల
ధ్వనదళిపుంజమంజురవ♦ధామము నల్ల సరోలలామమున్. 203
క॥ జరఠద్విజుఁ డాకమలా, కరమున నాకంఠపూర్తి♦గా సలిలంబుల్
గర మర్థిఁ గ్రోలి క్రమ్మఱ, నరుదెంచి సరోజనేత్రి ♦ కనియెన్ బ్రేమన్. 204
మ॥ కమలాక్షీ! జలతృష్ణ దీఱె నిపు డిం♦క న్నీదు సంభోగరూ
పమహాతృష్ణ జనించె మాన్పఁగదవే ♦ బాగైన నీయోష్ఠబిం
బమరందంబులు గ్రోల నిమ్ము కరుణన్ ♦ బర్వెందుబింబాననా!
ప్రమదారత్నమ! నీపదాబ్జమునకుం ♦ బల్మారు నే మ్రొక్కెదన్. 205
గీ॥ మారుఁ డలరుతూపులు బలు♦మాఱు మీఁద
నేయఁ దొడఁగె నుపేక్షింప ♦ న్యాయమగునె?
కాంత! కౌఁగిటఁ జేర్పు మే♦కాంతమందుఁ
గొమ్మ! విడనాడ కిపుడు గై♦కొమ్ము నన్ను. 206

శా॥ ఏలే సిగ్గు కురంగలోచన! పరా ♦ కేలే సరోజాననా!
యేలే నిర్దయబుద్ధి నాపయి చ♦లం బేలే కటాక్షింపవే
యేలా తాలరసాలసాలవనిలో ♦ నె ట్లోర్తు నీమన్మథ
జ్వాలాపాలికి సన్నగాలికిని కూ♦జన్మత్తభృంగాళికిన్. 207

వ॥ అని యివ్విధంబున ననంగశరసంఘాతజర్ఝరితాంగుండై జరద్ధరామరుండు పలికిన విని యక్కలికి యి ట్లనియె. 208

క॥ భూసురుఁడ వీవు వృద్ధుడవు; భాసురవిజ్ఞాననిధివి ♦ పలుమరు ప్రణుతిన్
జేసెద నని పల్కెదు నా,తో సరసములాడ నీకుఁ ♦ దోసము చనుమా. 209

క॥ అదిగాక యస్మదీయులు, కదపడి నినుఁ జూచి కేని ♦ భర్జింతురు నే
నిదె ముందరి త్రోవను బో,యెద నీవును వెనుక రమ్ము ♦ స్వేచ్ఛ జెలంగన్. 210

వ॥ అని యిట్లు పలికి యలరువిలుకానిములికి యగు నక్కలికి రాయంచనడ లడర ప్రియంగు కేదారంబు సేరె నని సూతుండు పలికిన శౌనకాదులు విని యవ్వలి వృత్తాంతం బడుగుటయు. 211

మ॥ మరుదారాధ్యపదాబ్జభక్తజనతా♦మందార! కారుణ్యసా
గర! కాల్యాణనిధానమూర్తి! భుజగ♦గ్రైవేయభూషోజ్జ్వలా!
మురభిత్పూజిత! దానశౌర్యవిలస♦న్మార్గాగలక్ష్మీంద్ర భా
సురచిత్తాంబుజపద్మబాంధవ! భవా! ♦ స్ఫూర్జత్ప్రభావాన్వితా! 212

క॥ చంద్రాహ్వకుందశారద, చంద్రార్కమణిప్రకాశ ♦ చారుశుభాంగా!
చంద్రార్కవహ్నిలోచన!, చంద్రికళాభరణ! మోక్ష♦సంపత్కరుణా॥ 213

మాలిని॥ ద్రుహిణముఖదురాపా♦ స్తోకదివ్యస్వరూపా
బహుళజనితకోపా♦పాస్త దైత్యావలేపా
తుహినఘృణికలాపా♦దూరితాశేషపాపా 214
మహితకుధరచాపా ♦ మానచిత్తప్రదీపా!

గద్య:
ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున దేవ
కాండంబునందుఁ బ్రథమాశ్వాసము

శ్రీశివాయ గురవే నమః.

శ్రీస్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

దేవకాండము.

ద్వితీయాశ్వాసము

దేవాంబానందన
మోదప్రద భక్తలోక♦ముక్తినిధానా!
వేదాంతవేద్య కలుష
చ్ఛేద శశాంకామలాంగ ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

శా॥ ఆలీలన్ లవలీలతాంగి జన నె♦య్యం బొప్పఁగా వెంటనే
యాలోకైకశరణ్యుఁ డీశతనయుం ♦ డంచద్గతిం బోయి ప్రో
న్మీలత్కామశరాగ్నికీలములకున్ ♦ మే నోర్చకే జ్యేష్ఠు నా
ర్తాళిత్రాణకృపాగరిష్ఠుని గజేం♦ద్రాస్యుం దలంచె న్మదిన్. 3

వ॥ ఇట్లు తలంచినమాత్రంబున, 4

సీ॥ మధుసౌరభభ్రమన్ ♦ మధుకరఝంకార, కమనీయగండభా♦గములతోడ
కులమహీధరకూట♦కుట్టాకపటుతర, ధవళాంశుదంతకుం♦తములతోడ
గగనకల్లోలినీ♦కమలనాళోచ్ఛేద, చటులప్రశస్తహ♦స్తంబుతోడ
భుజగలోకాధీశ♦భూరిస్ఫుటాభార, కరపాదవిన్యాస♦గరిమతోడ
ప్రళయకాలాంబుదనినాద♦భాసమాన, భీషణోదారఘీంకార♦ఘోష మొప్ప
మత్తవేదండరూపమై ♦ మహిమ నిలిచె, నెదుట గజముఖుఁ డద్భుతం♦బొదవ నపుడు.

మ॥ కరిరాజాననుఁ డవ్విధంబున మహా♦గంధద్విపాకారమై
యురువేగంబున రాఁగ పద్మముఖి యా♦యుద్దండవేదండవి
స్ఫురణం గాంచి భయంబునన్ గుహుఁ గృపాం♦భోరాశినిం జేరి సిం
ధురభీతిం దొలఁగింపు దేవ! యిదె సే♦తున్ తావకాజ్ఞం గడున్. 6

—* కుమారుఁడు నిజరూపమున లవలితో సుఖించుట *—

వ॥ అని శరణాగతయై దరిఁజేరినం గటాక్షించి యక్కాంత కభయప్రదాతయై వృద్ధ

భూసురుం డైన యాషణ్ముఖుం డు గణనాథునకు నమస్కరించి వేడిన నగ్గజవదనుం డు తద్రూపం బుపసంహరించి యంతర్ధానంబు నొందెఁ; నంత నిజరూపంబుఁ దాల్చి,

మ॥ రమణీయం బగు నవ్వనాంతరమునన్ ♦ రాజీవపత్రేక్షణన్
గొమరొప్ప న్నెరిగొప్పు దువ్వి నగుచె♦క్కుల్ నొక్కి సీత్కారనా
దములం గుల్కఁగ పల్లవాధరమునం ♦ దంతక్షతల్ జేసి నె
య్యము మీఱ నంగనఁ గౌఁగిలించె గుహుఁ డా♦హ్లాదంబునం దేలుచున్. 8

వ॥ ఇట్లు షణ్ముఖుం డగు నద్దేవదేవునిం గని భయం బడి లేచి పరమామోదంబునం బ్రణమిల్లి యంజలిహస్త యగుచు నమ్మంజువాణి యిట్లనియె. 9

క॥ కందర్పవిందుగ నీదృశ,సుందరరూపంబు మున్ను ♦ చూపక నీ వి
ట్లిందుకు వంచించితి నను, నిందుకళాధరకుమార! ♦ యిష్టార్థకరా! 10

వ॥ అనుమానింపకు; భవద్విలాసంబు గనుంగొన నాశ్చర్యకరం బైనయది యని సుధారసంబు లొలుకఁ బలికి లవలీదేవి శరవణోద్భవుని సంస్తుతించిన స్కందుండు మందస్మితవదనారవిందుం డగుచు ని ట్లనియె. 11

గీ॥ తరుణి! వినుము విష్ణు♦తనయవు మును నీవు! నన్నుఁగూర్చి తప మొ♦నర్ప భక్తి
యేను మెచ్చి నీయ♦భీష్ట మీడేర్పంగఁ, గూర్మితోడ నిన్నుఁ♦గూడి తిపుడు. 12

క॥ రమణీ! ప్రియంగు కేదా,రమునకుఁ బొమ్మిపుడు నీవు ♦ రయమున నేనున్
గ్రమమున వచ్చెద నవపుడు, కమలానన యాలకించి ♦ కడు రాగమునన్. 13

వ॥ ప్రియవల్లభునకు నమస్కరించి యతనికిము న్నాకేదారంబుఁ జేర నచట, 14

ఉ॥ కాంతను దద్వయస్య కని ♦ కంజవిలోచన! యెందు బోయితే?
యింత విలంబ మేల? మది♦రేక్షణ! సెప్పఁగదే యటన్న నా
యింతి వచించె నో సకియ! ♦ యేను వినోదముగా తటాకమం
దెంతయుఁ గ్రుంకు వాంఛ జని♦యింపఁగఁ బోయితినమ్మ నావుఁడున్. 15

సీ॥ చక్కని లూనునీ♦చక్కరనెమ్మోవి, పరిశుద్ధి బా గయ్యెఁ ♦ బద్మగంధి
నిండుచందురుఁబోలు ♦ నీమోమునందున, స్వేదబిందువు లొప్పెఁ ♦ జిగురుబోణి
వెన్నెల వెదజల్లు ♦ వెడదకన్నుంగవ, కెంపుసొంపు వహించు ♦ కీరవాణి
ఘననీలరుచు లొప్పు ♦ కప్పువెన్నెరిగొప్పు, వదలవింతగ నయ్యె ♦ వారిజాక్షి

గీ॥ యెంతఁ బనిలితివో బాల! ♦ యేకతంబ, యరిగి యక్కేళికాసార♦వరమునకును,
అధికసాహసమును బూని ♦ తబ్జనయన! యనుచు నర్మోక్తు లాడె వ♦యస్య యంత.

వ॥ ఇట్లాడిన చెలికత్తెపల్కులు విని వల్లీపల్లవాధరి నిజకృత్యంబు శంకించుచు నత్తరుణి కిట్లనియె. 17

మునిభావన! నాపై, నిందారోపణము సేయ ♦ నీతి యగునె? నీ
వోయి! సకియా! నా,యందము వెగటయ్యెనే న♦వాంబుజనయనా! 18

వ॥ ఇవ్విధంబున నన్యోన్యంబు నాసుందరులు వివాదించు నవసరంబున, 19

క॥ మృగయావ్యాజం బలరఁగ, జగదీశుఁడు షణ్ముఖుండు ♦ శరచాపధరుం
డగుచుఁ జనుదెంచి యట న,మ్మగువల గని యిట్టు లనియె ♦ మంజులభాషిణిన్.

ఉ॥ బాలికలార! యిచ్చటికి ♦ భద్రగజం బరుదెంచె మద్భుజా
భీలశరా సముక్తశర♦బృందవిరాజితసర్వగాత్రమై
చాల పరాభవంబునను, ♦ జాడ నెఱింగితిరేని మీర లి
వ్వేళ వచింపుఁ డన్న నలి♦వేణి వయస్య వచించె నెంతయున్. 21

క॥ నీసరిశూరునితోడను, భాసురముగఁ బల్కు పొమ్ము ♦ భవదీయభుజో
ద్భాసితశౌర్యం బేటికి, మాసన్నిధియందు నుడువ ♦ మాటికి నీకున్. 22

వ॥ అని పల్కి సఖి తనమనంబున, 23

మ॥ ఇతఁ డెంతే యిభరాజమార్గణమిషం ♦ బెంపొంద నేతెంచి యీ
యతివం జూచుచు నున్నవాఁడు మదిమో♦హం బొప్ప యిక్కాంతయున్
గుతుకం బొప్పఁగఁ జూచుచున్న దితనిం ♦ గోర్కెం దగ న్వీరియం
దతిసందేహము దోచుచున్న దని రో♦షావేశము న్మీఱఁగన్. 24

వ॥ అంత యాసఖి నిజకేదారంబునకుం జనియె; మయూరధ్వజుండు దానివెంటం
జని మృదూక్తుల ని ట్లనియె. 25

క॥ వలవదు కోపము మదిలో, చెలువా! మీయిరువురకును ♦ జిత్తం బలరన్
వలయు నభీష్టము లొసఁగెద, నళినాక్షి కటాక్షదృష్టి ♦ ననుఁ జూడఁగదే! 26

వ॥ అనిన నద్దేవదేవునివచనంబులు విని వనజలోచన యి ట్లనియె. 27

క॥ లోలుఁడవోలె మృగాక్షిని, చాలా చూచెద వ దేల ♦ జనపాలక! యీ
బాలిక నిషాదకన్యక, నేలాగున దీని నిశ్చ♦యించెదు మదిలోన్? 28

క॥ బహుతపము సేసె వ్యాధుం, డహిశయనునిసత్కృపాక♦టాక్షముచేతన్
రహిమీఱఁ గనియె దీనిన్, మహిపుత్రికగాగ నృపకు♦మారకతిలకా! 29

వ॥ అనిన పార్వతీనందనుం డి ట్లనియె. 30

క॥ భిల్లకులోద్భవ యనుచున్, వల్లిం జులకంగ నాడ♦వచ్చునె మగువా?
ముల్లోకంబులకామినుల,లెల్లం జెలికాలిగోరి కె♦న యే? వినుమా. 31

ఉ॥ ఆనయనాంబుజాతయుగ ♦ మామధురాధరబింబవిభ్రమం
బానగుమోముచక్కదన ♦ మాకుచకుంభవిలాసవైభవం
బానడు మాకటీవిభవ ♦ మానడ యాజడ యామెయార మా
హా నుతియింపఁగాఁ దరమె ♦ యాచతురాస్యునకైన ధారుణిన్. 32

చ॥ పలికెడి దేమి యింక విను ♦ పంకజలోచన తాళఁజాలఁ బూ
విలుతుశరాళి కేను, నలి♦వేణిని శీఘ్రమ యెల్లి గూర్చు మా

జలరుహగంధి, నిర్దయత ♦ జవ్వని నాకును గూర్పవేని పొం
పలరఁగఁ జూపు చిత్రపట♦మందున నైన లిఖించి యచ్చెలిన్. 33

వ॥ అనిన యతనిపలుకులు విని సఖీలలామంబు నీవంటి యభిమానశాలి కిది యుచితంబుగా దని యి ట్లనియె. 34

—* కుమారుఁడు రాకుమారరూపమున లవలిం గలియుట *—

చ॥ వదరఁగనేల నీ విటుల ♦ భామినిఁ దోడ్కొని తెత్తు నిప్పిం
బొదవఁగ వేగ నీకడకు ♦ నుండుము వేడుకమీఱ నివ్వనిన్
సుదతిని నన్ను జూచినను ♦ శూరులు భిల్లులు బాధసేతు రీ
వదియు నెఱింగి సారసద♦ళాక్షిని బ్రోవుము సావధానతన్. 35

వ॥ అని యిట్లు కర్ణరసాయనంబు లైన వచనంబులు బలికి నిమిషమాత్రంబున నాసఖీలలామంబు లవలీసవిధంబున కరిగి ప్రణమిల్లి యి ట్లనియె. 36

క॥ నీరూపురేఖఁ గనుఁగొని, యారాజవతంసతనయుఁ ♦ డారామమునన్
మారునిబారికిఁ జిక్కెను, గూరిమి విభు నతని నేలు♦కొమ్మా కొమ్మా! 37

వ॥ అని యిట్లు తదభిలాషంబుల విశేషించి యక్కామినికిం దెల్పి యాసుందరిం దోడ్కొని తెచ్చి యారామంబున నొక్కచో నిలిపి వయస్య పుష్పోపహారవ్యాజంబున నవ్వలకుం జనియె; నంత, 38

మ॥ చెలువు న్మీఱ గుహుండు వచ్చి లవలిం ♦ జెంతన్ విలోకించె, నా
జలజాతాక్షియు, దేవదేవుఁ గని ల♦జ్జానమ్రయై లేచి యం
జలిఁ గావింపుచు మ్రొక్కి మ్రోల నిలిచెన్ ♦ సౌందర్య మింపొంద చం
చలతన్ మాని ధరావతీర్ణ యగు నా♦సౌదామినీవల్లి నాన్. 39

మ॥ అపు డాయిందుకళావతంససుతుఁ డ♦య్యారామమం దొక్కచో
కళులేమావికురంగటన్ సమదభృంగ♦స్వానము ల్గుల్కు నం
దపుఁబూజప్పరమందు సొంపుదనరన్ ♦ దన్వీమణిం గూడె నె
య్యపుఁ బల్కుం జెలివీనుదోయిని మరం♦దాసారముల్ గుప్పుచున్. 40

సీ॥ పసిడికుంభములతోఁ♦బ్రతిఘటించు నురోజ,యుగళిని నెలవంక♦లునిచియు నిచి
చక్కనినిద్దంపు ♦ చెక్కుటద్దంబులఁ, బ్రేమమీఱగ ముద్దు♦బెట్టిపెట్టి
తమి జిగుర్పఁగఁ జాల ♦ తలిరుడా లెసఁగు తి,య్యనిమోవితేనియ♦లానియాని
సంపెంగ లేదీవ♦సొం పెసంగెడుమేను, చెలువందఁ గౌఁగిటఁ♦ జేర్చిచేర్చి
జడను నిండార క్రొవ్విరి♦సరులు జుట్టి, మట్టుమీరిన మోహంబు ♦ చిట్టకములఁ
గలిసి రతికేళిఁ దేలించె♦కాంత నెలమి, కుసుమశయ్యను సేనాని♦కోర్కెలెసఁగ. 41

చ॥ ముదిత వయస్య యంత మది ♦ మోద మెసంగ వనాంతసీమ శా
రదవనసాంద్రకల్పతరు♦రాజిని సారెకు నిల్చినిల్చి పూఁ

కుమారస్వామి రాకుమారహంబు
వశీంగకీయుట.

బొదలను దూఁటిదూఁటి తెలి♦పుప్పొడితిన్నియు లెక్కయెక్కి సొం
పాదవఁగ వచ్చె నవ్వేలఁది♦మొనకుఁ బువ్వులు గొంచుఁ గ్రిమ్మరుల్. 42

క॥ కొనితెచ్చినయాయిరులఁ, వనజేక్షణ జడను ముడిచి ♦ వైఖరి విరాలన్
కనకాంగి నంతఁ దోడ్కొని, జనిరల్ గేదారమునకు ♦ సఖు వేగమునన్. 43

వ॥ ఇట్లు నక్కెదారంబుఁ జేరి వల్లీదేవి గుహునిపొందు డెందంబునఁ గోరుచు విరహాకుల యగుచు నుండెఁ; దదనంతరము ప్రియంగులపంట యుడుగుటయు నంత భిల్లులు వల్లీదేవిని మందిరంబునకుం దోడ్కొనిపోయిరి; తత్సఖియు నిజగృహంబు సేరె. 44

మ॥ లవలీకాంత గుహుం దలంచి సుమ♦భల్లజ్వాలసంతప్తయై
యువతీసంగతిఁ గూడ డెంతయును, బా♦యు గ్గందుకక్రీడ, మా
ను విహారాసనభోజనక్రియలయం♦దు న్వాంఛ, నెంతేని భ్రాం
తివహించున్ మృగపక్షిశైలతరుపం♦క్తిన్ జూచి యశ్రాంతమున్. 45

సీ॥ మఱియు నిట్టూర్పులు జనింప ♦ మహిని వ్రాలు
కన్నులఁగవ బాష్పములు చిలుకు ♦ గమ్ముఖముంచు
నార్తిచేఁ గుందు కళవళం♦బందు సారె,
చింతనొందును మూర్ఛను ♦ జెందు మిగుల.

వ॥ ఇట్లు విరహాకుల యగు తనయాం గని జననీప్రభృతిజనంబు లావేశం బని శంకించి తన్నివృత్తికొఱకు కులదైవతగణంబుల ధూపదీపనైవేద్యాద్యుపచారంబులం బూజించిరి. 47

క॥ ఆవేళ వల్లిజననికి, నావేశము వచ్చి గుహుని♦యందలి యనురా
గావిర్భావము కోమలి, కీవగఁ గావించె ననుచు ♦ నెంతయుఁ బలికెన్. 48

వ॥ ఇట్లు నిజవల్లభునిం జేర్కొనిన విని యావల్లీదేవి మఱియు బహువిధంబుల విరహావిహ్వల యగుచు నుండెఁ; నంత వల్లీవల్లభుండు పంట యుడిగిన యక్కెదారంబుచెంతకుం జనుదెంచి, 49

క॥ అం దెల్లెడలన్ వల్లీ, సుందరినిం గానలేక ♦ సుర్కుచు గుహుండున్
డెందమున చింత నొందుచు, కందర్పశరాఘదళిత♦గాత్రుం డగుచున్. 50

సీ॥ తిలకంబ కానవే ♦ తిలకభాసురఫాలఁ, గాంచన కానవే ♦ కాంచనాంగి
నబ్జంబ కానవే ♦ యబ్జసన్నిభనేత్రిఁ, గుందంబ కానవే ♦ కుందరదనఁ
బున్నాగ కానవే ♦ పున్నాగనిభయానఁ, గనకంబ కానవే ♦ కనకనాసఁ
బాటలి కానవే ♦ పాటలిగంధిని, లికుచంబ కానవే ♦ లికుచకుచను
సిద్ధవరులార! లోకప్ర♦సిద్ధులార!, నగములార! విహంగప♦న్నగములార!
సరసనదులార! కేళికా♦సరసులార!, మెరుఁగుఁబోఁడిని గనరే ♦ మీర లిపుడు. 51

చ॥ తళుకుమెఱుంగుచెక్కులును ♦ ధాళధళల్ దులకించు తమ్మిరే
కులసరిబోలు కన్నులును ♦ కుందనపుం బనటుల్ హసించు బల్
కులుకుచనుంగవం దనరు ♦ కోమలి మీయెడ డాగియుండినన్
జెలువుగఁ జూపరే మఱుగుఁ ♦ జేయక పూఁబొదలార! యుత్తరిన్. 52

వ॥ ఇట్లనేకవిధంబుల సుకుమారుండు రమణిం గానక విరహంబునం బొగులు నాసమయంబున, 53

చ॥ కువలయపాలనక్రియకు ♦ గొబ్బున పట్టముఁ గట్ట యామినీ
ధవునకు సాంధ్యకింకరుఁడు ♦ తత్క్షణ మబ్ధిజలంబు దేర ముం
చు విపులహేమకుంభ మన ♦ సూర్యుఁడు గ్రుంకె పరాంబుధిన్ దదు
త్సవమునఁ గట్టు మౌక్తికవి♦తానమునా నుడుపంక్తి భాసిలన్. 54

క॥ పరగె నుదయాచలంబునఁ, బరిపూర్ణకళావిలాస♦భాసురుఁ డగుచున్
సరసిరుహవైరి ప్రాచీ,తరుణీమణిచేతి వజ్ర♦దర్పణ మనఁగన్. 55

మ॥ అపు డుర్వీస్థలి చందువెన్నెలలు ప్రో♦ద్యజ్జ్వాలలై మించ గాం
చి పురారిప్రియసూనుఁ డిట్లనియె రా♦జీవారి! పాంథావళిన్
విపులక్లేశము బొందఁజేయఁ దగునే? ♦ వేమారు నుద్వృత్తి మిం
చి పయిం రావల దెంతయు న్నటకటా! ♦ జీవారి వీ వెన్నఁగన్. 56

ఉ॥ నీరజవైరి! నీనడఁత ♦ నే నిఁక నే మని చెప్పఁ? దండ్రికిన్
సారెకు భంగమున్ సలుప ♦ సాగితి వెప్పుడు సత్సమూహమున్
వారక తేజమొందెనో భ♦వద్గతి చంచలవృత్తి జొప్పడన్
శూరులఁ గొట్టి యెంతయును ♦ సోదరిమందిరము న్ప్రసిద్ధిఁగన్. 57

ఉ॥ దూరవియోగినుల్ మధువు ♦ దూర విశేషముఁ జెందఁ బూఁపొదల్
దూరుచు నేపుమీఱ రిపుడు♦దూరుచులన్ మయి దూసరంబుగా
నీరజకైరవవ్రజవ♦నీరజముల్ నెఱయంగ నించుచున్
మారుతబంధరప్రియత♦మారుతసంగతి వీరి కెంతయున్. 58

క॥ మదనాదర మెద యేటికి, మదనాదరకరుఁడ వగుచు ♦ మార్గణతతులన్
గదనాస్థ నీకుఁ జెల్లం,గద నానాభువనములను ♦ ఘనశౌర్యనిధీ! 59

వ॥ ఇట్లు విరహాభరంబున నిందు మందపవమానుల నిందించి, కందర్పుని భుజాపరాక్రమంబు భంగించి, యగ్గిరిజానందనుండు సని మందగమనంబున లవలీసుందరీమందిరంబు వెనుకకుం జేరి, 60

ఉ॥ ఇందునిభాస్య యిల్వెడలి ♦ యెప్పుడు వచ్చునో, వచ్చి ప్రేమ నా
ముందర తేనియల్ గులుక ♦ ముగ్ధగ నెప్పుడు బల్కుఁ, బల్కి సొం
పొందఁగఁ గూడు నెప్పు డని ♦ యువ్విళులూరుచు బొంచియున్నచో
నం దరుదెంచె సుందరివ♦యస్య ప్రియంబు జనింప నెంతయున్. 61

గీ|| పెన్నిధానంబుఁగాంచిన ♦ పేదవోలె
దానిగనుఁగొని గుహుఁడు మో♦దమునఁ జెలఁగి
యనియె నోకొమ్మ ! నీసేర్పు♦దనర నిపుడు
వాంఛితంబును జేకూర్ప♦వలయు నాకు. 62

వ|| అనిన యతనిముఖంబు గని సఖి యి ట్లనియె. 63

చ|| సురుచిరలీల నాలవలి♦సుందరి నీసముఖంబు సేర్తు నే
నెరవుననైన, నీవు విను ♦ విన్నప మొక్కటి, భిల్లవర్యులున్
బరగఁ జరింతు రెల్లెడల, ♦ భావజకేళికి నిందుఁ గూడ దో
పురుషవరేణ్య ! దప్పుఁగొని ♦ పోయి విలాసినిఁ బొందు మెంతయున్. 64

వ|| అని యి ట్లుపాయంబుఁ దెలిపి శీఘ్రంబ లవలీగృహంబున కరిగి కవాటంబుఁ దెఱచి జననీజనకాదులు నిద్రాసక్తులై యుండ మెల్లన వల్లీలతాంగినిం దోడ్కొని యాసఖిని షణ్ముఖుసన్నిధికిం దెచ్చి మెచ్చులుగుల్క ని ట్లనియె. 65

శా|| బోయల్ జూచిన బాధ సేతురుసుమీ ♦ పూఁబోణి నివ్వేళ నెం
తేయత్నంబునఁ గాచియుండవలె నా ♦ నీనెయ్యముం దియ్యమున్
మాయజ్జేక్షణయందు నుంచవలెసు♦మ్మా యంచుఁ దత్పాణియం
దాయేణాక్షికరంబు లుంచె సఖి య♦త్యంతప్రియం బొప్పఁగన్. 66

వ|| ఇ ట్లునిచి సకలోపచారంబులుఁ జేసి శరజన్మునకుం బ్రణమిల్లి వల్లిం గౌఁగిలించుకొని తదనుమతి వడసి వయస్య నిజగృహంబున కరిగె నంత. 67

క|| వల్లీదేవియు గుహునకు, నుల్లము రంజిల్ల మ్రొక్కి ♦ యొప్పఁగఁబలికెన్
వల్లభ ! నిశీథమున రా, జెల్లునె ? నామీఁది కరుణ ♦ చేతను గాదే ? 68

—* కుమారస్వామి లవలీదేవితోఁ గేళికారామంబుల సుఖించుట *—

వ|| అనుప్రియురాలిపలుకులు విని మోమున చిఱునవ్వుఁ జెలంగఁ గ్రామపాలకులు గానకుండ నాసుందరిం దోడ్కొని చని, దూరంబున నొక్క కేళికారామంబుఁ జేరి యందు యమ్మందయానతోడ నిందుధరనందనుండు కందర్పకేళీవినోదంబుల నుండె; నంత, 69

ఆ|| సకలభువనజయము ♦ సాధించి రతి కెక్క, కాముఁ డిక్షుధనువు♦కడకుఁ జెక్క,
గగనరమకు నొక్క ♦ ఘనకాంతి పెంపెక్క, వేగఁబోడమె చక్క ♦ వేగుఁజుక్క.

మ|| రమణుం బాసి మహాపదం బొగులు నా♦రాజీవనీకాంతకుం
బ్రమదం బొప్పఁ బ్రభాకరాగమము శుం♦భల్లీల కొలజ్ఞుసం
జ్ఞములున్ గాన త్రివాచకం బలరఁగా ♦ చాటించునట్లున్ ద్విభం
గి మహిన్ గూసెను తామ్రచూడవితతుల్ ♦ గేహాగ్రభాగంబులన్. 71

మ|| కమలాప్తుండు విపద్దశావశత వే♦గం బోవుచో యామినిన్
దమయుం దెంతయు దాచియున్న వసుఘల్ ♦ దా గ్రిమ్ముఱిం బొంద రా

గముఖంబున్ గడువెల్లనైన యట్టులన్ ♦ గన్పట్టి దీపంబులన్
విమలచ్ఛాయపరస్వముల్ నిలుచునే ♦ వేమాఱు గాంక్షించినన్? 72

సీ॥ దోషాకరస్ఫూర్తి ♦ దొడరు రాజును వేగ, పశ్చిమముఖముగాఁ ♦ బారఁద్రోలి
యపకీర్తిను గాంచు ♦ యలకైరవావళి, ముకుమున్న మోములు ♦ ముడువఁజేసి
జగదజ్ఞతాపాది♦చటులతమోదైత్యు, నందెని గిరిగుహా♦లందుఁ దఱిమి
దివిజాశనంబైన ♦ ధవళాంశురుచులను, దివిజాళికెల్లను ♦ దిగులుపఱచి
చక్రిముల నేలి యిందిరా♦సదనములను, బ్రోచి దిశలను బోధంబుఁ♦బొందఁజేసి
యవనిసురలను సత్క్రియ♦లందుఁ జేర్చి, ధర్మపథమొప్పఁబద్మబాం♦ధవుఁడు వొడిచె.

సీ॥ కశ్యపమునిగర్భ♦కలశాబ్ధిరత్నంబు, నిగమభూరుహశిఖా♦నియతి ఫలము
ప్రాక్పురంధ్రీమణీ♦ఫాలకాశ్మీరంబు, మూర్తిత్రయవిలాస♦ముకురతలము
గగనకాంతాహస్త♦కాంచనవలయంబు, పద్మినీకామినీ♦భాగ్యరేఖ
ఛాయావిలాసినీ♦చారుమాంగళ్యంబు, ధ్వాంతమహాటవీ♦దావవహ్ని
కాలపురుషుని పద్మరా♦గంబు తాళి, సకలపుణ్యపరంపర♦జన్మభూమి
కలువజవరాలితలపోరు♦కర్మసాక్షి, యుదయనగమున నటుల న♦భ్యుదయమగుట.

వ॥ అంత గృహాభ్యంతరంబున వనితామతల్లి యగు వల్లిజనని లేచి, పార్శ్వంబున తనూజం గానక భయంపడి తత్సఖిం జూచి లవలి యెందు జనియె నని యడిగిన నదియుఁ బ్రభాతంబుననుండి నే నెఱుఁగ ననియె; నంత శబరాలయంబున హాహాకారంబుల విని నిషాదపుంగవుండు రోషభీషణుం డగుచు, మదీయతనూభవను జోరత్వంబునఁ గొంపోయి యొక్కండు జీవింపనేర్చునే యని శీఘ్రింబ ఘోరాకారు లగు నాత్మీయభటుల ననేకుల నఖిలమార్గంబుల నన్వేషింపం బంచి తానుం జనియె, నప్పుడు, 75

మ॥ చని భిల్లుల్ వెస ఘోరకాననసరి♦చ్ఛైలప్రదేశంబులన్
గనుఁగొంచున్ గ్రమమొప్పవచ్చి యొకచోఁ ♦ గాదంబజంబూలస
త్పనసాశోకమధూకకాంచనసము♦ద్యద్భూజవిభ్రాజియౌ
వనమందున్ గని రావధూవరుల భా♦స్వద్రూపలావణ్యులన్. 76

ఉ॥ అత్తఱి పూర్ణచంద్రసదృ♦శానన వల్లి మనస్సరోరుహం
బుత్తలమొంద లేచి కరు♦ణోదధి! దేవ! శరాసపాణులై
మొత్తముగాఁ బుళిందు లిదె ♦ మోహరిలను వచ్చిరి ప్రోవు మంచు బల్
తత్తరపాటుతో విభుప♦దంబుల వ్రాలినఁ జూచి నవ్వుచున్. 77

క॥ వల్లభుఁ డనె నే నుండఁగ, ఫుల్లసరోజాక్షి! యేల ♦ పొందెదు భీతిన్
భిల్లులగర్వం బణఁచెద, నుల్లం బలరంగఁ జూచు♦చుండుము వెనుకన్. 78

వ॥ అని యివ్విధంబున వల్లీదేవి కభయంబుఁ దెలిపి శివకుమారుండు పడంతిని [illegible] వెనుక నిడికొనియె; నాసమయంబున, 79

శా॥ పుత్త్రీచోరుఁడు వీఁడె యంచు శబరుల్ ♦ భూరిధ్వనుల్ సేయుచున్
పత్త్రివ్రాతము నింప, వల్లి మదిఁ గం♦పం బొంది వే లేచి, యీ
శత్రుశ్రేణులఁ జక్కడంచి భుజభా♦స్వత్ప్రౌఢిఁ జూపట్ట నా
ర్తత్రాణైకధురీణ! ప్రోవగదవే ♦ తన్నుం గటాక్షించుచున్. 80

వ॥ అని యిట్లు లవలీదేవి వేఁడిన శంభుసూనుం డప్పు డాత్మమదూడంబుఁ దలంచెఁ; దలంచినంతన నదియు నతిరయంబున నరుదెంచి ప్రళయాంబుదనినదంబులం బోలె నతిభయదంబు లగు మహాధ్వనులు సేసె; తదాకర్ణనంబున నిర్గతప్రాణులై సకలశబరులు ధరణిం ద్రెళ్లిరి. 81

ఆ॥ ఇట్లు శబరవరుల ♦ నిలఁగూల్చి హరసూనుఁ, డాత్మహర్షమెసఁగ ♦ నరిగె నపుడు
జనకఖేదమునను♦సంతాప మడరంగ, వెలఁది చనియెఁ బ్రాణ♦విభునివెంట. 82

వ॥ అప్పుడు మార్గంబున బ్రహ్మాత్మసంభవుం డగు నారదుం డరుదెంచి గుహునకుఁ బ్రణమిల్లి దేవా! నిఖిలశబరవరుల మగుడ సంజాతచైతన్యులం జేసి యీమంజువాణిని విధ్యుక్తంబుగాఁ బరిణయింపవలయు నని ప్రార్థించిన దద్వచనంబు లంగీకరించి సురసేనావల్లభుండు సురమునిఁ వీడ్కొని వల్లిసుందరిం గనుంగొని యి ట్లనియె. 83

క॥ ఓదేవి! విను భవజ్జన,కాదులఁ బ్రదికింతు మగుడి ♦ యస్మదనుజ్ఞన్
ఖేదంబు మాను మనవుఁడు, మోదము జిగురొత్త చిత్త♦మున సతి యపుడున్.

వ॥ జనకాదులఁ గృపావీక్షణంబునం గనుంగొనిన వారలు నిద్రమేల్కొనినతెఱంగున లేచి; రపుడు లీలామానుషవిగ్రహుం డగు గుహుండును ద్వాదశలోచన విభాసమానంబును, మందారకుసుమమాలికాలంకృతమహోరస్కంబును, మహాగ్రీవంబును, ద్వాదశబాహుపరిశోభితంబును, షణ్ముఖాలంకృతంబును నగు నిజస్వరూపంబు సూపిన నప్పుళిందులు పరమానందంబుం బొంది భయభక్తులు దనర తత్పాదారవిందంబుల కెఱఁగి కృతాంజలులై సంస్తుతింపుచు ని ట్లనిరి.

—* భిల్లుఁడు లవలిని కుమారుని కిచ్చి వివాహము చేయుట *—

శా॥ దేవా! విన్నప మాలకింపుము ధరి♦త్రిన్ మాకులాచారమున్
బోవం జేసి బలాత్కృతిం దనర నం♦భోజాక్షి మాకన్నియన్
నీ విట్లుం గొనిపోవ యుక్త మగునే? ♦ నిందింపరే బాంధవుల్?
మావంశమ్మున నిట్టి లేనినడతల్ ♦ బ్రాపించె మమ్మాటికిన్. 86

వ॥ అదిగావున నీవు విధానక్రమంబున నీకన్యను వివాహంబు గమ్మని నమస్కారపూర్వకంబుగాఁ బ్రార్థించిన జగత్ప్రభుం డగు శివకుమారుండు తద్వచనంబులకు వల్లె యని నారదసహితుండై వల్లీదేవితోడ శబరపురంబుఁ జేరె; నంత,

శా॥ అంచద్భక్తిఁ బుళిందనాథుఁ డపుడున్ ♦ వ్యాఘ్రాజినం బొప్ప న
క్రౌంచారాతికి నాసనం బిడి సప♦ర్యల్ సేసె నెంతేనియున్

గాంచెన్ సర్వజనంబు లప్పుడు నరా♦కారంబు సూపట్టఁగన్
గాంచె న్వల్లి విముక్తకంచుకభుజం♦గం బట్టి దివ్యాకృతిన్. 88

వ॥ అప్పు డవ్వల్లీదేవిని భిల్లపల్లవాధరులు పెండ్లికూతుం జేసిరి. 89

సీ॥ తాళగతు ల్లుల్క ♦ తలయంటు నొకకొమ్మ, కలికికి కంకణ♦క్వణములొప్ప
పసుపునిగ్గులు దేర ♦ పూసగంగ నొకజాణ, చెలువకు నలుగిడె ♦ చెలువమీఱ
బాగుగా పన్నీట ♦ పద్మలోచన యొకర్తు, మగువకు జలకం బ♦మర్చెఁ బ్రేమ
మృదుదుకూలంబుచే ♦ ముదిత యొక్కతె వేగ, వెలఁదికి తడియొత్తె ♦ వేడ్కలర
కాంత యొకకోమలి మడుఁగు♦గట్టనిచ్చె, కురులు జడ వేసె నొక లేమ♦విరులు దుఱిమె
హారములు వేసె నొకతన్వి♦యతివ కెలమి, తిలకము నుదిద్దె నొకభామ♦జలజముఖికి.

క॥ కొమ్మలు రుకులు దులకింపఁగ, సొమ్ములు మేనెల్ల నిండ ♦ సుదతి కలంకా
రమ్ములు జేసిరి వింతగ, కొమ్మలు హృదయాంబుజములఁ ♦ గుతుకం బలరన్.

క॥ మానవతీమణి యప్పుడు, మానుషమణి దివ్యరూప♦మహిమ జెలఁగుచున్
పానన్ దిద్దిన నిద్రా, మానికపున్బొమ్మకరణి ♦ మహిఁ జూపట్టెన్. 92

సీ॥ రంగుగా ముంగిళ్ళ ♦ రంగవల్లుల దీర్చి, రంగ నాజనములు ♦ హర్ష మెసఁగ
మెచ్చులు గులుకంగ ♦ పచ్చతోరణములు, గట్టిరి వాకిళ్ళ ♦ గరిమ మెఱయ
చప్పరంబుల వింత ♦ చొప్పడ మేల్కట్లు, సవరించి రెంతయు ♦ సంభ్రమమున
కదళికాస్తంభముల్ ♦ ఘనలీల నాటిరి, విశదము జ్లేసిరి ♦ వీథు లెల్ల
పరగఁగూర్చిరి పెండ్లిసం♦బారములను, తూర్యవాద్యంబులును మ్రోసె♦దోరముగను
బంధుజనములు వచ్చిరి ♦ భవ్యలీల, పద్మగంధులు పాటలు ♦ బాడి రెలమి. 93

తే॥గీ॥ వేడుకలరంగ కల్యాణ♦వేదియందు, భిల్లవర్యుండు త్రిభువన♦వల్లభునకు
తనకులంబెల్ల ధన్యత ♦దనర సుతను, ధారఁబోసెను శాస్త్రవి♦ధాన మొప్ప. 94

క॥ నారదముని యపు డగ్ని ను, దారత లాజలును వేల్చె ♦ ధరణీసురలున్
భూరితరాశీర్వాదము, లారూఢిగఁ జేసి రమిత♦హర్షం బెసఁగన్. 95

వ॥ ఇవ్విధంబున మహోత్సవంబుఁ జెలంగ సకలకల్యాణగుణాకరుం డగు దివిజసేనా
వల్లభునకు భిల్లపుంగవుండు వల్లీదేవికి విధ్యుక్తంబుగా వివాహంబు సేసి యంత, 96

మ॥ ఫలబృందంబులు పానకంబులు నపూ♦పంబుల్ దగన్ బాయసం
బులు క్షీరాజ్యదధిప్రవాహములు సొం♦పు న్మించు శాల్యోదనం
బులు శాకంబులు సూపముల్ మదికి మో♦ద్పుల్లుల్లగా బాంధవా
వళితో విందు లొనర్చె నల్లునకు భా♦స్వత్ప్రీతి భిల్లుం డొగిన్. 97

వ॥ మఱియుఁ గర్పూరతాంబూలగంధమాల్యాది దివ్యాభరణంబు లొసంగెఁ బర
మాదరంబున. 98

ఉ॥ ఆ సమయంబునన్ హరియు ♦ నబ్జజుఁ డాదిగ వేల్పులందఱున్
భాసురలీలఁ గొల్వ దివి ♦ పార్వతితోడను జంద్రశేఖరుం

డాసుకుమారమూర్తులగు♦నట్టి వధూవరులన్ మనోంబుజో
ల్లాసమెసంగఁ జూచె శుభ♦లక్షణముల్ గనువిందుఁజేయఁగన్. 99

క॥ దంపతులు లేచి యాదిమ, దంపతులకు మ్రొక్కిరపు డు♦దంచితభక్తిన్
సొంపుగ సుమవర్షంబు ని,లింపులు గురిసిరి ప్రమోద♦లీల లెసఁగన్. 100

క॥ హరిపద్మాసనముఖు లగు, సురలుం బ్రణమిల్లి రోలి ♦ శుభవేషములం
బరగెడి లవలీగుహులకుఁ, బరమదయాళుల కభీష్ట♦ఫలదాతలకున్. 101

వ॥ అంత మహాదేవుండు దేవగణంబుతోడ నంతర్హితుండయ్యె; నిషాదవర్యుండు వసం తోత్సవంబుఁ జేసె; త్రిభువనచింతామణి యగు లవలీకాంతునకుఁ బ్రణామ పూర్వకంబుగా మనోహరవస్తుజాలంబులు నరణంబు లొసంగి తనూజకుం దివ్యాం బరాభరణపేటికలను, గంధకస్తూరికాపరిమళద్రవ్యంబులను, దాసదాసీ జనంబులను నిచ్చి, ప్రియం బలర నవ్వధూవరుల ననిచె; నాసమయంబున. 102

—* భిల్లుఁడు లవలిని కుమారునివెంట యత్తవారింటి కంపుట *—

సీ॥ గట్టురాకూతురు♦ కంజాక్షి! నీయత్త, చిత్తమెట్టు గఱంగఁ♦జేసె దమ్మ
యంగిట విష మున్న ♦ దతివ! నీమామకు, ప్రియమొప్ప నెట్లు వ♦ర్తించె దమ్మ
మారుమోమును బెట్టు ♦ మానిని! నీబావ, మెచ్చంగ నేరీతి ♦ మెలఁగె దమ్మ
కలహంబునకు వచ్చు ♦ కాంత! నీసవతియు, దానికి నెబ్భంగి ♦ తాళె దమ్మ
పుట్టినింటికి నీవును ♦ మెట్టినింటి, కెటుల కీర్తిని దెచ్చెదో ♦ యింతి! యనుచు
బుద్ధిఁ దెల్పెను మధురోక్తి ♦ బుజ్జగించి, తనయ కెంతయు వనితామ♦తల్లి తల్లి.

వ॥ అంత వల్లీమనోవల్లభుండు నత్తమామ లగు నిషాదదంపతులయనుజ్ఞ వడసి యచటి బంధుజనంబుల కందఱికిం జెప్పి వారల వీడ్కొని క్రమ్మఱ దేవీసహి తుండై శబరాంగనలు గొలువ శోభనం బగు పరిపూర్ణపురస్థనగంబుం జేరి యందు నానారత్నవిచిత్రితంబును, విశ్వకర్మనిర్మితంబును నగు దివ్యసింహాసనం బధిరోహించి కాంతతోడ వినోదగోష్ఠి నుండె; నప్పుడు, 104

గీ॥ వల్లి గుహునకుఁ బ్రణమిల్లి♦పలికె నున్న, తముగఁ గనుపట్టు నిప్పర్వ♦తంబు నామ
మెద్ది మహిమ యెట్టిది నాకు♦ నెఱుఁగఁ దెల్పు, మనుడు సేనానియిట్లనె♦నతివతోడ.

వ॥ దేవీ యిమ్మహీధరేంద్రమ్ము లక్ష్మీనివాసం బగుటను బరిపూర్ణాఖ్యం జెలంగు చుండు; నాతో సమరంబునకుం దొడంగి సకలశత్రుపుళిందులు హతులగుటం జేసి యుద్ధాద్రి యనం బేరువడసె; మఱియు నిది కాంచీపురసమీపంబగుటం జేసి యత్యుత్తమం బై తనరు; కాంచీసమీపంబులైన పుణ్యస్థలంబులలోన పర్వ తంబులలోన కైలాసపర్వతంబునుం బోలె నిప్పర్వతంబు బ్రకాశిల్లుచుండు; వీణావేణుమృదంగాదివాద్యంబులు మొఱయ నిం దేను నిరంతరంబు విహ రింపుచుండు. 106

మ॥ అమలాంభఃపరిపూరితంబయిన కల్హారాఖ్య కాసార మిం
దమరేంద్రుండు సృజించి పూర్వము త్రిసంధ్యంబుల్ ననుం బూజసే
సి మనోభీష్టము బొందె నీసరసిలోఁ జెంగల్వలున్ మూఁడుకా
లములందున్ వికసించుఁ బ్రత్యహము గుల్కుం దివ్యసౌరభ్యముల్. 107

క॥ ధారుణి నీగిరిఁ జూచిన, వారలకు నఘంబులెల్లఁ బాయును నీకా
సారజలస్నాతలకును మ,దారాధనపరుల కిత్తు నస్మత్పదముల్. 108

క॥ విజితేంద్రియుఁడై యెవ్వఁడు, భజియించెడు నన్ను నిచటఁ బంచదినంబుల్
నిజముగ నాతఁ డభీష్ట,వ్రజములు భువిఁ బొందు ముక్తి వడయును బిదపన్.

క॥ గిరివర మిది కనుఁగొని యే, వరులేనియు భక్తి దనర నతిఁ జేయుదు త
ద్గురుఘనసంచితపుణ్యో,త్కరములు దురితైకఫలవిధాయకము లగున్.

గీ॥ ఎట్టిపాపాత్ము లేనియు నీనగంబుఁ, జూచి మ్రొక్కిన పాతకస్తోమ ముడఁగు
వారు బ్రహ్మాదిదివిజులు వాంఛసేయు,తత్పదంబును గాంతురు తథ్యముగను.

గీ॥ ఇచటఁ జేసిన పుణ్య మొక్కింతయైన, నది యనంతఫలప్రద మగుచుఁ దనరు
నఘము లెట్టిఘోరములైన నవియు నెల్ల,నణఁచివైచును నీయద్రి యబ్జనయన!

వ॥ అని యిట్లు పలికిన విని వల్లీదేవి మందస్మితవదనారవింద యగుచు నానందాం
బుధిం దేలె; శివకుమారుండు నందు శివలింగప్రతిష్ఠంజేసి శివుని బూజించి శివ
ప్రసాదంబు శీఘ్రంబ వడసె; నట్టి మహానగంబున నానగజాతనూజుండు కతి
పయకాలంబు నివసించి తదనంతరంబ కాంతాసహితంబుగా దివ్యవిమానా
రూఢుండై యతిసుందరం బగు స్కందాచలంబుఁ గ్రమ్మఱం జేరి యందు విమా
నంబు డిగ్గి యంతఃపురంబుఁ బ్రవేశించె; నప్పుడు, 113

ఆ॥ దేవసేన దేవదేవు నెదుర్కొని, పాణియుగము మోడ్చి ప్రణుతిఁ జేయ
సురచమూవిభుండు సుదతిని వీక్షించి, కరుణఁ జేసి చాలఁ గారవించె. 114

వ॥ అప్పుడు లవలియుం గుతూహలభరిత యగుచు, దేవసేనపదంబుల కెఱఁగిన
నయ్యింద్రతనయ లవలీదేవిం బరమాదరంబునఁ గౌఁగిటం జేర్చి మత్సహాయార్థంబు
వచ్చితి వని స్మితపూర్వకంబుగా మృదుమధురభాషణంబుల గారవించె. 115

మ॥ గిరిజానందనుఁ డంత భూరిమహిమం గేళీవినోదంబుగా
సిరులన్ గుల్కు విలాసినీయుగముతో సింహాసనాసీనుఁ డ
య్యె రహిన్ మీఱఁగ నప్పు డాత్మవిభునిన్ వీక్షించి యద్దేవసే
న రసోదారచమత్కృతిం బలికె నానందం బమందంబుగన్. 116

—* కుమారస్వామి లవలీదేవసేనలు విష్ణుపుత్రికలగుట తెల్పుట *—

ఈలలనాలలామ వసియించెడు నెచ్చోట? నామ మెద్ది? యీ
బాలకు తండ్రి యెవ్వఁ డగు? పద్మదళాక్షి వరించులావు నే

ప్రీలకు! వచింపు కర్ణయుగ♦మకరందముగాఁగ నాకుఁ జుక్
బాలశశాంకఫాలుఁ గని ♦ పత్నిఁ షడాస్యుఁడు వేడ్కఁ గూడఁగన్. 117

క॥ మీరిరువు రుపేంద్రునకుం, గారాబుతనూజ లెన్నఁ♦గాఁ బూర్వమునన్
సారమతి నను వరింపఁగ, ధారుణి నలిపితిరి భూరి♦తపముల్ నిష్ఠన్. 118

వ॥ అమ్మహాతపంబునకు మెచ్చి మీయభీష్టంబులు ఘటింప నమృతవల్లివైన నిన్ను నింద్రునందు జనింప నియోగించిన నీ వతనికి పుత్త్రివై మత్పాణిగ్రహణంబు చేసితి; సౌందర్యవల్లి యగు నిదియును నగ్నియందు శరీరంబు విడిచి కాంచీపుర సమీపంబున రమ్యం బగు లవల్యాఖ్యనగంబున జనించి నన్ను వరియించె; నది యెట్లనిన, 119

క॥ ధరకణ్వశాపవశమున, హరి యాపర్వతవనిన్ శి♦వాభిదమునియై
పరమతపంబును సలుపఁగ, హరిణీరూపమున ♦ లక్ష్మి యటు జనుదెంచెన్. 120

వ॥ ఇట్లు చనుదెంచిన యమ్మృగిని మునీంద్రుండు మదనాతురుండై చూడ నప్పు డదియుఁ దద్విలోకనమాత్రంబున గర్భంబు ధరించి లవలీకుంజమధ్యంబున నిక్కాంతను గని చనియె; నది గావున నీసుందరికి లవలీసమాఖ్య జగత్ప్రసిద్ధంబయ్యె.

ఆ॥ కణ్వశాపమునను ♦ గరుడధ్వజుం డల, శబరకులమునందు ♦ జననమొందె
వ్యాధవర్యుఁ డాతఁ ♦ డీలవలిని గాంచి, కూర్మిమీఱ నెత్తి♦కొనుచుఁ బోయి. 122

వ॥ అనపత్యయగు నిజాంగనకొసంగ నదియు వాత్సల్యంబునం బెంచె; యక్కోమలిని దీని విధ్యుక్తంబుగా భిల్లుండు నాకు వివాహంబు జేసిన నిక్కాంతతోడ పరిపూర్ణపు రత్ననగంబునం గొన్నిదినంబులు సుఖగోష్ఠిఁ గ్రీడింపుచుండి మగుడి భవత్సవిధంబు సేరితి ననిన విని దేవసేన ప్రహృష్టాంతరంగ యయ్యె; నంత లవలి దేవసేనం గని భవదనుజను నన్ను రక్షింపు మని చరణంబుల కెఱఁగిన, 123

క॥ ఆదేవసేన లవలిన్, మోదంబునఁ గౌఁగిలించి ♦ ముద్దియ నాకున్
నీదగు స్నేహమ్మునఁ బతి,యాదరణం బినుమడించె ♦ నైతిఁ గృతార్థన్. 124

వ॥ అని పలికి యివ్విధంబున, 125

గీ॥ మగువ లాయిరువు రన్యోన్య♦మైత్రి సెలఁగ, హరతనూభవుసత్కృప♦కర్హలగుచు
విభునియిరుపార్శ్వములయందు♦వెలసి రపుడు, పూవువిల్తునిజిత్రపు♦బొమ్మలనఁగ.

వ॥ మఱియు నవిధంబున మయూరతామ్రచూడంబులు మనోవేగం బగు రథంబును నిజశక్తివిమానంబులును వెలయ సకలవీరులును సేనాధిపులును భూతగణంబులును నిఖిలోపచారంబులఁ గొలువ, గుహుం డవ్విధంబున పత్నీద్వయంబుతోడ సింహాసనంబు నధివసించె. 127

క॥ మీ రడిగిన గుహుచరితం, బారూఢి వచింపఁబడియె ♦ నఖిలము మీకున్
సారమతి మఱియు నడుగుఁడు, వారక నేమైన నడుగ♦వాంఛిత మున్నన్. 128

వ॥ అనుడు, ముని లిట్లనిరి. 129

క॥ పరమాత్ముఁడైన షణ్ముఖు, పరిణయముం జూడవచ్చు ♦ బాంధవతతితో
గరిమ ముచికుందధరణీ,వరుఁ డెవ్వం డతని దెల్పు ♦ వసుమతి సూతా! 130

వ॥ అనిన సూతుండు మునుల కిట్లనియె. 131

చ॥ వినుఁ డొగి సావధానమున ♦ విప్రకులోత్తములార! చెప్పెదన్
మును రజతాద్రిశృంగమున ♦ మోదముతో గిరిజామహేశ్వరుల్
ఘన మగు కేళికావనము ♦ గాంచి విలాస మెసంగ పల్లవిం
చిన యొకబిల్వభూరుహము ♦ చెంగట సొంపుదలిర్ప నున్నచోన్. 132

వ॥ ఆసమయంబున శ్యామవక్త్రం బగు నొక్కవానరంబు వృక్షం బధిరోహించి ఫలపత్రంబులు దునిమి, పరమభక్తి నగ్గిరిజామహేశ్వరులపై రాల్చినఁ బార్వతి శాఖామృగంబును గని కోపంబునఁ దచ్చేష్టలు మహాదేవునకు విన్నవించిన,

క॥ హరుఁడు కనుంగొని దేవిం, బరమం బగు భక్తిసేయు ♦ మన కిది దీనిన్
బరిపాలింపఁగఁ దగు నని, కరుణానిధి కపినిఁ బిలిచెఁ ♦ గౌతుక మొసఁగన్. 134

వ॥ ఇట్లు పిలిచిన కపిశ్రేష్ఠం బరుదెంచి మహేశ్వరుని చరణకమలంబుల కెఱఁగినఁ బార్వతీనాథుండు దానిం గటాక్షించి యిట్లనియె. 135

చ॥ ప్రియ మొనరించి తీ విపుడు ♦ బిల్వదళార్చనచేత నాకు ని
శ్చయముగ నిందువల్ల మహి ♦ సర్వనృపాలకిరీటరత్నసం
చయఘృణిరాజితాంఘ్రి వయి ♦ సన్నుతికెక్కఁగ సార్వభౌమతన్
నయముగఁ గాంచు మెల్లభువ ♦ నంబుల కీర్తి సెలంగ నెంతయున్. 136

వ॥ మఱియు దేహాంతంబున కైలాసంబు నొంది మహాదుర్లభం బగు గాణాపత్యంబు గాంచి పరమామోదంబున నుండు మని పలికిన విని శాఖామృగం బీశ్వరుం బ్రార్థించె నివ్విధంబున, 137

క॥ జననంబు గలిగెనేనియు, తన కజ్ఞానము జనించు ♦ ధర నది లేకుం
డను నీదృశవదనముతోఁ, గనఁబడు నాకార మిమ్ము ♦ కరుణానిధివై. 138

వ॥ అని యిట్లు ప్రార్థించిన శీఘ్రంబుగా వలీముఖంబు మహాదేవు ప్రసాదంబు వడసి హరిశ్చంద్రాన్వయంబున ముచికుందుఁడై జనించె; నారాజన్యవర్యుండు గుహు కల్యాణంబుఁ గనుంగొని, గుహుచరణారవిందంబుల భక్తి బొడమి, సర్వలోకంబులఁ బ్రసిద్ధుం డగుచు, తపోధనుం డగు వసిష్ఠువలన దివ్యంబులైన గుహువ్రతంబులు విని క్రమంబున నన్నియు నాచరించె భూవలయంబున, 139

క॥ అనవుడు మునులు సూతున కనిరి, గుహువ్రతము లెవ్వి ♦ యవి యెవ్వరిచే
త ననుష్ఠితంబు లుర్వర, వినుపింపఁగదయ్య మాకు ♦ విశదముగాగన్. 140

వ॥ అనిన సూతుం డిట్లనియె. 141

—* కుమారవ్రతముల సూతుఁడు శౌనకాదులకుఁ జెప్పుట *—

చ॥ క్షితి మును ధర్మశీలుఁడు భ♦గీరథనాముఁడు రాజవర్యుఁ డ
ప్రతిమబలుండు ఘోరుఁ డను ♦ రాక్షసుచే సమరంబులోఁ బరా
జితుఁడయి దేశముఁ విడిచి ♦ చేర కుటుంబముతో వనస్థలిఁ
దితిజుఁ డతండు గైకొనియె ♦ తేజ మెసంగఁగ వానిరాజ్యముఁ. 142

వ॥ అంత భగీరథుండు వనగతుం డగుచు మునివర్యుం డగు భృగువువలన దివ్యంబు లగు స్కందవ్రతంబులు పరమభక్తి విని భృగువారంబున విధానోక్తంబుగా సంకల్పించి సంవత్సరత్రియంబు తద్వ్రతం బాచరించెఁ; దదనంతరంబ కాలవశం బున ఘోరరాక్షసుండు గుహుశక్తిచే నిహతుఁ డగుటయు, 143

గీ॥ అల భగీరథుఁ డత్యంత♦హర్షమునను, పూర్వమట్లను రాజ్యంబు ♦ బొందె గాన
గుహుని కిష్టతమం బగు ♦ కువలయమున, రమ్యతరమైన శుక్రవా♦రవ్రతంబు.

వ॥ మఱియు నారదుండు కృత్తికయందు నేతద్వ్రతం బాచరించి బుషిశ్రేష్ఠుం డయ్యెఁ; భూసురుం డొకం డేతద్వ్రతంబున సత్రంబు సలిపి మను వగుచు రాజ్యభారంబు దాల్చెఁ; వేఱొకవిప్రుం డీవ్రతంబుఁ జేసి త్రిశంఖుం డను రాజై పృథ్విం బాలించె; వెండియు ద్విజులిరువురు యథాశాస్త్రంబుగా కృత్తిక యందు వ్రతోత్తమం బిది గావించి రాజ్యసుఖం బనుభవించి గుహుప్రసాదం బున దేహాంతంబున ముక్తిం బడసిరి. 145

క॥ మునులార! వినుడు మఱియును, జనులుఁ సలుపంగవలయు ♦ షష్ఠీవ్రతముఁ
మును నిదియుఁజేసి దివిజులు, మునులును సకలేప్సితార్థ♦ములు గాంచి రిలఁ.

వ॥ ఇవ్విధంబున గుహువ్రతమాహాత్మ్యంబు వినుపించిన విని రాజవర్యుం డగు ముచికుందుండు స్కందచరణారవిందంబులయందు మనంబు నిలిపి తదేకనిష్ఠ నుండె. 147

క॥ అంత గుహుం డురుకరుణా,స్వాంతత ప్రత్యక్ష మగుచు ♦ వర మడుగు మహీ
కాంత! యొసంగెద ననవుఁడు, సంతుష్టమనస్కుఁ డగుచు ♦ జనపతి యప్పుడుఁ.

వ॥ పరమదయాళుం డగు నగ్గుహునకు సాష్టాంగదండప్రణామం బాచరించి వివిధ స్తోత్రంబుల నిట్లని ప్రార్థించె. 149

మ॥ నవసంఖ్యాధికలక్షవీరవరులఁ ♦ నాభ్రాతృవర్గంబు దా
భువి జన్మింప వరం బొసంగవలయుఁ ♦ భూరిప్రసాదంబునఁ
వివిధారివ్రజదర్పహారి నగుదుఁ ♦ విఖ్యాతిగా వారిచే
భువనంబుందును, దేవదేవ! కరుణాం♦భోధీ! సుపర్వాగ్రణీ! 150

వ॥ అనిన విని కరుణాంభోనిధియైన కార్తికేయుం డట్లన యంగీకరించి వీరబాహుప్ర ముఖవీరులం గని యిట్లనియె. 151

ఆ॥ మామకాజ్ఞఁ బూని ♦ మహిమీఁద నితనికి, ననుజుఁడై [illegible] ♦ ననుచు గుహుఁడు
వచన మాలకించి ♦ వారలు భయకంపితాంగు లగుచు ♦ పలికి రతనితోడ. 152
చ॥ దనుజమదాపహారబలము ♦ ధారుణి మేము మహాపరాక్రమం
బున జరియించెడి [illegible] ♦ భూరిభుజాబలమెల్ల మానుమా
మనుజశరీర [illegible] మానవనాథుని భ్రాంతివర్తనై
మను టది మేల్మి? నీవ మది ♦ మాకు దరంబె వహింప నీవకా? 153
వ॥ అనిన నవ్వచనంబులు విని గుహుండు కోపోద్దీపితచిత్తుండై వారల కిట్లనియె.
క॥ పాయనిగర్వోన్నతితో, నాయాజ్ఞ నతిక్రమించి ♦ నయమం దగునే?
యీయపరాధమునకుఁ [illegible], [illegible] ♦ ననుజాలు గంటి. 155
వ॥ మగుడి [illegible] దత్తాపహారంబున [illegible] నా సన్నిధంబు
సేయుమ రని పలికి తీవ్రవచనసూత్రంబుల వారును మనుజశరీరంబులొంది దేవా,
మదపరాధంబు క్షమింపు మని పాదంబుల కెఱఁగి యాచించుచున్న [illegible]
మహేంద్రుఁడునుం బోలె నమ్మహీపతి కనుజుఁడై [illegible]ంబున గుహుండు మునిఁ
కుండు ననుగ్రహించి యంతర్ధానుం డయ్యె; నంత, 156
క॥ అనుజన్ముల కావరపఱి, తన సైన్యముఁ బంచిపెట్టి ♦ తగ వేర్వేరన్
ఘనమతి రాజ్యం బేలెను, మనమున గుహుఁ దలచుకొనుచు ♦ మహిమ నదల్పన్.
వ॥ అంత నమ్మహీకాంతుండు స్వర్గలోకంబునకు రాక్షసయోధుల సమరంబునం
జయించి యింద్రునకు మిత్రుండయ్యె. 157
క॥ అనుజులకు పెండ్లి సల్పఁ, గనకాంగుల పెండ్లిసేసి ♦ నరవరుఁ డంతన్
ఘనబలుఁడు వీరబాహుఁడు, ప్రణయంబునఁ బుష్పగంధి ♦ పరిణయమగుమన్.
వ॥ దానియందు కనక గానకసంజ్ఞల నిద్దఱుపుత్త్రులను చిత్రవల్లియను నొకపుత్త్రిం
గనియె; తక్కినవీరులును తమతమభార్యలందు సంతానంబు వడసిరి. 160
గీ॥ చిత్రరథుఁడు ప్రబోధమ్మునైనసి ♦ చెలువెసంగ, చిత్రవల్లివివాహంబుఁ ♦ జేసె వేడ్క
వీరబాహుండు మదికుంద ♦ విభవ కెలిమి, నగ్రజత్వంబు కల్పిత ♦ మంచు నెంచి.
వ॥ అంత నొక్కనాఁడు, 162
క॥ అల దండధరుని కోమలి, చెలు వలరెడి చిత్రవల్లి ♦ చేతిశుకంబున్
బిలికించి తనకుఁ గోరిన, చెలువ యభీష్టంబుఁ దీర్ప ♦ శీఘ్రం బఱుకన్. 163
వ॥ యముండును భటుల నడిచిన వారలు జనుదెంచి యక్కీరంబును బలాత్కారం
బునం గొనిపోయి యమునకిచ్చి కొసంగిన యువ్వృత్తాంతంబు వీరులు విని కోప
విహ్వలు లగుచు సమవర్తితోడ సమరంబు సేసి మగుడి యాశుకంబునుం దెచ్చి
చిత్రవల్లి కిచ్చిన నదియును దాన సంతోషితమానస యయ్యె. 164
అన్యకాలమున క్రమమున, దా నంతర్వత్ని యగుచుఁ ♦ దలఁచెను మది నెం
చినయు [illegible], నైన నసీఫలము [illegible] ♦ నాత్మకనుమున. 165

వ॥ తదపేక్ష నెఱింగి వీరవరు లక్కేరళవిభునికడకు దూత నపుగం బంచిన యతం డవియు వారల కొసంగక నుపేక్షించిన, తదనంతరంబ క్రోధవివ్హాలురై య వ్వీరులంద అప్పు డతిరయంబునం జని కేరళపతిని రణాంగణంబునం జయించి తత్ఫలంబుఁ దెచ్చి చిత్రవల్లి కొసంగి రంత, 166

క॥ నానాదేశస్థితరిపు, భూనాథుల దర్ప మణఁచి ♦ భువి నేలిరి స్వా
ధీనము గాగను వీరులు, మానితవిభవమున నీతి♦మార్గము దనరన్. 167

ఆ॥ మోదమెసఁగ మదిని ♦ ముచికుందనృపకాంత, చిత్రరూపిసదృశ♦చిత్రవల్లి
యగ్నివర్ణసంజ్ఞ ♦ నాత్మజుఁ గనియెను, వివిధవిమతవంశ ♦ విపినదహను. 168

వ॥ ఆసమయంబున మహాబలుం డగు బలాసురుండు గర్వోద్యుక్తుం డగుచు స్వర్గ పురందరు నిరోధించి దుర్బలుం డగు నిందునిం జయింప నద్దివిజవరుండు దాన వునితో సమరంబున కోడి ముచికుందుని సహాయంబుగాఁ బిలువ దూతలం బని చిన నమ్మహావిభుండు సనుదెంచి, 169

క॥ దురమున బలసైన్యంబును, బరిమార్చి భుజప్రతాప♦పటిమ జెలంగన్
ధరపతి కిట్లోడి బలుం, డురుతరగర్వంబు మాని ♦ యొక్కెడ నిలిచెన్. 170

వ॥ సురేంద్రుం డప్పుడు వజ్రాయుధంబున వానిం బొరిగొనియె; నదిమొదలు పురందరుండు బలారి యనఁ బ్రసిద్ధి వడసె. 171

క॥ సురపతి ముచికుందమహీ,వరుని సహాయమున నిట్లు ♦ బలదనుజు సమి
ద్ధరణిం గూలిచి శీఘ్రము, పరమానందముగ నాత్మ♦భవనము సేరెన్. 172

—* శ్రీమహావిష్ణ్వింద్రాదిదేవతలు శివపూజ యొనర్చిన విధము *—

క॥ సురపతి నరపతు లంతన్, సురుచిరశుద్ధోదకముల ♦ శుచితము లగుచుం
బురహరుపూజాగేహము, బరగఁ బ్రవేశించి రాత్మ♦భక్తి దలిర్పన్. 173

మ॥ అవనీపాలుఁ డొగిన్ సుఖాసనమునం ♦ దాసీనుఁడై చెంత వా
సవుఁడున్ బూజయొనర్చుచో నగసుతా♦షడ్వక్త్రయుక్తున్ శివున్
భవు మందస్మితచారువక్త్రు నభవున్ ♦ భర్గున్ మహేశున్ మహో
త్సవమొప్పం గని సంస్తుతించె పరమ♦ధ్యానైకపారీణుఁడై. 174

వ॥ అంత భగవంతుం డగు పరమేశ్వరుండు పురందరుం డెఱుంగకుండ ముచికుందు నకుఁ బ్రసన్నుండై పూర్వం బేను హరిచేత నారాధింపఁ బడితి; నిపు డింద్రుని చేతఁ బూజితుండ నగుదు మద్భక్తులలో నీవుఁ గృతార్థుండ వగుటం జేసి నన్నుఁ బూజింపు మని రహస్యంబు సెప్పిన విని భూపాలుండు సంతోషంబున నితరవ్యా పారరహితుండై యీశ్వరపూజనంబు విలోకింపుచుండె; నయ్యెడ, 175

గీ॥ అమరనాథుఁడు పూజాస♦మాప్తిఁ జేసి, జనవిభునితోడ భోజన♦శాల కరిగి
కామధేనువుఁ జింతింప ♦ గరిమనదియు, నభిమతార్థంబులొనగూర్చె ♦ నవనిపతికి.

వ॥ అప్పు డాభూవిభుని కామధేనుసముద్భవంబులైన భక్ష్యభోజ్యాదుల సంతుష్టిం జేసి దివ్యమాల్యాంబరాభరణంబు లొసంగి పురందరుండు మఱియు నభీష్టంబు లడుగు మనిన మహీపాలుండు సంతోషంబున సురేంద్రున కిట్లనియె. 177

క॥ సురనాయక! నీచేతను, నిరతముఁ బూజింపఁ బడిన ♦ నిరుపమవరు నీ శ్వరు సాంబుకృప నొసంగుము, బరగఁ బూజింతు నేను ♦ భక్తిదలిర్పన్. 178

వ॥ అనిన ముచికుందుని వచనంబులు విని పురందరుండు మహావిచారమనస్కుండై యిట్లనియె. 179

క॥ ఈ యిందుధరుండు భూప మ,దీయుండు గాఁ డబ్ధిశాయి ♦ ధీరత నితనిన్ బాయక నారాధించు త,దీయార్చనకారణంబు ♦ దెలిపెద వినుమా. 180

క॥ నిరపత్యుం డగుచు బూర్వము, హరిశంకరు సంస్మరించి ♦ యంచితభక్తిం బరగి తపం బొనరించిన, పరమేశుండు మ్రోల నిలిచెఁ ♦ బ్రత్యక్షముగాన్. 181

వ॥ అప్పుడు మాధవుండు మహాదేవునకుం బ్రణమిల్లి, దేవా! నీచేత యుత్తమపదంబుఁ బొందితి; ననంతసంఖ్యాకం బగు నాయువుం బడసితి; భవత్కటాక్షంబునఁ గొఱంత యిసుమంతయు లేదు; నా కిప్పుడు పుత్త్రుండు గావలయు; నిరపత్యత్వంబు మనస్సంతాపకరంబైనది యని యత్యంతంబు హరి పరమేశ్వరుం బ్రార్థించె; నప్పుడు, 182

క॥ పురహరుఁడు గృపాదృష్టిని, మురవైరికిఁ బుత్త్రి నొసంగె ♦ మోదం బలరన్ గిరితనయ సర్వ మదియును, బరికించి నితాంతకోప♦భావముతోడన్. 183

ఆ॥ నను భజింపఁ డాత్మ♦నారాయణుఁ డితండు, నిన్నుఁ బూజ సేసె ♦ నిష్ఠమీఱఁ దత్ఫలంబు నశేడు ♦ తగ బొందకుండునె, యధిప! జూడు మ♦స్మదాజ్ఞ నిపుడు.

క॥ తనయుండు గలిగి చను నీ,తనికిన్ నీసేత్రివహ్ని♦దగ్ధుం డగుచున్ వినుఁ వంచకుండు హరి యను,దినమును మాయావియగుచు♦ దిరుగును జగతిన్.

వ॥ పరబ్రహ్మం బగు నీముందఱ తాను పరబ్రహ్మ నటంచు నఖిలాత్మలను మోహింపఁ జేయుచు దుర్మార్గంబునఁ ద్రోయునది గావున, నితనిముఖంబు వీక్షింప యుక్తంబు గా దని పలికి పార్వతి జగత్పతి యగు శంభునితోడ నంతర్ధానంబు నొందె; తదనంతరంబ, 186

క॥ హరి బహుదుఃఖాకులుఁడై, గిరిజామద్భక్తిసహితు ♦ గిరిశు మహేశున్ గర మక్కిఁ బ్రతిష్ఠంపుచు, చిరకాలము బూజసేసెఁ ♦ జెన్నొసఁగంగన్. 187

వ॥ ఇట్లు భక్తిం బూజించిన యంబికాషణ్ముఖులతోడఁ బరమేశ్వరుండు హరికి బ్రత్యక్షమయ్యె; నయ్యెడ, 188

సాంబున్ గుమారసహితుఁ గృ,పాంబునిధిన్ శంభుఁ బొగడె♦ హరి మదినిబ్రమోదంబున నపుడు మహేశుం, డంబుజదళనయనముఖము ♦ నవలోకించెన్. 189

వ॥ అప్పు డయ్యంగితం బెఱింగి, హరి పార్వతికిఁ బ్రణమిల్లి, యంబా! యజ్ఞానంబున నిను నర్చింపక, కేవలం బామహేశ్వరు నర్చించితి; నీ యపరాధంబు సహింప వలయు; బహుకాలంబు పుత్రార్థినై తపం బొనరించితి; పుత్రదహనంబు గాకుండ రక్షింపు మని యిట్లధోక్షజుండు మహేశ్వరిం బ్రార్థించె; నంత, 190

ఆ॥ శంభురాణి సుప్రసన్నత దనరంగ, హరికి ననియె చక్రి! యార్తి యేల
దగ్ధుఁడైన నీదు తనయుండు జీవించు, మగుడి యీశువలన మామకాజ్ఞ. 191

వ॥ అని పలికి యీశ్వరి యీశ్వరుతోడ నంతర్ధానం బయ్యె; నంత, 192

క॥ సంతోషంబున లక్ష్మీకాంతుఁడు హృదయమున సుతుని కాముని గనియెన్
గంతుఁడు నంతట హరిచే, సంతతముఁ బ్రవృద్ధుఁ డగుచు జగతీస్థలిలోన్. 193

క॥ సురకార్యార్థముగా జని, పురహరుచే దగ్ధుఁడయ్యె బునరుద్భూతిం
బరగెను శీఘ్రం బాతఁడు, కరుణానిధియైన మేరు కార్ముకువలనన్. 194

వ॥ అదిగావున నయ్యుమామహేశ్వరుం బూజించి వరంబు వడసి యురంబున నిమ్మ హాదేవు నిడుకొని యిందిరారమణుండు క్షీరార్ణవంబున శేషశాయియై యోగ నిద్రనుం బొందిన 195

క॥ ఆమాధవువక్షస్స్థలి, సోమాస్కందుండు శంభుఁ డురునిశ్వాస
స్తోమాందోళితుఁ డయ్యెన్, వేమరు పవనాహతద్రువిధమున మిగులన్. 196

వ॥ ఇట్లు వైకుంఠుండు వక్షంబున గిరిజావల్లభు నిడుకొని నిద్రాగతుం డగు; నయ్య వసరంబున. 197

క॥ బాలాకాఖ్యుఁడు దైత్యుం, డాలంబున కరుగుదెంచె నాతనివలనన్
చాలభయంపడి యేనుం, బాలకడలి పవ్వళించు పద్మదళాక్షున్. 198

గీ॥ చేరి దానవవృత్తంబు చెప్ప నపుడు, మురహరుఁడు లేచిననుగని పరమకరుణ
భయమువలదని మధురోక్తిబలికియొసఁగె, వక్షముననుండుపార్వతీవరునినాకు.

వ॥ ఇట్లొసంగి యంత మాధవుండు దాను భూలోకంబునఁ బుండరీకపురంబునుం జేరి యందు చిన్మయుండగు సదాశివుంగని యానందాశ్రుకణపూరిత నయనార విందుండగుచు తదేకనిష్ఠ మాసచతుష్టయంబు యోగంబుననుండి, సముద్ధితుండై యద్భుతంబగు నీశ్వరానుగ్రహంబు వడసి యచ్చట వెడలి సమరంబున ఘోరుం డగు నబ్బాలకాఖ్యమహాసురునిం బరిమార్చి, క్షీరార్ణవంబునకు మరల చను దెంచి, నన్ను మదీయపురంబున కనిచి, పూర్వంబట్ల శేషతల్పంబున శయనించి సుఖంబున నుండె నంత; 200

ఉ॥ ఏను పురంబుజేరి పరమేశు త్రిలోచను నంబికామహా
సేనులతో తదాది దృఢచిత్తుఁడ పూజయొనర్తు భక్తినో
మానవనాథ! నే నిపుడు మాధవు నాజ్ఞను గాక నిమ్మహే
శాను కపర్ది శంకరు నొసంగఁగ శక్తుఁడగా నొకింతయున్. 201

—* ముచికుందమహారాజు శివలింగప్రతిష్ఠ చేసి ముక్తుఁడగుట *—

గీ॥ అమితతేజస్కునాదిత్యు♦నాత్మఁ దలఁచి, యా ప్రగోపనిపోమ్ము నెమ్మనంగఁజ♦నీవు నఖిల
నమరవల్లభునకుఁ బు♦నాలకించి, చని యె ముచికుందు నమ్ముకుందు ♦ నక్షణంబ.

వ॥ అట్లు చని పురందర ప్రతినిధులగు సకలసురలు వచ్చి నోదింపుచేత నమస్కరించి
మఱియు నమస్కారము సలిపి వనుపఁ జేసి, 203

క॥ హరి యాజ్ఞ వడసి వచ్చితి, సురనాథుని యొసఁగుమింక ♦ సోమునకుఁ భూర్
గరుణామతి నా కిప్పుడు, సురరాజ విచారమాన♦ సుందర లింగంబులన్. 204

వ॥ విశ్వకర్మ నిర్మితంబులైన సోమాస్కంద విగ్రహంబు లందుకొమ్మని ఇంద్రుఁడు
శ్రీముచుకుందునకొసంగిన యదియును భూపాలుండు చూచి సకలకల్పితంబు
లని యిందు మేకదంబు చేకొని పూర్వవిగ్రహంబు నాకొసంగవలయు నని మఱి
సురేంద్రు నడిగిన. 205

ఉ॥ అంత సురేంద్రుఁ డిచ్చె నిజ ♦ నాన్యకమాకు కతంబు దాన స
త్యంతము మోదమందె దివ♦ మాయురమున్ వెస జేరి పార్వతీ
కాంతుఁ బ్రతిష్ఠఁ జేసె కుతు♦కంబున శాస్త్రవిధాన మొప్పఁగా
సంతతము న్మహోత్సవ మొ♦సంగె సపర్య లొనర్చె భక్తితోన్. 206

వ॥ మఱియు నితరవిగ్రహంబుల తత్సమానపురంబులం బ్రతిష్ఠించి ధరణీంద్రుండు
పూజించె నంత; 207

మ॥ సురలోకేంద్రుఁడు స్వాత్మపూజితు మహా♦శున్ బాయుదోషంబునన్
ధరనుండాలతఁ బొంది యంత నవేందున్ ♦ తజ్జన్మమున్ మాని, భా
సురలీలన్ గమలాలయంబున నుమే♦శుం గాంచి తద్దివ్యవా
ద్యరవంబున్ విని స్వర్గముం బడసె నా♦తాఘువ్రజుండై కడున్. 208

వ॥ అంత ముచికుందమహీవల్లభుండు మహేశ్వరునకుఁ బ్రాకారమంటపాట్టాలక
గోపురాదు లనేకంబులు నిర్మించి, నిరంతరపూజోత్సవంబు సల్పుచు నిష్కంట
కంబుగ రాజ్యభారధౌరేయుండై యంత యానృపాలుం డాత్మజుం డగు నగ్ని
వర్ణునకు పట్టంబు గట్టి దేహాంతంబునఁ గైలాసంబుఁ జేరె; వీరబాహుప్రముఖు
లును స్వాత్మజుల నగ్నివర్ణునికటంబున నిలిపి మహాతపంబుఁ జేసి మానుష
దేహంబులు విడిచి నిజరూపంబులతోడ స్కందశైలంబున కరిగి స్కందునకుఁ
బ్రణమిల్లి తదనుగ్రహంబున సంతోషభరితులై యుండి రని సూతుండు శౌన
కాదిమహామునులకుం జెప్పిన, 209

విలసచ్చారద చంద్రికాధవళ దో♦ర్దివ్యభ్రాజభూభృచ్ఛరా
చలలాలాంబక కుండలీశ్వర విభూ♦షా భాసమానాంగ ని
ఖిలలోకైకస్తుత్య సర్వజగదా♦ధారా, చిదాత్మా, శివా
నాలిక్షిల నిలింపకోటి దయా♦పాతోనిధీ, శంకరా! 210

క॥ భైరకురీలింగ ధరి,శ్రీరమణతనూజసేవ్య♦దివ్యాంఘ్రియుగా !
పారావారనిషంగ ! యు,దారదయాపాంగ ! ♦ మదనదర్పవిభంగా !

పుష్పమాలికాబంధము.

మహాస్రగ్ధర॥ సారాచారాసురాధ్యా♦స్మరహరగరళా♦స్వాదమోదప్రదశ్రీ
ప్రోరుస్ఫారుద్రరుచ్య♦భ్యుదయదవదనా♦యోగభోగప్రగల్భా
ఘోరాకారాసురారీ♦ట్కులవిలయలస♦త్కోపరూపప్రసన్నా!
ధారాస్వైరస్ఫురత్స్వా♦దరచిరతరసం♦త్రాతభూతప్రశస్తా!

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పిత హృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
వెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున దేవ
కాండంబునందుఁ ద్వితీయాశ్వాసము
సర్వంబును సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శివరహస్యఖండము.

ఆంధ్రమహాశయులారా !

ఈ శివరహస్యఖండము [illegible] తాళపత్రములనుండి [illegible] సర్వస్వము. శ్రీ [illegible] పురాణాది [illegible] గ్రంథములను, సంఘము [illegible] వీరమహేశ్వర యుక్త [illegible] లకు [illegible] జన్మించు [illegible] చేసి యుక్తియుక్తముగా [illegible] తెలియఁజేయుచున్నారు.

చరిత్రయేమనఁగా — శ్రీ శివమహాత్మజననము, [illegible], రాయబారము, [illegible] వివాహము, కరబ్రహ్మ [illegible]. శ్రీ [illegible] భక్తవిజయము, [illegible], శ్రీ మహేశ్వర [illegible] మహాపాశుపతుల చరిత్రలు, స్థలపురాణములు [illegible] సర్వస్వము. [illegible], నవరసములు, నీతివాక్యములు, [illegible] సర్వస్వము.

ఈగ్రంథము [illegible] గొన్ని [illegible] శ్రీ [illegible] వే [illegible] మహాకవివరేణ్యులచే [illegible] యుక్తముగా [illegible] నాంధ్రీకరింపఁబడిన గ్రంథము. ఈ సద్గ్రంథము పూర్వ [illegible] లకు [illegible] ఇంపఁబడియు జలగోళము [illegible] గొన్ని కారణములచే బ్రకాశింపదయ్యె.

కావున నో యాంధ్రమహాశయులారా !

ఆంధ్రభాషా [illegible] యాంధ్రమహాకవులచే నాంధ్రీకరింపఁబడిన యాంధ్ర గ్రంథముల నన్నింటిని [illegible] యాంధ్రమాత సేవించి యాంధ్రభారతి ప్రసాదమున [illegible] సుఖముల ననుభవింతురుగాక !

తాళపత్రములందు [illegible] యీ సద్గ్రంథములు [illegible] కొన్ని యక్షరములచోట్ల [illegible], పూర్వమహాత్ముల కష్టము లడుగంటుచుండ మనము చూచుచుండుటకు [illegible] యింతగా బాధించుచున్నాము.

ద్వితీయ సంపుటము (చిత్రపటములతో)	రు	2-0-0
క్యాలికో బైండు		2-8-0
,, గిల్టు		3-0-0

తక్కిన మూఁడు సంపుటములు, సంస్కృతమూలములు నచ్చగుచున్నవి.

కావలయువారు:—

నిగమాగమవిశారద నందిగొండ వీరమల్లికార్జునారాధ్యులు అయ్యవారు,
తాలూకా నందిగామ - కృష్ణాజిల్లా. అని వ్రాయవలెను.

లవలీకుమారవిలాస్.

శా॥ ఏలే సిగ్గు కురంగలోచన! పరా♦కేలే సరోజాననా!
యేలే నిర్దయబుద్ధి నాపయి చ♦లం బేలే కటాక్షింపవే
యేలాతాలరసాలసాలవనిలో ♦ నె ఱ్ఱోర్తు నీమన్మథ
జ్వాలాపాలికి సన్న గాలికిని కూ♦జన్మత్తభృంగాళికిన్. —దేవకాండము. అ 1.

నవరసభరితమగు నీగ్రంథము నుద్ధరింప యత్నింపఁగలరు. ఇది శృంగారసభరితము.



కాశీపట్టణము.

శ్లో॥ కాశ్యాం భైరవదండపాణిగణరాట్స్కందం గాన్నపూర్ణాన్వితః
కాశీవాసజనావనైకనిపుణః కైవల్యముక్తిప్రదః
యః సాక్షీకరోతి లోక మఖిలం కైలాసనాథ స్స్వయం
స శ్రీవిశ్వపతి స్సదా ఉమయయా మాం పాతు కాశీశ్వరః.

—కాశీఖండము.

ఇట్టి పుణ్యక్షేత్రములమహిమల బోధించు కథలెన్నియో గల్గియుండి తాళపత్రముల జీర్ణించుచున్న యీ శివరహస్యఖండము నుద్ధరింప సహాయులు కాఁగలరు.

వలయువారు—

విశ్వమాగమునిగొండ, మునిగొండ వీరమల్లికార్జునారాధ్యులు అయ్యవారు,
తాలూకా నందిగామ, కృష్ణాజిల్లా
అని వ్రాయవలెను.

శైవప్రచారిణీ గ్రంథమాల.

సంపాదకులు.

కొడిమెల రాజలింగారాధ్యులు.

శ్రీస్కాంద మహాపురాణంబు నందు

దక్ష కాండము.

ఇది

బ్ర॥ శ్రీ॥ చాగంటి భాస్కరలింగారాధ్యులవారిచే పరిష్కరింపబడి

బ్ర॥ శ్రీ॥ కొడిమెల రాజలింగారాధ్యుల వారిచే

స్వకీయ శైవప్రచారిణీ ముద్రాక్షరశాల యందు

ముద్రింపబడియె.

వరంగల్.

కాపీలు. ౧౦౦

1933

వెల. రు 1—4—0

విషయసూచిక.

1 బ్రహ్మశివుడే జగత్కర్తయని వచించుట. ౧

2 దక్షుడీశ్వరుని గూర్చి తపంబుచేసి వరముఁలబడయుట. ౪

3 బ్రహ్మతనకుమారునికి బురంబు గట్టించుట.

4 దక్షునియాజ్ఞచేనతనిపుత్త్రిలుతపంబు జేయుట. ౬

5 నారదోపదేశంబున దక్షతనూజు డీశ్వరుని గూర్చి తపంబు జేసి
మోక్షంబు నొందుట. ౭

6 దక్షుడుకుమార్తెల యిరువది మువ్వురంగని భృగువు మున్నగు
ఋషులకిచ్చి వివాహము చేయుట. ౮

7 దక్షుడు మరియు యిరువది యేడుగురు కన్యలఁగని చంద్రునికిచ్చి
వివాహము చేయుట.

8 చంద్రశాపము

9 శివదూషణచేయు దక్షుడు పులహుని వచనంబులు విని కోపంబు
బోగొట్టుకొనుట. ౧౦

10 గౌరీదేవి జననము.

11 గౌరీదేవితపంబు జేయనరుగుట. ౧౪

12 ఈశ్వరుడు గౌరితపముపరీక్షించుటకై విప్రవేషంబునయరుదెంచుట. ౧౫

13 దక్షుడు గౌరినీశ్వరుకిచ్చి వివాహముచేయుట. ౧౬

14 వివాహమధ్య మందతత్థానుడైన యీశ్వరుని దక్షుడు నిందించుట. ౧౮

15 ఈశ్వరుడుగౌరిని కైలాసంబునకు గొనిపోవుట. ౧౯

16 దక్షుడీశ్వరుని పై గోపించుట. ౨౦

17 దక్షుడు పుత్త్రికను నల్లునిజూడనేగుట. ౨౧

18 బ్రహ్మశంకరాజ్ఞచే యజ్ఞంబు చేయుట. ౨౨

19 నందీశ్వరుడు దక్షునిశపించుట. ౨౩

20 దక్షుడు రుద్రరహితముగా యజ్ఞముసేయ బ్రారంభించుట. ౨౪

21 ఆశ్వాసాంతము. ౨౬

22 దక్షుకు రుద్రుని బిలువ కుండుటకు గారణంబు వచించుట.
23 దధీచి శివోత్కర్షను గూర్చి దక్షునితో వచించుట. ౩౦
24 శూలాదుల ధరించు నీశ్వరునకు పరబ్రహ్మం బెట్లగునని దక్షుడు
దధీచిని ప్రశ్నించుట ౩౫
25 దేవతా ప్రార్థితుడై యీశ్వరుడు మునులకు వ్యామోహము
గలుగ జేయుట. ౩౬
26 ఈశ్వ రాజ్ఞచే విష్ణువు మోహినీ రూపంబున మునీశ్వరుల
మోహింప జేయుట. ౩౭
27 ఈశ్వరుడు మునిపత్నుల భిక్షుకరూపమున మోహింప జేయుట. ౩౯
28 మునులు తమతమ హోమములచే వ్యాఘ్రాదుల సృజించి
యీశ్వరునిపై బ్రయోగించుట. ౪౧
29 ఈశ్వరుడు శార్దూలచర్మాదుల ధరించుట. ౪౨
30 మునులు వ్యర్థులై శివుని స్తుతియించుట. ౪౩
31 ఈశ్వరుడు గజచర్మమును ధరించుటకు గారణంబు దధీచి
దక్షునకు జెప్పుట. ౪౪
32 యీశ్వరుడు వరాహదంష్ట్రధరించుటకు గారణంబును దధీచి దక్షునకు జెప్పుట.
33 ఈశ్వరుడు కూర్మము యొక్క వెన్నముకను ధరించుటకు గారణము. ౪౬
34 ఈశ్వరుడు హాలాహలము భక్షించుటకు గారణము.
35 యీశ్వరుని వికటాటనకు కారణమున్ను. ౫౨
36 ఆశ్వాసాంతము. ౫౬

37 ఈశ్వరుడు వృషభవాహన మెక్కుటకు కారణము ౫౭
38 ఈశ్వరుడు శ్మశానభసితాస్థి భూషలు ధరించుటకు కారణము ౫౮
39 జలంధరోపాఖ్యానము. ౬౦
40 జలంధరుడు వివాహము చేసుకొనుట. ౬౧
41 జలంధరుడు చక్రముచే చచ్చుట. ౬౨
42 కేశవుడు మోహంబున బృందసన్నిధి కేగుట. ౬౩
43 జలంధరుని కళేబరంబున హరి ప్రవేశించుట ౬౪
44 బృందాదేవి కేశవునకు శాపం బిచ్చుట. ౬౫
45 బృంద వహ్ని ప్రవేశించుట. ౬౫
46 మధుసూదనునకు బృందమోహము బాపుటకై గౌరీదేవి తులసిని సృష్టించి బ్రహ్మకిడుట. ౬౫
47 పరమేశ్వరుడు శిరంబున గంగాదేవిని పార్శ్వమున గౌరిని ధరించుటకు కారణము ౬౬
48 పరమేశ్వరుడు పుత్రవంతుడగుటకు కారణము ౬౮
49 గజముఖాసురున కీశ్వరుండు వరంబులొసగుట. ౭౧
50 విఘ్నేశ్వరుని జననము. ౭౨
51 పార్వతీపరమేశ్వరులు జూదమాడుట. ౭౪
52 గిరిజ హరికి శాపంబొసగుట. ౭౫
53 గజముఖుడు గజాసురుపై దండెత్తుట. ౭౬
54 గజముఖాసురుండు గజముఖునితో దలపడుట. ౭౭
55 గణేశ్వరుండు దానవపురంబు పెకల్చుట. ౭౮
56 మూషకాకారుండైన దనుజుని గజముఖుని గజముఖుడు వాహనముగా జేసుకొనుట. ౭౯
57 గజాననుదర్శనంబున హరి శాపవిముక్తి జెందుట.
58 దధీచి దక్షు శపించుట. ౮౧
59 ఆశ్వాసాంతము. ౮౨

60 దక్షునకు సమస్తదేవములు బోధసూచుట. ౮౩
61 దక్షుడు యజ్ఞము చేయుచున్న సంగతిశివుల హాశనుడిశ్వాగన కేరించుట. ౮౪
62 శివాజ్ఞచే నారదమహర్ష్యంబున కేగుట. ౮౫
63 దక్షుడు శివుని నిందించుట. ౮౬
64 నారదుండుని శపించి కైలాసమున కేగుట. ౮౯
65 భద్రకాళీజననం ౯౧
66 వీరభద్రుడు బ్రహ్మాదిదేవతల శిక్షించుట. ౯౪
67 వీరభద్రుడు సవనదక్షుని దునుమాడుట ౯౫
68 వీరభద్రుండు వేదవల్లిని విదళిత కర్ణను జేయుట ౯౬
69 వీరభద్రునిచే నారాయణుండు మూర్ఛిల్లుట. ౯౭
70 విష్ణుప్రేరితమగు చక్రమును వీరభద్రుడు మ్రింగుట. ౯౯
71 కమలాక్షుడు వీరభద్రుని స్తుతించుట. ౧౦౦
72 శాంకరీ సహితుండై శంకరుడు ప్రత్యక్షము. ౧౦౧
73 వీరభద్రుడు దివ్యజల బ్రతికించుట. ౧౦౨
74 వీరభద్రుడు దక్షుని బ్రతికించుట. ౧౦౩
75 జ్యోతిర్లింగ ప్రాదుర్భావము ౧౦౪
76 దక్షుడు కాశీనగరమున దక్షేశ్వరలింగము బ్రతిష్ఠించుట. ౧౦౯
77 బ్రహ్మాండ ప్రమాణము ౧౧౦
78 ఆశ్వాసాంతం ౧౧౯

సంపూర్తి.

శ్రీ దక్షిణామూర్తయే నమః.

శ్రీ స్కాందమహాపురాణము.

దక్షకాండము - ప్రథమాశ్వాసము.

ౖరకురీలింగమ
హీంజలశాసన తనూభ వేష్టార్థదమా
డాబాలసుధాకరగా
రీబిసరుహదృగ్వృతాంగ శ్రీశివలింగా!. ౧

వ. అవధరింపుము సూతునకు శౌనకాది మహామునులిట్లనిరి. ౨

క. గురుఁడిందప్రజనకుఁడఖా, ధ్వరముగ దెలిపెనని మున్ను వచియించితి వి
స్తరముగ నాకది దెలుపవె, కరుణ నిపుడు సూత! దళిత కలుషవ్రాతా. 3

వ. అనిన మునుల వచనంబులు విని సూతుండు పరమకుతూహల సమేతుండ
గుచు బ్రహ్మవేత్తలగు నా బ్రాహ్మణోత్తములకో నిట్లను; మునీంద్రులారా!
వినుండు సత్యలోకంబున నఖిలమునిగణ పరివృతుండై పుణ్యోదకంబు ప
రివేష్టింపఁ జతుర్ముఖుండున్న సమయంబున నతని ప్రథమ పుత్త్రుండు జ
గత్ప్రభుండైన జనకునకుం బ్రణమిల్లి కృతాంజలియగుచు నిట్లనియె. ౪

తే. సకలవేదార్థకోవిద! జనక! నీకుఁ, దెలియవచ్చునసుస్తంబు తేటపడఁగ
మూడుమూర్తులలోపల ముఖ్యుఁడెవ్వఁ, డఖిలకర్తయునగు నెవ్వఁ డభినుతింప.

—* బ్రహ్మ శివుఁడే జగత్కర్తయని వచించుట. *—

వ. మఱియుఁ బరిపూర్ణుండును బరంజ్యోతియు సర్వవ్యాపియు సనాతనుండును స
ర్వజగత్కర్తయగు సకల జగత్పాలకుండును సంహారకుండు సర్వసాక్షియు
నెవ్వండతనిం దెలుపుమనినఁ దనయునివచనంబులువిని విరించి హృదయ క
మలంబున సదాశివునిం దలంచి యానందాశ్రుబిందు సందోహంబులు నయ
నారవిందంబులఁ జింద హర్షగద్గదవచనంబుల నిట్లనియె.

సీ. మూర్తిత్రయస్వరూపమున ♦ నాగమంబుల యందు, నుపతరమోహంబు ♦ నొందఁజేసి
యాత్మస్వరూపమలరంగ ♦ ననోన్యమ్ము గమాకుఁ, గలహంబుగల్పించి ♦ గగనమునఁ
బావకజ్వాలికా ♦ పటలాంతరస్థుఁడై, యెవ్వాఁడు గనుపట్టె ♦ నెనుటనతఁడు
సకలజగత్కర్త ♦ సర్వేశుఁడాదేవుఁ, డొక్కఁడై వెలయుమా ♦ కెవ్వరనుచు
తే. నప్పుడావేదములు డిల్లినై ♦ నళినజనకుఁ, స్వర్గరతాధికర్తలై ♦ జగధిపతులు
లగు మురారిదుర్లోకసం ♦ హారకుండు, శంభుఁడేకోతిమారునీ ♦ శ్వరుఁడు చెప్పమ.

వ. అనిపవం దనువలనకజుండిట్లనియె. ౮

కం. వినుమప్పరమేశుఁడు నను, వనరుహనాభుల సృజించి ♦ వరుసనమాకుల్
బనులేర్పరించి మమ్ముల్, జనగోనివేరకుఁడునగుచు ♦ భాగవతుండై. ౯

సీ. మఱియు వెరాహితులకా ♦ మమునిగ్రహింపుచుఁ, బాలించుచునెందు ♦ పరమకృపను
నట్లయ్యుమావలె ♦ నతఁడుండు నెక్కుడై, యఖిలవిద్యలుమాకు ♦ నతఁడు నేర్పఁ
బుట్టినతావితో ♦ వ్వవఘుంటయందు నా, జములీలఁదిలలందుఁ ♦ దైలమట్లు
పావకునందుఁ ♦ బ్రభఁబోలె విశ్వంబు, నంతెల్ల శంకరుఁ ♦ డధివసించు
తే. నట్టిమహిమనుహిమాద్రి ♦ నమ్మహేశుఁ, డనుదినము మాకునధిపతి ♦ యగుచు నట్టి
కర్తయునతండయునవ్రుడు ♦ కమలగర్భ, పలుకులాలించి నక్షుఁడు ♦ పలికె నపుడు.

మ. ప్రతిభించుఁజకలంబుబ్రహ్మమనిశ ♦ శ్వతత్కల్పికంబ్రహ్మయం
చును వేదంబుప్రసిద్ధిగా మఱి యుమే ♦ శు స్వంభుబ్రహ్మంబటం
చునితాంతాదరమొప్ప నెట్లు నవిము ♦ మర్గజోద్భవుఁడా వెల్ప వే
యుపవర్గస్తుభక్తుంభవత్ప్రసుతుతో ♦ నానందమింపొందఁగన్. ౧౧

వ. ప్రతాప! వినుము సకలంబు బ్రహ్మంబని శ్రుతివచించుటది యౌపచారకంబు. లోకంబున బ్రహ్మంబునకు జగత్తాదాత్మ్యంబు యెట్లుపలుకుదురు, నట్లననిగమాంతంబు సకలజగంబునకు బ్రహ్మత్వంబు నుడువు; నీశ్వరుండు సర్వవ్యాపకుండగుటం జేసి సకలంబునకు బ్రహ్మతాదాత్మ్యంబు వేదంబు ప్రతిపాదించు; విశ్వాధికుండు నుమాపతియు వ్యక్త్యంజయుండు మహాదేవుండునగు నప్పరబ్రహ్మంబునందె యోగేంద్ర నామ్నాయంబులు భయపడుచుండు; నప్పరమేశ్వరుండు సకలజీవులకంతర్యామియు నద్వయుండు నిఖిలజగత్కర్తయునగు

నమ్మహేశ్వరుకంటె నన్యుండు లేఁడు. నిర్గుణుండయ్యు నీశ్వరుండనేకగుణసం
పన్నుండు రూపియయ్యు బహురూపియు సర్వవ్యాపియు పరాత్పరుండును
త్రిపదార్థస్వరూపియు సకలకళ్యాణకారకుండును బరతత్త్వంబు పరంజ్యో
తియు తత్త్వాతీతుండు నగు; నతండు మున్ను మోహితులమైన బ్రహ్మవిష్ణు
వుల మమ్ము రక్షించినది జగంబెఱుంగుటకుంగాదె మాయిరువురకీకసంబు
లలంకారంబుగా ధరించు నెప్పుడు. ౧౨

తే. చర్మపట్లను గగనంబు ♦ జగతి నెవ్వ, రేని గప్పంగ నేర్తుర ♦ మేన, వారు
హరపదాంభోరుహధ్యాన ♦ మాత్మలోనఁ, జేయకను ముక్తి గాంతురే ♦ సిద్ధముదియు. ౧౩

సీ. అమ్మహాదేవుని ♦ యద్భుతచరితంబు, నభినుతింపఁగ నాకు ♦ నలవియగునె
యబ్జనాభుని నన్ను ♦ నాగమంబులు పల్కు, టవి యౌపచారిక ♦ మింతె కాని
పరమేశుఁ బల్కుటె ♦ పరమార్థమన్నఁగ, నామ్నాయ మొకభాగ ♦ మచ్యుతాది
దైవతగణముల ♦ తాపసులను కర్మ, మును బ్రతిపాలించు ♦ ఘనతరముగ

తే. భాగమొకటి ప్రశంసించు ♦ భవ్రనిఃబ్రీతి, గాఁటియు నీశ్వరబుద్ధిచే ♦ మమ్ముఁ బొగడు
నఖిలవేదంబులు నియు స ♦ త్యంబు శివున, కంటె నధికుఁడౌ దేవుఁడు ♦ కలఁడె పుత్ర.

తే. పుడమి నెవ్వాఁడు మోహాంధ ♦ బుద్ధిచేత, మమ్ముఁ బరమేశుతోడ స ♦ మానులనుచుఁ
బలికె నేనియు నమ్మహా ♦ పాపియైన, నరుఁడు గూలును గడు ఘోర ♦ నరకమందు.

క. ధర నెవ్వారలు మమ్మున్, బరమేశు పదాబ్జయుగళ ♦ భక్తులగాఁగన్
బరికింతురు వారలపై, నురుతరముగ నెపుడు ప్రేమ ♦ యుండు న్మాకున్.

వ. వినుమీశ్వరు సేవాపరతంత్రులని మమ్ము దలంపక నతనికంటె నధికులగాఁ
దలంచి రేని వారలు మాకు శత్రులగుదురు. మేము పశువులము; శివుండు పశుప
తియునగు; భూతలంబున నస్మదాది ప్రతిష్ఠితంబులై విధిపూర్వకముగాఁ
బూజింపఁబడిన శివలింగంబు లవియు నిదర్శనంబు. సర్వేశ్వరుఁ డాశ్రితుల
కు భోగమోక్షప్రదుండు గావున నతండు శరణ్యుండగు నమ్మహాదేవుని శర
ణంబు నొందుమని పూర్వంబు నీకిట్టిధంబు దెలియఁ జెప్పితిని కాదె; నీవును
మహామోహితుండవై మహేశ్వరుం దలంచవైతివి మనంబున. ౧౭

క. అనిపద్మభవుఁడు పలికిన, వినిదక్షుఁడు తండ్రికనియె ♦ విభునతనిభజిం
చునొసంగు నెకతపస్థల, మును మదినైశ్వర్యకాంతు ♦ వొడమెడునాకున్.

—♦ దక్షుఁ డీశ్వరునిఁగూర్చి తపమొనరించి వరములఁ బడయుట. ♦—

వ. అని యిట్లు తనూజుండు వేడిన విరించి సంతసించి నిజమానసోత్పన్నంబ
గు మానస కాసారంబు సేరి యత్తీరంబునఁ దపంబొనర్చి యీశ్వరుని సం
తుష్టుంజేసి యతని కరుణ నభీష్టంబు వడయుమని నియోగించిన,తదనుమ
తిదక్షుండు సని యందు. ౧౯

సీ. వర్షాగమంబున ♦ వారిలోపలనిల్చి, హేమంతమున మహా ♦ హిమము నెనసి
బహులనిదాఘంబునఁ ♦ బంచాగ్నిమధ్యంబు, నందున వసియించి ♦ యమనియమము
లమరంగఁబవనప ♦ ర్ణంబు భక్షణచేసి, యాత్మనునిశ్చల ♦ మైనభక్తి
నిండారుగాఁబదు నొ ♦ కండు వేలేండ్లతి, ఘోరంబుగా శంభు ♦ నూర్చితపము
తే. చేసెనంతటనదిమెచ్చి ♦ శివుఁడు యక్ష, గరుడగంధర్వకిన్నర ♦ గణముపొగడ
వృషభవాహాధిరూఢుఁడై ♦ విభవమెసఁగ, దక్షుమ్రోలనిలిచెఁ బ్ర ♦ త్యక్ష
మగుచు. ౨౦

వ. ఇట్లునిలిచిన యమ్మహేశ్వరుంగని దక్షుండు పరమామోదంబున నుతిశతం
బులు చేసి పునఃపునఃప్రణామంబులుచేసె నంత. ౨౧

క. దక్షునిఁగనుఁగొనిభూరిక, టాక్షామృతధారలొప్ప ♦ ననలాక్షుఁడొగిన్
ద్రాక్షాఘలేక్షుమాక్షిక, గోక్షీరసదృక్షఫణితి ♦ గులుకఁగఁబలికెన్. ౨౨

తే. దయఁబ్రసన్నుండనైతినో ♦ దక్ష! నీకు, వాంఛితం బెద్దిదెలుపుము ♦ వత్సలతను
నీవుకోరినవరమిత్తు నిశ్చయముగ, ననుచుశంకరుమృదు సూక్తు ♦ లాలకించి.

వ. అవ్విరించిసుతుం డుదంచితకుతూహలంబుననిట్లనియె. ౨౩

తే. దేవదేవ! మహాదేవ! ♦ దీనసదయ!, సురచిరైశ్వర్య సంపన్న ♦ సుప్రసన్న
నిండుమీకృప కేనుప ♦ త్రుండ నేని, వరములొసగుమునువృదు ♦ వాంఛితములు.

సీ. భువియంతరిక్షము ♦ దివియురసాతల, మునుబ్రహ్మవిష్ణ్వాది ♦ భువనములను
పాలింపఁగానాధి ♦ పత్యంబొసంగునా, కందలిజనులు మ ♦ దాజ్ఞమెలఁగఁ
గరుణింపుసకల జ ♦ గత్పూజనీయత, దయసేయు మీకనిన్నుఁ ♦ దక్కనొరుని
భజియింపకుండుము ♦ ప్రతిదినంబునుపుష్, ష్పులనెల్ల నామ్రోలఁ ♦ గొలువఁజేయు
తే. మఖిల దేవతా ఫలయి ♦ యాత్మజులను, గన్యకలన నేసులఁగృప ♦ కలననిమ్ము

పాటీయు మత్పుత్రిగారిని ♦ మహిమమీఱ, నీవుపరిణయింపఁజేయుము ♦ నె
మ్మిఁ బ్రోవ్రు. ౨౬

వ. ఇవియన్నియు మదభీష్టంబులనిన మహేశ్వరుండు కరుణించి వానికిఁ గోరిన
వరంబు లొసంగి న్యాయంబున వర్తిల్లుచుండు మనసీవరంబులుసీకు నభివృద్ధిఁ
బొందుననిపరమేశ్వరుఁడంతర్ధానంబునొందెనంత. ౨౭

ఆ. ఇట్లుదక్షుఁ డన్మ ♦ హేశ్వరువలన వ, రములువడసి కౌతు ♦ కమునఁ జనరి
జనకులోకవిభునిఁ ♦ జకురాస్యునాత్మలోఁ, దలఁచెనినయుమెనయుఁ ♦ దత్పరతను.

— ॥ బ్రహ్మ తనకుమారునకు దక్షునికిఁ బురంబుగట్టించుట. ॥ —

మ. తదభిప్రాయమెఱింగి పద్మజుఁడు చిం ♦ తాయుక్తుఁడై హానుభం
డిదియేమంచుఁ దలంచెభోగమును స ♦ ర్వేశుండు వర్జ్యకుమై
యొదుటన్ సత్కృపతోఁ బ్రసన్నుఁడగుచో ♦ హేయంబు లీభోగసం
పదలున్నిత్యము లోక్యమోక్షమునదం ♦ పం జాలఁడమ్మెంగదా. ౨౯

క. సంపదలెవ్వారికి నా, హింపఁగ దుఃఖంబులకును ♦ హేతువులగుఁ బ్రా
పింపఁగ నీశ్వరుకరుణఁ ద, లంపునెయేజనుఁడు మోక్ష ♦ లక్ష్మిని మదిలోన్. ౩౦

వ. అనివిచారమనస్కుండై వినంచి యతిరయంబున తనూజు సవిధంబునకు
చెంచె నప్పుడు. ౩౧

క. దక్షుండాజనకునరుఁ బ్రి, దక్షిణముగ వచ్చి చేసె ♦ దండప్రణతిన్
వీక్షించి తండ్రి తనయుని, దక్షుని నాశీర్వదించెఁ ♦ దద్దయుఁ బ్రీతిన్. ౩౨

క. అంతటదక్షుఁడు తనవృ, త్తాంతము సర్వంబుదెలిపి ♦ యజ్జనకునితో
నెంతయుశోభావహమై, యింతత నగరమొకటి ♦ విరచింపుమనెన్. 33

వ. అంతనబ్జగర్భుండు తనూజుని వచనం బంగీకరించి నిమిషమాత్రంబు లోన
నతిరమ్యంబును నతివిచిత్రంబును ననుపమంబు నఖిలభువన ప్రసిద్ధంబునగు
నగరంబుసృజించి దక్షపురంబని నామధేయంబిడియె నయ్యెడ. ౩౪

క. అతిముదమునఁ నాదక్షుం, డతులితరమణీయమైన ♦ యప్పురిఁగని య
ద్భుతమునఁ దేలెమహాభ్యు, న్నతిఁదనరు నిజాలయంబు ♦ ననునివసించెన్.

వ. ఇట్లుప్రవేశించి దక్షుండునానారత్నవిచిత్రంబును నతిమనోహరంబగు సిం
హాసనంబధిరోహించి వాచస్పతిసహితులైన యింద్రాదిదేవతలును భార్గవ
పురస్సరులైన దానవులును, ఆదిత్యాదిగ్రహంబులును దిక్పాలకులును మఱి

యుందక్కిన యశేషనిలింపులును గలసికొలువఁ జెలువార నిరంతరసామ్రా
జ్య రమాధురంధరుండై. ౩౬

చ. క్రమమున బ్రహ్మపుత్రినిఁబు ♦ రంధ్రిమతల్లిని వేదవల్లిను
త్తమగుణఁ బెండ్లియై విధియు ♦ తంబుగ భవ్యుల వేల సంఖ్యలన్
గొమరులఁ గాంచి వారలకుఁ ♦ గోర్కెలొసంగఁగ జాతనామక
ర్మములొనరించి యిట్లనుగు ♦ మారులతోడ హితంబు రంజిలన్. ౩౭

— దక్షుని యాజ్ఞచే నాతని పుత్రులు తపంబుచేయనరుగుట. —

మ. సుతులారా! వినుఁడీ తపంబున మహే ♦ శున్నంభు మెప్పించి సం
తతముస్థిరలు లోకసృష్టి కొఱకా ♦ ధ్యక్షత్వమున్దాంచిరం
డతివేగంబున నంచు నాత్మజుల సౌ ♦ హార్ధంబున న్బంచినన్,
బితవాక్యంబు గ్రహించి వారపుడతి ♦ ప్రేమన్ దపస్సక్తులై. ౩౮

వ. అతిమనోహారంబగు మానస సరోవరంబుఁ జేరి యందుఁ గృతస్నానులై య
త్యంతవిశుద్ధాంతఃకరణులగుచు మహాఘోరంబుగాఁ దపం బొనర్చుచుండి
రాసమయంబున. ౩౯

— నారదోపదేశమున దక్షతనూజు లీశ్వరునిఁగూర్చి తపముచేసి మోక్షంబునొందుట. —

క. నారదుఁడు మధురగానవి, శారదుఁడు తదాశ్రమంబు ♦ సంతసమెసఁగన్
జేరిన నామునివరుఁ గని, వారలు ప్రణుతులొనరించి ♦ వానికి భక్తిన్. ౪౦

క. సారమతి కుశలమడిగిన, వారలఁ గని నారదుండు ♦ పలికెన్ బ్రేమన్
మీరేల నిర్విధంబున, ఘోరంబుగఁ దపమొనర్పఁ ♦ గోరితిరి చటన్. ౪౧

మ. అనుడా నారదు వాక్యము న్విని మదిన్ ♦ హర్షంబు రంజిల్ల ని
ట్లనిరో దేవమునీంద్ర! విన్ముపుడు శ్రీ ♦ కాధ్యక్షుఁడై నట్టి శం
భుని కారుణ్యకటాక్ష దృష్టి భువనం ♦ బుల్ సృష్టి సేయంగ మా
కును సామర్థ్యము గోరిగాదె తపమున్ ♦ ఘోరంబుగా సల్పుటల్. ౪౨

వ. అనిన నమ్మౌని వారల కిట్లనియె. ౪౩

చ. పరమతపోగరిష్ఠతను ♦ బాయక శంకరు లోకశంకరున్
బరుఁగఁ బ్రసన్నుఁ జేసుకొని ♦ పాపవివర్జితులై భవాబ్ధిసోల్
చిరతరఖేదరూపమగు ♦ సృష్ట్యధికారము గోరవచ్చునే

కరమనివార్యమైదనరు ♦ గా బె వసుంధర మోహమేరికిన్. ౪౪

చ. సారసభవస్పితామహుఁడ ♦ జండజగత్సృజనాధికారవి
స్ఫురణవహించి మోహమునఁ ♦ బూర్వము ఖండితవస్తుఁడయ్యె నీ
శ్వరుగణవర్యుచేత మఱి ♦ సారసగర్భుఁడతండు హంసమై
హరుసెఱుఁగంగలేక బహు ♦ లార్తినిఁ జెందఁడె గర్వితాత్ముఁడై. ౪౫

వ. ఇట్లు భవత్పితామహుం డధికార గర్వంబునం జేసి యనేక జన్మకర్మ ఖేదం
బు లనుభవింపుచు నసుర రక్షోగణంబులచేత బాధనొందెం గావున మీర
లు తాదృశదుఃఖ స్వరూపంబైన జగత్సృజనాధికారంబునందు నివృత్తాంతఃకరణు
లై తపంబునం బరమేశ్వరుని సంప్రీతుం జేసి నిరతిశయానందంబగు మో
క్షంబు నొందుఁడని దక్షతనూజులకు శివాశ్రయంబైన తత్త్వజ్ఞానం బుపదేశిం
చి నారదుండు యథేచ్ఛం జనియె నంత వారలు మునివచనప్రకారంబునఁ ద
పంబొనర్చి యీశ్వరుసంతుష్టింజేసి పునరావృత్తిరహితంబగు ముక్తిం జెందిరి.

క. ఆవృత్తాంతము దక్షుఁడు, భావంబున నెఱిఁగి శోక ♦ భరపీడితుఁడై
వేవేగ మఱియుఁ గనియె సు, తావళి సహస్రసంఖ్య ♦ నధికప్రేమన్. ౪౬

వ. ఇట్లు మఱియుఁ గుమారులం గాంచి దక్షుఁడు నామకరణాదికర్మంబులు నిర్వర్తిం
చి పూర్వులంబలె సృష్టికొఱకుఁ దపంబొనర్పం బనిచిన. ౪౭

క. వారఱిగి జనకునానతి, భూరితపోనిష్ఠ సలుప ♦ బూర్వులబట్లు
న్నారదుఁడు వచ్చి మరల న, సారముగా నెంచి సృష్టి ♦ సామర్థ్యంబున్. ౪౮

క. వారిని మోక్షపదంబునఁ, జేర్చి మునివర్యుఁడంత ♦ శీఘ్రము చనియెన్
స్వైరవిహారుండగుచు, న్వారును మునియాజ్ఞ సృష్టి ♦ వాంఛయు లేకన్. ౪౯

క. ఉరుతరతపోగరిష్ఠత, పరమేశ్వరు కరుణవడసి ♦ పరమంబగు మో
క్షరమాసౌఖ్యముఁ గాంచిరి, నిరసించిరి మాతృగర్భ ♦ నివసతి జగతిన్. ౫౦

* దక్షుఁడు కన్నియల నిరువదిమువ్వురం గని భృగువు మున్నగు ఋషులకిచ్చి వివాహము చేయుట. *

వ. అంత దక్షుండు మగుడి యావృత్తాంతం బెఱింగి కోపోద్దీపితుండై పునస్సం
తానంబు వాంఛించి సుకుమారాంగులును సర్వలక్షణ సంపన్నలగు కన్ని
యల నిరువదిమువ్వురం గని భృగుమరీచి పులస్త్యాంగిరసః పులహ వశిష్టాత్రిప్ర
ముఖులైన ఋషివర్యుల కొసంగి విధిపూర్వకంబుగా వివాహంబుఁ జేసిన.

క. ఆకాంతామణులందఱు, ప్రాకటముగఁ గనిరి సుతుల ♦ భాసురమతులన్

రాకేందుసన్నిభముఖుల న, నేకుల మఱికన్నికల న ♦ భీప్సితమలరన్. ౧౩

* దక్షుఁడు మఱియు నిరువది యేడుగురు కన్యలఁగని చంద్రునికిచ్చి వివాహము చేయుట. *

వ. ఇవ్విధంబునం బుత్రికలును బ్రాతులునుదన్నుఁ బరివేష్టింప సంతోషభరితుం డై దక్షుండు మఱియు రూపపాలావణ్యవతులగు కన్నియల నిర్వదియే డ్వురంగని సకలజనాహ్లాదకరుండగు సుధాకరుని కొసంగిన. ౧౪

క. అశ్విని భరణీ మండలిలోఁ, గృత్తికతో రోహిణులరఁ ♦ గ్రహించె సుఖా
యత్తుండై కోరికెలెసఁగ, రొత్తిగ నమృతాంశుఁడెప్డు ♦ నుల్లాసమునన్. ౧౫

వ. అదియునుంగని తక్కినకన్నియలందఱు డెందంబునం గుంది దక్షునిం జేరి యిట్లనిరి. ౧౬

క. ఓయయ్య! వినుము చంద్రుఁడు, మాయందమనుప్రేమ దొలఁగి ♦ మదిఁ గృత్తికపై
జేయునితాంతాసక్తిన్, న్యాయంబే యిట్టికృత్య ♦ మానసి సహింపన్. ౧౭

—* చంద్రశాపము. *—

వ. అనిపలికిన వారివచనంబులువిని దక్షుండుకోపారుణమానసుండై చంద్రునకు క్షయంబయ్యెడునని శాపంబిచ్చిన. ౧౮

క. దానం గృశించి పక్షము, తానుకళామాత్రుఁడగుచుఁ ♦ దారారమణుం
డానర్జరలోకేంద్రుని, దీనత శరణంబునొందె ♦ ధృతివిరహితుఁడై. ౧౯

వ. ఇట్లు దన్ను శరణంబునొందిన సురేంద్రుండు దయాసాంద్రుండగుచుఁ జంద్రునింగని యిట్లనియె. ౨౦

మ. అదయుండై ద్విరదాస్యుఁడిచ్చె మును నీకత్యంతముగ్ శాప మా
పదకున్ముఖ్యముగాఁగ బాదరియు ♦ బ్రహ్మహత్యాదుల్ శుభ
ప్రమువిఘ్నేశుఁబ్రసన్నుఁ జేసి మరలన్ ♦ బ్రహ్మద్విరాధార్తి నొ
క్కదినంబందు భవద్విలోకన మహో ♦ గ్రంబంచుఁ బ్రార్థింపుచున్. ౨౧

వ. అనిగావున నాటంగోలె ప్రతివత్సరంబు వినాయకచతుర్థినిభవన్ముఖాంబుజంబు జనంబులెవ్వరవలోకింప రట్టి దోషంబునీకుంగల్గియుండియు వేరొండిదియుఁ బ్రాప్తంబయ్యె; నింక నీవు శీఘ్రంబజగత్ప్రభుండగు చతురాస్యునిం జేరి దివమొకింగించి శోకవిముక్తుండవగుమ్మని యింద్రుఁడు చంద్రుఁబుత్తెంచిన.

చ. సెసఁజనికేతభానుఁడర ♦ విందజుఁగాంచి కృతప్రణాముఁడై
యసదృశసంస్తుతుల్ సెలఁగ ♦ నంజలిఁజేసి వచించె దక్షుఁ డే

పెనఁగఁగ శాపమిచ్చెఁ దన ♦ కిప్పుడు దీని నణంచి సత్కృపా
రసభరితాంతరంగమున ♦ రక్షణసేయుము నన్నుఁ బద్మజా!. ౬౩

వ. అని యిట్లు ప్రార్థించిన విని కమలాసనుం డిట్లనియె. ౬౪

శా. దక్షుం డాతఁడు దుష్టమానసుఁడు మ ♦ ద్వాక్యంబు లాలించునే
యాక్షేపించును నాపయిం మిగుల తా ♦ రాధ్యక్ష! నీవు న్విహా
పాక్షున్వేఁగమె చేరి వృత్తమిది యా ♦ ద్యంతంబులు న్దెల్పు నా
రక్షించు న్నినుఁ జంద్రశేఖరుఁడు వి ♦ భ్రాజత్కృపాక్షంబునన్. ౬౫

తే. కాలకూటంబు గబళించి కరుణ గోడ, దేవతులనెల్ల వెంజేయు ♦ దివ్యమహిమ
దఁగుడిదర్పమణంచిమృ ♦ కండసుతునిఁ, బ్రోచె శంకరుమహిమంబుఁ బొగడ వశమె.

మ. అనుడప్పద్మజువాక్యముల్విని నిశా ♦ ధ్యక్షుండు వేగంబ శం
భునివాసంబగు రౌప్యభూధరవరం ♦ బున్ జేరి నందీశ్వరా
జ్ఞను సర్వేశ్వరు సన్నిధానమున కు ♦ త్సాహంబుతోఁ బోయి భ
క్తినతిన్ జేసి ప్రసన్నుఁ జేసుకొనియె ♦ స్సంకీర్తింపున శంకరున్. ౬౬

వ. ఇట్లు ప్రసన్నహృదయుండైన యంబికావల్లభునకు యామినీవల్లభుండు ని
జవృత్తాంతంబు దెలిపెనంత. ౬౭

చ. విని యభయప్రదుండగుచు ♦ విశ్వవిభుండు కళావశిష్టు చం
ద్రునిఁ దలఁ దాల్చి భూషణము ♦ గా నిమేషము మోదమంది యి
ట్లనియె మృగాంక! సర్వభువ ♦ నాధిప! నన్నును జేరితీవు గా
వున నిఁక నస్మదాజ్ఞమును ♦ బొంద సమృద్ధిం గాంచుమెంతయున్. ౬౮

వ. అని యిట్లు శంకరుండు శశాంకునకు వరంబొసంగుటయుఁ గనుంగొని హరి
చతుర్ముఖ ప్రముఖులగు నిఖిలనిలింపులు నభినందించుచు నిట్లనిరి. దేవా! నీమ
హామహిమం బెవ్వఁడెఱుంగనోపు; నిపుడు లోకరక్షణార్థంబుగా సుధాకరున
కు వృద్ధిక్షయంబులు రెండును గలుగఁ జేయవలయు నిదియ మాకభీష్టంబ
య్యెడు; నదియె జరింగి భగవద్భక్తులు సకలాభీష్టంబులొందుదురనిన వేలుపుల
వచనంబు లంగీకరించి భక్తవత్సలుండగు మహేశ్వరుండట్లన యమృతకరు
నకనుజ్ఞయొసంగె; సుధాంశుఁడును మహాదేవునకుఁ బ్రణమిల్లి తత్కృపవడ
సి ప్రమదంబున నిజపదంబు నొందెనంత. ౭౦

* శివదూషణ చేయుచున్న దక్షుఁడు బ్రహ్మాని వచనంబులు విని కోపంబుఁ బొరగట్టుకొనుట. *

శా. అమ్మాత్రాంతే మోక్షేంగి దక్షుఁ డపుడ ♦ త్యంతంబు రోషించి యా
మాహేశ్వంభర నాదు శాప మనివా ♦ ర్యం బెట్లు దప్పించె ద
ర్పావేశంబునఁ దారకావిభునకు ♦ య్యద్రీంద్రకోదండుఁ డా
చే వేళ న్నవదూషణైక పరుఁడ ♦ య్యున్ దుష్టభావంబునన్. ౨౧

క. మునిపుంగవుండు పులహుఁడు, విని యాశివదూషణంబు ♦ వీనులకు మహా
ఘనహాలాహలమగుడు, న్ననలుచు నిట్లనియె దక్షుఁ ♦ గనుఁగొని యెదుటన్.

క. ఈయఖిలైశ్వర్యంబులు, వాయు నని నోదురాత్మ! ♦ భవదూషణచే
నేయడదూషింపఁగఁ జనుఁ, బాయి యీశ్వరునింద సేయు ♦ వర్ణ్యమె నీకున్. ౨౩

వ. అమ్మహాత్మునకు భవదీయ శాపంబునకు గతియు నల్పంబె నంతయు. ౨౪

క. భవదీయతనూభవ నా, భవుఁడు ద్వ్యాహంబొనర్పఁ ♦ బాటిలు నిటపై
నవివేకముడిగి శంకరు, భవతారకు శరణుఁ బొందు ♦ భక్తిం దవిర్పన్. ౨౫

వ. అనిన నమ్మునిపుంగవు వచనంబులు విని కోపంబు వోలఁగి దక్షుండు నిటలా
క్షునందు నధిక ప్రేమ చేయుచుండె మనంబున. ౨౬

— ♦ గౌరీజననము. ♦ —

తే. ఇట్లు పేర్మిఁ బలుకునా దక్షునకు గౌరి, జననమొందిన విధము ♦ వినుఁడు మీకు
విస్మయంబుగాఁగ ♦ వివరింతు మునులార! శ్రవణములకు నిదిర ♦ సాయనముగ.

శా. కైలాసంబున రత్నమంటపమునన్ ♦ గంజాప్తకోటిప్రభన్
బ్రాలేయాచలకన్యకాసహితుఁడై ♦ బాలేందుకోటీరుఁడా
నాళీకాక్షచతుర్ముఖప్రముఖనా ♦ నాదేవ సంఘంబులున్
మ్రోలన్ గొల్వఁగ భద్రపీఠిఁ గొలువై ♦ మోదంబుతో నున్నచోన్. ౨౭

ఉ. పార్వతి లేచి నాథునకు ♦ భక్తిఁ బ్రణామముఁ జేసి యిట్లనెన్
సర్వజగత్పతీ! త్రిపుర ♦ సంహర! శంకర! దేవదేవ! యీ
సర్వచరాచరాత్మకము ♦ సంజనితంబగు చందమెట్లకో
సర్వము నాకుఁ జెప్పుమన ♦ శర్వుఁడు పర్వశశాంకవక్త్రికున్. ౨౮

క. ఈ దుత్పత్తియు లయము, న్నిగమోక్తవిధంబుగాఁగ ♦ నిఖిలము దెలుపన్
నగతనయ మగుడ నెప్పుడు, మగనికి నిట్లనియె ముదము ♦ మది నిండారన్,

శా. సర్వజ్ఞానసుఖస్వరూప! శివ! యీ ♦ శాంకరు దేహంబునై
యత్యాశ్చర్యము సంగ నేనకద యు ♦ ద్యల్లీల భాసిల్లెదన్
నిత్యం బీశ్వర! యేను దక్కఁగలదే ♦ నీరూపమున్ వేఱ యు
త్పత్త్యాదుల్ ఘటియించు నావలన కా ♦ నా యీజగత్సృష్టికిన్. ౮౧

వ. అనిగర్వంబుగా శర్వాణిపలికిన సర్వేశ్వరుం డిట్లనియె. ౮౨

మ. తరుణీ! నామహిమంబె యింతయును నీ ♦ త్యక్తక్రీడవై వెఱ్ఱిలం బ
ల్కుచు భాషించెదు నీసమున్నతిని జి ♦ హ్మాంగా జేయు సర్వంబునన్
బరిపూర్ణుండను సూత్రధారకవృత్తి ♦ వ్యాపిల్లి ప్రేరేచు నా
కరణిం బ్రేరకుడన్ సమస్తమున కు ♦ ద్గ్రాంతు నిజేశ్వరున్. ౮౩

క. అణువగుదు నణువ్రతంబెదు, ఘనుఘనుఁడను మహత్తుఁడన్ ♦ మహత్తును జేసున్
ద్గుణము పుల్లాడను చుత్తరణమున్ లేకున్న జగతి ♦ రాజీవముఖీ!. ౮౪

వ. అనియిట్లు పలికి యజ్జగజ్జనని మ్రోల పరంజ్యోతియు పరమాత్మయు స
చ్చిదానంద విగ్రహుండును సర్వేశ్వరుం డనగు శంభుండు నిఖిల నియామ
కయగు నిజశక్తి తనయందుపసంహరించిన. ౮౫

మ. అప్పుడు సర్వజగం బరూపకమునై ♦ యత్యంత నిశ్చేష్టమై
తపనేందు జ్వలనప్రభారహితమై ♦ త్యక్తామరవ్రాతమై
ఘనయున్నాప్పరముక్తనంబనసినై ♦ గాఢాంధకారంబునై
విపరీతంబుగఁ గానవచ్చె నది యు ♦ ద్వీక్షించి విభ్రాంతయై. ౮౬

క. గిరిరాజతనయ విస్మయ, భరితమనోంభోజయగుచు ♦ బ్రాణేశుజగ
ద్గురునీశ్వరుఁ గని మూఢన్, గరపద్మయుగంబు మోడ్చి ♦ కడువినయమునన్.

వ. ఇట్లు గొనియాడి భవాని ప్రాణేశ్వరుని గన్గొని యిట్లని ప్రార్థించె. ౮౭

తే. దీనవత్సల! శంకర! ♦ దేవదేవ!, తెలియనైతి భవదీయ ♦ దివ్యమహిమ
దయదలిర్పఁగమదపరా♦ధము సహించి, పూర్వమట్లును బాలింపు ♦ భువన
ములను. ౮౮

వ. దేవా! నీకశక్యంబెద్ది యేనియుం గలదె; జగంబుల కీయుపద్రవంబు నివారిం
పవే యని గౌరి ప్రార్థించిన గౌరీమనోహరుండు ప్రసన్నహృదయుండగుచుం
బ్రథమంబ యేకాదశకోటి రుద్రులను బ్రబోధభరితులం జేసి వార లతిసం
భ్రమంబున నిద్రమేల్కాంచిన చందంబున లేచి హృదయకమలంబుల నాది

యీశ్వరవినోదంబని తలంచి సర్వప్రాణులం దమయట్లన ప్రబోధంబునొం
దించుట కుపక్రమించి తమోమయంబైన జగంబున మధ్యార్జునంబను మ
హాక్షేత్రంబునుం జేరి యచ్చట తమకిదియ శివరాత్రియని నాల్గుయామం
బులు వినిర్మలాంతఃకరణులగుచు శివపూజాపరాయణులై యుండిరా సమ
యంబున. ౯౦

మ. భవుఁడావిర్భవ మొందివారికెదుటన్ ♦ బ్రత్యక్షమైయొప్పెఁ బ్రా
భవమింపొందఁగ నమ్మహేశు కరుణా ♦ పాథోనిధిం గాంచి సం
స్తవముల్మీరఁగ బద్ధపాణులగుచు ♦ స్దండప్రణామంబులున్
భువిఁగావించి వచించి రాత్మవినయం♦బు స్గుర్వ వారెంతయున్. ౯౧

క. విశ్వమున కీవు కర్తవు, విశ్వమునకు హర్తవీవ ♦ వెలయుదు వీవే
విశ్వస్వరూపమగుచు, స్విశ్వేశ! స్వతంత్రుఁడవు సు ♦ విఖ్యాతముగన్. ౯౨

వ. మఱియునీవు మహేశ్వరుండవు కృపానిధివండవు శూరుండవు స్థిరధన్వివైన
నీకేము నమస్కరించెదము. భవదీయప్రసాదంబునఁ జరాచరాత్మకంబగు ని
జ్జగంబు తొంటియట్ల సంజాతచైతన్యంబు సేయుమని ప్రార్థించిన నంగీక
రించి మహాదేవుండు ప్రసన్నస్వభావుండగుచు నంతర్ధానంబు నొందెనంత.

తే. హరివిరించి ముఖామరు♦లఖిల జంతు, సంతతులతోడ లేచిరి ♦ శంభునాజ్ఞ
చంద్రసూర్యాది తేజముల్ ♦ సంభవించె, జగమునిర్ధూతతిమిరమై♦మిగులవెలసె

వ. అంత సకలబృందారకులు దేవదేవుండగు నమ్మహాదేవు మాహాత్మ్యంబ
భివర్ణించి తత్పాదారవిందంబులుఁ బూజించిరి వినుండి. ౯౩

క. హరుఁడంతర్హితుఁడగు నవ, సరమున రుద్రులనుజూచి ♦ సత్కృప వీరాకు
న్వరమిత్తు వేడుఁడనవుఁడు, పరమేశ్వరుదయకుమెచ్చి♦పలికిరి వారల్. ౯౪

క. భవ జగధీశ్వర నీకిరుమ, భవిరాత్రులుపూజసల్పు ♦ పురుషవరులకు
న్భవదీయకృపామహిమన్, శివరాత్రిసపర్యఫలము ♦ సేకురుగాతన్. ౯౫

వ. అనియిట్లు ప్రార్థించిన వారికట్లనవరం బొసంగి సదాశివుం డంతర్ధానంబు
నొందెరుద్రులును నిజపదంబులం బొందిరంత. ౯౬

క. కైలాసశైలమునకు, న్నాలీకభవాచ్యుతేంద్ర ♦ నానాదివిష
జ్జాలంబుచని కపాలి, న్నాలింగని ప్రణుతిఁజేసి ♦ సుస్థిరభక్తిన్. ౯౭

వ. వినయపూర్వకంబుగా నిట్లనిరి. ౧౦౦

క. ఏతావత్కాలంబున, భూతాధిపయంధకార ♦ పుంజములో ని
శ్చేతన్యులమై యేము స్వీతాఖిలకృత్యులైతి ♦ మీగతి దేవా!. ౧౦౧

వ. మాకింక సకలదురితహరంబగు ప్రాయశ్చిత్తంబొండు విధియింపుఁడనవుఁడు వారల వచనంబులు విని మందస్మిత వదనారవిందుండగుచు నిందుశేఖరుం డిట్లనియె. ౧౦౨

క. సురలార! మీకు దోషం, బరయఁగ లేదించుకైన ♦ నస్మదనుజ్ఞన్
గిరిరాజతనయ గాదే, చరితంబీగతి నొనర్చె ♦ దురహంకృతిచే. ౧౦౩

తే. ఇంక నేడాదిగా మీర లిష్టమలర, నిత్యకర్మంబులన్నియు ♦ నిష్ఠనడుపుఁ
డనుచు హరుఁడానతిచ్చిన ♦ నమరులెల్ల, సలిపిరట్లన నిజపదం ♦ బులను బొంది.

ఉ. అంతసపంభ్రమంబుగఁ గృ ♦ తాంజలియై జగదంబ లేచి య
త్యంతము ప్రాణవల్లభుని ♦ యంఘ్రులకున్ బ్రణమిల్లి భక్తితో
శ్రాంత! సమస్తలోకజన ♦ కా! యిది మత్కృతదోషమెట్లు సు
స్వాంతతఁ దెల్పుమన్న విని ♦ శంభుఁడు చారుదరస్మితాస్యుఁడై. ౧౦౪

వ. విచిత్రచరిత్రయగు నద్దేవితో మృదుమధుర గంభీర వచనంబుల నిట్లనియె.

క. నాదండ నీవు ప్రబలియు, వాదింపఁగఁదగునె యెక్కు ♦ వని నాకన్న
న్నీదు మహిమ దానగదా, యోదేవి! జగంబులెఱుఁగ ♦ యుక్తంబయ్యెన్. ౧౦౫

క. వనితా! నీవఖిలజగ, జ్జననివిగావున దయార ♦ సము దళుకొత్తన్
ఘనమతి ప్రాయశ్చిత్తం, బొనరింపుము నీవదీని ♦ కుచితముగాగన్.

వ. అనిపలికిన యమ్మహాదేవుని వచనంబులు విని భవాని దానికంగీకరించి తపస్థానంబు దయసేయుమని యడిగిన ధవుండగు శివుండు యువిదకిట్లనియె.

చ. మదవదళిధ్వని ప్రకర ♦ మంజులకంజల సజ్జలాశయా
స్పదవిబుధేంద్ర నీలమణి ♦ భాపరిభావితరంగ సంఘ స
ర్వదురిత పుంజభంజన వి ♦ రాజితముక్తి రమాధివాస భూ
నదుల ప్రసిద్ధిగాంచు యము ♦ నాథుని సాధుని హృషీకారఁగన్. ౧౦౦

క. అనఁదిచెంగట నీవుమ, హానిష్ఠన్ శంఖరూప ♦ మగుచు న్దపమున్
బూనుము దక్షుండచటికి, దానుంజనుడెంచి కొనెడు ♦ దరవాదిపేర్మిన్. ౧౧౧

క. ఆదరమున నీరూపం, బాదరముసఁ గానిపింపు ♦ మతనికిఁ దరుణీ!

యాదక్షుఁడద్భుతంబుగ, నీదివ్య విలాసమెచ్చి ♦ నినుఁగొనిపోవన్. ౧౧౨

వ. అట్లుగొనిపోయి నిన్నుం దివదిన ప్రవర్ధమానం జేయఁగాఁడటమీఁద ద్వాదశ వత్సరాంతంబున మనకీరువురకును గళ్యాణంబు గాఁగలదని సర్వేశ్వరుం డానతిచ్చి శర్వాణిం బనిచిన. ౧౧౩

క. గౌరిపరమాదరమునఁ బు, రారియనుజ్ఞ నటపోయి ♦ యమునాతటినిన్
సారసవనమున శంఖా, కారముధరియించి మదినిఁ ♦ గౌతుకమెసఁగన్.

క. పరమేశు చరణకమల, స్మరణంబును జేసుకొనుచు ♦ మానసమందున్
బరమాతపస్సాచరణము, నిరతము గావించె విజిత ♦ నిఖిలేంద్రియయై. ౧౧౫

వ. ఆసమయంబున దినకరుండు మకర గతుండగుటయు మఖనక్షత్రంబున దక్షుండు పత్నీసమేతంబుగ సుపవిత్రుండగుచు నిజపుత్రికలతోడ దేవమునిగణంబులు గొలువ యమునానది కరుగుదెంచి యందు నియమంబునఁ గృతస్నానుండై యవసరంబున నంబురుహమధ్యంబున దివ్యతరంబగు దక్షిణశంఖంబుగని యాదరంబునం గైకొనిన. ౧౧౬

క. అదిమాతృణమున విస్మయ, ముదవఁగనొకకన్యయగుచు ♦ నొద్దఁ జెలంగెన్
ముదమలరఁ గాంచిదక్షుఁడు, సుదతీమణిఁదెచ్చి యాత్మ♦ సుందరికొసఁగెన్.

సీ. ఘనమతి వేదవల్లి నవ♦కంజదళేక్షణ నప్పుడెంతయున్
గనుఁగొని కన్యకామణినిఁ ♦ గౌతుకమొప్పఁగఁ గేలనెత్తి మూ
ర్కొని శిరమున్ననుంగవయుఁ ♦ గూర్మిసుధామయమైన స్తన్యము
న్దనరనొసంగఁ జెప్పినద ♦ నంబునకున్ స్వసఖీ జనంబుతోన్. ౧౧౭

వ. అంతదక్షుండు నియమసమాప్తిం జేసి దేవమునిగణ సహితుండై నిజగృహంబునకుం జనుదెంచె నయ్యవసరంబున. ౧౧౮

క. గౌరీదినదినమునకున్, శారదశశిరేఖవోలె ♦ చారువిలాస
శ్రీరంజిల్లఁగ వర్ధిలెఁ, గూరిమి తలిదండ్రులకును ♦ గుతుకంబలరన్. ౧౨౦

—* గౌరి తపంబుఁ జేయవరుగుట. *—

తే. పంచవర్షంబులగుటయు ♦ బాలయంత, శివుని పాణిగ్రహంబును ♦ జేయఁదలఁచి
నిజతపంబునకై యొక్క ♦ విజనతలము, వినయమునఁదల్లిదండ్రుల ♦ వేడెనపుడు.

క. జననీజనకులు కూరిమి, దనరఁగ ననుకూలులగుచుఁ ♦ దపమొనరింపన్
బనిచిరి తనయను సఖుల, న్వెనువెంటన్గూర్చి యొక్క ♦ విజనస్థలికిన్. ౧౨౨

చ. సరసిరుహాక్షి గౌరి మఱి ♦ సంతసమొప్పఁ దపోగృహంబుభా
సురతరలీలఁ జేరి యతి ♦ సుస్థిర భక్తి జెలంగ నీశ్వరున్
బురహరు సంస్మరింపుచును ♦ బూజలొనర్చుచుఁ దత్కథాసుధా
ఝురలరు దేలుచున్నగిమ ♦ సల్పె దపంబు నుదాత్తచిత్తయై. ౧౨౩

ఆ. అపుడు వేదవల్లి♦యాత్మవల్లభుఁగని, బాలకెట్లు పోదమెఁ ♦ బావనముగఁ
దపముమీఁదబుద్ధి ♦ తద్దయునవన్రఁడు, ధర్మపత్నితోడ ♦ దక్షుఁడనియె.

క. జగదంబయైనసాక్షా, ద్భగవతియీదేవి మనలి ♦ పుణ్యఫల మీదే
రఁగజనియించె న్గాదే, జగతిన్ ధన్యులము మనము♦జలజదళాక్షీ!. ౧౨౫

వ. అనిన దక్షునివచనంబులువిని తత్కటించిని ప్రసన్నహృదయయై కృతా
ర్థనైతినని సంతోషించె నంత నక్కడ. ౧౨౬

—♦ ఈశ్వరుఁడు గౌరితపము నుపరీక్షింప విప్రవేషంబున నరుగుదెంచుట ♦—

మ. తరుణీరత్నము గౌరిశంకరు మదిన్ ♦ ధ్యానింపుచున్ సంస్తుతు
ల్గరిమన్ జేయుచు ద్వాదశాబ్దముల దాక ♦ న్యంభుసేవైకత
త్పరత న్యాచరితపంబొనర్చె నపుడా ♦ బాలేందుకోటీరుఁడా
సరసీజాక్షి మనోరథంబు ఫలియిం♦ప న్విప్రవేషంబునన్. ౧౨౭

వ. చనుదెంచి తదీయ తపోమందిరద్వారంబున నిలిచి పలుకరించిన యద్దేవి విని
శిరభక్తుండగు నొక్కభూసురుం డరుగుదెంచెనని గృహంబు వెలువడి య
ద్ధరణీ సురోత్తముఁగని మహాదరంబునం బ్రణమిల్లి యమ్మహాత్మునకుఁబీ
ఠంబిడి యర్ఘ్యపాద్యా ద్యుపచారంబు లొనర్చి యత్యంత భక్తి పూర్వకం
బుగఁ బూజించి మందస్మిత వదనారవిందయగుచు నిట్లనియె. ౧౨౮

క. ఓవసుధామరశేఖర!, నీవచ్చుటమద్గృహంబు♦నేఁడెంతేనిన్
బావనమయ్యె న్మదిలో, నీవాంఛిత మేమి దెలుపు ♦ నిర్మలచరితా!. ౧౨౯

వ. అనిపలికిన దాక్షాయణికి భూసురుం డిట్లనియె. ౧౩౦

మ. తరుణీ! నీవు బ్రసన్నరాలవగుట ♦ ధన్యుండనైతిన్గదా
వరలావణ్యసుశీలసంపదల నె ♦ వ్వారైననీపాటియే
సిరులుంబొందఁగ నీకరగ్రహణమున్ ♦ జేయన్ దలంపయ్యెడున్
గరుణాదృష్టి ననున్ వరింపగదవే ♦ కంజాతపత్రేక్షణా!. ౧౩౧

గీ. అనిభూసురుండు పలికిన, విని యది మది కినుకదనర ♦ వీనుంగవప-

య్యనకరయుగమునమూయుచు,ఘననిష్ఠుర ఫణితిఁబలికె◆గౌరియతనితోన్.

మ. పరమాత్ముండగు చంద్రశేఖరునకున్ ◆ బత్నిత్వమున్గోరి యే
నిరతంబిచ్చట భూరిభాసుర తపో◆నిష్ఠన్ బ్రవర్తింప వే
మరు నామొ్రల భయంబులేక నిటుల◆న్నాగ్రహంబునన్ బల్కె దీ
శ్వరు మృత్యుంజయు డక్కటన్యుని మది◆న్వాంఛింతునే భూసురా!. ౧౩౩

మ. అనిరోషంబు జనింప గౌరియన భ ◆ వ్యపాంఘ్రి భూమీసురుం
డనియెన్దుర్లభుఁడీశ్వరుండహహ బ్ర◆హ్మాద్యామర శ్రేణికిన్
మునులుంగానఁగలేరు వానిమహిమం◆బున్వాఁడు మాయావి యో
వనితా! నీకు లభించు టెట్లతఁడు త◆ద్వాంఛ న్మదిన్మానుమా. ౧౩౪

చ. అనవుడు గౌరిపల్కె నన ◆ యంబు విషాదముదోప నెమ్మదిన్
దినదినమిట్లొనర్చు నతి ◆ తీవ్రతరంబగు యాతపంబునన్
ననుగరుణించి శంకరుఁడు ◆ నాకుఁబ్రసన్నుఁడు గానియట్లైనన్
మనునె శరీర మింక పలు ◆ మాటలికేటికిపొమ్ము భూసురా!. ౧౩౫

వ. అనిపలికి యమ్మహాదేవికి ప్రమ్మర గృహాంతరంబున కరుగుసమయంబున.

చ. కరుణదలిర్ప నీశ్వరుఁడు ◆ గ్రక్కునఁజూపె నిజస్వరూపము
న్దరుణికినంత నవ్వికచ ◆ తామరసాక్షి మహేశుదివ్య సుం
దరతరమూర్తిఁజూచి కను ◆ దమ్ముల పండువ గాగ భక్తితోఁ
గరములుమోడ్చి మ్రొక్కి భయ ◆ కౌతుకముల్దనరంగఁ జెంగటన్.

వ. విరచితాంజలియై నిలిచి దేవా! మదపరాధంబు సహించి రక్షింపుమని శ
రణంబు నొందిన. ౧౩౬

క. కరుణించితరుణికనియె, న్తరుణేందు ధరుండు వలదు◆ తన్వీ!భయమున్
ధర నీతపమున కేనున్, బరమప్రీతుండ నైతి ◆ భావమునందున్. ౧౩౭

వ. అనియిట్లుపలికిన శశాంక శేఖరునకు జగదంబ పునఃపునః ప్రణామంబులొ
నర్చి నయనారవిందంబులానంద బాష్పంబులు చిందఁ జెంతనిలిచె; నంత;

—◆ దక్షుఁడు గౌరిని నీశ్వరునికిచ్చి వివాహము చేయుట. ◆—

క. కాత్యాయనిపరిచారకు, లాక్షణమునఁజని మహీశు◆ రాగమనంబున్
దక్షునితోన్నుడివిన గుణ, దక్షుఁడతఁడు మనము నధిక ◆ తం బలరారన్.

క. అక్షోణీసురవర్యుఁడు, సాక్షాత్పరమేశుఁడగుచు ♦ సద్భక్తి సరో
జాక్షి న్దనతనయను ఫా, లాక్షునికొసఁగ౯ దలంచె ♦ నంచితమతియై. ౧౪౨

వ. ఇట్లు దలంచి యవ్విరించి తనూజుండు వేగంబ వివాహ సంభారంబు లొన
గూర్ప నధికారులం బనిచి యధిక ప్రియంబున సకల బంధుజనంబుల రా
వించె నప్పుడు. ౧౪౩

క. భావజరిపు పరిణయ లీ, లావిభవముఁ జూడ బహుకౌ ♦ తూహలము లొప్ప౯
దేవముని సిద్ధగణములు, వేవేఁ జనుదెంచి రాత్మ ♦ వేడుకమీర౯. ౧౪౪

మ. పురవీథుల్ సవరించి కెల్లెడల సొం ♦ పుల్ నింప ధామంబుల౯
బరగ న్బల్లవ తోరణావళులు రం ♦ భాస్తంభ జాలంబుల
చ్చెరువొప్పారఁగ రంగవల్లులిడి రా ♦ జిల్లంగ మేల్కట్లు దీ
చ్చిరిమార్గంబులఁ జల్కిరంతట జనుల్ ♦ శ్రీగంధ తోయంబుల౯. ౧౪౫

వ. అంత చతుర్ముఖ సుతుండు తన తనూభవ భవనంబునకుం జనుదెంచి యవ
నీసురాకారుండగు నఖిలభువనేశ్వరుంగని సవినయంబుగ వినతింజేసి ప్రస
న్న హృదయంబున సుగుణ మహితయైన దుహితతోడ నమ్మహేశ్వరుని
ద్వాహంబు కొఱకు నిజగృహంబునకుఁ దోడ్తెచ్చి నానారత్న విచిత్రితంబ
గు సింహాసనంబున సుఖాసీనుం జేసి కన్నియ నలంకరించి నంతఃపురమున
కనిచిన. ౧౪౬

ఆ. ప్రాఙ్ముఖంబుగాఁగ ♦ భద్రపీఠంబునఁ, గలికినుంచి జడలు ♦ గట్టియున్న
కురులు చిక్కుదీర్చి ♦ కుంకుమకస్తూరి, నలుగుఁ బెట్టిరపుడు ♦ చెలులు వేడ్క.

మ. అలివేణుల్ బహువైభవంబెసఁగగా ♦ నభ్యంజన స్నానముల్
లలిజేయించి సువస్త్ర భూషణగణా ♦ లంకారము౯ జేసి యు
త్కలిక౯ దోడ్కొని తెచ్చి రబ్జవదనల్ ♦ గళ్యాణ వేషంబు సొం
పలర౯ జంద్రకిరీటు సన్నిధికి ♦ భవ్యప్రౌఢి శోభిల్లఁగ౯. ౧౪౭

మ. అలబ్రహ్మాచ్యుతముఖ్య సర్వదివిజుల్ ♦ హర్షంబుతోడ౯ గృతాం
జలులై మంజులసంస్తవంబులలర౯ ♦ సర్వేశుపైఁ బుష్ప వృ
ష్టులు గావించిరి భారతీరమలతో ♦ సొంపొందఁగా వేలుపుల్
వెలనుల్ సేసలుఁ జల్లి రీశ్వరిపయి ♦ న్వేడ్క న్నుతుల్ మీరఁగ౯. ౧౪౮

తే. దేవదుందుభిరవములు • దిశలనిండెను, జలధికల్లోలమాలికా • స్వనములట్లు
యాడిరప్సరలతిమనోహారముగాఁగ, గిన్నరులుపాడిరప్రియసం • గీతములను.

మ. గిరిజన్ బద్మజసంభవుండు శుభల • గ్నంబందు శైలేంద్ర భృ
చ్చరణాబ్జంబులు కట్టి తోయ మొసఁగన్ సం • తోషకన్ జేసి ప
ల్మరుపూజించె సుగంధపుష్పముల చా • లారత్నము స్థాకవో
నె రక్షింపుమనఁ జంద్రశేఖరుఁడకుం • ఠేజేలు కీర్తింపఁగన్. ౧౫౧

కం. పరమేష్ఠిపట్టిమముఖమున, చిరువల్లాజలను వేల్చె • సంతసమొసఁగన్
హరిముఖ్యసురలు మంగళ, కరములుగఁ బఠియించి రరుదు • గా నిగమంబుల్.

వ. ఇట్లు దాక్షాయణి పాణిగ్రహణంబు చేసి యవ్వివాహమధ్యంబునఁ బరమేశ్వ
రుండాకస్మికంబుగా నంతర్ధానంబగుటయు. ౧౫౩

— వివాహమధ్యంబున నంతర్ధానుఁడైన యీశ్వరుని దక్షుఁడు నిందించుట. —

కం. కని యుద్విగ్నంబు తనమది, ఘనమోదము తొలఁగ వేడి • కన్నీరొలుక
న్వనటన్ జని జననికి, వినుపించెఁ దల్లి శోక • విహ్వలయగుచున్ ౧౫౪

వ. లక్ష్మీవాణీసహితయై దక్షురాణి తనూజతో నిట్లనియె. ౧౫౫

కం. అపచారమేమివచ్చెనొ, యిపుడీపనికలశఁ దాన • నీశ్వరుఁ డరిగెన్
జపలాక్షి నీవుగ్రతప్మరుఁ, దపమున్ద్రానింపుమింక • ధరుఁ గూర్చెదన్. ౧౫౬

వ. దానఁ బరమేశ్వరుండు నీకుఁ బ్రసన్నుండగు శోకంబు వలదని పలికిన జననీప్ర
భృతుల వచనంబులు విని విషాదంబు గాంచుకొని రయంబుగఁ దపోనిలయం
బున కరిగి తొంటివోప్పున దపోనిష్ఠాగరిష్ఠయై యుండె నంతయు. ౧౫౭

కం. హరుఁడంతర్హితుఁడగుటయు, హరిముఖ్యసురర్షులెల్ల • నతిఖేదమునొం
దిరి బుధులు గమదిగుందిరి, పరమేశ్వరు దర్శనంబు • పాటిలకపుడున్. ౧౫౮

వ. మఱియు నమ్మునీంద్రులు చింతాక్రాంతులగుచు నాత్మగతంబున. ౧౫౯

ఉ. తమకుఁ బ్రసన్నుఁడయ్యు గిరి • ధన్వి తొలంగె ననుగ్రహంబు నే
యమికిదియేమి హేతువో మ • హానుభవాత్మకుఁడైన దక్షుదో
షమొ మఱి యస్మదాదికలు • షంబొ యెఱుంగ వటంచు నాత్మ స
ర్వమునిరసించి శీర్షములు • వంచుక యూరకయుండి రయ్యెడన్. ౧౬౦

వ. ఇవ్విధంబున సకలదేవ ముని గణంబులు దేవపత్నులు దాక్షాయణితోడఁ
గూడి శోకాక్రాంతులగుటయుఁ గనుంగొని దక్షుండు క్రోధంబునొందక క

ల్యాణమంటపంబున నుండు బృందారక బృందంబుల కిట్లనియె. ౧౬౧

క. సురలార! యేను జేసిన, చరితంబిది యేమి యొక్క • ధూర్తవతంసుం
డురగేంద్రభూషుం డీగతి, తరుణియు నాధ్యాసునకుం బోవం • బాసియె చెపుడా.

క. నీనిం బిలిచిరే ద్విజేంద్రు, తానేమిటకు వచ్చి నాను • తక్క బ్రార్థించె
న్వానికిం దల్లిం దండ్రిం, గానము శుచిగాడు కాడు • గాచు నిరతమున్. ౧౬౩

క. అటువంటి వానికేన, కృటమోహమతి ప్రఫుల్ల • కమలదళాక్షి
న్నిటలజ శేచంద్రరేఖన్, గుటిలాలక నాదుసుతను • గుత్తుకం బెసగన్.

క. మీ సన్నిధిని పుడేనన్, భాసురతరలీల నొసంగి • పరిణయ మిట్లున్
జేసినచో నపకీర్తిన్, జేసెన్ సర్తకుండు ధూర్త • శేఖరుండిట్టా. ౧౬౪

క. ఈహాహా యిటువంటి చేష్టలు, రహిం జేయంగ నగునె తాను • బ్రాహ్మణుండయ్యున్
సహజగుణంబను విడుచునె, మహీమండలిలోన నెట్టి • మనుజుండైనన్.

వ. అని యిట్లనేక విధంబులం బద్మజసుతుండు వేల్పులతోడం బలికి వారివారి నిజనివాసంబులకనిచె; నది మొదలు దక్షునకు లోకశంకరుండైన శంకరునందుం గ్రోధంబు సంజాతంబయ్యె నంతయు. ౧౬౫

—• ఈశ్వరుండు గౌరినిం గైలాసంబునకుం గొనిపోవుట •—

తే. ట్లుబహుకాలమునరన • యన్నిభపురాణి, దక్షకన్యక బహుతపో • దక్షయగుచు
కాయమున కార్శ్యము జనింప • ఘననియమము, దనరనుండినచో నిందు • ధరుని కరుణ. ౧౬౬

వ. అమ్మహాదేవి ననుగ్రహింపం దలంచి క్రమ్మఱ నమ్మహాదేవుండు కుతూహలంబున భూతి రుద్రాక్ష భూషణుండును ధృతకాషాయ వసనుండును శింజన్మణి మంజీర నాదనాదిత దిఙ్ముఖుండును జటాధరుండును కపాలమాలికా వృతమకుటుండును శూలకపాల పాణియునగుచుం దాపస వేషంబునం జనుదెంచిన మునిపుంగవునిం జూచి గౌరి లేచి కృతాంజలియై యతని కర్ఘ్యపాద్యాద్యుపచారంబు లొనర్చి యాసనంబిడి వినయంబున మ్రొక్కి లనిలిచె నాసమయంబున. ౧౬౭

క. పరమాత్ముం డిందుశేఖరుం, బరిగొని సంస్తవము లొప్పు • బ్రహ్మాదిసురల్

పరిమళములు గ్రమ్ముకొనఁగ, విరులున్ వర్షించిరమిత విభవంబలరన్. ౧౭౦

వ. అంత మహాదేవునకు జగదంబ పరమహర్షంబునఁ బ్రణమిల్లి భక్తియుక్తం
బగు మనంబున దేవా! మదపరాధంబు సహించి కరుణా కటాక్షంబున న
న్నురక్షింపుమని సుధామధురోక్తులఁ బ్రార్థించిన విని యాదరంబున. ౧౭౧

మ. కరుణాంభోధి సుధాంశుమౌళి మదిలోఁ గౌతూహలంబొప్ప ని
ర్జరులున్ గొల్వఁగ నబ్జవాసిని వృష స్కంధంబుపై దావలన్
గరపద్మంబునఁ జేర్చి వేగఁజని య కైలాసమున్ జేరి సు
స్థిరభాగోన్నతినుండి దివ్యమహిమన్ సింహాసనాసీనుఁడై. ౧౭౨

— దక్షుఁడీశ్వరునిపైఁ గోపించుట. —

వ. అంత నయ్యీశ్వరి పరిచారికాజనంబు తపోగృహంబున నుండక భయంబు
నఁ జని దక్షునితోడఁ దద్వృత్తాంతంబంతయు నెఱింగించిన నతఁడువినితన
దండనుండు వేల్పులఁ గని యిట్లనియె. ౧౭౩

మ. మునుపేతెంచి వివాహముం గృహమున న్ముమ్మున్ వచింపన్ జేసి చ
య్యనఁ జోన్మ్రెరి నేను తస్కరవరుం డాతండిట న్వచ్చి నా
యనుజన్ దోడ్కొని పోయె శౌర్యమున నత్యంతంబు గర్వంబుతో
నను లెక్కింప కొకింత దుర్యశము దీనన్ నాకుఁ గల్గెన్ గదా. ౧౭౪

తే. తల్లిదండ్రుల యనుమతి దక్కజగతి, నెవ్వఁడేని యుఁ జేయఁడు నిట్టి కార్య
మెంచు నుద్వాహ మొనరింప నెఱుఁగఁడితఁడు, వినియుఁ గనియు నెఱుంగఁ
డవ్విధ మొకింత. ౧౭౫

క. ఈతఁడు బిక్షుకుఁడెన్నఁడు, భూతలమున నివ్వివాహముల్ జేసియు బ్ర
ఖ్యాతముగఁ జూచి యుండిన, నీతీరున నేలఁ జేయు నెల్లరు నగఁగన్.

వ. అని బహువిధంబుల దక్షుండ వ్వేల్పుల మోహింపఁబలికి వారల నిజస్థానంబు
ల కనిచి పరమాత్ముండగు శంభునందుఁ గోపంబు దీపింపఁ బ్రత్యహంబు
శివదూషణ పరుండయ్యె నంతయు. ౧౭౬

ఉ. అంతముకుంద ముఖ్యసుర లందఱు కొండల మందు చన్ సతీ
కాంతుని నిందమోలి సిరి కంధరు నిందయొనర్చె నక్కటా
యెంతయు హాసినొంటగలఁ డింక సలిపింపఁ దలఁతు దక్షుఁడు

త్యాంత దురాత్మ పేని వీడ ♦ నాశికనుండెడఁ బోవఁ గూడునే. ౧౬౯

వ. ఇప్పుడెన్ని భంగుల నేనియు మనమిందఱ మప్పాపాత్మునకుఁ దెలియఁ జెప్పి యప్పరమేశ్వరునింద నివర్తింపఁ జేయుదమని నిశ్చయించి యొల్లరిట్లనిరి.

క. దక్ష! సమస్తలోకా!, ధ్యక్షుండవు సకలకళల ♦ దక్షుఁడ వస్మ
దక్షకుఁడవు నీసుత నిటు, లాక్షునకును సంగినావు ♦ హర్షంబెసఁగన్. ౧౭౦

క. జామాతయయ్యెనీకున్, సోమకళామౌళియతని ♦ శుభకర వచన
స్తోమంబుల భూషింపక, నేమిటికై నింపఁ జేతు ♦ వీశ్వరు నభవున్. ౧౭౧

క. ఇలనెవ్వఁరైన సంతస, మలరఁగ సంబంధమైన ♦ యటుమీఁదటఁ ద
త్కులశీలాదుల నెంతురు, తలపోయఁగ వలయునున్నె ♦ తత్త్వజ్ఞ నిధీ. ౧౭౨

వ. కావున నతిరయంబునఁ గైలాస నగరంబున కరిగి భవత్తనూజను జామాత నుంగని యమ్మహాదేవునితోడ సంధి చేసుకొని రమ్మనవుఁడు. ౧౭౩

— ♦ దక్షుఁడు పుత్రికను నల్లునిఁ జూడ నేగుట. ♦ —

క. వారలగంభీరోక్తులు, సారెకువిని దక్షుఁడంత ♦ శాంతుం డగుచున్
గారాబుకూతునల్లునిఁ, గూరిమిఁగనఁజని యె రజిత ♦ కుధరంబునకున్.

వ. ఇట్లుచని యిందుశేఖరు మణిమందిరద్వారంబు సేర నప్ప్రతిహారులతని శివ సమ్ముఖంబు తదాజ్ఞవడయక గానేరదందాక నిందువసింపుము; కాదేని వచ్చి యు నెడ కరుగుమనిన దవ్వారికుల వచనంబులు విని దక్షుం డిట్లనియె.

క. నా దుహితం జామాతను, సాదరమతిఁజూచుచేట్కుఁ ♦ జనుదెంచినచో
నాదు హితంబానఁగూర్పక, రాదెనిలుపదగునె మీరు ♦ ద్వారమునన్. ౧౭౬

వ. అనిన వార లతని కిట్లనిరి. ౧౭౭

శా. ఓరీమూఢ! దురాత్మ! దక్ష! వినరా ♦ యూహింప నేకార్యముల్
గౌరీవల్లభుసత్కృపన్నడసి లో ♦ క శ్రేణినిష్కంటకం
బై రాజిల్లఁగ నేలుచు న్నటకటా ♦ యశాంతి మీవిట్లు గ
ర్వారూఢిన్ బరమేశు దూషణముఁ జే ♦ యన్బూనితే దుర్మతీ!. ౧౭౮

క. ఆరక్కసులకునేనియు, నారంబయినట్టిబుద్ధి ♦ జనియించు గదా
గోరంతయైనపరిజ్ఞా, ధారేయత యేలనీకుఁ ♦ దప్పెగుమతీ!. ౧౭౯

వ ఇప్పుడు భవన్ముఖాలోకన సంభాషణంబులు మాకనుచితంబులు. ౧౮౦

చ. పురహరుసేవ యందుమది ♦ బుద్ధినిజంబు జనించెనేని శం

కమలసమయంబు గాంచి పూడి ♦ గన్నవరతుఁ భవదాగమంబు నీ
శ్వరుని యనుజ్ఞయైన నట ♦ నత్తుఁ బ్రసన్నిధి కీవు విల్వ సు
స్థిరమతిగా నిచోఁ జనుము ♦ శీఘ్రము వచ్చిరి తాఁగ్రివ గ్రిమ్మరన్. ౧౯౧

వ. అనిన వారలవచనంబులు విని ఛిన్నమనస్కుండై మరలి కోపంబున గణ్ణం
ధుర్యమొకట నిట్లనియె. ౧౯౨

ఉ. వారిజసంభవాదిసుర ♦ వర్యులు మద్వచనం బాకింలేయఁక్
వారకయుండు రేను నియ ♦ మించిన కార్యములందు నెవ్వరున్
వారలకన్న శంకరుఁ ♦ వైభవమెంత దలంప మీఁప్రభున్
ధారకరాట్కిరీట నికఁ ♦ దాను భజింపను జవ్వ యాత్మలోన్. ౧౯౩

—* దక్షుఁడు రుద్రునిఁ బూజింపవలదని దేవతల కాజ్ఞాపించుట *—

వ. వినుండేను సకలసురలకుని యూపనుండనగుదు; నేన జగత్ప్రవర్తన నివర్తన దక్షుండ; సకల జనసంహారకుండ; జగత్ప్రభుండ; కార్యాకార్యంబులెఱుంగని దుహితృజామాతల వచనంబులు విని మీరలిట్లనకోధించితిరి గావున రుద్రునకు యంబులగు నమస్క్రియాస్తుతి ధ్యానంబులు మొదలైన యవియెల్ల వేలుపుల నిటమీఁదఁ జేయకుండ నాజ్ఞాపించెదనని దవ్వారి కులతోడ రోషంబునఁ బలికి దక్షుండు గ్రిమ్మర నానాలంకార మండితంబగు నిజపురంబుఁ జేరి యందు బ్రహ్మాది దేవగణంబుల రావించి యిట్లనియె.

ఉ. ఓసురవర్యులార! యుచి ♦ తోక్తుల మీరలు బంపఁగాఁగదా
నా సుతనల్లునిం బ్రియము ♦ నఁ దిలకింపఁగ వెండికొండ కు
ల్లాసమెసంగఁ బోయితి న ♦ లక్ష్యము సేయుచు ద్వారపాలకుల్
చేరి నన్నవజ్ఞ యాడి ♦ చెప్పెడి దేమిక లజ్జయయ్యెడిన్. ౧౯౪

తే. శంభుసన్నతి లేకత ♦ త్సవిధమునకు, నరుగనీకెట్టులగునోవ ♦ రాత్మ! యిపుడు
నీముఖంబునుజూడ రా ♦ దేము పొమ్ము, టంచు నిష్ఠుర వచనంబు ♦ లనిరి నన్ను.

క. వారలదోషము గాదది, యార యజామాత్రుకీనయ ♦ లాడుకొనినదు
ర్వారోక్తులు విని దానన, నీకేతి నన్ను బలిక్కి ♦ రింతయుఁ గాకన్. ౧౯౫

వ. మఱియు నాయందొకింతయైన దురితంబు గలదేని యు నభిమానరహితుఁడనై యేను వారల నవలోకింపఁ బోవుటెట్లు; వెఱ్ఱిమాటలింకేటికి సావ

ధానంబుగా వినుండు. ౧౯౯

క. ఇది మొదలు మీరు రుద్రుని, మాదండలపుకుండీతనికి న◆మస్కృతినుతియున్
మొదలైనవిచేయకుండీక, విదితంబుగఁ గ్రాకుడకును◆ గేదు జగములన్.

క. చేసినదోషకపరాధం, బాసిద్ధము మీపదంబు ◆ లయ్యల కీర్తిన్
భాసురమహిమ స్వాండియు, గాసిమొనర్చెదను మిమ్ము◆క్రతుభుజులారా!

వ. అనిసురలకాజ్ఞాపించి శివదూషణంబు సేయుచు బహుకాలంబట్లుండె.

—* బ్రహ్మ శంకరాజ్ఞను గైకొని యజ్ఞము చేయుట. *—

తే. అంతఁగొన్నిదినంబుల◆ కబ్జభవుఁడు, విశ్వనిర్మాత త్రిభువన◆ విశ్రుతముగఁ
గ్రతువొనర్పఁగ దలఁచి వే◆గంబునతఁడ, పేక్షితములైన ద్రవ్యంబు◆ లె
ల్లఁ గూర్చి. ౨౦౨

మ. సవనాధ్యక్షుఁడు ద్రోచనున్ బసు జగ◆ త్స్వామి స్మరంక్షోత్రి శం
భు వెసన్ దోడ్కొని వచ్చి భక్తిదనరన్ ◆ బూజించి హవ్యంబు లి
త్తు విశేషోజ్జ్వలుఁడైన దక్షుఁడతనిన్ ◆ దూషించు గాకేమి యా
శివునిన్ భూతి సపర్యలన్ దనుపుదున్ ◆ సిద్ధంబు మున్మాటికిన్. ౨౦౩

తే. కలుషచిత్తుండు దక్షుండ◆గర్వమెసఁగ, నించుకేమేనియన జేసి◆ తేచ్చనాను
దేవతత్త్వంబుధరణిసె◆వ్వానికేని, ప్రాణమంబాస వానికి ◆ భయముగల్గు.

వ. మఱియుఁ బ్రాణేశ్వరుండగుచు బినాకపాణియుఁ గృత్తివాసుండునునగు నమ్మ
హాదేవుండు నన్నురక్షించునని సత్యలోకంబు నందుండి కైలాసంబున కరి
గి యందీశ్వర మందిరద్వార ప్రస్థితుండగు నందినిఁగని ప్రణమిల్లి యతని
వలన నిజాగమనం బెఱుంగఁజేసి తదాజ్ఞ నీశ్వరు సన్నిధానంబువకుఁ జని
నిరతిశయ భయ వినయ సమన్వితుండై దండప్రణామంబు లొనర్చి యిట్లు
ని ప్రార్థించె. ౨౦౪

మ. కరుణాంభోనిధి! దేవదేవ! త్రిజగ◆ త్కళ్యాణ సంధాయకా!
హర! యజ్ఞేశ్వర! భక్తవత్సల! విభూ◆ ప్రభూ! మహాదేవ! య
ధ్వర మేఁ జేసెద వచ్చి యచ్చటి హవి◆ ర్ద్రవ్యంబులన్ మీరు సా
దరత న్మాందరఁ గైకొన న్వలయు నే◆ధన్యత్వమున్ జెందఁగన్. ౨౦౫

వ. అని కమలగర్భుండు పలికినఁ బరమేశ్వరుం డతనిఁ గరుణించి. ౨౦౬

క. చతురాస్య! సదుక్రతువున, కతిశయమగు నస్మదీయుఁ ♦ డగునందిని స
మ్మతిఁ బనిచెదనని మంద, స్మిత మొలయఁగనని చెనప్పుడు ♦ శ్రీరమణుఁడనిన్.

వ. పితామహుండును బరమేశ్వరునకు నమస్కరించి తదనుమతిఁ గొని వెడలి దక్షుకడకుఁ జని యతనికి సవనారంభ విధంబు దెలిపి మేరు నగరంబున కరిగి తచ్ఛిఖరంబున మనోహరంబగు మనోవతీ పురంబు నందు నిలిచి శుచియై యజ్ఞంబున కుపక్రమించె; నాసమయంబునఁ గైలాసంబున నుండి మహాతేజస్కులైన బ్రహ్మాత్మజులఁ దోడ్కొని హరిప్రముఖ నిఖిల దివిజులు నరుదెంచి రచ్చట. ౧౦౯

క. శ్రీరమణాదులకుఁ జూప, చారంబులొనర్చి ముదము ♦ సంగతగుణో
ద్దాముఁడు దక్షుఁడు వచ్చిన, నాకతన నాదరించె ♦ నతని సపర్యన్. ౧౧౦

వ. అంత విరించి దక్షునకు ననుమతిఁ బీఠంబున వసించె; నయ్యవసరంబున. ౧౧౧

క. ఇంమథనునాజ్ఞఁగైకొని, నందియనుచు దేర లేచి ♦ నాళీకజుఁ డా
నందంబున నతని కలిసి, యందమిడి పూజలొసగె ♦ పరభక్తి మెయిన్. ౧౧౨

— ♦ శంకరేశ్వరుఁడు దక్షుని శపించుట. ♦ —

వ. ఇట్లుఁ బూజించి విరించి యమ్మహామహమున కగ్రభాగంబున మహార్ఘ్యంబైన దివ్యసింహాసనం బొసంగి యతని తోడ నరుదెంచిన శతకోటి సంఖ్యాకంబులైన గణంబుల కెల్ల యథార్హ పీఠంబులిడి సవన దీక్షితుండై నట్టి యెడ దక్షుండు బహుగణ పరివృతుండైన శివప్రమథుని శైలాదిఁ గని.

శా. గోవిందాదులు పీఠ స్థలమునన్ ♦ గూర్చుండ నిర్వంక ల
క్ష్మీవాణీప్రభృతుల్ భజింపఁగ మహా ♦ సింహాసనాసీనుఁడై
ప్రావీణ్యంబు సెలంగ నీసభను రు ♦ ద్రద్వారపాలుండు గ
ర్వావిష్టుండయి యుండఁగాఁదగునె యీ ♦ హా యగ్రభాగంబునన్. ౧౧౩

క. అలఘుక్రూరుని నీనిన్, బిలిచినవాఁ డెవ్వఁడిపుడు ♦ ప్రేమాతిశయం
బలర నని కినుక దక్షుఁడు, నలువనుగని పరుషభాష ♦ ణంబులు పలికెన్.

చ. సరసిజగర్భ! నీవిపుడు ♦ శంకరువాకిట నుండు నీచునిన్
గరిమను దోడి తెచ్చి మణి ♦ కాంచనపీఠ మొసంగి ముందరన్
గరమతిభక్తిఁ బూజనుడఁ ♦ గాఁదగునే జనకుండ వంచు నీ
గతుణమగాచితి స్మరి యొ ♦ కంటిటు చేసినఁ ద్రుంతు శీఘ్రమున్. ౧౧౫

శా. హవ్యం బర్హిముఖుల్ కపాలికొసఁగన్ ♦ యాగంబులో మున్నుగా
సేవ్యుల్ మాధవ ముఖ్యులండ నిఁక సు ♦ శ్రేయంబుగా వీరలన్
హవ్యప్రీతులఁ జేయు వేదముల నెం♦దైనన్ శివోత్కర్షసం
స్తవ్యం జేసియు నప్రమాణమని యెం♦చన్ బోలు నాయాజ్ఞచేన్. ౨౧౭

వ. వినుము రుద్రుండు క్రూరస్వభావుండును తామసుండును నగు; నతని వాకిటఁ గొలుచు వీఁడు నట్లనక్రూరహృదయుండని దుర్భాషణంబులు పలికిన.

క. వినియవియుఁ జంది శివశివ, యనికర్ణయుగంబుమూసి ♦ యఖిలేశసమానం
బునఁదలఁచి మహాపద్గణ, ఖను దక్షునిఁ గోపదృష్టిఁ ♦ గని యిట్లనియెన్.

ఉ. అక్కట! నీకు సన్నిహిత ♦ మయ్యెనె మృత్యువు దక్ష! యోరి నీ
వెక్కడ దేవదేవుఁ డతఁ ♦ డెక్కడ నీగతి నిందసేతురే
యక్కనకాద్రిధన్విఁ గరు ♦ ణాంబుధి నవ్వఁడు నింద చేసిన
న్నిక్కమువానిఁ బట్టుకొని ♦ నాలుక బ్రిద్దలు గాఁగఁ గోయ్యరే. ౨౨౦

వ. అని పలికి క్రమ్మర నిట్లనియె; ఓరీ దుష్టాత్మా! దోషంబని దలంచక శివదూషణంబొనర్చు మహాపాపాత్ముల నిష్కృతీశ్వరేచ్ఛ యెట్లుకోయని విడిచితిఁ గావున నిమిషమాత్రంబు జీవింపు మిటమీఁద మూర్ఖుండవై యుంచు కేమేనియు దూషించితేని మఱియు సభాయుధంబున భవచ్ఛిరంబు ఖండితంబగునని మనంబునఁ దెలియుము. ౨౨౧

మ. పరమేశుండగు చంద్రమౌళికి హవి♦ర్భాగంబు లేదంటి వ
ధ్వరమందు న్నను గర్వమొప్ప విను మె♦వ్వారేని పూర్వంబ యీ
శ్వరనాథుండగు వామదేవునకు హ♦వ్యంబీనిచో వేగఁ ద
చ్ఛిరముల్ భిన్నములౌ సదాజ్ఞ ధరణిన్ ♦ సిద్ధంబుగా దుర్మతీ!. ౨౨౨

క. భ్రాంతభవత్సంపదలిఁక, శాంతములగు నీశ్వరేచ్ఛ♦ జగతిన్ బహుసి
ద్ధాంతమునీశ్వరమాశ్రిత, చింతామణి శంభునింద ♦ సేయుటకతనన్. ౨౨౩

ఆ. మఱియు నీకు నొదవు♦ మహిమగర్హితముగు, నజశిరంబు విను దు♦ రాత్మ! నీదు
పరిసరమున నుండు♦ పాపాత్ముల శిరంబు,లన్ని భిన్నములగు ♦ జన్మమునను.

క. ధరమఱియు ఘోరపద్మని, యురుబాధల నిరులఁ దోలఁగి ♦ యుండెదరనిని
ష్ఠురముగ శపించె నందీ, శ్వరుఁడును నిమిషమునఁ జనె ని♦జగణంబులతోన్.

వ. ఇట్లు జని కైలాసంబు సేరి బాలేందుశేఖరుంగని ప్రణమిల్లి తద్వృత్తాంతంబంత

యుం దెలిపి యమ్మహాదేవు ననుజ్ఞ ద్వారంబుం గాచియుండె నంతనిక్కడ.

క. సంవత్సరముఖ్యాఖిల, బృందారకులమ్మునీంద్ర ♦ బృందము నంత
న్మందిరమనములం దేజగు, డిందెన్ ద్విజపఙ్క్తి కింక ♦ గాంచిన దిగులున్.

వ. అయ్యవసరంబున విధాత ఖిన్నుండై నంది దక్షులకు వెఱచి కలహమూలంబైన యీ యధ్వరంబు సేయుటకన్న మిన్నకుండుట యుత్తమంబని మనంబున నిశ్చయించి సవనారంభంబు డిగి యూరకుండె; దక్షుండును గోపదుర్లక్ష్యుండగుచు నిజపురంబు సేరె; నఖిలసురలు తమతమ నివాసంబులకు యథాయథంబుగాఁ జనిరంత. ౨౨౮

క. అది మొదలు నంది శాపము, మదినిం దలంచి సేయరైరి ♦ మఖములు నెచటన్
త్రిదశులు భూసురులెవ్వరు, వదవడి సాధ్వసమునొంది ♦ బహుకాలంబున్.

—♦ దక్షుండు రుద్రరహితముగా యజ్ఞము సేయఁ బ్రారంభించుట. ♦—

క. అంతం జతుర్ముఖతనయుండు, సంతసమున జన్న మొకటి ♦ సలుపుటకు నిజ
స్వాంతమునం దలంచి దివిష, త్సంతతి రావించి మగుడి ♦ చతురతం బలికెన్.

క. దివిజవరులార! తగునే, సవనములు డుగుట యు నంది ♦ శాపభయముచే
సవనమిపుడొనర్చెద రు, ద్రవర్జితముగఁ గనుఁగొనుఁడు ♦ త్రాసరహితులై.

వ. వారలు క్రమంబున రుద్రరహితంబగు యజ్ఞంబొనర్పుండని పలికె విశ్వకర్మను నిమిషంబున రావించి విశాలంబైన యొక్క యజ్ఞశాల నిర్మింపు మనవ్వుఁడు సురవర్ధకి దదనుమతి భాగీరథీ తటంబునం బావనతరంబగు నొక్కరతల ప్రదేశంబునందు సహస్రయోజనాయామంబైన ప్రాకారంబును గోపురాట్టాలక వలభీహర్మ్యాదులును వాపీకూపతటాక వృక్షారామంబులు నచ్చటప్పటుచున్న వ్యంజన సదనంబులును దధిఘృత క్షీర మందిరంబులును మృగమదచందన ఘనసారాగారంబులును కాంచన కలధౌతరత్న విహూతన వస్త్రాభరణ గృహంబులును యూపోపకరణ భవనంబులును శతయోజనవిస్తీర్ణంబగు నుండ మంటప వేదికలును బహువిధ చిత్రశాలలును నిలింపగణనివాసస్థానానేక వివిధ మణిఖచితాసనంబులును జెలువొంద నతిసుందరంబుగా యాగశాల సృజించి దక్షునకుం జూపిన ౨౩౨

ఉ. ఆమఖశాలఁ జూచి ముద ♦ మందుచు దక్షుఁడు కామధేనుచిం
తామణి కల్పవృక్షముల ♦ దండకుఁ బిల్చి సమస్తయాచన
స్తోమములెల్ల నుల్లసిల ♦ సొంపెసఁగన్ సకలార్థజాలముల్
కామితముల్ ఘటింప నొసఁగ ♦ న్వెసఁ బంపె సమంచితంబుగన్. ౨౩౩

తే. అవనిసురులకుఁ బ్రదివేఁ ♦ నన్న మొసఁగ, వెనసి యోగీంద్ర వేదవదు ♦ వెలఁబనిచె
ముజ్జ్వాదులు నిడఁ గ్రభ ♦ మార్ష మొసఁగ, దక్షుఁడభ్యాగతులకు న ♦ ధ్వరమునందు.
తే. సృష్ట్రివంబులు మొదలుగాఁ ♦ జెలువెసఁగు, నఖిల యాగోపకరణంబు ♦ ల
సుప్రపరుప
విశ్వకర్మయు దూతల ♦ విధితనూజుఁ, డని చెనముకులఁ ♦ బిలువంగ యాగమునకు.
వ. ఇట్లు భటులచేత నాహూతులై హరివిరించి ప్రముఖ నిఖిల సురగణంబులును మహామునులును చంద్రసూర్యులును నానాదేశ సంస్థితులైన ప్రసిద్ధులగు విప్రవర్యులును దైత్యదానవులును కుటుంబ సహితులై యజ్ఞంబు సూడ నరుదెంచిరప్పుడు. ౨౩౬
తే. బ్రహ్మనిష్ఠులఁ బ్రథమంబు ♦ బ్రహ్మసుతుఁడు, పూజనలిపెను మణిపీఠ ♦ ములు
నొసంగెఁ
బిమ్మట సుపర్వమానుల ♦ వేరవేర, భక్తిఁ బూజించెఁ దమతమ ♦ భావములర.
వ. ఇట్లు దక్షుఁడు యథాశాస్త్రంబుగా నర్చించి సకలదేవగణంబుల మధ్యంబున దక్షుండు నివసించె; నప్పుడు లక్ష్మీవాణీపులోమజలు దక్షిణ దేవపత్నులును బహుమశోభనంబును వెలసియున్న గృహంబుఁ బ్రవేశించి యానారీమణి యొనరించు సకలోపచారంబుల వలన సంతుష్టలైరంత. ౨౩౯
క. కనుఁగొని చాపల దక్షుం, డని మెక్క సురమానిగణము ♦ లం దెవ్వఁడిం
దును రాడయ్యెఁ జెప్పుమా, మనమున భయముద్భవిలంగి ♦ మక్షవిధము నరా.
వ. అనిన, చారు లిట్లనిరి. ౨౪౦
సీ. ఘనతపోధనుఁడయ్య ♦ గస్త్యుఁడు రాడయ్యె, రాడయ్యె మత్రియు నా ♦ రనుఁడు నిటకు
సాంగవేదాధ్యయ ♦ చతురులు సనకాది, మునులును రారైరి ♦ ముఖ్యులైన
యత్రి వశిష్ఠ మ ♦ హర్షులు రారైరి, మహిత దధీచియు రాక ♦ మసలె సువ్వె
భృగుపరాశరమునుల్ ♦ పిలిచిన రారైరి, రాడయ్యె నీ జమదా ♦ గ్న్యసుఁ డిటకు
తే. జగదధీశ్వరునిచ్చె నీ ♦ నల్లుఁ జన్న, మిదియు నిందించి చెప్పెడి ♦ దేమి సామి
యనిన దూతల వచనంబు ♦ లాలకించి, పాపిదక్షుండు నవ్వుచుఁ ♦ బలికె నపుడు.
తే. రుద్రభక్తులు వీరలు ♦ హర్షిమీఱఁ, గాన రారైరి నాదు యా ♦ గంబునకును
వారు రాకున్న తక్కువ ♦ పడిన దేమి, యనుచు నాగ్రహోదగ్రత ♦ నాడె మదిని.

వ. అమ్మునీంద్రుల నిట్లు ధిక్కరించి దక్షుండు పలుకు నాసమయంబున శిష్య
ప్రశిష్య సహితంబుగాఁ దపోధనసుధామరీచి దధీచి చనుదెంచి రఁ గనుం
గొని యతండు రుద్రభక్తుండు గావున నావలని భయంబున నడుదెం
చెనని నిశ్చయించి. ౨౮౩

ఆ. అబ్జభవప్రభృతముఖుఁ ♦ దక్షునిచండుని, శాసనంబు నిడిమి ♦ నాదరమున
నతనిశిష్యజనులు ♦ నంతటఁ గూర్చుండఁ, బెట్టె పీఠములను ♦ బ్రియ మెలర్ప.

వ. అంతఁ దధీచి దక్షుం గని మహోక్తిఁ బిలువఁ బనిచి తన విస్ఫురగంభీర వచనం
బుల నడిగె నప్పుడు. ౨౮౪

ఆశ్వాసాంతము.

మ. కలధౌతాచలవాస! వాసవపురీ ♦ కల్లోలినీమాలికా
విలసన్మస్తకభాగ! భాగదిమభాగ్వైభ్యాత్తసోమార్కశో
జ్జ్వలనోదంచిత నేత్ర! నేత్రదళితా ♦ శాంతప్రభాకారకో
జ్జ్వలదోర్విభ్రమరాగరాగభరిత ♦ స్వాంతారిదర్పాపహా!. ౨౮౫

క. ధారాధరనిభకంధర!, ధారాధర దక్షత్రిపుర ♦ దానవశిక్షా!
ఘోరకురీముఖవాగక, భూరమణాధ్యక్షపక్ష! ♦ బుధసంరక్షా! ౨౮౬

పృథ్వీవృత్తము॥ నటాతట తరంగిణీ ♦ సలిల సేచితస్థాణుతా
స్ఫుటీకరణశాలవి ♦ స్ఫురితపృక్ఛిఖాపల్లవా!
కటిస్థలముహుర్నట ♦ త్కరటిచర్మవిభ్రాజితా!
పటిష్ఠనుజవిక్రమ ♦ ప్రశమితామహావ్రజా!. ౨౮౭

గద్య — ఇది శ్రీసకలసుకవిజనానుగ్రహ పాత్రకాశ్యపసగోత్ర
కోడూరి మెల్లనార్య పౌత్రశంకరామాత్య లక్ష్మాం
బికా తనయ వినయ విధేయ బాల సరస్వతీ
నామాంక వేంకటాచల కవి ప్రణీతంబైన
శ్రీస్కాందంబను మహాపురాణంబునం
దు శంకర సంహితను శివరహస్య
ఖండంబున దక్ష కాండంబు
నందుఁ బ్రథమాశ్వాసము

సంపూర్ణము.

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః.

శ్రీస్కాందమహాపురాణము.

దక్షకాండము - ద్వితీయాశ్వాసము.

మద్భైరకురీపుర
ధామ కనద్ధామలింగ! ♦ ధరణీవరసు
త్రామజ! ముఖవాగమసుధా
త్రివహితేశాంతరంగ ♦ శ్రీశివలింగా!. ౧

వ. అవధరింపుము మఱియు సూతుండు శౌనకాదిమహామునులకిట్లనియె; దధీచి యిట్లడిగిన విధాతృసూనుం డిట్లనియె. ౨

— ♦ దక్షుండు రుద్రునిఁ బిలువకుండుటకుఁ గారణము వచించుట. ♦ —

మ. మునుచంద్రార్ధకిరీటుఁ డీశ్వరుఁడు స ♦ మ్మోదంబుతో నాతనూ
జను బాణిగ్రహణంబుఁ జేసికొని స్వే ♦ చ్ఛన్ వెండ్లి సాంగంబుగా
క సదృగ్వ్యండయి చోరత న్మగుడి నే ♦ గన్వచ్చి నాకన్యకన్
గొనిపోయె న్మహి వంచకుండితఁడ హా ♦ క్రూరాత్ముఁ డెంతేనియున్. ౩

వ. అట్లయ్యు నయ్యీశ్వరుఁ గనుంగొను కుతుకంబునఁ గైలాసకుధరంబున కేఁగిన నందుఁ దత్ప్రతీహారులు నన్ను ద్వారంబున నిరోధించి దుర్వాక్యంబులు పలికి రడి యల్లుండె. ౪

ఉ. నాసదనంబు సేరి యట ♦ నాప్రియ పుత్రిని గౌరి మాయచే
మోసముఁ జేసి యెత్తుకొని ♦ మూర్ఖత శంభుఁడు వోయెనంచు న
బ్జాసను సధ్వరంబునను ♦ హవ్యము సంగక యుండ వీని కే
సేసితి నాజ్ఞ నిప్డు విధి ♦ చెంగట నంది దురాగ్రహంబునన్. ౫

వ. ఆసభాస్థలంబునఁ గోపంబున లేచి యెవ్వరేని మహాదేవున కధ్వరంబున హవ్యంబొసంగకుండిన వారిశిరంబులు భిన్నంబులు విశీర్ణంబులగునని శపిం

చి నాపలనభయంబున సరిగా; నమ్మర్దళా ఘాతకు వచనంబులు వినినయ ది మొదలుకొని సకలదేవతలు సాధ్వసంబున రుద్రవిరహితంబైన యాగం బునకు వచ్చిరి. ౬

శా. ఈనైలింపగణంబు గణ్యముగునే ♦ యీనందివాక్యంబు తే
జోనర్ఘ లక్ష్యమొనర్తునే నవ మన ♦ శ్యంబేను గావింతు నీ
శానుఁడ్గాదని యేతదర్థము సమ ♦ స్తంబైన దేవాళినిన్
మానిప్రార్థితముఁ బిల్పించితి జగ ♦ న్మాన్యస్థిరిపూ ధుర్యతన్. ౭

వ. ఇప్పుడీజన్నంబునకు మహానుభావుండగు నీవరుదెంచుట వలన నాయత్నం బు సిద్ధంబయ్యె. ఇంక నొండు విచారంబు లేదని దక్షుండు పలికినఁ దపోధ నాగ్రణియైన దధీచి హసితవదనుండై కరంబు దట్టి బెట్టుగ రోషంబున ని ట్లనియె. ౮

దధీచి శివోత్కర్షను గూర్చి దక్షునితో వదించుట.

క. శివరహితముగనొనర్చిన, సవనంబెద్ది యధికదురిత ♦ సంపాదనమా
భువిననుచుం బలికి మహాసం, బు వహించె దధీచి యుగ్రుఁడు ♦ భూసురులారా!. ౯

వ. అంత దక్షుండు దధీచి రోషప్రేరితుండై యమ్మునికిట్లనియె. ౧౦

తే. శంభుభక్తుండవీవహా ♦ సత్యమరయ, నేల పందించి నగవొంద ♦ బిల్లునను
నను చుంద్రహీనాత్మజుఁడు పల్క ♦ నప్పుడతనిఁ, గనుఁగొని దధీచి యిట్లనె ♦
గరిమ మెఱయ. ౧౧

తే. సకలశాస్త్రార్థవిదుఁడవు ♦ జగతిపతి!, యధ్వరారాధ్యుఁ డీశ్వరుఁ ♦ డాతనివిడిచి
యాగమొనరింపఁ బూనుట ♦ యర్హమగునె, యకట! నీయవివేక మేమను
నఁగవలయు. ౧౨

సీ. బ్రహ్మాదిగీర్వాణ ♦ పశువుల సృజియించి, పాలించుచునణగించు ♦ భర్గుఁడతఁడు
సకలజంతువులకు ♦ జనకుఁడై వర్ధిల్లుఁ, బరమాత్మ యతఁడు ♦ ప్రస్తుతింప
హవ్యస్వరూపుఁడు ♦ హవ్యభోక్తయునగు, హవ్యవాహనతండ్రి ♦ యగునతండు
యజ్ఞకర్తయు మఱి ♦ యజ్ఞరక్షకుఁడగు, నఖిల జగత్ప్రభుఁ ♦ డరయ నతఁడు
తే. శిప్రునిం బలుకునా నాగమ ♦ శిఖలు జగతి, వేరె యాతని మించిన ♦ వేల్పుగలఁడె
తెలిగియుండి వనామన ♦ గావఁ జడుఁడె, యధ్వరంబున నభ్యర్థ్యుఁ ♦ డగుచు నిప్పుడు.

శా. పారమైశ్వర్య విధాయకుం డితఁడెపో ♦ బ్రహ్మాంబుజాక్షాదిని
ర్జరసంఘంబుల కెల్ల కర్త యితఁడే ♦ సత్యం బితండే పరా
త్పరమా బ్రహ్మయితండు సువ్వె జగముల్ ♦ పాలించు దేవుండు శం
కరుఁడాతం డె త్రిమూర్తులందు పరముం♦ గా ముఖ్యుఁ డెంతేనియున్. ౧౫

మ. స్మృతులున్ బల్కును బ్రహ్మశాధిపతిగా ♦ సోమార్ధ చూడామణిన్
బ్రతిపాదించును రాజవంశజునిగాఁ ♦ బద్మాక్షు సర్వేదచో
దితు సర్వేశ్వరు నీలకంధరు మహా ♦ దేవు స్థలంపంగ వై
తతిమోహాంధుఁడవై మనోంబుజమునం♦ దన్యాయ మిట్లేలకో. ౧౬

క. సవనవిభు రుద్రు వర్జయి, శివుని వర్జించి గుంపుఁ ♦ జేసితివే సీ
సవనమున కేవ్వ ఫలదుఁడు, భువిశాల్మలి సూనములను ♦ బోలినవారిన్.

క. తన జనకుఁ దెలియనేరక, కనుఁగొను నెల్లరకు దంతి ♦ గాఁ బురిదాస్
తనయుండా చందంబునఁ, గననేరవు శంకరున్ జ♦గత్ప్రభు నకటా!. ౧౭

క. సుకృతమునఁ బ్రవర్తిలువా, నికిఁ బాపము సేయనేల ♦ నిగమ పదంబే
టికి వర్జించెదు కుపదం, బకటా యంగీకరించి ♦ యన్యాయమునన్!. ౧౮

వ. కావున నీవు నిన యాగంబునకు నంతరాయంబుగాఁగలదని యీయుత్పాతం
బు సూచింపుచున్నయది. ౧౯

సీ. ఎవ్వానిభయమున ♦ నెపుడుగా వ్వచరించు, భాస్కరుఁడుదయించు ♦ భా
సురముగ
నెవ్వానికలుగుచు ♦ నింద్రుండు కవినేలు, మూర్ధ్యంబుగాయుండు ♦ చుండుఁ వహ్ని
యెవ్వానిధీఁచే ♦ దవ్వులబరువెత్తు, మృత్యువు వేలుపు ♦ నెవ్వనికిని
భయపడుచుండుర♦ హరిత్యహంబెవ్వాఁడు, విగతభయుండయి ♦ నిలుచుచుండు
తే. కాలకాలుఁడు యెవ్వాఁడు ♦ గానిపించు, నట్టిదివ్యమూర్తి యెవ్వరట్టి ♦ హరునకీవు
యాగమున ముసుగా హవి♦ర్భాగ మొసఁగి, యమ్మహాదేవు భజియింపు♦
మాత్మ దక్ష!. ౨౦

వ. అనియిట్లు దధీచి పలికిన దక్షుండు కటు షావిష్ట హృదయుండై మునిపుంగ
వునకిట్లనియె. ౨౧

ఆ. విను దధీచి! నీవ్ర♦ వేమారనుచు నిన, హరునకిప్పుడేను ♦ హవ్య మొసఁగఁ

బ్రథమమధ్వరమునఁ ♦ బ్రథమవిష్ణుఁడైనట్టి, విష్ణుప్రవరునిత్తు ♦ విస్మితముగ.

వ. ఇమ్మహాధ్వరంబున నారాయణుండు పూజ్యుండు సర్వజగన్మయుండునగుఁ ని
దక్షుండు వచించిన నచ్యుతివర్యుండు మఱియు నిట్లనియె. ౨౩

తే. విదితముగ సర్వశాస్త్రార్థ ♦ విదుఁడవిప్ర, ధర నపూజ్యులఁ బూజింపఁ ♦ దగునె నీవు
నట్లు నర్చించితేనియు ♦ నధ్వరమున, దీననృత్యప్రపాటిలు ♦ త్రికరణముగ.

వ. మఱియు సర్వసురపర్వశ్రేష్ఠుండును చంద్రార్ధమకుటుండును మహాదేవుం
డును నగు మహేశ్వరుండు యజ్ఞేశ్వరుండని లోకంబున వేదంబులు ప్ర
శంసింపఁబడుచుండుఁ గావున యజ్ఞంబుల నతని నవశ్యంబుఁ బూజించవల
యునని దధీచి పలికిన వెండియు దక్షుండిట్లనియె. ౨౪

సీ. ఘనదీప్తియుతుల నే ♦ కాదశరుద్రుల, నేని దిక్పాలనే ♦ శాను నేని
సాదరంబునఁ బిల్చి ♦ యాగంబునందిప్డు, డాగమోక్తంబుగా ♦ హవ్యమిత్తు
నఖిలరుద్రులలోన ♦ హరుఁడొక్కరుండంచు, వారలకంటెను ♦ వేరె యతని
నర్చింపనేమిటి ♦ కనవుఁ డంబుజభవ, తనయునకు దధీచి ♦ యనిమొరుద్రి

తే. లెల్లరు సమానులగుదురే ♦ యీశుతోడ, భర్గునర్చించివారలు ♦ పరమభక్తిఁ
దత్ప్రసాదాప్తిసాయుజ్య ♦ ధాములగుచు, వెలయుదురుగాద దేవతా ♦ వితతి యందు. ౨౫

తే. అంతమాత్రానె యీరుద్రు ♦ లధ్వరమునఁ, బూజ్యులగుదురె యీశ్వరుఁ ♦ బోలె జగతి
వారు సర్వేశ్వరుని భూరి ♦ కరుణవలన, నధికులగుదురు సువ్వెబ్ర ♦ హ్మాదులకును.

వ. అట్లు పరమేశ్వరుండు భక్తియుక్తులై యైశ్వర్యంబులు వడయునట్టి రుద్రులీ
యాగంబునఁ బరమేశ్వరంబగు హవ్యంబుగొనుట కర్హులగుదురే మఱియును.

సీ. పరమేశ్వరుఁడు వారి ♦ బహుతపోనిష్ఠకుఁ, గరుణించి మాది నిజా ♦ కారధారి
నీశాను సకలదిగీశులలో నుండ, నియమించె రుద్రుల ♦ నిఖిలదేవ
గణములలో నుండఁ ♦ గాఁ జేసి పాలించు, వారల ననిశంబు ♦ మేరుధన్వి
యాద్యంతరహితుండు ♦ హరుఁడు రుద్రసమూహ, మునుగూడి ముప్పది ♦ మూడుకోట్లు

తే. గణనకెక్కిన సురలలో ♦ కంబునందు, నిట్టి రుద్రులు శంభుహ ♦ వ్యంబుగొనఁగ

నెట్లునొందుదు రడిగాన ♦ నీశుయజ్ఞ, విభునిభజియింపు దక్ష! వి ♦ వేకముగను.

క. అభగవంతుడు నీసర్వాభీష్టము నొసంగఁగలఁడు ♦ హర్షంబెసఁగన్
నీభక్తిజగద్విభుఁడగు, నాభర్గునియందు నిలుపు ♦ మనవరతంబున్. ౩౦

వ. అనిన నతనివాక్యంబులువిని దురాత్ముండగు దక్షుండిట్లనియె; మునీంద్రా!
నీవిట్లేటికి ప్రియత్నంబొనర్చెదవో రాజాన మధ్వరంబనియెడు మంత్రిం
బునకు హవ్యంబు పలుకంబడినది గావున దాననొక్కనిఁ దమ్రినాకర్షించి
పూజించెద. రుద్రులకెల్లరకుఁ దారతమ్యంబు లేని కతన మదిలోన నాయి
చ్ఛవచ్చిన వానిం బూజించెద. అపరుండు పూజనీయుండు గాడనవ్రతు
తత్త్వవిదుండైన దధీచి యిట్లనియె. ౩౧

సీ. షణ్ముఖునందును ♦ సవనంబునందును, సంతాపకరమైన ♦ జ్వలనమందు
సారూప్యమొందిన ♦ సకలభూతములందు, హాటకేశ్వరుమునుగం ♦ తాగ్నులందు
కూష్మాండునందు నా ♦ కులుదమినశేషు, పావనందును ♦ బరగుచుండు
రోదనంబులఁ జేయ ♦ రుద్రసంజ్ఞదనర్చు, భువనంబులందును ♦ బొలుపెసంగ
తే. నట్లునుడువంగరాదిప్పు ♦ డఖిల భక్త, జనులకోదనమడచుట ♦ సంజ్ఞయిదియు
మూగరూఢమునవర్తించు ♦ భోగిభూషుఁ, డఖిలభువనేశ్వరుండగు ♦ హరునియందు.

వ. అదిగావున వృథామోహంబు విడిచి పరిత్యక్తసకలాముఁడవై సర్వేశ్వ
రుండును మహాదేవుండును త్రియంబకుండును పరబ్రహ్మంబును ఋతంబు
ను జ్ఞానానందమయుండును పరమపావనుండును సాక్షాద్వ్యక్షేశ్వరుండగు పర
మేశ్వరునిం బూజింపుమని పరమార్థాలోచియైన దధీచి పలికినఁ గౌటిల్యద
క్షుండగు దక్షుం డిట్లనియె. ౩౩

క. అరయఁ ద్రిమూర్తులలోపల, హరుఁడితఁడు సమస్త భువన ♦ హారణమొనర్చున్
హరివిధియు సవనస్వజనము, లమదుగఁగావింతు రెప్పు ♦ డనవద్యముగన్.

వ. అదిగావున లోకసంహర్తయగు నితనికి సర్వకర్తృత్వంబెట్లు గలుగ నేర్చుం
నీవుమోహంబున శివుని సకలభువనకర్తయని యెట్లుధ్రువంబుగాఁ బలికెద
వనిన నద్దురాత్మునకు మహాత్ముండగు ముని యిట్లనియె. ౩౪

మ. వినుదక్షా! మది మోహవర్జితుఁడవై ♦ విజ్ఞానము న్బొంది చి
త్తమునఁ జాయాశ్వరుఁడెప్పు లేదతనికిన్ ♦ గాయంబు చిన్మూర్తి వే

గ నతం డబ్జభవాది సర్వసురల ♦ గల్పించి సృష్ట్యాదుల
పనులందు న్నియమించు వాని దెలియఁగ ♦ బ్రహ్మములకుఁ శక్యమే. ౩౬

క. కాలవశంగతులగు నీ, నాళీకజ మాధవాది ♦ నానాసురల
లీలాగతి బుట్టించుఁ, బాలించుఁ సంహరించు ♦ భర్గుఁడు విడువక. ౩౭

సీ. మఱియువారలనెల్ల ♦ మహిమతో సృజియించి, కర్మంబుల విధించి ♦ గరిమ వెలయ
సాంగంబులుగఁ జెప్పి ♦ సకలవేదంబులు, భూసురుదారిఁ పలు ♦ బోసఁగ నొసఁగి
మహితపంచాక్షరీ ♦ మంత్రోపదేశంబుఁ జేసి పాలించుచు ♦ శ్రేయముగను
మోహితాత్ములగర్వ ♦ మణంచుచునీశుండు, కరకంఠుఁడాతని ♦ కంటెనికరు

తే. లైన వేల్పుల కెవ్వారి ♦ కైన దరమె, భువనసంహార మొనగింపఁ ♦ బూనుటకును
సచ్చిదానందమయుఁడగు ♦ శంకరునకుఁ, దగును సృష్ట్యాది పంచకృ ♦ త్యంబులెల్ల. ౩౮

వ. మన్నివిధంబునఁ గొందఱు మునులు సంశయావిష్టమనస్కులై మేరుమహీధరంబున కరిగి యంబదరవిందభవుంగని స్తుతవందనులై వివిధస్తవంబులొనర్చి వినయాన్వితులై పరంజ్యోతియుఁ బరబ్రహ్మంబునగు దేవుం డెవ్వండకో యని మానసంబుల సందియంబుఁ బొడముచున్నయది. ఇది మాకుఁ దెలుపవే యనియడిగిన. ౩౯

సీ. తద్వాక్యములు విని ♦ తామరసంభవు, నిమిషమాత్రంబు ధ్యా ♦ నించి హృదయ
కమలమధ్యగుణీల ♦ కంఠుఁ ద్రిలోచను, జంద్రార్ధమకుట భూ ♦ షణుని సచ్చి
దానందవిగ్రహు ♦ నఖిలాత్ముఁ గృష్ణపిం, గళుఁ బరాత్పరు శర్వుఁ ♦ గాంచి భక్తి
కనన్నులానందాశ్రు ♦ కణములు గురియంగ, హర్ష గద్గదవాక్కు ♦ లలరఁబలికె

తే. నఖిలలోకాధినాయకుం ♦ డవ్యయుండు, సర్వవిద్యాధినాథుఁడు ♦ సర్వభూత
మయుఁడు బ్రహ్మాధిపతియుచ్చ ♦ న్మాత్రమూర్తి, యగుపరంజ్యోతిప్రణవ
వాచ్యుండు హరుఁడు. ౪౦

వ. పిమ్మట త్రికరణంబుగా నతండ పరబ్రహ్మంబని మూఁడుమారులను సత్యంబని చెయియెత్తి పలికి పద్మగర్భుండు మునులకిట్లనియె. ౪౧

తే. అమ్మహాదేవుఁ డీశ్వరు ♦ నచలధన్వి, వేదపురుషుండు గొనియాడ ♦ వెరచునతఁడె
దేవదేవుండతండపో ♦ త్రిభువనముల, తనికిసముఁడధికుండు లే ♦ డన్యుఁడొకఁడు.

వ. మునీంద్రులారా! వినుండు నారదాదులకేనియు నజ్ఞాత్మేశ్వరుండు పరబ్రహ్మంబును ఋతంబు సత్యంబు పురుషుండు కృష్ణపింగళుండు నూర్ధ్వ జ్వాల న రేతస్కుండు విశ్వాకారుండునగు మఱియును. ౪౩

సీ. అణువునకణువగు • నతఁడు పురాతనుఁ, డుత్తర స్రష్టుఁడు • తనువువాలె
సర్వాత్ముఁ డతనిచే • జగమిది పూర్ణమై, వెలయు నెవ్వానిఁ బొంద • వెరపులేక
మానసహితముఁగ • మరలుకగ్నిన వాక్కు, లానందమయుఁడయి • యతనిఁ జూడ
భయమొకింతయు లేదు • బ్రహ్మాదిసురలకు, నైననుగన వశఁ • డతఁడు నిజము
తే. పద్మగర్భాదులెల్లను • బశుగణములు, పశుపతియతండు నిజపాద • భక్తిచేత
క్షభయదాయకుఁ డమితద • యాళుఁ డతుల, శాశ్వతైశ్వర్యధుర్యుఁడు • సత్య
మతఁడు. ౪౪

వ. ఇంక పెక్కుమాటలేటికి నాకాశమధ్యగుండైన శంభుండు పరబ్రహ్మంబని పలికిన విధాతవచనంబులు విని మునిసత్తములు ముక్తమోహులై మహాదేవుని సనాతనంబైన పరబ్రహ్మంబుగా నెఱింగి కృతప్రణాములై వినుతించి త్రిపుండ్రాంకితలలాటులును రుద్రాక్షమాలికాభరణులును బంచాక్షరజపతత్పరమానసులగుచు వారలందఱు శివభక్తులై కైవల్యంబు నొందిరి. ౪౫

క. కావున శివుండు బ్రహ్మము, భావింపఁగ నిగమశిఖలు • ప్రణుతించు మహా
దేవుని హరునిఁ బతియతఁ, డీవిశ్వంబునకుఁ బశువు • లితరులు దలంపన్. ౪౬

వ. మున్ని విధంబునఁ బరమేష్ఠినీకుం జెప్పినఁ దద్వచనంబులు వినియును మహేశ్వరునందు భక్తియుక్తుండవై సదుస్తరంబైన తపంబొనర్చి యమ్మహాదేవునివలన నీదృశంబగు పరమైశ్వర్యంబు నొందితివిగాదె; మఱియు బ్రహ్మకు సృష్టికర్తృత్వంబు విష్ణువునకు దనుజమర్దనంబు నింద్రునకు స్వర్గాధిపత్యంబును శివపూజాఫలంబు గదా! నీకుఁ గాలంబాసన్నంబయ్యెఁ గావున నిప్పుడీవు మాయామోహితుండవైతివి; హరిబ్రహ్మాదులకు నతని మాయ నతిక్రమింప నలవిగాకయుండు; మహేశ్వరుండు మాయి; తత్ప్రకృతి మాయయనంబడు; శివభక్తులైన మహాత్ములనమ్మాయ బాధింప సమర్థంబుగాదు. ఇతరులకు బాధకంబై యుండు; దానన నీవిప్పుడించుకేనియుఁ దెలియవైతి

విడియూశ్వర్యకరంబైనయది; మహామోహితులై కాదే యీ బ్రహ్మాదినిఖి
ల నిలింపులు నీసదనంబున హవిర్భాగంబులుం గొనుట కరుదెంచిరి. పె
క్కుమాటలేల యనిపలికి మఱియు నమ్మునిపుంగవుం డిట్లనియె. ౪౭

క. వినుమోహకరాత్మ!చిత్తం, బునహితమున్గోరితేని ♦ ముఖ్యముగా శం
భునకధ్వరమునహవ్యం,బానెసఁగి సంప్రీతుఁ జేయు♦భుజగాభరణున్. ౪౮

వ. అధ్వరేశ్వరుండైన యతని సర్వప్రకారంబుల నుపేక్షింపఁదగదు. నీకు హి
తంబాచరించు వాఁడనై యిన్నివిధంబులఁ బలుకవలసెనని పలికి మునివ
రుండుమానంబువహించియూరకుండినదురితాత్ముండగు దక్షుం డిట్లనియె.

— ♦శూలాదులధరించు నీశ్వరుఁడు పరబ్రహ్మంబెట్లగునని దక్షుఁడు దధీచినిఁ బ్రశ్నించుట.♦ —

సీ. తాపస!చంద్రార్ధ♦ధరుఁడు బ్రహ్మంబెట్లు,నెవ్విధిపరమాత్మ♦నితఁడు వెలియ
బ్రహ్మంబు శూలంబు ♦ ధరియింపనేటికి?, కేలఁగర్పాలమాక ♦ పాలమేల
ఏగతలజ్జుండునై ♦ వీథులభిక్షాట, నమొనర్పనేలకో ♦ నైచవృత్తి
నతికర్కశంబైన ♦ వ్యాఘ్రాజినంబేల, పాణినీమృగమేల ♦ భయదముగను
తే. మేనఘోరసర్పంబులుఁ♦బూననేల, భూతశయనాధిపత్యంబుఁ♦బొందనేల
ప్రేతగణములుఁగూడంగఁ♦బ్రియముజేల,తథ్యముగనాకు నెఱిగింపు♦తాపసేంద్ర!

వ. మఱియు నప్పరమాత్ముఁడుశుచిస్మితంబైన శిరోముండంబుమూర్ధ్వంబున
ధరియింప నేటికి? మహారావభీషణంబైన డమరుగంబు భరియింపనేల?పర
మాత్ముండు పాదాధఃకృతాపస్మారుండై వరించు నెట్లు? సత్యజ్ఞానానందం
బు కరతలధృతపావకుండై భయోత్కటంబుగ నటించఁదగునె? పరతత్వం
బైన యతనికి గజచర్మధారణం బెట్లొప్పు? జగత్కర్తయగు వానికినిందితం
బైన కమలాక్షు వరాహ దంతంబులు భరియించుట యుచితంబే? మఱి
యును. ౫౧

తే. కాలకూటంబుబ్రహ్మంబు♦గ్రోలు నెట్లు, జగములదురాశచేభిక్షు♦నలుపజను నె
యీశ్వరుండును హాలాక్షుంబు♦నెక్కనేల, కుండమాలలు మరిచుట్టు♦నుండనేల.

సీ. అపవిత్రతరములౌ♦నస్థులుమేనునఁ, బుష్పంబులట్లనఁ ♦ బూననేల
యజ్ఞోపవీతంబు♦లగునెట్లుబ్రహ్మంబు,నకుశిరోరుహములు♦ ప్రకటితముగ
సునిశితశూలాగ్ర♦మునప్రేతముసుగ్రుచ్చి,యత్యంతభీషణుఁ♦డగుటమెట్లు

పరమేశుఁడు స్మశాన • భస్మముద్ధూళనఁ, జేయంగ నేటికిఁ • జిన్మయుండు
తే. జటాజూటాటోపమహిమఁ జూపట్టనపుడు, నటన మొనరింపుట విదేమిఁ • చె
టులమతిని
నిఖిలకర్తయు హాలోక • నిత్యుఁడగుచు, సర్వభూతాళి నేటికి • సంహరించు.
క. శిరమున నొకకోమలి నొక, తరుణిఁ బార్శ్వమున నేల • దాల్చును గౌమా
తురతఁ జగములు గర్హిత, చరితాన్వితుఁడగుచు సకల • జగధీశుఁడౌగాఁ.
వ. వెండియు కుటుంబధారియు గృహస్థుండును పుత్రవంతుండును నిర్ధనుం డును తమోమయగుణుండును ఘోరుండును సర్వాపకారుండునగు రుద్రుం డు బ్రహ్మ యెట్లగునని పలికిన దక్షుంగని తాపసాధ్యక్షుండైన దధీచి కో పంబున. ౫౫
ఆ. జనునె వీనితోడ • సంభాషణ మొనర్ప, వీని ముఖముఁ జూడ • విహితమగునె
జ్ఞానహీనుఁడగుచు • సభలోన నీరీతిఁ, బలుకఁదగునె యెంత • పాపి వీఁడు. ౫౬
క. వీనికి నుత్తర మొసఁగక, నేనవ్వలఁ బోవనిపుడు • నీతియె యనుచున్
మానసమున నిశ్చయమున్, బూని దధీచియనె బ్రహ్మ • పుత్రునితోడన్.
క. పరమాత్ముని శివుని పావన, చరితములివి దూష్యములుగ • సారె పలికె దీ
వురుమోహంబున దక్షా!, హరుని చరిత్రములు తెలియ • నగునే నీకున్. ౫౮
క. సర్వాత్ముండమ్మహేశుఁడు, సర్వాంతర్యామి దలఁప • జతురాస్యాదుల్
గీర్వాణు లెవ్వరేనియు, శర్వుని రూపంబు తెలియ • శక్తులగుదురే. ౫౯
తే. అఖిలలోకోపకారార్థ • మైదలంచి, పార్వతీశుండు కైలాస • పర్వతమునఁ
జిన్మయాకారలీల వసించి మెప్పుడు, వేల్పుల ననుగ్రహించును • విభవమలర.
తే. అమ్మహాదేవుని దిగంబ • రాది చరిత, ములవి పత్రి విల్లు కారణ • ములనుసు వ్వో
వేరె కాదు వినుము దురా • చారదక్ష!, జ్ఞానచక్షుండవై సావ • ధానమతిని.

—• దేవతాప్రార్థితుఁడై యీశ్వరుఁడు మునులకు వ్యామోహము గల్పించుట. •—

ఆ. దారుకావనమున • దాపసుల్ కొందఱు, భక్తిహీనులగుచు • భర్గునందుఁ
గర్మతత్త్వమునను • గర్వించి పూర్వంబు, దృష్టబద్ధులగుచు • దుర్విషేకి. ౬౨
ఆ. తపము దక్కఁగలదె • దైవతమవ్వేల్పు, నప మొనర్ప కెట్లొ • సంగుఫలము
ఫల మొనర్చుక్రియయె • ప్రజలకుఁ గర్మంబు, దక్కనోసఁగఁగలదె • దైవతంబు.
వ. కావున జంతువులకు భోగమోక్షంబులగు కర్మంబు కారణంబగునని కుతు

కంబులోనర్చుచుఁ జిరకాలంబు వారలు తపోనిష్ఠనుండి రాసమయంబున.

క. దురితమత్తులైనమునుమలఁ, హరిపద్మజముఖ్యులైన ♦ యమరులు గనిశం
కరభక్తి వీరి కకటా!, పరికింప జనింపదయ్యె ♦ భావము లందుఁ. ౬౫

వ. దురితోపహతచేతస్కులగుచు వారికీశ్వరునందు నానాప్రయత్నంబుల బొనను భక్తిపొడమదని చింతించి శాపభయంబున ఋషివరుల శిక్షింప సామర్థ్యంబులేనివేల్పులు మహాదేవు సన్నిధింజేరి కృతప్రణాములై విజ్ఞాపనంబొనర్చిన సకలంబునువిని శర్వాణీవల్లభుండు గీర్వాణుల నిజనివాసంబుల కనిచె నప్పుడు. ౬౬

తే. మగుడిచిర కాలమున కను ♦ మాధవుండు, శంకరుఁడఖిలలోకైక ♦ శంకరుండు
మునుల కెల్లను వ్యామోహ ♦ మును ఘటింప, సత్వరంబున వైకుంఠు ♦ సంస్మరించె.

వ. ఇట్లుదలంచినఁదదాజ్ఞాపరతంత్రుండగుచు నిందిరాధవుండు శీఘ్రంబ శివసన్నిధానంబున కరుదెంచినఁ జంద్రశేఖరుండతని పాణికమలంబవలంబించి సింహాసనంబుడిగ్గి సకలదురితహారంబైన కైలాసంబు వీడ్కొని. ౬౮

— ♦ ఈశ్వరాజ్ఞచే విష్ణువు మోహినీ రూపమున మునీశ్వరుల మోహింపఁ జేయుట. ♦ —

క. ఓహరి! నాయనుమతిచే, మోహినివై దురితమతుల ♦ మునుల న్నీవుఁ
మోహింపఁ ♦ జేయుమిప్పుడు, మోహనకరమైన రూప ♦ మును బూని వెసన్.

వ. అనిపలికి త్రియంబకుండు దిగంబరత్వంబున నిచ్ఛాజ్ఞాన క్రియా స్వరూపంబై యాభీలంబగు శూలంబుధరించి పరాశక్తి రూపంబునఁ గపాలంబుఁ బూని తిరోధానశక్తి రూపంబులైన పాదుకలుధరించి దారుకావన పరిసరంబు సేరె; నయ్యవసరంబున, ౭౦

సీ. ఇందిందిరశ్రేణి ♦ నెనయు వేనలితోడ, లలితముఖేందు మం ♦ డలము తోడ
వికచాబ్జములఁబోలు ♦ వెడదకన్నులతోడఁ, దళుకైన చెక్కుట ♦ ద్దములతోడ
మంజులసన్నిభ ♦ మధురాధరముతోడ, కంబుసన్నిభమైన ♦ గళముతోడ
భద్రకుంభస్ఫూర్తిఁ ♦ బరగు చన్గవతోడ, గగనసామ్యంబైన ♦ కౌనుతోడ

తే. మెట్టిగాయంచనడలతో ♦ నెటుమీఱ, మెఱుఁగుతీగెను బోలిన ♦ మెయిగుతోడ
మోహినీరూపమును దాల్చి ♦ మోదమెసఁగ, శంభుసన్నిధి కరుదెంచె ♦ శా
ర్ఙ్గధన్వి. ౭౧

వ. ఇట్లు సుదెంచి. ౨౨

శా. లీలానర్మవచస్స్ఫురత్ చెలఁగుచుం ♦ లేనవ్వు గుల్కఁగా
వాలుంగన్నులఁ జేటలజ్జుచుఁ ♦ వారింప నం జేసియు
నోస్త్రీల నోమోహినిదివ్యపుందరుని శం♦భుం జూచి మోదంబునన్
గేళింగూడఁగ వేడె సర్వభువన ♦ క్షేమంకరుం శంకరుం. ౨౩

వ. అప్పుడు త్రిభువన మోహిని యగు మోహినికి లోక శంకరుండైన శంక
రుండిట్లనియె. ౨౪

శా. కాంతారత్నమ! నిన్నుఁగూడెదరతిం ♦ గాలాంతరంబందు న
త్యంతం బిప్పుడు దారుకావని నిమ ♦ ద్దైవముఖ్యా మహానుభా
గాంతు స్ఫారభుజాశరాసన నిము ♦ క్తకుర్షిరబాహాహత
స్వాంతుల్గాగ నొనర్చి రమ్ము వెస నీ ♦ సామర్థ్యముం జూచెదన్. ౨౫

వ. అనిమానతిచ్చి మహేశ్వరుండు మోహినిం బనిచిన నప్పుడక్కాంత యు
మాకాంతువచనంబులువిని యత్యంత పావనంబగు దారుకావనంబు ప్రవే
శించి దివ్యసుందరాంగియై విహరించె నంత. ౨౬

సీ. శరణ జ్జనూపుర♦ఝుణఝుణధ్వనులను, గుసుమసాయకుమేలు ♦కొలుపమిగుల
కామబీజావాహ ♦ కలితకేదారమై, వింతయొయ్యారంబు ♦ వెలయఁజెలఁగు
చలిమఃతల్లునిమత్త ♦దంతావళములీల, మందగతులను సొంపు♦ పొందఁజాల
పతిపలాసముననా ♦ స్తాంభోజము నసారె, యురునితంబాభోగ ♦ మొరయఁగుల్కె
తే. రంగులూరంగ భిక్షకు ♦ రంగివోలె, బెలుకుమాపులనలుదెస ♦ బెదరిచూపు
మొలకనవ్వులఁజెలువొందు♦మోముసూపు, భువనమోహినిమోహిని ♦ బో
గడతరము. ౨౭

వ. అప్పుడా యొప్పులకుప్పవిలాసంబు తప్పకకనుంగొని మునంబుల నెప్పులర ము
నిపుంగవులనంగశరసంఘాత జర్ఝరితాంగులైన నియమంబులు సడలి గ
లితేంద్రియులై కటితటంబులఁ బటంబులువదల వదనంబులు మదన వికా
రంబులఁ బొదల నక్కందరదనం బరివేష్టించి మోహాతురులై బహువి
ధంబులఁదదీయసౌందర్యంబు వర్ణింపుచుండి రాసమయంబున. ౨౮

—♦ ఈశ్వరుఁడు మునిపత్నుల భిక్షుకరూపమున మోహింపఁ జేయుట. ♦—

సీ. తరుణారుణచ్ఛాయ ♦ దనరుకెంజడలందుఁ, జిన్నిచందురుబుర్ర ♦ చెల్వొసంగ

బాలేందునిభమైన ♦ ఫాలభాగమునందు, భూతిత్రిపుండ్రంబు ♦ పొంకమలర
నొడలనెల్లెడలను ♦ నుద్ధూళనంబొగి, శరదిందుచంద్రికా ♦ సామ్యమొనయఁ
గటిమండలంబునఁ ♦ గరుబంత సంతతుల్, కట్టుపుట్టము ♦ గ్రానుపింప

తే. యవ్వనోన్నతిమాపట్టి యతులితముగ, మదనశతకోటిసౌందర్య ♦ మహిమమీర
భిక్షుకాకారముగవిరూ ♦ పాక్షుఁ డరిగి, దారుకావనిమునిగృహ ♦ ద్వారములకు.

సీ. శ్రావ్యంబులై మించు ♦ శైవాగమంబులు, పఠియించు నొకచోట ♦ ప్రౌఢిమీరఁ
జెవులకు నింపుగా ♦ శివకీర్తనంబులుఁ, జేయు వేరొక చక్కి ♦ చెలువెసంగ
వీణతంత్రులు గోట ♦ వింతగా మీటుచు, నొకక్రేవ గానంబు ♦ నొనరఁ జేయు
మృదువచోమాధురీ ♦ మెరయ నెంతయు భైక్ష, మర్థించు నొకచాయ ♦ నంచితముగ

తే. జానుపర్యంతదీర్ఘభు ♦ జంబులొప్ప, నడలు చూపు నొక్కెడ వేడ్క ♦ గడలుకొనఁగ
కన్నుదమ్ములు దేలించి ♦ కళలు గుబుక, నవ్వు నొకదిక్కునద్భుత ♦ నటనమలర.

వ. అట్లు సముల్లాసకరంబగు విలాసంబునఁ జంద్రశేఖరుఁడు భిక్షాచర్యానటో
పనాసమయంబున. ౮౧

మ. ఋషిపత్నుల్ రుచిరాన్నపూర్ణ నవద ♦ ర్వీపాణులై వచ్చి దృ
గ్విషయుండౌ నవసుందరాంగు నభవు ♦ న్విశ్వేశు మోహించుచున్
విషమాస్త్రాస్త్రనిపీడితాంగులయి నీ ♦ వీబంధముల్ జారఁబో
స్స్మితదుత్సాహములున్ జెలంగఁగ సరి ♦ స్మిననర్తనాకారులై. ౮౨

క. గళితాభరణులు నగుచున్, బులకాంకురదివ్యదేహ ♦ ములు తోఁ జారో
క్తులనెపమున వారెల్లరు, కలకంఠుని డాసిరంత ♦ కామిత మొదవన్. ౮౩

వ. ఇట్లు డాసియమ్ముని పత్నులు తదవలోకన విశేషంబున గర్భంబులు ధరియించి పుత్త్రులఁ గనిరంత నక్కుమారులు వినయంబు మీర జనకుఁ జేరి ప్రణమిల్లి చెంతనిలిచిన. ౮౪

క. ఆసుతులం గని కుతుకము, భాసిల మద్భిక్షుకుండు ♦ పలికె మదాజ్ఞన్
నామసంస్మరణము సతతము, చేసి మహానిష్ఠ తపముఁ ♦ జేయుఁడు మీరల్. ౮౫

వ. అని యివ్విధంబునఁ దనయుల నియోగించి మునివనితలతోడ నీశ్వరుండు విలాసధుర్యుండై విహరించె; మోహినియు మునిగణ పరివృతయై సర్వావయవసుందరియగుచు నిందుశేఖరు సన్నిధి కరుదెంచిన. ౮౬

క. కామవశంగతులగు నిజ, కామినులం జూచి మునులు ♦ కరకంఠుఁడు పో
ల్పౌ మెయి భిక్షుకుఁడై మా, భామల మోహింపఁ జేసె ♦ భాసురమాయన్.

వ. శ్రీహరియే మహామోహినియై యరుదెంచి నిజంబుగా మంత్రింబుల చేత మంత్రజ్ఞుండుపోలె మనల నివ్విధంబున మోహింపంజేసె నని విజ్ఞానదృష్టి నెఱింగి తాపసపుంగవులు కోపతరంగితాంతరంగులగుచు. ౮౮

క. మనకిమ్మెడ వ్రతభంగం, బున నించుక దోషమైన ♦ బోవునుగాదే
ఘనమతి ప్రియుశ్చిత్తం, బౌనరించిన మాతృణంబ ♦ యుర్వీస్థలినిన్. ౮౯

క. ఈతామరసాక్షులకుం, బాతివ్రత్యంబు చనియె ♦ భగ్నంబగుచున్
భూతలమునఁ గలిగె నహ, ఖ్యాతియు మనకెల్ల రకును ♦ గర్హితమొప్పన్. ౯౦

వ. అని మునులందఱు మనంబున నాలోచించి నిజసతుల ననేక ప్రకారంబులఁ బిలిచి వీరలు గృహంబున కరుగుండని నడిచిన యక్కాంతలు తద్వచనంబులు విని దిగంబరులై శివుని వెంటఁ జనుటఁ జాలించి సదనంబులకరిగిరంత ననంతరంబ సాంబుననుమతి నారాయణుండు మోహినీరూపంబు మాని నిజరూపంబుతోడ శంభునకుఁ బ్రణమిల్లి స్తుతిశతంబులొనర్చుచు బద్ధాంజలిపుటుండై భయవినయంబులుఁ బెనఁగొనఁ జెంతనిలిచె; నప్పుడు బ్రహ్మాది దేవతలు సనుదెంచి గృహీతనిజవిగ్రహుండగు పరమేశ్వరుంగని కృతప్రణాములగుచు స్తుతించిరంతయు. ౯౧

— ♦ మునులు దమతపోమహిమచే వ్యాఘ్రాదుల సృజించియీశ్వరునిపైఁ బ్రయోగించుట. ♦ —

తే. పరమకల్యాణనిధి పరా ♦ త్పరుని భర్గు, నీలకంధరు శంభుఁ ద్రి ♦ నేత్రుఁ గాంచి
దారుకావననిలయులౌ ♦ తపసులెల్ల, గూడి పలికిరి బహుతర ♦ కోపముడర. ౯౨

ఆ. ఎట్టికారణమున ♦ నీశ్వరుఁ డీలాగు, మనకు నపయశంబు ♦ మహినిఁ జేసె
దానికతన వెసని ♦ తేఁడు తపోమహిమను, వంధ్యుఁడగును మనక ♦ వశ్యమిపుడు.

వ. అని నిశ్చయించి మునులందఱాభిచారికకృత్యంబునకుఁ బూనిరయ్యెడ ఘోరంబగు వ్యాఘ్రంబు పశువు మృగంబు సర్పవ్రాతంబులు భూతంబులు శరచ్చిస్మితంబగు గుండంబున వ్రేల్చిన నందు నతిభీకరంబగు నపస్మారంబు జనించి యట్టహాసంబులొనర్చుచు భీషణంబులగు పరుషభాషణంబు లడర మహాభైరవంబులైన రావంబులు సేసిన సకలలోకనివాసులగు జనులందఱు నాఁదిశీకలై రంతయు. ౯౩

క. ఆసమయంబునఁ గంభో, జాసనముఖ్యులగు వేల్పు ♦ లందఱు మదిలోఁ
త్రాసంబు నొంది శంభుఁ డ, యాసాగరు మనుఁగు సొచ్చి ♦ రత్యాతురులై ౯౫
వ. అంత మహాదేవుండు భయదంబులగు తదీయనినదంబులు విని తదాగమనం
బెఱింగి యంతలోన. ౯౬

— ♦ ఈశ్వరుఁడు శార్దూల చర్మాదుల ధరించుట. ♦ —

మ. అలశార్దూల మశేషభూషణముగా ♦ నత్యంత ఘోరంబులన్
వెలయన్ రొప్పుచు వక్త్రముల్ దెఱచి ♦ వేవేరాగ వీక్షించి యు
ష్ఫలివాలంబును జట్టి బిట్టడచి వి ♦ స్ఫూర్జద్భుజాప్రౌఢి సొం
పలరం దాల్చెఁ దదీయచర్మము హరుం ♦ డంచద్దుకూలంబుగన్. ౯౭
వ. అంతమఱియును. ౯౮
సీ. పరశువు ఘనుఁదేరఁ ♦ బాణినాయుధముగా, నవరించె నుద్భట ♦ సారమహిమ
మృగము ఘోరరవంబు ♦ మీఱఁగా నరుదేర, దాని కేలను వినో ♦ దమునఁ గనియె
భూరివత్సముల్లై ♦ భుజగంబులే తేర, వానినిభూషణ ♦ వ్రజము జేసె
నట్టహాసము లొప్ప ♦ నలభూతతతి రాగ, నిజసైన్యముసు జేసె ♦ విజయమెసఁగ
తే. జండగతిడాయనల శిరో ♦ ముండమపుడు, మూర్ధ్వభాగంబున వహించె ♦ మోద
మెసఁగ
ఘోరతరముగ రానప ♦ స్మారమంఘ్రిఁ, గ్రిందఁబడఁద్రొక్కె నరుదార ♦ నిం
దుధరుఁడు. ౯౯
వ. ఇవ్విధంబున నవియన్నియు నిరర్థకంబులై చనుటయు మునులు క్రోధావే
శంబున మఱియు ననలంబు నతనిపయిం బనిచిన. ౧౦౦
క. కాలానలతుల్యంబై, జ్వాలామాలికలతోడఁ ♦ జనుదెంచి శిఖన్
లీలామాత్రంబునఁ గొని, కేలన్ ధరియించె గగన ♦ కేశుం డలమిన్. ౧౦౧
వ. అంత నమ్మహాపురుషులు తపోబలంబున మహాదారుణంబులైన మంత్రంబు
లు డమరుగాకారంబొనర్చి పనిచిన దానిఁ గరంబున వహించెనప్పుడు. ౧౦౨
క. అవియెల్లనట్లు విఫలము, లవుటం గని మునులు క్రుద్ధు ♦ లగుచున్ మఱియున్
శివునిశపించిరి శాపము, లవియు వ్యర్థంబులయ్యె ♦ నాహరునందున్. ౧౦౩
క. జ్వలదనలముఖంబునఁ బడు, నలతూలపరిణతమట్లు ♦ నఖిలంబది యున్

బోలియుఁగనిమానవులంతట, నిలిచిరి కృత్యములుమాని నిశ్చేష్టితులన్. ౧౦౪

వ. ఇవ్విధంబునఁ దమ తపోమహిమంబులెల్లను మానుషపుందరుండైన మహేశ్వరునందు వ్యర్థంబులగుటయు మానలందలుచింతింపుచు వ్రీడావనమ్ర వదనులై రంత. ౧౦౫

క. వారలఁ గనుఁగొని శంభుఁడు, స్మేరాననకమలుఁడగుచు మిగులమదీయో
ద్ధారమహిమంబు తాపసులారయ లేరయిరటంచు నద్భుత మొప్పన్. ౧౦౬

వ. శంభుండు మహాతాండవంబు సల్పెనప్పుడు. ౧౦౭

— మునులు వ్యర్థప్రయత్నము గలవారై శివుని స్తుతించుట —

చ. పురహరుతాండవంబుఁగని భూరిభయంబునఁ గంపితాంగులై
పరవశమొందియమ్మునులు భర్గుని సత్కృప లేచి యంత భా
సురతరబోధయుక్తులయి సుస్థిరభక్తి నమస్కరించి యీ
శ్వరు శశిశేఖరున్ హరుని సంస్తుతిచేసిరి చాటువాక్యులన్. ౧౦౮

క. జయదేవ! కృపాంభోనిధి, జయశంకర! నేరమిది యటు సైపుము మమ్మున్!
దయఁ బ్రోవఁగదే యని యతి, శయముగ నుతిఁ జేసిరమిత సద్భక్తి మెయిన్.

వ. ఇట్లు నుతించి కరంబులు ముకుళించి మోడ్చి నిలిచినఁ గరుణామూర్తి యగు కృత్తివాసుండు వారల కిట్లనియె. ౧౧౦

శా. ఈపర్యంతము మౌనులార! నను సర్వేశున్ వృథాగర్వులై
యేపట్టిన్మది నెంచరైతిరి గదా యీమోహ మింకేటికిన్
నాపై భక్తి ఘటించియుండుడు మదాజ్ఞన్ భస్మరుద్రాక్షులన్
జేపట్టన్మయి కొల్వఁగాంతయుననన్ సుస్థైర్యచిత్తంబునన్. ౧౧౧

వ. అనిపలికి దయాళుండగు చంద్రమౌళి యమ్మునీంద్రుల ననుగ్రహించి యథాస్థానంబులకనిచి శీఘ్రముగా నాశ్రమనివాసంబగు కైలాసంబున కరిగి యందు హరిబ్రహ్మాదిదేవతల నిజనివాసంబుల కనుజ్ఞ యొసంగి పార్వతీసహితుండై యప్పరమేశ్వరుండు క్రీడింపుచుండె. ౧౧౨

క. మునివరరహస్యార్థంబై, జనుశంభుదిగంబరాది చరితము వృత్తాం
బును విస్మయకరముగ నీకును జెప్పితి నిపుడు దక్ష! గురుతరఘనతన్. ౧౧౩

వ. మఱియు నప్పార్వతీకళత్రు చరితంబు వేరొండు చెప్పెద; సావధానంబుగా వినుము విగతదురితుండవగుదు వెంతయు. ౧౧౪

—॥ ఈశ్వరుఁడు గజచర్మమును ధరించుటకుఁ గారణమును దక్షుఁడు వచించుట. ॥—

ఉ. మున్ను గజాసురుండు తపము న్భువి ఘోరముగా నొనర్చి య
భున్యుతవైభవుఁ సరసిజోద్భవుఁ బ్రీతునిఁ జేసి యిష్టముల్
చెన్నుగ వేఁడె నాయువును శ్రీయును బలంబు మహాపరాక్రమం
బన్నగధన్విదక్క నితరామరసంఘముచే నవధ్యతన్. ౧౧౫

వ. మఱియు ననేకవరంబులు వేఁడి యత్తమ్మిచూలువలన లబ్ధవరుండై దానవేం
ద్రుండు సంగరాంగణంబున హరిబ్రహ్మాది నిఖిల బృందారకుల జయించి
మునిగణంబుల కుపద్రవంబులు గావించి నఖర్వగర్వంబున సర్వభువనంబు
లు బాధించుచు నొక్కనాఁడు. ౧౧౬

చ. దితిజవరుండతండు గడిఁ జేరి బలారినిఁ బోరఁ గెల్చి యా
యతధృతి విక్రమం బెసఁగ నభ్రగజంబును గేలఁ బట్టి య
ద్ధాగతిఁ జుట్టు ద్రిప్పి యట త్రిప్పుల మార్చిలఁ బారవైచె ది
క్పతుల నశేషులం ... ఘాసురభూరిమదప్రగల్భతన్. ౧౧౭

వ. మఱియు నగ్గజాసురుండు నిజాభీలపరాక్రమంబునఁ ద్రిదివంబునకుఁ జని యక్ష
కిన్నర గరుడగంధర్వ విద్యాధరులఁ గలంచి భూలోకవాసులఁ గాసిబఱపం దొ
డంగిన నతనిం గనుంగొని మునీంద్రులుగొందఱు కాందిశీకులై యతిపవి
త్రంబైన కాశీక్షేత్రంబు సేరి యతిరమణీయ తరంగంబగు మణికర్ణికాతీ
రంబున నతుల తపోవిభూలగు యతిసంభవులఁ గూడ నద్భుతైశ్వర్య సనాథు
వి విశ్వనాథుని పవిత్రమభవనంబుం బ్రవేశించి యమ్మహేశ్వరునకుఁ బ్రణా
మిల్లి భయవినయాన్వితులగుచుఁ దత్సన్నిధినుండి రయ్యవసరంబున. ౧౧౮

మ. గజదైత్యుండు భుజామదం బెసఁగ వేగ న్వచ్చి ద్వారంబునన్
ద్విజగద్భీషణలీల ఘోషణము లెంతేఁ జేయ నాలించి భీ
తిజనింప న్మదిమానివర్యులు మహాదేవున్ శివున్ గాగలిం
చి జడీభూతమనస్కులై జడిసి నిశ్చేష్టాంగులై యుండఱున్. ౧౧౯

వ. అంతలోనఁ గ్రిమ్మరు మహోద్రేకభాసురుండైన గజాసురుండు ద్వారం బతి
క్రమించి మునివర్యులంబారిగొన శశిమకుటునికటంబున కరుగుదెంచు నెడ
భక్తవత్సలుండగు ధూర్జటి కరుణావంతుండగుచు ననేకకోట్యర్క ప్రదీపంబు

గు దివ్యరూపంబుతోడ నావిర్భవించి రోషరూక్షేక్షణుండై పరుషాక్షరంబు
ల నారాక్షసుని భర్జించె; తద్భర్జనధ్వని లోకంబులనేక కాలంబు వినంబ
డియె; నప్పాపాత్ముండు క్షయద్వీరుండగు మహాదేవు నెఱుంగియు మోహాని
ష్టుండై యతనితోడ సమరంబునకుం బూనె నపుడు. ౧౨౦

క. గిరిధన్వి మహాబలుఁ డుస్తరశౌర్యమెసంగ హస్తి దానవు శిరమున్
జరణంబునఁ దన్నిన, ధరణిన్ రక్తములు దొరుగ దైత్యుఁడు పడియెన్.

వ. ఇట్లు పడి యతిఘోషంబడర రోదనంబు సేసె నంత. ౧౨౧

ఆ. ఆగజంబు చర్మమమ్మహాదేవుఁడు, గొనియె నధికమైన కుతుకమలర
నసురరోదనంబు నాలించి యద్రిజ, భయము పొందె హృదయపద్మమునను.

తే. కోటిమార్తాండ దీపమౌ కుధరధన్వి, విగ్రహంబప్డు గనుఁగొని వేఱువేర
కుంఠితములయ్యె ప్రభహీనమై కుంఠముఖ్య, నిఖిల గీర్వాణలోచన నీక
జనులు. ౧౨౨

క. కరిచర్మంబావితమగు, పరమేశ్వరువిగ్రహంబు భాసురలీలన్
సురసందోహము మాటికిఁ గల, కరయఁగ నతిసులభనుయ్యెఁ హర్షప్రదమై.

వ. అంత కొండొకసేపునకు నిఖిలనిలింపులు మనంబుల భయంబుడిగ్గి యుడు
రాజశేఖరునడుగుల కెరగి యిట్లని వినుతించిరి. ౧౨౩

తే. జయజయమహేశ! భక్తార్తి భవవినాశ!, సచ్చిదానందవిగ్రహా! జగదధీశ!
వసుధఁ జిరభక్తి గజచర్మ వసన! నిన్ను, వర్ణనము సేయఁజాలమ వార్యమహిమ.

క. దూరీకృతసాధ్వసులై, వారక భువనంబులందవధ్యులుగాఁగన్
గోరినవర మిమ్మనవుడు, గౌరీపతియట్లనుసఁగె కరుణవలిగ్గన్. ౧౨౪

వ. అంత పురాంతకుం డంతర్ధానంబు నొందె; హరిబ్రహ్మాదులు సంతోష భ
రితాంతరంగులై రెంతయు. ౧౨౫

క. సురమానిబాధకుండగు, కరిదైత్యునిచక్కణించి కరుణామతి ని
ర్జరులం బ్రోచిన వృత్తము, ధరవెలయఁగఁ బాల్చె భవుఁడు తచ్చర్మంబున్.

క. అదిభూషణంబు కాకను, మదనారికి దూషణంబె మఱియును నిందా
స్పదముగ నంటివి శంభున, కుర్దంష్ట్రి ధరింప నేల కోయని కుమతీ!, ౧౩౧

— ఈశ్వరుఁడు వరాహదంష్ట్రి ధరించుటకుఁ గారణంబును దధీచి దక్షునకుఁ జెప్పుట. —

క. దక్షా! యాకథఁ దెల్పెద, ద్రాక్షారసమధురఫణితిఁ దగ వినుము హిత

ర్యాక్షుఁడను ఘోరరాక్షసుఁడు, క్షీణబలాఢ్యుఁ డగుచు ♦ ననుపమలీలన్. ౧౩౨

వ. ఇమ్మహీవలయం బంతయును సంగ్రహించుకొని పాతాళతలంబు సేరి యం
దుండు నెడ. ౧౩౩

తే. వాని బరిమార్చి యిందిరా ♦ వల్లభుండు, కోపమడర నాదివరాహ ♦ మూర్తి
దగుచు
జలజసంభవు నాశికా ♦ బిలము వెడలె, ఘుటఘుటధ్వానములు చేసి ♦ కొను
చువచ్చి. ౧౩౪

క. పాతాళమధ్యగతుఁడగు, దైతేయుని మదమణంచి ♦ దైత్యారి కృపన్
భూతలము తొంటిగతి ప్రఖ్యాతి యొసఁగనుద్ధరించె ♦ ఘనతరపటిమన్. ౧౩౫

ఉ. అంత దురంతదోర్బలుని ♦ నద్దనుజేంద్రుని రక్తపూర మ
త్యంతము గ్రోలి గ్రొవ్వన మ ♦ హాకిటియైన రమాధవుండు ద
ర్దాంతత నెల్లలోకముల ♦ రాపొనరింపఁ దొణంగె నత్తరిన్
వంతలగుందుచున్ ద్రిదివ ♦ వాసులు లోకశరణ్యు శంకరున్. ౧౩౬

క. శరణంబు నొంది పల్కిరి, హర! హరికిటియగుచుఁ బ్రత్య ♦ హంబు జగంబుల్
పరితాపమొందఁ జేసెను, గరుణామతి నమ్మహాఁ బ్రోవఁ ♦ గదవే యిపుడున్.

మ. అని వేల్పుల్ వచియింప భూరికృపతో ♦ నాలించి సర్వార్తిభం
జనుఁడై యిందుకళావతంసుఁడు విభా ♦ స్వత్ప్రోథి నఖోల్కలముల్
ఘనదాభీల మహాగ్రహం బడర వే ♦ గన్ జెండి దంష్ట్రిం బెక
ల్చి నిలింపావళిఁ బ్రోచె సర్వభువన ♦ క్షేమంబు వాటిల్లఁగన్. ౧౩౮

క. గతమోహుండగుచు నప్పుడు, దితిసుతరిపుఁ డిందుమకుట ♦ దిక్కటఁ గని సం
స్తుతిశతములు గావించెన్, శ్రుతిపుటమకరంద మధుర ♦ సూక్తులు సెలఁగన్.

ఉ. దండము నీకు భక్తఫల ♦ దాయక! శంకర! నీలకంఠ! వే
దండమదాపహార! భవ ♦ తారక! లోకవిపన్నివారకా!
ఖండశశాంకశేఖర! య ♦ ఖండపరాక్రమ దేవదేవ! నా
దండ ప్రసన్నత న్నిలిచి ♦ దాసుని వాక్యము లాలకింపవే. ౧౪౦

క. నిరతము ననురక్షించుట, ధరణిఁ బ్రసిద్ధంబుగా న ♦ దంచిత కరుణన్
ధరియింపు నాదు దంష్ట్రిన్, పరమేశ్వర! సకలభువన ♦ పాలక! యీశా!. ౧౪౧

తే. దీనిఁగనిన చోమరలన♦జ్ఞానహాత్మ్మఁ, బొడమకుండఁగవలయునీ♦భువిని నాకు
నిట్లుదయ సేయుమనవుడు ♦ నిందిరేశు, పలుకులకు మెచ్చికిటిదంష్ట్ర♦భవ్యుఁ
డుదాల్చె. ౧౪౨

—॥ ఈశ్వరుఁడు కూర్మముయొక్క వెన్నెముకను ధరించుటకుఁగారణము. ॥—

వ. మఱియు వినుము. ౧౪౩

మ. హరి కూర్మాకృతిఁ దాల్చిపూర్వము సము♦ద్యన్మందరంబైన మం
దరమునొప్పిఁగ నెల్లవేల్పులు సుధా♦ర్థం బంబుధిన్ ద్రిచ్చిరం
తరహీనస్థిరజనించె నందమృతము♦న్దానిన్ గ్రహింపన్ సురా
సురబృందంబునకయ్యె కయ్యమదియున్ ♦ జోద్యంబువర్ణింపఁగన్. ౧౪౪

క. ఏముమదించితిమని సుర, లేముమదించితిమటంచు ♦ యెల్లసురాదుల్
వేమరునన్యోన్యము సం, గ్రామముగా వించిరిట్లు♦ఘనశౌర్యమునన్. ౧౪౫

క. తానుమదించితిననియె స, మానలేకమతంబుభూరి ♦ మదమొప్పఁగ నం
భోనిధిఁగలంచెనుద్ధతి, దానన్ భువనంబులెల్ల ♦ తాపమునొందెన్. ౧౪౬

తే. అమ్మహా బాధను సహింప♦నలవిగాక, బ్రహ్మమొదలైన నిర్జర ♦ ప్రకరమెల్ల
శ్రీకరంబైన కైలాస♦శిఖరికరిగి, శంభునకు విన్నవించిరి ♦ సకలమదియు.

క. విని శంకరుఁడు నిమిషమున, ననుపమ బలశాలిఘలిని ♦ నద్భుతమొనవన్
డునుమాడిదాని వెన్నెము, కనుదాల్చె నశేషదివిజ♦గణములు పొగడన్.

—॥ ఈశ్వరుఁడు హాలహాలము భక్షించుటకుఁ గారణము. ॥—

తే. హాలహాలముగ్రోలునె జిహ్మ♦మంటిపివు, విశదముగదానివినుపింతు♦విను
ముదక్ష!
భువన సంరక్షణార్థమై♦పురహరుండు, కాలకూటంబుగబళించె♦గాదెమహిమ.

వ. అదియెట్లంటేని. ౧౫౦

చ. అమరగణంబు మున్ను దను♦జావళితోఁ గలహించి యేయుపా
యమున జయింతుమేము సమ♦రావని హాని యొకింత లేక యిం
చుమదినిఁ జింతతోఁ గమల♦జు న్వెసఁగూడి ముకుంద సన్నిధా
నమునకు వచ్చి తెల్పిన న♦నంతుఁడు వార్తలనాదరింపుచున్. ౧౫౧

క. పారమతిననియె నిర్జరు,లారా! యమృతంబుగ్రోలు ♦ డంచితలీలన్
మీరలు, దానవులీనన్, బోరినినిధనంబు లేదు♦పొందునిజముగాన్. ౧౫౨

వ. ఇవ్విధంబున మధుసూదనుండు నిరపాయంబగు నుపాయంబు దెలిపిన వేల్పులనల్పకుతూహలంబు నొంది సుధాహరణాభిలాషంబున. ౧౫౩

ఉ. మందరధారణీధర మమందతఁ గవ్వముగా నొనర్చి సొం
పొందఁగ వాసుకి న్ఫణికులోత్తము రజ్జువు చేసి పేర్మి ని
ల్లొందఁగ నంబుధిం దరువ నప్పుడు మ్రోసెఁ దరంగమాలికా
స్పందిసముద్భవస్ఫురదపారఘుమంఘుమఘోష మెల్లెడన్. ౧౫౪

మ. ఉరుయోక్త్రీభవదుగ్రవాసుకి భుజంగోశ్వాసనిశ్వాసవా
యురమోత్పత్తి తదాస్యఘోరవిషముల్ బ్రోద్యద్గతిన్ నిండి సా
గరమం దెల్లెడ నద్భుతం బడరఁగాఁ గన్పట్టెఁ దుర్వార వి
స్ఫురదార్వానలకోటిసాటియనఁగా భూరిప్రతాపోన్నతిన్. ౧౫౫

మ. అపుడయ్యుగ్రవిషాగ్ని వేడిమికి దేవాసీకముల్ భీతిచే
విపులాభీలఫణీంద్రయోక్త్రముఁ గయిన్వ్రేవే విసర్జించి చా
లపరాభూతినిఁ బొంది రచ్యుతుఁడు చేలజ్వాలవెన్నంటి రా
స్విపులస్ఫూర్తికి మేనుగందిపఱచెన్ నిర్వేదనంబొందుచున్. ౧౫౬

క. శతధృతియుక్షుడు వేగమె, ధృతియయ్యెనుజీవితేచ్ఛ తెగ ననిలునకున్
గతిదూలెన్వరుణుఁడు హత,మతివ్యాపారుండునయ్యె మఱిధనదుండున్. ౧౫౭

వ. మఱియుఁ దక్కిన బృందారకులందఱు సుందరవిషానలదందహ్యమానులై హాహాకారక్రందనంబులు గ్రిందుకొన నరక్షమానులై శరణాగత రక్షకుండగు నిటలాక్షుండే శరణంబని తలంచి సకలదుఃఖనిరాసంబైన కైలాసంబు సేరి కోలాహలంబడర మొఱలిడి రంతయు. ౧౫౮

తే. విష్ణుఁ డతిశుభ్రకాంతిరోచిష్ణుఁడయ్యు, తద్విషానలకీలలఁ దగులుకతనఁ
గాయమంతయు మేచకచ్ఛాయవనరి, కృష్ణుఁడయ్యెను ద్రిభువనకీర్తితముగ.

క. హరభవనద్వారంబున, సురలెల్లను మొఱలుఁ బెట్టుచున్నహుల శోకా
తురతఁ బ్రణమిల్లి నందికి, గరళోపద్రవము దెలుపఁ గనుఁగొనఁ దమున్. ౧౬౦

వ. అప్పుడయ్యేడల సిలింపుల వాకిటనుండ నియోగించి ముందర శతానందముకుందులను బురందరప్రముఖదిక్పాలకుల నంతఃపురంబునకుఁ దోడ్కొనిచని పంచమావరణంబున దిక్పతులనునిచి హరిబ్రహ్మలు షష్ఠావరణంబునందు శివసన్నిధికిఁ బోయి. ౧౬౧

చ. సవిజనయోగమార్గమును దెల్పి శివాజ్ఞను నిండి రా
గవృషభాంకసంభవుఁడు దండముకోడ్యానిపోవఁ గోచరో ।
న్నయుగవారుశంభునగఫన్యగముంగాని భక్తినమ్రులై ।
స్తవములొనర్చి రాగమున చపరిగుంభితసూక్తిమాధురిన్. ౧౬౨

క. సంతుష్టుఁడగుచు తారా, కాంతాభరణుండుహరిని గనుగొని యనియెన్ ।
చింతించనంతనీకును, వంతయు నికులేలవల్ల నమ్మెను జెప్పుమా. ౧౬౩

క. కమలప్ఫుటితోజ్జ్వలుఁడవు, కోమలపాదపద్మవర్గఁ భుజయుగ్మ్యా ।
సముకృష్ణుఁడవై తివిపుడు, కమలాపతి నేశ మేమి కారణమనియెన్. ౧౬౪

క. పరివిమల పద్మకళాభం, బగుచుండెలుగొందనంద నగుచుకన్నుం ।
గవయిప్పుడే నయనా, చ్చవి బాసి తేకద్మరాగ సదృశంబగుచున్. ౧౬౫

వ. మఱి మునపన్న సంభవుండు శుద్ధస్ఫటికాఖండమయ్యె దక్షకాంచనాదపరి
ధానాడంబరంబు విడంబించు నీయురంబు జనసంభవుండేటికి వివర్ణంగాఁ జే
లియనివరింపుమనన్నను ౧౬౬

గీ. హరుని నృమహస్తుతించి హరియుఁబలికె, సోమహాదేవ శంకర సురగభూష
మిందిపిఙ్ఞాపన మొకింత మే మొనర్ప, నమ్ము నీవాంఛనముసురలతో నబ్ధినడుమ.

వ. అందు కాలానలాభీలంబైన హాలాహలంబు సంభవించి సముజ్జ్వలజ్వాలామా
లాకలాపంబుల మనంతంబుగాద గంతంబుల నాక్రమించిన సకలదివిజులు దం
దహ్యమానులై చెదరి బెదరి యత్యంతకాతరులగుచు నాపదలంబాదలి
కదలి యధాయకంబు గాఁబోవనెడ యేమువీరల ముందర నిడుకొని వెనుకవను
దెంచుటంజేసి మచ్ఛరీరంబు విషానలంబున వేఁగి మిగుల నవిశ్రాంతినుండి
కృష్ణుండనై శివనిత్యాంచితు ధాత వర్ణుండయ్యె విదష్టుండనయ్యె నిట్టి ధంబున
ననన్యశరణ్యులమై నిన్ను శరణంబు నొందితి మిమ్ము హాలాహలపరిశ్రాంతంబడంచిన్ని
ద్రాక్షపాకాంక్షులంజూచి సకలజగంబులు రక్షింపవేయు ప్రార్థించి
మఱియును. ౧౬౭

సీ. వివిధకళ్యాణగుణసమన్వితమునైన, విశ్వరూపంబు శరీరతి వెలయుదాల్చి ।
యఖిలలోకంబులుచుబ్రోవనవరతమ్ము, నిందు భాసిల్లుచునుగ దానిందుమనుకుటం.

వ. అనియిట్లు పలికియును హాధవునకు మాధవుండు పునఃపునః ప్రణామంబులు చేసె
నంత బహిర్ద్వారంబు నందుండు వేల్పులందరొక్కమొగి కోలాహలంబు లనరం.

క. శరణాగతవత్సల శివ, కరుణామూర్తీ బ్రోవ వయ్య గౌరీవల్లభా ।
స్ఫురదనలద వ్యాఘ్రమానుల, సురలమమున్నిన్న శరణు జొచ్చితి మిప్పుడున్.

వ. అనియివ్విధంబున బ్రార్థించినసురలమొరలువిని కరుణాకరుండైన తిరుకేశం
డు శేఖరుండు కమలజుంగని యిదియేమి గనంబనవుండునభవునకు సరసిజ
భవుండిట్లనియె. ౧౭౨

శా. కూరత్స్వైశకృశానుసంప్రోషితులై ఘోరార్తి చేమందిర ।
ద్వారంబందు సుపర్వమాని దితిజలామ్రిమిగ్రింగు చున్నారుదే ।
వారక్షింపగదయ్య వీరలకృపావారాసివై నావుడు ।
న్నీ రేజాసనుడిన్నపంబు వినినందిన్గాంచి దాంచతిత్కృపన్ ॥ ౧౭౩

క. సేవకనంది హైదయా । సేవధిశీలమాలిసంజ్ఞచేసినయదియున్ ।
భావించి వినందిపోన్నపుడు । దేవాసురమునులలో డి దెచ్చె న్వేగన్ ॥ ౧౭౪

వ. ఇట్లు దేవదైత్యమునిగణంబు లీశ్వరుసన్నిధింజేరి యమ్మహాదేవునకు దండ
ప్రణామంబు లాచరించి బహువిధస్తోత్రంబు లొనర్చిన ॥

మ. అపుడవ్వేల్పులసన్నలంగని మహాశ్వారార్థశర్వాణిస ।
త్కృపమన్నించిని జేరుగాంచి జగముల్ గ్రింక గారకర్ ।
వివదస్తోత్రుల వేమపుబ్రోవు మానుడున్వీశ్వేశ్వరుండీశుడా ।
తపసీవాగ్నివచోనుసారముగ నత్యంతార్ధచిత్తంబునన్. ౧౭౫

క. సుందరుడను గణావడునతి, సుందరుడెనగానిమహావిషాగ్నిసంభగ్దంళం ।
బిందమునాని తెరమ్మానవు, డించుకశా ధరునగ్న నేరెంచివెనన్. ౧౭౬

మ. గిరిశంబా తహాస్త్రపద్మమున భృంగంబట్లుగస్పుట్టవి ।
స్ఫురణంబెచ్చి కపర్ది చే కొనగన్ఫల్భాంను సప్పాశివం ।
కరుమాంజంకను వాడనొప్పిగఫుడుం కస్తూరికాకేణువై ।
ఖిలనా ఘోరవిషాగ్ని యెన్నదరమే గౌరీసమాహాత్మ్యమున్. ౧౭౭

ఉ. అంతసుపర్వులంగని మృగాంకధరుండుమధాంధులార మీ ।
రెంతయు చోద్యమందియిదె యేనవలీల గ్రహింతునోడి కా ।
పాంతము లుంద జమ్ముడునో భావములందొక యుంచు కేనియున్
వంతదొల్లంగి సెక్కుడని వారలసాధ్వసమేలమీమునన్. ౧౭౮

వ. అనిత్వరితంబున మహోగ్రుండు నంత శాంతికుండునగు మహాదేవుండు ప
లికినపని హరివిరించి ప్రముఖులగు దివిజులిట్లనిరి. ౧౮౦

శా. స్వామీ దిక్కులశాంతులై యమరులన్ చండప్రచండానలో
ద్దామంబై జనుదెంచువానికలన స్థానొందలేమాపదల్ ।
భూమప్రోక్షిగ్రసింపుసేవిదియు పొంకంజేయు మమ్మెప్పుగా ।
నో మృత్యుంజయ చంద్రశేఖరహరా ప్రోద్యద్దయాసాగరా. ౧౮౧

మ. అనుచున్ స్తోత్రముఖాంబుజంబగుచు నత్యావంకచిన్మూర్తి భ ।
క్తనిదానంబు హరుండు శైలసుత చెంతంజూచి హస్తంబునన్ ।
కనదాభీలయుగాంత పావక మహోగ్రంబైన హాలాహలం ।
బునుకంఠావధిగా గ్రసించె విలసద్భూరిప్రభావంబునన్. ౧౮౨

సీ. అప్పుడమరులెల్ల నంజలిపాణులై దేవకృపాంబోధి దీనపోష ।
దనుజాంతక యమాంతక హిమాద్రిప మహేశ సత్యనిదానంద శర్వనీను ।
పన్నగజాతంబు ప్రాణసంబోధిమ్ముక్తి నగజామనోహర సర్వ ।
నిర్మలస్ఫటికసన్నిభమైన నీ గళంబు నవాల్పు గరళంబు భూషణముగ ।

గీ. నట్లు నీకిది భూషణంబైన యనఘ, కాళిమనీకంఠ మహాకీర్తికరము జగతి
గాన దిగ్రీతి మమ్ముల గావుమయ్య, మానసంబుల నిఖిల సురపవనేశ!

వ. అని యిట్లు దీనవచనంబుల దివిజగణంబులు నేసిన. ౧౮౪

క. అంగీకరించి గళమున, నంగజహరివంధిజాల్చె హాలాహలము ।
ప్పొంగుచు స్వతంత్ర్యుడగునా, గంగాధరుడరమరయున్న గానెవ్వరికిన్. ౧౮౫

వ. అంత సకల సురలు కుతూహలభరితులై గిరీశోద్దండు నిట్లని స్తుతియించిరి. ౧౮౬

క. సురలకొసంగితి ప్రాణము, పరమేశ్వర కృత్తివాస పశుపతి శర్వా ।
శరణాగతజనవత్సల!, కరుణాకర నీకు శరణు కళ్యాణనిధీ. ౧౮౭

వ. అని యివ్విధంబున వినుతించిన పరమేశ్వరుండు సంతుష్టుండై. ౧౮౮

క. సురలార మీరలందరు, సురచిరగతి దుగ్ధాబ్ధి మథియించుచున్ ।
గరదుర్ధిదానిగోలుకు, గరిమమదీయాజ్ఞపూని కాంక్షితఫలముల్. ౧౮౯

వ. అనిపలికి విశ్వేశ్వరుండు విబుధనివహంబుల ననుమతిగొనసంగిన వారలు మ
హాదేవునకు బ్రణమిల్లి సత్వరంబుగ నరిగి సుధాంబుధిని మథించి సుధార

సంబుగోరిరి రెంతయు. ౧౯౦

క. దక్షాశ్వరాంశభవు విష, భక్షకశభదెఖప బడిమె పదపకీ మా పా।
లాక్షుప పరిశిపురి సలిపిన। భిక్షాటక మహిమ విపయః బేర్కొనెద నకన్.

—* యీశ్వరుని భిక్షాటనకు కారణము. *—

మ. హరియుం బద్మభవుండును బూర్వమున తమ్యాంబైన యున్మేను భూ।
ధరపార్శ్వంబున నుండువేళ దివిషద్వ్రాతంబు మౌనీంద్రులా।
దరముప్పం జని మొక్కి సంశయసమేతస్వాంతులై ప్రశ్న చే।
సి, సర్వామరులందు నెవ్వడరయం శ్రేష్ఠుండగుం దెల్పరే॥ ౧౯౧

వ. మఱియు నంతర్యామియు పరాత్పరుండు నఖిల భూత విధాతయు సంహర్తయు నెవ్వండగు నతని నెఱింగింపు డనిన వారివచనంబులు విని పద్మగర్భుం డిట్లనియె. ౧౯౨

గీ. ఏను సృష్టిజగత్కర్త నీజగంబు। అన్ని నాయెడ జనించు నంత మొదను
వన్నుతించిన వేల్పు లేడెన్న జగతి। ననుడు పరమేష్ఠితో మురహరుడు పలికె.

గీ. నిను సృజించిన వాడను నేన కాదె। కలడె యొకన్న మఱి జగత్కర్త యొకడు
సకలజగములు నావల్ల సంభవించు। కమలభవ నన్ను నాయందె ప్రత్యయమున.

శా. సర్వం విష్ణుమయం జగత్త్రితయమం సాటింపవాలింపవే।
గర్వోద్రిక్తి వచియింపకీ పృథ యుక్తంబంచు వారిద్దరున్।
దుర్వారప్రదనంబొనర్ప నసదోస్తోత్తాపనాగ్రీకరుల్।
గీర్వాణుల్ భయమంద వారిద యథాగేహంబులుం జేరగన్॥ ౧౯౩

వ. ఇట్లు కలహంబుచేత బహుకాలంబు సనియె నంత. ౧౯౪

గీ. పరిణతప్రాజ్ఞకముల సత్ప్రకీర్తిమెరయ। నఖిలతత్త్వార్థబోధకుడగుచు వచ్చి।
వేదపురుషుం డయొనోపిధము రాని। యీ కలహంబు చెడక వృథాయెట్లునాను.

వ. వినుడు శివుండె జగత్కర్తయు పరమాత్ముండును విశ్వాధికుండు విశ్వమయుం డు సర్వైశ్వర్యసంపన్నుండు నాకాశమధ్యగుండు నణువవుకిణువు మహాత్ము నకు మహాత్ముడు సకలబుద్ధిప్రేరకుండు నగుననిపలికిన వేదపురుషువ చనంబులు విని గణింపక మరియు యిరువురు మోహపరాయణులగుచు కొం టి చెలువున కలహంబొనర్చిరి తదనంతరంబ. ౧౯౫

మ. పరమాత్ముండగు శంభుడిద్దివినియొక్ ప్రాదుర్భవంబంది యా।

హరిపద్మాసనులిట్లునేలకో సుహారాంగారా పారితులై ।
దురంతంజేయగవిరిగ్వ్యమణగించుఁ జెవ్వేయేనంచు భా ।
స్కరకోటిప్రతిమాన బంధుర విభా స్వజ్యోతియై గన్పడెన్. ౨౦౦

వ. ఇట్లు గన్పడిన దుర్నిరీక్ష్యంబగు యప్పరంజ్యోతిం గని హరి బ్రహ్మాదులిది
యేమకో యని భయాకులులై విచారంబునొంది రాసమయంబున. ౨౦౧

ఉ. శివుడు నిజస్వరూపమతి చిత్రముగా బొడసూపె గాంచనో ।
ద్భవముగ వారికిన్ గిరిసుతా సహితంబుగ నమ్మహేశ్వరుల్ ।
భవ్యగతి జేసి దండమున భక్తిదలిర్ప నమస్కరించి సం ।
స్తవములొనర్చి మాధవుడు చయ్యన నేగ సుధాంబురాశికిన్. ౨౦౨

వ. ఇట్లు గరుడధ్వజుండరిగిన యదనంతరంబ కమలగర్భుండు మహామోహావిష్టుం
డై పశుపతికి నమస్కరింపక మూఢమతియగుచు నూర్ధ్వవక్త్రంబున పర
మేశ్వరు నిందింప నయ్యుగ్రుండాగ్రహోదగ్రుండగుచు మనంబున దలంచి
న మాత్రంబున. ౨౦౩

సీ. విప్రలవత్సస్థలి విస్ఫురద్ద్యుతిత కపాలికామాలికా భయదుడగుచు ।
హస్తతలన్యస్త నిస్త్రింశ డమరుగ పటువరశ్రీదశూల పాశుడగుచు ।
నిస్ఫులింగభటావిస్ఫురిభ్రాజిత వృత్త ఘోరాక్ష ఘోరవిలక్షణేక్షణుడగుచు ।
శిరిజన్మాణిమకుట మంజీర భూషణ పన్నగకటిసూత్రభాసియగుచు ।

గీ. భసితలేపన ధవళాంగ భసితుడగుచు । నరుణదీర్ఘజటాచ్ఛటాభరణుడగుచు
పద్మజాండైక కబళన భైరవుండు । దానుజనియించె నప్పుడు సుదారమహిమ.

వ. ఇట్లుద్భవించి యతండు మహాదేవునకు బ్రణమిల్లి వినయాన్వితుండై నాకె
ద్దికర్తవ్యంబానతీయవలెనన నమ్మహేశ్వరుండిట్లనియె. ౨౦౪

మ. తనమాయన్నరమోహితాత్మకుడయి నిందంజేసె నూర్ధ్వాననం ।
బున నన్నుం ద్రుహిణుండు తాదృశశిరంబున్ ద్రుంచి దర్పంబుమాం ।
చి వైకుంఠముఖామరాళిమునులం శిక్షింపఁబడి యీ చలం ।
బున రక్తంబులు గ్రోలి రమ్మ విలసద్భూరిప్రభావంబునన్. ౨౦౫

వ. మరియు మృతులగువారినెల్ల పునర్జీవితులం జేయుమునాయనుమతి నీవుం బ్ర
హ్మాండోర్ధ్వభాగంబున వసియింపు మరుగుమని యానతిచ్చి శివుడంతర్ధా
నంబునొందె నావృత్తాంతంబెరింగి రమాకాంతుం డంతరంగంబున చింతా

కాంతుండై యుండెనట్టి యెడ. ౨౦౭

ఉ. భైరవుఁ డుగ్రకోపదవపావకకీలలు విస్ఫురిల్లఁగా ।
స్ఫారతరాట్టహాసుఁడయి పద్మజు పంచకశీర్షమున్ మహా ।
క్రూరత తన్నఖాగ్రమున గొబ్బున ద్రుంచె నజుండు నొడదనే ।
ఘోరనరక్తముల్ ధారుగ భూస్థలి వ్రాలె నితాంతమూర్ఛచేన్. ౨౦౮

వ. అంత భైరవుండు ఫాలలోచన కీలంబులు తత్కపాలంబు లింగంజేసి దయార్ద్రీ
లుండగుటను గ్రమ్మఱఁ దమ్మిచూలిని పునర్జీవితుం జేసెన. ౨౦౯

క. గతమోహాండగుచు నలినజు । డతిరయమున లేచి మదిభయంబు జనింపన్ ।
నతిజేసి భైరవునిసం । స్తుతిశతములొనర్చి యతనితో నిట్లనియెన్. ౨౧౦

శా. దేవా నాయపరాధమెల్ల సహియింతే నాకున జ్ఞానమున్ ।
భావంబందు జనింపకుండ దనుకంపన్ తత్కపాలంబొగి ।
ద్భిన్నవ్యాత్రిముఖా నొనర్చుకొని పాణిన్ వేగనందంపదే ।
నా నాసంబుల రక్తభిక్షగొనుమా యాభీలలీలాగతిన్. ౨౧౧

వ. అనిపలికి పరమేష్ఠి పునఃపునః ప్రణామంబులుచేసి ప్రార్థించిన సకలజగద్భై
రవుండైన భైరవుండు నట్ల యంగీకరించి తత్కపాలంబు పాత్రంబుగా గేలం
గొని యాతిరయంబున హాటకకవాటంబుననుండి వెడలి యుత్పాదితప్రళయ భూత
వ్రాతుండును ఉదూర్ధ్వీలజ్వాలాజాలుండును సముద్భూతాగ్నిముఖ సోమ
గవిప్రముఖ భూతగణాధిప సముదయపరివృతుండును జృంభితకుటిల భ్రూకుటి
వికట దృష్టివీక్షణుండును సదట్టహాసవిస్ఫోటితబ్రహ్మాండమండలుండును నగు
చు భిక్షావ్యాజంబున జనదెంచి భూలోక స్వర్గలోక పాతాళలోకంబులును స
ప్తసాగరంబులు సకలద్వీపంబులును సరిచ్ఛైలకాననంబులును సర్వస్థలంబు
లును గ్రుమ్మరుచు నచ్చటచ్చట నఖర్వగర్వదుర్వహులగు నానుపర్వుల
ను మునివరులం ద్రాసి యుద్ధించి తత్కీలాలధారలు కపాలంబునం బూరించి వా
తులైనవారలనెల్ల మగుడి సంజాతచేతన్యులం జేసి క్రమంబున నాశంభుసంభ
వుండు వైకుంఠలోకంబున కరిగెనయ్యెడ. ౨౧౨

క. వానిబలంబులు దోర్మిన్ । దానవపుంగవుండిరుగు దాఁకొనినంద ।
త్సేనయు మార్కొనె విష్వ । క్సేనుండు ద్వేలకీలలు నిగుడన్. ౨౧౩

వ. అప్పుడు భైరవుండు తనిం జేకికింగొనక కపాలతాడనంబుచేసి శూలాగ్రంబు

నూఁదగఁ బ్రిచ్చి యెత్తి హరిసమీపంబున కరుదెంచె నప్పుడు భయంబున శేష
తల్పంబుఁ గ్రక్కి ౨౧౪

కం. శ్రీసోమమహాశాన్వితుఁడై | తామరసనాభుండు వచ్చి దండప్రణతుల్ |
భీమమహోగ్రపరాక్రమ | ధాముని భైరవుని నుతించె దద్దయుభక్తిన్. ౨౧౫

వ. ఇట్లు ప్రణుతించి వినయావనమ్రుండగు విష్ణుండతని కిట్లనియె. ౨౧౬

గీ. సకలధర్మాభయప్రదస్వామి మీర | లిచటి కరుదెంచు పనియేమి యేను నిపుడు |
ధన్యతను గంటి భవదీయదర్శనమున | నేను నీవాఁడనయ్య మన్నింపుమయ్య.

వ. అనిపలికిన మధుసూదనునకు భైరవుం డిట్లనియె. ౨౧౮

కం. సరసిజలోచన తావక | శిరరుధిరము నాను వాంఛ చేతను నావే |
యరుదెంచినాఁడ భిక్షా | చరణార్థం బలరసేయ సన్నిధి కిపుడున్. ౨౧౯

వ. మహాప్రవాహంబు శీఘ్రంబ యొసంగుమనిన తద్వాక్యంబులు విని మధుసూదనుం
డేను కృతార్థుండనైతినని నిటలతటంబు ఖడ్గంబున ఛేదించి రుధిరంబు లొసం
గుటయు. ౨౨౦

కం. ఆరుధిరంబును గొనియెం | భైరవుఁడు కరత్కపాలపాత్రమున నన్నై |
ధారలు సహస్రవర్షము | లారూఢిగఁ దొరుగనట్లు హరినిటలమునన్. ౨౨౧

వ. అంతఁ బీతరక్తుండగుచు నారాయణుండు మూర్ఛాగతుండయ్యె నట్లు స్వద
త్తకపాలంబర్ధమాత్రం బెపూర్ణంబుగా దివ్య నట్టియెడ ౨౨౨

కం. పతిమూర్ఛ లుటయు గనుఁగొని | యతివలు శ్రీభూము లిరువు రతిశోకభరా |
న్వితలై పదములుఁ బట్టి క్రి | నతు లొనరించి భైరవునకు దయావినయములన్.

వ. ఇట్లనిరి. ౨౨౪

కం. ఓదేవ భైరవాకర | ణోదధి మాంగల్యభిక్ష యొసఁగుము మాకున్ |
మా దయితుఁ బ్రతుకఁ జేసిన | సాదరమున నతఁడు పాత్రుఁడగు నీదయకున్.

వ. అని యిట్లు లక్ష్మీవసుంధరలు సంస్తుతించిన భగవంతుండైన భైరవుండు కృ
పాకటాక్షంబున బుండరీకాక్షుఁ గ్రమ్మర సంజీవితుఁ జేసె నప్పుడు. ౨౨౬

గీ. లబ్ధచైతన్యుఁడై కమలావిభుండు | సంస్తవ మొనర్చె భైరవుజారుఘణాళి |
భవభవుండంతఁ గనుఁగొని పద్మనయను | దయను మన్నించి పనిచె నిజస్థానమునకు.

వ. ఇవ్విధంబున సకలభూతగణకోలాహలంబులు పణవవాద్యఘోషంబు లడర
నిజసదనంబునకుఁ జను పరాక్రమభైరవుండైన భైరవునివెంటఁ దగిలి వినయం

బున వెన్నుండు వినుతుఁడగుచు శూలంబునఁ దవిలియున్న సేనాగ్రణి విష్వ-
క్సేనుని విమోహితుం జేసుకొని యాత్మనివాసంబునకుం జనియెనంత భైర-
వుండు శివునియనుజ్ఞఁ గల్పాంతంబున హరిబ్రహ్మాది నిఖిలగీర్వాణుల సర్వభు-
వనంబుల సంహరించి యట్టహాసంబులు సెలంగ నిచ్ఛావిహారంబుల తత్క-
పాలమాలాలంకృత విగ్రహుండై లలాటనేత్రానలకణంబుల వారలసందఱ ద-
హించి తద్భస్మితంబు నొడలను ధూళనంబు గావించె పరిభూతంబుల నాఁటి మే-
యంబులు గానొసఁగి వానినధిరోహింపుచు నిజసదృశగణంబులతోడఁ గూ-
డుకొని పరమధ్యానానందనిర్భరుండై మహామహిమంబున గ్రీడించెనంతియుం.

మ. స్థగనీయాశమ పంక్తిభాసుర జటాంచత్స్వర్గకల్లోలినీ ।
కవిధోత్తుంగ తరంగ ఘుంఘుమరవా విర్భావ విభ్రాజితా ।
దివిజారాధిత పాదపంకజ మహాదేవా సంబిసాగర్భసం ।
భవముఖ్యాగులు భూపకేన్ప్రితకరంభ్రాజత్కటాక్షేక్షణా. ౨౨౯

క. సత్యజ్ఞానసుఖాత్మక । పత్యవశిత నికేత గరళ పశ్యం నిటలా ।
కృత్యాలసుకాంక వైభవ । స్తిత్యంతనిధాన సకలసేవనిధానా. ౨౩౦

* వనమయూరవృత్తము. *

కంజభవసేవ్యపద కంజయుగలీలా !
రంజితసమజ్జన నిరంజన విలాసా !!
మంజులదరస్మిత సమంజసముఖాబ్జా !!!
కుంజరముఖాదిసుతగోపతిపతాకా !!!!

గద్యము.

ఇది శ్రీసకలసుజనానుగ్రహపాత్ర కాశ్యపసగోత్ర కోమారిమల్లనా-
ర్యపౌత్ర శంకరామాత్య లక్ష్మాంబికా తనయ వినయవిధేయ బా-
లసరస్వతీనామాంక వేంకటాచలకవి ప్రణీతంబైన శ్రీస్కాం-
దంబను మహాపురాణంబునం శంకరసంహితను శివరహస్య-
ఖండంబునందు దక్షకాండంబునం ద్వితీయా-
శ్వాసము. సంపూర్ణము.

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః

శ్రీ స్కాందమహాపురాణము.

దక్షకాండము - తృతీయాశ్వాసము.

శశి నిశితధరకాంబుజ!

గోపతివాహాద్భుతమాధ క్షితిధరాధిపవపు !

శ్రీపతిముఖవాగలభ్యా !

శ్రీపతికతుణాంతరంగ శ్రీశివలింగా !!!

వ. అవధరింపుము వివిధపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండై సూతుండు శౌనకాది మునిపుంగవుల కిట్లనియె తపోధన సుధాశోభితమానసవృత్తి యహం కారదక్షుండగు దక్షుం గనుంగొని యిట్లనియె.

గీ. గౌరిమాఘతుకటవంబిది కథితమయ్యె। దక్షునిమునగాత్మజాధ్వర చరిత।
మింక వేరొకటిను వినుపింతు నింపెసంగ। సావధానంబుగా వినుడు చతురమతిని.

—* యాజ్ఞవల్క్యుడు వృషభవాహన మెప్పుటకు కోరుట. *—

సీ. ఒకదినంబు చతుర్యుగ సహస్రింబులు బ్రహ్మకునన్నియు రాత్రియగును।
నట్టి బ్రహ్మరాత్రింబు లేకదినము మహేశుని కిత్రిదినంబులు హోయనగును।
మున్నూటఅరువది నట్టింగ నటుపలటి యబ్దములు శతమైన యబ్దములు।
లభ్యమగు నట్టికాలము హరికొకదినము మహేశనియాతని కబ్దమందు।

గీ. యరయమున్నూటయరువదినట్టి। వత్సరంబులునూఱైన వాసుదేవు।
వకునులయము మహానారాయణులును। బరగజనగనునది మహాప్రళయమగును.

శా. అత్రిరిధమ్మందంతే వృషభాకృతిశంకరు గాంచిభీతిచే।
ఓత్రవముకంజలంగనతిజేసి మహేశ్వరు సంస్తుతించెనో।
జత్రజగర్వక్షేత్రి ఘతి చిత్రిచరిత్రి పరిభాజితార్కమా।
పత్రివిరార్కదుర్జన విధంజన భక్తజనానురంజనా.

వ. దేవా సంహారకాలంబిదే యరుదెంచె శీఘ్రింబ నన్నురక్షింపవే యని మనో కవిఖంబుల వేడిన ధర్మునకు ధర్మనగ ధన్యుండు ప్రసన్నుండై తనరు వా

హాసంబుగినన్మని యతీనికి వరంబొసంగి తాద్బల బలంబున నిత్యత్వంబును చతుష్పాదత్వంబు గలుగఁజేసి మఱియు నిట్లనియె నతిచ్చె. ౯

క. పాయని సంతోషంబున । నీయుండేసు మనసింతు నీవను దిన ముల ।
సాయొద్దనె వసియింపుము । నీ యనఘచరిత్రంబు వర్ణని యుము మునులు వెస్తె. ౬

క. ఏవిప్రులేనిని న్నిల । సేవింపక సుకృతమెద్ది జేసిన యదియు ।
భావింపమహాదోషము । లానాప్తిం జెయసిద్ధ మదియుద్ధరణిక్. ౭

గీ. నీదు భక్తులొనర్చిన నిఖిలదురిత । ములను పుణ్యఫలంబంచు బ్రోవుధర్మ ।
మెప్పుడేనిము వరంబున నేనుదలతు । నన్నుడీవుము పాపాత్ముంబధముచిరమ్ము. ౮

వ. మహాసత్త్వసంపన్నుండవై నన్నుఁ నమీంచెదవని పలికి యాధర్మునిం బనిపి యనంత సర్వజగదంతర్యామియగు ననంతుండు వృషభరూపుండై త్రిపురసంహార కాలంబున మహాదేవునివహింౘెనది గావున మహేశ్వరుండు వృషభవాహనుండయ్యె. ౧౦

క. శివచరితము పెరొక్కటి । శ్రవణసుధారసము గాఁగ సలలితఫణితిన్ ।
వివరింతుము వినుముదయా । యవహితమ్మాదయుండ వగుచు నధిక ప్రీతిన్.

— యీశ్వరుఁడు శ్మశానభసితాస్థిభూషలు ధరించుటకు కారణము. —

సీ. కాలాగ్నిరుద్రుఁడు కాలభైరవుడన నియవును నమ్మహేశ్వరుని యాజ్ఞ ।
సకలచరాచరాత్మకమగు నీవిశ్వమంతయు బొలిగొంచుటవియవాంత ।
రప్రళయము మహాగ్రాసుఁడైన కపర్దిసరోజంబుజ భవాండసంఘములు ।
సర్వలోకంబుల సర్వజంతువులను నట్టహాసదరస్మితానలోక ।

గీ. చరణకరఘాతహుంకార చటులకోప । తీవ్రనిటలాగ్నికీలల దీప్యదభల ।
రుద్రగణముల తోడ సంహారించుటయె మహాప్రళయ కాలంబు దెంచ.

సీ. అఖిలసంహారకుండమ్మహాదేవుఁడు పార్వతీపతి మహాప్రళయసమయ ।
మగుదేరనారాయ ణాండంబులందున సంఖ్యాతానైరుండ్ర జలజభవులు ।
సంక్రందనాదినిర్జరులను భాసురనిటలాగ్నికొందరనిర్దహించె ।
యాభస్మములు మేన నలదికొందర బరిమార్చి వారికపాల భూషికలను ।

గీ. దాల్చికొందర నడచుచుఁ దానుహస్తి । తతులు భూషణములుగాగ దాల్చి వారి మూర్ధ్నజాలంబులుపవీతములుగ వేసి । విధులకోలముల నంగ్రుచ్చి పిస్తరమ్ముగ.

వ. అట్టహాసంబులొనర్చుచు న్నానందంబునన్ సర్వభూతగ్రాసము నుండగు సాంబమూర్తి

క్రియ నద్వయుండునైన యమ్మహేశ్వరుండు నర్తనంబు సలిపెనంతయు

ఆ. పార్వతీశునందు భక్తిరహితులై । ప్రళయునిహతులైన వారలెల్ల ।
సంభవించికను పిశాచరూపంబులై । హరునిమగుడగొలిచి రమితముగను.

వ. ఇవ్విధంబున ననంతనిబిడాంధకారంబున స్మశానానల మధ్యగతుండగు మ
శివుండు నుద్దండతాండవ ప్రచండుండై క్రోడనె యుప్పిశాచనిచయంబులతో
హరించి యొక్కండై నిలిచి మహాప్రళయంబు బోయిన వెనుక, తన దేవి
మోలిల నాట్యక్రియాపరాయణుండై మనంబున సృజనేచ్ఛజనించిన పూ
ర్వంబట్ల సకలభూతంబులతోడ బ్రహ్మాండంబు సృజించి యాయండంబుల
వారి బ్రహ్మాది నిఖిల దేవతల యధికారంబులని యోగించి యఖిల విద్యలు
పదేశించెనదిగావున శివునకు శ్మశాన భసితంబు నస్థిభూషలు ప్రసిద్ధంబు
లయ్యెనంతయు. ౧౮

సీ. వినుము పూర్వము హరి విధిముఖ్య నిర్జరుల్ పార్వతీవిభునకు బ్రణతి జేసి ।
భర్గ మహాదేవ పరమేశ శంకర చంద్రకళాధర శర్వ యీశ ।
చనుదెంచెనిప్పుడిదె సంవర్తసమయంబు జన్మపరంపరచాలు మాకు ।
భవదంఘ్రిరాజీవ భజనంబువలనను సంసారమోహబంధంబు దీని ।

గీ. గోరెదము మమ్ము మోహయించి ఘోరమైన । యుమ్మహాప్రళయంబున శిరములెల్ల
భూషణములుగ ధరియింపు భూతినలదు । నట్లు జేసిన ముక్తులమగుదు మేము.

గీ. ఈవు తాల్చిన త్రిభువన పావనియగు । గంగతోనరుల్ శల్యముల్ గలిపినంత ।
వారలకుముక్తిగలుగ దేవనుధనన్నుచు । ప్రార్థనమొనర్పన పురహరి యాలకించి.

వ. అట్లగుగాక యని మనంబున నంగీకరించి సురసంరక్షణార్థంబు కాలకాలుండు
పరంజ్యోతియు పరమాత్ముండు జరామరణాదివినిర్ముక్తుండు సత్యజ్ఞానమయుం
డునగు నమ్మహేశ్వరుండు భస్మాస్థులివ్విధంబున ధరించెనంతయు. ౧౯

క. గౌరీవిభు శంభుని సం । హారాది చరిత్రమఖిల మభిహితమయ్యెన్ ।
సారమతి నతని చరితము । దారతమరి యొకటి చెప్పెదను విను దక్షా. ౨౦

మ. మును గీర్వాణవిభుండు శాక్యగిరికిన్ మ్రొక్కంటి సేవార్థమై ।
సనియవ్వాకిటలీలమై ప్రమథవేషంబొప్ప వర్తించు శం ।
భుని వీక్షించి సగర్వుడై యవసరంబున్వేడినం శూలియుం ।
ఘనరోషంబున నూరుబల్కక నుపేక్షబుద్ధిచే నున్నచోన్. ౨౧

క. కనియప్పుడు వజ్రికోపం । బున శంకరు మీఁద కులిశము నుప్పైచిన తత్
త్తమనఃపూర్ణ నమాలిన్యం । బు నిశితుత్తుము లగుచు నదియు పుడమిని వ్రాలెన్.

వ. అంత వృత్రారి భయకంపితాంగుండై మహాదేవునకుం బ్రణమిల్లి సర్వజ్ఞ
యీశ మయమూర్తి వి దేవా మాయపరాధంబు సహింపుమని వినుతించిన. ౨౩

ఉ. అంత బ్రసన్నుడై యురుదయాంబుధి శంకరుఁ డింద్రుఁ జూచినీ ।
స్వారికమునఁ భయంబు విడు సత్కృపఁ బ్రోచితు నన్నిఁ జూచన ।
త్యంతము నుగ్రహించి విబుధాధిపు బంచి స్వకోప వహ్నిఁ దా ।
ర్థ్యాంతరమం దిడెన్ భవుఁ డాత్మనివాసము జేరె సద్భక్తిన్. ౨౪

ఉ. ఆనగధన్వికోపశిఖ యర్భకరూపము దాల్చి రోదన ।
ధ్వాన మొనర్చి వక్త్రమున తాపసవంశము లాలకింపఁగా ।
నానినదంబు బాలకుని యవ్వలఁ గుండడు పోయి బాలుఁడై ।
మానిత లీల దేచ్చి నిజ మందిర మందున బెంచె వేడుకన్. ౨౫

వ. అయ్యర్భకుండు దినదిన ప్రవర్ధమానుండగుటయు సాగరుండుం బుత్ర
గర్భుండు వరుణగృహంబున కరుదెంచిన. ౨౬

ఉ. వరుణుండ బ్జజుఁ జేరికిచ్చె నీతని బ్బాలు నమ్మహాత్ముఁ డా ।
సరసిజాసనుఁ డాశిశుం గని సాహసవంతుఁడై స్వాంకమం ।
దురహించి జేర్చిన వాఁ డు కోదనము జంద్రోజ్జ్వల చతుర్వక్త్రము ।
ధ్ర రక్షించె ఖండము కేలఁ బట్టి బెదరక దోస్సత్త్వము భాసిలన్. ౨౭

ఆ. అలుము నలువ యుని యె మారెను ఖ్యాతిజూల । గెలువఁగ లడితం పకలహామున నతఁ ।
డితనియుం కు బేరి దెవ్వాని శాప । బు ఘ జలంధరాఖ్యతగు శిశునికి. ౨౮

వ. మరియు త్రిభువనంబుల ప్రఖ్యాతుండును దైత్యశౌర్యగుణోపేతుండును మ
హాసత్వసంపన్నుండగుచు త్రిదివంబు జయించి దితిసుతుల కొసంగి గెలిచె
నివలక్ష్మికమలగర్భుండు నర్భాలుల్లోని నిజనివాసంబున కరిగె నంత. ౨౯

సీ. వరుణుఁ డు మందిరమున వసియించి కొన్ని దినంబులకా జలంధరుఁడు ।
ఘోర తపోనుల నుగ్రుడై యుద్ధశీలి సకలదిక్పతుల నాజి గెలుచుచు ।
యమ అమరావతీ పురంబు మరాటకట్ట కోపంగి మాకే దేవ విరచిత ।
వతిమనోహారముగా నసుర శిల్పి సృజించె పట్టణ జలంధర ఖ్యాతిని ।

గీ. నెలకొనిసకలబలము లు గొలువన లఘు శరభుజావిక్రిమసి రససవము ॥

మూహుఁడై సర్వదిగ్జయంబునఁ జెలఁగుచు। నూర్జితైశ్వర్యమునను డిఁడెక్కినాఁడు

—* జలంధరుఁడు వివాహము చేసుకొనుట. *—

చ. యలమిత్రిలోకకామినుల నెల్లఁ దపించువ వానికొమ్మను ।
జ్వలగుణకాలనేమి యనువానితనూజప యోజితోదరన్ ।
విలసితనీల కుంతల వినిర్జితషట్పదబృందబృందను ।
త్కలికవివాహముక్యా భువి దైత్యపురందరుఁ డాతఁడెంతయున్. ౩౦

వ. అంతఁ బహుకాలంబు సనిన వెనుక యద్దానవేంద్రుండు మేరుగుహానివాసులై యున్న నిలింపులగుంపుల పెంపుదూలింపుచుండఁ దత్సహాయుండై సంగరంబునకరుదెంచిన గరుడధ్వజునితోడ నిరువదివేలేండ్లు కయ్యంబొనర్చిన యంతనతండు సంగ్రామసుఖయుక్తుండై తన్ను శరణంబు బొందిన కరుణించి విడిచెనయ్యెడ తద్భయంబున నింద్రాదిబృందారకులు కైలాస భూధరంబునకరిగిరి దనుజుండును పురంబు సేరి భార్యాసహితుండై సుఖగోష్ఠినుండె యనంతరంబ.

క. నిజసేనాసహితుండై । భుజసత్వమెసంగ దనుజపుంగవుఁడరిగెన్ ।
రజతక్ష్మాధరమునకుం । గజగామినిబృందపోవ గాదగడనినన్. ౩౨

వ. ఇట్లరిగి యందొక్కవన ప్రదేశంబుననుండు వెడ తదాగమనంబును నెరింగి సుధాంధులత్యంత భయాన్వితులై మహాదేవ ద్వారపాలకుండగు నందినిం గని ప్రణమిల్లి యతనియనుజ్ఞ నిందుశేఖరుం జేరి. ౩౩

గీ. సకలసంసారతారకు జగదధీశు । భక్తిఁ గనుగొని ప్రణమిల్లి బహుతరముగ।
సంస్తుతులొనర్చి వినయంబు సంధిలంగ। దెలిపి రావృత్తమంతయు దీనులగుచు.

చ. అపుడు సుపర్వకోటిక భయప్రదుఁడై కనకాద్రిధన్వియున్ ।
గటమువం ద్విజాకృతిని గైకొని దండక మండలున్ మహా ।
తపశమనంబుగా గొడుగు దాల్చియు లీలయొసంగ వెంట దే ।
వపతిపురస్సరులత్రిదివ వాసులు రాగ నిరూఢ వేషులై. ౩౪

వ. ఇవ్విధంబున నవార్యశౌర్య బంధురుండగు నజ్జలంధరు సవిధంబున కరుదెంచి వసుంధరామరాకారుండైన నీలకంధరుండు వానిం గనుంగొని. ౩౫

గీ. ఎవ్వఁడవు నీవు పేరెద్ది యేచటునికి । యెందు బోయెద హరిగింపు మేను వినెద ।
ననిన యతనితో దానవుండనియెనిట్లు । నేజలంధరుండసురాధు సేశ్వరుండ.

శా. చండప్రౌఢిమ గెల్చి వేల్పులహరిన్ సంగ్రామమందోర్వను ।

ద్దండపక్రియ నిమ్మహాద్రికిపుడుం దానవ చ్ఛిత్తిన్నొప్పుదుర్ ।
ఖండాబ్జాభరణుండు నవ్వుచు వచో గంభీరతం బల్కె నే ।
వ్వండైనన్ సరిబోడనే గణజయస్వాయంభువౌ శంభుడన్. ౩౯

వ. వెండియు నయ్యీశ్వరుండు పినాకపాణియునగుచుండు నమ్మహా మహునితో డ నెవ్వడేని సమరంబు సేయం దలంచిన మాత్రంబున పరాభవంబును బొందు నీయర్థంబునందు సందియంబు లేదు. ౪౦

క. సకలజగత్త్రిభునాథ । నకటా యేరీతి గెలువ నగునువు నీవున్ ।
శకలేందుజటాపటలుని । నికటంబున బాయకుండు నేనెల్లపుడున్. ౪౧

క. ఓరి జలంధర వచ్చిన । దారి నిజను యిప్పుడు బ్రతుకదలచిత వేనిన్ ।
బోరకమనవుడు వినిరణ । శూరుండు జలంధరుండు శూలికి ననియెన్. ౪౨

క. ఈ వెరగివు బోమ్మర్బల । మోపి పవివరాదు రానదోజ్జ్వలమగువా ।
లావునుగని యెదవేనిరణా । వనినిలువ్రమిక నీవు యర్ధనమింబైనన్. ౪౩

వ. అనియిట్లు నమ జృంభమాణ కోపసంరంభ శుంభ ద్వాయోగుంభ నంబులు సెలంగ మహా దురితమురంధరుండగు జలంధరుండు పలికిన మహాసురపరివేష్టుండైన మహేశ్వరుండు పాదాంగుష్ఠంబున భువి చక్రంబు లిఖించి యిట్లనియె.

ఉ. తావక సత్వమెట్టిదో కదా యనిగన్గొన వాంఛయయ్యెడున్ ।
నీవిపుడీ రథాంగము వినిర్గబలోన్నతి కేలనెత్తి శూ ।
రావళియిచ్చ మెచ్చ శిరమందడి కొమ్మని యేనుమా చెదన్ ।
నావిని వానవాధిపుడు నవ్వుచు భాస్వదఖర్వగర్వతన్. ౪౪

—* జలంధరుడు చక్రముచే జచ్చుట *—

శా. ఈ చక్రంబిప్పుడెంత నాకుభరమే యేనాజిదోర్విక్రమ ।
ప్రాచుర్యంబున గెల్వనేముదు హరిబ్రహ్మాదిగీర్వాణులన్ ।
నా చేతం బడబానలంబణగదే నాకద్రిలున్ బట్టుచెం ।
దైదెల్వొందమనుగాదె శోషిలవెసప్తాబ్ధల్ మదీయాజ్ఞచేన్. ౪౫

వ. అని పలికి హస్తద్వయంబున యా చక్రంబు జలంధరుడెత్తి బహుప్రయత్నంబున సురంబునను నిలిచికొని క్రమంబునం శిరంబునం జేర్చుకొనిన. ౪౬

శా. వానింరెండుగ వ్రక్కలించి ధరపై వ్రాలెన్ రథాంగంబుతో ।

ద్రోనదైత్యుడు నెత్తురుల్ దొరుగుచున్నాడెం మహీంద్రంబు చం |
దానంభూస్థలి నిర్గతాసుడగుచున్నా నన్ముదం బొందుచున్ |
నానానిర్జరబృందమప్డు గురిసెన్ మందార సూనావళుల్. ౪౮

వ. వెండియు నద్దురాత్ముని సైన్యంబులనెల్ల త్రిపురాంతకుండు లలాటనేత్రంబు నంజూచిన మాత్రంబున దగ్ధులగుచు భస్మావశిష్టులై రయ్యెడ. ౪౯

చ. మగుడి నిజస్వరూపమును మానముగా ధరియించి లీలతో |
నగతనయాహృదీశుడపు డబ్జభవాది నిలింపసంఘముల్ |
జగదధినాథు శంభుగని సాగిలి మ్రొక్కి యనేక సంస్తుతుల్ |
తగనొనరించి రెంతయు ముదంబొదవన్మది మంజువాక్స్ఫురిన్. ౫౦

వ. అంతన ఖండానంద విగ్రహుండైన పరమేశ్వరుండు వారలయథాస్థానంబులకనిచి తానునంతఃపురంబు ప్రవేశించె తదనంతరంబ. ౫౧

—* కేశవుడు మోహమున బృందస్సన్నిధి కేగుట *—

మ. గతజీవుండగు నాజలంధరుని వాల్గంటిన్ పయోజాస్య ను |
వ్రతరాజద్గుణ బృందబృందగని యవ్వైకుంఠుడుత్కంఠ వా |
తతకామానలతప్యమానతనవై తన్మందిరోద్యానమున్ |
యతివేషంబున జేరి భాసుర తపోవ్యాజంబుతో నున్నచోన్. ౫౨

క. పతివృత్తాంతము దెలియక | నతివిరహ కృశాంగి యగుచు నాబృంద విష |
ణ్ణతకాలము గడుపుటకై | చతురత నుద్యానపనికి చనుదెంచె వెసన్. ౫౩

వ. అప్పుడప్పుండరీకాక్షుండు నిజగణపతుల నిరువుర నియోగించిన వారలు సింహరూపంబులతోడ నాసింహమధ్యపయింజనుదేర మృగరాజయుగంబునుం గని గజరాజగామిని మనంబున భయంబు గదురనెదుర మునివేషధరుండగు శ్రీధరుం జేరి యతిరయంబున. ౫౪

ఉ. జేరినయాసుధాంశుముఖి శ్రీహరిజూచి భయంబు మానుమం |
భోరుహనేత్రయేనిచట భూరికృపామతి రక్షకుండనై |
ధీరతనుండ లేదెయని తియ్యము నెయ్యము గుల్కబల్కుచున్ |
ఘోరమృగేంద్రరూపులను గొబ్బున వార్షగ జేసె నవ్వనిన్. ౫౫

మ. లలనారత్నము బృందయప్పుడు త్రికాలజ్ఞం మునిం జూచి కౌ |
శలమున్నుల్కగబల్కె నారమణుడా సర్వజ్ఞుతో బోరగా |

కంధాతాదిప్రికి బోయిరాకనిలిచె న్గార్యంబు లెట్లయెనో ।
కలయర్థంబు వచింపువారు దెలియన్ గారుణ్య పాదోనిధీ. ౫౯

వ. అనియిట్లు దైన్యంబునొందుచు బృంద పలికినవిని గోవిందు నికటస్థులగు భటవీరులంగని నిర్గతప్రాణుండైన జలంధరు కళేబరంబుగొని రమ్మనవుడు.

ఉ. వారలు వానరాకృతుల వారణగైకొని శీఘ్రమేగదే ।
వారికళేబరంబిదియు నామునిముందర దెచ్చియుంచినన్ ।
పారసగంధిబృందగత సంజ్ఞనిమూపినచూచి యార్తయై ।
ధారుణివ్రాలె వాలకను దమ్ముల నశ్రుల బిందు వొందగన్. ౬౦

వ. ఇట్లువ్రాలి నరియు ప్రాణవిభుని పయింబడి యెడతెగని శోకభరంబున విలాపించునెడ నప్పుడతింగని మధుసూదనుండతి సుధామధురోక్తులనూరడింపుచు మృతుండైన భర్తకిప్పుడరం బ్రతుకగలండని తానుప్రచ్ఛన్నవేషంబున నమ్మృతకళేబరంబు ప్రవేశించి. ౬౧

—◆ జలంధరుని కళేబరంబున హరి ప్రవేశించుట. ◆—

సీ. ఆజలంధరాకృతితోడ నబ్జనాభు । డవుడు లేచిన యాబృందయాత్మవిభుని ।
జూచియవ్వేళ విగళితశోకయగుచు । సతనిపతిరంభ మొనరించె హర్షమెసగ.

వ. అనంతరంబ యక్కాంతకు తాపసుండును తరుచరులునదృశ్యులై రిత్తిధంబున మాధవుండు జలంధర శరీరంబుననుండి యనేక కాలంబత్యంత ప్రీతుండై యథేప్సితంబుగా నాబృందతోడ గ్రీడింపుచుండెనంత గొంతకాలంబు సనిన యనంతుండు ప్రమాదవశంబున నిజమాయ మరచి నిరాకారంబున విండ్రించుచుండె నయ్యవసరంబున నయ్యింతియతని కపటంబెరింగి యిట్లనియె.

—◆ బృంద కేశవునకు శాపంబిచ్చుట ◆—

మ. పరకాయంబునజొచ్చి యీకరణి శుంభన్మాయచే నక్కటా ।
పరకాంతన్నను బోవ కాముకుడవై బల్మారు నిర్లజ్జతన్ ।
పరిరంభించితి కావసీదుతరుశిం బ్రత్యర్థి శీఘ్రంబుత ।
స్కరగతం దోకొని పోవు సత్యముగ శ్రీకాంతా మనోవల్లభా. ౬౨

వ. కావున మర్కటస్నేహసక్తుండవైతివి గావున వానరంబుల తోడ విహారంబు నీకుగలిగెడు నిదినిశ్చయంబు. ౬౩

—బృంద వహ్నిం బ్రవేశించుట.—

క. అయ్యిల్లు కనకవసనుం । గిసకంశపియించి బృందకేలంజొచ్చెన్ ।
ఘనమోహపశతనురభం । జనుమునుతిద్ధనస్మాద్ధసర్వాంగుండై. ౬౪

వ. తదనవలోకన తత్పరుండగుచు కామాతురత్వంబున భ్రాంతుండనోలె వైకుంఠ సదనంబు మరచి తదీయశ్మశానంబున నివసించె నసురాగంబున ౬౫

చ. జలరుహసంభవాది సురజాలములాత్మమురారి చర్యయున్ ।
తెలసి శశాంకశేఖరు త్రినేత్రుని జేరగఁబోయి మ్రొక్కియా ।
ఖలినునినన్నుతించి హరశంకర బ్రోవగదయ్య మాధవున్ ।
దలపున బృంద బాయక నతండుమనో భవబాధవొందెసన్. ౬౬

వ. అట్లు బహువిధంబుల వేడుకొనిన కరుణాంభోధియైన శంభుండు వారి ప్రార్థనంబులంగీకరించి పార్శ్వవర్తియైన గౌరిసవలోకించిన. ౬౭

—(మధుసూదనునకు బృందమోహము బాపుటకై గౌరితులసినిసృష్టించి బ్రహ్మకిచ్చుట.)—

చ. సతియా భావమెఱింగి దాకయిక నిష్టంబిజ మొందుక సృజిం ।
చితగన్ధాతకరంబు నందిడి సుధాసిక్తంబు గావించియా ।
ధృతిదీసింగొనిపోయినాటుము వెసన్ బృందాశ్మశానంబునన్ ।
దత్తుల్యంబై తులసీసమాహ్వయముచే నావిర్భవంబొందెడిన్. ౬౮

క. ద్వాంగనిమాధవుడ స । మానగతితదీయగున్న గు నెం. ।
శేసియుపద్మజనుతునికి । దీనింబకాయము సేయు దివ్యప్రీతిన్. ౬౯

శ. దాని జెంద్రి సమస్త భోగముల నత్యానందథారేయుడై ।
మానుం మోహము బృందమీదహరి మూల్యస్వరూపంబుగా ।
బూనుం బేరకమందు దానిసనిశంబున్ బన్నిగా నేలు నెం. ।
తేనిం మాధవుడంత పాలనమునందించు లోకంబునన్. ౭౦

వ. అస్సియిట్లానతిచ్చిన యమ్మహాదేవియనుజ్ఞ తప్పక నప్పద్మగర్భుండట్లు గావించిన బృందాశ్మశానంబున విలాసంబెసంగ దులసి యావిర్భవించె తదవలోకనంబున వెన్నునకు సకలశోకనివారణంబయ్యె. ౭౧

క. అంతనసనం తుమ్ముతులసీ । కాంతను కళ్యాణమై సుఖంబు పలిర్పన్ ।

సంతతమున్విహరించెను । కంతుక్రీడావినోదకలితుండగుచున్. ౭౨

వ. మరియు మాధవుండును మనోహరంబగు మాల్యంబును శిరంబునధరియిం చి విగతమోహుండై యనంతరంబ నిజనివాసంబైన వైకుంఠనగరంబు జేరి కొండొకకాలంబున కతండు నిజనయనకమలార్చనంబున త్రిపురుని సం ప్రీతుంజేసి జలంధరవధార్థంబుగా మున్నునిర్మితంబైన విజితానేకాదిత్య కోటిప్రభా చక్రంబగు చక్రంబును గొనియె నిట్లు జగత్ప్రభుని వివిధరూ పంబైన పవిత్రచరిత్రంబును దెలిపితినని మరియు వచస్సుధారోచిత్తుమైన దధీ చిదత్తున కిట్లనియె. ౭౩

—* పరమేశ్వరుడు శిరంబునగంగాదేవిని పార్శ్వమున గౌరీదేవిని ధరించుటకు కారణము. *—

గీ. బ్రహ్మమునకు మూర్ధంబున పార్శ్వమునను। పత్నులధరింపనేలనిబలికితీవు। గరిమతోంబుగనంగాన ఘనమనీష। నదియుదెలిపెదవినుజగత్పావనముగను॥

క॥ కైలాసాచలమునయందు । బాలామణిశైలతనయ ప్రాణేశ్వరుడౌ । ఫాలేందుమౌళికన్నులు । కేళీవ్యాజమునమూసె కేలన్ లీలన్. ౭౫

క॥ అప్పుడుసకలజగంబులు । గప్పెన్ ఘోరతరంబైన గాఢధ్వాంతం । బప్పరమేశుడుతోడన । విప్పెలలాటాంతికంబు విస్ఫుటముప్పన్ ॥ ౭౬

వ. అందువలన సమస్తభువనంబులు నిరస్తతిమిరంబులై ప్రకాశించిన నయ్య ద్భుతంబు గనుంగొని గౌరిభయంపడి మహాదేవునయన విధాయకంబు లగు నిజపాణికమలంబు సడలించిన. ౭౭

క॥ ఆదేవికరాబ్జంబులు । స్వేదోద్గమమైన జూచి యద్రిజకరశా । ఖాదశకంబుననయ్యెడ। పాదుకొనియెనదులుభువన పఙ్క్తులునిండన్. ౭౮

వ. ఆయ్యవసరంబున హరిబ్రహ్మాది దేవతలు భయకంపితులై లోకంబుల కెల్ల నకాండప్రళయంబు వాటిల్లెనని యత్యంతచింతాపరాయణులగుచు ను మాకాంతునిజేరంబోయి యిట్లనిప్రార్థించిరి. ౭౯

క॥ దేవమహేశ్వర శంకర । బ్రోవగదె చరాచరాత్మ భువనంబిదియున్ । వేవేయకాండవిలయం । బావిర్భవమయ్యె సత్కృపాంబుధి యీశా ॥ ౮౦

వ. అని యనేకభంగుల సురలువినుతించిన యాలించి లోకసంరక్షణోద్యుక్తుం డైన యీశ్వరుండు వారియందు కృపంజేసి యమ్మహాఘర్మ సలిలంబు

గాని జటాపటలంబునందొక్క రోమప్రదేశంబున బిందుప్రాయంబుగా ధరించె. ౮౧

క॥ అదిగని బ్రహ్మాదిసురలు । ముదమున పరమేశు చరణములకొరగి మహా ।
మృదుమధురఫణితి బలికిరి । సదయతో మహాదేవదేవ సర్వజ్ఞహరా. ౮౨

క॥ దేవీహస్తోద్భవయగు । నీవాహిని జడలయందు నిరవుకొనంగన్ ।
నీవుధరించితిగావున భావింప సమస్తభువన పావనియయ్యెన్. ౮౩

వ. అమ్మహానది దర్శనస్పర్శన మజ్జనంబుల సకలజంతువులకు దురిత విమోచనంబగుచుండు. మాకీతీర్థంబొకించుక యొసంగు మన వేల్పులందరు వేరువేర శంభునడిగి సంతోషంబున గొనిపోయి తమతమలోకంబుల నదులంగల్పించిరంత. ౮౪

గీ॥ విష్ణులోకంబునందది వైష్ణవియన । వెలగెవిఖ్యాతివాహినీ తిలకమగుచు ।
నజుడుతనకమండలమందునదియునుంచె బ్రత్యహంబునునత్యంతపావనముగ.

వ. స్వర్గలోకంబున నసియించునది యాకాశగంగయనం బ్రసిద్ధి వడసెనంత బహుకాలంబునకు సత్యలోకవాసియగు నీయాకాశగంగను భగీరథుండతి ప్రయత్నంబున నవనీతలంబునకుం దెచ్చె నప్పుడదియునుస్తర సంసార సాగరులగు సగరనందనులం దరింపంజేసె మఱియును. ౮౬

మ॥ కరిదైత్యాంతకుమూర్ధ్నమాఖ్యనగుగంగన్ మజ్జనంబెవ్వడీ ।
ద్ధరణింజేసిన వానికంట నఘబృందంబుల్ మహామోహ సు ।
స్థిరసౌఖ్యంబుఘటించు నిక్కమిదియె పత్నీభారణంబంచు స ।
ల్మరువర్ణింతురు చంద్రశేఖరునకుం మాహాత్మ్యమింపొందగన్. ౮౭

వ. దక్షా వినుము సదాశివునిచరిత్రంబు వేరొండు వివరించెద. ౮౮

క॥ సనకాదిసుతుల నలువుర । మునునలువ సృజింపవారు మోక్షేచ్ఛతపో ।
ధనులగుచు సృష్టికర్మము । మనమున వాంఛింపరైరి మానితనిష్ఠన్. ౮౯

క॥ వారలగనుగొని వేగమ । వారిజదళలోచనుండు వారిజగర్భుం ।
డారజితమహీధరమున్ । జేరివిజ్ఞాపనంబు సేయశివునకున్ ॥ ౯౦

వ. ఆసమయంబున సనకాదిమునులచటి కరుదెంచినంగని హరిపద్మజులు వారివృత్తాంతంబంతయు నెఱింగించి తమకు సృష్టిసామర్థ్యంబు చాలదనివలికిన.

క॥ శంకరుఁడు మాధవ । పంకజగర్భులకు క్రోధ భావముఁ గోడక్ ।
హుంకారమెసఁగ ఫాలా । లంకారకృశానుకీలలఁ బొరిగొనియెన్. ౯౨

వ. అంత మహాదేవిని వామభాగంబున నిడుకొని మహాదేవుఁడు విలాసంబు
గా విధివిధులనిరువుర క్రమ్మఱ సృజించె. ౯౩

మ॥ సరసీజాసనసంటీవే యిదిమొదల్ సామర్థ్యమున్నల్లు సృ ।
ష్టిరహిం జేయఁగ నీకు నేనడుపు ప్రాప్తిన్ శక్తియుక్తుండనై ।
చరియింతున్నరమూర్తిగా ననిక నిశ్శంకన్ హరింగూడివి ।
స్ఫురణంబొప్పఁగ సృజింపు సర్వ జగముల్ బూర్వప్రకారంబునన్. ౯౪

వ. అనియానతిచ్చి పరమేశ్వరుండయ్యురువురం బనిచిన వారలు మహేశ్వరున
కును సత్యజ్ఞానానందస్వరూపిణియైన గౌరికిం బ్రణమిల్లి తదీయాజ్ఞా పరిచో
దితులై నిజపదంబులొందిరంబుజభవుండు తొంటియట్లన సృజింపం
దొడంగె. ౯౫

గీ॥ భువనసృజనార్థమై సువ్వె పురహరుండు । పార్శ్వమున దేవి ధరియించి ప్రమదమెసఁగ
సచ్చిదానందరూపిణి । శంభురాణి భూరిమహిమంబు నెవరికిఁ బొగడ దరమె. ౯౬

— పరమేశ్వరుఁడు పుత్రవంతుఁడగు కారణము శతునకు దధీచి వచించుట. —

ఆ॥ పుత్రవంతుఁడనుచు భుజగకేయూరిని । దూషణంబు సేయఁ దొడఁగితీవు ।
దత్తుయిపుడేసికు తత్కథ వినుపింతు । సావధానబుద్ధి వగచు వినుము. ౯౭

మ॥ అసురేంద్రుండను దానవుండు మును జంభారాతితోడన్ మహా ।
గ్రసమిద్ధారుణి నిల్వలేక బహుశోకగ్రస్తుఁడై శుక్రునిం ।
వెస జేరుం గరుణార్థి భీతుఁడవనీ వీక్షించి సీవేళమా ।
న సమందున్ బరితాపమొందెదసురేంద్రా మాను నీవంతయున్ ॥ ౯౮

వ॥ వినుము వశిష్ఠ సముద్భవుండైన ముద్గలాఖ్యుం డొక్క యోగి వర్యుండతి
ఘోరంబైన తపోనిష్ఠనుండ నతని కెవ్వఁడేనియు దానవీసమాగమంబు ఘ
టించునప్పుడు గజముఖుండను మహాదానవుండు జనించి కపర్దివలన లబ్ధవ
రుండై సకలశత్రుజయంబునుం గాంచి రాజ్యపరిపాలనంబు సేయంగలఁడని
పలికినకుక్రుఁ డసురేంద్రుఁ బనిచెను. ౯౯

గీ. అంత నను కేందుప్రిదాత్మగృహంబు జేరి । భార్యను విభూతియను దానిఁ బ్రి
మదమెసగ ।
జూచి మోసతి బహుళతపస్ఫురణమెసయ । మాగదాఖ్యుండు తాఁకన మాని
యొకసు. ౧౦౦

వ. మేరు మహీధరంబు దక్షిణపార్శ్వమునందుండు నమ్మహా తపస్వినింబొంది
నీవతిరయంబున నమేయ పరాక్రమపదాఢుండైన కుమారుం బడయుము.

ఉ. తావకగర్భశుక్తి జనితంబగునాసుత రత్నమెంతయుఁ ।
బ్రావగజాలు మత్కులము బ్రోవను రేండ్రుని బాదయంతటన్ ।
శ్రీవెలయన్ సుఖంచెదను చింతవాలం గెనటంచు బల్కి రా ।
జీవదళేక్షణం బనిచె శీఘ్రముగా నిజ కార్యమర్యాదౌ. ౧౦౨

వ. అప్పుడప్పడంతి పతివాక్యంబు లంగీకరించి వెడలి వేగమాగ ధాఖ్యుండు
న్న తపోవనంబునకుం జని గరిష్ఠుండైన యతనితపోనిష్ఠాంగని యాశ్చర్య
సమన్వితయై యాత్మగతంబున. ౧౦౩

చ. ఇతడస్థిరచిత్తుడిపుడిమ్మునిచంద్రుని మానసంబు నే ।
గతిబడయంగ నేర్తు మఱి గ్రిమ్మర నిచ్చట వాసినేను మ ।
త్పతికడ కెట్లు బోవుదు వృథామత లాభము నొందకట్లు బో ।
వలెడకటా మనంబున మహత్తరశోకము వొందకుండునే. ౧౦౪

గీ. అటుగాపున నిచ్చట ననుదినముగ । నేతపమొనర్చి యత్యంతనిష్ఠఁ గోడ ।
శివుమహాదేవుని బ్రసన్ను జేసికొందు । దానఘటియించు మద్వాంఛితంబు నిజము

వ. అని మనంబున నిశ్చయించి క్రిమ్మర నమ్ముని సమీపంబున కేగి యతని
యెదుటనా కాంత యత్యంత తపోనిష్ఠమైయుండెనంత బహుకాలంబున కమ్మా
గధుండు బరిసరంబున గిరి గరణియుం గ్రీడింపం గనుంగొని మునిపుంగవుడ
నంగ శరవేద నాదోధూయ మానమాన సుండయ్యె నా సమయంబున.

ఉ. దానవకాంత యత్తరిని తాఁ గనుగొంచి నమస్కరించియో ।
మానివరేణ్య తావక సమాగమమెన్నడు గల్గు రంచు నిం ।
దేను భవత్సమీపమున నిట్లు తపస్థితినుండి కాలమో ।
తేనిసి నెంగ్రుపాయితమునన్నను నేలుము మన్మథాతురన్ ॥ ౧౦౬

గీ. దానివచనంబులాలించితాపసుండు। బహుకుతూహలభరితుఁడై పణతివవృషు।
కరణి నమ్మునితానునుకరియునగుచు। కుసుమశరకేళిఁదేలించె కౌమ్మనెలమి॥

చ. అపుడు జనించెదైత్యసతికద్భుత శౌర్యబలాన్వితుండు దే।
వపతివిపక్షశోకరుడు వారణ వక్త్రుడు ఘోరరాక్షసుం।
డపరిమితప్రతాపమహిమాఢ్యులు దానవులున్ జనించిర।
చ్చపలమృగాక్షి కామతతి సాహసధుర్యు లనేక సంఖ్యలున్. ౧౦౯

వ. అంత నవక్రవిక్రమ గంధమహాసఖుండైన నగ్గజముఖుండు కోలాహలబాధు
రుండును ఖడ్గఖేట దురంధరుం డగుచు సకలదైత్య దానవులతోడం గూడి
పర్వతంబులపయిం బర్వతంబులు భూరుహంబులపై భూరుహంబులు నెగ
యఁజిమ్ముచు నలుదెసలం గుమ్మరుచు ప్రతివనంబున నతిభీకరంబుగా
విహరించెనప్పుడు. ౧౧౦

క. వానింగని తలిదండ్రులు। మానసమున భీతిభీతిఁ జెంది మరియోర్వక నెం।
తేనియతని చేష్టలకుం। గాననమును విడిచిదూర గతులై యొకచోన్.

వ. గిరికంధరాప్రదేశంబున నధివసియించి మునీంద్రుండు దానతింగని యిది
యేమి యనివృత్తాంతం బడిగిన. ౧౧౨

ఉ. అప్పుడింతి సెప్పెనావృత్తమంతయు। నమ్మునీంద్రవరకు మహాద్భుతముగ।
నదియువిని మునీశుడఖిలజగంబుల కార్తి। యయ్యెననుచు నాత్మనగచి॥

వ. ఈసకలభువనంబులకు భ్రంశకారకులకు నావలన కదాయుత్పద్యంబు వాటి
నెల్లనని పలికి మునీంద్రుండు తపోవరంబున కరిగె నంత నద్దానవియుఁ గా
ర్యసిద్ధిఁ బడసి యతిరయంబున మునివరునకుం బ్రణమిల్లి మోదంబునఁ జని
యావృత్తాంతంబంతయు సహురేంద్రునకుం దెలిపిన. ౧౪

మ॥ అసురేంద్రుండపుడాతనూభవుఁ బిత్తో నత్యంతదోశ్చండ సా।
హసముం జేర సముద్గతిం వెడలి లోకౌఘంబునిండారిది స।
ర్వసు పర్వావళినెల్ల బాధపరచె నక్రోగుడుండత్తరి।
న్వసనే తెంచెరణోన్ముఖుం కరిముఖుస్వీక్షించి పల్కెన్ గృపన్॥ ౧౧౫

క॥ కరిముఖయతి ఘోరంబగు। పరమతపోనిష్ఠసలిపి పరమేశ్వరు వే।
మరుప్రీతి జేయుదానం। బరగునమస్తంబునీకుపాణిగతంబై॥ ౧౧౬

వ. అనిన నిజగురు వచనంబులువిని గజముఖుండు మనోహరంబగు మేరుగిరిపా

ర్ష్యంబునం జేసి యందు సహస్రాబ్దంబులు తృణాశియునన్ని యువర్షంబులు
పర్ణభక్షకుండును నావత్సరంబులు జలాహారియునట్ల నవాయుభక్షుండు
డు నై యుగ్రతపసంబైన పంచాగ్నిమధ్యంబున మూలానలంబు ప్రజ్వరిల్ల
జేసి సుషుమ్నా నాదిమార్గంబున శిరోమధ్యస్థితంబగు నమృతంబు గ్రోలు
నేకపాదంబున నిలిచి దశసహస్రవర్షంబులు నత్యుత్కటంబును మహాభ
యంకరంబగు తపంబు సలిపె నయ్యెడ. ౧౧౭

—♦ గజముఖున కీశ్వరుండ ప్రత్యక్షమై వరంబు నొసంగుట ♦—

క. దనుజేంద్రుఁ డనీతపముం గని। మనమున భయమొందెదివిజ మానిగణంబుల్।
కనకాద్రిధన్వి యాతప। మునకుం గరుణించె మదిఁ బ్రమోదం బెసఁగన్.

వ. అంత పరమేశ్వరాజ్ఞ నగ్గజముఖునకు గాయంబు వజ్రసన్నిభం బయ్యె న
య్యెడ సకలదనుజులు పుష్పవర్షంబులు గురిసిరంత. ౧౧౯

గీ. గౌరీవల్లభుఁడు మహోగ్రరూపుం। డగుచు వచ్చియార్యాయుతుఁడై।
సారకృపామతి ముందర। చారువిలాసంబుతోఁ బ్రసన్నుఁడయ్యె. ౧౨౦

వ. అమ్మహాదేవునిం గని ప్రణమిల్లి వినయంబున గజముఖుండనేక స్తవంబుల ము
ఖరిత హరిన్ముఖుండగుటయు. ౧౨౧

క. హరుఁడప్పుడసురవరునకు। వరమడుగు మొసంగెదన్ భవన్మనమొసగన్।
శరణాగతభరణామిత। కరుణానిధి గానియేను గజముఖ జగతిన్. ౧౨౨

వ. అనిగంగాధరుండు పలికినవిని భంజితబరిహీనర్మ్ముఖుండైన గజముఖుండిట్లనియె.

గీ. హరప్రసన్నుఁడవై నాకు నడిగినట్టి। వరముదయజేసి తేనిమ ద్వాంఛితంబు।
వినుము హరిగజంబు కవితతి పోలె। కడగ బాణ వలయునన్ గాంచి సురలు

వ. మఱియు నానావిధంబులగు దివ్యాయుధంబులును తాడనభేదనక్రాంతవ వి
క్షేపణాద్యనేకాయుధంబులు వలన తనకు వధ్యత్వంబును దేవమానవర
క్షో దానవమృగ విహంగ భుజంగాదులకు మఱియు నేరికేనియు నసాధ్య
త్వంబును సంగ్రామనిర్భయత్వంబును సకలజగంబులు నాయాజ్ఞ మీఱ
కుండుటయు నెన్నటికి మృత్యుభయంబు లేకుండుటయు నదియుంగాక పు
నర్జన్మరాహిత్యంబును దయజేయు వలయునని ప్రార్థించిన సర్వంబు విని స
ర్వేశ్వరుండిట్లన కటాక్షించి యంతర్హితుండయ్యె నంత. ౧౨౪

చ. గజముఖుఁడట్లు మేరు నగకార్ముకుచేత వరంబులొంది।

దిగ్గజములు మొసంగ భూతర విక్రమధుర్యులనేక సంఖ్యలన్ ।
రజనిచరుల్ తనుం గొలిచి రాజనివాసపు రాజధానికిన్ ।
నిజభుజశౌర్యము న్బెనగ నిర్జరపుంజము దాకె నుద్ధతిన్ . ౧౨౬

వ. ఇట్లు దాకి వివిధాయుధంబుల విబుధానీకంబుల గర్వంబణంచి పలాయితులం జేసి తదీయ పదవులంగొని రక్షోబలంబుల కొసంగి యట కదలి భూలోకంబున కేతెంచి నందు దశరాజవాహ్యామరమ్యంబును విశాలరాజవీధి విరాజమానంబును వివిధమణిమయ సదనాలంకృతంబు నతిమనోహరంబునగు మాతంగపురంబున సోదరులకు తత్తద్యోగ్యంబులైన దివ్య మందిరంబులొసంగి తన్మధ్యస్థితంబైన యతిగృహంబైన రాజభవనంబు ప్రవేశించి తదనంతరంబ. ౧౨౭

సీ. అమరేంద్రనందన యతిసుందరాంగి పూవెలది విచిత్రాక్షి వెలయువాని।
మున్నుగ బెండ్లియై ముద మొప్పగోడ ననర్వ్యసురాసుర సాధ్యసిద్ధ ।
గంధర్వకిన్నరగరుడ విద్యాధరకన్యల వరియించి గరిమదనర ।
సురరాజముఖ్యులు పరిచర్యలొనరింప బనిచి కల్పద్రుమమున వసియులు . ।
గీ. కామధేనుచింతామణుల్ కైవశముగను । లరజేయుచు భార్గవుండసురభటులు
గొలువ నత్యంతవిక్రము కనలతోడ । నఖిలజగములు బాలించె నసురవిభుడు.

వ. ఆసమయంబున వాసవాది సర్వసుపర్వులగు దెంచి యతనికి దండప్రణామంబులాచరించి బద్ధహస్తులగుచు సవినయంబున నిలిచిన. ౧౨౮

శా. ఆదేవప్రకరంబు సూచి దనుజాధ్యక్షుండు బల్కెన్ సభన్ ।
నాదాస్యంబొనరించి మీరలిపుడుం దండప్రణామంబును ।
త్వత్పాదాబ్జంబులకుం ద్రివారమనవొందన్ జేసి గావింపుడీ ।
నాదండగ్రకరంబు శాసనంబులు భవన్మస్తంబులున్మాటికిన్. ౧౨౯

వ. మఱియు శ్రవణంబులందు కరంబులు వ్యస్తంబుగా నిడి వేవేని మాటిమాటికి గమనోన్నమనంబులు జేయుండని యాజ్ఞాపించి యగ్గజముఖుండు సుపర్వులం బనిచె నంత. ౧౩౦

గీ. దానవేంద్రునిమనమతిదర్పకళల । విబుధులత్యంత భక్తి సేవించిరతని ।
సంతనొకనాడు విధి ముకుందాదులెల్ల । ఖేదభరమున కైలాసగిరికిబోయి.

వ అందు నందియనుమతి నిందుశేఖరుసన్నిధి జేరి భవరోగవైద్యుండైన భవు

నింగని పాదంబుల కొరగి వివిధస్తవంబులొనర్చి వం బ్రసన్నుండై పన్న
గాభరణుం డిట్టు లెవ్వని తోడ భవదాగమనంబున కేమి కారణం బనవుడు.

క. నానాబాధలు పరపుచు । గానింగావించె దేవ గావ్రుముకరుణన్ ।
సూనుని నుత్పాదింపుము । నూనోపాయిన్ మరున్నోరధడాయిన్. ౧౩౧

వ. అనిన ముకుందుని వాక్యంబులు విని యిందుశేఖరుం డంగీకరించి వారలం
బనిచె ననంతరంబ. ౧౩౨

క. దేవతులెల్లన్ సంతో । షావహచిత్తాబ్జులగుచు ననుపముగా నా ।
త్మావసంబులు సేరి । భావంబున దలచుకొనుచు భావభవారిన్. ౧౩౩

వ. అంత నిందుశేఖరుండు కందర్పతానందుండగుచు నిజసుందరితోడ వినోదం
బుగా మనోహరతరకుసుమవిసర వాసనా విభాసమాన నానాతరుని కర
వృద్యంబైన కేళికోద్యానంబు సేరి. ౧౩౪

శా. ఆ కేళీవనవింతలెల్లగనుచున్ హర్షంబుతో శంకరుం ।
డేకాంతంబున చిత్రమంటపమునం దొంతేనిరత్యాప్రభా ।
స్తోకస్ఫూర్జిత భద్రపీఠముపయిన్ సొంపొందనాసీనుడై ।
యాకాంతామణియైన శైలసుతతో నంచద్విలాసంబుగన్. ౧౩౫

గీ. చిత్రమణికుడ్యవిరచిత చిత్రములను । పరుసనీక్షించికొనుచు చ్చెరువుప్రాగ ।
నచట వ్రాసిన ప్రణవంబు హర్షమలర । గనియె గనిన మాత్రి జనించె
గజయుగంబు. ౧౩౬

వ. ఇట్లు ప్రణవ సముత్పన్నంబైన గజమిధునంబ న్యోన్యంబు గుతూహలంబు
నం గ్రీడింపుచున్న సమయంబున. ౧౩౭

మ. కనియాభద్రగజద్వయిన్ గిరిజ వేడ్కన్ విస్మయాన్వితయై ।
తన ప్రాణేశ్వరుతో నేమియిది చోద్యంబీశ చెప్పంగదే ।
యనిమోదంబున శంభుడిట్లనియె కళ్యాణీత్రిలోకోపకా ।
రిణియైనట్టి భవత్కృపామహిమ యీరీతిన్ బ్రకాశిల్లెనున్. ౧౩౮

వ. అని పలికి ప్రణవ సముత్పన్నంబగు నగ్గజమిథునంబుం దిలకించి పురాణ
దంపతులగు భవానిభవులు పరస్పరంబు సంతోషించి రంతయు. ౧౩౯

—* గజాననజననము. *—

మ. అనువారంబు ప్రసూనసాయకకళా వ్యాసక్తి క్రీడించుచున ।

ప్రీణనోత్పన్న గజేంద్రయుగ్మమునకుం బ్రఖ్యాతిగా నత్తరిన్ ।
జననంబయ్యె గజాననుండు పటుభాస్వచ్ఛండ మార్తాండకో ।
టినిభుండై గణనాయక ప్రతిభ వాటిల్లన్ జగన్మండలిన్ ౧౮

వ. ఇట్లు సకలభువన విధాయకుండగు వినాయకుండుద్భవించి జననీజనకులైన భవానీభవులకు హర్షోత్కర్షంబున దండప్రణామంబులాచరించి వినయంబున నిలిచిన నక్కుమారుం గౌరీ మహేశ్వరు లాలింగనంబు గావించి మూర్ధంబు మూర్కొని నిజాంకంబుల నిడికొనిరను రాగంబున. ౧౪౧

చ. కరుణదలిర్ప నంత శశిఖండ విభూషణుండగ్గజాస్యుతో ।
నరుదగు ప్రేమబల్కె మదనవ్రతనూభవునిం నిన్నుభక్తి నే ।
పురుషులుపూజ సేయుదురు భూరిమనోరథముల్ ఘటించు స ।
త్వరముగ విఘ్నముల్ దొరగు వారికిదోషములంట వెన్నడున్. ౧౪౨

గీ. అఖిలగణములకధిపతి వగుదునీవు । నిఖిలకార్యంబులకుమున్న నిన్ను సకలజనములతిభక్తి నర్చించి జగతియందు। పొందుదురు మనోభీష్టార్థపుంజములును.

క. గజముఖయస్మ దనుజ్ఞన్ । గజముఖదానవునిదునిమి కదనావనిని ।
గ్విజయంబెసగం దివిజ। వ్రజమునరక్షింపు మురుపరాక్రమ నిధివై. ౧౪౩

వ. అని పలికి మహేశ్వరుంబిలిచి కైలాసగోపురద్వారంబుననుండ నియోగించి తాను గౌరీసమేతుండై శుద్ధాంతంబు సేరెరంత. ౧౪౩

క. నంది ప్రముఖగణంబులు । నందకధర పంకజాసన ప్రభృతీమరు ।
ద్బృందములగ్గణపతికి। న్వనందన మొనరించి సంస్తవంబులు సెలగన్.

వ. అతని యనుమతి నిజకృత్యంబులు పూర్వంబట్ల సలుపుచుండి రంత నొక్కనాడు మహాదేవుండు భవానింజూచి కుతూహలంబున నిట్లనియె. ౧౪౫

—* పార్వతీపరమేశ్వరులు జూజమాడుట. *—

శా. కళ్యాణీకమలాయతాక్షి గిరిజాగావింపు నాతోడ కా ।
కల్యంబేర్పడ ద్యూతకేళివినుమో చంద్రాస్య నీవోడినన్ ।
కళ్యాణోజ్వల రత్నభూషణములుం గైకొందునీచేత సా ।
కల్యంబొప్పమదీయ భూషణముల్ గైకొమ్ము నేనోడినన్. ౧౪౭

వ. అని యిబ్బిధంబున వినోదంబుగా శంకరుండు పార్వతీతోడ బలుకు సమయంబున గరుడధ్వజుండరుదెంచి యగ్గిరిజా మహేశ్వరులకుం బ్రణతుండై

భయాన్వితుండగుచు కేలనిలిచిన. ౧౪౮

క. గిరిరాజపుత్త్రియత్తరి । మురవైరిని సాక్షినడిగె ముందరనల సుం ।
దరముఖి పరిజనులందరు । సరగున దెచ్చిరలదూత సాధనములొగిన్. ౧౪౯

క. పరికరములంత మ్రోలం । హరుననుమతి పిలిసి శౌరి యక్షక్రీడన్ ।
బరికింపుచుండె నచ్చట । సురచిరతర లీలనపుడు సొంపుదలిర్పన్. ౧౫౦

వ. అప్పుడప్పరమేశ్వరుం డక్షక్రీడా విచక్షణయగు నప్పార్వతీ చంచలేక్షణ
కు నోడెనట్లు ద్యూతపరాభూతినొందియు నిందుకళాధరుండేను జయించితి
భవద్భూషణంబు లొనంగుమని నిజతరుణితో బల్కిన. ౧౫౧

మ. వినియాశంభుని రాణినవ్వుగులుకన్ విశ్వేశ యేమంటి వా ।
త్మనొకింతేనియు లజ్జలేకిపుడు తథ్యంబోటమింజెందియున్ ।
జనునేయిట్లువచింప సాక్షియగుచుం జక్రాయుధుండుండ నీ ।
మనసిట్లేలజలింప భూషణము లిమ్మన్నాను బ్రాణేశ్వరా. ౧౫౨

వ. అని యివ్విధంబున ప్రాణేశ్వరి వలుకునెడ శివుండు నారాయణుం జూచి
భ్రూసంజ్ఞచేసిన నతండు కూటసాక్షియై వదనంబువంచి చంద్రశేఖరునిదె
జయంబనవుడమ్మహాదేవి కోపాకులమానసయై యిట్లనియె. ౧౫౩

—* గిరిజాహరికిశాపంబొసంగుట. *—

క. తగునే మధ్యస్థుడవై । ఖగవాహ యసత్యమాడ గానికిపుడీ ।
వ్వగిదినదిగాననందా । జగరాకృతివగుము పొమ్ము జలరుహనయనా. ౧౫౪

క. అనిగౌరిశాపమొసగిన । మనమున నతి భీతిజెంది మాధవుడపుడున్ ।
బ్రణమిల్లెచంద్రధరునకు । వినయంబున శాపముక్తి వేడెంచనకున్. ౧౫౫

వ. ఇట్లు వేడిన నప్పరమేశ్వరుండు కరుణించి. ౧౫౬

క. ధరణిన వటద్వీపంబున । పరమతపం బాచరింపు పద్మాక్షుగణే ।
శ్వరుడటకరుదేరగలడు । కరిముఖుదైత్యుని వధించి కదనంబందున్. ౧౫౭

వ. తదీయదర్శనంబున శాపమోక్షంబు కాగలదనియు మాధవుండు రమాధవు
నిం బలిచె తదనంతరంబ. ౧౫౮

క. గిరిజాశాపవశంబున । హరియందాజగరమగుచు నవనీస్థలీ భా ।
సురమైన వటద్వీపము । కరమర్థింజేరియందు కడుఘోరముగన్. ౧౫౯

వ, సప్తయోజన ప్రమాణంబగు వటభూరుహ కోటరంబున సధవ[illegible]చి న

హృదయకమలంబున నాశ్రితఫలదాయకుండైన గణనాయకుం దలంపుచు
రమానాయకుండే కాగ్రమనస్కుండై యుండెనంత. ౧౬౦

శా. నాళీకాసనుతోడ దానవముఖుల్ నాకౌకసుల్ చెచ్చెరం
గైలాసంబున కేగి భక్తి దనరన్ద్వార గ్గణాధ్యక్షునిం
దైత్రిలోక్యావనదక్షు భాసుర సపర్యల్ మీరనై వేద్యముల్
మ్రోలం బెట్టి ప్రణామసంస్తవచయంబుల్ సేయుచుం వేడినన్. ౧౬౧

వ. ఇట్లు వేడిన భక్తఫలదాయకుండగు వినాయకుండు బ్రసన్నుండై నావలన
నగు కార్యంబెయ్యది మీయిష్టంబాసంగెద మనంబున భయంబు మాని
వేడుండనిన విని వేల్పులిట్లని విన్నవించిరి. ౧౬౨

ఉ. ఓగణనాథ భూరి కరుణోదధి భక్త ఫల ప్రదానక
ల్పాగమ వేదవేద్య శరణాగతవత్సల యెల్ల వేల్పులం
వేగమె బ్రోవుమయ్య పృథివింగజవక్త్రుడు దానవుండు నా
నాగతిమమ్ము నేచుక దనంబున వానిమదంబణంపవే. ౧౬౩

—* గజముఖుండు గజముఖాసురుపై దండెత్తుట. *—

సీ. బహుభూతసైన్యముల్ పటుమహార్భటులతో నాభీలగతి వెంట నరుగుదేర
ఛత్రధ్వజావళుల్ చామరవ్రాతముల్ గగనభాగంబెల్ల గప్పికొనగ
జలధిఘోషములతో నరివచ్చుపటహాది వాద్యనిస్వనముల వ్యాప్తిమ్రోయ
పుష్పవర్షంబును భోరునంగురియుచు సురసమూహంబులు చుట్టుకొలువ
నచలుడనుభూతవక్త్రుపై నధివసించి విఘ్ననాథుడు సనుదెంచె విజయమహిమ
పొలుపు మీరంగ మాతంగపురవరమున నప్పుడా వార్త యాలించి
యాగ్రహమున. ౧౬౪

వ. దాన వాగ్రేసరుండైన గజముఖాసురుండు చతురంగ చమూ భాసురుం
డై రథంబధిరోహించి ఛత్రచామరధ్వజ వ్రజంబులు మెరయ ననేక వా
ద్యంబులు మొరయ సహస్రవాహినీ సంఖ్యాపరిమిత సేనాసమన్వితుండ
గుచు పురంబు వెడలె నయ్యెడ. ౧౬౫

చ. ఇరువురసైన్యము న్గదసి యేపుదలిర్ప మహాద్భుతంబుగా
దురమొనరించె నయ్యెడను దుర్మదదైత్యచమూసమూహ మీ
శ్వరసుతుసేన మ్రోలనిలువం బలమింతయు లేక పారుచో.

కరిముఖదానవుండడరియ గాంచిసమగ్రమహోగ్రకోపుఁడై. ౧౬౬

శా. వారింబూర్చి శరాసనంబున కనన్నారాచ జాలంబులన్ ।
దీరప్రౌఢిసహస్రసంఖ్యలు సముద్వేలంబుగా నేసినన్ ।
పారెంభూతగణంబు దిక్తటులకుం బాపాత్ముఁడద్దైత్యుఁడున్ ।
భూరిక్రోధమెసంగ వెండియు రథంబుందోలె యత్యుద్ధతిన్. ౧౬౭

—* గజముఖాసురుండు గజముఖు దలపడుట. *—

వ. సకలదివిజముఖనాయకుండగు వినాయకుండార్కొని యతనితో నిట్లనియె.

క. పురవైరినాకొసంగిన । వరములునీవెరుగ వరుగువచ్చినక్రొవ్విన్ ।
బరువడిబ్రతుకఁదలంచిన । దరమేనాతోనెదుర్పధర నెవ్వరికిన్. ౧౬౮

మ. విను బాలుండవునీవు మిక్కిలిరణోర్వి న్నిల్వఁగానేర్తువే ।
మునుప్రత్యర్థులు గొందరాహవతలంబున్ జొచ్చినాతీవ్రశ ।
స్త్రని కాయంబున భగ్నులై చనిరె దోర్దర్పణంబులున్మాని నా ।
కనుమా వల్లభుఁడిచ్చి నట్టి వరముల్ గొంచంబు లేయెంచఁగన్. ౧౬౯

క. నీవు వృథారోషంబున । దేవసహాయార్థమరుగుదెంచితి వీట్లీ ।
భావము వ్రణోత్సాహం । బావిర్భవమైన నిలువు మా నాయఁడుట్లన్.

క. దారమున నినుమార్కొని మరి। సురసంఘము మదముడంతు శూరతననుడున్
సురవైరివచనములువిని। కరిముఖుఁడు గణేశ్వరుండు గనుగొని యనిన్. ౧౭౧

ఉ. ఓరి నిశాచరేంద్ర కరుణోదధి శంకరునాజ్ఞచేత నీ ।
బీరమడంచి యుద్ధమున వేల్పుల బ్రోవఁగ వచ్చినాఁడఁగం ।
భీరతవాసవాది సురబృంద పదంబులు తొంటి చొప్పునన్ ।
పారికొసంగుమట్లొ సగవాడును మాడెద నిన్నునీయెడన్. ౧౭౨

వ. గావున నీవు ప్రతాపంబుమాని మిన్నకుండుమనిన వినాయకు వచనంబు
లువిని దనుజనాయకుండు కోపాటోపంబు దీపింప నిశిత శరముఖంబుల
గ్గజముఖు పయింబరపిన. ౧౭౩

మహాస్రగ్ధర. పటుదోస్సారంబుమీరన్ భవతనయుఁడు ప్రౌఢి తచ్చండకాండ।
చ్ఛటలెల్లంగాల దండోజ్జ్వలము సలహాత్రిన్ సంగరక్షోణిధూళీ।
పటలంబున్ జేసి వేగన్ దలలభుజభజప్రస్ఫురత్కార్ముకంబున్ ।
ప్రకటీతంబున్ జేసెనత్యాస్నికశ్రుతులతతుల్ ప్రస్తోత్రములు సేయనిగిన్.

గీ. దానవుండంత వేరొండు ధనువుబూని। సజ్యమొనరించువంతలో శంభుసూను।
డసదృశంబైనయా భీలమునిమిషాళి।దునియలుగ జేసె భుజబలోద్ధురతమొయ।
గీ. మగుడదండంబుగైకొని మనుజభోజి। యట్టహాసంబొనర్చుచు యుగుగుదేర।
వారణాస్యుండు మఱియుదుర్వారపటిమ।నదివిదారించివైచెమర్మ్యదమెసంగ.
వ. వెండియు నవ్వేదండముఖుండు దండవిక్రమ విజితమార్తాండ మండలుండ
గు ప్రచండతరంబగు ముసలంబువిసరి యయ్యసుర యురంబు మోదిన న
తుండు మూర్ఛాక్రాంతుండై పడియెనట్టియెడ జెట్టిదంబగు మగంటిమిన
బ్బలు మగండు సకలదనుజసైన్యంబులకు శిశకఠోరంబైన కుఠారంబున వి
దళించె నాసమయంబున. ౧౭౭
మ. గజవక్త్రాసురుడంతలేచి బహుళోగ్రింబైన కోపంబునన్ ।
త్రిగజద్వల్లభునాగణేశ్వరు పయిం దివ్యాస్త్ర జాలంబులన్ ।
భుజశౌర్యంబెసగంగవైవనదియుం భూరిప్రణామంబులన్ ।
గజవక్త్రుం వెసజేరి భక్తి వినుతుల్గావించె నత్యంతమున్ । ౧౭౮
వ. దైత్యవల్లభుడది గనుంగొని గినుక వొడమిన మనంబున ప్రళయకాల
ఘనాఘనంబు పోలె ననేకశరవర్షంబులు గణేంద్రుపయిం గురిసె నంత.

—* గణేశ్వరుండు దానవురంబుబ చల్చుట. *—

చ. అసురునకస్త్రశస్త్రముల నాహవమందు వధంబులేమి మా ।
నసమునదానెరింగి గణనాథుడు భూరిపరాక్రమంబు పెం ।
పెసగని జాగ్రదంత మురహిన్ బరపన్ బరతెంచి యపుర ।
కృసునురముంబగల్చి యదిగ్రమ్మరెన్వాదు జలాబ్ధిధౌతమై. ౧౮౦
వ. ఇట్లేతెంచి పరాక్రమ సనాథుండైన గణనాథునికరంబున నిలిచె నప్పుడు.
క. దనుజుండురుధిరపూరితగ। తనువుదొలగి పోయినద్భుతంబలరంగా ।
గొనియెమహాభ్యున్నతమున । ననుపమమైనట్టిమూషకా కారంబున్. ౧౮౧
సీ. కఠినతరా భీల ఘనవాల శశ్వదాస్ఫాల నదంళిత భూభాగమగుచు ।
చటులానలజ్వాల జాలప్రతీకాశ దాగుణారక్త నేత్రంబునగుచు ।
నిశితపదాఘాత నిబిడచూర్ణీకృత పర్వతభూరుహ ప్రకరమగుచు ।
కమలజాండకటాహ కబళనైక సమగ్రజాగ్రత్ప్రతాప మహోగ్రమగుచు
ఘుర్ఘురోదగ్రఘోషభయదతర్జన పకంపిత గజత్రయమునగుచు ।

మూషకోత్తమమరుదెంచి భీషణముగ । నిలిచె పటుగతి హేరంబునికటమునను.

—* మూషకాకారుఁడైన దానవుని గజాననుండు నిజవాహనముగాఁ జేసుకొనుట *—

వ. ఇట్లు నిలిచిన దానింగని గణాధ్యక్షుండు విలాసంబెసంగ నధిరోహించి తన
కువాహనంబుగా జేసి కొనిన దివ్యజ్ఞానంబు నొందెనప్పుడు. ౧౮౬

క. పరమకుతూహలభరమునఁ । సరసిజభవమాధవాదిసర్వసుపర్వుల్ ।
విరులుంగురిసి నటించిరి । గరిమన్ బాడిరి సమస్త గంధర్వవరుల్. ౧౮౭

క. సారదయాబ్ధిగణేంద్రుని । భూరికృపంజూచినంత పోరినంత్రో ।
భూరితభూతివ్రాతం । బారూఢిన్ లబ్ధసంజ్ఞ మగుచున్ లేచెన్. ౧౮౮

వ. ఇట్లు లేచి యఖిలభూతంబులు జగద్రక్షకుండగు గణాధ్యక్షుంజేరి కుతూహ
లవిరచిత కోలాహలులై రంతయు. ౧౮౯

గీ. భూతవరులకునగ్రజపుంగవునకు । నాత్మభయమందియసురేంద్రుఁడపుడు వేగ ।
పక్షిరూపంబుగైకొని భర్తృశిఖరి । నొకగృహాంతరమునడాగె వికలమతిని.

వ. భార్గవుండట్లన భయగ్రస్తుండై పతంగరూపంబు ధరించి నిజపదంబునొందె

క. ఘోరముగదారుగునెత్తురు । ధారలుదానవవరేణ్యు తనువుబడినయ ।
ద్ధారుణిరక్తవనంబను । పేరపురంబొకటివెలసె పెంపుదలిర్పన్. ౧౯౦

వ. అప్పురంబున వినాయకుండు జగన్నాయకుండగు మహాదేవుని శాస్త్రవిధానం
బుగా ప్రతిష్ఠించి భక్తింబూజించె నట్లయీశ్వరుండు గణపతిచేత పూజి
తుండయ్యెఁ గావున గణపతీశ్వరుండన నాబ్రసిద్ధింగాంచెనంత నచ్చోటు వా
సి భూతగణంబులు దివిజులును సేవింప మూషకారోహుండై ఛత్రచా
మరధ్వజంబులతోడ సంతోషభరంబు విఘ్నేశ్వరుండు చనుదెంచి
మార్గవశంబున సమీపంబైన వటద్వీపంబు సేరె నాసమయంబున.

—* గజానన దర్శనంబున హరిశాపవిముక్తి జెందుట *—

సీ. అందాజగరరూపమైయందు వసియించుహరి విఘ్ననాథు సమాగమంబు
నెరిగియెదుర్కొని యీశ్వరసుతునకు పరమహర్షంబున బ్రణతిజేసి ।
సంస్తవశతముల సంతుష్టుగావించి నిజరూపము వహించి నీరజాక్షు ।
డతిభక్తి దనరంగ ననుపమవాక్సుధారసమొప్ప నిట్లనిబ్రస్తుతించె ।
నఖిలలోకేశ దేవగణాధినాథ । నీకునభివందనంబిదే నేను గాంచు ।
శాపముపోలంగెనాకునుసకలవాంఛితములుఫలియించెభవదీయదర్శనమున

వ. అని పలికి ధన్యంబులైన పూజాద్రవ్యంబు లనేక విధభక్ష్యభోజ్యంబు లొనఁ
గూర్చి సకల లోకేశ్వరుండైన గణేశ్వరునకు భక్తి యుక్తుండై నుతించి
యగ్గణాధిపునిం బ్రసన్నునిఁ జేసికొని మాధవుం డిట్లనియె. ౧౯౩

క. ధరణిధనుర్మాసంబున । సురచిరమగు శుక్లషష్ఠి సువ్రతనిష్ఠన్ ।
నరులెవ్వరేనినన్నున్ గరిమర్థిన్ భక్తిపూజఁ గావింతురొగిన్. ౧౯౪

వ. వారలకందరకు నఖిలాభీష్టప్రదుండవుం గావలయు మత్సం రక్షణంజ్ఞాప
ర్థకొంబనవుండు హరివచనంబుల కియ్యకొని గణేశ్వరుండంత సకలగణ
సహితుండై సత్వరంబున కైలాస నగరంబున కరిగి జననీజనకులైన పార్వ
తీ పరమేశ్వరుల చరణారవిందంబుల కెరిగి వారియనుజ్ఞ నిజద్వార వేదిక
నాశ్రయించి యుండె తదనంతరంబ. ౧౯౫

క. హరిముఖులగు నశ్వేల్పులు । కరిముఖునకు బ్రణతిఁజేసి కలితస్తుతులన్ ।
వరమడిగియు వేరొక్కటి। కరములుముకుళించి భక్తి కౌశలమరలన్. ౧౯౬

గీ. పాపియగునట్టిబానవు పజ్జమేము। సేయకుంటివాదిక మదిసెలు వెపంగ।
నీమసన్నిధుజేతుము నేము మొదలు । మానినిభద్రతఃణంబును మనువకుండ.

వ. అనియివ్విధంబున మఱియు నెవ్వరేని నీసన్నిధినిఁ భక్తి యుక్తంబుగ నీ
కృత్త్యంబానర్చిన వారల కఖిలాభీష్టంబులగు గాక యని పలికి తత్ప్రసా
దంబున లబ్ధవరులై సుపర్వులందరు విఘ్నేశ్వరున కెదుటనుట్టన పూర్వాకం
బుగ నమస్కరించి తదనుజ్ఞ నిజపదంబులకుం జనిరి. ౧౯౮

గీ. ఆనుపూర్వికనెతదాఖ్యాన మిపుడు । నీకుదెలిపితినోదక్ష నిరుపమముగ ।
నీలకంఠమహేశ్వరు నిందజేయుటెల్ల। భూషణమగు నువ్వో యీశ్వరునకు.

వ. అని పలికి మరియు దధీచి యిట్లనియె. ౧౯౯

క. శివుడరయతానుసుండపయ । వివేకంబున వచింపనర్హమెదక్షా ।
వివరించెదతచ్చరితం । బవదానముగాఁగ వినుము హర్షం బెసఁగన్. ౨౦౦

వ. గుణాతీతుండు సకలగుణాన్వితుండు ననంతమహిమాదాయుండు పరంజ్యో
తియు పరాత్పరుండును మహేశ్వరుండునగు పరశివుండు సత్వర జస్తమం
బులను త్రిగుణంబులం గల్పించి యజుని రజోగుణాన్వితుం జేసి భువనం
బులు సృజింపనియమించె నారాయణుని స్వగుణ స్వమన్వితుంగాపించి జ
గత్పాలనంబున కాజ్ఞయొసంగె సంహారం బొనర్ప నితర దేవతల కవశ్యంబ

గుటయు నంతస్సర్వ్వుండయ్యు శంభుండు తమోగుణభేదయుతుండై ప్రతి
కల్పంబున సకలసంహారంబును జేయు నతండట్లు గాక తామసుండేని సన
కాదిమునులకు హరిబ్రహ్మాది దేవతలకు సకలవిద్యోప జెప్పఁగా నెట్లు గా
నేర్చు స్వచ్ఛస్ఫటికాకృతి నేరీతిఁ జూపట్టి సత్యజ్ఞానానందంబైన బ్రహ్మంబ
ని శ్రుతులెప్పగిదిం బలుకుం గావున మహేశ్వరునకు తామసత్వంబు గలు
గ నేరదతండత్యంత పరిశుద్ధుండగుటఁగదా నిరంజనుండు నిర్గుణుండు నిరు
పప్లవుండు ననంత మహిమాధారుండు నపరిచ్ఛిన్న వైభవుండు నప్రాకృ
తశరీరుండును లక్ష్యలక్షణ వర్జితుండు నగునని నిగమంబు లమ్మహా దేవుం
బ్రతిపాదించు నెంతయు. ౨౦౧

క. హరికంజాసనముఖ సు । ర్జనులు గుణత్రయము గూడ చరియింతు రొగిన్ ।
హరినిద్రాలస్యాన్వితు । డయగ కృష్ణుండుగాన నగు తామసుఁడున్. ౨౦౨

క. గరిమ నహంకారాది । స్ఫురణన్ మీరుటను రాజసుండగుచుండున్ ।
హరపదకమల ధ్యానము । బరగుట సాత్త్వికుఁడునగును ఘనశివయందున్.

వ. ఇవ్విధంబున చతురాననుండు సగుణత్రయ యుక్తుండగు దుఃఖాజ్ఞానాది
యుక్తుండగుట తామసుండును సువర్ణ సదృశాకారుండై యహంకృతి యు
తుండగుట రాజసుండును శివజ్ఞాన యుక్తుండగుట సాత్త్వికుండును నగు నిత్తె
ఱంగున సకల జగంబులు గుణత్రియ సమన్వితంబు లగుచుండు ౨౦౪

గీ. శివుఁడు నిర్గుణుఁ డానంద చిన్మయుండు । శాంతుఁ డఖిలచరాచర జగదధీశుఁ ।
డంతరాత్ముఁడు నగుచుండు నట్టి హరుఁడు । తామసుండగు కృత్యభేదంబువలన ।

వ. ఇవ్విధంబున దారుకావన నిలయులైన యష్టాచత్వారింశత్సహస్ర సంఖ్య
లగు మహామునులన్ దక్షిణవారిధి రక్షించు మహాదేవుని చరితంబు లన్ని
యు నీకుం గథితంబులయ్యె నది గావున నీవు యజ్ఞేశ్వరుండైన శివుని యాగం
బునం బూజింపుము భగవంతుండతండె నిన్ను రక్షించునది సత్యంబని
ముని వరుండైన దధీచి పలికిన. ౨౦౭

గీ. మరల దక్షుండు పల్కెనో మౌనివర్య । యీశ్వరుండెట్టివాడయ్యె నేని యతని ।
కధ్వరంబున నేను హవ్యంబొసంగ । సారె పల్కనాట లేటికి చాలు పొమ్ము ౨౦౮

—* దధీచి దక్షుని శపించుట *—

వ. అనినట్లు దక్షుండు పేరామతిం బలికిన నందధీచి కోపంబు జనియించియు సహ
చికొని మరియు నిట్లనియె. ౨౦౯

గీ. యేవిశాధము లేనియు నీసుభగు । నధ్వరంబున నర్పింప నట్టివనుః ।
ఫలమొసంగదా కింతవారలకు మఱియు । జేయువిపరీతఫలము నుసిద్ధమిదియు ।

వ. ఇదిగావున భవదీయ సమానంబునకు పిభేదంబుగాగలమహావిర్భుక్షాన్నం బ
రుడెంచిన యీసకలదేవతలతోడంగూడ భవచ్ఛిరంబు విదళితంబుగా గ
దీయర్థంబునందు సందియంబు లేదనిపలికి దాక్షాయటంబు బ్రవేశించియు
న్న భూసురుల గనుంగొని. ౨౦౯

శా. ఓవిప్రాధములార మీరలి కనీయుర్వీ శివధ్యాన సం ।
సేవావర్జితులైన శాస్త్రవరులై సిద్ధంబుగా భాసుర ।
శ్రీవైముఖ్యముగాంచి శోకమొదవన్ చిత్తంబులంధర్మస్థకపోవన్ బోవన్ ।
ఘోరమౌనరకమందున్ గూలుడత్యంతముల్. ౨౧౦

వ. అని యిట్లుకోపంబున శాపంబొసంగి ఋషివర్యుండయిన దధీచి నిజశిష్య
గణసమేతుండై హృదయకమలంబున నీశ్వరుందలంచికొని నిజాశ్రమమం
బునకరిగెనని సూతుండు శౌనకాదులకుం జెప్పె. ౨౧౧

మ. స్తవనీయ వ్యదితనూభవాసు విలసద్వామాంగ వామాంగ భూ ।
త్సవజిత్స్వైర మయోగిమానస సరశ్చక్రాంగ చక్రాంగ సంస్త వి ।
హంగధ్వజవ జ్మరందలహరీ సారంగసారంగ భృ ।
న్నవరేఖోజ్వల జూటికస్ఫురిత నానాగాంగనాగాంగదా. ౨౧౨

క. మలువాగలు కృపరక్షణ । విలసల్లీలాకటాక్ష విశ్వాధ్యక్షా ।
యలికాక్షఘనాయానకుం । తలవాహీకృత మహోక్షదానవ శిక్షా.

మాలిని. ఉన్నతక్షేమహాగ్రినిశాటమ దోశ్చరిపాటన యోగరతా ।
కిన్నరయావతికింపురషాతతగీత జగద్విత కీర్తియుతా ।
పన్నగహారవి పన్నగవార విభంగళ తారవిభాసికరా ।
సన్నుతతాండవ చారుమహోత్సవ శైలసుతాధవ శర్వశివా.

గద్య॥ ఇది శ్రీమత్సకల సుకవి జనానుగ్రహపాత్రి కాశ్యపస గోత్రి
కోడూరివెల్లనార్య పౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికా తనయ
వినయాభిధేయ బాల సరస్వతీ నామాంక వేంకటాచల కవి
ప్రణీతంబైన శ్రీస్కాందంబను మహాపురాణంబున
శంకర సహితను శివరహస్య ఖండంబున దక్ష
కాండంబునందు తృతీయాశ్వాసము.

సంపూర్ణము.

శ్రీ దక్షిణామూర్తయే నమః.

శ్రీ స్కాందమహాపురాణము.

దక్షకాండము - చతుర్థాశ్వాసము.

శ్రీకరనిరుపమభైరవ ।
రీకులకలశాబ్ధిశర్వరకర విశ్వా ।
ద్భీకరముఖవాగలుగఝరి ।
శ్రీకాంత దయాంతరంగ శ్రీశివలింగా. ౧

వ. అవధరింపుము మరియు శౌనకాదులకు సూతుండిట్లనియె. ౨

గీ. తాపసాగ్నిశిఖట పోవదక్షునకును। బలమువీర్యంబుధృతియుసంపదయుకీర్తి
చనియెత్తోడ ననంతతత్సంగళమున। నుండిమాంగల్యతంతువనుర్వి బడియె.

వ. వెండియు దక్షునిచేత నిజదండంబు రెండు వ్రయ్యలయ్యె మరియు నతని
శిరంబున నచటి యూపస్తంభంబుల పయింగాక కంకాదులాడె యివ్వి
ధంబున ననేక దుర్నిమిత్తంబులు సూపట్టిన యద్దురాత్ముండైన దక్షుడు
సరకుగొనక విగతభయుండై. ౪

సీ. విష్ణునర్చించి వాటనపరమేష్ఠి సురవరతాపస స్తోమములను ।
నుపచారములదెచ్చి యొప్పగదుహితల తద్భర్త్రుజనముల దగురీతి ।
నంబరాభరణజాలంబుల సన్మానమునొనర్చి భూసురముఖ్యులకును ।
కామధేనుద్భవ ఘనభక్ష్యభోజ్యములను తృప్తిగావించి యనుపమముగ ।
కల్పవృక్షచింతామణికల్పితంబులైన మణిహేమములనుభూషణాంబరములు ।
నెలమినభాగ్యత శ్రేణికెల్లరకును। వాంఛితంబులునొసగూర్చెనుసంతోడ

వ. ఇట్లు దక్షుండతి విరణ దక్షుండై బహుధనంబులు నవసీసురల కొసంగిన
నప్పదార్థంబులు గొని మోచుకొనిపోవ నలవిగాక కొందరచ్చటన రాసు
లిడువారును కొందరర్ధనంబులు గైకొనిచని వేరొండు కడనిడివారును మ

గుడి యాగశాలాకాశంబున జనుదెంచి వేడువారలు నైరమ్యోన్నత విశాలంబైన యాగశాలను రథగజతురంగ సందోహంబుల రవంబులు సముద్రఘోషం బుపోలి సందడిల్లె వైమానిక విమానంబులు గిక్కిఱిసె రంభాద్యప్సర సలాడిరి విద్యాధరులు పాడిరి వేలుపులు వధూసహితులై మోదంబులందే లిరి మఱియు విరించి తనయుండును ఋత్విజులకు యథోక్తంబుగా దక్షిణ లొసంగి యజ్ఞవేదికం త్రేతాగ్నులను బ్రజ్వరిల్లఁజేసి మంత్రంబులు తత్త దేవతల నుద్దేసించి హవిర్భాగంబు లొసంగె నంత. ౬

చ. అదిమదిలో నెఱింగి కలహాశనుడౌ సుర మౌనిభూరి సం |
పదల జెలంగు నారజత పర్వతరాజము జేరి శంకరుం |
సదయుని శంభుఁ గాంచి రతి సన్నుతహావినయంబెసంగఁగా |
మృదుమధురోక్తి సంస్తుతులు మీరఁగ కరంబులు మోడ్చి యిట్లనెన్. ౭

క. సవనాధ్యుఁడవగు నీకుం | శివహవ్యం బీక దుష్ట చిత్తుఁడు దక్షుం |
డవివేకంబున హరిముఖ | దివిజులఁ బూజించె యజ్ఞదీక్షాపరుఁడై. ౮

వ. యజ్ఞవిభుండవైన నీయందు నతండిట్లు విముఖుండు గావచ్చునే యని త ద్వచనంబులు విని దాక్షాయని మనంబున నచ్చెరువంది జనకుండు సేయు యాగంబు వలోకింపందలంచి నిజవల్లభునకుం బ్రణమిల్లి యిట్లనియె. ౯

క. జనకుఁడగు దక్షు సవనము | గనుఁగొని చనుదెంతు మృడుడ కారుణ్యనిధీ |
యనుమతి నా కొసఁగందగు | ప్రణుతప్రజకలుషనాశ భర్గమహేశా | ౧౦

క. అని యిట్లు గౌరి పల్కిన | విని మందస్మితము సెసంగ విభుఁ డా మేభవ |
జనకుండు పిలువక నీవిధి జనియెదు మోహమున నీవు జలజదళాక్షీ. ౧౧

క. దక్షుండాతఁడు మనలను | పేక్షాబుద్ధి బిలువ నేయిత్తు దివిజులన్ |
దక్షత ననుబిలిచి యధ్వర | దీక్షఁగొనె యచటి కరుగ దేవిత గునే. ౧౨

వ. అని పలుకు ప్రియుని వచనంబులు విని దాక్షాయణి పితృస్నేహంబు మా నఁజాలక మఱలనిట్లనియె. ౧౩

క. కించజ్ఞుఁడు దక్షుఁడు గా | వించిన యపరాధ మదియు విశ్వేశ్వర నీ |
వెంచక ననుబంపుము వీ | క్షించి తదీయాధ్వరంబు శీఘ్రమ వత్తున్. ౧౪

వ. అని పలికి మేరుకోదండునకు దండప్రణామంబొనర్చిన నతండట్ల కాకయని యనుమతి యొసంగి భవానిం బనిచె నంత. ౧౫

— * శివాజ్ఞచే పార్వతి దక్షాధ్వరంబునకు జనుట * —

మ. శివునాజ్ఞంగొని భక్తితో గణవరుల్ చెంతన్ విచిత్రంబుగా ।
రవికోటి ప్రతిమానమున్ సువిలసద్రత్నప్రభాదీప్తమున్ ।
వివిధాలంకరణైకభవ్యగరిమన్ వేగన్ విమానోత్తమం ।
బు విలాసంబు దలిర్పదెచ్చి యిడిరా మోదంబు నిండారగన్. ౧౬

వ. అప్పుడవ్విమానంబధిరోహించి గౌరిని వివిధవాద్యఘోషంబులు మొరయ వృషభధ్వజంబు మెరయ భూతవరులు వివిధాయుధసమన్వితులై ద్వాదశకోటుల మహాకోలాహలంబడర నడతేర సోమనందాఖ్యుడైన గణవరుండడుగడుగునకుం బ్రణమిల్లుచు నత్యంతసంభ్రమంబున నే తేర వెడలెనంతయు.

ఉ. సన్నపు గానులున్ వణకఁ జన్గవ హారములుం నటింపగా ।
మన్ననగుల్కు వెంబడిని మాలిని మాలినియున్ వయస్యలున్ ।
జెన్నలరంగ వచ్చి విచిత్రములైన సితాతపత్రముల్ ।
మిన్నగ కేలఁబూని ఘనమేచకవేణులు దూలియాడగన్. ౧౭

చ. కనుఁగవ బెళ్కులున్ గులుకు గబ్బిచనుంగవ లొప్పనొప్పగా ।
ననయము మంగళానుమనలం సఖులిర్వురు బాహుమూలముల్ ।
గనబడ హేమదీప్తి కరకంకణ చారుఝణంఝణధ్వనుల్ ।
పెనబడ చామరంబు లొగి వీచుచు వచ్చిరి దేవి వెంబడిన్. ౧౮

క. నందీశ్వరుప్రియసుందరి । యిందునిభాననసుకేశి యిష్టంబలరన్ ।
ముందరవచ్చె గుతూహల । కందళములరత్నపాదుకలు గొని కేలన్. ౨౦

క. కవలిని యను నొక ప్రియసఖి । ప్రియదంబున వచ్చె పాణిపల్లవయుగళిన్ ।
గమనీయవికచకల్పక । సుమజాలము సేసలిడుచు సొంపుగ వెంటన్ । ౨౧

క. ఇందీవరదళనయనులు । కొందరు సురకాంతల మితకుతుకం బెసగన్ ।
మంజుస్మితములు గోసతి । వెందవిరులు గొనుచు తాలవృత్తంబు లొగన్.

ఉ. శ్రీలకళాంకఫాల యొక బాలవిలాస మెసంగ కేలతాం ।
బూలకరండమున్ గొనుచు ముందరవచ్చెను వేగ విస్ఫుర ।
న్నీలఘనాఘనాభరమణీయ మహాకబరీ భరీత సూ ।
నాళిపరిభ్రమద్భ్రమర హారవావళి సందడిల్లగన్. ౨౩

ఉ. వాలుగలన్ హసించు నిడువాలుకనుంగవ సొంపెసంగగా ।

బాలశశాంకరేఖనగు ఫాలము వెన్నెలయుంగ నెయ్యపుం ।
బాలరయొక్కర్తు భక్తి కరపద్మమునమ్ము కురంబు బట్టియు ।
ద్వేలవిలాసమొప్ప చనుదెంచె రయంబున గౌరి వెంబడిన్.

క. పాటలగంధులు కొందరు । పాటీరమృగమదాది పరిమళపేటుల్ ।
హాటకమణిభూషాంబర । పేటలుగొనివచ్చిరపుడు ప్రియముగ వెంటన్.

ఉ. కందళితప్రమోదమెసగం మదిలోన నఖిలలామముల్ ।
కొందరు శారికాశయులు కొందరుకోకిల పాణిపద్మముల్ ।
కొందరు రాజకీరయుత కోమలహస్తసరోజకాచు జె ।
ల్వొందగ వెంటవచ్చి రమితోజ్జ్వల రూపవిలాస వైఖరిన్. ౨౬

ఉ. ముచ్చట నీరమోల్ల నవమోహన చారువిలాస సంపదన్ ।
వచ్చపువింటిజోదు సరపంటపు దాతుల వోలె వేడ్కమై ।
యచ్చరపువ్వుబోండ్లు ననుదంచితలాస్య కరాధురీణులై ।
హెచ్చుగభక్తివచ్చిరఖిలేరప్సితముల్ ఫలియింప వెంబడిన్. ౨౭

వ. మరియుతక్కవది వ్యాంగనలుగొలిచి రాగ సకలవిభవంబులతోడ సన్మహా
దేవి యాగశాలకుంజనుదెంచి విమానంబుడిగ్గి జనకుసవిధంబు జేరనవ్వేడ.

—* దక్షుడు శివునినిందించుట *—

సీ. అతిమురితాత్మనుదక్షుడాత్మనందనజూచి యావమతిగావించి మునిమోసిప్రి ।
యావిభుండమంగళుడజ్ఞాతవస్యుడ నాచారరతుడు సత్యము గట్టు ।
గావునన తనియాగమునకు నేబిల్వనైతి తద్భానిసివగుట నిన్ను నాదృతిబి
ల్వగానైతి ।
నట్లయ్యుచునవ్చితిప్పి వేలవట్టి రూప । జనముపతిగృహంబైనస్మశావమునకు ।
సత్వరముగ ననుచుమరాచారుడైన తండ్రిబలికిన చెవ్రలకు వేండ్రమగుచు ।
వినిసహింపకగౌరియిట్లనియె నపుడు. ౨౯

గీ. ఎల్లసోదరీతతీవశిష్టమరల । బిలువనంపితి పతులతో చెలువెసంగ ।
మరియు బిలిచితి బాంధవమండలమును । నన్ను నావిభుబిల్వక న్యాయమగునె.

క. యావంతయెననాపై । నీప్రంగరుణయును లేక నిజాడియాగంబున్ ।
గావించితివట్లయ్యును నేవచ్చితి । చూచిపోవ నెయ్యముదనరన్. ౩౦

క. నాపైకోపంబేటికి । పాపమ్మనిబలుకనేల ప్రతిగినినన్నున్ ।

నీవట్ల నేమి జేసితి । పాపిశ్రీయయంబు చేసి జరగునె నీకన్. ౩౨

మ. అను తద్వాక్యములాలకించి కుజనాధ్యక్షుండు దక్షుండు నం ।
జనితక్రోధ నిరీక్షుండై పలికె నోశర్వాణి నీవల్లభుం ।
డనిశంబున్ జనియించు ప్రేతవనిలో నత్యంతమున్ దామసుం ।
డనగున్ తత్పతివౌటనాసవన మెట్లున్ యోగ్యమా దారయున్. ౩౩

క. ఈవచ్చిన వారలె ప్రే । మావహముగ నాకు దుహితలల్లుం ।
డ్రు నిజంబీవు మదీయ తనూజవు । గావు భవద్వల్లభుండు గాడల్లుండున్. ౩౪

క. వీరలు నాకుం గుశలము । గోరిన పుత్రికలుగాన కోరికలెల్లన్
వీరికొసంగితి నీవా । తీరున ప్రియసుతవుగావు తెలియబలికితిన్. ౩౫

క. ఆగమములు తనికి హవి । ర్భాగంబులు గలవటంచు బలికిన యేనుం ।
శ్రీగళుని విభు బిలువక । యాగమునకు బూనితిపుడు దంచితమహిమన్.

వ. యింక నీవు లజ్జాహీనవై సవనవ్యాఘాతంబుగ పెక్కుమాటలు బలుక వలవ
దవ్వాలం జనుమెవ్విధంబున నేనియు మదీయాధ్వరంబున భవద్విభుండై స
భగ్నకు హవ్యంబొసంగనని యవమానం బొనర్చిన విని యాగిరిజ క్రో
ధఘూర్ణిత మానసయై యుండె నెంతయు. ౩౬

ఉ. అత్తరినందునుండు జనులందరు గౌరినిగాంచి నెవ్వగల్ ।
చిత్తములంభయంబడిరి చెంగటనవ్వ మలావయస్త భా ।
స్వత్తరవైఖరిన్ ప్రణుతిసల్పి మహేశ్వరిమానుమాగ్రహం ।
బుత్తలమందు నిజ్జగములు జ్వలతావక రోషవహ్ని చేన్. ౩౭

వ. ఓదేవీ నీవు సకలజగంబులకు తల్లి వగుటం జేసి దురాలాపంబైన భవక్రోధపం
బుపసంహరింప నుచితంబగునని పలికిరామ సఖిలలామంబు తనకు దండప్ర
ణామంబు లొనర్చిన దాక్షాయణి కోపవీక్షణంబుమాని దుర్మార్గ దక్షుం
డై నదక్షుంగని యిట్లనియె. ౩౮

క. దేవాదిదేవి భూషణ । గావింపగనీకుదగును కలుషాత్మకన ।
న్నీవేమన్న సహించెద । నావిభుపరమేశు దూషణంబు సహింపన్. ౪౦

వ. నిరంజనుండు నిరాధారుండు నిర్గుణుండు నిరుపప్లవుండును సర్వజ్ఞుండును
విద్యాధికర్తయు సర్వమయుండును నవ్యయుండును తత్త్వాతీతుండును పరా
త్పరుండును ప్రణతార్తిహరుండునునగు హరుండు తాపసుండని యజ్ఞానరబు

నం బలికితివే తాదృశచరితం బెట్లు తలంచెదు సర్వసంహార కర్తయగుటం జేసి యతండు తామసుండునా లెనుండు నింతియే కాని యమ్మహాదేవుండు పరిశుద్ధసత్త్వమయుండౌటయు. ౪౧

చ. అతనికిహవ్యమియ్య హరుడాతడు పూజ్యుడు సుమ్మెమూగం ।
దితరులుపూజకుందగుదురే శివనామము భాషుర ద్వయిన్ ।
హితమతినొక్కమారు జపియించినయంతనపాతకం ।
తతులులంగిగాంచు సముదంచితమోక్షరమాసమాగతిన్. ౪౨

క. భవసాగర తారకుడవు । భవునిందూషించినట్టి పాపినిబొందన్ ।
భువినిఖిలాఘదలణుచున్ । శివమహిమా పాదనంబు జేయుని గమముల్.

— * పార్వతిదక్షుని శపించి కైలాసంబున కేగుట * —

వ. అదిగాపున పాపాత్ముండవై నీవుశివనిందా పరాయణుడ వైతివి శీఘ్రింబున శివాజ్ఞచే నీవు నాశనంబు బొందెద వీయర్థంబునందు సందియంబు లేదని పలికి యమ్మహాదేవి దివ్యవిమానారూఢయై మరలి కైలాసంబు జేరి మహాదేవునిం గని బ్రణమిల్లి యచ్చటివృత్తాంతం బెల్ల విన్నవించిన. ౪౩

క. తనప్రాణేశ్వరిపలుకులు । వినియుపిభుడు వినని వాని విధమునుండెన్ ।
ప్రణమిల్లి మగుడిశాంకరి । యనుపమ గంభీరభక్తి నధిపతికనియెన్. ౪౪

మ. కరుణాంభోధివితాంత శాంతమదరాగద్వేషరోషాఘనం ।
హారసర్వేశ్వర సంహరింపు మతిపాపాత్మున్ శివద్రోహిని ।
ర్భరదుర్భాషణ దక్షుదక్షునిపుడున్ భాటిల్లలోకానికిన్ ।
బరమానందము నాకునిష్టముగు తద్భంగంబు గావించినన్. ౪౫

వ. అని యిట్లు గౌరిప్రార్థించిన విని యుగ్రహంబాదవ మహాగ్రిసుండగు రుగ్రింతు మనంబున నత్యంతకాదగ్రియు దాగ్రిపనిమగ్రిండగు భద్రుగ్రిదలచిన.

సీ. శుంభన్మహోత్తుంగ కుంభిసిధర శృంగరంగిత్సహాసోత్త మాంగుడగుచు ।
భాగిరాట్భోగ విస్ఫూర్జ దూర్జితమహాపాహ సన్వ్య సహస్రబాహుడగుచు ।
సమిరళోద్ధాంతకీలాభీల దగ్ధాంత విస్ఫురత్త్రిసహస్రనేత్రుడగుచు
దీప్రవిస్ఫూర్త్నరత్నప్రభా రమణీయమహనీయ పటుజటామకుటుడగుచు ।
సకలదిక్పుంజకుంజర శ్రవణవళన । చరణచరణ కంజ మంజీర ఝుంఝుణా
ఘోష భీషణుడగుచు ।

వీరభద్రుఁ డయి చె నత్యంతరౌద్రుఁ డగుచు ౮౯

వ. ఇట్లుదయించి వెండియు ప్రచండ మార్తాండకోటి ప్రకాశమాన తేజోవి
రాజమానుండును బ్రహ్మాండ కటాహకటల విస్ఫోటన చటుల హుంకా
రజటుల నిశ్శంకటోద్భట మహాట్టహాసుండును లీలావిహార స్ఫూరితా భంగ
శృంగ నదవిదళిత దిశాంతరదంతావళసంతాన హృదయాంత రాళుండును
పాశాంకుశ గదాశూల ఖడ్గఖేట భిండివాల చంద్రహాస ముసల ప్రాస శ
రాసన నారాచ వివిధాయుధ భాసమానుండును హరివిరించి ప్రముఖ ని
ఖిల మఖభుఙ్ఙ శిరవిశాల పాలమాలికా బంధుర కంధరుండును కరాళదం
ష్ట్రాభీలుండును వికటనాసాపుట సముద్భవనల కీలాపటలుండును మహాట్ట
హాసుండును వరాహ దంష్ట్రా కమఠాంగ ధారణుండును భుజగ వ్రజ పరి
వృత భోగిభోగోపమాన భుజార్గలుండును అనేకరత్న భూషణోజ్జ్వలుం
డును భూతిభూషిత సర్వాంగుండును రుద్రాక్షమాలికా లంకృతుండును
హరిచందనగంధ పరిలిప్త నిటల తటవక్షస్థలుండును కరకలిత ఘంటాని
నాదభయదుండును నగు ప్రచండ తరచరణ తాండవంబుల ధరామండలం
బు గ్రక్కదల వ్రేళ్లువాటుచు నిజతను సముదయంబుల సకల దిశలు వె
లిగింపుచు కేలఖేటంబుగొని విన్నాణంబులు మెరయ ఖడ్గంబు ద్రిప్పుచు కిల
కిలార్భటులరొప్పుచు బ్రహ్మాండకరండ తడంబులు కరంబులఁ ప్పళింపుచు
నామార్ధ్యంబు ప్రకటింపుచు పటభ్రుకుటీ నటన చటుల దుర్నిరీక్ష్యుండగు ౯౦
చు నికటంబు నం జూపట్టెనప్పుడు.

— * భద్రకాళీజననము. * —

క. అతిభయ దతాదృశాకృతి । నతిభయకోలాహలంబు లడరగ గౌరీ ।
నతికోపదృష్టినపుడ । ద్భుతసాహసకేళి భద్రకాళి జనించెన్. ౯౧

వ. అట్లయ్యిరువురా విర్భవించి దక్షాయణీ ఫాలాక్షులకు ప్రదక్షిణ పూర్వకం
బుగా ప్రణమిల్లి యత్యద్భుతముగా నెదుట నిలిచిరంత. ౯౨

గీ. వీరభద్రుఁడు భవు విశ్వేశు వీక్షించి । భయసమేతుఁడగుచు బలికె జయము హేశ ।
దేవ కార్యమేద్ది నాకిపుడా నతిండొనర్తు కింకరుండనగుచు. ౯౩

మ. హరిబంధింతునో లేక నీకమెయి భాషాదీశునీ యొద్ధకు ।
ధ్వంతర్క దెత్తునో కాకలోకవితతుల్ ధూళింతునో ద్రుంతునో ।

సురదైతేయ గణంబులన్ గులగిరుల్ చూర్ణంబు గావింతునో ।
శరధి శ్రేణిగలంతునో జనకయాజ్ఞాపింపు మెంతేనియున్. ౫౪

వ. దేవా నన్నుదలంచిన కర్జంబెయ్యది యని పలికి సన్నిధిన్ రౌద్రుం డగుచు వీరభద్రుండు వినయంబున బద్ధాంజలి పుటుండై నిలిచిన యతనిం గని రుద్రుండిట్లనియె. ౫౫

మ. సతతోద్యద్వృత్తుల వీరభద్ర మదనుజ్ఞాపాలనాదక్షుడ ।
కృతగర్వోన్నతి మీరనన్నిపుడు పేక్షంజేసి దేవాళితో ।
వ్రతదీక్షంగొనివాడు వేగ జనియాగంబందు నాహ్వానము ।
ప్రతిమప్రోద్ధిమవేడు మాతను హవిర్భాగంబు నాకిచ్చినన్. ౫౬

ఉ. పాలదిగొంచురమ్ము తనపాలికి శీఘ్రమయియ్యదేనియా ।
బాలిశుడైన దక్షునకి పాలుగజేసి శిరంబుద్రుంపు ది ।
క్పాలకదేవముఖ్యముని పాళివశింపు తదీయరక్తజం ।
బాలముఖాక్షిగణము పాలొనరింపుము దక్షునేనటన్. ౫౭

వ. అని పలికి రుద్రుండు వీరభద్రు జనిచిన. ౫౮

మ. అపుడద్దేవునకుం బ్రణామములు సమ్యగ్భక్తి గావించి యా ।
విపులస్తోముడు వీరభద్రుడు సముద్వేలంబు గానార్చి యా ।
భ్రపదంబున్ జగులన్ ధరిత్రి వశరిన్ పాథోనిధుల్ ఘూర్ణిల్లన్ ।
కుపితుండై వెడలెన్ మహోద్ధతగతిన్ గోలాహలంబొప్పగన్. ౫౯

వ. ఇట్లు వెడలి. ౬౦

సీ. నాసాపుటంబుల నయనగోళంబుల కర్ణరంధ్రంబుల కంఠములను ।
దంతంబులను భుజాదండంబులను బాహుమూలంబుల వక్షమునపదముల ।
కటివాభితలముల ఘర్మోదకంబుల జటలనునుచ్ఛ్వాస పటలములను ।
సకలాంగములనాత్మ సదృశతగను వీరసంఘాతముల భూతసంగములను ।
గీ. వీరభద్రుండు నిర్మించె పృధివినిండ నట్లన సృజించె శివునాజ్ఞ నాత్మసుతుల
బహులకరాళుల కాళులభద్రకాళి । రౌద్రముద్రిత భద్రరుద్రకేళి. ౬౨

వ. ఇట్లు పుట్టించిన. ౬౩

సీ. శార్దూలపంచాస్యశరభాననంబులు వానరతురగోక్ష వదనములను ।
భల్లూకక్రోడముల్ పన్నగాస్యంబులు గవయాదిముఖములు గడు లెసంగ ।

రక్తమేచకహారిద్రావర్ణములు శ్వేతకర్బురవర్ణముల్ గరిమదనర ।
కరములనాయుధోత్కరములు మెరయంగ బహుశబ్దఘోషముల్ భాసిలంగ ।
నఖిలవీరులు కాళి కలతుల గతుల భూతతతులను బ్రహ్మాండ జాతక బళనై
భీకరుల జమాథవాస్తి మాల్యఘనులు శాకినీడాకినుల్ తిరుచు గొలువ. ౬౪

వ. వెండియు క్షుధాశమనార్థంబు పరిఛండబడబాలన బ్రహ్మాండంబుల నై
నను వెసమెసవనుక్కించు నిశ్శంకహుంకార విశంకటభైరవులగు భైరవ
ులను కరాళ గాత్రులగు కాళరాత్రులను కోలాహలంబడర వెంబడినిరుపా
ర్శ్వంబుల ఛత్రచామరధ్వజంబులు ధరియించి నిఖిలోపచారంబుల భా
నుకంపాది భూతగణంబు పినాకదంత ప్రముఖులును సేవింపుచు రాగరౌ
ద్రాకారుండగు నవ్వీరభద్రుండు భద్రకాళీసమేతుండై రయంబునంజని,

మ. గనె యొందక్షునియజ్ఞవాటము సముగ్రవ్రాతరక్షోజ్జ్వల స ।
త్కనకద్వారికవాటవజ్జజరమా కాండప్రియామున్నదే ।
వనితాయాఖిల తాపసవ్రజ విభావస్వత్ప్రకుటమున్ పిలిచెనో ।
త్రినితాంతాగమ ఘోషఘోషిత సముద్దివ్యాది శాఖాటమున్. ౬౫

వ. ఇట్లు గాంచి యవ్వీరభద్రుం డత్యంత రౌద్రాకారంబులగు గాళికలను శా
ర్ఙ్గోపేతంబులగు భూతవ్రాతంబులం జనిచిన వారలతిరయంబున జని స
వనశాలం జుట్టుకొని చుట్టు గానిరోధించి రాసమయంబున చతుర్దశ భువ
నంబులు కంపితంబులయ్యె సకలజనంబులు భయభ్రాంతులై రంతయు.

మ. అప్పుడవ్వీరుడు వీరసంఘముల భూతానీకముం జూచి మీ ।
రిప్పుడీ యధ్వరశాల జుట్టుకొనుడీ యెంతేయు మ్మత్ప్రభా ।
వపదిస్ఫూర్తి జలంగ నిర్భయత హాస్యంబుల్ గొనవచ్చు వే ।
లపులుందాపసపుంగవుల్ ద్విజవరుల్ పోకుండ నల్ దిక్కులన్. ౬౬

వ. అని పలికి వీరభద్రుండు భద్రకాళీసమేతుం డగుచు సకలబృందారకబృం
దసము త్కులంబును మనోహరంబునగు యాగసదనంబు సొచ్చి షోడశ భూ
తవ్రాతంబులు విశాలంబగు యాగశాలం జుట్టుకొని నుటిబొత్తుల్లగునధ్వ
రపాలనంబునం దనపుభటుల వెగటార్చి విశంకట కోలాహలార్భటులు
జేసి శ్రీవీరభద్రాను మతంబున బహుసావధానులై యుండి రాసమ
యంబున. ౬౭

మ. హరిపద్మాసన ముఖ్యదేవనివహం బవ్వీరభద్రుం డిభా |
స్వైర స్ఫార్త్యైక విద్యుత్ప్రహాచరిత సంగ్రామ శౌర్యోద్ధురం |
ధరభోత్కేళినిభద్రికాళి పతిభీతస్వాంతులంజూచి వ |
ల్మరుననోత్సేవ్యము జక్కరిట్టు పదివాలం జాలిపాటిల్లగన్. ౬౯

మ. అతులాకారులు వీరలెవ్వరకో యుద్యద్భ్రూకుటుల్ మీరను |
ద్ధతిఝూకట్టిరి చంకిరాహార సముద్యచ్ఛౌర్యరూఢ సంభూతులో |
మతిసూహింగ నిమ్మహామహులు శుభ్రచ్ఛౌర్య సంరంభమ |
త్ప్రీతమప్రౌఢిమ గూడనెంచుమరు ప్రారాయన్యలీవై ఖరిన్. ౭౦

వ. అనియిట్టిధంబున మనంబుల కొందలంబందుచు సకలబృందారకులకు విపద్దశ యాసన్నంబయ్యెనో యని పలుకువారలును మహాదేవ దూషకులను శివభక్త నిందకులగు వారలకు నాజ్ఞ కాగలదని మున్ను దాకొఁయని వచించిన వాక్యంబులు యాదార్థంబులగుచు నీదక్షునకు దృష్టంబులయ్యెనని తలపోయువారలును శివదూషకుల గోష్ఠి నొనర్చువారలు నాశంబు నొందుదురను మహాదేవవచనంబులు మనయందు సిద్ధంబయ్యెనని చింతాక్రాంతులగు వారలును దురితాత్ముండగు దక్షునకు యాగంబునందు బుద్ధి యేమిటికి జనించె దీనివలన బృందారకులకెల్ల నొకకాలంబున మృతివాటిల్లెనని పగచువారలును సుధాంధుల మగు మసల నందర బంధు దాసీజనంబుల తెరంగున నితండు నిజప్రయోజనంబుల నేలనియమించె దీనవ్వత్యువు యీశ్వరాజ్ఞవలనం బ్రవర్తించెనని కుందువారలునునై బలు తెరంగుల సకల సురలు భయాకులులై యొండొరులు బలుకు నాసమయంబున.

ఉ. అక్షయశౌర్యధైర్య సముదారుడు వీరుడు భద్రకాళితో |
దక్షునమీపముం గదసి దారుణశూలము నేల ద్రిప్పుచున్ |
వీక్షణకేళులున్న గుడవేమరు వాచ్చె కృతాట్టహాసుడై |
యాక్షణమందు నిల్చి సురలందరు డెందములందు గుందగన్. ౭౧

వ. ఇట్లు నిలిచి శృంగంబు పూరించిన పిని మూర్ఛాగతులగు వారలును భయభ్రాంతులగుచు నలుదెసలు కంబరుప్రలిడువారలును బాహ్యదేశంబున కరుదెంచి యచట కాచియుండు వీరులగని వారిచేతని వారిక్షు లగుచు బయాకులులై వెడలు తెరవుగానక మరల యాగశాలం బ్రవేశించు వా

రలునై యింద్రాది సకలనిలింపులు నఖిలలోకంబుల నుండు ప్రాణంబును సొంపులు సెడి విభ్రాంతులై రంత దక్షుండును సకలంబు వీక్షించి మూర్ఛాగతుడయ్యు మగుడిలేచి భయావిహ్వలుండగుచు వీరభద్రున కిట్లనియె.

క. నీవెవ్వడ వేదేశము। నీవచ్చిన కార్యమెద్ది నిజముగ జెపుమా।
నావుడు వీరుండనియెడు। ప్రావీణ్యము చెలువెసంగ పటువాక్ప్రౌఢిన్. ౭౪

మ. భువనాధీశ్వరుడై నశంకరునకుం బుత్రుండ నేనిప్పుడున్।
భవదీయాధ్వర మందు శంభవహవిర్భాగార్థమై వచ్చితిన్।
శివహవ్యంబదియిమ్ము దక్షయిపుడున్ శీఘ్రంబుగానంచు శౌ।
ర్యవినమ్రుండగు వీరభద్రుడన భూయస్స్ఫూర్తి దక్షుండనెన్. ౭౫

క. ఏనొసగన్ హవ్యంబీ। శానునకుం దామసుండు సత్యంబిదియున్।
గానహవిర్భాగంబుల। నూనంబుగ దివిజపతికి నొసగెద ప్రీతిన్. ౭౬

వ. ఇట్లు దక్షుండు పలికిన వేదపురుషుండు భయకంపితుండై ప్రణవంబుతో డలేచి యిట్లనియె. ౭౭

గీ. యధ్వరేశుమహాదేవు హవ్యమునను। బ్రీతిగావింపుమిప్పుడు పేర్మిజగము
లతనియాజ్ఞనుగాదె మర్యాదనుండు హరుడు యోగ్యుండు ప్రథమాంబు
హవ్యమునకు. ౭౮

క. ఏనిది సత్యముపలికితి। మానకవిచుమనుచు నాగమంబు వచింపన్।
వీనులవినియున్ దక్షుండి। ననియెన్ యాగభాగ మీశానునకున్. ౭౯

వ. అప్పుడవ్వేద పురుషుండు సాంబుని సంస్తుతించి వీరభద్రునకుం బ్రణమిల్లి తదనుజ్ఞ ప్రణవసమేతంబుగా శీఘ్రంబు జపదంబున కరిగెనిట్లు వేదపురుషుండరిగిన నవ్వీరభద్రుండు మగుడి కోపోద్దీపితుండై దురాచార దక్షుండగు దక్షుంగనుంగొని శివాజ్ఞాను సారంబుగా హవిర్భాగంబు దెమ్మనప్పుడు దక్షుం డిట్లనియె. ౮౦

మ. అరయం గ్రూరుడు రుద్రు డాతనికి హవ్యంబేనొసంగన్ జుమీ।
చరియించున్ బితృకాననంబున పిశాచప్రేత భూతాళితో।
హరుడాతండు మదీయ యజ్ఞమున హవ్యంబున్ గొనన్ యోగ్యుడే
కరమిట్లేల వచించెదీవు జనుమీకన్ మారుమాటాడకన్. ౮౧

వ. అని యిట్లు శ్రుత్యాచార విరహితుండును దురాచార దక్షుండనగు దక్షుం

డు పలికినఁ దని తద్వచనంబులు విని వీరభద్రుండు రౌద్రాకారుం డగుచు
వేలుపుల గనుంగొని. ౪౨

క. ఓకవిజులారా వింటిరె । యీదక్షుని మాటమీఁదు హితమే యీదు ।
ర్వాదంబని యచ్చటఁ బ్రి । హ్మాదులతో బలుకవార లతిదైన్యము గన్.

క. వినియున్నిటనని విధంబున । వినతాననులగుచుకోప విహ్వలమతులై ।
వసటనటనూరకుండిరి । గనుగొని వారలవిధంబు ఘనరోషమునన్. ౪౪

—* వీరభద్రుండు హరిబ్రహ్మాది వేలుపుల శిక్షించుట *—

మ. ఘనరౌద్రుండగు వీరభద్రుఁడు మహోగ్రస్ఫూర్తి కోలాహలం ।
బుదిగావించి యజాండభిత్తి దళితంబున్ గాగనత్వ్యద్ధతిన్ ।
వనజాతాక్షుని వక్షమున్ జగులభాస్వద్దండమున్ బూనివై ।
చెనఁబానన్ మధుసూదనుండు భువిమూర్ఛిల్లెం నితాంతం బోగిన్. ౪౫

వ. మరియు తదురో మధ్యగతంబైన కౌస్తుభంబు భగ్నంబయ్యె లక్ష్మియును
శతాభాగచ్ఛిన్నయై ధరంబడియె నంతయు. ౪౬

క. అంతటఁ గినుకవాణీ । కాంతుని మస్తకము బొడిచె ఘనముష్టిని న ।
త్యంతముదానం మూర్ఛా । క్రాంతుండై బడియె నపుడు కంజభవుండున్.

వ. మరియు నాభీల పరాక్రముఁడు ధుర్యుండగు నప్పరుండు కేలకరవాలంబు పెరి
కి గాయత్రి సావిత్రి బ్రహ్మాణుల నాసాపుట భేదనవిభుగావించె నాసమ
యంబున కొందర మరులు కొందలంబంది యాగమండిరంబు వెలువడి
యందందుబరచు నెడ బాహ్య ప్రదేశమునందున్న వీరబృందంబుల దరి
మిన కాందిశీకులై కందకుండి క్రిమ్మరసవన భవనంబు సొరంబారి రంత.

సీ. పాదాహతిని సీతబానునిబడఁగూల్చె కరమునరవిరథోత్కరముడూల్చె ।
భగుద్రుగుత్పాటమర్భగునిగా నొనరించె వీకమైబరచునిందుని వీకమణచె ।
కరము హుతాశను కరములుద్రుంచె తద్దార నాళిక నఖదారమరిమె ।
దండపాణిని మహోద్దండతతలజెండె దండించె దానవుదండమునను ।

గీ. ముసలకనుమోదెవరుణుని ముసలమునను । శ్వాసను పరశివుచేగత్వాశసను చేసె ।
వసుఖిభుని శూలమునగుచ్చి వెసనటించె వీరభద్రుఁడు రౌద్రిదూర్వారు
డగుచు. ౫౦

క. పాదముల వ్రాలివేడిన । నాదిక్పాలుడగు హరుసినాశ్రితులగునె ।

కాదళగ్రదులమసిచె స! దాదరమున వీరభద్రుడా సమయమునన్. ౫౯

వ. మఱియు నవ్వీరుండు. ౬౦

—* వీరభద్రుండు సవనపురుషుని దునుమాట *—

క. అను రేంద్రుని శాణాహతి । నసువుల దూలంగ జేసెనట మఘశాలన్ ।
మసలెడు మృగరూపాన్వితు । సవనపురుషునుపదునిమె నిశితాస్త్రమునన్.

మ. అదిసర్వంబును జూచి దక్షుడతి చింతాక్రాంతుడై యక్కటం ।
బాదఃస్వీగుడఁతంచు నాయకట శౌర్యోద్వృత్తి నీ చేల్పులం ।
విదళించెన్ సవమున్ హరించె నకటా విశ్వేశు మాహాత్మ్యమున్ ।
విదతంబొప్ప కమున్న బ్రహ్మదనకు న్వేమారు బోధింపడే. ౬౨

వ. అప్పరమేష్ఠి వచనంబున నమ్మహామహుని నిందించి దురితాత్ముండ నైతి
నింక నేమన వలయు. ౬౩

క. మునుమజ్జనకుడు పద్మా । సనుడధ్వరమునకు బూని సలుపగ చాలిం ।
చెనుమధ్యమమున పురశా । సనునకు హవ్యంబొసంగ శక్తుడుగాకన్. ౬౪

క. ఏసీశ్వరుగా ననిసై । మానిసంఘములతోడ మఘమొనరింపన్ ।
బూనితినిపుడ దధీచియు । నానావిధములను చెప్పినం విననైతిన్. ౬౫

సీ. అదిగాక మరియు మదాత్మజ గౌరియు జెప్పిన వినుల జేర్పనైతి ।
హవ్యమిమ్మని ప్రార్థ్యమర్థించె నవ్వీరుడంతకు విముఖుడనైతి నకట ।
ప్రణవసమేతమై బలికి బొంగమంబు తద్వాక్యమాత్మలో దలపనైతి ।
బ్రహ్మాదినిర్జర పజ్ఞానర్థంబు గలుగ జేసితియేన గర్వి నగుచు ।
గీ. నేమిసేయుదునని దక్షుడీవ్విధమున । భద్రకాళిసహితు వీరభద్రు ।
భూతగణముగనుగొని యెటుబోవ కాళ్ళురాక । నిర్భయుడు బోలె హానియై
నిలిచెనపుడు. ౬౬

వ. అయ్యవసరంబున వీరభద్రుండతి రౌద్రుండగుచు కేలనాభీలంబైన కరవా
లంబుల గోని ప్రతిపక్షుండగు దక్షుశిరంబు ద్రుంచె శివనిందకిదియే ప్రా
యశ్చిత్తంబను విధంబున. ౬౭

క. విదళితమగు దక్షునిశిర । మదివహ్నిన్యైవధస్మ మయ్యెన్ గన్ని ।
రుదొరుగదు హితలతోత । త్సుదతీమణి వేదవల్లి శోకించెగడున్. ౬౮

వ. మరియు బంధువర్గంబులు హతుండైన దక్షుం బరివేష్టించి విలపించి

రాసమయంబున. ౯౯

* వీరభద్రుండు వేదవల్లి విదళితకర్ణయఁ జేయుట *

గీ. వీరభద్రుఁడతుల వీరవినోదుఁడై । వేదవల్లి చెవులు విదళితములు
చేసె భద్రకాళి చెలుగుచుఁ గొందఱ । శిరములూలి చండె చెండులట్లు. ౧౦౦
వ. మఱియు వీరభద్ర భద్రకాళులు దేవముని మనుజకామినులం దెగటార్చి
రంత తదనుమతంబున బాహ్యస్థితంబులగు తత్ఫలంబులు జలంబులు మొ
దలయ సాలంబులు గూలంద్రోచి యాగశాలం జొచ్చి కోలాహలంబొనన
ర్చుచు సకలసురతాపస భూసుర నికరంబుల నొంపుచు శరంబులు వర్షింపు
చు గదలం బడచుచు కటారంబులం బొడుచుచు కుంతంబులం గ్రుచ్చుచు
ప్రాసంబులం జిమ్ముచు ముసలంబుల మోదుచు ముద్గరంబుల జదుపుచు
చక్రంబుల జక్కాడుచు తోమరంబుల నొక్కణంపుచు శూలంబులం
గ్రుచ్చియు కరవాలంబుల వ్రచ్చియు భల్లంబులంను నిమియు దండంబు
లవైచియు పదంబుల రాచియు యిట్లు వివిధాయుధ ప్రహారంబులచేత ను
రంబులునుం ముక్కులునుం జెక్కులును కాళ్లును జానులు వీపులును వి
లావిలువనంబులుగా జేసి నాలుకలం గోసియు కనుగ్రుడ్లు వెళ్ళనెత్తియు
శిరంబులు పగుల మొత్తియు కొందర విదళితాంగుళంజేసి జొత్తిలు నెత్తు
రులుం గ్రోలియు కొందర ప్రేవులు మాలికలగా దాల్చియు మధుక్షీరా
జ్యదధ్యాది హవిర్ద్రవ్యంబులానియు యాగార్థంబు దెచ్చిన మేషంబుల గొ
డపి భక్షించియు యజ్ఞశాల నిర్మూలంబుగా గాల్చియు దేవతుల రథగజ
తురంగంబులతో గూల్చి తదాయుధ భూషణవ్రాతంబులు వహ్నిం బడ
వైచియు దక్షుదుహితృజామాత్రృ బంధువర్గంబుల నానావిధంబుల బాధిం
చి యుశంఖంబులం బూరించియు శివకీర్తనంబులు గావించియు విజృంభిం
చి రయ్యవసరంబున కాకకంక సంఘాతంబులు పలలఘాతనంబున ప్రమో
దింపుచుం దిరిగెనిట్టు బహువిధంబుల సద్దురాత్ములందరు హతులగుటయు.
గీ. విగతమోహుఁడగుచు వెన్నుఁడు గ్రక్కున లేచి । జగతిఁబడిన యాత్మసైన్యములను
యజ్ఞభంగమరసి యంబికావిభునింద । కిదిఫలంబటంచు నెంచ దివ్యె. ౧౦౧
వ. మఱియు వాత్మావినాశినియగు బుద్ధిబొడమిన సర్వేశ్వరుతోడ దురం బొనర్ప
వాడై హతుడగు కెసుంగక గమనగమనంబునకుం దలంచి కవాడ నాగక్షు

డగటయు మనంబున కోపాటోపంబులు జెనఁగొనగ్రిస్మర నిజమాయా
బలంబున మహాబలుండగు వేరొక్కవైనతేయుని త్పాదించి తదారోహ
ణంబొనర్చి పాంచజన్యంబు పూరింపుచు వీరభూతంబులపై నిశితశర ప
రంపరలు గురిసె నప్పుడు. ౧౦౩

శా. వీరశ్లాఘలు భూతసంగములు నుద్వేలంబుగా వాక్రుచుం ।
ఘోరాస్త్రంబుల శౌరిగప్పిరప్పుడుం గోవిందునింగాంచి తా ।
ర్క్ష్యారపోర్ధియు వీరభద్రుడు మహారౌద్రంబు దీపింపయు ।
ద్ధారంభంబెనరించెనుగ్రదురు బాహాశౌర్యశౌర్యోక్తిన్. ౧౦౪

వ. అట్టియెడ శివాజ్ఞాప్రేరితంబై సహస్రజవనతురంగయుక్తంబును చిత్ర
ధ్వజ విరాజమానంబును ననేకాయుధభరితంబును దివ్యమాలికా పరి
వృతంబునగు నొకరథంబరుదెంచె నప్పుడు విధాతయు విగతమోహుం
డుండై లేచి సమరాభిముఖుండై శార్ఙ్గింగనుంగొని మఖధ్వంసనంబును ది
విజనిధనంబునుం గాంచి భయకంపితుండై మన్నిరయకాలంబు సంప్రా
ప్తంబయ్యెనని తలంచి తాను సారథియై యారథంబధిరోహించి శీఘ్రంబ
వీరభద్రుని కటంబున కరుదెంచె. ౧౦౫

ఆ. వేగరథముడిగ్గి వీరభద్రునకు తా । పొణుతిజేసి పద్మభవుండు బలికె ।
దేవశంభునాజ్ఞ దివ్యరథంబిదె । యిప్పుడుసిదు కడకు యేగుదెంచె. ౧౦౬

వ. ఈవు భద్రకాళీ సమేతుండవై యిమ్మహారథంబధిరోహింపుము మహాస
త్త్వుండవైన దేవ రథ సారథినగుదు నాజిని నాదు పరాధంబు సహింప వల
యునని పలికి దండప్రణామంబులొనర్చిన. ౧౦౭

మ. సరసీజాసనదత్తమైన యమ్మనుమదీశ జాలించి వీరుండు భా ।
స్వరశౌర్యోన్నతి కాళికా సహితుడై శస్త్రాస్త్ర సంఘాత సం ।
భరితంబున్విధి చోదితంబునగు విభ్రాజద్రథంబెక్కి యా ।
హరితో యుద్ధ మొనర్పగా వెడలె నుద్యత్ప్రీతి దీపింపగన్. ౧౦౮

వ. ఇట్లరుదెంచి భద్రకాళీధవునిం గని మాధవుండిట్లనియె. ౧౦౯

క. శివనిందకుఁడ గుదక్షున । కవమతి యొనరింప నుచితమగుగాక కటా ।
దివిజులు వీరందఱుత । త్సవివిధంబున నున్న యంతదండార్హులకో. ౧౧౦

వ. అనిపలుకు మధువిరోధికి వీరభద్రుండు నత్యంత శౌర్యుండగుచునిట్లనియె.

గీ. ఎవ్వరేనిమహాదేవునీశునభవు । దూషణమొనర్తు రమ్మహాదోషయుతుల ।
చెంతనుండినవారలత్యంతపాపు । లాజ్ఞనుడుపుము వీరల కాగ్నముములు.

వ. అదిగావునయే నెట్లు గావించితి నిన్ను నిప్పుడు విడువననిపలుకు వీరభద్రుంగని కోపంబడర మాధవుండు ఘోరరవంబొనర్చుచు నిదాఘ మేఘంబుపోలె నిశితశరవర్షంబులు గురిసె నంతవీరభద్రుండు పరాక్రమోగ్రుండగుచు విస్ఫురంభగు ధనువుంగొని గొనయంబెక్కించి నిశితవిశిఖ పరంపరలు హరిపైగురిసె నప్పుడు. ౧౧౩

చ. భుజబలమొప్పరోషమున భూరినిశాత శిలీముఖంబులన్ ।
భుజగశయానుడుంబరపె పూర్ణంబులుండగు వీరభద్రుపై ।
విజయమొసంగనాతడును వేగమతద్వి శిఖాలిమ్రించియుం ।
బుజపద నేత్రిఫాలతలమున్ వెసనాటెను వాడితూపులన్. ౧౧౪

— * వీరభద్రునిచే నారాయణుండు మూర్ఛిల్లుట * —

వ. తద్బాణఘాతంబున రుధిరంబుదొరుగ సరసిజాక్షుండు మూర్ఛాగతుండై భూతలంబునంబడి కొండొక సేపునకుం దెలివొంది యత్యుగ్రంబులగు వివిధాయుధంబులు వీరభద్రుపయిం బరపి రౌద్రంబున. ౧౧౫

క. వీరుడుతదాయుధంబులు । నారూఢిం దునిమి కిలకిలార్భటులొలయన్ ।
దారుణమగునలాస్త్రము । నారాయణు దేహమునను నాటించెవడిన్.

వ. దానబానవారి మూర్ఛాక్రాంతుండై మగుడి లేచిన నతనింగని వీరభద్రుండు క్రమ్మర దురంబునకుం బిలిచిన కోపంబుగదుర వైకుంఠుడు సహస్ర సంఖ్యాకంబులగు దివ్యాంశాస్త్రంబులు నిగుడించె నప్పుడు వీరుండు విక్రమోదారుండగుచు తాదృశంబులగు దివ్యాస్త్రంబుల నవియున్ని యుందునిమిన. ౧౧౬

శా. అంతన్ శౌరి యరిందమంబయిన బ్రహ్మాస్త్రంబు సంధింప దు ।
ర్దాంతప్రౌఢిమ వీరభద్రుడదియుక్ దానన్వెసన్ ద్రుంచె శ్రీ ।
కాంతుండంతట చండకాండ తతులుగ్రస్ఫూర్తి వర్షింపన ।
త్యంతంబేక శరంబునందునిమి వీరాధ్యక్షుడయ్యస్త్రముల్. ౧౧౭

క. పదియునగ్గరుడధ్వజుని । శార్ఙ్గశరాసనంబు ఖండించి వీరవరుండు వెండియు

రెండు శాఖంబుల గరుడునిం బుడమింబడవైచె నప్పుడు. ౧౧౯

గీ. నంచతనుగాంచు నండజపతిని గాంచి। మాధవుండంత కోపంబు మఱజనింప
సద్భుతంబుగనతుల మాయా వియగుచు। బహువిధంబులనై జరూపము
లుదాల్చె. ౧౨౦

వ. అంత వీరవరుండు నారాయణు ననేక రూపంబులాభీలంబులగు ఫాలానల
కీలంబుల నిమిషమాత్రంబున దహించె నట్టియెడ విష్ణుండాగ్రహుండయగు
చును వక్షోభాగంబున కెగసి యతిగయంబున సర్వశత్రుసంహారకంబును
సముజ్జ్వలంబును రుతిరపరాక్రమ నిర్వక్రంబును చక్రంబు బుపయోగించిన.

—* వీరభద్రుండు చక్రంబును మ్రింగుట. *—

. ఆశతాదిత్యదీప్తమై యురుగదేర। శౌర్యధుర్యుండు వీరుండు సత్వరముగ
దానిగై కొనిమ్రింగె యుద్ధంపటిమ। నంతమాధవుడధికప్రయత్నమడర.

వ. కాలదండంబువోని యెంకుదండంబుగొని ద్రిప్పివైచిన వీరభద్రుండు నిజ
దండంబున దానిం జూర్ణంబొనర్చె నట్టియెడ ౧౨౧

గీ. మగుడికిలకిలాట్టహాసధ్వ మాధవుండు కోపరూక్షేక్షణంబులుఘూర్ణిలంగ।
పాణిఖడ్గంబుద్రిప్పుచుపటిమమెరయ।నలుదెసలబహువిధములమెలగుచుండె

వ. ఇట్లు మెలగుచు పదవిన్యాసలాఘవంబులు మెరయ మురహరుండు వీరభ
ద్రుని సవిధంబుసేరిన వీరుండు నిజదండంబు ద్రిప్పుచు హుంకారంబున శౌ
రినివారించిన నచ్యుతుండు చిత్రలిఖితుండువోలె సబ్ధుండై నిలిచెనయ్యెడ
వీరుండాత్మగతంబున. ౧౨౪

క. చలమున్ బలమును మెరయగ। నలఘుగతిస్ఫూర్తిని బట్టి యాహవకేళిన్।
నలినలిగావింతునని। స్తులపటిమన్ బిండిసేయుదునొ నేనిపుడున్. ౧౨౫

వ. అని వితర్కించు సమయంబున. ౧౨౬

మ. ప్రకటోదార భుజాప్రతాపయుత వీరా సర్వ సంహారకా।
రకమై భాసిలు తావకస్ఫురదదగ్రక్రోధ దుర్దాంత పా।
వకమో హా హా యుపసంహరింపుమని భావప్రౌఢినీశార్జిద।
తప్పకనంతేయుశరీర వాణిబలుకం భావించి వీరుండాగిన్. ౧౨౭

వ. మనంబున నీశ్వరాజ్ఞ ప్రేరితంబని నిశ్చయించి దయాసముద్రుండగు వీర
భద్రుండు తనయందు కోపంబుపసంహరించె నంతయు. ౧౨౮

మ. జలజాతాసను డంతడిగ్గి రథముల్ సాష్టాంగ మింపొందని ।
శ్చలభక్తిం బ్రణమిల్లి యంజలిదగన్ సంస్తోత్రముల్ సేయుచున్ ।
బలికెన్దేవమహేశ సైపగదవే పల్మారునా జేయుత ।
ప్పులఘుప్రేమనటించుమీరని లసన్నాస్వాజ్ఞ చేసెన్ వెసన్ । ౧౩౦

వ. తదనంతరంబ. ౧౩౧

—* కమలాక్షుండు వీరభద్రుని స్తుతించుట. *—

ఆ. వెన్నుడమితభక్తి వీరభద్రుని పాదజలములకు । మ్రొక్కి సంస్తుతించి యోయీ మదపరాధ ।
మిదిసహించుమటంచు । బలికియిట్లు జేసి ప్రార్థనంబు. ౧౩౨

గీ. విజయసాహసనిర్నిద్రవీరభద్ర । శంబుదూతకు సంగతి సలుపుటకును ।
తోడనెఘటించిఫలమిట్లు నురితమతులమైన మాకిపుడిదియుక్తమగును గాదె.

వ. దేవా సకలభూతజాలంబులు సకల భువనంబుల శేష బ్రహ్మాండంబులును భవద్విలోకస్మితాట్టహాస విశ్వాసోచ్ఛ్వాసంబులవలన భస్మీభూతంబుల నగునని స్థూలకల్పాంగు నిశ్శేల్పుల సంహరింపనీకు లీలామాత్రంబు పూర్వకాలంబనీశ్వరువలన మార్తాండ కోటిప్రభా చక్రంబు నితరంబులైన వరంబువడసి శివాంఘ్రి పూజామహిమంబునకాదె యేనువిష్ణుండనై మహా రోషిష్ణుండనైతి గావున భగవద్భక్తుండనగు నాయపరాధంబు కృపాకటాక్షంబు వలన సహింప వలయునని పలికి ముకుందుండు వీరభద్రునకు పునఃపునఃప్రణామంబులు సల్పెంజూచి. ౧౩౪

—* శంకరసహితుండై శంకరుండు. *—

మ. కరుణాదృష్టిని వీరవర్యుపు లసద్గాంభీర్యధుర్యుండు భా ।
స్వరశౌర్యుండు బ్రసన్నుడయ్యె వినయవ్యాహారికిన్ శౌరికిన్ ।
హరుడప్పేళ భవానితోడను మహోక్షారూఢుడై వచ్చి వి ।
స్ఫురణన్నందిపురస్సరుల్ గణవరుల్ భూతాధిపుల్ గొల్వగన్. ౧౩౫

గీ. అప్పుడు వీరభద్రుడమ్మహేశ్వరుగని । ప్రణుతిజేసె పరమభక్తితోడ ।
సంస్తవంబులొప్ప సంఘటితాంజలి । బద్ధుడగుచునిలిచె పరిసరమున.

వ. శతానంద ముకుందులును భయవినయ భరితహృదయులై పరమేశ్వరునకుం బ్రణమిల్లి కరంబులు మోడ్చి నిలిచి రాసమయంబున. ౧౩౭

మ. అలదాక్షాయణి దేవమౌళిలమృతులౌ నవ్వేల్పులంజూచి సాం ।
జలులౌబ్రహ్మరమేశులం గని వినష్టంబైనయాగంబు ని ।
ర్దళితుండై ధరఁగూలియున్న జనకున్ దక్షుంవిలోకించి భా ।
సిలుకారుణ్యకటాక్షదృష్టి బలికెన్ జిత్తేశుడౌశంభుతోన్. ౧౩౯

వ దేవా యివ్వేల్పుల యజ్ఞానవశంబున జగత్ప్రభుండగు నిన్నుం దెలియనేరక సర్వాంతర్హితులై మన్నిమిత్తంబె తాదృశదశం జెందిరదిగావున వీరల నెల్ల బ్రత్యగ్ర సంజాతచైతన్యులం జేయవలయునని మహాదేవి మహేశ్వరునకుం బ్రణమిల్లిన దయాశీలుండగు నద్దేవి భాషణంబులు మనంబుననునిచి సకలభువన శంకరుండైన శంకరుండు నికటంబున ఘటితాంజలిపుటుండగుచున్న నిలిచిన జగద్భద్రవీరభద్రుం గని మదీయాజ్ఞ నెల్లరం బ్రతికింపు మనవుడు.

— * వీరభద్రుఁడు దివ్యుల బ్రతికించుట * —

ఉ. అంతటరుద్రునాజ్ఞ విజయైక వినిద్రుఁడు వీరభద్రుఁడ ।
త్యంత కృపాసముద్రుఁడయి దైవతమౌని సమూహమంత తాన ।
క్రాంతిపు లబ్ధచేతనముగా నొనరించిన నిద్రలేచిన ।
ట్లంతయు లేచి రెల్లరు నభీప్సితముల్ ఘటియింప నయ్యెడన్. ౧౪౦

వ. అంతనవ్వేల్పులు గోష్ఠీనవాసుండగు దక్షునిస్వప్న దృష్టునట్లుం దలంచి సకల జగత్పతియగు మహాదేవునకు దండప్రణామంబు లొనరించి భక్తియుక్తచేతస్కులై కొనియాడుచు నిట్లనిరి. ౧౪౧

మ. కరుణావారధి భక్తవత్సల ధరిత్రీచేయఃశ్రీవశ యి ।
ద్దురితాత్ముండగు దక్షుఁగొట్టిన గతద్రోహంబులం బాసె సా ।
దరితంగా నగదయ్యెనుమ్ము నపరాధంబుల్ కృపం సైచి నీ ।
శరియాపన్న శరణ్యశంకరుడ యీబోరామర శ్రేణిలోన్. ౧౪౨

సీ. సకల బృందారకసంరక్షణార్థమై తలకరుణార్ద్రచిత్తమునను ।
పావనమైనట్టి భాగీరథినిమున్న శిరమునవాల్చితి చెలువెసంగ ।
పాణితలంబున పావకునిలిపితి గరళంబును నిచితికంఠపీఠ ।
మరియు ననేకముల్ మాకైననఫలములు పరిసంహరించితివి పరమ కృపను
రక్షకుండవు మాకునిరంతరంబు । నీకువందనమిది దేవ నీలకంఠ ।
భువనరక్షాపరాయణ భవమహేశ । భుజగకేయూరహారవిభూషగౌర.

వ. అనియిట్లు హరిప్రముఖ దివిజవర్యులు భక్తపాలనసంరంభుండగు శంభున
కుం బ్రణమిల్లిన నమ్మహాదేవుండగు నవ్విభుండు వారలనెల్ల కరుణావ
లోకంబునంగని మందస్మిత వదనారవిందుండై నిజమందిరంబులకు జనుం
డని యనుజ్ఞ నొసంగ నాసమయంబున. ౧౪౩

క. చతురాస్యుడు సవినయముగ। నతిజేసి మహేశ్వరునకు నావిన్నపమా।
ధృతివినిదక్షునిసజీ। వితునింగావింపు మిప్పుడు విశ్వాధీశా. ౧౪౪

వ. దేవా నీవు సర్వజ్ఞుడవు స్వతంత్రశక్తివి సకల భూతహితుండవు నీకేను విజ్ఞా
పనంబొనర్ప నేనెంతవాడ నెంతటివాడనని యివ్విధంబున బ్రార్థించినత
ద్వచనంబుల కియ్యకొని రుద్రుండు వీరభద్రుంగనుంగొనిన. ౧౪౫

—* వీరభద్రుడు దక్షుని బ్రతికించుట *—

చ. స్మరహరు భావముం దెలిసి చయ్యన వీరుడు భానుకంపునిం।
వరభుజశౌర్యు నింబనుప వాడొగి దక్షుకబంధమప్పుడ।
చ్చెరువుగ దేర వాసికజ శీర్షము సంధిలజేసి వేగ సు।
స్థిరముగ ప్రాణసంగతుని జేసెను దక్షుని సత్కృపామతిన్. ౧౪౬

వ. అంత దక్షుండు నిద్రమేల్కనిన తెఱంగున లేచి భయాన్వితుండగుచు వీ
రభద్రునకుం బ్రణమిల్లి నిజకృతాపరాధంబు దలంచుకొని బద్ధాంజలియై
యెదుట కొండొకతడవు నిలిచి తదనంతరంబ. ౧౪౭

క. సాంబునిగనుంగొని తత్పా। దాంబుజయుగళంబునకు మహాభక్తి ప్రణా।
మంబులొనర్చెల సద్విన। యంబున హస్తములు మోడ్చి యటనిల్చినచోన్.

చ. పరమదయాళుడీశ్వరుడు పన్నగభూషణు డప్పుడమ్మహా।
తరభయ కంపితాంగుడగు దక్షునిగాంచి కృపార్ద్రదృష్టినా।
దరగపమూలగాబలికె దక్షమనంబున భీతమానుమీ।
పరయమునం బ్రసన్న హృదయాబ్జునిగా నిరతంబు నీయెడన్. ౧౪౯

వ. అనిన తదీయ సుధారసధారా మధుర వచనంబులు విని దక్షుండు నిటలా
క్షునకు భక్తియుక్తుండై యనేక ప్రణామంబులొనర్చి దేవా భవదీయదర్శ
నంబున కృతార్థుండనైతి దేవదేవుండవగు నిన్ను వీక్షించి యితర దేవతలన
వలంబించి సఫలంబుతోడన యనుభవింపంబడియె మదపరాధంబు సహిం
చి రక్షింపవలయు నీకు వందనంబిదే యని పలికి వెండియు నిట్లనియె. ౧౫

క. స్థావర జంగమమయుఁడగు । నీవిశ్వంజెల్లభవ దధీనముగావన్ ।
దేవా భవదీయాజ్ఞను । యేవానికి దాటనలవి యే భువనములన్. ౧౫౧

క. నీయాజ్ఞోల్లంఘనమునఁ । జేయుటఁగద యీపదంబు జెందితినిపుడా ।
కాయజహరయనిదక్షుడు । పాయనివినయమున నిలిచె బద్ధాంజలియై.

చ. అమితదయారసంబు హృదయంబున నెల్లువ దారఁ బ్రేమ పూ ।
రము వదనారవిందమున రంజిల సంచిత వీరభద్రికా ।
దమిశిలకించి యుబ్బి చెలరేగిన వీనరసాల పల్లవో ।
పమమగు కేలమైని విరిభవ్య వరంబులొసంగె నెంతయున్. ౧౫౨

వ. అంతమహాదేవుడు హరిబ్రహ్మ సురలంగనుంగొని నీచేసినదురితంబు మీ కనుభూతంబయ్యె నింక మీమీనివాసంబులకుం జనుండని యానతిచ్చిన నిలింపుల గుంపులు భక్తవశంకరులైన భవానీశంకరులకు గాంభీర్య దయా సముద్రుండగు వీరభద్రునకుం గృతప్రణాములై నిజనివాసంబుల కరిగిరంత భగవంతుండగును మారాంతకుడు కాంతా సమేతుండై వీరభద్ర భద్ర కాళులను సర్వభూతగణంబులు గొలువ నానావాదిత్ర నినాదమెదుర గో దసీకుమారుండగుచు నిఖిలమకుటి నిరాసనంబు నిరుపమ ప్రభా విలాసంబు నగు కైలాసంబు జేరియందు నవరత్న ఖచితంబైన దివ్య సింహాసనంబున యుమామహాదేవితోడ సుఖాసీనుండై యుండెనంత. ౧౫౩

గీ. వీరభద్రుం శివునాజ్ఞ విజయమెసగ । భానుకంపుఁసారథ్య పటమునేర ।
నరదమున నిల్చి యాత్మపురంధ్రితోడ । నిజపురము చేరెగణవరాన్వితుండునగు

వ. అంత పద్మసంభవ్రుం డత్యంత దుఃఖాక్రాంతుండై నికతనయుం గనుంగొని బుత్రా యేమికార్యంబు చేసితి సకల దివిజగణంబులకు ద్విజోత్తములకు నా యురవసానంబు సంపాదితంబయ్యె సంపత్కీర్తులు దొలంగిం జేసితి యిం దుశేఖరు నిందించిన ఫలంబిది ప్రాప్తంబయ్యెనని మఱియు నిట్లనియె.

క. కేవలమరయ మహామో । హావిష్టుడనీవకార్యు హరునందుచుము ।
న్నావిశ్వేశ్వరుఘనమా । యా వశతన్ తనియ మోహ మందితినేరన్.

గీ. అంతశంభుండుసను మెంచిసుమితకృపను । నిన్నురక్షించెనదిగాన చెన్నెసంగ
సకలకళ్యాణదాయకు జగదధీశు । భర్గుబూజింపు మనమున భక్తిదనర. ౧౫౮

వ. అనిన దక్షుండిట్లనియె.

శా. మోహాంబ్ధిన్మగ్నుడు నీకుగల్గె కరుణాంభోరాశి భక్తావనీ ।
సౌహార్దుండగు శంభునంమనతడే చదంబునన్ జొచ్చినన్ ।
మోహావిష్ణుని జేరవత్సలతి సొంపుల్మీర నావృత్తమున్ ।
వ్యాహారామృతధారలొప్ప జెపుమా యాలించెదన్ పద్మజా. ౧౫౯

వ. అనిన దక్షువచనంబులువిని చతురాననుండిట్లనియె పూర్వంబునాచేతనీకుం దెలుపందెలుపంబడిన యుదవివరించెద సావధానముగా వినుమని పలికి యతండు పాపోత్సంహారభేషజుండగు మహాదేవునిం హృదయకమలంబునం దలంచి బద్ధాంజలియగుచు నిట్లనియె. ౧౬౦

గీ. అహమగుచుచతుర్యుగసంహారాంతమైన, దనకునిట్లనిరాయుతిదినరనవ్వా ।
డేనునిద్రను జెందుననిన శశాంక। తారకాగ్రహములులేవు తనమువినుము.

వ. మరియు సత్యలోకావధియైన యజ్జగంబాసమయంబున జలావృత్తంబై యుండు సకలవాంచిత ప్రదాయి నిద్యాత్రిణి ధర్మచారిణియైన కామాక్షికి నివాసంబైన కాంచీపురంబాగ్నవంబువటపత్రంబునం నారాయణుండు శిశురూపంబగుచు నతిభయంకరంబగు నజ్జలమధ్యంబున రాత్రియెల్లవట పత్రశాయియైయుండి సర్వవినాశినియగు యామిని యతిక్రమించిన వరాహరూపంబుబూని వారి మధ్యగతంబుననైన ధరాతలంబుద్ధరించి పూర్వవిధంబుగావించె నప్పుడు నాచేత సకలప్రజా సృష్టియును భవబాది సృజనంబును రచింపంబడియె. ౧౬౨

సీ. ఆవేళనోపుత్రి యమ్మహేశ్వరుమాయచేత నజ్ఞానంబు జెందిమదిని ।
యేనజగంబులకెల్ల కర్తను మఱి వేరొక్కరుడు లేడు విశ్వకర్త ।
యేసుప్తిమొందిన యీజగలబంతయు సుప్తమైయుండును గూమరియును ।
నేబ్రబోధమునొందనిదియు ప్రబుద్ధమానఖిలసురాసుర లాదిగాగ ।

గీ. జంగమస్థావరాత్మకజగమిదెల్ల । నాయధీనంబులేదిక నన్నుమించ ।
నొకడు నేనహో బ్రహ్మంబు యోగిజనులు దలతురెప్పుడు నన్ను హృత్కమలములను. ౧౬౩

వ. అని యివ్విధంబున గర్వితుండనై మదీయసదనంబగు సత్యలోకంబు వెడలి మేరుమందర కైలాస చక్రవాళాది సకల శైలంబులును సప్తద్వీపంబులు సముద్రంబులు నానాలోకంబులం గలయుంజరింపుచు నందంమనద్భుతంబు

లు గనుంగొనుచు గ్రమంబున నారాయణునకు శయనస్థానంబైన క్షీరాబ్ధికిం
జనిన యంత. ౧౬౪

గీ. జలజలోచనుండు జలమధ్యగతమైన । యుద్ధరాతలంబు నుద్ధరించి ।
పూర్వమట్లకరుణ బొల్చెగాపురయనుచు । వనము లకేశీశ్వరుండ. ౧౬౫

వ. అనియిట్లువర్ణించి భుజగతల్పంబున శయనించియున్న నారాయణుం జూచి
యతనివక్షస్థలాత్తాండవంబు జేసిన. ౧౬౬

మ. ఖగరాట్కేతనుడపు లేచి సముదగ్రక్రోధ విస్ఫూర్తి నీ ।
రగనీ నెవ్వడవోరిబల్కు మన గర్వప్రౌఢిమై నేనుని ।
క్కగిదిన్నాథను నోడబల్కితి గర్వంబొప్ప నివెవ్వడం ।
చు గురుత్వంబు గణించకెంతయు పరిస్ఫూర్జత్ప్రభావోన్నతిన్. ౧౬౭

క. హరి సద్వచనము విని యో । సరసిజభవ యేను నీకు జనకుడగానే ।
పరికింప సమస్తజగ । ద్భరణము నాకలరుగాదె ప్రాభవమొప్పన్. ౧౬౮

వ. అని విష్ణుండు పలికిన యేను సంహరింప జాలం సకలజగంబులు త్రాపించు
వాడు నీవెట్లు జనకుండవగుదు నీవిప్పుడు నిద్రావివశుండవై యేమిబలికె
ద జ్ఞానంబువిడిచి యథార్థంబుగానన్ను తత్త్వస్వరూపకుండని యెరుంగుమని
బలుక నంతననంతుండు నన్నుంజూచి క్రోధంబున నిట్లనియె. ౧౬౯

గీ. మున్ను మన్నాభిపంకజమున జనించి । యోరియర్భకవిస్మృతి నొందెదేల ।
నన్ను గాదని నీకుజన్మంబుగలదె । యనిన హరితోడ నేనిట్టులంటి మరియు

సీ. అరణియందు జనించినంతనె పావకుండరణికి నాత్మజుడనగదగునె ।
యెట్లనినీవల్ల నావిర్భవమునొందితేను పూర్వంబునిజేచ్ఛ తోడ
తాదృశజన్మంబు ధరణిలో నీవుసుస్తంభంబునందును దనుగానే ।
స్తంభబుత్రుడవంచు తానిరంతరమెముగా పలికినిదనిన్నునో పంకజాక్ష.

గీ. మానిశాసంబునమహిమున్న । నీకనేకజన్మంబులు నేనగాదె ।
సృజనచేసితి నణచితి సృష్టిజేయు । నింకనుహ్యక్తమై యున్నదివేకరంబు.

వ. అనిపలికిన న్నంగని జనార్దనుం డిట్లనియె. ౧౭౧

ఉ. నీరజగర్భ నీవిపుడు నిక్కమునాకును సృష్టివేని నీ ।
నేరుపుచందమొప్ప రమణీయసుధాకర ఖండశేఖరో ।
ద్ధారనఖాగ్రనిర్దళిత తావకపంచమమస్తకంబునే ।

దారయపూర్వమట్లు పరమాద్భుతలీల సృజింపుమా తగన్. ౧౭౩

వ. అట్లు సృజన సామర్థ్యంబు నీయందు గలుగఁజేసి నీకును సకల జగంబులకు
నేఁ గర్తనగుచు నీవు మోహాశయంబున నన్నిట్లు నుచితంబులు పలికెదవ
నిన మోహంబు నీవకాని నాయందొకించుకేనియుం గలుగదని బలికితి
నిట్లు మాకు నిరువురకు వాదంబు వాటిల్లె నప్పుడు మదాచిష్ణులమైన మేము
న్యోన్యంబ హుమహమికఁ గ్రోడ జయకాంక్షం దవిలి వివిధాయుధంబుల ఘోరం
దుములంబుగ సమరంబున్ జేయునెడ. ౧౭౪

క. నారాయణుండు కినుకన్ । నారాయణసంజ్ఞకంబు నారాచంబున్ ।
ధీరత నాపై బరపిన । వారకసది దాన ద్రుంచి వైచి రయమునన్. ౧౭౫

వ. ఏను కోపంబు దీపింప బ్రహ్మాస్త్రంబు హరిపైం బ్రయోగించిన నతండయ్యా
స్త్రంబు పావనదనుమాడె నిట్లు ప్రత్యస్త్రకౌశలంబున బలునూరుం దుని
మితునిమి యేమిద్దరము ద్దవిడి మాద్యదంతావళంబుపోలె మహాబలంబులు
చలంబులు మెరయఁ బోరి పెంచినత్యంతకోపంబున సర్వాస్త్రఘస్మరంబును
మహాఘోరంబును నగు శివాస్త్రంబు లిరువురము బ్రయోగించితి మయ్య
స్త్రయుగంబున. ౧౭౬

మ. జలధుల్ శోషిలె ఘూర్ణమయ్యె నగముల్ సర్వంసహాచక్రమున్ ।
దళితంబై భుజగేంద్రునా దలలమాడ న్గంప ముప్పొంద వే ।
ల్పులు మానుల్ మనుజుల్ భయంబుగదురన్ భూరివ్యధంబారి రా ।
కులతం గుందుచు గొందరుర్వినసువుల్ గోల్పోయిరెంతేనియున్. ౧౭౭

వ. మఱియుం గొందరు విచ్ఛిన్న పాణిపాదులై పారి కొందరతివేగంబునం జని
కైలాసంబాశ్రయించి రివ్విధంబున శివాస్త్రంబులు క్షణమాత్రంబున లో
కంబులు దహించునెడ మదీయాత్మజుండగు నారదుండరుదెంచి మమ్మునిక
పురంగసి యిట్లనియె. ౧౭౮

క. ఓకమలజ యోమాధవ । యీకలహంబేటికిని మహేశ్వరుఁ డుండన్ ।
మీకిరువురకధ్యక్షుఁడు । ప్రాకటముగఁ దెలియుఁడతని భావములందున్. ౧౭౯

వ. మీరిట్లత్యంత మోహపరాయణులై వృథా కలహంబు సేయ వలవదుడుగుం
డు భవద్బలతారతమ్య శోధనార్థంబిపుడు మహేశ్వరుండు జ్యోతిర్లింగ
రూపంబున శీఘ్రంబ పాదుర్భవింపంగలండని పలికి యంతర్ధాన పర్యంచు

యూర్ధ్వమార్గంబునం జనియె నట్లుడిగిన యనంతరంబ సహస్రవర్షాంతంబు
మాకత ఘోర యుద్ధంబయ్యె నంత. ౧౮౦

— జ్యోతిర్లింగప్రాదుర్భావము. * —

శా. లోకోపద్రవమైన మా సమరమాలోకించి లోకాత్మ నో ।
త్సేకభ్రాజి మహేశ్వరుండపుడు జ్యోతిర్లింగమై మాకు ముం ।
దాకృష్ణంబున శ్రీచతుర్దశనిదివ్యంబా గిరీశంబునన్ ।
జోకంగన్పడె లీనమయ్యె నపుడా జ్యోతిశ్శివాస్త్రంబులున్. ౧౮౧

వ. అప్పుడయ్యత్యద్భుతంబేమియువుర మూర్ధ్వదృష్టులమై పరస్పరం బవలోకించు
నడగగన వాణిని యిట్లనియె. ౧౮౨

చ. హరివిధులార మీరలిప్పుడజ్ఞత చేయుత కేతరంబు సం ।
గరమొనరింపనేల శితికంఠబలోన్నతి మ్రోలమీరాబలం ।
బరయుగ నెంత మీయిరువురందు మహానలరూపలింగ భా ।
స్వర పదమస్తముల్ దెలిసి వచ్చినవాడె బలిష్ఠుడెన్నగన్. ౧౮౩

వ. అనుగగనవాణి వాక్యంబులువిని మనంబుల రోషంబులుమాని గర్వంబులు
విడిచి యాకాశవాణిం దలంచి కుతూహలంబంది తమతమయెదుట విభాస
మానంబగు నాజ్యోతిస్స్వరూపంబుగాంచి యజ్ఞానబుద్ధింజేసి యహంకారం
బున నించుకేని గణింపక మగుడి మోహంబున. ౧౮౪

క. చరణోర్ధ్వంబులు జ్యోతికి । నరయుటకు ప్రతిజ్ఞ పన్నియప్పుడమేమి ।
ర్వురమును భాస్వరతరజవ । ముగుబలము సహస్రయోజనోచ్ఛ్రాయంబున్

మ. హలరన్ హంస వరాహరూపముల నుద్యల్లీల జూపట్టియే ।
జ్వలనూర్ధ్వాంబుగనుం గొనన్ గరిమ కంజాతాక్షుడున్ పాదమున్ ।
దిలకింపన్ బహుదూరమున్ జనితిమెంతేయీశునగ్ఘీస్త్రవా ।
దెలియన్ లేకవిషణ్ణచిత్తుడగుచున్ దేహంబుశోషింపగన్.

గీ. మగుడియే తేర హరియసమర్థుడగుచు నచ్చటను మేనుదోలగుటకాత్మ దలచి ।
భక్తసంరక్షకుండైన భవుమహేశు సంస్మరింపుచు మదిలోన శరణుబొందె.

క. అంతమహేశ్వరు కృపనున । నంతబలాన్వితుడగు నవనీద్ధరశిర ।
త్యంతగతి మరలెకమలా । కాంతుడు దోర్ధూయమాన కాయుండగుచున్.

వ. అంతనేను హంసరూపంబుతోడ సహస్రాబ్దంబు లూర్ధ్వభాగంబునం జని

జని యమ్మహేశ్వరు శిరంబు గనుంగొనుటకు సమర్థుండగాక నత్యంతశ్శో కసమన్వితుండ నగుచుఁ బక్షిణపక్షుండనై బడలి నిమిషమాత్రం బచ్చ ట నివసించియుండు నవసరంబున శివజ్యోతికివాము పార్శ్వంబున భసిత రుద్రాక్షభూషితులైన కొందఱుయోగీంద్రు లరుదెంచి యీహంసం బ జ్ఞానంబున నిటమీఁద నూర్ధ్వంబునకరిగనేనియు నిధనంబు నొందఁగలదు హరియు నివ్విధంబున తెలియకంజనిపరాత్పరంబగు శివజ్యోతి మూలంబు గనుంగొన నలవిగాక శోకాకులుండగుచు భయంబున శరణంబునొందె గావున మహామూఢంబైన యిప్పక్షికిని మహాదేవు ననుగ్రహంబున ప్రా ణసంరక్షణంబగు నట్లుగానీయెడ విగతప్రాణంబగునని యొండొరులు తమ లోనుడువుకొనుచు నమ్మహామహులు మత్పార్శ్వభాగంబునచని రేనుతద్వ చనంబులువిని సంజాతచేతన్యుండనై మోహంబుమాని మహీతలంబునకు మరలివచ్చి మహాదేవునకేకవిధంబుల గొనియాడి యనంతరంబ. ౧౮౫

క. కరపంకజములుమోడ్చిర । హరినింగనుగొంటినపుడు హరునాజ్ఞను మా । కిరువురకుంమదిబొడమెను। బరమేశుజ్యోతియందు భక్తికుమారా. ౧౮౬

వ. ఇట్లు జ్యోతియందీశ్వరుఁబూజగావింప మనంబువొడమిన యేనున్హరిం గూచి మనమిరువుర మేతావత్పర్యంతంబు మోహాతిశయంబున వృథాభ్రాంతిమిం కేనియు నజ్ఞానంబువిడిచి యీశ్వరధ్యానంబు గావించుదమనిబలికియేనునా రాయణుండునుతత్పూజాపరాయణులమగుచు భక్తియుక్తులమైయుండు నెడ.

సీ. పరశుమృగాభీలపాణిపద్మములొప్ప వరదాభయప్రదకరములలర । కంధరసింధుర కంధరరుచిగుల్కఁ బాలేందుమకుటంబు పరిఢవిల్ల । స్ఫటికమణిప్రభోజ్జ్వల విలాసముమీర భవ్యత్రినేత్రముల్ భాసిలంగ । వామార్ధభాసుర రామామణిజలంగ నప్రాకృతస్ఫురత శరీరరుచిశోభిల్ల । శంకరుఁడు సర్వలోకైక శంకరుండు। మోలప్రత్యక్షమైనచో మోదమెసఁగ। భక్తిగనుగొని తత్పాదపద్మములకు । ప్రణుతిగావించి కరమర్థిప్రస్తుతించి.

వ దేవా యేమొనర్చిన యీయపరాధంబునహించి సర్వగురుండవు సర్వలోక హితకరుండవునైన యీవు మమ్మురక్షింపవలయునని మహాదేవుం బ్రార్థిం చిన సుమంగళుండును భగవంతుండునునగు జుద్రజూటుండు మాకుం బ్ర సన్నుఁడై తొల్లింటియట్లుఁ ధికారంబునొసంగి మమ్మునిజస్థానంబులకనిచి

యజ్ఞానవినాశనుండును విశ్వాంతకుండైన యీశ్వరుండమ్మహా జ్యోతియం
దు సంతర్ధానంబు నొందెనంత. ౧౮౮

క. భూతలమున నాజ్యోతియు । ఖ్యాతిగ ననలాద్రియనగ నభినుతిఁ గాంచెన్ ।
జ్యోతిర్లింగాకృతియగు । నేతద్గిరికేము మ్రొక్కి యాప్సితమలరన్. ౧౮౯

వ. తత్కృపాజలంబున పరిత్యక్త మోహాఖులమై మేమిరువురము తొల్లింటి య
ట్ల సుఖంబున నిజపదంబులం బొందితిమి పుత్రా మాఖకృష్ణచతుర్దశిని జ్యో
తిర్లింగ స్వరూపంబగు ననలాచలం బెవ్వారేని భక్తియుక్తులై సేవించినవా
రు హతకిల్బిషులై యమ్మహాదేవు ననుగ్రహంబున సకలాభీష్టంబులు వడ
యుదురెంతయు. ౧౯౦

ఉ. శ్రీనగజాహృదీశు కృపచేత వినిర్మల పక్వచిత్తులై ।
మానవులిజ్జగంబుల సమస్తమహాఘములం దొలంగి వి ।
ద్యానిధులై యశేషనిగమాగమ సంభవమైన యీశివ ।
జ్ఞానముబొంది సంతతము కామితసిద్ధిని గాంతురెంతయున్. ౧౯౧

—* దక్షుండు కాశీపురంబున దక్షేశ్వరలింగంబు బ్రతిష్ఠించుట. *—

వ. సర్వకలుషవినాశిని యఖిలాభీష్టప్రదాయినియైన యీశ్వరకృప నీయందు
గలదు గావున శివజ్ఞానంబు నీకు సంభవించె నమ్మహాదేవు శరణంబునొంది
నిరవధికంబగు సుఖంబుగాంచుమని దక్షునకుం జెప్పి యయ్యజుండు సకల
దేవముని గణపరివృతుండై నిజపదంబు జేరి యబ్భక్తవత్సలు బూజించుచుండె
నంతదక్షుండు బ్రహ్మప్రేరితుండగుచు సర్వదురితప్రణాశినియైన వారణా
శినిం బ్రవేశించి నిజనామంబున శివలింగంబు బ్రతిష్ఠించి వేదోక్తప్రకారం
బున దక్షేశ్వరుని పరమభక్తియుక్తుండై సహస్రాబ్దంబులు బూజించె నంతయు.

క. పరమేశుననంతనతపం । కరుణించి ప్రసన్నుడగుచు గనుపడెనెదుటన్ ।
స్థిరభక్తి దక్షుడప్పుడు । కరములు ముకుళించి నుతులు గావించెతగన్. ౧౯౩

వ. అంతనిటలాక్షుండు దక్షా భవత్కాంక్షితంబేమి యడుగుమొసంగెద నీపూ
జాప్రభావంబున ప్రసన్నుండనైతినని తెలియుమని పలికిన యమ్మహే
శ్వరుని సుధామధురంబులగు వచనంబులువిని దక్షుండిట్లనియె. ౧౯౪

శా. వైకుంఠాజసురేంద్రవహ్నిపదముల్ వాంఛింపనిత్యంబులున్ ।
గాంటిన్ భవదంఘ్రిపద్మజజనోత్కంఠుండనై యేనుసెం ।

తే. కైలాసనగంబు నంతు చిరభక్తిఁ గాకిటఁ గొల్చెదఁ గా ।
నాకుఁ జక్కగను నాకటాక్షమున గాణాపత్య మీయంగదే ౧౯౫

వ. అనియమ్మహాదేవుని వరంబు వేడుకొని కరంబులు మోడ్చి మ్రొక్కినిల్చిన సకలభువన శంకరుండైన శంకరుండట్లన కటాక్షించి తిరోహితుండయ్యె నయ్యెడ దక్షుండు సంప్రాప్తవరుండై కైలాసపర్వతమునకరిగి యందుగణాపత్యంబునొంది పరమసంతోష భరితుండై యుండెనంత యు. ౧౯౬

క. అలదక్షాధ్వరమునకు । త్కాళికంజను దెంచినట్టి క్రీతుభున్నికరం ।
బులుకర్మశేషమున । బాధలుగాంచిరి శూరపద్మదైత్యునిచేతఁ. ౧౯౭

వ. అనిసూతుండు చెప్పిన శౌనకాది మహామునులుతిని యష్టోత్తర సహస్రాండాధిపతియగు శూరపద్మాసురుండు బ్రహ్మాండవిస్తారంబు శుక్రునివలనవినియెనని పూర్వంబు చెప్పితి వదియు మాకుసవిస్తారంబుగా దెలియఁ జెప్పుమనినవిని తపోధనాగ్రేసరుండగు సూతుండు వేదపారగులగు బ్రాహ్మణోత్తముల నెల్ల రంగనిఘాసుకులారావినుండు మహితత్వంబునందు పరమేష్టిచేత శతకోటియోజన పరిమాణ సమున్నతంబును సంపుటాద్వైత యాకారంబును మధ్యగతసుషిరంబును నగుచు బ్రహ్మాండంబుకల్పితం బడియె నదియు వ్యోమంబున నత్యాశ్చర్యనిలయంబై కేవలంబ్రవర్తిల్లునట్టి బ్రహ్మాండంబున కాద్యక్షిత్తియు కోటియోజన పరిమితంబై యుండు నధోభిత్తియు నంతియు పరమాణయుతంబై యతిస్థూలంబై యుండు నీయధోభిత్తికో పరిభాగంబున కోటియోజన సమన్వితంబగు దివ్యభవనంబునందు సహస్రయోజనోన్నతంబును ద్విసహస్రయోజన విశాలంబును రత్నశోభితంబునగు మహాదివ్య సింహాసనంబున నధివశించి నిజసమానులగు దశరుద్రులతోడ తత్పరిజనులు దశకోటిసంఖ్యాకులైన భటులును పరివేష్టింప ఖడ్గఖేట శరశరాస నాద్యాయుధంబులు ధరించి దశసహస్రయోజనోన్నత శరీరుండు ననంతమహిమాధారుండును పరమానంద నిర్భరుండును పరమకారణ శివ చరణారవింద ధ్యాన నిష్ఠాగరిష్ఠుండును నాదికూర్మ సంస్తూయమానుండునునై కాలాగ్నిసంజ్ఞతుండగురుద్రుండు విరాజిల్లుతదీయజ్వాల యత్యంతభయకరంబై దశకోటియోజన ప్రమాణంబగు పొడువున వెలుంగుచుండుజ్వాలోర్ధ్వగతంబగుధూమంబు పంచకోటి యోజనంబులు ప్రసరించు బ్రహ్మాండా

వివిధభువనములను వెలిగింప జేయుచు । తిరుగుచుండు నెప్పుడు దినకరుండు.
ధారోభిత్తి మొదలుకొని భూమ్యాంతంబు సప్తకోటియోజనంబులునగుచు నుండు.

క. భూమమునకుపరి నరక । స్థానంబులు శిష్టనసృజ్ఞ ఘోరపట్టీనుహా ।
భీకరములై పాపాత్ముల । వేమరు బాధింతురచట వివిధయమభటుల్.

వ. ఆనరకంబులేకోనత్రింశత్కోటి యోజనంబులు ద్వాదశలక్ష యోజనంబులును పరిమాణంబు గలిగియుండు. ౨౦౦

క. నరకంబులమూర్ధ్వంబున । కరమెన్న ననేకకోటి గణయుతుడగుచున్ ।
బరగును కూష్మాండేశుడు । గరిమను బరిచర్యలుసల్ప గణములు గొలువన్.

క. దానికిభువనం బరుదుగ । పానంబుగ కోటి యోజ నోన్నతమగుచున్ ।
దానికినుపరిభువస్థలి । గానంబడు సప్తలక్ష ఘనయోజనముల్. ౨౦౧

వ. దానికూర్ధ్వభాగంబున పాతాళభువనంబష్టలక్ష యోజన పరిమాణంబై దనరుచుండు. ౨౦౩

క. పాతాళతలమునందు బ్రి । ఖ్యాతిగవసియింతురురగుల సురలు రక్షో ।
వ్రాతము దానికయిం బ్రి । జ్యోతిలు నవలక్ష యోజ నోన్నతగృహముల్.

వ. ఆభువనంబున హాటకేశ్వరుండు పాతాళభువనకర్త్రయై వెలయుచుండు వానికుపరిభాగంబున. ౨౦౪

క. కోటియునిరువది లక్షలు । పాటింపగ యోజనములు భాసిలునభముల్ ।
మేటిగ తదుపరిదిగ్గజ । ఝూటము శేషుడు మహాభుజంగాధ్యక్షుడున్. ౨౦౫

వ. ఎనుబదిలక్షల యోజన పరిమాణంబున మహీతలంబు మోచుకొని యుండు రెంటియు. ౨౦౬

క. గనుపట్టుతదూర్ధ్వంబున । నానరచతుష్షష్టి లక్ష యోజనమానం ।
బునదనరుచు విశ్వంభర వననిధిశైలాంతరీపవర్గాన్వితమై. ౨౦౭

వ. అదిగావున బ్రహ్మాండోభిత్తి మొదలుకొని భూమ్యంతంబు పంచాశత్కోటి యోజన పరిమితంబై యుండు నీభూమికుపరిభాగంబు నగుహ్యకులు వసువులు గరుడగంధర్వ సిద్ధవిద్యాధర యక్షకిన్నెర కింపురుష ప్రముఖులు మేఘంబులు దశవాయువులు నివసింతురు గగనగంగయు నివసించు నివియన్నియు కూర్మంబుమీదనుండు వీరికుపరిభాగగతుండగుచు. ౨౦౮

గీ. కుర్వికుపరిలక్ష యోజన మానంబు । నిజమయూఖ పటలినిస్తులముగ ।

వ. త్రియత్రింశత్కోటి దేవతలకధిష్ఠానంబై యుండునదియు. ౨౦౯

గీ. ఇనునిమీదనులక్ష యోజనము లెలమి । నమృతకిరణుడు వశించునతనిమీద
లక్ష యోజనములనొప్పు ఋక్షగణము । లుడుపిరికి నూర్ధ్వమున లక్ష యోజనములు. ౨౧౦

వ. బుధశుక్రాంగారక గురుశనైశ్చరులు వేరు వేర ద్విలక్ష యోజన ప్రమాణంబున పరిభ్రమింపుచుందు రెంతయు ౨౧౧

గీ. వీరికు పరిభాగంబున వెలయుచుండు । రొక్కలక్ష యోజనముల నురుతపస్వు ।
లై సనప్తఋషులామీదనడరుధ్రువుడు । లక్ష యోజనపరిమాణలచ్చ్వడగుచు ।

క. అవసీమండల నూర్ధ్వము । ధ్రువమండలమవధిగాగ దూర్వాహత ।
భువనత్రయదనము సప్తమరుత్తులు । నివసింతురునితరమిచట నుపమనుహీశన్

వ. అదిగావున. ౨౧౨

సీ. ధారుణిపై పంచదశలక్ష యోజనంబుల భువర్లోకంబు వెలయుదాని ।
పైని స్వర్లోకంబు పంచాధికాసీతి లక్ష యోజనములు లలిజలాగు ।
నందుపురందరుడఖిలబృందారక సహితుడై రాజిల్లు మహిమమీర ।
దానికూర్ధ్వంబున దనరుమాహర్లోకమొగి రెండుకోటుల యోజనములు ।
నందుసనకాదిమౌనులునధికనిష్ఠ । వెలయుచుందురునిగమాంతవేత్తలగుచు

క. దానిపై సత్యలోకము । నూనతపదియారుకోట్ల యోజనములనెం ।
తేనియు వెలయును సృష్టికి । బూనుచువసియించు స్రష్ట పొలుపుగనచటన్.

చ. అనయముదానికూర్ధ్వమున నబ్జజలోకము మూడుకోట్లయో ।
జనములు భాసిలున్ కమల సంభవుడందు చతుర్ముఖంబులన్ ।
దనరుచునుండు దానిపయి । తానురసాక్షినిలోకమొప్పు యో ।
జనములు మూడుకోట్లలరి శౌరి విభాసిలు నందులక్ష్మితోన్. ౨౧౩

వ. ఈలోకంబులన్నిటికి నూర్ధ్వప్రదేశంబున నాలుగుకోట్లయోజనంబుల పొడవున శివలోకంబు వర్తించునందు గౌరీసమేతుండై పరంజ్యోతియు పరమాత్మయు పరాత్పరుండునునగు సర్వేశ్వరుండు వెలయుచుండు నీయజాండంబునకు పరిభిత్తి పరిమాణంబు కోటియోజనంబులై యుండు భూమికి పరిభూమార్గంబు పంచాశత్కోటి యోజన పరిమాణంబు గలిగియుండు.

గీ. భానురాగ్రిణులారవిస్ఫురణవినుము । సాగరంబులు ద్వీపముల్ శైలములును ।

వసుధగలిగిన యవియెల్ల వసుసతోడ । తేటపఱచెద వినుచు దీపమాఢి.

సీ. భూమికిన మనుజంబాద్వీపమలరారు లక్ష యోజన మానవలక్ష్యమగుచు ।
దానిమధ్యంబున దనరుహేమనగంబు ధరణిలోకను పట్టు నానిలోతు ।
పరపునవేర్వేర పదియూరువేల యోజనము లెన్బదినాలుగుచు పైనిసము
న్నతి వెడల్పు ।
నెన్న పదియూరువేల ముప్పదియూరువేల ముప్పదిరెండు వేరువేర ।

గీ. మేఖలలుమూడుగిరికూర్ధ్వమేఖలబహు । తరశిఖరములుబోల్చుమధ్యశిఖరము
కనకమణిగోపురాట్టాలకలితమగుచు । జరునజపురి మనోవతిసంజ్ఞికంబు.

వ. ఇవ్విధంబున పూర్వదిగ్భాగగతంబగు శిఖరంబున నక్షమనోహారంబైవైకుం
ఠాఖ్యంబగు హరిపురంబు సెలంగు నుత్తర పూర్వశిఖరంబున కనకమణి
గోపురాట్టాలక విచిత్రితంబగు నజోవతిపట్టణంబు పరమాత్మునందైన శం
కరున కధిష్ఠానంబైయుండు నీయద్రింజుట్టున యష్టశిఖరంబుల దిక్పాలక పు
రంబు లొప్పుచుండు. ౨౧౭

సీ. కనకాద్రిపూర్వభాగమున మందరగిరిసాహస్రయోజనోన్నాయమగుచు ।
బొల్చుకదంబంబు బోలెనందూర్జెలంగు నరుణసరో వరమునుపమముగ ।
గనుపట్టుచైత్రాఖ్యవనము మందర నగంబునకు దగ్భాగమునను ।
వెలయు మాల్యవంతము హేమమహీధరమునకు దగ్భాగంబు బారధిగలసియుండు

గీ. దక్షిణంబునస్వర్ణదీప్తమై గంధమాదన నగంబలరునందు మానుగివ్వి ।
సహస్రయోజనపరిమాణమగుచు దనరుచుండుజంబూవృక్షపోన్నతముగ.

వ. ఈద్వీపంబు జంబూవృక్షసహితంబగుటం జేసి జంబూద్వీపంబు నాప్రసిద్ధి
గాంచె మరియు సురాద్రికి దక్షిణదిగ్భాగంబున మానసాఖ్యసరో
వరంబు మహావనాహ్వయంబగు నుద్యానంబు చెలువొందు కనకాద్రికి
యామ్యభాగంబునందు నిషధమహీధరంబు రత్నదీప్తమయంబై దీపించు
నిషధమునకు యామ్యభాగంబున సువర్ణప్రభాయుతంబై హేమకూటాఖ్య
నగంబు రాజిలు నీహేమకూటంబునకు యామ్యంబున హిమాచలంబు వెల
నిట్లు నిషధహేమకూటహిమాచలంబులీమూడును పూర్వసముద్రంబు
నంటియుండు మఱియు హిమాచలంబున పశ్చిమభాగంబున విపులాఖ్యంబగు
పర్వతంబు సెలంగు నందు సహస్రయోజనోన్నతంబగు నశ్వత్థంబు దనరువెం

డియు హాటకాద్రికి ప్రత్యగ్భాగంబున అసితోదరంబున సరోవరంబును మహాసరోజంబును నుద్యానంబురంజిల్లు మఱియు భర్త్రాద్రికి ప్రత్యగ్భాగంబున తప్తకాంచనసంకాశంబై వేరొండు గంధమాదనపర్వతంబు దనరుచుండు నీయద్రిసముద్రంబునం గలసియుండు. ౨౧౯

సీ. భర్త్రాద్రికుత్తర భాగంబునందొప్పు ఫుల్లదాడిమవృక్ష భూరిదీప్తి ।
గలిగిశుభాశుభాఖ్యంబగు సాహస్రయోజనోచ్ఛ్రాయమగుచు ।
న్యగ్రోధసులకునీయద్రి స్వర్ణాద్రి కుత్తరమున నొకదివ్య సరసియుండు ।
కృత్యాహ్వయంబుండునికనొండునుద్యానమచట శుభాశుభాఖ్యాచలమున ।

గీ. కుత్తరంబుననీలాద్రియుండు దాని కుత్తరంబున శ్వేతాద్రి యొనరు దాని కు
త్తరంబున శృంగాద్రియున్నతముగ । చెలువుమీఱను శశిదీప్తి చెన్నుసంగ.

వ. ఇమ్మాడుపర్వతంబులు పశ్చిమాబ్ధిం గలసియుండు నివ్విధంబున పర్వతంబులతోడ సమావృతంబై మేరువుభాసిల్లు మేరుమధ్యంబున నుత్తరమార్గప్రదంబైన సూక్ష్మరంధ్రంబుగలదు మందరాచలంబు మొదలయిన నాలుగు పర్వతంబులా మేరువునకు నర్ధమానంబని తెలియబడు మాల్యవంతంబు స్థూలతరంబై దశసహస్రయోజన ప్రమాణంబై యుండు మఱియునక్కనకాచలంబు దక్షిణంబున నిషధాసులు మూడును ద్విసహస్రయోజన పరిమితంబులునగు పశ్చిమంబున గంధమాదనంబు దశసహస్రయోజనంబులు గలిగియుండు మేరువునకు నుత్తరంబున నీలాచలంబు మొదలయినయవి ద్విసహస్రయోజన పరివృతంబులై మితంబులునగు శృంగారల జలధిమధ్యంబునంగల దేశంబుకురు వర్షంబనంబడు శృంగశ్వేతాద్రిమధ్యంబు హిరణ్మయవర్షంబునగు శ్వేతాద్రి నీలాద్రి మధ్యంబు రమ్యక వర్షంబనందగు మాల్యవం జలధి మధ్యంబున భద్రాశ్వవర్షంబునగు హిమాచల సముద్రమధ్యంబు భారతవర్షంబనందగు హిమాచల హేమకూటమధ్యంబున కింపురుషాఖ్యవర్షంబు హేమకూటనిషధ మధ్యంబున హరివర్షంబనంబడు ప్రత్యగ్భాగంబున గంధమాదన వార్ధిమధ్యంబున కేతుమాల్యాఖ్యవర్షంబనం బడుమేరువుచుట్టు సముద్రమధ్యంబిలావృతవర్షంబును మఱియుతత్రత్య జనాయుష్ప్రాదికంబు విహింపెద వినుండు. ౧౨౧

కురువర్షస్థితులను జా । పరిణీయులుకనీలతనులు పరివృతశోకుల్ ।

సురభూజఫలాహారులు । నరయుత్రయోదశసహస్రి హాయనుజీవుల్. ౧౨౨

వ. వారుశుద్ధస్ఫటిక సంకాశులై యట్లన యాయువ్వుగలిగి సుఖంబున వశింతు రెంతయు. ౧౨౩

క. హైరణ్యకవర్షస్థితు । లారయ కలహరని భుజువ్యగ్రోధఫలా ।
హారులుసువర్చస్కులు । వారలుద్వాదశ సహస్రివర్షాయుష్కుల్.

క. అలరమ్యకవర్షంబున । గలజనులతి రమ్యచంద్రకాంతిసదృశవ ।
ర్ణులు సేవింతురు కే । వలమును పదకొండువేల వర్షంబులోగిన్. ౧౨౫

క. సుకుమారాంగులు భద్రా । శ్వక వర్షస్థితులురత్నసన్నిభవర్ణుల్ ।
ప్రకటస్థితి మనుదురు పాయకను త్రియోదశ సహస్రిహాయనములిలన్.

క. భారతవర్షంబునగల । వారియుగాను గతబోధ వివిధా ।
హారులువాయుర్నియమం । బారయగాలేదువారి కవనిస్థలిలోన్. ౧౨౭

సీ. జనులుకింపురుషవర్షస్థులు స్వాదుపలాశరుల్ తప్తహేమాభతనులు ।
దశసహస్రాబ్దముల్ దనరజీవింతురు మరిహరివర్షస్థ మనుజగణము ।
వివిధఫలాశనుల్ విధికాంతివర్ణులు వెలయునాయువు పదివేలయేడ్లు ।
తాదృశాయుష్కులు తగఫలాహారులు వరకేతుమాల్యాఖ్యవర్షజనులు ।

గీ. గళితశోకులుస్ఫటిక సంకాశకులు । ద్వాదశసహస్రి సంఖ్యాకవత్సరములు
మనుదురిక్షుర సాహారహితులగుచు । నిలయిలావృతవర్షంబునందుజనులు.

వ. ఈయష్టవర్షంబుల జనులు జరావ్యాధి రహితులగుదురు భారత వర్షంబునందలి జనులు జరావ్యాధి సమన్వితులై శుభాశుభకర్మంబులు సేయుచుందు రిబ్భారతవర్షంబు కర్మభూమియనంబడు దీనికితరంబు ఫలభూమి యనందగు హిమాచల హేమకూటమధ్యంబున కైలాసపర్వతంబున నానారత్న విచిత్రంబులగు రజతశృంగంబుల విరాజిల్లునందు గౌరీసమేతుండై మహాదేవుండు విబుధమునిగణసంస్తూయమానుండగుచు పరమానంద నిర్భరుండై యుండు నచ్యుతప్రముఖ నిఖిలప్రాణి సంహారసమయంబున సర్వత వర్ణేణ్యంబు శివునియనుజ్ఞ బ్రహ్మాండంబు భేదించి శీఘ్రంబ వృద్ధి పొందు నెంతయు. ౧౨౯

గీ. అనినసూతు జూచిమాశౌనకాదులు । బలికిరెలమి సూతభవ్యఫణితి యొసగ
దెలుపుమాకునీద్వీపమున నెవ్వా । డధిపుడమ్మహాత్ము నాదరమున. ౧౩౦

వ. అనిన మునులవచనంబులు విని సూతుండిట్లనియె. ౧౩౧

సీ. వనజగర్భసుతుండు స్వాయంభువాఖ్యుండు గనియెప్రియవ్రతాఖ్యుని
తనూజు కమనీయసత్యలక్షణ యుతుండాతడు ప్రోచె సప్తద్వీపభూతలంబు
నతనికినాత్మజులావిర్భవించిరి తొమ్మండ్రు నవితొమ్మిదిగను మరియు।
ద్వీపముల్విభజించి వేర్వేరనొసగె నాధన్యుండుతత్సుజ్ఞదనరె।

గీ. వర్షములిళావికరుహిరణ్యకులురమ్యకనగపరగభద్రాశ్వభరతకింపురుషులనగ
హరియు కేతుమాలునీలుండనగవె యు। తత్కుమారులపేరులుధరణియందు

వ. ఇదిభరతుని యుదిగాపున భారతవర్షంబనం బడియె నాభరతునకెనమండ్రు
సుతులు నొక్కకన్యయు నుద్భవించిరి వారలకు భరతుండు భారతవర్షంబు
తొమ్మిదిగా భాగించి యథాన్యాయంబుగా నొసంగె నతని సుతుల దేశం
బులు మ్లేచ్ఛదేశంబులయ్యె తత్కుమారికా దేశంబుకుమారి ఖండస జ్ఞకం
బై సహస్రయోజనా యామంబువిలసిల్లె నిందుకర్మములు వశింతురు భాగీ
రథి యమున గౌతమి సరస్వతులను కౌశికి కావేరి నర్మదులును పంపానది
యును పంపయు తుంగభద్రయు కుశయు క్షీరనదియు పాంచాలియుశూ
లియు శిఖియు పాపవినాశినియు ధృతపాపియు శంవాహినియు భారద్వాజి
యు శార్వరియు చంద్రభాగాసరయు కృష్ణవేణిపింగళ సువర్ణముఖరితామ్ర
వర్ణులును కుండలిని పినాకినిని వేగవతి స్కందనదులు మొదలైన పుణ్యన
దులయందు బ్రవహించును మరియు మహేంద్రంబు మలయాచలంబు నూ
ర్యవంతంబు పాల్యాత్రంబు శక్తియు వింధ్యాచలంబు సంహ్యంబునని యెడు
సప్తగిరులును వెలంగు యిచ్చట కాశికాత్యాది సప్తస్థలంబులష్టోత్తర స
హస్రశివస్థానంబులును వైదికద్విజవాసంబులగు ననేకాగ్రహారంబులుగలి
గి జంబూద్వీపంబు లక్షయోజన పరిమితంబై యుండు దీనిఁజుట్టులవణసాగ
రంబు లక్షయోజన ప్రమాణంబై యుండు దీనినావరించి శాకద్వీపంబుద్వి
లక్షయోజనాయామంబై యనేకైశ్వర్య సమేతంబులగుచు నొప్పు నందు
ప్రియవ్రతాత్మజుండు గోమేధికాఖ్యుండు సుతులనేడ్వురంగని ద్వీపంబు వే
డు భాగంబులు జేసి వారలకొసంగె సోమకసుతున చంద్రదుందుభి వహ్రిజిన
నారదీయ గోమేధికాఖ్యంబులును సప్తశైలంబులును శివయు విపాపయు
నమృతయు సుకృతయు ననుదత్తకయు శుద్ధకర్మాహ్వయు సర్వకామప్రద
యు నను సప్తనదులుం నందు బ్రవహించు నంతయు. ౧౩౩

గీ. దీనినావరించి మానుగక్షీరాబ్ధి రాజిలును। ద్విలక్షయోజనములుక్షీరజలధి
చుట్టునెలగుకుశద్వీపమొనర ద్వితీయలక్ష యోజనములు. ౧౩౪

వ. ఇందు ప్రియవ్రతాత్మజుండు వపుష్మంతుండనువాడు తనయుల నేడ్వురంగని
ద్వీపంబు సప్తభాగంబు లొనర్చి యథాన్వయంబుగా కుమారుల కొసంగె
యున్నతంబును క్రతుమతంబును కుమారాఖ్యంబును మేఘంబును కంట
కంబు సుమహిమంబును ద్రోణకంబునని యెడు సప్తశైలంబులు నజ్ఞాయు
హావ్యయు మతియు ధూమ్రయు నేత్రియు పాపవిమోచనియు వృత్తియు న
నుసప్తనదులిక్కు కుశద్వీపంబునందనదు దీనినావరించి దధిసముద్రంబులు చ
తుర్థశలక్షయోజనంబులుండు దీనిఁజుట్టు యష్టలక్షయోజన ప్రమాణంబై
క్రౌంచదీవంబలరు నందప్రియ వ్రతాత్మజుండై జ్యోతిష్మంతుండను వాడు
కుమారులనేడ్వురంగని ద్వీపంబు సప్తభాగంబులు జేసివారలకిచ్చె కుశేశయం
బు హరియు పుష్పావర్తంబు విద్రుమంబు హేమాద్రియుధృతిమతంబు మం
దరంబు వనియెడు సప్తశైలంబులును శివయు నిర్ధూత పాపయు హిమయు
పూర్ణయు పునీకత యఖిల పాపియుస్తంభయునను సప్తనదులు నందుగల
వుక్రౌంచంబు నావరించి వృతాబ్ధియష్టలక్షయోజన ప్రమాణంబైయుండు
దీనిచుట్టుషోడశ లక్షయోజన ప్రమాణంబైన శాల్మలిద్వీపంబు భాసిల్లు
నందు ప్రియవ్రతసుతుండుద్యుతియనువాడు తనూజుల నేడ్వురంగని ద్వీపం
బు యేడుభాగంబులుగావించి వారలకొసంగె నచ్చట తిమిరంబు వామనం
బును విరుద్ధకంబును సమ్యక్త్వంబును దుందుభియు పుండరీకంబు ననియెడు
సప్తగిరులును కుముదయు కబరియు ధాత్రియు భామయు పౌండరీకయు
మనోహాపమయు సంధ్యాహ్వాయునను సప్తనదులుగల నందు దీని నవారిం
షోడశ లక్షయోజన పరిమితంబై యిక్షుసముద్రంబు జూపట్టు దీనిఁజుట్టు
ద్వావింశ్వలక్షయోజన ప్రమాణంబై గోమేధికద్వీపంబు దనరునందు ప్రి
యవ్రతసుతుండుహవ్యుండనువాడు సుతులనేడ్వురుంగని యంతద్వీపం బేడు
విధంబులుగా విభజించి యాత్మజులకిచ్చె నందుసింహకంబు క్రౌంచకంబు
ను ఫలకంబును తోయబడంబును చలంబును నాంబికేయంబును రమ్యాగం
బుననియెడు సప్తాచలంబులు సురయు యథేనకయు పుణ్యాకవర్ధియు సుసు
చారికయు కౌమారవ్రతయు ముని తుష్టుర సయుయునను సప్తలంగల గోమేధి

కద్వీపంబు మధుసముద్రంబు ద్వాత్రింశ లక్షయోజనంబై విలసిల్లు దీనిం జుట్టు పుష్కర ద్వీపంబు చతుస్షష్టి యోజనపరిమాణంబై విరాజిల్లు నిందు ప్రియవ్రతాత్మజుండు త్యవనుండనువాడు మహాబలులగు తనయుల నిర్వురంగని వారలకంతద్వీపంబు ద్వివిధంబుగా విభజించి యొసంగె నచ్చట వృషభంబు మహేదంబు వరుణంబు నీలాద్రియు వరాహంబు నిద్రంబు మాహియునను సప్తపర్వతంబులును కుటిలయు శివయును ధరణియును మునయు సింహికయు కుమానయయనను సప్తనదులంగల దియంతద్వీపంబు వేరొండు పర్వతంబు పంచలక్షయోజన పరిమాణంబైయుండు దానియందు నింద్రాదిదిక్పాలకులు వశింతురు దీనిజుట్టు సాధూదకార్ణవంబు చతుస్షష్టి యోజన మానంబై వెలయు ప్రతిద్వీపంబున సప్తాద్రులు ప్రాకారంబులం బోలె సముద్రంబులావరించి యుండు మేరువుంజుట్టు వార్ధి సహితంబుగా ద్వీపంబులు నేతత్ప్రమాణంబంతయు ముప్పూటమూడులక్షలై నిశ్చయింపంబడియె నవ్వలశతకోటి యోజన ప్రమాణంబు స్వర్ణభూమి యొందనరు నావరించి చక్రవాళాచలంబు దశసహస్రయోజన సమృద్ధిందనరు దానిం జుట్టు సప్తవింశోత్తర శతలక్షయోజన పరిమితంబై మేఖలాకారంబగుచు మహాసముద్రంబు నెలంగుచుండు దానికవ్వల ముప్పదేనుకోట్ల పందొమ్మిదిలక్షల నలుబదివేల యోజనంబులు తమోలోకంబుండు నవ్వల పూర్వోక్తంబును బ్రహ్మాండభిత్తి కోటియోజన పరిమితంబైయుండు మేరువునకు దక్షిణపార్శ్వంబు పంచాశత్కోటి విస్తారంబునగు నితరపార్శ్వంబు లివ్విధంబున నపరిమాణంబు జూపట్టి మేరువునకు దగ్భాగంబున వేరొండు మహాకైలాసంబు బ్రహ్మాండభిత్తి నికటంబు నందనవు నిందుశంభుండు సకలగణస్తూయమాన పదాంబుజుండై మహాదేవిక్రోడం పరమానంద భరితుండై తేజరిల్లునందం బహిర్భాగంబున లక్షసంఖ్యాకులగు రుద్రులు వశింతురు.

గీ. ఎద్దిలక్షణమగునేది ప్రమాణంబు । వలయుచుండునీయ జాండమునకు ।
నదియులక్షణమగునదియు ప్రమాణంబుసకల కమలజాండ సంఘములకు.

వ. అని సూతుండుచెప్పిన శౌనకాది మహామునులు సంతోషభరితాంతరంగులై రంతయు. ౧౩౭

శా. విధ్వస్తీకృత యాగయాగమ శిఖావిభ్రాజినైజాంఘ్రిసే ।
వాధ్వస్తోరుభవాగవాగధిప పద్మాక్షీశ నానామరు ।
స్వాధ్యాయాధిత భోగభోగధర రాయుద్వేషి శైలాత్మజా ।
వద్విష్టార్థసురాగరాగ రహితస్వాంతాబ్జ భక్తావనా. ౧౩౮

క. కనకగ్రావశరాసన । కనకాంశుక బాణరత్న కనకాభరణా ।
ఘనసారవసనత శిఖ । ఘనసారపయోధి శరణ కరుణాశరధీ. ౧౩౯

వసంతతిలకం॥ సారంగచర్మ ధర సన్ముని బృంద చేత సారంగ వారి పరిచా శశాంకభూషా ।
సారంగహస్త గిరిజాహృదయాంబుజాస। సారంగశీర్ష తటసంగనదీతరంగా.

గద్య॥ ఇది శ్రీమత్సకల సుకవి జనానుగ్రహ పాత్ర కౌస్య పసగోత్ర
కోడూరి మెల్లనార్య పౌత్ర శంకరామాత్య లక్ష్మాంబికా తనయ
వినయ విధేయ బాలసరస్వతీ నామాంక వేంకటాచలకవిప్రణీ
తంబైన శ్రీస్కాందంబను మహాపురాణంబునం శంకర
సహితను శివరహస్యఖండంబు నందు దక్షకాండం
బును సర్వంబును చతుర్థాశ్వాసము.
సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ
శివార్పణమస్తు ఓం ఓం ఓం

శ్రీ శుకశ్యామలాంబా రామలింగేశ్వరగ్రంథమాలా ద్వితీయప్రసూనము.

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

(ద్వితీయసంపుటము)

బాలసరస్వతీ

[illegible]

పరిశోధితము.

3 వీరమాహేంద్రకాండము.

4 యుద్ధకాండము.

5 దేవకాండము.

నిగమాగమవిశారద

ముదిగొండ వీరభద్రశాస్త్రులచే

ప్రకటితము.

నందిగామ - కృష్ణాజిల్లా.

PRINTED BY
K. KODANDA RAMAIAH GARU,
AT ANDHRA GRANDHALAYA PRESS, BEZWADA.

రెటు] 1921

ప్రథమసంపుటము

కథాసంగ్రహము.

1. సంభవకాండము.

పార్వతి పతి పుత్రి యగు దక్షునింటఁ బరాభవము నంది భస్మీభూతయై నను సారము శరీరము వదలి హిమవత్పర్వతమున జన్మింప హిమవంతుఁ డామెను జూచి-

సీ॥ పాలితబ్రహ్మాండ♦పల్లవ మృదుపాణి, శర్వాణి శుకవాణి ♦ శరణుశరణు
భక్తకల్పకవల్లి ♦ ప్రకటభాగ్యముతల్లి, జగములేలెడుతల్లి ♦ శరణుశరణు
మధురోష్ఠబింబ ♦ మహిసన్నిభనితంబ, సరసవాక్యకదంబ ♦ శరణుశరణు
చంపకసుమనాస ♦ చారుతరోల్లాస, సలలితదరహాస ♦ శరణుశరణు
వనజభవముఖ్యసురబృంద♦వంద్యమాన, చరణపంకరుహద్వంద్వ ♦ శరణుశరణు
ఆదిశక్తి పరంజ్యోతి ♦ యఖిలజనని, శంభురాణి మహేశ్వరి ♦ శరణుశరణు.

— ప్రథమాశ్వాసము.

అని యిట్లనేకవిధములఁ బ్రార్థించి యామెను తనగృహమునఁ బూజింపుచుండె. ఆమె పరమేశ్వరుని వివాహమాడ ఘోరతప మాచరించుచుండె.

పరమేశ్వరుఁడు కైలాసమున దక్షిణామూర్తిరూపమున సనకాది మహర్షులకు యోగరహస్యముల నుపదేశించుచు వైరాగ్యమున నుండ బ్రహ్మాండభాండముల శూరపద్మ సింహవక్త్ర తారకాది దనుజులు వశపరచుకొని దేవతల నెల్లర బాధింప వారలు బాధల కోర్వక బ్రహ్మనుగూడి శ్రీమహావిష్ణువుపాలికిఁ జని-

మ॥ సకలాజాండపిచండిలాయ దివిష♦త్సంస్తుత్యపాదాంబుజా
య కరాభ్యంచితశంఖచక్రియుగళ♦వ్యాప్తాయ వేద్యాయ మో
[illegible] ♦ కల్యాణదా [illegible]
[illegible] సమాగమాయ ♦ [illegible].

— ద్వితీయాశ్వాసము.

నిష్ఠముల మొఱఁబెట్టుకొన, సంతసించి శ్రీమహావిష్ణువు యోగనిష్ఠుఁడగు శంకరుని గాముకునిగఁ జేయ కాముని ప్రేరేపించి యతనిఁ బంప యోగభంగమునుఁ జేయు మన్మథుని యాశంకరుఁడు ఫాలనేత్రానలంబున దగ్ధంబుఁ జేసి తనకొఱకై తపమాచరించు పార్వతిని మాయావేషములఁ బరీక్షించి వివాహమాడి కేళీవిలాసముల నుండ దేవతలు రాక్షసుల జయింప నొకమహానుభావుని సృజింపవేడిన శ్రీకుమారస్వామిని సృజించి వీరలకు సహాయముగ నంప నామహానుభావుఁడు చేసి తారకాసురుని, క్రౌంచాసురుని జయించి పుణ్యక్షేత్రముల సేవించి శంకరు ననేకస్థలముల లింగరూపమునఁ బ్రతిష్ఠించి ప్రార్థింప శంకరుఁడు ప్రత్యక్షమై పాశుపతా[illegible]

స్త్రములనొసంగి శూరపద్మాదిరక్కసుల నుక్కడంచ నాజ్ఞనొసంగిన బయలుదేరి యొకచో రత్నసింహాసనమున విశ్రమించియుండె.

2. అసురకాండము.

బృహస్పతి దేవప్రేరితుండై కుమారస్వామి దరిఁజేరి—

“రాక్షసులు దేవతలచే నశించుచుండుటఁ గాంచి, రాక్షసగురువగు శుక్రుఁడు మాయయను రాక్షసస్త్రీని బిలిచి, రాక్షసుల క్షేమముకొఱకు కశ్యపునివలన సంతానము గనవలసినదిగ నాజ్ఞనొసంగ నామె.

సీ॥ కటిసీమ నవరించు ♦ కనకాంశుకచ్ఛాయ, లరుణాంఘ్రి రుచికి జో♦హారుసేయఁ
దపనీయమయవజ్ర♦తాటంకదీధితుల్, తళుకుఁ జెక్కులకుఁ గై♦దండ నొసఁగ
రమణీయకుచకుంభ♦రత్నహారద్యుతుల్, మేఖలాప్రభలతో ♦ మేలమాడ
ముక్కునఁ జేర్చిన ♦ ముత్యంపు ముంగర, దరహాసదీప్తికు ♦ తక్కళికఁ బెనుప
మేన నలదిన ఘనసార♦మిళితలలిత, గంధసారంబు మైత్రీవి♦బాంధవంబు
నెరప త్రిభువనమోహన♦నిరుపమాన, భవ్యశృంగారవిభవంబు ♦ భాసిలంగ.

—ప్రథమాశ్వాసము.

ఆకశ్యపుని యాశ్రమము సేరిన యావిరాగి సరాగియై యామోహనాంగి దరిఁజేరి యతిమోహంబున ననేకవిధంబులఁ బరితపింపుచు దాని తళ్కుబెళ్కులకు బేలయై,

చ॥ అలికులవేణి, చారువిక♦చాబ్జవిలోచన, కీరవాణి, కో
మలి, వెలలేనిమానికము, ♦ మారుస ప[illegible]దంతి, కామినీ
తిలకమ! ఏల దాచెదవు? ♦ తియ్యని వాతెఱతేనె లీయవే
కులుకు[illegible]గుబ్బలను ♦ గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చవే నను.

—ద్వితీయాశ్వాసము.

అని ప్రార్థించు నా [illegible] జన్మించిన [illegible] సహస్రశిరస్కుఁడగు శూరపద్ముఁడు, సింహవక్త్రుఁడు, తారకుఁడు, అజవక్త్రాది ద్విలక్షవాహినీసంఖ్యాకులైన రాక్షససమూహంబులు జన్మించినఁ జూచి కశ్యపుఁడు పశ్చాత్తాపతప్తుండై తపమున కేగినంత శూరాదిరాక్షసులు ఘోరమైన తపమాచరించి పరమేశ్వరుని కృపకుఁ బాత్రులై లోకములహింసించుచు దేవతాస్త్రీల చెఱలఁబెట్టుచు నింద్రాది దేవతల బందీగృహములయందుంచుచు బాధలిడిరి.” అని యిట్లు రాక్షసులవృత్తాంతము చెప్పెను.

ద్వితీయసంపుటమునందలి కథాసంగ్రహము యీదిగువవిషయసూచికయే తెలియజేయఁగలదు.

విషయసూచిక.

వీరమహేంద్రకాండము—ఏకాదశాశ్వాసము.

విషయము.		పుట.
కుమారస్వామి వీరబాహుని శూరపద్మువృత్తి నరయుట కంపుట		1
వీరబాహుఁడు సూక్ష్మరూపంబున శూరునిపురంబుఁ జొచ్చుట		4
వీరబాహుఁడు బందితు లగు జయంతాదులకు ధైర్యముఁ జెప్పుట		7
వీరబాహుఁడు కుమారస్వామియాజ్ఞ శూరునకుఁ దెల్పుట	...	9
వీరబాహుఁడు వజ్రబాహ్వాది రక్కసుల నుక్కడంచుట	...	11
వీరబాహుండు శూరునివృత్తాంతము కుమారస్వామికిఁ జెప్పుట		14
శూరుఁ డాప్తులతోఁ గుమారస్వామిని జయించువిధ మాలోచించుట		16
సింహవక్త్రుఁ డన్నయగు శూరపద్మునకు నీతి గరపుట	...	19
కుమారస్వామి శూరుని జయింప జైత్రయాత్రకు వెడలుట	...	20
శూరుఁడు భానుకోపు నని కనుపుట	...	23

యుద్ధకాండము—ప్రథమాశ్వాసము.

భానుకోపుఁడు యుద్ధసన్నద్ధుఁ డగుట	...	25
వీరబాహుఁడు యుద్ధమునకు వెడలుట	...	27
అసురసైన్య భూతసైన్యముల యుద్ధము	...	28
సింహాస్య చండుల యుద్ధము	...	28
మధ్వజముఖుల యుద్ధము	...	30
భానుకోపుని ప్రథమయుద్ధము	...	32
భానుకోపుని వీరబాహుఁ డెదిరించి పోరుట	...	37
భానుకోపుని పలాయనము	...	42
శుక్రుని నేర్పున నతిశూరు హాలమునఁ దెప్పుట	...	45
అసురేంద్రుఁడు కనకాదుల కదనంబునఁ గనుతేర్చుట	...	48
వీరబాహుం డసుమంత్రి సంహరించుట	...	50

యుద్ధకాండము—ద్వితీయాశ్వాసము.

శూరపద్మాసురుఁడు భూతవీరులఁ బొడిసేయుట	...	52
వీరబాహుండు శూరపద్మాసురు నెదిరించుట	...	55
షడానన శూరపద్మాసురుల యుద్ధము	...	57
కుమారస్వామి విడిచిన శూరుఁడు పలాయితుఁ డగుట	...	60
భానుకోపుఁడు వీరబాహు నెదిరింప మాయను వేడుట	...	63
వీరబాహు భానుకోపుల ద్వితీయయుద్ధము	...	64

విషయము. — పుట.

భానుకోపుఁడు వీరబాహ్వాదుల మోసముచే సముద్రమునఁ ద్రోయుట 68
కుమారుండు వీరబాహ్వాదుల సముద్రమునుండి లేవదీయుట ... 69
వీరబాహ్వాదులు శూరపద్మని పురంబు ధ్వంసముఁ జేయుట ... 70
హిరణ్యుఁడు తండ్రి యగు శూరునకు హితంబు సెప్పుట ... 71
హితము వినని జనకునకు హిరణ్యుండు యుద్ధమున కేగుట ... 73
హిరణ్యుఁడు వీరబాహున కోడి సముద్రమున డాగికొనుట ... 76
సేన పరాజయమున కోర్వక అగ్నిముఖుఁడు వీరుల నెదుర్కొనుట 78
అగ్నిముఖ వీరబాహుల యుద్ధము 79
వీరబాహుఁ డగ్నిముఖుని సంహరించుట 81
వీరబాహుఁడు కైలాసమునుండి వచ్చిన తమ్ములఁ జూచి సంతసించుట 83

యుద్ధకాండము — తృతీయాశ్వాసము.

ధర్మకోపుఁడు వీరబాహుని బాధించుట 84
శూరపద్మని త్రిసహస్రకుమారుల యుద్ధము 85
విజయుఁడు త్రిసహస్రకుమారుల జయించుట 87
ధర్మకోపుఁడు వీరబాహు నెదిరించి మడియుట 89
భానుకోపుఁడు నీతివినని తండ్రియాజ్ఞ నని కరుగుట ... 91
భానుకోప వీరబాహుల తృతీయయుద్ధము 93
వీరబాహుఁడు భానుకోపుని యాకసంబున చిత్రవధసేయుట ... 96
శూరపద్మాదులు భానుకోపుని మరణము విని విలపించుట ... 98
సింహవక్త్రుఁడు శూరునకు హితంబు సెప్పి యని కరుగుట ... 99
సింహముఖాసురుఁడు సింహాలతో యుద్ధముసేసి మడియుట ... 102
సింహముఖుండు భూతసేనల చిత్రగతుల వధించుట ... 103
వీరబాహుఁడు సింహవక్త్రు తెక్కుఁగొనక ధనుర్యుద్ధముసేయుట 106
సింహవక్త్రుఁడు వీరబాహ్వాదుల యుదయాద్రిని బడఁద్రోయుట 109
ఎదిరించిన కుమారసేనల సింహవక్త్రుఁడు మ్రింగుట ... 110

యుద్ధకాండము—చతుర్థాశ్వాసము.

సింహవక్త్రుఁడు మ్రింగినసేనల కుమారస్వామి వెలికిఁదీయుట 114
కుమారుఁడు సింహవక్త్రు బాహువుల శిరములఁ ద్రుంచుట 117
కుమారస్వామి సింహవక్త్రు హతంబుసేయుట ... 119
శూరపద్ముఁడు కుమారస్వామిని జయింప నని కరుగుట ... 121
కుమారస్వామి విజృంభించి దనుజాల దునుమాడుట ... 125
కుమారస్వామి ఫాలనేత్రంబుచే రాక్షసకోవంబుల దహింపఁజేయుట 128

విషయము.		పుట.
కుమారస్వామి శూరపద్మాసురుల యుద్ధము	...	129
శూరుఁడు కుమారస్వామితో మాయాయుద్ధ మొనరించుట	...	131
కుమారస్వామి శూరుని మాయను హరించుట	...	133
శూరపద్ముఁడు చచ్చిన రాక్షసుల నందఱఁ బ్రదికించుకొనుట		135
కుమారస్వామి శూరపద్ములు గగనమున యుద్ధముసేయుట		137
కుమారస్వామివిశ్వరూపసందర్శనము	...	139
కుమారస్వామి శూరపద్ముని శక్తిచే రెండుతునియలుగఁ జేయుట		142
శూరపద్ముండు కుమారస్వామికి వాహనకేతనములై సేవించుట		142

దేవకాండము—ప్రథమాశ్వాసము.

కుమారస్వామి బందీలగు జయంతాదుల విడుదలసేయుట		145
ఇంద్రుఁడు కుమారస్వామికిఁ గుమార్తె నిచ్చి పెండ్లిసేయ యత్నించుట		148
కుమారస్వామి యింద్రనిలయమునఁ బరిలివెలుఁగుట		150
ఇంద్రుఁడు కుమారస్వామికిఁ గన్యాదానముసేయుట	...	153
కుమారస్వామి దేవసేనతోఁ గేళీగృహమున సుఖించుట	...	154
దేవతల కష్టములకుఁ గారణము సురగురుఁడు చెప్పుట	...	157
లవలీకన్య పుట్టి నిషాదునింటఁ బెరుగుట	...	159
కుమారస్వామి లవలీకన్యను వివాహమాడ యత్నించుట		161
కుమారుఁడు వృద్ధభూసురుఁడై లవలిని మోసగించుట		162

దేవకాండము—ద్వితీయాశ్వాసము.

కుమారుఁడు నిజరూపమున లవలితో సుఖించుట	...	165
కుమారుఁడు రాకుమారరూపమున లవలిం గలియుట	...	168
కుమారస్వామి లవలీదేవితోఁ గేళీకారామంబుల సుఖించుట		171
భిల్లుఁడు లవలిని కుమారున కిచ్చి వివాహముసేయుట	...	173
భిల్లుఁడు లవలిని కుమారునివెంట నత్తవారింటికంపుట	...	175
కుమారస్వామి లవలీదేవసేనలు విష్ణుపుత్రికలగుటఁ దెల్పుట		176
కుమారచరిత్రముల సూతుఁడు శౌనకాదులకుఁ జెప్పుట	...	179
శ్రీమహావిష్ణ్వింద్రాదిదేవతలు శివపూజ లొనర్చిన విధము		181
ముచికుందుఁడను రాజు శివలింగప్రతిష్ఠ యొనర్చిన విధము		184

తృతీయ సంపుటమునందలి వృత్తాంతము.

ఈ శివరహస్యఖండము నాంధ్రీకరించిన బాలసరస్వతీ నామాంకిత కోదూరి వేంకటాచల మహాకవివరేణ్యులను గురించిన జీవితచరిత్రియు, నిందలి ఛందో రహస్యములును, ఇందలి చరిత్రిలఁబఠించుటవలన లోకమున కేమి యుపయోగమో యదియు విపులముగా వ్రాసియుండు పీఠిక యుండును. తరువాత దక్షకాండము -

ఇందలి కథాసంగ్రహము.

దక్షుఁడు శంకరునిగురించి తప మాచరించి అష్టైశ్వర్యములఁబొంది తన కుమార్తె నిచ్చి వివాహముచేయుటయు, శంకరునితో కలహించి యజ్ఞము ప్రారంభించుటయు, నంత వీరభద్రుఁడు జన్మించి యజ్ఞమును ధ్వంసముసేయుటయు, అటుపై సాంయన ప్రభిషేకము జరుగుటయు నున్నది.

చతుర్థ సంపుటము.

ఉపదేశకాండము.

ఇందు భస్మ రుద్రాక్ష దేవతార్చనాది సకలధర్మముల గురించి పూర్వము భక్తు లెట్లాచరించి యే యే ఫలములఁబొందిరో వారి వారిపుణ్యకథలు, ననేకవ్రతముల నిర్ణయములు కలిగియుండును.

ఈ శివరహస్యఖండమునందలి సంభవ, అసుర, వీరమహేంద్ర, యుద్ధ, దేవ, దక్ష, ఉపదేశ యను సప్తకాండములు బాలసరస్వతీ కోదూరి వేంకటాచల కవివరేణ్యులచేఁ జక్కని మృదుమధురశైలిని వ్రాయఁబడి తాళపత్రములయం దొకకొంత శీర్ణింపుచుండ నూరి మొత్తమొకేపర్యాయమచ్చు వేయించుటకు శక్తి చాలక నాలుగు సంపుటములుగా విభాగించి చేతనైనంతవరకచ్చొత్తించి పెద్దల సేవింపుచున్నాము. ఇట్టి గ్రంథమును పూర్తిచేయించగల భార మాంధ్రమహాశయుల యందే యుండి యున్నది. సంస్కృతము (మూలము)కూడా అచ్చువేయుయత్నింపు చుంటిమి. సోదర సోదరీమణు లెల్లరు నీగ్రంథమునం దభిమాన ముంచి సహాయము చేయ ప్రార్థింపుచున్నాఁడ.

—ప్రకాశకులు.

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

వీరమహేంద్ర కాండము.

పంచమాశ్వాసము.

మునివాగలుప్తాగ్రీవ
కామితసంధాననిపుణ ♦ కరుణాపాంగా!
కామమదభంగ! మస్తక
సీమాధృతగాంగభంగ ♦ శ్రీ శివలింగా! 1

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

క॥ ఆ సురగురుండు వల్కిన, యాసురవృత్తాంతమెల్ల ♦ నాలించి భవా
నీసూనుఁ డతనిఁ గని యనె, నాసీనుఁడ వగు మటంచు ♦ నాదరమొప్పన్. 3

వ॥ అంత బృందారకులం జూచి, 4

గీ॥ వినుఁడుహరిపురందరముఖ్య♦విబుధులార!, భ్రాతృసహితంబుగా శూర♦పద్మునతని
బంధుజనముల నందఱ ♦ భండనమునఁ, గూల్చి మీమనోరథముఁ జే♦కూర్తు నెలమి.

క॥ వానిబలాబలములు మఱి, వానిసమున్నతియు లోతు ♦ వైభవ మరయన్
మానితబలాఢ్యుఁ డెవఁడో, మానుగ నిపు డనుపుఁ డతని ♦ మర్మజ్ఞు వెసన్. 6

వ॥ అనిన సేనాపతివచనంబులు విని సకలదివిజులు జితారాతిసమూహుం డగు వీరబాహుం డని నిశ్చయించి తారకారియనుజ్ఞ వడసి యతనిం జేరి యిట్లనిరి. 7

గీ॥ అతులవిక్రమ! దేవకా♦ర్యార్థ మిపుడు, శూరపద్మునినగరంబుఁ ♦ జేరఁ బోయి
యరసి యచ్చట వానివృ♦త్తాంతమెల్ల, వేగ రానగు నీశౌర్య♦విభవమెసఁగ. 8

—* కుమారస్వామి వీరబాహుని శూరపద్మువృత్తి నరయుట కంపుట *—

వ॥ ఇట్లు సురగణంబులచేఁ బ్రార్థితుండై దేవసేనానిమ్రోల నిలిచిన, నతండు కూర్మి సోదరుం డగు నవ్వీరబాహుం జూచి, నీవు శూరపద్మునిపురంబునకు సత్వరంబు

గాఁ జని వానితోడ మద్వచనంబులుగా నిట్లనుము. 9

శా॥ ఓరీ! శూర! భవన్మదం బుడిగి నీ ♦ పుత్త్ర న్జయంతాదులన్
ధీరస్వాంతుల నప్పగించి పిదప ♦ న్నీ పట్టణం బేలు మీం
పార న్నీ కిది గానిచో మహదుబాహా♦విక్రమస్ఫూర్జితో
దారప్రౌఢిమ నిన్ను నీతనుజసో♦దర్యాదులం ద్రుంచెదన్. 10

వ॥ ఇది మదీయప్రతిజ్ఞ యని మహామూర్ఖుం డగు న ద్దానవున కెఱిఁగింపు పొ మ్మని యానతిచ్చిన మహాప్రసాదం బని నిజస్వామి యగు పార్వతేయునిపదంబుల కెరగి నిఖిలరిపుదుర్నిరీక్ష్యమాణశౌర్యానివార్యబాహుం డగు న వ్వీరబాహుండు,

క॥ చనియెన్ శూరపురంబున, కనుపమగతి నట్లు జనుచు ♦ నధ్వంబందున్
గని గంధమాదనంబును, ఘనతరధృతి నెక్కె శౌర్య♦కలన దలిర్పన్. 12

వ॥ అవ్వీరబాహుండు భీకరాకారంబు గనంబడ బ్రహ్మాండకటాహపర్యంతంబు దేహంబుఁ బెంచి నిఖిలపూర్వగీర్వాణసమాకీర్ణంబును, ననంతరత్నగోపురవిరాజమానంబును, ననేకమంటపప్రాకారమండితంబును, లంకాద్యష్టపురపరివేష్టితంబును నై మనోహరం బగు శూరపురంబుఁ జూచి, సముద్రంబు వీక్షించి, పర్వతంబులుఁ గనుంగొని, నానాదేశంబులు గాంచి, యే నిప్పురం బసురసహితంబుగఁ దిలలను దిలయంత్రంబునం బోలెఁ గరతలంబున నులిమెద; నట్లగు నేని సర్వగీర్వాణులు నిందు నానందింతు రని డెందంబునం దలంచి యట్టహాసంబులు సేసి చరణఘట్టనంబుల నప్పర్వతంబు గ్రుంగిఁ దన్గుహాంతర్వాసులయిన తారకభటులు గొందఱు విగతప్రాణులుగా మ్రగ్గ నగ్గిరివరంబునుండి యప్పుడు, 13

సీ॥ పర్వతసంఘము ♦ ల్బహుతూలములలీల, గగనభాగంబున ♦ కెగయఁ బొఱఁ,
బవనఘాతంబున ♦ బాడబేయానల,జ్వాలిక లత్యంత♦శాంతి నొందఁ,
గమలాప్తముఖనవ♦గ్రహములు మేఘము, ల్చీకాకు నగుచును ♦ చెదరి పడల,
సలిలసంచరమహా♦జంతుసంతతికిని, దోడ్తో భయంబు ప్రా♦దుర్భవింప,

గీ॥ స్వామిపాదారవిందముల్ ♦ సంస్మరించి, వీరబాహుఁడు నిజజగో♦ద్వృత్తిమెఱయ
నలర కుప్పించి లంఘింప ♦ నంబురాశి, క్రుంగినది లేచె మునుపటి♦ గుధర మపుడు.

వ॥ ఇట్లు రత్నాకరంబు లంఘించి రత్నాంగనాసూనుండు లంకాపురసమీపంబున కరుదేర నాసమయంబున వ్యాళీవక్త్రుని సేనాపతి యగు వీరసింహుండు వాహినీ పంచశతంబుల సైన్యంబులు గొలువ సత్వరంబుగాఁ బురంబు వెడలి యంబరగతుం డగు వీరబాహుం గని నీ వెవ్వఁడ వెందుఁ బోయెద వని పల్కిన నతం డిట్లనియె. 15

గీ॥ వీరబాహుఁడు నాపేరు ♦ శూరుకడకు, నేను జనియెద నడుగంగ ♦ నేల నీకు?
ననుచుఁ బోఁబూన దానవు ♦ లంపగములఁ, గురిసి రవ్వీరుపై నతి♦ఘోరముగను.

వ॥ అంత వీరబాహుండును గృపాణపాణియగుచు శతవాహినీసంఖ్యాకు లగు నయ్యసురభటుల నసమం బగు సమరంబునం బడవడంచెఁ; దక్కిన బలంబులు పలాయితంబు లయ్యెఁ; నప్పుడు వీరసింహుండు కులిశశూలంబులు వీరబాహుపైఁ బ్రయోగించిన, నతండు ఖడ్గంబున నా రెంటినిం దునిమి యసురమస్తకహస్తంబులు ఖండితంబులు గావించి, యంత నభంబున కెగసి, యనేకదానవులం గెడపి, లంకాపురంబుపై దుమికినఁ, దత్పతనవేగంబున నప్పురం బధఃపాతంబు నొందిన సకల దితిసుతులు విదళితహస్తులు, విఖండితచరణులై దెళ్ళిరి. కొందఱు సముద్రంబునం బడిన వారలఁ దిమితిమింగిలములు మ్రింగె. తదనంతరంబ, 17

క॥ అతివీరుఁడు వ్యాళీముఖ, సుతుఁ డది యేమొకొ యటంచు ♦ శూరత నగరం
బతిశీఘ్రము వెడలి భట, ప్రతతిని గవియించె వీర♦బాహుని మీఁదన్. 18

వ॥ అప్పు డాదైత్యభటులు మేఘపటలంబుఁబోలె శరవర్షంబులఁ గురిసిన వీరబాహుండు తచ్ఛిలీముఖంబు లన్నియుం దునుమాడి వారలనందఱఁ దూలించె నంత,

క॥ అతిభయదం బగు శక్తియు, నతివీరుఁడు బూని యేయ ♦ నాహవమందున్
ధృతిశాలి వీరబాహుండు, బ్రతిహతముం జేసె దాని ♦ బటుఖడ్గమునన్. 20

వ॥ మఱియు నద్దనుజవీరుండు బ్రచండకోపంబున నుద్దండం బగు గదాదండంబు వీరబాహుపైఁ బరపిన, నదియుఁ దద్వక్షస్స్థలంబుఁ దాకి భగ్నంబయ్యె; నంత నద్దానవుం డాభీలంబగు శూలంబుఁ గేలంగొని యతిరయంబున నేసిన, 21

ఆ॥ వీరబాహుఁ డదియు ♦ వేగఁ గేలనుగొని, దోర్బలంబుమెఱయ ♦ దుమురుఁ జేసె
నంత బ్రహ్మదత్త ♦ మగు మహాకరవాల, మసుర కేలఁబూని ♦ యనుపమముగ.

వ॥ తత్ప్రభావంబుఁ జేకొని నలుదెసలఁ జరింపుచు మండలాకారగతుల విహరింపుచుండె; వీరబాహుండు నవ్విధంబునఁ దారసిల్లె; నప్పు డయ్యిరువురు యుద్ధమల్లు లగుచు బహువిధంబులఁ బోరిరి. 23

గీ॥ అంత నవ్వీరబాహుఁ డ♦త్యంతశౌర్య, కలన శోభిల్లు నతివీరు♦కరము దునిమె
నిశితకౌక్షేయధారను ♦ విశిఖమునను, దైత్యశిరమును దెగటార్చె♦ దక్షణంబ.

వ॥ మఱియు నెల్ల లంకాపురవాసు లగు దానవుల ననేకుల ఖడ్గంబునం బరిమార్చి వీరబాహుం డట్టహాసం బొనర్చుచు సహస్రయోజనాయామం బగు పరిఘ నతిక్రమించి, యప్పురికోట యుత్తరద్వారంబుఁ జేరి యం దతిభయంకరులైన ఘోరాఘోరు లనెడు ద్వారపాలకులను, సహస్రవాహినీసంఘంబు లగు ద్విరదంబులను, నన్ని యరదంబులను, ద్విసహస్రవాహినీపరిమితంబు లగుహయంబులను, తావత్సంఖ్యాకంబు లగు సైన్యచయంబులం గని యున్మార్గంబునం

బోయినఁ గార్యహాని యగు నని తలంచి, ప్రాగ్ద్వారంబునకుం జని మహిపాత్త వీరభాను లనియెడు దౌవారికులను, నుత్తరద్వారంబున నున్న కరణి జతురంగబలంబును వీక్షించి, దక్షిణద్వారంబున కరిగి యచట సహస్రవదనంబులును, ద్విసహస్రకరంబులును, శుండాదండసహస్రంబులుం గలిగి సేనాసమేతుండై యున్న పురపాలకుం డగు గజవక్త్రునింగనియె నప్పుడు, 25

గీ॥ గజముఖుండును గనుగొని ♦ కదనవీరు, వీరబాహుని కట్లనె ♦ యోరి! నిన్ను
నెవ్వఁడంపించె నిచటికిఁ ♦ గ్రొవ్వమీఱ, రాఁగతం బేమియనుచు దు ♦ రాగ్రహమున.

వ॥ అభ్యున్నతం బగు నొక్కపర్వతంబుఁ బెకలించి యేమరియున్న యతనిపైఁ బ్రయోగించిన దాని నవ్వీరబాహుండు గరంబునఁ బట్టె పట్టినమాత్రంబున నమ్మహీధరంబు చూర్ణంబగుటయు, నద్దానవుండు మఱియుఁ గోపోద్దీపితుండై శుండాజాలంబున గిరిసహస్రంబును గొని పయిం బరపిన నవియు దదీయాంగసంఘట్టనంబునం బూర్వంబట్ల బొడిపొడియయ్యె నయ్యెడ. 27

క॥ కరిముఖుఁడు మఱియు గదఁగొని, యురుతరకోపమున వైవ ♦ నుజ్జ్వలలీలన్
వరబలుఁడు వీరబాహుఁడు, సురుచిరఖడ్గమున దానిఁ ♦ జూర్ణముఁ జేసెన్. 28

వ॥ మఱియు నద్దనుజుండు భూరుహంబులు శుండాదండసహస్రంబునం గొని త్రిప్పి వైచిన వాని నన్నింటిని వీరబాహుండు ఖడ్గంబున భగ్నంబు గావించె; నంత గజవక్త్రుఁడు వీడంబోక ముష్టియుద్ధంబు సేయ సన్నద్ధుండై జవంబున గరంబులెత్తి యెదిరించిన, 29

గీ॥ బాహుబలముప్పనవ్వీర ♦ బాహుఁ డతని, తుండములు వేయిచెండిదో ♦ ర్దండములను
రెండువేలను ద్రుంచె నుద్ ♦ దండపటిమ, మూలమంటఁగ నద్భుత ♦ లీల మెఱయ. 30

మ॥ మఱియున్ ఖండితబాహుతుండుఁడు నిలిం ♦ పద్వేషి యుద్వృత్తి నే
త్త్రైఱ నేతెంచినఁ గాంచి బాహుబల ము ♦ ద్దీపింప యుద్ధోర్విఁ గ్రి
మ్మఱ వీరాగ్రణి వీరబాహుఁ డురుశుం ♦ భత్ప్రౌఢి పాదాహతిన్
దొఱఁగన్ దన్నిన వాఁడుఁ గూలె ధరయం ♦ దు న్నిర్గతప్రాణుఁడై. 31

—* వీరబాహుండు సూక్ష్మరూపంబున శూరుపట్టణంబుఁ జొచ్చుట *—

వ॥ ఇవ్విధంబున గజవక్త్రు నిహతుం గావించి వీరబాహుండు కార్యవిలంబనం బయ్యె నని మనంబునం దలంచి సూక్ష్మరూపంబున నత్యున్నతం బగు పశ్చిమద్వారగోపురంబునకు సత్వరంబున లంఘించి యందు నివసింపుచు నత్యంతకాంతి నిస్తంద్రచంద్రోపలఫలకనిబద్ధసమిద్ధరాజవీథీవిరాజమానంబును, నజాండభిత్తిపరిస్పర్ధిబంధురవైజయంతికావిభ్రాజమానసౌధజాలంబును, పరిసరపరిశోభితవిమలజలకాసారభాసురంబును, ననవరతలసత్కిసలయకుసుమఫలభరితకలిత

లలితోద్యానవ్యాద్యంబును,విచిత్రమణిగణవిరచితనానామంటపప్రాకారగోపుర రమణీయంబును, బ్రతిసదనసకలాభీష్టదకామధేనుకల్పభూరుహమనోహరంబును నై రంభాస్తంభసంభాసమానగృహద్వారావళులును, నలికులముఖరితమత్తవేదండగండస్థలనిష్యందమానదానధారాప్రవాహంబులును, దానధారాప్రవాహంబుల నభ్యాగతభూసురబృందంబుల నానందింపఁజేయు మహావితరణశూరులును, మహావితరణశూరబృందంబు లగు రథవాజిసందోహంబులును, వాజిసందోహంబుల కలకలంబుల నభిరామంబు లగు నారామంబుల నెసఁగ మెసఁగ కుసుమలతాలవాలంబుల నిజకరాంబుజంబుల పరిభృతశాతకుంభకుంభికాంభోధారలు నించు బాదీకృతబృందారకసుందరీజనంబులును, సుందరీజన సురతంబులవలని నిజశ్రమంబు లపనయింప నింపలర సుధానిధిం గొని నారికేళఫలవిధంబున విదళించి తత్సుధారసంబులఁ గ్రోలుచు గ్రీడించు మహోన్నతప్రాసాదభాగభోగశీలభోగినీభోగులును, భోగుల నెనయు జడ లడర రాయంచ నడ లడంచు సుకుమారపల్లవజనంబులయుల్లంబులు రంజిల్ల మెలంగు వారపల్లవాధరులును, మఱియు దివిజసుందరబృందారకమునిబృందంబురతికేళిని ధర్షించు కుటిలదైత్యాంగనాజనంబులును గలిగి, యరవిందబాంధవు రథం బందుకొని క్రీడార్థంబుగా నధిరోహింపుచు నాదు బాలకజనంబులం జూపట్టి, ఫణిపూరణుండు రేణుజాలసమ్మార్జనంబుఁ గావింప, సోమసూర్యాగ్నులు స్వకర్మనిరతులై యనువర్తింప నమేయమహిమోజ్జ్వలంబై వెలయు న వ్వీరమహేంద్రపట్టణంబుఁ గాంచి యుదంచితకుతూహలంబున, 32

క॥ అరు దగు నిప్పురిభాగ్యం, బరయఁగఁజాలవు దృశాసహస్రంబు లొగిఁ
హరివిధిపురందరాదుల, పురములు విభవమున దీనిఁ ♦ బోలంగలవే ? 33

వ॥ అని యిట్లు గొనియాడుచు గోపురంబు డిగ్గి నగరంబుఁ బ్రవేశించి ప్రతివీధిని నానావిధవిచిత్రంబులు లోచనగోచరంబులుగాఁ జేయుచు క్రమంబునం జని యొక్కెడ, 34

గీ॥ దర్పమునఁగ హిరణ్యాది♦దనుజవరులు, దివిజగణములఁ గనుగొని ♦ దేవనాథుఁ
డెచట కరిగెఁ బులోమజ ♦ యెచటఁ డాగెఁ, జెప్పు డిప్పుడు నిజముగఁ ♦ జెప్పరేని.

వ॥ మిమ్మునందఱ వధించెద మని శ్రవణపుటకఠోరంబుగా భర్జించుటయు నది విని దివిజులు శోకాక్రాంతులై, 36

గీ॥ హా, మహాదేవ, శంకర♦యభ్రకేశ, శివ యుమానాథ మము ను పేక్షింపఁదగునె
త్రిపురసంహారమునరించి♦తీవ్రమైన, గరళము హరించి మును మమ్ముఁ♦గావలేదె.

వ॥ మఱియు గజాంధకాసురులను వధం బడంచి మమ్ము రక్షింపలేదె; పూర్వంబు వెండియు మత్స్యకూర్మవరాహనృసింహవామనత్రివిక్రములం బరిమార్చి మీ

నంబు నేత్రంబు, కమఠంబు కర్పరాస్థియు, వరాహంబు దంష్ట్రియు, నృసింహ
చర్మంబును, త్రివిక్రముని వెన్నెముకయుం గొని మమ్ము బ్రోచితివి గదా? మఱియు
జలంధర పంచమేఢ్రుల సంహరించి సురలనెల్లరఁ గరుణించుటయు మఱచితే?
దుర్మార్గాసక్తచేతస్కులకు సన్మార్గప్రదర్శకుండవు; భ్రాంతులకు నజ్ఞాననివర్త
కుండవు; భవదాజ్ఞాధిష్ఠితంబును నస్మత్కృతంబు నైన కర్మంబున నిర్బాధ ననుభవిం
చెద; మిప్పుడిద్దానవోపద్రవంబులు పరిహరింప నీకు భారంబొకో! నీవు జాగరూ
కుండవై సుప్తంబైన జగంబు రక్షింతువుగాదె! భయగ్రస్తులమైన మమ్ముఁ గటా
క్షించుట కాలస్యం బేటికి యని బహువిధంబుల మొఱలిడుచు నాత్మగతంబున,

సీ॥ విభవంబు లెంతయు ♦ వీడ్కొని విబుధేంద్రుఁ, డువిదతో నెచ్చోట ♦ నుండునొక్కొ
యిప్పుడు సురపురి ♦ యేరీతి నుండునో, యభ్రగజేంద్ర మె♦ట్లయ్యెనొక్కొ
సర్వర్తువులను బు♦ష్పసమృద్ధిఁ బొలుపొందు, నందన మేగతి ♦ నొందెనొక్కొ
వైజయంతము కాంతి♦వాసి యెట్లయ్యెనో, యొంచ మాతలివిధ ♦ మెట్టులొక్కొ
గీ॥ అరయ సుధర్మ మెబ్భంగి♦ యయ్యెనొక్కొ, మెఱుఁగునొకొ వజ్రమనగాసి♦ యెఱిగనేని
యరిగెనొకొ హరిబ్రహ్మాది♦సురలతోడ, బృథుతరం బగు కైలాస♦కుధరమునకు.

చ॥ అరిగి మహేశువాకిట స♦మంచితలీల వసించు నందితోఁ
గరము వచించెనో యచటఁ ♦ గష్ట మొగి న్వని యాతఁ డిందుశే
ఖరునకుఁ దెల్పెనో మఱియుఁ ♦ గన్గొడఁ జేసెనొ లేక యెవ్విధిం
బరఁగెనొ యమ్మహాద్రిని సు♦పర్వవరేణ్యుఁ డెఱుంగ మక్కటా! 40

వ॥ ఇప్పాతకుండైన శూరపద్మం డెప్పుడేమి సెప్పె నప్పుడప్పనియు దప్పకేము
సేయుచుండినను మానభంగం బొనర్పం దలంచుచుండు; మాచేయు దుష్కర్మం
బేమి? పిపీలికాదిజంతువులకు సంరక్షకుండైన యీశ్వరుండు మమ్మేల రక్షిం
పం డని శోకపరవశులై నిద్రఁ జెందిన,

సీ॥ మార్తాండసంకాశ♦మణికిరీటము లొప్ప, భాసురషణ్ముఖా♦బ్జములు దనర,
ద్వాదశఘనబాహు♦దండముల్ జెలువొంద, పసిడి జన్నిదములు ♦ ప్రస్ఫురిలఁగఁ
గనకమయంబైన ♦ కటిసూత్రముఁ జెలంగ, నురమున ముత్యంపు♦సరము లలర
సుకుమారరూపంబు ♦ చూపట్టు వేడుక, బర్హివాహనముపైఁ ♦ బరగ నెక్కి
గీ॥ భవతనయుఁడు జయంతాది♦దివిజగణము, స్వప్నములయందు నవపుడు సా♦క్షాత్కరించి
చెవులఁ గడురసాయనములు ♦ చిలికినట్లు, నాదరోక్తుల నిట్లని ♦ యానతిచ్చె. 42

క॥ తొలఁగుడు ఖేదము మనములఁ, గలుగును కుశలంబు మీకుఁ ♦ గ్రక్కున నింకన్
జెలువొందు నిపుడు సురగిరి, బలరిపుఁడు సుఖాప్తి యాత్మ♦భామినితోడన్. 43

క॥ సానుజుని శూరపద్ముని, సేనాసహితంబుగాఁగఁ ♦ శీఘ్రం బాజిన్
నే సికక మద మణఁగించెద, మానుఁడు మదిలోనఁ జింత ♦ మామకకరుణన్. 44

వ॥ పూర్వప్రకారంబుల మిమ్ము మీపదంబుల నునిచెద; మదీయదూత మీకడ
కిప్పుడ రాఁగలం డని శరజన్ముం డెల్లసురలస్వప్నంబులఁ జెప్పి యూరడించి యంత
ర్హితుం డగుటయు నంత జయంతాదిసురగణంబులు మేలుకని విస్మయం బంది
సంతోషభరితు లగుచు నిజస్వప్నంబు లన్యోన్యంబు నుడువుచుండ నచ్చోటికి
వీరబాహుం డరుదెంచి సురలచేత కృతవందనుండగుచు, 45

—* వీరబాహుండు బందితు లగు జయంతాదులకు ధైర్యముఁ జెప్పుట. *—

గీ॥ వివిధబాధల నొందెడు • విబుధతతినిఁ, గరుణఁ గన్గొని వారల • గాసిమాన్ప
దండకావలియున్నట్టి•దనుజభటుల, మోహితులఁ జేసి యిట్లను•ముదముదవర

క॥ జయమగు జయంతనీకును, భయము మది న్మాను మింక • బ్రహ్మములతో
రయమున నీతండ్రి శచీ,ప్రియుఁ డారజతాద్రి కరిగెఁ • బృథుతరభక్తిన్. 47

వ॥ అని మహేశ్వరునకుం బ్రణమిల్లి సంస్తుతు లొనర్చి శూరపద్మునివలని యుప
ద్రవంబులు విన్నవించిన, 48

క॥ ఆజగదీశుఁడు విని నగ,రాజసుతారమణియందు • గర్వరదో
స్తేజం బణఁచు కుమారుని, రాజిల్లం గాంచి సంగ•రంబున కనుపన్. 49

గీ॥ అక్కుమారుఁడు భుజశౌర్య • మతిశయిల్ల, సకలనిర్జరసందోహ•సహితుఁడగుచు
శాంతినగరంబునకు వచ్చి•చక్కనన్ను, నిటకుఁ బుత్తెంచె శూరుని•వృత్తమరయ.

క॥ మీతండ్రి శునాశీరుఁడు, నాతో నిట్లని వచించె • నాతి శచి మదిన్
భీతి నొలంగ సురాద్రిని, కేతనమై యున్న దనుచు • గిరిధన్వి కృపన్. 51

వ॥ ఇంద్రుండు నిష్పాపు సుఖంబున నున్నవాఁడు వినుండు. 52

గీ॥ క్రౌంచతారకదుర్వార•గర్వహరుఁడు, గుహుఁడుమత్స్వామి శీఘ్రంబ•క్రొవ్వణంచు
శూరపద్మాదిదనుజుల•సొంపుమీఱ, పాలనము సేయు మిమ్ము కృ•పానిరూఢి. 53

వ॥ మనంబున శోకింపవల దనిన నప్పలుకులు విని జయంతుండును నిఖిలదేవతలును
సంతోషించి నిజస్వప్నంబు లతనికిం దెల్పిన విని యానందంబున, 54

క॥ అట కదలి వీరబాహుఁడు, పటుతరగతిమీఱి యసుర•పట్టణవీథిం
బటలిఁ గనుగొనుచుఁ జనె న, చ్చటమేల్కనె నంత దితిజ•సందోహంబుల్. 55

వ॥ అట్లు చని క్రమంబున నతిమనోహరంబైన శూరపద్మభవనంబు సూక్ష్మరూపం
బునం జేరి యుగ్రమయూరాఖ్యు లగు ద్వారపాలకులకు, అనేకదైత్యభటు
లకు నగోచరుండై యరిగి లోపల నాస్థానమంటపంబు డాయంబోయి, 56

సీ॥ కర్ణకుండలరుచుల్ • గండస్థలులు నిండ, మణిమయకోటీరఘృణులు వెలయ
స్మితచంద్రికావళు • జెలువొంద మోమున, దివ్యాంబరము మేన • దేజరిల్ల

వలికభాగమునందు ♦ నలరఁ దిరిపుండ్రాళి, సకలదానవభటో♦చ్చయముఁ గొలువ
ముందఱ నచ్చర ♦ ల్మురువుగా నటియింప, భూపాలిశేషముల్ ♦ బ్రోఁథిమీఱ
గీ॥ సమరకాంతలు నీరాజ♦నము లొసంగ, ననుపమసహస్రయోజనా♦యామమంట
పమున మణిభద్రపీఠిని ♦ రమణమీఱ, శూరపద్మునిగనియె వ♦ప్పీరవరుఁడు. 57
క॥ పలికించి వీని కెదురుగ, సరిగద్దియపై వసింపఁ ♦ జను, లేకున్నన్
సరకుంగొనునే వ న్నని, హరసూనుని దలఁచె నాత్మ ♦ ననుపమభక్తిన్. 58
వ॥ కరజన్ముండు దదభీష్టంబు సమకూర్ప నానారత్నవిచిత్రితంబును, నత్యున్నతంబును, ననేకార్కప్రతికాశంబును, నభూతోపమంబును, నిజప్రభాపటలనిరసితశూర సింహాసనంబు నగు సింహాసనంబుఁ బ్రసాదించినఁ దద్విరంబున నిజస్వరూపంబు తోడ వీరబాహుండు శూరపద్మునెదుట నధిరోహించి మహాప్రభావంబునఁ జూపట్టిన నతనిం గనుంగొని దనుజు లందఱును విభ్రాంతులై తమలోన, 59
ఉ॥ ఎవ్వఁ డొకో యితండు భయ ♦ మించుక లేక మనంబులోనఁ బల్
గ్రొవ్వున ద్వారరక్షకులఁ ♦ గొబ్బున మోసముఁజేసి వచ్చె లే
కవ్వనజాతసంభవుఁడొ ♦ యాహరియో త్రిపురాంతకుండొ వీఁ
డివ్విధ నెంచ కెవ్వరిని ♦ నింతమదోన్నతి నుండ నొప్పునే? 60
వ॥ అనియాలోచించుచుండ శూరపద్ముం డవ్వీరబాహున కిట్లనియె. 61
ఉ॥ ఎవ్వఁడ వోరి నీవు? మఱి ♦ యిచ్చట రాఁగత మేమి యిప్పు డీ
వెవ్వరిదూత వెందు వసి♦యింతువు బాపురె యెందు నేర్చితోఁ
యివ్విధి నింద్రజాలమును ♦ హేమమణీమయభద్రపీఠ మి
ట్లివ్వనిచేత నైన సృ♦జియింపఁగ వచ్చునె నాదుముందటన్. 62
వ॥ నీవిట్టిసాహసంబున ముక్తభయుండవై నామ్రోల నలంకారంబుఁ జూపట్ట సింహాసనం బధిరోహించితివిగావున, 63
క॥ బాగయ్యె నీదువిద్యా, ప్రాగల్భ్యం బిప్పు డీవు ♦ బహుమతి, ప్రాణ
త్యాగముఁ గోరెదవో భవ, బాగమనం బేమి చెప్పు ♦ మనుడు నతండున్. 64
వ॥ అద్దానవేంద్రుని వచనంబులువిని విస్మయమానముఖాంబుజుం డగుచు నిట్లనియె.
క॥ వినుశూరపద్మ! చెప్పెద, మనమున మద ముడుగు మింక ♦ మనిమొదవేనిన్
వనరుహసంభవలక్ష్మీ, వనితావల్లభులు దేవ♦వర్గముతోడన్. 66
వ॥ నీవలని యుపద్రవంబులు సహింప నోపక సకలాభయప్రదుండును, సర్వలోకోపకారుండును, శాంతుండును, సకలపురుషార్థప్రదుఁడును, సాయుజ్యకైవల్యదాయకుండు నగు కైలాసవాసునిం జేరి కృతప్రణాములై స్తుతించి వినయాన్వితులై యిట్లనిరి. 67

గీ॥ శివ! మహాదేవ! నిర్జర•శ్రేణి నెల్ల, శూరపద్ముండు బాధించు • ఘోరముగను
తద్వధార్థంబు పర్వతతనయయందుఁ, గాంచుము కుమారు సుకుమారుఁ•గరుణఁ దనర.

వ॥ అనినఁ బరమేశ్వరుం డంగీకరించి దనుజకులవిదారకుండగు కుమారు నవ్విధంబు నంగాంచి యతనితో నిట్లనియె. 69

గీ॥ పుత్ర! దేవసేనానివై•బొల్పు మిపుడు, గాంధిశీకత గను మరు•ద్గణము నెల్ల
శూరపద్మాదిదానవ•శూరతతుల, నాజిఁ బరిమార్చు నాయాజ్ఞ • నవధరించి.

—* వీరబాహుండు కుమారస్వామియాజ్ఞ శూరునకుఁ దెల్పుట *—

వ॥ అని యిట్లు జగత్పతి యగు నీశ్వరుం డానతిచ్చినఁ గుమారుండు జైత్రయాత్రోత్సుకుండై కదలి మార్గమధ్యంబున మహాదురితాత్ముం డగు క్రౌంచాసురుం జగట్టార్చి భవత్సోదరుం డగు తారకుని వధించి విజయంబు చేకొని శాంతినగరంబున కరుదెంచి సకలసుపర్వులు గొల్వ నందు నివసించి యద్దేవవల్లభుండు దయాళుం డగుచు నీకడకు నన్నుఁ బుత్తెంచిన కజ్జంబు వినుము జయంతప్రముఖులగు దివిజుల విడిచి నీవుపురంబున సుఖంబుననుండు మట్లుగాక గర్వంబున క్రుద్ధైదవేని సంగరాంగణంబున సకలబంధుసహితంబుగ నిన్నుఁ బరిమార్తు; నీయర్థంబు నందు సంశయంబు వలదని యిట్లు నీకు బుద్ధిసెప్పుమనియె. 71

గీ॥ ఇవ్విధంబున నున్నది•యీశ్వరాజ్ఞ, విబుధతతి నెల్ల నోశూర • విడువు మిపుడు
సుఖముగ వసింపుమనుచు వి•స్ఫుటముగాఁగ, వీరబాహుండు వచియించి•యూరకుండె.

ఆ॥ శూరపద్ముఁ డంత • వీరబాహుని గాంచి, కోపవీక్షణములు • ఘూర్ణిలంగ
నుర్వి నాదుశౌర్య•మెక్కుడై తనరుఁగఁ డా, బాలకుండు•విదునె బాల్యచేష్ట. 73

క॥ వినినప్పుడ తారకవధ, మును బహుకోపమున బాలు•పొగరు నణంపన్
మనమునఁ దలంచి పట్టణ,మును వెడలితి నంతలోన • బాదమి నలజ్జన్. 74

వ॥ అజ్ఞుం డగు నర్భకుం బరిమార్ప నుచితంబుగాదని యుపేక్షించిన దోషంబువలన నింతకార్యంబు పుట్టె; నట్లనియు నెల్లి మదీయుం బగు నెల్లసేనలం బనిచి తదీయ దర్పం బణంగించెద నని గర్వోద్రేకంబున దానవేంద్రుండు వలికిన విని వీరబాహుండు క్రోధోజ్జ్వలితహృదయుం డగుచు నిట్లనియె. 75

క॥ అరివిపినదావపావకు, హరనందను మహిమ నాత్మ • నరయక కుమతీ!
ధర నతని నర్భకుం డని, యురుతరదర్పమున బలుక • నుచితమె నీకున్? 76

వ॥ వినుము పరమేశ్వరునకు స్కందాఖ్యయగు మూర్తి యతం డతనివలన బ్రహ్మాండంబు లుత్పన్నంబు లగు; నతనియంద లయంబు నొందు నతని మహామహిమంగొనియాడ బ్రహ్మాదులకు నగోచరం బగు నిప్పుడే నతనిచే దౌత్యంబున నియుక్తుండనై చనుదెంచితిం గావున దురాత్ముండవగు నీ కవమానంబుఁ జేయక యూరకున్నవాఁడ నని పరుషవచనంబుల నవ్వీరబాహుండు భర్జించిన, 77

శా॥ శూరుం డంత నమర్షమొప్ప దనుజ♦స్తోమంబుఁ బ్రేరేపిరఁ
వా రెంతే ద్విసహస్రబాహువులు భా♦స్వద్దస్త్రసాహస్రముల్
భూరిస్ఫూర్తిని రాజలంగ విజయ♦ప్రోత్సాహసన్నద్ధులై
ఘోరాకారతఁ జుట్టి రాతని గడుం♦గోపంబు దీపింపఁగన్. 78

వ॥ అంత వీరబాహుండు దాన వేందున్ఁ గనుఁగొనుచుండ వారి నందఱ వజ్రనిష్ఠురం బగు కరంబునం బట్టి నిట్టట్టు చననీక బిట్టుగ నేలం గొట్టి నిమిషమాత్రంబున విగతప్రాణులం జేసి యయ్యాస్థానమంటపంబు విడిచి వెడలెఁ దత్సింహాసనంబు తిరోహితంబయ్యె నంత. 79

క॥ శూరుండు మఱియు శతముఖు, నారూఢిగ నతనిమీఁద ♦ ననిచిన వాఁడున్
ఘోరములగు సేనలతోఁ,బోరికి రాఁజూచి వీర♦పుంగవుఁ డలుకన్. 80

వ॥ సారవంతంబు లగు సైన్యంబులపై వింశతిసహస్రకలశమండితంబగు గోపురంబు పెకలించి యతివేగంబున వైచిన నతనిసైన్యంబంతయు హతంబయ్యె; నంతశత ముఖుండు నితాంతజనితామర్షుం డగుచు ననేకశరవర్గంబులు గురిసిన. 81

గీ॥ ఉరుబలుని వీరబాహుని♦యొడలు దాఁకి ♦ తచ్ఛరంబులుఁ జూర్ణమై♦ధరణివ్రాలె
నెండిఁయును వీరబాహుండు ♦ వేఱొకండు,గోపురంబును పెకలించి♦కోపమునను.

క॥ శతముఖుని మీఁదవైచిన, శతధా భిన్నం బొనర్చె ♦ జయ్యన దానిన్
శతసాయకబృందంబుల, శతముఖుఁ డఖిలాస్త్రశస్త్ర ♦ చతురుం డగుచున్. 83

వ॥ మఱియు శతముఖుండు కోపాటోపంబున వీరబాహునిపైఁ బ్రాసతోమరశక్తి నారాచాదిసకలాయుధంబులు బఱపిన నవియన్నియు వీరబాహుండు భగ్నంబు గావించి మఱియు నతని ధనువుం ద్రుంచె;నద్దోషాచరుండును మగుడిరోషభీమునుండై చలంబు రెట్టింప ద్విశతంబు లగు కరంబుల నతనిం బట్టంబోనఁ దలంచినం గనుఁగొని వీరబాహుండు లీలామాత్రంబున వానిం బడఁద్రోచి యొక్కపాదంబునఁ దద్వక్షస్థలంబు ద్రొక్కి రెండవపాదంబున శిరంబులన్నియు మత్తదంతావళంబు నారికేళంబులు దుల్చువిధంబునుంబోలె సదమదంబుఁగావించె. 84

ఉ॥ శతముఖు నిట్లుఁ జంపి పటు♦సాహసమొప్పఁగ వీరబాహుఁ డ
ద్భుతముగ నున్నతాకృతియుఁ ♦ బూని పదంబున ధాత్రి వేగ ను
ద్ధతగతిఁ దన్నినం బగిలె ♦ ధారుణి యప్పు మహాజలౌఘ ము
ద్గతమయి ముంచె నశ్వముల ♦ దైత్యబలంబుల నాశమొందఁగన్. 85

వ॥ మఱియు బంచాశద్వాహినీసంఖ్య గల దనుజవరు లెదిర్చి నిశితశరపరంపరలు వీరబాహునిపై గురిసిన నతని శరీరంబు రుధిరంబునందోఁగినఁ నంత వీరబాహుండు కోశలంబు మెఱయఁ గరచరణంబుల విసరి కరకుటసురులఁబాఱసమరి పరిసరంబున నెసఁగు నగరసంరక్షకు లగు రక్షోవిసరంబులం దూలించి పంచోత్తరశత

యోజనవిశాలంబును, సహస్రయోజనోన్నతంబును, నియుతశాతకుంభకుంభసంభృతంబును, మనోహరంబు నైన యొక్క గోపురంబు పాణితలంబునం గీలించి శూరపద్ము నాస్థానమంటపంబుపై వైచినఁ దత్పతనంబున మంటపంబు శిథిలంబై నేలంగూలె నిట్లు తక్కినమంటపంబులును బ్రాకారవలభిగోపురాట్టాలకసౌధంబులును గండశైల స్తంభభూరుహంబులను వెరికి దనుజబలంబులంగూల్చ నలుగడలం బడవైచియు నట్టహాసం బొనర్చుచు నటించె; నప్పు డింతఁ జూచిన గోపురంబులపయిం బడియు, ప్రాకారంబులమీఁద నొరిగియు, సౌధంబుల గెడపియు నాట్టాలకంబుల దొరఁగియుఁ, గొందఱు ముక్తకేశాంబరులగుచు పలాయనంబు నొందిరంత. 86

గీ॥ మహిఁ దొరంగిన యాస్థాన♦మంటపమునుఁ, బట్టణక్షోభమును శూర♦పద్ముఁడరసి పంచశతవక్త్రులు సహస్ర♦బాహులునగు, నసురవీరుల రావించి ♦ యనియెనిట్లు.

క॥ భటులార! పొందు వేగను, పటుగతినావీరబాహు ♦ బంధింపుఁడనన్
జటులమహాభుజబలు లు, ద్భటవృత్తిన్ శూరుతోడఁ ♦ బలికిరి వరుసన్. 88

గీ॥ మీరు చెప్పకపూర్వంబ ♦ మేము వేల, సంఖ్యతో వాని బంధింప ♦ శక్తిలేదె
యుష్మదాజ్ఞనపేక్షించి ♦ యుంట గాక,యనినశూరుండుభటులకు ♦ నాజ్ఞయొసఁగె.

వ॥ ఇట్లు శూరపద్ముచే ననుజ్ఞాతులై కదలి కదనంబునకు విదళితారాతిసమూహుం డగు వీరబాహుం జుట్టిముట్టి నిశితంబు లగు నిఖిలాయుధంబులు వఱపిన నవ్వీరాగ్రేసరుండు సరకుసేయక సవిధంబున నొక సమున్నతంబగు సాలవృక్షంబు వెరికి దాన నయ్యస్త్రంబులన్నియుఁ జూర్ణంబుఁ గావించి వారలనందఱ విగతజీవులం జేసె నంతఁ దూతముఖంబున దద్వృత్తాంతంబు విని కోపంబు దీపింప శూరపద్ముండు నిజాత్మజుం డగు వజ్రబాహుం బంచిన నతండు సకలదివ్యాభరణ భూషితగాత్రుండును, కవచధనుస్తూణీరాద్యలంకృతుండును నగుచు దశసహస్ర తురంగంబులు గట్టిన రథం బధిరోహించిన, 90

—* వీరబాహుఁడు వజ్రబాహ్వాది పుత్రులను నుక్కడంచుట *—

సీ॥ మహిమతో మంత్రికు♦మారులు సేనాధి, పకుమారులును వెంటఁ♦బలసి కొలువ
తగ వాహినీపంచ♦దశకముల్ మదసింధు,రంబులు నల్లన ♦ రథము లలర
నెలమి సాహస్రవా♦హినులొప్ప మారుత, జవయుతహయములు♦పందడింప
ద్విసహస్రవాహిను♦లెసఁగుసైన్యంబులఁ, బటహకాహళమహా♦ర్భటులుమొరయ
గీ॥ చామరంబులు ధ్వజములు♦ఛత్రములుచు, దాల్చి పరిజనములు దండఁ♦దనరుచుండ
శపథమున వజ్రబాహుండు ♦ సారెవెడలె, వీరబాహునిమీఁద దో♦ర్వీర్యమడర.

గీ॥ అప్పుడాకస్మికంబుగా♦నవనియందు, బడిమె నుల్కానలంబులు♦భయదములుగఁ
గాకములుఁగూసెనుష్కవృ♦క్షములనిలిచి,వినఁబడిమొశివారవములు♦వివిధముగను॥

వ॥ మఱియు రక్తమాల్యాంబరధారిణియు, రజస్వలయు, విశ్వస్తయును, తైలాక్తశిరస్కురాలును, విచ్ఛిన్ననాసాబాహుపాదులును నెదురైన దుశ్శకునంబులు గనుంగొనియు మనంబున శంకింపక నద్దానవాగ్రణి రణాంగణంబున వీరబాహుని గదిసె నంత, 93

గీ॥ వీరబాహుండు తత్సైన్య♦వితతిఁ గాంచి, సైన్య మిది ద్రుంచి పోవుదు♦శరజుకడకు,
దుర్గింప కరిగిన షణ్ముఖ♦దూత నేను, గా నటంచును శపథంబుఁ♦బూని వేగ. 94

వ॥ అయ్యమేయబలుండు నభంబున కెగసి మేఘగర్జనంబు లొనర్చిన, 95

క॥ విని తద్గర్జారవము లు, దనయుం డావజ్రబాహుఁ♦డాశ్చర్యమునన్
దనసారథి యగు విజయుం, గనుఁగొని యిది యేమియనుచు♦గడుసూతుండన్. 96

వ॥ తద్విధంబంతయుఁ దెలియఁ జెప్పిన నంత నద్దనుజుండు యుద్ధసన్నద్ధుండయ్యె, నట మున్ను సకలసైన్యంబులు శౌర్యంబులు మెరసి యనేకశరవర్షంబులు వీరబాహుపయిం గురిసిన నిజకాయంబు రక్తసిక్తంబగుటకుఁ గోపోద్దీపితుండై వీరబాహుం డసదృశబలుండగుచు, ననేకు లగు రక్కసుల నొక్కపెట్టునం గేలం గొని బ్రహ్మాండపర్యంతం బెగయవైచియుఁ, గొందఱఁ జరణంబులఁ గేలం గీలించి బిఱబిఱం ద్రిప్పి నేలం బడవేసియు, గొందఱం బట్టి దిక్కులఁ బాఱవైచియు, గొందఱ కపోలతాడనంబుల హతులం జేసియుఁ, గొందఱ కేశపాశంబులఁ బట్టి త్రిప్పి సముద్రంబుల నంతర్ద్వీపంబుల లోకాలోకంబులం బడఁ జిమ్మియుఁ, గొందఱ పాదహతులఁ గూల్చియుఁ, గొందఱ ముష్టియుద్ధంబున బడలువడ నడచియుఁ, గొందఱఁ గరంబుల నొడిసిపట్టి కాళ్ళు వ్రేళ్లు చీల్చి లీలామాత్రంబున నింగికిఁ బాఱవైచియుఁ, గొందఱ ముష్టిఘాతంబుల నుదరంబులు శిరంబులు బదంబులు వ్రక్కలుఁ జేసియుఁ, గొందఱ నురస్థలంబుల నొక్కపాదంబునం దన్నిపట్టి యొండు పాదంబున నుత్తమాంగంబులు నలినలిఁ జేసియుఁ, గొందఱఁ గరంబులు నులిమియుఁ, గొందఱఁ బదంబులం బట్టి యూర్ధ్వంబున కెగురవైచియు, వారలు మగుడి ధరణిం బడునంతలోన నద్దనుజుల వేతె గొందఱఁబట్టి వారిని లక్ష్యముగాఁ జూచి వైచియు నివ్విధంబున నఖలదానవులఁ బరిమార్చి తరిమి చనక నొక్కపటంబుఁ జెరికి సేనాపతికుమారులం బదియుఁగొట్టి విగతప్రాణులం జేసె నంత.

గీ॥ వజ్రబాహుఁ డమర్షంబు♦వర్ధిలంగ, నారిఁ గూరిచి ధనువున♦నారసములు
బహుసహస్రంబులుద్ధతి♦బరపునవియు, వీరబాహుండు ద్రుంచె♦దోర్వీర్యమెసఁగ.

వ॥ మఱియు నయ్యసుర ఘోరనారాచంబు లెన్నియుం బరపిన నవియన్నియు వీరబాహుండు ముసలంబున విదళితంబులు గావించె; వెండియు నద్దానవుండు బాణసహస్రంబులు వర్షించిన నవ్వీరుం డయ్యంబకంబులు కరంబునం గొని తునియలు చేసె. 99

గీ॥ వజ్రబాహుండు మఱియును♦వాఁడిశరము, లతనిశిరమున నురమున ♦ నంఘ్రులందు
నుదుట బాహుల జానుల♦నుదరముననుఁ, వేలసంఖ్యలు నాటించె♦విజయ మెసఁగ.

వ॥ ఇట్లు నాటించిన వీరబాహుండు నించుకతడవు మూర్ఛితుండై యంతటఁ దెలివి నొంది రోషం బగ్గలంబుగా నత్యంతసుందరం బగు తదీయస్యందనంబు నిజపదాఘాతంబున నూరువ్రయ్యలు చేసె; నిట్లు రథంబు విదళితంబగుటయు, వజ్రబాహుండు వేఱొక్క తేరెక్కి యక్కు మిగుల బాణసహస్రంబులు లలాటంబునం బ్రయోగించిన వీరబాహుం డవియన్నియుఁ గరంబునఁ దట్టియు, దనుజులతోడ గూడఁ దద్రథంబు లక్షయోజనపర్యంతంబు నూర్ధ్వంబున కెగయఁ జిమ్మిన శతాంగంబు విశీర్ణాంగంబై ధరాతలంబునం బడియె; నట్లు వజ్రబాహుండు నరదంబు తోడఁగూలియు బాలిశోని ధైర్యంబున లేచి రోషభీషణుండగుచు, మహోన్నతం బగు చాపంబుఁ గీలించి యుద్ధసన్నద్ధుండైన, 101

ఆ॥ వానిధనువుఁ దుంపఁ ♦ వడి వీరబాహుండు, ఖడ్గ మసురుఁ డంత ♦ కరముఁబూని
కోపమడర నెగయ ♦ గొబ్బున వీరుండు, ఖడ్గముష్టితోడఁ ♦ గరము దునిమె. 102

వ॥ ఇట్లువిదళితకరుండై వజ్రబాహుండు గదాదండంబు వేఱొక కేలంగొని వీరబాహు వయిం ద్రిప్పివైచిన, 103

క॥ కరవాలంబునఁ దద్గద, పరిభూతమొనర్చి వీర♦బాహుఁడు కడిమిన్
బరిమార్చె వజ్రబాహుని, శిరములు నిశితాసిధార ♦ శీఘ్రంబాజిన్. 104

వ॥ ఇవ్విధంబున నిఖిలదానవసైన్యంబుల సంగరాంగణంబునం బొరిగొని మహా విజయలక్ష్మీవిరాజమానభుజుం డగుచు నిరతిశయకుతూహలంబున నిజస్వామి సన్నిధి కరుదేర దలంచె; నంత నాదిత్యుం డస్తమించె. 105

క॥ స్కందుని మహిమలు పలుమఱు, నిందించుటకున్ ఫలంబుఁ ♦ నేఁడు నిజముగాఁ
బొందెను శూరుం డని ముద, మందుచు మది వీరబాహుఁ ♦ డరిగె జయమునన్.

వ॥ ఇట్లరిగి నిరర్గళపరాక్రమధుర్యుం డగు నవ్వీరబాహుండు మార్గంబున నద్భుతంబులఁ గనుంగొనుచుఁ, బరిఘోల్లంఘనంబుఁ జేసి నిమిషమాత్రంబున లంకాపురంబు సేరిన, 107

గీ॥ అచట వ్యాళీముఖుండు త♦దాగమంబు, శీఘ్రముగ నెఱిఁగి సహస్ర♦శిరములలర
భాసురంబుగ ద్విసహస్ర♦బాహులొప్పఁ, దత్కృతంబైనపుత్రవ♦ధంబుఁ దలచి.

క॥ ఉరురోషంబున సేనా, పరివృతుఁడై యెదిరి వీర♦బాహునితోడన్
వరశౌర్యుఁడు వ్యాళీకం, ధరుఁ డిట్లనియె న్నితాంత♦దర్పం బెసఁగన్. 109

చ॥ నిలునిలు పోరి యెచ్చటికి ♦ నీ విఁకఁ బోయెదు మున్న మత్సుతుం
గలన వధించి తీ వటులఁ ♦ గాన మదం బుడుగన్ భవద్భుజా

బల మణఁగింతు నే నిపుడు ♦ భండనమందున మత్పరాక్రమో
జ్జ్వలతనుఁ జూడు మంచు ననివారణనిష్ఠురభాష లాడినన్. 110

వ॥ వీరబాహుండు జిఱునగవు నగుచు నద్దానవున కిట్లనియె; సహస్రముఖంబులు ద్విసహస్రకరంబులునుం గల మహాభయంకరుండ వీవు; నే నేకశిరస్కుండను; సంగరాంగణంబున నీవలసినది చేయు; మనునంతలోన వ్యాళీముఖుసైన్యంబు లురవణించి, యిరుదెసలఁ గప్పి యబ్బలుమగనిమీఁద నిశితశరపరంపరలు గురిసిన,

గీ॥ వీరబాహుండు ఖడ్గంబు ♦ వేగఁ బూని, యవియు నన్నియు విదళించె ♦ నాక్షణంబ
యంత వ్యాళీముఖుండుస ♦ హస్రబాహు, వులనడఁ చెఁ దద్భుజాంతర ♦ ములఘుపటిమ.

గీ॥ ఆమహాసురుబాహుస ♦ హస్ర మపుడు, వీరబాహుండు నిశితాసి ♦ ధారఁ దునిమె
మఱియు నితరకరంబుల ♦ మనుజభోజి, క్రుద్ధుఁడై పర్వతంబులు ♦ గొనిరయమున.

గీ॥ వీరబాహునిమీఁదను ♦ వేగ వైవ, నవియుఁ జూర్ణంబులై రాలె ♦ నతనిదాఁకి
యంత నాదైత్యు నితరబా ♦ హాసహస్ర, మద్భుతంబుగఁ దునుమాడె ♦ నలఘుపటిమ.

వ॥ ఇట్లు కరంబులన్నియు విదళితంబులైన నయ్యసురుండు కోపవిహ్వలుం డగుచు శుండాసహస్రంబున మగుడి బంధింపం దొడరిన, వీరబాహుం డనివార్యశౌర్యంబునఁ దచ్ఛుండాసహస్రంబును గరవాలంబునం దునుమాడి సంగరాంగణంబు నెల్లెడ నెరపె. 115

క॥ దానవసంఘము నీగతి, మానితశౌర్యుండు సమర ♦ మండలి విగత
ప్రాణులఁ జేసి పయోనిధి, మానుగ లంఘించి గంధ ♦ మాదన నగమున్. 116

——*వీరబాహుండు శూరునివృత్తాంతము కుమారస్వామికిఁ జెప్పుట *——

గీ॥ చేర యవ్వీరబాహుండు ♦ శీఘ్రమంత, పూర్వరూపంబునను శాంతి ♦ పురమునకును
వచ్చి రవ్వీరుఁ గనుఁగొన ♦ వనజభవుఁడు, హరియు వజ్రియు నాదిగా ♦ నఖిలసురలు.

వ॥ మఱియు నష్టాధికలక్షగణవర్యులును పరిహృష్టాంతరంగులగుచుఁ బ్రణామస్తోత్రంబుల నతనికిఁ బ్రియంబొనర్చుచుఁ గృతాంజలులై రయ్యవసరంబున వీరబాహుండు వారల నాలింగనసంభాషణంబుల నాదరింపుచు వారలకుఁ దద్వృత్తాంతంబంతయు విశేషించి యింద్రునకుఁ దెలిపి సకలబృందారకసమేతుం డగుచు నిందుకళాధరునందను మందిరంబునకుం జని, 118

క॥ సురసేనావిభుఁ డాగుహు, చరణాంబుజయుగళమునకు ♦ సాష్టాంగనతు
ల్విరచించి నుతిశతంబుల, గరము న్గొనియాడ స్వస్తి ♦ కారుం డగుచున్. 119

వ॥ నిజస్వామిచేఁ గృతాజ్ఞుండై.

గీ॥ వీరబాహుండు గుహునకు ♦ వినయ మొప్ప, దనుజవృత్తాంతమంతయుఁ ♦ దగవచించె
దేవ! మీరానతిచ్చిన ♦ తెఱఁగు శూర, పద్మతోడను జెప్పితి ♦ బహువిధముల.

క॥ వినఁడయ్యె నింతచెప్పియు, దనుజుఁడు నీయాజ్ఞ మీఱెఁ దద్దయు నది గా
కను సేనలఁ బురికొల్పెను, దనపై నిశితాస్త్రశస్త్రతతులు గురియఁగన్. 122

క॥ నీకరుణవలన దనుజానీకంబును దునిమి యాజి నిస్తులమహిమన్
నీకడకుఁ జేరఁగంటిని, ప్రాకటగుణరత్నహార! భర్గకుమారా! 123

వ॥ అని పల్కి వినయవినమ్రుండై దండ నిలిచిన వీరబాహుం గనుంగొని షణ్ముఖుం
డిట్లనియె. 124

క॥ మాకొఱకు గాసిబొందితి, నీకంటెను స్వామికార్యనిపుణుఁడు గలఁడే
లోకంబున నని యంతట, లోకేశ రమేశ దివిజలోకేశ్వరులన్. 125

వ॥ మఱియు నెల్లదివిజులం గనుంగొని దేవసేనావిభుం డిట్లనియె. 126

క॥ అంగీకరింపఁడయ్యె న, భంగమదోన్నతిని శూరపద్ముఁడు మత్సా
క్షిం గరుణింప నిఁ కేటికి, సంగరమున నేన బాహుశౌర్య మెసంగన్. 127

వ॥ మీ రందఱుఁ గన్గొనుచుండ భ్రాతృ పుత్త్ర మిత్త్ర బాంధవసమేతంబుగా
శూరపద్ముని జెపె పరిమార్చెద నని శపథంబు బలికిన సుబ్రహ్మణ్యుని వచనం
బులు విని హరిబ్రహ్మాదిసకలదివిజులు సంతోషభరితాంతరంగు లైరి. 128

గీ॥ నిఖిలదానవవిధ్వంసనిపుణుఁడైన, వీరబాహునిచరితంబు వీను లలర
విని మహీసురపుంగవుల్ విస్మయంబు, నొంది రాత్మను నిర్భరానందులగుచు.

వ॥ మఱియు సూతుండు శౌనకాదిమహామునులం జూచి కర్ణరసాయనంబుగ నింక
చెప్పెద సావధానంబుగ వినుం డని యిట్లనియె. 130

క॥ అంతట శూరుఁడు పుత్త్రుని, యంతిమదశ నాలకించి యసురావళిచే
సంతాప మొందె నలినిభ, కుంతల యగునట్టి పద్మకోమలతోడన్. 131

వ॥ ఇవ్విధంబున పుత్త్రవియోగసంజాయమానవేదనాదోదూయమానమానసుం
డగు శూరపద్మునకు మంత్రివర్యుం డగు ధర్మకోపుం డత్యంతసాంత్వవచనంబుల
నూరడించుచు నిట్లనియె. 132

క॥ అతులైశ్వర్యయశోధృత, మతిశాలివి శౌర్యనిధివి మహనీయజయా
న్వితుఁడ వురుతంత్రవిదుఁడవు, క్షితి నజ్ఞుడువోలె నేల ఖేదం బొందన్? 133

క॥ నీ విట్లు శోక మొందిన, నీవేల్పులు నిన్నుఁ జూచి యిప్పుడు నగరే?
కావున శోకము విడువుము, భావంబున దూతసేయు పని కింతేలా? 134

క॥ వరశౌర్య! నీకుమారున, కరయఁగ నాయుష్య మల్పమగుఁ గాకున్నన్
దురమునను దూతచే న,య్యురివీరమదాపహారి హతుఁ డట్టు లగున్. 135

వ॥ అని యిట్లు మంత్రిచేత బోధితుండై దానవేంద్రుండు పార్శ్వవర్తులగు దనుజులం
గని యద్దూత యిప్పు డున్నవాఁడో చనియెనో తెలియుం డనిన వారందఱు

నసురులకుఁ బరాభవంబుఁ గావించి దూత వోయిన తెఱం గతనికి విన్నవించిన,

గీ॥ అంత నబ్జజుఁ డోడితే ♦ నసురవరుఁడు, దూత ననిపిన నతఁడు దోడ్తోడ నరిగి
స్కందుసన్నిధి నుండెడు ♦ కమలభవుని, విబుధులను గాంచి వెసవచ్చి ♦ విన్నవించె.

క॥ శూరుఁడు విని తద్వార్తయు, వారిజగర్భాదిదివిజ ♦ వర్గము నెల్లన్
సారెకు మదిఁ గోపించి య,వారణ నస్యాండవిభుని ♦ వనరుహగర్భున్. 138

గీ॥ దూతముఖమున రావించి ♦ ప్రీతిఁ జేసి, పట్టణంబును బూర్వంబు ♦ పగిది మెఱయ
శీఘ్రమ రచింపు మనవుడు ♦ జెలువెసంగ, నతఁడు నిర్మించి మును పటి ♦ యట్లు పురిని.

గీ॥ ఆత్మసన్నిధి కరుదేర ♦ నతని బనిచె, బహుమతి యొనర్చి శూరుఁడు ♦ భటులతోడ
దండమున కంతవార ల ♦ జాండమునకు, నవల నలువ వీడ్కొనివచ్చి ♦ రాక్షణంబ. 140

వ॥ అంత మున్ను బనిచిన దూత లరుదెంచి రత్నసింహాసనారూఢుండైన శూరపద్మం
గని కరంబులు మొగిడ్చి వినయాన్వితు లగుచు నిట్లనిరి. 141

గీ॥ దేవ! మీయాజ్ఞనటఁ బోయి ♦ తెలిసి సకల, మిపుడు వచ్చితి మంతయు ♦ నీశసుతుఁడు
శాంతినగరంబున వసించి ♦ సకలభూత, వితతి ద్విసహస్రవాహినుల్ ♦ వేడ్కఁ గొలువ.

వ॥ మఱియు మహాబలు లగు సేనాపతు లష్టోత్తరశతంబును, నమేయపరాక్రము
లగు నవసంఖ్యాధికలక్షవీరవరులును బరిచర్యాపరులై హరిబ్రహ్మాదిసురలు
పరివేష్టించియుండు రమ్మహామహు సన్నిధానంబున, 143

గీ॥ సాహసమెసంగ సంగర ♦ స్థలమునందు, తారకుని దుంచి నీదువ ♦ ర్తనము నరయ
వీరబాహుని నమ్మహా ♦ విభుఁడు బనుప, నతఁడు సనుదెంచి యిచ్చట ♦ కతులమహిమ.

వ॥ నిశ్శంకుం డగుచు బహుపరాక్రమంబున మెరసి లంకాపురాధిపతి యగు వ్యాళీ
ముఖుని కృతాంతపురాభిముఖునిం గావించి యక్షయబలు లగు రాక్షసుల ననే
కులం బోరిఁ గొని సుందరంబైన యప్పురంబంతయు నిర్మూలంబు సేసి మేటివీరుం
డగు వజ్రబాహునిం గీటణంగించి భవదీయబలాబలంబు లరసి చయ్యన మరలి
యతని సన్నిధిం జేరి యిచటివృత్తాంతం బంతయు విన్నవించిన, 145

క॥ హరసూనుఁ డిమ్మనంబున, హరిముఖ్యసుపర్వగణము ♦ నారసి శూరుం
బరిమార్తు జేపె యనవుడు, నురుతరకౌతూహలంబు ♦ నొందిరి దివిజుల్. 146

—* శూరుఁ డాప్తులతోఁ గుమారస్వామిని జయించువిధ మాలోచించుట *—

వ॥ అని యివ్విధంబున దూతలు పలుకుటయుఁ జెవులకు ములుకు లగుచు, నులికిపడి
శూరపద్ముండు నిజకుమారవర్గంబును సోదరుం డగు సింహవక్త్రుని, సకలసేనాధి
పులను, మంత్రకోవిదులైన మంత్రివరులను, మర్మజ్ఞులను రావించి విచారపరుం
డగుచు వారల కిట్లనియె.

గీ॥ వింటిరే యిప్పు డీవార్త ♦ విధిహరిముఖ,దివిజసందోహములు మహా♦దేవుఁ జేరి
శూరపద్ముండు వేధించు♦సారెమమ్ముఁ,బ్రోవుమనుచును బహుభయం♦బునను వేఁడ.

వ॥ అప్పరమేశ్వరుండు ప్రసన్నుండై నిలింపులవచనంబు లాలించి కుమారుం గాంచి సేనాసమేతంబుగా నబ్బాలునిం బంచిన నతండు చనుదెంచి శాంతినగరంబునకు హరిబ్రహ్మాదిదేవగణసహితుండై మనతోడ జేపి యుద్ధంబుసేయ నిశ్చయించి సన్నద్ధుండై యున్నవాఁ డని పల్కి వెండియు నిట్లనియె. 149

క॥ తారకుని దునిమినప్పుడ, వారింపనె వానిమదము ♦ వసుధ శిశువుతో
శూరుఁడు సరిపోరెను నా,సారె నపయశంబుఁ బొందఁ♦జాలక యుంటిన్. 150

వ॥ ఇతఃపరం బెద్ది కార్యంబు చెప్పుం డనిన శూరపద్మునకు మయూరుం డిట్లనియె.

క॥ తారకనిహంత నాతని, నీరీతిన్ బాలుఁ డంచు ♦ నెంచఁగ నగునే?
ఘోరాజి వజ్రబాహుని,దారుని మది దూత యనుచు ♦ దలఁపఁగ నగునే. 152

క॥ బలమంతయు హతమయ్యెను, దలఁపవు తన్మహిమ యిదియుఁ♦దగునే నీకుం
బలుమాట లేల నిఁక నీ, తలపెట్టుచు నట్టు నడువు ♦ దానవనాథా! 153

వ॥ అని పలికి యతం డూరకుండె;నంత దుర్గుణుం డిట్లనియె. 154

క॥ బాలుని భూతగణంబుల, దూలింపఁగ నీకుఁ దగదు ♦ దోర్బలమెసఁగన్
బాలుని గర్వ మణంపఁగ,నాలమునకు సైన్యపతుల ♦ ననుపు మహీశా! 155

వ॥ అనిన యతనివాక్యంబులు విని యనంతరంబ ధర్మకోపుం డిట్లనియె. 156

క॥ దానవనాథ! భవత్సుతు,లైన హిరణ్యాగ్నివక్త్రు ♦ లయ్యిరువురిలో
మానుగ నొక్కఁడ చాలఁడె, వానిం గూల్చుటకు నాహ♦వంబునఁ గడిమిన్.

క॥ బాలుఁడు గావునఁ దారకుఁ, డాలంబున నతనిచేత ♦ నపహతుఁ డయ్యెం
జాలక పరిత్యక్తవిధా,నాలోచనకలన దాన♦వాన్వయతిలకా! 158

వ॥ మఱియుం గ్రౌంచుం డగస్త్యశాపంబువలన విదళితుం డయ్యె; వజ్రబాహుం డును సంగరంబున సాధనంబులైన రథశరాసనాదు లేమరి దూతచేత వృథా నిహతుం డయ్యె; దీన నేమి కొఱంత యగు; సత్వరంబుగ హరిబ్రహ్మాదినిఖిలదేవ సైన్యంబులతోడ నబ్బాలు జయించుటకు మనదెసలంగల సేనాధిపతులఁ బను పనగునని పల్కి యూరకుండె; నయ్యవసరంబునఁ గాలజిత్తుఁ డిట్లనియె. 159

క॥ హరివిధిపురందరాదుల, సురలను బూర్వంబు గెలిచి ♦ శుంభత్ప్రౌఢిం
బరగిన నీ కిపు డేటికి, కరము విచారంబు వైరి♦గంధేభహరీ! 160

వ॥ అక్కుమారునిమీఁద సైన్యంబుల బనుపు మొండె, కాదేని నన్నుఁ బనుపు; మిప్పు డేను గదలి నీమనంబునకు సంతసంబుగ నఖర్వగర్వధూర్వహుం డగు నయ్యర్భకుని దర్పం బణంచెద; నని పలుకు నెడ శౌర్యప్రచండుం డనువాఁ డసురులం గూర్చి యిట్లనియె. 161

క॥ డింభకునొక్కని సంగర, కుంభిని భూతములతోడఁ ♦ గూల్చుటకై చిం
తాంభోధి మునుగ నగునే, గంభీరత మాని దనుజ♦గణవరులారా! 162

వ॥ అంత నతండు శూరుం గని యిట్లనియె. 163

గీ॥ అతనికి సహాయమైవచ్చు ♦ నఖిలభూత,గణములజయించి♦యర్భకుఁగడిమిమెఱయ
నేనుదోతెంతు నీదుస♦న్నిధికినిపుడు,ననుమతినొసంగుదనుజేంద్ర♦యనుచుబలికె.

వ॥ అంత నలుండు చండుండు చెప్పిన విధంబున నిట్లనియె. 165

ఆ॥ వె॥ చింతసేయఁజనునె ♦ యెంతయు నీమది, నర్భకునకు నిట్లు ♦ నసురవర్య!
యిమ్ము నా కనుజ్ఞ ♦ నిల భూతతతిఁగూల్చి, బాలుఁబట్టితెత్తు ♦ ప్రౌఢిమెఱయ.

వ॥ అంత సింహాస్యుం డనువాఁ డిట్లనియె. 167

క॥ సురపతికి సహాయుండై, యరుదెంచిన బాలు నతని ♦ యాహవకేళిన్
సురుచిరభుజవిక్రమ,స్ఫురణం గెల్చుటకు చింతఁ♦ బొందఁగ నేలా? 168

ఆ॥ కమలజాండములను ♦ గల యోధులందఱు, నతని కొగి సహాయు♦లైననేమి
వానిగర్వమెల్ల ♦ వారించి వెస బాలు, గెలిచివత్తు నాకు ♦ సెలవొసంగు. 169

వ॥ అని యివ్విధంబున మంత్రులు, సేనాధిపతులును, బలికిన విని యనంతరంబ
భానుకోపుం డిట్లనియె. 170

తే॥గీ॥ తారకక్రౌంచు లనుమహో♦దారబలుల,నాజిఁగూల్చినయపుడు♦నన్నుపవైతి
బాలు దూతను దొడ్డగఁ♦ బ్రస్తుతించె, దేల భవదీయబలముల ♦ నెఱుఁగ కకట.

వ॥ బహూక్తు లింకేటికి తని జయించుటకు నా కనుజ్ఞ నొసంగు మనిన నంత హిర
ణ్యుం డిట్లనియె. 172

క॥ బాలునిదర్ప మణంపఁగఁ, జాలవిచారమును బొందఁ ♦ జను నే యోహో
యీలా గైనను నగరే, వాలాయము జనులు దైత్య♦వంశాధీశా! 173

తే॥గీ॥ భానుకోపుని బనుపుము ♦ బాలుమీఁద, నతనిబంపిన జయమగు ♦ నట్లుగాక
నన్నుబొమ్మన్నఁబోయి సై♦న్యములతోడ, నర్భకుని నాజి నిర్జించి♦యరుగుదెంతు.

వ॥ అంత నగ్నిముఖుండు జనకుం గనుంగొని యిట్లనియె. 175

ఆ॥ వె॥ తండ్రి వినుము నీదు♦తమ్మని దారకు, నర్భకుండు దునిమె ♦ నాజిలోన,
వానిదూత వచ్చి ♦ వడి నస్మదనుజుని, వజ్రబాహుఁ దునిమి♦వైచెఁ గడిమి. 176

వ॥ తద్గర్వం బే నెట్లు సహింపఁజాలువాఁడ నా కనుజ్ఞనొసంగుము; త్రికరణంబుగా
సైన్యంబులతోడ వానిం బరిమార్చికాని నీసముఖంబున కెట్లు రానేర్తు? మున్ను
మహాకరాక్రమసంపన్నుండనై బలిసద్మనివాసుల జయించుట నీ వెఱుంగవే!
బ్రహ్మదత్తంబులగు కవచకార్ముకనానాదివ్యాయుధంబులు నాకుం గలవుగావున
నన్ను రణంబునకు నియోగింపనగునని పలికె; నిత్తెఱంగున నందఱుఁ బలుకు నవ

సరంబున సర్వార్థవిదుండగు సింహవక్త్రుండు వారలనందఱనివారించి శూరపద్ము నింజూచి తథ్యంబులైన వాక్యంబుల నిట్లనియె. 177

—* సింహవక్త్రుఁ డన్న యగు శూరపద్మునకు నీతిగరపుట *—

క॥ బాలేందుమౌళితనయుఁ, డీలామహిమాఢ్యు బాహు♦లేయుఁ డ్రిలోకీ
పాలకు దానవనాయక!, బాలుం డని మదినిఁ దలపఁ ♦ బాడియె నీకుఁ. 178

క॥ వర మొసఁగె నీకు నెవ్వఁడు, పరికింప నతండ కాదె ♦ బాలుం డితఁడుఁ
బరగు దదాజ్ఞను జగముల, కరయఁగ నుత్పత్తిలయము ♦ లనవరతంబుఁ. 179

క॥ విశ్వేశుఁ డతఁ డొసంగిన, యైశ్వర్యం బనుభవించి ♦ యతిగర్వమునఁ
విశ్వమున నూరకుండక, శశ్వద్బాధలను బెట్టఁ ♦ జనునే సురలఁ. 180

వ॥ నీవు బ్రహ్మేంద్రాదుల బాధించుటయు నింద్రతనయు చెఱనిడి విడువకుండుటయు నివి మొదలైన వృత్తాంతంబులు విని భగవంతుండగు శంభుసంభవుండు దేవతల యందు దయాళుండగుచు మనల జయించుటకు శాంతిపురంబునుజేరి యచటికి నందికేశ్వరగణంబులలోన వరిష్ఠుండైన యమ్మహాబలునిఁ బనిచిన నతనియందు దూతబుద్ధింజేసి తన్మహామహిమం బెఱుఁగనైతి. మఱియు నీ కీశ్వరుం డష్టోత్తరశత మహాయుగంబు లాయు వొసంగె నదియు సన్నిహితంబయ్యె; శక్త్యాయుధం బున మరణం బొసంగె నదిగావున శక్తిధరుండై సుకుమారుం డగు కుమారుండు ననుదెంచె నీకు ఘటనాఘటనసమర్థుండైన మహాదేవుమాయ నీ వెఱుంగనైతి, వేతాదృశబుద్ధి నీ కేల ప్రబలంబయ్యె; వివేక విశారదుండవై. 181

క॥ బందీగృహసంస్థితు లగు, బృందారకవరుల విడిచి ♦ ప్రియ మొప్పఁగ న
య్యిందుకళాధరసుతునకు, వందన మొనరించి యతని♦వచనమువలనఁ.182

ఆ॥ వె॥ నిర్భయుండవగుచు ♦ నిఖిలభోగంబులు, బొందియుండు మాత్మ♦పురమునందు
పుత్రమిత్రబంధు♦పోషణపరుఁడవై, దానవేంద్ర! మేరు♦ధైర్యసాంద్ర! 183

వ॥ అని యథార్థంబుగా సింహవక్త్రుం డాడిన వచనంబులు విని దోషాచరేంద్రుండు రోషఘూర్ణితరక్తలోచనుండును, విస్ఫురద్దశనవసనభాసమానుండును, స్రవ త్స్వేదకణసంవృతగాత్రుండును నగుచు నిట్లనియె. 184

క॥ భ్రాంతుఁడ! యేమి వచించె దొ, కింతయు మది లజ్జఁదొలఁగి ♦ యెదుటను నీ వ
త్యంతము భూతముల శిశు, న్వింతగఁ బొగడెదవు వంది♦విధమున నాతోఁ.185

క॥ బాలునకు మ్రొక్కుమనియెదు, నీలక్షణమెల్లఁ దెలిసె ♦ నిలువుము కుమతీ!
నాలావుబలము దొలఁగెనె, నీలగభం డొసఁగు వరము ♦ నీ వెఱుఁగవొకో. 186

క॥ చను మెందైనను వాయొ, ద్దను నీ వుండఁగవలదు ♦ తద్దయు ననుఁడుఁ
విని శూరుని కఠినోక్తుల, వనుజఁడు సింహాస్యుఁ డప్పు ♦ డతిఖిన్నుండై. 187

క॥ ఏ నెంత హితము సెప్పిన, వీనులఁ జేర్పం డితండు ♦ విపరీతముగా
మానసమునఁ దలపోయును, మానుగఁ దదభీష్టసరణి ♦ మఱి బలుకఁదగున్. 188

వ॥ అని నిశ్చయించి యతం డిట్లనియె. 189

క॥ నానాదివ్యాయుధములు, దానవవర! నాకు గలవు ♦ తథ్యంబుగ నీ
వానతి యిచ్చిన నీక్షణ, మేనుం భూతములతోడ ♦ నీసుకుమారున్. 190

వ॥ ఆహవంబున నిహతుంజేసి భవత్సన్నిధి కరుదెంచెద నని పలికి సింహముఖుండు సమరసంభ్రమవిజృంభితభయంకరాకారుం డయ్యె నంత. 191

క॥ శూరుఁడు విని సింహాస్యస, మీరితముఁ బ్రసన్నబుద్ధి ♦ నెంతయు ముద మిం
పారఁగ ననుజనితోడను, సారతరోక్తులను బలికె ♦ సభలో నెలమిన్. 192

క॥ నాధైర్యము నాబలమును, శోధింపఁ దలంచి యనిన ♦ సూక్తు లివి వృథా
క్రోధముఁ జేసితి నీవై, సాధుతరం బగును నీకు ♦ చరితము జగతిన్. 193

క॥ బాలకునికొఱకు నిస్తరి, నాలంబున కరుగ నీకు ♦ నర్హంబగునే?
బాలుం డిట వచ్చినచో, నాలాగునె నిన్నుఁ బిలుతు ♦ నతని జయింపన్. 194

వ॥ కావున నిప్పుడు గృహంబున కరుగు మని తమ్ముని వీడ్కొలిపి యచ్చటనుండు నందఱినిఁ బనిచి శూరపద్ముం డంతఃపురంబునకుం జనియె; నంత నారాత్రి చనిన మఱునాఁడు. 195

—* కుమారస్వామి సింహాసుని జయింప జైత్రయాత్రకు వెడలుట *—

మ॥ చెలువున్ మీఱ కుమారుఁడు మణీ♦సింహాసనాసీనుఁడై
జలజాతోద్భవమాధవాదిదివిష♦త్సంఘంబు సేవింపఁగా
నలర న్వీరగణంబు మ్రోల నసం♦ఖ్యాధిక్యలక్షోన్నతిం
గొలువై వేడుక వీరబాహుసమరో♦గ్రుం గాంచి భవ్యంబుగన్. 196

ఆ॥వె॥ రథముఁ దెమ్ము వేగ♦రణమున కరుగఁగ, వలయు ననుఁడు స్వామి♦వచనమపుడు
వేడ్క నాలకించి♦వీరబాహుఁడు సెప్పెఁ, బవనుతోడ నతఁడు♦పటిమ మెఱయ. 197

వ॥ సత్వరంబుగఁ జని నానారత్నవిచిత్రితం బగు రథం బాయత్తంబుఁ జేసి తెచ్చిన సన్నిధికిఁ జని వీరబాహుండు విజ్ఞాపనం బొనర్పఁ గుమారుండు సింహాసనంబు డిగ్గి రథంబు నధిరోహించె నంత. 198

క॥ కమలాసనకమలేశ, ప్రముఖామరసంఘమెల్ల ♦ భాసుర లీలం
దమతమవాహనములపైఁ, గ్రమమొప్పఁగ నెక్కి రంబి♦కాసుతునాజ్ఞన్. 199

క॥ గరుడారూఢుం డయ్యెను, హరి పద్మజుఁ డంచ నెక్కె ♦ నమరేంద్రుండున్
గరమలర విమానంబును, నరదంబులపైఁ జెలంగి ♦ రల సైన్యపతుల్. 200

వ॥ ఇట్లు సమరసన్నాహసముత్సాహభరితులై వాహినీద్విసహస్రంబు లగు భూతగణం

బులతోడ, ప్రళయార్ణవకల్లోలమాలికాఘోషంబుల ననుకరింపుచు, బృందారక దుందుభులును, కర్కశకాహళికాపటహడిండిమాదిఘోషంబులు మొరయ, సురలు విరులవర్షంబులు గురియఁ బిట్టగ నట్టహాసంబులు సెలంగ నభంగవిక్రమంబులఁ బారావారతీరంబుఁ జేరిరి. 201

ఆ॥వె॥ అపుడు బహుళతాంగ♦హయసింధురపదాతి, చరణధుతపరాగ♦చయముచేత
పంకిలత్వమొంది ♦ పాథోధి దాటంగ, నలవియయ్యె నిఖిల♦బలములకును.

వ॥ ఇట్లు షణ్ముఖుండు సేనలతోడ నంభోనిధి దాటి పురియుత్తరద్వారపరిసరంబున విడిసె; నప్పుడు, 203

క॥ హరివిధులు శంభునందను, చరణంబుల కెరగి యనిరి ♦ జగదీశ! మహా
కరుణామతి! విను దానవు, పురము నిపుడు నీవు చేరఁబోల దనీశా! 204

గీ॥ ఇచట మీరున్నచో నిది♦యేఁగి వాఁడు, పోరికరుదెంచునప్పుడు ♦ శూరపద్మ
గర్వ మణగింపు మనవుడు♦క్రౌంచభేది, హరివిధులు సేయు ప్రార్థన ♦ మాలకించి.

వ॥ ఈక్షణంబ విశ్వకర్మను రావించి యొకపురంబు నిర్మింపు మనవుడు నతఁడు నానారత్నగోపురప్రాకారమంటపపరిశోభితంబును వివిధ, విచిత్రగృహాలంకృత రాజవీథీ మనోహరంబును, సకలవిభవాభిరామంబును, హేమనిర్మితం బగుట హేమాఖ్యంబును నగు నగరంబు నిర్మించి విజ్ఞాపనంబు గావించిన కుమారుఁడు దానిం గనుంగొని సంతోషించి రథంబు డిగ్గి యందొక్క దివ్యభవనంబునఁ బ్రవేశించె; నంత హరిబ్రహ్మాదులును నఖిలసేనాపతులును బ్రత్యేకంబ యథార్హస్థానంబుల నివసించిరి. 206

ఆ॥వె॥ శివకుమారుఁ గొలుచు ♦ సేనాపతుల పేరు, లేర్పరింతుఁ జెవుల ♦ కింపుగాను
వినుఁడు శౌనకాది♦విబుధపుంగవులార!, సావధానచిత్తు ♦ లగుచు నిపుడు. 207

వ॥ అని సూతుం డిట్లనియె; నమ్మహావీరులు శుభ్రుండును, మేఘమాలియు, శ్వేతశీర్షకరుండును, కపాలియు, అప్రసిద్ధుండును, చిత్రాంగుండును, జ్వలత్తాలువు, వజ్రభీముండును, ఉగ్రుండును, పిప్పలుండును, ఉగ్రభుండును, నందిసేనుండును, బ్రహ్మజుండును, బ్రహ్మసేనుండును, పద్మకుండును, కరాళుండును, దండుండును, పత్రకుండును, పశుపనేమియు, హుతవహుండును, పుష్పదంతుండును, రుద్రాకారుండును, హరుండును, మతిజిత్తును, కేతుమాలియు, వక్రుండును, బ్రహ్మకేశుండును, నదీపతియు, కళింగుండును, ఘోరుండును, అచ్యుతుండును అచలుండును, శాతుండును, చిత్రసేనుండును, భూరియు, శిలకుండును, మాజయుండును, మానవుండును, సింహుండును, ఉత్తరసింహుండును, ఉపతిష్ఠుండును జయుండును, శౌచుండును, మత్తకుండును, మతంగుండును, చండియు, మహాబలుండును, శ్వేతుండును, నీలవక్త్రుండును, సుబాహుండును, అందాభరణసఖుం

ఘుఁడును, కాకపాదుండును, పింగళుండును, సమాయుండును, మాధుండును, నికుంభుండును, కుంభశకుండును, పాలకుండును, విశిఖుండును, శతతాలుండును, హయగ్రీవుండును, అయుతాక్షుండును, సహస్రబాహుండును, అనంతుండును, వాముండును, మంగళకేశుండును, సోముండును, వజ్రమాలియు, చండుండును, అజముఖుండును, శరభుండును, క్రిందుండును, ఆఢకుండును, కబంధుండును, మేఘుండును, విజయుండును, విద్రుముండును, శాలికుండును, దండుండును, వ్యాఘ్రుండును, కాలపాశుండును, నిష్ఠురుండును, దశముఖుండును, కుముదుండును, భానుండును, ధనంజయుండును, వృషభరూపకుండును, శుచిముఖుండును అనలకేశుండును, సువక్త్రుండును, మత్తుండును, ఉన్మత్తుండును, నందియు, మనోభవుండును, వాయువేగుండును, సహస్రభాస్కరుండును, భానుకంపుండును, పతంగుండును, శుద్ధుండును, అనీకుండును, అసితుండును, సునాదుండును, సుమాలియు, మాలియు, అత్రియు, అసురకాలుండును, హరికేశుండును, జ్వాలాకేశుండును, వీరంద అష్టోత్తరశతసంఖ్యం బరఁగుదురు. 208

ఉ॥ అంత మురారిముఖ్యదివి♦జాళి నవాధికలక్షవీరు ల
త్యంతము షణ్ముహాస్తులును ♦ దండ భజింప నుతుల్ ఘటింపుచున్
వింతఁ జెలంగు భాసురన♦వీనమణీమయ భద్రపీఠిపై
సంతసమొప్పనుండె గిరి♦జాప్రియసూనుఁడు వైభవోన్నతిన్. 209

ఉ॥ నారదమౌని యంత కద♦నప్రియుఁ డాటను వేగ వచ్చి యా
శూరునిఁ గాంచి నీగురువు ♦ శుక్రుఁడు మత్సఖుఁ డెన్నఁ గాన నీ
కారయ క్షేమముం గలుగ ♦ నా వ్రతమం బగు నొంటుమాట నీ
తో రహిఁ జెల్పవచ్చితిని ♦ దోయధిదాటి పరాక్రమోన్నతిన్. 210

తే॥గీ॥ శంభుసూనుఁడు నీతోడ♦సమరమునకు, వచ్చె నతనికి భయపడ♦వలదుమదిని
సంగరమొనర్పనీకును♦జయముఁగలుఁగఁ, దపమొనర్చెదనని వేల్పు♦తపసిచనియె.

క॥ శూరుఁడు తదీయవచనము, సారెకు విని యలిగి నాకు ♦ సమరమొనర్పన్
భారంబౌనా యని చెంతను, ఘోరాఘోరులనుజూచి ♦ గొబ్బున మీరల్. 212

చ॥ జలనిధిఁ దోడితెం డనిన ♦ జయ్యన వారలుఁ బోయి వాని ను
జ్జ్వలగతిఁ దోడితేర నట ♦ వారిధిఁ గన్గొని శూరుఁ డిట్లనుం
దలఁపక యస్మదాజ్ఞ సు♦పథంబున నర్భకుభూతసైన్య మి
వ్వల విడువంగ వచ్చునె ల♦వంబు వివేకము లేక నీమదిన్. 213

వ॥ అనిన సముద్రుండు శూరపద్మున కిట్లనియె. 214

క॥ ఏలా నాపైఁగోపము, బాలుని వారించునట్టి ♦ పటిమయ నాకుం
జాలునె ? యతఁడు సురేశుఁడు, తూలిరి తద్భూతసైన్య♦ధుతధూళితతిన్. 215

గీ॥ అనుడు వనరాశివచనంబు ♦ లాలకించి, యరిగె మఘ్మముఖులీఁదన ♦ యాసురమాలి
యింతలో దూత లక్షలవృ ♦ త్తాంత మరసి, వేగఁజనుదెంచి పలికిరి ♦ వివరముగను.

మ॥ దనుజాధీశ్వర! బాహుశౌర్య మిరవొం ♦ దన్ ఖ్యాతిఁ జూపట్టె యం
బునిధిం దాటి సమస్తభూతతతిలోఁ ♦ బొల్పొంద నక్రౌంచభే
దనుఁ జేతెంచి పురాంతికంబున విచి ♦ త్రం బొప్ప భాస్వత్పురం
బును నిర్మించి మహేంద్రముఖ్యదివిష ♦ త్పుంజంబు సేవింపఁగన్. 217

—* శూరుఁడు భానుకోపు నని కనుపుట *—

వ॥ సకలవిభవంబులం జెలంగుచు నీతోడ యుద్ధంబునకు సన్నద్ధుండై యున్నవాఁ డని విన్నవించిన వారలవచనంబులువిని వీరబాహునివలన దగ్ధంబైనలంకాపురంబును గనుంగొనుచు, శూరపద్ముండు రోషభీషణాకారుండై కనుగవ కెంపుసొంపార నాక్షణంబ నిజాత్మజుండగు భానుకోపుఁదోడితెమ్మని దూతలం బనిచిన వారలరిగి తద్వృత్తాంతంబు నతనికెఱింగించిన, 218

క॥ బలము లసంఖ్యంబులు తనుఁగొలువఁగ రథమెక్కి భాను ♦ కోపుఁడు శౌర్యో
జ్జ్వలతన్ శీఘ్రము శూరుని,నిలయద్వారంబునందు ♦ నిలిపి రథంబున్. 219

వ॥ ఆస్థానంబున రత్నసింహాసనాసీనుండైన శూరపద్మునిసన్నిధికిం జని నమస్కారంబుఁ జేసి చెంత నిలిచిన, 220

క॥ శూరుండు సుతునిఁ గనుఁగొని, వారక వృత్తాంతమెల్ల ♦ వచియింప మహో
దారుఁ డలభానుకోపుఁడు, సారెకు నాలించి దనుజ ♦ చంద్రున కనియెన్. 221

క॥ జనక! చని యీక్షణంబున, ఘనసాహసమొప్ప భూత ♦ గణముల నెల్లం
దునుమాడి కలనఁ బాలునిఁ,గొని తెత్తు న్నీదుకడకుఁ ♦ గుతుకం బెసఁగన్. 222

వ॥ అనిన తనూజునివచనంబులు విని సంతుష్టహృదయుండై రణంబున కతనిం బనిపె నని సూతుండు సెప్పిన విని శౌనకాదులు కుతూహలభరితులై తరువాతివృత్తాంతం బెట్లయ్యె నని యడుగుటయు, 223

ఉ॥ రాజతశైలధామ! సుర ♦ రాజముఖామరపూజ్య! యామినీ
రాజకళావతంస! నగ ♦ రాజసుతాపరిరంభలోల! గో
రాజవరాధిరూఢ! ఫణి ♦ రాజసముజ్జ్వలభూష! వాహినీ
రాజలసన్నిషంగ! రతి ♦ రాజవిభంజన! భక్తరంజనా! 224

క॥ సవనాశనహృత్తామర, సవనాంచచ్చంచరీక ♦ సర్వేశ హరా
సవనాశనకృతినాట్యో, త్సవనానాదురితదూర ♦ సకలాధారా! 225

పంచ॥ ధరాధరాత్మజామనోజ్ఞ ♦ ధామ! ధామసన్నిభా!
సురాసురార్చితాంఘ్రిపద్మ ♦ సోమ! సోమశేఖరా!

చరాచరాదివిశ్వపోషణసార ! సారసాస్త్రసం
హారా! హారా త్రయీశిఖావిహార హారనిర్మలా! 226

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్త్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపగోత్ర కోదూరి
యెల్లనామాత్యపౌత్త్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున వీరమహేంద్ర
కాండంబునందు సర్వంబు
నేకాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధకాండము.

ప్రథమాశ్వాసము.

గౌరీప్రియ! భక్త
శ్రీగోద్రుమ! భైరకూరి ♦ లింగాత్మజము
ఖ్యాగలునృపవాంఛాప్రద,
శ్రీగళ! కరుణాంతరంగ! ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము రోమహర్షణతనయుం డగు సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

—* భానుకోపుఁడు యుద్ధసన్నద్ధుఁడగుట *—

సీ॥ భానుకోపుఁడు తండ్రి♦పనుపున శీఘ్రంబ, యాత్మగృహంబున ♦ కరుగుదెంచి
వజ్రనిష్ఠురమైన ♦ వర్మంబు మైఁ దాల్చి, మణికిరీటముఁ బెట్టి ♦ మస్తకమున
వివిధభూషణములు ♦ వేడుక ధరియించి, పీతపట్టంబును ♦ వెలయఁ గట్టి
మండలాగ్రము భుజా♦మండలిఁ గీలించి, చాపతూణీరముల్ ♦ సంగ్రహించి
యంగుళీత్రాణ మలర గో♦ధాజినంబు, చెలువుమీరంగ మణిబంధ ♦ సీమఁ గట్టి
మోహనాస్త్రంబులద్భుతం♦బులుగ మెరయ, భీకరాకారుఁ డగుచును♦ బెంపుమీర.

వ॥ మఱియుఁ దప్తజాంబూనదభాసమాన పీతాంబరధరుండును, ద్రోణప్రసూనమాలికాప్రభావిభాసురకంఠుండును, కటితటీఘటితకరవాలుండును, ననేకశస్త్రాస్త్రభరితరథకోటిసమన్వితుండును నగుచు దానవేంద్రసూనుండు త్రింశత్సహస్రతురంగసంయుతంబును, మహోన్నతంబును నగు రథం బధిరోహించి యిరుగెలంకుల జామరఛత్త్రపాణులును, తాంబూలపేటికాధారులును, కరవాలఖేటకధరులును స్వాదూదకపరిపూరితభృంగారుధరకింకరులును, కశాసూదికాన్యస్తహస్తులును పరివేష్టించికొలువ నిట్లు శూరాత్మజుండు పురంబు వెడలె; నలని

వెంట విజయుండును, దుర్జయుండును, నలుండును, నిమ్యుండును, మాయుం
డును, ముసలియు, గంటకుండును, ఖరమూర్థులును, దశముఖుండును, ముసలా
భుండును, మహాబలియుఁ, బిచండుండును, జాడుండును, భీమముఖుండును,
మహిషుండును, సుగ్రీబాహుండును, విష్ణుసేనుండును, విజయసేనుండును, నసుర
సేనుండును, సోమకుండును, మధూచ్ఛిష్టుండును, శశిభిత్తుండును, శిఖియును,
శూన్యకేతుండును, సూచీవక్త్రుండును, విమోకుండును నను పేరులంగల
సేనాధిపతులును, నియుతసంఖ్యాకవాహినులును నన్నియు రథగజాశ్వంబు
లును, శీఘ్రంబ నిర్గమించునపుడు. 4

సీ॥ పటహడిండిమభేరి ♦ చటులనిర్ఘోషముల్, తురగహేషారవ ♦ స్ఫురణములును
గంధేభసందోహ ♦ ఘనబృంహితంబులు, రథచక్రనిష్ఠురా♦రావములును
గజహయకంధరా ♦ ఘంటానినాదముల్, ఘనతరసైనికా ♦ క్రందనములు
సంవర్తసమయాబ్ధి ♦ జనితఘోషములట్లు, భూనభోంతరముల ♦ భోరుకొనియె
సైన్యపదధూతబహురజ♦స్సంఘమెల్ల, నబ్జబాంధవమండల ♦ మావరించె
వందిమాగధసంస్తుతి♦ధ్వనులు మించె, వాహినీభారమునను సు♦ర్వర చలించె. 5

వ॥ ఆసమయంబున. 6

క॥ ఊర్జితబాహుపరాక్రమ, నిర్జితభానుఁడగు దైత్య♦నిర్గమనంబుఁ
నిర్జరమౌని యెఱింగి గు,ణార్జవనిధి గుహునికడకు ♦ నరుదెంచె వెసన్. 7

క॥ చనుదెంచి శైలకన్యా,తనుసంభవుచరణములకుఁ ♦ దద్దయు నతుఁడై
వినుతి నొనర్చుచు నిట్లను, ఘనతర సంగ్రామకౌతు ♦ కంబు దలిర్పన్. 8

గీ॥ స్వామి! నావిన్నపము విన♦నలయు నిపుడు, కరుణతోడను యుష్మదా♦గమన మెఱిగి
శూరపద్ముండు దనసుతుఁ♦బోరికనిచె, బాల్యజితభాస్కరాటోపు♦భానుకోపు.

గీ॥ సైన్యములతోడఁ జనుదెంచె♦సత్వరముగ, కదనభూస్థలి సమ్మోహ♦కారకుండు
పటుపరాక్రమధుర్యుండు భానుకోపు, డతఁడు సామాన్యుఁడని యెంచ♦నగు నెమదిని.

వ॥ పూర్వకాలంబున హరి, బ్రహ్మ, యమ, వరుణుల గదనంబున మదం బణంచి
బ్రహ్మవిష్ణుల బ్రహ్మాస్త్రచక్రంబులు దక్కఁ బ్రచేతసు పాశంబును, దండ
ధరు దండంబును, బలాత్కారంబునఁ గొనియె. అసురాత్ము వధించుటకు నీ
వసమర్థుండ వగుదు వనిన నారదువచనంబులు విని మహామహుండైన గుహుండు
మందస్మితవదనారవిందుండై యిట్లనియె. 11

క॥ శశభముతోడ మృగేంద్రము, కరి కేసరితోడ, జంబు♦కము బెబ్బులితోఁ
గర మెదిరించిన చాడ్పున, మరమున నాతోడ వీఁడు ♦ దొడరుట యెల్లన్. 12

క॥ అని పలికి చెంగట మహా,ఘనబలుఁడగు వీరబాహుఁ ♦ గని యిట్లనియెన్
జని వేగ నీవు దుర్మదు, మనుజాశను పోరిలోన ♦ మద ముడుపనగున్. 13

వ॥ మఱియు విను మష్టాధికలక్షవీరులును, సహస్రవాహినులగు బలంబులతోడ నద్దురాత్ముని పురంబు నిరోధించి, సాలంబు నిర్మూలంబుసేసి, తత్సైన్యంబుల నక్కాణఁగించి మహోజ్వరుండవై సత్వరంబున మత్సముఖంబున కరుదేరవలయు; ననవుడు విని వీరబాహుండు మహాప్రసాదంబని యతని యనుజ్ఞఁ బడసి, 14

—* వీరబాహుండు యుద్ధమునకు వెడలుట *—

సీ॥ వీరలక్షణము లు ♦ ద్వేలమై కనుపట్ట, రత్నకోటీరంబు ♦ రాజిలంగ
కంఠంబునందు ము♦క్తాహారము లెసంగ, శ్రవణకుండలదీప్తి ♦ రహిఁ దలిర్ప
కాంచనసూత్రంబు ♦ కటితటి మెరయంగఁ, గంకణాంగదములు ♦ గరిమదనర
పద్మరాగప్రభా ♦ భాసమానోర్మిక, లంగుళీదళముల ♦ రంగుమీర
దండధరుఁ డొగి దండంబుఁ♦దాల్చినటుల, ఘనభుజామండలంబున♦ గదవెలుఁగఁ
బురహరుండు పినాకంబు ♦ బూనినట్లు, చండకోదండ మలర నుద్దండ పటిమ.

వ॥ మఱియు శరపూరితతూణీరబద్ధపార్శ్వుండును, కరవాలతోమరాద్యాయుధ భాసమానుండును, మేరుమందరకైలాసమహోన్నతరథారూఢుండును, శంఖ కాహళ నిస్సాణపటహరవాన్వితుండును, వీద్యమానలసచ్చామరపరిశోభితుండును, నభ్రంకషవైజయంతీపతాకాభిరాముండును, పూర్ణిమాసుధాకర విమల ముక్తాతపత్రుండును, వీణావేణుమృదంగధరపరివృతపార్శ్వుండును, వందిమాగధ జేగీయమాన నిజశౌర్యౌదార్యాదిగుణవిచక్షణుండును నగుచు యుద్ధసన్నద్ధుండై వెడలె, నయ్యవసరంబున మహావీరులగు సేనాధిపతులు రథారూఢులై తమతమ సేనలతోడ నతనివెంబడి చనిరి. మఱియు భూతసంఘంబులు సహస్ర వాహినులతోడఁ జనియె నిట్లు చను నెడ దత్సైన్యపదఘట్టనోద్ధూతపరాగనిచయంబులు సేనానిసమరాగమనంబు నుడువుటకుఁ బరతెంచుటంబలె బలంబు లావరింపకయమున్న దనుజపురంబుగప్పె నంత. 16

చ॥ అలఘుతరాట్టహాసము లు♦దగ్రతరార్భటు లుగ్రహుంకృతుల్
వెలయఁగ ధావనంబు లతి ♦ వేగముగా నితరేతరంబు వీ
రులు గడుమండలాకృతుల ♦ రూఢిఁజెలంగుచుఁ బోయి కొంద ఱు
జ్జ్వలగతి దైత్యరాట్పురము♦వాకిలిఁ గమ్మిరి దొమ్మి మీరఁగన్. 17

ఆ॥ వారికన్న మున్న ♦ వడి భానుకోపుండు, శంభుసుతుని శూరు♦సముఖమునకుఁ
బట్టి తెత్తుననుచు ♦ బ్రతినఁ బన్ని పురంబు వెడలి చనియె సైన్య♦వితతితోడ.

వ॥ అంత నయ్యసురసైన్యంబులు భూతసైన్యంబులంగనియు, పరకుఁగొనక కిలకిలార్భటుల నొనర్చిన విని భూతగణంబులును సింహనాదంబులు సెలంగ దైత్య సంఘంబులపైఁ గదిసిన. 19

—* అసురసైన్య భూత సైన్యముల యుద్ధము *—

గీ॥ దనుజవీరు లపుడు ♦ దారుణాకారులై, యధికరోషవశత ♦ నంపగములు
నిష్ఠురంబులైన ♦ నిఖిలాయుధంబులు, బరపి రపుడు భూత♦బలముమీఁద. 20

వ॥ ఇట్లు పరపిన వార లనూనాయుధఘాతంబుల భూతంబులకరంబులు ఖండితంబు
లయ్యెఁ బదంబులుఁ దెగియెఁ గాయంబులు విచ్ఛిన్నంబులయ్యె నట్లు బహు
విధంబుల బడలువడి మూర్ఛఁజెంది రంత, 21

క॥ కర మలిగి మగుడి భూతము, లురువడి నార్చుచును దైత్యు ♦ నొగి దైత్యునిచే,
హరిచే హరి, ద్విరదముచే, ద్విరదము, రథమున రథంబు♦ వెసఁ దునుమాడెన్.

వ॥ ఇవ్విధంబున భూతగణంబులచే నసురసైన్యంబులు హతంబగుటఁ గనుంగొని
భానుకోపుని సేనావిభుండు నలుం డనువాఁడు సత్వరంబుగా భూతసైన్యంబుల
మీఁద రథంబుఁబరపి కోదండంబునఁ గొనయం బెక్కిడి నిశితశరపరంపరలఁగురిసె.

గీ॥ తచ్ఛరాహతి భూతజా♦తంబులోనఁ, గొంద ఱుర్విని మూర్ఛనుఁ ♦ జెంది పడిరి
కొంద ఱరిగిరి వేగ ది♦క్కోణములకు, నదియుఁ గన్గొని పటురోష♦ మొదవ మదిని.

శా॥ సింహాస్యుం డను భూతనాథుఁడు సము♦జ్జృంభత్ప్రతాపంబునన్
సింహంబట్లు చెలంగుచున్ బటుగదన్ ♦ జేఁబూని రథ్యంబులన్
సంహారం బొనరించె దండధరు నో♦జన్ బోరి యద్దైత్యుఁడున్
సంహారోగ్రుఁడువోలె గన్గొన శిఖి♦జ్వాలావళుల్ గ్రక్కుచున్. 25

క॥ హీనిరణంబున నెదిరి య, నూనపరాక్రమము మీర ♦ నురుమాడి జయం
బేనుం గొనియెద నట్టుల, గానియెడలఁ గేలఁ గార్ముకముఁ బట్టుదునే? 26

వ॥ అని ప్రతినఁ బన్ని శరములు వర్షించిన, 27

క॥ అంతట సింహముఖుండు దు, రంతతదీయాస్త్రసమితి ♦ కభిముఖుఁడై య
త్యంత మతనియరదము దు, ర్దాంతపటిమ నెక్కి దునిమెఁ ♦ దచ్చాపంబున్. 28

గీ॥ దనుజుఁ డార్చుచు మగుడి ను♦ద్దండలీల, వజ్రనిష్ఠురమగు సింహ♦వదను మేను
దండతాడిత మొనరించె ♦ ఖండనమునఁ, బ్రకటతరసాహసోద్దండ♦పటిమ దనర.

వ॥ అంత సింహముఖుం డలిగి యన్నలునివక్షస్స్థలం బతినిష్ఠురంబులగు ముష్టిప్రహా
రంబుల నొప్పించి పదంబుల నవలీలఁ గేలంగొని జిఱజిఱఁ ద్రిప్పి నేలంజిదిమి
నూరువ్రయ్యలఁ జేసె నయ్యవసరంబున. 30

—* సింహాస్య చండుల యుద్ధము *—

క॥ చండుఁ డరుదెంచి కురిసెను, కాండసహస్రములు సింహు♦కాయమునను సిం
హుండును మృతుఁడై యన్నలు, దండముఁగొని చండునడచె ♦ దర్పముణంగన్.

వ॥ అంతఁ జందుండును దండధరుండునుంబోలె నిజభుజాదండంబున దండంబుఁద్రిప్పి సింహాస్యు నడచె; నిట్లన్యోన్యదండతాడితు లగుచు నిర్వురు మూర్ఛాక్రాంతులై ధరాస్థలిం బడుటంగనుంగొని రోషభీషణులగుచు రౌద్రింబున నీలమాయు లిర్వురు దలపడి రయ్యవసరంబున. 32

క॥ నీలుం దుద్ధతి దండముఁ, గేలంగొని మాయుమీఁదఁ ♦ గినుకను వైవన్
దూలుచు బలంబు మాయుఁడు, నేలంబడె మూర్ఛనొంది♦నిమిషార్ధమునన్. 33

వ॥ అంత మూర్ఛఁదెలిసి కోపోద్దీపితుండై మాయుండు మహాబలుండగు నీలు మీఁద శూలంబువైచిన నతండు గొంతతడవు మూర్ఛాక్రాంతుఁడై యంతలోన దెప్పిఱిల్లి కోపోద్దీపితుండై యారాక్షసువక్షస్థ్సలంబు కరతలంబులం బెట్టడచి కట్టలుక వానింబట్టి పెడకేలు గట్టి నిష్ఠురదంతంబుల నననిగళంబుఁగఱచి తద్రుధిరంబులఁ గ్రోలి విగతజీవుని జేసె నంత. 34

క॥ పూర్వము మూర్ఛాగతులై, యుర్విఁబడిన చండ సింహు ♦ లురుతరసంజ్ఞన్
బర్వ ధృతదండు లగుచున్, గర్వోన్నతి మెరయ మగుడఁ ♦ గదనోత్సుకులై. 35

వ॥ ఇట్లొండొరు లుద్దండత దండంబులుఁ ద్రిప్పుచుఁ బాదంబుఁ జూపిశిరంబును, శిరంబుఁజూపిపాదంబును, నొప్పించుచు, దప్పింపుచుఁ, జవంబు, బలంబు, నేర్పు, నోర్పు, ధైర్యంబు, శౌర్యంబు మెఱయఁ బోరుచు, 36

గీ॥ భూతగణపతిసింహుండు ♦ భూరిపటిమ, దండ మొగిఁద్రిప్పి వేసె నుద్దండలీల,
తోడనెతదీయుదండంబుఁ ♦ దునిమివైచె, దనుజుఁడునిరాయుధుండయ్యు ♦ ధైర్యమహిమ.

వ॥ మఱియు ధృతదండుండగుచు నతఁడు తోడ నిజభుజాబలంబుఁ జూపుచు. 38

క॥ కరమునను సారెసారెకు, నురువడి మర్దించెఁ జందుఁ ♦ డొగి సింహాస్యున్
గరమలుక నతఁడు చండుని, కరము విఖండితముఁజేసె ♦ ఘనదండమునన్. 39

వ॥ ఇట్లుఖండితంబైన తత్కరంబు భూరుహామునుండి శాఖయుంబోలె భూతలంబునం బడియె; నవ్విధంబునఁ బడిన నిజకరంబుం గొని వేఱొక్కకరంబునఁ జండుండు ప్రచండంబుగసింహనాదం బొనర్చుచు, సింహాస్యువక్షస్థ్సలంబునం బ్రయోగించిన నమ్మహామహుండు భయంకరంబున వానిపాదంబునం దన్నె;నది గనుఁగొని వియచ్చరులు హర్షోత్కర్షంబునఁ బొదలుచు నిట్లనిరి. 40

గీ॥ సింహ! దానవకుంజర ♦ శ్రేణిలోన, బహుబలాధికుఁ డితఁడు దోర్బల మెసంగ
నిద్దురాత్ముని బరిమార్పు ♦ మీక్షణంబ, యనెడు దివిజులవాక్యంబు ♦ లాలకించి.

వ॥ అతులభుజారంభుండగు సింహుండు మాతంగంబుపై కురుకు సింగంబు తెఱంగునఁ, బన్నగంబు నొడయఁ వైనతేయువిధంబున, వృషభంబుపై లంఘించు శార్దూ

లంబు చాద్పన, నద్దనుజుపైఁ గవిసి వానికపోలంబుఁ బగుల నడచి విగతప్రాణుం జేసి నయ్యెడ. 42

తే॥ విగతచైతన్యుఁడైనట్టి ♦ విమతుప్రాణ, పవనములుఁగొనిపోవఁగా♦భయము జెంది
యమభటులు సింహునడిగి త♦దాజ్ఞవడసి, యంతఁజేర్చిరి నిజనగ♦రాంతికంబు. 43

వ॥ ఇట్లు చండుండు దండధరాలయంబునకుం జనుటనెఱింగి యజముఖుం డను దానవుండు వికృతముఖుం డగుచు నెదిర్చి సింహాస్యుని నిలు నిలు మని గర్జింపుచుఁ దారసిల్లిన వానిం గని మహాబలుండగు మధుండను భూతసేనాపతి, యెదిరించె, నాసమయంబున, 44

—* మధ్వజముఖులయుద్ధము *—

క॥ అజముఖుఁడు వానిమీఁదను, నిజభుజశౌర్యంబు మెరయ ♦ నిష్ఠురబాణ
వ్రజముం గురియ మధుఁడు మద,గజమట్టల దచ్ఛరాళి ♦ గణియింప కొగిన్.45

వ॥ నికటస్థితం బగు నొక్కవటంబుఁ బెకలించుకొని ధరాతలం బద్రువ సింహనాదం బొనర్చుచు గిరికి నెగురు సింహకిశోరంబు చందంబున నజముఖునిరథంబుపైకి లంఘించిన, 46

గీ॥ అమ్మహాధ్వని విని గుండె♦లవిసి భీతి, దైత్యుఁడయ్యెడఁ దనచేతి♦ ధనువు విడిచి
వేపమానాంగుఁడగుచును♦వికలుఁడయ్యె, వానిఁగన్గొనిమధుఁడొక్క♦వాక్యమనియె.

క॥ నీవాకశూరుఁడవే యో హో, పెరచెద వాజిలోన ♦ నుండకుమింకన్.
వేవే చను మని పలికి మ,హాటవమటువైచి విడిచె ♦ నతనిరథంబున్. 48

వ॥ ఇట్లుల్లసంబులాడి మధుం డజముఖునిరథంబు వోవిడచిన నతఁడు శిబిరంబునకుం జనక శోకాకులుండై, 49

క॥ దురమున గవిసిన పగతుం, బరిమార్పఁగఁజాలనైతి ♦ మద్బాహుబల
స్ఫురణం బేటికి? నీగతి, ధరఁ బ్రిదుకుటకంటె మేల్గ♦దా నిధనంబున్. 50

వ॥ అని మనంబునం దలపోసి యద్దనుజుండు చలంబు నూలుకొల్పుచు యుద్ధసన్నద్ధుండై సింహనాదంబు సెలంగ ననర్గళంబుగా మార్గణంబులు వర్షింపుచు సత్వరంబుగా నమ్మధుని పెనుఁదగిలిన. 51

క॥ అతఁ డజముఖుఁగని నవ్వుచు,ధృతిమీరఁగఁ దిరిగి భూరితేజుండై యు
ద్ధతి వారించెను దచ్ఛర,వితతి నిరాయుధుఁడునయ్యె ♦ విస్మయలీలన్. 52

వ॥ మఱియు నవ్విధంబున నయ్యజముఖుం డనేకశరపరంపరలు పుంఖానుపుంఖంబులుగాఁ బరపినఁ గనలి మధుండు మునువలెఁ దచ్ఛరంబులు వారించి, తద్రథంబు కేలంగొని దనుజసహితంబుగాఁ ద్రిప్పి సముద్రంబునం బడవైచిన, నయ్యా

సుర నడుమ నమ్మహీతలంబునం బడియు ధృతిసెడక లేచి రోషంబున మధుని వక్షస్స్థలంబున ముష్టిఘాతంబుఁ గావించె; నంత, 53

క॥ పరిఘోజ్జ్వల మగు భుజమున, నురుతేజుఁడు మధుఁడు దనుజు • నురువడి నడచెఁ
సురనాథుఁడు వజ్రిహతి, ధరణీధరమువోలె భూరి • తరకోపమునన్. 54

వ॥ మఱియు నయ్యిరువురు భుజశౌర్యంబు లవార్యంబులై మెరయఁ గేశాకేశియు, బాహాబాహియు, ముదలైన సమరంబులఁ బోరుచు, మల్లులంబోలె భూతలంబునం బడుచు, లేచుచు, బహుప్రకారంబులఁ దమతమవిక్రమంబులఁ జూపి; రంత. 55

క॥ ఘనబలుఁడు మధుఁడు కపటం, బున ధారుణిఁ బడి నిజాంక • మున నిడి దైత్యున్
ఘనమండలపర్యంతము, దనపదమునఁ జిమ్మె నద్భు • తంబుఁ దలిర్పన్. 56

వ॥ అజముఖుండు ధరాతలంబునం బడి దిగ్గన లేచి యమ్మహావీరున కభిముఖుండై సత్వరంబుగా రౌద్రోద్రేకంబడరం జనుదెంచి యమ్మహావీరుండగు మధుండు లేచునంతలోన నతనియురంబుఁ గరతలంబున జరచి మాయచేత నదృశ్యుఁ డగుచు వైష్ణవచక్రంబుఁ బ్రయోగించిన. 57

క॥ అదియు నిరాయుధు మధునిం, గదనంబునఁ జెనక నీతి • గాదని వేగన్
గదియుచు నేసిన వానిన్, విదళించెన్ దత్కరంబు • విస్మయ ముదవన్. 58

వ॥ ఇవ్విధంబున నిజాయుధంబుచేతఁ గరంబుఁ దెగి యమ్మహాబలుండగు నజముఖుండు హతుండయ్యె; నంత, 59

గీ॥ అసురసేనాధినాయకు • లంద ఱలుకఁ, బూదమఁ బెల్లార్చి మధునిపై • భూతగణము
పైని శరవృష్టిగురిసి రెం • తే నిదాఘ, జలదములఁబోలికను మహా • శౌర్యమొసఁగ.

వ॥ అయ్యవసరంబున భూతసంఘంబులు భయాకులంబులగుట గనుంగొని మహాయుధుండును, నియుతవీరాగ్రగణ్యుండును, శాత్రవదండకుండును నగుదండకుండనువాఁడు నిశితశరజాలంబు లాభీలంబులుగా నిగుడింపుచు, గోపాలుండు గోవ్రజంబులపోలిక నసురబలంబులఁ బారదోలె; నప్పుడు, 61

ఉ॥ వానినిశాతబాణములు • వాడిగ నాట దురంబులోపలన్
దానవవీరులందఱు వి • దారితపాణులు ఛిన్నపాదు లెం
తేని విశీర్ణవర్ములును • నిర్దళితాంగులు నై మహాత్రిచేఁ
బ్రాణములం దొలంగిరి, వి • పద్దశ గూడు నెవ్వంతవారికిన్? 62

వ॥ మఱియు విగతప్రాణులంబోలె నున్మీలితనయనులై నేలంబడియుండువారును, మహాంభోనిధిస్వనంబులకైవడి నార్తరవంబు లొనర్చువారును, కర్ణనాశికాచ్ఛేదంబులవలన దుఃఖించువారును, దరిమిరోనివచ్చు నరిబలంబులం గని భయాకులచిత్తులగుచుఁ బరుగులెత్తువారును, నొక్కొకయెడ రిపుయోధులు గవిసిన భీతిఁ గుడుచుచుఁ జేయునది లేక యూరకనిశ్చేష్టితులై తెరబొమ్మలతెఱంగున నుండు

వారును నై చెల్లెడల దనుజబలంబులు పరాజయంబు నొందిన, 63
క॥ కనియదియు భానుకోపుఁడు, మనకోపముతోడ నవ్వుచు ♦ గఱచి బలురయం
బునఁ గోదండము సజ్యం, బొనరించి దిశల్ జలింప ♦ నుగ్రుం డగుచున్. 64
వ॥ ఆత్మగతంబున మదుపేతుం జేసి యొంచుక తడవునకతంబున, 65

—* భానుకోపుని ప్రథమ యుద్ధము *—

సీ॥ ద్విసహస్రవాహినుల్ ♦ శకటారి రసురులు, భిన్నభిన్నాంగులై ♦ చెలువుదక్కి-
పాఱిరి కొందఱు ♦ పరికింప దానవుల్, సాహస్రవాహినీ ♦ సంఖ్య లిపుడు,
నిలిచిరి గావున ♦ నే నిబ్బలముతోడ, సంగరం బొనరించి ♦ జయముఁ గాంతు
జయముఁగాంచకయున్న ♦ జగతి శూరున కేను, తనయుఁడగాననిఁ♦తగఁ బ్రతిజ్ఞఁ
జేసి రణభైరవప్రౌఢి ♦ భాసిలంగ, జవనసైంధవ బంధుర ♦ స్యందనంబు
సారథినిదోలుమనుచును♦జటులతరప,టిమనియోగించెఘనపరా♦క్రమముమెరయ.
క॥ ధృతలసకముష్టికుఁడై, యతులితగుణరావ మెసఁగ ♦ నస్త్రవితతు లు
న్నతి వర్షించెను భూత,ప్రతతిపయిన్ ఘర్మజలద♦పటలియుఁబోలెన్.
వ॥ అంత భూతసైన్యంబులు జన్యంబున మహాప్రతాపుని భానుకోపునిపైఁ గవిసి,
భూధరంబులును, భూరుహంబులును, మహాశిలలును, అతిఘోరంబులగు నాయు
ధంబులును నొక్కపెట్టునఁ బెట్టిదంబుగ వైచి సింహనాదం బొనర్చిన, నమ్మహా
మహుం డతినిశితంబులగు నంబకకోటుల నవియన్నియు దూర్ణంబ జూర్ణంబు గా
వించి. 68
తే॥ కుండలీకృతకోదండ♦కాండుఁ డగుచు, భానుకోపుఁడు మఱియును♦బహుశరంబు
లాజగురిసెనుశౌర్యవి♦రాజియగుచు, భూతతతిమీఁదఁ బుంఖాను♦పుంఖములుగ.
వ॥ అనిరయంబున నబ్బాణజాలంబు నీహారంబువిధంబున బాణిపాదాద్యవయవం
బుల విదళితంబులుచేసె. 70
తే॥ భుజబలప్రౌఢి భానుకో♦పుండు మఱియు, నట్టహాసం బొనర్చుచు ♦ నంబకముల
సారె వర్షించె నబ్భూత ♦ సమితిమీఁద, నంబువృష్టి నిదాఘమే♦ఘుంబుకరణి.71
వ॥ అయ్యవసరంబున భిన్నభిన్నాంగంబై రుధిరంబులు దొఱఁగ భూతసైన్యంబు
దైన్యంబు నొంది పలాయితంబయ్యె నయ్యెడ. 72
ఉ॥ భూతచమూపరాజయము ♦ పొరఁ గనుంగొని భూరికోపసం
జాతవిలోచనారుణిమ ♦ సర్వదిశావళిఁ గప్పుచుంప వి
ఖ్యాతబలోగ్రుఁ డుగ్రుఁడు భ♦యంకరదండముఁ గేలఁ ద్రిప్పుచున్
భీతిల శాత్రవుల్ నినద♦భీషణుఁడై చనుదెంచె నడ్డమై 73
వ॥ ఆసమయంబునఁ దదీయప్రతాపాటోపంబును గనుంగొని దనుజవర్యుం

దవార్యపరాక్రమధుర్యుండై సింహనాదం బొనర్చుచుఁ గోటికోటిసాయకంబు
లతనిశరీరంబునం బఱపె; నంత, 74

క॥ దంశంబున నుగ్రుఁడు ద,త్కాండావళి విదళితంబుఁ ♦ గావించె సము
ద్దండత, వెంటనె దనుజుఁడు, దండముఁగొని యుగ్రుమీఁదఁ♦దద్దయు వైచెన్. 75

వ॥ ఉగ్రుండును శౌర్యసముగ్రుండును మహోగ్రుండును నై తదీయదండంబు నిజ
దండంబున విదారితంబుఁ గావించి వెండియుఁ దత్సారథిని తురంగంబుల రథం
బును నేలంగూల్చె; నిట్లు దానవధ్వాంతమార్తాండుండును, శౌర్యసముగ్రుండును
నగు నుగ్రుచేత రథంబు భగ్నంబగుటయు నీడంబోక దానవేంద్రుండు మహో
జ్జ్వలం బగు వేఱొక్కరథం బెక్కి రణోత్సుకుండై, 76

గీ॥ నిశితబాణపరంపర ♦ నించి యతని,చేతిదండంబు దళితంబుఁ ♦ జేసి మఱియు
తీక్ష్ణనారాచచయముఁ ద♦ద్దేహమందు,మిగుల నాటించె విక్రమో♦న్మేష మలర.

గీ॥ ఉగ్రుఁ డయ్యంబకముల మ♦హోగ్రపటిమఁ,గేలవిదళించియటమీఁద♦లీలనెదిరి
భానుకోపునిరథముతో♦భానుబింబ, మంట వడిఁ జిమ్మెన మ్మెయి♦నాహవమున. 78

వ॥ అయ్యవసరంబున రథంబుతో నెగసివచ్చు భానుకోపుం గని భానుండు భయ
విహ్వలుం డగుచు, నిజాపరాధం బేమొకో యని చింతాకులస్వాంతుండయినంత
లోన నద్దనుజుండు రథంబు భగ్నంబుగా నేలంబడి లేచి యతిరయంబున, 79

ఆ॥ ఉగ్రునురముఁ బొడిచి♦యుగ్రతమెుఱయంగ, నంఘ్రియుగముఁ బట్టి♦యంబరమున
జవమెసంగఁ జిమ్మె♦సత్యలోకముదాఁక, భానుకోపుఁ డతుల♦బాహుపటిమ. 80

వ॥ అంత నయ్యుగ్రుం డూర్ధ్వలోకంబునుండి సుకృతక్షయంబువలన సుకృతియుం
బోలె ధరాతలంబునం బర్వతంబు కరణిఁ బడునంత నబ్భానుకోపుండు బ్రహ్మ
దత్తం బగుశక్తిం బ్రయోగించిన దానిచేత నుగ్రుండు బాధితుండై మూర్ఛిల్లి
పడియె. 81

క॥ ఉగ్రుఁడు భువి పడుటం గని, యుగ్రబలుండైన దండి ♦ యుర్వీధర మ
త్యుగ్రహమునఁ గొని దానవు, వగ్రహమున నేసి యార్చె ♦ విక్రమలీలన్. 82

వ॥ అంత భానుకోపుండు కోపోద్దీపితుండై యఖర్వం బగు న ప్పర్వతంబు సహస్ర
సాయకంబుల నూరువ్రయ్యలుగా ఖండించిన, 83

సీ॥ వెండియు దండి ప్ర♦చండరోషంబునఁ, జయ్యనఁ జాతవృ♦క్షంబు వెఱికి
స్యందనస్థితుఁడైన ♦ సారథి మర్దింపఁ, జనియె వాఁడు కృతాంత♦సదనమునకు
భానుకోపుం డంతఁ♦బటురోషమునఁ దీవ్ర,శరములు పదివేలు ♦ గురిసి మేఘ
గర్జన లలరంగఁ ♦ గడు దండినుదుటను , దచ్ఛరాహతి వ్రాలె ♦ ధరణి నతఁడు
దర్పితనఁ మాఱుపీక్షించి ♦ తగఁబినాకి, నెట్టన నెదిర్చి తొడఁదొడల్♦దట్టుకొనుచు
గరములనుబట్టి గమకించి ♦ గదియువేళ, భానుకోపుండుకోపించి♦బాహుపటిమ.

వ॥ నిశితవిశిఖసహస్రంబులు పినాకి యురంబునయం బరపిన నవియు నతని వక్షస్థలంబు గాడి సనియె; నంత, 85

గీ॥ వసుధపై వ్రాలె నాతఁడు ♦ వజ్రిచేతఁ, గూలునగమట్లు నయ్యెడ ♦ గుంపుఁ గూడి
భూతగణములు విక్రమ♦స్ఫూర్తిమెఱయ, భూధరంబులు భూజముల్ ♦బూని వడిని.

చ॥ కురిసిరి భానుకోపుపయి ♦ ఘోరతరంబుగ సింహనాదముల్
శరనిధిఘోషము ల్లడర ♦ సంగరధారుణి నంత దైత్యుఁడు
ద్ధురగతి వానినన్నిటినిఁ ♦ దోడనె భూరిశరాళిఁ ద్రుంచె భీ
కరపటుసాహసస్ఫురణఁ ♦ గన్గొని వేల్పులు బిచ్చలింపఁగన్. 87

వ॥ మఱియు నమ్మహాబలుండు నిశితమార్గణంబుల ననర్గళంబుగాఁ బరపినఁ దచ్ఛరాహతులకు నిలువంజాలక భూతగణంబులు పలాయితంబులయ్యె; నదియుం గనుంగొని సుకుమారాంగులును, సర్వాభరణభూషితులును, సర్వలక్షణసంపన్నులును, ధనుర్విద్యావిశారదులును నగు నఖండరుద్రదండార్కసిరంజనకపాలకాండలోచనులాదిగాఁ గల లక్షవీరులు పంక్తిగా రథంబులపై నాలీఢచరణు లగుచు విజృంభించి కార్ముకంబు లెక్కువెట్టి గుణధ్వనులఁ గావింపుచు నట్టహాసంబు సెలంగ నొక్కపెట్టున దానవేంద్రుమీఁద శరవర్షంబులు వర్షించి; రప్పు డబ్బాణంబుల నతండుఁ గొన్నింటిని నిజశరంబులం దునుమాడెఁ; గొన్ని వాడిములుకు లయ్యసురగాత్రంబు గాడి సనియె. 88

గీ॥ మఱియునసురుండు రోషంబు♦మదిఁ జనింప, శరసహస్రకోటులు మహా♦శౌర్య మొప్ప
వారినందఱఁ గుఱిఁజేసి ♦ వైచె వీర, వరులు నేడుమారులు భుజా♦వైభవమున. 89

వ॥ మఱియు వారికంటె నధికంబులైన శరంబులఁ దొడిగి ప్రయోగించి వానినన్నిఁటిని గ్రమ్మఱ నంతికంబుఁ జేర్చి; రంత నవార్యశౌర్యుం డగు నద్దైత్యవర్యుం డనేకకోటిసంఖ్యాకంబులైన సాయకంబులఁ బఱపి యవ్వీరుల శరాసనంబులఁ దునియలుఁ గావించె; నంత, 90

క॥ వీరులు చాపాంతరముల, దారుణవిశిఖములఁ గూర్చి ♦ దైత్యునిమీఁదన్
వారకఁ గురిసిరి తచ్ఛర, వారము నారించుకొనుచు ♦ వరశౌర్యమునన్. 91

వ॥ ఇట్లు కురిసి సహస్రశరంబులఁ దద్రథంబును, నన్నిబాణంబుల సారథిని, నూఱు వాడితూపులఁ దురంగంబుల, ననేకశిలీముఖంబుల ధ్వజంబుల నేలం గలిపిన,

గీ॥ భానుకోపుండు కోపంబు ♦ భాసిలంగ, వేగ వేఱొక్క రథమెక్కి ♦ వివిధమార్గ
ణము లనేకసహస్రముల్ ♦ నాటనేసి, వీరబృందంబుమీఁదను ♦ విజయమెసఁగ.

వ॥ అప్పు డయ్యఖిలవీరులును గంటకితాంగులునుంబోలె బాణావృతసర్వాంగులునై విగతోత్సాహులును, విగళద్రుధిరప్రవాహులును నగుచు బఱచి; రంత, 94

గీ॥ వీరసింహుండు వారలవిధ మెఱింగి, సమరకోలాహలస్ఫూర్తి సంఘటిల్ల
నస్త్రవితతులఁ గురియుచు నరుగుదెంచె, నతులసంగ్రామభీమసాహసమెసంగ.

క॥ అతని శిలీముఖవితతుల, నతిరయమునఁ ద్రుంచివైచె నాహవమునం దుర్
ధృతిశాలి భానుకోపుఁడు, శతకోటిసహస్రవిశిఖసంఘముల వెసన్. 96

వ॥ మఱియుఁ గోపంబు గదుర నద్దనుజుండు దంభోళిసదృశంబు లగు శరంబులఁ
బఱపిన, 97

గీ॥ వీరసింహుండువిక్రమోద్వేలుఁడగుచు, నవియునన్నియుఁ దునిమి సహస్రవిశిఖ
ములనుమఱిపూనిపటుశౌర్యకలనమెఱయ, దనుజునురమునఁనిగుడించెదారుణముగ.

వ॥ ఇట్లు భానుకోపుండు తదీయసాయకంబుల జర్జరితాంగుండై రుధిరంబు దొరుఁగ
నించుకసేపు సొల్లంబోయి మనంబునఁ గోపంబు దీపింప సకలశత్రుసంహార
కం బగు నారాయణాస్త్రంబు నారిం బోసి సమంత్రకంబుగాఁ బ్రయోగించిన
నదియు ననేకరూపంబుల సకలభువనభయంకరంబై, సముజ్జ్వలప్రభాభాసితదశది
శాంతరాళంబై సముద్రఘోషఘూర్ణితరోదసీకుహరంబై చనుదెంచునవసరంబున,

క॥ దానికిఁ బ్రత్యస్త్రము సం, ధానము గావింప నతఁడు దలఁపఁగ నది యా
లోనన వక్షస్స్థలి నొం, తేని వడిం దాఁకి యతని నేలం గూల్చెన్. 100

వ॥ ఇట్లు వీరసింహుండుఁ గూలుటం గని వీరమార్తాండుండు క్రోధవిహ్వలుం డగుచు
గుణధ్వనిం జేసి యెదుర్కొనిన నతనిం గని దనుజేంద్రుండు ప్రచండకాండంబుల
నిగుడించి తత్కోదండంబు ఖండించి నిటలతటంబున శరపటలంబు నించిన
నతండు వేఱొండు చాపంబుఁ గొని సజ్యంబుసేయునంతలో నసురుం డనే
కాస్త్రంబులఁ దత్కార్ముకరథరథ్యంబుల ఖండించి నేలం గూల్చి మఱియుం బెడి
దంపుటంపము లేకునూర్లు గాఁడ నేసి యార్చి పేర్చిన, 101

మ॥ అతిరోషంబున భీషణధ్వనులతో నవ్వీరమార్తాండుఁ డు
ద్ధతిచే నాత్మరథంబునుండి వెస నద్దైత్యేంద్రవక్షంబుపై
ధృతి లంఘించి తదీయకార్ముకము నొంతేఁ ద్రుంచివైచెన్ రణ
క్షితి దూరంబుగ ఘోరనిస్తులసముజ్జృంభత్ప్రతాపోన్నతిన్. 102

వ॥ అప్పు డప్పలలాశివర్యుండు ధైర్యంబు సెడక యమన్దోత్కర్షంబునఁ గటికలితం
బగు కరవాలంబుఁ బెఱికి వీరమార్తాండు నురంబు రుధిరంబు దొరుఁగఁ బొడిచిన
వానికవచంబు విదళితం బయ్యె. 103

గీ॥ అపుడు వీరమార్తాండుఁ డుదగ్రవృత్తిఁ, గేలదండంబుఁ గీలించి కినుక మెఱయ
రక్కసునురంబు నేయదుర్వారలీల దానఁ, దుమురయ్యెఁ గవచంబు దైత్యునకును.

వ॥ అంత నద్దానవుం డాగసి మఱియుఁ గోపంబు గదుర గరవాలంబునఁ దత్ఫాలంబు
నేసిన నవ్వీరమార్తాండుండు నేలం గూలె; నదియుం గన్గొని సోమయాజేశుఁడు

డగుచు వీరరాక్షసుం డతిరయంబున జనుదెంచి యద్దనుజుపై సునిశితాస్త్రంబు లనేకంబులు నిగుడించిన, 105

క॥ దానవుఁ డయ్యస్త్రంబు ల,నూనపరాక్రమను ద్రుంచి ♦ నూఱుశరంబుల్
బూని దునిమెఁ దత్సూతుని, భూనభముల సింహనాద♦ములు బిక్కటిలన్. 106

ఆ॥ వీరరాక్షసుండు♦వేఱొక్కసూతుని, రథమునందు నిల్పి ♦ రభసమెసఁగ
భానుసదృశమైన ♦ భానుకోపుకిరీట, మవని గడపె శరస♦హస్రములను. 107

వ॥ దాన లజ్జాన్వితుండై భానుకోపుండు, 108

క॥ అపరిమితబలుఁడు దనుజుఁడు, నిపతిత మగు దివ్యరత్న♦నిర్మితమకుటం
బపుడు శిరంబున నిడుకొని, విపులక్రోధానలంబు ♦ వెలయఁగఁ గడిమిన్. 109

వ॥ వీరరాక్షసుబాణాసనంబు నిశితశరసహస్రంబుల ఖండించె; నంత నవ్వీరరాక్షసుండు నొండొకవిల్లు నందుకొనునంతలోన భానుకోపుఁడు కోపాటోపంబున బ్రహ్మాండకటాహంబుఁ బగుల క్ష్వేడారవం బొనర్చుచు నిష్ఠురంబు లగు శిలీముఖంబులఁ దద్రథంబు భగ్నంబుఁ గావించిన, 110

ఆ॥ వీరరాక్షసుండు ♦ వేఱొక్క రథ మెక్కి, ధనువుఁ గేలఁగొనుచుఁ ♦ దారసిలఁగ
నపుడు భానుకోపుఁ ♦ డతనిశరాసన, మధికతీవ్రకోప ♦ మడరఁ దునిమె. 111

మ॥ అసదృక్ప్రాభవు నంత విస్ఫురితకో♦పాటోపుఁడై వీరరా
క్షసుఁ డుద్యద్గతి శక్తి వైచి గరిమన్ ♦ గర్జాధ్వనిన్ జేయ రా
క్షసనాథుం డగు భానుకోపుఁ డదియున్ ♦ ఖండించె వేగంబునన్
దెస లల్లాడఁగ నార్చుచున్ సునిశితో♦ద్దీప్యచ్ఛరౌఘంబులన్. 112

ఆ॥ అంత రథముఁ డిగ్గి ♦ యావీరరాక్షసుఁ, డసురు రథముతోడ ♦ నభ్రమునకు
నెగయఁజిమ్మి నతఁడు ♦ గగనతలంబున, నిలిచి యట్టహాస♦నినద మొప్ప. 113

వ॥ అవ్వీరరాక్షసువక్షంబున మహాఘోరం బగు శక్తిఁ బరపె; నత్తఱిఁ దదీయఘట్టనంబున మూర్ఛాగతుండై నేల నొరగంబడె; నిట్లు పడుటఁ గనుంగొని వీరాంతక, వీరమాహేశ్వర, వీరపురందర, వీరమహేంద్ర, వీరధీరులు ఘనాఘనంబులట్లు నిబ్బరంబుగాఁ బెడబొబ్బలిడుచు శరాసనంబులఁ గొనయంబు లెక్కించి ఘోరనారాచంబులు భానుకోపునిపైఁ గురిసిన, 114

మ॥ అలఘుప్రాభవ భానుకోపుఁడు మహా♦దద్రిస్థిరత ప్రభా
విలసత్స్యందన మొందు నెక్కి పటుదో♦ర్వీర్యంబు శోభిల్ల ని
స్తులనారాచపరంపరల్ గురిసె దో♦ర్లో వీరబృందంబుపై
బలమొప్పారఁగ ఘోరసంగరకళా♦పాండిత్య మేపారఁగన్. 115

వ॥ ఇట్లు భానుకోపుం డవ్వీరులు నొండొరుం గడవ నద్భుతంబుగాఁ బోరునెడ వ

య్యసురవర్యతీవ్రనారాచంబుల నిర్వురు భగ్నమనోరథులును, మఱి యిద్దరు నిర్దళితరథాశ్వులును, నొకండు మూర్ఛాగతుండు నైరి; పిమ్మట, 116

క॥ గతతేజం బగు భూత, ప్రతతిం గని దనుజసేన ♦ పటుఘోషములన్
వితతాట్టహాస మొలయఁగఁ, గుతుకమున నటించె నోగి న♦కుంఠితగతులన్. 117

వ॥ మఱియుం గొందఱు శరాసనపాణులును, ఖడ్గఖేటకధరులును నై నెల్లెడలం బేరెంబులు వారుచు సంతసంబునఁ జెలంగిరి. 118

—* భానుకోపుని వీరబాహుఁ డెదిరించి పోరుట *—

క॥ ఈకరణి దైత్యయోధా, నీకము సెలగుటయుఁ గాంచి ♦ నిస్తులశౌర్యో
ద్రేకుఁ డగు వీరబాహుఁడు, శ్రీకరునిన్ శివకుమారు ♦ శ్రితమందారున్. 119

వ॥ నిజహృదయకమలంబున నిడుకొని వేదాంతవచనంబుల వినుతింపుచుఁ బినాకంబు శంకరుండువోలె సముద్దండకోదండంబుఁ గేలంబూని నిస్స్వపద్భుజగభయంకరం బగు సింజినింగూర్చి యాస్ఫాలనంబుఁ గావించిన, 120

మ॥ ప్రళయాంభోధిమహోర్మికాజనితశుం♦భద్ఘోషమో కాక ని
ర్దళదంభోజభవాండభాండచటుల♦ధ్వానంబొ నా దిక్కులన్
జెలఁగెన్ దద్ఘనఘోషముల్ గిరిగుహా♦శ్రేణిన్ బ్రతిధ్వానముల్
వెలయన్ సర్వజగద్భయంకరములై ♦ వేమారు దుర్దాంతతన్. 121

వ॥ అప్పు డమ్మహాధ్వని విని శరభనిర్ఘోషంబు లని సింహంబులును, సింహనాదంబు లని గజవ్యాఘ్రంబులును, గజవ్యాఘ్రఘూర్భటి యని మృగంబులును, భయాకులంబులై గుహాంతరంబుల విడిచి దిగంతంబులకుం బాఱె. 122

చ॥ అది విని భానుకోపుఁడు మ♦హాగ్రహమొప్ప గుణధ్వనిన్ భయ
ప్రదముగ నిట్లు చేసి కటు♦భాషల నిట్లను వీరబాహుతోఁ
గదనమొనర్ప వచ్చి తిటు ♦ కంజభవుండవొ? మాధవుండవో?
త్రిదశవరుండవో? నను నె♦దిర్ప గుహుండవొ? యేమి చెప్పుమా? 123

మ॥ ఒకనింగొల్చిన దూత వీ వకట గ♦ర్వోద్వృత్తి నీ కేల? వా
రక మాయాబల మొప్పఁ బూర్వ మసుర♦వ్రాతంబు మర్దింపఁ జూ
చి కటాక్షించితి నిన్ను దూత వనుచున్ ♦ శిఘ్రింప నేఁ డాజిలోఁ
బ్రకటింతున్ నిజవిక్రమస్ఫురణశుం♦భత్ప్రౌఢిమం జూడుమా. 124

వ॥ నిమేషమాత్రంబునం దొలంగక చక్క నిటుల నిలుతువేని భవన్మదం బణంచి దివిజులనందఱఁ బట్టి శృంఖలాబద్ధులఁ జేయుదు నని భానుకోపుండు గర్వోక్తు లాడిన విని వీరబాహుం డిట్లనియె. 125

క॥ ఏ మని పలికెదు దానవ, తామసమున నిపుడు పండి♦తంమన్యుఁడవై
వేమరు నీతోడను సం,గ్రామార్థిని నన్ను దూఁత♦గా నెన్నకుమీ. 126

క॥ బలశౌర్యంబులు దూఁతకుఁ, గలుగవొకో నీ కిం దేల ♦ కడు నభిమానం
బలఘుప్రౌఢిమ నాతోఁ, బలుమఱు సమరం బొనర్పు ♦ భాసురలీలన్. 127

వ॥ అని వీరాగ్రగణ్యుండును మహాబలుండును నగు వీరబాహుండు పలికిన భాను
కోపుండు రౌద్రోద్రేకంబునఁ బదిశరంబు లేసిన నతం డన్నిశరంబుల వానిని ఖం
డించె; నయ్యెడ, 128

క॥ శతసాయకములు దివిజ,త్ప్రతిరోధి నిగుడ్ప, వీర♦బాహుఁడు తావ
త్ప్రతిశరములనవియన్నియుఁ, బ్రతిహతములొనర్చె బాహు♦బలము దలిర్పన్.

వ॥ మఱియు దనుజుండు శరసహస్రంబులఁ బఱపిన వీరబాహుం డన్నియుఁ దన బాణం
బులఁ ద్రుంచి దైత్యునిమీఁద సహస్రమార్గణంబులు ప్రయోగించె; నయ్యసుర
వర్యుండును దశసహస్రమార్గణంబులఁ బ్రయోగించిన వియన్నియుఁ దుత్తుమురుఁ
జేసి వీరబాహునిపై లక్షనారాచంబులు నిగుడించె; సుపర్వోత్తముండును తావ
ద్విశిఖంబుల ఖండించి యసురమీఁద దశలక్షశిలీముఖలఁ గురిసె; నసురవైరియు
దశలక్షబాణంబుల వాని వారించి వీరునిపై శతలక్షలబాణంబులు వర్షించె;
నవ్వీరపుంగవుండు నంబకశతలక్షల నవియన్నియు భగ్నంబు గావించి దానవుని
మీఁద శతసహస్రకోటిబాణంబులఁ బఱపె; శూరసుతుం డన్నియువిశిఖంబుల
వాని దునుమాడి ప్రళయమేఘంబు కైవడి దేవవల్లభుమీఁద ననేకశరపరం
పరలు గురిసె; గుహానుజుండు నట్టహాసం బొనర్చి రోషభీషణుండై సంవర్తఘనా
ఘనంబుపగిది శూరాత్మజుమీఁద శతవర్షంబులు వర్షించె; నిట్లయ్యిరువురు
సమరంబు సలుపునెడ నతివిచిత్రంబుగా ధనుర్గుణారవస్తనితభయదంబును, ఖర
వాలప్రభాపటలసౌదామినీపరివృతంబును, శరాసారపిహితాశేషదిగంతరాళమం
డలంబును, నకాండధవళాతపత్త్రఫేనలాలక్ష్యమాణశరవాహినీమధ్యపరిభ్రమ
ద్రథమహీధరజాలంబును, తిర్యక్ప్రసారితబాణవిభావిలోకితపరస్పరముఖంబును
నై దుర్దినంబు సూపట్టె. 130

క॥ అనిమిషులయ్యును దివిజులు, ననిమేషతఁ జూచి రపుడు ♦ సమరక్రీడన్
ఘనబలుఁడు భానుకోపుఁడు, గని యాశరదుర్దినంబుఁ ♦ గడురోషమునన్. 131

వ॥ విజృంభించి వీరబాహునివివిధాస్త్రంబులును, శరాసనంబును ఖండించి నిదాఘ
మేఘంబు కైవడి గర్జారవం బొనర్చిన, 132

ఆ॥ వీరబాహుఁ డంత ♦ వేఱొక్కవిల్గొని, యస్త్రతతులఁ దునిమె ♦ నసురువిల్లు
దానవుండు నొండు♦ధనువుఁ గైకొని వేగ, మౌర్వరవము దెసలఁ♦బర్వఁజేసి. 133

వ॥ అనేకబాణసహస్రంబుల నతనివక్షంబు గాడ నేసిన, 134

క॥ కోపమున వీరబాహుఁడు, దీపించుచు గడిమి సప్త♦తీవ్రశరములన్
బాపాత్ము దనుజుమకుటము, భూపతిత మొనర్చి యార్చె ♦ భుజబల మెసఁగన్.

ఉ॥ దానవమౌళి వేఱొక యు♦దంచితరత్నకిరీటమున్ దలన్
బూనఁగ నంతలోఁ గవచ♦మున్ దునిమె న్నిశితాస్త్రపంక్తి నెం
తేనియు వీరబాహుఁ డతి♦తీవ్రపరాక్రము మెప్ప నప్పు డా
భానుఁడు భానుకోపునివి♦పద్దశఁ జూచి చెలంగెఁ బ్రీతుఁడై. 136

వ॥ అంత భానుకోపుం డలుక వొడమ శరాసనంబు సజ్యంబు గావించి గుణధ్వనిం జేయుచు నిష్ఠురనారాచసహస్రంబులు వీరబాహులలాటంబున నాటించిన. 137

క॥ నాటినఁ దద్బాణంబులఁ, బాటవమునఁ బెరికి వీర♦బాహుఁడు మఱియున్
మేటిగ మహార్వీరవములు, బాటిలఁ గను నట్టహాస♦భాసురుఁ డగుచున్. 138

క॥ దనుజుని శిరమున వక్షం,బున బాహాసంధులందు ♦ భుజములయందున్
సునిశితశరసంఘంబులు, ఘనవహ్నిజ్వాలలట్లఁ ♦ గడువడి బరపెన్. 139

వ॥ ఇట్లు పరపిన దనుజుండు నుల్లంబు తల్లడిల్ల శరాసనకోటి విన్యస్తహస్తుండై మూర్ఛాగతుం డయ్యె. 140

గీ॥ పాపపుంజస్వరూపుఁడౌ♦భానుకోపు,తనువుఁ గురక్తధారాప్లు♦తంబు నగుచు,
పుష్పితంబైన కింశుక♦భూజమట్లు, చూడఁ దనరారె సంగర♦క్షోణి నపుడు. 141

వ॥ మఱియు నిమేషమాత్రంబున రాక్షసబలంబుపైఁ గవిసి వీరబాహుఁడు త్రిపురంబులఁ బురాంతకుండునుంబోలె రౌద్రోద్రేకంబున విజృంభించుచు సహస్రకోటి సంఖ్యాకంబు లగు నస్త్రంబులఁ బుంఖానుపుంఖంబులుగాఁ బ్రయోగించి సకల దనుజబలంబులఁ బొరిగొనియె; నయ్యవసరంబున. 142

సీ॥ సంగ్రామధారుణి ♦ శరదళితంబులై, దానవవీరుల♦తలలు వరుసఁ
గనుపట్టె బాణభ♦గ్నంబులై కొన్నియుఁ, బాథోధిలోపలఁ ♦ బడియెఁ గొన్ని,
పర్వతశిఖలను ♦ భాసిల్లె మఱికొన్ని, బహునదీనదములఁ ♦ బడియెఁ గొన్ని,
యంతరిక్షమునందు ♦ నలరారెఁ గొన్నియు, బ్రహ్మాండగతములై ♦ పరఁగెఁ గొన్ని
తనరె మఱికొన్ని యాత్మకాం♦తాజనముల,మ్రోలనత్యంతసంతాప♦మూలమగుచు
భయదముగ నాడె మింటఁ గ♦బంధసమితి, యెల్లెడలఁ బ్రేతసంఘంబు ♦ లుల్లసిల్ల.

వ॥ మఱియు నయ్యవసరంబున మేదోమాంసకర్దమభూయిష్ఠయుఁ, గేశశైవాలాభీలయు, నిర్దండధవళఛత్రఫేనమండలమండితయు, లుఠద్విపులశీర్షోపలదుర్ధర్షయు, ననేకకీకసవిసరశుక్తిపేశిసంయుక్తయు నగుచు రక్తనది ప్రవహించె; నవ్వేళ నుపరిభాగంబునఁ బరిభ్రమించు కాకకంకంబులును, బిశితంబును మెసవనుంకించు ఫేరవంబులును, గోలాహలంబులఁ జెలంగు పిచాచనిచయంబులును గలిగి సంకులంబుగ సమరాంగణము చూపట్టె. 144

క॥ అరిది వీరబాహుని, నారాచమహానలంబు♦నఁ దితిసుతుల్
బోరిన్ మృతులై కూలఁగ, వారలఁ గని భూతసైన్య♦వరు లవ్వేళన్. 145

ఆ॥ విగతమూర్ఛులగుచు ♦ వేగంబ లేచిన, భూతవితతితోడఁ ♦ బోలుపెసంగ
నృత్తగీతవాద్య♦నిపుణత నన్యోన్య, మలరి రవుదు లసిత♦హాసితు లగుచు. 146

వ॥ అంత నబ్భానుకోపుఁడు విగతమోహుండై బహుప్రకారంబుల హతంబులైన నిజసైన్యంబులం గనియు, నృత్తగానవినోదంబులం జెలంగు నశేషదివిజసైన్యంబుల నవలోకించియు నత్యంతచింతాకులస్వాంతుండై, 147

క॥ నాతోఁ బోరినవారలు, భూతలమున నపజయంబుఁ ♦ బొందుదు రోహో
యీతఁడు మహాబలాఢ్యుం, డీతనితోసాటియగు న ♦ యితరజనుఁ డిలన్. 148

క॥ అని నిముసంబున నితనిన్, దునుమఁగ లేకున్న ధను♦వుతో జ్వలదనలం
బునఁ జొత్తునని ప్రతిజ్ఞన్, దనరంగావించి కినుక ♦ దైత్యేంద్రుఁ డాగెన్. 149

వ॥ మహోన్నతంబైన సింహంబుఁబోలె గర్జింపుచుఁ దీక్ష్ణశరసహస్రంబులు వీరబాహుపయిం గురిసిన, 150

గీ॥ వీరబాహుఁడు తాదృశ♦విశిఖవితతి, ఖండితంబు నొనర్చెఁ ద♦త్కాండసమితి,
మఱియునిగుడించెనిష్ఠురాం♦బకసహస్ర,ములుత్రిదశవైరిపై శౌర్య♦మునమెఱయఁగ.

క॥ బలశాలి భానుకోపుఁడు, చలమొప్పఁగ నయ్యశేష♦సాయకతతులన్
బలుతునియలు గావించెను, విలసద్విశిఖములఁ గోప♦విహ్వలుఁ డగుచున్. 152

వ॥ మఱియు నిష్ఠురంబు లగు దశసహస్రాస్త్రంబులు నిగుడించి యతని రథాశ్వంబులను, సూతుని బరిమార్చిన నంత భూతసేనాధ్యక్షుండు కోపాటోపంబున వేఱొండు రథం బధిరోహించి యున్నూరుబాణంబుల రథాశ్వంబులను, నన్నిశరంబుల సారథిని శరాసనంబును ఖండించివైచిన, 153

గీ॥ రాక్షసేంద్రుండు వేఱొండు ♦ రథము నెక్కి, భాసురముగ శరాసన♦పాణి యగుచు
సప్తశరములు కులిశాభ♦సాయకములు, వఱపె నవ్వీరబాహుపైఁ ♦ గ్రోధ దనర.

వ॥ వీరబాహుండు దద్బాణఘట్టనల నించుకవిషాదంబు నొందియుఁ జలంబు నూలుకొల్పుకొని రౌద్రోద్రేకంబునఁ బదునాల్గుశరంబుల శరాసనంబు విదళితంబుఁ జేసి యుద్ధనుజకుంజరుండు గంపంబునొంద సింహనాదంబొనర్చుచుఁ గ్రమ్మర సహస్రవిశిఖంబులం దద్రథంబును దురగంబుల సారథిం దెగటార్చి భూగతంబులం గావించి యంత నిలువక నిశితశతశిలీముఖంబుల నతనివక్షస్స్థలంబు భేదించిన,

గీ॥ దాన నంతఁ బ్రకోపించి♦దానవుండు, వేఱొకమహోన్నతరథంబు ♦ వేగ నెక్క-
నంతలోనన దునుమాడె ♦ నతని వెనుక, నలరుఁదూణీరముల సహ♦స్రాంబకములు.

వ॥ అంత నద్దానవేంద్రుం డతనితోడఁ బవరంబుసేయ శక్తుండుగాక విభ్రాంతుం

డగుచు నతని శరకౌశలంబునకు నాశ్చర్యంబు నొంది వీనిశరంబులకు మాఱు
ప్రయోగింప నెద్ది యని చింతించి, సర్వవ్యామోహకారకంబును, నఖిలభువన
భయప్రదంబును, నంగీకృతసకలలోకలోచనంబును, మహామాయాకరంబును,
మోహకమోహకంబును, భీషణభీషణంబును,నగుసమ్మోహనాస్త్రంబు సమంత్ర
కంబుగాఁ బ్రయోగించె నంత. 157

గీ॥ అఖిలభూతసేనాధిపుల్ ♦ స్వాయుధములు, దారుణంబుగఁ గుఱిసిరి♦దానిమీఁద
నదియుకొక్కింత లెక్కింప ♦ కస్త్రసమితి,వేగజనుదెంచెనాభూత♦వితతియద్రువ.

వ॥ అంత నవ్వీరబాహుండు నమ్మహాస్త్రంబుఁ గనుంగొని,సకలశస్త్రాస్త్రంబులాక్ర
మించి మహాభయంకరంబై యెవ్వరికిం దేరిచూడ నలవి గాక యనివార్యంబగుచు
నద్భుతంబుగా వచ్చుచున్నయది యిది యేమొకో యని వ్యాకులచిత్తుండగుచు
నుండె; నంతలోన నరుదెంచి యమ్మహాస్త్రం బమ్మహామహునితోడంగూడ
సకలభూతసైన్యంబుల నత్యంతమూర్ఛాగతులం జేసిన, 159

గీ॥ స్తంభములవోలెఁ గొందఱు,సైన్యనాథు,లరదములమీఁద నిశ్చేష్టు♦లగుచునిలిచి
రవనిఁగొందఱుతమతమ♦యాయుధములు,చేతనిడుకొనిమూర్ఛనుఁ♦జెందిరొగిని.

వ॥ అప్పు డవ్వీరులు బాలురకేనియుఁ జయింపనలవిగాని యుండిరి. 161

గీ॥ భానుకోపుండు సంతోష♦భరితుఁడగుచు, భూతసేనాధిపతులపై ♦ భూరివిశిఖ
తతులు వర్షించె సంగర♦ధరణియందు, రక్తసిక్తాంగులుగఁ జేసి♦రహిఁ జెలంగ. 162

వ॥ అదియఖిలం బెఱింగి సకలభూతహృదయనివాసుండును, దయాపయోనిధియు,
సచ్చిదానందవిగ్రహుండును సుకుమారాంగుండు నునగు కుమారుండు హేమకూట
పురంబున సకలసురగణంబులు పరివేష్టించి కొలువ దివ్యసింహాసనాసీనుండై
యుండి, యమ్మోహనాస్త్రంబు నివారింపఁదలఁచి మోహనాశంబును మహా
ఘోరంబును నగు నమోహనాస్త్రంబుఁ బ్రయోగించిన, 163

సీ॥ ప్రళయకాలాంభోద♦పటలధ్వనులువోలెఁ, బటుతరచిటచిటా♦ర్భటులు నిగుడ
సంవర్తమార్తాండ♦చండప్రభలఁబోల్కి, నుజ్జ్వలధగధగ♦ద్యుతులు వెలుఁగ
కల్పాంతసమయాగ్ని♦సునకీలలట్లను, మంటలు బురఁబుర ♦ మింటి కెగయ
విలయానిలంబుల♦వీఁక గరుద్వాత, విసరంబుఁ బిసఁబిసఁ ♦ దెసల విసర
పటుజవోద్వృత్తి బ్రహ్మాండ♦భాండ మవియ, సకలభువనంబులెల్లను♦ సంచలింప
ననదృశోద్ధతినరుదెంచి♦యలయమోహ, నాస్త్రమమ్మోహనాస్త్రంబు♦నవనినణఁచె.

వ॥ అప్పుడు వీరబాహుప్రముఖనిఖిలభూతసేనాధిపతులు నిదుర మేల్కాంచినవిధంబున
విగతమోహులై లేచి రిట్లు సమ్మోహనాస్త్రంబు నివారించి యయ్యమోహ
నాస్త్రంబు మఱల గుహాంతికంబుఁ జేరె నయ్యెడ; 165

క॥ వీరవరులెల్ల లజ్జా,పూరితహృదయులగుచు మన♦భుజబల మేలా
ఘోరశరప్రత్యస్త్రక్రియ, నేరకపోయితిమి గుహుఁడు ♦ నేఁడు కరుణతోఁ. 166

వ॥ మనలనందఱ రక్షించె నని సంతోషంబున వేదాంతగుంభితంబులైన స్తోత్రంబుల నప్పార్వతేయుని వినుతించి, భూతాధిపతులు మగుడ నద్దానవేంద్రునితోడ యుద్ధంబున కుపక్రమించిరి. 167

క॥ దురమునను భానుకోపుని, బరిమార్పఁగఁ దలఁచి చటుల ♦ భాసురశౌర్య స్ఫురణం బాశుపతాస్త్రముఁ, బరగం గైకొనియె వీర♦బాహుం డలుకన్. 168

—* భానుకోపుని పలాయనము *—

క॥ అది చూచి భానుకోపుఁడు, మదిలో భయమంది దీని♦మాఱుకొనంగన్ గదనములోఁ బ్రత్యస్త్రం, బదిసేఁ దెవ్వతి నెటులఁ ♦ నాజి నొనర్తున్. 169

వ॥ అని సత్వరంబుగా నగరంబున కరిగి, పాశుపతాస్త్రంబుఁగొని యితనితోడఁ బవరంబుసేయ మగుడివచ్చెద నని నిశ్చయించి, సూక్ష్మరూపంబున రథంబు విడిచి నానాదైత్యసమాకులం బగు పురంబుఁ బ్రవేశించి, రాజవీధుల నందందు నలరు నిందుకాంతోపలవేదులందు నెరవొందుచు శ్రుతిమరందంబులుగా నభినవగానంబులు విను దానవసందోహంబులను, ద్యూతక్రీడావినోదంబుల మోదంబునొందు రథ్యా వీరులను వీక్షింపుచు దివ్యరత్నవిచిత్రితంబగు నిజమందిరంబు సొచ్చి, మనోహరగాత్రలగు సుందరీజనంబులచేతఁ గృతోపచారుం డయ్యు నయ్యసురవరవల్లభుండు రణపరాభవంబువలన విన్ననై విన్నాణంబు దక్కియుండె. 170

క॥ అల భూతపతులు గోలా,హలరవము లొనర్చి రమరు ♦ లంబరవీధిన్ జెలువుగ విరులం గురిసిరి, పలుమాఱుఁ జెలంగె దివిజ♦పటహధ్వనులున్. 171

వ॥ ఆసమయంబున భూతగణంబులు వీరబాహునిం గని మన మిప్పుడు సని పురంబుఁ జొచ్చి వధూసమేతంబుగా దైత్యవరుం బట్టి తేవలయు నిదియ సమయం బని విన్నవించిన వీరబాహుం డిట్లనియె. 172

క॥ విదితముగ నెవ్వఁడేనియుఁ, గదనమునఁ బరాజయంబుఁ ♦ గాంచినచో వానివెనన్ మగుడఁజని భయ,ప్రదుఁ డగుట యధర్మ మండ్రు ♦ పండితు లుర్విన్.

వ॥ అతండు మగుడ యుద్ధమునకుం జనుదెంచెనేని సేన సంహరించెద నిదినిశ్చయంబని వీరబాహుండు పల్కిన విని భూతసేనాధిపతులు ప్రహృష్టాంతరంగు లగుచు నిజపురంబునకుం జనిరి. 174

గీ॥ భానుకోపున కగు పరా♦భవముఁ గాంచి, భానుఁ డపరాద్రి భీతిచే♦బఱెను బ్రాలె భూతసైన్యంబు జితదైత్య♦పుంజమగుచు, స్కందుసన్నిధిఁ జేరె నా♦నంద మొంది.

వ॥ ఇట్లు చేరి వీరబాహుప్రముఖనిఖిలసేనాధిపులు కార్తికేయుచరణారవిందంబుల కెఱఁగి సంస్తుతించి సకలవృత్తాంతంబును విన్నవించిన, 176

క॥ పరిపూర్ణకృపాదృష్టిన్, శరవణభవుఁ డఖిలభూత♦సైన్యాధిపులం బరికించి నిజగృహంబుల, కరుగని యానతిచె నిరుప♦మాదర మొదవన్. 177

భానుకోపుని . . యురము.

వ॥ వారు కుతుకంబు దనర బాహులేయుని యనుమతి వడసి నిజగృహంబులకుం జని రక్కడ, 178

చ॥ సుతుని పరాభవంబు విని శూరుఁడు దూతముఖంబున న్మహా
గ్రిత దనరార నేన రణరంగములోన సమస్తభూతసం
తతులను దద్విభుః విశిఖధారల గీటణఁగింతు నంచు ను
న్నతధృతిఁ బల్కి యాత్మసదనంబులు సేరగఁ బంచి దూతలన్. 179

వ॥ అద్దానవేంద్రుండు చింతాకులస్వాంతుం డగుచు నాత్రేయిఁ గడపి తదనంతరంబ యుషఃకాలం బగుడు లేచి కాలోచితకృత్యంబులు నిర్వర్తించి, 180

తే॥ అనుపమం బగు రత్నసింహాసనమున, దానవేంద్రుండు నివసించి తనబలంబు
నెల్లఁ దోతేర వేగ ననేకకోటి, దూతలనుఁ బంచె నిఖిలదిగ్వ్రాతములకు. 181

వ॥ అంత నద్దూతలు సని తత్తద్ద్వీపంబులఁ బర్వతప్రదేశంబుల నుండు సకలసైన్యనికాయంబుల వేగంబఁ దోడ్కొని వచ్చిన, 182

గీ॥ శూరపద్ముండు వైభవస్ఫురణ మెఱయఁ, గనకనిర్మితగోపురాగ్రంబు నెక్కి
సరస వీక్షించె నుత్కంతశతసహస్ర, సంఖ్యవాహిను లగు నాత్మసైన్యములను.

వ॥ ఇట్లు చూచి సంతోషభరితుండై గాంగేయమయం బగు నత్యున్నతగోపురాగ్రంబు డిగ్గి యంత, 184

సీ॥ ఇంద్రచాపప్రభ నెనయు మేఘముపోలె, రత్నచిత్రితధనుర్ధారి యగుచు,
విద్యుత్ప్రభాస్ఫూర్తి వెలయు నభ్రము లీల, సౌవర్ణదీప్తిని షంగుఁ డగుచు
శుభ్రఖగావళి సొంపొందు ఘనమట్లు, ద్రోణమాల్యాలంకృతుండు నగుచుఁ,
గైలాస మందర కనకాద్రుల జయింపఁ, దగునింద్రలోకరథంబు నెక్కి,
ప్రాసతోమరకరవాల పరశుదండ, భిండివాలాదిసాధనబృంద మలర,
ధ్వజము లభ్రగంగోర్మికావళుల నొరయ, దానవేంద్రుండు గదలె సోదరులతోడ.

వ॥ ఇట్లు జైత్రయాత్రాసముత్సుకుండై నిఖిలమంత్రులును మహాబలపరాక్రమవంతులగు సేనాపతులును రథారూఢులగుచు వెన్వెంటఁ జనుదేర రాజమార్గంబుఁ దాటి, గోపురద్వారంబు జేరి సింహవక్త్రతారకసుతు లగు నసురేశానాది శూరకులను, సేనాధిపతులనుం గాంచి ముందఱ నరుగ నియోగించి భేరీ, పటహ, కాహళ, డిండిమ, ఝర్ఝరాది ఘోషంబులును, వీణా, వేణు, శంఖ నినాదంబులును, తురంగసంఘహేషారవంబులును, మత్తమాతంగబృందబృంహితంబులును, రథచక్రనేమిధ్వనులును, సేనాభటసింహనాదంబులును, వంది మాగధకోలాహలంబులును, ప్రళయకాలార్ణవకల్లోలనిస్వనభయదంబు లగుచు మొరయ, ననేకసేనాసమేతుండై నానారత్నవిచిత్రితంబు లగు ఛత్రంబులనీడ శూరపద్ముండు సంగరాంగణంబున కరుగు నంత, 186

క॥ సేనాపాదోద్ధతమై, మానుగ ధూళీచయంబు ♦ మహినెగసి దివిన్
భానుని గప్పిన తమ మొం, తేనియుఁ గనఁబడె నకాండ ♦ దీపితమగుచున్. 187

వ॥ అప్పు డింద్రుండు తదాగమనంబు సేనానికి విజ్ఞాపనంబుఁ జేసి నమస్కరించి యిట్లని ప్రార్థించె. 188

క॥ కరుణార్ద్ర! భక్తవత్సల!, శరవణసంభూత! సకల ♦ జగదారాధ్యా!
దురితాత్ముం డగు శూరుని, బరిమార్పుము వచ్చెనిపుడ ♦ భండనమునకున్. 189

వ॥ అనియిట్లు పురందరప్రార్థితుండై స్కందుండు శూరసంహారంబున కుద్యోగించి సింహాసనంబు డిగ్గి సారథియైనసమీరణుం జీరి సత్వరంబుగా రథమ్ముఁ దెమ్మనవుడు,

క॥ పవనుఁడు పర్వతసదృశము, వివిధమణిప్రోజ్జ్వలంబు ♦ విభవాఢ్యంబున్
జవనాశ్వసంఘకలితం, బగు రథముం దెచ్చి నిలిపె ♦ నాక్షణ మెదుటన్. 191

తరల॥ హరివిరించిపురందరామరు ♦ లంఘ్రిసేవకులై మహా
పరమభక్తిని వెంటఁ గొలువ వి ♦ పంచికాయుతపాణియై
సురమునీంద్రుఁడు సారె బాడగ ♦ సొంపుమీర మహర్షులున్
వరుసఁ జేరి భజింప భాసుర ♦ వైభవోన్నతి రంజిలన్. 192

స్రగ్ధర॥ స్వర్గస్త్రీనాట్యభేరీ ♦ స్ఫురదురుమురజా ♦ స్తోకతూర్యస్వనంబుల్
భర్జింప న్వార్ధివీచీ ♦ ప్రకటపటురవ ♦ ప్రౌఢిమ న్నిండి దిక్కుల్
నిర్జాడ్యప్రజ్ఞవంద్య ♦ ద్విజగుణకథలున్ ♦ నిర్ఝరాంభోదశశ్వ
ద్గర్జానాదంబు లొప్ప ♦ గ్గరిమఁబొగడఁగా ♦ గాయకు ల్మ్రోలఁ బాడన్. 193

వ॥ మఱియు ధవళాతపత్రచామరధ్వజపాణులై గీర్వాణులు సకలోపచారంబు లొనర్ప సుబ్రహ్మణ్యుండు స్యందనారూఢుండై వెడలె, నపుడు, సకలసేనాధిపతులును, సర్వాభరణభూషితు లగుచు వివిధాయుధభరితంబులగు తేరు లెక్కి చనిరి; భూతగణంబులును సింహనాదంబు లొనర్చుచుఁ గోడనఁ జనిరి. 194

గీ॥ సకలసైన్యాంఘ్రిధృతధూళి ♦ సముదయంబు, లబ్జబాంధవమండల ♦ మావహించె
వేగ సన్నద్ధు లగుచును ♦ వీరులెల్ల, భండనస్థలిఁ జేరి రు ♦ ద్దండపటిమ. 195

వ॥ అంత నంభోధిచేత బాడబానలంబునుబోలె భూతసైన్యంబు లసురసైన్యంబులచేత నావృతంబు లయ్యె. 196

క॥ భూతంబు లపుడు భూజ, వ్రాతంబులు భూధరము ల ♦ వారిగ శిలలున్
దైతేయగణంబులపై, నాతతభుజశక్తి వైచి ♦ రద్భుత మెసఁగన్. 197

క॥ అల దైత్యవరులు కోపో, జ్జ్వలులై యార్చుచు మహోగ్ర ♦ శస్త్రప్రతతుల్
బలిమిమెఱయంగఁ గురిసిరి, చలముం బాటిల్ల భూత ♦ సంఘములపయిన్. 198

వ॥ మఱియు భూతాగ్రగణ్యులపై నానావిధాయుధంబులఁ బ్రయోగించినఁ బ్రళయకాలంబట్ల గణంబులు రౌద్రోద్రేకంబున నసురబలంబులపై కురికి యనివార్య

శౌర్యధైర్యంబు లడరఁ గాల్బలంబులచేతఁ గాల్బలంబులను, సైంధవంబులచేత
సైంధవంబులను, గజంబులచేత గజంబులను, నరదంబులచేత సరదంబులను,
బదియు నూర్వ్యయుసంఖ్యల నొక్కపెట్టఁ జక్కడంచి, నెక్కుడు చలంబున నుక్కు
మిగుల మఱియు నేనుంగులఁ దురంగంబుల నసురుల పాదంబులఁ గీలించి దిరి
రం ద్రిప్పి దెప్పరంబడరఁ బుడమిం జదిపి రంత, 199

క॥ భూతగణంబులు బఱపు మ,హాతతవృక్షాద్రిశిలలు ♦ నసురవరేణ్యుల్
స్ఫీతనిశాతనిజాయుధ,ఘాతంబులఁ దునియలుగను ♦ గావించి రొగిన్. 200

వ॥ మఱియు నసురులు మహాసంహారభీషణులై భూతగణంబులపై నానావిధాయుధం
బులఁ బ్రయోగించిన భూతగణంబులు పరిభూతంబు లగుచు భీతిం జెంది పఱచియు
మగుడ ధైర్యం బవలంబించి తాదృశంబులగు దండఖడ్గాద్యాయుధంబులఁగొని
యారక్కసుల ముక్కులుం జెక్కులుం గాళ్లును వ్రేళ్లును శిరంబులును గరంబు
లును నురంబులును నురుమాడి, రక్తవద్దనుజకబంధసంబాధ ప్రవాహినీభూత
శోణితకబంధంబులతోడ సమరాంగణంబు సూపట్టె; నంత, 201

గీ॥ అదిగనుంగొని యతిశూరుఁ ♦ డలిగి వెంట, రాగ ద్విసహస్రరథములు ♦ రథమునొకటి
దశసహస్రాశ్వయుతమును ♦ దనర నెక్కి, దశదిశలు నిండ సింహనా ♦ దంబొనర్చి.

—* ఉగ్రుఁడు సేప్పుం నతిశూరు హతమొనర్చుట *—

వ॥ భూతగణంబులపై ఘోరనారాచనిచయంబులఁ గురిసె నప్పు డుగ్రుం డను
భూతాగ్రగణ్యుండు ప్రళయకాలోగ్రుం డగుచు మహాఘోరంబుగా నార్చి
దండంబుఁ గొని ప్రచండకోపంబున నతిశూరునివక్షంబు బిట్టడచి కవచంబు
విదళించె; నంత, 203

క॥ అతిశూరుఁడు హృదయంబున, నతిశయకోపంబు గదుర ♦ నంబకతతులన్
శతసాహస్రము లేసెను, ధృతి నతనిశరీరమున రు♦ధిరము దొఱఁగన్. 204

వ॥ అంత నయ్యుగ్రుం డాగ్రహంబున నఖర్వం బగుపర్వతంబుఁ గొని దనుజనరదంబు
పై నేసినఁ దత్పతనంబున నది శతధా భగ్నం బయ్యె; నంత దైత్యుండు సమున్నతం
బగు నొండొకరథం బధిరోహించునంతలోన నద్దేవవర్యుండు పాదఘాతంబుల
నప్పవనజవంబు లగు తద్రథాశ్వంబుల నేలం గూల్చె. 205

గీ॥ అంత దైత్యుండు పటునిశి♦తాస్త్రశతము, లుగ్రుపై నిగుడించె న♦త్యుగ్రుఁడగుచు
వానిశరముల నతఁడు దు♦ర్వారమహిమ,దండమునఁ జెండివైచె ను♦ద్దండలీల. 206

వ॥ వెండియుఁ దద్రథంబు భగ్నంబుఁ జేసిన దాన నద్దానవుండు పూర్వప్రకారం
బున మహోన్నతంబైన వేఱొండు రథంబు నెక్కి ప్రళయాగ్నిసమప్రభంబును
మహాఘోరంబు నగు నాగ్నేయాస్త్రంబుఁ బఱపిన, 207

మ॥ అది కల్పాంతఘనాఘనోత్కరసము♦ద్యద్ఘోషము న్జేయుచున్
జదలున్ దిక్తటులు న్విభాసిలఁగ భా♦స్వద్దీప్తిఁ జూపట్టుచున్
జెదరన్ గ్రక్కుచు విస్ఫులింగతతులన్ ♦ శీఘ్రంబ యాయుగ్రునిన్
గదియం గన్గొని దాని వాఁడు నిజహృ♦త్కంజాతపీఠంబునన్. 208

గీ॥ గుహునిభజియించి తత్కృపా♦మహిమవలన
మ్రింగె నయ్యస్త్ర మదియట్లు ♦ మ్రింగఁజూచి
యలిగి దనుజేంద్రుఁ డాగి వాయు♦వాస్త్ర మపుడు
జలమయాంబుఁ బ్రయోగించె ♦ శౌర్య మెసఁగ. 209

క॥ భయదంబగుచుఁ దదస్త్రము, రయమునఁ జనుదెంచె బహుత♦రంగౌఘయుతం
బయివచ్చు జలధికైవడి, జయ మలరఁగ నుగ్రుఁ డదియుఁ ♦ జయ్యన మ్రింగెన్.

మ॥ బలురోషంబున దానవుండు మఱియున్ ♦ బ్రహ్మాస్త్రముం బూని యు
జ్జ్వలలీలన్ బఱపన్ దదస్త్రము చతు♦ర్వక్త్రంబు లింపొంద ది
క్కులు వెగ్గొంద నిజప్రభావములచే ♦ ఘోషంబులున్ మీఱ ని
స్తులవేగంబున నాస్యముల్ దెఱచుచున్ ♦ శుంభద్గతిన్ వచ్చినన్. 211

క॥ దానిం గైకొని యుగ్రుఁడు, సేనానిన్ సంస్మరించి ♦ శీఘ్రము మ్రింగెన్
మానుగ పూర్వం బట్లన, నానాస్త్రము లిట్లు మ్రింగిన ♦ ట్లని యలుకన్. 212

వ॥ దానవుండు సర్వసంహారకారకంబును, సమరపరాజితశత్రునికరంబును, సము
గ్రనినదపూరితదిగంతరాళంబును, నెందు నప్రతిహతంబును నగు నారాయణా
స్త్రంబు నుగ్రుపైఁ బ్రయోగించిన, 213

గీ॥ అదియు బహురూపములతోడ ♦ నఖిలదిశలఁ, దేజరిల్లఁగఁ జేయుచు ♦ దీప్తిమెసఁగఁ
బ్రళయపటుఘోరసంరావ♦భయదమగుచు, మీఁద నరుదేర వెఱవక ♦ మేటికడిమి.

వ॥ భూతసేనాగ్రణి యగు నుగ్రుండు గుహుని సంస్మరించుచు సింహనాదంబువోలె
గర్జించుచు నవ్వైష్ణవాస్త్రంబును గబళించె; నంత, 215

క॥ దానవనాథుఁడు గనుఁగొని, వానిపరాక్రమము వీఁడు ♦ వనరుహగర్భుం
డో నారాయణుఁడో?, నగజానాథుఁడో? యీతఁ డస్త్ర♦సమితికి నిలువన్. 216

వ॥ ఇమ్మహావీరుం డొక్కఁడ దివ్యాస్త్రంబులన్నియు నవలీలం గబళించె; నిట్టివీర్య
ధైర్యంబు లెందైనను గంటినే? యని యాశ్చర్యంబు నొందుచు నద్దనుజవర్యుండు
భయకంపితవిగ్రహుం డయ్యె; నిఖిలదనుజులును భీతిం జెందిరి. 217

గీ॥ గగనముననుండి నిర్జర♦గణములెల్లఁ, దత్పరాక్రమమహిమఁ జి♦త్రముగఁ జూచి
మదిని హర్షించి పద్మసం♦భవునితోడ, నితని కీ వీర్యధైర్యంబు♦లెట్లుగలిగె? 218

వ॥ అని యడిగినఁ గమలగర్భుండు దివిజుల కిట్లనియె. 219

గీ॥ భర్గునాశ్రితగణములోఁ ♦ బ్రథముఁ డితఁడు, ప్రియుఁడు సతతంబుఁ బార్వతీ ♦ ప్రియున కెప్డు
కలుగు నతనిపైఁ గుహుకటా ♦ క్షం బితం డ,జాండములనన్ని క్షణములో ♦ నణపఁజాలు.

వ॥ మఱియు నాహవంబున విష్ణుచక్రంబుఁ గైకొన్న గణవర్యునకంటె నితం డధికుం
డగు; నితని పరాక్రమంబు గణింప నలవి కాదు; వినుండు సురాసురపూజ్యులును,
పవిత్రీకృతసకలభువనులును, మహాదేవకుమారాసక్తహృదయులును నగు మహా
మహుల కెయ్యది యశక్యం బని పద్మగర్భుండు వలికిన సర్వసుపర్వులు శ్రోత్ర
పర్వంబులుగా విని నిజహృదయాంబుజంబుల గుహుని సంస్మరించుచు, నేత్రం
బుల సంతోషబాష్పంబు లొలుకఁ బులకాంకితదేహులై యితని కతోధిక
బలం బౌగాత మని యాశీర్వదించిరి. 221

గీ॥ అంత దానవవల్లభుఁ ♦ డాత్మయందు, నేయుపాయంబుచే నాజి ♦ నితని గెల్తు
నకట సంధింతు నితనిపై ♦ నస్త్రమెద్ది, యనుచుఁ జింతాభరాన్వితుఁ ♦ డగుచు నపుడు.

వ॥ అత్యంతభీషణంబును, మహాసంహారకారకంబును నగు పాశుపతాస్త్రంబు నారిం
బోసి మనంబున నర్చించి, సమంత్రకంబుగాఁ బ్రయోగించిన 223

సీ॥ ప్రళయకాలోదగ్ర ♦ భర్గాట్టహాసభీ, షణమహానిర్ఘోష ♦ సహిత మగుచు?
జవసముద్భూతోరు ♦ ఝంఝానిలధ్వన, త్కులధరాధరగుహా ♦ కుహర మగుచు,
నుద్ధ్వాంతయమభట ♦ ప్రోద్యద్విషానల, వివిధఘోరాయుధా ♦ న్వీత మగుచు,
కంపితానేకలో ♦ కవ్రాతసంస్థిత, సకలచరాచర ♦ జాల మగుచు,
భూతసైన్యాధిపశ్రేణి ♦ భీతిఁ జెంద, గరిమ నేతెంచు నయ్యస్త్ర ♦ వరముఁ గాంచి,
నేలదండంబుబడ వైచి ♦ కేలు మోడ్చి, యుగ్రుఁ డత్యంతభక్తిన ♦ య్యుగ్రుఁ దలఁచి.

క॥ మనమునఁ బంచాక్షరినిన్, ఘనమతి జపియించుకొనుచుఁ ♦ గావుము కరుణాం
బునిధీ! శివ! శంకర! హర!, యనుచున్ శరణంబు నొందె ♦ నతిభీతిమెయిన్.

వ॥ ఇట్లు శరణంబు నొందిన, 226

గీ॥ హరువనుజ్ఞను పాశుప ♦ తాస్త్రమంత, నుగ్రునంటక మఱలె న ♦ య్యుగ్రుకడను
ననుఁడు సూతునివచనంబు ♦ లాలకించి, యఖిలమును లద్భుతంబంది ♦ యతని కనిరి.

గీ॥ సూత! యెందును ప్రవత ♦ నాతమునకు, వంద్యమగుచును సర్వాస్త్ర ♦ వరము నగుచు
నలరు పాశుపతం బేల ♦ నతని నంట, కవలఁ జనియెను? వినిపింపుఁ ♦ డయ్య మాకు.

వ॥ అని యిట్లడిగిన సర్వజ్ఞవినుం డగు సూతుం డమ్మునీంద్రుల కిట్లనియె. 229

క॥ పురహరుఁడు పాశుపతముం, గరమొసఁగుచు నతని కనియెఁ ♦ గదనస్థలిలోఁ
బరఁగ నిరాయుధుమీఁదను, బరపిన నది మగుడ నాదు ♦ కడ్డన్ జేరున్. 230

వ॥ అని యీశ్వరుం డాజ్ఞాపించుటం జేసి యమ్మహాస్త్రంబు శంభునికటంబుఁ జెందె.

గీ॥ వ్యర్థమైనట్టి పాశుప ♦ తాస్త్రమహిమఁ, గాంచి యతిశూరుఁడాదిగా ♦ గల సురారు
లధికభయకంపితాంగులై ♦ హతమనోర, థులు నగుచు నుండి రత్యంత ♦ దుఃఖములను.

క॥ కోలాహలములు సెలఁగెను, చాలఁగ భూతముల, దేవ♦సంఘము విరులన్
లీలం గురిసెను మొఱసెను, సైలింపమృదంగపటహ♦నాదములు దివిన్. 233

వ॥ ఆసమయంబున నతిశూరుఁ డితస్తతోధావనంబులఁ జెలంగు నఖిలభూతంబుల నవలోకించి విశీర్ణంబులై విఫలీకృతంబులైన నిజాయుధంబుల నేవగించి రథారోహణంబు మాని పాదచారియై దండంబు కేలం గీలుకొల్పి మహాభయంకరగర్జారావంబుల భర్జింపుచు నుగ్రుఁడై కవిసి వక్షస్స్థలతాడనంబుఁ గావించిన, 234

క॥ కుపితుఁడయి భూతనాథుం, డపుడు మహోద్దండలీల♦ నాహవకేళీ
నిపుణుఁ డగుచు దండంబున, గపటాత్మున్ దనుజు గెడపె♦ ఖచరులు వొగడన్.

వ॥ ఇట్లతిశూరుండు హతుండైనఁ గనుంగొని భూతసేనలు సముద్రంబు ఘూర్ణిల్లు కరణిఁ గోలాహలధ్వని యొనర్చిన, 236

—* అసురేంద్రుఁడు కనకాఖ్యుల రథంబునఁ గడతేర్చుట *—

క॥ అసురేంద్రుఁ డపుడు రోషం, బెసఁగ శరాసనముఁ బూని♦ యేపడరఁ బటో
దసమధ్వనులం జేయుచు, నెస వచ్చుటఁ జూచి భూత♦వితతి చలించెన్. 237

వ॥ అప్పుడు, 238

గీ॥ కనకుఁ డనుభూతగణపతి♦కడిమిమీఱియు, నసుర నెదిరింపఁ దెలియక♦నతని బలము
దనుజుఁ డుద్ధతిమీఱఁ ద♦త్తనుత్రనంబు, బాణముక్షితిబఱపెను♦ద్భటనిరూఢి. 239

మ॥ కనకుం డంతఁ గరంబునం బెలుచఁ ద♦త్కోదండంబు ఖండించి చ
య్యనఁ దత్స్యందన మెక్కి సూతుని సము♦ద్యత్ప్రౌఢిమ న్గూల్చి సిం
జిని దంతంబుల నానఁబట్టి శతధా♦ భిన్నంబుఁ గావించి గ్రు
క్కున నుద్యత్పటుసాహసం బడర బ♦ల్కోపంబు దీపింపఁగన్ 240

క॥ అనుపమబలుఁ డుద్ధతిచే, ఘనపర్వతమొండు వెఱికి♦ కదనావని న
మ్మనుజాశనుపై వైచిన, దనుజుఁడు వేఱొండు ధనువు♦ ధరియించి వెసన్. 241

క॥ ఎనిమిది శిలీముఖంబుల, దునుమాడి ధరాధరంబు♦ దురమున మఱియున్
సునిశితసహస్రశరములఁ, గనకుని ధరఁగూల్చె శౌర్య♦గరిమ దలిర్పన్. 242

వ॥ ఇట్లు కనకుండు పడిన దానవేంద్రుండు వేఱొక్కసూతు నమర్చుకొని శతాంగంబు భూతంబులమీఁదఁ దోలిన, 243

ఉ॥ మత్తగజంబుమీఁదఁ బడి♦ మార్కొను సింహముపోలె సాహసో
ద్వృత్తి సెలంగ గర్జిలుచు♦ వేగమ పర్వతముం బెకల్చి యు
న్మత్తుఁ డశోకుఁడు భూతగణ♦నాథుఁడు తద్రథసైంధవంబులన్
దుత్తుమురై పడం బఱపె♦ నోర్వల మొప్ప రణాంగణంబునన్. 244

వ॥ అంత నసురేంద్రుండు గట్టలుక రెట్టింపఁ బిడుగులంబోని వాడినారసంబు
లతనిపైఁ బరపిన నతఁడు తద్బాణఘట్టనల నిలువంజాలక రుధిరంబుఁ గ్రక్కుచు

నిమేషమాత్రంబున మూర్ఛాపరవశుండగుటయు, 245

క॥ అంతన్మత్తాహ్వయుఁ డాకఁ, డెంతయు ఘనరోషభీష•ణేక్షణుఁ డగుచున్
చెంతనొక పృథునగంబు ని, తాంతబలస్ఫూర్తిఁ గొనుచు • దానవు నెదిరెన్. 246

వ॥ ఆసమయంబున దానవుం డుక్కుమిగిలి పదిశరంబులతనియురంబు నుచ్చిపోనేసిన రక్తసిక్తాంగుఁ డగుచు, బాలివోని బీరంబున భూతవీరుండు రోషభీషణుండై బొబ్బలిడుచుఁ బర్వతంబు సుపర్వారాతిపయిం బరపిన, 247

క॥ వానియురంబున దాఁకి మ,హానగము విశీర్ణమగుచు • నవనిం గూలెన్
దానవుఁ డంత మహారో,షానల మడరంగ సంగ•రాంగణమందున్. 248

వ॥ భూతోత్తముఁ డగు మత్తునిపై నిశాతంబు లగు సహస్రాంబకములఁ బ్రయోగించిన నతండు జర్జరితాంగుండై సొమ్మసిలుటఁ గనుంగొని మహాపరాక్రమసింహుం డగు సింహుండు సింహనాదం బొనర్చుచు నేతెంచి యొక్క మహోన్నతంబగు మహీధరంబు నతిజవంబునం గొని దైత్యుపై నేసిన, 249

క॥ దనుజుం డాపర్వతమును, సునిశితబాణమునఁ ద్రుంచె • సుస్థిరశౌర్యం
బున తోఁచ సింహుం డత, డనుపమదండంబుఁ బంపె • నసురునిమీఁదన్. 250

మ॥ అసురేంద్రుం డదియదండము నిశా•తాస్త్రంబులం ద్రుంచి యే
పెసఁగన్ సింహుని మూర్ఛిలం గడపి తా•నంతేని భూతావలిన్
వెసలం బారఁగఁ దోలె గోపకుఁడు పృ•థ్వీన్ గోవులం దోలు న
ట్లసదృక్ప్రోద్ధమ సంగరోర్వి నిజశౌ•ర్యాటోపము ల్మీఱఁగన్. 251

వ॥ అంత నియుతసంఖ్యాకు లగు స్వేదోద్భవులలోన దాసకుం డను నొక్కబలుమగండు గండుమిగిలి మహారవభయంకరుండై కోపము దీపింప శతసహస్రశరంబులు దైత్యవర్యునిపైఁ గురిసిన, 252

క॥ అసురుం డురుకోపంబున, నసదృశబల మలర నిష్ఠు•రాంబకతతులన్
వెస నొసలఁ జొనిపి యాతని, వసుమతి మూర్ఛిలఁగఁ జేసె • వరశౌర్యమునన్. 253

వ॥ అంత సోమకుం డనువాఁడు బవరంబున కరుదెంచిన, 254

క॥ దానవుఁడు బహుశరంబుల, వానిపయిన్ గురియ దివిజ•వర్యుం డపు డెం
తేనియు బాణసహస్రము, దానవుపైఁ గురిసె దైవ•తతులు నుతింపన్. 255

వ॥ మఱియు సోమకుండు మహాసాహసంబునఁ గరవాలంబుఁ గొని తద్రథంబుఁ దునియలుగావించి సూతుం బరిమార్చి యార్చి పేర్చిన, 256

ఉ॥ దానవుఁ డంత వేఱొకర•థంబు రయంబున నెక్కి క్రోధవై
శ్వానరకీలలు న్నిగుడ • శక్తిని వైచినఁ దాన నొచ్చి యొం
డేనియు సోమకుండు జగ•తీస్థలి మూర్ఛిలి వ్రాలె నంతలో
భానుసమానతేజుఁ డరి•భంజనుఁడౌ విజయాఖ్యుఁ డుద్ధతిన్. 257

క॥ చనుదెంచి శరసహస్రము, లనుపమగతిఁ బఱపి దానవాధిపు నుద్య
ద్ధనువున్ సారథిఁ బొరిగొని, ఘనశౌర్యస్ఫూర్తిమెఱయ గదనంబందున్. 258

మ॥ దనుజుం డంత నుదగ్రరోష మడరన్ దండంబు పైఁ ద్రిప్పివై
చిన దానన్ విఫలాస్త్రజాలుఁ డగుచున్ శీఘ్రంబ వాఁ గుర్వ మూ
ర్ఛను జెందంగని వీరులందరు మహాసంరంభముల్మీఱఁగన్
ఘనకోలాహలరావము ల్వెలుగ సంగ్రామైకపారీణులై. 259

వ॥ అతనిపైఁ గవిసి వివిధాయుధంబు లొకమ్మడిం గురిసిన నద్దానవేంద్రుండు సరకుఁ
గొనక రౌద్రోద్రేకంబున గోదమసింగంబు మదగజంబులఁ గదుము తెఱంగున
వారల నందఱఁ బోరిలోనఁ బారందోలుటయు, 260

—* వీరబాహుం డసురేంద్రు సంహరించుట *—

మ॥ కని యాదైత్యుని బాహువిక్రమము వేగ వీరబాహుండు సిం
జిని కోదండముతోడఁ గూర్చి గఱిమన్ సింహధ్వను ల్మీరఁగా
సునిశాతాస్త్రపరంపర ల్పఱపె విస్ఫూర్జద్గతిన్ దోడనే
దనుజుండుం గురిసెన్ శరావళులు సంఘాతంబు నిండారఁగన్. 261

వ॥ మఱియు నసురేంద్రుఁ డుగ్రంబు సప్తశరంబుల నమ్మహామహాశరాసనంబు దుత్తుని
యలు సేసిన, 262

ఉ॥ ఒండొకవిల్లుఁ బూని సమరోద్ధతి మీఱఁగ వీరబాహుఁ డు
ద్దండసహస్రముల్ గురిసెఁ గ్రక్కున వాని మహారథంబుఁ గో
దండము సైంధవంబులును ధారుణిపైఁ బడఁగూల్చె సాహసో
ద్దండత సింహనాదములు దద్దయు దిక్కటులెల్ల నిండఁగన్. 263

ఉ॥ అంత ససంభ్రమస్ఫురణ నయ్యసురుండు రథాంతరంబుపై
నెంతయు నెక్కి విల్లుఁగొని యేయ శరవ్రజముల్ రణోర్వి న
త్యంతము వీరబాహుని రథంబు విఖండితమయ్యె నంబర
ప్రాంతముఁ జేరి వీరవరుఁ డాత్మ నుమాత్మజునిన్ భజింపుచున్. 264

వ॥ కోలాహలరవంబుల నసురసైన్యంబులుఁ జూచి భయంపడఁ బాణిం గృపాణంబుఁ
గీలించి వేగంబున దానవురథంబుపై కుఱికి తత్కరంబు దళితంబొనర్చినంత రక్క
సుండుక్కడఁక ధైర్యంబు వాటించి వామహస్తంబున దండంబుఁగొని వీర
బాహు నురం బఱచిన నమ్మహావీరుండుఁ గినుకవొడమినమనంబున నద్దనుజ
శిరంబుఁ జరణంబునన్ దన్ని మహాఘోషణభీముండై ఖడ్గంబు ఝుళిపించుచు,
నరుగుచుండ నవ్వీరబాహు వెనుఁదవిలి కరవాలంబుఁగొని ఘోరాకారుండై
యసురేంద్రుం డరుగుదెంచిన, 265

క॥ కరవాలముఁ గొని వీరుఁడు, సురవైరిశిరంబుఁద్రుంచి ♦ సూర్యజకదకుఁ
గర మనిపె వీరబాహుని, వరసాహస మెన్నఁదరమె ♦ వాక్పతికైనన్. 266

క॥ అసురేంద్రుఁ డట్లు నీల్గుట, నసదృశకోలాహలంబు ♦ లడరఁగ దివిష
ద్విసరము మోదించెను రా,క్షసగణము పలాయనంబు ♦ గాంచెను వేగన్. 267

వ॥ అనిచెప్పి మఱియు, 268

శా॥ దీప్యచ్చంద్రకళావిభూషణ! జటా♦దివ్యత్స్రవంతీ! మహా
కావ్యగ్రావశరాస! గోపరివృఢ! ♦ గ్రైవేయభోగీంద్ర! సా
రూప్యాపాదక నైజనిర్మలతను♦ప్రోద్యత్ప్రభాలోక సం
తృప్యత్వాశ్రితభక్తలోక విలస♦న్నిశ్శ్రేయసశ్రీకరా. 269

క॥ భూ,కాండ,కృశాను, సమీ,రాకాశ, రవీందు, సోమ♦పాంగ! యపాంగా
లోకనపూరితభక్తా, నీకామితకామితార్థ! ♦ నిఖిలాధారా! 270

ఇంద్రవజ్ర॥ కోదండకాండకృత♦గోత్రగోత్రా!
వేదండదైత్యారిప♦విత్రవిత్రా!
పాదాంబుజాప్యామర♦పాద్యపాద్యా!
వేదాంతవేద్యేతర♦వేద్యవేద్యా! 271

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపగోత్ర కోడూరి
మొల్లనామార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

యుద్ధకాండము.

ద్వితీయాశ్వాసము.

శ్రీలావణ్యోజ్జ్వల! ప్రతి
కూలాసురశమన! స్ఫురదురులింగితక్ష్మా
పాలతనూభవపాలన
శీలా! నిర్మలశుభాంగ! శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాది మహామునులకు సూతుం డిట్లనియె. 2

—* శూరపద్మాసురుండు ఘంటానాదంబు సేయుట *—

సీ॥ శూరవర్యుండైన శూరపద్ముండంత, భండనస్థలి గతప్రాణులైన
యతిశూరుఁ డసురేంద్రుఁడను భ్రాతృసుతులను, రణరంగగతులగు రాక్షసులను
గనుఁగొని శీఘ్రంబుగా రథంబునుద్రోలి, కోదండమున మౌర్వి గూర్చి కడిమి
కృతలస్తకంజగు కేల తాడనఁ జేయ, నిజతాడనంబేల నీవు సేసె
దిట్లు నీకును ఘటియించు నిది యథార్థ, మనుచు నుసువు తెలుంగున నల్లమ్రోసి
జగతి నమ్మహాధ్వనివిని సకలసురలు, భయముఁ జెందిరి హరికంజభవులతోడ.

వ॥ మఱియు, భూతంబులన్నియు భీతంబులగుచు ప్రభూతంబగు విభ్రాంతిం జెంది
యంత నమ్మహారవంబు జగజ్జనంబులకు ద్వాదశాబ్దంబులు వినంబడుచుండె. 4

క॥ విని యాధ్వని సేనాపతు, లనుపమశౌర్యంబు లొప్ప సద్రులు తరువుల్
సునిశిత నానాయుధములు, గొని పరపిరి శూరుమీఁదఁ గోపం బడరన్. 5

క॥ అవియన్నియు దశశరముల, భువిఁ జూర్ణముఁ జేసి దనుజపుంగవుఁ డంతన్
వివిధాస్త్రశస్త్రకోటులు, జవమున వర్షించె దివిజసైన్యముమీఁదన్. 6

వ॥ అయ్యవసరంబునఁ దద్బాణఘాతంబులకు నిలువనోపక దివిజసైన్యంబు దైన్యంబు
నొందుచు, నేలంబడి పొరలువారును, నిట్టూర్పు నిగుడించువారును, మూర్ఛా

గతు లగువారును, నై నానావిధంబుల బరాభవంబు నొందిరి. 7

క॥ స్వేదభవు లంత సంగర, మేదిని గేలించి కినుక ♦ మీఱఁగ నపుడా
తేదారుణబాణౌఘము, లాదానవుమీఁద గురిసి ♦ రతులప్రౌఢిన్. 8

మ॥ అసురేంద్రుండు తదంబకావళు లసం♦ఖ్యాతాస్త్రజాలంబులన్
వెస ఖండించి రథంబులన్ దునిమి దో♦ర్వీర్యంబు శోభిల్ల స్వే
దసముద్భూతకులవక్షముల్ వ్రాడిచి శ♦స్త్రశ్రేణిచేతన్ సమి
ద్వసుధన్ మూర్ఛలఁజేసె సారె దివిజ ♦ వ్రాతంబు గంపింపఁగన్. 9

వ॥ ఇవ్విధంబున స్వేదోద్భవులు పడుటంగని నవవీరులలో శ్రేష్ఠుండగు వీరమార్తాండుండు మధ్యాహ్నసమయమార్తాండుండువోలెఁ బ్రచండతేజుం డగుచు ననర్గళంబుగా మార్గణాసారంబుల నద్దనుజాగ్రణిపైఁ గురిసిన, 10

మ॥ దనుజేంద్రుండు మహారవంబెసఁగఁ ద♦ద్బాణౌఘ మస్త్రాళిచే
దునియల్ జేసి తదీయఫాలమునఁ దో♦ర్బాణసాహస్రముల్
ఘనలీలం బరపన్ సురాధిపుఁడు ద♦త్కాండాళి ఖండించి భం
డనభూమండలిఁ జూపెఁ జండభుజదం♦డప్రౌఢి యొంతేనియున్. 11

వ॥ అంతమహాశూరుండు తీవ్రనారాచసహస్రంబుల నవ్వీరమార్తాండకోదండకాండతూణీరంబుల ఖండించి వెండియుఁ బ్రచండకాండసహస్రంబుల నతని భూమండలింగడపిన, 12

ఉ॥ అంతట వీరరాక్షసుఁ డు♦దగ్రపరాక్రమకేళిదక్షుఁడై
యొంతయు రాక్షసాగ్రణిప♦యిం బఱపెన్ నిశితాస్త్రపంక్తి దు
ర్దాంతర దానవుం డపుడు ♦ దద్విశిఖంబుల ద్రుంచెఁ జాప మ
త్యంతపటిష్ఠతన్ దునిమె ♦ నాహవశౌర్యనిరూఢి మీఱఁగన్. 13

వ॥ అంత వీరరాక్షసుండు కోపంబు గదుర మహాసాహసంబున వానిరథంబుపై కెగసి కరవాలంబున నతనిశరాసనంబు దునిమి తద్ఘాతంబున భగ్నఖడ్గుండగుచు, 14

ఆ॥ వీరరాక్షసుండు ♦ వేగంబ శూరుని, ముష్టిఁబొడువ గడిమి ♦ మొనయ నతని
పదముఁబట్టి యూర్ధ్వ♦పథమున కెగఁజిమ్మె, నండభిత్తిదాక ♦ నసురవరుఁడు. 15

వ॥ ఇట్లు వీరరాక్షసుండాకసంబునుండి ధరం దొఱఁగి, మూర్ఛాగతుండగుట గనుంగొని వీరమహేంద్రుండు మహాబలపరాక్రమసాంద్రుం డగుచు, రౌద్రంబు నిర్నిద్రంబుగాఁ గోలాహలరవంబు లులియ ననేకసాయకంబుల దనుజనాయకుం గప్పిన, 16

క॥ దానవపతి దద్విశిఖవి,తానము ఖండించి శస్త్ర♦తతుల నిరువురు
న్మానక యన్యోన్యవ్యరథా, నూనభ్రమణమునఁ బోరి ♦ రుద్దంతగతిన్. 17

వ॥ అంత శూరపద్మండు కోపారుణవీక్షణుండగుచు నంగారకణంబులం బోలె వేఁడిమి

గల వాఁడిములుకులు వేరువేరఁ గరచరణంబుల ముప్పదిముప్పదియు, నురంబున నలుబదియును, నాటించి మేటివీరుండగు వీరమహేంద్రుని మూర్ఛాగతుం జేసె నయ్యెడ, 18

గీ॥ వీరధీరుండు రోషంబు ♦ విస్తరిల్లఁ, బరపె విశిఖసంఘంబులు ♦ పటిమ మెఱయ
దానవుఁడు వాని బాణకో♦దండములను, శరసహస్రంబుచే ద్రుంచె♦శౌర్యమెసఁగ.

వ॥ మఱియు, నేడువాఁడినారాచంబుల నతనియరదము వ్రయ్యలుచేసె నంత. 20

క॥ అలిగి మది వీరధీరుఁడు, చలమున దండంబుఁబరపెఁ ♦ జయ్యన శూరుం
డలమిఁ జతుర్విశిఖంబుల, దళితంబుగఁ జేసె దాని ♦ దారుణలీలన్. 21

వ॥ మఱియు నగ్గలంబగు బలం బినుమడింప నన్నిలింపవైరి పిడుగులుఁబోని బెడిదంపుటమ్ముల బదునాల్గింట నతనిభుజాదండంబులు ఛేదించి భూధరంబును వజ్రపాణియుం బోలె వీరవరుని సంగరాంగణంబునఁ బడఁగూల్చె నాసమయంబున. 22

ఉ॥ వీరమహేశ్వరుం డెదిరి ♦ వేగమ వీని శరాసనంబునన్
బోర జయింప రాదనుచు ♦ భూరితరంబగు శక్తి వైచినన్
శూరుఁడు దానిపైఁ బఱపె ♦ శుంభదనేకశిలీముఖంబులన్
వారక వాని నన్నిటి న ♦ వారణఁ ద్రుంచె మహాజవంబునన్. 23

వ॥ అమ్మహాశక్తి కులిశసదృశంబగు రక్షోవిభునివక్షంబునఁ బడి పాషాణగతలోష్టంబునుం బోలెఁ జూర్ణంబయ్యె. వెండియు దండంబుఁబూని యతం డరుదేర శూరుం డేడువాఁడికోలలం బరపి యవ్వీరమహేశ్వరుని విగతసంజ్ఞునిం జేసె నంత.

గీ॥ వీరకేసరి కేసరి♦విధము దోఁప, విక్రమించుచు బహుశర ♦ వృష్టి గురిసె
దైత్యుపై దానవుండు దో♦ర్దర్పమెసఁగ, సప్తశరములఁ దచ్ఛరా♦సనము దునిమె.

వ॥ తద్రథంబు భగ్నంబుగావించి తదీయనిటలంబున శరసహస్రంబులు నాఁటెను.

మ॥ చలము న్మీఱఁగ వీరకేసరి మహా ♦ శైలంబు నాశూరుపై
నలఘుస్ఫూర్తిని వైవ వాఁడొక నిశా ♦ తాస్త్రంబునం దాని ద్రుం
చె లసచ్ఛౌర్యుఁడు నిరుఁ దంత సమర ♦ స్థైర్యైకదోర్వైభవో
జ్జ్వలతన్ ప్రత్యురథంబుపై గురికి రో♦షస్ఫూర్తుఁడై శీఘ్రమున్. 27

వ॥ వజ్రనిష్ఠురంబగు నతనియురంబు గరంబునం జఱచి తదాస్ఫాలనంబున భిన్నపాణియై యరదంబుమ్రుంగలఁ బడిన శూరుం డతనిం గైకొని సుధాంబుధిఁ బడవైచి, నంత నతెండు కొండొకసేపునకు విముక్తమోహుండై నిజసేనం జేరి వెండియు యుద్ధసన్నద్ధుండై రెండవయింద్రుండునుంబోలెఁ జనుదెంచి మహాభీలంబగు కాలాస్త్రంబుఁ బ్రయోగించిన నది రక్షోవిభువక్షంబునఁ బడి శిథిలంబయ్యె, నంత. 28

క॥ వీరాగ్రణి బ్రహ్మాస్త్రము, వారక బరఁగఁ దొడఁగె ♦ వది నాలోనన్
శూరుఁడు దద్వక్షంబున, నారాచసహస్రశతము ♦ నాటించె వెసన్. 29

వ॥ ఇట్లు నాటించిన వీరకేసరి మూర్ఛాపరవశుండయ్యె నయ్యెడ వీరాంతకుండు మహాకోలాహలం బాభీలంబుగా నొనర్చుచు, వీనిచేత నస్మచ్ఛ్రేనలకుఁ బరాజయం బె ట్లొదవ నేర్చు, నని కోపం బొదువ నసురబలంబుల సింహనాదంబుచే భయంబు నొందింపుచు నుగ్రతరంబులగు శరంబులు నైత్యువయిఁ గప్పినంత.

గీ॥ అవియు, ఖండించి దానవుఁ ♦ డాహవమున, నంబకసహస్రములు నించె ♦ నతనిమేన
నతఁడును సహస్రశరముల ♦ నవియుఁ దునిమె, మేఘగర్జన లలర న ♦ మోఘలీల. 30

వ॥ అంత శూరుండు పరాక్రమోదారుం డగుచు వజ్రనిష్ఠురంబులగు, శతసహస్రంబులఁ దద్రథశరశరాసనంబులం దునుమాడి మఱియు వక్షంబు భేదించి యవ్వీరాంతకు మూర్ఛితుం జేసె. 32

—* వీరబాహుండు శూరపద్మాసురు నెదిరించుట *—

తే॥ అట్లు మూర్ఛాగతుండగు ♦ నతనిఁ గాంచి, వీరబాహుఁ డుదగ్రత ♦ వెసలె నంత,
నమ్మహాబలుఁ గనుఁగొని ♦ యసురవర్యుఁ డేపెసంగఁగఁ బరుషోక్తి ♦ నిట్టులనియె.

క॥ దూతవయి వచ్చి పూర్వము, దైతేయుల నాజిఁ గూల్చి ♦ దర్ప మెసంగన్
నాతనయునిఁ జక్కాడి మహాతీవ్రత మాయఁ బన్ని ♦ యరిగితివి గదా. 34

ఆ॥ ధనువు కేల విడిచి ♦ దౌత్య మిప్పు డొనర్ప, నాయనుజ్ఞ నట్టు ♦ సేయవేని
నిమిషమాత్రమునను ♦ నిన్ను సంగరభూమి, సంహరింతు నువ్వ ♦ సత్య మరయ.

వ॥ అనియిట్లు పలుకుదానవువచనంబులు విని వీరబాహుం డిట్లనియె, 36

క॥ గుహునకు భటుఁడను దూతను, రహిమీరఁగ నగుదు నేన ♦ రాక్షస! నీకీ
బహుభాష లేల? సంగరమహి వీఁడవేని నిలుము ♦ మార్కొన నాతోన్. 37

వ॥ అని యివ్విధంబున నమ్మహావీరుండు శూరునితోడ భాషింపుచుండు సమయంబున వీరబాహునిపై సహస్రకోటిశరంబు లయ్యసురవర్యుండు వర్షించె నపుడు.

క॥ వీరుం డన్నియు శరముల, వారించెఁ దదస్త్రములను, ♦ వారక మఱియున్
శూరుఁడు సాయకకోటుల, ధీరత వర్షించెఁ గోప ♦ దీపితుఁ డగుచున్ 39

వ॥ వీరబాహుండు కోటివిశిఖంబుల నయ్యంబకములఁ దునిమి, వెండియు రాక్షసేంద్రుని నిటలస్థలంబున శరశతంబులు నిగుడించిన నవియు బాషాణంబునంబడిన సూదులంబోలెఁ బుటమెగసి పుడమిం బడియె నంత, 40

ఆ॥ గుహునిశక్తిదక్క ♦ కువలయంబున వీని, సంహరింప నాకు ♦ శక్య మగునె?
ఐన నిమ్మహాశి ♦ తాస్త్రజాలమ్ముల, సంహరింతు బాహు ♦ శౌర్య మెసఁగ. 41

సీ॥ అనినిశ్చయించుచు ♦ నప్పీరబాహుండు, నారాచములఁ నించె ♦ శూరుఁడైన
దానవుఁ డవియెల్లఁ ♦ దగ్ధయు దునుమాడి, వారక తన్ముష్టి ♦ వక్షమునను
బాహువులందును♦బహుశరంబులు గ్రుచ్చె, వీరుఁడంతటఁ గోటి♦విశిఖములును
తనుజేంద్రసూతుని♦ధరఁ గూల్చె నంతట, నసురుండు నేబడి♦యంబకముల
వీరపుంగవునరదంబు ♦ వేగ దునిమె, నంత వీరవర్యుండు దు♦ర్దాంతపటిమ
నొండొక రథంబుపై నెక్కి♦ యొగి సమీర,శిఖశరంబులఁ బఱపె దో♦స్తేజములర.

వ॥ అవి శూరుండు సరకుసేయక చూచుచుండ నయ్యస్త్రంబు లచలంబుకంటెఁ గఠినంబగు తద్వక్షోమధ్యంబునంబడి చూర్ణంబులయ్యె; మఱియు వీరబాహుం డాభీలంబులగు కాలసూర్యాస్త్రంబులు దానవుపయిం బఱపిన, నవి యతనిఁదాకి కుంఠితాగ్రంబు లయ్యె. 43

ఆ॥ మఱియు వీరవరుఁడు ♦ మదిఁ గోప మడరంగ, బరపె వాయునైంద్ర♦బాణములను
దానవేంద్రు నవియుఁ ♦ దారసిల్లఁగ లేక, వ్యర్థతరములగుచు ♦ నవనిఁ బడియె.

వ॥ అంత నప్పీరవర్యుండు మహాసురాస్త్రంబులఁ బ్రయోగించిన నవియు నతనిఁజేరి లజ్జచేబలెం ధరణీగతంబులయ్యె. మఱియుఁ దోడన మహాసంహారకారకంబులగు నారాయణాస్త్ర బ్రహ్మాస్త్రంబుల బఱపిన, నవియు విస్ఫులింగంబు లుమియుచు జని దనుజవరునురంబు దాకి ప్రతిహతంబు లయ్యె. 45

శా॥ ఆవేళం దనుజేంద్రు భూరిబల మ♦త్యాశ్చర్యముగాగ నెం
తే వీక్షించి రణేశు లంతట మహా♦వీరుండు శూరుండు గ
ర్వావేశంబునఁ బల్కె వీర! భవదీ♦యాస్త్రాళి నాముందఱన్
భావింపం బసబాముఖాగ్నిగత శుం♦భన్మక్షికాభంగ్ గదా. 46

క॥ నిను మును దనుమఁగఁజాలనె?, ఘనమగు నీ యస్త్రశస్త్ర ♦ కౌశల మెల్లన్
గనవలసి యూరకుంటిని, దునుముదు నిఁక నిశ్చయముగ♦దురమునఁగడిమిన్. 47

వ॥ అని కర్ణకఠోరంబుగాఁ బల్కిన, వీరబాహుండు కోపోద్దీపితుండై పాశుపతాస్త్రంబు నారింబోసి సమంత్రకంబుగా నతనిపైఁ బ్రయోగించిన నది మహాభయంకరంబుగా విమపన్నగంబులఁ గ్రక్కుచుఁజనుదెంచినఁ గని శూరపద్ముండు దానివెంట నయ్యస్త్రంబుఁ బ్రయోగించె. 48

క॥ దివి భువి నిండెడు భయదా,రవముల నవి రెండు సంగ♦రమొనర్చి మహా
జవమున నంత బ్రహర్తల, సవిధంబునఁ జేరె మగుడి ♦ సమదక్షోణీ. 49

క॥ నీబలము దెలిసెఁ జూడుము, నా బాహుబలం బటంచు ♦ నైపుణి దగ నెం
తే బాణంబులు బఱపె మ,హాబలుఁడగు శూరుపద్ముఁ ♦ డావీరుపయిన్. 50

క॥ వీరుం డాతనిపై శిత, నారాచౌఘములు రయము♦నం బఱపె గదున్
శూరుఁడు తోడనె దునిమె న్,దారతఁదద్ధతుర్బంచ ♦ దశవిశిఖములన్. 51

క॥ అసమమగు శక్తి వీరుం, డసురపయిం బఱపె నదియు ♦ నతనియురంబున్
వెసఁ దాకి తునియ లయ్యెను, విసరి పఱపె నండ మసుర ♦ విభునురముపయిన్.

వ॥ మఱియు వీరబాహుండు దండంబుఁ బ్రయోగించిన దానిం జేరికొని గొనక నసురదండంబు మహావీరువక్షోమధ్యంబుఁ దాకి యతని మూర్ఛాపరవశుం జేసిన సారథి మూర్ఛాపనయనార్థంబు నరదంబు మరలించుకొని చనియె; నప్పుడు, 53

క॥ కౌతుక మొప్పఁగ భూత, వ్రాతముపై దనుజవిభుఁడు ♦ వర్షించె మహా
శాతశరావళి నప్పుడు, భూతంబులు వ్రాలె భీతిఁ ♦ బొందుచు దెసలన్. 54

—— *షదానన శూరపద్మాసురుల యుద్ధము *——

వ॥ ఇవ్విధంబున నలుగడలకు నురుకు భూతగణంబులను, మూర్ఛాగతులైన సేనాధిపులను గనుంగొని మహాపరాక్రమధుర్యుండును, దేవసేనావర్యుండును, శాత్రవజయుండు నగు నప్పార్వతేయుండు కార్ముకోద్రేకంబునఁ గోటిమార్తాండతేజంబై రథారూఢుండగుచుఁ జనుదెంచిన నాసర్వేశ్వరుంజూచి శూరపద్ముండిట్లనియె. 55

క॥ నీసేనాపతు లతులమ, హాసాహసశాలు రంద ♦ ఱంఁగిరి వరుసన్
నీ సామర్థ్యముఁజూతు న,హా! సాగని బాలచేష్ట ♦ లుడుగుముఁ బామ్మా. 56

గీ॥ అనినయుండును దుర్బలు ♦ లైనయట్టి, తారకక్రౌంచు లట్లుగాఁ ♦ దలఁచి నన్ను
నిప్డు డెవిరింపవచ్చితే ♦ యించుకైన, నెఱుఁగవో మత్పరాక్రమం ♦ బీవుమదిని. 59

క॥ వైకుంఠాదిసుపర్వా,నీకంబు భయంబునొంద ♦ నిన్నుజయింతున్
భీకరశస్త్రాహతులను, బ్రాకటభుజశౌర్య మెసఁగ ♦ భండనమందున్. 58

చ॥ అనవుఁడు షణ్ముఖుండు దర ♦ హాసవిభాసితవక్త్రపద్ముఁడై
యనియె దురాత్మ! నీదు బల ♦ మంతయుఁ బోర నడంతు జూడుమా
ననుగని బాలుఁడంచు వచ ♦ నంబులు తుచ్ఛము లాడఁజెల్లునే
దనుజ! వివేకహీనుఁడవు ♦ తద్దయు బుద్ధి నెఱుంగ వేమొకో! 59

క॥ భవదీయపాలనంబున, నవిరళ మలరారు పద్మ ♦ జాండసమూహం
బవలీలఁ గాల్పఁజాలదె, భవనాలానలకణంబు ♦ పరికింపంగన్. 60

వ॥ అని కార్తికేయుండు నుడివిన విని శూరపద్ముం డలుకపొడమిన మనంబున మధుసూదన త్రివిక్రమమూర్తియుం బోలె నభ్యున్నతంబగు చాపంబుఁ గైకొని గొనయం బెక్కించి గుణధ్వని గావించిన నదియు సప్తసాగర సంచలోత్తుంగ తరంగసంఘాతఘుమఘుమారవంబులం బోలి మ్రోసె నంత, 61

మ॥ బహుళోద్దండతరోర్ధ్వతాండవ ♦ భవభ్రాజత్పదాబ్జస్థితిన్
మహనీయోన్నతి మించు కార్ముకము శుం ♦ భత్ప్రౌఢి నైఁబూనియా
గుహుఁ డుం జేసె గుణారవం బపుడు ది ♦ క్కుల్వ్రచ్ఛలించెన్ గడుం
దుహినాండంబులు భేదిలంబ టపట ♦ ధ్వానంబు నిండారఁగన్. 62

వ॥ అంత. 63

క॥ శూరుఁడు శరజాలంబు లుదారత వర్షించె గుహురథంబును దనువుం
భోరన నఖిలజగంబుల, వారణ నిండార శౌర్య వైభవ మెసఁగన్. 64

క॥ సేనాని శస్త్రవర్షము, దానవుపైఁ గురిసె గ్రీష్మధారాధరసం
తానము వోలెఁ దదస్త్రవి,తానము ఖండించి మిగుల దారుణభంగిన్. 65

క॥ శూరుం డతని శరావళి, నారూఢిగ దునిమి దశసహస్రాంబకముల్
ఘోరముగ మఱియు శంభుకు,మారునిపైఁ బఱపె విక్రమంబు దలిర్పన్. 66

మ॥ శరజన్ముండు తదంబకంబులు నిజాస్త్రశ్రేణి ఖండించి వే
మఱుఁ దద్బాహువులం జతుర్దశకలంబంబుల్ బ్రయోగింపఁ ద
త్పరిఘర్షంబున కుంఠితంబు లగుచుం బాటిల్లె నయ్యస్త్రముల్
హరసూనుం డది గాంచి భూరితరకోపాటోపముల్ మీఱఁగన్. 67

ఆ॥ దనుజుధనువుఁ ద్రుంచె ధరణీధరంబును
హరియుఁ బోలె శరసహస్రములను
బ్రహ్మ విష్ణువులకు భయదమౌ నాశక్తి
వైచె శూరుఁ డపుడవార్యపటిమ. 68

క॥ గుహుఁడు చతుర్దశశరముల, మహితక్రోధమున దాని మర్దించెఁ గడుం
రహిమీఱఁగ వేరొకధను, వహితభయంకరుఁడు శూరుఁ డంది రయమునన్. 69

వ॥ అనేక శరపరంపర లమ్మహామహునిపైఁ జొనిపె నిట్టిరువురకుఁ బోరు ఘోరంబయ్యె నయ్యెడ. 70

క॥ దానవు భుజముల నిర్జర,సేనానియుఁ జొనిపె సప్తశిత బాణము లెం
తేనియు రణకోవిదుఁడై, భూనభముల సింహనాదములు నిండారన్. 71

వ॥ ఇట్లు పరపిన నబ్బాణంబులు తద్బాహుఘట్టనంబున దుమురులై సమరాంగణంబున దొఱంగుటయుఁ గనుంగొని కోపంబు గదుర షణ్ముఖుండు దానవుని కోదండంబు పదునాల్గుబాణంబుల ద్రుంచి రథంబు శరసహస్రంబులం దునుమాడి మఱియు గుప్తరథంబుల బదునాల్గులక్షల విశిఖంబుల విదళితంబులఁ గావించె నంత. 72

క॥ శూరుఁడు భీకరతరగ,ర్జారావమ్ములు సెలంగఁ జయ్యన వైచెన్
దారుణతర మగుశూలము, వారణ గుహుమీఁద శౌర్య వైభవమెసఁగన్. 73

మ॥ హరసూనుండను గోపవిస్ఫురణచే నాశూలముం నాల్గుని
శ్శుర బాణంబులఁ ద్రుంచి సప్తశరముల్ జోడించి తచ్ఛత్రముం
ధరపైఁ గూలఁగఁజేసి యొక్క నిశితాస్త్రంబు చేసి ఖండించి త
ద్వరకోటీరము శస్త్రపంక్తి దునిమెఁ దద్భూషణవ్రాతముల్. 74

వ॥ అంత శూరుండు విదళితకోటీరుండై లజ్జావనతముఖుం డగుచు, దరిగ్రిందువోలె గతహస్తబలుండై నిలిచె; నిట్లగుట నతనిం గని సకలదనుజవీరులును సింహనాదంబు లొనర్చుచు నద్దానవేంద్రునకు బాసటనై వివిధాయుధంబు లొక్కపెట్టఁ బ్రయోగించి కార్తికేయునితోడ దురం బొనర్ప దొరకొని రంత. 75

క॥ గిరితనయాసూనుఁడు భాస్కరకోటిసమానమైన ♦ చక్రంబు వెసన్
గరమునఁ ద్రిప్పి సముద్ధతిఁ, బరపెన్ దిశ లదుర దనుజ♦బలములమీఁదన్. 76

వ॥ అయ్యవసరంబునఁ జక్రధారాహతిఁ గాళ్లు వ్రేళ్లునుం దునిసిపడువారును, ముక్కులుం జెక్కులుం దెగి యొఱలువారును, వీనులు, జానులును విలూనంబులై పొరలువారును, కరంబులు శిరంబులు ఖండితంబులై దొరఁగు వారును, నై రక్షోబలంబులు మృతిం గాంచె; నాసమయంబున బ్రధ్వస్తంబులైన రథంబులును, ప్రనిహతంబులైన గజాశ్వంబులును, ప్రస్రుతంబులైన కేతన చామరంబులుం గలిగి దానవబలంబులు మెసవ దండధరునకు నునిచిన శాష్యభాజనంబు నుంబోలె విదళితధవళాతపత్రసమాకీర్ణంబై నృత్యత్కబంధనిచయంబును, నానాపిశాచగణసంకులంబును, బరిభ్రమత్కాకగృధ్రనికరసమాకులంబును నగుచు సంగరాంగణంబు సూపట్టె, 77

తే॥ ఇట్లు దైత్యబలంబుల ♦ నేపణంచి, భానుకోటిసమప్రభా♦భాసి యగుచు
పరిఢవిల్లెడు తచ్చక్ర♦పటిమఁ గాంచి, విష్ణుచక్రంబు కంపించి ♦ వినుతిఁ జేసె. 78

వ॥ అంత నా రథాంగంబు పార్వతేయుపాణిపద్మంబున మగుడ చనుదెంచి నిలిచె, నంత శూరపద్మాసు, 79

మ॥ సమరంబందు సమస్తసైన్యములు నా♦శం బొందుటం జూచి చి
త్తమునం దద్భుత మంది పాశుపతమో? ♦ తర్కింప శాపంబొకో
విమతధ్వంసిని శక్తియొక్కొ? యిది భా♦వింపంగఁ గాకున్నచో
సముదంచద్రవికోటిదీప్తి నిటులన్ ♦ సంహారమున్ జేయునే? 80

వ॥ అని యిట్లాశ్చర్యంబు నొందుచు శూరపద్ముండు తానొకండ కేవలంబ నిలిచి కోపంబు గదుర మహారవంబును ఘోరతరంబునైన బ్రహ్మాస్త్రంబు బ్రయోగించిన నదియుఁ బ్రహ్మరూపంబునఁ జెలంగుచు నబ్బాహులేయుసన్నిధానంబున కరుదెంచె నంత, దక్కరస్థంబగు శక్తి యయ్యస్త్రంబుఁ గబళించె.

క॥ శూరుఁ డంతట వైష్ణవ,నారాచము గుహునిపై ని♦నాద మెసంగన్
ధీరతఁ బఱపిన నదియున్, వారక హరిరూప మొప్ప ♦ వడిజనుదేరన్. 82

వ॥ కనుంగొని శక్తియు నిమేషమాత్రంబున దాని భక్షించె; శూరుండు మనంబునం గనలి నిదాఘమేఘంబువోలె గర్జింపుచుఁ బాశుపతాస్త్రంబు బ్రయోగించిన నదియు బహుమాయారూపంబులతో ధగద్ధగప్రభాజాలంబులు దశదిశలం

గప్ప ననేకమృత్యుభటపిశాచభూతరక్షోభుజంగంబులం గ్రక్కుచు నుక్కుమిగిలి భయంకరంబుగా వచ్చిన గుహుండు లీలామాత్రంబున నయ్యస్త్రంబును గేలం గొనియె; నయ్యెడ, 83

మ॥ వివిధాస్త్రావళి యాజి వ్యర్థమగుటన్ ♦ వీక్షించి శూరుండు శాం
భవబాహాపటువిక్రమంబు మది సం♦భావించి యత్యద్భుతా
ర్ణవమగ్నుండయి నిల్చె నంత గుహుఁడున్ ♦ రక్షోవిభుం జూచి వై
భవ మింపొందగఁ బల్కె నిట్లు నగుచున్ ♦ భాస్వద్వచోవైఖరిన్. 84

ఆ॥ సురల విడువు మనుచు ♦ సొంపొంద నే మున్న, చెప్పలేదె చెప్పుఁ ♦ జేర్పవైతి
నీదు లక్షవాహి♦నీబలంబులు దెగ్గె, నీకిరీట మిపుడు ♦ నేలఁ బడియె. 85

తే॥ శూర! యింకనైన విడువుమీ♦సురల నెల్ల, విడువ వేని యునిజభుజా♦విజయ మెసఁగ
నిన్నుఁ బరిమార్తుఁబూర్వంబు♦నీయనుజుని, దారకుని గూల్చినట్టులఁ♦దథ్యముగను.

—* కుమారస్వామి విడిచిన శూరుఁడు పలాయితుఁ డగుట *—

వ॥ ఇపుడు దయచేసి నిన్ను విడిచెద ననిన గుహుని వచనంబులు విని శూరపద్మండు తనబలంబు నెదిరిబలంబు నెఱుంగక బాలుండీవిధంబునఁ బలుకనగునే యని మనంబున విచారంబు వొడమఁ బురంబునకుం జని నిజబలంబులతోడ మఱల నరుదెంచి యితనితోడఁ గయ్యంబు సేయనగునని తలంచి మాయారూపంబున నగరంబునకుం జనియె. గుహుండును శక్తిచేత నప్పుడు సంహరించుటకు సమర్థుండయ్యు నతనిబుద్ధి నెఱుంగఁ దలంచినవాఁడు గాన నూరకుండె; నంత, 86

క॥ హరిముఖ్యసకలదివిజులు, శరజన్ముని గాంచి మ్రొక్కి ♦ సద్వినయమునన్
గరయుగళము ముకుళించుచు, సరభసమునఁ జేసి రెలమి ♦ సంస్తుతుల గడున్. 88

వ॥ దేవా! నీవు సాక్షాత్పరబ్రహ్మంబవు గావున నీలీల లమానుషంబులై యుండు, నిద్దురాత్ముని సంహరింప నీ కశక్యంబుగా దైనను వినోదార్థంబు వీని విడిచితివని యనేకవిధంబులఁ బొగడిన వేల్పులం గని మహాసేనుం డిట్లనియె. 89

ఆ॥ దివిజులార! వినుఁడు ♦ తిరిగి యాదనుజుఁడు, సమరమునకు వచ్చుఁ ♦ జలముతోడ
నప్పు డద్దురాత్ము ♦ నణఁగింతు నాజి, నీయర్థమందు సంశ♦యంబు వలదు. 90

వ॥ అనిన విని సర్వసుపర్వులును, భూతగణంబులును, సేనాధిపతులును, గోలాహలంబులం జెలంగి రయ్యవసరంబున నవసంఖ్యాధికలక్షవీరులగు భూతసైనికులును, విగతసమ్మోహులై కార్తికేయునిసన్నిధానంబునం బ్రమోదంబునం బొదలుచుండి రంత, 91

క॥ సేనానాయకు లందఱు, సేనానియనుజ్ఞ వడసి ♦ శీఘ్రంబున న
ద్దానవపురలుంఠనమున, కానిరి మొగసాలఁ జాల ♦ నార్భటు లులియన్. 92

వ॥ అమ్మహాధ్వని విని ద్వారపాలకుం డతిఘోరుండనువాఁడు చతురంగబలసమన్వి

తుండై భూతగణంబుల నెదుర్కొని కయ్యంబొనర్చునెడ దద్బలంబులకోల్తలకు నిలువంజాలక నయ్యసురసైన్యంబులు పరాభవంబుఁ గాంచె. 93

కం॥ అతిఘోరుఁడు రోషంబున, నతిఘోర మయోమయంబు ♦ నగు ముసలం బు
ద్ధతిఁ గొని వైచెను భూత, ప్రతతులు పరువిడ దిగంత ♦ పటలంబునకున్. 94

కం॥ కని యదియు మేఘనాముఁడు, ఘనశైలం బొకటి బూని ♦ కడుఁ గోపమునన్
దనుజునిపై నేసిన నా,దనుజుఁడు ముసలంబుచేత ♦ దానిన్ దునిమెన్. 95

వ॥ మఱియు మేఘుం డమోఘంబగు శరంబు నసురనురంబునం జొన్పిన నతండు మహారౌద్రంబున దష్టాధరుం డగుచు ముసలంబున వాని యురంబు మోదె నంత మేఘుం డతిజవంబున నెగసి కనుంగవ విస్ఫులింగములు నెదరఁ గరతలంబునం గపోలంబులం బగులంజఱచిన నతండు గిరగిరం దిరిగి ధరాతలంబునం దొఱఁగె, నంత భూతసైనికులు కోలాహలంబు లొనర్చుచు యోజనోచ్ఛ్రాయంబును, పురాలంకారంబును నగు గోపురంబును బెకలించి సముద్రమధ్యంబున బృందారకులు మందరంబువోలె బడవైచిన నందున్న దైత్యులనేకులు హతులైరి. తత్పతనవేగంబున మహాకల్లోలజాలంబులు పురంబుల నావరించె. 96

సీ॥ మఱియు భూతాగ్రిముల్ ♦ మహితవిక్రమలీల, నుత్తరదిక్కున ♦ నున్నతమగు
సాలంబుఁ బడఁద్రోసి ♦ చయ్యనఁ బురిఁ జొచ్చి, భూరినిరర్గళ ♦ స్ఫురణ మిరయ
బహుదైత్యబలముల ♦ బరిమార్చి గృహముల, రత్నకాంచన వస్తు ♦ రాసులెల్లఁ
గోరిక లింపొందఁ ♦ గొల్లలఁగొని పీక, మరలి వేగంబ కు ♦ మారుఁ జేరి
రంత భగవంతుఁడగు శంక ♦ రాత్మజుండు, హేమకూటపురంబున ♦ కేలమిఁజనియె
జటులకోలాహలంబులు ♦ సందడిల్ల, సకలనిజసైన్యములతోడ ♦ సత్వరముగ. 97

ఆ॥ సురగణంబు లపుడు ♦ సుమవృష్టిఁ గురిసెను, దేవదుందుభులును ♦ దివిని మొరసె
గరిమ వందిజనము ♦ కైవారమొనరించె, నాత్మగుణగణంబు ♦ లాదరమున. 98

వ॥ ఇట్లు గుహుండు హేమకూటపురంబు సేరి నిజభవనంబున నవరత్నసింహాసనాసీనుండై సైనికుల నిజనివాసంబులకుం జన నియోగించి హరి బ్రహ్మాది నిఖిల దివిజగణసేవితపదాంబుజుం డగుచు సుఖం బుండె. 99

ఉ॥ అంతట నింగినుండి గిరి ♦ జాత్మజు దోర్విజయంబుఁ గాంచి య
త్యంతము నిర్భయుం డగుచుఁ ♦ దామరసాప్తుఁడు రాగయుక్తుఁడై
పంతసమొప్ప వారుణది ♦ శాతరుణీమణిఁ గూడెనో యన
న్నంతయుఁ బశ్చిమాబ్ధిఁ బడి ♦ యెన్ గళితాంశుఁడై రయంబునన్. 100

వ॥ అట శూరపద్ముం డాకేయి పద్మకోమలాసనమెత్తుండై మగఁడకదనం బొనర్చుటకుఁ జింతింపుచు నిద్రారహితుం డయ్యె; నంత, 101

చ॥ జనకు పరాభవంబుఁ గని ♦ శౌర్యధురీణుఁడు భానుకోపుఁడు
న్మనమున మాయనుం దలఁచి ♦ మంత్రిపురశ్చరణం బొనర్చి య
త్యనుపమయుద్ధపాటవ ము♦దారతఁ గాంచి విచారఖిన్నతన్
దనరెడు శూరపద్మసద♦నంబున కేగి స్వవృత్త మంతయున్. 102

వ॥ ఇట్లని విన్నవించె. 103

క॥ సేనాయుక్తుఁడ నగుచున్, నానాయుధపాణినై రణంబున వైరిన్
నేన జయింపఁగ నుంటిని, దానవవర! చెప్ప కేల ♦ తరలితి నాతోన్? 104

క॥ బాలునితోడను బోరిన, యాలమున జయంబయేని ♦ యపజయమేనిన్
వాలాయం బపయశ మగు, నా లోకంబందు కీర్తి ♦ యబ్బదు సూవే. 105

క॥ అనుమతి యొసఁగు ప్రభాతం,బునఁ జని వాని జయింతు ♦ భుజబల మొప్పన్
వినియెదవు దూతముఖమునఁ, గనియెదవు ప్రమోద మాత్మఁ ♦ గాంభీర్యనిధీ! 106

క॥ ఉరుతరశౌర్యస్ఫూర్తి, న్నరిపంక్తిన్ గెలువ నేని ♦ భండనమందున్
బరగ మగుడి నీకడకే, నరుదేరను తథ్య మిది మ♦హాశౌర్యనిధీ! 107

వ॥ అని పలికిన సుతుని వచనంబులు విని మనంబున సంతసిల్లి శూరపద్ముం డతని కిట్లనియెఁ; బుత్రా! నీవు బాలుండవు సంగరకళాకౌశలపాటవంబులు సాలమిం జేసి మహాపరాక్రమాఢ్యులుండగు నబ్బాలుతోడం గయ్యంబుసేయ నశక్యంబై యుండుఁ గావున మనపురంబునకుఁ బూర్వంబు దూతభావంబున జనుదెంచిన వీరబాహుని దద్బలంబులను గదనంబున మదం బడంచి సత్వరంబుగా నరుదెమ్మని తనయున కనుజ్ఞ యొసంగి శూరపద్ముండు నిజగృహంబున సుఖంబుండె, నంత భానుకోపుండు సమరప్రయాణాభిముఖుండై యుండుసమయంబున భూత సైనికులు పురలుంఠనమును, గోపురక్షేపణంబును, సకలవస్తుసంగ్రహణంబును, ప్రాకారపతనంబును, నతిఘోరుని సంహారంబును గావించిరని చారులు విన్నవించిన, 108

మ॥ విని కోపంబున భానుకోపుఁడు మయు♦న్వేగంబ రావించి చ
య్యనఁ దొల్లింటికెలంగు పట్టణము దీ♦వ్యత్ప్రౌఢి నిర్మింపఁ బం
చి నియోగించె సహస్రవాహిను లోగిన్ ♦ సేన ల్మహాకాయుతో
డను భగ్నంబగు కోటఁ బ్రోవ నిశఁ జం♦డప్రౌఢి దీపింపఁగన్. 109

వ॥ ఇట్లు నియోగించి భానుకోపుఁడు గృహంబున కరిగె నంత మయుండు పూర్వంబట్ల పురంబు నిర్మించి నిజమందిరంబున కరిగె నంత మహాకాయుండును సేనాసహితుండై యారాత్రి మహాదీపప్రభాజాలనిరస్త తమఃపటలుండై తత్ప్రాకారంబు జాగరూకుండై సావధానంబునం గాచుచుండె. 110

—* భానుకోపుఁడు వీరబాహుని నెదిరింప మాయను వేఁడుట *—

తే॥ అంత సూర్యోదయంబైన ♦ యసురసుతుఁడు, కాలకృత్యంబులెల్లను ♦ గరిమఁదీర్చి
యలపితామహిమాయఁదా♦నాత్మఁదలఁచె,నదియుశీఘ్రంబయచటికి♦నరుగుదెంచె.

వ॥ ఇట్లరుగుదెంచిన దాని పదంబుల కెఱఁగి భక్తిపూర్వకంబుగా వినుతించి వీరబాహుకృతంబైన భంగంబు నెఱింగించి కార్యం బెద్ది సేయ ననువగునని విన్నవించిన. 112

ఆ॥ అసురి యనియె నప్పు ♦ డప్పౌత్రుతోడను,బ్రహ్మవిష్ణుముఖసు♦పర్వులెల్ల
మిగుల నార్తులైరి ♦ మీచేతఁ గావున, నిపుడు మీకు విజయ♦మెట్లగును? 113

వ॥ అని యిట్లు పలుమాఱుం బల్కిన మాయకు శూరసుతుం డిట్లనియె. 114

తే॥ పౌత్రుపై నీకు మదిలోనఁ ♦ బరమకరుణ, గలిగెనేనియు నిప్పుడు ♦ గదనభూమి
వీరబాహునిగెలువంగ♦విపులపటిమ, నాయుధమొసంగవలయునో♦ యంబ! నాకు.

వ॥ అని వేఁడిన భానుకోపునకుఁ బితామహియగు మాయ సమరంబున విమతమోహాకరంబగు నస్త్రం బొసంగి నీకిద్దినంబున రణంబున దీనివలన విజయంబగు ఫొమ్మనిపల్కి యమ్మందిరక్కసి యదృశ్యయయ్యె; నంత శూరాత్మజుండు సంతోషంబు దనర ననుపమానంబగు మాయాస్త్రంబును ధనుస్తూణీరంబులును వజ్రసన్నిభంబగు కవచంబును, పవన శమనాగ్ని చంద్రార్కబ్రహ్మవిష్ణుశరంబులును,నస్త్రరాజేశ్వరంబగు పాశుపతాస్త్రంబుఁ గొని వేశ్వేర దశసహస్రవాహినులగు రథ గజ తురంగంబులును, వింశతిసహస్రవాహినులగు కాల్బలంబులును నడతేర మహారవంబులెసంగ సంగరోత్సుకుండగుచు వెడలె నపుడు. 116

సీ॥ పటుతర కాహళ♦పటహ భేరీధ్వనుల్, బ్రహ్మాండభాండంబుఁ బ్రిబ్బికొనియె
సైన్యసముద్ధూత ♦ జగతీపరాగముల్, జలజాతమిత్రమం♦డలముఁ గప్పె
ఘనవారిధారలఁ ♦ గడు తుండములఁగ్రోలి, వమథువుల్ సింధుర♦వ్రజముగురిసె
నభ్రార్కపథముల ♦ నవలీల లంఘించి, జవమొప్ప సైంధవ♦చయము జనియెఁ
జటులరథచక్రనినదముల్ ♦ సందడిల్లె, నగ్నినేత్రులు కృష్ణాంగు♦లైన దనుజ
భటులు పటుతరవిక్రమా♦ర్భటులు నగుచు, వితతకోలాహలంబుల♦వెడలిరెలమి.

చ॥ గజములు తేరులుఁ హరులు ♦ గాల్వురు గిక్కిరియంగఁ జామర
ధ్వజములు ఛత్రము ల్బహువి♦ధంబుల నీడ లిడంగ నయ్యెడన్
బ్రజనితమా తమం బతుల♦భాసితరత్నవిభూషణాయుధ
వ్రజఘనదీధితిచ్ఛటల ♦ వారిత మయ్యె దిగంతరంబులన్. 118

వ॥ ఇవ్విధంబున భానుకోపుండు సకలసైన్యంబులతోడఁ జని నిముసమాత్రంబున నిజపురద్వారంబున నిలిచి సహస్రాశ్వముఖుండను దూతంగని యిట్లనియె. 119

క॥ చని వేగ వీరబాహుం, దనిమొడి నద్దూతతోడ ♦ నస్మద్వచనం
బును దెల్పుము నే నిప్పుడు, నిను మార్కొనవత్తు నాజి ♦ నిలువు మటంచున్. 120

వ॥ అని పనిచిన నద్దూత సత్వరంబునం జని వీరబాహున కవ్విధం బెఱింగించిన,121

క॥ విని వీరబాహుఁ డపు డ,ట్లన కానిమ్మని కుతూహలమ్ము దలిర్పన్
బనిచి వెస వాని నంతట, ఘనమతి వీరుండు గుహుని ♦ కడ కరిగె తగన్. 122

ఆ॥ పరమభక్తితోడ ♦ భ్రాతృసమేతుఁడై, ప్రణుతిఁ జేసి చరణ♦పంకజముల
కధికవినయ మొప్ప ♦ నంజలి గావించి, పజ్జనిలిచె నపుడు ♦ భావ మలర. 123

వ॥ అంత సర్వభూతాంతర్యామియగు నక్కార్తికేయుఁ డతని కిట్లనియె. అద్దురాత్ముండు నీతోడఁ గయ్యంబునకుఁ జనుదెంచినవాఁడు గావున నీవు సహస్రవాహినులగు భూతగణంబులఁ గూర్చుకొని సేనాధిపతులగు నష్టాధికలక్షవీరులతోడఁ జని వానితోడ సమరంబునకు సమకట్టు మతండు మాయాస్త్రంబులు మీపైఁ బ్రయోగించు నయ్యస్త్రంబును మహోజ్జ్వలంబగు మదీయ శక్తి యప్రతిహతంబుఁ గావించునని చెప్పి నియోగించిన వీరబాహుండు స్కందునకు నమస్కరించి రథారూఢుండై భూతగణసింహనాదంబులును, పటహాది వాద్యఘోషంబులును రోదసీకుహరం బాతయు నిండ సంగరాంగణంబుఁ జేరె నంత.

క॥ దానవులు ప్రళయమేఘము,హానాదంబులు సెలంగ ♦ నాయుధతతు లెం
తేనియు భూతగణంబుల,పై నిర్జరసేనపైనఁ ♦ బఱపిరి కడిమిన్. 125

వ॥ ఆసమయంబున విదారితచరణంబులును, విదళితకరంబులును, విలూననాసాపుటకర్ణంబులును, విఖండితశీర్షంబులును, విచ్ఛిన్నకవచంబులును నై భూతసైన్యంబులు దైన్యంబు నొందుచు నేలం గూలుటం గని మహావీరులగు సేనాధిపతులుం దమతమ బలంబులం బురికొల్పికొని దనుజబలంబులపై నురవడించి పోరు ఘోరంబుగా సల్పునెడ నద్దనుజవీరులు దదీయాయుధాఘాతంబుల శిరంబులు కరంబులు దెగి రుధిరంబులు దొఱుఁగ నేలం గూలువారును, శరంబు లురంబులు గాడిచనిన బరవశులై కళవళంబందువారును, సదమదంబుగా గదలమోదినఁ బిండీకృతగాత్రులై మడియువారును, ఖేదంబులఁ బాదలు పాదంబులఁ బట్టి మేదినిం జడిపి డిగ్గరం ద్రిప్పి తెప్పరంబుగా నుప్పరంబున కెగయవైచినఁ దెప్పున నప్పయోనిధిం బడువారును నై యుప్పగిది బహుబలంబులు హతంబు లయ్యె; నంత,

సీ॥ త్రిపురదానవులనుఁ♦దెగటార్చు హరులీల, విజయంబు రాజిల్ల♦వెలయునవియు
బంచాయుధంబులై ♦ బహునీల తనువుల, హరియట్ల దనుజుల ♦ నణచునవియు
నాదికాలము దంష్ట్రి♦హరుసూనుఁడును బోలి, దితిజదంతములు ♦ భేదించునవియు
గిరివరాకారముల్ ♦ కరివ క్రియలు మీరఁ, గ్రౌంచతారకులట్ల ♦ మించునవియు
నగుచు జెలరేగి భూతంబు♦లద్భుతముగ, నమితవిక్రమధుర్యులౌ ♦ నసురవరుల
జక్కడంచెను నిస్తుల♦సాహసమున, కదనమున నిట్లు నానాప్ర♦కారములను.127

—* వీరబాహు భానుకోపుల ద్వితీయయుద్ధము *—

వ॥ మఱియు నజాని శూలంబునం గ్రుచ్చివైచిన మహాభైరవుండునుం బోలె గొన్ని

భూతంబులు సెలంగె. మఱియుం గొన్ని భూతంబులు పరాక్రమసమేతంబులై
దనుజబలంబులం గలంచునెడఁ గొంద ఱసురు లురవడించి పూర్వకాలంబున
హరిబ్రహ్మల జయించి విక్రమావక్రంబగు చక్రంబునం గూలిన జలంధరు
చందంబున భూతసైనికులచేత హతులై రంత, వీరబాహుండు నిష్ఠురశరాసారం
బులు గురియుచు రక్కసినీరుల నుక్కణంచుటం గని భానుకోపుండు కోపంబు
గదురఁ జాపంబు గుణారావంబు గావించి మహారవాటోపం బెసఁగ సంగరం
బొనర్పఁ దొడంగిన వీరబాహుండును విదారితాసురసమూహుం డగుచు నతని
తోడం దలపడియె; నప్పుడు, 128

చ॥ ఇరువు రొగిం బరస్పరజయేచ్ఛఁ జెలంగ నభంగశౌర్యవి
స్ఫురణల గబ్బిబెబ్బులుల ♦ పోల్కి నిశాతశిలీముఖావళుల్
గురిసిరి తచ్ఛరంబులును ♦ గ్రూరభుజంగములట్ల పోరి భీ
కరతఁ బరస్పరాహతులఁ ♦ గ్రక్కున భంగమునొందె నన్నియున్. 129

వ॥ మఱియు నయ్యిరువురు రథారూఢులై కోలాహలంబు లొనర్చుచు నిమిషమా
త్రంబున ననిమిషలోకంబును, బ్రహ్మవిష్ణులోకంబులును, సాగరంబులును, దిక్కు
లును, జక్రవాళాచలంబును దాయుచు నత్యద్భుతంబుగ నాలం బొనర్చి రంత,

శా॥ కోపస్ఫూర్తిని భానుకోపుఁడు మహాక్రూరంబుతో విస్ఫుర
ద్రోపంబుల్ గడు వీరబాహునిపయిన్ ♦ దుర్దాంతతన్నాళె నా
టోపం బొప్పఁగ వీరపుంగవుఁడు దోర్దర్పోగ్ర రోష మెంతేనియున్
దీపింపన్ సమరాంగణంబున లసత్తీవ్రప్రతాపంబునన్. 130

మ॥ సునిశాతాస్త్రసహస్రముల్ గురిసి తత్సూతుం బడంగూల్చి కాం
చనరత్నస్ఫురితోన్నతంబు రథమున్ ♦ జక్కాడి, యత్యంతవే
గ నిరస్తానిలసైంధవప్రకరమున్ ♦ ఖండించి యాభీల సిం
హనినాదంబులు జేసి భూనభము లల్లాడన్ జయాభ్యున్నతిన్. 131

వ॥ అంత దైత్యుండు వేఱొక్క రథం బెక్కి శరాసనంబున శరంబులు సంధించునంత
లోన నవ్వీరబాహుండు దద్భుజాంతరంబున శరసహస్రంబులు గీలు కొల్పె నది
గనుంగొని భూతంబులు కోలాహలంబు లొనర్చి మించె; 132

ఉ॥ అత్తఱి భానుకోపుఁడు మహాగ్రహ మొప్పఁగ వారుణాస్త్రము
ద్వృత్తిని బూని వైవ నది ♦ దిక్తటమున్ నభమున్ జగంబు లు
ద్వృత్తరలీలఁ గప్పి కడు ♦ నంబుధు లేమను ఘూర్ణిలంగ, భా
స్వత్తమఘోష మొప్ప వెసవచ్చె భయంపడ భూతసంతతుల్. 133

వ॥ ఇట్లుఁ వచ్చిన గనుంగొని వీరబాహుండు, 134

ఉ॥ ఒక్కెడ విస్ఫులింగములు ♦ నొక్కెడ మంటలు, ధూమ మొక్కచో
నొక్కెడ దీప్తి ఘోషములు ♦ నొక్కెడ నిండ, నదీసముద్రముల్

గర్జిల్లున ఘోషిలంగ భువి • గంపమునొందఁ జలింపఁ దారకల్
మిక్కిలి పావకాస్త్రము సమిద్ధరణిన్ బఱపెన్ సముద్ధతిన్. 135

వ॥ ఇట్లు పరపిన నది యవ్వారుణాస్త్రంబు వారించి భానుకోపునిం డాసిన వద్దను
జుండు గనుంగొని వాయువ్యాస్త్రంబు సిగుడ్చె నంత నదియును లోకంబులు
భయోద్రేకంబు నొంద నేరికిని దుర్నిరీక్ష్యంబై మహాసంరావభీషణంబు నగుచు
నాగ్నేయంబు నాక్రమించి యవ్వీరాగ్రణిపైఁ బరతెంచునెడ, 136

మ॥ కడుకోపంబున వీరబాహుఁడు మహోగ్రంబైన నాగాస్త్రమున్
విడిచెన్ భీషణరావ మొప్ప నదియున్ • విశ్వంబు నిండారఁగా
పడగల్ విప్పి మహాగ్నికీల లడరన్ • బల్మారు నిశ్వాసముల్
గడలన్ గ్రమ్మగ నేగుదెంచి యవలీలన్ మ్రింగె వాయవ్యమున్. 137

వ॥ అంత భానుకోపుండు దానింగని గారుడాస్త్రంబుఁ బ్రయోగించిన నదియు
ననేకతార్క్ష్యరూపంబులతోడఁ జని గరుద్వాతధూతంబులై నాగవ్రాతంబులు
తూలంబులకరణి గగనంబునం దూల సరిత్సాగరంబులు కలంకంబొంద నిజతుం
డంబున నప్పన్నగాస్త్రంబు విదళించె నప్పుడు. 138

మ॥ అతులక్షేముఁడు వీరబాహుఁడు నితాంతామర్షదుర్దాంతతన్
బ్రతిరోధించుచు వెంబడియున్ నిజభుజాపాండిత్య మేపారగా
నతిభీమం బతిశౌర్యధామ మనివార్యత్రాససంధాయకం
బతిదీప్తంబు వృషాస్త్రమున్ బఱపె నత్యంతంబు ఘోరంబుగన్. 139

సీ॥ గళనిరర్గళరణద్ఘంటాగణత్కార, ఘనకింకిణీధ్వనుల్ • గడల మ్రోయఁ
గులధారణీధరకూటపాటనపటు, పటుతుంగశృంగముల్ • భాసిలంగ
సప్తపారావార • సంక్షోభకరచల, ద్వాలజాతానిల • వ్రాత మడరఁ
గకుబంత మదదంతి • కర్ణతాళవిదార, నిష్ఠురధ్వానముల్ • నివ్వటిలఁగ
జటులఖురపుటఘాతసంజాయమాన, బహులరజోవ్రజ మర్కబింబంబుఁ గప్ప
దనుజసైన్యంబులెల్లను దల్లడిల్ల, నావృషాస్త్రంబు చనుదెంచె నతులమహిమ. 140

వ॥ ఇట్లు చనుదెంచి పతంగాస్త్రంబునుఁ గబళించి వితథంబు గావించి దానవుం గది
యంబడిన నంత నద్దానవుండు రౌద్రోద్రేకంబున యామ్యబ్రహ్మాస్త్రంబులు
నమంత్రకంబులుగాఁ బ్రయోగించిన నవియు మహాఘోషంబుగా నిర్ఘోషింపుచు
నరుదెంచి యావృషాస్త్రంబును గాంచి భయకంపితంబులై ప్రణామంబు లొనర్చి
యథామార్గంబునం జనియె; మఱియు నసురుండు మహాదారుణంబగు నారా
యణాస్త్రంబుఁ బరపిన నదియు ననేక నారాయణాకారంబును, ధృతపంచా
యుధంబును, యతి భీమంబు నగుచు మహాజవంబునం జనుదెంచి వృషాస్త్రం
బుతోఁ బోరుచున్నఁ గని దానిపై వీరబాహుండు వీరభద్రాస్త్రంబుఁ బ్రయో
గించిన నయ్యస్త్రం బనేకకోటివీరభద్రపరివృతం బగుచు, 141

మ॥ కడురోషంబున నాకసంబు వణఁకన్ ♦ గంపింప భూభాగముల్
జడధుల్ ఘూర్ణిల భూధరంబు లదురన్ ♦ జండప్రచండోద్ధతిన్
మిడిగుడ్లుం బ్రళయాగ్నికీల లడరన్ ♦ భీమాట్టహాసంబుతో
వడి నేతెంచె మహోగ్రమై కిలకిల♦ధ్వానంబులున్ మీరఁగన్. 142

వ॥ ఇట్లేతెంచి నారాయణాస్త్రంబు నివారించి యురుగుదెంచుదానిం గని, 143

ఆ॥ అంతభానుకోపుఁ ♦ డధికరోషంబునఁ, బాశుపతముఁ బఱపెఁ ♦ బ్రళయమార
వీరబాహుఁడదియు ♦ వీక్షించి వేగంబ, యుదియె విడిచె శౌర్య♦మతిశయిల్ల. 144

వ॥ అపు డా పాశుపతాస్త్రంబు లుభయంబులును, విజృంభితప్రళయదహనసంరంభ భీషణంబులు నుజ్జ్వలితసంవర్తసమయమహానలజ్వాలాభీలంబులు నుధ్వాంత హాలాహలభయదంబులు నుదీర్ణవిలయమహార్ణవంబులు నుద్భూతకల్పాంత పుష్కలావర్తకాంభోధరంబులును, శృంఖలవిహారదుర్భూతప్రేతపిశాచనిచయం బులు నుదయదనంతాద్యష్టనాగేంద్రసముజ్జ్వలంబులు నుదంచితాఖువా హనగణనాథగణసమాకులంబులు నురుమోహకారకంబులు నుదగ్రదంష్ట్రాకరాళ ముఖమృత్యుగణభీకరంబులు నుత్పాదితమహానృసింహశరభసముదయ భయా నకంబులు నుద్దీపితఖట్వాంగ ముసల ముద్గల భిండివాల ముసుండిక పరిఘ తోమర శతఘ్ని ప్రాస బాణ టంకాంకుశ గదా శక్తి చాప పాశ కుఠార త్రిశూ కరవాల హ్రిదినీప్రముఖ నిఖిలాయుధభాసమానంబులు నుత్తుంగభూత పిశాచ సింహ శార్దూల శరభ శతాంగ మాతంగ తురంగ వృషభ విమానాద్య నేకవాహనారూఢ నానారుద్రగణపరివేష్టితంబులు నున్నిద్రభద్రబ్రాహ్మ్య పౌరందర వారుణ వాయవ్య యామ్యాదిమహాస్త్రపరీవృతంబులు నుద్వేలగర్జా భర్జమాన జగజ్జాలంబులు నున్మీలితపరాక్రమంబులు నగుచు ఘోరంబుగా బరస్పరంబు బోరిన నయ్యుద్ధంబు పరిశుష్యన్నదీసముద్రంబును, బరిదహ్య మానభూనభోంతరంబును, బ్రకంపితదిగంతదంతావళంబును, బ్రశమితౌర్వానల జ్వాలారవంబును, బరిభూతజంఝామరుద్ఘోషంబును, బరిత్రస్తపన్నగరాజాది వరాహకూర్మంబును, బరిధూయమాన నానాజంతువిరచితహాహాకారంబును, బరి తప్యమానతారాగ్రహంబును, బరిస్ఫోటితాజాండకటాహంబును, బ్రతిమూహు ర్భయాకులజలజాలయాస్వయంపరిరంభజనార్దనంబును, బరిసమాగమనిరంతరా సక్తమునిపత్నీకదంబంబును నయ్యె; నయ్యెడఁ బ్రళయకాలంబునంబోలె ననేక సైన్యంబులు హతంబు లయ్యె; భీషణభీషణంబును, మోహకమోహకంబును, మృత్యుమృత్యుప్రదంబును, సర్వభూతభయావహంబును నగు నమ్మహాస్త్ర ఘోషంబాకర్ణించి శూరపురనివాసులగు శూరులందఱు భయభ్రాంతులైరప్పుడు,

క॥ ఇది యేమొకొ యని శూరుఁడు, మదిని విచారంబునొంది ♦ మసలక వేగం
బది యరయుటకై దూతను, బదపడిపు త్తెంచెఁ గార్య♦పటిమ దలిర్పన్. 146

వ॥ అంత నద్భూతవృత్తాంతంబు నంతయు నెఱింగివచ్చి శూరునితోఁ జెప్పిన, 147

క॥ శూరుం డిట్లని పల్కెను, వారలతో వీరబాహు ♦ వరశౌర్యకళా
ధౌరేయు దూతయని యాతీరుఁదలంచితి నొకింత ♦ తెలియక మదిలోన్. 148

వ॥ అని ప్రశంసించుచుండె నంత నప్పాశుపతాస్త్రంబు లట్లతిభయంకరంబులుగాఁ
బోరి తమసమరంబున లోకంబులకుఁ బ్రళయం బగునని తలంచి నివృత్తంబులై
ప్రహర్తలం జెందినఁ గనుంగొని దేవతలు మానంబున నూరకుండి రంత, 149

—* భానుకోపుఁడు వీరబాహ్వాదుల మోసముచే సముద్రమునఁ ద్రోయుట *—

తే॥ భానుకోపుండు విధ్వస్త♦సేనుఁడగుచుఁ, గపటమునఁ జనియభ్రమా♦ర్గమునునుండి
దత్పలాయనమొఱఁగి భూ♦తములగములు, జటులకోలాహలంబులు♦సలిపెఁ బెలుచ.

క॥ దానవుఁడు గగనపథమునఁ, గానఁబడక భీతిచేతఁ ♦ గడుఁదూలఁగ నా
ఘామండప్పుడు విగళ, ద్ధ్యానుండై పడియె నపర♦పాథోనిధిలోన్. 151

ఆ॥ అఖిలవీరులంత♦నలభూతతతితోడ, శివకుమారునంఘ్రి ♦ సేవఁ జేసి
యెల్లివత్తమనుచు ♦ నీప్సిత మలరంగఁ, జని వసించిరెలమి ♦ స్వస్థులగుచు. 152

వ॥ ఇట్లు జయంబుఁగాంచి భూతసైనికు లరుగుట గనుంగొని భానుకోపుండు దురంత
చింతాక్రాంతుండై, 153

క॥ ఇపుడే నూరకపోయిన, నపజయమగుననుచు మగుడ ♦ నలమాయాస్త్రం బపరి
మితమోహాకరమును నిపుణుండై పఱపె భూ♦తనిచయముమీఁదన్. 154

వ॥ అదియును గల్పాంతఘనాఘననిర్ఘోషభీషణంబై యనేకాదిత్యసంకాశంబగుచు
బరుగుడెంచి సకలసేనాపతులతోడ భూతగణంబుల మూర్ఛాక్రాంతులం జేసి బం
ధించి శుద్ధోదకార్ణవమధ్యంబునఁ బడవైచె నంత సంతోషంబున భానుకో
పుండు తండ్రిసముఖంబునకుం జని, 155

క॥ వైరిని జయించివచ్చితి, వారధిఁ ద్రోచితిని వీర♦వర్గము నెల్లన్
ఘోరాజి నల్లి బాలుని, బీరం బణఁగింతు బాహు ♦ వీర్యం బెసఁగన్. 156

వ॥ మఱియు, 157

క॥ వారిజభవాది దివిజులఁ, గారాగృహబద్ధులుగను ♦ గావింతును నా
శూరుఁడు విని సుతువచనము, భూరికుతూహలము మదిని ♦ బొదలంగ దయన్.

వ॥ అతనిం గౌఁగిటం జేర్చి శిరంబు మూర్కొని చెంగటం గూర్చుండ నియోగించి
రత్నకోటీరాద్యనేకదివ్యభూషణంబు లొసంగి ప్రియంబు సెప్పి యెల్లి సకల
దేవతల మదీయాజ్ఞఁ జయించుమని యాదరించె; నంత నతనియనుజ్ఞను భాను
కోపుండు గృహంబునకుం జనియె; నట విబుధులు విషణ్ణహృదయులై వీరుల
విపద్దశ విన్నవించుటకు గుహునివిధంబుఁ జేరి రంతకు మున్న నారదుచేత విదిత
వృత్తాంతుండై, 159

—* కుమారుండు వీరబాహ్వాదుల సమ్మోహమునుండి లేవదీయుట *—

క॥ శివసూనుఁ డపుడు మాయాస్త్రవిముక్తినిఁ జేసి వీర ♦ సంఘంబు నిలన్
జవమునఁ దోడ్కొని రమ్మని, రవికోటిద్యుతిని శక్తి ♦ రహి ననుపుటయున్. 160

మ॥ ప్రళయాంభోధరవిస్ఫురతులిత శుం♦భద్ఘోషసంరంభమున్
వెలయన్ గాఢతమాంధకారపటలీ ♦ విధ్వంసనాభీలమై
జ్వలదుద్వేలవిషాగ్నికీల లడరన్ ♦ ఝంఝామరుద్వాతముల్
బలు ఘోషింపఁగ లోకసంఘములు కం♦పంబొంద నొంతేనియున్. 161

క॥ రవి చంద్ర విష్ణు పద్మజ పవనాగ్ని కృతాంత వజ్ర ♦ వరుణాస్త్రంబుల్
స్తవము లొనర్చుచుఁ దోడన, యవిరళగతి రాగ భీమ♦గార్భటు లొప్పన్. 162

వ॥ సత్వరంబుగా శక్తి చనుదెంచ నద్దానిం గని సముద్రుండు భయకంపితవిగ్రహుండగుచు నాచేయు నపరాధం బొక్కింతయైనం గలదే; నీవు రక్షణీయుండ వని స్తుతిశతంబులు సేయుచు ననేకదండప్రణామంబు లాచరించిన, 163

క॥ శరనిధిని మనిచి మాయా, పరిమోహితమైన వీర♦వర్గము లేపన్
వరపటిమ శక్తి యంతట, నురుబలు లవ్వీరు లబ్ధి ♦ నుబ్బితు లగుచున్. 164

వ॥ సకలలోకపావనియగు యాశక్తిం గని ప్రణమిల్లి పూర్వకాలంబునఁ దారక మాయామోహితులగు మమ్ము సంరక్షించి తిప్పు డిమ్మహోపదవలనఁ గాచితి నీకెయ్యది ప్రత్యుపకృతి సేయంగలవారమని స్తుతించిన, శక్తి వారల కిట్లనియె.

క॥ వెస దనుజునిమాయాస్త్రం, బసదృశమహిమన్ బోకార్చి ♦ యాదట మిము నిం
పెసఁగఁగఁ దోడ్తెని రమ్మని, పొసఁగ ననుం బనిచె గుహుఁడు ♦ భూరికరుణతోన్.

వ॥ అది గావున మీర లరుదెండని పల్కి యప్పుడ మరలి గుహుం జేరె. 167

ఆ॥ వీరబాహుఁ డపుడు ♦ వీరుల సేనా,ధిపతులఁ జూచి పలికె ♦ దితిజపురము
క్రోశమాత్ర మిటకుఁ ♦ గ్రూరత దానవుఁ, డందు నుండు దర్ప ♦ మతిశయిల్ల. 168

వ॥ వాఁడు సకలనిలింపుల మోహింపంజేసి నిప్పుడప్పట్టణంబు సొచ్చి యుంతనంబు జేసి యనలంబు దరికొల్పిన దాన నలిగి దానవుం డరుదెంచు నప్పు డబ్భానుకోపు రూపుమాపెద; నట్లుగానిచో శరశరాననయుక్తుండనై యగ్నిప్రవేశంబుఁ జేసెద ననవుడు, 169

తే॥ వీరబాహునివిధమున ♦ వీరవరులు, భానుకోపుని బరిమార్పఁ ♦ బ్రతినవట్టి
సారెకోలాహలంబులు ♦ సందడిల్ల, దితిజనగరంబు పశ్చిమ ♦ దిశకుఁ జనఁగ. 170

మ॥ వరసింహాసనరూఢుఁ డంత కవిభా♦స్వద్దీపజాలుండు భా
స్వరమాయాతనయుండు వ్యాఘ్రముఖుఁడన్ ♦ ద్వారక్షకుండొప్ప ద
ద్గురుకోలాహల మాలకించి మదిలోఁ ♦ గోపంబు దీపింప, వి
స్ఫురణన్ సైన్యసమేతుఁడై వెడలి యా ♦ ఘాతాళిపై వచ్చినన్. 171

వ॥ అయ్యవసరంబున భూతసైనికులు సమరసన్నద్ధులై యురవణించి వివిధాయుధం
బులును, మహీధర మహీరుహోపలంబులును, రోషణ భీషణులగుచు, నొక్క-
పెట్టఁ బ్రయోగించిన ననేకులగు దనుజులు రుధిరంబు దొరఁగ నేలంగూలి రపు
డది గని వ్యాఘ్రవక్త్రుం డలుకవొడమినమనంబున వెడలి శూలంబునఁ దత్ప
ర్వతవృక్షోపలంబులు విదళించి కోలాహలంబు లొనర్చె. 172

ఉ॥ అంతట భూతసైన్యవిభుఁ • డద్భుతశౌర్యుఁడు సింహుఁ డార్చి క
ల్పాంతపయోదఘోషముల • నాజికి రాఁ గని వానిమీఁద న
త్యంతము శూలముం బరపె • దైత్యుఁడు వాఁడును దైత్యుమీఁద దు
ర్దాంతత శూల మేసె నవి • దాకి పరస్పర మొందె భగ్నతన్. 173

వ॥ అంత. 174

తే॥ సింహుఁ డురుశౌర్యనిర్జిత•సింహుఁ డగుచు
వ్యాఘ్రవక్త్రుని బడఁగూల్చె • నవనిమీఁద
విరులు వర్షించె నప్పుడు • విబుధగణము
వీరబాహుండు సంతోష • వీచిఁ దేలె. 175

—* వీరబాహ్వాదులు శూరపద్ముని పురంబు ధ్వంసముఁ జేయుట *—

వ॥ తదనంతరంబు సకలభూతవీరులు పరాక్రమోదారు లగుచు నప్పురంబునం
బ్రాకారగోపురంబులఁ బడఁగూల్చినఁ దత్పతనంబున దత్రిత్యులగు దైత్యు
లనేకులు హతులై రప్పుడు మఱియు నప్పట్టణంబు రాజవీథులు సొచ్చి చెచ్చెర
రక్కసులం జక్కాడి యనేకగోపురవిమానసదనంబుల నిర్మూలనంబు సేసి
యార్చుచు నెదురైన చతురంగబలంబులఁ బీచ మడంచుచు విజృంభించి రంత,

తే॥ వీరబాహుండు కోపంబు • విస్తరిల్లఁగఁ, బవనపావకబాణముల్ • పటిమఁ దొడఁగి,
యేకకాలంబునందు దై•త్యేంద్రుపురము, నిర్దహింపంగఁ బఱపెను • నిర్దయతను.

వ॥ అంత నగ్నిదేవుఁ డసురపురంబు దహించుటకు భయంపడి చింతాక్రాంతుం
డగుచు నొక్కింతసే పూరకుండి వీరబాహుండు మత్ప్రయోక్త యగు; నాకు
భయంబు నొందం గారణమేమని, ధైర్యం బవలంబించి మహారవంబు లడర
జ్వాలామాలావృతుం డగుచు నగరంబంతయు దహింపందొడంగిన నప్పుడు,
జ్వాలామాలికలకు నాకసంబున గ్రహనక్షత్రంబులు పరిభ్రమించె; నిశాంతం
బులు విడిచి దనుజు లాశాంతరంబులకుఁ బరువులిడి రది గనుంగొని దూతలు
శూరపద్మసన్నిధిం జేరి యిట్లనిరి. 178

క॥ వరబలుఁడు భానుకోపుఁడు, పురిచేరినయంత వీర•భూతగణంబుల్
శరధి శరజన్మశక్తిని, పరివర్జితమోహు లగుచుఁ • బటుబల మొప్పన్. 179

వ॥ భవత్పురంబుపై నురవణించి వ్యాఘ్రవక్త్రప్రముఖులగు ననేకదైత్యులం బరి

మూర్ఛదశసహస్రయోజనపరిమితంబగు పట్టణం బనలంబునభస్మీభూతంబుగావిం
చిరిప్పటికి నయ్యనలంబు శమింపదయ్యె; ననవుడు దైత్యేంద్రుండు దద్వచనం
బులు విని రోషరూక్షేక్షణుం డగుచు నాక్షణంబ వహ్నిప్రశమనార్థంబు మహో
న్నతంబులగు మేఘరాజంబుల నియోగించిన, 180

మ॥ అవి యెంతేనియు గాంతరూపముల ను♦ద్యత్ప్రౌఢిఁ జూపట్టి య
ద్దివి సేమఁ బ్రశమింపఁజేసిన శిఖిం ♦ ధీరుండు వీరుం డితం
డు వధించుం మఱి చేయకున్న దనుజుం♦డుం శృంఖలాబద్ధులం
భువి గావించును మమ్ము ఖేదములకుం ♦ మూలమ్ము లీకార్యముల్. 181

వ॥ అని చింతించి దురాత్మకుండగు నీయసురచే గారాగృహబద్ధులగుటకంటె జగ
త్కర్తయగు నిమ్మహామహుని చేత నిధనంబు మేలని నిశ్చయించి యజ్జలధరంబులు
గర్జారవంబు లొనర్చుచు జగం బంతయు గాఢాంధకారావృతంబు గావించి
కార్కొని మిన్నుఁ దన్నిపన్ని యెడతెగని జలధారలు ఘోరునఁ వర్షించుచు న
ప్పావకు నుపశమింపఁ జేసె; 182

గీ॥ అంత వీరబాహుఁ♦డది గాంచి మాయచే, దానవేంద్రచోది♦తంబు లైన
ప్రళయకాలమేఘ♦పటలంబులోయని, లోలహృదయుఁడగుచు ♦ జాలినొందె.

వ॥ తదనంతరం బా గానవిద్యావిశారదుండగు నారదుం డతనికడకుంజని శూరప్రేరి
తంబులగుచు నిమ్మహాజలధరంబులు సంవర్తకారంభంబులై వర్షించు నట్లగుటం
జేసి తత్ప్రశమనార్థంబుగా నీవు వాడబాస్త్రంబుఁ బ్రయోగింపవలయునని
చెప్పి చనియె. 184

తే॥ వీరబాహుండు ధైర్యంబు♦విస్తరిలఁగ, వాడబాస్త్రంబువఱపెనో♦పటిమమెఱయ
నదియు జ్వాలావళీవృతం♦బగుచు వేగఁ, దజ్జలంబులు గ్రోలె ను♦దారపటిమ.

వ॥ అంత నమ్మహాజలధరంబులు నిస్సారంబులగుచుఁ గొన్ని ధరాతలంబునఁ బడియె;
గొన్ని గుహానామస్తవంబునఁ బ్రాప్తబలంబులగుచు సముద్రంబునొందె; నయ్యవ
సరంబున సురలు విరులను గురిసిరి, యచ్చర లాడిరి, గంధర్వులు పాడిరి, సకల
జగజ్జనంబులు సంతోషంబునం బొదలిరి. 186

క॥ దూతముఖంబున శూరుం, డేతద్వృత్తాంతమెల్ల ♦ నెఱిఁగి మది సము
ద్భూతంబగు కోపంబున, సూతునిఁ గని రథముఁ దే♦ సూచించుటయుం. 187

—* హిరణ్యుండు తండ్రియగు శూరునకు హితంబు సెప్పుట *—

వ॥ ఆసమయంబున మహామాయావియు మహాబలసంపన్నుండును, ప్రజ్ఞావిచక్ష
ణుండును, పాతాళగతక్షుండును, త్రిశిరస్కుండును, హిరణ్యనాముకుండునగు తన
యుండు శూరపద్మసముఖంబునకేగి ప్రణమిల్లి వినయంబున నిట్లనియె. 188

చ॥ సురగణమెల్ల బాధలను ♦ సుస్థిరఁగ చేయుటఁజేసి యాయువు
న్సిరియు బలంబు పాయు నిది ♦ సిద్ధము సెప్పెడిదేమి దానవా

త్కరమున కిప్డు దైవగతి ♦ తప్పినయట్లనఁ గానవచ్చె దు
ష్కరమగు కార్యమింక జన♦కా! విను పల్కెద నొక్కవాక్యముల్. 189

క॥ సుర లేతావత్కాలము, కరము మహాపదల జగతిఁ ♦ గాసిలిరిపు డా
హరసుతుఁడు వారి నందఱఁ, గరుణాలోకమునఁ బ్రోవఁ♦గా జనుదెంచెన్. 190

వ॥ వినుము హరిబ్రహ్మాది విజయంబు మన శ్రీశ్వరవరంబువలనఁగదా యట్ల బలం
బిచ్చిన యమ్మహాదేవునకు మగుడ మనబలంబు హరింప దొడ్డభారంబొకో? శివా
జ్ఞానువర్తులగు సుజనులు శుభంబులు వడయుటయుఁ దదాజ్ఞ నుల్లంఘించు దుర్జ
నులు దుర్గతిం గాంచుటయు సత్యంబని నీవెఱుంగవే? మున్ను మహాబలపరాక్రమ
లగు త్రిపురాసురులును, గజాంధక, జలంధర, మండవ్యాఘ్రాసురులును, మదనుం
డును, నంతకుండును, మత్స్య కూర్మ వరాహ నారసింహ వామనులును, పంచరా
వణప్రముఖులును, శివాజ్ఞోల్లంఘనంబునం జేసిగాదె నశించిరి? గంగాగర్వాప
హరణంబును, కాలకూటభక్షణంబును, యింద్రదోర్భంజనంబును, పితామహ
శిరఃకృంతనంబును, హరిరక్తపానంబును, కపాలమాలికాధారణంబును, నజీర్ణ
రూపాపస్మారపాదాధఃకరణంబును, నివి యాదిగాఁగల మహాదేవు కృత్యంబులు
సంభావ్యంబులై యుండుగావున, 191

క॥ అతనికుమారునితోడను, బ్రతికూలించుటయు ధర్మ♦పద్ధతియగునే
దితిజాధీశ్వర! బాలుం, డితఁడీశ్వరరూపమనుచు ♦ నెన్నుము మదిలోన్. 192

సీ॥ విశ్వరూపముఁ జూపి♦ వెలయంగఁ దనమేన, నజుని కారాగృహం♦బాదు నిలిపె
నాకులు భయమంద ♦ లోకసృష్టియొనర్చె, నాదికోలము దంష్ట్ర♦నడచివైచెఁ
దారకు నీసహో♦దరు నుక్కడంగించెఁ, గ్రౌంచాచలము భూరి♦గరిమఁ ద్రుంచె
చాలు దన్మందహాసము ♦ జగంబులణంప, నితని బాలుఁడని ♦ యెంచఁదగునె?
కడుమహేశ్వరుండు ♦ గాంగేయ కార్తికే, యాదినాముఁడగుచు ♦ నవతరించె
నితని శివునకు ♦ నెలమి భేదంబుగా, బల్కెదరు విమూఢ♦భావులగుచు.

తే॥ స్వాదుజలవార్ధిఁబడియును♦స్వామిశక్తి, విగతమోహుండునగుచును♦మగుడివచ్చె
వీరబాహుండు బోరిలో♦వీనిచేత, దితిజుఁ డవఁడైననిటమీఁద♦బ్రతుకఁగలఁడె? 194

క॥ దేవాస్త్రంబుల నవ్వాఁ, డావంతయు భయములేక ♦ నలరెడు రణమం
దావీరు దూలయనుచున్, నీవాత్మ దలంపనగునె ♦ నిర్జరవైరీ! 195

తే॥ మఱియునాతండు ఖండన♦మండనమున భాను, కోపునిదరిమె దో♦ర్బలము మెఱయ
దానవుల నేకులను మహో♦ద్ధతి నడంచె, నగరమునుగాల్చె నిర్మూల♦నంబుగాఁగ. 196

చ॥ అతని నెదిర్చి సంగరము♦నందుఁ బ్రతాపముఁ జూప గ్రివ్యభు
క్ప్రితతులలోన నొక్కరుని ♦ గానము తత్ప్రభువైన పార్వతీ
సుతు నెదిరింప నెవ్వరికి ♦ జొప్పడు? నీవిఁక దర్పదాజ్ఞముల్
సతతము గొల్వ మిమ్వఽబధ♦సంఘము బంధవిముక్తిఁ జేయుమీ. 197

వ॥ ఈయర్థంబు భగవంతుండగు నతఁడు మున్న దూతముఖంబున నీకెఱింగించె నది
వినవైతి విప్రుఁడేనియు నతనికిఁ గోపంబు వుట్టకయ మున్న నిర్వేల్పుల విడిచి
నమస్కరింపు మట్లైన బాహులేయుండు ప్రసన్నుం డగుచు మన యభీష్టంబు
లొసంగి సకలసేనాసమేతుండై మగుడ జనునని బహువిధంబులుగా హిరణ్యుండు
దెలియఁ బలికిన శూరుండు కోపస్ఫురితాధరుండగుచు, బొమముడిపాటు వాటింప
నిట్లనియె. 198

తే॥ ఏమిపల్కెదు భ్రాంత! నీ విభ్రమమునఁ, బండితమ్మన్యుఁడవు నీదు ప్రజ్ఞచాలు
శత్రుఁడగు బాలు నామ్రోల జాలఁ బొగడ, నీకు నెవ్వఁడు బోధించె నిజము సెప్పుమ.

వ॥ ఈక్షణంబ వానిని వధించెద; మదైశ్వర్యబలశౌర్యంబులు నిత్యంబు లగుట
నీవెఱుంగవే? మధుసూదనుండు మత్సహోదరునిపైఁ జక్రంబు వఱపిన నతనికి
భూషణంబుగాఁ జేసి హరి పలాయనంబు నొందె; బ్రహ్మయు, బుత్త్రులతోడ
మత్కృపచేతం బ్రతిదినంబును దినశుద్ధిం జెప్పుచుండు; నింద్రాదిదేవతలందఱు
మాలఁగొని తెచ్చి నా కుపాయనంబుగా నొసంగుచు నిరంతరంబు నన్ను గొల్తు
రింతియకాని మద్విరోధంబు వాటింప నేర్తురే? నీవు దానవకులరీతి నించుకేనియు
నెఱుంగక మూఢబుద్ధిం జేసి యిట్లాడుచుండగునే? యింక నీ విభ్రమంబునం బల్కిన
నాచేత హతుండ వయ్యెదు నిజంబని పల్కిన, 200

—♦ హితము వినని జనకాజ్ఞ హిరణ్యుండు యుద్ధమున కేగుట ♦—

ఆ॥ తండ్రిపల్కులిట్లు తథ్యయు నాలించి, యలహిరణ్యనాముఁ డాత్మలోనఁ
దాపమందియితఁడు దనమాట వినఁడయ్యె, ఘటితమయ్యె నాశకాలమిపుడు. 201

వ॥ ఇంక నితని మనోరథానుసారంబుగ నడవవలయునని నిశ్చయించి యిట్లనియె. 202

క॥ క్షమియింపు మదపరాధము, సమధికభవదీయధైర్య శౌర్యస్ఫురణ
క్రమ మరయంగ నిట్లాడితి, సమరంబున కనుపు నన్ను సాహసపటిమన్. 203

వ॥ ఇప్పు డేను సని సకలసేనాసమేతంబుగా నిర్భరముదుండగు షణ్ముఖుం జయించి
వచ్చెద; నేతజ్జయంబు నాకు దుర్లభంబు గాదని పల్కి తండ్రికి బ్రణమిల్లి యతని
యనుమతిం గైకొని హిరణ్యుండు నిజగృహంబున కరిగె; సహస్రసంఖ్యాకులగు
నాత్మజులతోడ రణోద్యుక్తుండై దివ్యాంబరాభరణభూషితుండును, ద్రోణ
ప్రసూనమాలికాలంకృతకంఠుండును, సహస్రహర్యక్షసంబంధసమున్నతరథా
రూఢుండును, సహస్రసంఖ్యసేనాసమేతుండును నై నిజవిలాసంబు పురీవిలాసి
నులమానసంబులకు నుల్లాసంబు సంపాదింప నగరంబు వెడలె; నయ్యవసరంబున
వెనిమిదివాహినులు రథంబులు, నన్నియ గజంబులు, ద్విశతాధిక సహస్రవాహి
నులు, హయంబులు, తావత్సంఖ్యాకంబులు కాల్బలంబులు దోడ నరుదెంచె
నయ్యవసరంబున, 204

తే॥ ప్రళయకాలాబ్ధి కల్లోల ♦ పటలజనిత
భూరి ఘోషంబులట్లన ♦ భేరి పటహ
కాహళారావములు మ్రోసె ♦ ఘనతరముగ
సైన్య ధుతపాంసుచయము భా♦స్కరునిఁ గప్పె. 205

వ॥ ఇట్లు శూరాత్మజుండు క్షణమాత్రంబున వీరునికటంబునుం జేరి, నిజపురంబు నిశ్రీకంబగుటయుం గని కనలుచు, బలంబు నాల్గుభాగంబులు గావించి, సహస్ర వాహినీ సంఖ్యంబులు వేర్వేర నలుదెసల నియోగించి, నిజబలంబుతోడ వీరబాహున కభిముఖుండై వచ్చెనంత, 206

ఆ॥ వీరబాహుఁ డతని ♦ వీక్షించి వీఁడెవ్వఁ, డనుచు వికలుఁడయ్యె ♦ నాత్మలోన
నపుడు బ్రహ్మపుత్రుఁ ♦ డగు నారదుఁడు వచ్చి, వేగఁ దెల్పె వానివృత్తమెల్ల.

వ॥ అంత వీరబాహుండును తనబలంబులు విభజించి నలుగడల నిర్దేశించి మూల బలంబులతోడ నిష్ఠురంబుగా సింహనాదం బొనర్చుచు హిరణ్యుతోడఁ బవరం బుసేయుట కభిముఖుండయ్యె; నయ్యెడ మునుకులుగ మొనసి దండనాథులు, దొరలు, సోదరులు, సామంతులుఁ దమతమ బలంబులం బురికొల్పుకొని యొండొరులం దలపడి ముసలంబుల మొత్తియు, ముద్గరంబుల మోదియు, గదల నడచియుఁ, గరవాలంబుల ద్రుంచియు, భిండివాలంబుల ఛేదించియు, చక్రంబుల జక్కణంచియు, సురియలం గ్రుచ్చియు, కుంతమ్ములం గ్రుమ్మియు, తోమరంబులం జిమ్మియు, శరంబుల నాటియు, శక్తులం బఱపియు, శూలంబుల వైచియు, పాషాణద్రుమంబులుఁ బ్రయోగించియు, లోష్టంబులు వఱపియు, బహువిధంబుల బిరుదివియకఁ జలంబు బలంబు నూలుకొల్పుచు, ధైర్యంబులు వాటించి, శౌర్యంబులు ప్రకటించుకొని, యొకరికొకరు దలగడచి పోరు ఘోరంబుగా సల్పుచు, విదళిత వదనులును, విశకలిత రదనులును, విఖండితపదులును, విదారిత ప్రపదులును, విధ్వస్తహస్తులును, విచ్ఛేదిత మస్తకులును, విచ్ఛన్నపిచండులును, విస్రస్త దోర్దండులును, విలూన కర్ణనాసికా జంఘోరులును, విపాటిత కటి కంఠ మధ్య మణిబంధులునై రుధిరంబులు దొఱఁగ ననేక భటులు భయబలంబులం గొందఱు మృతులయ్యుఁ గొందఱు మూర్ఛాగతులై నేలఁగూలి రయ్యవసరంబున, 208

ఆ॥ వీరబాహుఁడంత ♦ వ్రేల్మిడి జనుదెంచి, గుణరవంబొనర్చి ♦ కోపమెసఁగ
నిశిత విశిఖపంక్తి ♦ నిగుడించి బహుదైత్య, వితతిఁ గూల్చె ధైర్య ♦ విభవమొప్ప.

క॥ అత్తఱి నదులై పారెను, నెత్తురులు కబంధతతులు ♦ నెఱిభయదములై
నృత్తంబులఁ జూపట్టె సమిత్తలమున గాక కంక♦మేళన మొప్పన్. 210

వ॥ అప్పుడు హిరణ్యుండు కోపంబు గదుర సహస్రాయుత నియుతకోటి సంఖ్యలగు నిశితవిశిఖంబులు పుంఖానుపుంఖంబులుగాఁ బఱపి భూతజాలంబుల మూర్ఛాగ

తంబులఁజేసి తనివి సనక కనకపుంఖంబులగు శరంబులు నిగుడ్చుచు, నుక్కుమిగిలిన తేజంబున, మఱియు భూతసైనికుల మొగ్గరంబుల పైకురికె నయ్యెడ భూతసైన్యంబులు బెగ్గడిలి యథాయథలై పరుగుటం గనుంగొని, 211

శా॥ నీలాఖ్యుండగు భూతసైన్యపతి ని♦ర్నిద్రప్రతాపోగ్రుఁడై
క్ష్వేలాపూరిత దిఙ్ముఖుండగుచు రా ♦ శీఘ్రంబ దైత్యేంద్రు ను
ద్వేలప్రౌఢిమ వానిపైఁబఱపె శ♦క్తిన్ దత్ప్రహారంబునన్
నేలన్ మూర్ఛిలి లేచి యాక్షణమ యా♦నీలుండు కోపంబునన్. 212

తే॥ సాలవృక్షంబు గైకొని ♦ చటులపటిమ, దనుజురథముఁ జక్కడఁచెన ♦ దైత్యుఁడంత
నలుకనొండొకరథమెక్కి ♦ యతనియురము, గాడనేసెను సితసాయకము లగముల.

క॥ భూతేశుఁడలిగి దోడ్త్రో, దైతేయుని మీఁదఁ బర్వ♦తముఁ బరపె నతం
డాతతబలుఁడై యదియు ని,శాత శరత్రయముచేతఁ ♦ జయ్యన దునిమెన్. 214

వ॥ అంత నీలుండు పరాక్రమాభీలుండై పర్వతోపమానంబగు తద్రథంబు దానవునితోడ నాకసంబున కెగురవైచినవాఁడు పుడమిం బడక నింగినుండి మగుడ వచ్చి యొండొక రథం బధిరోహించు నంతలోన నీలుం డతని యురంబుఁ బగుల నడచిన, 215

క॥ అసురుఁడు పట్టి నీలుని, వెసనెగయఁగ వైచె వాఁడు ♦ వెంటనె జనుదెం
చి సముద్ధతిఁ జెలఁగఁగ నయ్యసురుని బదనిహతిఁ జిమ్మె ♦ నాకసమంటన్. 216

వ॥ అంత గగనమ్మువనుండి పుడమింబడిన యద్దనుజు నురంబున జయశీలుండగు నీలుండు కోలాహలోద్వేలంబుగా నార్చి దుమికినం దత్పతనఘాతంబున రక్కసుం డుక్కుసెడి రుధిరంబు బొళబొళం గ్రక్కుచు మూర్ఛిల్లి యంతలోన, 217

మ॥ దనుజేంద్రుండు నివృత్తమూర్ఛుఁడయి ప్రో♦ద్యత్ప్రౌఢిమాయామయం
బు నిజాకారము నొందు నాక్షణమునన్ ♦ బుట్టించె యుగ్రార్థమై
యున్నత క్రవ్యభుజుండు వేగమ హిర♦ణ్యాభాకృతిన్ విస్ఫుర
ద్ఘనగర్జారవముల్ సెలంగ నెదురం♦గా జూచి రోషంబునన్. 218

వ॥ నీలుండు తన్మార్గంబు మహోద్ధతంబగు దండంబునం జెండిన న్మిథ్యాసురుండు ప్రత్యుపమోహుండుఁబోలె గజ్జలుమ శరసహస్రంబులఁ బ్రయోగించిన నిమిషమాత్రంబు ధరన్ దొఱఁగి లేచి, నభంబున కెగసి పెడబొబ్బలిడుచువచ్చి భూతసేనాధిపునితోడ, సమరంబుసేయ నమకట్టెనంత, 219

క॥ నీలుఁడు శౌర్యాఢ్యుఁడు, కోలాహల ఘోషమడరఁ ♦ గుహనాసురుతో
వాలమొనర్చెను గోపా,ద్వేలత నలగార సమర ♦ విజయోత్సకుఁడై. 220

వ॥ అద్దనుజుండు బరవంబు సేయువాఁడునుంబోలె భూతసేనాధిపుం గొనిచని, సము

ద్రింబులు, ద్వీపంబులు, పర్వతంబులు, వనాంతరంబులు, గుహాంతరాళంబులు లోకంబులు, జలుమారుఁ దిరిగ్గిన నతండు కిన్నుఁడైన మనంబునఁ బడలు వడియు బొలివోపు ధైర్యంబుప వానిం బోనీక దురంబుసేయునెడ హిరణ్యుండు పాత్రిన చేతనుండై కుహనాదనుజ సమేతంబుగా మగుడ యుద్ధ సన్నద్ధుండై రథాంతరారూఢుండగుచు, నాగ్నేయాస్త్రంబు నీలు బయిం బఱపిన, నతండు మూర్ఛాగతుండయ్యె, 221

క॥ అతనిఁ గని వీరబాహుం, డతిరోషంబొదవఁ దెలిసి ♦ యసురునిమాయన్,
జతురత విజ్ఞానాస్త్రం, బతిరయగతిఁ బఱపె దివిజ ♦ లభినందింపన్. 222

వ॥ తదీయాస్త్రంబున దానవుండు, పరిత్యక్త మాయాసురుండగుచు. నొంటి నిలచె నంత నవ్వీరబాహుండు మహామేఘంబువోలె గర్జిల్లుచు శరసహస్రంబులఁ బ్రయో గించిన నవియు, వానియురంబు నాటఁజాలవయ్యె నయ్యెడ, 2_4

క॥ కోపమున వీరబాహుం, డేపెసఁగ నిశాత శరము ♦ లేసి తదుద్య
చ్చాపధ్వజ కవచములు భుజాపటిమఁ జెలంగ దుంచె ♦ క్షణమాత్రములోన్.

వ॥ అంత నసురుండు నొండు విల్లు నందుకొనునంతలోన వీరబాహుండు వాని ధను స్తూణంబులు త్రుంచివైచి సారథిసమేతంబుగా నరదంబు నుగ్గు నూచంబు గావించి వాడినారసంబులఁ దద్వక్షంబు భేదించి యార్చివేర్చిన, 225

క॥ దానవుఁడు మఱియుఁ గోపముఁ, బూని రథాంతరము నెక్కి ♦ బోవఁగ నతఁడా
లోనన తదరిశమస్త్రవి, తానముచేఁ దునిమి యార్చె ♦ దారుణలీలన్. 226

—* హిరణ్యుండు వీరబాహునకోడి సముద్రమున దాఁగఁగొనుట *—

వ॥ మఱియుఁ, దక్కిన యరిదంబులన్నియుం జక్కాడిన, నంత హిరణ్యుండు విద లితరథుండును విగతాయుధుండునునై వీరబాహు బలంబునకు విస్మయంబొం దుచు మనంబున నిట్లని తర్కించె; నింక బాహులేయుండు శూరపద్మాదుల సంహరింపఁ గలండు. జనకుండు మహావీరులగు కుమారులం బెక్కండ్రఁగనియె; నాదొక్కండేనియు నతనికిం బ్రత్యర్పణాచర్చుటకు లేకుండిన జగంబున నప యశంబు వాటిల్లుఁ గావున నేనిటమీఁద సమరంబు చాలించవలయునని నిశ్చ యించి మాయారూపంబు వహించి నిమిషమాత్రంబున మీనరూపంబై సముద్రంబుసొచ్చె; నవ్విధంబునఁ ద్రివిధంబగు బలంబు దస్తమ్భూతగణంబుల చేత హతంబయ్యె నపుడు, 227

క॥ దనుజబలము పరిభవమున్, గని భూతములెల్ల సైని ♦ కవరేణ్యులతోన్
ఘన కోలాహల రవములు, దనరఁగ మోదమునఁ జెలఁగె ♦ దద్దయు ననిలోన్.

తే॥ వేక్కశంఖంబుఁబూరించె ♦ వీరబాహుఁ, డసురబృందంబునమవృష్టి ♦ లమరఁగురిసె
నప్పుడావార్త నంతయు ♦ నాలకించి, యంతముఖమున శూరపద్ముండు పురిని.

వ॥ లజ్జావనత వదనుండై కోపఘూర్ణిత మానసుండగుచు ఖిన్నుండై యూరకయుండె నాసమయంబున, 230

సీ॥ దినకర రథవాజి ♦ దిగ్గజంబులు దెచ్చి, చదరంగమాడెనే ♦ చతురుఁ డెలమి,
హరి పద్మజుల దార్క్ష్య♦హంసంబులనుఁ దాఁట, బంధించె నెవ్వాఁడు♦ బాల్యమున నె
గర్భంబులోనుండి ♦ కదుతీవ్రతాపంబు, జననికిఁ జేసెనే ♦ సాహసాఢ్యుఁ
డగ్నిముఖుండని ♦ యలపితామహిమాయ, యెవ్వాని కభిధాన ♦ మిడెనుఁ బ్రేమ
నర్కునోడిసిన యగ్రజు ♦ నట్లు తుహినకరుని బంధించె నెవ్వాఁడు ♦ గరిమమీఱ
నట్టి శౌర్యధురంధరుం ♦ డగ్నిముఖుఁడు, పుత్రరత్నంబుఁ జనుదెంచి ♦ భూరిమహిమ.

క॥ జనకుఁడగు శూరపద్ముని, గనుగొని చరణాబ్జములకుఁ ♦ గడు నమ్రుండై
వినయంబొప్పఁగ నిట్లను, ననుపమ చతురోక్తి మెఱయ ♦ నాస్థానమునన్. 232

క॥ హరి పద్మాసనముఖులగు, సురలఁ గెలిచి పేరుగాంచు ♦ శూరుఁడవకటా!
శిరమును వంచుక చింతా,భరమునఁ గుందంగనేల ♦ బలుమరు తండ్రీ! 233

వ॥ అనిన సుతునితోడ శూరపద్ముం డిట్లనియె. 234

తే॥ విబుధసేనాధిపతిదూత♦వీరబాహు,డనఁగ నొక్కండు చనుదెంచి♦యలఘుపటిమ,
గోపురంబులుసౌధముల్♦గూల్చి కసిమి, ఘనశరానలమున♦బురిగాల్చి చనియె. 235

వ॥ అపుడు మత్ప్రేషితంబులగు మేఘరాజంబులు తద్వహ్ని శమింపం జేయఁజాలక
తద్వర్జనంబునఁ బరాభవంబునొందె, హిరణ్యాండతనిచేతన సంగరాంగణంబున,
విజితుండై సముద్రంబున మీనరూపంబై వర్తించె; మఱియు బలపరాక్రమ
శాలురగు, దనుజవరులనేకులు హతులైరని జనకుండు పల్కిన విని యగ్ని
ముఖుం డిట్లనియె. 216

క॥ దూతయగు వాని గెలువఁగ, తాత! విచారింప మనకుఁ ♦ దగునే? వైరి
వ్రాతము భీతిలఁ ద్రుంచెద, నాతని నాకాజ్ఞనొసఁగు ♦ మసురాధీశా! 237

వ॥ అని పల్కి తండ్రియనుమతి వడసి యగ్నిముఖుండు నిజగృహంబున కరిగి యా
యాయత్తంబైన శరాసనంబుఁ గొని దివ్యశస్త్రాస్త్రధురంధరుండగుచు, సహస్ర
వాహిను లేనుంగులు, నన్నియు నరదంబులు, ద్విసహస్ర వాహినులు దురంగం
బులు, ననేక వాహినులు దైత్యులు, నిరుదెస బలసి చనుదేరఁ, జామరచ్ఛత్త్ర
ధ్వజంబులుఁ జెలంగ, నానావాద్య ఘోషంబులు మెఱయ, సోముఁడును,
సోమకంటకుండును, మేఘుండును, పింగళుండును, మొదలుగాఁగల దండ
నాథులు బాసటయై తోడనఁ జనుదేరఁ బ్రభాతసమయంబున మహావీరప్రతాప
దీపితంబగు సమరభూతలంబు సేరె; నప్పు డుభయబలంబులుఁ దలపడి పరస్పరా
హంకృతులు సెలంగ నానాయుధోపలద్రుమపర్వతంబులుఁ బఱపుచు, దుము
లంబుగా సమరంబొనర్చి రయ్యవసరంబున, 288

క॥ రోషమున లక్షవీరులు, భీషణబలమెసఁగ విశిఖ ♦ బృందము మాఱ్ఱ
ఘోషము లడరఁగ బఱపి రశేష సురారివ్రజములు ♦ చెదరి పఱవఁగాన్. 239
వ॥ అంత సోముండును, సోమకంటకుండును, మేఘుండును, సింహనాదంబు లొన
ర్చుచు, వివిధాయుధంబులుఁ బఱపుచు, లక్షవీరులు మార్కొనిరాసమయంబున,
ఉ॥ వీరపురందరుండు పటు ♦ విక్రమధుర్యుఁడు భూతనాథుఁ డే
పారఁగ భూరి ఘోరవిశి♦ఖావళిఁ దద్రథముల్ మహోద్ధతిన్
ధారుణిఁగూల్చి దివ్యనిశి♦తప్రదరంబులఁ ద్రుంచె విక్రమో
దారుని సోమకంటకుని ♦ దారుణలీల రణాంగణంబునన్. 241
వ॥ ఇట్లు సోమకంటకుండుఁ బడినఁ గనుంగొని సోముండునుం దక్కిన దైత్యనాథు
లందరు రథారూఢులై యుక్కుమిగిలిన తేజంబుల దిక్కులకు వెక్కసంబుగా
సింహనాదంబు లొనర్చుచు, దురంబునకుం దొడంగిన, 242
మ॥ కని వీరాగ్రణి భూరికోపమడరం♦గాఁ దచ్ఛరాసారముల్
ధనువుల్ దేరులు ద్రుంచివైచి మిగులన్ ♦ దత్పాలదోర్ద్వంద్వ లో
చనయుగ్మంబుల బాణముల్ జొనిపి యా ♦ శ్చర్యంబు సంధిల్ల సిం
హనినాదం బొనరించె నిస్తులిత శౌ♦ర్యాటోపముల్ మీరఁగన్. 243
వ॥ అంత మేఘుండమోఘంబగు దండంబున నతని సారథిం దెగటార్చినం గనుంగొని
యవ్వీరుం డతిరోషంబున, మహాభయంకరంబగు శక్తిచేతఁ దద్వక్షముఁగ్రోల్చిన
నతండు నిహతుండయ్యె; నట్లగుటం గనుంగొని దనుజసైనికు లమ్మహామహుని
కోల్తలకు నిలువంజాలక పలాయనంబు నొందిరి. 244

—* సేనాపరాజయమునకోర్వక అగ్నిముఖుఁడు వీరులనెదుర్కొనుట *—

క॥ తనసేన పరాజయమైు, జనఁ గనుఁగొని యగ్నిముఖుఁడు ♦ సాయకవర్షం
బనుపమగతిఁ గురియుచు భూ,తనివహముల్ దఱిమె శౌర్య ♦ దర్పమెసంగన్.
వ॥ అంత మహావీరుండగు వీరపురందరుండు, రథంబు గదియందోలి కోలాహలంబు
లడర నయ్యగ్నిముఖునిపై నిశితశిలీముఖంబులు గురిసిన నద్దానవేంద్రుండు
వాడితూపుల నతని శరశరాసనంబులం దునుమాడి మనంబునం గనలుచు,
శక్త్యాయుధంబున నవ్వీరవర్యుని మూర్ఛాగతుం జేసిన, 246
ఆ॥ వీరుభద్రేశ్వరపుడు ♦ వీరపురందరు, మూర్ఛఁగాంచి కోప♦మునఁ గడఁగి
యసురవర్యునుదుట ♦ నతులదోర్యుగముల, శరసహస్రములను ♦ జాలగురిసి.
వ॥ మఱియు, నాడితూపుల నతని శరాసనంబుఁ ద్రుంచిన నద్దానవేంద్రుం డలుక
వాడమిన మనంబున వారిం గనుఁగొని యిట్లనియె. 248
ఆ॥ పోరిలోన మిమ్ముఁ ♦బారిగొని వేగంబ, వీరబాహుఁ ద్రుంతు ♦ విజయమెసఁగఁ,
గనిమెదరు మదీయ♦ఘనభుజావిక్రమం, బనిన వానివచన ♦ మాలకించి. 249

వ॥ మహాబలులగు నవ్వీరాగ్రణులు కోపాటోపంబున, దదద్రిధాతురంగంబులం
దునుమాడి, మహోపలసదృశంబగు తద్వక్షంబు వెసం దాఁడి నారసంబుల బ్రక్షా-
ళించిన, 250

క॥ ఆక్షణమున దైత్యేంద్రుఁడు, వీక్షణముల విస్ఫులింగ ♦ వితతులొలుకఁగా
దక్షత వేఱొక రథమున, నక్షీణబలం బెసంగ ♦ నధిరూఢుండై. 251

వ॥ ప్రళయకాలానలజ్వాలాభీలంబగు పాశుపతాస్త్రంబుఁ బ్రయోగించిన, నవ్వీరు
నజ్ఞానంబున నాగ్నేయంబని మదిఁదలంచి, దానిపై వారుణాస్త్రంబు నిగుడించిరి.

క॥ పాశుపతాస్త్రంబయ్యెడఁ, బాశధరాస్త్రంబుమ్రింగి ♦ పటుగతి వారిన్
నాశము నొందించినఁగని, యాశరవరుఁడగ్నిముఖుఁడు ♦ హర్షించె మదిన్. 253

వ॥ అప్పుడు భూతంబులు పరిభూతంబులగుచుఁ, ద్రిభూతంబగు భయంబొదవ నలు
గడలకు విరిగి చనియె. 254

ఆ॥ వీరబాహుఁడదియు ♦ వీక్షించి రయమున, గర్జితంబొనర్చి ♦ ఘనతరముగ
గజముమీఁద నెదురు ♦ కంఠీరవముఁబోల్కి, నాఁకరుగుదేర ♦ నతనిఁజూచి. 255

వ॥ అగ్నిముఖుం డిట్లనియె. 256

క॥ ఓరి! యనేకుల దనుజులఁ, బోరి జయించితివి మున్ను ♦ పొగరుడుగగ మ
ద్ఘోరశరాహతి నేఁడిదె, ధారుణిఁబడఁగూల్తు నిలుము ♦ ధైర్య మెసంగన్. 257

తే॥ జగతి నిన్నుజయింపఁగా ♦ శక్తి లేని, పురుషుఁడొప్పునె యువతిసం♦భోగమునకు?
ననుచు, బల్కిన విని వీరుఁ♦డాగ్రహమునఁ, బలికె దానవపుంగవుఁగ్గ♦పరుషఫణితి.

క॥ ఘూకంబు ధరణి సూర్యా, లోకంబునకులికి గొంది♦లో డాగుక్రియన్
నాకెదుర నిలువలేక భ, యాకులత హిరణ్యుఁడలఁగి ♦ యంబుధిఁబడియెన్. 259

తే॥ భానుకోపుఁడు దురమున ♦ బఱచెమున్ను, మాయఁ గొని నాతోడ♦ముగుడననికి
వచ్చెనేనియుఁ బరిమార్తు ♦ వానినాజి, నీవు నవ్విధి నరుగక నిలుతువేని. 260

వ॥ రణాంగణంబున నిన్నుఁ దెగటార్చెద, నప్పుడు నీకడ్డపడు మగండెవ్వండో చూ
డవలయుననిపల్కి మహాకోపంబునఁ జాపం బెక్కిడి గుణధ్వని జేసిన, 261

క॥ దానవనాథుండపుడు భ, యానకమగు ధనువుఁగొనియు ♦ నద్భుతముగ మౌ
ర్వీనాద మొనర్చెను, గోపానల కీలామహోగ్రుఁ♦డగుచున్ బోరిన్. 262

—* అగ్నిముఖ వీరబాహుల యుద్ధము *—

వ॥ ఇట్లు గుణారావంబుఁ గావించిన విని భూతంబులు భీతంబులయ్యె నంత దైత్యుఁడు
నిశితంబులగు చతుర్దశ విశిఖంబులు వీరబాహుపయిఁ బరపిన నతండన్నియు
శరంబులఁ దునిమి బ్రహ్మాండభాండంబు పగులఁ గోలాహలం బొనర్చె నంత, 263

తే॥ అగ్నిముఖుఁడంత చటులకో♦పాగ్నిమెసఁగ, వీరబాహుని పైమహో♦ద్వృత్తిఁబఱపె
నిశితవింశతిసంఖ్యాక♦విశిఖములను, సింహగర్జారవంబులు ♦ చేసికొనుచు. 264

క॥ వీరుండు వానినన్నిఁటి, నారూఢిం దునిమెఁ దాన ♦ దంబకతతులన్
వారక దైత్యేంద్రుఁడు వెస, నారాచసహస్రములను ♦ నాటించె మెయిన్. 265

వ॥ ఇట్లు నాటించి శంఖంబుఁ బూరించెఁ దదీయ శరంబులు మేను సొచ్చిపోయిన వీరబాహుండు దలఁక మనంబునం దొలుక విస్ఫురితాధరుం డగుచు నన్ని వాడి తూపులఁ దద్రథంబు విదళితంబుఁ గావించి హయంబులం బరిమార్చి కార్ముకంబుఁ దునియలు చేసిన, 266

క॥ ఆరోహించి రథాంతర, మారాక్షసవర్యుఁ డద్భుతాటోపమునన్
వీరాగ్రణిపైఁ బరపెను, గురుత దండంబుద్రిప్పి ♦ దిశ లదురంగన్. 267

వ॥ అంత వీరబాహుండు సముద్దండంబగు నతని దండంబు నొక్క వాడిశరంబునం దునుమాడిన దనుజవర్యుం డద్భుత మహోన్నతంబగు కోదండంబుఁ గొని వాయువ్య సౌర వారుణ యామ్యంబులు తోడుతోడనఁ బ్రయోగించె. 268

క॥ వీరుండు తార్క్ష్యశరముల, వారక సంధించి తునిమెఁ ♦ దద్బాణములన్
ఘోరమగు నొకమహాస్త్రము, వారక నాటించె నగ్ని ♦ వస్త్రుని మేనన్. 269

వ॥ ఇట్లు నాటిన రక్కసుం డొల్లంబోయి నిజరథంబున మూర్ఛాక్రాంతుండై నిమిషమాత్రంబునఁ దెలివొంది యారాధితయగు కాళిం దలంచిన, 270

శా॥ ప్రేతానీకము ఢాకినుల్ గొలువఁగా ♦ భీమాట్టహాసంబుర
స్ఫీతాభీల మృగేంద్రవాహయగుచున్ ♦ జెంపొంద నానాయుధ
వ్రాతంబుల్లయి బూని దిక్తటములన్ ♦ వాద్యధ్వను ల్నిండఁగా
నేతెంచె న్వస భద్రకాళి దనుజా ♦ భీష్టంబు సిద్ధింపఁగన్. 271

వ॥ ఇట్లు చనుదెంచిన భద్రకాళిం బ్రార్థించి దానవుండు వీరబాహుం జయింపుమన వుడు నట్లయగుంగాత మని యంగీకరించి మహాకాళి యతిఘోరంబుగాఁ జను దేర సకలభూతసైనికులు మహాభయభ్రాంతులైరి. 272

క॥ కాళి మహోజ్జ్వలమగు నొక, శూలముఁ గొని మీఁద నైవ ♦ శూరత మెఱయన్
లీలఁ దునుమాడె వెసఁ బది, నాలుగుబాణముల వీర ♦ నాథుం డలుకన్. 273

వ॥ మఱియు నక్కాళియు మహాభయానక రణకేళినై పరుషవచనంబుల నతని భర్జింపుచు నిష్ఠురంబగు వేఱొక్కశూలంబు గేలఁ గొల్పిన నతండు గోపాటోపంబున సహస్రవిశిఖంబులం దునుమాడె. 274

క॥ కాళిక మగుడన్ గోపో, ద్వేలత వాహనము డిగ్గి ♦ వెస ఖడ్గంబున్
గేలంగొని భీషణముగ, మ్రోలన్ సంహారమునకు ♦ మొనయుచు రాగన్. 275

వ॥ దానిం గని వీరబాహుండు వనితం జంపుట దురితంబని తలంచి తదీయాష్ట భుజంబులు నొంచు గేలం గీలుకొల్పి వేఱొండు కేల వక్షంబుఁ జదిపిన నది రుధిరంబు బొళబొళం గ్రక్కుచు నుక్కుచెడి పుడమింబడి రోదనంబు సల్పుచు తేచి యాత్మగతంబున, 276

క॥ గుహు సోదరుతోఁ బోరిన, మహి జయముఁ గాంచఁదరమె ♦ మాదృశుల కహో
బహుమోఘబుద్ధి యదియని, మహితబలుఁ వీరబాహు ♦ మదిఁ గొనియాడెన్. 277

వ॥ ఇట్లనేక విధంబులఁ గొనియాడి, దేవా! భవత్పరాక్రమం బెఱుంగక సంగరంబునకుం దొడంగితి మదీయాపరాధంబు సహించి కోపం బుడుగవలయు, నిటమీఁద నీవు పార్వతేయునిప్రసాదంబువలన భానుకోపాగ్నివక్త్రప్రభృతు లగు నసురుల ననేకులఁ బరిమార్పం గలవని పల్కి సంస్తుతించి యతని యనుమతి వడసి భద్రకాళి సింహవాహనారూఢయై నిజస్థానంబునకుం జనియె. 278

ఆ॥ అంత భద్రకాళి ♦ యరుగుట గనుఁగొని, యగ్నివక్త్రుఁ డాత్మ ♦ నాజియందు
దీని విక్రమంబుఁ ♦ దెలియుట కనిపితి, నింక సేయఁదగిన ♦ దేమి నాకు? 279

వ॥ త్రిభువనంబులు జయించునప్పుడేనియు నితర సహాయంబు నా కనపేక్షణీయం బగుటం జేసి వీరిని జయించుటకు నేన చాలుదుం గావున, నిబ్బవరంబున జయించి గాని తండ్రిసముఖంబునకుం బోవనని ప్రతినఁ బన్ని లేచి యుద్ధసన్నద్ధుండై,

గీ॥ అగ్నివక్త్రుండు ప్రళయకా ♦ లాభ్రమట్లు, దశదిశలునిండ సింహనా ♦ దంబొనర్చి
బహుతరక్రోధమున వీర ♦ బాహుమీఁద, శితశరంబులఁ బఱపె, ని ♦ స్సీమపటిమ. 281

క॥ వీరుం డన్నియ శరముల, వారించి తదీయవిశిఖ ♦ వారము మఱియున్
దారుణశరములఁ గురిసె న, వారణ దైత్యేంద్రుమీఁద ♦ వరశౌర్యమునన్. 282

క॥ దనుజుఁడు తద్విశిఖంబుల, వినిశితశరశతముచేత ♦ విదళించి మహా
వినదం బొప్పఁగ శంఖము, ఘనముగఁ బూరించె నాజిఁ ♦ గౌతుకమొదవన్. 283

వ॥ అంతఁ జలంబు పెఱుఁగ మహాధీరుండగు వీరుండు పదునాల్గు వాఁడిముల్కుల నగ్నిముఖుధనువుం దునుమాడి దిగంతంబులు చలింప నిబ్బరంబుగాఁ బెడబొబ్బలిడిన,

—* వీరబాహుఁ డగ్నిముఖుని సంహరించుట *—

చ॥ అది విని యగ్నివక్త్రుఁడు మ ♦ హాగ్రహమొప్పఁగ సర్వవిద్విష
న్మదహరుఁ డబ్జజాస్త్ర మస ♦ మానపటిమఁ దేఁ బూని వైచె నే
పొదవఁగ వీరబాహుఁ డపు ♦ డుగ్రతరంబగు వైరభద్రము
న్మదగతి వానిపైఁ బఱపె ♦ నాకనివాసులు సంతసిల్లఁగన్. 285

వ॥ ఇట్లు బరపిన వీరభద్రాస్త్రంబు మహారౌద్రంబునం జనుదెంచి తద్బ్రహ్మాస్త్రంబుం గబళించి యగ్నిముఖుశిరంబుఁ దునిమె; నది యెఱింగి చతుర్వింశత్సహస్రసంఖ్యాకులగు సేనాధిపతులు తమతమ బలంబులతోడ నురవణించి నిదాఘసమయధారాధరంబులవిధంబున గర్జించుచు నిశితశరపరంపరలు గురిసి రంత. 286

మ॥ తతశౌర్యంబున వీరబాహుఁ డసురేంద్రశ్రేణిపై బాణముల్
శతకోటుల్ నిగుడించుచున్ దరిమె నా ♦ శావీథికిం గొందఱన్
ధృతిమైఁ గొందఱ నాయుధప్రకర మొం ♦ తేనిన్ విదారించె సం
హతి గావించెను గొందఱన్ బ్రళయకా ♦ లాభీలరుద్రాకృతిన్. 287

వ॥ మఱియుఁ గృతాభివందనులగువారిఁ గొందఱ విడిచియు, నిట్లతిభీమంబుగా సంగ్రామంబు సల్పునవసరంబున నతనిశరాహతి కోహటిలంపంజాలక యసురబలంబులు, కళేబరంబులు విడఁదనికుకొని తద్ద్వారంబున గతప్రాణులగువారును, నమ్మహావీరునకు బట్టనడినట్లన భ్రమసి మోహపరవశులై నేలంగూలువారును, రక్తనదీప్రవాహంబునఁబడి సముద్రంబునంగలిసి నిధనంబునొందువారునునై బహువిధంబుల హతంబులై, రట్టియెడ, 289

గీ॥ బలు నటించె రణోర్విఁ గబంధతతులు, కాకగృధ్రావళులుమాంసకాంక్షఁ దిరిగెఁ
బట్టణంబునఁ గిలకిలాద్భటులు మించె, దైత్యకాంతలరోదనధ్వనులు ప్రబలె.

వ॥ ఆసమయంబున దేవతలు సుమవర్షంబులం గురిసె; సంఫుల్లలోచనులై పుట్టంబులెగయవైచుచుం గోలాహలంబులు సెలంగ నర్తించి రప్పుడు భూతగణంబులతో సేనాధిపతులు వీరులు విగతమోహులై విజృంభించి రంత, 290

క॥ మతిమంతుఁ డుగ్రసేనుఁడు, గతమోహుఁడు వీరబాహుఁ గనుగొని పల్కెన్
శతయోజనదూరంబున, స్థితమగు నొకవటము దానిచెంగట నొకఁటన్. 291

వ॥ భవత్సోదరులు విగతప్రాణులై పడియున్నవారు. వారిప్రాణంబులు కాలుండు దనపురంబునకుం గొనిచనియెఁ; గావున విచారింపవలయు నని పల్కిన, నతని వాక్యంబులు విని దుఃఖితుండై పదంబులు తొట్రిల రయంబున, నవ్వటనికటంబునకుం జని యందు మూర్ఛాక్రాంతులైయున్న నిజానుజులం జూచి పైఁబడి కొంతతడవు తాను మూర్ఛిల్లి తెలివినొంది బహువిధంబుల విలపించుచు నిశితాస్త్రహతులగువారి జముండు గొనిపోవ నెట్లు సమర్థుండగు నని మనంబున నతనిపై నలుక వొడమి, 292

ఉ॥ "అంతకుఁ డిట్లు క్రొవ్వుచు గుహానుజులం గొనిపోవవచ్చునే?
యెంతవివేకహీనుఁడు మహేశ్వరభక్తి మృకండుసూనుఁడొ
క్కింత సుమంబొసంగి భజియించినమాత్ర శివాంఘ్రితాడనా
క్లాంతతచే మునుంబడిన కష్టము విస్మృతమయ్యెనో మదిన్. 293

వ॥ మఱియు నశ్వరదుర్మతులకొఱకునైన హరపాదతాడనంబదియుఁ దలంపఁడో" యని కోపించి, విభూతిరుద్రాక్షధారులైన మహాత్ముల దాఁ గొంపోవకుండు మని "నీకింతగర్వంబేల, సత్వరంబ వారిం దెచ్చి యొప్పించు" మని సాయకంబున లిఖించి కాలునిసన్నిధి కనిచిన నయ్యస్త్రంబు సకలదిక్ప్రకాశంబై మహాజవంబునం జనుదెంచి మ్రోలంబడియున్నఁ గాలుం డది కేలంగొని విస్మయంబందుచు, తల్లేఖనంబుఁ జదివికొని మహాభయాకులుండై, 294

గీ॥ అధికముదమొప్పఁ గైలాసమందునుండు, వారి సుజ్ఞానదృష్టిచే సారెఁ దెలిసి
బహుభటాన్వితుఁడై మహామహిమ మెక్కి, శమనుఁడరుదెంచె నవ్వారిసన్నిధికిని.

వ॥ ఇట్లు చనుదెంచి దివ్యభూషణాలంకృతులును, దితిజమారిత భూతగణ పరివృతు

లును, దివిజగంధర్వ విద్యాధరోరగజన సేవితులును నాసంది వరిపూర్ణులునునగు మహావీరులంగని దండప్రణామం బాచరించుచు, దండధరుండు కృతాంజలియై యిట్లనియె. 296

—* వీరబాహుండు కైలాసమునుండి వచ్చిన తమ్ములంజూచి సంతసించుట *—

క॥ వీరవరులార! మిము నే, నూరక కొనిపోయితంచు ♦ నొగి నామీఁదన్
భూరితరక్రోధంబున, వారక యున్నాఁడు వీర♦బాహుండు గనుఁడీ. 297

క॥ అతఁడున్న యెడకుఁ గరుణా,మతి మీ రరుదేఅవలయు ♦ మానుగ ననినన్
గుతుకమున భూతవీర,ప్రతతియుఁ జనుదెంచి వీర♦బాహుని కడకున్. 298

వ॥ అంత నవ్వీరబాహుండు నవ్వీరులం గాంచి యాలింగనంబు చేసి శిరంబులు మూర్కొని యాదరపూర్వకంబుగా ననునయింపుచు, హర్షోత్కర్షంబునఁ జెలంగి యనిచెప్పె. 299

శా॥ స్వాంకక్రీడవిభాస్య, భాసురకరా♦గ్రాంగోత్తాంచ్చ జ్జగ
న్నాంకోత్తంస ముహు స్సముద్ధరణలీ♦లాసక్త హస్తాబ్జమీ
నాంకస్ఫూర్జ దహంయుతా, నగభిదా ♦ ద్యర్థార్థిదీనావనీ శ్రీ
వంకీభూత మనోజభూతి శతకో♦భానిర్జితేందు ద్యుతీ. 300

క॥ దీనాదీనవశమన ని,దానా! దానవ మహాప♦దలమిసృణికా
యేనా యేనస్సంఘా, హీనా హీనస్మయాప♦హ్యాతిపతగేంద్రా! 301

ధృతవిలంబితము॥ నిజపదాంబుజ ♦ నిశ్చలభక్త కృ
త్సుజనతా గృహ ♦ సుస్థిరకల్పకా!
రజతశైల వి♦రాజిత గోవర
ధ్వజ విరాజర♦ఘస్తుతపద్వయా! 302

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్చిత హృచ్ఛతపత్ర సకల సుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
మల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధకాండము.

ప్రథమాశ్వాసము.

మహిళావరమానస
సీమసితచ్ఛదసమస్త ♦ చింతితఫలదా
శ్రీముఖవాగలుభూష
క్షేమంకర కనదపాంగ ♦ శ్రీశివలింగా !

వ॥ అవధరింపుము, సకలపురాణార్థవిచారసమేతుండగు సూతుండు కథాకర్ణనావధిక ప్రమోదులగు శౌనకాదుల కిట్లనియె. 2

—* యముఁడు వీరబాహుని బ్రార్థించుట *—

గీ॥ శమనుఁ డప్పుడు వీరబాహుని ♦ చరణములకుఁ, బ్రణతిఁ గావించి భక్తితోఁ ♦ బలికె దేవ
భసితరుద్రాక్షధారుల ♦ పదముఁ జేరి, చూడ నామది భయముందు ♦ సుమ్మి యెపుడు.

వ॥ భవత్సహోదరులు వరకైలాసనగరంబున సుఖంబున్నవారల నీసన్నిధికిం దోడ్కొని వచ్చితిఁ గోపంబుడిగి మదీయాపరాధంబు సహింపవలయునని వినయంబునం బల్కిన న్గృతాంతునిం గరుణించి వీరబాహుం డిట్లనియె. 4

క॥ నీవెపుడు శివప్రియుఁడవు, గావున శివభక్తులకును ♦ గడుప్రియుఁడవు నీ
భావంబున భయమేటికి? నీవిటికి నరుగు మింక ♦ నిశ్చింతఁ దగన్. 5

గీ॥ వీరి నెవ్వగఁ గనుగొని ♦ వికలబుద్ధి, నీవుఁ గొనిపోయి తెచ్చుచును ♦ నేను చాల
యాత్మఁ గోపంబు నిచ్చితి ♦ నదియు నీవు, హృదయమున నుంచవలదు, ప్రేతనాథ! 6

వ॥ అని యూరడించి వీరబాహుం డనుజ్ఞయొసంగిన శమనుండు నిజభటసమేతుండై నిజపురంబునకుం జనియె; నంత, 7

గీ॥ వీరబాహుని మీఁదను ♦ విరులవాన, గురిసె నంతయు నిర్జర ♦ కోటి దివిని
భూరికోలాహలంబుల ♦ భూతవితతి, సైన్యనాథులతోడను ♦ సంతసించె. 8

వ॥ అంతఁ దద్వృత్తాంతం బంతయుఁ దెలిసి చారులు శూరపద్మున కెఱిఁగించిన నతం
డంతయు విని యత్యంతశోకాక్రాంతుఁ డయ్యె; నసురులందఱుఁ క్లేశంబునొంది
రయ్యగ్నిముఖుని పత్నులాద హాహారవంబుల నంతయు విలపించిరి. 9

గీ॥ అపుడు త్రిసహస్రసంఖ్యచే ♦ నతిశయిల్లు, శూరతనయులు తండ్రిని ♦ జూచి తాము
శోకమును బొంది పలికిరి ♦ శూరముఖ్య! దైవగతి కింత చింతింపఁ ♦ దగునె మదిని.

మ॥ అలయష్టోత్తరలక్షవీరతతితో ♦ నభ్యాగతసంఘంబుతోఁ
గలనం బోరఁగ నగ్నివక్త్రి సనుపం ♦ గా యుక్తమే యిప్పుడు
జ్వలశౌర్యుం డతఁ డాజి నీల్గుటకుఁ గ్లే ♦ శంబేల చిత్తంబునం
దలఘుస్థేముఁడు భానుకోపుఁడు హిర ♦ ణ్యాఖ్యుండు నీకుండఁగన్. 11

వ॥ మఱియు రణరంగభీములగు మేము గలుగ నీ కీ విచారంబేల? సముద్రంబు
ఘోషించినను భవద్బలంబు శోషింపనేరదు. వినుఁడు. 12

మ॥ అతిరోషంబున మేరుభూధరము వ్య ♦ త్యాసంబుఁ గావింతుమో
యతులప్రౌఢి శమింపఁ జేతుమొ సను ♦ ద్యద్బాడబాగ్నిం, ద్వదీ
ప్సితముం జెప్పుమటన్న శూరుఁ డనియెన్ ♦ శీఘ్రంబ యవ్వీరభూ
త తతిన్ బాలకుఁ డుంచి రండిటకు దు ♦ ర్దాంతప్రతాపోన్నతిన్. 13

వ॥ అని పలికి శూరపద్ముం డనుమతియొసంగిన మహాభయదారులగు తత్కుమారు
లందఱును యుద్ధసన్నద్ధులై సమ్యగ్రత్నమాలికాలంకృత కంఠులును, సకల
భూషణ భూషితులును, సముద్యత్తుంగ శతాంగారూఢులును నగుచు, ననేక
శూరులు బాసటలై చనుదేరఁ జతురంగబలసమేతులును, చటులవాద్యఘో
షముఖరిత హరిన్ముఖులును, ఛత్రచామర ధ్వజపరిశోభితులును, చాపతూణీర
ధారులును నై దురంబున కరుదెంచి రప్పుడు, 14

క॥ శూరసుతులు వీరందరు, బోరిని దెగ్గెదరు సత్య ♦ ము గ నిఁక తనకుం
భారవిమోచన మగునని, వారక నటియించె ననగ ♦ వసుమతి గదలెన్. 15

గీ॥ దానవులమీఁదఁ గాక గృ ♦ ధ్రంబులాడె, నులకలెల్లెడ గురిసె మ ♦ హోగ్రముగను
శ్యేనములు కేతనములపై ♦ సెలఁగి తిరిగె, దుష్టశకునా లనేకముల్ ♦ దోఁచె నెదుర.

వ॥ ఇట్లు భావిమృత్యుసూచకంబులైన దుశ్శకునంబులు గణింపక దానవాగ్రణు
లును రణాంగణంబు సొచ్చిరి. అత్తఱి నుభయబలంబులు మొత్తంబులై మో
హరించి మహీరుహోపలధరాధరంబులును, వివిధాయుధంబులును గురియుచు
సంకులసమరంబు గావించి రంత. 17

—* శూరపద్ముని త్రిసహస్రకుమారుల యుద్ధము *—

గీ॥ భూతవీరులచేఁ బరి ♦ భూతులగుచు, బెబ్బడి రసురవరులు ది ♦ క్పటలమునకు
వారిదుర్దశ గనుఁగొని ♦ శూరపద్మ, తనయులందరు మది ♦ రోష మినుమడింప.

మ॥ ధనువుల్ సజ్యము లొప్పఁజేసి కడుసు◆దృఢ్ఘోషము ల్మీరఁగాఁ
గనదస్త్రప్రతతుల్ వెసంబరపి యు◆గ్రస్ఫూర్తి భూతావళిన్
ఘనశౌర్యంబునఁ జెండ నద్భుత మొసం◆గన్ సంగరోర్విన్ ఖలా
యునముం బొందియు భూతసైన్యపతు లు◆ద్యత్ధైర్య శౌరేయులై. 19

వ॥ మగుడి దానవులపై నురువడించి వృక్షంబులు వైచియు, శిలల రువ్వియు, బర్వతంబుల బఱపియు, దండంబులు జెందియు, నరదంబుల ద్విరదంబుల హయంబుల సారథుల నుగ్గునూచంబు గావించియుఁ, గొందఱ యురంబులు ముసలంబుల మోదియుఁ గొందఱశిరంబుల కుఠారంబుల నఱికియు, గొందఱ శరాసనంబులు శరంబులం దునిమియు, గొందఱ కవచంబుల కరవాలంబులఁ దెగవైచియు, నిట్లు నానావిధంబుల భూతసైనికులు పరాక్రమంబు సూపిన, 20

క॥ శూరతనూభవు లందఱు, శూరత మెరయంగ మఱియు ◆ సురుచిరహాత భు
గ్నారాచంబులఁ బరపి రు,దారతభూతాళిమీఁద ◆ ధైర్యము లొలయన్. 21

వ॥ తన్మహాశరంబుల వేడిమికిఁ బోడిమి సెడి యొల్లంబోయిన యుల్లంబులు తల్లడిల్ల, భూతగణంబులం గనుంగొని, లక్షవీరులలోన విజయుండును, జయుండును, మణిఘోషుండును, కరవీరుండును, వృషాహ్వయుండును, మహానందుండును, నసంతుండును, నకలంకుండును, నళిగుణాంకుండును, మారుండును, శశికంటకుండును, శతవళియును, నాదిగాఁగల సహస్రవీరులు వెడలి యద్దురాత్ముల వధించుటకు నాలోచించి వీరబాహుతో విజ్ఞాపనం బొనర్చి తదనుజ్ఞ వడసి, 22

క॥ శూరతనూజులఁ దాఱ్కొని, వీరసహస్రం బుదార ◆ విక్రమ మొదవన్
భూరిశరంబులు గురిసెను, వారక పెడబొబ్బలిడుచు ◆ వసుధ చలింపన్. 23

వ॥ ఇవ్విధంబున నమ్మహావీరులకుఁ బరస్పరంబు మహాయుద్ధంబయ్యె. 24

క॥ వీరసహస్రము రథములు, శూరత నురుమాడి రపుడు ◆ శూరతనూజుల్
వారి యరదములు ధనువులు, వీరవరుల్ దునిమి రుగ్ర◆విశిఖావళులన్. 25

వ॥ మఱియుఁ బర్వతోపమానంబులగు తత్తరథంబులన్నియు భంజించిన, 26

క॥ దనుజులు ధరణీగతులై, ఘనభూజమహీధరములు ◆ గైకొని శౌర్యం
బునఁ బరపిరి సురతతిపై, ననుపమకోలాహలంబు ◆ లడరఁగ మిగులన్. 27

క॥ వీరతతులంత వెంటన, వారక నిశితాస్త్రతతులు ◆ పరపి ప్రతాపో
దారస్ఫూర్తి జెలంగ వి,దారించిరి తద్వ్యముక్త ◆ తరుశైలంబుల్. 28

వ॥ ఇట్లు తునిమి మహాఘోరంబగు నాగ్నేయాస్త్రంబు నద్దానవులమీఁదఁ బ్రయోగించిన నిర్దళితాంగులును, నిర్గళద్రుధిరపూరులును, నగుచుఁ, గొందఱు మూర్ఛం జెందిరి. కొందఱసురులు చలంబున నీదంబోక పోరుచు మహాబలులగు వీరవరుల నంభోనిధిమధ్యంబున వైచిరి. 29

శా॥ వీరుల్ దోడనవచ్చి సంగర సము♦ద్వేలావలేపంబుతో
నారూఢాన్య శతాంగులై సునిశితా♦స్త్రౌఘంబు వర్షించినన్
బోరన్ దచ్ఛరపీడితాంగులగుచున్ ♦ బూర్వామరుల్ సోఁక వి
స్ఫారోదగ్రతమీర వారి ధనువుల్ ♦ భంజించి రుద్యద్గతిన్. 30

వ॥ ఇట్లన్యోన్యంబు జవంబున నన్యాదృశంబుగ సల్పునెడ దివిజులు దితిజసంతాడితులై సంతాపంబునుం బొందిరి. 31

క॥ అంత విజయుండు విక్రమ,వంతుఁడు వినయంబు దనర ♦ వరభక్తి నుమా
కాంతుపదాంబుజసేవని,తాంతము గావించె నెలమిఁ ♦ దత్కృపచేతన్. 32

వ॥ అమోఘంబులగు పినుస్థాణబాణంబులు వడసి దానవులపైఁ గోపాటోపంబు దీపింప శరవర్షంబు గురిసె నప్పుడు తద్బాణంబులు రక్షోగాత్రంబుల, శిరంబులు సెండి వానితోడ సకల దిగంతంబుల సప్తసముద్రంబులం బడియె నంత, 33

మ॥ పునరుద్భూతశిరస్కులై దితిసుతుల్ ♦ స్ఫూర్జన్మహాగర్జనల్
దనరన్ సంగరకేళికిం దొడర ను♦ద్యత్క్రోధి వీరుండు గాల్
కినుకన్ వారిశిరంబు లంఘ్రికరముల్ ♦ గీలాలముల్ జొత్తిలన్
దునిమెన్ దారుణసాయకప్రతతులన్ ♦ దోస్సార మేపారఁగన్. 34

వ॥ మఱియు దానవులు పూర్వంబట్ల సముత్పన్న సర్వాంగులగుచు ననేక విశిఖంబుల నిగుడింప విజయుండు మనంబున విచారంబునొంది. 35

ఆ॥ స్వామి! కార్తికేయ! ♦ సకలశత్రువిదార, యిమ్మహావిచిత్ర♦మేమొ యసుర
మస్తకంబులెన్ని♦మారులు దుంచిన, బుట్టుచుండు మరల ♦ బూర్వమట్ల. 36

వ॥ వీరల జయించు నుపాయంబు కరుణింపవేయని గుహునిహృత్కమలంబుఁ దలంచిన నక్రౌంచభేది ప్రసన్నుండై వాని కిట్లనియె. 37

క॥ విజయా! శీఘ్రమ నీకున్, విజయంబగు నన్మదాజ్ఞ ♦ నీవిక దనుజ
వ్రజములఁ బరిమార్పుము నిజ,భుజవిక్రమగరిమ దివిజ♦పుంజము పొగడన్. 38

వ॥ ఇద్దురాత్ములు పద్మజవరంబున మహాబలాఢ్యులై యుండుటం జేసి వీరలశిరంబులేకకాలంబున నొక్కబాణంబున నెవ్వండు ఖండించు నప్పుడు నాశంబునొందుదు రిందులోపల నొక్కంతుతక్కిన వధ్యులుగా రదిగావున, 39

గీ॥ ఒకపరియ నీవు నిశితమా♦నొకశరమున,శిరము లురువడి దునిమి ని♦శ్శేషముగను
కదనతలమున వీరిఁ జ♦క్కాడవలయు,నంబుజాసనువర మిది ♦ సార్థకముగ. 40

వ॥ అని పలికి సకలశత్రుసంహారభైరవం బగు భైరవాస్త్రంబు నొసంగి పార్వతీసుతుం డంతర్హితుం డయ్యె. 41

—* విజయుఁడు త్రిసహస్రకుమారుల జయించుట *—

క॥ గుహువరలబ్ధాస్త్రుండై, బహుబలుఁడగు విజయుఁడపుడు ♦ పటురవమెసఁగన్
దహనజ్వాలలు నిగుడఁగ, నహితులపైఁ బరపె నమ్మ♦హాస్త్రముఁ బెలుచన్. 42

వ॥ అదియు ననేక భైరవాకారంబుల మహాభయంకరంబై చనుదేరం గనుంగొని
సకలరిపునికరంబు వికలంబయ్యె నప్పుడు, 43

క॥ ఘనబలుఁడు మత్తుఁడనియెడు, దనుజేంద్రుఁడొకండు దాని ♦ దళితమునర్వన్
సునిశితమగు మాయాస్త్రముఁ, దనరఁ బ్రయోగించె రోష ♦ తామ్రాక్షుండై.

మ॥ జవమున్ మీరఁగ భైరవాస్త్ర మురుభా ♦ స్వద్దీప్తి నయ్యస్త్రమున్
లవమాత్రంబు గణింప కాక్షణమ కీ ♦ లల్ గ్రక్కుచున్ వచ్చి యా
హావరంగంబున నేక కాలమున వ్ర ♦ య్యల్ సేసి మూర్ధంబులన్
భువిఁగూల్చెం ద్రిసహస్రదానవగణం ♦ బున్ విస్మయం బొప్పఁ గన్. 45

వ॥ ఇట్లు త్రిసహస్రదానవగణంబులుఁ బడుటంజేసి విజయుండు సమరలబ్ధవిజయుండై
స్కందుని నుతించె, భూతవ్రాతంబులు కోలాహలంబులఁ జెలంగిరి; నిలింపులు
గుంపులుగూడి సొంపలర సుమపరంపరలు గురిసి రయ్యవసరంబున, 46

క॥ అదియంతయుఁ గని దూతలు, పదపడి శూరునకు విన్న ♦ పం బొనరింపన్
మది వికలుఁడగుచు దానవ, మదకుంజరుఁ డపుడు శోక ♦ మగ్నుండయ్యెన్. 47

వ॥ అప్పుడు ధర్మకోపుండను మంత్రివర్యుండు శూరపద్మున కిట్లనియె. 48

క॥ జనక, సుత, సహజ, బాంధవ, జనమతి జగతీశ శౌర్య ♦ శాలురు వీరుల్
మనమున ఖేదము నొందరు, దనుజేశ్వర! వంతనొందఁ ♦ దగునే నీకున్? 49

క॥ దితిసుతులకెల్ల విభుఁడవు, మతిమంతుఁడ వనుదినంబు ♦ మాబోంట్లకు ధీ
చతురతఁ గరపఁగఁ జాలిన, ధృతిశాలివి నీకిదేల ♦ ధీరత వదలన్? 50

మ॥ సకల ప్రాణహరుండు కాలుఁడు త్వదా ♦ జ్ఞాధారియై యుండు ద
ప్పక నీకున్ వశవర్తియై విధిగత ♦ ప్రాణంబులున్ దోడనే
ప్రకటప్రౌఢి సృజించు నిట్లయి, యహో ♦ ప్రజ్ఞావిహీనుండవై
యకటా దీనునిబోలె నార్తిఁబడు ట ♦ న్యాయంబు దైత్యేశ్వరా! 51

మ॥ విలసద్రత్నవిచిత్రితంబయి రణో ♦ ర్విన్ దిగ్జయశ్రీసము
జ్జ్వలితం గాంచిన నింద్రలోకరథ మొం ♦ పన్ నీయధీనంబగున్
ప్రళయాభీలమహాగ్నులట్లు కలనం ♦ బాటిల్లు నీసైన్యముల్
బలమైశ్వర్య ముదారవీర్యమహిమల్ ♦ బాటిల్లు నీకెంతయున్. 52

క॥ సేనాధిపతులు మఱియుఁ బ్రధానులు బలయుతులు గలరు ♦ తావకవిభవం
బేనాఁటి కక్షయంబగు, దానవకులనాథ! యేమి ♦ తక్కువ నీకున్. 53

వ॥ అని మఱియు బహువిధముల మహామతియగు ధర్మకోపుండు దుఃఖాక్రాంతుం
డగు శూరునకుఁ గ్రమంబున సాంత్వనవచనంబులం దెలియం జెప్పిన విని శూర
పద్ముండు విగతశోకుండగుచు ధైర్యం బవలంబించి కార్యోద్యుక్తుండై సమరంబు
నకు సకల సేనాధిపతులబలంబుల నేనే కలంచెదం గాక యని పలికి, రోష

రూత్క్షేపణుండై వెడలునప్పుడతనితో మహామనీషోద్దీపుండగు ధర్మకోపుండిట్లనియె.
క॥ అనుజన్ములస్మదాదులు, ఘనతరబలులుండ, నీవు ♦ కదనంబునకుం
జన యుక్తమె బాలునిపై, తన కనుమతి యొసఁగుమిపుడు ♦ ధైర్యాహార్యా! 55
వ॥ దేవా! భవదాజ్ఞ శిరసావహించి యేన చని నిమిషమాత్రంబున శత్రువులం
జయించి భవత్సన్నిధికిం జనుదెంచెద నని పలుకు నతని వచనంబులు విని సంతో
షం బొదవ శూరపద్ముం డతని కనుజ్ఞ యొసంగి మగుడి సింహాసనాసీనుండై
యున్న, 56

—* ధర్మకోపుఁడు వీరబాహుని నెదిరించి నుడియుట *—

సీ॥ ధ్వజపతాకౌఘముల్ ♦ ధవళాతపత్రంబు, లాదిత్యమండలం ♦ బావరింప
పటహకాహళముఖ్య♦బహువాద్యరవములు ప్రళయాబ్ధిఘోషంబు♦పగిది మ్రోయ
చతురంగబలములు ♦ సత్ప్రధానాగ్రణుల్, చనుదేర వెంబడి ♦ సరభసమున
సకలాస్త్రధారియై ♦ చండత పుండరీకాఖ్య దిగ్వేదండ ♦ మర్థి నెక్కి
యుల్లమలరంగ పురవీధు♦లెల్లఁ గడచి, సైన్యధుతధూళితతి నభ♦స్స్థలము గప్ప
వందిమాగధసంస్తుతుల్ ♦ గ్రందుకొనఁగ, ధర్మకోపుండు సంగర♦స్థలికి వచ్చె.
వ॥ ఇట్లు వచ్చు నతనిం గని భూతంబులు పరాక్రమోపేతంబులై గంతులు వేయుచు,
సముద్రఘోషభీషణంబు లగు మహారవంబులు చేసిన నమ్మహాధ్వనులు విని
విచారాక్రాంతమానసుండై, 58

ఉ॥ అంతట ధర్మకోపుఁ డరు♦దార దురంతనితాంతకోపదు
ర్దాంతత కార్ముకంబుఁ గొని ♦ దారుణలీల గుణారవంబు ల
త్యంత మొనర్చి తీవ్రవిశి♦ఖావళులం గురిసెన్ మహోగ్ర క
ల్పాంతఘనాఘనప్రకర♦మట్టులను భూతగణంబుపై వెసన్. 59

సీ॥ తేజంబు రాజిల్ల ♦ దివ్యాస్త్రసంఘముల్, పటుతరప్రౌఢిమఁ ♦ బరపి పరపి
నిపుణత మీరంగ ♦ నిజనామధేయముల్, విడువక వేర్వేర ♦ నుడివి నుడివి
బహుతరసింజినీ♦భయదటంకారముల్, చెలరేగి వేమారుఁ ♦ జేసి చేసి
యురుతరహుంకార♦హుంకారముల్ మీర, నసదృశస్ఫూర్తిచే♦ నార్చి యార్చి
భూతములు దానవవ్రాత♦ములును లక్ష, వీరులును దైత్యమంత్రులు ♦ విక్రమించి
పోరి రన్యోన్యమప్పుడ♦ద్భుతమెసంగ, దురము గన్పట్టె నత్యంత♦తుములమగుచు.
వ॥ ఇట్లు మహాఘోరంబుగాఁ బోరునెడ లక్షవీరులు నక్షీణబలోదారులగుచు యమ
దూతలుంబోని నిశితభల్లపరంపరల దానవుల ప్రాణంబులు గొనం గనుంగొని
కొందఱు నిశాచరులు దిశాంతంబులకు విరిగి చని; రంత, 61

క॥ కోపమున ధర్మకోపుం, డేపెసఁగఁగ భూతసేన ♦ నెదిరించి కన
ద్రోపంబులు గురిసె రవాటోపంబు సమస్తదిక్త♦టులు నిండంగన్. 62

వ॥ అంతఁ బుండరీకవేదండంబు పరాక్రమోద్దండంబై తలపడి యఖండసాహసంబునఁ దక్కిన రిపుమండలంబు శుండాదండంబునం జెండి బెండువడం జేయుచుఁ బరి మూర్ఛం దొడంగిన, 63

ఉ॥ వీరు లుడగ్రకోపమున ♦ విస్ఫురదాశుగసంఘముల్ మహా
దారుణలీల వైచిరల ♦ దంతి పయి న్రుధిరాప్లుతాంగమై
వారణము న్మహోగ్రగతి ♦ వ్రాలి యయోముసలంబుఁబూని యే
పారఁగఁ జెండె భూతముల ♦ నద్భుతలీల రణాంగణంబునన్. 64

వ॥ తత్ప్రహారంబుల సారంబుల నెఱసెడి భూతంబులు పరిభూతంబులగునవియు, మూర్ఛాగతంబు లగునవియు నై తొడబడియు, బడలువడియు మఱలఁ బరి కొనంజాలక వెఱ చఱచియు నలుదెసలుం బఱచిన, 65

క॥ అది గాంచి వీరబాహుఁడు, మది రోషావేశ మడర ♦ మాతంగముపైఁ
బ్రదరంబులు గురిసిన గజ, మదియుంచుక బలముఁదగ్గ ♦ యిలమటనొందెన్. 66

వ॥ ఇట్లు హీనబలంబైన దిగ్గజంబుఁ గని సేదదీర్చి ధర్మకోపుండు కోపంబుగదుర నవ్వీరుపై నిశితభల్లంబులు శతాయుతంబులు నాటించిన వీరబాహుండు భిదుర సదృశదేహుండయ్యు నవ్వాడిములుకుల బోదిమిసెడి రుధిరంబుదొఱఁగ నిజ రథంబున విన్ననై మనంబునం జేయునదిలేక నిమిషమాత్రం బూరకుండిన,

క॥ తనుజుం డది గని శక్తిని, ఘనశౌర్యము మెఱయఁ బఱపఁ ♦ గనుఁగొని వీరుం
డును దాని నునిమె రయమున, సునిశితవిశిఖమున దివిని ♦ సురలు నుతింపన్. 68

వ॥ మఱియు వీరబాహుం డమోఘంబులగు శరౌఘంబులం దత్కవచంబు విదళించిన గతవర్ముండై ధర్మకోపుండు కోపంబున దండపాణి యగు దండధరుండువోలె దండంబు భుజాదండంబునం బూని సముద్దండంబుగా ద్రిప్పి వైచిన, 69

క॥ వీరుఁడు తద్ఘాతంబునఁ, బోర నిమిషమాత్రి మూర్ఛ ♦ బొందె నసురుఁడున్
వీరాలాపము బలమున్, శూరతఁ జేర్కొనుచు సారె ♦ శుంభత్ప్రౌఢిన్. 70

వ॥ ఆదేవనాయకునిపైన ననేకసాయకంబులు గురిసిన నవ్వీరుండును బలంబు జలంబు మెఱయ మహాకోపంబున నద్దనుజుపై నస్త్రంబులు నిగుడించె నయ్యస్త్రంబుల నతండు ధైర్యంబు వదలమింజేసి యసదృశంబగు శక్తిఁ బ్రయోగించిన నద్దురాత్ముం డగు నయ్యసురుం డొక్కశరంబునం దాని దునియలు సేసె. 71

క॥ కని యదియు వీరబాహుఁడు, గనలుచు దానవునియురము ♦ కఠినతరంబున్
దునుమాడ విశిఖమొక్కఁడు, గొని శౌర్యము దివిజగణము ♦ గొనియాడంగన్.

వ॥ అయ్యెడ దనుజపుంగవుం డేనుంగుపై మూర్ఛాక్రాంతుం డయ్యె; నంత రోషంబున మహాబలసాంద్రం బగు నగ్గజేంద్రంబు శుండాదండంబున ముసలంబు విసరి న విసరి వైచి వీరబాహునిసూతుని విగతప్రాణునింజేసిన గనుఁగొని, 73

ఆ॥ వీరబాహుఁ డంత ♦ వేగంబ యరదంబు, డిగ్గి మదిని కోప ♦ మగ్గలింప
దిగ్గజంబు గండ♦దేశంబు వడిఁ జెండి, యూర్ధ్వమునకుఁ జిమ్మె ♦ నురుపటిమను.

వ॥ ఇట్లు చిమ్మిన దిగ్గజం బీశ్వరుచేత గజాసురుండుఁ బోలెఁ బుడమిం బడి మూర్ఛిల్లె; నంత మగుడి లేచి యప్పాపాత్ముం డగు నిశాచరుండు దండంబున వీరబాహునురంబు వైచిన నతండు విహ్వలుం డగుచు నది కరంబునం గొని తునియలుఁ జేసిన గని

క॥ దానవుఁడు మహాకులిశము, వానిపయిం బరప వీర♦వర్యుఁడు కేలం
దానిని గొని కోపం బెం, తేనియుఁ జనియింప నేసె ♦ దితిసుతుమీఁదన్. 76

వ॥ ఇట్లేసిన దాన దానవుండు పుడమిం బడియె; నంత నవ్వీరబాహుండు నతనిం బాదంబున దన్నుటయు, రక్తంబుఁ గ్రక్కుచు ధర్మకోపుండు నిహతుండయ్యె; నంత దైత్యు లతనిమ్రోల నిలువంజాలక విస్రస్తకేశధరులును, విగళితాయుధులును, విషణ్ణచిత్తులు నగుచు, వివిధదిగంతంబులకుం బాఱిరి. 77

గీ॥ దిగ్గజేంద్రంబు మూర్ఛను ♦ దెలిసి యంత, వీరబాహునిగని మ్రొక్కి ♦ వినయ మొప్ప
బలికె నేను దిగ్గజమను ♦ భవ్యచరిత!, నన్నిటులఁ బట్టి తెచ్చెదు♦ర్నయుఁ డితండు.

వ॥ నిగళబంధనంబుఁ గావించి వలసినయపుడు బంధనంబులు విడిచి న న్నధిరోహించుచుండు నితనియాజ్ఞ నుల్లంఘింప వెఱతు. 79

శా॥ దైతేయాధము వీనిదుర్మదముఁ జెం♦డన్ జేసి న న్నీవిధిన్
జేతోహర్ష మెసంగఁ బ్రోచితి దయా♦చిత్తంబునన్ నీకు నం
తో తాన్ రచితాపరాధుఁడ త్వదీ♦యోద్యత్ప్రభావంబు ప్ర
ఖ్యాతం బే నెఱుఁగన్ క్షమింపఁ దగు న♦య్యా వీర! నా నేరముల్. 80

వ॥ ఇప్పు డనుమతి యొసంగిన పూర్వంబుపగిది మదీయస్థానంబున కరిగెద నని పలికి దీనవచనంబుల నతని నమస్కరించి తదాజ్ఞవడసి పుండరీకవేదండంబు స్వపదంబుఁ జేరె నయ్యవసరంబున వీరబాహునిపై సురలు సుమవర్షంబు గురిసి రఖిలభూతసేనలు సంతోషంబుం బొదలిరి. 81

క॥ అది సకలము విని దుఃఖా, స్పదుఁడయ్యెను శూరుఁ డపుడు ♦ శమనుం డలమిన్
గదనహతులైన దైత్యులఁ, బదపడి కొనిపోయి మిగుల ♦ భయపడుచుండెన్. 82

వ॥ తదనంతరంబ భానుకోపుండు పూర్వదినంబున మాయం బన్ని రణాంగణంబు వాసినది మొదలుకొని నడచువృత్తాంతంబును, ధర్మకోపునిమరణంబును, భూతసైన్యంబులు నిజపురంబు ముట్టఁగొనుటయు, నిజసూతునివలన విని దుఃఖానలదందహ్యమానమానసుం డగుచు నాక్షణంబ నిజగృహంబు వెడలి తండ్రిపాలికిం జని నమస్కరించి యిట్లనియె. 83

—✱ భానుకోపుఁడు నీతిపినని తండ్రియాజ్ఞఁ గొని కదలుట ✱—

క॥ బలవంతు లగు విరోధులఁ, గలనం జేర్కొనఁగ ♦ దరమె కడిమిని మనకున్
బలశాలి వీవు మును చని, బలుగాసిం బొందినావె ♦ పరిభూతుఁడవై. 84

క॥ జనకా! మఱి నీదుముందట, దనకుం భయ మగును సెప్ప ♦ దానవబలమె
ల్ల నిహతమయ్యెను గుహుచే, మన మింక జీవించునట్టి ♦ మార్గ మెటు లోకో!

వ॥ అయినను బ్రతుకుఁదెరువు వచించెద వినుము; బందీకృతు లగు బృందారకుల నందఱ విడిచి స్కందుని చరణారవిందంబులు శరణంబొందిన నతండు కృపాకటాక్షంబుల మనలనందఱ సంరక్షించు, నిదియ కర్జం బనినఁ దనయువచనంబులు విని శూరుండు కోపంబుఁ గదుర నిట్లనియె. 86

గీ॥ బ్రహ్మవిష్ణుముఖామర ♦ ప్రకరమెల్ల, ననుదినంబును ననుగొల్తు ♦ రధికభీతి
నట్టి యే నింక బౌరుష♦మకట విడిచి, శరణుఁజొచ్చుట యెట్లు నా♦శాత్రవునకు?

వ॥ ప్రాణంబులు కంఠగతంబులైనను నాశపథంబు విడువనేర; నీవు రేపటియుద్ధప్రయాణంబుఁ దలంచి, 88

క॥ ఎంతేని యధీరత నా, చెంత న్నివిట్టల న్వ♦చించెద వోసూ
భ్రాంత! దివాభీతుఁడ వ, త్యంతము శయనింప నరుగు ♦ మట నెంద్రైనన్. 89

క॥ నేను రణాంగణమున రిపు, సేనలఁ బరిమార్చి వత్తు ♦ శీఘ్రం బనుడున్
సూనుండు భానుకోపుఁడు, మానుగ జనకునకు ననియె ♦ మది రంజిల్లన్. 90

క॥ క్షమియింపు జనక! నావా, క్యము మిన్నక నీ మనంబుఁ ♦ గన నంటిని స
త్యముగాఁ దలపకు మిది మది, సమరమున జయింప నేన♦చాలుదు రిపులన్. 91

వ॥ నా కనుజ్ఞయొసంగు మను తనూభవుని వచనంబు విని రాత్రించరపుంగవుండు సంతుష్టాంతరంగుం డగుచు, నప్రతిమప్రతాపాటోపుం డగు భానుకోపునకు దురంబున కరుఁగ ననుజ్ఞయొసంగిన నతండు స్వగృహంబున కేతెంచి, 92

మ॥ జనకాజ్ఞ న్వెస భానుకోపుఁడు మహా♦సంగ్రామసన్నద్ధుఁడై
ఘనదివ్యాస్త్రధనుర్ధరుం డగుచు పీ♦కం దేరుపై నెక్కి చెం
తను ఛత్రధ్వజము ల్సెలంగ బహువా♦ద్యధ్వానము ల్మ్రోయుఁగాఁ
దనరంగాఁ జతురంగసైన్యములు గు♦ప్తస్యందనాన్వితుఁడై. 93

వ॥ ఇట్లు సమరప్రయాణోత్సుకుండై తండ్రి నెడబాయుటకు విషాదంబు నొందుచుఁ బురవీధులంగడచి సంగరాంగణంబుఁ జేరి యందు హతులై పడియున్న త్రిసహస్రసంఖ్యాకు లగు నిజానుజులను, నితరదనుజులం గనుంగొని శోకాక్రాంతహృదయుం డగుచుఁ, గోపంబు దీపింప శూరతనయుండు దన మనంబున, 94

క॥ ఈ శత్రువ్రజమెల్ల వి, నాశము నొందింతు వెస ర♦ణక్షోణి నిశా
తాశుగముల లేకుండిన, నాశౌర్యము మెత్తురే జ♦నంబులు జగతిన్? 95

క॥ వైరులను గెలువనేనియు, దారిద్ర్యముఁ బొంది మన్మ♦థవ్యథచేతన్
వారవధూసంగమమును, గోరిన జనునట్లు నన్నుఁ ♦ గుంభిని నగరే? 96

వ॥ అని వితర్కించి రోషభీషణుం డగుచు రిపుసేనలం దాకిన నతని గని భూతంబులు

మహాభయసమేతంబులై వీఁ డెవ్వం డొకో మహాసురుం డొక్కం డనేకమహా సైన్యంబులతో నరుగుదెంచె నని మనంబుల గలంగుచు, వీరంబు సెడక ధైర్య ధారేయులై తలంపడి, రప్పు డుభయదళంబులుం గదిసి మహీధరమహీరుహ మహోపలంబులును, గదా ముద్గర ముసలంబులు మొదలుగాగల యాయుధం బులు గురియుచు నతిభయంకరంబుగాఁ దురంబు సేయు నెడ, 97

మ॥ హతులై శూరు లనేకులుం బడిరి ప్రోద్యల్లీల వర్తించె నా
జితలంబందు కబంధసంఘములు డాసె న్మాంసకాంక్షన్ శివ
ప్రతతు ల్గృధ్రలు కాకము ల్దిరిగె ధైర్యం బెంతయు న్లేక య
ద్దితిజశ్రేణుల మోర్లఁ బారె బెలుచ న్దిక్ప్రేరికిన్ భూతముల్. 98

వ॥ ఇట్లు పాఱిన సేనలం గనుంగొని భూతసేనాధిపులు బలంబులం జేయూచి కినుక వొడమిన మనంబున దనుజబలంబులపైఁ గదిసి నిశితశరంబుల మర్మంబుల గాడనేసిన భిన్నభిన్నాంగు లగుచు నసురులు కసటువడి పలాయనంబు నొందినం గని భానుకోపుండు కోపంబున నిశాతభల్లంబులఁ దన్ముక్తమహాతరుగిరులు చూర్ణంబుఁ గావింపుదు నబ్బురంబుగా నిబ్బరంబు లగు పెడబొబ్బలిడుచు మిడు గురులుఁ గడల సెదర నాగ్నేయాస్త్రంబు లనేకంబులఁ బరపిన నవి యొడలం గాడిసనుటయు భూతసేనాధిపులు రక్షసిక్తాంగులై తద్బాణఘట్టనల నెట్టుకొని నిలువంజాలక పలాయనంబు నొందిన, 99

—* భానుకోప వీరబాహుల తృతీయ యుద్ధము *—

చ॥ అది గని వీరబాహుఁడు మహాగ్రహ మొప్పఁగఁ దేరుఁదోలి య
క్కడదన ధరాతలంబునకుఁ గార్ముకము న్గయిఁబూని విస్ఫుర
త్ప్రదరచయంబులం గురిసి భగ్నమొనర్చి తదాయుధావళిన్
మదమణగించె దానవుల మార్కొని నిస్తులశౌర్యధుర్యుఁడై. 100

వ॥ అంత భానుకోపుం డమ్మహామహునిం గని కనలుచు నిట్లనియె. 101

శా॥ దూతత్వంబున వచ్చి పూర్వము మహాదోర్దర్పము స్ఫారఁగా
దైతేయావళిఁ దుంచివైచితివి నీధైర్యంబు నీశౌర్యమున్
ఖ్యాతిం జెందుటఁ జాల మిప్పు డిట సంగ్రామంబున న్నిల్వుమా
నాతో నీ విఁక, నెందుఁ బోయిన ననూనప్రౌఢిమ న్దుంచెదన్. 102

వ॥ అని యిట్లు గర్వోక్తులాడు నిశాచరునకు వీరబాహుం డిట్లనియె. 103

క॥ మనమిరువుర మాహవమున, ఘనధృతిఁ బోరుదము దివిజగణములు నింగిన్
దనరుచు సంతోషంబులఁ, గనెదరు జయమపజయంబు గరిమదలిర్పన్. 104

వ॥ రిత్తమాట లాడిన దాన నేమియగు; మగంటిమిగలవాఁడ వగుదువేని నాతోడ నిమిషమాత్రంబు రణంబుసేయుఁబూను; మనవుడు భానుకోపుండు కోపంబు

గదురఁ భిదురసదృశం బగు నమ్మహావీరు నురస్థలంబు తీవ్రంబులగు నారాచసహ
స్రంబుల నొప్పించిన, 105

క॥ కోపించి వీరబాహుఁడు, పాపాత్ముం డగు నిశాటు ♦ బాహుయుగమునన్
రోషసహస్రము గ్రుచ్చెఁ బ్ర,తాపము మెఱయంగ సమర♦ధాత్రిస్థలిలోన్. 106

క॥ అసురుం డంత మహోగ్రత, నసదృశగతి దునిమె నతని ♦ యంబులపొదియున్
వెస వీరుం డాదైత్యుని, నొనటఁ బ్రయోగించె శక్తి ♦ నూల్కొనుకడిమిన్. 107

వ॥ తచ్ఛక్తిఘాతంబున నసురవిరోధి శిరోధి వ్రేలవైచి కొండొకసేపు మూర్ఛా
గతుండయ్యె; నంత వీరబాహుండు వాయవ్యంబుఁ బ్రయోగించె. 108

ఆ॥ కడిమి మెఱయనాజి♦ఘనరోషవిస్ఫూర్తి దనుజుఁ డడియనైది ♦ తునిమె దాని
వీరుఁ డలుఁక నగ్ని♦విశిఖంబుఁ బరపిన,దాని దాన దుంచె ♦ దానవుండు.

వ॥ ఇట్లు తుంచి రోషంబున సౌరాస్త్రంబుఁ బ్రయోగించిన వీరబాహుండయ్యస్త్రం
బున దాని విదళించె,నంత భానుకోపుఁడు రోషంబులోడ రిపుభయంకరుండగుచు
సర్వసంహారకారకంబగు బ్రహ్మాస్త్రంబుఁ బ్రయోగించిన, 110

గీ॥ అదియు వారించె బ్రహ్మాస్త్ర♦మడరఁ జేసి, వీరబాహుండు సాహసో♦ద్వేలుఁడగుచు
నంత నఖిలదివ్యాస్త్రముల్ ♦ వ్యర్థముగనుఁ, బోవ దానవనాధుండు♦భూరిపటిమ.

వ॥ మఱియు మహాఘోరంబగు నారాయణాస్త్రంబు సంధించివైచిన నది ప్రభావిభా
సితదశదిశాంతరాళంబై మహాకరాళంబగుచుఁ, బర తేర వీరబాహుండు గనుంగొని
తాను నయ్యస్త్రంబుఁ బ్రతిసంధానంబుఁ జేసినంత, 112

క॥ అవియుఁ బరస్పరఘర్షణ, జవ మడరఁగఁ బోరిపోరి ♦ సడలుచు నిలిచెన్
దివిజపరిపంథి యంతట, దవశిఖసంకాశరోష♦దారుణుఁ డగుచున్. 113

వ॥ ఇంకేను సర్వశత్రునిషూదనంబైన పాశుపతాస్త్రంబు విడిచిన, నతండు నదియు
నిగుడించుంగాన, దానఁ గార్యంబు నిరర్థకంబగు నని వితర్కించి, 114

క॥ మాయావిగాన దనుజుఁడు, మాయ నదృశ్యుండునగుచు, ♦ మారుతమువలెన్
సాయకవృష్టిని నలుదెసఁ, బాయక త్రిప్పుచును వీరు♦పై వర్షించెన్. 115

వ॥ ఆసమయంబున వీరబాహుండు భిదురసదృశదేహుం డయ్యును నమ్మహాశర
ఘాతంబుల రక్తసిక్తాంగుఁ డగుచు నిష్ఠురాత్ముం డగు దనుజుం డెందు చనియెనో,
తద్విశిఖంబులు నాపైఁ దొఱఁగుచున్నవి; వాఁ డలక్ష్యుండయ్యె బాణంబులు
లక్ష్యంబగుచున్నయవి యని వ్యాకులచిత్తుండై నలుగడలు గలయ విలోకించి,
రిచ్చపాటొదవం జేయునది లేక విన్ననై మిన్నకయుండె; నయ్యవసరంబున దేవత
లును, భూతసేనాధిపతులును భయభ్రాంతులైరి. 116

ఉ॥ ఆనయం బత్తరి వీరబాహుఁడు నిజ♦స్వాంతంబునన్ దైత్యుమా
యనిరూఢిన్ గని సర్వమోహకము జ్ఞా♦నాస్త్రంబు సంధించి త

ద్ధునదీక్షితి న్గగనంబున న్నరథుండై ♦ కన్పట్టు రాత్రించరుం
గని కోపంబునఁ దేరుతో గదిసి సం♦గ్రామంబొనర్ప న్గడున్. 117

వ॥ అప్పు డయ్యిరువురు పరస్పరంబు రథంబులు వివిధగతుల నలుగడలం ద్రిప్పుచు జయఘోషంబుల రొప్పుచు బ్రళయకాలఘనాఘనంబుల పగిది శరవర్షంబులు గురియుచుఁ బ్రథమానశౌర్యధైర్యంబుల మెఱయుచుఁ బ్రదరంబుల విడుమిప్పుడ మద్బాణంబుల భవత్ప్రాణంబులఁ గొనియెద; నాముందర నీ వెందు సనియెదని యన్యోన్యంబులు శపథంబులు వెలయ ప్రభావంబు లుగ్గడింపుచుఁ బౌరుషంబులు మించి నిజనామంబుల నుడివి పరాక్రమంబులఁ బ్రకటింపుచుఁ బలుమరు నొండొరుశరంబులు ఖండించి పైపై నిశితకాండకాండంబుల నించుచుఁ బరస్పరంబ పటుశిలీముఖౌఘంబు లమోఘంబులు గావింపుచుఁ బాణితలంబుల దొడలుదట్టి బెట్టుగ నట్టహాసంబులు సెలంగఁ దాఁకొనుచు, బగరకుత్సాహంబొదవ బరనామంబులుఁ జేర్కొనుచుఁ, బ్రతిఘటించి కోలాహలంబు లడర శంఖంబులఁ బూరింపుచుఁ బరుషోక్తు లడర నీసున నితరేతరంబు భర్త్సింపుచు బహువిధంబులఁ బోరి రప్పు డారణం బతిదారుణం బతితుములంబుగాఁ జూపట్టె.

క॥ భూతలము తల్కడంబ, వ్రాతంబులుఁ గప్పె వసుధ ♦ వ్రాలిరి దైత్యుల్
భూతములుఁ దొఱఁగె నట్లన, భీతిల్లె రణంబుఁ గాంచి ♦ పెలుచన్ గ్రహముల్.

వ॥ మఱియు దాహకత్వంబునఁ బ్రళయాగ్నిసమంబులును వేగంబున వాయుతుల్యంబులును మారకత్వంబున నంతకోపమానంబులును ప్రకాశంబున నాదిత్యసంకాశంబులును మహారవంబుల నశనిసదృశంబులును సంహారకత్వంబునఁ ద్రిపురాంతకాస్త్రనిభంబులు నగు నానావిధశస్త్రంబులం బోరి పోరి పరపియుఁ దనివిసనక మల్లులగుచుఁ దలఁపడి హరిహరియును గిరిగిరియును కరికరియునుం బోలెఁ బరస్పరంబులం బెనంగిరి. 120

క॥ గగనంబు దిశలు వనధులు, నగములు నిండెన్ దదీయ♦నారాచంబుల్
భుగభుగమంటలు గ్రక్కుచు, ధగధగ వెలుఁగుచును మిగుల ♦ దారుణభంగిన్.

గీ॥ అంబుదంబులు గొన్ని భి♦న్నంబులయ్యెఁ, గ్రాలె నుడుపంక్తి చెదరె ది♦గ్గజములపుడు
నంబునిధులెల్ల శోషిల్లె ♦ నచలములును, గంపమొందెను దద్బాణ♦ఘర్షణమున.

వ॥ తచ్ఛరానలధూమం బ్రహ్మాండభాండంబు మొంపుగ నిండె. 123

క॥ ఆరణకేళిం గనుఁగొని, ఘోర పరాక్రమము ధైర్య ♦ మార బలంబుల్
వీరికి వీరే సము లని, వారక కొనియాడి రమర♦వర్గము మునులున్. 124

వ॥ అంత భానుకోపుండు కోపాటోపంబున శరసహస్రంబుల వీరబాహునరదంబు వ్రయ్యలు చేసిన, 125

గీ॥ వీరవర్యుండు రోషించి ♦ వేగ దునిమె, నసురునరదంబు బాణస♦హస్రములను,
మఱియు దనుజుండు ముప్పది♦మార్గణముల, వీరువక్షంబునాటె న♦విస్మయముగ.

వ॥ వీరబాహుం డవియుఁ గేలం దునిమి పదునాల్గునిశితప్రదరంబుల నిశాటుని మకుటంబు పుడమిం బడవైచిన, 127

క॥ అసురుం డన్నియు శరముల, వెసఁ దునియలుగా నొనర్చి ♦ వీరుని కవచం బసురవిలు వీరబాహుఁడు, లసమగతి నేడుశరము♦లను దునుమాడెన్. 128

క॥ శకలీకృతకార్ముకుఁడై, భృకుటీకుటిలతను దాన♦వేంద్రుం డుద్దీప్తకమలజదత్తశక్తిన్, బ్రకటితముగఁ బరపె వీర♦బాహునిమీఁదన్. 129

క॥ వీరుం డాశక్తిపయిన్, వారక శతకోటిశస్త్ర♦వర్షము గురిసెన్ నారాచములవి నడుమనె, వారించి సమీపమునకు ♦ వడి నది రాగన్. 130

క॥ అనుపమబలుఁ డా శక్తిం, గని వీరుఁడు కార్తికేయుఁ ♦ గారుణ్యపయోధిని దలఁచి యుగ్రఖడ్గం,బున దానిం ద్రుంచె సురలు ♦ బొగడ ముదమునన్. 131

వ॥ అంత నవ్వీరపుంగవుండు కోపంబున ఖడ్గంబు నిడి యూరకుండె; నయ్యెడ మహాపాపుం డగు భానుకోపుండు కోపంబుగదురఁ గరాళంబగు కరవాలంబుఁగొని త్రిప్పి సింహనాదంబొనర్చుచు వీరబాహుపయిం గవిసినం గని యతండు సునిశితవిశిఖంబుల వజ్రనిష్ఠురంబగు తద్వక్షస్థలంబు భేదించె. 132

క॥ దనుజుం డదియు గణింపక, తనువున రుధిరములు దొరఁగ ♦ దద్దయు వేగం జనుదెంచి వీరబాహుని, ధను వరిమురిఁ ద్రుంచె ఖడ్గ♦ధారన్ గిన్కన్. 133

వ॥ ఇట్లు త్రుంచి సింహనాదంబులు సేయుచు నలుగడలం దిరుగుచున్నంత వీరబాహుండు ఖడ్గంబుఁ గొని చూపరులు వెఱగంద నతనితోడం దలఁపడియె; నప్పుడయ్యిరువురకు దమానశమనులకుం బలె ఖడ్గయుద్ధంబు మహాభయంకరంబై చెల్లె; నంత, 134

క॥ పాపాత్ముఁ డసురుఁ దురుతర కోపం బడరంగ వీర ♦ కుంజరుభుజమున్ దీపితకరవాలంబున, నేపెసఁగఁగ నేసె దోస్స♦మిద్ధప్రోధిన్. 135

——* వీరబాహుఁడు భానుకోపుని యాకసంబున చిత్రవధ సేయుట *——

వ॥ వీరబాహుండు వాని నిరర్థకంబుజేసి తద్ఘాతంబు సరకుఁగొనక సంగరకళాకౌశలంబు మెఱయఁ గోపోద్దీపితుండై కౌక్షేయకంబున నతనిదక్షిణహస్తంబును ఖండించిన, 136

గీ॥ మఱియుదనుజుండు డాకేల♦మండలాగ్ర, మలరఁగొని మీఁదఁ జనుదెంచు♦నంతలోన వామకరమును దునిమె న♦వార్యపటిమ,వీరవర్యుండు దివిజులు♦వినుతి సేయ. 137

వ॥ అంతఁ గోపంబున నంతకోపమానుం డగుచు నద్దానవుండు మాయాస్త్రంబుఁ బ్రయోగింపం దలంప నాక్షణంబ యుదారబాహుం డగు వీరబాహుం డాహవంబున నతనిశిరంబుఁ బర్వతశిఖరంబునుం బోలెఁ గరవాలధారం దునిమి పృథ్వీతలంబునం బడవైచె; నంత. 138

క॥ హతు భానుకోపుఁ గనుఁగొని, యతిశయముగ గురిసి రమరు ♦ లలరులవానన్
గుతుకమున నార్చె భూత,ప్రతతియు హర్షించె మిగుల ♦ భానుండు దివిన్. 139

వ॥ ఆసమయంబున వీరబాహుండు గగనంబు విడిచి భూతలంబుఁ జేరి సహోదరులు తన్ను నలంకరింప సొంపెసంగుచు నిష్పాపాత్ముం డసురుండు నీల్గుట నాచేసిన ప్రతిన సెల్లె; పూర్వదినంబుగదా గుహునియుక్తుండనైతి నని పల్కి సంతోషంబున వాద్యఘోషంబులు మొఱయ హేమకూటపురంబున కరిగి స్కందు మందిరద్వారంబున నిజరథావరోహణంబుఁ జేసి యంతఃపురంబున దివ్యమంగళ విగ్రహుండగు గుహునిం గని యతని పాదారవిందంబుల కతివినయంబునఁ బునః పునః ప్రణామంబులు గావించిన, 140

క॥ సేనాని వీరబాహుని, మానుగ హస్తముల నెత్తి ♦ మన్ననఁ దనరన్
దేసియసోనలు గురియఁగ, వీనుల విందుగను బల్కె ♦ వీరునితోడన్. 141

క॥ చలపాది భానుకోపుని, గలనన్ బరిమార్చి మిగుల ♦ గాసిలితి వహో
బలు సంతసిల్లె నామది, చెలువుగ భవదీప్సితంబుఁ ♦ జెప్పుము వీరా! 142

వ॥ అంత బాహులేయునకు వీరబాహుండు కృతాంజలిపుటుం డగుచు నిట్లనియె.

క॥ నీకృప శూరజుఁ గెల్చితి, నాఁకేమి ప్రియాస లేదు ♦ నాయీప్సితముల్
చేకూరెఁ గరుణ నొసఁగుము, ప్రాకట భవదీయపాద ♦ పంకజభక్తిన్. 144

వ॥ నాకు హరిబ్రహ్మాదిపదంబులేనియు నకాంక్షితంబు లగుచుండు; సకలశ్రేయః ప్రదం బగు భవద్భక్తియ నా సదభీప్సితంబై యుండు నని ప్రార్థించినఁ బార్వతేయుం డతని కనన్యసులభం బగు నిజభక్తిఁ బ్రసాదించె; నంత వీరబాహుండు గుహునకుం బ్రణమిల్లి సహోదరసమేతంబుగా నిజగృహంబునకుం జనె నని చెప్పి సూతుండు మఱియు నిట్లనియె. 145

క॥ ఈ వీరబాహువిజయము, భూవలయములోన వినిన ♦ పురుషు లభీష్ట
శ్రీ వెలయుచు సమరోర్వ్య మ,హావిజయము గాంతు రీశ్వ ♦ రాత్మజుకరుణన్. 146

వ॥ వినుఁడు తత్కథాశ్రవణంబునఁ బాండవులు రణంబున దుర్యోధనాదులం జయించి ధర్మమార్గనిరతులై వెలసిరి; జామదగ్న్యయు నిది విని బలపరాక్రమ సంపన్నులైన కార్తవీర్యాదులం గెల్చె; ఋషిముఖంబున నాకర్ణించి వాలియు మారుతాత్మజుండును నజేయు లగు ననేకశాత్రవుల సంహరించి రని పల్కి మఱియు నిట్లనియె. 147

గీ॥ అంత శూరపద్ముఁ ♦ డాత్మజనిధనంబు, నెలమి దూతముఖము ♦ వలనఁ దెలిసి
శోకభరముచేత ♦ స్రుక్కుచుఁ గడుమూర్ఛ, నొంది పడియె సప్వ ♦ దుర్వీమీఁద.

వ॥ ఇట్లు మూర్ఛాగతుండై కొండొకదడవునకుఁ బరిచారకులవలనం దెలివొంది యిట్లని విలపింపం దొడంగె. 149

—* శూరపద్మాదులు భానుకోపుని మరణము విని విలపించుట *—

క॥ హాపుత్త్ర! భానుకోపుఁడ! నీపటుతరభుజబలంబు ♦ నే డడఁగె నౌకో
నీ పేరు నుడువ భానుఁ, డోపఁడు నను వెఱచుభీతి ♦ నిఁక మానెకదా! 150

క॥ నీ కిట్టులైనచో నిఁక, నాకులు సుఖయింపఁగలరు ♦ నారాయణుఁడుం
భూకమల లూరు లొత్తఁగఁ, జోకఁ శయనింపఁగలఁడు ♦ సుఖముగ నబ్ధిన్. 151

క॥ త్రిదివంబున గిరిభేదియు, సుదతీమణి శచినిఁగూడి ♦ సొంపుగ నోహో
ముదమందఁగలఁడు కమలభ,వభ్యుదయంబునుఁ బొందఁగలరు ♦ భువి దిక్పతులున్.

వ॥ అని మఱియు, 153

ఉ॥ హా యనిమోహబుద్ధి నన♦హా యని శాతశిలీముఖాగ్రిచా
హా యనివార్యధైర్యనగ♦హా యని మేషవిభంగసుప్రితా
హా యనిశాశ్రితస్థితక్ష్మ♦హా యనిలోపమవేగ భానుకో
హా యని యేడ్చు బీదహృదు ♦ హా యని రూఢిని బొందఁ జేకొనన్. 154

వ॥ ఇవ్విధంబున విలపించు సమయంబున, 155

క॥ దనుజులు కొందఱు తన తన,యుని శీర్షకబంధపాణు ♦ లొగిఁ గొని తేరం
గని యాయవయవములఁ గ్రమ,మున సంధించి యసురపతి♦పొగిలెమనమునన్.

వ॥ అయ్యవసరంబునఁ బద్మకోమల సపత్నులతోఁ జనుదెంచి కుమారునంగంబులు గని భూతలంబునం బడి లేచి తదవయవంబులఁ గరంబుల నంటి మూర్కొనుచుఁ గన్నీరు దొరఁగఁ గచభరంబు సెదర దురంతశోకాక్రాంత యగుచు నిట్లని విలపించె. 157

క॥ కమలాకరసంస్థిత మగు, కమలముఁ గావలయు ననుచుఁ ♦ గాంక్షించిన శ్రీ
ఘ్రిమ తెచ్చి నా కొసంగెను, కొమరుఁ డితఁ డివ్విధమున ♦ గుంభినిఁబడెనే? 158

క॥ సురలెల్లఁ దనకు నివ్విధిఁ, బరితాపమొనర్చ రకటఁ ♦ బ్రాపించెదె యీ
కరణి మహాఖేదము నిజ,తరుణుల కీ దోష మింక వృథా చనునొక్కొ. 159

వ॥ అని యీవిధంబున శూరుండును యెల్లదానవులును గాంతాజనంబులును హతుం డగు సుతుం జేకొని విలపించి రంత దానవేంద్రుండు లేచి కోపోద్దీపితుం డగుచు నీక్షణంబున తాన కయ్యంబునకుం జని సకలశత్రుసంహారంబుఁ గావించి తద్రుధిరంబున వీరయజ్ఞంబు సల్పి తనూభవుని బ్రతికించెదగాక యని పల్కి తన్మృతకళేబరమును సంరక్షించుకొనియుండ రాక్షసులఁ గొందఱ నియోగించి పద్మకోమలాది భార్యల నంతఃపురంబున కనిచి, మాతలిం గనుగొని యిట్లనియె. 160

గీ॥ అమితవిభవమొప్పు ♦ నసురాఖ్య పట్టణ,మునకు నేగి సింహ♦ముఖునితోడ,
భానుకోపముఖ్య ♦ బహుదైత్యనిధనంబు, సెప్పి తోడి తెమ్ము ♦ శీఘ్రమతని.

వ॥ అనిన విని దూత లతిత్వరింబునం జని నానారత్నచిత్రితంబగు నసురపురంబు సేరి మహాబలుండగు సింహవక్త్రునిం గని ప్రణమిల్లి సవినయంబుగ నిలిచి యిట్లనిరి. 162

క॥ దానవవర నీజ్యేష్ఠుండు, మానితబలశాలి దనుజ♦మాళియు నిపు డెం
తేనియు నినుఁ దోడ్తెమ్మని, మానుగ నిట కనిపె మమ్ము♦మహితబలాఢ్యా!

వ॥ కావున నాలస్యంబువలదు; శీఘ్రుం బరుదేర వలయు; ననవుడు నతండు వృత్తాంతం బేమి యని యడుగుటయు దూతలు భానుకోపుని వధంబు సెప్పిన విని రాక్షసేంద్రుండు శోకాక్రాంతహృదయుం డగుచు, శిరంబు వాంచి కొండొకసేపు చింతించి, 164

మ॥ అతిరోషంబున లేచి తేరుపయి బోర్♦ద్యత్ప్రౌఢి నాయూథుఁడై
చతురంగంబులు సైన్యము ల్గొలువఁగా ♦ ఛత్రిధ్వజశ్రేణికా
యుతుఁడై సయ్యన వాద్యఘోషములతో ♦ ద్యోవీధి నేతెంచె న
ప్రతిమానం బగు శూరపద్మపురికిన్ ♦ భాస్వత్ప్రభావోన్నతిన్. 165

వ॥ ఇట్లు వచ్చి సింహవక్త్రుండు శీఘ్రంబ రథంబుడిగ్గి భ్రాతృమందిరంబు సొచ్చి కక్ష్యాంతరంబులుగడచి యంతఃపురంబున కరిగి యందు పుత్త్రశోకాకులుం డగు నగ్రజు శూరుం గని పదంబుల కెరగిన నతండు సోదరుని బాహుతలంబునఁ జేర్చి కౌఁగిలించుకొనియె. 166

ఆ॥ అంత సింహవక్త్రుఁ ♦ డనియె నగ్రజుతోడ, శౌర్యధైర్యములకు ♦ సదన మీవు
ఖేదపడియె దేల♦ కేవల మీరీతి, తెలియ నుడువు నాకు ♦ దితిజవర్య! 167

వ॥ అని యడిగిన సహజన్మునకు శూరపద్ముండు నఖిలంబును దెలిపి, శీఘ్రంబ నీవు రణంబునకుం జని సకలశత్రుసంహారంబు గావించి మగుడ నాసముఖంబున కరుదేరవలయు; నేతదర్థంబు నిన్నిటకు రావించినది యనవుడు, 168

—* సింహవక్త్రుండు శూరునకు హితంబు సెప్పి యని కరుగుట *—

క॥ శూరునివచనము విని కడు, వారక సింహాస్యుఁ డనియె ♦ వ్యర్థం బకటా
పోరం జంపితి నిశిచర, వారంబు నొకింత నాదు♦వాక్యము వినకన్. 169

వ॥ సాక్షాత్పరశివుండు సత్యజ్ఞానానందమయుండునగు వానిం బాలిశుం డనుచు బల్కితి; తత్ఫలంబిప్పుడ యనుభూతంబయ్యె; నేరికేనియు దైవగతిదుర్లంఘ్యంబు; నావాక్యంబు నీకు సత్యాతదాహకం బగు విషం బయ్యె; నింక నేమిసెప్పనగు; నా కనుజ్ఞయొసంగు మేను కయ్యంబునకుం జని సకలరిపుల జయించివచ్చిగాని నీముఖంబుఁ జూడననిపలికిన విని శూరపద్ముం డట్లు కాక యని యనుజ్ఞనొసంగ,

క॥ తనవిడిదిఁ జేరి సింహా,ననుఁడు దధిక్షీరరుధిర♦నానామధువుల్
వననిధులట్లన గ్రోలుచుఁ, దిని మాంసపు రాసులెలమిఁ ♦ దృప్తుండగుచున్. 171

క॥ కౌతుక మొప్పఁగ బరిమళ,జాతంబులు మేన నలఁది ♦ సద్గలంకృతుఁడై
నూతనవస్త్రాభరణ,వ్రాతంబులఁ దాల్చి యతుల♦వైభవ మెసఁగన్. 172

వ॥ ఈశ్వరదత్తంబులైన దండచక్రకులిశశూలంబులును నితరదేవతాస్త్రంబులును మహాఘోరంబగు మాయాపాశంబునుం గైకొని దశలక్షతురంగంబులం బూన్చిన రథం బధివసించి పరాక్రమసహితు లగు సేనాపతులును, సుతులును, బాసటమై చనుదేర భయదనినదంబు లెసంగ నానాయుధభాసమానంబులును లక్షవాహినీసంఖ్యాకంబులును నగు చతురంగబలంబులతోడ శూరానుజుండు పురంబు వెడలె; నంత, 173

మ॥ గజవాజిప్రకరంబులున్ ఘనశతాంగశ్రేణులున్ సైనిక
వ్రజముల్ భూతల మావరించె మొరసెన్ ♦ వాద్యప్రఘోషంబులున్
నిజతాంభోధిరవంబులై దెసలఁ బర్వెన్ ఛత్రము ల్చామర
ధ్వజకోటుల్ దెప్పె నసేకము ల్బలురజో♦వ్రాతంబుఁ గప్పెన్ రవిన్. 174

వ॥ ఇట్లరుదెంచుసమయంబున, 175

సీ॥ అరదములమీఁదగృధ్రంబులెలాడె గూసె, ఘోరసంఘంబు శుష్క-వృక్షముల నెక్కి-యుల్క-లెల్లెడవ్రాలెని♦రుగ్యాజమిగుల,దుర్నిమిత్తంబు లెంతయుఁ♦దోచె నెదుర.

వ॥ అంత హరిచతుర్ముఖప్రముఖు లగు నిఖిలబర్హిర్ముఖులు సమరాభిముఖుం డగు సింహముఖునిం గని కాందిశీకు లగుచు స్కందునిమరుప్పుఁ జేరి తత్పాదారవిందంబులకు వందనంబుచేసి కృతాంజలులై యిట్లనిరి. 177

క॥ దేవోత్తమ! కరుణాంబుధి, గావుము మా కభయ మొసఁగి ♦ ఘనశౌర్యుఁడు శూరావరజుఁడు సింహాస్యుఁడు, వేవే చనుదెంచె సమర♦విజయోత్సుకుఁడై. 178

వ॥ దేవా! వీఁడు సహస్రమూర్ధుండును, ద్విసహస్రభుజుండును, సహస్రయోజనాయామద్విగుణితర భుజాంతరుండును, బ్రహ్మాండసహస్రశాసనుండును, నఖిలవైరిసంహారకుండును, మహేశ్వరదత్తమాయాపాశశూలాద్యనేకాయుధధరుండును, మహాబలపరాక్రముండును నగు; మఱియును, 179

క॥ కులనగములు దిక్కుంజర,ములు కూర్మం బష్టనాగ♦ముఖ్యులు బలవం
తులుగుచు దాల్చు వసుంధర, బలయుతుఁడితఁ డేకదినము♦ధరియించెబయిన్.

మ॥ భువనవ్రాత మితం డఖండసహితం♦బున్ వేగ భక్షించునా
పు, విలాసంబుగ నొక్క-నాఁ డితఁడు విస్ఫూర్జద్గతి న్నిల్చి మే
రువాగిన్ దండముగాఁగఁ గేలఁగొని నా♦హూర్ఛన్ దదాస్ఫాలనం
బు వసిష్ఠయ నసారమైన మునిచెన్ ♦ బూర్వప్రకారంబునన్. 181

వ॥ అదియునుంగాక నిష్ప్రపాతమ్మంబు ఛాయావిరాజితపార్శ్వద్వయంబును, శంభుదత్తంబును నగు నాభీలంబు శూలంబు ధరియింపుచుండు; నితని యగ్రజుండు

హారుని, నేకాదశకోటిరుద్రులను, నీశానుని దక్షుఁ దక్షిణయామ్యాదేవగణంబుల నెల్లఁ గృషినియుక్తులం జేసి బాధింపుచుండ; నిస్సురాత్ముల మరణంబున వధించి మమ్ము రక్షింపు మను వేల్పులదీనాలాపంబులు విని వారి కభయంబు లొసంగి సుబ్రహ్మణ్యుం డాక్షణంబ, 182

క॥ సారథియైన సమీరుని, తేరుం దెమ్మని ప్రియానుగీపితమతియై
ధీరత లేచుటఁ గాంచి యపారబలాఢ్యుండు వీర•బాహుండు వేగన్. 183

వ॥ సత్యజ్ఞానానందలక్షణుండు నగు స్కందునిపదారవిందంబుల కెరఁగి నాకనుజ్ఞ యొసంగు; మేము సంగరాంగణంబున సకలశత్రుభంగంబు గావించి వచ్చెద ననిన విని గుహుండు మందహాసవిలసితముఖారవిందుం డగుచు నాహవంబున కనుజ్ఞ నిచ్చిన నతండు నిజగృహంబునకుం జనుదెంచి, 184

మ॥ ధృతనానాయుధుఁడై విభూషణలస•ద్దివ్యాంబరోపేతుఁడై
యతులప్రోద్ధురథంబు నెక్కి బహుసై•న్యాధ్యక్షుల న్నాహవో
న్నివితు లష్టాధికలక్షవీరులును, [illegible] దోడుసూప స్సహో
ద్ధతి నేతెంచెను వీరబాహుఁ డపు సమ•ద్రంగంబు సేరం గనన్. 185

వ॥ అయ్యవసరంబున సహస్రవాహినీసంఖ్యంబు లగు సకలభూతములును సర్వాయుధసమేతంబులై తోడం జనుదెంచి మించె. 186

క॥ సేనాంఘ్రిభవపరాగము, భానుం గబళించె, మొరసె•భయదంబుగ భే
రీనిస్సాణస్వనములు, మానితకేతనము లభ్ర•మండలి మెరసెన్. 187

వ॥ ఇట్లు చనుదెంచి యసురబలంబులం గవిసిన యయ్యుభయదళంబులు పరస్పరాహంకారజనితహుంకారభయంకరంబులును, బ్రకటితభేరిభూరిభాంకారపూరితహరిన్ముఖరంబులును, బ్రస్ఫురితధనుష్టంకారభీషణంబులును, బ్రసారితనానాస్త్రఘనాఘనఝాంకారఘోషితంబులును, పరిభ్రాజితకేతనపటపటాత్కారభయానకంబులును, బరిభ్రమద్రథనేమినినదభయదంబులును, బవనజవనకంఠీరవహేషారవభైరవంబులును, బటుగజఘటాబృంహితధ్వానభాసురంబులును నగుచుఁ బర్వతోపలభూరుహంబులు గురియుచు, నిశితవిశిఖంబులు నిగుడించుచుఁ బరశుప్రాసకరవాలశూలకులిశతోమరాదులు బఱపుచు ఘోరంబుగాఁ బోరు నవసరంబున,

క॥ దనుజులు రణకోవిదులై, మునుకొని తన్ముక్తశైల•ములు భూరుహముల్
దునిమి దిగంతవ్రాతం, బునకుఁ దరిమి రణలభూత•పుంజముల వడిన్. 189

వ॥ ఇట్లు రక్కసులచే నుక్కుసెడి దెసలకుఁ దిరిగి చను మూకలం గని, నిలునిలుం డని చేపిడి నిజబలంబులం బురికొలిపికొని భూతసేనావిభుం డగు సింహుండు సింహనాదంబు సేయుచు మదగజంబుపై కురుకు కొదమసింగంబు కైవడి నసురవీరుల పంక్తిం గవిసి మహోద్దండం బగు దండంబున రిపుమండలంబుఁ జెండి చెండాడి దండధరుదండ కనిపె; నంత, 190

—* దశముఖాసురుఁడు సింహునితో యుద్ధము సేసి మడియుట *—

క॥ హరిశౌర్యుఁడు దశముఖుఁ డను, సురవైరి చమూవిభుండు ♦ శుంభద్గతిచే
నరుదెంచి రోషమడరఁగ, శరవితతుల సింహు నేసె ♦ సమరక్షోణిన్. 191

వ॥ భూతసేనావిభుండు నవియన్నియు దండంబునం జెండి వెండియుఁ గోపంబడర దానును దద్వక్షంబుపై వైచిన నావేత్రంబునం గవచంబు నుగ్గునూచంబయ్యె; నంత దానవుండు ప్రతిదండంబుఁ గొని యుద్దండంబుగాఁ గేలం ద్రిప్పుచు సింహుని వక్షస్స్థలంబున వైచిన, 192

క॥ దండము తత్పటువక్షో,మండలి సంఘృష్టి రేణుమయమై పడియెన్
మెండొక్షి మఱియు దనుజవ,రుండును పరశువును బరపె ♦ రోషం బడరన్. 193

వ॥ అప్పరశ్వధంబును భూతసైన్యాధిపుఁడు దండంబునం జూర్ణంబు గావించి తూర్ణంబుగా నతని బాణాసనంబుఁ దునిమిన, 194

క॥ దానవుఁ డతికోపోజ్జ్వల,మానసుఁడై శక్తిఁ బరపె ♦ మహిమ సెలంగన్
దానిని భూతగణాగ్రణి, మానితచక్రమునఁ దునిమె ♦ మగఁటిమి దనరన్.

వ॥ అంత దానవుండు ఖండితం బగు శక్తిం గని ప్రచండకోపంబున మండుచు, దోర్దండంబున వేఱొండు దండంబునుం గొని దండధరుని పగిది నుద్దండంబుగా భూతసేనావిభుం జెండిన, నతండు రుధిరంబు దొరఁగ నిమిషమాత్రం బూరకుండి వెండియు నరుదెంచి కినుక జనింప రెండుచేతుల దండంబులఁ గీలించి దశముఖు నురంబుఁ జిదిపె; నంతయు, 196

గీ॥ అద్దురాత్ముఁ డప్డు ♦ డాననంబున రక్త, ధార లొలుక ధరణి♦ధరము వోలె
ధరణిఁగూలె నిర్గ♦తప్రాణుఁడై యంత, నసురులెల్ల గడిసి ♦ రతనిమీఁద. 197

వ॥ ఇట్లు రక్కసులు పెక్కండ్రొక్క మొగి నమ్మహావీరుం డగు సింహునిపయిం గవియు నెడ మహాబలుండును, శ్రీమంతుండును నగు కనకనాభుం డనుకనకుండు లక్షవీరులలో నుండి యెడసొచ్చి కనకపుంఖంబు లగు నిశితసాయకనికరంబులఁ గనికరంబెడల నొడలఁ బఱపినం గని కరంబు భయంపడి కంపితాంగు లగుచు నసురులు నలుదెసలకుం బరచి; రంత, 198

ఉ॥ దానవసైన్యనాయకుఁ డు♦దారబలాఢ్యుఁడు దుర్ముఖుండు, కో
పానలభాసమానుఁడయి ♦ యద్దనుజవ్రజమెల్లఁ ద్రిప్పిఁ గ
ర్జానినదంబు వొప్ప శిత♦సాయకము ల్గురిసె న్విరోధి నం
తేని భుజాపరాక్రమ వి♦నిర్జితభాస్కరకోటితేజుఁడై. 199

వ॥ అత్తఱి భూతంబులు మొత్తంబులై మహారవంబు లొనర్చుచు భూధరభూరుహాశిలాప్రకరంబు లద్దురాత్మునిపయిం గురిసిన, నద్దుర్ముఖుండు క్రోధారుణముఖుం డగుచు శతఘాదళితగాత్రుండై రణవంచకుండు గావున భూతసైన్యంబును

మాయఁ గప్పె; నప్పు డప్పాపాత్ముని మాయం దెలిసి వీరమార్తాండుఁ డరు
దెంచి జ్ఞానాస్త్రంబు సంధించె. 200

గీ॥ అంత దానవవిభుఁడు మా♦యను దొలంగి, యలుకఁ బొడమంగ నొక్కఁడ♦ యాజిలోన
నిలిచి బాణసహస్రంబు♦ నిష్ఠురముగఁ, బరపె నవ్వీరుపై భుజా♦ప్రౌఢి మెఱయ. 201

గీ॥ వీరమార్తాండుఁడు సహస్ర♦విశిఖములను, నవియుఁ దునుమాడి సప్తశి♦తాస్త్రములను
వాని ధనువును ఖండించి ♦ వాడిములికిఁ, గంచుకంబును గడు వ్రక్క♦లించి మించి.

వ॥ మఱియు నిశితవిశిఖంబుల సతని గాత్రంబు నొప్పించిన నద్దానవుండు రక్తసిక్తాం
గుఁ డగుచు నొల్లఁబోయి యొక్కింతసేపు మూర్ఛాక్రాంతుఁడై మఱలఁ దెప్పిరి
లి యమ్మహామహునితోడఁ గయ్యంబున కియ్యకొనక చయ్యన మాయ నదృ
శ్యుండై పలాయనంబు నొందె; నట్లగుటం గనుంగొని దనుజసైనికులందఱు యథా
యథంబుగా బారుటం జూచి భూతంబులు విజయసమేతంబులై పరాజితులతోడ
సమరంబుసేయఁ దగ దని సింహనాదంబు లొనర్చుచు మఱలె; నప్పుడు. 203

క॥ దనుజుల పలాయనంబుం, గని సింహముఖుండు వేగ ♦ కడురోషమునన్
జనుదెంచి భయదగర్జా,ధ్వను లడరఁగ సమరమునకు ♦ దారుణపటిమన్. 204

వ॥ ఇట్లరుదెంచు పర్వతోపమానకాయుండును, మహాభీముండును, సింహనాద
ముఖరితదిఙ్ముఖుండును నగు సింహముఖుంగని భూతవ్రాతంబు లుత్తుంగంబు లగు
మహీధర తరుషండంబులు గురిసిన, నద్దానవుని కరాస్ఫాలనంబునం గంపితంబులై
తరుగిరులు గొన్ని చూర్ణంబులై యెగసి తారాగ్రహమార్గంబుఁ గప్పెఁ; గొన్ని
చిద్రవలై నేలంబడిన నచట సింహవ్యాఘ్రాది మృగంబులు బెదరి నలుదెసలం
బరచె; నంత, 205

శా॥ భూతవ్రాతము భూరిభూరుహనగం♦బుల్ నింపఁగాఁ జూచి సం
జాతక్రోధత తేరు డిగ్గి స్థిరుఁడై ♦ చండప్రతాపంబునన్
దైతేయాధిపుఁ డమ్మహీధరము లు♦ద్యత్కీలజాలంబులన్
జేతంబట్టి జవోన్నతిం బఱపె నా♦జిం గొన్ని భూతాళిపై. 206

—* సింహముఖుండు భూతసేనల చిత్రగతుల వధించుట *—

వ॥ మఱియుఁ బ్రచండరోషంబున నన్నిశాచరుండు భూతంబులం గొన్నింటిని గేలం
గీలించి నేలంగొట్టి కొన్నింటిని సూర్యరథంబునఁ బర్వతసముద్రద్వీపంబులం
గొన్నింటినిం బడవైచియు, వెండియుఁ జలంబు రెట్టింపఁ గొన్నింటిని ముష్టిప్రహా
రంబులం బొడిచియుఁ, గొన్నింటిని వ్రయ్యలుగావించియు, బ్రహ్మాండకటాహంబు
దాటం గొన్నింటిని నెగయసేసియుఁ, గొన్నింటినిం బిరబిరం ద్రిప్పి దెప్పరంబు
గా మోదియు, బ్రహ్మవిష్ణులోకంబుల దొఱఁగఁ గొన్నింటిని వడిం జిమ్మియుఁ,
గొన్నింటి నిందాద్యష్టదిక్పాలకులసదనంబులం బడఁ గెడపియుఁ, బడబానలం

బునం గొన్నింటిని గూలం ద్రోచియుఁ, గొన్నింటినిఁ బాతాళంబున నణంచియు, గొన్నింటిని దునిమియుఁ, గొన్నింటి భూతలంబున నెఱపియు నమ్మహాబలుండు భూతవ్రాతంబుల సకలదిశలు సర్వభువనంబులు నించి మించినరోషంబునం జరణతలంబున మెదిపియుఁ జదిపియు, ద్రేచియు, వ్రేచియు, శిరంబులఁ ద్రెంచియుఁ, రూక్షేక్షణంబుల నవలోకించియు, హుంకారముల భర్జించియుఁ, గరతలంబుల నలినలి గావించియుఁ, గోపంబునం గరగర నమలియు, మఱుడ నగ్గురాత్ముండు పరశుపట్టిసముసలముద్గరకరవాలశూలాద్యాయుధంబులఁ జక్కడంచియు, నుక్కుమిగులం గులాచలంబులుం బ్రయోగించి నుగ్గునూచంబులుసేసియు నిట్లు ననేకభంగుల సంగరాంగణంబున భూతములన్నింటిని బరిమార్చె. 207

క॥ అపుడు హరిబ్రహ్మాదులు, విపులభయభ్రాంతులగుచు ♦ వేగమ చని రా
జిపలాయనంబుఁ బొందుచు, నపరిమితానందులైరి ♦ యసురులుఁ బేర్మిన్. 208

వ॥ సింహవక్త్రుం డంత మఱల నతిసుందరరథారూఢుం డయ్యె; నయ్యెడ నగ్నికోపుం డను భూతేశ్వరుండు చనుదెంచి కోపాటోపంబున నిజపరాక్రమంబుఁ బ్రకాశించుచు మహాభీలంబును, నతిదృఢంబును నగు శూలంబు సురవిరోధిపయిఁ బరపిన నదియు నతని వక్షంబునం బడి భగ్నంబయ్యె నయ్యవసరంబున, 209

ఆ॥ మఱియు భూతవరుఁడు ♦ మది రోష మొదవంగ, సింహ దమెలమి ♦ జేసి కేల
దండ మొకటి ద్రిప్పి ♦ తత్సారథని జెండి; దండిపురికి ననిచెఁ ♦ దక్షణంబ. 210

వ॥ అదియుంగని సింహవక్త్రుండు నిజభుజాదండమండితం బగు దండంబునం బరాక్రమోగ్రుం డగు నగ్నికోపునిం జదిపిన నతండు మూర్ఛాగతుం డయ్యె; నంత,

గీ॥ దానవేంద్రుం డుమగుడ ♦ రథంబునందు, వేఱొకనిసూతునియమించి ♦ విక్రమమున
భూతనాథసుమాలిని♦బోరఁగదియ, నసురపై నేసె నతఁడు మ♦హానగంబు. 212

వ॥ అప్పర్వతం బఖర్వఘూర్వహుం డగు నమ్మహాసురుండు బాలుండు కందుకంబు నోలెఁ గేలం గీలించి మగుడ సుమాలివక్షంబునం బరపినఁ దత్పతనంబున నతం డించుకసేపు మోహపరవశుండై పడియె. 213

ఆ॥ ఇట్లు పడిన నతని♦ నీక్షించి దండియు, వజ్రకలితమైన ♦ వానియురము
దండమునను మోదెఁ ♦ దద్ఘట్టనంబున, నదియుఁ జూర్ణమయ్యె ♦ నాక్షణంబ.

వ॥ మఱియుఁ గోపంబుగదుర భూతసేనావిభుం డగు దండి మహాసింహంబు వేదండతుండంబుం బెనుపోల్కి బ్రతాపోద్దీపితుం డగు నద్దైత్యనాథునికరంబులఁ జెండిన నమ్మహాదనుజుం డలిగి పాదంబునం దన్ని యతని నేలఁ బడవైచి నభోమండలంబున కెగయుజిమ్మిన, 215

క॥ దివినుండి దుమికి దివిజుఁడు, జనమొప్పఁగ దైత్యబాహు♦శాఖలమీఁదన్
ప్లవఁగవరేణ్యముభోలెను, వివిధగతిం గంతులిడియె ♦ వేమరు బల్మిన్. 216

గీ॥ మఱియు లతలనుఁ ద్రిమ్మరు ♦ మధుపమట్లు, నంసమండలిఁ జరియించు ♦ నతనిదాన
వుండు మక్షికను నరుఁడు ♦ వోలెఁ గేలఁ, బట్టి నలుఫుచు దవ్వునఁ ♦ బార వైచె. 217

వ॥ ఇట్లు వైచిన ఘాతేశుండు మూర్ఛాగతుం డయ్యె నంత, 218

క॥ సేనాపతు లివ్విధమున, దానవుచే విజితులైన ♦ దత్తణమే య
ర్భ్యానుతశౌర్యులు వీరులు, మానుగఁ జనుదెంచి సమర ♦ మండలి కెలమిన్.

ఆ॥ నిశితసాయకములు ♦ నిగుడింప దనుజుపై, నవియుఁ బుష్పవృష్టి ♦ యయ్యె నతని
కపుడు దైత్యనాథుఁ ♦ డరదంబు దిగి వేగ, సింహనాదములమిఁ ♦ జేసి కినుక. 220

క॥ కేసరివోలె గజంబుల, భాసురశౌర్యమునఁ గేల ♦ బరిపంథుల నెం
తే సమరమున నొడిసికొని, చేసెఁ బరస్పరహతుల వి ♦ శీర్ణాంగులుగన్. 221

వ॥ మఱియు రథంబులతోడనఁ గొందఱు వీరులఁ బాదఘాతంబుల నింగి కెగయఁ
దన్ని నిహతులం జేసె; నిట్లు బహుప్రకారంబుల వీరవరుల నేపణంచినం గనుం
గొని ఘాతంబులు భీతంబు లగుచుఁ బరిభూతంబులై మృగంబులపగిది దిగంతం
బులకుం బాఱె; నెంతయు, 222

శా॥ వీరాధ్యక్షుఁడు వీరబాహుఁ డది తా ♦ వీక్షించి కోపంబునన్
నారాచంబుల నారిఁగూర్చి పఱచెన్ ♦ నానారిపుశ్రేణిపై
బోరన్ గ్రీష్మఘనాఘనంబు సలిలం ♦ బున్ నించుచందంబు దే
వారుల్ ధారుణిఁ గూలి రత్తఱి సమ ♦ స్తానీకసంయుక్తులై. 223

క॥ భూరికబంధంబులు నృత్యారముల నటించి మించె ♦ ఘోరపిశాచో
ఘారవములు మిక్కిలి కంకము, లారూఢిఁ బలాభిలాష ♦ మడర భ్రమించెన్. 224

వ॥ అవియుం గని సింహవదనునితనూజులు నూర్వురమర్షంబున శరవర్షంబులు గురి
సిన వీరబాహుం డలిగి సింహనాదం బొనర్చుచు ననేకసాయకంబులు వారిపైఁ
బఱచె. 225

గీ॥ సింహవక్త్రసుతులు ♦ శితశరంబు లనేక, కోటిసంఖ్య లెలమి ♦ గురిసి రాజి
తావదంబకముల ♦ తచ్ఛరంబులు విఱ్ఱ, నరదములును దునిమి ♦ యార్చె నతఁడు.

వ॥ అంత దనుజసేనలం గల బలుమగలు పలువురుం గూడికొని యితనితోడ ధను
ర్యుద్ధంబు సేయ మనబలంబుల నెవ్వండు సాలండని యాలోచించి ఖడ్గఖేటకంబుల
ధరించి మెరవడ్లఁ జూపుచు నొక్కపెట్టన నవ్వీరాగ్రణిఁ జుట్టుకొని పోరఁ దొడఁగిన,

మ॥ ఘనరోషంబున వీరబాహుఁడు మహో ♦ గ్రంబైన ఖడ్గంబు గొ
బ్బున సంధించి రణాంగణంబునకు వి ♦ స్ఫూర్జద్భుజాపౌర్షి మా
ర్కొనిరాఁ గన్గొని సింహవక్త్రసుతులుం ♦ గోపంబు దీపింప నా
తనిఖడ్గంబున నొంపఁజాలమి సము ♦ ద్యత్ప్రౌఢిఁ దా మొందఱున్. 228

వ॥ అతనిపైఁ బడి సంహరింపఁ దలంచు నంతలోన నవ్వీరబాహుం డొక్క నిశితకర

వాలంబున నప్పాపాత్ము లగు సింహాస్యతనయుల నూర్వురం దునిమి వైచి శీఘ్రంబ పరమమంగళం బగు రథం బధిరోహించిన నప్పుడు సురవరులు విరులవాన గురిసి రెంతయు సంతసంబున, 229

ఉ॥ అంతట సింహవక్త్రుఁ డది • యారసి పుత్త్రవియోగ శోక మ
త్యంతము దుర్నివారమయి • యక్కట వీఁ డొకరుండ నిర్దయ
స్వాంతత వీరినందఱను • సంహృతిఁ జేసె నటంచు సిగ్గుచే
నెంతయుఁ జింతనొంది మది • నేపెసఁగంగ మహాగ్రహంబునన్. 230

వ॥ ధైర్యహానిం జేయుండు గావున విక్రమంబు నెక్కొలుపుచు, సకలభూతంబుల నిమ్మహామహునితోడం గూడ దిగమ్రింగెద; నిఖిలలోకంబు లణంచెద; నట్లు కాని నాకోపం బుపశాంతంబు గాదని తలపోసి రథారూఢుండై వీరబాహుం గదిసిన. 231

—* వీరబాహుండు సింహవక్త్రు లిద్దఱును ఘనయుద్ధము సేయుట *—

గీ॥ వీరబాహుఁ డప్పుడు • వేగంబ యెదిరించె, బాహుశౌర్యమెసఁగ • బ్రధనమునకు
నంత నతని జూచి • యాత్మలో నత్యంత,దర్పము దరఁ బలికె • దానవుండు. 232

క॥ ఏరా యెవ్వఁడ వీవు కు,మారుఁడవో లక్షవీర•మండలిలోనన్
వీరుఁడవో గాకను నవ,వీరులలో వాఁడవో భు•విన్ దూతవొకో. 233

వ॥ సత్యంబుగా నా కెఱింగింపు మనవుఁడు వీరబాహుం డిట్లనియె. 234

మ॥ విను మో దానవ! దేవదేవుఁడు మహా•వీరుండు నా కార్తికే
యునకున్ దాసుఁడ దూతభావమున ము•న్నుద్యద్గతిన్ వచ్చి దై
త్యనికాయంబుఁ గలంచు లో వెలుఁగి వే • తా వీరబాహుండు సం
జ్ఞను నే నెవ్వఁడనైన నేమిపుడు పృ•చ్ఛన్ జేయ నీ కేటికిన్? 235

వ॥ అని పల్కిన వీరబాహునకు సింహవక్త్రుం డిట్లనియె. 236

మ॥ శరముల్ దుర్బలులైన దానవుల సం•గ్రామక్షితిన్ గూల్చుటన్
వరశౌర్యం బగు నొక్కొ నీకు నరయన్ • మత్పుత్త్రులన్ బాలురన్
ధరఁ ద్రెళ్ళించుట దొడ్డపౌరుషమొకో • దర్పింపఁగా నేల సం
గరమందున్ నిలు నిన్ వధించి ముదము • న్గావింతుఁ గంకాళికిన్. 237

వ॥ విను మింతమాత్రంబు గాదు; నిన్నుఁ బరిమార్చు నెడ, నెడనొచ్చి భవన్నాథుం డగు గుహుండు భూతసేనాసమేతుండై దేవగణంబులఁ గూడుకొని వీరవరుల తోడ నరుదెంచె నేనియు సంగరాంగణంబునం బరిమార్చెద నని సాహంకారుండై పలుకు నతనివచనంబులు శ్రోత్రపుటంబులకు నతికటువు లగుట నించుకించుక విని మనంబునం గనలుచు నేత్రంబుల నుగ్రం బగు కోపరసంబుఁ గ్రక్కుచు నుక్కసంగ వీరబాహుండు నిశితంబు లగు దశవిశిఖంబులు గైకొని సింహాముఖుని

కఠినం బగు నురంబునఁ జొనిపిన నదియు భగ్నంబులై పడియె; నంత, 239

క॥ దండముఁ గొని దానవుఁ డుద్దండత నవ్వీరుమీఁద ♦ దద్దయు వైవన్
గాండంబుల నాల్గిఁట నది, ఖండించె సురేంద్రుఁ డలుఁక ♦ గదలుకొనంగన్.

వ॥ మఱియు శరసహస్రంబు లసురశిరంబులఁ జొనిపిన నవియుం బొడిపొడియై నేలం బడియె నంత, 240

క॥ దనుజపతి మఱియు శూలము, గొని భీకరపటిమ నెవఁ ♦ గొబ్బున నదియున్
దునుముటకు వీరవర్యుఁడు, కనదస్త్రసహస్రములును ♦ గడువడి గురిసెన్. 241

క॥ శూలం బది తచ్ఛాయక,జాలము ఖండించి యెదుటఁ ♦ జయ్యన రా, నా
భీలత వీరుఁడు మఱి శర,సారసహస్రంబు గురిసెఁ ♦ బటిమ నెసంగన్. 242

వ॥ అదియును శరసహస్రంబులఁ బ్రతిహతంబు గావించి శూలంబు సత్వరంబుగా నవ్వీరుం గదిసిన నతండు ససంభ్రముం డగుచుఁ గరవాలంబుఁ గొని తచ్ఛూలంబుఁ దునియలుగాఁ జేసె నప్పుడు వేల్పులు నవ్వీరశౌర్యపరాక్రమంబు నగ్గింపుచు సంతసించిరి. 243

మ॥ మఱియున్ రోషణభీషణుం డగుచు నుం♦భద్దీప్తి నవ్వీరుఁ డ
స్త్రరి సంధించె మహోగ్రపాశుపతమున్ ♦ దైత్యేంద్రుఁ డాతండు నే
స్త్రర తద్బాణముఁ బూని యేసె నపు డా♦తే నవ్వియున్ రెండు ద
గ్గరి యన్యోన్యరణంబు సేసి మగుడన్ ♦ గర్వంబులున్ వీడుచున్. 244

వ॥ వీరబాహుం డద్దైత్యుపరాక్రమంబునకు మనంబున నాశ్చర్యంబు నొందుచు గుహుండు దక్క నా కితని జయింప నశక్యం బితని సేనల నేన సంహరించెద నని కోపోజ్జ్వలితుండై మహాసాహసంబున, 245

క॥ కదనంబునఁ దచ్ఛూరుని, బదునాలుఁగు విశిఖములను ♦ బడవైవ భుజా
మదమున నది గని దైత్యుఁడు, గదఁగొని నవ్వీరు నేసెఁ ♦ గడుకోపమునన్. 246

వ॥ ఇట్లు పరపిన నదియు వీరవరుని శరీరంబునం బడి సహస్రధా భగ్నంబు నొందె; నంత నవ్వీరుండు శరసహస్రంబున నతనిరథంబుఁ దునిమి యార్చి పేర్చిన, 247

క॥ భూతంబులెల్ల శైల,వ్రాతంబులు వృక్షతతులు ♦ బ్రస్తరములుఁ బ్ర
ఖ్యాతబలంబులు దనరఁగ, దైతేయవరేణ్యుమీఁద ♦ దద్దయుఁ గురిసెన్. 248

వ॥ అంత సింహముఖుండు కోపోద్దీపితుండై పంకేరుహరథం బధిరోహించి ధనుస్సహస్రంబునుం గొని భయదంబుగ మౌర్వీనినదంబుఁ జేయుచు, బహుకోట్లశిరోముఖంబులు కోలాహలంబు లొనర్పుచు భూతవ్రాతంబులపై నమర్షంబున వర్షించి మించె. 249

గీ॥ తచ్ఛరాహతి మడిసి భూ♦తవ్రజంబు, శైలవిపినసరిద్ద్వీప♦సాగరముల
భానుమండలదిఙ్నభో♦భాగములను, బడిరు నీరంధ్రముగ మహా♦ప్రళయమట్లు.

వ॥ మఱియు జ్యోతిశ్చక్రంబును, పాతాళంబును, లోకాలోకంబును, బ్రహ్మాం
డంబులు నిండె; నయ్యవసరంబున జగత్త్రయంబునందు నతని బాణంబులు బడని
ప్రదేశంబు లేదయ్యె నంత. 251

గీ॥ వీరబాహుండు నతులిత♦విక్రమమున, నిశితపటుసాయకంబు♦లనేకగతులఁ
గుఱిసి దురమున నత్యుగ్ర♦కోప మడరఁ, దద్భటావళి నెల్లను♦ధరణిఁ గూల్చె. 252

క॥ ఎండెండు దైత్యసాయక, బృందం బరుదెంచు నధిక ♦ వేగంబున, నం
దందు నపుడు వీరుఁడు శర,సందోహముఁ బరపె నదియు ♦ సారెకు దునిమెన్. 253

వ॥ ఇట్లు మహాసాహసంబు సూపు నవ్వీరబాహు ధనుర్విద్యాకౌశలముఁ గని వియ
చ్చరు లచ్చెరు వందిరి. 254

గీ॥ అంత సింహవక్త్రుఁ ♦ డధికరోషంబునఁ, బలికె వీరవరుని ♦ బరుషఫణితి
శక్తికఠినూక్తు లొప్ప ♦ నతఁడును భర్జించె, దనుజవిభుని సరకుఁ♦గొనక మదిని.

వ॥ అంత దనుజవల్లభుండు సింహనాదంబు లొనర్చుచు దశసహస్రవిశిఖంబులు మహా
ఘోరంబుగా వీరబాహునిపైఁ గుఱిసిన నతండును దశలక్షశరంబుల నవియన్నియుం
దునుమాడి కోలాహలంబు లడర మఱియు, బాణసహస్రంబుల సంధించి గ్రీష్మ
కాలఘనాఘనంబు చందంబున నసురాత్మునిపై వర్షించె; నాసమయంబున, 256

క॥ అది గని దనుజుఁడు రోషముఁ, గదురఁగ దశలక్ష విశిఖ♦కాండంబులచే
విదళించె నవియు మఱియును, బ్రిదరంబు లనేకకోట్లు ♦ పఱపె వీరుపై. 257

వ॥ అంత వీరవరుండు తద్విముక్తంబులగు సహస్రకోటిసంఖ్యాకంబులైన శిలీము
ఖంబు లాక్షణంబ తునిమివైచె; నంత సంచలితహృదయుండై దైత్యుండు ద్వి
సహస్రశరముల వీరబాహుని దృఢతరంబగు చాపంబుఁ దునిమినఁ గోపంబున,

క॥ వీరుండొండొక చాపము, ధీరతఁ గొనునంతలోనఁ ♦ దీక్ష్ణాంబకముల్
వారక యనేకకోటులు, ఘోరంబుగఁ బఱపె దనుజ♦కుంజరుఁ డలుకన్. 259

వ॥ తద్బాణఘాతంబుల రక్తసిక్తాంగుండయ్యును బీరంబు సెడక వీరబాహుండు
శరాసనంబునం గొనయం బెక్కించి దుర్వారంబుగా శతసహస్రసంఖ్యాక
నారాచంబులు నిశాచరుపైఁ గుఱిసిన, 260

క॥ అసురేంద్రుఁడు కోలాహల, మెసఁగఁ దదస్త్రములు రోష♦రేక్షణుఁ డగుచున్
వెసఁ దునిమి లక్షశరముల, దెస లద్రువఁగ మఱియుఁ బఱపెఁ♦దివ్యశరంబుల్. 261

వ॥ అంత మహాబలుండగు వీరబాహుం డవియన్నియు ఖండించి శస్త్రసహస్రంబుల
నత్యున్నతంబును, నతిసుందరంబు నగు నతనియరదంబు భగ్నంబు జేసిన, 262

శా॥ అంత న్వ్యాళోకవేరుపై నిలిచి సిం♦హాస్యుండు భూభాగ మ
త్యంతంబున్ జలియింప వేగమున ను♦ద్యత్ప్రేధిమం దోలె దు

ర్దాంతస్ఫీతుఁడు వీరబాహుఁ డురుశ♦స్త్రశ్రేణి ఖండించె నా
శాంతంబుల్ వణఁకన్ శరాసనసహా♦స్రంబుల్ దదీయం బొగిన్. 263

వ॥ అప్పుడు సకలభూతంబులు కుతూహలసమేతంబులై కోలాహలంబు లొనర్చె.

—* సింహవక్త్రుఁడు వీరబాహ్వాదుల యుదయాద్రిని బంధించుట *—

మ॥ అది వీక్షించి దురాత్ముఁ డద్దనుజుఁ డు♦ద్యత్క్రోధుఁడై భూతలం
బదరన్ భ్రూకుటి బెట్టి ఘోరమగు మా♦యాపాశముం బూని య
య్యుదయాద్రిన్ రిపుకోటి నెల్లఁ బతనం♦ బొందింప మంత్రించి యే
పొదవన్ దక్షిణమంద వైచె సమర♦ప్రోద్యన్మహాశౌర్యుఁడై. 265

వ॥ అదియు నత్యంతఘోరంబును నతిగాఢతమోవృతంబును, ననవదధికారవంబును, నతులవేగంబును నఖిలరిపుభయంకరంబును నగుచు చనుదెంచి, దేవదూతలు విలోకించునంతలోన నవ్వీరబాహుప్రముఖు లగు సకలసేనాపతుల బంధించి పూర్వాచలంబునఁ బడఁద్రోచె. 266

గీ॥ అంత సింహాస్యుఁ డత్యంత♦హర్షమొదవ, నతులకోలాహలధ్వను♦ లమరఁ జేసి
భండనక్షోణి వెడలియు♦ర్భకుఁడు గుహుఁడ, తం డెచటనుండు ననుచు దూ♦తలను నడిగె.

వ॥ అప్పుడు సింహవక్త్రునకు దూత లిట్లనిరి. 268

మ॥ అనఘప్రౌఢిమ హేమకూటనగరం♦బందున్ షడాస్యుండు పా
వనచర్యుండు మహాబలుం డెపుడు దా♦ వర్తించు సాహస్రవా
హినులున్ భూతగణంబుఁ గొల్వ ననుఁడున్ ♦ హీనాత్ముఁ డాదైత్యుఁడు
న్వని వానిం బరిమార్చి వత్తు ననుచున్ ♦ వే పోయె నవ్వీటికిన్. 269

వ॥ అయ్యవసరంబున నిఖిలదనుజబలంబు లతని వెంబడిం జనియె; నదియుం గని పవనుండు శరవణోద్భవున కిట్లనియె. 270

గీ॥ వీరబాహుముఖులు ♦ వీరులందఱు నేఁడు, భండనమున బాహు♦పటిమ దోలఁగి
ప్రాగ్నగంబునందుఁ ♦ బడిరి మాయాపాశ, బద్ధులగుచు నింకఁ♦ బలుకు లేమి?

క॥ దానవవిభుఁ డిదె నీపై, సేనాన్వితుఁ డగుచు వచ్చె ♦ శీఘ్రమ యనుఁడున్
సేనాని పవనువచనము, వీనులవిని చటులరోష♦విస్ఫురణమొయిన్. 272

వ॥ అపుడు సింహాసనంబు డిగ్గి దానవుం డెందున్నవాఁ డని యుద్ధసన్నద్ధుం డగుచుఁ బద్మభవానీతంబులైన మణిపాదుకలు మెట్టి కక్ష్యాంతరంబులుఁ గడచి నిజమందిరద్వారపురోభాగంబున సమీరప్రేరితం బగు మహోన్నతస్యందనం బధిరోహించి, 273

సీ॥ విధికైటభారులు ♦ విరులసేసలు జల్ల, సురరాజు ధవళచా♦మరము వీవ
చంద్రార్కు లిరువంక ♦ ఛత్రముల్ ధరియింప, ననలుండు కరదీపి♦కను వహింప

దండి ఖడ్గముఁ బట్టి ♦ దండను చెలువొంద, నసురవల్లభుఁడు కా♦హళము నూద
వరుణుండు శాళాంజి ♦ వల నొప్పఁబూనంగ, ధనదుండు వీటికా♦ధరుఁడు గాఁగ
శూలమీశానుఁడు ధరించి♦మ్రోలనడువ, నమరులాగిన ఖిలోపచా♦రములొనర్ప
భాసురంబుగ దివ్యవై♦భవముదోఁప, వెడలె సేనాని శాత్రవ♦విజయయాత్ర.

మ॥ చెలఁగె న్వాద్యరవంబులెల్లెడల భా♦సిల్లెన్ ధ్వజౌఘంబులున్
వెలసెన్ మానిగణంబు సంస్తవములున్ ♦ విద్యాధరు ల్వాడి ర
త్యలఘుప్రౌఢిమ వందిపంక్తి నిజశౌ♦ర్యౌదార్యగాంభీర్య కౌ
శలము ల్వేసుల విందుగాఁ బొగడె ను♦త్సాహంబు రెట్టింపఁగన్. 275

గీ॥ నారదాదులు వేడ్క గా♦నము లొనర్ప, నలర ధ్వజముల బట్టి ♦ యక్షవరులు
భూతజాలంబు లాయుధ♦ములును గేలఁ, ద్రిప్పు చెల్లెడవచ్చి రు♦ద్వృత్తి మెఱయ.

మ॥ అదె వచ్చెన్ రిపురాణ్మదద్విపఘటో♦ద్యద్గర్వసర్వంకషో
న్మదకంఠీరవ మద్రిరాడ్దుహితృశుం♦భచ్ఛుక్తిముక్తాఫలం
బది యేతెంచె నటంచు నింగిని సుప♦ర్వానీకముల్ జూచి స
మ్మదము న్మీరఁగఁ బుష్పవృష్టిఁ గురిసెన్ ♦ బల్మారు నద్దేవుపైన్. 277

వ॥ ఇవ్విధంబున నఖిలజగజ్జేగీయమానుండు నఖిలేశ్వరుండు, నశేషభువన సృష్టిస్థితి
సంహారకారకుండు, ననంతకల్యాణగుణాభిరాముండు, ననవధికసంపత్కరుండు,
నమరబృందసంరక్షకుండు, నసురకులశిక్షకుండు, నణిమాద్యైశ్వర్యోపేతుండు,
నఖిలస్వతంత్రుండు, ననుపమశక్త్యాద్యాయుధప్రశస్తహస్తుండు, నద్రికోదండ
సమానుండు, నంబికాసూనుండు, సుకుమారుండు నగు నక్కుమారుండు మహా
బలు లగు వీరులతోడ నతివైభవధురంధరుండై పటహాదివాద్యరవంబుల నధఃక
రించి మనోహరంబులగుచు, జగత్త్రయంబు నిండిన సకలజనకలకలధ్వనుల
వినుచు సాంగ్రామరంగంబు సేరె నపుడు, 278

క॥ హరిచతురాస్యపురోగమ, సురలన్ దూరమున నునిచి ♦ సుబ్రహ్మణ్యుం
డురుశౌర్యనిధులు వీరులు, పరిసరమున గొలువనొక్క ♦ పజ్జ వసించెన్. 279

—* ఎదిరించిన కుమారసేనల సింహవక్త్రుఁడు మ్రింగుట *—

వ॥ అయ్యవసరంబున భూతంబులు బలపరాక్రమోపేతంబులై మహీరుహోర్వీధరో
త్కలంబుల గురియుచు నసురసైనికులతోడ సమరం బొనర్చిరి. 280

గీ॥ దనుజు లవ్వేళ భూతసం♦తతులచేత, భంగమొందిరి సంగర♦రంగమందు
నదియుఁగనుఁగొని సింహాస్యుఁ♦డాగ్రహమున, ఘోరవిగ్రహుఁడగుచును భూరిమహిమ.

క॥ అనికిఁ బరతెంచువానిం, గనుఁగొని భూతంబులెల్లఁ ♦ గడుకోపమునన్
ఘనశైలభూజశిలలున్, గొని దానవుమీఁదఁ బఱపెఁ ♦ గూడి యొకమొగిన్.

మ॥ అసదృక్ప్రౌఢిమభూతసంఘముల సిం♦హాస్యుండు రోషంబునన్
ద్విసహస్రోజ్జ్వలబాహుదండముల నెం♦తే పట్టి యొక్కుమ్మడిన్
వెస నించెన్ వదనంబులుం దెరచి యా♦భీలంబుగాఁ గుక్షిలో
దెసలున్ ఘూర్ణిల హుంక్రియార్భటులు ను♦ద్వేలంబు గావింపుచున్. 283

వ॥ అయ్యవసరంబున భూతంబులు బలపరాక్రమోపేతంబులై తదీయనాసాపుటంబులనుండియుఁ, గర్ణరంధ్రంబులనుండియు గొన్ని వెడలి దిగంతంబులకుం బరచెఁ; గొన్ని వెలువడ నలవిగాక యుదరంబుననయుండెఁ; గొన్ని మహాసాహసంబున నిజాయుధంబుల నతనియుదరంబు భేదింపఁ బూనియుండెఁ; నిట్లు దురితాత్ముం డగు దానవుండు సహస్రవాహినీసంఖ్యాకంబు లగు భూతంబులం గబళించి, మఱియు వీరులను సేనాపతులను గ్రమంబునం గ్రసించె; నంత గుహుం డొక్కరుండ నిలిచి తన్నను స్తంభాశ్చర్యంబుగా వీక్షింపుచుండెఁ; నట్టియెడ; 284

క॥ ఆవృత్తాంతముఁ దెలుపుచు, వేవే చని దూత లపుడు ♦ విబుధాసువసీ
దావానలనిభశౌర్యవి, భావసుఁ డగు శూరుతోడఁ ♦ బలికిరి వరుసన్. 285

క॥ నీ యనుజన్ముఁడు వీరని, కాయంబును వీరబాహు ♦ సున బలహర్మున్
మాయాపాశనిబద్ధులఁ, జేయుచు భూతముల మ్రింగె ♦ నతరిపుపేరా ! 286

వ॥ అనిన విని శూరపద్ముం డత్యంతసంతోషభరితాంతరంగుం డగుచు, నద్దూతలకు దివ్యభూషణాంబరములు బహుమతి నొసంగి సహోదరునికడ కనేకదానవులం బనిచి తాను సింహాసనంబు డిగ్గి, సకలశత్రుభక్షకుం డగు నిజానుజుం గనుంగొను నుత్సాహంబున సముత్తుంగం బగు గోపురశృంగం బెక్కి రణాంగణంబున నొంటి నిలిచియున్న గుహుని జూచుచు, భీమరూపుండును మహాకాయుండును నగు సింహావక్త్రునిం జూచి యెడతెగని ప్రమోదంబున వారలపోరు జూచువాఁడై యందు వసించె నని సూతుండు శౌనకాది మహామునులకుఁ దెలిపె. 287

శా॥ క్రీడాశంబరచారుహస్తప్రణమ♦ద్గీర్వాణమౌళిప్రభా
భ్రాడంఘ్రిద్వయ యోగిపుంగవమనః♦పద్మస్ఫురద్భంభరా
క్ష్వేడాహారవినోదమోదిత జగ♦త్కృత్తిప్రభావోదయా
చూడాకల్పితచంద్రభూషణ జటా♦జూటస్ఫురద్ద్యోధునీ. 288

క॥ లింగత్మాపాలక తన, యాంగణసురభూజ శైల♦జాలింగన హా
రాంగదవలయాకావభు, జంగ! యనంగావలేప♦సంతమసరవీ! 289

మయూరవృత్తము॥ కంజభవసేవ్యపద♦కంజయుగలీలా
రంజితనిషజ్జనని♦రంజనవిలాసా
మంజులదరస్మితస♦మంజసముఖాబ్జా
కుంజరమదాపహర♦కుంజరముఖాంకా. 290

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్రి సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మ్యంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
తృతీయాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీస్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

యుద్ధకాండము.

చతుర్థాశ్వాసము.

శ్రీకరకూటనిలయ
పద్మాబలరిపుతనయాసేవ్యచరణాబ్జధవా
నీబంధురపరిరంభ
శ్రీబహుళకుతుకాంతరంగి శ్రీశివలింగా. 1

వ॥ అవధరింపుము సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 2

గీ॥ రాక్షసేంద్రుండు గోపురాగ్రమున నిల్చి, యుండ సేనాని శీఘ్రంబ యుద్ధమునకు
వెడలె సింహాస్యు నెదిరించి విక్రమమున, సింధురము నెదుర్కొనఁ దలంచు సింహమట్లు.

వ॥ అయ్యవసరంబున దనుజసైన్యంబు పెడబొబ్బలిడుచు గుహుని జుట్టుకొనియె. 4

మ॥ అసదృక్షౌర్యుఁడు కార్తికేయుఁ డపు డుద్యల్లీల నద్దైత్యవీ
రసమూహంబులు పారజూచి మశకప్రాయంబుగా నెంచుచున్
వెస సుస్ఫారగమౌళ్ళ చెన్నొసఁగు మౌర్వీన్ వింట సంధించి యే
సెనఁ గన్నీసరవంబు బ్రహ్మాండము మ్రోఁగన్ బెల్లున్ మహోగ్రంబుగన్. 5

వ॥ అప్పు డమ్మహారవంబు విని దానవేంద్రుని రథతురంగంబు లధోముఖంబులై నేలంగూలె నిట్టిగుటుం గనుంగొని సింహముఖుండు మనమునఁ దారకసంహారకుం డితం డని నిశ్చయించి యమ్మహాబలుండు గుహుని సమీపంబునకుం జని యతనిం గని యిట్లనియె. 6

క॥ ధనదాగమనం బేటికిఁ, బవరంబునఁ దునుతు నిన్నుఁ బ్రతిరోధతతిన్
ధ్రువ మిది ననుఁ జెనకఁగ నీ, కవ్వసే నీ వచ్చు, టోర్వ నరుగుము బాలా! 7

వ॥ అనిన నతనివచనంబులు విని దేవసేనావిభుండు మొగంబునం జిరునగవు దొలుక వాని కిట్లనియె. 8

క॥ దుష్టజనుల శిక్షించుట, శిష్టుల రక్షించుటయును ♦ శ్రీమండలి మా
కిష్టం బెంతయు గానఁ బ్రహృష్టాత్మత నరుగుదెంచి ♦ తే నిచ్చటికిన్. 9

క॥ పాపాత్ములైన మీచే, నాపన్నతఁ గాంచె మిగుల ♦ నమరగణం బో
హో పలుమాట లి కేటికి, నేపణఁగన్ మిమ్ము వచ్చి ♦ తిచ్చటి కెలమిన్. 10

వ॥ అనిన సింహవక్త్రుఁ డిట్లనియె. 11

క॥ వీఁకన్ సర్వసుపర్వా, నీకము విడిపింప నిపుడు ♦ నీచే నగునే?
మాకు బలరహితమగుచో, నీకా మితమున్ ఘటించు ♦ నిక్కం బరయన్. 12

వ॥ ఇంక బహూక్తు లేటికి; భవజ్జనకుండేనియు సమరంబున మమ్ము జయింప నస మర్థుండు: నీవు బాలుండవు; సంగరకళాకౌశలంబుఁ గాలమిం జేసి మద్భుజపరాక్రమంబు సహింపం జాల వట్లు గావున నాదు వచనంబు విని శీఘ్రం బెందేని పలాయనంబు నొందు; మింతకుమున్ను భవదీయు లగు వీరబాహుప్రభృతుల నుదయాచలంబున మాయాపాశబద్ధులం గావించుటయుఁ డక్కిన భూతగణంబుల గ్రసించుటయు నిఖిలసురలను గారాగృహంబున గాఁ బెట్టుటయు నీ వెఱుంగవే? ఒక్కండ వివ్వు డవశిష్టుండవై యున్నవాఁడవు; తాదృశంబు లగు శౌర్యధైర్యంబులుంగల నన్ను సర్పకుండగు తారకుని విధంబున మనంబునఁ దలంపకు 13

క॥ కొందఱు దురమున హతులై, పొందిరి యమసదన మిపుడు ♦ పోయిరి దెసలం
గొంద ఱసంఖ్యాతంబుగ, నిందుండియు నీ వెఱుంగ ♦ వే నా బలమున్? 14

క॥ బందీకృతమగు నిర్జర, బృందముఁ గల్గినను విడుతు ♦ నే యిఁక మీఁదన్
స్కంద! భవచ్ఛౌర్యము నా, ముందర విడు మింక సమర ♦ మున ని న్నణఁతున్.

—* సింహవక్త్రుఁడు మిగులఁ గోపించి సేనల కుమారస్వామి పైకి పంపుట *—

వ॥ అని యివ్విధంబున గర్వాలాపంబు లాడు నసురాత్మునిం గని భగవంతుం డగు బాహులేయుండు దంతప్రభాచంద్రికలు సాంద్రంబుగా వెలుంగ దరహాససుందరవదనారవిందుండై యొక్క నిశిత విశిఖంబున నతని వక్షంబును గాఢ సేసిన రుధిరంబుతోడ నారంధ్రంబువలనఁ గొన్నిభూతంబులు వెడలి సత్వరంబుగా దిగంతంబులకుఁ బఱచె; నప్పుడు. 16

క॥ దనుజునకు రుధిరగంధ్రియు, దనకిరిమున మూసి యుదర ♦ తలమున వెసఁ ద
క్కిన భూతంబుల సంస్తంభన మొనరింపుచుఁ బ్రచండ ♦ పటురోషమునన్.

మ॥ అతిభీమం బగు దండముం గొని సుప ♦ ర్వారాతి శైలేంద్రజా
సుతుపై నేసిన నమ్మహాబలుఁడు వి ♦ స్ఫూర్జత్ప్రతాపంబునన్
జతురస్త్రంబులఁ గ్రూరము ల్పఱచెఁ ద ♦ చ్ఛస్త్రంబు లా దండము
స్థితి ఖండించి తదీయ నాలమున న ♦ త్యంతంబు నా టెన్ వెసన్. 18

ఆ॥ దాన బల మొకింత ♦ దక్కి దైత్యేంద్రుండు, జఠరబిలముఁ గప్పు ♦ శయము విడచి
వ్యగ్రహృదయుఁ డయ్యె ♦ నఖిలభూతంబులు, వేగ రంధ్ర మపుడు ♦ వెడలిచనియె.

వ॥ తదనంతరం బంతకుమున్ను సింహవక్త్రాది నిశిచరులచేత నిహతంబులైన భూత సైన్యంబులు కుమారకృపాకటాక్షంబున సంజాతచైతన్యంబులై లేచి యెల్లెడల వెల్లివిరిసె నంత. 20

ఆ॥ వీరబాహుముఖ్య ♦ వీరుల నందఱ, తోడితేర కరుణ ♦ తోడ నపుడు
పాశమోచన మగు ♦ బాణంబు బఱపెను, పార్వతీసుతుండు ♦ పటిమమెఱయ. 21

వ॥ అదియుం జని యుదయాచలంబున మోహితాత్ము లగు యోధుల సముత్పన్న బోధులం జేసి మాయాపాశంబు నాశంబు నొందించి యాత్మగంబ వారలనెల్ల పుష్పకంబునోలె వహించుకొని సుఖంబునం దోడితెచ్చి గుహుం గానుపించి తదీయానుమతిగా నుగుడ నబ్బాణంబు దూణంబుం బ్రవేశించె; నంత. 22

తే॥ వీరబాహుండు మొదలైన ♦ వీరవరులు, పార్వతీనందనునిపాద ♦ పద్మములకు
భక్తిం బ్రణమిల్లి సంస్తుతుల్ ♦ పరగఁ జేసి, రాస్యులనుమమ్ము రక్షించి ♦ తనుచుమిగుల.

క॥ దనుజుండు పాపాత్ముండు మి, మ్మును మాయాపాశబంధ ♦ మున గాసిలఁ జే
సె నకట; యని గుహుఁ డెంతయు, ననుపమకృప వీరవరుల ♦ నాదృతిఁ జేసెన్.

వ॥ వెండియు స్కందునకు వార లిట్లనిరి. 25

క॥ ఏ మొక ప్రియాస మెఱుఁగము, స్వామీ! మీ కరుణచేత ♦ సర్వాపదలున్
వేమారుఁ గోలఁగె సకల, క్షేమాభ్యుదయంబు మాకు ♦ సిద్ధించెఁ గదున్. 26

వ॥ అని స్కందుం డానందభరితుండై మార్వినాదంబుఁ జేసిన భయదం బగు నమ్మహాధ్వని విని సకలదానవులు మూర్ఛిల్లి తోడనం దెలిసి కడిమిమెఱయఁ బెడబొబ్బలిడుచు గొబ్బున సేనానిపై నుగ్రశరంబులు గురియుచుం జుట్టుముట్టిరి. 27

క॥ శరవణసంభవుఁ డెంతయు, స్ఫురితామర్షమున దైత్య ♦ పుంజముమీఁదన్
శరవర్షంబులు నించెను, నిరుపమ బాహుప్రతాప ♦ నిపుణత మెరయన్. 28

వ॥ అప్పు డయ్యమోఘశిలీముఖంబు లతితీవ్రదండఖడ్గ శక్తి పరశుశూలాద్యాయుధసముత్పాదకంబులు, నాగమహదర్శనసంస్థాపకంబులు, నసురసంహారకంబులు, ననిలమనోవేగంబులు, నబ్ధిశోషకంబులు, నంబుధరవిదారకంబులు, నర్కరథవిభేదకంబులు, నపాస్తబడబానలంబులు, నజాండమేరుస్ఫోటనకరంబులు, నతిభయదారావంబులు నగుచు దానవుల శిరంబులుం గరంబులు నేత్రంబులు గాత్రంబులుం జెక్కులుఁ బిక్కలుఁ జెక్కాడి, మదావళంబుల మదమణఁగించి, రథంబులు శిథిలంబులు జేసి, తురంగంబుల భంగంబులొనర్చి, బ్రహ్మాండాంతరాళంబుల నెఱపుచు, పార్థివంబగు కమలజాండంబు భేదించి రక్తక్షోదపంకిలం బగు నాశరవణోదకంబులు సొచ్చుచు నితరాజాండంబులం బ్రవేశించి, దేవద్విషులుదక్క నందఱి రక్కసులనందఱ నొక్కనిముసంబున నుక్కణంచె. 29

మ॥ ఇల నాశ్చర్యము కార్తికేయుమహిమం • బెన్నంగ సంగ్రామభూ
స్థలి నాతం డొకబాణముం దొడుగ ద • చ్ఛస్త్రం బహో వేలు ల
క్షలు గోట్లర్బుద పద్మ శంఖము లసం•ఖ్యాతంబులై మార్గమం
దలరన్ బద్మభవాండము ల్నెరసి దై•త్యశ్రేణిం గూల్చెం గడున్. 30

వ॥ అప్పుడు హరిబ్రహ్మాదిసకలదేవతలు గంపితశరీరులు, నున్మీలితనయనులు నగుచుం గృతాంజలులై దేవా! దురాత్ములగు దానవులం బరిమార్చుము; కృపాకటాక్షంబున భవద్భక్తుల మగు మమ్ము సంరక్షింపు మని పరమమంగళుండు, నచింత్యమహిమాధారుండు, నసలద్వైభవుండు నగు కార్తికేయుని సంస్తుతించిరి. 31

మ॥ క్షణమాత్రంబున నిట్లు దైత్యులు గుహా•స్త్రవ్రాతభిన్నాంగులై
రణభూమిం బడినం గబంధములు ఘో•రస్ఫూర్తి నర్తించెఁ, దో
షణముంగాంచెను మాంసలాభమున ధ్వాం•క్షశ్యేనకంకాళి, భీ
షణతన్ మ్రోసెఁ బిశాచికాకులకల•స్వానంబు లెంతేనియున్. 32

క॥ శరవిద్ధాంగుఁడై పూర్వము, పరితాపమునొంది మోహ•పరవశుఁ డగు న
ద్దురితాత్ముఁడు సింహాస్యుఁడు, పరగ గతమోహుఁడగుచుఁ • బ్రాపించె మెఱయన్.

గీ॥ సమరమండలిఁ ద్రెళ్ళిన • స్వభటకోటి, భూరిదోఃప్రౌఢిఁ గూడిన • భూతతతిని
విక్రమాఢ్యతఁ జెలువొంద•సిన వరుల, గాంచి మదిలోనరోషంబుఁ•గడలుకొనఁగ.

మ॥ దనుజేంద్రుండు సహస్రకార్ముకము లు•ద్యత్ప్రౌఢిమం బూని ద
య్యన నేసెన్ దశలక్షబాణములు దే•వాధ్యక్షుపై నాతఁడున్
ఘనరోషాప్తి సహస్రసాయకములన్ • ఖండించి తచ్ఛస్త్రము
లొనిపెన్ దైత్యునిమేను గాఁడ మఱియు • న్నానాక్షురవ్రాతముల్. 35

వ॥ మఱియును, 36

క॥ పిశితాశియుఁ గోపంబున, దశలక్షలు బఱపె శస్త్ర•తతులుం గుహుఁడున్
భృశరోషతీక్ష్ణతాప, ద్విశిఖంబులు దునిమివైచె • వెసఁ దచ్ఛరముల్. 37

వ॥ అంత సింహాస్యుండు కోపావేశంబున సహస్రసాయకంబులు గుహుసారథియురంబున నాటించిన నతండు పుష్పితపలాశంబుఁబోలె రుధిరధారాయుతాంగుండయ్యె. 38

క॥ అది గని షణ్ముఖుఁ డలుకన్, బ్రిదరశతం బుగ్రముగను • బఱపె రణోర్విన్
విదళితముఁ జేసె దైత్యుని, రథమున్ శౌర్యప్రభాధు•రంధరుఁ డగుచున్. 39

వ॥ అంత సంచలితహృదయుండై సిలింపనైరి కరకుటంపగములు సుర్మకాలపయోధరంబుఁబోలెఁ దారకారిపై వర్షించిన, 40

క॥ గుహుఁ డవ్వానిని నడుమన, బహుశరములఁ ద్రుంచి మఱియుఁ • బ్రదరసహస్రం
బహితునిపైఁ బఱపి ధనుస్సహస్రమును దునిమె నొక్క•సారె నిరూఢిన్. 41

ఆ॥ దళితచాపుఁ డగుచు ♦ దానవనాథుండు, శూల ముగ్రతరముఁ ♦ గేలఁ బూని
కోపమడర రచిత♦కోలాహలుండయి, విడిచె దివిజసైన్య♦విభునిమీఁద. 42

వ॥ అరుదెంచుదానిఁ జూచి. 43

క॥ ఫాలాక్షతనూజుఁడు పదు, నాలుగుబాణములు బఱపి ♦ నడుమన దునిమెన్
శూలముఁ బటుతరకోపా,భీలుండై సకలదిశలు ♦ భీతి జనింపన్. 44

వ॥ మఱియు దేవసేనావిభుండు నసురవిభునిపై శరసహస్రంబులు గురిసిన నద్దను జాధముండు దండంబున వారించి కృతకోలాహలుం డగుచు హాలాహలకంఠు తనయునిపైఁ జనుదెంచె. 45

—* కుమారుఁడు సింహవక్త్రు బాహువుల శిరములఁ ద్రుంచుట *—

క॥ చనుదెంచుదనుజుఁ గనుఁగొని, ఘనరౌద్రవిదుఁ డగుచు ♦ గౌరీసుతుఁడున్
సునిశితశరముల నేసిట, దునిమెన్ దత్కరముఁ జటుల ♦ దోర్బల మెసఁగన్. 46

వ॥ మగుడ యుత్పన్నం బగు కరంబున దండంబుఁ గొని దానవుండు కోపంబున దేవవల్లభునిపైఁ బఱపిన సురేశ్వరుండు దాని సహస్రశరంబుల భేదించె; నంత,

క॥ పేర్చితమయ్యెన్ మఱియును, ఘోరం బగు పాశ మసుర♦కుంజరుచేతన్
వారక నదియుం దునిమెఁ గు,మారుఁడు పటిమ న్సహస్ర♦మార్గణములచేన్.

క॥ దెసలన్ నిండెను ఘోషము, లసదృశముగఁ జేసికొనుచు ♦ నసురవిభుండున్
ద్విసహస్రకరంబులతో, వెసవచ్చె దివిజసైన్య♦విభుఁ బట్టికొనన్. 49

వ॥ ఇట్లు కరంబుల సాచికొని చనుదెంచు నద్దనుజుం గని గుహుండును కోపంబు గదురఁ జిచ్చురపిడుగులవోని రెండువేల శరంబులుం దొడిగి సింహవక్త్రు ద్విసహస్రకరంబులం దునిమి పుడమిం బడవైచిన నవియు మహీరుహంబులు వోలె మగుడ నతనికి సముద్భూతంబు లయ్యె. 50

క॥ భిన్నము లగు కరముల ను, త్పన్నకరంబులను గొనుచు ♦ దనుజుం డంతన్
మిన్నదర నార్చి పటుగ,ర్వోన్నతి గుహుపై నదిర్చె ♦ నురురోషమునన్. 51

వ॥ ఇట్లదిర్చినం గని, 52

మ॥ అసదృక్శౌర్యుఁడు బాహులేయుఁ డపు డు♦ద్యద్బాణసాహస్రము
న్వెస సంధించి తదీయశీర్షములను♦ర్విం గూల ఖండించి, ప్రో
ల్లసదుత్సాహధురంధరుం డగుచు లీ♦లం ద్రుంచె ఘోరంబుగా
ద్విసహస్రప్రదరంబులుం బఱపి యొం♦తే తద్భుజామండలిన్. 53

వ॥ అప్పుడు మూర్ధంబులు భుజావ్రజంబులు తోడన పునరుద్భూతంబులై పూర్వంబట్ల పూర్వగీర్వాణునకుఁ జెలువొందినం గనుంగొని సర్వసుపర్వు లత్యంతాశ్చర్యనిమగ్నులై భయవ్యాకులమానసు లగుచు దవ్వులం బారి రయ్యవసరంబున సుబ్రహ్మణ్యుఁ డాత్మగతంబున, 54

క॥ వటభూరుహానికటంబునఁ, గుటిలాత్ములు దనుజవరులు ♦ ఘోరంబుగ మఱి
ఘటియించిరి వీరాధ్వర, మటుగావున నతని శిష్యు ♦ డాహవమందున్. 55

వ॥ విదళితంబులైన పాణిశీర్షంబులు పునరుద్భూతంబు లయ్యె నని తలంచుచుండ, 56

క॥ అసురుఁడు బల్కెను గుహుతో, నసదృశ మగు భూరిబలము ♦ నైశ్వర్యం బిం
పెసఁగ జరామరణాది, వ్యసనవిదూరతయు మాకు ♦ నలవడె జగతిన్. 57

వ॥ అది గావున ఛిన్నంబులైన శిరఃపాణులు మగుడ జనియించె; నస్మద్బలంబు నీ వెఱుంగ నోపుదువే? కారాగృహబద్ధు లగు సుపర్వుల నింక స్వప్నంబునన్నైన విడువనేర్తునే? బాలుండ వగుటంజేసి నిన్ను మన్నించెద; నెందేనియు శీఘ్రంబ యథేచ్ఛం జను మనవుఁడు నతనివచనంబులు విని కోపంబుగదుర దివిజసేనా విభుం డిట్లనియె. 58

ఆ॥ ఓసురాత్మ! రజ్జ ♦ లాగి బల్కుటుచితంబె, నిలువు మాజి నింక ♦ నిమిషమాత్ర
మప్రయత్నమునను♦నణఁగింతు నీశ్రీవ్వ, నరయ నిది యథార్థ♦మసురవినుము.

వ॥ అని శంభుసూనుండు గంభీరముగాఁ బల్కిన విని దనుజసింహుండు కోపోజ్జృంభితుండై సమరసంరంభం బెసంగ సింహనాదంబు సేసి ద్విసహస్రకరంబులఁ దావత్సంఖ్యంబు లగు పర్వతంబులఁ బెకలించుకొని సుపర్వసేనానిపయిం బఱపిన, 60

క॥ శరజన్ముఁడు తద్గిరులన్, శరశతమునఁ దుమురు సేసి ♦ చయ్యన మఱియున్
స్ఫురదస్త్రసహస్రంబులు, నురుతరగతిఁ బఱపె దైత్యు ♦ నురమున్ గాడన్.

క॥ దితిసుతుఁడు రుధిరధారా, ప్లుతవక్షుండయ్యు నగము♦లును మఱియు మదో
ద్ధతిఁ బెకలించుటయుం గని, యతనిశిరములెల్లఁ దునిమె ♦ హరసుతుఁ డలుకన్.

వ॥ తచ్ఛిరంబులు పూర్వప్రకారంబున మొలుపుసూపె; నంత నద్దానవేంద్రుండు బలపరాక్రమాసాధ్యుం డగుచు నాప్పలు నిగుడ మగుడి తద్గిరులు గిరిజాకుమారుపై వైచిన, 63

క॥ నగజాసుతుఁ డయ్యున్నత, నగములు ద్విసహస్రసంఖ్య ♦ నారాచములం
దెగటార్చి యొగి సహస్రా,శుగముల ఖండించి మించె ♦ సురరిపుభుజముల్. 64

ఆ॥ మగుడ నవియుఁ దొంటి♦పగిది జనించిన, నవియుఁ దునిమెఁ గినుక♦హరసుతుండు
మాటిమాటి కసురమస్తకబాహువుల్, పొడమె సారెసారెఁ ♦ గెడపె నవియు. 65

వ॥ ఇట్లష్టోత్తరసహస్రవారంబులు దునిమివైచిన నమ్మహాభుజాభుజశీర్షవ్రజంబులు సకలదిశలును, భూనభోంతరాళంబులును, బాతాళంబును, ఒర్వతసముద్రంబులును నీరంధ్రంబుగా నిండె; నప్పు డఖలనిలింపులు గుంపులై తత్పతనమహాధ్వని విని భయంబడిరి. 66

క॥ వివృతాస్యములై యెల్లెడ, నవిరళముగ వ్రాలినట్టి ♦ యాశిరములు సా
చ్చి పెనఁగ గుహుని భయంబున, నవి నోరులుదూయ ఖగమృ♦గాదులుమడిసెన్.

—* కుమారస్వామి సింహవక్త్రు హతంబు సేయుట *—

వ॥ అంతఁ బార్వతీసుతుం డిది మాయాకృత్యం బని మనంబునం దలంచి యొక శిరంబును బాణిద్వయంబును దక్క తక్కిన వన్నియుం జక్కడినఁ దత్కర శిరోవ్రాతంబులు గ్రమ్మఱ నుద్భూతంబు లగుటం గనుంగొని నాసాగ్రంబున దర్జనిం జేర్చి భర్గుఁడును శాసించిన నతనిబాహువు స్తకంబులు మఱలమొలువు సూపక నిలిచె; నప్పుడు, 68

గీ॥ అహహ గుహునాజ్ఞ జగతి నేమనఁగవచ్చు, ముడిచికొనిపోయెఁ దా బెళ్ళ మోములట్లు తన్మహాభీతి వలన హస్తములుఁ దలలు, మగుడ వెడలక దానవమాళి కెలమి. 69

వ॥ ఆసమయంబునఁ బాణిద్వయోపేతుండు నేకవక్త్రుండు నగు నద్దనుజపురందరుం గనుంగొని స్కందుండు కించిత్ప్రహసితవదనారవిందుం డగుచు నిట్లనియె. 70

క॥ ఛిన్నంబులు మఱల సము, త్పన్నంబులు నగు నటంచుఁ దద్దయు నతిద ర్పోన్నతి నుంటివి భ్రాంతుఁడ!, కిన్నారఁగ నస్మదాజ్ఞఁ గన్గొంటె భళా! 71

చ॥ అనుఁడు తదూక్తుల న్విని మహాదురితాత్ముఁడు దానవుండు వ క్కాను గడురోష ముప్పు నవలేప మి దేటికి రోరి! నీమనం బున నిలు మూజ నేకశిరముం భుజయుగ్మముతోడ నేనియుం జెనకి భవన్మదం బణఁగఁ జేసెదఁ జూడుము నాప్రతాపముల్. 72

వ॥ అని మహారావముఖరితహరిన్ముఖుం డగుచు సింహముఖుండు షణ్ముఖునిపై నొక నగంబుఁ బెకలించి వైచిన నతం డొకబెడిదంపుఁటంపగోలన నది విదారించె. 73

క॥ శరములన సమరనైపుణి, యరయఁగ నీకుం బ్రశస్త మన్యాయుధసం గరముం గర మలవడ దని, నిరసింపుచు దానవుండు నిష్ఠురభంగిన్. 74

క॥ రోషాగ్నికీల లడరఁగ, నాషణ్ముఖుమీఁద వైచె నత్యంతంబుల్ భీషణ మగు దండముఁ గను, ఘోషం బడరంగ సమరకుంభిని యదరన్. 75

వ॥ అప్పు డప్పార్వతీసుతుం డనేకకోటిమార్తాండసదృశ తేజోవిరాజితంబును, నతి భయదంబును నగు శక్త్యాయుధంబుఁ బఱపిన జగంబులు వణఁకం జేయుచు మహా రవంబడర వెడలి తదీయదండంబు ఖండంబు గావించి యురోమండలంబు భేదించి నిమిషమాత్రంబున నస్సురాత్మునిప్రాణంబులు గ్రసించి గంగాతోయంబులఁ గృతావగాహంబై మఱలి పూర్వవిధంబున స్కందుని కరారవిందంబునఁ బొలుపొందె. 76

క॥ రుధిరములు నోటఁ దొరఁగన్, గుధరంబు తెఱంగు వ్రాలి కుంభిని నానా విధముల నటునిటు బొరలుచు, నిధనంబునుఁ బొందె వేగ నిశిచరుఁ డంతన్.

వ॥ ఇట్లు వికటప్రాణుండైన యప్పాపాత్మునిం గని దివిజులు సంతుష్టాంతరంగు లగుచుఁ బుష్పవృష్టిం గురిసిరి; సమస్తభూతంబులును బ్రభూతకోలాహలసమే తంబులై చెలంగె. 78

శా॥ రాజద్వైభవుఁ డద్రిజాసుతుఁడు వీ♦రవ్రాతము ల్ఖ్యాతముల్
కేకేలుం గొలువంగ వాద్యరవముల్ ♦ జెన్నొంద మాణిక్యరే
ఖాజాంబూనదదీప్తిబంధురమహా♦గారావళీనిస్తుల
భ్రాజత్సౌధము హేమకూటపుర మొ♦ప్పం జేరె నుత్సాహియై. 79

వ॥ ఇట్లు నిజమందిరద్వారంబుఁ జేరి రథంబు డిగ్గి భూతవీరులను యథాస్థానంబుల కనిచి దివిజులతో నంతఃపురంబుఁ బ్రవేశించి రత్నసింహాసనాసీనుండై యుండె; నాసమయంబున నఖిలవీరభూతగణంబులును, దివిజులును గుహుననుమతి వడసి నిజస్థానంబులకుం జని సుఖం బుండి; ఏతదాఖ్యానం బెవ్వఁ డేనియుఁ బఠించిన వినిన నతండు సకలాభీష్టంబులం బొంది శత్రువిజయంబుఁ గాంచు; పూర్వకాలంబున నగస్త్యునివలన నీకథ వినియకాదె దశరథాత్మజుం డగు రాముండు సంగరాంగణంబున రావణాదుల జయించె; నని చెప్పి సూతుండు మఱియు శౌనకాది మహామునుల కిట్లనియె. 80

క॥ అంతట శూరుఁడు దూతము, ఖాంతరమున సింహవక్త్రు ♦ నంతిమదశ న
త్యంతము విని బహుశోకా, క్రాంతత ధరఁ బడియె గోపు♦రమునుండి వడిన్. 81

గీ॥ హరిచతుర్ముఖప్రముఖులో♦నఖిలసురలు, నిజపదంబులు బొందంగ ♦ నేఁడుగలిగె
మత్కృతివిధానభేదంబు♦మానిరకట, దనుజయాద్యశావస్థ రా♦నగునె నీకు? 82

వ॥ అని యనేకప్రకారంబుల విలపించి కొండొకతడవున కసురేంద్రుండు సంత్యక్తశోకుండై లేచి శీఘ్రంబ సింహాసనం బధిరోహించి యత్యంతకోపవిస్ఫురితలోచనుండై, 83

గీ॥ తనయజాండంబులందలి ♦ దనుజవరులు, సింహవక్త్రునికంటె వి♦శేషముగను
బలపరాక్రమధౌరేయు♦లలఘుయశులు, గలరువారలరావించి♦గరిమమెఱయ.

వ॥ ఏనుసంగరరంగంబున కరిగి యబ్బాలుని జయించి క్రమ్మర మత్పురంబు సేరెద నని తలంచి సహస్రకోటిదూతల నఖిలబ్రహ్మాండంబులకుఁ జననియోగించిన వారలాక్షణంబ చని తద్బ్రహ్మాండసంస్థితులైన దానవులకు శూరవచనంబులం దెలిపి సత్వరంబుగా మఱలి రయ్యజాండంబున కంత, 85

మ॥ సకలాజాండములందు నుండు పలభు♦క్సైన్యంబు లుద్యద్రిపో
త్సుకతన్ నిర్భరభూరిఘోష మడరన్ ♦ దోర్దర్పము న్మీర వా
రక యేతెంచె హరోత్తమాంగతటినీ♦రంగత్తరంగచ్ఛటా
ప్రకరంబు ల్బరతెంచునై ఖరిని శుం♦భత్ప్రౌఢి జూపట్టగన్. 86

వ॥ కాండియు బరమేశ్వరేచ్ఛాసంజాయమానచరాచరజంతుసంతానతంతన్యమాన జగజ్జాలంబునుంబోలె నజాండబిలపథంబున వెడలి వినీలనిజతనుతమఃపటలంబు లాదిత్యాదిప్రభాపుంజంబు లాక్రమించి లోకంబులు గప్ప జవసముద్భవ

పవనమహారవంబుల భువనంబులు వణంకఁ జరణదంతఘరాగఘరంపరల సప్తార్ణ వంబులుశోషిల్ల పాదన్యాసయోగంబున బ్రహ్మాండంబు పరిస్ఫోటితంబుగా సైన్యం బులతోడం జనుదెంచి మహాబలు లగు దనుజవీరులు భూనభోంతరాళంబు పాతాళంబు నిండి; రంత, 87

క॥ చరియింపఁగ నచ్చోటను, హరివిధముఖసురలు తమకు ♦ నవకాశము లే కురుతరభయముం బొందిరి, గిరులుం దుములమ్యె బలము ♦ గ్రిక్కిరియుటచేఁ.

క॥ దానవసేనాముఖ మది, యానెఁ బ్రహ్మాండభిత్తి ♦ నవకాశం బెం తేని యొసంగక యాగత, దానవకోటులకు నపు డు♦దగ్రిస్ఫూర్తిఁ. 89

వ॥ తదాగమనంబు విని శూరుండు పరమామోదంబున నంతఃపురంబున కేగి కృత స్నానుండై భోజనాదులం బరితుష్టిం జెంది భస్మత్రిపుండ్రరుద్రాక్షమాలికా లంకృతుండును, దివ్యచందనమాల్యభూషితుండును, దివ్యాంబరాభరణశోభి తుండును, మహేశ్వరదత్తపాశుపతబ్రాహ్మ్యద్యనేకదివ్యాస్త్రధరుండును నగుచు రణోద్యుక్తుం డయ్యె; నయ్యెడ. 90

సీ॥ అధరీకృతాష్టకు♦లాచలాయతచక్ర, నేమికానిర్ఘోషని♦బిడభయద మభ్రంకషసముద్య♦దమితసింహధ్వజ, బహుళశస్త్రాస్త్రవి♦భ్రాజమాన మరుణప్రభాడంబ♦రాంబుజప్రియబింబ, దురుశాతకుంభకుం♦భోజ్జ్వలంబు సప్తసహస్రాశ్వ♦శార్దూలహార్యక్ష, భూతపిశాచసం♦ఘాతగంధ మనిలమానసతుల్య వే♦గాన్వితంబు, వీరయాగోద్భవము మహా♦ఘోరతరము నైన రథమును సింహ వా♦హనము నొకటిఁ, దెచ్చి రవ్వేళఁ దోడ న♦గ్గలిజవరులు.

చ॥ అపుడు రథాగమంబునకు ♦ నద్రులు చాల చలించె, శీతతం దపనుఁడు గాంచెఁ, బొందె శమ♦నం బాగి బాడబవహ్ని, యెంతయు న్విపులతరంగఘోషముల ♦ నిండి కలంగెఁ బయోధు లేఁడు, ది గ్ద్విపములు గంపమొందెఁ బృథి♦వీతల మల్లలనాడ సారెకుఁ. 92

—* శూరపద్ముండు కుమారస్వామిని జయింప నని కరుగుట *—

వ॥ అంతఁ దద్రిథారూఢుండై దానవేంద్రుండు సకలదనుజకృతాశీర్వాదుండును, పటహభేరీకాహళాదిమహారావముఖరితహరిన్ముఖుండును, దనుజసువాసినీ ప్రశస్త హస్తారవిందవికీర్ణసుమబృందశోభితుండును, వందిమాగధసందోహకీర్తిసిజబిరు దావళీవిభాసమానుండును నగుచు రథచోదనంబున సారథుల నియోగించి మేరు సంగతం బగు నీలశైలంబుచెలువునం జెలువొందుచు నిరుగెలంకులఁ గొందఱు ఛత్రిచామరధ్వజపాణులును గొందఱు తాంబూలపేటికాపాణులును గొందఱు కళాచికాధారులును గొందఱు గనకభృంగారుప్రశస్తహస్తులును నై చనుదేర నిఖిలసముద్భటభటకోలాహలంబు లడరం బురవీధుల గోపురమంటపంబు లతి

క్రమించి ప్రధానగోపురద్వారంబు సేరె; నయ్యెడ, 93

గీ॥ కూడియున్నట్టి దానవ♦కోటులెల్ల, దనుజకులసార్వభౌముని ♦ గనిరి ప్రేమఁ
గిలకిలార్భటిఁ జేయుచుఁ ♦ గేల నాయు,ధముల ధగధగద్దీప్తులు♦దెలుచుమెఱయ.

వ॥ అంత శూరుం డఖిలబలసమేతుండై గంధశుండాలఘటాగండనిష్యందమాన దానధారాపూరితం బగు పురపథంబువలనం జని రణాంగణంబుం డాసె; నప్పుడు,

క॥ జనమునఁ జని కొందఱు దా,నవభటు లా హేమకూట ♦ నగరము నుద్య
ద్రవమెసఁగ నిరోధించిరి, వివిధాయుధపాణు లగుచు ♦ విక్రమ మొప్పన్. 96

వ॥ ఆసమయంబున మహాభయంకరాకారు లగు సురవైరులం గని బ్రహ్మవిష్ణు ప్రముఖ నిఖిలదివిజులును మూర్ఛిల్లిరి; వీరులును భూతంబులతోడ భయంపడి; రంత బ్రహ్మాదులు కొండొకసేపునకు దెప్పిరిలి చనుదెంచి మహామహుం డగు గుహుని చరణారవిందంబుల కెరగి యిట్లని విన్నవించిరి. 97

క॥ దుర్వారమహిమ శూరుఁడు, సర్వాంశంబుల నసించు ♦ సకలదివిజులన్
దూర్వహతఁ గూడి యిప్పుడు, గర్వమునన్ వచ్చెఁ గంటె ♦ కదనంబునకున్.

గీ॥ అతని సేనాముఖం బిదె ♦ యడ్డగించె, దేవ! తావకనగరంబు ♦ దృఢతరముగ
నమ్మహాపాపిదానవు ♦ నాజి దునిమి, కరుణఁ బాలింపు మమ్ము వి♦క్రమధురీణ!

వ॥ అని యిట్లు విజ్ఞాపనం బొనర్చిన వారి వచనంబులు విని పరమకారుణికోత్తముండైన కార్తికేయుండు పవనుం బిలిచి రథం బాయితంబు గావించి తెమ్మనవుఁడు నతం డట్లసేసినఁ బార్వతేయుండు సింహాసనంబు డిగ్గి, 100

క॥ బహురత్నచిత్రితంబును, మహితజవోన్నత తురంగ♦మణిబంధంబున్
మహనీయం బగు రథమున్, గుహుఁ డధిరోహించె సమర♦కోవిదుఁ డగుచున్. 101

ఆ॥ చక్రదండముసల♦శరశరాసనశూల,కులిశఖడ్గఖేట♦కుంతపాశ
శక్తితోమరాది ♦ సకలాయుధంబులు, గఱు ధరించి శౌర్య♦గరిమ మెఱయ.

సీ॥ నవవీరులును మహో♦న్నతలక్షవీరులు, వినయంబు రంజిల్ల ♦ వేడ్కఁ గొలువ
ద్విసహస్రవాహను ♦ లెసఁగంగ భూతంబు, లతులవిక్రమలీల ♦ నరుగు దేరఁ
బద్మగర్భాదిసు♦పర్వులు నత్యంత,సంతుష్టిఁ బుష్పవ♦ర్షములు గురియఁ
గల్పాంతఘనఘనా♦ఘననినాదములను, పటహభేరీ ధ్వను ♦ ల్బరిఢవిల్ల
చామరచ్ఛత్రకేతన♦సముదయములు, వారితార్కాతపంబులై ♦ వరుసఁ జెలఁగ
వందిగణముకై వారము ♦ సందడిల్లఁ, గదనమండలి కరుదెంచెఁ ♦ గ్రౌంచభేది.

వ॥ అప్పు డఖిలభూతంబులు క్రూరకర్ములగు నమ్మహాదానవులం గని వెఱఁగుపడి పరస్పరంబు భయంబు నొందుచు నిట్లనిరి. 104

క॥ కరములు శిరముల నేకముఁ, లరయఁగఁ జూపట్టె భీక♦రాకృతి నష్టో
త్తరసాహస్రాండంబులఁ, బఱఁగు మహాదైత్యు లిపుడు ♦ పరతెంచి రొగిన్. 105

సీ॥ లోకంబులన్ని ప్రత్యేకంబు శాసింపఁ, జాలిన, నిరుపమ♦సాహసాఢ్య
లబ్జభాండంబుల ♦ నలఘువిక్రమలీలఁ, గలఁచు నిపుణులౌ ♦ కర్కశాత్మ
లంభోనిధులువోలె ♦ నలరారు వస్త్రముల్, గల్గిన భీకరా♦కారయుతులు
రవిచంద్రతారకా♦గ్రహమార్గముల మించు, శిరముల రాజిల్లు ♦ పరుషతనులు
చటులతరవహ్నిఘనశిఖా♦చ్ఛటల నెనయు, నేత్రములుగల్గి మెరయు ని♦శ్ఛిద్రశౌర్య
లహహా వీరల నెదిరించి♦యాహవమున, సాహసముఁ జూప నెవ్వఁడు♦శక్తుఁడగును?

వ॥ మఱియు భానుకోపతారకసింహముఖాగ్నిముఖయామీముఖులును, సుందోపసుందులును, మధుకైటభులును, జలంధరమహిషాసురులును నిట్టట్టన వీరందఱు మహాబలపరాక్రమసంపన్నులు మహాశూరులు బ్రహ్మవైష్ణవేంద్రాగ్నేయాద్యాయుధసమేతులు ననంతకోటిసంఖ్యాకసేనాసహితులు నై యేరికిం దలసూపరాకుండఁ బ్రకాశింపుచున్నవారలు; తొల్లి మన మిందఱ మొక్కబ్రహ్మాండంబునం గల దానవులచేఁ గోలుపోయినవార మట్లగుటం జేసి యిప్పాపాత్ములమ్రోల మనకుఁ బ్రాణసంరక్షణంబు సందియంబగు; నద్దనుజసైనికులలోన నొక్కఁడొక్కఁడ మనసేనలం గల బలుమగలనందఱం గెలువనోపు; నట్టి మహాబలు లెందఱేనియు ననేకబలంబులతోడం గూడికొని సమరంబునకు సమకట్టియుండ శిలామహీరుహంబులతోడఁ గయ్యంబుసేయు మనశక్తి వారిపై నెట్లు గెలువనేర్చు; మహావీరుం డగు వీరబాహుండేనియు నోర్వఁజాలం డని తోఁచుచున్నయది. ఇంక సాహసోత్సరబ్రహ్మం బగు బాహులేయుండు వీరలనందఱఁ జంప సమర్థుఁడగుటం జేసి మనకుఁ దొలఁగిసనుట కవకాశంబు లేదు; కావున దావానలంబుపైఁ బడు మిడుతలవడువునం బడి మడియవలయు నని పరస్పరంబు నుడివికొనుచు భూతసైనికు లొకరికొకరు ధైర్యంబులు బురికొల్పుకొనం జేయుచు నిశాటసైన్యంబులపైఁ దలపడి రాసమయంబున, 107

క॥ సేనాధిపులును వీరులు, దానవులఁ గని యపు డణఁగెఁ ♦ దమభుజబలమెం
తేని యని పరస్పరముం, బూనిరి సంగ్రామమునకు ♦ భుజశౌర్యములన్. 108

వ॥ అప్పు డింద్రాదినిలింపులు గుంపులై మురవైరిం గని యిట్లనిరి. 109

చ॥ అతిదురితాత్ములైన దను♦జాధిపులందఱ పీఁచ నాజిలో
హతులనొనర్ప కెట్లు దివ♦సావళిఁ బుచ్చె గుహుం డదేలొకో
దితిజవధుం బు శూరుఁ డనిఁ ♦ దెగ్డు టదెన్నఁడో? సర్వదేవతా
తతికి విమోచనం బెపుడొ? ♦ తాము సుఖించుటఁ గల్గు టెన్నఁడో? 110

వ॥ దేవా! నిజపదప్రాప్తి యెన్నఁడొకో? యేమునాఁడలఁ బ్రాణంబులు గలిగి యే తత్సర్వంబుఁ జూడఁగలమే యని దైన్యంబునం బలికిన విని హృషీకేశుండు సురల కిట్లనియె. 111

క॥ సాక్షాత్పరశివుఁడౌ నిట, లాక్షుఁడు మన కెపుడు కర్త ♦ యాధ్యక్షుఁడునై
రక్షించు గుహాకృతిచే, నీక్షణమునఁ జింతసేయ ♦ నేటికి మదిలోన్. 112

మ॥ సకలాజాండచయంబులన్ జగంబులు విలాసంబొప్పఁగాఁ జూపి బా
లకుఁడై యెవ్వఁడు రోమజాలముల లీలం బంచకృత్యంబులం
బ్రకటించు న్నడు నవ్వఁ డాగుహుఁడు సృష్టిస్థితినిర్వాహణం
బాకభారంబౌనె? తుంచు నీక్షణమునం ♦ బ్రోద్యద్గతిం దైత్యులన్. 113

క॥ సురలార! మీర లిప్పుడు, నిరుపమమహిమ మఱచితిరొ ♦ నీవుల్ దివిజే
శ్వర! చూడకు శిశుబుద్ధిని, శరజన్ము మహానుభావు ♦ జగదీశ్వరునిన్. 114

క॥ ఏతపముఁ జేసినార మొ, యీతండు మహానుభావుఁ ♦ డీశ్వరతనయుం
డేతాదృశశుభరూపస, మేతుండై మనలఁ బ్రోవ ♦ నేతెంచెఁ గృపన్. 115

క॥ నగమైనఁ గినుకనైనన్, మిగులన్ శాపములనైన ♦ మేదినిలోనన్
జగడమునైనన శూరా, దిగఁ బోరఁగొన శక్తుఁ డితఁడు ♦ దితిజుల నెల్లన్. 116

వ॥ ఇమ్మహామహుల నద్భుతంబగు బలం బెవ్వఁ డెఱుంగనోపు; ధృతాయుధంబు లగు భూతంబులును, బలపరాక్రమసంపన్ను లగు వీరులును, వినోదంబునఁ గూడి కొని యిపుడు యుద్ధంబునకుఁ జనుదెంచి నిమిషమాత్రంబున నసురులందఱం బరిమార్చి శూరపద్ముని సంహరింపంగలండు; మద్వచనంబులు సత్యంబు; లని ముకుందుండు పలికినఁ బురందరాదిబృందారకులు సందియంబు మాని డెందం బుల సకలశత్రుబృందసంహారకుండు సత్యజ్ఞానానందమయుండు నగు స్కందు నిం దలంచుచుండి; రాసమయంబున, 117

క॥ హరివిధులతోడ సత్వర, మరుదెంచి సమస్తదివిజు ♦ లా గుహువెంటం
బరమప్రేమను జని రా, సురసూనుఁడు జూచి మందహాసము మీరన్. 118

వ॥ సర్వగీర్వాణసమేతుండై వీరబాహుప్రముఖులతోడ గుహుం డాయోధనస్థలంబుఁ జేరె; నయ్యెడ, 119

క॥ భూతంబులు రాత్రించర, వ్రాతంబులతో నొనర్చె ♦ రణ మపుడు మహీ
జాతంబులు పర్వతసం, ఘాతంబులు గురియుచును బ్రగల్భత మెఱయన్. 120

వ॥ ఇట్లు రణంబొనర్చె నంత, 121

క॥ ఒకచో సేనానాయకు, లొకచో వీరులును దనుజ ♦ యోధులచే వా
రక పరిభవ మొందుచుఁ గడు, సకలత నాశాంతములకు ♦ వెసఁ బఱచి రోగిన్.

ఆ॥ వీరబాహుఁ డపుడు ♦ వేగంబ యున్నత, ధనువుఁ బూని ప్రచుర ♦ ధైర్య మెసఁగ
బాణతతులఁ బరపి ♦ బహుదైత్యతతిఁ ద్రుంచి, మఱియు వారితోడ ♦ మార్కొనంగ.

వ॥ సమర్థుండుగాక పరాభవంబునొంది గుహునిపాలికిఁ జేరె నప్పు డద్దురాత్ములగు నమ్మహాఘోరదైత్యులు నక్కుమారుం జుట్టుముట్టి యబ్బాలుం డాలంబుసేయ

శక్తుండగునేయని పేచింపుచు, దండ, చక్ర, కులిశ, శూల, శక్తి, ప్రాస, తోమరాద్యాయుధంబులు వర్షింపుచుఁ, బెడబొబ్బలిడుచు నొక్క మొగి నుర్వణించిన, 124

—* కుమారస్వామి విజృంభించి దనుజుల దునుమాడుట *—

మ॥ కని యాదైత్యులుఁ గార్తికేయుఁడు మహో♦గ్రంబైన రోషంబున
న్ధనువు న్సజ్యముఁ జేసి చయ్యన యుగాం♦త స్ఫూర్జదంభోధర
స్వనముల్ వోలెను, సింజినీరవము భా♦స్వత్ప్రౌఢిఁ గావించెఁ ద
న్నినదంబుల్విని మూర్ఛనొందె దనుజా♦నీకంబుఁ గంపింపుచున్. 125

వ॥ ఇట్లు మహామహుండైన గుహుండు దుర్వారంబుగ మౌర్వీనినాదంబు జేసి నిశిత శిలీముఖంబుల గురిసి రక్కసుల ముక్కులుఁ జెక్కులును, మూపులు వీపులును, కాళ్ళు, వ్రేళ్ళును, శిరంబులు నురంబులును ఖండించి కొండలం జెండు నాఖండలు విధంబున భండనమండనంబున, నఖండ ప్రతాపంబు సూపుచు, 126

సీ॥ వాలంబు లంఘ్రులు♦వదనము ల్నురుమాడి, ఘోటకసంఘంబుఁ ♦ గూల్చికూల్చి
చక్రంబులును ధ్వజ♦స్తంభము ల్జక్కాడి, స్యందనబృందము♦ల్జదిపి చదిపి
గండస్థలంబులు ♦ తుండము ల్ఖండించి, శుండాలతండము ♦ ల్జెండిచెండి
ఛత్రచామరములు ♦ శస్త్రముల్ బొడిచేసి, రమ్యభూషణ రాజి ♦ రాల్చి రాల్చి
ఘోరదైత్యుల శిరములు ♦ గొట్టికొట్టి, బిట్టుగ రణోర్వీగుట్టలు ♦ వెట్టివెట్టి
గట్టురాపట్టిముద్దుల♦పట్టి యాజి, విక్రమక్రీడఁ జూపట్టె ♦ విస్మయముగ. 127

మ॥ ధర పాతాళము దిక్తటంబులు, వియ♦ద్భాగంబు స్వర్లోకము
న్హరిలోకంబును బ్రహ్మలోకమును బ్ర♦హ్మాండోర్ధ్వభాగంబు వి
స్ఫురణ న్నిండి యుమాకుమారు పటు దో♦శ్శుంభచ్ఛరాసారము
ల్పరిమార్చెన్ గ్రమ మొప్ప సంగరకళా♦పాండిత్యులన్ దైత్యులన్. 128

గీ॥ తాపసామరసంఘంబుఁ ♦ దక్క గుహుఁడు, దానవులనిట్లు నెల్లెడ ♦ దర్పమణఁచ
దచ్ఛిరంబులు రాహుమ♦స్తకము పగిది, నీ చరాచరమగు జగం♦బెల్ల నిండె. 129

క॥ దితిసుతఖండిత హస్తస్థితములగు మహాయుధములు ♦ శివతనయశర
వ్రతతిం బ్రేరితములునై, హతముం గావించెఁ బోర ♦ నసురగణంబున్. 130

వ॥ ఇట్లు నానాప్రకారంబుల దానవగణంబులు హతంబగుట ప్రధనంబు గనుంగొని హరిబ్రహ్మాదిదేవతలు వీరసేనాధిపులు సంతోషభరితాంతరంగులైరి. మఱియు బూర్వంబట్ల వేఱొం డజాండంబులనుండి చనుదెంచి నిండిన సకలదనుజులం గనుంగొని మున్ను వచ్చినదానవు లని వారు భ్రమసియున్నంతలోనన దితిజుల గుహుండు విగతప్రాణులం జేసెఁ; నట్టి యమ్మహానుభావునిం బరమామోదంబున సురగణంబులు సంస్తవంబులుఁ జేసిరి. 131

క॥ దివిజారులెల్ల సంగర, భువి నీల్గిన నియ్యుజాండ♦మున నాక్షణమం
ధవకాళ మలరి నిండెను, జవమునఁ జనుదెంచి యసుర ♦ సైన్యము పెలుచన్.

వ॥ ఇట్లునిండి పాసకర్మ్యుండైన శూరపద్మునిం జేరి కోలాహలంబొనర్చుచు, 133

మ॥ ధరణీమండలి నమ్మహాసురకబం♦ధశ్రేణిపైఁ బాదము
ల్గరిమ న్మోపి తదీయశోణితమహా♦కల్లోలిను ల్దాటి స
త్వరత న్మార! భవద్విరోధి నతని♦ దర్పం బణంగింతు మం
చు రహిం బన్ని ప్రతిజ్ఞ విక్రమములన్ ♦ జూపట్టె నంతేనియున్. 134

వ॥ సకలవైరిసంహారకుం డగు హరకుమారుం గని యిబ్బాలుండు రథ, గజ తురం
గంబు లేమియును లేక యొక్కరుండ బ్రహ్మాండాంతరాగత రక్షోవీర సమూ
హంబులం బరిమార్చె నని యతని సాహసంబున కాశ్చర్యంబు నొందుచు నమ్మ
హామహుం జుట్టుకొని దనుజసైనికులు శూరాగమనంబునకు మున్న యాతని
సంహరించెద మని వివిధవిశిఖాయుధంబులు వర్షించి రంత, 135

క॥ భూతగణంబులు వీర, వ్రాతము సేనాధిపతులు ♦ వారక చింతా
దూతాశయులై రెంతయు, నాతతిఁ గరుణాసముద్రుఁ♦డగు గుహుఁ డెలమిన్.

వ॥ సారథియగు గంధహుం గనుంగొని మందస్మితవదనారవిందుం డగుచు గంభీర
వచనంబుల.నిట్లనియె. 137

క॥ అనిలా ! నీ నైపుణ్యం, బనితరసాధారణముగ నరదము నాజిన్
ఘనమతి నడుపుము ముందఱ, వెనుకను బార్శ్వమున నడుమ♦ వెస నెల్లెడలన్.

వ॥ అని పల్కిన నమ్మహారథు వచనంబులు విని యనిలుండు భూనభంబుల, నదీ
సముద్రంబుల, లోకాలోకంబుల, సకలదిశల, దన సారథ్యకౌశలంబుమెరయ,
నరదంబు సత్వరంబుగా బరపె; నాసమయంబున సకలశాత్రవ జయుం డగు
నబ్బాహులేయుండు రక్కసులమూకలపై నిశితవిశిఖశరంపరలుపుంఖానుపుం
ఖంబులుగాఁ బరపిన, నమ్మహాశరంబుల నురంబులు గాడి పోడిమిసెడి రథంబులఁ
దొఱుగు రథికులును రథికుల బాసటమై వచ్చి తద్బాణంబులు తనుత్రాణంబు
లుచ్చిపోయిన ప్రాణంబులు నిలువరింప నోపక వారణంబులపై నొఱుగు ధోర
ణులును, నా ధోరణులకుఁ దోడు సూపుడు పిడుంగులవోనిఁ బెడిదంపు నార
సంబుల తాకున నీరసంబులు దక్క యుక్కడలి కరంబులగళ్లంబులుసడలియొడలి
పాటవంబు సాలక మొల్లంబుసెడి యొల్లంబోవుచు నెత్తురు జొత్తిలఁ బుడమింబడు
రాహుత్తులును, సహాయంబుగా మొత్తంబులై చనుదెంచి పరుషతరశిలీముఖంబుల
ఘట్టనలకు నెట్టన నిలువలేక సొమ్మసిలి నేలంగూలుకాల్బలంబులును, మఱియు
నమ్మహామహుని సాయకంబుల తుండంబులు ఖండితంబులైన జరజరం దిరిగి ధరం
దొఱుగువేదండంబులును, ముందఱి పదంబులు దెగిన మెడలుఁ బెడమఱలి మొగ్గ

రిలంబడు నశ్వంబులును, ఘోరనారాచంబుల సారథులతోడ, నుగ్గునూచంబు లగుశకటంబులు నై దనుజబలంబులు వెఱచఱచి తఱచి యొందుఁబోయిన నెట సొచ్చినఁ, దద్బలంబుల పెల్లుఁ దప్పించుకొను వెఱవు సాలక యొందెందు నుండు దనుజయోధులు నా యోధనంబున హతులై రయ్యవసరంబున, విస్రవద్రుధిర జలంబులును, విదళితధవళాతపత్రఫేనంబులును, విస్రస్తశిరోజాత శైవాలంబులును, విలూనపతాకమీనంబులును, విదారితహయకబంధమకరంబులును విఖండిత శిరఃకమఠంబులును, విచ్ఛిన్నవేదండ గండశైలంబులునుం గలిగి రణాంగణంబు సముద్రంబుసొంపు సంపాదించె నయ్యెడ, 139

క॥ మృతదైత్య సైన్యభరమున, క్షితితలమెల్లను జలించె ♦ శేషునితోడన్
గుతుకమున సారమేయ, ప్రతతియు ఫేరువులుఁ గుణప♦పంక్తులు మెసవెన్. 140

గీ॥ ఉడుపభాస్కరబింబము♦ల్గడుగ్రసించు, రాహువులువోలె నెంతయు♦రహిఁజెలంగె
ఖేటయుక్తంబులైవ్యోమ♦వాటిదనుజ-కరము లెంతయు బహుభయం♦కరములగుచు.

వ॥ మఱియు దైత్యరథాకర్షణయంత్రంబులై మహాఘోరంబులగు భూతప్రేతపిశాచంబులు మాంసభక్షణాపేక్షం బ్రవర్తిల్లె. 142

గీ॥ అఖిలజగముల వ్యాపించె ♦ నస్త్రచయము, నస్త్రవేగంబుకంటెను ♦ నతిశయముగ
బటురయంబునఁ బవనుండు ♦ బరపెరథము, దర మిగుహువిక్రమంబెన్న♦ధారశైన?

వ॥ ఇట్లు తద్రథవేగంబును, శరాసనపాటవంబును, సారథ్యకౌశలంబును, గనుంగొని యిది మహాముహుం డగు గుహుని సామర్థ్యంబో, సారథి నైపుణ్యంబో లేక శస్త్రాస్త్రమహిమంబో యని బ్రహ్మవిష్ణుప్రముఖు లగు వియచ్చరులచ్చెరువందిరి. 144

క॥ ఈకరణి గుహుఁడు దైత్యా, నీకముఁ బరిమార్పఁ గుణప♦నివహము రుధిరా
స్రోతప్రవాహములు భూ, లోకంబును మఱియు నురగ♦లోకము నిండెన్. 145

వ॥ ఇ ట్లనేకకోటిసంఖ్యాకులును, మహాభయంకరాకారులును నగు దనుజవీరులు హతు లగుచుండ, నవ్వేళ మఱియు వేఱొండు బ్రహ్మాండంబులవల్లనుండి మఱలఁ బూర్వంబట్ల సర్వాయుధపాణులును, సమరాంగణభయంకరులును నగు, నసురు లరుదెంచిన వారి నాక్షణంబ గుహుండు రోషభీషణుండై పరిమార్చె.

క॥ ఈరీతి మాటిమాటికి, నారాక్షసు లరుగుదేర ♦ నాజిఁ దునిమి వే
మారు కుమారుఁ డజాండ, ద్వారంబును గప్పె విశిఖ♦తతులం గినుకన్. 147

వ॥ అంత మార్గాభావం బగుటఁజేసి నిశాటవర్గంబు నిర్గమింపక నిలిచె నజాండభిత్తిపర్యంతంబు గతప్రాణులగు నసురులకుణపంబులు పర్వతంబులట్ల తదీయరక్తంబు లర్ణవంబులుంబోలెఁ జూపట్టె. 148

—* కుమారస్వామి ఫాలనేత్రంబుచే రాక్షస శవంబుల దహింపంజేయుట *—

గీ॥ కుణపశైలంబులం గాంచి • కొమరుసామి
మందహాసంబు చెలువొంద • మహిమ మెఱయ
ద్వాదశదృశాగ్నికీలల • దాని నెల్ల
భస్మములు జేసె దుర్వార • పటిమ మీఱ. 149

వ॥ అంతఁ బూర్వప్రకారంబున నవకాశం బెల్లెడలం గల్గె; దాన హరిబ్రహ్మాదిసకల దేవతానికరంబులు సర్వసుపర్వాగ్రగణ్యుం డగు సుబ్రహ్మణ్యమహామహునకు నానందించి రుధిరార్ణవపరిప్లుతంబుగా నీ దురాత్ముల వధించి నేత్రానలంబున భస్మీభూతంబులం జేసె, నింక నమ్మహామహునకు శూరపద్మసంహారం బేమి భారంబని పరస్పరంబు నుడివికొనుచుఁ బ్రణమిల్లి స్తుతిశతంబు లొనర్చి; రంత, 150

గీ॥ శూరపద్ముండు కోపవి • స్ఫురణ మెఱయ, శివకుమారు నెదిర్చి భ • ర్జించె మిగుల
నద్దురాత్మనిచటులతరాగ్రహంబుఁ, గడలుకొనఁగా నెదిర్చె శ్రీ • కంఠసుతుఁడు.

వ॥ అంత దైత్యవల్లభుం డగు శూరుండు గుహున కిట్లనియె. 152

క॥ పరమేశ్వరుఁ డగు శంకరు, వరమహిమంబునను నా క • వధ్యత దనరున్
బరులెవ్వ రేని నాతో, దురమొనరించినను బొందు • దురు పరిభవమున్. 153

వ॥ అనిన విని కుమారుండు గంభీరవచనంబుల నిట్లనియె. 154

క॥ పాపివి నీతో నే నే, లా పలుకఁగఁ గరుణ మత్కృ • లంబన త్వత్ప్రా
ణాపహతిఁ జేయకుండుట, నూపల్మరు గర్వమహిమ • నూ పెద విటులన్. 155

వ॥ ఇప్పు డస్మద్భుజపరాక్రమంబులు సూడుమని పల్కినఁ బాపాత్ముం డగు దానవుండుఁ గోపంబు దీపింప నున్నతం బగు శరాసనంబుఁ గొని గొనయం బెక్కించి యుల్కాసంగ బిముగులువోలె వెడిదంపు టంపగములు గుహుసైన్యంబులపైఁ బఱపె. 156

క॥ సేనాపతులును వీరులు, నానాభూతములతోడ • నారాచంబుల్
దానవుపై నొక్కుమ్మగి న, మానవప్రౌఢిమను గురిసి • రున్నతపటిమన్. 157

క॥ శూరవిముక్తశరంబులు, నారించి తదీయబాణ • వర్షంబు గడున్
ఘోరతరంబుగ దాఁకెను, వీరవ్రాతంబు భూత • వితతిన్ వరుసన్. 158

వ॥ అప్పుడు కొందఱు విదారితసకలాయుధులై పలాయనంబు నొందిరి. కొందఱు మూర్ఛాగతులై పడిరి. 159

ఆ॥ వీరబాహుముఖ్య • వీరులు గొందఱు, ఘోరబాణతతులు • గురిసి రపుడు
రాక్షసాధినాథు • వక్షస్స్థలంబును, దాఁకి యవి యకుంఠి • తంబులయ్యె. 160

క॥ భూరితర బాహుబలుఁడగు, శూరుఁడు కోపమునఁ బరపె • కుంభచ్ఛరముల్
వీరులు మఱియును బరపిన, దారుణశరములను దునిమెఁ • దద్దయుఁ గడిమిన్.

వ॥ ఇట్లు తునిమి మఱియును ననేకశిలీముఖంబులఁ దద్రథంబులును ధనువులును
విదళితంబులు గావించి బాహువక్షోమూర్ధంబులఁ బరశ్శతశిలీముఖంబులఁ బఱపి
మహాభీలంబుగాఁ గోలాహలం బొనర్చుచు నలుగడలం దిరుగుచు వీరవరుల
భంజించె. 162

గీ॥ రక్తధారాప్లుతాంగులై ♦ రణములోన, విగళితాంబరు లగుచు ♦ నవ్వీరులెల్ల
వెఱచి పఱచిరి దెసలకు ♦ వీరబాహుఁ, డదియుఁ గన్గొని బహుకోప♦ముడర మదిని.

వ॥ ఎదిరించి రాక్షసుని రథంబును, శరాసనంబును, గరవాలంబును ఖండించె. 163

క॥ పరిసరగతుఁ డగు వీరుని, సురవైరి యమర్షమడర ♦ శుంభత్పటిమన్
గరతాడనమున జదిపిన, ధరణిం బడి మూర్ఛఁ బొందెఁ ♦ దద్ద సతంబున్. 164

వ॥ అంత శూరుండు దూతహననంబు శూరులకు యుక్తంబుగా దని యతని పాదం
బులు కేలం గీలించి గగనతలంబున కెగయనైచిన నతం డాకాశపథంబుననుండి
నిమేషమాత్రంబున విగతమోహుండై గుహాంతికంబు సేరె; నంత, 165

—* కుమారస్వామి శూరపద్మాసురుల యుద్ధము *—

మ॥ ఉరుశౌర్యాఢ్యుఁడు సురారివల్లభుఁ డమ♦ర్షోత్కర్షము స్ఫీతగాఁ
గరిమన్ బ్రాంచద్గిరీంద్రసన్నిభము ను♦గ్రంబైన కోదండమున్
బరఁగ న్బూని మహాభయంకరముగా ♦ భాస్వద్గుణారావముల్
విరచించె న్గగనావనీతలములు ♦ న్వేమారు గంపింపఁగన్. 166

వ॥ అంత గుహుండు మున్ను హరిబ్రహ్మాదిసంహరణసమయంబున బ్రహ్మాండ
పర్యంతప్రవృద్ధమానం బగు కైలాసంబుకంటె మహోన్నతం బగు నొక్క బాణా
సనంబుం గొని సజ్యంబు గావించి యనంతకోటివజ్రభీలరవంబులుం బోని
మహారావం బడర గుణాస్ఫాలనంబు సేసె. 167

ఆ॥ అంత శూరపద్ముఁ ♦ డంతకాంకారుఁడై, కోపవహ్నిశిఖలు ♦ ఘూర్ణిలంగఁ
బ్రళయకాలమేఘ♦పటలంబు విధమున, భయదరవ మొనర్చెఁ ♦ బటుతరముగ.

వ॥ పవనునిం బోలె నత్యంతజవంబులును, నగ్నికరణి నతిదాహకంబులును, నంతకు
కరిది మహాసంహారకంబులును, మేరుప్రముఖవిదారకంబులును, బ్రహ్మాండభేద
కంబులును, క్ష్వేడజ్వాలాభీలంబులును, సకలజగద్వ్యాపకంబులు నగు శరం
బులు కోటి దశకోటి శతకోటు లర్బుదంబులుగా వర్షించిన, దేవగణంబులు
భయభ్రాంతంబులై సత్వరంబుగాఁ జని కరుణావరిష్ఠుం డగు విష్ణువుం జేరి శూర
శరసారపరిత్రస్తుల మగు మాకు నిలువ శరణం బెద్ది యని ప్రార్థించిన హరియు
సురలకు నుత్తరం బిచ్చు నంతలోన, 169

క॥ శరజన్ముని శస్త్రావళు, లురుతరగతిఁ దచ్ఛరమ్ము ♦ లొగి ఖండించెన్
సురలవియును గనుఁగొని భాసురముగ హర్షించి రెలమి ♦ సుముఖతఁ దనరన్.

క॥ శూరుండు మఱియు నంబక,వారములు గుహునిమీఁద ♦ వర్షించెం గడున్
ధీరత నతఁ డవియన్నియు, వారక జూర్ణములు సేసె ♦ నరశౌర్యమునన్. 171

వ॥ మఱియు నేమనూరుబాణంబులు దానవుండెక్కి నిగుడించిన నతండు తద్బలంబు
లెల్లను సఫలంబులైనను విఫలంబులు గావించి, ద్విసహస్రవిశిఖంబుల నగ్గు
హునిపైఁ బఱపిన, 172

క॥ ద్విసహస్రశిలీముఖముల, నసదృశగతిఁ దచ్ఛరముల ♦ నణఁచి నిశాత
ద్విసహస్రశరంబుల మఱి, యసురపయిం బఱపె గుహుఁడు ♦ దగ్రిస్ఫూర్తిన్.

వ॥ నిశాచరేంద్రుండును తోడన ద్విసహస్రమహావిశిఖంబులఁ దదీయనారా
చంబులు ఖండించి, శేషఫణిసమేతంబుగా నశేషభూమండలంబుఁ గ్రిక్కిఱదల
సింహనాదం బొనర్చుచు, ననంతకోటిసంఖ్యాకంబు లగు శరానీకంబులు వర్షిం
చిన షణ్ముఖుం డవియన్నియు నడుమన తునిమివైచె; నిట్లియ్యిరువురు బరస్పర
విదారణంబుల దారుణంబుగాఁ బోరిరి. 174

మ॥ అపు డన్యోన్యసహస్రఘట్టనసము ♦ ద్యద్వహ్నికీలంబు ల
భ్రపదం బంటె వియన్నదీముఖసరి ♦ త్పాథోఘులున్ శోషిలన్
విపులస్త్రముల వారిబాహుబలము ♦ ల్వీక్షించి యవ్వీరల
త్రిపుర పురస్సిను వసించె నెవ్వని నహో ♦ చేపట్టు దంచు న్గనన్. 175

వ॥ అపుడు వారి గాత్రంబులు శరవిద్ధంబులై నేత్రగోచరంబులుగాకుండె; నంత
శూరపద్ముండు మహాసాహసంబున నమ్మహారథికు రథధ్వజంబులు భగ్నంబులు
గావించి సింహనాదంబు లడర శంఖంబులు పూరించుచు మఱియు, 176

క॥ అతిఘోరము లౌ శరములు, దితిసుతపుంగవుఁడు గురిసె ♦ ధీరత నగజా
సుతుఁడును దన్నారాచ, వ్రతతులఁ దునుమాడె భుజ ♦ పరాక్రమ మొప్పన్. 177

వ॥ వెండియు గుహుండు నిశితంబు లగు సహస్రవిశిఖంబులు సంధించి యద్దానవేంద్రుని
రథకేతనంబుఁ దునిమి సముద్రంబునం బడవైచె; నంత, 178

గీ॥ భూతగణములలోనుండి ♦ భూరిబలుఁడు, భానుకంపాఖ్యుఁ డరుదెంచి ♦ భవ్యమహిమ
వేయిముఖముల శంఖము ♦ ల్వేయునొత్తె, భూరిఘోషంబునిండార ♦ భూనభముల.

వ॥ అమ్మహారావంబు బ్రహ్మాండభిత్తిఁ బ్రతిధ్వను లీనుచు, సర్వనిర్ఘోషంబుల
నాక్రమించుచు ననేకయుగపర్యంతం బెడతెగక మ్రోసె; నప్పుడు హరియు
సంతోషంబునం బొదలుచుఁ బాంచజన్యంబు పూరించె. 180

క॥ అమరగణప్రీతుఁడై, యమరంగ దహనుండు కుక్కు ♦ టాకృతి యగుచున్
గొమరొప్పఁ గొమరుసామికి, సుమహితరథకేతనమునఁ జూపట్టెఁ గడున్. 181

వ॥ ఇట్లనలుండు తామ్రచూడంబై ప్రియఘనాఘనంబుపోలె మహాధ్వనిం జేసె;
నప్పుడు హరిబ్రహ్మాది సకలదివిజగణంబులు సంతుష్టమనస్కు లగుచుఁ గోలా
హలం బొనర్చి; రానమయంబున, 182

సీ॥ అమ్మహాధ్వనియాలించి ♦ యతిదురాత్ముఁ, డసురనాథుండు మత్కృషి ♦ యందునుండి
నిర్జరౌఘంబు దనమ్రోల ♦ నిలిచియుండ, చటులకోలాహలంబులు ♦ సలుపనగునె?

వ॥ ఇప్పుడీ వేల్పుమూకల నేకణంచి పాలునాలంబున దూలించెదఁగాక యని క్రలివఁ బన్నిరథస్థుండై నభస్స్థలగతుం డగుచు దేవతల నుద్దేశించి కోపంబున శరవర్షంబు పుంఖీభూతంబుగా వర్షించె; నట్టియెడ, 184

క॥ విశిఖంబులవియుఁ దోడన, విశకలితంబులుగఁ జేసి ♦ వినువీథికి నా
శశిధరసూనుం డరదము, గుశలతతోఁ బఱపె దైత్య ♦ కుంజరుమీఁదన్. 185

వ॥ ఇట్లు నభంబునకుం జని మహామహుండైన గుహుండు దేవతల కభయంబొసంగి కొండొకదూరంబున వారి నునిచిన వారుం గుమారాలయంబునఁ దదనుజ్ఞ నట్ల యుండిరి. 186

క॥ మోహిలను శూరుఁడు గని గుహుఁ, డాలింపగణంబు వారె ♦ నాశరములకున్
బాలిశుఁడు నిలిచె నెదుటను, హా లెస్సయ్యె న్మదీయ ♦ మగు బల మిచటన్. 187

—* శూరుఁడు కుమారస్వామితో సంయుద్ధము సలిపెంచుట *—

వ॥ అని చింతించి నిగ్రహాతిదారుణంబు లగు నారాచంబులు నిగుడించినఁ గుమారుండు బ్రత్యస్త్రంబుల నవియుం దుమురుసేసె; ని ట్లిద్దరు వీరులిరువురు నరదంబుల పవనజవంబునకుఁ గులాచలచక్రంబుకరణి రాశిచక్రంబుఁబోలిక పరిభ్రమణంబు జేయుచు నిమేషమాత్రంబునఁ బాతాళంబును, భూనభంబులును, శైలసాగరంబులును, స్వర్గంబును, బ్రహ్మలోకంబును, చక్రవాళంబును, తపోలోకంబును, బ్రహ్మాండకటాహాంతంబును, సకలదిశలును దాసి చలంబు బలంబు వాసిం జేసి యలపుసొలపు లెఱుంగక పోరు ఘోరంబుగా సలిపి; రయ్యెడ, 188

క॥ జలధులుఁ గలఁగె న్మేదిని, చలియించెన్ దుముపు లయ్యె ♦ శైలములెల్లన్
జలజభవాండకటాహము, దళితం బయ్యెన్ ధరిత్రి ♦ దారలు దుల్లెన్. 189

ఆ॥ శూరపద్ముఁ డపుడు ♦ శూరత మెఱయంగ, ఘోరశరచయంబుఁ ♦ గురిసెఁ గడిమి.
ప్రళయకాలదహన ♦ బహుకీలలవిధంబు, నడిదమగను బెగడె ♦ నిఖిలదిశలు.

వ॥ మఱియుం బలుమారు నప్పాపాత్ముండు పరశుకులిశముద్గరముసలశక్తితోమరపరిఘలాంగలభిండివాలశూలాద్యాయుధంబులఁ బ్రయోగించె; వాని నెల్ల గార్తికేయుండు వాయుదేవతాకంబు లగు నస్త్రంబుల దుమురుమాడి వాడిగల పదునాలుఁగు బాణంబుల రథాశ్వంబులఁ బరిమార్చె; నప్పుడు, 191

క॥ దళితరథాశ్వుండై ఘన, బలుఁ డా దానవుఁ డనేక ♦ బాణవ్రాతం
బుల నిగుడించె గుహునిపై, విలసత్క్రోధానలమున ♦ విపులస్మితుఁడై. 192

మ॥ హరసూనుండు తదస్త్రసంఘములఁ బో ♦ ద్యత్త్వరన్ ఖండించి ని
ష్ఠురబాణంబులు దైత్యుపైఁ బఱపినన్ ♦ శూరుండు దత్సాయకో

త్కారము లోఁడనఁ దుగ్రించె సంతస ముదగ్రస్ఫూర్తి షడ్వక్త్రుఁ డా
శరుబాహుద్వయి భాసురాంబకసహస్రం జేసి నుగ్రంబునన్. 193

వ॥ ఇట్లేసిన మహోపలకర్కశంబు లగు నతని బాహులం బడి యయ్యస్త్రంబులు
పర్వతంబులకయిం గురియు వర్షధారలువోలె నిరర్థకంబు లయ్యె; నయ్యెడ,

క॥ శూరుం డనుపమదోర్దా,ర్ఢ్యాకారుండై రెండువేల • కాండంబులు దో
స్సారప్రౌఢిమఁ దనరఁ గు,మారుభుజము లేసి యార్చె • మహి కంపింపన్.195

వ॥ అమ్మహాసాయకంబులు దేవనాయకుపైఁ బడి భస్మీభూతంబు లయ్యె; నట్లగుటం
గనుంగొని దానవేంద్రుండు రౌద్రోద్రేకంబునఁ గనలుచు నతని కిరుగడల
నురవడించు భూతసేనాధిపవీరగణంబులపై ననంతంబులయిన నిశాతశిలీముఖం
బులు త్వరితగతిం బఱపె. 196

క॥ అమితపరాక్రమధుర్యుం, డమరచమూవల్లభుఁడు ద • దంబకచయముల్
దుమురుగఁ జేసి సహస్రా,స్త్రముల నతనివిల్లుఁ దునిమె • దారుణభంగిన్.197

క॥ దనుజవరేణ్యుం డప్పుడు, ధనువొండు రయంబ పూని • తా రథముపయిం
జని యాకసమున నెలకొని, సునిశితబాణముల నేసె • సుబ్రహ్మణ్యున్. 198

వ॥ అప్పుడు గుహుం డంబరంబునకుఁ దోఁకనచని యతనితోఁ దలపడియె; నంత శూ
రుండుఁ గయ్యంబు సేయువాఁడవోలె నందుండి మగుడ మాయావియై దేవసేనా
విభు వంచించి నిమిషమాత్రంబున మహీతలంబున కరుదెంచె. 199

క॥ శరజన్ముండును తోడన, ధరణీతలమునకు వచ్చి • దానవుతో భా
సురశౌర్యోన్నతిఁ బోరెను, దురితాత్ముం డసురుఁ డంత • దుర్దాంతగతిన్. 200

వ॥ పాతాళంబు, బాహ్యోదధియుఁ, జక్రవాళంబును, మేరునగంబును, దిక్పాలనగరం
బును, బ్రహ్మవిష్ణులోకంబులును మాయావియై సొరిదిఁ గ్రుమ్మరిన, 201

క॥ అందందు రయమునం జని, యిందుకళాధరతనూజుఁ • డెలమిని జయ మిం
పొందఁగ నిశిచరుతోడ న,మందపరాక్రమము సెలఁగ • మార్కొనిపోరన్.

ఆ॥ అండభిత్తిహత్తి • యసురుండు మఱియును, విశిఖవృష్టి గురిసె • విక్రమించి
యచటి కాక్షణంబ • యరుదెంచి శివసూనుఁ, డతని రథముగూల్చె • నంబకముల.

వ॥ అంత వేఱొండు రథం బెక్కి శూరపద్ముం డనంతశిలీముఖంబుల బ్రహ్మాండబిల
విధాయకంబులైన శరజన్ముని శరవిసరంబులఁ దునుమాడి, పూర్వంబట్ల మార్గం
బొనంగ నజాండాంతరంబులనుండి దనుజవ్రజంబులు మొత్తంబుగా గంతు
లేయుచు నరుదేరఁ జూచి బ్రహ్మాదిదేవత లాత్మగతంబున, 204

క॥ హాలాహలపుంజంబో, కోలాహల మడరవచ్చు • కులిశవ్రజమో
కాలాగ్నిధూమతతియో, యాలోకింపఁగ నిదేమి • యద్భుతమొక్కో? 205

వ॥ వెండియు బ్రహ్మాండకటాహబహిర్జలప్రవాహంబులో యని మనంబున విత

రిక్కించి భయభ్రాంతులై హరిబ్రహ్మాదినిఖిలసురలు దిగంతంబులకుం బరచు నంతలోన నద్దైత్యభటులు పరాక్రమోద్భటు లగుచు నత్తారకారిం జుట్టుకొని కట్టలుకఁ బెట్టిదంబు లగు శరంబులు గురిసిన, 206

క॥ మందస్మిత మొనయఁగ సుర,బృందాధీశుండు గుహుఁడు ♦ భీషణకటిమన్
బృందారకపరిపంథుల,నందఱఁ గోపాగ్నిశిఖల ♦ కాహుతి నొసఁగెన్. 207

వ॥ ఇట్లు షణ్ముఖు నరుగుదెంచు నిశాచరబలంబులఁ గోపవీతిహోగ్నిశిఖల దహించియుఁ, జలం బుడుఁగక మఱియు గుహుండు చక్రదండముసలపరశుకరవాలంబులఁ గొని సకలాజాండంబులం గల మహాబలు లగు దైత్యుల మదాజ్ఞ వధింపు మని యప్పంచాయుధంబులఁ బఱపిన నవియు ననంతకోటిమార్తాండవిరాజమానంబులు మహాగ్రావఘోరంబులు నగుచు నజాండంబులు సొచ్చి యచ్చోటనుండు రాక్షసతతుల హతంబుఁ గావించె; నట్లగుటం గని శూరుండు మనంబునం గనలుచు సర్వసంహారకంబును, సకలచక్రాధిదైవతంబు నగు చక్రంబు నిర్వక్రపరాక్రమధౌరేయుం డగు నబ్బాహులేయుపైఁ బఱపిన, 208

క॥ శరసంభవుఁ డాచక్రముఁ, బరగం గై సాచి కొనియెఁ ♦ బ్రత్యస్త్రాగో
చర మగుటం గని దనుజే,శ్వరుఁడుం బరితాప మొంది ♦ వారని కినుకన్. 209

వ॥ మాయావి యగుచు ననేకరూపంబులు ధరించి యస్సురాత్ముండు వహ్నిసంభవుతోఁ బవరంబుసేయ సమకట్టిన, 210

—* కుమారస్వామి శూరుని మాయను హరించుట *—

క॥ నానారూపయుతుం డగు, వానిం గని నగుచు దివిజ♦వర్యుఁడు వేగన్
జ్ఞానాస్త్రంబు నిగుడ్చినఁ, దానన్ గతమాయుఁ డగుచు ♦ దానవుఁ డలుకన్.

వ॥ ఒక్కండ నిలిచె; నంత హరిబ్రహ్మాదిసకలనిలింపులు హర్షోత్కర్షంబునఁ బుష్పవర్షంబులుఁ గురియుచు గలకలధ్వనులఁ జెలంగి; రయ్యెడ, 212

క॥ శూరుం డజాండ మవ్వలఁ, జేరి రణోద్యోగి యగుచుఁ ♦ జేరెను గుహునిన్
ధీరుఁడు సేనానియు దో,స్సారత రాక్షసు నెదిర్చి ♦ శౌర్యం బెసఁగన్. 213

వ॥ ఇట్లు గుహుండు నజాండాంతరంబునకుం జని దానవేంద్రునితోఁ బోరు ఘోరంబుగా సలిపె; మఱియు నందుండి వేఱొండు బ్రహ్మాండంబునందు నమ్మహాభుజులిరువురు ననన్యాదృశం బగు జన్యం బన్యోన్యం బొనరించిరి. 214

క॥ ఈరీతి నబ్జజాండము, లారూఢిగఁ జొచ్చి కడిమి ♦ నయ్యిరువు రొగిన్
బోరఁగ నది గని భయమున, వారిజగర్భాదివిబుధ♦వర్గం బెల్లన్. 215

వ॥ హరిం గని యిట్లనిరి. 216

క॥ గరుడధ్వజ! శూరుం డిత, డరయఁగ మాయావి దుష్టుఁ ♦ డతివంచకుఁడై
సురవిభు సుబ్రహ్మణ్యుం, దురమునకుం బిలిచెఁ జెలుచ ♦ దోర్గర్వమునన్. 217

వ॥ తద్వచనంబులు విని దేవదేవుం డైన గుహుండు నజాండాంతరంబునకుం జనియె; నందుఁ బాపకర్ముండు నతివంచకుండు నగు నద్దైత్యుని గన్గొనియెనో లేదో యని దురం బొనర్చునెడ జయం బెద్దెసం గల్గునో యెఱుంగము; మనంబున సందియంబు మహాభయంబు నయ్యెడు; నని పల్కిన, 218

క॥ వారివచనములు విని మధువైరియుఁ దలపోసి గుహుని వైభవమహిమన్
భూరి కుతూహలయుతుఁడై, సారసుధాఫణితిఁ బల్కె సవభుక్తతితోన్. 219

క॥ సురలార! వినుఁడు సాక్షాత్పరశివుఁ డాషణ్ముఖుండు తథ్యం బరయన్
శరవిద్యాకౌశలమునఁ, బరగు మహాబలుఁ డతండు ప్రౌఢిఁ దలిర్పన్. 220

ఆ॥ దేవవిభుని మహిమఁ దెలిసియుండిన మీకు, సందియం బిదేల డెందమందు?
నిఖిలపద్మజాండనివహముల్ గ్రుమ్మరి, వచ్చు సత్వరముగ వగవ నేల? 221

వ॥ అని యిట్లూరడిలం బల్కిన హరివచనంబులు విని సురలు ముదంబునం బొదలి; రంత శరజన్ముండు సకలాజాండంబుల మహాఘోరంబుగా సంగరం బొనర్చి మగిడి నిజపురంబు సమీపంబునకుం జేరి కార్తికేయుఁ గయ్యంబునకుఁ బిలిచిన,

క॥ వీరమహేంద్రపురంబును, జేరి గుహుం డంత దనుజసింహునితోడన్
బోరికిఁ దలఁపడె నప్పుడు, దారభుజావిస్ఫురత్ప్రతాపప్రౌఢిన్. 223

వ॥ ఇట్లు తలపడినం గనుంగొని దానవసైనికులు రోషావేశంబున బాణవర్షంబులు గురియుచు గుహునిం జుట్టుకొనిన, 224

క॥ మందస్మితముఖుఁడై గుహుఁ, డందఱఁ దెగటార్చె నాజి నాక్షణమందున్
నందకధరముఖ్యామర,బృందం బవ్వేళఁ గురిసె విరుల ముదమునన్. 225

వ॥ అంత శూరుండు హతులైన నిజసైనికులను సైన్యంబులతోడ సమీపగతుం డగు షణ్ముఖుం గని శోకాకులుం డగుచు నేమిసేయం గలవాఁడ నని కొంత తడవుఁ జింతించి, 226

క॥ తన జనయిత్రి న్మాయను, ననవధికతపోగరిష్ఠ నాక్షణమందున్
మనమునఁ దలంప నదియున్, దనయునికడ కరుగుదెంచెఁ దద్దయుఁ బ్రీతిన్. 227

వ॥ ఇట్లరుదెంచిన తల్లిం గని కూర్మికొమరుం డగు శూరుండు పదంబుల కెఱఁగి హతులగు నిద్దనుజుల మఱల బ్రదికించు మని ప్రార్థించిన నమ్మాయ తనూజాతున కిట్లనియె. 228

గీ॥ కార్తికేయుండు దలఁప సాక్షాన్మహేశుఁ, డతని నిందింపవచ్చునే యదియటుండ
నస్మదుక్తులు విన కింత యతనితోడఁ, గయ్యమునకుఁ దొడంగితి గర్వనిష్ఠ. 229

వ॥ అది గావున న న్నితండు శక్త్యాయుధంబున సంహరింపంగలఁ; డది యట్లుండ నిమ్ము; హతులైన దైత్యుల బ్రదికింపవలయునేని సముద్రంబులో సుధామయం బగు మందరాచలంబు గలదు; దానిం గొని తెచ్చినఁ దద్వాయుసంస్పర్శనం

బున నిమేషమాత్రంబున మృతులెల్ల సజీవితు లగుదు; రని చెప్పి యమ్మాయ చనియె. 230

క॥ శూరుఁడు తద్వచనము విని, భూరి కుతూహలము దనరఁ ♦ బ్రోన్నత మగు కం ఠీరవవాహన మెక్కి-యు, దారత సురలోకరథముఁ ♦ దాఁ గని పల్కెన్. 231

—* శూరపద్ముఁడు పచ్చిమరాయుడులంపుట ప్రదించుకొనుట *—

వ॥ నీవు సత్వరంబుగా సాగరంబునకుం జని సుధామందరనగంబుం గొని తెమ్మనవుం డదియు నట్ల చని యప్పర్వతంబు శీఘ్రంబుఁ దెచ్చిన నయ్యవసరంబున శూరపద్ము పుత్త్రు లగు భానుకోపప్రముఖులును దత్సోదరులు సింహవక్త్రాదులును మఱి యుం దక్కిన రక్కసులును దత్పవనంబు సోకినమాత్రంబున నిద్రమేల్కొను నట్లు లేచి, యిదేమి యుద్ధస్థలంబునలె నున్న దని పల్కుచు, ఘోరంబుగాఁ గోలాహలంబు లొనర్చుచు, 232

క॥ పరిసరపతితాయుధములఁ, గరముల స ధించి వేగఁ ♦ గయ్యంబునకుం దొడఁగొను నాత్మీయులఁ గని, పరమానందమున శూర♦పద్మం డుండెన్. 233

వ॥ అంత నింద్రలోకరథంబుఁ గనుంగొని బహూకరించి నిఖలదివిజుల నిందించిన నదియు దూరంబునం గని మహాభయాన్వితులై యింక వీరి బాధ తప్ప దని యిదియె మనకుఁ బదప్రాప్తి యని పల్కి- తమతమ యాయుధంబులు విడిచి నిజపదంబులపై నిరాశులై కొందఱు చక్రవాకరూపంబులుఁ, గొందఱు మయూరాకృతులుఁ, గొందఱు హంసపారావతశుకపికాద్యాకృతులు ధరించి దిగంతంబులకుం బఱచి; రాసమయంబున వీరులు భూతసేనలు సేనాధిపతులు నడలుచు; నత్యంతచింతాసాగరంబున బిట్టు మునింగిరి. 234

చ॥ అది యఖిలంబు జూచి దర♦హాసవిభాసురవక్త్రపద్ముఁడై
సదయుఁడు గార్తికేయుఁ డురు♦శౌర్యధురీణుఁడు నిల్చె నచ్చటం
బదపడి శూరు నాజ్ఞ బహు♦పాపులు సింహముఖాది శూరులుం
గదిసిరి మన్మథుం గలభ♦కొండము చిచ్చునుబోలె నుద్ధతిన్. 235

వ॥ ఇట్లు కవిసి యసురాత్ములు నిశాతవిశిఖంబులు గుహుపైఁ గురిసిరి. 236

గీ॥ వారియాటోపములుగాంచి♦వీరులెల్ల, భయమునొందిరిగుహుఁడంతఁ♦బాశుపతము విమతగర్వాపహరమును ♦ వేగఁదొడిగి, పఱపెరణభూమి దానవ♦ప్రతతిమీఁద.

వ॥ అదియు నుదీర్ణసర్పంబు నుత్పాదితకులిశంబు నుద్భూతవిషంబు నుదయదనంత రుద్రవినిద్రితంబు నుజ్జృంభితదివ్యాస్త్రంబు నుచ్చావచజలధికల్లోలజాలంబు నుద్ధూతప్రళయకాలానలకీలంబు నగుచు నరుదెంచి తదస్త్రంబుల నిమిషమా త్రంబునం దునుమాడి యప్పర్వతంబును జూర్ణంబుచేసి దానవులనెల్ల నొక్క-పెట్ట నిర్మూలనంబు గావించి మఱలి నిలింపసేనాధిపతిపాణితలంబునొందె; నా సమయంబున, 238

క॥ శూరుం డొక్కెడ నిలిచె మ, హారణమండలమునందు ♦ నది గని దివిజుల్
శౌరికమలాసనులతో, భూరితమం బగు ముదంబుఁ ♦ బొందిరి మదిలోన్. 239

వ॥ అంత శూరుం డుత్కటకోపాటోపంబునఁ గనలుచు వికటభ్రూకుటికుటిలేక్షణుండై యింద్రలోకరథంబుం గని వీరులను సకలభూతంబులను సేనాధిపతులం గని చని యండగోళంబున నిలిపి కాచికొని యుండు మని యానతిచ్చిన, నదియు నతిజవంబున వారినందఱ మోహాక్రాంతులం జేసికొని పోయి యచ్చట నుంచి కాచుకొని యుండె; నంత, 240

ఆ॥ శూరపద్ముఁ డపుడు సు♦ప్రీతుఁ డయ్యెను, వేల్పులెల్ల దుఃఖ♦వివశులైరి
సదయహృదయుఁ డద్రి♦జాతనూభవుఁ డాత్మ, సకలమదియు నెఱిఁగి♦సత్వరముగ.

వ॥ అనేకంబు లగు మహాస్త్రంబులఁ బ్రయోగించిన నవి యతిరయంబునఁ జని తద్రథస్థు లగు వారి మేల్కొల్పి యరదంబుతోడ నగ్గుహాంతికంబునకుం గొనితెచ్చె నిమేషమాత్రంబున, 242

ఆ॥ అంత రథము డిగ్గి ♦ యవ్వీరపుంగవుల్, సైన్యవరులు భూత♦సంతతియును
కార్తికేయుచరణ♦కంజంబులకు మ్రొక్కి, ప్రణుతిఁ జేసి రెలమి♦భక్తిఁ దనర.

వ॥ అయ్యవసరంబునఁ బరమాత్ముం డగు నప్పార్వతేయుం డారథంబుం గని నీవు దురాత్మకుం డగు దానవుని చెంత కరుగవలదు; ఇందె వసింపు మని పల్కిన యింద్రలోకరథంబు సంస్తంభించె; నంత, 244

క॥ శూరుం డది కని కనలుచు, నారాచంబులను గురిసె ♦ నగజాసుతుపై
ధీరత గుహుఁ డవ్వాని వి, దారించె శరాళిఁ గురియుఁ ♦ దద్దయుఁ గురిసెన్. 245

క॥ దానవుఁడు గుహుని శస్త్రవి, తానము దళితముగఁ జేసి ♦ తత్సారథి నెం
తేని శితాశుగవితతుల, నో నాటఁగ నేసెఁ గడు న♦నూనప్రౌఢిన్. 246

వ॥ తదీయాస్త్రఘాతంబులఁ బవనుండు రక్తసిక్తాంగుం డగుచు రథచోదనంబునందు నశక్తుండై ముల్లంబుఁ దక్కి నొల్లంబోయె; నయ్యెడ, 247

క॥ కని యదియుఁ గార్తికేయుఁడు, దనుజుని గార్ముకముఁ దునిమె ♦ దారుణశరశ
స్త్రనికాయంబుల నంతట, ననుపమశౌర్యుండు శూరుఁ ♦ డతిరోషమునన్. 248

ఆ॥ సింహవాహనంబు ♦ శీఘ్రంబ డిగి శూల, మఖిలరిపువిఘాల ♦ మలరఁ బూని
ఘోరతరముగాఁగ♦గోలాహలముఁ జేసి, కొనుచు నరుగుదెంచె ♦ గుహునిమీఁద.

వ॥ అప్పుడు తదీయం బగు సింహవాహనంబు గర్జింపుచు షణ్ముఖరథాశ్వంబుల ఘాతంబు గావించె? దానవుండును శూలంబుఁ గుమారుపైఁ బ్రయోగింప నదియు ఘోరానలజ్వాలమాలికలు నతికరాళహాలాహలజాలంబులు నతిభయదభూతజాలంబులు ననేకాయుధవ్రాతంబులును సృజింపుచు మహావేగంబునఁ జనుదెంచు సమయంబున, 250

ఆ॥ గుహుండు దానిమీఁద ♦ ఘోరసాయకకోటిఁ, గురిసెనదియు వాని ♦ సరకుఁగొనక
వచ్చుచుండ మఱియు♦ వారక కులిశంబుఁ, బఱపె శివసుతుండు ♦ బాహుపటిమ.

వ॥ అక్కులిశంబు తదీయశూలంబును గరాళంబగు నిజముఖంబునం గీలించి గుహుపాదతలంబుఁ జేరె; నప్పుడు సుపర్వులు సంతుష్టాంతరంగు లగుచు, 252

క॥ శరజన్మ! కృపాభోగ!, దురితాత్ముని దైత్యు నతని ♦ దునుమాడి రణో
ర్వర! మము రక్షింపవె సత్వరముగ నని పొగిడి రీశ♦తనయున్ భక్తిన్. 253

వ॥ అయ్యవసరంబునఁ గుమారుండు దివ్యసహస్రంబు లగు ఘోరనారాచంబులు దానవుని వాహనంబులపైఁ బ్రయోగించిన నవియుం గశపాత్రంబులై నేలంగూలె; నసురుండును సాహ్యతవాహనుం డయ్యును బాలిశుండై నిర్ఘర్షంబునఁ జలంబు నూల్కొల్పుచు భూతలంబున నిలిచి యత్యద్భుతంబును, ఘోరతరంబును, నత్యున్నతంబును నగు రథాంగనామకవిహంగరూపంబుఁ గైకొని సత్వరంబున నెగసి,

క॥ ఆతతపక్షతరపక్షో, ఘాతంబుల సకలభూత♦గణములఁ బిరి
వ్రాతముల నెల్ల మోహా,న్వీతులఁ గావించెఁ జలము♦వివృద్ధిమెసఁగన్. 255

వ॥ మఱియు దండప్రహారంబులఁ గొందఱఁ జంచూఘాతంబులఁ గొందఱ విగతజీవులం గావించుచు నభస్తలంబున భ్రమించుచు నబ్బాహులేయుసారథిరథరథ్యంబులం బాదము ఘాతంబులఁ గొట్టి చిదిమిఁ బరిమార్చి సాయుధంబుల భంజించి విహరింపుచుండె. 256

క॥ ఇది దైత్యుని చేష్టిత మని, మది నెఱిఁగి గుహుండు సేనా♦మార్గణతోఁగాల్
గదియించిన తూఁకుఁ దద్రుపదరవాత్రములు నణఁచెఁ ♦ బరాహతున్. 257

—* కుమారుఁడు మయూరవాహనుండై యసురునితో యుద్ధము సేయుట *—

వ॥ వెండియుఁ దుండంబున ఖడించియు పాదంబుల విదారించియు మహాజవంబున సరిత్సాగరశైలంబులను జక్రవాళాచలంబులను భూనభంబులను బాతాళంబును దాయుచుఁ జెలంగుచు మెలంగుచు నిఖిలభూతగణంబుల పీరులఁ గబళించి మగుడఁ బక్షవిక్షేపణంబుల దిగంతంబులు వణంక నిలింపసేనానిరథపరిభాగంబున మహారవంబున నెంతయు బరిభ్రమింపుచు, 258

క॥ విహగేంద్రుబుధు నిల్చి, గుహుఁ డద్భుత మంది యుఁక శ♦క్తుపిటో రణమున్
విహితముఁగా దసి యమ్మోద, మహిఁజై దేసు డిగి నిలిచె ♦ ధ్రానుగ నెకట్లన్.

వ॥ ఇంద్రు నవలోకించిన నతండు నయ్యార్యశ్వరేశ్వరునన్నుజ్ఞ వడసి యత్యద్భుతరూపంబుగా మయూరరూపంబు ధరించి నిజస్వామికిఁ బ్రణమిల్లి వినయంబున నిట్లనియె. 260

క॥ వేగమ దేవా! మదుపరి, భాగంబున నిల్చి దైత్య♦పరివృఢుతోడన్
బ్రాగల్భ్య మడరఁ బోరుము, నా గుహుఁ డంగీకరించె ♦ నగుమ న్నెదుటన్. 261

వ॥ అమ్మయూరం బధిరోహించి కోపంబునం గడునవక్రపరాక్రమోద్రేకంబగు చక్రవాళంబుపైఁ బఱపిన, 262

మ॥ పటుకోపోద్ధతిఁ జక్రవాళము మహా♦పర్వతసారోద్ధృవర్తిత
క్తటము ల్గదమునొంద పిష్టరసము♦ద్యచ్ఛంచుఘాతంబులన్
జటులపౌ్రఢిమఁ బాదఘట్టనల భా♦స్వల్లీలఁ జక్కాడ న
ద్భుటత న్మాని మయూరము న్వెఱచి సం♦తాపంబుఁ బొందె న్మదిన్. 263

వ॥ అదియుం గని గాంగేయుండు క్రోధాంతరంగుండై యారథాంగంబు శిరోవక్షోం
ఘ్రిప్రదేశంబుల బహునిశితశిలీముఖంబులఁ బఱపినఁ దద్బాణఘాతంబులం బడలి
యొడల రుధిరపూరంబుఁ దొరఁగఁ బక్షంబుల విదర్చుచు నెగసి సకలలోకం
బులు భయంపడ సంచరించె. 264

ఉ॥ తారకవైరి యత్తరి ను♦దగ్రత నెచ్చట నున్న నచ్చటన్
సారెకుఁ బక్షిపై నిశిత♦సాయకము ల్గురిసెన్ యుగాంతవి
స్ఫారఘనాఘనంబుక్రియఁ ♦ జయ్యన నంత ఖగంబు షణ్ముఖుం
జేరి ధనుర్విభంజనము ♦ సేయఁ గడంగి మహాజవంబునన్. 265

వ॥ ఇట్లు సవిధగతంబైన దానిం గని మహామహుండైన గుహుండు మండలాగ్రంబున
రెండుఖండంబులు గావించి మహీతలంబునం గెడపిన, 266

ఆ॥ మగుడి యద్దురాత్ముఁ ♦ డాగి లేచి బ్రహ్మాండభిత్తి నంటఁ బెరిగి ♦ భీమణముగ
నరుణచంద్రపథము ♦ లనిలపథంబును, నద్దగించె రోష ♦ మతిశయిల్ల. 267

వ॥ అప్పు డబ్బయంకరాకారంబు గనుంగొని శరజన్ముండు భర్త్సించుచు నతనిపై నిశిత
విశిఖంబు లేసు బఱపిన నదియు మహాసముద్రరూపంబు లగుచు భూమండ
లంబు నిండి తద్భీషణాకారంబు నణంచె. 268

ఆ॥ అంత నసురుఁ డలిగి ♦ యంబుధిరూపమై, ఘనతరంగములను ♦ గదిసె గుహుని
దానిమీఁద నతఁడు ♦ దావానలాంబక,శతముఁ బఱపఁ బీల్చె ♦ జలధిఁ బెలుచ.

వ॥ అప్పు డన్నిశాచరుండు వహ్నిరూపంబై వహ్నిసంభవు నెదిర్చిన నమ్మహాను
భావుండు సహస్రవిశిఖంబులుం బ్రయోగించె; నవియుఁ బ్రచండవాయు
రూపంబై తద్వహ్నిం జల్లార్చె; నంత, 270

క॥ తారకదైత్యుఁడు ఘోరస,మీరాకృతిఁ బూని రా ♦ మీఁదికి గుహుఁడున్
నారాచంబుల లక్షను, దారిపౌ్రఢిమను బఱచెఁ ♦ దత్క్షణ మవియున్. 271

వ॥ మహాఘోరసర్పరూపంబులై వానిం గ్రసించె; నిట్లు తద్బాణంబులన్నియు
దానవుతత్తద్రూపంబులన్నియు హరించి మఱలం గార్తికేయునిం జెందె; నివ్వి
ధంబున నద్దేవదానవులకు నాల్గుదినంబులు పోరు ఘోరంబుగాఁ జెల్లె; నంత
శూరుండు మాయారూపంబున, 272

సీ॥ మూర్తిత్రయాకృతి • వర్తించు నొక్కెడ, నొక్కెడ దనుజుండై • యుక్కుమీఱు
నింద్రాది రూపంబు • లింపొందు నొకచోట, నొకచోట భూతమై • యుండుమిగుల
పైశాచరూపమై • భాసిల్లు నొకచాయ, నొకచాయ ఘోరపా • వకుఁడు నగుచు
నంతకాకారమై • యలరారు నొకక్రేవ, నొకక్రేవఁ బవనమై • యుద్భవిల్లు
నుదధిరూపంబు గనుపట్టు • నొక్కపట్టు, మేఘరూపంబునగుచును • మెఱయుఁజాల
నొక్కకడ భూధరంబుగ • నొప్పుమీఱు, శూరుఁడావహమున మహా • శూరుఁడగుచు.

వ॥ వెండి దిగంతదంతావళరూపంబులును శరభసింహశార్దూలమృగవిహంగరూపంబులును సింహాస్యతారకభానుకోపాగ్నిముఖ్యాదిరూపంబులును మంత్రిసేనాపతిరూపంబులును ధరించియు నొక్కొక్కచోట నిజరూపంబులు దాల్చియు నొకప్రదేశంబున నుండి వేఱొక్కదిక్కునం గనుపడుచు నద్ధానప్రాయము మహారావంబున లోకంబుల శోకంబు నొందఁజేయుచున్న యెడ సకలబృందారకులు గాంచి శీకులైరి. 274

క॥ సకలం బదియుఁ గనుంగొని, సకలేశుం డైన గుహుఁడు • సంస్మితుఁడై సా
యకములు సహస్రకోటులు, బ్రకటితముగ దైత్యుమీఁద • బఱపె న్వడిమిగ.

వ॥ తచ్ఛరంబులన్నియు నసురాత్ము నొక్కొకరూపంబునకు సప్తగుణితంబులై వేర్వేరం బొరిఁగొని మగుడి గుహునిఁజేరె; నంత శూరుం డొక్కరుం డవశిష్టుండై యాడపుచోట నిలిచె. 276

—* కుమారస్వామి విశ్వరూప సందర్శనము *—

క॥ పరమదయాంబుధి గుహుఁడా, దురితాత్ముని దైత్యుఁ జూచి • దోషాచర! భా
సురముగ నీరూపంబుల్, బరికించితిఁ జూపు మింక • నారూపంబున్. 277

వ॥ అని పలికి విబుధాగ్రగణ్యుండగు సుబ్రహ్మణ్యుండవాఙ్మనసగోచరంబైన విశ్వరూపంబు చూపె. 278

సీ॥ అంఘ్రితలంబున • నవనీధరంబులు, పాఘ్రాధులేఖను • ప్రపదములును
చరణాంగుళుల నుమ • లవ్యయానాదైత్యార్కచంద్రులు ననంతర్బహి • ర్గుల్ఫములను
జంఘల మౌనులు • జానుల సురముని, యింద్రజయంతులు • నెలమిఁదొడలఁ
గటిబంధములయందుఁ • గాలంబు యముఁడును, కటిసీమ వసువులు • గరిమఁ దనరఁ
బార్శ్వములను సురలు • ఘనులుగుహ్యంబునఁ, శేషునననుసుధయుఁ • జెలువెసంగ
జగదుదయము నాభి • శాస్త్రంబులురమునం, బ్రహ్మమాధవులును • బాహువులను.

వ॥ మఱియు యజ్ఞోపవీతంబున జ్ఞానంబు, కరంబున భోగంబు, రోమకూపంబున నజాండంబులు, నంగుళుల నప్సరలు, కంఠదేశంబున శబ్దంబులు, వక్త్రంబున దేవతలు, దంతంబుల నక్షత్రంబులు, జిహ్వయందు శివాగమంబులు, నోష్ఠదేశంబున సప్తకోటిమహామంత్రంబులు, నాశికను వాయువు, నేత్రంబుల నిందు

భాస్కరులు, శ్రోత్రంబుల దిశలు, లలాటంబునఁ బ్రణవంబు, శిరంబునఁ బరమాత్మ యగు సాక్షాచ్ఛివుండు గలిగి యనేకాదిత్యసంకాశతేజోవిరాజమానంబై యొక్కింత దేహమైన నలవిగాని యత్యద్భుతం బగు విశ్వరూపంబు సూపిన, 280

క॥ శరజన్ముఁ విశ్వరూపము, బరికించి సుపర్వులెల్ల ♦ భయపడి యెంతే
శిరముల నంజలిపుటములు, విరచింపుచుఁ జేసి రెలమి ♦ వినుతులు భక్తిన్. 281

వ॥ అప్పుడు పరమపావనుండును గృపాళుండు నగు షడాననుండును వారలం గని భయంబు వలదని యాదరించె; నంత శూరపద్ముండు తద్విశ్వరూపంబు విలోకించి తనభాగ్యవశంబున లబ్ధజ్ఞానుం డగుచు నాత్మగతంబున, 282

క॥ ఘోర మగు దురితమొనర్చి యు,దారపౌత్రిమ సమస్తదనుజులఁ గూల్చెన్
ధారుణి నీతని మహిమము, నారూఢిగ సంస్తుతింప ♦ నాశ్చర్య మగున్. 283

వ॥ అదియునుంగాక యిట్టి దుర్విజ్ఞేయకరణం బితనికి వశ్యం బయ్యె; నామాయయైనమోహిలమ్ముదు నెనిమె; మఱియు ననంతకోటిబ్రహ్మాండకృతనివాసంబు నఖిలసురాసురమానుషసహితంబు ననన్యసామాన్యంబు నగు రూపంబు సూపె; నింతకుమున్నె నా తల్లియు సింహాముఖుండును బహువిధంబుల నితని మహామహిమంబు సెప్పిన వినక మూఢబుద్ధిం జేసి యజ్ఞుండనై యిమ్మహామహుని బాలునిగఁ దలంచితి; నితని పాదరోమంబుల సకలబ్రహ్మాండంబులు గనుపడుచున్నవి; ఇతండు పరమాత్మ యగు సాక్షాత్పరశివుండు; సకలచరాచరాత్మకంబైన యితనివిశ్వరూపం బాపాదమస్తకంబును నేత్రోత్సవంబుగా నవలోకించితి; మఱియు నిమ్మహాత్ముని ననవధికసౌందర్యంబు గనుంగొనుటకు బుద్ధిపుట్టెడి యుత్సుకతనున్నయది; పురాకృతం బగు మత్తపఃఫలంబునం జేసి నాయందుఁ గృపాళుండై యిమ్మహానుభావుండు యుద్ధంబున కరుదెంచె; సర్వాంతర్యామి యగు నిప్పరమాత్మునకుఁ బ్రదక్షిణనమస్కారస్తోత్రంబు లర్పించుటకు నామనంబు రంజిల్లుచున్నయది; మఱియు నమేయశ్రేయఃప్రాప్తిసూచకంబు లగుచు మదీయంబు లగు దక్షిణనేత్రభుజంబులు స్ఫురించుచున్నవి; శత్రుసంహారార్థంబుగా నిట్టు వచ్చెచి నన్నుఁ గృతార్థుం జేసె. 284

క॥ అరుదెంచె నన్నుఁ దునుమఁగ, హరియుం గని యిమ్మహాత్ముఁ ♦ డదిభార మొకో
ధరణిని లీలామాత్రం, బరయఁగ నీదేవవిభున ♦ కలఘ్యనకున్. 285

క॥ దేవవ్రతతికి బంధముఁ, గావించుటవలనఁ గాదె ♦ కలిగెను నా కీ
దేవదేవున్ని పదరా,జీవద్వయదర్శనంబు ♦ శ్రేయం బలరన్. 286

ఆ॥ కొంద ఱన్న లగుచుఁ ♦ గూడ దక్కి మున్ను, దివిజబంధనంబు, ♦ దీన కాదె
యిప్పు డితనితోడ ♦ నే యుద్ధమొనరించి, పొందఁగంటి జగతి ♦ భూరికీర్తి. 287

వ॥ అని యివ్విధంబున దానవేంద్రుండు వితర్కింపుచుండ నాసమయంబున సుబ్రహ్మణ్యుండు వాని జ్ఞానంబుతోడఁ గూడ విశ్వరూప ముపసంహరించి ప్రాచీనం బగు నిజరూపంబుఁ గ్రహించెఁ; నంత, 288

క॥ జ్ఞానవిహీనుం డగుచున్, దానవుఁ డతికోప మడర ♦ దారుణగతి నం
తేని హసింపుచుఁ గరములు, మానుగఁ దట్టుచును శౌర్య♦మహిమ సెలంగన్.

వ॥ నాతోఁ గయ్యంబునకుఁ దొడంగ నెవ్వండు సమర్థుం డగు నని పరుషంబులుఁ బలుకుచు ననన్యాదృశం బగు మాయారూపంబు గ్రహించి నిమిషమాత్రంబు లోననఁ జేరకు లగు సుపర్వులం గబళించి బాలకు వధించెద నని మనంబునం దలఁచి దురాత్ముం డగు నయ్యసురుండు విధిచోదితుండై, 290

మ॥ జగమెల్లన్ దిమిరంబు నిండఁగ నమ♦ర్గసూర్యాగ్ని నత్యద్భుతం
బుగ నేకాంఘ్రు లనేకపాణివదనం♦బు ల్భాసిలన్ మాయికం
బగు రూపంబు ధరించి యంబరమునం ♦ దా దైత్యవర్యుండు దే
వగణంబున్ వెస మ్రింగ హస్తములు శ♦శ్వత్ప్రౌఢి సాచె న్గడున్. 291

వ॥ ఆసమయంబున సకలదేవతలు భీతచేతస్కులై భక్తశరణ్యుం డగు సుబ్రహ్మణ్యుని శరణుం బొందుచు దేవా! దయాసముద్రుండవు భక్తాభయప్రదుండవు నీవు దనుజభయాకులచిత్తుల మగు మమ్ము రక్షించి మహాఘోరుం డగు నిద్దురాత్ముఁ దెగటార్పు మని ప్రలాపించుచు నెల్లెడలం బరచిరి; మయూరాకృతి యగు నింద్రుండును శౌర్యధైర్యధౌరేయుం డగు నబ్బాహులేయు నట్లనం బ్రార్థించెఁ; నయ్యవసరంబున, 292

క॥ సురగణములవచనంబులు, శరజన్ముం డాలకించి ♦ సంపూర్ణకృపా
భరితాత్ముఁ డగుచు శాత్రవ,హరణోగ్రంబైన శక్తి ♦ నాక్షణమందున్. 293

వ॥ అద్దానవుని రెండుతునియలు గావించి రమ్మని పంపిన నదియు నాదిత్యకోటిసమప్రభాభాసమానంబై యగ్నికణంబులు గురియుచు మాయారూపం బగు తిమిరం బణంచి శూరపద్ముపై మందమందగతి నేతెంచు నప్పు డతండు, 294

గీ॥ నాశరహితుండనై నట్టి ♦ నన్ను శక్తి, యేమి చేయఁగఁ గల దని ♦ యే పెనంగ
నట్టహాసం బొనర్చుచు ♦ నలిగిమిగుల,నుగ్రుఁడగుచు దురాగ్రహ♦మొదవ నతఁడు.

వ॥ సకలలోకంబులు సంహరించి నిమిషమాత్రంబున నర్భకుం దెగటార్చెద నని తలంచి సత్వరంబుగాఁ జని సముద్రమధ్యంబు నొంది, 296

సీ॥ చటులానలజ్వాల♦జ్వాలాప్రవాళంబు, బహుళధూమచ్ఛటా♦భాసురంబు
కమనీయకాంచన♦ఘనపుష్పభరితంబు, శ్యామరక్తశలాటు♦సంయుతంబు
పద్మరాగోపల♦భవ్యపత్రౌఘంబు, మేఘశాఖావళీ♦మేదురంబు
పద్మజాండకటాహ♦పర్యంతగతమూల, మురుతరచ్ఛాయ మ♦భ్యున్నతంబు

లక్షయోజనదూరసం♦లక్ష్యమాన, మగుచు దిక్పాలపురముల ♦ నాక్రమించి
బ్రహ్మవిష్ణ్వాదిలోకము ♦ ల్బ్రయపడంగఁ, జాతభూజాకృతి ధరించె ♦ సురవిరోధి.

వ॥ అప్పుడు తదీయస్కంధంబుల ఘర్షితంబు లగుచు మాతృకన్యాలోకనంబులు భయాకులంబు లయ్యె; సకలజగంబులు గంపించె; భూతలం బదరె; నధోభువన జాలంబులు వణఁకె; నాదికూర్మవరాహానంతహరిదంతదంతావళంబులు సంత్రాసంబు నొందెఁ; దారకలెల్ల నెల్లెడలం దుల్లె; చంద్రసూర్యాది గ్రహంబులు గతులు దప్పె; నప్పుడు, 298

ఆ॥ కాందిశీకు లగుచుఁ ♦ గొందఱు దివిజులు, మేరుభూధరంబు ♦ సేరి కొలఁది
కొంద ఱసురవరులుఁ ♦ గొబ్బునఁ, గైలాసపర్వతంబునకును ♦ బఱ్వలిడిరి.

—* కుమారస్వామి శూరపద్ముని శక్తిచే రెండుమునియలుగాఁ జేయుట *—

వ॥ ఇట్లు సురాత్మునిమాయం గనిగుహుం ప్రేరితంబైనయాశక్తి కోపంబునఁ బ్రళయ కాలాగ్నిసదృశియు మహారావభీషణయు నగుచు సముద్రంబులు ఘూర్ణిల్లం జనుదెంచి చూతాగ్రంబు రెండువ్రయ్యలుం జేసిన, 300

ఆ॥ అంత దానవేంద్రుఁ ♦ డాభూరుహాకృతిఁ, దొలఁగి స్వస్వరూప ♦ మలరఁ దాల్చి
కడిమిమెఱయఁ గేలఁ♦గరవాలము ధరించి, యరుగుదేర మ్రోల ♦ నతని గదిసి.

వ॥ ఆక్షణంబ యాశక్తి తద్వక్షంబు విదారించి నిజప్రభాజాలంబుల జగంబులు వెలుఁగఁజేయుచు మఱల సురగణంబులు నుతింప గంగాతరంగిణియందుఁ గృతావగాహయై కృతార్థ యగుచు దేవదేవుం డగు గాంగేయునిపాణితలంబున నిలిచె.

ఆ॥ అంత రెండుమునియ ♦ లగుచు దానవుఁ డుర్విఁ,బడిన నందునొకటి♦బర్హి యగుచు
మఱియుఁ దామ్రచూడ ♦ మగుచు వేఱొక్కటి,వెడలిగుహునికడకు♦వేగవచ్చి.

వ॥ అప్పు డవియు లబ్ధజ్ఞానోదయంబులై పరమభక్తిఁ గార్తికేయునకుఁ బ్రణమిల్లి సంస్తవంబు లొనర్ప సంతసిల్లిన సుబ్రహ్మణ్యుం డిందాగ్నిరూపంబు లగు బర్హివాహనకుక్కుటకేతనంబుల వీడ్కొని యమ్మయూరవాహనం బధిరోహించి యత్తామ్రచూడంబును నిజరథధ్వజంబున నుండ నియోగించిన నదియు నట్లు నిలిచి ప్రళయాంబుదంబుభంగి మహాభయంకరంబుగా నినదం బొనరింపుచు,

—* శూరపద్ముండు కుమారస్వామికి వాహనకేతనములై సేవించుట *—

మ॥గుహునిం బై నిడి భూనభంబులు దిశల్ ♦ గోత్రంబు లంభోనిధుల్
మహితప్రౌఢిమఁ జుట్టి సత్వరగతిం ♦ బక్షంబు లల్లార్చుచున్
విహరించెన్ నను నాశిఖావళము త♦ద్వేగంబున న్మేరువున్
మహిమ వ్రాలెఁ జలధు ల్గలంగె ధర కం♦పంబొందె నెంతేనియున్. 305

వ॥ మఱియు దిగంతంబులు నిండం గైవారంబు లొనర్పుచు శేషరాహుప్రముఖోరగంబులకు భయం బాపాదింపుచు మయూరంబు మేఘరూపం బగు హరి పరమేశ్వరు నెట్ల వహించె నట్ల దేవసేనావల్లభుం డగు సుబ్రహ్మణ్యు వహించె.

క॥ సకలదిగంతములందును, బ్రికటితజయమెుప్పఁ దిప్పి ♦ బర్హారవంబున్
సకలేశుఁడు గుహుఁడు జయోత్సుకుఁడై రణభూమి జేరె ♦ సురలు నుతింపన్.

వ॥ అప్పు డాసమరభూమిని వహ్నివాసవులు గుహాజ్ఞ కుక్కుటబర్హిరూపంబులు విడిచి నిజరూపంబుల శరవణోద్భవునకు భక్తిపూర్వకంబుగాఁ బ్రణమిల్లి సంస్తుతించిరి; భూతంబులు వీరులు సేనాధిపతులు బ్రహ్మవిష్ణుప్రముఖనిఖిలదేవతలు సంతుష్టహృదయులై దేవదేవుఁ బరివేష్టించి కోలాహలంబుల సెలంగిరి. 308

క॥ కరుణాపూరితదృష్టిన్, హరసూనుఁడు వారినెల్ల ♦ నవలోకించెన్
శరవణసంభవు నాశ్రితభరణంబును బొగడఁ దరమె ♦ ఫణిపతికైనన్? 309

గీ॥ అంత శూరుండు హతుఁడౌట ♦ యాలకించి, పద్మకోమలముదలైన ♦ పత్నులెల్ల
పతివియోగంబునన్ దుఃఖ ♦ భరము నొంది, పావకజ్వాలలందును ♦ బడిరి వేగ.

వ॥ అంత శూరపద్మతనయుండగు హిరణ్యుం డపుడు జనకుమరణంబు విని శోకాక్రాంతుండై, 311

క॥ హా! తాత! ననిత లలి విన, వెతివి నాపలు కొకింత ♦ హతబుద్ధి ద్విష
త్కేతనమునఁ కుక్కుటమై, యీతెఱఁగున నుండవలసెనే నీకుఁ గటా! 312

వ॥ మఱియు మయూరంబవై శత్రువుని వహించితివక్కటకటా యని వగచి యతం డంత సైనికులం గనిన బాధింతు రని మనంబునఁ జింతించి నిజగురుం డగు శుక్రునికటంబుఁ జేరి పితృకృత్యంబులు నిర్వర్తించి ఘుశ్వర్యము క్షణభంగుర మని నిందించి మోక్షార్థి యగుచుఁ బరమేశ్వరుంగూర్చి తపంబుఁ జేయుచుండె; నీకథాశ్రవణంబు సేయువారలకు సుబ్రహ్మణ్యకృపాలంబనంబున శత్రుబలంబుఁ దొలంగు; ఋషిముఖంబున నేతదాఖ్యానంబు విని విష్ణువు మురాసురకాలనేముల నాజిం గెలిచె; పితామహుం డగు శుక్రునివలన విని ముని శ్రేష్ఠుం డగు దధీచి శత్రుం డగు క్షుపుని జయించె; నని సూతుండు శౌనకాది మహామునులకుఁ జెప్పె. 313

శా॥ ప్రాలేయాద్రిసుతాపరా ధరతటీ ♦ బాధాపహాధక్రియా
లోలాభీకనికామభాసురకృపా ♦ లోకైకసంతర్పితా
త్రైలోక్యాఖిలభక్తలోకనిటలో ♦ ద్యద్వహ్నికీలచ్ఛటా
తూలీనీనవతారకజంతుపటలీ ♦ దుఃఖాబ్ధిసంతారకా! 314

క॥ వ్యాళాభరణ! కరాళ, శ్వేతాభ్యవహార నిపుణ! ♦ శీతాంశుకళా
మాళి! సముజ్జ్వల! నిరుపమ, కేళీధృతహారిణ! విబుధ ♦ కీర్తితచరణా! 315

—* ఖడ్గబంధము *—

ప్రశాంతవృత్తము॥ హారహీరతారకాంబుజారి హారి భూరిభా
భారతీవరేంద్రికేశ భావితాంఘ్రిసారసా !
సారమేరుశైలచాప సర్వలోకవల్లభా !
భారతప్రవీణ భృంగిభవ్యనాట్యలాలసా ! 316

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్చితహృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
వెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ
వినయవిధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచల
కవిప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత
శంకరసంహితయందలి శివరహస్య
ఖండంబున యుద్ధకాండంబునందు
సర్వంబును జతుర్థాశ్వాసము
సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాందమహాపురాణాంతర్గత

శివరహస్యఖండము.

దేవకాండము.

ప్రథమాశ్వాసము.

రమణీయగుణాకర;

ధరకుకిలింగతనయ ♦ పన్నగగోత్రా

ధార! ములువాగళధరి

తీరరమణ దయాంతరంగ ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

—* కుమారస్వామి బందీకృతులగు జయంతాదుల విడుదలసేయుట *—

క॥ అంత కుమారనందనుఁడు జయంతప్రముఖామరాళి ♦ ననుపమకరుణా
స్వాంతతఁ దోడ్కొని రమ్మను, శాంతయువిని వీరబాహుఁ♦ డెలమిఁ దదాజ్ఞన్. 3

వ॥ అతిరయంబునఁ జని కారాగృహబద్ధులగు జయంతప్రముఖనిఖిలనిలింపులం గని తద్వృత్తాంతంబంతయు నెఱింగించి వారిచే వందితుండై వీరబాహుండు వారి నెల్ల గుహుసన్నిధికిఁ దోడ్కొనివచ్చిన, 4

క॥ ఆ దివిజవ్రాతము గుహు, పాదాంభోజాతములకుఁ ♦ బ్రణమిల్లి మదిన్
మోదంబు దనర నుతులొ, పాదించిరి శుభ్రితమనోజ్ఞ♦ఘనుతులు సెలఁగన్. 5

వ॥ అంత దయాళుం డగు కుమారుండు వారల కిట్లనియె. 6

క॥ సురలార! యింక మీరలు, సురలోకమునకుఁ దొంటి ♦ చొప్పున సుఖులై
స్థిరభోగభాగ్యసంపద, లురుతరముగ ననుభవింపు♦చుండుఁడు వేడ్కన్. 7

వ॥ అనిన జయంతాదు లత్యంతసంతోషాంతరంగు లగుచు, నంత గుహాంతికంబున నివసించు యింద్రునిం గని యతని చరణంబుల కెఱఁగిన నతండు వారలనుం బుత్త్రునిం గౌఁగిలించి పరమామోదంబునఁ దేలె; నప్పుడు, 8

క॥ హతులైన వీరగణములు, క్షితిఁ గూలఁగిన భూతవరులు ♦ శితాద్రిభవా
సుతు నాజ్ఞను పునరుజ్జీవితులై పూర్వంబుపగిది ♦ వెసఁ గూడి రొగిన్. 9

చ॥ అలఘుదయాసముద్రుఁ డగు ♦ న గ్గిరిజాతనుజుం డనుగ్రహం
బలరఁగఁ జూచె నాక్షణము ♦ యాజి దురాత్మునిచేత ఖండితం
బులయిన యంగముల్ మగుడఁ ♦ బుట్టెను మిక్కిలి కోమలంబులై
యల నిఖిలామరావళి ♦ సన్నుతి మెప్పఁగఁ గోటి చొప్పునన్. 10

వ॥ తదనంతరంబ సకలశత్రుసంహారకుం డగు బాహులేయుండు సముద్రునిం బిలిచి యవ్వీరమహేంద్రపురంబుం గబళింపు మనిన నప్పయోనిధి తదనుజ్ఞ నప్పురంబును దరంగసంఘంబుల ముంచివేసె. 11

ఉ॥ అంత షడాననుండు సకలాసురవర్గము వీరబృందముల్
చెంతను భూతసంతతులు ♦ జేరి భజింప మనోజ్ఞవాద్యముల్
వింతగ మ్రోయఁగా నలరి ♦ వేగమ చారువిలాసమూర్తియై
శాంతిపురంబుఁ జేర బుధ♦సంఘము లెల్లెడ సంస్తుతింపఁగన్. 12

ఉ॥ అంత సరోజబంధుఁ డుదయాచలమందును బొల్చెఁ బూర్వది
గ్గంతకరోద్ధృతప్రకట♦కాంచనకుంభ మనంగ దుస్తమ
ధ్వాంతనికాయఘోరసుద♦వారణకారణచండకాండసం
తాంతకచక్రమో యన ధరా♦మరవర్గకృతార్ఘ్యపాత్రుఁడై. 13

వ॥ ఆసమయంబున గుహుండు జగద్గురుం డగు మహాదేవుని షోడశోపచారంబులం బూజించి, యప్పురంబున నుండి, 14

సీ॥ స్యందనారూఢులై ♦ సకలసేనాపతుల్, నమ్ముదేర వెంబడి ♦ సరభసమున,
దలనొప్పు దమతమ ♦ వాహనంబులమీఁద, నజముఖుండాదులు ♦ నరుగుదేర,
నిర్జరతాపస♦నివహంబు లిరువైన, శ్రుతిగానఘోషముగా ♦ నుతు లొనర్ప,
ఛత్రధ్వజంబులు ♦ చామరంబు లెసఁగ, వివిధవాద్యధ్వను ♦ లివ్వ స్ఫురిలఁగ,
నశని మ్రుక్కున గీలించి ♦ యరుణ మూర్తి, మరుగుచెంచును ఘాతకే♦కారవప్ర
కంపితావనియగు కేకి ♦ గరిమ నెక్కి, వరనగంబున కరుదెంచె ♦ భర్గసుతుఁడు.

వ॥ అప్పుడు, 16

క॥ మృగవక్త్రభూతముల రొద, మిగుల బెదరి గుహల దూరి ♦ మృగవితతులు వె
ల్లుగబడ్డ కుక్కుటధ్వని, బెగడి భుజంగములగములు ♦ బిలములు సొచ్చెన్. 17

వ॥ అంత మహామహస్సులు బ్రహ్మాదిదేవతలు గుహునిం గనుంగొని దేవా! యీపర్వతరాజంబున వసింపవలయు నని ప్రార్థించిన విని సుబ్రహ్మణ్యుండు పూర్వంబ యేనిందు వసింపవలయు నని యూహించిన యది మీరుం బలికితిరి మేలయ్యె నని యంగీకరించి యప్పర్వతం బెక్కి విశ్వకర్మను రావించి యిందొక్క రమ్యంబగు పురంబు నిర్మింపు మనవుడు, 18

క॥ శరవణసంభవునను మతి, సురశిల్పి సృజించె మిగుల సొంపు ♦ దలిర్పన్
పురవర మొకనిమిషంబున, సురుచిరమణిహేమధామ♦సుందరత దగన్. 19

వ॥ అంతఁ గుమారుండు పురవీధుల నిరుగడల సేనాధిపుల నఖిలభూతంబుల నుండ
నియోగించి మయూరంబు డిగ్గి దివ్యంబైన నిజమందిరంబుఁ బ్రవేశించి సింహాస
నారూఢుండై కమలాసనప్రముఖు లిరుగడల బలిసి కొలువ ననవీనులు సకలోప
చారంబు లొనర్పఁ గుతూహలంబున నుండి యంత మహాత్ములచేఁ బూజితుండై
వారి కాత్మవిజ్ఞానం బుపదేశింపఁ దలంచి బ్రహ్మాదులం దమ తమ గృహంబుల
కరుగ నియోగించి తదనంతరంబ, 20

క॥ మునులకు నాత్మజ్ఞానం,బును దెల్పుచు సద్గురుండై ♦ బురహరసుతుఁ డం
త నిలింపాగ్రేసరుఁడు హరి, వనజభవాదులకు ననిచె ♦ వరమ్ముఁ గరుణన్. 21

క॥ కర మర్థి నామనోరథ, సరణిన్ వినుపింతు వినుఁడు ♦ సకలేశ్వరుఁ డీ
శరవణభవుండు మనల, న్బరమకృపాసింధువులఁ ♦ బాలించెఁగదా! 22

వ॥ అదిగావున, 23

మ॥ కరికుంభస్తనిఁ గంబుసన్నిభగళ♦న్గంజాతపత్రేక్షణన్
గరభోరున్ గనకోపమాంగలతికన్ ♦ గాంతామణిన్ మత్సుతన్
గరుణావార్ధికిఁ గార్తికేయునకు లో♦కత్రాతకే నిచ్చి వి
స్ఫురణం బెల్ల ఘనస్తమాను కులం♦బున్ ధన్యతం జెందఁగన్. 24

వ॥ అనుడు శ్రుతిమనురంబు లగు నప్పలుకుల కభినందింపుచు నంగీకరించి ముకుం
దాదులు నిజమందిరంబుల కరిగి; రంతఁ బురందరుండు నిజమందిరంబుఁ జేరి శీఘ్రం
బ గృహనివాసు లగు తత్తనూజులం దోడ్కొనివచ్చుటకు భటుల నియోగించిన
వా రతిగయంబునఁ గనకాచలంబునకుం జని పులోమజం గని నమస్కరించి శూర
పద్మాదిదానవసంహారంబును దేవవిమోచనంబును దెల్పుటయు విని యద్దే
వి పుత్రికతోడ నైరావతారూఢయై యమరాద్రి కరుదెంచి నానాలంకారయుక్తం
బగు నింద్రభవనంబుఁ బ్రవేశించె; నాసమయంబున, 25

క॥ బందీకృతిమోచనులగు, బృందారకతరుణు లెల్లఁ ♦ బ్రేమ న్బలభి
త్సుందరిఁ గని ప్రణమిల్లిరి, నందనుఁడు జయంతుఁడు నప్రణామ మొనర్చెన్.

వ॥ అట్లు ప్రణమిల్లిన శచీపురంధ్రి పుత్త్రుం గని కౌఁగిలించుకొని సకలదివిజాంగనల
నూరడించె; నంత, 27

క॥ శరజన్ముని కళ్యాణము, పరమప్రేమను సుపర్వపతి నిజసతికిన్
సురసతులకుఁ జెప్పిన భా,సురతన్ హర్షించి రఖిలసుందరు లపుడున్. 28

వ॥ అంత నంతఃపురంబు వెడలి శచీకాంతుండు దివిజగణసమేతుండై షణ్ముఖుం జేరి
తత్పాదారవిందంబుల కభినందనంబుఁ జేసి వినయంబున నిట్లనియె. 29

గీ॥ శూరపద్మాది దనుజులఁ ♦ బోరఁ దునిమి, సకలసురలను బ్రోచితి ♦ సౌఖ్యమెసఁగ
తమ రొసంగితి రస్మత్ప♦దంబు నిపుడు, నీదయారసమహిమ వ♦ర్ణింపఁదరమె?

—* ఇంద్రుడు కుమారస్వామికి కుమార్తె నిచ్చి పెండ్లి సేయ యత్నించుట *—

వ॥ దేవా! నీవు దివ్యమంగళవిగ్రహుండవు దేవదేవుండవు శిష్టాభీష్టప్రదుండవు. నీకేము ప్రత్యుపకారంబు సేయ నెంతవార ; మస్మదాదిసకలదేవతలం గటాక్షించి యిప్పుడు మత్పుత్త్రిం బాణిగ్రహణంబు సేయవలయు నని పునః పునః ప్రణామంబులం జేయుచుం బ్రార్థించిన విని యిందుకళాధరనందనుండు పురందరు ననుగ్రహించి భవన్మనోరథానుకూలంబుగా నెల్లియ తనకుం గల్యాణం బగుం గాక యని యంగీకరించి శీఘ్రంబ లెమ్ము పొమ్ము తత్ప్రయత్నంబున నుండు మని పలికి యింద్రుని సంతోషభరితునిం జేసిన, 31

క॥ అంత సురేంద్రుడు సని సుస్వాంతత నిజధామమునకు ♦ చారుల సకలా
శాంతములకు వెసం బనిచెను, సంతసమున నిఖిలబంధు♦జనములం బిలువన్. 32

వ॥ మఱియు సురతక్షకునిం బిలిచి కల్యాణమంటపంబును వాపీకూపతటాకాదులను నిర్మింపు మని నియోగించిన, 33

సీ॥ మహనీయతరచిత్ర♦మాణిక్యభిత్తికా,చకచకదీధితి♦శ్లాఘితంబు,
బహురత్నకీలిత♦భాసమానోత్తుంగ,శాతకుంభస్తంభ♦సంభృతంబు,
పద్మరాగచ్ఛటా♦పటలవజ్రకవాట,హరినీలజాలశో♦భాస్పదంబు,
చంద్రకాంతోత్పల♦సాంద్రప్రభారమ్య,వేదికాసోపాన♦విలసితంబు,
భవ్యమరకతకుట్టిమ♦దివ్యతరము, శిఖరగతహేమకుంభవి♦జృంభితంబు,
నిమిషమాత్రంబు సృజియించె ♦ నమరశిల్పి,మంగళతరంబు కల్యాణ ♦ మంటపంబు.

వ॥ మఱియు ననేకంబు లగు వాపీకూపతటాకంబులు నిర్మించె; నిట్లింద్రుండు కల్యాణసంభారంబు లొనగూర్చుచుండె; నట జని భటజనంబులు ముచికుం దాది భూపాలకబృందంబును దిక్పాలకాదిబృందారకసందోహంబును స్కందోత్సవంబుం జూడ రమ్మనవుడు, 35

మ॥ ముచికుందుండు మహోత్సవంబు విని స♦మ్మోదాంబుధిం దేలుచున్
నిచయాలంకృతు లిచ్చి తబ్భటులకున్ ♦ శీఘ్రంబ దంతావళ
ప్రచయంబుల్ రథఘోటకప్రతతులన్ ♦ పాదాతముల్ వెంటరాం
బ్రచురైశ్వర్యము మీఱ బంధుజనముల్ ♦ బౌరావళుల్ గొల్వంగన్. 36

వ॥ నిజపురంధ్రీజనసమేతంబుగా నానాలంకారయుక్తుం డగుచు ననవద్యవాద్యఘోషంబులతోడ షణ్ముఖనివాససంశోభితం బగు నప్పురంబున కరుదెంచె; నట్లన శిబికాందోళికారూఢులై సకలభూపాలకు లఖిలదిగంతంబులనుండి వచ్చి; రప్పుడు,

క॥ అనలుండు దండి దనుజుం, గ్రిణియున్ బాణోవిభుండు ♦ గంధవహుండున్
ధనదుం డీశానుండున్, జనుదెంచిరి పెండ్లిఁజూడ ♦ సంతోషమునన్. 38

సీ॥ పత్నీసమేతులై ♦ పరతెంచి రప్పుడు సప్తర్షిపుంగవుల్ ♦ సరభసముగ,
శంభోజబాంధవుం ♦ డమృతకరుండును, జనుదెంచి రతులితో♦త్సాహమొప్ప

సకలబృందారక♦సందోహ మరుదెంచె, నీప్సితఫలసిద్ధి ♦ యొసఁగ మెసఁగ
సప్తమరుత్తులు ♦ సాధ్యులు సిద్ధులు, బితరులు వచ్చిరి ♦ ప్రేమదనర
గరుడగంధర్వకిన్నర♦గణము లురగ,యక్షవిద్యాధరశ్రేణి ♦ యఖిలబంధు
సముదయంబును నేతెంచె ♦ సత్వరముగ,విబుధసేనాని కల్యాణ♦విభవ మెఱయ.

వ॥ ఇట్లు సనుదెంచి సకలజనంబులు నపరాచలబహిఃప్రదేశంబుల సరిదుద్యానప్రపా
మంటపంబులఁ గ్రిక్కిరిసి; రంత, 40

మ॥ అమరాధ్యక్షుఁడు ప్రేమమీఱ ముచికుం ♦ దాది క్షమానేశులన్
గ్రమమొప్పన్ సురమానిపంక్తి నుపచా♦రప్రక్రియం దేల్చి యో
గ్యమణీమందిరసీమల న్విడుదులన్ ♦ గావింప వారెల్లరున్
బ్రమదం బంది తగ న్వసించి రచట ♦ న్భవ్యప్రభావంబులన్. 41

క॥ సురభూతతతుల యువతులు, సురరాజపురంధ్రిఁ జేరి ♦ సొంపలరఁగఁ ద
ద్వరసుతను దేవసేనను, పరికించి ప్రణతులైరి ♦ భక్తి దలిర్పన్. 42

వ॥ ఇట్లు ప్రణమిల్లి యక్కామినీజనంబులు గజగామినీమతల్లి యగు న య్యమృత
వల్లినిం బెండ్లికూతుం జేసి రప్పుడు. 43

క॥ పాటలు బాడిరి ముగ్ధగ, పాటలగంధులు నినాద♦పాటవ మొప్పన్
చాటుహాకాహళరవములు, పాటిల్లెను శ్రుతిపుటక♦బంధురలీలన్. 44

ఆ॥ గరిమ ముగ్గుపెట్టి ♦ కల్యాణవేదికఁ, బద్మనయన లపుడు ♦ భద్రపీఠి
ప్రాఙ్ముఖంబుగాగ ♦ బణతిని గూర్చుండఁ, బెట్టి వేడ్క నలుగు♦బెట్టి రెలమి. 45

చ॥ కరముల కంకణధ్వనులు ♦ ఘల్లు రనంగ నటింప వేణి ని
బ్బరపుమెరుంగు చన్నుగవ♦భారమునన్ నడుమున్ వణంక వి
స్ఫురితవిలాస మొప్ప నొక♦సుందరి సంపెఁగనూనె నమ్మనో
హరశుభగాత్రి కప్పు తల♦యంటె పికధ్వని పాటఁ బాడుచున్. 46

క॥ గందపుటటుకలిచే నొక, యిందునిభాననప్రమోద ♦ మెసఁగగ సముదిం
దిందిరవేణికిఁ జలకము, పొందుగఁ గావించి విమల♦పుణ్యాంబువులన్. 47

క॥ తడి యొత్తె నొర్తు కోమలి, పడతికి మృదుపటముచేత ♦ బాగుగ చిక్కుల్
సడలించి దువ్వె కురులన్, జడ వేసెను చానయొర్తు ♦ చంద్రాననకున్. 48

సీ॥ దివ్యాంబరంబును ♦ తెరవయొక్కతె తెచ్చి, కమలాయతాక్షికిఁ ♦ గట్ట నిచ్చె
నొలనాగయొర్తు కం♦గులపైఁటసీరవి,కెఁ దొడుగనిచ్చెను ♦ సుదతి కెలమి
కలికియొక్కతె వేడ్క ♦ తిలకంబు దిద్దె గ్రొ, న్నెలడాలు తిలకించు ♦ నెలతనుంట
మంజువాణియొకర్తు ♦ నంజనంబును దీర్చె, గంజాస్యలోచన♦కంజములకు
కంబుకంఠికి చెలువొంద ♦ కర్ణయుగళి, రత్నతాటంకములు బెట్టె ♦ రమణియొకతె
ఘనఘనాఘనవేణికి♦నాస నిడియె, నాణిముత్యంబు ముక్కర ♦ నతివయొర్తు.

క॥ హారంబు లునిచె గళమున, సారసనేత్రికు నొకర్తు ♦ సతియొక్కతె సిం
గారించెను గరముల చెలు, వారఁగ మణికంకణంబు ♦ లంబుజముఖికిన్. 50

క॥ చంచలనేత్రికు నొకతె స,మంచితనవరత్నకాంచి, మధ్యంబునఁ గీ
లించెను మగువయొకతె రా,ణించఁగ నూపురము లునిచె ♦ నెలతపదములన్. 51

క॥ యావనపంకం బొకయిం,దీవరదళనయన యలదె ♦ దివ్యప్రౌఢిన్
లావణ్యవతీమణికి శు,భావహముగ పాదయుగళి ♦ నంచితలీలన్. 52

వ॥ ఇట్లలంకరించిన యనంతరంబ, 53

ఆ॥ పద్మసంభవుండు ♦ ప్రౌఢిమ జనుదెంచి, త్రిదశవల్లభునకుఁ ♦ దెలియఁ బలికె
గరిమ నిశ్చయించి ♦ కళ్యాణలగ్నంబు, సమయ మిది యటంచు ♦ సంతసమున.

వ॥ ఆసమయంబున తద్వచనంబులు విని యింద్రుండు హరిప్రముఖనిఖిలసురగణం
బులతోడ సురాగ్రగణ్యుండగు సుబ్రహ్మణ్యభవనంబున కరుదెంచి తత్పాదార
విందంబుల కెఱగి కృతాంజలి యగుచు నిట్లనియె. 55

——* కుమారస్వామి యింద్రపుత్రిను పెండ్లియాడ తలఁచి చెప్పుట *——

క॥ దేవా! మద్గృహమునకున్, రావలయు విలాసవతిని ♦ రమణీయాంగిన్
బావని నాతనయను బ్రే,మావహమున బెండ్లియాడ ♦ ననుపమలీలన్. 56

వ॥ అని పలికిన పురందరుం గని యిందుధరనందనుండు మందస్మితవదనారవిందుం
డగుచు నానందంబు డెందంబునఁ గందళింపం బాణిగ్రహణోత్సుకుండై సింహా
సనంబునుండి లేచి యతిరయంబున, 57

సీ॥ అంజలిపుటులై ♦ యమరులు సేవింప, నజముఖులు పరిసూ♦నాళిఁ జల్ల,
గంధర్వకిన్నరల్ ♦ గానంబు లొనరింప, పటువాద్యరవములు ♦ బరిఢవిల్ల
విప్రసందోహంబు♦వేదఘోషము సేయ, మునిపంక్తిసంస్తోత్ర♦ములు ఘటింప,
వృషదస్యవస్తులు♦వింజామరలు వీవ, రవిచంద్రు లాతప♦త్రములు దాల్ప,
దండధరుఁడు ఖడ్గముఁ బట్టి ♦ దండనిలువ, లలి నవాగ్నికలకృపీ♦టులును గొల్వ
రమ్యతరమగు ఘనమయూ♦రంబు నెక్కి, వెడలె నిర్జరసేనాని ♦ వేడుకలర. 58

వ॥ ఇట్లు వెడలి వెండియు నిజధ్వజవిరాజమానచరణాయుధభీషణనిస్వనముఖరిత
హరిన్ముఖుండును, విద్యాధరవీణాగానవినోదమోదితాంతరంగుండును, రంభో
ర్వశీమేనకాద్యప్సరోజనలాస్యకేళివిలాసవిలోకనోత్సుకుండును, పూర్ణకుంభ
సముజ్జృంభమాణ కరాంభోరుహ కలిత మునిగణసేవితుండును, లక్ష్మీవాణీ
ప్రముఖ బృందారక సుమంగళ నీరాజన దీపికావిరాజితుండును, విబుధజనసమ
ర్పితసకలోపచారుండును నై షణ్ముఖుండు రాజవీధులు గడచి యింద్రమందిర
ద్వారంబుఁ జేరి మయూరంబు డిగ్గి శుద్ధాంతంబుఁ బ్రవేశించె; నాసమయంబున,

సీ॥ తన విలోచనలస♦త్కాళధళ్యద్యుతుల్, నలుదెస పండువె♦న్నెలలు నింప,
తన సమున్నతపయో♦ధరకుంభయుగళంబు, గరిమ కొండంతవై♦ఖరిని మెరయ,

తన పాదమంజీర ♦ ఘనకింకిణీధ్వను, ఘలుకుమ్మనియెడితో ♦ గలిసి మ్రోయ,
తన కబరీమిళ ♦ త్కల్పసూనావళుల్, ఘుమఘుమవాసనల్ ♦ గుప్పుమ్మనంగ,
శతమఖునిరాణి యప్సర ♦ శతముఁ గొలువఁగా వెనుకొల్పని తద్వార ♦ కమలయుగము
క్షీరధారలఁ గడిగి యర్చించి విబుల, నొసఁగె నీరాజనంబు సొం ♦ పెసఁగ మిగుల.

వ॥ అంత నబ్భగవంతుం డగు నాంబికేయుండు నవరత్నఖచితంబు లగు సువర్ణపాదుకలు మెట్టి మందగతులం గల్యాణమండపంబుఁ జేరి యందు దివ్యసింహాసనాసీనుం డయ్యె నయ్యెడ; హరిబ్రహ్మాదిసకలదేవతలు తదనుమతి యథాస్థానంబుల వసించిరి; ముచికుందాదులు కృతప్రణాము లై యంజలిబంధంబులు జేసిరి; వీరబాహుప్రముఖులగు వీరులు నుపచారంబు లొనర్చుచుం బరివేష్టించి; రంత.

మ॥ సుతుకల్యాణమహోత్సవంబు నరయన్ ♦ శుభ్రాంశురేఖాధరుం
డతులప్రౌఢిమ శైలజాసహితుఁడై ♦ హర్షోన్నతిన్ వచ్చి
త్రితమైనట్టి మహావిమానమునయుం ♦ దేవేంబుతో నచ్చె న
ప్రతిమానం బగువాద్యఘోషములు ది♦గ్భాగంబులన్ మ్రోయఁగన్ 62

వ॥ అప్పు డమ్మహాదేవునిం జూచి సకలగీర్వాణులు లేచి కృతప్రణాములగుచు నత్యంతభక్తిబద్ధాంజలులై నిలిచి రంత, 63

క॥ గిరితనయతోడఁ బరమే, శ్వరుఁడు విమానంబు డిగ్గఁ ♦ జయ్యన నపుడున్
శరజన్ముఁడు నెలిదండ్రుల, చరణాంభోజముల కెరఁగి ♦ సంతోషమునన్. 64

వ॥ సవినయంబుగా సన్నుతించిన నక్కుమారుని గంగాధరుం డాలింగనంబుఁ జేసి మాటిమాటికి శిరంబు మూర్కొని తృప్తిం బొందఁడయ్యె. 65

క॥ హరిసరసిజగర్భాదులు, పరమేశుపదాబ్జములకుఁ ♦ బ్రణమిల్లి నిరం
తరభక్తితోడ సంస్తుతు, లురుతరముగఁ జేసి రసదృ♦శోత్సాహమునన్. 66

వ॥ ఈశ్వరుండును వారలఁ గరుణావిలోకనంబునం గనుంగొనుచు వారితోడం గల్యాణమండపంబున కరుదెంచి నిజాంకసమాగతదివ్యసింహాసనాసీనుండై తనూజునంకంబున నిడుకొని సంతోషంబునం జెలంగుచున్నప్పుడు సకలనిలింపులుం గుమారసమేతుండ డగు నుమానాథునిం గని ప్రణమిల్లి రంత పద్మభవుం డిట్లనియె;

సీ॥ స్వామి! పరమేశ! భవదాజ్ఞ ♦ షణ్ముఖుండు దేవతాద్రోహులైనట్టి ♦ దితిజవరులఁ
బ్రధనమునఁ గూల్చి విక్రమ ♦ పటిమ మమ్ము, బాధముక్తులఁ గావించె ♦ బరమకృపను.

వ॥ అప్పు డమ్మహానుభావుండు హరాచలంబున కరుదెంచిన నతని సంప్రీతుం జేయువాఁడై యింద్రుండు నిజతనూజ నిచ్చి పాణిగ్రహణంబు సేయం బూనె ననితద్వృత్తాంతంబంతయు శశాంకశేఖరున కెరిఁగించిన 69

మ॥ శశిఖండాభరణుండు శంకరుఁడు శ♦శ్వత్ప్రీతి నాలించి చా
ల శిరఃకంపము చేయుచు చిట్లనియెఁ గ♦ల్యాణోత్సవం బీ త్రిలో

శశరణ్యుం డగు మత్కుమారునకు వేడ్క న్బెండ్లి సేయంగ నీ
దృశసంతోషము జూడ వచ్చితిమిగా ♦ దే యిప్డు వాణీశ్వరా! 70

వ॥ అని పలికె; నత ముకుందుండు పురందరుదిక్కుం జూచి సుందరీరత్నం బగు భవ
న్నందనిం గళ్యాణవేషంబుతోడం దోడ్కొనిర మ్మనవుడు, 71

క॥ బృందారకపతి నందని, నందం బలరార మిగుల ♦ నట దోడ్కొని తె
చ్చెం దనప్రియసుందరితో, నిందిర వాణియును గొలువ ♦ నిరుదెసలందున్. 72

వ॥ అప్పుడు, 73

శా॥ బంగారందెలుమ్రోయ పాదయుగళిం ♦ బల్గబ్బిపాలిండ్లపై
రంగుల్గుల్కెడు కంచుకంబు సెలఁగన్ ♦ రాణించు వాలుఁజూపులం
సింగారం బెసఁగంగ మందగతితో ♦ శీతాంశుబింబాస్య వ
చ్చెం గల్యాణవితర్దికిం బయిపయిన్ ♦ సిగ్గున్ మనం బారఁగన్. 74

సీ॥ కలికిఱెడదమీల ♦ కలువరేకులలీల, బురణించు చెలికన్ను ♦ లరసి యరసి
కనకకుంభంబుల గంతు ♦ కంబులమించు, కామినిపాలిండ్లు ♦ గాంచి కాంచి
మొలదేటిపిందును ♦ జలదమండలిగేరు, సుందరీమణివేణి ♦ జూచి చూచి
తొలుకారుమించును ♦ తళుకుబంగరుమించు, నెనయుగోమలిమేను ♦ నెంచి యెంచి
యుత్సహించునుమదిలోన ♦ నుబ్బుచెలగు, మూర్ధషట్కంబుగంపించు ♦ మోహమంటి
భవుతనూభవుఁ డాకర ♦ పంచశరుని, బాహుపటిమకు లోనయ్యెఁ ♦ బలుకనేమి? 75

క॥ శ్వశురు లగు శైలకన్యా, శశిమౌళులకుం బ్రఫుల్ల ♦ జలజాక్షిసతిం
గుశలత ఘటించి లజ్జా, వశతం దలవంచుకొనియె ♦ వల్లభునెదుటన్. 76

వ॥ అప్పుడు నిఖిలగీర్వాణులు లేచి యద్దేవికి నమస్కరించి; రంత గిరికోదండపాణి
యక్కురవాఁశిం గృపావీక్షణంబునం గనుంగొనియె; గౌరియు నక్కోడలిని నిజ
కరంబున స్పృశించి యమ్ముగ్ధియనిద్దంపుచెక్కుటద్దము ముద్దిడియె. 77

క॥ మానుగ నాజగదంబిక, యానెయ్యపుఁగోడలి న్మ ♦ హాదర మెసఁగన్
సూనుమణి పీఠమున నెం, తేనియుఁ గూర్చుండఁబెట్టె ♦ దివ్యప్రౌఢిన్. 78

ఉ॥ ఎన్నఁదరంబె యింతిసొబ ♦ గెంతయు సిగ్గున మోము వాంచి యా
కన్నులకల్కి కంబునిభ ♦ కంధరచారువిలాసమొప్పఁ గ్రే
గన్నుల దాయి నించి నిజ ♦ కాంతు షడాననుదివ్యమూర్తిపై
చెన్నగ నల్లగల్వవిరి ♦ సేసలు జల్లఁగఁ జల్లె నయ్యెడన్. 79

క॥ ఆబాహులేయు వదనం, బేబది నాల్గయ్యె నూట ♦ యెనిమిది యయ్యెం
బో, బాహువులం జిత్రిం, బాటెడ నవరత్నహార ♦ మపు డేసిదనోన్ 80

వ॥ ఇట్లు దేవసేనాసేనాను లేకసింహాసనాసీనులై చెలంగుటం గని సురలు ప్రముక్క
సంతోషభరితాంతరంగులైరి. 81

ఉ॥ అంత సురేంద్రుఁ డిందుమకు♦టాత్మజుదివ్యపదారవిందముల్
స్వాంతము రంజిలంగ విల♦సన్మణిపాత్రికఁ జేర్చి చెంగటం
గాంత పసిండిగిండి గొని ♦ కౌతుకమొప్ప జలంబు నింప న
త్యంతము భక్తితోఁ గడిగి ♦ యాచరణాంబుజతోయ మెంతయుఁన్. 82

—* ఇంద్రుఁడు కుమారస్వామికి కన్యాదానము సేయుట *—

వ॥ అనంతరంబ గ్రహించుటకు నొక్కచో నునిచి; మఱియు గంధపుష్పధూపదీపాది సకలోపచారంబులం బూజించి, 83

సీ॥ నవరత్నఖచితక♦నకకిరీటంబుల, నారుశిరంబుల ♦నలరఁ బెట్టి
మాణిక్యమయములౌ ♦ మరకతకుండలాల్, కర్ణభాగంబుల ♦ గరిమ నిడియె
పచ్చరానిగ్గుల♦పతకముల్ ముత్యంపు, సరులును గంఠదే♦శముల నునిచె
నతులితవజ్రకీ♦లితకంకణంబులు, ద్వాదశకరముల ♦ వరుసఁ జేర్చె
పద్మరాగాంగుళీయక♦ప్రతతి వ్రేళ్ల, నిండ సంధించె భూషణ♦నివహ మిట్లు
వేడుకనలంకరించె న♦వ్వేల్పుఱేఁడు, ప్రీతిమీఱఁగఁ గూర్మి జా♦మాత కెలమి. 84

క॥ దివ్యాంబరము లొసంగెను, భవ్యంబుగఁ ద్రిదివవిభుఁడు ♦ బ్రహ్మాదిసుర
స్తవ్యపదాంబుజయుగళున, కవ్యయునకు సకలదేవ♦తాధ్యక్షునకున్. 85

క॥ మధుపర్క మిచ్చి కన్యను, విధిపూర్వకమొప్ప దివిజ♦విభుఁ డురుకరుణాం
బుధికిఁ గుమారునకుఁన్ జగ,దధికర్తకు నిడియె భార్య ♦ యనిమోడి ధారన్. 86

వ॥ అంత నిచ్ఛామాత్రంబునఁ బద్మగర్భుండు మంగళసూత్రంబు సృజించి గుహుని కరంబునం దిడిన, 87

క॥ అంగనగళమునఁ గట్టెను, మంగళసూత్రంబు భువన♦మండలి కెల్లన్
మంగళము ద్దనరగ న,య్యంగజహరసుతుఁడు హర్ష♦మాత్మఁ జెలంగన్. 88

వ॥ మఱియు సుగంధికుసుమమాలికల నద్దేవికంఠంబు నలంకరించె. 89

సీ॥ తెరలఁ బట్టిరి వేగ ♦ దివ్యదుకూలముల్, క్షీరవారాశివీ♦చికలకరణి
దీపాలపళ్ళెరాల్ ♦ దెచ్చిరి చెన్నొంద, సుందరీజనములు ♦ సొంపుగులుక
మంగళాష్టకములు ♦ మానుగ నుడివిరి, మానినవేణ్యులు ♦ మంజుఫణితి
గీతము ల్పాడిరి ♦ కిన్నరకామిను, ల్మదకోకిలకల♦స్వనము లొప్ప
నమితతూర్యమృదంగవా♦ద్యములు మ్రోసె,నిందిరాభారతీప్రము♦ఖేందుముఖులు
ఘుమఘుమామోదమందార♦కుసుమములును,సేసలునుజల్లిరెంతయుఁ♦జెలువెసంగ.

మ॥ నెలఁతా! దోయిట నింపు ముత్తియఁపుఁ బ్రా ♦ లీదేవుమూర్ధంబునన్
బలుసి గ్గేటి కటంచుఁ బ్రాణసఖులున్ ♦ బల్మారు భాషింపఁగా
లలి మందస్మిత మొప్ప నీమదుదయ♦ల్లజ్జోన్నతాస్యాబ్జయై
తలఁబ్రా ల్నించెను కాంత కంకణఝణ♦త్కారంబు తోరంబుగన్. 91

వ॥ మఱియు సుగంధికుసుమమాలికలు నద్దేవకంఠంబున నలంకరించె. 92

క॥ ధవళంబులు స్వచ్ఛాననలు, ధవళాక్షులు పాడి రపుడు ♦ దైవతగణముల్
దివినుండి పుష్పవర్షము, నవిరళముగ గురిసి రపుల ♦ హర్షం బెసఁగన్. 93

క॥ కమలభవుఁ డపుడు వహ్నిని, సమిధాద్యాజ్యాహుతుల వేల్చి ♦ చతురత విధ్యు
క్తముగా దంపతు లగ్నికిఁ, గ్రమమొప్పఁ బ్రదక్షిణంబుఁ ♦ గావించి రొగిన్. 94

క॥ లలనాలలామ మృదుపద, జలజముఁ దన కేలఁ గొనుచు ♦ శంభుతనూజుం
డెలన వ్రాలయఁగఁ జెంగట, శిలయుం దాకించె వేడ్క ♦ చిగురొత్తఁగన్.

క॥ ఆనంద మలర మదినం, తేనియు దంపతు లరుంధతీదర్శనమున్
మానుగఁ గావించిరి స, న్మానితవిధ వాద్యు లగుచు ♦ మహిమ నెలంగన్. 96

క॥ సురలోకాధ్యక్షుఁడు భా, సురముగ నైవేద్యమొసఁగ ♦ సుధయు ఫలంబుల్
వరహేమపాత్రి నునిచెను, బరగ వధూవరుల కపుడు ♦ పరమప్రేమన్. 97

వ॥ అంత జగజ్జననీజనకులైన యప్పార్వతీపరమేశ్వరులకుఁ బ్రదక్షిణత్రయపూర్వ
కంబుగ నమస్కరించిన వారు గోడలిం గుమారుని గారవమున గౌఁగలించి
కృపావలోకనంబుల నాదరించి; రంత, 98

గీ॥ పార్వతీశంకరులతోడ ♦ భద్రపీఠిఁ, బరగ వసియించి రవ్వధూ♦వరులు ప్రేమ
నేత్రపర్వంబుగా నంత ♦ నిఖలసురలు, వారలను జూచి మ్రొక్కి రి♦వాంఛలూర.

సీ॥ ఈజగద్బాంధవు ♦ రాజశేఖరస్వర్శ, మొనసి యీపద్మిని ♦ యుప్పొసంగె
యిమ్మోఘునుతోడ ♦ నింపొందగాఁ గూడి, యీతటిన్నిభగాత్రి♦ఖ్యాతిగాంచె
ఈకళానిధితోడ ♦ నేకీభవించుచు, నీచంద్రికాహాస ♦ యొంచఁదనరె
నీసుధామందారు ♦ నీప్సితం బొదవఁగ, బొందియీనదఁబోఁడి ♦ పొలుపొసంగె
నీకుమారుని వరియించి ♦ యీకుమారి, సౌకుమార్యంబు రహిమీఱ♦చారులీల
ననుచుఁగొనియాడి రెల్లరు♦నతిశయమున, దంపతులఁజూచిలోచనో♦త్సవముగాగ.

వ॥ అంత సకలదేవత లాశ్చర్యంబు నొంద నుమాశంకరు లంతర్ధానంబు నొందిరి.101

ఉ॥ అంత వధూయుతంబుగ మ♦హాస్యుఁడు మంగళవాద్యఘోషముల్
స్వాంతము రంజిల న్వినుచు ♦ సర్వసురర్షులఁ బంచి యింద్ర క
ల్యాంతము ద్వారపాలకుల ♦ ద్వారముల న్నియమించి సమ్మదిన్
సంతసమొప్ప కేళిసద♦నంబును జేరె విలాసధుర్యుఁడై. 102

—✻ కుమారస్వామి దేవసేనతోఁ గేళిగృహమునఁ సుఖించుట ✻—

చ॥ చికిలిపసిండికాంతిగల ♦ చిల్కలకొల్కిను దీర్చినట్టి మే
ల్సకి నెలపట్టుమంచమున ♦ జాజులపానుపుపై గుహుండు కో
రిక కుచచంచరీకచికు♦రన్ రమణీమణి దేవసేనఁ గో
రికచిగురొత్తఁ గూడి చెల♦రేగ మనోహరకేళిఁ దేలుచున్. 103

సీ॥ అతివకు నొకకేల ♦ హారంబు లునిచెను, కలికికై నొకకేల ♦ గంధ మలఁదె
కోమరొప్ప నొకకేల ♦ కొప్పును సవరించె, పొందుగ నొకకేల ♦ పూలుముడిచె
నొకకేల తాంబూల ♦ మొసఁగెను పణఁతికి, చెక్కిలి నొకచేత ♦ నొక్కుమిగుల
మకరికాపత్రము ♦ లొకచేత లిఖియించె, కళ లంటి యొకచేత ♦ గడుఁజెలంగ
రవికముడియను నొకకేల ♦ రక్తి విడిచి, నీవి సడలించె నొకచేత ♦ నెలఁత కలిమి
యొక్కచేతను, గిలిగింత ♦ లొనర సలిపి, కాంత నెంతయు నొకకేలఁ ♦ గౌఁగిలించె.

వ॥ ఇట్లంతఃపురంబున దేవసేనాధిభుండు ప్రియాంగనతోడ కేళివినోదంబున నుండె; నంత పురందరుండును ముచికుందాది భూపాలకులను, బృందారకులను, ఋషివర్యులను యథాయోగ్యంబుగా కల్పవృక్షసముద్భవంబు లగు నవర్త్యమణిభూషణాంబరాదుల సంభావించి వారలనందఱ యథాస్థానంబుల కనిచి తానును శచీసుందరితోడ గృహంబున సంతోషంబున వసించె; నంత, 105

క॥ కతిపయకాలం బచ్చట, సతితోఁ గ్రీడింపుచుండి ♦ శరసంభవుఁ డా
శతమన్యునకుం గరుణా, మతితోఁ బ్రహ్మాండ ♦ దలఁచె వెసన్. 106

క॥ భూతగణంబులు పేర, వ్రాతంబులు గొలువ వివిధ♦వాద్యంబులతోఁ
ఖ్యాతిగ గృహంబు వెడలెను, గౌతుకమున నిందిరనగర♦గమనోత్సుకుఁడై. 107

వ॥ అప్పుడవ్వాద్యధ్వనులు విని హరి బ్రహ్మాదిదేవతలతోడ దేవసేనానిదండకుం జనుదెంచె; నంత మనోజవం బగు రథం బధిరోహించి షణ్ముఖుండు కృతస్తోత్రప్రణామ లగు నిఖిలదివిజులఁ దమతమవాహనంబు లధిరోహింప నియోగించిన,

క॥ వారందరు వాహనముల, నారోహణముం ఘటించి ♦ యరిగిరి వెంటన్
వారాశిఘోషమట్లను, వారక మోగెన్ సమస్త♦వాద్యస్వనముల్. 109

క॥ అరుదెంచి రపుడు కొందఱు, వరధవళచ్ఛత్రితతులు ♦ ధ్వజచామరముల్
కర మర్థిఁ గొనుచు వెంబడి, సరసీరుహబాంధవబింబ♦సంరోధముగన్. 110

వ॥ ఇవ్విధంబున విబుధసేనాధిభుం డమరావతీపురంబునకరిగి యగ్నిదగ్ధంబును శూన్యంబును నగు దానిం గనుంగొని సురశిల్పికుని బిలిచి యిది పూర్వప్రకారంబుగా రచియింపు మనవుడు నతండు నిమిషమాత్రంబున నట్లన నిర్మించె; నయ్యవసరంబున, 111

క॥ మురవైరిముఖ్యదివిజులు, సురవర్ధకి శిల్పమహిమఁ ♦ జూచి ప్రయోక్తన్
గర మాదరించి యతనిని, నరుదెంచిరి వానితోడ ♦ హరసుతుకడకున్. 112

వ॥ ఇట్లరుదెంచి యదియు విన్నవించిన, 118

గీ॥ వారివచనంబు లాలించి ♦ తారకారి, వాహనము డిగ్గి భాసురో♦త్సాహ మొప్ప
నతిమనోహరమైనట్టి ♦ యాత్మగృహముఁ, జేరి యందు సింహాసనా♦సీనుఁడయ్యె.

క॥ సురుచిరమణినిర్మితమై, నిరుపమ మగునట్టియాత్మ♦నిలయం బపుడున్
సురరాజవధూమణి శచి, పరమామోదమునఁ జేరె ♦ పణఁతులతోడన్ 115

వ॥ అప్పుడు షణ్ముఖుండు పార్శ్వవర్తి యగు చతుర్ముఖుం గని శతమఖునకుఁ బట్టాభిషేకంబుఁ జేసి శీఘ్రింబ రమ్మని యానతిచ్చినం గమలాసనుండు తదాజ్ఞ శిరంబున నిడికొని యపేక్షితంబులైన ద్రవ్యంబుల సంపాదించి యింద్రసదనంబున కరిగె; పుణ్యతరంబు లగు స్వచ్ఛోదకంబుల జంభభేది నభిషిక్తుం జేసి పట్టంబుఁగట్టి వానిచేతఁ బూజితుండై మగుడ గుహుసవిధంబున కరుదెంచె; నంత,

మ॥ చెలువొందఁగ సకలర్షిబృంద మొగి యాశీర్వాదముల్ సేయ, రం
భ లసత్ప్రీతి నటింపఁ, గిన్నరవరు ల్వాడంగ గీర్వాణులుం
గొలువంగా నిఖిలోపచారములతో నాకాద్రి కొల్వుండ సొం
పలరం గొండొకకాల మంత మదిలో హర్షంబు రంజిల్లఁగన్. 117

వ॥ దేవదేవుం డగు గుహుం జేరి తత్పాదారవిందంబుల కెఱఁగిన సంక్రందనుం గరుణించి యప్పార్వతీనందనుం డిట్లనియె. 118

క॥ పూర్వపరిగ్రహమునను న,ఖర్వశ్రీయుంబుఁ దనరఁ గాంచును మిగులన్
స్వర్వైభవ మని పలికి సు,పర్వాధిపు ననిచె నపుడు భవనంబునకున్. 119

వ॥ మఱియు హరిబ్రహ్మాదులను యథాస్థానముల కరుగ నియోగించి, నిజభవనద్వారంబుల వీరుల నిలిపి, కాంతాసమేతుం డగుచు, తారకాంతకుండును శుద్ధాంతంబును జేరి, యత్యంతసంతోషంబున నుండె; నిట్లు చిరకాలంబు స్వర్లోకంబున వసియించి, యంత స్కంధాచలంబున కరుగ నిశ్చయించి, 120

క॥ వైకుంఠాదులఁ దమతమ, లోకంబుల కనిచె సకలలోకేశ్వరుఁ డా
శ్రీకంఠసుతుఁడు కరుణా,లోకనమున వారల న్వలోకించి యొగిన్. 121

వ॥ ఇట్లు పనిచి షణ్ముఖుండు దేవీసమేతంబుగా నతిసుందరం బగు రథం బధిరోహించి మహాబలుం డగు వీరబాహుండు సారథ్యం బొనరింప వీరసేనాధిపులతోడఁ గైలాసంబున కరిగి యందు రథంబు డిగ్గి యాత్మజననీజనకు లగు పార్వతీపరమేశ్వరుల పాదపద్మంబులకుఁ బరమభక్తితోఁ బ్రణమిల్లి వారలచేత నుపలాలితుండై తదనుజ్ఞ నిజపరివారంబుతోడ స్కంధాచలంబుఁ జేరి యందు దివ్యసింహాసనాసీనుం డయ్యె. పరమశ్రావ్యంబును, పుణ్యతరంబును నైన యగ్గిరిజాకుమారువివాహం బెవ్వఁడేనియు శ్రద్ధాసమన్వితుండై వినిన, పఠించిన నతండు దీర్ఘాయుష్మంతుండును, పశుపుత్త్రకళత్రాదిసకలభోగధురీణుండును నగుచు వర్ధిల్లు; నిది సత్యం బీయర్థంబునకు గుహుండు సాక్షి యగుచుండు; సందియంబు లే దని చెప్పి సూతుండు వెండియు నిట్లనియె. 122

ఆ॥ హరకుమారు నాజ్ఞ నబ్జజహరిముఖ్య,సురవరేణ్యు లరిగి సుఖము దనర
నిజపదంబులందు నివసించి రెంతయు, గుహుని మదిఁ దలంచుకొనుచు నెలమి.

క॥ శూరుఁడు పెట్టిన బాధలు, సారెకు మదిఁ దలఁచి తలఁచి శక్రుండు మహా
వైరాగ్య మొంది నిందిత,నారీసంభోగుఁ డగుచు నలవదనుండై. 124

వ॥ మౌనంబున షణ్ముఖచరణకమలధ్యాననిష్ఠాగరిష్ఠుం డగుచు నుండె. 125

మ॥ అపు డాభావ మెఱింగి గీష్పతి సుప♦ర్వాధ్యక్షునిం జేరి తా
నుపదేశించె రహస్యమందు రమణీ♦ప్రోత్తుంగవక్షోజకుం
భపరీరంభసుఖైకకారణము వి♦భ్రాజత్ప్రసూనాస్త్రశా
స్త్రపరిజ్ఞానము సర్వము స్ఫుటవచః♦ప్రాగల్భ్య మింపారఁగన్. 126

వ॥ ఇ ట్లుపదేశించిన విని పంచశరకళావిజ్ఞానధురంధరుం డై పురందరుం డాత్మలోన,

చ॥ కలికిమెరుంగుచన్నుఁగవఁ ♦ గాఁగిటఁ జేర్చుచు వాంఛ లూరఁగాఁ
బలుచనిమోవికిం జిగురు♦పానక మాని విలాసినీమణిన్
గలయుట సౌఖ్యమెన్న మఱి ♦ కామినిఁ బాసిన సౌఖ్య మున్నదే
యిల నది గాన జన్మఫల ♦ మిందునిధానవపొందుఁ జూడఁగన్. 128

క॥ జ్ఞానైశ్వర్యబలంబుల,లో నెన్నఁగ పరమసుఖము ♦ లోకంబందున్
మానినిభోగమె సత్యము, మానిని నెడబాయ న్యాయ♦మా ధన్యులకున్?

క॥ కొందఱు ధనలోభంబును, బొందుచు కామినులపొందు ♦ పొసఁగ దని వృథా
నిందింతురు నీరసులై. సుందరిభోగంబుకన్న ♦ సుఖముం గలదే? 130

వ॥ అని యిట్లు విధంబున వితర్కింపుచు, నిజగురుం డగు గురుని గృహంబున కనిచి స్వారాజ్యంబునకు జయంతుని బట్టాభిషిక్తుం గావించి యహోరాత్రంబుల సుఖం బొందు సుందరీసురతక్రీడాపరాయణుండై యుండె; నప్పుడు, 131

క॥ స్వారాజ్యభరణమందు ను,దారనయప్రౌఢి మెఱయఁ ♦ దనరుచు సూనా
సీరియు నశేషవిద్యా,పారగు సురగురుని జూచి ♦ పలికె నొకతఱిన్. 132

మ॥ హరిపద్మాసనముఖ్యులౌ సురల ను♦ద్యచ్ఛౌర్యధౌరేయుఁడై
దురితాత్ముం డగు శూరుఁ డాత్మకృపియం♦దుం బంచి బాధించుటల్
ధర నేకర్మఫలంబుఁ జెప్పు మఖిలా♦ర్థజ్ఞానపారీణ! కాం
తుఁడె యీమత్ఫలమేమియుం బురుషు లెం♦దున్ గర్మముం జేయరే. 133

వ॥ అని యిట్లు జయంతుండు వినయనమ్రుం డగుచుఁ బ్రణమిల్లి యడిగిన సురగురుం డి ట్లనియె. 134

—* దేవతలకష్టములకుఁ గారణము సురగురుఁడు సెప్పుట *—

మ॥ మును దక్షాధ్వరమందు యజ్ఞవిభు శం♦భున్ సర్వలోకైకనా
థుని వర్జించి ముకుందుతోడ మనము♦న్ దుర్బుద్ధి హవ్యంబులన్
గొని భక్షించిన తత్ఫలంబు సమరో♦గ్రుం డైన యవ్వీరభ
ద్రునిచే గంటిమిగాదె నాఁడె యది వా♦క్రువ్వంగ ఘోరంబుగన్. 135

వ॥ తత్కర్మశేషంబు శూరపద్మవ్యాజంబున నిట్టిబాధం గావించెఁ; గర్మగతి నెవ్వారికిం గడవ నశక్యం బగు ననిన విని జయంతుండు మగుడ సురాచార్యున కి ట్లనియె. 136

క॥ వలువకుఁ బ్రథమతనూజుం, డల దత్తుఁడు హారుని బిలువ ♦ కధ్వరదీక్షన్
జెలఁగె నతఁడ పొందక త,త్ఫల మమరులు వొంద నేల ♦ తత్త్వజ్ఞనిధీ! 137

వ॥ ఈయర్థంబునందు నాకు సంశయం బయ్యె. దీనిం బరిహరింపు మని యడిగి నిలింపరాజసుతుండు తద్వృత్తాంతంబు క్రమంబున గురుముఖారవిందంబున నెఱింగి సంతుష్టాంతరంగుండై హృదయకమలంబున మహాదేవుం దలంచి శివనిందకుల నిరసించుచు నానందంబున రాజ్యపరిపాలనంబుఁ జేయుచుండె నని సూతుండు సెప్పిన విని శౌనకాదు లి ట్లనిరి. 138

క॥ స్కందగిరిఁ జేరి గిరిజా,నందనుఁ డట నేమి చేసె ♦ నవ్యసుధాని
ష్యందం బిటు గులుక వచిం,పం దగు నోసూత! యడియు ♦ మాకు వినంగన్.

వ॥ అనుఁడు రోమహర్షణి యిట్లనియె 140

గీ॥ వినుఁడు ఋషులార! శ్రీస్థాని, విష్ణు లగుచు, వరగుణమతల్లి సౌందర్యవల్లి లవలి
కన్యకను గార్తికేయుండు ♦ కౌతుకమునఁ, బరిణయించినకథఁ దేట♦పరతు మీకు.

వ॥ అనిన శౌనకాదు లిట్లనిరి. 142

క॥ అచ్చెలువజనకుఁ డెవ్వం, డెచ్చట దానిన్ వరించె ♦ నీశతనూజుం
డచ్చపలాక్షికి నెందున, వచ్చెన్ లవలీసమాఖ్య ♦ పల్కుము సూతా! 143

వ॥ అనిన మునిపుంగవులకు సూతుం డి ట్లనియె. 144

మ॥ పరగు న్వారిధి గాంచి కాంచి నగర♦ప్రాంతంబున న్వింతఁగాఁ
బరిపూర్ణాఖ్యపురంబు కాంచనమణి♦ప్రాకారసౌధావళీ
స్ఫురదుద్యానవనీసరోవరమహా♦భూభృన్మనోహారియై
యురుపుణ్యాస్పదమై శుభప్రదమునై ♦ ప్రోద్యద్రమావాసమై. 145

మ॥ ఒనరన్ త్వష్ట యనంతరత్న మగు ఖ♦ద్యోతున్ బ్రయత్నంబుతో
ఘనకాంతిన్ దగ సానదీర్చ గిరిమం ♦ గల్పించుచక్రభ్రమం
బున సాలంబు దనర్చు నప్పురమునం ♦ దభ్యున్నతస్ఫూర్తి న
ట్లను గాకుండిన దానితో నొరయ నేలా ♦ భానుఁ డశ్రాంతమున్. 146

చ॥ అనుగతపుష్పసత్వసము♦దంచితమై ఘనపత్రిధామరం
జనమునఁ బూని ఖేటవిల♦సద్విటపాలికి నాటపట్టునై
యనిశము చూడ్కికిన్ సఫల♦మై కనుపట్టుచు భూరిశాఖలన్
జనసుతిఁ గాంచు నప్పురము ♦ సాలము సాల మనంగఁ జెల్లదే? 147

చ॥ పరగఁగఁ దత్పురీపరిఖఁ ♦ బద్మముఖుల్ జలకేళి సల్పు త
స్ఫురుకుచకుంభసంకుమద♦కుంకుమపంకఘుమంఘుమాలిచి
స్ఫురదురుసౌరభోన్నతులఁ ♦ బొందుచు సారె రసాతలంబునం
దురగలు భోగు లంచుఁ జెలు♦వొందఁగఁ బేరు వహించు నెంతయున్. 148

సీ॥ బహుమనోహరములౌ ♦ పద్మాకరంబుల, పద్మాకరంబులౌ ♦ భవనములును
భవనగప్రతిమాన♦భవ్యసౌధంబుల, సౌధాశనద్రుమా♦సారవళుల
సారవనిఖలవా♦ద్యోరుమార్గంబుల, మార్గణగణముల ♦ మనుచు ధనుల
ధనురుదారప్రౌఢిఁ ♦ దనరు ధార్మికులను, ధార్మికగోష్ఠికిఁ ♦ దగినఘనుల
ఘనసమీరసదృశ♦కరినారిరాజుల, రాజులకును మనసు ♦ రంజిలంగఁ
జేయు నప్సరంబు ♦ శేషాహికైనను, బొగడ నలవియగునె ♦ భూతలమున. 149

సీ॥ అరయ జడాత్మత ♦ నంబుదానములంద, దోషాకరాసక్తి♦తోవలయంద
ఖలసంప్రయోగంబు ♦ కలమురాశులయంద, యప్రతిష్ఠయుఁ బంక,జాళులంద
బహుతరభంగాప్తి ♦ పాథోనిధులయంద, పరగ ద్విజిహ్వత ♦ ఫణులయంద,
పాటింప వక్రత ♦ బాలచంద్రునియంద, స్నేహక్షయము దీప♦శిఖలయంద,
యురుతమోయోగ మద్రికం♦దరములంద, కార్శ్యమింతయుఁ దిలకింప♦గగనమంద
కానఁబడుగాని యొక్కింత♦గ్రమ్మర కొమరు,గనఁబడదు సువెప్ప తెప్పురీ♦జనములందు.

వ॥ ఆనగరంబున కనతిదూరంబున, 151

క॥ నానాతరుశోభితమై, మానిత రేణ్యులకు నాశ్ర♦యపదం బగుచున్
భానుపథ మంటి ప్రోన్నతి, మానుగ లవలీనగంబు ♦ మహిమఁ జెలంగెన్. 152

క॥ ఆనగము సమీపంబున, మానితధనధాన్యపూర్ణ♦మందిరుఁ డలరున్
భానునిభభుజవిరాజిత, నానారిపుతముఁడు శబర♦నాయకుఁ డొకఁడున్. 153

క॥ నిరపత్యుండై యాతఁడు, నిరపాయవిషాదమునను ♦ నిరతము సుగుణా
కరయైన వధూమణితోఁ, జిరకాలము పుత్త్రవాంఛ ♦ జేయుచు నుండెన్. 154

మ॥ అతిరమ్యం బగు నమ్మహానగవన♦ప్రాంతంబునందున్ జగ
న్నుతచారిత్రుఁడు బ్రహ్మబోధపరిపూ♦ర్ణుండున్ మహాసత్వసం
యుతుఁ డీశార్చనసక్తచిత్తుఁడు శివా♦ఖ్యుం డొక్కమౌనీంద్రుఁ డం
చితనిష్ఠన్ బరమాద్భుతంబుగఁ దప♦శ్శ్రీధుర్యుఁడై యుండఁగన్. 155

క॥ అత్తరి మునిచెంగటికిం, జిత్తము రంజిల్ల వింత♦చెలువు దలిర్పం
గొత్తపసిండినగల్ దను,కొప్పడు మేన నొకహరిణి ♦ గొబ్బున వచ్చెన్. 156

వ॥ ఇట్లు వచ్చిన యక్కురంగిని మునిపుంగవుం డంగజానలపరిప్లుతాంగుండై కనుం
గొనియె; తదవలోకనమాత్రంబున నయ్యేణి గర్భంబు ధరించి యాశ్చర్యంబుగా
లవలీకుండమధ్యంబున బాలికామణిం గనియె. 157

గీ॥ కని విజాతియైనట్టి♦తనయ నపుడుఁ గాంచి భయవిహ్వలత నొంది ♦ గానఁ బఱచె
నంత నబ్బాల లవలీకుం♦జాంతరమున, రోదనం బిడఁ గలకంఠ♦నాద మొప్ప. 158

—* లవలీకన్య యొకనిషాదునింటఁ బెరుగుట *—

వ॥ ఆసమయంబున నిషాదపుంగవుండు ప్రియంగుకేదారంబుఁ గనుంగొన నచ్చటికి

వచ్చి రోదనధ్వనిం జేయు హేమరుచిరాంగి యగు నబ్బాలికం గనుంగొని
కుతూహలాశ్చర్యభరితుండై. 159

గీ॥ దానిఁ గొనిపోయి వేగంబ♦దయదలిర్ప, నిజవధూమణికై నిడి♦ నెయ్యమునను
పుత్త్రికోత్సవమొనరించెఁ♦బాలతితోడ, పుత్త్రికనుభామపోషించెఁ♦బాల్పెసంగ.

క॥ బాలామణి నానాఁటికి, లీలాగతి వృద్ధిఁబొందె ♦ లేఁదీవ వలెన్
బాలేందురేఖ చందము, లాలితలావణ్యసుగుణ♦లక్షణనిధియై. 161

మ॥ చెలులం గూడును, బంతులాడు, పదమం♦జీరధ్వనుల్ మ్రోయఁగా
జెలగుం బాటలు పాడు, ముగ్గులుకున్♦సింగారము ల్సేయు, బొ
మ్మలకున్ గుజ్జనగూళ్ళవండు, లతలం♦ బల్మారు పోషించు నా
కలకంఠీమణి తల్లిదండ్రు లలరం♦గా బాల్యలీలారతిన్. 162

వ॥ ఇట్లు బాలక్రీడల ద్వాదశవత్సరంబులు జరిగె. 163

ఉ॥ అంతఁ బుళిందమాళితన♦య న్నయనద్వయనిర్జితాంబుజన్
జెంతకుఁ జేరఁబిల్చి కృపఁ ♦ జేసి మృదూక్తుల బుజ్జగింపుచున్
సంతస మొప్పఁ గొజ్జమడి♦చక్కికిఁ గావలిబంచె, బంపినం
గాంత వయస్యతోడ నటు ♦ గ్రిక్కునఁ బోయి విలాస మొప్పఁగన్. 164

శా॥ మంచం బెక్కి ఝణంఝణారవరణ♦న్మంజీరియై కంకణో
దంచన్నిక్వణము ల్సెలంగ విలస♦ద్ధమ్మిల్లముల్ వీడఁగాఁ
జంచల్లోచనచంద్రికల్ వెలయ నా♦ చంద్రాస్య చాతుర్యముల్
మించం జారువిపంచికాధ్వనుల నెం♦తే దోలె నప్పక్షులన్. 165

క॥ మునులార! వినుఁడు సెప్పెద, ననుపమలవలీనగంబు♦నందు జనించన్
వనితకు లవలీనామము, దనరెన్ వినుతింప మాని♦దైవగణంబుల్. 166

క॥ నవవికచపద్మనయనను, లవలీకన్యాలలామ ♦ లావణ్యవతిన్
భువిఁ బరిణయించు శరవణ,భవుఁ డాస్కందాద్రినుండి ♦ పరమప్రేమన్. 167

క॥ పరిపూర్ణపురనగంబున, కరుదెంచెన్ వెలువెసంగ ♦ నాసమయమునన్
సురమౌని యథేచ్ఛాసం,చరుఁ డగుచు న్వచ్చి లవలి♦శైలంబునకున్. 168

వ॥ లావణ్యవతి యగు లవలిం గనుఁగొని గుహుపత్ని యని మనంబునఁ దలంచి
పరమభక్తి నద్దేవికి నమస్కరించి యప్పర్వతంబుననుండి పూర్ణాఖ్యనగరమహీ
ధరంబున కరుదెంచి యందు దేవదేవుండైన స్కందునిం గని కృతవందనుం
డగుచు బృందారకమునిపురందరుండు తారకాంతకునకు నత్యంతసంతోషంబుగా
లవలీకాంతవృత్తాంతంబునంతయుఁ దెలిపి యంతరిక్షపథంబునఁ గ్రిమ్మఱి యథే
చ్ఛం జనియె; నంత, 169

—* కుమారస్వామి లవలీకన్యను వివాహమాడ యత్నించుట *—

క॥ సుకుమారమూర్తి గుహుఁ డా, సుకుమారతనూవిలాస♦సుదతీమణినిన్
వికచాబ్జముఖిని లవలీ, శుకవాణి వరింపఁ దలఁచి ♦ సురుచిరలీలన్. 170

సీ॥ బాలేందుసంకాశ♦ఫాలభాగంబులో, కర్ణాంతనేత్రయు♦గ్మంబుతోడ,
కంబురేఖను గేరు ♦ గళవిలాసంబులో, చంద్రికాచారుహా♦సంబుతోడ,
శ్రవణకుండలిమణి♦చ్ఛవిసముత్కరములో, సురుచిరకాంచనాం♦బరముతోడ,
ధృతబాణకార్ముక♦తతభుజలతలతో, నతులవిస్ఫురదలం♦కృతులతోడ,
మదనశతకోటిసౌందర్య♦మహిమతోడ, కౌనురప్రాయంపురాజ♦మాషమునుబూని,
లవలిగిరికిని జనుదెంచి ♦ లవలిఁ గాంచి, శరభవుఁడు వల్కె వరసుధా♦సరసఫణితి.

ఉ॥ ఎవ్వతె వీవు చంద్రముఖి ♦ యెవ్వనిపుత్త్రివి నామ మెద్ది ని
న్నివ్వని కొల్లపైరుకడ ♦ నీగతి కావలియుండఁ బంచువాఁ
డెవ్వఁడు తేనెలూర వచి♦యింపుము లజ్జఁ దొలంగి నీదు లే
నవ్వు ముఖాబ్జ మొప్పి లల♦నా! ననుఁ జూడుము సుప్రసన్నతన్. 172

వ॥ నీవు విజనం బగు కాననంబున నుచితం బెఱుంగుదువు గాన, 173

క॥ మృగయాయాసముచేతను, మగువా! శ్రమపడితి నీదు♦మధురాధరబిం
బగతం బగు నమృతం బా, నఁగ నిమ్ము రహస్య మగు వ♦నస్థలి నిచటన్. 174

వ॥ అని యిట్లు కుహనారాజకుమారుం డగు కుమారుండు నర్మాలాపంబులు పలుకు
సమయంబున, 175

మ॥ ప్రమదం బొప్పఁగ వాద్యముల్ మొఱయ ద♦ర్పస్ఫూర్తిమై సారమే
యములున్ వెంబడి రా ధనుర్ధరులు కూ♦రాకారులౌ భిల్లులె
ల్ల మహాభీకరలీలఁ గొల్వ మృగఖే♦లన్ వ్యాధనాథుండు వ
చ్చె మదిం గూర్మి దలిర్ప ♦ నాత్మజను వీక్షింపంగ నచ్చోటికిన్. 176

ఉ॥ అత్తఱిఁ గార్తికేయుఁ డఖి♦లామరవంద్యుఁడు దానిఁ జూచి యు
ద్యత్తరలీలఁ జింత శమి♦తాతపమై తగ నీడఁ జేయుచున్
గాత్రగ వేగివృక్షమయి ♦ గొబ్బున నిల్చె మహాద్భుతంబుగన్
నత్తరుశాఖలెల్ల నఖి♦లాగమజాలము లయ్యెఁ జయ్యనన్. 177

క॥ వచ్చిన యాశబరాగ్రణి, మచ్చిక దనరంగ తనకు♦మారీమణికిం
దెచ్చిన మధుఫలపిష్టము, లిచ్చి సుధాఫణితి ననున♦యించెన్ గూర్మిన్. 178

కం॥ వానిభటబలము చెంగట, మానుం గని చోద్య మంది ♦ మన మెన్నడు నున్
గానము గద యీతరు వని, దానిన్ ఖండింప మదిని♦దలఁచిన యంతన్. 179

వ॥ వారల వారించి యప్పుళిందవరుండు పుత్త్రినిం గనుంగొని యిట్లనియె. 180

క॥ ఈతరువర మిచ్చటి కే, రీతిం జనుదెంచె నమ్మ! ♦ ప్రీతిసెలంగన్
శీతలతఁ జేయునే యిది, శీతాంశునిభాస్య! నీడ♦చే నీ కిపుడున్? 181

ఆ॥ అనుడు తండ్రిం జూచి • యాచంద్రముఖి పల్కె, నీమహీజ మన్న • నెఱుఁగ విచట
నేమిమాయ వొడమెనొక్కొ • యిప్పుడు సూపట్టె, భానుకిరణపంక్తి • బారకుండ. 182

వ॥ అనిన తనయపలుకులు విని నిషాదవర్యుం డిట్లనియె. 183

మ॥ వనమధ్యంబున నిన్నుఁ గంపహము భవ్యప్రోన్నతిన్ మించి నీ
కనపాయంబుగ నీడఁ జేయుచు స • హాయంబై యభీష్టార్థముల్
దనరం జేయుట వల్లినాథ్యనఁ దగన్ • దన్వంగి! చిత్తంబునం
దు నొకింతేని భయంబు దీనిపలనం • దోఁపంగ నీ కేటికిన్? 184

వ॥ అనపాయంబగు నీడఁ జేయుచు, సహాయంబై యుండ నిమ్మని యిట్లు భిల్లవల్ల
భుండు వల్లీదేవియుల్లంబు రంజిల్లఁ బలికి యంత వనాంతరంబునకుం జనియె;
న ట్లతండు సపరివారంబుగాఁ జనిన యనంతరంబ, 185

ఉ॥ ఆనగజాత్మజుండు గుహుఁ • డాతరురూపము మాని తోడనే
మానవనాథరూపమయి • మంజులలాస మెసంగ పూర్వము
ట్లానలినాయతాక్షిఁ గని • యంచితచాటువచోధురీణతన్
మానిని గాంగిఁ లివ్వనుచు • మాటికిఁ బ్రార్థనఁ జేసె నర్మిలిన్. 186

వ॥ ఇట్లు ప్రార్థించిన యిందీవరనయన నయవినయభరితాంతరంగయై వదనారవిం
దంబు వాంచి మరందంబులు గ్రవ నిట్టూర్చెను. 187

మ॥ జగతీమండలి నేను హీనకులజన్ • సంప్రీతి నాతండ్రి పం
పంగ నిచ్చోట ప్రియంగసస్యచయమున్ • బాలింతుఁ బ్రీతిమిం
చఁగ నీ వుత్తమరాజనందనుఁడ వ • స్మత్తారతమ్యంబు గాం
త గణింపన్వలదే వచింప నేలన్ • ధర్మంబె నీ కీమెడన్? 188

క॥ బలగర్వోన్నతి మీఱంగ, వెలయుచు రిచ్చట పుళింద • వీరులు నిను వా
రలు గాంచిరేని నోర్వరుఁ, బలువడి దండింతు రవల • బరువిడుము వడిన్. 189

వ॥ ఇవ్విధంబున నక్కలకంఠి కపటరాజకుమారుం డగు నక్కుమారునితోఁ బలుకు
నంతలోన, 190

క॥ నానామృగములఁ బొరిగొని, మానితవాద్యములు మొఱయ • మగుడి యచటికిన్
సేనాన్వితుఁడై వచ్చెను, భూనుతవిక్రముఁడు శబర • పుంగవుఁడు వడిన్ 191

వ॥ తదాగమనం బెఱింగి, 192

శా॥ కేలం దండముఁ బూని తొట్రిలఁగ నం • ఘ్రిద్వంద్వముల్ ప్రోవనుల్
వ్రేలాడన్ పలితోత్తమాంగము సము • ద్వేలంబు కంపింపఁగా
మీఱ్రిలన్ వృద్ధమహీసురాకృతిని సొంపుల్ మీఱఁగాఁ దాల్చి వ
ల్లీలావణ్యవతీమనోహరుఁడు ని • ల్చెన్ విస్మయం బొప్పఁగన్. 193

వ॥ ఇట్లు వృద్ధధరామరవేషంబున నావనచరవల్లభుండు మెల్లమెల్లనం జనుదెంచి భిల్లవల్ల
భునకు విభూతి యాశీర్వదించి యిచ్చిన నతం డావృద్ధునిం గని బ్రాహ్మణా!

నీ వెందుఁ బోవలయు నపేక్షితం బెయ్యది యని యడిగిన, 194

—* కుమారుఁడు వృద్ధభూసురుఁడై లవలిని మోసగించుట *—

ఆ॥ అనియె వృద్ధవిప్రుఁ ♦ డా నిషాదునితోడ, నాఁకటఁ బుట్టి వెట్టి ♦ వస్తునాఁడు
కూర్మిఁ దీర్థమునకుఁ ♦ బోవఁగ వచ్చితి, నిన్నుగే ద్రిమునకు ♦ సన్నుతగుణ! 195

క॥ అనవుఁడు విని శబరాగ్రణి, యనియెన్ ద్విజవర్య! కుఱికు ♦ ముఖమంగళ్ళా
వన మగు నీతీరంబున, ననుదినము సహాయ మగుచు ♦ నస్మత్సుతకున్. 196

క॥ అని పలికి కూర్మితనయకు, మునువలెను ఫలాను లొసఁగి ♦ మోదం బెసఁగన్
దనభటసమువాయముతోఁ, జనియెఁ బుళిందాధ్యుఁ డాత్మ♦సదనంబునకున్. 197

ఉ॥ అంతట వృద్ధభూమిసురుఁ ♦ డంగజతాపయుతాంతరంగుఁడై
కాంతను జూచి, యోవికచ♦కంజదళాక్షి! బుభుక్షుధార్తతన్
శ్రాంతి జనింప నన్నిపుడు ♦ సత్కరుణామతి బ్రోవు మన్న న
త్యంతకృపామతిన్ మధుఫ♦లాదులు నర్థి నొసంగ వేడుకన్ 198

వ॥ తాను భుజియించి పానీయం బడిగిన, 199

ఆ॥ వనిత యనియె విప్ర♦సత్తమునితోడ నీ, యదిరిసత్తకంబు ♦ నవలఁ బోవ
వికచపద్మయుక్త♦ మొకసరోవర మొప్పు, నందు మధురజలము ♦ లాని రమ్ము.

వ॥ అనిన వృద్ధుం డిట్లనియె. 201

ఆ॥ మార్గ మెఱుఁగ నేను, మధుకరనిభవేణి, ముసలివాఁడ నాకు ♦ మోదమెసఁగ
త్రోవఁ జూపు మిపుడు ♦ తోడను జనుదెంచి, తరుణి! నీకు చాల♦ధర్మమగును.

చ॥ అన విని కీరవాణి కరు♦ణార్ద్రమనస్కత వృద్ధవిప్రుఁ దో
డ్కొని చని చూపెఁ జెంగటను ♦ గోమలఫుల్లసరోరుహోల్లస
ద్ఘనమకరందబిందునవ♦గంధధురంధరతుందతుందిల
ధ్వనదళిపుంజమంజురవ♦ధామము నల్ల సరోలలామమున్. 203

క॥ జరఠద్విజుఁ డాకమలా, కరమున నాకంఠపూర్తి♦గా సలిలంబుల్
గర మర్థిఁ గ్రోలి క్రమ్మఱ, నరుదెంచి సరోజనేత్రి ♦ కనియెన్ ప్రేమన్. 204

మ॥ కమలాక్షీ! జలతృష్ణ దీఱె నిపు డిం♦క న్నీదు సంభోగరూ
పమహాతృష్ణ జనించె మాన్పఁగదవే ♦ బాగైన నీయోష్ఠబిం
బమరందంబులు గ్రోల నిమ్ము కరుణన్ ♦ బర్వేందుబింబాననా!
ప్రమదారత్నమ! నీపదాబ్జములకుం ♦ బల్మారు నే మ్రొక్కెదన్. 205

గీ॥ మారుఁ డలరుతూపులు బలు♦మారు మీఁద
నేయఁ దొడఁగె నుపేక్షింప ♦ న్యాయమగునె?
కాంత! కౌఁగిటఁ జేర్పు మే♦కాంతమందుఁ
గొమ్మ! విడనాడ కిపుడు [illegible]♦గొమ్ము సన్ను. 206

శా॥ ఏలే సిగ్గు కురంగలోచన! పరా ♦ కేలే సరోజాననా!
యేలే నిర్దయబుద్ధి నాపయి చలం బేలే కటాక్షింపవే
డోలాతాలరసాలసాలవనిలో ♦ నెట్లోర్తు నీమన్మథ
జ్వాలాపాలికి సన్నగాలికిని కూజన్మత్తభృంగాళికిన్. 207

వ॥ అని యివ్విధంబున ననంగశరసంఘాతజర్ఝరితాంగుండై జరద్ధరామరుండు పలికిన విని యక్కలికి యిట్లనియె. 208

క॥ భూసురుఁడ వీవు వృద్ధువు, భాసురవిజ్ఞాననిధివి ♦ పలుమరు ప్రణుతిన్
జేసెద నని పల్కెదు నా,తో సరసములాడ నీకుఁ ♦ దోసము చనుమా. 209

క॥ అదిగాక యస్మదీయులు, కదపడి నినుఁ జూచిరేని ♦ ఖర్జింతురు నే
నిదె ముందరిత్రోవను బో,యెద నీవును వెనుక రమ్ము ♦ స్వేచ్ఛ జెలంగన్. 210

వ॥ అని యిట్లు పలికి యలరువిలుకానిములికి యగు నక్కలికి రాయంచనడ లడర ప్రియంగుకేదారంబు సేరె నని సూతుండు పలికిన శౌనకాదులు విని యవ్వలి వృత్తాంతం బడుగుటయు. 211

మ॥ మరుదారాధ్యపదాబ్జభక్తజనతా♦మందార! కారుణ్యసా
గర! కాల్యాణనిధానమూర్తి! భుజగ♦గ్రైవేయభూషోజ్జ్వలా!
మురభిత్పూజిత! దానశౌర్యవిలస♦న్మర్త్యాగలక్ష్మ్యంద్రి భా
సురచిత్తాంబుజపద్మబాంధవ! భవా! ♦ స్ఫూర్జత్ప్రభావాన్వితా! 212

క॥ చంద్రాహ్వకుందశారద, చంద్రార్కమణిప్రకాశ ♦ చారుశుభాంగా!
చంద్రార్కవహ్నిలోచన!, చంద్రికాభరణ! మోక్ష♦సంపత్కరుణా॥ 213

మాలిని॥ దృహిణముఖదురాపా♦ స్తోకదివ్యస్వరూపా
బహుళజనితకోపా♦పాస్తదైత్యావలేపా
తుహినఘృణికలాపా♦దూరితాశేషపాపా 214
మహితకుధరచాపా ♦ మానచిత్తప్రదీపా!

గద్య:

ఇది శ్రీమదిందుధరసుందరపాదారవిందార్పితహృచ్ఛతపత్త్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
యెల్లనార్యపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతం బైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున దేవ
కాండంబునందుఁ బ్రథమాశ్వాసము

శ్రీశివాయ గురవే నమః.

శ్రీ స్కాంద మహాపురాణాంతర్గత

శివరహస్యఖండము

దేవకాండము.

ద్వితీయాశ్వాసము

దేవాంబానందన

మోదప్రద భక్తలోక♦ముక్తినిధానా!

వేదాంతవేద్య కలుష

చ్ఛేద శశాంకామలాంగ ♦ శ్రీశివలింగా! 1

వ॥ అవధరింపుము శౌనకాదిమహామునులకు సూతుం డిట్లనియె. 2

శా॥ ఆలీలన్ లవలీలతాంగి జన నె♦య్యం బొప్పఁగా వెంటనే

యాలోకైకశరణ్యుఁ డీశతనయుం ♦ డంచద్గతిం బోయి ప్రో

న్మీలత్కామశరాగ్నికీలములకున్ ♦ మే నోర్చకే జ్యేష్ఠు నా

ర్తాళిత్రాణకృపాగరిష్ఠుని గజేం♦ద్రాస్యుం దలంచె న్మదిన్. 3

వ॥ ఇట్లు తలంచినమాత్రంబున, 4

సీ॥ మధుసారభభ్రమన్ ♦ మధుకరఝంకార, కమనీయగండభా♦గములతోడ

కులమహీధరకూట♦కుట్టాకపటుతర, ధవళాంశుదంతకుం♦తములతోడ

గగనకల్లోలినీ♦కమలనాళోచ్ఛేద, చటులప్రశస్తహ♦స్తంబుతోడ

భుజగలోకాధీశ♦భూరిస్ఫుటాకార, కరపాదవిన్యాస♦గరిమతోడ

ప్రళయకాలాంబుదనినాద♦భాసమాన, భీషణోదారఘీంకార♦ఘోష మొప్ప

మత్తవేదండరూపమై♦ మహిమ నిలిచె, నెదుట గజముఖుఁ డద్భుతం♦బొదవ నపుడు.

మ॥ కరిరాజాననుఁ డవ్విధంబున మహా♦గంధద్విపాకారమై

యురువేగంబున రాగ పద్మముఖి యా♦యుద్దండవేదండవి

స్ఫురణం గాంచి భయంబునన్ గుహుఁ గృపాం♦భోరాశినిం జేరి సిం

ధురభీతిం దొలఁగింపు దేవ! యిదె సే♦తున్ దావకాజ్ఞంగతున్. 6

—* కుమారుఁడు నిజరూపమున లవలితో సుఖించుట *—

వ॥ అని శరణాగతయై దరిఁ జేరినం గటాక్షించి యక్కాంత కభయప్రదాతయై వృద్ధ

భూసురుండైన యాషణ్ముఖుండు గణనాథునకు నమస్కరించి వేడిన నగ్రజవదనుండు తదూపంబు పసంహరించి యంతర్ధానంబు నొందెను; నంత నిజగృహంబుఁ జొచ్చి,

మ॥ తరుణీయం బగు నవ్వనాంతరమునన్ ♦ రాజీవపత్రేక్షణన్
గొఱురొప్ప స్మేరగొప్పు దువ్వి నగుచెక్కుల్ల్ ముక్కి సీత్కారనా
దములం గుల్కఁగ పల్లవాధరమునం ♦ దంతక్షతల్ జేసి నె
య్యము మీరంగను గౌఁగిలించె గుహుఁ డాప్యాయంబున దేలుచున్. 8

వ॥ ఇట్లుండు షణ్ముఖుం డగు నప్పనదేవుని గని భయంపడి లేచి పరమామోదంబునం బ్రణమిల్లి యు జలిహస్త యగుచు నమ్మృగేక్షణాణి యి ట్లనియె. 9

క॥ కందార్పవిందుగ నీదృశ,సుందరరూపంబు మున్న ♦ చూపక నీ వి
ట్లందుకు వంచించితి నను, నిందుకళాధరకుమార! ♦ యిష్టార్థకరా! 10

వ॥ అనుమానింపకు; భవద్విలాసంబు గనుంగొన నాశ్చర్యకరంబైనయది యని సుధారసంబులొలుకఁ బలికి లవలీదేవి శరవణోద్భవుని సంస్తుతించిన స్కందుండు మందస్మితవదనారవిందుం డగుచు ని ట్లనియె. 11

గీ॥ తరుణి! వినుము విష్ణు♦తనయవు మును నీవు! నన్నుగూర్చి తప మొనర్ప భక్తి
యేను మెచ్చి నీయ♦భీష్ట మీడేర్పఁగఁ, గూర్మితోడ నిన్నుఁ♦గూడి తిపుడు. 12

క॥ రమణీ! ప్రియంగు కేదారమునకుఁ బొమ్మిపుడు నీవు ♦ రయమున నేనున్
గ్రమమున వచ్చెద నవ్వుడు, కమలానన యాలకించి ♦ కడురాగమునన్. 13

వ॥ ప్రియవల్లభునకు నమస్కరించి యతనికిము న్నా కేదారంబుఁ జేర నచట, 14

ఉ॥ కాంతను దద్వయస్య కని ♦ కంజవిలోచన! యెందు బోయితే?
యింత విలంబ మేల? మది♦ నేకుగా! సెప్పఁగదే యటన్న నా
యింతి వచించె నోసఖియ! ♦ యేను వినోదముగా తటాకమం
దొంతయుఁ గ్రీంకు వాంఛ జని♦యుంపఁగఁ బోయితినమ్మ నావుడున్. 15

సీ॥ చక్కని లూనుని♦చక్కరనెమ్మోవి, పరిశుద్ధి బాగమ్యోఁ ♦ బద్మగంధి
నిండుచందురుఁబోలు ♦ నీమోమునందున, స్వేదబిందువులొప్పఁ ♦ జిగురుబోణి
వెన్నెల వెదజల్లు ♦ వెడదకన్నుఁగవ, కెంపుసొంపు వహించు ♦ కీరవాణి
ఘననీలరుచు లొప్పు ♦ కప్పుపెన్నెరిగొప్పు, వదలవింతగ యయ్యె ♦ వారిజాక్షి

గీ॥ యెంతఁ బడలితివే బాల! ♦ యేకతంబ, యరిగి యక్కాసారవరమునకును,
అధికసాహసమును బూని ♦ తబ్జనయన! యనుచు నర్మోక్తు లాడెవ♦యస్య యంత.

వ॥ ఇట్లాడిన చెలికత్తెపల్కులు విని వల్లీపల్లవాధరి నిజకృత్యంబు శంకించుచు న త్తరుణి కి ట్లనియె. 17

క॥ ఇందునిభానన! నాపై, నిందారోపణము సేయ ♦ నీతి యగునె? నీ
కందోయికి నకటా! నా,యందము వెగటయ్యెనే న♦వాంబుజనయనా! 18

వ॥ ఇవ్విధంబున నన్యోన్యంబు నాసుందరులు వివాదించు నవసరంబున, 19

క॥ మృగయావ్యాజం బలరంగ, జగదీశుండు షణ్ముఖుండు ♦ శరచాపధరుం
డగుచుం జనుదెంచి యట న,మ్మగువల గని యిట్టు లనియె ♦ మంజులఫణితిన్.

ఉ॥ బాలికలార! యిచ్చటికి ♦ భద్రిగజం బరుదెంచె మద్భుజా
భీలశరా సముక్తశర♦బృందవిరాజితసర్వగాత్రమై
చాల పరాభవంబునను, ♦ జాడ నెఱింగితిరేని మీర లి
వ్వేళ వచింపుం డన్న నలి♦వేణి వయస్య వచించె నంతయున్. 21

క॥ నీసరిశూరునితోడను, భాసురముగం బల్క పొమ్ము ♦ భవదీయభుజో
ద్భాసితశౌర్యం బెట్టిది, మాసన్నిధియందు నుడువ ♦ మాటికి నీకున్. 22

వ॥ అని పల్కి సఖి తనమనంబున, 23

మ॥ ఇతం డెంతే యిభరాజమార్గణమిషం ♦ బెంపొంద నేతెంచి యీ
యతివం జూచుచు నున్నవాండు మదిమో♦హం బొప్ప యిక్కాంతయున్
గుతుకం బొప్పంగం జూచుచున్న దితనిం ♦ గోర్కెం దగ న్వీరియం
దతిసందేహము దోంచుచున్న దని రో♦షావేశము న్మీఱంగన్. 24

వ॥ అంత యాసఖి నిజకేదారంబునకుం జనియె; మయూరధ్వజుండు దానివెంటం
జని మృదూక్తుల ని ట్లనియె. 25

క॥ వలవదు కోపము సుదతీ, చెలువా! మీయిరువురకును ♦ జిత్తం బలరన్
వలయు నభీష్టము లొసంగెద, నళినాక్షి కటాక్షదృష్టి ♦ ననుం జూడంగదే! 26

వ॥ అనిన నద్దేవదేవునివచనంబులు విని వనజలోచన యి ట్లనియె. 27

క॥ లోలుండవోలె మృగాక్షిని, చాలం జూచెద వ దేల ♦ జనపాలక! యీ
బాలిక నిషాదకన్యక, నేలాగున దీని నిశ్చ♦యించెదు మదిలోన్? 28

క॥ బహుతపము సేసి వ్యాధుం, డహిశయనునిసత్కృపాక♦టాక్షముచేతన్
రహిమీఱం గనియె దీనిన్, మహిపుత్రికగాగ నృపకు♦మారకతిలకా! 29

వ॥ అనిన పార్వతీనందనుం డి ట్లనియె. 30

క॥ భిల్లకులోద్భవ యనుచున్, వల్లిం జులకంగ నాడ♦వచ్చునె మగువా?
ముల్లోకంబులకామిను,లెల్లం జెలికాలిగోరి కె♦నయె? వినుమా. 31

ఉ॥ ఆనయనాంబుజాతయుగ ♦ మామధురాధరబింబవిభ్రమం
బానగుమోముచక్కదన ♦ మాకుచకుంభవిలాసవైభవం
బాజఘనాకటీవిభవ ♦ మావడ యాజడ యాయొయార మా
హా నుతియింపంగాం దరమె ♦ యాచతురాస్యునకైన ధారుణిన్. 32

చ॥ పలికెది దేమి యింక విను ♦ పంకజలోచన, తాళంజాలం బూ
విలుతుశరాళి కేను, వలి♦వేణిని శీఘ్రిమ తెచ్చి కూర్పు మా

జలరుహగంధి, నిర్దయత • జవ్వని నాకును గూర్పవేని సొం
పలరఁగఁ జూపు చిత్రపట•మందున నైన లిఖించి యిచ్చెదన్. 33

వ॥ అనిన యతనిపలుకులు విని సఖులలామంబు నీవంటి యభిమానశాలి కిది యుచితంబుగా దని యి ట్లనియె. 34

—* కుమారుఁడు రాకుమారరూపమున లవలిం గలియుట *—

చ॥ వదరగ నేల నీ విటుల • భామినిఁ దోడ్కొని తెత్తు నిప్పిం
పొదవఁగ వేగ నీకడకు • నుండుము వేడుకమీఱ నివ్వనిన్
సుదతిని నన్ను జూచినను • శూరులు భిల్లులు బాధసేతు రీ
పదియు నెఱింగి సారసద•ళాక్షిని బ్రోవుము సావధానతన్. 35

వ॥ అని యిట్లు కర్ణరసాయనంబు లైన వచనంబులు పలికి నిమిషమాత్రంబున నాసఖిలలామంబు లవలీసవిధంబున కరిగి ప్రణమిల్లి యి ట్లనియె. 36

క॥ నీరూపురేఖఁ గనుఁగొని, యారాజవతంసతనయుఁ • డారామమునన్
మారునిబారికిఁ జిక్కెను, గూరిమి విభు నతని నేలు•కొమ్మా కొమ్మా! 37

వ॥ అని యిట్లు తదభిలాషంబుల విశేషించి యక్కామినికిం దెల్పి యాసుందరిం దోడ్కొని తెచ్చి యారామంబున నొక్కచో నిలిపి వయస్య పుష్పాపహారవ్యాజంబున నవ్వలకుం జనియె; నంత, 38

మ॥ చెలువు న్మీఱ గుహుండు వచ్చి లవలిం • జెంతన్ విలోకించె, నా
జలజాతాక్షియు, దేవదేవుఁ గని ల•జ్జానమ్రయై లేచి యం
జలిఁ గావింపుచు మ్రొక్కి మ్రోల నిలిచెన్ • సౌందర్య మింపొంద చం
చలతన్ మాని ధరావతీర్ణ యగు నా•సౌదామినీవల్లి నాన్. 39

మ॥ అపు డాయిందుకళావతంససుతుఁ డ•య్యారామమం దొక్కచో
కృత్రిమావికురంగటన్ సముదభృంగ•స్వానము న్గుల్కు నం
దపుఁబూజప్పరమందు సొంపుదనరన్ • దన్వీమణిం గూడె న
య్యపుఁ బల్కుం జెలిపీనుగోయిని మరం•దాసారముల్ గుప్పచున్. 40

సీ॥ పసిడికుంభములతోఁ•బ్రతిఘటించు నురోజ,యుగళిని నెలవంక•లునిచియు నిచి
చక్కనినిద్దంపు • చెక్కుటద్దంబులఁ, బ్రేమమీఱఁగ ముద్దు•బెట్టిపెట్టి
తమి జిగుర్పఁగఁ జాల • తలిరుఁడా లెసఁగు తి,య్యనిమోవి తేనియ•లానియాని
నంపెంగ లేదీవ•సొం పెసంగెడుమేను, చెలువందఁ గౌఁగిటఁ• జేర్చిచేర్చి
జడను నిండార క్రొవ్విరి•సరులు జుట్టి, మట్టుమీరిన మోహంబు • చిట్టకములఁ
గలసి రతికేళిఁ దేలించె•కాంత నెలమి, కుసుమశయ్యను సేనాని•కోర్కె లెసఁగ. 41

చ॥ ముదిత వయస్య యంత మది • మోద మెసంగ వనాంతసీమ శా
రదవనసాంద్రకల్పతరు•రాజిని సొరకు నిల్చినిల్చి పూఁ

శివరహస్య ఖండము.

కుమారస్వామి రాకుమారరూపంబున
లవలింగకియుట.

బాదలను దూఱిదూఱి తెలిపుష్పాడికిన్నియు లెక్కమెక్క సొం
పాదవఁగ వచ్చి నవ్వెలఁదియొద్దకుఁ బుష్పలు గొంచుఁ గ్రమ్మఱన్. 42

క॥ కొని తెచ్చినయా విరులన్, వనజేక్షణ జడను ముడిచి వైఖరి మీఱన్
కనకాంగి నంతఁ దోడ్కొని, జని యెన్ గేదారమునకు సఖ వేగమునన్. 43

వ॥ ఇట్లు నక్కేదారంబుఁ జేరి వల్లీదేవి గుహునిపొందు డెందంబునఁ గోరుచు విరహాకుల యగుచు నుండెఁ; దదనంతరము ప్రియంగులపంట యుడుగుటయు నంత భిల్లులు వల్లీదేవిని మందిరంబునకుం దోడ్కొనిపోయిరి; తత్సఖయు నిజగృహంబు సేరె. 44

మ॥ లవలీకాంత గుహుం దలంచి సుమభల్లజ్వాలసంతప్తయై
యువతీసంగతిఁ గూడ దెంతయును, బాలయు గందుకక్రీడ, మా
ను విహారాసనభోజనక్రియలయందు న్వాంఛ, నెంతేని భ్రాం
తివహింపన్ మృగపక్షిగోలతపుం క్రీన్ జూచి యశ్రాంతమున్. 45

గీ॥ మఱియు నిట్టూర్పులు జనింప మహిని వ్రాలు
కన్నుఁగవ బాష్పము లొలుకు నగుబ్రమించు
నాద్రిచేఁ గుందు కళవళంబందు సారె,
చింతఁగొను మూర్ఛను జెందు మిగుల.

వ॥ ఇట్లు విరహాకుల యగు తనయం గని జననీప్రభృతిజనంబు లావేశం బని శంకించి తన్నివృత్తికొఱకు కులదైవతగణంబుల ధూపదీపనైవేద్యాద్యుపచారంబులం బూజించిరి. 47

క॥ ఆవేళ వల్లిజననికి, నావేశము వచ్చి గుహునియందలి యనురా
గావిర్భావము కోమలి, కీవగఁ గావించె ననుచు నెంతయుఁ బలికెన్. 48

వ॥ ఇట్లు నిజవల్లభునిం జేర్కొనిన విని యావల్లీదేవి మఱియు బహువిధంబుల విరహవిహ్వల యగుచు నుండె; నంత వల్లీవల్లభుండు పంట యుడిగిన యక్కేదారంబుచెంతకుం జనుదెంచి, 49

క॥ అం దెల్లెడలన్ వల్లీ, సుందరినిం గాన లేక సుక్కుచు గుహుఁడున్
డెందమున చింత నొందుచు, కందర్పశరాఘుదళితగాత్రుం డగుచున్. 50

సీ॥ తిలకంబ కానవే తిలకభాసురఫాలఁ, గాంచన కానవే కాంచనాంగి
నబ్జంబ కానవే యబ్జసన్నిభనేత్రఁ, గుందంబ కానవే కుందరదనఁ
బున్నాగ కానవే పున్నాగనిభయానఁ, గనకంబ కానవే కనకనాసఁ
బాటలి కానవే పాటలిగంధిని, లికుచంబ కానవే లికుచకుచను
సిద్ధవరులార! లోకప్రసిద్ధులార!, ఖగములార! విహంగపన్నగములార!
సరసవదులార! కేళికాసరసులార!, మెఱుగుఁబోణిని గనరె మీర లిపుడు. 51

చ॥ తళుకుమెఱుంగుచెక్కులును ♦ ధాళధళుల్ దులకించు తమ్మిరే
కులసరిబోలు కన్నులును ♦ కుందనపుంబనటుల్ హసించు బల్
కులుకుచనుంగవం దనరు ♦ కోమలి మీఁదమెడ ఢాగియుండినన్
జెలువుగఁ జూపరే మఱుఁగు ♦ జేయక పూఁబొదలార! యిత్తఱిన్. 52

వ॥ ఇట్లనేకవిధంబుల నక్కుమారుండు రమణిం గానక విరహంబునం బొగులు నాసమయంబున, 53

చ॥ కువలయపాలనక్రియకు ♦ గొబ్బున పట్టముఁ గట్ట యామినీ
ధవునకు సాంధ్యకింకరుఁడు ♦ తక్షణ మబ్ధిజలంబు దేర ముం
చు విపులహేమకుంభ మన ♦ సూర్యుఁడు గ్రుంకె పరాంబుధిన్ దదు
త్సవమునఁ గట్టు మౌక్తికవి♦తానమునా నుడుపంక్తి భాసిలన్. 54

క॥ పరగె నుదయాచలంబునఁ, బరిపూర్ణకళావిలాస♦భాసురుఁ డగుచున్
సరసిరుహవైరి ప్రాచీ,తరుణీమణిచేతి వజ్ర♦దర్పణ మనఁగన్. 55

మ॥ అపు డుర్వీస్థలి పండువెన్నెలలు ప్రో♦ద్యజ్జ్వాలలై మించ గాం
చి పురారిప్రియసూనుఁ డిట్లనియె రా♦జీవారి! పాంథావళిన్
విపులక్లేశము బొందఁజేయఁ దగునే? ♦ వేమారు నుద్వృత్తి మిం
చి పయిం రావల దెంతయు న్నటకటా! ♦ జీవారి వీ వెన్నఁగన్. 56

ఉ॥ నీరజవైరి! నీనడఁత ♦ నే నిఁక నే మని చెప్పఁ? దండ్రికిన్
సారెకు భంగమున్ సలుప ♦ సాగితి వెప్పుడు సత్సమూహమున్
వారక తేజమొందెనొ ♦ భవద్గతి చంచలవృత్తి జొప్పడన్
శూరులఁ గొట్టె మెంతయును ♦ సోదరిమందిరము న్ప్రసిద్ధిఁగన్. 57

ఉ॥ దూరవియోగినుల్ మధుపు ♦ దూర విశేషముఁ జెందఁ బూపొదల్
దూరుచు నేపుమీ రిపుకు♦దూరుచులన్ మయి దూసరంబుగా
నీరజకోరవవ్రజవ♦నీరజముల్ నెఱయంగ నించుచున్
మారుతబంధరప్రియత♦మారుతసంగతి వీరి కెంతయున్. 58

క॥ మదనాదర మెద యేటికి, మదనాదరకరుఁడ వగుచు ♦ మార్గణతతులన్
గదనాస్థ నీకుఁ జెల్లం,గద నానాభువనములను ♦ ఘనశౌర్యనిధీ! 59

వ॥ ఇట్లు విరహాతురంబున నిందు మందపవమానుల నిందించి, కందర్పుని భుజావరాక్రమంబు భంగించి, యగ్గిరిజానందనుండు సని మందగమనంబున లవలీసుందరీమందిరంబువెనుకం జేరి, 60

ఉ॥ ఇందునిభాస్య యిల్వెడలి ♦ యెప్పుడు వచ్చునొ, వచ్చి ప్రేమ నా
ముందర తేనియల్ గులుక ♦ ముగ్ధగ నెప్పుడు బల్కుఁ, బల్కి సాం
పొందఁగఁ గూడు నెప్పు డని ♦ యువ్విళులూరుచు బొంచియున్నచో
వం దరుదెంచె సుందరివ♦యస్య ప్రియంబు జనింప నెంతయున్. 61

గీ॥ పెన్నిధానంబుఁగాంచిన • పేదవోలె
దానిగనుఁగొని గుహుఁడు మో•దమునఁ జెలఁగి
యనియె నోకొమ్మ ! నీనేర్పు•దనర నిపుడు
వాంఛితంబును జేకూర్పు•వలయు నాకు. 62

వ॥ అనిన యతనిముఖంబు గని సఖ యిట్లనియె. 63

చ॥ సురుచిరలీల నాలవలి•సుందరి నీసముఖంబు సేర్తు నే
నెరవుననైన, నీవు విను • విన్నప మొక్కటి, భిల్లవర్యులన్
బరగఁ జరింతు రెల్లెడల, • భావజకేళికి నిందుఁ గూడ దో
పురుషవరేణ్య ! దవ్వుఁగొని • పోయి విలాసినిఁ బొందు మింతయున్. 64

వ॥ అని యిట్లుపాయంబుఁ దెలిపి శీఘ్రంబ లవలీగృహంబున కరిగి కవాటంబుఁ దెఱచి జననీజనకాదులు నిద్రాసక్తులై యుండ మెల్లన వల్లిలతాంగినిం దోడ్కొని యాసఖని షణ్ముఖసన్నిధికిం దెచ్చి మెచ్చులుగుల్క నిట్లనియె. 65

శా॥ బోయల్ జూచిన బాధ సేతురుసుమీ • పూఁబోఁడి నివ్వేళ నిం
తేయత్నంబునఁ గాచియుండవలె నా • నీనెయ్యముం దియ్యమున్
మాయజ్జేక్షణయందు నుంచవలెసు•మ్మా యంచుఁ దత్పాణియుం
దామేణాక్షికరంబు లుంచె సఖ య•త్యంతప్రియం బొప్పఁగన్. 66

వ॥ ఇట్లనిచి సకలోపచారంబులుఁ జేసి శరజన్మునకుం బ్రణమిల్లి వల్లిం గౌఁగి లించుకొని తదనుమతి వడసి వయస్య నిజగృహంబున కరిగె నంత. 67

క॥ వల్లీదేవియు గుహునకు, నుల్లము రంజిల్ల మ్రొక్కి • యొప్పఁగఁబలికెన్
వల్లభ ! నిశీథమున రా, జెల్లునె ? నామీఁది కరుణ • చేతను గాదే ? 68

—* కుమారస్వామి లవలీదేవితోఁ గేళికారామంబుల సుఖించుట *—

వ॥ అనుప్రియురాలిపలుకులు విని మోమున చిఱునవ్వుఁ జెలంగఁ గ్రామపాలకులు గానకుండ నాసుందరిం దోడ్కొని చని, దూరంబున నొక్క కేళికారామంబుఁ జేరి యందు యమ్మందయానతోడ నిందుధరనందనుండు కందర్పకేళీవినోదంబుల నుండె; నంత, 69

ఆ॥ సకలభువనజయము • సాధించి రహి కెక్క, కాముఁ డిక్షుధనువు•కడకుఁ జక్క
గగనరమకు నొక్క • ఘనకాంతి పెంపెక్క, వేగఁబొడమె చక్క • వేగుఁజుక్క.

మ॥ రమణుం బాసి మహాపదం బొగులు నా•రాజీవనీకాంతకుం
బ్రమదం బొప్పఁ బ్రభాకరాగమము శుం•భల్లీల గాలజ్ఞసం
ఘములున్ గాన త్రివాచకం బలరఁగా • చాటించునట్లన్ త్రిభం
గి మహిన్ గూసెను తామ్రచూడవితతుల్ • గేహాగ్రభాగంబులన్. 71

మ॥ కమలాప్తుండు విపద్దశావశత వే•గం బోవుచో యామినీ
దమయం దెంతయు దాచియున్న వసువుల్ • దా గ్రమ్మఱం బొంద రా

గముఖంబుల్ గడువెల్లనైన యటులన్ ♦ గన్పట్టి దీపంబులన్
విమలచ్ఛాయవరస్వముల్ నిలుచునే ♦ వేమారు గాంక్షించినన్? 72

సీ॥ దోషాకరస్ఫూర్తి ♦ దోడరురాజును వేగ, పశ్చిమముఖముగాఁ ♦ బారదోలి
యుపశ్రితిష్ఠను గాంచు ♦ యలక్షైరవావలి, మునుమున్న మోములు ♦ ముడువఁజేసి
జగదక్షతాపాది♦చటులతమోదైత్యు, నేఁజేని గిరిగుహా♦లందుఁ దరిమి
దివిజాశనంబైన ♦ ధవళాంశురుచులను, దివిజాళికెల్లను ♦ దిగులుపరచి
చక్రముల నేలి యిందిరా♦సదనములను, బ్రోచి దిశలను బోధంబుఁ♦బొందఁజేసి
యవనిసురలనుసత్క్రియ♦లందుఁజేర్చి, ధర్మపథమొప్పఁబద్మబాం♦ధవుఁడువొడిచె.

సీ॥ కస్యపమునిగర్భ♦కలశాబ్ధిరత్నంబు, నిగమభూరుహశిఖా♦నియతి ఫలము
ప్రాక్పురంధ్రీమణి♦ఫాలకాశ్మీరంబు, మూర్తిత్రయవిలాస♦ముకురతలము
గగనకాంతాహస్త♦కాంచనవలయంబు, పద్మినీకామినీ♦భాగ్యరేఖ
ఛాయావిలాసినీ♦చారుమాంగళ్యంబు, ధ్వాంతమహాటవీ♦దావవహ్ని
కాలపురుషుని పద్మరా♦గంబు తాళి, సకలపుణ్యపరంపర♦జన్మభూమి
కలువజనరాలితలమీఁదు♦కర్మసాక్షి, యుదయనగమునసటులన♦భ్యుదయమగుట.

వ॥ అంత గృహాభ్యంతరంబున వనితామతల్లి యగు వల్లిజనని లేచి, పార్శ్వంబున తనూజం గానక భయంపడి తత్సఖిం జూచి లవలి యెందు సనియె నని యడిగిన నదియుఁ బ్రభాతంబుననుండి నే నెఱుఁగ ననియె; నంత శబరాలయంబున హాహాకారంబుల విని విషాదపుంగవుండు రోషభీషణుం డగుచు, మదీయతనూభవను జోరత్వంబునఁ గొంపోయి యెక్కడుండు జీవింపనేర్చునే యని శీఘ్రంబ ఘోరాకారు లగు నాత్మీయభటుల ననేకుల నఖిలమార్గంబుల నన్వేషింపం బంచి తానుం జనియె, నప్పుడు, 75

మ॥ చని భిల్లుల్ వెస ఘోరకాననసరి♦త్స్థలప్రదేశంబులన్
గనుఁగొంచున్ గ్రమమొప్పనచ్చి యొకచో ♦ గాఢంబజంబూలస
త్పనసాశోకమధూకకాంచనసము♦ద్యద్బ్రాజవిభ్రాజితా
వనమందున్ గని రావధూవరుల భా♦స్వద్రూపలావణ్యులన్. 76

ఉ॥ అత్తరి పూర్ణచంద్రసదృ♦శానన వల్లి మనస్సరోరుహం
బుత్తలమొంద లేచి కరు♦ణోదధి! దేవ! శరాసపాణులై
యుత్తముగాఁ బుళిందులిదె ♦ మోర్లను వచ్చిరి ప్రోవు మంచు బల్
తత్తరపాటుతో విభుప♦దంబుల వ్రాలినఁ జూచి నవ్వుచున్. 77

క॥ వల్లభుఁ డనె నే నుండఁగ, ఫుల్లసరోజాక్షి! యేల ♦ పొందెదు భీతిన్
భిల్లులగర్వం బణఁచెద, నల్లం బలరంగఁ జూచు♦చుండుము వెనుకన్. 78

వ॥ అని యివ్విధంబున వల్లీదేవి కభయంబుఁ దెలిపి శివకుమారుండు పడంతిని వేఁడుక వెనుక నిడికొనియె; నాసమయంబున, 79

శా॥ పుత్త్రీచోరుఁడు వీఁడె యంచు శబరుల్ ♦ ఘోరిధ్వనుల్ సేయుచున్
పత్రివ్రాతము నింప, వల్లి మదిఁ గంపం బొంది వే లేచి, యా
శత్రుశ్రేణులఁ జక్కడంచి భుజభాస్వత్ప్రౌఢిఁ జూపట్ట నా
ర్తత్రాణైకధురీణ! ప్రోవఁగదవే ♦ తన్నుం గటాక్షింపుచున్. 80

వ॥ అని యిట్లు వల్లీదేవి వేఁడిన శంభుసూనుం డప్పు డాత్మ మచ్చూడంబుఁ దలంచెఁ; దలంచినంతన నదియు నతిరయంబున నరుదెంచి ప్రళయాంబుదనినదంబులం బోలె నతిభయదంబు లగు మహాధ్వనులు సేసె; తదాకర్ణనంబున నిర్గతప్రాణులై సకలశబరులు ధరణిం దెళ్ళిరి. 81

ఆ॥ ఇట్లు శబరవరుల ♦ నిలఁగూల్చి హరిసూనుఁ, డాత్మహర్షమునఁ గ ♦ నరిగె నపుడు జనకఖేదమునను ♦ సంతాప మునఁ గంగ, వెలఁది చనియెఁ బ్రాణ ♦ విభుని వెంట. 82

వ॥ అప్పుడు మార్గంబున బ్రహ్మాత్మసంభవుం డగు నారదుం డరుదెంచి గుహునకుఁ బ్రణమిల్లి దేవా! నిఖిలశబరవరుల మగుడ సంజాతచేతన్యులం జేసి యీమంజు వాణిని విధ్యుక్తంబుగాఁ బరిణయింపవలయు నని ప్రార్థించిన దద్వచనంబు లంగీకరించి సురసేనావల్లభుండు సురముని వీడ్కొని వల్లిసుందరిం గనుంగొని యిట్లనియె. 83

క॥ ఓదేవి! విను భవజ్జనకాదులఁ బ్రదికింతు మగుడి ♦ యస్మదనుజ్ఞన్
ఖేదంబు మాను మనవుఁడు, మోదము జిగురొత్త చిత్త ♦ మున సతి యపుడున్.

వ॥ జనకాదులఁ గృపావీక్షణంబునం గనుంగొనిన వారలు నిద్రమేల్కొనినతెఱంగున లేచి; రపుడు లీలామానుషవిగ్రహుం డగు గుహుండును ద్వాదశలోచన విభాసమానంబును, మందారకుసుమమాలికాలంకృతమహోరస్కంబును, మహా గ్రీవంబును, ద్వాదశబాహుపరిశోభితంబును, మణ్యాభూషాలంకృతంబును నగు నిజస్వరూపంబు సూపిన నప్పుళిందులు పరమానందంబుం బొంది భయభక్తులు దనర తత్పాదారవిందంబుల కెఱఁగి కృతాంజలులై సంస్తుతింపుచు నిట్లనిరి.

—✱ భిల్లుఁడు లవలిని కుమారుని కిచ్చి వివాహము చేయుట ✱—

శా॥ దేవా! విన్నప మాలకింపుము ధరిత్రిన్ మాకులాచారమున్
బోవం జేసి బలాత్కృతిం దసర నంభోజాక్షి మాకన్నియన్
నీ విట్లుం గొనిపోవ యుక్త మగునే? ♦ నిందింప రే బాంధవుల్?
మావంశమ్మున నిట్టి లేనిపడతల్ ♦ ప్రార్థించె ముమ్మాటికిన్. 86

వ॥ అదిగావున నీవు విధాపక్రమంబున నీకన్యను వివాహంబు గమ్మని నమస్కార పూర్వకంబుగాఁ బ్రార్థించిన జగత్ప్రభుం డగు శివకుమారుండు తద్వచనంబు లకు వల్లె యని నారదసహితుండై వల్లీదేవితోడ శబరపురంబుఁ జేరె; నంత,

శా॥ అంచద్భక్తిఁ బుళిందనాథుఁ డపుడున్ ♦ వ్యాఘ్రాజినం బొప్ప న
క్క్రౌంచారాతికి నాసనం బిడి సపర్యల్ సేసె నంతేసియున్

గాంచెన్ సర్వజనంబు లప్పుడు నరా♦కారంబు సూపట్టఁగన్
గాంచె న్వల్లి విముక్తకంచుకభుజం♦గం బట్ల దివ్యాకృతిన్. 88

వ॥ అప్పు డవ్వల్లీదేవిని భిల్లీపల్లవాధరులు పెండ్లికూతుం జేసిరి. 89

సీ॥ తాళగతు ల్గుల్క ♦ తలయంటె నొకకొమ్మ, కలికికి కంకణ♦క్వణములొప్ప
పసుపునిగ్గులు దేర ♦ పూసగంగ నొకజాణ, చెలువకు నలుగిడె ♦ చెలువమీఱ
బాగుగా పన్నీట ♦ పద్మలోచన యొత్తు, మగువకు జలకం బ♦మర్చెఁ బ్రేమ
మృదుదుకూలంబుచే ♦ ముదితయొక్కతె వేగ, వెలఁదికి తడియొత్తె ♦ వేడుకలర
కాంత కొకకోమలి మడుంగు♦గట్టనిచ్చె, కురులుజడవేసియొక లేమ♦విరులుదురిమె
హారములు వేసె నొకతన్వి♦యతివ కెలమి, తిలకమునుదిద్దె నొకభామ♦జలజముఖికి.

క॥ క్రొమ్మెఱుకులు దులకింపఁగ, సొమ్ములు మేనెల్ల నిండ ♦ సుదతి కలంకా
రమ్ములు జేసిరి వింతగ, కొమ్మలు హృదయాంబుజములఁ ♦ గుతుకం బలరన్.

క॥ మానవతీమణి యిప్పుడు, మానుషమణి దివ్యరూప♦మహిమ జెలఁగుచున్
సానన్ దిద్దిన నిద్దా, మానికపుంబొమ్మకరణి ♦ మహిఁ జూపట్టెన్. 92

సీ॥ రంగుగా ముంగిళ్ళ ♦ రంగవల్లుల దీర్చి, రంగనాజనములు ♦ హర్షమెసఁగ
మెచ్చులు గులుకంగ ♦ పచ్చతోరణములు, గట్టిరి వాకిళ్ళ ♦ గరిమమెఱయ
చప్పరంబుల వింత ♦ చొప్పడ మేల్కట్లు, సవరించి రెంతయు ♦ సంభ్రమమున
కదళికాస్తంభముల్ ♦ ఘనలీల నాటిరి, విశదము జేసిరి ♦ వీధులెల్ల
పరగఁ గూర్చిరి పెండ్లిసం♦భారములను, తూర్యవాద్యంబులును మ్రోసె♦దోరముగను
బంధుజనములు వచ్చిరి ♦ భవ్యలీల, పద్మగంధులు పాటలు ♦ బాడి రెలమి. 93

తే॥గీ॥ వేడుకలరంగ కల్యాణ♦వేదియందు, భిల్లవర్యుండు త్రిభువన♦వల్లభునకు
తనకులంబెల్ల ధన్యత♦దనర సుతను, ధారఁబోసెను శాస్త్రవి♦ధానమొప్ప. 94

క॥ నారదముని యపు డగ్నిను, దారత లాజలును వేల్చె ♦ ధరణీసురలున్
భూరితరాశీర్వాదము, లారూఢిగఁ జేసి రమిత♦హర్షం బెసఁగన్. 95

వ॥ ఇవ్విధంబున మహోత్సవంబుఁ జెలంగ సకలకల్యాణగుణాకరుం డగు దివిజసేనా
వల్లభునకు భిల్లపుంగవుండు వల్లీదేవిని విధ్యుక్తంబుగా వివాహంబు సేసి యంత, 96

మ॥ ఫలబృందంబులు పానకంబులు నపూ♦పంబుల్ దగన్ బాయసం
బులు క్షీరాజ్యదధిప్రవాహములు సొం♦పు న్మించు శాల్యోదనం
బులు శాకంబులు సూపముల్ మదికి మో♦ప్పుల్గుల్కగా బాంధవా
వళితో విందు లొనర్చె నల్లునకు భా♦స్వత్ప్రీతి భిల్లుం డొగిన్. 97

వ॥ మఱియుఁ గర్పూరతాంబూలగంధమాల్యాది దివ్యాభరణంబు లొసంగెఁ బర
మాదరంబున. 98

ఉ॥ ఆ సమయంబునన్ హరియు ♦ నబ్జభవాదిక వేల్పులందఱున్
భాసురలీలఁ గొల్వ దివి ♦ పార్వతితోడను జంద్రశేఖరుం

డాసుకుమారమూర్తులగు♦నట్టి వధూవరులన్ మనంబు జో
ల్లాసమెసంగఁ జూచి శుభ♦లక్షణముల్ గనువిందుఁ జేయఁగన్. 99

కం॥ దంపతులు లేచి యాదిమ, దంపతులకు మ్రొక్కిరపుడు♦దంచితభక్తిన్
సొంపుగ సుమవర్షంబు ని,లింపులు గురిసిరి ప్రమోద♦లీల లెసంగన్. 100

కం॥ హరిపద్మాసనముఖు లగు, సురలుం బ్రణమిల్లి రోలి ♦ శుభవేషములం
బరగెడి లవలీగుహులకుఁ, బరమదయాళుల కభీష్ట♦ఫలదాతలకున్. 101

వ॥ అంత మహాదేవుండు దేవగణంబుతోడ నంతర్హితుండయ్యె; నిషాదవర్యుండు వసంతోత్సవంబుఁ జేసి; త్రిభువనచింతామణి యగు లవలీకాంతునకుఁ బ్రణామపూర్వకంబుగా మనోహరవస్తుజాలంబులు నరణంబు లొసంగి తనూజకుం దివ్యాంబరాభరణపేటికలను, గంధకస్తూరికాపరిమళద్రవ్యంబులను, దాసదాసీజనంబులను నిచ్చి, ప్రియం బలర నవ్వధూవరుల ననిచె; నాసమయంబున. 102

—* ఛిల్లుఁడు లవలిని కుమారునివెంట యత్తవారింటి కంపుట *—

సీ॥ గట్టురాకూతురు♦ కంజాక్షి! నీయత్త, చిత్తమెట్టు గఱంగఁ♦జేసె దమ్మ
యంగిట విష మున్న ♦ దతివ! నీమామకు, ప్రియమొప్ప నెట్లు వ♦ర్తించె దమ్మ
మారుమోమును బెట్టు ♦ మానిని! నీబావ, మెచ్చంగ నేరీతి ♦ మెలఁగె దమ్మ
కలహంబునకు వచ్చు ♦ కాంత! నీసవతియు, దానికి నెబ్బంగి ♦ తాళె దమ్మ
పుట్టినింటికి నీవును ♦ మెట్టినింటి, కెట్టుల కీర్తిని దెచ్చెదో ♦ యింతి! యనుచు
బుద్ధిఁ దెల్పెను మధురోక్తి ♦ బుజ్జగించి, తనయ కెంతయు వనితామ♦తల్లి తల్లి.

వ॥ అంత వల్లీమనోవల్లభుండు నత్తమామ లగు నిషాదదంపతులయనుజ్ఞ వడసి యచటి బంధుజనంబుల కందఱికిం జెప్పి వారల వీడ్కొని క్రమ్మఱ దేవీసహితుండై శబరాంగనలు గొలువ శోభనం బగు పరిపూర్ణపురస్థనగంబుం జేరి యందు నానారత్నవిచిత్రితంబును, విశ్వకర్మనిర్మితంబును నగు దివ్యసింహాసనం బధిరోహించి కాంతతోడ వినోదగోష్ఠి నుండె; నప్పుడు, 104

గీ॥ వల్లి గుహునకుఁ బ్రణమిల్లి♦పలికె నున్న, తముగఁ గనుపట్టు నిప్పర్వ♦తంబు నామ
మెద్ది మహిమ యెట్టిది నాకు♦ నెఱుఁగఁ దెల్పు, మనుడు సేనాని యిట్లనె♦నతివతోడ.

వ॥ దేవీ యిమ్మహీధరేంద్రమ్ము లక్ష్మీనివాసం బగుటను బరిపూర్ణాఖ్యం జెలంగుచుండు; నాతో సమరంబునకుం దొడంగి సకలశత్రుపుళిందులు హతులగుటం జేసి యుద్ధాద్రి యనం బేరువడసె; మఱియు నిది కాంచీపురసమీపంబగుటం జేసి యత్యుత్తమం బై తనరు; కాంచీసమీపంబు లైన పుణ్యస్థలంబులలోన బర్వతంబులలోన కైలాసపర్వతంబునుం బోలె నిప్పర్వతంబు ప్రకాశిల్లుచుండు; వీణావేణుమృదంగాదివాద్యంబులు మొఱయ నిం దేను నిరంతరంబు విహరింపుచుండు. 106

మ॥ అమలాంభఃపరిపూరితంబయిన కల్హారాఖ్య కాసార మిం
దమరేంద్రుండు సృజించి పూర్వము త్రిసంధ్యంబుల్ ననుం బూజసే
సి మనోభీష్టము బొందె నీసరసిలోఁ జెంగల్వలుం మూఁడుకా
లములందుల్ వికసించుఁ బ్రత్యహము గుల్కం దివ్యసౌరభ్యముల్. 107

క॥ ధారుణి నీగిరిఁ జూచిన, వారలకు నఘంబులెల్లఁ బాయును నీ కా
సారజలస్నాతలకును మ,దారాధనపరుల కిత్తు నస్మత్పదముల్. 108

క॥ విజితేంద్రియుఁడై యెవ్వఁడు, భజియించెడు నన్ను నిచటఁ బంచదినంబుల్
నిజముగ నాతఁ డభీష్ట,వ్రజములు భువిఁ బొందు ముక్తి వడయును బిదపన్.

క॥ గిరివర మిది కనుఁగొని యే, నరులేనియు భక్తి దనర నతిఁ జేయుదు ర
ద్గురుధనసంచితపుణ్యో,త్కరములు దురితైకఫలవిధాయకము లగున్.

గీ॥ ఎట్టిపాపాత్ములేనియు నీనగంబుఁ, జూచి మ్రొక్కిన పాతకస్తోమ వడఁగు
వారు బ్రహ్మాదిదివిజులు వాంఛసేయు,తత్పదంబును గాంతురు తథ్యముగను.

గీ॥ ఇచటఁ జేసిన పుణ్య మొక్కింతమైన, నది యనంతఫలప్రద మగుచు దనరు
నఘములెట్టిఘోరంబులైన నవియు నెల్ల,నణఁచివైచును నీయద్రి యబ్జనయన!

వ॥ అని యిట్లుపలికిన విని వల్లీదేవి మందస్మితవదనారవింద యగుచు నానందాం
బుధిం దేలె; శివకుమారుండు నందు శివలింగప్రతిష్ఠంజేసి శివుని బూజించి శివ
ప్రసాదంబు శీఘ్రంబ వడసె; నట్టి మహానగంబున నానగజాతనూజుండు కతి
పయకాలంబు నివసించి తదనంతరంబ కాంతాసహితంబుగా దివ్యవిమానా
రూఢుండై యతిసుందరం బగు స్కందాచలంబుఁ గ్రమ్మఱంజేరి యందు విమా
నంబు డిగ్గి యంతఃపురంబుఁ బ్రవేశించె; నప్పుడు, 113

ఆ॥ దేవసేన దేవదేవు నెదుర్కొని, పాణియుగము మోడ్చి ప్రణుతిఁ జేయ
సురచమూవిభుండు సుదతిని వీక్షించి, కరుణఁ జేసి చాలఁ గారవించె. 114

వ॥ అప్పుడు లవలియుం గుతూహలభరిత యగుచు, దేవసేనపదంబుల కెఱగిన
నయ్యింద్రతనయ లవలీదేవిం బరమాదరంబునఁ గౌఁగిటం జేర్చి మత్సహాయార్థంబు
వచ్చితి వని స్మితపూర్వకంబుగా మృదుమధురభాషణంబుల గారవించె. 115

మ॥ గిరిజానందనుఁ డంత భూరిమహిమం గేళివినోదంబుగా
సిరులన్ గుల్కు విలాసినీయుగముతో సింహాసనాసీనుఁ డ
య్యె రహిన్ స్మేఱఁగ నప్పు డాత్మవిభునిన్ వీక్షించి యద్దేవసే
న రసోదారచమత్కృతిం బలికె నానందం బమందంబుగన్. 116

—* కుమారస్వామి లవలీదేవసేనలు విష్ణుపుత్రికలగుట తెల్పుట *—

ఉ॥ కులలలనాలలామ వసియించెడు నెచ్చోటి? నామ మెద్ది? యీ
బాలకు తండ్రి యెవ్వఁ డగు? పద్మదళాక్షి వరించులావు నే

లీల? వచింపు కర్ణయుగ♦ీమకరందముగాఁగ నావుఁడున్
బాలశశాంకఫాలుఁ గని ♦ పల్కె షడాస్యుఁడు వేడ్క మీఱఁగన్. 117

క॥ మీరిరువు రుపేంద్రునకుం, గారాబుతనూజ లెన్నఁ♦గాఁ బూర్వమునన్
సారమతి నను వరింపఁగ, ధారుణి సలిపితిరి భూరి♦తపముల్ నిష్ఠన్. 118

వ॥ అమ్మహాతపంబునకు మెచ్చి మీయభీష్టంబులు ఘటింప నమృతవల్లియైన నిన్ను
నింద్రునందు జనింప నియోగించిన నీ వతనికి పుత్రివై మత్పాణిగ్రహణంబు
చేసితి; సౌందర్యవల్లి యగు నిదియును నగ్నియందు శరీరంబు విడిచి కాంచీపుర
సమీపంబున రమ్యంబగు లవల్యాఖ్యనగంబున జనించి నన్ను వరియించె; నది
యెట్లనిన, 119

క॥ ధరకణ్వశాపవశమున, హరి యాపర్వతవనిన్ శి♦వాభిదమునియై
పరమతపంబును సలుపఁగ, హరిణీరూపమున ♦ లక్ష్మి యటు జనుదెంచెన్. 120

వ॥ ఇట్లు చనుదెంచిన యమ్మృగిని మునీంద్రుఁడు మదనాతురుండై చూడ నప్పు
డదియుఁ దద్విలోకనమాత్రంబున గర్భంబు ధరించి లవలీకుండమధ్యంబున నీబాలి
తను గని చనియె; నది గావున నీ సుందరికి లవలీసమాఖ్య జగత్ప్రసిద్ధంబయ్యె.

ఆ॥ కణ్వశాపమునను ♦ గరుడధ్వజుం డల, శబరకులమునందు ♦ జననమొందె
వ్యాధవర్యుఁ డాతఁ ♦ డాలవలిని గాంచి, కూర్మిమీఱ నెత్తి♦కొనుచుఁబోయి.122

వ॥ అనపత్యయగు నిజాంగనకొసంగ నదియు వాత్సల్యంబునం బెంచె; యక్కోమలిని దీని
విధ్యుక్తంబుగా భిల్లుండు నాకు వివాహంబు జేసిన నిక్కాంతతోడ పరిపూర్ణపు
రస్థనగంబునం గొన్నిదినంబులు సుఖగోష్ఠిఁ గ్రీడింపుచుండి మగుడి భవత్సవిధంబు
సేరితి ననిన విని దేవసేన ప్రహృష్టాంతరంగ యయ్యె; నంత లవలి దేవసేనం
గని భవదనుజను నన్ను రక్షింపు మని చరణంబుల కెఱగిన, 123

క॥ ఆదేవసేన లవలిన్, మోదంబునఁ గౌఁగిలించి ♦ ముద్దియ నాకున్
నీదగు స్నేహమ్మునఁ బతి,యాదరణం బినుమడించె ♦ నైతిఁ గృతార్థన్. 124

వ॥ అని పలికి యివ్విధంబున, 125

గీ॥ మగువ లాయిరువు రన్యోన్య♦మైత్రిసెలఁగ, హరతనూభవుసత్కృప♦కర్హలగుచు
విభునియిరుపార్శ్వములయందు♦వెలసి రపుడు, పూవువిల్తునిజత్రిపు♦బొమ్మలనఁగ.

వ॥ మఱియు సవిధంబున మయూరతామ్రచూడంబులు మనోవేగం బగు రథంబును
నిజశక్తివిమానంబులును వెలయ సకలవీరులును సేనాధిపులును భూతగణంబు
లును నిఖిలోపచారంబులఁ గొలువ, గుహుం డవ్విధంబున పత్నిద్వయంబు
తోడ సింహాసనంబు నధివసించె. 127

క॥ మీ రడిగిన గుహుచరితం, బారూఢి వచింపఁబడియె ♦ నఖిలము మీకున్
సారమతి మఱియు నడుగుఁడు, వారక నేమైన నడుగ♦వాంఛిత మున్నన్. 128

వ॥ అనుడు, మును లిట్లనిరి. 129

క॥ పరమాత్మునకైన మఱుముఖ, పరిణయముం జూడనచ్చు ♦ బాంధవతతిలో
గరిమ మాచికుందధరణీవరుఁ డెవ్వం డతని దెల్పు ♦ వసుమతి సూతా ! 130

వ॥ అనిన సూతుండు మునుల కిట్లనియె. 131

చ॥ వినుఁ డొగి సావధానమున ♦ విప్రకులోత్తము లార ! చెప్పెదన్
మును రజతాద్రిశృంగమున ♦ మోదముతో గిరిజామహేశ్వరుల్
ఘన మగు కేళికావనము ♦ గాంచి విలాస మెసంగ పల్లవిం
చిన యొకబిల్వభూరుహము♦చెంగట సొంపుదలిర్ప నున్నచోన్. 132

వ॥ ఆసమయంబున శ్యామవర్ణం బగు నొక్క వానరంబు వృక్షం బధిరోహించి ఫలపత్రంబులు దునిచి, పరమభక్తి నగ్గిరిజామహేశ్వరులపై రాల్చినఁ బార్వతి శాఖామృగంబును గని కోపంబునఁ దచ్చేష్టలు మహాదేవునకు విన్నవించిన,

క॥ హరుఁడు కనుంగొని దేవిం, బరమం బగు భక్తసేయు ♦ మన కిది దీనిన్
బరిపాలింపఁగఁ దగు నని, కరుణానిధి కపినిఁ బిలిచెఁ ♦ గౌతుక మెసఁగన్. 134

వ॥ ఇట్లు పిలిచిన కపిశ్రేష్ఠం బరుదెంచి మహేశ్వరుని చరణకమలంబుల కెఱఁగినఁ బార్వతీనాథుండు దానిం గటాక్షించి యిట్లనియె. 135

చ॥ ప్రియ మొనరించి తీ విపుడు ♦ బిల్వదళార్చనచేత నాకు ని
శ్చయముగ నిందువల్ల మహి ♦ సర్వనృపాలకిరీటరత్నసం
చయఘృణిరాజితాంఘ్రి వయి ♦ సన్నుతికెక్కఁగ సార్వభౌమతన్
నయముగఁ గాంచు మెల్లభువనంబుల కీర్తి సెలంగ నంతయున్. 136

వ॥ మఱియు దేహాంతంబున కైలాసంబు నొంది మహాదుర్లభం బగు గాణాపత్యంబు గాంచి పరమామోదంబున నుండు మని పలికిన విని శాఖామృగం బీశ్వరుం బ్రార్థించె నివ్విధంబున, 137

క॥ జననంబు గలిగెనేనియు, తన కజ్ఞానము జనించు ♦ ధర నది లేకుం
డను నీదృశవదనముతోఁ, గనఁబడు నాకార మిమ్ము ♦ కరుణానిధివై. 138

వ॥ అని యిట్లు ప్రార్థించిన శీఘ్రంబుగా నమ్ముఖంబు మహాదేవు ప్రసాదంబు వడసి హరిశ్చంద్రాన్వయంబున ముచికుందుఁడై జనించె; నారాజన్యవర్యుండు గుహ కల్యాణంబుఁ గనుంగొని, గుహచరణారవిందంబుల భక్తి బాటెమి, సర్వలోకంబులఁ బ్రసిద్ధుం డగుచు, తపోధనుం డగు వసిష్ఠువలన దివ్యంబులైన గుహవ్రతంబులు విని క్రమంబున నన్నియు నాచరించె భూపలయంబున, 139

క॥ అనవుడు మౌనులు సూతున కనిరి, గుహవ్రతము లెవ్వి ♦ యవి యెవ్వరిచే
త ననుష్ఠితంబు లుర్వర, వినుపింపఁగదయ్య మాకు ♦ విశదముగాగన్. 140

వ॥ అనిన సూతుం డిట్లనియె. 141

—* కుమారవ్రతముల సూతుఁడు శౌనకాదులకుఁ జెప్పుట *—

చ॥ క్షితి మును ధర్మశీలుఁడు భగీరథనాముఁడు రాజవర్యుఁ డ
ప్రతిమబలుండు ఘోరుఁ డను • రాక్షసుచే సమరంబులో పరా
జితుఁడయి దేశముఁ బిడిచి • చేర కుటుంబముతో వనస్థలిఁ
దితిజుఁ డరాతుఁడై కొనియె • తేజ మెసంగఁగ వానిరాజ్యముఁ. 142

వ॥ అంత భగీరథుండు వనగతుం డగుచు మునివర్యుం డగు భృగువువలన దివ్యంబు
లగు స్కందవ్రతంబులు పరమభక్తి విని భృగువారంబున విధానోక్తంబుగా
సంకల్పించి సంవత్సరవ్రతయంబు తద్వ్రతం బాచరించెఁ; దదనంతరంబ కాలవశం
బున ఘోరరాక్షసుండు గుహునిశక్తిచే నిహతుం డగుటయు, 143

గీ॥ అల భగీరథుఁ డత్యంతహర్షమునను, పూర్వమట్లను రాజ్యంబు • బొందె గాన
గుహుని కిష్టతమం బగు • కువలయమున, రమ్యతరమైన శుక్రవారవ్రతంబు.

వ॥ మఱియు నారదుండు కృత్తికయందు నేతద్వ్రతం బాచరించి ఋషిశ్రేష్ఠుం
డయ్యెఁ; భూసురుం డొకం డేతద్వ్రతంబున సత్రంబు సలిపి మను వగుచు
రాజ్యభారంబు దాల్చెఁ; వేరొకవిప్రుం డీవ్రతంబుఁ జేసి త్రిశంఖుం డను
రాష్ట్ర పృథ్విం బాలించె; వెండియు ద్విజులిరువురు యథాశాస్త్రంబుగా కృత్తిక
యందు వ్రతోత్తమం బిది గావించి రాజ్యసుఖం బనుభవించి గుహుప్రసాదం
బున దేహాంతంబున ముక్తిం బడసిరి. 145

క॥ మునులార! వినుడు మఱియును, జనులుఁ బలుపంగవలయు • షష్ఠీవ్రతముఁ
మును నిదియుఁ జేసి దివిజులు, మునులును సకలేప్సితార్థములు గాంచి రిలఁ.

వ॥ ఇవ్విధంబున గుహువ్రతమాహాత్మ్యంబు వినుపించిన విని రాజవర్యుం డగు
ముచికుందుండు స్కందచరణారవిందంబులయందు మనంబు నిలిపి తదేకనిష్ఠ
నుండె. 147

క॥ అంత గుహుం డురుకరుణా,స్వాంతత ప్రత్యక్షు మగుచు • వర మడుగు మహీ
కాంత! యొసంగెద ననవుఁడు, సంతుష్టమనస్కుఁ డగుచు • జనపతి యపుడుఁ.

వ॥ పరమదయాళుం డగు నగ్నిహునకు సాష్టాంగదండప్రణామం బాచరించి వివిధ
స్తోత్రంబుల ని ట్లని ప్రార్థించె. 149

మ॥ నవసంఖ్యాధికలక్షవీరవరులఁ • నాభ్రాతృవర్గంబు దా
భువి జన్మించు వరం బొసంగవలయుఁ • భూరిప్రసాదంబునఁ
వివిధారివ్రజదర్పహారి నగుచుఁ • విఖ్యాతిగా వారిచే
భువనంబుండును, దేవదేవ! కరుణాంభోధీ! సుపర్వాగ్రణీ! 150

వ॥ అనిన విని కరుణాంభోనిధియైన కార్తికేయుం డట్లన యంగీకరించి వీరబాహుప్ర
ముఖవీరులం గని యి ట్లనియె. 151

ఆ॥ మామకాజ్ఞఁ బూని ♦ మహిమీఁద నితనికి, దనుజులై జనించు ♦ డనుడు గుహుని
వచన మాలకించి ♦ వారలు భయకంపితాంగు లగుచు ♦ పలికి రతనితోడ. 152

చ॥ దనుజమదాపహారులము ♦ ధారుణి మేము మహాపరాక్రమం
బున జరియింతు మిట్టి తమ ♦ భూరిభుజాబలమెల్ల మానుచున్
మనుజశరీర మెత్తి యొకమానవనాథుని భృత్యవర్గమై
మను టది యొప్పు? నీచ మది ♦ మాకు దరంబె వహింప నీదశన్? 153

వ॥ అనిన నవ్వచనంబులు విని గుహుండు కోపోద్దీపితచిత్తుండై వారల కిట్లనియె.

క॥ పాయనిగర్వోన్నతిచే, నాయాజ్ఞ నతిక్రమించి ♦ నడువం దగునే?
యీయపరాధమ్మున మీ, రాయవనీపతికి ధరణి ♦ ననుజులు గండి. 155

వ॥ మగుడి కొంతకాలంబునకుం దపోమహిమంబున విగతకల్మషులై నా సవిధంబు
చేరుదు రని పలికి తద్వచనమాత్రంబున వారును మనుజరూపంబులొంది దేవా,
మదపరాధంబు సైరింపు మని పాదంబుల కెఱగి యతనియనుజ్ఞ నింద్రునకు
నుపేంద్రుడునుం బోలె నమ్మహీపతి కనుజులై రవ్విధంబున గుహుండు ముచి
కుందు ననుగ్రహించి యంతర్హితుం డయ్యె; నంత, 156

క॥ అనుజన్ముల కానరపతి, తనసైన్యముఁ బంచిపెట్టి ♦ తగ వేర్వేరన్
ఘనమతి రాజ్యం బేలెను, మనమున గుహుఁదలచుకొనుచు ♦ మహిమదలిర్పన్.

వ॥ అంత నమ్ముచికుందుండు స్వర్గవిరోధు లగు రాక్షసయోధుల సమరంబునం
జయించి యింద్రునకు మిత్రుండయ్యె. 157

క॥ అనుజులకు నెల్ల నచ్చర, వనబోణుల బెండ్లిజేసి ♦ నరవరుఁ డంతన్
ఘనబలుఁడు వీరబాహుఁడు, ప్రణయంబునఁ బుష్పగంధి ♦ పరిణయమగుచున్.

వ॥ దానియందు కనక గానకసంజ్ఞల నిద్దఱపుత్త్రులను చిత్రవల్లియను నొకపుత్త్రిని
గనియె; తక్కినవీరులును తమతమభార్యలందు సంతానంబు వడిసిరి. 160

గీ॥ చిత్తరువుబొమ్మకైవడి ♦ చెలువెసంగు, చిత్రవల్లివివాహంబుఁ ♦ జేసె వేడ్క
వీరబాహుండు ముచికుంద♦విభున కెలమి, నగ్రజత్వంబు కల్పిత ♦ మంచు నెంచి.

వ॥ అంత నొక్క నాఁడు, 162

క॥ అల దండధరుని కోమలి, చెలు వలరెడి చిత్రవల్లి♦చేతిశుకంబున్
దిలకించి తనకుఁగోరిన, చెలువ యభీష్టంబుఁ దీర్ప ♦ శీఘ్రం బపుడున్. 163

వ॥ యముండు భటుల ననిచిన వారలు జనుదెంచి యక్కీరంబును బలాత్కారం
బునం గొనిపోయి యమపత్ని కొసంగిన యవ్వృత్తాంతంబు వీరులు విని కోప
విహ్వలు లగుచు సమవర్తితోడ సమరంబు సేసి మగుడి యాశుకంబునుం దెచ్చి
చిత్రవల్లి కిచ్చిన నదియు దాన సంప్రీతమనస్క యయ్యె. 164

క॥ ఆనృపకామిని క్రమమున, దా నంతర్వత్ని యగుచుఁ♦దలఁచెను మది నెం
తేనియు కేరళదేశకమైన వనీఫలము నొకటి ♦ నౌత్సుక్యమునన్. 165

వ॥ తదపేక్ష నెఱింగి వీరవరు లక్కేరళవిభునికడకు దూత నమగం బంచిన యతం
డవియు వారల కొసంగక నుపేక్షించిన, తదనంతరంబ క్రోధవివ్హ్వలులై య
వ్వీరులంద అప్పు డతిరయంబునం జని కేరళపతిని రణాంగణంబునం జయించి
తత్ఫలంబుఁ దెచ్చి చిత్రవల్లి కొసంగి రంత, 166

క॥ నానాదేశస్థితరిపు, భూనాథుల దర్ప మణఁచి ♦ భువి నేలిరి స్వా
ధీనము గాగను వీరులు, మానితవిభవమున నీతి♦మార్గము దనరన్. 167

ఆ॥ మోదమెసఁగ మదిని ♦ ముచికుందనృపకాంత, చిత్రరూపిసదృశ♦చిత్రవల్లి
యగ్నివర్ణసంజ్ఞ ♦ నాత్మజఁ గనియెను, వివిధవిమతవంశ ♦ విపినదహను. 168

వ॥ ఆసమయంబున మహాబలుం డగు బలాసురుండు గర్వోద్యుక్తుం డగుచు స్వర్గ
పురందరు నిరోధించి దుర్బలుం డగు నింద్రునిం జయింప నద్దివిజవరుండు దాన
వునితో సమరంబున కోడి ముచికుందుని సహాయంబుగాఁ బిలువ దూతలం బని
చిన నమ్మహావిభుండు సనుదెంచి, 169

క॥ దురమున బలసైన్యంబును, బరిమార్చి భుజప్రతాప♦పటిమ జెలంగన్
ధరపతి కిట్లోడి బలుం, డురుతరగర్వంబు మాని ♦ యొక్కెడ నిలిచెన్. 170

వ॥ సురేంద్రుం డప్పుడు వజ్రాయుధంబున వానిం బొరిగొనియె; నదిమొదలు
పురందరుండు బలారి యనఁ బ్రసిద్ధి వడసె. 171

క॥ సురపతి ముచికుందమహీ,వరుని సహాయమున నిట్లు ♦ బలదనుజు సమి
ద్ధరణిం గూలిచి శీఘ్రము, పరమానందముగ నాత్మ♦భవనము సేరెన్. 172

—* శ్రీమహావిష్ణ్వింద్రాదిదేవతలు శివపూజ యొనర్చిన విధము *—

క॥ సురపతి నరపతు లంతన్, సురుచిరశుద్ధోదకముఁల ♦ శుచితము లగుచుం
బురహరుపూజాగేహము, బరగఁ బ్రవేశించి రాత్మ♦భక్తి దలిర్పన్. 173

మ॥ అవనీపాలుఁ డొగిన్ సుఖాసనమునం ♦ దాసీనుఁడై చెంత వా
సవుఁడున్ బూజయొనర్చుచో నగసుతా♦షడ్వక్త్రయుక్తున్ శివున్
భవు మందస్మితచారువక్త్రు నభవున్ ♦ భర్గున్ మహేశున్ మహో
త్సవమొప్పం గని సంస్తుతించె పరమ♦ధ్యానైకపారీణుఁడై. 174

వ॥ అంత భగవంతుం డగు పరమేశ్వరుండు పురందరుం డెఱుంగకుండ ముచికుందు
నకుఁ బ్రసన్నుండై పూర్వం బేను హరిచేత నారాధింపఁ బడితి; నిపు డింద్రుని
చేతఁ బూజితుండ నగుదు మద్భక్తులలో నీవుఁ గృతార్థుండ వగుటం జేసి నన్నుఁ
బూజింపు మని రహస్యంబు సెప్పిన విని భూపాలుండు సంతోషంబున నితరవ్యా
పారరహితుండై యీశ్వరపూజనంబు విలోకింపుచుండె; నయ్యెడ, 175

గీ॥ అమరనాథుఁడు పూజాస♦మాప్తిఁ జేసి, జనవిభునితోడ భోజన♦శాల కరిగి
కామధేనువుఁ జింతింప ♦ గరిమనదియు, నభిమతార్థంబులొనగూర్చె ♦ నవనిపతికి.

వ॥ అప్పు డాభూవిభుని కామధేనుసముద్భవంబు లైన భక్ష్యభోజ్యాదుల సంతుష్టిం జేసి దివ్యమాల్యాంబరాభరణంబు లొసంగి పురందరుండు మఱియు నభీష్టంబు లడుగు మనిన మహీపాలుండు సంతోషంబున సురేంద్రున కి ట్లనియె. 177

క॥ సురనాయక! నీచేతను, నిరతముఁ బూజింపఁ బడిన ♦ నిరుపమవరు నీ
శ్వరు సాంబుకృప నొసంగుము, బరగఁ బూజింతు నేను ♦ భక్తిదలిర్పన్. 178

వ॥ అనిన ముచికుందుని వచనంబులు విని పురందరుండు మహావిచారమనస్కుండై యిట్లనియె. 179

క॥ ఈ యిందుధరుఁడు భూప మదీయుఁడు గాఁ డబ్ధిశాయి ♦ ధీరత నితనిన్
బాయక నారాధించు మదీయార్చనకారణంబు ♦ దెలిపెద వినుమా. 180

క॥ నిరపత్యుఁ డగుచు బూర్వము, హరిశంకరు సంస్మరించి ♦ యుచితభక్తిం
బరగ తపం బొనరించిన, పరమేశుఁడు మ్రోల నిలిచెఁ ♦ బ్రత్యక్షముగాన్. 181

వ॥ అప్పుడు మాధవుండు మహాదేవునకుం బ్రణమిల్లి, దేవా! నీచేత యుత్తమపదంబుఁ బొందితి; ననంతసంఖ్యాకం బగు నాయువుం బడసితి; భవత్కటాక్షంబునఁ గొఱంత యిసుమంతయు లేదు; నా కిప్పుడు పుత్త్రుండు గావలయు; నిరపత్యత్వంబు మనస్సంతాపకరం బైనది యని యత్యంతంబు హరి పరమేశ్వరుం బ్రార్థించె; నప్పుడు, 182

క॥ పురహరుఁడు కృపాదృష్టిని, మురవైరికిఁ బుత్త్రి నొసఁగె ♦ మోదం బలరన్
గిరితనయ సర్వ మదియును, బరికించి నితాంతకోప♦భావముతోడన్. 183

ఆ॥ నను భజింపఁ డాత్మ♦నారాయణుఁ డితండు, నిన్నుఁ బూజ సేసె ♦ నిష్ఠమీఱఁ
తత్ఫలంబు నతఁడు ♦ తగఁ బొందకుండును, యధిప! జూను మ♦స్మదాజ్ఞ నిపుడు.

క॥ తనయుండు గలిగి చను నీ, తనికిన్ నీసత్ప్రవహ్ని♦దగ్ధుం డగుచున్
విను వంచకుండు హరి యను, దినము మాయావియగుచు♦ దిరుగును జగతిన్.

వ॥ పరబ్రహ్మం బగు నీముందట తాను పరబ్రహ్మ నటంచు నఖిలాత్మలను మోహింపఁ జేయుచు దుర్మార్గంబునఁ ద్రోయునది గావున, నితనిముఖంబు వీక్షింప యుక్తంబు గా దని పలికి పార్వతి జగత్పతి యగు శంభునితోడ నంతర్ధానంబు నొందె; తదనంతరంబ, 186

క॥ హరి బహుదుఃఖాకులుఁడై, గిరిజాషద్వక్త్రిసహితు ♦ గిరిశు మహేశున్
గర మర్థిఁ బ్రతిష్ఠింపుచు, చిరకాలము బూజసేసె ♦ జెన్నొనఁగంగన్. 187

వ॥ ఇట్లు భక్తిం బూజించిన యంబికాషణ్ముఖులతోడఁ బరమేశ్వరుండు హరికి బ్రత్యక్షమయ్యె; నయ్యెడ, 188

క॥ సాంబున్ గుమారసహితుఁ గృ, పాంబునిధిన్ శంభుఁ బొగడ♦ హరి మదిని బ్రమో
దంబున నపుడు మహేశుం, డంబుజదళనయనముఖము ♦ నవలోకించెన్. 189

వ॥ అప్పు డయ్యింగితం బెఱింగి, హరి పార్వతికిఁ బ్రణమిల్లి, యంబా! యజ్ఞానంబున నిను నర్చింపక, కేవలం బామహేశ్వరు నర్చించితి; నీ యపరాధంబు సహింప వలయు; బహుకాలంబు పుత్రార్థినై తపం బొనరించితి; పుత్రదహనంబు గాకుండ రక్షింపు మని యిట్లధోక్షజుండు మహేశ్వరిం బ్రార్థించె; నంత, 190

ఆ॥ శంభురాణి సుప్ర♦సన్నత దనరంగ, హరికి ననియె చక్రి! ♦ యార్తి యేల
దగ్ధుఁడైన నీదు ♦ తనయుండు జీవించు, మగుడి యీశువలన ♦ మామకాజ్ఞ. 191

వ॥ అని పలికి యీశ్వరి యీశ్వరుతోడ నంతర్ధానం బయ్యె; నంత, 192

క॥ సంతోషంబున లక్ష్మీకాంతుఁడు హృదయమున సుతుని ♦ కాముని గనియెన్
గంతుఁడు నంతట హరిచే, సంతతముఁ బ్రవృద్ధుఁ డగుచు ♦ జగతీస్థలిలోన్. 193

క॥ సురకార్యార్థముగా జని, పురహరుచే దగ్ధుఁ డయ్యె ♦ బునరుద్భూతిం
బరగెను శీఘ్రం బాతఁడు, కరుణానిధియైన మేరు♦కార్ముకువలనన్. 194

వ॥ అదిగావున నయ్యుమామహేశ్వరుఁ బూజించి వరంబు వడసి యురంబున నిమ్మహాదేవు నిడుకొని యిందిరారమణుండు క్షీరార్ణవంబున శేషశాయియై యోగ నిద్రనుం బొందిన 195

క॥ ఆమాధవువక్షస్స్థలి, సోమాస్కందుండు శంభుఁ ♦ డురునిశ్వాస
స్తోమాందోళితుఁ డయ్యెన్, వేమరు పవనాహతద్రు♦విధమున మిగులన్. 196

వ॥ ఇట్లు వైకుంఠుండు వక్షంబున గిరిజావల్లభు నిడుకొని నిద్రాగతుం డగు; నయ్యవసరంబున. 197

క॥ బాలకాఖ్యుఁడు దైత్యుం, డాలంబున కరుగుదెంచె ♦ నాతనివలనన్
జాలభయంపడి యేనుం, బాలకడలి పవ్వళించు ♦ పద్మదళాక్షున్. 198

గీ॥ చేరి దానవవృత్తాంతంబు ♦ చెప్ప నపుడు, మురహరుఁడు లేచి ననుగని ♦ పరమకరుణ
భయమువలదని మధురోక్తి♦బలికి యొసఁగె, వక్షముననుండు పార్వతీ♦వరుని నాకు.

వ॥ ఇట్లొసంగి యంత మాధవుండు దాను భూలోకంబునఁ బుండరీకపురంబునుం జేరి యందు చిన్మయుండగు సదాశివుంగని యానందాశ్రుకణపూరిత నయనారవిందుండగుచు తద్దేశనిష్ఠ మాసచతుష్టయంబు యోగంబుననుండి, సముద్ధితుండై యద్భుతంబగు నీశ్వరానుగ్రహంబు వడసి యచ్చట వెడలి సమరంబున ఘోరుండగు నబ్బాలకాఖ్యమహాసురునిం బరిమార్చి, క్షీరార్ణవంబునకు మరల చనుదెంచి, నన్ను మదీయపురంబున కనిచి, పూర్వంబట్ల శేషతల్పంబున శయనించి సుఖంబున నుండె నంత; 200

ఉ॥ ఏను పురంబుఁ జేరి పర♦మేశు త్రిలోచను నంబికామహా
సేనులతో తదాది దృఢ♦చిత్తుఁడ పూజయొనర్తు భక్తినో
మానవనాథ! నే నిపుడు ♦ మాధవు నాజ్ఞను గాక నిమ్మహే
శాను కపర్ది శంకరు న♦సంగుఁగ శక్తుఁడగా నొకింతయున్. 201

—* ముచికుందుఁ డనురాజు శివలింగప్రతిష్ఠ యొనర్చినవిధము *—

గీ॥ అమితతేజస్కుఁ డావిష్ణు ♦ నాజ్ఞవడసి, యీవు గొనిపొమ్ము యొసఁగెద ♦ నీశు ననుచు
నమరవల్లభువచనంబు ♦ నాలకించి, చనియె ముచికుందుఁ డుముకుందు ♦ సన్నిధికిని.

వ॥ అట్లుచని పురందరోదితంబులగు వచనంబులు వచించి గోవిందుచేత ననుజ్ఞవడసి మగుడి నరేంద్రుండు సంక్రందనుం జేరి, 203

క॥ హరి యాజ్ఞవడసి వచ్చితి, సురనాయక యొసఁగుమింక ♦ సోమునిశంభున్
గరుణామతి నా కనవుఁడు, సురరాజు విచారమాన ♦ సుండై మిగులన్. 204

వ॥ విశ్వకర్మ నిర్మితంబులైన సోమాస్కంద విగ్రహంబు లూరుకొమ్మని యింద్రుండు క్రమంబున నరేంద్రునకొసంగిన యవియు భూపాలుండు చూచి నవీనకల్పితంబులని యింద్రకపటం బెఱింగి పూర్వవిగ్రహంబు నాకొసంగవలయునని మగుడి సురేంద్రు నడిగిన. 205

ఉ॥ అంత సురేంద్రుఁ డిచ్చె శివు ♦ నా నృపమౌళి కతండు దాన న
త్యంతము మోదమంది కమ ♦ లాలయమున్ వెస జేరి పార్వతీ
కాంతుఁ బ్రతిష్ఠఁ జేసి కుతు ♦ కంబున శాస్త్రవిధాన మొప్పఁగా
సంతతము న్మహోత్సవ మ ♦ సంగ సపర్య లొనర్చె భక్తితోన్. 206

వ॥ మఱియు నితరవిగ్రహంబుల తత్సమీపపురంబులం బ్రతిష్ఠించి ధరణీంద్రుండు పూజించె నంత; 207

మ॥ సురలోకేంద్రుఁడు స్వాత్మపూజితు మహే ♦ శున్ బాయుదోషంబునన్
ధరచండాలతఁ బొంది యంత నతఁడున్ ♦ తజ్జన్మమున్ మాని, భా
సురలీలన్ గమలాలయంబున నుమే ♦ శుం గాంచి తద్దివ్యవా
ద్యరవంబున్ విని స్వర్గముం బడసె వీ ♦ తాఘవ్రజుండై కడున్. 208

వ॥ అంత ముచికుందమహీవల్లభుండు మహేశ్వరునకుఁ బ్రాకారమంటపాట్టాలక గోపురాదు లనేకంబులు నిర్మించి, నిరంతరపూజోత్సవంబు సల్పుచు నిష్కంటకంబుగ రాజ్యభారధౌరేయుండై యంత యానృపాలుం డాత్మజుం డగు నగ్నివర్ణునకు పట్టంబు గట్టి దేహాంతంబునఁ గైలాసంబుఁ జేరె; వీరబాహుప్రముఖులును స్వాత్మజుల నగ్నివర్ణునికటంబున నిలిపి మహాతపంబుఁ జేసి మానుషదేహంబులు విడిచి నిజరూపంబులతోడ స్కందశైలంబున కరిగి స్కందునకుఁ బ్రణమిల్లి తదనుగ్రహంబున సంతోషభరితులై యుండి రని సూతుండు శౌనకాదిమహామునులకుం జెప్పిన, 209

మ॥ విలసచ్చారద చంద్రికాధవళ దో ♦ ర్వీభ్రాజభూభృచ్ఛరా
సలలాటాంబక కుండలీశ్వర విభూ ♦ షా భాసమానాంగ ని
ర్గళితోద్యత్పర గర్వసర్వజగదా ♦ ధారా, చిదాత్మా, శివా
బలభిన్నీల వినీలకంధర దయా ♦ పాథోనిధీ, శంకరా! 210

క॥ ధీరకుకీలింగ ధరీ,శ్రీరమణతనూజసేవ్య♦దివ్యాంఘ్రియుగా !
పారావారనిషంగ ! యు,దారదయాపాంగ ! ♦ మదనదర్పవిభంగా !

పుష్పమాలికాబంధము.

మహాస్రగ్ధర॥ సారాచారాసురాఘ్యా♦స్మరహరగరళా♦స్వాద మోదప్రదశ్రీ
ప్రేరుప్రారుద్రరుద్ర్య♦భ్యుదయుదవది నా♦యోగభోగప్రగల్భా
ఘోరాకారాసురారీ♦టుల్లవిలయుల స♦త్కోల్లపరూపప్రసన్నా!
ధారాస్ఫైరస్ఫురత్స్వా♦దర విరతరసం♦త్రాతభూతప్రశస్తా!

గద్య:

ఇది శ్రీగిరిజారమణ సుందర పాదారవిందార్చిత హృచ్ఛతపత్ర సకలసుకవి
జనానుగ్రహపాత్ర సుగుణస్తోత్రపవిత్రచరిత్ర కాశ్యపసగోత్ర కోడూరి
వెంకటనారాయణపౌత్ర శంకరామాత్యలక్ష్మాంబికాతనయ వినయ
విధేయ బాలసరస్వతీనామాంక వేంకటాచలకవి
ప్రణీతంబైన శ్రీస్కాందమహాపురాణాంతర్గత శ్రీశంకర
సంహితయందలి శివరహస్యఖండంబున దేవ
కాండంబునందుఁ ద్వితీయాశ్వాసము
సర్వంబును సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ